శ్రీ తిరుపతి వేంకటేశ్వర కృతులు

(షష్టిపూర్తి మహోత్సవ ముద్రణము.)

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R.NARLA
D.P.R.I.
Acc. No.
11550

సంపుటము 8

షష్టిపూర్తి మహోత్సవ సంఘము, బందరు,
1936.

T
894·8271
SHR



AOUA102B151

గీరతము

I. అధికపరిసంగదమనము.

II. గురుదక్షిణ.

III. విగ్రహారాధన.

IV. లోకాభిరామాయణము.

గుంటూరిసీమ


I. పూర్వరంగము.

II. ఉత్తరరంగము.

DR. B.R AMBEDKAR OPEN UNIVERSITY
UNIVERSITY - LIBRARY
N11550

సర్వస్వామ్యములు — గ్రంథకర్తలవి

మినర్వా ప్రెస్, మచిలీపట్టణము.



జయజయ షష్టిపూర్తి పరిషత్పరమేశ్వర వేంకటేశ్వరా

గీర్తము

(అధికప్రసంగదమనము)

ఉపోద్ఘాతము

శ్లో. గీష్ణు యేతు రతా స్తే వై । గీరతాః పరికీర్తితాః
తా నుద్దిశ్య కృతం కావ్యం । గీరతం పరిచక్షతే॥

ఇది ప్రప్రథమమునఁ దిరుపతిశా స్త్రిగారికిని రామకృష్ణకవులకును జరిగిన 2-3-4 పర్వములలోని యుత్తరప్రత్యుత్తరములను విమర్శించు నుద్దేశముతోఁ బ్రారంభింపఁ బడినది కాని నానాఁటికి రామకృష్ణు లేదో యసత్యమును ప్రకటించి దూషింప మొదలిడుటచే నంతతో విరమింప వలనుపడక పెరుఁగ వలసినదయ్యెను. ఉత్తర ప్రత్యుత్తరములవలన సూత్రప్రాయముగా గతార్థమగు నంశము లీవిమర్శనమందు సవిస్తరముగా సపరిమాణముగా వ్యాఖ్యానము చేయఁబడు చుండును. వలసినచోట నెల్ల నితరుల యుత్తరములు క్రిందిభాగమున నుదాహరింపఁబడుచుండును. రామకృష్ణుల వ్రాఁతలు కొన్ని యిందు స్థాలీపులాకన్యాయమున వలసినంతవఱకుఁ జేర్పఁబడినవి. అవి ముందుఁ జదివి తత్సారమును మనమునకుఁ దెచ్చుకొనిన పిమ్మటఁగాని యీ విమర్శనము సుబోధము కాదు. ఇది విస్తరించి యుండుటచే నొకటి మఱియొకచోటను మఱియొకటి యింకొకచోటను దెలిసికొనవలసియే యుండునుగాని యేపుటలో రామకృష్ణుల వ్రాఁతలలోని యేపంక్తు లుదాహరింపఁబడి యుండునో ఆపుటలోనే దానికి సంబంధించిన విమర్శన ముండు ననుటకు వలనుపడదు కావునఁ జదువరులు జాగరూకతతోఁ దిలకింపవలసియుండును. రామకృష్ణులు ప్రకటించిన ప్రతి విషయమును మాకంటె లోకమే ముందు విమర్శించి మాకు లిఖింప మొదలిడిన దనుటకుఁ గొన్ని ప్రమాణములను జూపుచున్నాఁడను.

ఉ. "కోకిల కాక" మంచుఁ దమగుట్టు బయల్పడఁజెప్పి, రందు వా
రీ కవిరాజశిష్యులనియే స్ఫురియించు గురుప్రదూషణం
బే కరణిం దలంకక రచించిరో వారు కవీంద్రులై యనూ
యాకలనంబు పండితులకైనను నేమియుఁ దోఁపనీదుగా!"

ఇట్లు, అడివి సాంబశివకవి.

(తక్కిన మఱికొన్ని వీరిపద్యములు గురుదక్షిణలో చూడనగు.)

గీ. 1

మదరాసు, 18—8—1910.

విద్వన్మణీ!

తమ యసమాన పరిజ్ఞాధురీణత్వంబు నాకు చిరకాలశ్రుతంబు, కన్నుల పండువుగా మొన్న మొన్న బందరులో తమ దర్శనలాభమును గలిగినది. "హృదయపచశ్శరీరముల ... ... పదలక సాధుసద్గుణలవంబులు కొండలు చేసి మెచ్చుచుక ..... మాన్యులు కొందఱువొల్లు రిద్ధరక" అను భర్తృహరివాక్యము మీయందు బూర్తిగా వర్తించును. ప్రకృతమున శతావధానులను బిరుదు మీకే చెల్లినది. ఇక నీబిరుదు బొందువారు జనియింపబోరని నాయభిప్రాయము. ఏలూరులో నామిత్రులగు వల్లూరి రామారావుపంతులుగారి కుమారుఁడగు చలపతిరావుశర్మ చేతిలో "కవిత" యను పేరనున్న మాసపత్రిక సంచికలు రెండు, నాలుగుదినములక్రిందట జూచితిని. అప్పటనుండి భవదీయాకారములు మదీయ హృదయాగారమున కాపురముండి యిప్పుడీపద్యమును వ్రాయఁబురికొల్పినవి గాన దీని నస్మదనేక నందనపూర్వకముగా తమ సన్నిధి కంపివాఁడను. గనుక స్వీకరించుడు.

చ. తిరుపతి వెంకటేశ్వరుల తియ్యనిపల్కులు గల్గునే కవీ
శ్వరులకు జన్మజన్మముల సంయమివృత్తిఁ దపంబొనర్చినక,
సరి యగు రామకృష్ణులనినక జను లెవ్వరు నవ్వరే వసుం
ధరను దదీయనామముల దాల్చిన నాటకవేషధారులక.

ఇట్లు, విధేయుఁడు, * (నిష్పక్షపాతి)

కవిత యను పత్రిక చూచినంతన మా యూకారము లేల స్ఫురణకు రావలెనో, వచ్చెఁబో, యిట్లేల వ్రాయఁబురికొల్పవలెనో చదువరులే విచారించుకొందురుగాక.

వీరి కవితాపత్రిక ప్రారంభించినది మొదలు మాకు సంబంధించిన దూషణమే దానికిఁ బ్రాణాధారముగా నున్నట్లు పై యుత్తరమువలన స్ఫుటమగుచున్నదిగదా! ఈ యంశమును బ్రాజ్ఞులైన పెద్దలేకాక చిన్ని కుఱ్ఱలు గూడ గ్రహింపఁజొచ్చిరనుట కీయుత్తరము సాక్ష్యమిచ్చును.

యింజరంనుండి, 13- 1910.

"..... మీ మీఁద కాబోలు రామకృష్ణకవులు పిఠాపురంలో

---

* ఈ నిష్పక్షపాతిగారు తమ యభిజననామమును దెలుపఁ బ్రార్థింపఁబడుచున్నారు. (ఇట్లు కవితం గని వ్రాసినవా రెందఱో కలరని యెఱుంగునది)

అచ్చుపడే పేపర్లలో కాకి, కోకిల, అని పేర్లు పెట్టి కథవొకటి పూర్తిసేయు చున్నారు..."

చక్రవర్తుల సుబ్బారాయుడువారిలు.

ఇది వచనాత్మకమగు కాకవ్యాసమునకు సంబంధించినది; విద్వాంసులగు సాంబశివకవిగారు వ్రాసినది పద్యాత్మకమగు కోకిలకాకమునకు సంబంధించినది; దీనిని విమర్శించిన భాగమునకే "గురుదక్షిణ" యని పేరు. అధిక ప్రసంగములను వారించుతలచుపున విమర్శించిన యీ మొదటిభాగమునకు 'అధిక ప్రసంగదమనము' అని పేరు. 'అప్రస్తుతప్రశంస' అను నిరాధారవాక్యపూరిత మగు వ్రాత వారి దిదివఱకుఁ జదివియేయుండురు, దానిని విమర్శించిన భాగము నకు 'లోకాభిరామాయణ' మని పేరు. 'అం దనేక మహనీయుల యభిప్రాయము లుదాహరింపఁబడి యున్నవి. శిష్యుఁడు నాయొద్ద నెంతకాలము చదివినదియు నేమేమి చదివినదియు నందు సప్రమాణముగా నిరూపింపఁబడును. నన్ను వదలినపిమ్మట నతఁడితరత్ర చదివినది సుమారు రెండుమాసములకన్న నధికకాలము లేదనుట కీక్రిందియుత్తర ముదాహరింపఁ బడుచున్నది.

".....నేను ప్లవంగనామ సం॥ పుష్య బహుళము మొదలు కీలక సం॥ వైశాఖ బహుళము వఱకు వింజరం పాఠశాలలలో ఉపాధ్యాయులుగా యున్నాను. ఆసమయమున ఓలేటి వెంకటార్యమ్యగారు భ్వాది ప్రారంభించి నారు. రెండు మాసములు సుమారు చదివినట్లు జ్ఞాపకమున్నది, భారద్వాజ ఘట్టము అయినది."

జయంతి భగీరథశాస్త్రి.

ఈశాస్త్రిలవా రెట్టి సత్యసంధులో యెంత యోగ్యులో సర్వపండితులును నెఱిఁగినవిషయ మగుటచే నా ప్రశంస పదలి, చదివిన దింతమాత్రమే యైనను "ఆభాష్యాంత మధీతం" అనియు, "ఉభయశాస్త్రప్రవీణ" అనియు వ్రాసి లోకము కన్నులనుగప్పఁ బ్రియత్నించినట్లే మమ్మాంగూర్చి కూడ నసత్యములను బ్రికటింప సాహసించుచున్నారు గాన వీరి వ్రాతలను జక్కఁగా విమర్శించి కాని విశ్వసింపవలసి యుండదని చదువరులను హెచ్చరించుచున్నాఁడను. ఏదో వ్రాసికొందురుగాక యని మిన్నకున్నకొలఁది వీరి తుందుడుకు మితి మీఱు చున్నట్లు లీక్రిందివారి యుత్తరములవలనఁ దెలియఁగలదు.

28—1—12, పినపాడు.

"..... రామకృష్ణకవులు తమవిషయమై వారియొక్క కవితలో బహు దూకు వ్రాస్తూయున్నారు....." T. Kotaiah.

"కవితలో దుడుకు వ్రాతలు చూచితిని, రామేశ్వరీయ మను అప్రశస్త పుస్తకము చూచితిని,....."

వేలూరి యజ్ఞనారాయణ, చిరివాడ, తేలప్రోలు పోస్టు.

ఇట్టివి పెక్కులు, మేమిందు వ్రాయు ప్రతివిషయమునకు నిట్లే యాధారములు చూపఁదగినంత సామగ్రి మాయొద్దనుండినను ఇక్కడికే గ్రంథవిస్తార మైనదని యెంచి నూటికిఁ దొంబదు లుదాహరింపక మానితిమి. వీరి వ్రాతల యందలి సత్యాసత్యములు సామాన్యులు గుర్తింపకున్నను బాధ్యులు లెట్టులో విమర్శించి కనుఁగొనుచునే యున్నారనుట కీ క్రింది లేఖలు పనికివచ్చును.

".....కవితాసత్యసందేశము సత్యమునకు దూరమని (1) బ్రా॥ శ్రీ॥ చర్ల రామశాస్త్రిగారివలన వింటిని....."

ఏలూరు 7—11—11, మై. కృష్ణమూర్తి.

".....శృంగభంగమును జూచితి,..... గావున వీరికి దుర్యశము అను మాటయే అబద్ధమైనపుడు బాపుకొనుటకు వీరు అచటకు వెళ్ళినమాటయే అబద్ధము యీ క్రింది వచనమును జూడ కృష్ణకవి స్వగ్రామమవుటచే అభిమానముతో ఆగ్రామస్థులు వ్రాసినట్లు తోచుచున్నది, ... అనేక సంస్థానములలో కీర్తివహించిన వీరు శరణుఁజొచ్చిరి అనుట విరుద్ధముగా యున్నది. "వింటివె రామకృష్ణ" అను పద్యంకూడ సందేహమే..... తక్కిన పద్యములయందునను యిట్లే సందేహములుయున్నవి, మీకున్నూ తెలిసియేయున్నవి, నాసందేహములు పోవునటుల నిజము వ్రాయగోరెద" (2) నారయ్యప్పారావు

ఆ యీ యుత్తరములవలననేమి శృంగభంగవిమర్శనమువలననేమి గతార్థమని యెంచి వారిరువురలో నొకరి భావమఱఁదిపేరితోఁ బ్రకటించిన వెంకట రామకృష్ణుల 'సత్యసందేశము' నిందుదాహరించి పిష్టపేషణ మొనర్పక అందుఁ బేర్కొనఁబడిన యొక సాక్షి పలికించిన వ్యాస మిట నుదాహరించుచున్నాఁడను.

1911 సం॥ అక్టోబరు నెల 18 వ తేదీ దేశమాతనుండి—

చర్ల వేంకటాచలపతి శాస్త్రులవారికి,

తొలుదొల్త మీరు శృంగభంగ మను నొకదాని నసత్యంబులు నసందర్భం

---

(1) ఈ చర్ల రామశాస్త్రులవారు విద్యా వయోవృద్ధులు, కాఁకరపర్తి నివాసులు.

(2) వీరు శ్రీ శనివారపుపేట జమీందార్లు. ఈ యుత్తరము వేలూరి శివరామ శాస్త్రిపేర వీరువ్రాసిరి. ఆయనవలన మాకుఁ జేరెను.

బులు నగు వాక్యంబు లైక్యపఱచి ప్రకటించుచు నందు నన్నొక సాక్షిగా వార్గియించియున్నారు. అందలి సత్యాసత్యము లరయఁ గొండఱు నన్నయ్యల సందర్భము లడుగుచు "నది యల్లరిసభ యగునా, కాదా?" యని ప్రశ్నించుచు వచ్చిరి. అట్లడిగిన వారికెల్ల నది యల్లరిసభయే, కానియెడలఁ బండితులగు బ్రహ్మశ్రీ నారాయణశాస్త్రులవారే యడుగఁదగినరీతి నడుగుట తటస్థించునుగాని యట్లుగాక యతిధార్ష్ట్యముతో నన్నయ్య బాలసామాజికులు మున్నగువా రనర్హా ముగ నడుగుట తటస్థించునా, యని చెప్పఁదగు సంగతులెల్లఁ జెప్పి వారి సందేహముఁ దప్పించుచు వచ్చితిని. వారెల్ల 'మీ రీ నిశ్చయము దేనికేనిఁ బత్రికకు వ్రాయింపుఁడు లేనిచో మీరును వారి వ్రాత కంగీకరించినట్లే కొంద ఱనుకొంద'రని చెప్పినప్పటికిని సాక్షిగా నెన్నుకోఁబడ్డ నే నెవ్వరేని నడుగకుండఁ జెప్పు టొప్పదని యూరకొంటిని. అట్లూరకుండుటచే నీతండు మన యేవ్రాఁతకు నూరకొనునని కాఁబోలును మరల సత్యసందేశమని వ్రాయించుచు నందులో సీ॥ "సన్నుతాచారుండు చిన్నవేంకటశాస్త్రి తనలోని దొనరుకొనుట చాలు॥" అని యానాఁటి కృత్యమున కే నొనరుకొనినట్లు వార్గియించితిరి. ఇంకను నే నిట్లే యూరకొనిన ముందుముం దెటు లెట్లు లూహించి వ్రాయింతురో యను భయముచే నించుకంత దెలుపుకొనఁ దగినఁ దెలుపుకొనుచున్నాఁడను.

మాయన్నగారగు బ్రహ్మశ్రీ వేంకటశాస్త్రుల వారెట్టి సదుద్దేశముతో నా యూరునకు వచ్చిరో యెట్టి సామర్థ్యము కలవారో యానాఁటిసభ యెట్టులున్నదో యది యెల్ల నెఱుంగు నే నాకృత్యమున కొనరుకొనమి యట్టులుండ నా సంగతి కొంచె మాలకించినవారుసైత మట్టులనుకొనరని నా దృఢాభిప్రాయము. ఇదియెల్ల నిటుంచి యొకమాట వినుఁడు. ఆనాఁ డదివఱ కశ్యక్షులయి వినుచున్న బ్రహ్మశ్రీ ఆ॥ సుందరరామ శాస్త్రులవారును బ్ర॥ శ్రీ॥ వే॥ బ్రహ్మానందశాస్త్రులవారును ఆయింటి యజమానులేయగు బ్ర॥ శ్రీ॥ ఆ॥ వ్యాసలింగశాస్త్రులవారును నావచ్చు విద్యార్థులయు బాలసామాజికులయు సందడికి దందడించియే కదా యాస్థలమువిడిచి పోయిరి. ఆ యూరినా రగుటచే వారవ్వారి విశేషమెల్ల నెఱింగినవారు కాన నటు ముందే తప్పుకొనేర్చిరి. ఎఱుంగని వేంకటశాస్త్రులవా రెట్లు తప్పుకొనేర్తురు? ఎఱింగిన పిమ్మట వీరును నట్లే తప్పుకోవలసి వచ్చినది. ఇప్పుడింత గొడవయేల? ఇట్లు విద్యార్థులు మున్నగువా రల్లరిచేఁతలు కల్లరివ్రాఁతలు బయలు వెడలించుటకంటె సత్సభాంతరమునఁగదా వేంకటశాస్త్రులవారు "ఆతని చేతియూఁత నిన్నెదిరి జయింపరాదె యిటు లేటికి మూల

ముదుంగు పోఁడుముల్" అని పద్యముఁ జదివిరి. అట్టులే నారాయణశాస్త్రులు వారును సత్సభనే యెదిరిన నెంతబాగుగనుండునో యించుక యోజింపుఁడు. ఇంక నెన్నఁడు నిట్టి వ్రాఁతలు వ్రాయింపకుఁడు. మనమేది వ్రాయునప్పుడును నితరులంతగాఁ బరిశీలింతురా యని యుపేక్షింపఁదగదు. ఇతరు లట్లంతగాఁ బరిశీలించినఁ బరిశీలింపకున్న నీశ్వరుఁడు మాత్రము పరిశీలించునను నమ్మిక దగును. మీరు మొట్టమొదట వేంకటశాస్త్రులవారిని దూఱుచు వ్రాయించితిరి. తరువాత శరణుగోరుచు వ్రాయించితిరి. మరల మొదటిదారిఁ జేరుచునే వ్రాయించితిరి. ఇట్టి వ్రాఁతలకెవ్వరైన హర్షింతురా! మానుఁడు మానుఁడు మానుఁడు. చిత్తగింపుఁడు.

మ. జగమెల్లన్ జయపెట్టి యెల్లనృపసంస్థానమ్ములన్ స్వప్రశ
స్తిఁ గనంజేసి శతావధానకవితాధీయుక్తిఁ బాండిత్య శ
క్తిఁ గడుం బేర్పడు వేంకటేశ్వరకవిన్ దీండ్రించి యజ్ఞుండటం
చగునే వ్రాయఁగ ? దీని కెందెవరునే నానందు రం చెంచిరే !

గీ. ఓడెనని వ్రాయునంతనే యోడినట్లు । వేంకటకవీంద్రు దలఁతురే విద్యపట్ల
నిట్టి మీ వ్రాఁతలకును మీ యట్టి చేఁత । లకును నోడినయట్లు తలంత్రుగాక.

చ. తలఁపకుఁడయ్య వేఁకటశథాసిని నన్యునిపాటివానిఁగా
నలుపకుఁడయ్య తజ్జయమునల్పఁ బ్రయత్నము నిట్టి వ్రాఁతలో
బొలుపకుఁడయ్య లేనివియుఁ బోనివియున్ మఱివారివీరిపై
గొలుపకుఁడయ్య మాఱుపలుకుల్ పలుకన్ శరణన్న నాలుకన్.

ఇట్లు, చెళ్లపిళ్ళ చినవేంకటశాస్త్రి.

ఈ కబ్బము చదువువా రొకరహస్యము నెఱిఁగి మఱియుం జదువ వలయును. వీరు గూఢముగా మమ్ముఁ బెట్టి ప్రకటించిన ప్రతిషయమును దమంతటఁ దామే యిటీవల బయలు చేసికొనుచుందురు. గ్రంథవిస్తరభీతిచే నట్టి దొకటిమాత్రము నుదాహరించి తక్కినవి చూచుకొనుభారము చదువరులకే వదలుచున్నాఁడను.

తే. గీ. "..........షయోధనుండు
ధైర్యమును గోలుపోయి యెద్దాన డాఁగి
నాఁడో యది యొండు ద్వైపాయనహ్రదంబు
......................."

ఈ ద్వైపాయన హ్రదమునొద్దను నేదో చెట్టుమీఁద వసించు కాకమునొద్దఁ

గోకిల గానము చెప్పికొనినట్లును, అది చప్పని ముక్కలే చెప్పినట్లును పిదప నేమో యయినట్లును వ్రాసికొని యున్నారు. (కోకిల కాకము చూడుడు.)

"చెళ్లపిళ్ల వెంకటశాస్త్రిగారు ద్వైపాయనహృదయమునుండి బయలు వెడలి" (24 నవంబరు 1911 సం॥ కృష్ణలోని పరాస్త పాశుపతము చూడుడు.)

పేరు పెట్టి వ్రాసిన యీ వ్రాత పైదాని గుట్టు బయటఁ బెట్టినదని కుట్టి లకుఁగూడ సుగమమే. వీరెన్నివిధముల నేని గప్టించి మా కపయశము గూర్ప వలయునని పడుపాటులకుఁ బరిమితిలేదు. ఇంతకై తమకుఁ బ్రిసక్తిలేని యితర విషయములలో యథార్థమెఱిఁగికూడఁ గలుగఁజేసికొనుచున్నారనుట కీ క్రింది యుత్తరమేకాక వారి పరాస్త పాశుపతములోని కొన్ని పంక్తులను పండిత బ్రిపము పై వీరొసఁగిన యానందపూర్వకాభిప్రాయమును సాక్ష్యమొఁగలవు.

"..... ఓలేటి వెంకటరామయ్య పింజరము వచ్చి ..... చెప్పి యింక యెక్కడి తిరుపతి వెంకటేశ్వరులు, పని అయిందని అన్నాడు. ఒక మీసము కొప్పరపు వారు తీసివేయిస్తారు, ఒకటి మేము తీసివేయిస్తాము. అన్నాడు, ..."

చక్రివర్తుల లింగమూర్తిశాస్త్రులు. 6—9—11.

"ఆచా॥ ..... తిరుపతి వెంకటేశ్వరుల శతావధానముఁ జూడఁబోయి గుంటూరినుండి వచ్చుచున్నాఁడను. కవి॥ శతావధానుల కేమి బహుమతి చేసినారు? ఆచా॥ ప్రస్తుతము నూటపదియార్లు బహుమతిచేసినారు. వెనుకనుండి పతకములు పంపెదమని చెప్పినారు. ఏది యెట్లున్నను అనధానముమాత్రము నిరాఘాటముగా జరిగినది. కవి॥ (నవ్వుచు) అవధానముమాట మి మ్మెవ్వరడిగినారు? అది యెట్లు జరిగినదో మాకిదనుకే తెలిసినదిలెండి. మీరా విషయమయి వేరే శ్రమపడనక్కరలేదు. ....."

(26 వ తేదీ జనవరి 1912 సం॥ కృష్ణాపత్రిక చూడుఁడు.)

"పండిత బ్రిపలక్షణము, ... 0—1—0, ఇది రామేశ్వర కవిగారిచే రచింపఁబడినది. ఈ గ్రింథము శృంగభంగమైన పండితుని గుఱించి వ్రాయబడియున్నది. దీనిం జదువుకొనిన ప్రతిపక్షి యిఁకమీఁద "బక్యాం పుక్యాం" చేయపలయుఁగాని గత్యంతరములేదు. రసవంతమగు నీగ్రింథమునుండి రసవత్తరములగు కొన్నిపాదము లుదాహరించెదము. ....."

(విరోధికృన్నామ సం॥ పుష్యమాఘమాసములు కవిత 8-9 సంచికలు చూడుఁడు)

వీ రట్టియభిప్రాయ మిచ్చి మెచ్చిన పండితబ్రువలక్షణమును దత్తీమ వాస్తవ్యులెట్లు నిరసించుచున్నారో పరికింపుఁడు.

నరసారావుపేట, 20—12—1911.

".....ఇక్కడికి వచ్చునపుడు గుంటూరులో దిగినాను. అక్కడ పండితబ్రువలక్షణమను పుస్తకమును జూచినాను. * లుడు తప్ప మఱెవ్వఁడును అట్టి తప్పడుకూతలు వ్రాయఁడు....."

చావలి వెంకటకృష్ణయ్య.

ఈయన బి. యే. పఠించుచున్న విద్యార్థి. ఈయన నిట్లుంచి ఒక పెద్ద గవర్న మెంటు ఆఫీసరుగారు పండితబ్రువము గని యెట్లు వ్రాసిరో తిలకింపుఁడు.

గుంటూరు, 29—11—11.

".....అను పిల్లనా డొకఁడు వ్రాయు వ్రాతల దౌర్జన్య మిట్టిదని చెప్పుటకు వీలులేకున్నది. ఆసంగతి లోకులే యోచింతురుగాక. తమవంటి పండితోత్తములు అటువంటి నీచపువ్రాతలకు జవాబివ్వబూనుట అనవసరమని నాకు తోచును. తమ యభిప్రాయముకూడ నటులనే యుండవచ్చును....."

ఇట్లు విద్యాధికులగు తత్తీమవాసులచేకులు నిరసించుచున్నట్టియు మాపై వృథాగాఁ గాలుదువ్వి పాతిపోయిన వారి నుద్ధరించుటకై యెవరో మమ్మఁ గసిదీఱఁ దిట్టి వ్రాసి యెవరిపేరనో ప్రకటించిన 'ఆకాశరామన్న యర్జీ' యనఁ దగునట్టియు వ్రాఁత, మాశిష్యులకుఁ గర్ణరసాయనమగుటయు, యూనివర్సిటీ వారిచే బి. యే. పరీక్షకుఁ బఠనీయముగా నియమింపఁబడిన మా పాండవాశ్వమేధము నింద్యమగుటయుఁ జదువరులు మనస్సున నిడికొని మఱువకుందురుగాక. వీరిప్పుడు మమ్మ వంచించుట కెట్టి వారి స్నేహమును జేయుచున్నారో స్పష్టపడినదిగదా! వీరికి సత్యాసత్యము లక్కఱలేదు; ప్రాజ్ఞుల సమ్మతి యక్కఱ లేదు. ఎట్లో తిరుపతి వెంకటేశ్వరులను నిందించుటయే కావలసినది; అని తెల్పుట కింతకన్న విస్తరింప నక్కఱలేదని యుపేక్షింపబడియె. ఇట్టి పనులు తప్పని బోధించుటకును నీతిని గఱపుటకును నేర్పడిన మా గీరతమును వీరు వీక్షింపక పూర్వమే యిట్లు తిట్టుచున్నారు.

"చ॥.....కుక్కమూతి పిందియయను గీరతమ్మచటఁ.....

ఉ॥.....నన్నయభట్టు భారతమొనర్చి యశంబుగడింపఁ జూచి యా గిన్నయభట్టు....."

(జనవరి 26 వ తేది 1912 సం॥ కృష్ణ చూడుఁడు.)

"హితం మనోహారిచ దుర్లభం వచః" వారును వారినే యనుసరించు పండితబ్రువరులు మెచ్చుకృతులు వేఱు. వారిలోనేమి, ప్రత్యక్షముగా విన్న పాఠ్యాంశములు లిటు శ్లాఘించుచున్నారు.

".....ప్రతిపదనీతి సారంబగు గీరతంబును గర్ణరసాయనముగ సాన్వయముగఁ జదివి సభ్యుల కానందం బమందమ్ముగం గల్పించిరి."

కైవారం వెంకటలక్ష్మీనరసింహం

"మధుర గీరతు లీకథ సత్కరింతురంచు"

శ్రీమాన్ వంగిపురం కృష్ణమాచార్యులు, గుంటూరు కాలేజీ సహోపాధ్యాయులు, బి. యే. యల్. టి, గారిచే రచింపఁబడిన సుమనోపతంసము చూడుఁడు.

సీ. "మీ గీరతామ్నాయ మేధావిశేషంబు
గని వ్యాసమూర్తులం చనఁగవచ్చు"

వారణాసి శ్రీనివాసరావు.

క. సారతర నీతి బోధా ధారం బయి విబుధ ధర్మ దర్పణ మగుమీ
గీరతము భారతము వలె ధారుణి వర్ధిల్లుననుట తథ్యము కాదే॥ ౧॥

క. గురుశిష్య సంప్రదాయము లరుదై నశియించు పాప మాసించెడు నీ
తరుణము సలుపఁదగు తదు ద్ధరణము మీగీరతంబె ధర్మాగమమై॥ ౨॥

రాయప్రోలు వెంకటేశ్వరశాస్త్రి.

".....ప్రతిపద ధర్మ బోధకమగు మీగీరతము తఱ్ఱు లందటి కన్ని తెరంగుల మహోపకృతి గావించునని నా గట్టి నమ్మకము .....

గూడ చిదంబరశర్మ.

".....పెక్కునీతుల కాకరమై మాబోటి విద్యార్థులందఱు చదువు కొన నర్హమైనశయ్యగలదైన తమ గీరత మొక్కటి అచ్చొనవెంటనే, వీ. పీ. గా నాకు దయచేయుఁడు." ఇట్లు విధేయుఁడు, కోపల్లి నరసింహారావు.

గీ." చెల్లపిల్ల కులాంభోధి శీతకిరణ। వేంకటేశ్వర కవిచంద్ర వీ-పి-గానె
కరుణఁబంపుఁడి గీరత గ్రంథ మొకటి। భారతమురీతి ధర్మముల్ పలుకునంద్రు

కందాళం నరసింహాచార్యులు

".....మయా సుహృత్సమ్మితత్వేన నీతిదాయ కేతిహాస పురాణాదిప న్నీతిదాయక గీరతశ్రవణలాభ: గర్తపుర్యా మవధానార్థ మాగమన సమయే సమజని.

..... గీరతస్య చతురతురసంయోగజన్యానందః కదా వా భవిష్యతి."

ఏవం నుజనవిధేయుఁ, ధూళిపాళ్ల సూర్యనారాయణశాస్త్రిణా మంతే వాసి, పప్పు సీతారామశాస్త్రి, జానపాడు గ్రామనివాసీ.

" ..... తాము గుంటూరుకు దయచేసినప్పుడు గీరతమునం దాయా భాగములు చదువగా వినియుంటిని, మాబోట్లు తెలిసికొనఁదగిన పెక్కునీతులు న్నట్లు గోచరించినవి.....

తంగిరాల సత్యనారాయణ.

" ..... ఇంకను మీ గీగతఫలమ్ము లనేకములున్నవి, వాని వాక్యం దొడఁగిన దానిపై వ్యాఖ్యాన మగునని యింతటితో విరమించుచు..."

చావలి వెంకటకృష్ణయ్య

ఉ. " శ్రీపరదేవతాపదకు శేషయబంభర ! దివ్యకావ్య బం
ధాపరకాళిదాస ! విబుధాదరపాత్ర ! విధేయభూత పృ
థ్వీపతి ! చెల్లపిల్లకుల వేంకటశాస్త్రి శతావధానిగా
రూ ! పలుమారు గొల్తు మిము రుచ్యపుగీరత మంప వీ-పి-గాఁ ॥ ౧ ॥

ఉ. అచ్చున నుండఁగానె వెలి నారయకే తమ గ్రంథ మన్నచో
నెచ్చటి వారుగూడఁ దమకెన్నియొ లేఖలు వ్రాసి వీ- పి- గా
నిచ్చటిమాకుఁ గొన్ని ప్రతు లిప్పుడె తప్పక పంపుఁ డంచుఁ బె
న్మ్మచ్చట మిమ్మ వేఁడెదరు మోద మొసంగు రసం బెసంగుటఁ ॥ ఎ ॥

క. ఈ కథను బట్టి చూడఁగ । నాకొక గీరతము దొరకునా లేదా ? యం
చీకరణి మరల వ్రాసితి । వే కరుణఁ బంపుఁడయ్య వేంకటసుకవీ! " ॥ 3 ॥

స్వయంపాకుల సీతారామమూర్తి. (9)

గీ. "కుకవిగజరాజమృగరాజ ! సుకవి సింహ । వేంకటేశశతవధాని వెనుకఁ దమరు
గర్తపురి కేగు దెంచిన కాలమందుఁ । జదివితిరి గీరతము నీతి చొక్కళింప.

చ. వినిరిగదా ! మహామహులు వీనులవిందుగ గీరతోక్తులఁ
గనిరిగదా ! భవన్మహిమఁ గాలెడి తత్కథలోనినీతి చే
కొనిరిగదా ! ప్రశస్త గుణకోటి సముద్భవ మోదనైఖరుల్
ఘనకవనావనోదయవికస్వర గీరత మెప్డు వచ్చెడిఁ ॥ ఎ ॥

తే. గీ. నీతిదాయక మయి మహానియతిఁ బొంది
తత్కృతిని నచ్చువేయించి త్వరితముగను
మోదవారిధి నెల్లనీఁదఁ జేయుఁ
డయ్య నాకొక్కపతిఁ బంపుఁడయ్య వీ. పి. "

గుండెపూడి శంకరనారాయణ.

".....శ్రీ రాజు గారి పట్టాభిషేక మహోత్సవదినమందు (12-12-11) బాలురకు బహుమతులు ఇవ్వదలచినాము. గాన ఈ క్రింది పుస్తకములు ఆతేదీ లోగా మాకు అందేలాగు వెంటనే, వీ- పి- గా పంపగోరెదను.

గీరతం, 1 వ భాగం - తిరుపతివెంకటకవులది. గురుదక్షిణ - లోకాభి రామాయణం"

జే. విశ్వనాథం హెడ్ మాష్టరు. బోర్డుస్కూలు, దాచిపల్లి, పోష్టు, గుంటూరు.

ఇవి యన్నియు గుంటూరి సీమలో విన్న వారు వ్రాసిన యుత్తరములని యెఱుఁగఁదగు. మఱికొన్ని మూఁడవభాగంబునందు జూడందగు.

ఇట్టివి కొన్ని వందలు గలవు. మఱియు నీ గ్రంథము ప్రకటించుటకుఁ బ్రియోజనము గురుభక్తియుఁ గృతజ్ఞతయుఁ బ్రతి మనుజునికి నావశ్యకమని తెల్పుట యొకటియు వెంకటరామకృష్ణులు మాపై వేయు నిందలయందలి సత్యా సత్యములను సమీపస్థులు గుఱితించినను దూరస్థులు గుఱితింపక మాపైఁ బడు దురభిప్రాయమును మరల్చుట మఱియొకటియు నని తెలిసికొనఁదగు; ఈక్రింది యుత్తరమును జూడుఁడు.

"..... యిచ్చట యిదివరకు తమ పేరు చాలా ప్రతీతిగా యుండెను) ఇప్పుడు రామకృష్ణకవులచే ..... శృంగభంగ ..... ఇంకా కొన్ని గ్రంథ ములు యిచ్చట విచ్చలవిడిగా యుంటచే మీసారము తెలియని కొందరు..... అది మనుబోటి కొందరికిమాత్రం చాలా కష్టతరముగా నున్నది..... మీవిమ ర్శన ముండినయెడల సరే, లేనియెడల లిఖించి కొద్దికాలములో ..... లును, ... లును నగు గ్రంథములు కొన్ని ..... పంపినచో ..... యీ నెల 19 వ తేదీ పొతకమూరులో జరుగు సభలో నుపన్యసింపగలను....."

దొనకొండ వ్రాల్వేయిలాకా ఇత్థం

చందలూరు పోస్టు గాడిపల్లి రాఘవయ్య, విద్యార్థి.

ఇట్టు లనేకులు సత్యనిర్ధారణైకతత్పరులయి యీగ్రంథమున కెదురు చూచుచున్నను గార్యాంతరాసక్తులమైన మేము వారి కోరికను దీర్పలేకయే పోవుచుంటిమి. వీరి తుందుడుకును వారింపఁదగు ప్రాజ్ఞులు వారింపకపోవుదురా యని ప్రతీక్షించితిమి గాని వారును సమ్మతించుటచేఁ గాఁబోలు, నానాఁటికి వారొనర్చెడి గోల బొమ్మజెవుడుకంచెవలె నలమదొడఁగుటచే నప్రయత్నసిద్ధ ముగా దొరకిన యాధారముల నుదాహరించుచు "సత్యం వద" యను నుపనిష ద్వాక్యమున కుదాహరణముగా నీకబ్బము కూర్చఁబడినది. అలంకారములు కావ్య

పోషకములు గాన వానిని ప్రధానములుగాఁ జూడక సత్యాంశములను దిలకించు చున్నచోఁ జరిత్రమంతయు విస్పష్టముగాఁ దెలియఁగలదు; ఇది చదివి సత్యమును తెలిసికొనవలెంచు ప్రతి పరిశీలకుఁడును ఈ క్రింది యంశములను సదా జ్ఞప్తియం దుంచుకొనఁదగు.

1. శిష్యుఁడు కృతఘ్నత కుపక్రమించిన తేది కీలక సం॥ ఫాల్గునము.
2. గురు వీ విషయమై శిష్యుని ప్రశ్నించిన తేది సౌమ్య సం॥ జ్యేష్ఠము.
3. అతఁడట్లడుగఁబడి యెదుట నుత్తరమీలేక పిమ్మట నానారాజసందర్శనములోని మీసముల పద్యమునకుఁ దగులునట్లు వెక్కిరించి పద్యము చెప్పి ప్రత్యుత్తరమిచ్చిన ట్లభినయించిన తేదీ సౌమ్య సం॥ ఆశ్వయుజము.

తరిచి చూచిన వెం॥ రా॥ గ్రంథమాలలో వీని కాధారములు పూర్తిగాఁ గలవు. పలయువా రందుఁ జూడవచ్చును. పిమ్మట, ఈశ్వరవేరు లోనగు పల్లవములు పదఁపడి తిరుపతిశాస్త్రిగారి రిజస్టరుత్తరము. పర్వనామము లన్నియు సార్థకములు. "వాసింగన్న" అను పదముగల పద్యముంగూర్చి వ్రాసినదానికి "వాసింగన్న పర్వ" మని పేరు. ఇట్లే తక్కినవియు నని యొఱుఁగఁ దగును. వ్రాసినకొలఁది వ్రాయవలసియే యుండును గాన నిఁక మొగింప నెంచుచున్నాఁడను. జాగరూకులై తిలకించువారికిఁ గబ్బమువలనఁ జే సర్వమును దేటతెల్లమగును. జాగరూకత యనఁగా నిట్టిది:- కాఁకరపర్తిలోని యల్లరిని "శృంగభంగ" మని శిష్యసహచరుఁడు మతికొందఱు తనకు సంబంధించిన కూటము వాండ్రతోఁగలిసి వ్రాసి తన బావమఱఁదిపేరఁ బ్రకటించిన ట్లాసందర్భఘట్టమునందలి యుత్తరములవలనఁ జే తేలును. ఆయుత్తరములలోఁ జాలవఱకు వేముల వారివియుఁ జర్లవారివియునై యున్నవి. ఆ యీ సందర్భములు జాగరూకతగా విమర్శించినఁ గాని తత్త్వము తేలదు.

ఈయుగమందేగాక నెనుకటి యుగములయందుఁగూడ సత్య మసత్యముచే ఛాదింపఁబడుచుండుటయుఁ దానిని బండితులు తమ ప్రజ్ఞానేత్రముచే బయటికిఁ దీయుచుండుటయుఁ గలదని రామాయణాదులలోని కొన్ని భాగములవలనఁ దెలియుచున్నది. సత్యసంధులకు బంధుత్వాదికముకన్న సత్యమునందె యెక్కుడు ప్రీతియుండును. (ఈభారతము చూడుఁడు.)

"చ. నుతజలపూరితమ్ము లగు నూతులు నూటికన్న నూనృత
ప్రత ! యొక బావి మేలు మఱి బావులు నూటికన్న నొక్క స
త్క్రతు వది మేలు తత్క్రతుశతమ్మునకన్న సుతుండు మేలు త
త్సుతశతకమ్మునకన్న నొక సూనృతవాక్యము మేలు చూడఁగన్.

అట్టి సూన్యతమును గప్పిపుచ్చు వారి ప్రాతలనుండియే బుద్ధిమంతులు సూన్యతమును దీయఁగలుగుదురు. కావున నన్యతాధారమునఁ బ్రవర్తించువారి వ్రాఁతలు తాత్కాలికముగాఁ గొంతవఱకుఁ బనిచేసినను నిజము నిలకడ మీఁద దేలఁగలదు గాన నన్యతాత్ముల వలని యపవాదలకుఁ బ్రాజ్ఞులు విశేషించి జంకవలసిన పనిలేదు.

శ్లో. "జయంతి తే సుకృతినో రససిద్ధాఃకవీశ్వరాఃనాస్తి యేషాం యశఃకాయే జరామరణజం భయం"

చదువరులకొక హెచ్చరిక.

మా చుట్టుపట్టులవారికిఁ దెలిసినను దూరస్థులకుఁ గాఁకరపత్తికి సంబంధించిన పర్వములయందలి పరస్పరసంబంధములు తెలియుట కడు దుర్ఘటము, కావున నీయంశములు వ్రాయఁబడుచున్నవి. అల్లరికిఁ గారకులగు ఆకుండి సీతారామయ్యగారు, రామకృష్ణకవికి పినమామగారును, శ్రీ వ్యాసమూర్తి శాస్త్రులవారికిఁ దమ్ములును, వని యెఱుఁగఁదగు. ఈయన నాఁడు కాఁకరపత్తిలోనున్నను, నిత్యము నివసించుగ్రామము భవశేశ్వరము. వ్యాసమూర్తి శాస్త్రులు అనువారిద్దఱు. ఈ యిద్దఱిలో నొకరికి వ్యాసలింగశాస్త్రులు అను నామాంతరము గూడఁగలదు. ఆ యీ సభలలో నున్నట్లు వర్ణింపఁ బడినవారు వీరే, 68 వ పుటలోని యుత్తరమున నున్నవారును, వీరేయనియెఱుఁగఁదగు. మఱియు నాపుటలోనే "పు. గవరయ్య" అను వ్రాలుగల యుత్తరము వేఱొకటికలదు. ఆయన వినయార్థ మట్లు వ్రాలుచేసిరి. గ్రంథములో "గౌరీపతిశాస్త్రి" అని వ్రాసినది వారినేయని యెఱుఁగఁదగు. చర్ల చలపతియను నతఁడు రామకృష్ణకవికి బావమఱఁది. తరిచిచూచినచో నాయీ విషయములును రహస్యములును దేలునుగాని ప్రతిచదువరియును అంత తరుచుట తటస్థింపదు. శృంగభంగమును జదివికొని పర్యాలోచనోత్తరరూపమున నున్న యుత్తరములు చదివికొని అందలి శ్లోకాల్లును, ఉత్తరములయందలి శ్లోకాల్లును, ఎవరెవరివో మనమునకుఁ బట్టించుకొని చప్పట్ల పర్వమును జదివికొన్నచోఁ జరిత్ర మున్న దున్నట్లుగాఁ దేలెడిని. ఉత్తరము లన్నియు జదువనియెడ 68 వ పుటలోని యుత్తరములవఱకేనిఁ జదివికొనిన సత్యస్వరూపము చాలభాగము తెలియఁగలదు. ఏమి పాపమో వీరు మొదటినుండియు నసత్యప్రకటనకు గడు సాహసించుచున్నారు. వారి గొప్పఁదనమునకుఁగాఁ బాటుపడు విషయము మా కవసరములేదు గానఁ బీఠికలో నొక విషయము సూచించి విరమించితిమి. ఉభయ శాస్త్ర ప్రవీణత్వము వీరికిఁ బదిమాసములలో వచ్చిన ట్లూహింపనయ్యెడిని. జయంతి భగీరథ శాస్త్రులవారిపద్ధతిజము మొదటిడి రెండు మాసములు చదివి మానివేయునప్పటికి కీలక సం॥ వైశా

ము పర్యవేశించినది. ఆ సం॥ ఫాల్గునములోనే వీరు పిఠాపురమునఁ బ్రవేశించిరి. అదిమొదలు "ఉభయశాస్త్రప్రవీణ" అని వాసికొన మొదలిడిరి. పదిమాసములలో సిద్ధాంతకౌముది తిజంతము మొదలు యావత్తును బూర్తియగుటయే గాక ఇంకను మిగిలిన వ్యాఖ్యానములు భాష్యములోఁ గొంతభాగమును జదివి, తర్కముకూడఁ జదివినారు. ఇందులో నిఁక నొకచమత్కారము, రెండుమాసములు జయంతి భగీరథశాస్త్రులవారివద్దఁ బుస్తకముపట్టి వదలినతరువాత గురువెవరో తెలియదు. అతని నిప్పుడు క్రొత్తగా సృష్టింప పలసి యుండును– ఈయంశ మంత ముఖ్యముకాదు. "ప్రపేదిరే ప్రాక్తనజన్మ విద్యాః" కాచ్చనుగాని సత్యనిర్ధారణకు మాకుఁ దోడ్పడు విషయముగానఁ జర్చించి వదలితిమి. చదువకయే ఉభయశాస్త్రుపర్వీణులు వెంకటరామశాస్త్రులవా రైరిగదాయని కాఁబోలు రామకృష్ణశాస్త్రులవారు సభకు రాకయే యింటను దాఁగియుండి విజయమును బ్రకటించికొనిరి. ఇంత యప్రౌఢపు వార్తలను విమర్శించుటయే తప్పుగాని లోకసామాన్యము కొఱకుఁ గష్టించు చుంటిమి. విస్తరము గురుదక్షిణలోనగు భాగములలోఁ జూడఁదగు. మీమీ బుద్ధిబలమునఁ గూడ విమర్శింపఁదగు. రాఁబోవు పర్వకథకు సూచకముగా సత్య సందేశమునుండి యొక పద్య ముదాహరించుచున్నాఁడను. ఉ॥ "నీయపకీర్తి కజ్జలము నిల్పఁగనే మహనీయుఁడాడఁగా నేయెడ నుద్భవించినదో యీశ్వరవే రనుదివ్వె సార్థకంబాయె, భవద్ధైర్యాంధ్య మడుగంటఁగ వెల్గెను గారవల్లిలో, జేయనకింక నీవెడఁగు సిగ్గిలకున్న దదేమి పగ్గెయో" చూచితిరా! తన కై తన సన్నిహితు లొనర్చిన మహాకార్యమునకు నేను సిగ్గిలవలెనఁట! తన బావమఱఁది వేరఁ బ్రతికాముఖమునఁ బ్రకటించిన తన శృంగభంగమును జూచి ప్రాజ్ఞులెంత గర్హించినను దాను సిగ్గిలవలసిలేదు గదా! తనబదులు, తన సన్నిహిత బంధువులబదులును గూడ నేనే సిగ్గిలుదుఁ గాక, విశేష మక్కఱలేదు గాని ఆనాఁటి కరతాళమహా హావకర్తలతో నొకసారి ప్రాజ్ఞ మహాజనులుండు సభకువచ్చి యీపద్యమునే చదివి వారిని మెప్పించినచో నతని సారమొక యరనిమిషమునఁ దేలెడినిగాని యది యీజన్మ మధ్యమునఁ దటస్థించునని తోఁచదు. కావుననే యీ యీ పల్లదములనెల్ల మహావాక్యములుగాఁ గైకొని యీ మహాభాష్యము వ్రాసి సత్యనిర్ధారణమునకై పాటుపడపలసి వచ్చినదని ప్రాజ్ఞులు తలంతురుగాక. ఇప్పటికి నెలువడిన వీరి పల్లదములలో నూటి కొక్కటిపంతున నెత్తి జూపితిని. నిన్న నేఁడు వచ్చు పల్లదములు మఱియును ఘోరముగా నున్నవి, "భాంచోద్ధలం కోరుపాక" మఁట, యేదో అఁట! యేదో అఁట! అవియన్నియుఁ జదువరులే విమర్శింతురుగాక! ఓం స్వస్తి.

ర ర

ఉపోద్ఘాతము

చదువరులారా!

విపులమగు పూర్వరంగపీఠికయు, వేమవరాగ్రహారశతావధానపీఠికయుఁ జదివియున్న మీకుఁ బ్రకృతవివాదమునకు సంబంధించిన సోదరులయుఁ బదభిమానులయుఁ గుకల్పనలు చాలవఱకు బోధించి యుండును. ఏ పుటలోని శిష్యసోదరుల తప్పుడు రిజిష్టరుత్తరముకూడఁ బైవిషయమును బలపఱచునట్టిదియే, అది యటులుండె, ఈ కిందియుత్తరమును దిలకింపుఁడు.

నెకరికల్లుపోష్టు, నర్సారావుపేటతాలూకా 8-12-13 కుంకులగుంట.

...నేను ఏతగుపాటియో కావ్యపరిచితిగలవాఁడను సుకవిపాదపద్మవిధేయ పరమాణుఘును... నన్ను నేమహాలాభము నభిలషించియో యేయోర్పులేని యోగ్యులో తమరాశిలోఁ జేర్చికొనుటకు అక్టోబరునెలలోఁ బ్రిచురించిన సువర్ణలేఖలో తమ్ముఁను దపు, యవధానసిందను గూర్చి వ్రాసిన యవాచ్యోపన్యాసములో నన్ను దస్కతుదారునిగా జేర్చి "ఫోర్జరీ" యనియేని వెఱపక ప్రకటించియున్నారు ఆసాహసచాకచక్యములు వారికేతగును. నిజమునకు నేనింతవరకు తమ పుస్తకములలోని ఫొటోలనుజూచిన భాగ్యవంతుడనే కాని తమసాక్షాద్దర్శనము చేసిన ధన్యుడనుకాను. ఇట్టిస్థితిలో అవధాన మెపుడు చూచితినో యా యసత్యవాది యుపన్యాస మెపుడు వ్రాసితినో పరమాత్మునకెఱుకయగు, ఈ జాల్మపర్జన్యులు తాము యెరింగియేయున్నను కాలౌచిత్యమునుబట్టి తమకు నేనిట్లనపరాధనని విశదపరచికొనుటయుక్తమని వ్రాసికొంటిని, తమయనుగ్రహపూర్వకపుజాబు వచ్చువరకు నిరీక్షించుచుందును.

క. టక్కరులల్లెడి టక్కులు, టక్కున గ్రహియించు నాకడంకయుఁ దమకే
చిక్కును వెంకటకవివర!. యిక్కలికాలంబునం దనేకవిధాలన్.

చిత్తగింపుడు.

వశం వృసింహయ్య.

ఇట్టి తప్పుడు సృష్టిచేయఁగల మహానుభావులు చేతులోఁ గల సోదరులకు
నెవరు దీటుగాఁగలరు? పైయుత్తరమువలన వారిపక్షమున నుండువారిత త్త్వము
నుంత దెలిసియుండును గానఁ బాద్యుల * పల్లదములను నిత్యమున బ్రకటిం

(* హితకారిణి చేయు నధికపరిసంగము దిజ్ఞాత్రము)

'మీలో వెంకటకవియా?, తిరుపతికవియా?, 'వెట్టివెంకటాయ' 'నిజము గా శ్రీతిరుపతి వేంకటేశ్వరుల పర్జ్ఞావిశేషమునకుపమింపఁదగినది యొక్క మేడిపండే, గంగిరెద్దులయాటలోఁ గొనంకిదాసుఁడు అను వేషధారి అమ్మల్లారా నాదీపెండ్లి, అయ్యల్లారా నాదీపెండ్లి, అన్నల్లారా నాదీపెండ్లి, అని కేకలు వేయునట్లుగా మేము శతావధానులమని పర్కటించుకొనుట మిగులఁ బరిహాస పాత్రముగా నున్నది. "వారి పూర్వకర్రియలఁదెలుపు గుంటూరిసీమ పూర్వరం గము...ఉత్తరకర్రియల నెఱిఁగించు గుంటూరిసీమ, ఉత్తరరంగను, వీరీ చండా లపుబని నేలచేయువలెను. చివుకుల అప్పయ్యశాస్త్రిఁట ?...మనోరంజనివినోద మామిడికేడు,... తురకదాసరికి ఈతమజ్జిగన్నట్లు, అప్పయ్యశాస్త్రి తురక తెలు గుకు" వెర్రిప్పయ్యా,... తిరుపతివేంకటేశ్వర్ల మేళంలో యితడొ హంగు దారుడు,- చీవాట్లు తినకు "వేశ్యవిధమున ... వీరు నిందుల్యులగుట చాల శోచ నీయముగానున్నది. నియోగిశిఖామణులనియు... యు... యుఁ దెగబొగడు చుండిరి...గంగిరెద్దులవాండ్రి...పైస..., యిచ్చిన ఎట్టియధముఁడైనను వానిని మహారాజు...అని పొగడుచుందురు అట్టి మతమునే తమరవలంబించుట చాల శోచనీయము" 'ప్రాతలంజలు వీరమాతలైరి' "తిరుపతివేంకటేశ్వరులు... వేశ్య మాత కప్పయో చెల్లెలోయైన ప్రజ్ఞచే నిరసించుచు... యనుకూలుఁడైనవారిని బెద్దఁబొగడుచు 'గంజాయిపోకురా, సారాయిపోకురా, బాపనోండ్లందర్లో పెద్దోడుతాగలేద" అను పాటలుపాడుచున్నారు. "చీ, చీ, యని నిరసింప శోచ్యస్థితిలోనున్న యభినవసరస్వతిని" ఆయన (వీర్ఛారి సుబ్బయ్యగారు) తి॥ వెం॥ ల, నెక్కించి యన్యతమహిషమ్ములంబూనిచి పాపపుబండిదోలుచున్న మహానుభావుఁడు, అయ్యా గంగరాజుగారు 2 గంగరాజుగారూ, ఓహోగంగ రాజుగారూ??? మురిగినకాలును మూసిపెట్టుకొని 'మాగుండూరుసీమ" సలా ములు చేయుచున్నాను. క॥ మస్తానునామకుండ ... మహమదుసుతుఁడఁ' "గాని స్వయంపాకివాని సర్వశూన్యశతకము,"

చుచు యుక్తాయు క్తజ్ఞానము నవలకు నెట్టి పాటుపడుచున్న 'హితకారిణి' 'మనో రంజని'ల యందలి పర్వతప్రాయములగు దబ్బఱల నిందుదాహరించి ఖండించుటకు మీరేసమ్మతింపరు. లోకులహృదయమునం దవి యేతీరున నెక్కి-యున్నవో సుంత తెల్పుటవలన నాపత్రికాద్వయమునకుఁ గొండొక వివేక మబ్బవచ్చునని యెంచి విజ్ఞాపన మందులకు సాధకములగు నంశములు గొన్ని యుదాహరించెదము.

12th August 13.

(1).....మఱియు హితకారిణి, మనోరంజని యీ రెండుపత్రికలు మీ కషయశస్సును గలిగించుటకై గంకణముఁ గట్టికొన్నట్లు దోచుచున్నది. జూలై నెలలో

☞ ఇట్టి తప్పుడుకూఁతలు కుప్పతెప్పలు, ఈ స్వయంపాకివాఁ, డెవరో యెఱుఁగుదురా? స్వయంపాకుల లక్ష్మీనారాయణశాస్త్రికి వచ్చిన పాట్లివి.

(మనోరంజనిచేయు నధికపరిసంగము దిజ్ఞాత్రము.)

ఓ యెండుగండి కవులారా, జైలులనరయుఁడయ్య, భరణంబునకు దావవై వుఁడయ్య, ఒడలెరుంగనిసివ మిప్పుడుండఁదగునె, చీచీ? యనిప్రజ్ఞాతిశయము లేప గింపఁగ నేతావున సభయటన్న నింక నేగకుఁడీ 'వారు (తిరుపతి వెంకటకవులు) వ్యర్థముగా మాపై మిడుకుదురు, నీ యిజారులో నాపైజారన్నట్లు వారిపుస్తకములో వీరి పద్యమెట్లో" "వారి (తిరుపతివేంకటేశ్వరుల) యీతలపంపు చైదములు" "అమ్మదగ్గఱఁగిర్రిందఁ దొంగున్న నేమి అయ్యదగ్గఱ నేలఁ దొంగున్న నేమి" "లేని మగతనము నాశించియెగడ? తమలో నొకరు మీసముంచికొనిరి" "పాగా, పంచా చూచి పాపరాజువనుకొన్నాను, పేరాజువంటోయ్! యీకార్జా, "చీ? పహ్వా? యెంతబిద్దె ఈబిద్దెనువీరు (తి॥ వెం॥ కవులు) మాయింటిపొరుగు బుచ్చమ్మ కడ నేర్చుకొని యుండవలెను. మా చిన్ననాఁడు మా పొరుగున నొక సద్బ్రాహ్మణుఁడు నివసించెడివాఁడు' అయనభార్య బుచ్చెమ్మ కొంచెం పైయాటకత్తె..." "పండితరాయలు తిట్టెంగాని తమవలె బూతులు తిట్టి తన్నులు తిని....."

☞ ఇట్టి నెనోన్నకలవు, పాకము ముదురుచున్నది. ఇంకు మొదటివేవో కొన్ని తప్పఁదక్కినవి పత్రికాప్రవర్తకుని స్వహస్తలిఖితములు సుఁడీ, ఇతఁడుగూడ నొకసత్య నివేదకుఁడే, ఇతఁడును విమర్శనకర్తయే, ఇతఁడును మానిసియే??? ఔరా! కాలమహిమ, ఖాంతంపాపమ్.

వెలువడిన మనోరంజనిలో పత్రికాధిపతిగారు తమ గుంటూరిసీమ గ్రంథము నంతను విమర్శింతుమని వ్రాసియున్నారు. చూచుకొనెదముగాక, 'యతోధర్మ స్తతోజయః' చూడఁజూడఁ గొందలు మీ యమూల్యమగు కాలమును వ్యర్థపుచ్చఁ జేయుటకై పూనినట్లున్నది. ఇంతకు నిది కాలమహిమ..."

ఎ, యస్, రామకృష్ణులు.

5489 Regimental Bazaar
Secunderabad (Deccan)

అమరావతి 10-2-14.

"హితకారిణి" యను ఏలూరులో ప్రచురింపబడుచుండు వారపత్రికలో యిప్పటికిన్ని వారమునుంచి అనగా ది 14-12-13 తారీఖు పత్రికలోయున్నూ, ది 1-2-14 తారీఖు పత్రికలోయున్నూ 'పాతగోడకు పూత చక్కన' అను హెడ్డింగుపెట్టి వ్రాయుచుండు అవాచ్యప్రవ్రాతలను తమరు పత్రికాముఖమున చూచియే యుందురు. యిట్టి యప్రస్తుత ప్రసంగమును జరుపుచుండు ఘనుం డెవడో 'సశేష' మని వ్రాయుచుండుటచే దెలియకుండానున్నది. ఇంత మాత్రపు కారుకూతలు వ్రాసినంతనే...యిట్టి తప్పుడువ్రాతలు వ్రాయుచుండు మహానుభావుడెవడో తమకు తెలిసినయడల తెలుపవేడెద.

జానపాటి వెంకటప్పయ్యవ్రాలు.

ఏలూరు, 6-8-13

...మనోరంజని దుడుకుగ వదరుచున్నది. చూచితిరా?.

మై. కృష్ణమూర్తి.

జానపాడు 7-9-13.

..."హితకారిణి మీరుఁ చూచుటలేదా, వాగుడెక్కువయినదే?

జా॥ పట్టాభిరామశాస్త్రి.

లోకులయభిప్రాయముల నటుంచి తోడిపత్రిక లగు సుదర్శిని మొదలయి నవి వీరల పోకడల నెట్లు నిరసించుచున్నవో చూపుటకూడఁ బ్రస్తుతము కాకపోదు.

(1914 సం॥ జనవరి 1 వ తేది సుదర్శనీ పత్రికనుండి)

విజ్ఞప్తి

ఆర్యులారా! దేశము చేసుకొన్న పాపము చొప్పున నిప్పు డిచ్చట జూచినను, మనోదండి, కవులు మిక్కుటమయి గురుకులవాసపాఠపఠనాది వృథా శ్రమము లక్కరలేకుండనే సులక్షణసారనామకగ్రంథమాత్రశరణ్యులయి తగుదుమని ముందునకు వచ్చుచున్నారు. తమ రాడుకొనుమాటలనే గణములను పరిస్తరించుకొని యందమిడ్చి పద్యముగా పొదుపుజెట్టిన వాడెల్ల కవియగుచున్నాడు. ఇందంతగాడప్పలేదు కాని తానాస్థితిలోనే యుండి తనతోడి బాలికలతోడనే సల్లాపములాడికొనక విశేషించి పెద్దకుండల కెసళ్ళు పెట్టుచు జూచుచు భాషావ్యవసాయమున గడిదేరిన నెట్టి పండితకవులనేనియు బూచిక పుల్లలవలెం దీసిపేయుచు నొడలెఱుంగని సివములాడుచున్నారు! ఇందుకుం గారణ మిప్పు డీతెగ యెక్కువగుటయు నాతెగ తక్కువగుటయే! వినీతవాణి కిప్పుడు కాలదోషము పట్టినది. ఈపత్రికలలో నప్పుడప్పుడు తిరుపతి వేంకటేశ్వరకవులంగూర్చి చర్చించబడుచు వచ్చినది. తత్సందర్భమునం గొప్పరపు కవులను గూర్చి కూడ నొండు రెండు సారులు వ్రాయంబడినది. ఈ పత్రిక యుద్దేశము పాండిత్యము నభిలషించుటయేకాని వేరుకాదు. ఈ తిరుపతివేంకట కవు లెట్టివారో కనులనైనం జూడలేదు కొప్పరపువారి నంతకుమునుపే చూడ లేదు. పరిచయ మున్నప్పుడుగదా స్నేహవిరోధము లేర్పడుట, అదిలేనప్పుడవియు నుండవుగదా? ఇట్టివిషయములో డిశంబరు 15 వ తేదీ హితకారిణిలో "సుదర్శనీ పత్రికాధిపతి సోదరకవులను దిట్టినట్లుగా" అను నీమొదలయిన వాక్యములుకొన్ని సశేషవ్యాసములో నెవ్వరో వ్రాసిరి. ఇదేటి యన్యాయము? సోదరకవులను దిట్టినదెప్పుడు? తారతమ్యచర్చ చేయుటయెల్లం దిట్టుటయేనా? ఈ సోదరకవులెవ్వరు? వీరి నెందుకుం దిట్టవలెను? ఎందుకు గౌరవించవలెను? గౌరవా గౌరవము లెప్పుడుపుట్టును? తదనుభవమునిమిత్తం బట్టును. ఆయనుభవ మెట్టిది? తద్గ్రంథపఠనరూప మయినది. తిరుపతి వేంకటకవులమీద గౌరవ భావమేలగుదురవలెను? వారిగ్రంథములను బఠించుటవలన, ఆగ్రంథములలోం గవిత్వవస్తు వుండుటవలన. కవిత్వవస్తువన నేమో? ప్రత్యేక మొకగ్రంథము వ్రాసినంగాని యిక్కడ స్ఫుటపఱుపఁజాలము. అట్లే కొప్పరపువారుంగూడ పదిగ్రంథములు రచించి మన కనుగ్రహించినండు అప్పుడు గౌరవాగౌరవములు

స్థిరపఱుతము. రెండు బంగారు కణికలు వన్నె గట్టవలసి వచ్చినప్పుడు నికషోపలము (గీటురాయి) పైనొక్క రేఖయే కానవచ్చుచుండెను. రెండవది స్వరూప శూన్య మయి యుండెను. అప్పట్లఁ జేయవలసినదెద్ది? గీటురాతిపై రెండవ కణికనూడ నొకింతగీసి చూపరాదా? అప్పు డేతగవులు నుండవుగా! అది యే లోకో రహస్యముగ దాఁచిపెట్టి ఊరక "నాకణిక పదియార్వన్నెపచ్చను తక్కినవన్నియు దీనికి దిగదుడుపు" అని బూకరించనేల? వారి కవిత్వము విన్న వారికిఁ జాలదా? యని చెప్పఁత్తురేమో? "వారువిన్నారు వీరువిన్నా" రని యీమూజివానీ సాక్ష్యము లెందుకు? నాల్గుగ్రంథములీవలఁ బాఱవేయరాదా? అవియే పోరాడునుగా! కావున నోపాఠ్యులారా! సుదర్శనీపతిగ్రాధిసతి తిరుపతి వెంకటకవులను ఆకాశమున కెత్తుచున్నాఁడనియుఁ గొప్పరపువారిని దిట్టుచున్నాఁడనియు, నిత్యాదులు వ్రాసి స్వచ్ఛపత్రములఁ గళంకపఱిచవలదు. వైవ సాక్షిగా నించెవ్వరును నాకు హితులుగాని అహితులుగాని కారు. ఇదిగాక వేనొక్కఁడను ఆకాశమున కెత్తినంతమాత్రమున నిస్తేజస్కులు ప్రకాశవంతులగుదురా? లేక తృణీకరించినంతమాత్రమునఁ బ్రకాశవంతులు నిస్తేజస్కులగుదురా? ప్రాజ్ఞలోకమున నేదియో స్థిరపడి యుండనేయుండినది. ఇంతకును లోకమంతయుఁ బక్షపాతమయమైయున్నది. తారతమ్యజ్ఞానము పోయినది. సత్పాండిత్యమునకుఁ గాలదోషము పట్టినది. నేతిబీఱకాయలోని నేతితో సంతర్పణములు చేయుచున్నారు. అయిన నోయధునాతన కవినామకులారా! వైవ పదార్థము తన విలాసమును దెలిసికొనఁ దగినపాఠ్యులను మచ్చనకైన నచ్చటచ్చట దాఁచియుంచకపోలేదు. వాణి యొకరిసొమ్మ్మగాదు. ముఖేముఖే సరస్వతీ. కాని, విభక్తిపర్యన్తజ్ఞానమయినను లేక రామశబ్దమైనను దెలియక యొండుదెండు తెలుఁగు పొత్తములుచూచి యందందలి ముక్కల నేరితెచ్చి యతుగుఁబెట్టుచునుండువారు, వాఠ్యులకుఁ బత్రిక లందుఁబాటుగా నున్నవి గదాయని ఉభయభాషా నిరాఘాట పాండిత్యమును సంపాదించి యావ్యవసాయములోఁ దలలు చితుగఁగొట్టుకొని వ్రణకిణాంకదేహులయి యున్న విద్వత్కర్కశులను గుఱ్ఱిగవ్వలక్రిందఁ జేసిచేయుచున్నపుడు మానవసామాన్యవ్యక్తికి నూఁటఁ గలుగదు. కావున నవధారుఁడు! ఎంత చచ్చుకవిత్వముఁ జెప్పఁబూనినను అకారాకారసకారాంత భేదములు, ధర్మ్మధర్మ్మ భేదములు, మున్నగు సామాన్యవిషయము లయినను దెలియవలసి యుండెను. అందుకుఁ బంచకావ్యజ్ఞానమయిన నుండవలెను. అంతమాత్రపు శక్తికైనను ఓర్వలేక తీరి కూరుచుండి

యూరక తేరగా విద్యా ప్రాముఖ్యత సంపాదింపవలెననెడు దురాశచే విగట వాదములు చేయుచు బొల్లి కవిత్వములు చెప్పుచు వాణీప్రసన్నుల గడ్డి పఱికల వలెఁ దీసివేయుచుందురేని అట్టివారి ముక్కులు పిండి తదుగ్రధిరబిందువులచే భూదేవికి దర్పణము చేయుటకై సజ్జీకృతాంగుళిపుటులు కొందఱు అపరిమత్తులయి యున్నారని యిప్పటి యమిధునకృత్యపరిసవలాభాభిలాషు లెఱిఁగి యుఁందుగాక. లజ్జ యమనది నిఘంటువులలోనైన దర్శన మిచ్చుగాక. "మహారాజ సుతావాసి న నూతే— వినా" మహారాజసుతశ్చాపి నకవిఃపాండితీంచినా.

(1914 సం॥ ఫిబ్రిబరి అభినవ సరస్వతినుండి.)

నీతి బోధ

మనోరంజనీ పత్రికాసంపాదకుఁడగు .....రావుగారు తమ మృషావచనంబులు గుంటూరుసీమ, ఆర్యమతబోధిని, సుదర్శని, పత్రికలలో సవిశేషముగఁ జర్చింపఁబడుటాది, కసిపోక మసిఁబూసికొనినట్లుల సరసమగుమార్గమున విమర్శింపఁజాలక కడకు వాగ్వ్యయముఁ జేయుచున్నారు .....పత్రికలలో మూఁడుపాళ్ళు తిట్లుతప్ప మఱియేమి కానవచ్చుటలేదు ... ... వీరికి సద్బుద్ధి గఱపువారనేకులు గలరు గాని. వారు కులాభిమాను లని యపలాపింతురేమో యని మతాంతరుల (వైష్ణవుల) మగు మేమే వీరి కీవిధమున నీతిగఱపుచున్నా రము.....

క. మునుబ్రహ్మద్వేషంబునఁ, జనినాఁడవు కొన్ని నాళ్ళు సత్యంబును గ
నినాఁజాలక నేఁడకటా, ఘనుఁ డిర్పతివెంక టేశు గర్వాంచెదవే!

ఈ. పత్రిక చేతనుండెనని వాగ్యుఁగఁబోకు మసత్యముల్ సదా
పత్రపవీడి ధీవరులఁబైకొనఁబోకుము చేతిమోఁదుగాఁ
గృతిగమముల్ లిఖింపకుము కింకవిమత్తగజేంద్రసింహ లో
కత్రియభాసమానవర గర్జితముల్ విని మిన్న కుండుమా!

చ. తెలిసియు నిదగ్రిబోపకుము దేవుఁడొకండుఁగలాఁ డటం చెదఁ
దలఁపుము పుణ్యపాపముల ధ్యానముఁజేయుము కూలికిఁ విసం
బెలమినిఁ గొల్చిబోకుము కవీశ్వర వైరముదాల్పఁ బోకు మీ
తెలివిడిఁగూర్చుమమ్మఁ బడఁదిట్టకుమయ్య! గుణంబెఱుంగుమా.

శేషాద్రిరమణకవులు.

మునుపు 'పర్యాటకపత్రిక' చాలనవ్యక్తముగాఁ బ్రబలపించుచుండెడిది. కర్మవశమున నది యంతరించినది. పదపడి దానిభారమును వహించి నియతముగా ప్రకాశించున్నవి 'హితకారిణీ' 'మనోరంజకులు' వీనియందలితప్పుడుఁబ్రసంగమునకు రోసి కొందఱుపాఠ్కులు మందలింపులనువాఱిసి పత్రికలచేరనే పంపుచుండిరఁట. కాని వానినిగూడ స్వీకరింపవలసినభార మీపత్రికల కుండుట న్యాయసిద్ధమైనను. నివి *స్వీకరించుట లేదఁట. సోదరపక్షీయులు దేనిని తిఱస్కారము॥ కవులపక్షపుఁబత్రికగా నపలపించుచున్నారో, ఆయభినవసరస్వతిగూడ బ్రిచురించుటలేదఁట? హితకారిణీమనోరంజనులలో నేయే పేరులతోఁ దప్పుడు పత్రిసంగము వెలువడుచున్నదో, అందుఁ గొంచఱుయోగ్యతను నిర్ణయింపఁ దగునం శములను లోకమునకుఁ దెల్పినచో వారివాఙ్మతలతత్త్వము తెలుపకయే బోధపడవచ్చునని యెంచి కొందఱట్టిసందర్భములను దెల్పుచుఁ గడు మృదులముగా ప్రకాసింపుచువచ్చిరఁట! వాఙ్మినవిషయములు యథార్థము లనుటకు లవమును సందియములేదఁట! అందుల కితరులసాక్ష్యము లక్కఱయేలేదఁట! ఎవరినిగూర్చి వాఙ్మిరో వారే యొప్పుకొనఁ దగియుండునఁట! ఆయాసంగతులు పదిమంది పెద్దమనుష్యులు గలవివాహపుసభలు లోనను ప్రదేశములకు సంబంధించినవి కాని పరమరహశ్యములు గావఁట. అట్టి బహిరంగ సందర్భములను గూడ నభినవ సరస్వతి పత్రిచురించుటకుఁ గొంకి 'యేకట్టనునిప్పున్న నదియే కాలునని యుపేక్షించుచున్నదఁట. వ్యాసప్రేషకులీతత్త్వము 'నెఱుఁగక మాపేర వానిని ప్రకటింపవలసిన దని పార్థనాపూర్వకముగాఁ బంపుచున్నారు. సత్యనిర్ధారణాతత్పరులగు నవ్వారికి మాకృతజ్ఞతా పూర్వక నమస్కారముల నర్పించుచు గ్రంథవిస్తరభీతిచే నవ్వారివిపులవ్యాసములను వదలి యయ్యనఘుల నామములలోఁ గొన్ని మాత్రమిట నుదాహరించుచున్నారము.

(1) చింతామణి రాజగోపాలకవి (2) చేవూరి లక్ష్మణకవి, లోనగువారు.
వీరిలోఁ గొంద అభినవసరస్వతియం దారోపించిన దోషమును దెలుపఁదగు

---

*'... దీనిని హిత కారిణికిఁ బంపించియుంటిని. కాని యది పత్రిచుర పడలేదు. తిరిగి వాయలేక యీచిత్తు నే తమకు పంపించితిని.

చివ్వకుల అప్పయ్య.

☞ ఈయన దేనిమూకడవంపెనో దానిని విస్తరభీతిచే వదలితిమి,

నుత్తరములలో నొకటి రెండిటి నుదాహరించెదము.

"యీ...రావు యిదివరకు తమ నోటీసులోనికి వచ్చినవాడే. యీతడు మా పల్లెటూళ్లలో మిగుల గప్పాలు గొట్టుచూ "వారనగ నెంత వీరనగ నెంత" యనుచుండును ఇట్టి వీనికి నేటికి తగిన ప్రాయశ్చిత్తము జరిగినది. యీ సంగతి పత్రికామూలముప నెల్లరకు నెఱిగించుట సరోత్తమమని నా యభిప్రాయము"...పట్టాభిరామశాస్త్రిగారు యిట్టి విషయములలో శ్రద్ధపుచ్చుకొనరు. అనేక పిచ్చి పత్రిక లీ కాలమందు ఓంకారం గురవరాజు మొదలగువారి పిచ్చి వ్యాసములచే నిండుచున్నను...అభినవ సరస్వతి సాహసింపకున్నందులకు చింతిల్లుచున్నవారము. యీ గాథను...తమ గుంటూరు సీమయందుగాని ప్రచురింప ప్రార్థించుచున్నాను చేపూరి లక్ష్మణకవి 8-2-14.

——

"చింతామణి రాజగోపాలం ప్రాసుకున్న విజ్ఞాపన.....ప్రస్తుత కాలమున గాకవు లెందరో తమ యశస్సునకు లోటు గలిగింప యత్నించి నోటికి వచ్చినయట్లు పత్రికలలో గీకుచున్నారు. అట్టి పిచ్చి వ్రాతలనేని బెరుగనిచ్చుటంత మంచిది గాదనుట జగద్విదితమేకదా! కాన నటువంటి తప్పుడు వ్రాతలకు మీరు జవాబు నొసంగుట సమంజసము కాదు గనుక నన్నుబోట్లందులకు తగియుందురుగదా? యీ సంగతి నెఱిగియో యెరుగకయో పట్టాభిరామశాస్త్రిగారేదేని వ్యాసమునుగాని, పద్యములనుగాని, సహేతుకముగ వ్రాసి పంపినను బ్రచురింపక మిన్నకొనుచున్నారు. అందుచే 'హితకారిణి' మొదలగు పిచ్చి పత్రికలకు జవాబులు రాక నిలవ యున్నవి. యింతయేల యీమధ్య.....గారికి...పలన కలిగిన పరాభవమును క్లుప్తముగా వ్రాసి పంపుకొని యున్నాను. అది యేమగునో తెలియదు..."

చింతామణి రాజగోపాలం. 14-1-14.

——

పత్రిక యనఁగా వివేచనాజ్ఞానము కలదియే గాని యన్యము కానేరదు. ఆంధ్ర, కృష్ణ, సువర్ణలేఖ, లోనైనవి మొదట నీ శాఖాభిమానుల తత్త్వము నెఱుఁగకయో, అభిమానులలోని పురుషులలోఁ గొందఱు కార్యస్థానముల నుండుటంబట్టియో మోసపడి పదపడి కన్ను తెఱచి యిప్పు డిప్పు డీ గొడవనుండి విరమించినవి, కాని విరమించునప్పుడు పై పత్రికలలోఁ గొన్ని చాల సయుక్తికముగా విరమించిన వని వ్రాయక తప్పదు. ఆయీ సందర్భము, మేమవరపు

పీఠికలో వారి వారి స్వహస్త లిఖితములగు జాబులవల్లనే తెలిసికొనవచ్చును. అది యటులుండె, సత్కృతము

క....మతియెటేగి యెట్లుగనేరని, కఱటిం దెలుపంగ గమలగర్భుని వశమే. (భార-ఆది-ర-ఆ)

అను తెఱగున వర్ణించు పత్రికల రీతిం దెలుప నంచలి వ్యాస మొకటియే ముదాహరింపక "నీటిలో గేదెను బెట్టి బేరము చెప్పుట యుక్తము" కాదని స్థాలీపులాక న్యాయమున నాయయుక్తప్రసంగము కొంచె ముదాహరించి చూపుచున్నారము.

(1914 సం॥ 4-11వ జనవరి తేదీల హితకారిణి నుండి.)

...మరి నాల్గు దినములకు కవుల కంకణముల సభ జరిగెను. ముతక సౌమ్య చందంబున "ఎక్కడో కొడితే ఎక్కడో రాలిన వన్నట్లు" ఎక్కడ వేమవరం? ఎక్కడ గుంటూరు? ఎప్పటి అవధానం! ఆహా గుంటూరుసీమను పడ తిట్టిన దిట్టకవులకు తిర్గి గుంటూరునందు నిట్టి కంకణములు దగిలించుట చిత్రము. చివరకు యిట్టి గుంటూరేదిక్కయ్యెగా యీ కవులకు!.....అనగా దీని కంతకు కారకులు గుంటూరు వైదికోత్తములు గొందఱని యూహింపనగును. ఈ రోజు లలో ఒక చిన్న పిల్లవాడైన ఒక పనిని చేస్తే 'థ్యాంకుయు' అన్నట్లు ఊ-ఊ అంటె మెడల్సు, కడియాలు, గాజులు, ఉంగరాలు, తాటిబొట్లు, మున్నగు బహుమానాలు. పూర్వకాలంలో యెంతో గొప్ప పండితుడైతే దుస్సాలుపలు బహుమానం యిచ్చే టప్పటికి యెక్కువ. సత్కృత్కుడు.

ఏ 'సత్కృత్కుడో' యేదియో వార్తనెనే యనుఁడు. ఇండేమి స్పృహణీ యమగు నంశ మున్నది. ఇందు సత్కృత్కుఁ డింకను నెంతో *సోడ వెళ్ళఁ

గుంటూరు గుబగుబలు. సానిపాట, కవులు.

* ఈ నెల 16 తేది రాత్రి 9-30 గంటలకు జెంగుభూరు నాగరత్నం పాటకచేరి జరిగి యుండెను..... ముందు కవులకు గంకణాలు తగిలించి తరు వాత రాత్రి సానిపాట అని అనుకున్నారట. కాని యేకారణమువల్లనో ముందు పాట జరిగినది. 20 తేదీని కవులకు కంకణముల బహుమానము జరిగినది. రాత్రి సానిపాటకు కవులు హాజరైరి..... అదిగాక యొక చక్కని సిద్ధాంతమును తెలిబుచ్చిరి. సానులు వివాహమే చేసుకొనినచో జనులకిట్టి యానంద మెట్లు

బెట్టెను. అది యటులుండె, ఏమైనను 'హితకారిణి' పత్రికలో నిది చాల మెఱుగు, ఎట్టి బూతుఁగూఁతలేని యిది ప్రచురించెడి నను రహస్యము నీ 'నక్షత్రకుఁ' డెఱుఁగఁడని తలఁచెదము, లేనిచో నిత్ఁ డింత మృదువుగా వ్రాయఁడు, మఱియు నీవిచార గ్రస్తుని విచారమును బ్రచురించినాఁటి "హితకారిణి"యే వేఱొకట నీకిందియక్కరములను బ్రచురించినది.

"ఈ నెల 18 వ తేదీ రాత్రి 3 న్నర గంటలకు శ్రీరాజా మంత్రిప్రగడ భుజంగరావు బహుమారివారి జ్యేష్ఠపుత్రికకు... పాణిగ్రహణ మహోత్సవము

కలుగుననియు అందున సానులు వివాహము జేసుకొనక యిట్లుండఁబలెననియు దీవించి మరీ కూర్చొనిరి. ఆహా! ఎంత నీతికోవిదులు..... ఇంతకు 'మాలాటి వారు లేరు' అనే గర్వం యున్నంత వరకు సత్యము (తి॥ వెం॥ ల) కనులకు గోచరముకాదు....."

[illegible] నక్షత్రికుని పరిహాసము దిఙ్మాత్రము చూపఁబడినది ఈపరిహాసమునకు నాఁటి గానపరిశంసాపద్యములకును గల సంబంధమును వివేచకులు నిర్ణయించుకొందురుగాక యని నాఁడు మానొడివినపద్యము లీక్రింద నుదాహరించుచున్నారము.

శా. గానఁబుక్ వినునేర్పె కా కసదు నాగస్త్రీలకుక్ గాన వి
ద్యానైపుణ్య మటంచు జెప్పికొనువాక్తల్ మాపఁగాఁ బుట్టె నే
దో నాగాంగన యంచు లోపలఁ దలంతు ర్నన్ను ; నీగానవి
ద్యానందామృతవార్ధిలో మునుఁగు నార్యశ్రేణి నాగాంగనా!

తే. గీ. స్వరము రాగమ్మ పురుషుల సరణిఁ దోఁచు
మధురిమము పూవుఁబోఁడులమాదిరి నొప్పు
చాటుగా నాగరత్నము పాటపిన్నఁ
బురుషుఁడో లేక కాంతయో యెఱుకపడదు.

ఈ. పాడుదు రెందఱో యెటులు పాడినను 'మగవానిగానముక్
జేడెల సంస్కృతంబును రుచింప' వటంచు పచించె మున్ను నే
వాఁడల భూదిక్కుం డన్యతవాదిగ నేటికిఁదోఁచకున్నె ! పూఁ
బోఁడులు నాగరత్నమును బోలెడువాం డుర్వి యింప కున్నచో.

జరిగెను..... సోదరకవులకు మణిఖచిత స్వర్ణపతకములు చెతియొకటి శ్రీరాజా గారొసంగిరి... బిరుదము నిచ్చిరి''

'కవిత్రికుని' తుట్టతుదివిచార మీ 'సోదరుల' బిరుదపరిదానాదులకుఁ బగులకుండుఁగాక. అది యటులుండె, నీహితకారిణి ననుసరించి మేము సవరింప వలసిన దొకటి కలదు. పూర్వరంగపీఠిక 2 వ పుటలో—

'తిరుపతివెంకటేశకవిధీరులఁ దెల్పెద మిమ్మిఁ దెల్పెదఁ'

అని సవరించితిమి. ఇంతకన్న హితకారిణీమనోరంజనులలో గణింపఁదగిన యంశ మించుకయుఁ గానరాదు, పూర్వరంగము 51 వ పుట 23 పంక్తిలో

వేమూరి నృసింహశాస్త్రి, శతావధానీ,

అని సవరింపవగుఁ, అందులకుఁగల బీజ మీకిందియుత్తరము తెల్పును.

"శ్లో॥ కేచిచ్ఛ్రీపతి వెంకటేశ్వరకవీ... గురుతాహేతూకవీసంశ్రియే॥
శ్లో॥ తెనాలిపుర్యాం శివరామశాస్త్రి, ప్రదర్శితె సాధు శతావధానే। అరీరచం
పద్యమిదం సభాయాం, పరిశస్తిపద్యే ష్వతిహృష్టచిత్తఃll
వేమూరి నృసింహశాస్త్రి, శతావధానీ

శా. పెండ్లాడఁ బలె వేశ్యలందురకటా! పెక్కండ్రి; రీజాతికిఁ
బెండ్లిండ్లే యగుచో సుధామధురిమ వ్రీడాకరంబౌనటుల్
చెండ్లంబోలు స్వరంబులఁ విసఁగుహాళిఁ రాగముల్ వాడుపూఁ
బోండ్లన్ జూచుట గల్గునే సభల నెట్లున్ నాగరత్నాములన్?

చ. అచలశిరమ్ములున్ జలన మందఁ దొడంగెడి 'నాగరత్న' మన్
విచికిలగంధిగానపుఁ బ్రవీణత, కన్యనిమిత్తమై సదా
పరిచలనమందు శీర్ణములపాటులు వాఁకొనఁ నేల? సద్యశో
రచనకు నట్టి గానపుభరమ్మునకున్ జగమెల్ల నూఁగెడిన్.

ఉ. "రాగము లేదు నా" కను విరాగి మనమ్మునయంపు సైతమున్
రాగము పుట్టఁ జేయునది రాగమ; రాగిమనమ్మునం దెటో
రాగము పుట్టఁజేయునది రాగమె?" యన్ వివరం బెఱింగి తా
నాగమణీగళంబు గలనాదము లీనె మనోహరమ్ముగన్.

తిరుపతి వెంకటేశ్వరులు.

'హితకారిణి' లో నంతమాత్రమేని గణింపఁ దగినయంశము కలదు గాని 'మనోరంజని' లో లవముఁ గానఁ బడలేదు దానిపోకడలు కేవల కుతంత్రీము లకుఁగాఁ బాటుపడుచున్నవి. ఆయంశ మిక్రిందిపంక్తులు తెలుపఁ గలవు.

(15 జూలై 1913 సం॥ మనోరంజనినుండి)

"...చూడలేదా- గుంటూరు సీమ మొదటనే నియోగు లంవఱు స్త్రీల నియు, వైదికులందఱుఁ బురుషు లనియు, దమ పెట్టిధోరణిం గొంత బయటఁ బెట్టుకొనిరి..."

ఇది తనవలెఁ దెల్వితక్కువగా శాఖాభిమానమును వినియోగింపని సహృదయులగు నియోగిశిఖామణులకు 'పుల్లింగములు' పెట్టుతలఁపుతో ప్రాసినప్రాఁత. భవతు, వ్యర్థయుఁగాక, నియోగివైదికుల ద్వైకమత్యమును బోధించుచు సాక్షాత్పరదేవతనుగా నియోగులను సంభావించిన యుపమానకల్పమునం దేమో దుర్ధ్వని వాపాదించుచున్న యీపత్రికగాని వేఱొకటిగాని యీవిషయమున కంతకన్నఁ జక్కని యుపమానమును సేకరించి చూపినచో మే మదానిని శిరసావహించి చిద్దుకొనుచున్నారము. 'ఆ' అంటే అపశబ్దము 'ఊ' అంటే, ఉపశబ్దము, నారాయణా, అంటే, బూతుమాటయునుగాఁ బ్రిసంగించు జ్ఞానలవదుర్విదగ్ధనిశంకయగుటచే 'ఛందానురోధమున' నుత్తరింపఁబడియె, తగిన సహృదయు లెవరేని యడుగుచో * సాంఖ్యమతానుసారమునఁగాని, ‡ దేవీభాగవతరీతిచేఁగాని, † ఆలంకారిక మతసందర్భమునఁ గాని యియ్యెడ వ్యర్థపలసిన ప్రమాణములు చాలఁ గలవని విజ్ఞులరయుదురుగాక. పనిలోఁ బని. మనోరంజనీ, హితకారిణులించుక యుత్తర మిచ్చినదని తలఁపఁదగు వేఱొకవిషయమును గూర్చి బుక్కించినవి. అది యిక్రిందిసంపర్భముపలనఁ దెలిసికొనఁదగు.

---

*(1) అజామేకాం లోహితశుక్ల కృష్ణాం బహ్వీంప్రజాం జనయంతీగ్ం సరూపామ్॥

‡ (2) శ్లో॥ బ్రిహ్మాదయస్సురగణా నతుకిం యుపత్యు...శ్లో॥ త్వంనా2పుమాన్నచ పుమాన్..... (దేవీ-1- స్కం) శ్లో॥ నా2హం స్త్రీ నపుమాంశ్చాహం నక్లీబం.....(దేవీ-3 స్కం,)

† (3) తద్భిన్న త్వేసతి తద్గత భూయోధర్మవత్త్వం సాదృశ్యమ్॥

(పరిషత్పత్రికనుండి.)

పరిషత్పత్రికాపాఠకోత్తములారా!

2 సంపుటము 2 సంచిక చిట్టచివర నాపద్యములలో

(1) "అష్టభాషలకు" అను సీసములో గీతి తక్కఁ దక్కినది "సర్వశూన్యశతకము" నుండి యనుపదింపఁబడినదని యెఱుంగవలయు .....

దివాకర్ల, తిరుపతిశాస్త్రి.

(1913 వ సం॥ నవంబరునెల 1 వ తేదీ సుదర్శిని పత్రికనుండి.)

"మీ "రోజు మంచిదని- పట్టపగలే కన్నమా" అను స్థూలదృష్టి వ్యాసమునుజూచితిని. అందు మీరు "నాయీసంశయమును నివారింతురుగాక" అని చదువరులను గోరుటయెగాక తుట్టతుద నన్నుద్దేశించి కొంత వ్రాసియున్నారు ..."అష్టభాషలకు" అను పద్యము సర్వశూన్య శతకములోనున్నను అది తిరుపతి శాస్త్రిగారికవిత్వమేను. ముమ్మాటికి వారిదేను ..."

ఇట్లు, (Sd) కృత్తివెంటి గంగరాజు.

ఇతరులదిగాని, తనదిగాని, యన్యత్రక్తమైన దానిని వేఱొకచో గ్రహింపుచుట * యనువాద మనఁబడును. ఇందులకు 'కాళిదాసు తిక్కన' లోనగు మహాకవుల నసేకులఁ బ్రమాణముగాఁ జెప్పనొప్పగు. అదియటులుండె. ఇతరాధీనమూ చేసినపద్యమును మరలనాత్మ సాత్కరించుటమాత్రము తప్పు గాదా, అని యందురేని, ఆపోపమునకు మే మిప్పటికిఁ జిరకాలము క్రిందటనే పరిహారమును వ్రాసియున్నారము చూడుడు

(1908 సం॥ లో నచ్చయిన నానారాజసందర్శన పీఠిక నుండి.)

(పండితుండనెడి) యనునది. 2 వ పేజీలో నస్మత్కృత మయ్యానితరకవి కృతమని విధిగామిమ్మ భ్రమింపఁజేయునది కలదు. దానింగూర్చి వ్రాసిన గ్రంథము విశేషించి పెరుఁగును. గాన నయ్యది యస్మత్కృతమే యనియును నితరకవికృతమైన గ్రంథములో మేమే పూర్వము దానిని సంస్కరించునప్పుడు కృతినాయకుఁ డందులకు నిందులకు నొకఁడేయగుటచేఁ జేర్చితిమనియుఁ జదువరులూహించి మాపద్యమును మేముతిరిగియుఁ బుచ్చికొన్నందు

"సిద్ధస్య కథనమనువాదః"

ఓం

శ్రీమత్పరదేవతాయైనమః

గీరతము

అధికప్రసంగదమనము

అను ప్రథమభాగము

1

వాసింగన్నపర్వము

శ్లో॥ శ్రీ స్సర్వత్ర విజృంభతాం విజయతాం సంఖ్యావతాం గౌరవం
భక్తిర్భాతు కృతజ్ఞతా భగవతీ ప్రత్యక్షతా మశ్నుతాం
చర్లబ్రహ్మసుధీంద్రదేశికకలా శిష్యప్రశిష్యాత్మనా
నానారాజసభాంతరేషు రమతాం గీ రేధతాం గీరతే.

క. శ్రీతిరుపతి నామప్ర
ఖ్యాతమహాపర్వతమున నాత్తవిజయని
ర్మాతవయి యొప్పెదట ! కా
దా ! తండ్రీ వేంకటేశ ! తత్త్వవిదీశా. 2

శా. రాముం డెవ్వఁడు కృష్ణుఁ డెవ్వఁడను చర్చల్ త్వత్కళాలేశవి
శ్రామస్థానములే యటం చెఱుఁగుపై శాంతించు నో దేవ! సు
శ్రీమంతంబులు నీగిరుల్ గనిన నిన్ సేవించినన్ నీగుణ
గ్రామంబున్ వినుతించినం గలుగు వేడ్కల్ వేంకటేశప్రభూ. 3

శా. "వాసింగన్న కవీశ్వరుం" డయిన నెవ్వాఁడైన సాక్షాత్తుగా
వ్యాసుండైనను బ్రహ్మదేవుఁడయినన్ ఫాలాక్షుఁడైనన్ "దుర
భ్యాసుం" డంచు గురున్ వృథా దెగడి తా నన్యాపదేశమ్ముగా
వ్యాసమ్ముల్ ప్రకటించు టొప్పగునె దేవా ! వేంకటేశప్రభూ. 4

శా. "వాసిం గన్న కవీశ్వరుం" డటం ! సభక్ "వర్ణింపఁబోఁ" డంట! సం
తోసంబే యటులూరకున్నయెడ నేదో సాకు గల్పించి పే
* ర్వాసిం జెందినదేశికుం జెగడఁగా వచ్చుం గదా, వానిదా
మీసంపుక్ మెలి నేటి కత్తపలెసామీ, వేంకటేశప్రభూ ! 5

శా. "వాసిం గన్న కవీశ్వరుం" డయినఁ గావచ్చుక్ గురుంగూర్చి "కా
కీ! సీ! హు"ష్షని"శృంగభంగ" మని 'హీహీ' యంచు'హూ'యంచునుక్
"మీసా" లంచును వెక్కిరించునటె ! యేమీ కాలమాహాత్మ్య ! మే
మీ సద్బుద్ధి ! కృతజ్ఞతాగరిమ మేమీ ! వేంకటేశప్రభూ ! 6

---

* శా. ప్రాసంబుక్ యతియుక్ విరుద్ధగతిశబ్దంబుల్ ప్రయోగించుచుక్
మీసమ్ముల్ మెలిపెట్టి "మాకుపమ మేమే" యంచు నెందుక్
దురభ్యాసం బొప్పగ నుండువారు కవులై పద్యమ్ములం జెప్పినక్,
వాసింగన్న కవీశ్వరుల్ సభలలో వర్ణింతురే వారలక్.

(వేంకట రామకృష్ణ గ్రంథమాల 66 వ పుట)

ఈ పద్యము వీరు మమ్మునుగూర్చి వెక్కి-రించిన వెక్కిరింపులకెల్ల మూలవి
రాట్టనఁదగునాందియు వటబీజప్రాయమును నని యెఱుఁగఁదగు. ఇందలి
మొదటి చరణము మమ్మునుగూర్చి వెక్కిరించినదే యనునంశము వారు
మాపాండవాశ్వమేధమును చాలు మూలములేక వెక్కిరించి ప్రకటించిన
శతఘ్నియే వేనోళ్ల ఘోషించెడిని. ఇఁక రెండవ చరణములోని మీస
ముల వెక్కిరింపును మమ్మఁగూర్చినదే యను వంశమును ఈక్రింది పద్య
మును జదివి సులభముగాఁ దెలిసి కొనవచ్చును.

ఉ. దోస మటం చెఱింగియును దుందుడుకొప్పఁగఁ బెంచినార మీ
మీసము రెండుభాషలకు మేమె కవీంద్రుల మంచుఁ దెల్పఁగా
రోసముగల్గినక్ గవివరుల్ మము గెల్వఁడు గెల్చిరేని యీ
మీసము దీసి మీపదసమీపములం దలలుంచి మ్రొక్కమే.

(నానారాజ సందర్శనము 43 వ పుట)

ఈవిషయము కాఁకరపర్తి పర్వములో విస్తరించి చూడఁదగు. ఇఁక
వాల్గవ చరణములోని యంశమో ! అయ్యది నేనుశిష్యునితో నంతకు
4 మాసములకుఁ బూర్వము నాగురుత్వ గోపనముంగూర్చి యడిగినదాని
కిచ్చిన ప్రత్యుత్తరము !

* ఆ. వె. సరగ "నిక్కి-నాముజాతి" యంచును "గడ్డి
పోఁచలే" యటంచు నీచసరణి
బ్రువ్వఁ దిట్టి గురుని బూజించిశే శిష్య
లెవ్వకేని వేంక టేశ చెపుమ ! 7

♦ ఆ. వె. దురిత మనక "పిచ్చితో బ్రమ్గుచున్నాఁడు
గురుఁ" డటంచుఁ జాల గోలచేసి
యతనిబందుగులకు నార్తి గల్పించి రే
శిష్య లెఱుఁగఁ జెపుమ శ్రీగిరీశ ! 8

---

* వెంకట రామకృష్ణుల వెక్కిరింపులు: (1) "ఇది నిక్కి-నాము జాతి లోనిది. (2) అరసున్న లేమి గడ్డిపోఁచలే! (3) వెంకయ్య వ్యాకరణజ్ఞానమే, (4) బాలవ్యాకరణము రామి నిట్టితప్పులు గల్గుచుండును, (5) విట్టి వీఁగుట ..." విస్తరము శతఘ్నియుఁ జే చూడఁదగు, నిక్కి-నాము జాతి యన్నచో నెట్టి సదుద్దేశము పొడకట్టు చున్నదో సహృదయులు పరికింపవలయును. ఆయాసందర్భమెల్ల, మీసముల వెక్కిరింపుఁ బద్యములలోని ప్రథమచరణమునకు వ్యాఖ్యానమగునో కాదో విజ్ఞు లూహింపఁగలరు.

♦ ఒకరిటు వ్రాయుచున్నారు.

"".....నిన్న వెంకటరామయ్య కాకినాడ కోర్టుకు వచ్చినాఁడట. అక్కడ వెంకటశాస్త్రిగారికి పిచ్చియెత్తినదనియు.....నపభ్రంశములు .....మాయింట్లో నుండు ఆచార్యులుగారు పాప మాదుర్దాతో నన్నడిగినారు ...పిఠాపురం గగ్గోలు అయి పోవుచున్నది....."

వేఱొక రిట్లు వ్రాయుచున్నారు.

"".....పిఠాపురం గ్రామంలో, తమకు మతి పోయినటుల చాలా మంది చెప్పుకుంటూవున్నారట. ఆసంగతి మాభావమరది యిచ్చటికి వచ్చి నన్ను అడిగినాడు..... యీమాట విన్నది మొదలు నాకు యేమీ తోచడం లేదు.....కులాసాగా వున్నవయినం వ్రాయ్తేగాని నామనస్సు స్థిమిత పడదు....."

మఱియొక కవిగారిట్లు వ్రాయుచున్నారు.

"".....తమకీర్తి జగద్విఖ్యాంతమైనది. ఒక మహారాజాధిరాజుల కైన రానేరదు.....తమ శిష్యవర్గములో జేరిన కీర్తికిని శ్రేయమునకును నిదాన మని యెఱుంగక జిహ్వా బుద్ధివ్యగ దురుక్తుల నాడ నుంకించుచున్నారు....."

ఇంకను నిట్లు వ్రాసి నాక్షేమమును గనుఁగొనినవారు పెక్కుమంది గలరు. ఈ యుత్తరములన్నియు పిఠాపురము చుట్టుపట్టులనుండి వచ్చినవే యని యెఱుఁగవలయును.

శా. దేవీభాగవతమ్ము (1) బూతనుచు సందేహింపకే తిట్టె వే
మి విడ్డూరము ! మమ్ముఁ దిట్టుటకు సామి ! (2) నిన్నుఁ దిట్టేఁ వృథా;
" దేవుఁడై గురుఁడై " యటన్నగతి గాదే యీప్రసంగంబు జ్ఞా
నావిర్భావము గల్గఁ జేయుటకునై యత్నింపు మో దేవరా ! 9

మ. కలుగంజేసికొనందగుఁ భవదుపేక్షఁ ధర్మముల్ వోవు నీ
తలఁ పిం చెక్కఁదయేని మాతలపయిం దద్భారముఁ మోపు మో
కలికాలాధిప, వేంకటేశ్వర ! యిటో కబ్బమ్ము నిర్మించి ధ
ర్మలతఁ వాడక యుండఁ జేసెదము శర్మం బెల్లెడం గూర్చుచుఁ. 10

చ. స్తుతులు పరశ్శతమ్మును నతుల్ విితతమ్ములు గొంటి వీవు నీ
కితరుల తిట్లు లెక్కయగునే ! మముబోంట్లకు బోఁలె; నీ కుపే
క్ష తగునుగాక, మాకు నటుసాగునె? యాజ్ఞ యొసంగుమయ్య శి
ష్యతతులకెల్ల నియ్యది యనర్గళ మటంచు వచింపఁగావలెఁ. 11

---

(1) ఉ. చేతురు కోతురంచుఁ దమచేతికి వచ్చినయట్టి రీతిగా
బూతులు వ్రాసి " భాగవతముఁ రచియించితి మంధ్రభారత
ఖ్యాతి నెసంగు నిద్దని జగంబునఁ జాటినయంతమాత్ర వి
ద్యాతిశయంబుగల్గిన మహాశయు లౌ నని సమ్మతింతురే.(శతఘ్ని 14వ పుట)

ఇంతవఱ కుదాహరించిన మాత్రపాఠ్యపు సంగతులవలన మమ్మ నిందించు పూనిక ముందును వీరు తదనంతరమును జనించినట్లు పాఠ్ఞులకుఁ దేటతెల్లము కాకపోదు. కానఁ దక్కిన వుదాహరింపక చూచుకొను భారము మీకే వదలితిమి.

(2) ఈతిట్లే తిరుపతి వెంకటేశ్వరార్థశతక మని కొన్నిటియందును తిరువతి వెంకటేశ్వరశతక మని మఱికొన్నిటియందును కవితాపత్రికలపైఁ బ్రకటింపుచున్న పుస్తకమని యెఱుఁగఁదగు. దీనింగూర్చి 38 వ పుటలోని యుత్తరము చూడుఁడు. ఆశతకమింకను ప్రకటింపలేదు. ప్రత్యక్షముగా వినిన యొక మహాగౌరవసంపన్ను లిట్లు వ్రాసిరి. ..... "ఇదిగాక వెంకటే శ్వరశతక మని వకగ్రింథం వ్రాసినాను నాకు వినిపించినారు కొన్ని పద్యములు. శ్లేషగా నున్నవి మిమ్ములను దూషణప్రధానముగా నున్నది. అది వింటున్న ప్పుడు.....వచ్చినది. వారు చెప్పినమాటలు అనేకము లున్నవి వ్రాసినచో ఆమాటలు విన్నందువల్ల నేను వక్కడనే బాధపడుచున్నాను. మిమ్ములను కూడా బాధ పెట్టినవాడను అవుతానని వ్రాయలేదు....."

మ. కలనైనఁ గురునింద సల్పమియు నిష్కాపట్యముఁ సత్యవా
క్కలనమ్మ్రిఁ బితృమాతృభక్తియుఁ గృతజ్ఞత్వంబు వేవేలు గు
ప్పలుగాఁ బోసిన లక్ష్యపెట్టమియు నేవంభూతముల్ నిత్యని
ర్మలముల్ మేల్గొనముల్ గలట్టి కవులఁ బ్రార్థింతుఁ బ్రాచీనులఁ. 12

ఆ. వె. చక్రకేళిఫలము చప్పనైనను నగుఁ
గాక మావిఫలము కనరుఁదనము
నొక్కకప్డు చూపి యుండిన నుండుఁగా
కెందు సత్కవిత్వ మెలమి నొసఁగు. 13

క. శుక్రుఁడు కవి యని చెప్పిన
శక్రుఁ డతఁడు కాణుఁ డని ప్రసంగించినచో
నక్రములుతప్ప యోగ్యు. లు
పక్రమణము సరిసరే ! సెబా ! సని నగరే. 14

సీ. శంకరాచార్యుండు షణ్మతస్థాపకుం డన నేదియో సోద నడుగువారు
కృష్ణుఁడెంతేని యుత్కృష్టుం డటన్నఁ దక్రఘటమ్ములను గ్రోలఁగడగువారు
వ్యాసుఁడు నారాయణాంశం బటన్న విశ్వస్తాపురాణముల్ చదువువారు
కాళిదాసుఁడు మహాకవియన్న నూర్వశి యూటపాటలగాధ లడుగువారు

గీ. కల రిపుడెకాక పూర్వపుఁ గాలమందు
వారిఁ బ్రాజ్ఞులు మెచ్చరు వారు సభల
నిల్వఁ జాలరు మిన్నక నింద సేసి
సంతసించుట యవ్వారి సహజగుణము. 15

క. భారతము నాటకమ్ములు
గా రచియించితిమి మున్ను గైకొను మిదిగో!
గీరతము గీరతులకు న
నారత మానందమిడు ఘనారవముక్రియఁ. 16

క. భారతము కృష్ణవిజయో
దారము గీరత మనంగఁ దద్వ్యతిరేక
స్ఫోరకము వారకము దు
ర్వారస్ఫారావివేక భారమ్ములకుఁ. 17

క. మును పల కృష్ణద్వైపా
యను కతనన వెలసె భారతామ్నాయము వే౦
దును నలకృష్ణద్వైపా
యను కతనన వెలసె గీరతామ్నాయమ్మున్. 18

చ. గురువులకన్న మిన్నలగు కొండొకశిష్యులు నుంద్రుగాక వా
రెటే౦గి యెటే౦గి ప్రల్లదము లెక్కడ నొక్కడనాడినట్లు ము
గ్గులపలు భారతమ్మున నొకానొకటం గనిపెట్టు౦ బోరు ధీ
వరు లిది గీరతమ్మునసె వారక చూతురుగాక యెల్లెడన్. 19

తే. గీ. చెనఁకి యీశ్వరవే రొక్కంత చెప్పఁ జేసె
చాటుపద్దెమ్ము లీకఁ గొంత సల్పఁ జేసె
వ్యాసకావ్యమ్ము మటీకొంత వటులఁ జేసె
గీరతమ్మిది రెండవ భారతమ్ము. 20

క. కోకిలకాకమ్మునఁ గల
దూఁకుడును నసత్యములును దుండగములుఁ బై
నేకాకుధార గీరత
పాకమునకుఁ గారకములు పర్వత నిలయా ! 21

తే. గీ. ఎన్ని తిట్టులు తిట్టిన నెడఁద సైఁచి
శిష్యబాగునకై కృషి సేయుటొప్పు
సీ ! వినఁడటంచు విసువును జెందఁదగదు
యత్న మెనరింప ఫలియించునండ్రు బుధులు. 22

క. ఒకశిష్యుని కొకదేశికుఁ
డకలంకము తత్వవిద్యయందుఁ బ్రివేశం
బు కలుగకుంటకుఁ జింతిలి
* యొకనాటక మతనికొఱకు నొగిరచియించెన్. 23

క. ఈగీరతమును నటులే
బాగున కేర్పడిన దంచుఁ బండితు లెఱుఁగం
గాఁగల రన్యులసమ్మతి
కై గా దిద్దానిరచన యచలాధిపతీ ! 24

---

* ఇదియే ప్రిబోధచంద్రోదయమని ప్రితీతి

Post Master ను కొప్పుకొని వారు పదివేలిచ్చుగాయిచ్చారేమో!

క. ఓవిబుధ సేవ్య ! మాఖము
లో విషయము లెన్ని లేవు లోఁ దరసినచో
నేవిషయ మందుఁ దేలెడి ?
శ్రీవిభుచరితంబె యిందు శిష్యహితంబే. 25

మ. పితృదేవుల్ మఱి మాతృదేవులును నా విద్వాంసు లాచార్యులై
వతు లౌ ప్రాజ్ఞులు వొల్చుసత్సభల సంభావించి తన్మానసా
హృతికై భారతభారతీవిమలవార్ధిస్ఫారధారాభిసం
భృతగంభీరవచఃప్రచోదితుఁడనై యిక్ష్వాకువ్యముం గూర్చెదన్. 26

మధునాపంతుల వంశవర్ధనుడైతేగా మధనస్థలవేమలాలనుచే

2

ఈశ్వరవేరుపర్వము.

అయ్యలారా,

ప్రస్తుత కాలమునఁ బిఠాపురసంస్థానమునందుండి శతావధానులమని పేరు పెట్టుకొన్నవారిలో నొకరి పేర రిజష్టరు లెటరు వ్రాసి వారు త్రిప్పివేయుటంజేసి యది పత్రికాముఖమునం బ్రకటించితిని. పిదప వారు దానికి సమాధానమని చాటుగాఁ బ్రచురించినపద్యము లొక మిత్త్రునివలన నాకు లభించి మరలఁ బ్రత్యుత్తరము రిజష్టరుచేసి పంపితిని.
అదియును వారు త్రిప్పివేసిరి. ఈవిషయమెల్ల సజ్జనులకుం దెలియుటకై పత్రికాముఖముగాఁ బ్రకటించుచున్నాను. ది॥ తి॥ శాస్త్రి.

మహారాజశ్రీ ఓలేటి వేంకటరామయ్యగారికి,

అయ్యా,

మీ రందందుఁ దిరుపతి వేంకటేశ్వరులకు వేంకటరామరామకృష్ణకవు లీశ్వరవేరులని తఱచు వాగ్వ్యయముఁ గావించినట్లు వినుచున్నాము. మీవాదము మీరు స్థిరపఱచుకోఁదలఁచితిరేని దానికిం దగిన ప్రయత్నము మీరు కావించి మమ్ముఁ సభకు రప్పింపుఁడు. లేదా, మేము కావించి మిమ్ము సభకు రప్పించెదము. రండు, ఈశ్వరవేరులో, జీలుగు బెండ్లో విద్వల్లోకమే నిర్ణయించెడిఁగాత !

ఉ. ఆశుకవిత్వమందున జయంబు వహింతురో శబ్దశాస్త్రమం
దాశ వహింతురో మఱియు నద్భుతరీతి శతావధానఘుం

టాళతపద్యకల్పనల డంబు వహింతురో యీసభార్థ మే
దేశము మీకు సమ్మతమె తెల్పుఁడు సల్పుఁడు తత్ప్రయత్నమున్.

చ. ఒకయెడఁ గూపకూర్మగతినుండి పరిగల్భము లాడువారు వే
లకు మతి వేల్కొవుల్ గల రిలాతల మించుకయైనఁ జూచి కీ
ర్తికో, యపకీర్తికో తగినరీతి సమార్జన సేయు టొప్పునూ
రక తగ మందు టొప్పెడి భరంబగు పూనిక లేక యుండినన్.

మ. గురువో, శిష్యుఁడో ఘికుఁ దా నగుటచేఁ గోపంబు మావేంకటే
శ్వరుఁ డిప్పట్లు వహింపఁ డయ్యె నిఁక నెవ్వా రెట్టివారైన నె
వ్వరు శాంతంబు వహించి యున్నను వృథాప్రాగల్భ్యదుర్వ్యాదుషీ
భరముఁ దిర్పతి సైఁచునే! కవులు నేఁ సందుఁ సైఁచినన్!

* చ. కలి పరిపూర్తిఁ జెందె నెవి గన్నడు విష్ణుపురాణమందు గు
ర్తులు సకలంబు నయ్యవియె తోఁచెడు నెల్లెడ; శిష్య లేడ! భూ
స్థలి గురు లేడ! యింక నన్యతంబుఁ గృతఘ్నత రెండు మాత్రమే
బలముగ నూని యెల్లరును వర్తిలవచ్చు యథేష్టరీతిగన్.

కాకినాడ
15-6-10

చిత్తగించవలెను,
దివాకర్ల తిరుపతిశాస్త్రి,
శతావధాని.

3
జీలుగ బెండు పర్వము.

(పైదానికి వారు చాటుగాఁ బ్రచురించిన పద్యములు)

ఉ. మాకవితావిశేషములు మానసవీథుల సంచరింప వీ
రే కవిభోగిభోగముల కీశ్వరవేరు లటంచుఁ గొంద ఱో
లోకులు పల్కఁజుండ్రు గుణలుబ్ధులు గావున మీరు సెప్పుచోఁ
గాకవి కాచపాత్రల మొగంబులు మూయఁగ జీల్గుబెండ్లమే.

చ. గురుఁ డని శిష్యుఁ డించు నొక కొంత చమత్కృతిఁ జూపి వేంకటే
శ్వరుఁడు సహించెఁగాని యిఁక సైఁపఁడు తిర్పతి యంచుఁ బల్కఁ దీ

---

* శ్లో॥ వివాహాన కలౌధర్మ్యా, న శిష్యగురుసంస్థితిః॥ (విష్ణు పురాణము)

వరయక వేంకటేశ్వరునియాదరణంబునఁ గాక తీరిక
దిరుపతి మార్గ మిట్టి దని తెల్ప నెఱుంగ నెవండు గోరెడుఁ.

ఈ. అర్భకు లేమి నేయఁగల రంచుఁ దలంచితి నేమొ ! యిట్లసం
దర్భములైన మాట లయథార్థములంచుఁ దలంప కింతయున్
నిర్భయవృత్తిఁ బల్కెదు మనీషులు నవ్వ నసహ్యకల్పనా
గర్భితవాక్యసంపదలు గల్గవె మాకును వెల్లడింపఁగఁ.

చ. చరలకులాబ్ధిచంద్రుకడఁ జాలఁ బఠించితిఁ గాన సత్సభాం
తరముల వాతనిం బొగడఁ దప్పె ! తలంపఁగ నంతమాత్ర నిం
కొరుఁడు గురుండు కాఁడె యటు లుండఁ గృతఘ్నతయంచుఁ బల్కఁగా
గురుధనముఁ హరించితినె కూళతనంబున నేను ! తిర్పతీ .

చ. విడివడి మాటిమాటికిని విష్ణుపురాణకథాప్రసంగముల్
దడవెదు నన్ను దూఱుటకుఁ, దత్పరతఁ గురుఁ డాతఁ డంచు నే
నొడువకయున్న శిష్యుఁడని నూటికిఁ గోటికిఁ గూడ నీవు నె
ప్పెడునది చాలదే ! విన పిన్నలు పెద్దలు సంతసింపఁగఁ ॥

శా. చూడంజాలక కూపకూర్మములటంచుఁ మమ్మ్మ నిందించె దే
వాడం గన్గొనినఁ * జరించుచును గర్వస్ఫూర్తి భాషించుచుఁ
వీడం బోవక వెంట వెంటఁ బడుచుఁ వేయిండ్లపూజారి యా
వాఁడా మీకు ఘనుండు ! చాలు నివి దుర్వాదంబు లింకేటికిఁ.

4

మేకుబిగింపు పర్వము.

క. 'లోకు లనుచున్న వా' రని
వాకొన మీ కేల గొంకు వాటిల్ల దయో !
లోకు లని మీరు వ్రాయుట
తేఁకువతో దాని సమ్మతించుట గాదే ! 31

ఈ. బెండ్లి మనంగ నౌదురు; కవిప్రకరంబునకెల్ల నూఱువే
లేండ్లకునైనఁ గాఁగలరె యీశ్వరవేరులు; రాల కుండునే

---

* బఠింపుచును (పాఠాంతరం)

పం డ్లటు లన్నచో; "శుభము పల్కుము పెండ్లికొమారుఁడా" యనఁ
"పెండ్లికి వచ్చు నెల్లరును పెండ్లము" లన్న విధం బిదే కదా!

ఉ. ఏకడ కేగి చూచె! మటి యే నరపాలుర మానసంబులఁ
మీ కవితావధూటిక రమింపఁగఁజేసె! రసజ్ఞు లైన యే
లోకులు కూడియున్న సభలోన నిరర్గళమాధురీపరీ
పాకము రా నటించెను! బ్రపంచక మెల్లఁ జితాపురం బొకో!

ఉ. మీ కవితామహత్త్వమది మీ కులవృద్ధుఁడు మెచ్చుఁగాక, తా
నేకతమందు మిమ్ము గని యీశ్వరవే ర్లనవచ్చుఁగాక, యీ
హా కడు వింత, లోకు లెవ రాడిరి? నీ వనృతంబు లాడెదే!
కాకవి వేఁపపండ్లు తినుఁగా, కవి కాకవి యొడ్లు తించురే!

క. విను, జీలుగుపెండ్లని మి
మ్మనలేదే మేము! విద్వదవతంసులపై
ననిచితి మా భారమ్మును
గనుఁగొనఁగాలేక వట్టి కా ర్లనియెదరే! 35

ఉ. కాకవి! కాచపాత్రల మొగంబులు మూసెదు జీర్లుపెండ్లకుం
జేకుఱునే సభాస్థితియుఁ, జేకుఱుఁగా కది; తదీసంబులం
గైకొనువేళ నొక్క కడగాఁ బడవైవరే! పట్టుపట్టినఁ
మేకు బిగించి లాగి బలిమిం బలు ముక్కలు సేయకుందురే!

ఉ. తిరుపతిచేత వచ్చెనో యతి ప్రతిభామహిమంబు వేంకటే
శ్వరునకు; వేంకటేశ్వరునివల్లనె చెందెనో యీ మహత్త్వముల్
తిరుపతి; తద్వివేకము నిటింపులుసైత మెఱుంగ రింతకుం
దిరుపతి వేంకటేశ్వరుల తేఁకువ కాకవు లంద నేర్తురే!

చ. తిరుపతిమార్గ మిట్టిదని తెల్పియొయుంటిని; చాలి యున్నచో
జరుఫుఁడు తత్ప్రచారములు, చాలక యుండిన మూల నుండుఁ; డె
వ్వరుఁ గనకుండఁ జాటుగను బద్యము లంపెద రేమి లాభ? మే
సరసులు వెత్తు రిక్కటిచారఫుఁ జేఁతలు రచ్చ కెక్కినన్.

ఉ. "అబ్బకు లేమి సేయుఁ గలరంచుఁ దలంచితి" వన్నమాట సం
దర్భము లేని దర్భక కడంబు వయస్సున మీకుఁ జెల్లునే?

యర్భకుఁ గన్నవార లెటు లర్భకు లౌదురు చెప్పు చెప్పుఁ డిం
కర్భకు లెందునో ! కవిత యందునొ, యింకొక దానియందునో ?

చ. అనృతము గాని మే మనిన యట్టి ప్రసంగము గాదటంటిరే !
వినినమహాత్మ్య లేమయిరి? "వీనులు నూఁడినభంగి వారు కా"
దనిన నిజంబు నే ననృత మాడినవాఁడ; "నిజం" బటన్న నే
యనువున నీ కృతఘ్ను బిరుదాంకము వాయునో ? రామ ! చెప్పుమా.

చ. మఱచితివేమొ, యెంత మతిమాలిన మానిసివైతి వయ్యో ! శం
కరుని గృహంబునఁ బుణముగాఁ గొని కాఁకరపతిఁవాసు లె
వ్వరో భవదుత్తమర్ణులకుఁ బ్రాఁతబుణంబులు తీర్చుకొంటివే !
గురువగు వేంకటేశ్వరునకుఁ మతి తద్ధన మీ వొసంగితే ?

చ. "గురుధనముఁ హరించితివి కూళ ! కృతఘ్నుఁడ" వంటినో గురుం
గురువుగఁ జెప్పుకొంటయును గూడవటంటినొ, లేదు లే దొక
క్షుర మెయొసంగనీ తనకు గౌరవపాత్రుని వంద్యునిం గురుం
గురువుగఁ జెప్పుకోని చెడుకూళఁ గృతఘ్ను నిఁగా గణించితిఁ.

ఉ. వ్యాకరణంబుఁ జెప్పె నది యంటక పోయినఁ బోవుఁగాక నీ
కీకవినామ మయ్యనఘుఁడే కద పెట్టిన, దంతఁబోక తా
నేకడ కేగె నిన్నుఁ గొనియే చనె నచ్చటి కట్టివాని ను
ల్లోకు సభాస్థలి న్విడిచి చోరుగతి న్మ్రొలఁగం బనేమొకో ?

సీ. ఇంజరం బొకసాక్షి యేనాము దా సాక్షి పల్లెపాలెంబు దా నెల్లసాక్షి
యిపుడు నీ వున్నట్టియీపితాపురి సాక్షి యేలూరు సాక్షి నీయిల్లుసాక్షి
వల్లూరునృపతి శ్రీభాష్యకారులు సాక్షి నూజివీడ్రామచంద్రుండు సాక్షి
పుంజువాణిపెర్సిన్న మానేజ రొకసాక్షి శంకరుం డాతనిసాని సాక్షి

తే. గీ. మధునపంతుల సూరయ బుధుఁడు సాక్షి
యయ్యనఘు నన్న సాక్షి సుబ్బయ్యగారు
సాక్షులున్నారు పద్యంబు చాల దింక
వేంకటేశ్వరశిష్యుఁడవే నిజంబు.

గీ. వేంకటేశ్వరు పాదంబు వీడి పిదప
నెవని సేవించితివి చెప్పు మింత యేల ?
యేవిషయ మీవు సాధించినావొ పిదప,
వ్రాయు మా వేంకటేశ్వరు పదములాన !

గీ. 4

శా. చూడం జాలని దేది ? భూపతుల మెచ్చుల్ చూడఁగా లేనో ! యే
జాడన్ ద్వ్యర్థచిత్రప్రబంధపరిభాష ల్వ్రాయఁగా లేనో ! యే
వాడున్ లేని శతావధానకవితావల్లీనవాంకూరముల్
చూడం జాలనో ! నీకుఁ గల్గు సిరి హెచ్చుల్ చూడఁగాఁ జాలనో !

క. సభకుం బిలిపించిన మే
మభయంబున వత్తు మంటి మది గాదేన్ మా
సభకున్ రమ్మంటిమ యీ
యుభయంబున కీ వొసంగు నుత్తర మేదీ ?

గీ. కూపకూర్మ మటంచుఁ బేర్కొనుట తప్పె,
కూపమందున్న కూర్మంబు కూయ దెందు;
నరయ కెంతయు "బక బక" మనెడు కతనఁ
గూపమండూకమంచుఁ బేర్కొనఁగవలయు.

ఉ. గాడిదకూఁతకుం బ్రతిగఁ గర్ణకఠోరము గాఁగ నుండి యే
వాడకుఁ బోయిన న్వినెడివారు లభింపని కైత మల్లువాఁ
డేడకుఁ బోవ నేమి యగు? నెక్కడి కేగిన రండటంచుఁ గొం
డాడుచు వీనులార వినునట్లు కవిత్వము చెప్పువారికిన్.

చ. గరువము మాటలందుఁ జెలఁగన్ జగమెల్లఁ జరింపఁ జాలు తి
మ్మరితన మేకవీంద్రులకు మైకొనఁజాలు ! నిరర్గళామృతా
కరరసపుంజమంజులవికస్వర చారుకథాసుధాధురం
ధరబహుళప్రబంధకవితావనితా చతురోక్తి లేనిచోన్. 50

గీ. శక్తి గల్గియు లోకంబు శాస్త్రచయముఁ
గావ్యములుఁ జూచి నేర్చిన కౌశలంబు
లేనివాఁడెనుమీ కవికానివాఁడు ;
కవికి దేశాటన మ్మొక్కకాని పనియె?.

సీ. చదువఁగాలేదె ! విశ్వము మెచ్చఁ బత్రికా పరముగాఁ బ్రకటింపఁబడిన లేఖ
వినిపింపలేదె! నివ్వెఱపాటుతో మిమ్ముఁ బోషించుమన్న మీ భూమిపతికి
సభలు చేయింపఁగాఁ జాలరే విద్యావిశారదులైన భూస్వామివరులు
మధ్యవర్తులు గారె ! మహనీయులైన విద్వాంసులు సుకవితాదక్షతములు

తే. గీ. బీర మేమయ్యెనో, నేతిబీఱకాయ !
మాన మేమయ్యెనో, ప్రతిమాకవీంద్ర !

పౌరుషం బెచ్చటికిఁ బోయెఁ బాలతాయి!
కీర్తి యెందదుగంబెనో, కీర్తిముఖమ!

సీ. వ్యాకరణంబునం దసమానమతిశాలు లైనచో రండు వాక్యార్థమునకు
నుభయ భాషాకవితోద్రేక బిరుదంబు కలదేని రండు తత్కలనమునకు
శతవధాన ప్రవీణతగన్న పేర్వాసి యున్నచో రండు పేర్కొన్నపనికి
నితరవిద్యాభిమానేద్యత్వ మెందేని యమరిన రండు వ్యాహారమునకుఁ

గీ. దగిన పృభువులప్రేమల మాదార్ధ్య మెల్ల
నీఱుగాఁ జేసి యేయూరు పేరు లేక
యుండఁగాఁ జేసి వరిపేలపిండిపగిది
నెఱపఁ దలఁచితి మిదియె మానిష్ఠ వినుఁడు.

ఉ. తాల్చితిఁ గంకణంబుఁ "గవితావిషయంబుల నెందు నేనియున్
గెల్చెద" నంచు; గెల్తు మహనీయుల ముందర నొక్కచోటికిం
బిల్చెద రమ్మ; లేక పిలిపించిన వచ్చెద లెమ్మ; లేనిచోఁ
బెల్చిన వాసి వేంకటకవిప్రవరుఁ డదిఁ గొల్చుచుండుమా.

కా. మాకన్నఁ మహనీయులైన కవు లీష్మామండలిఁ లేక పో
రీకాలంబున; యుష్మదీయ కవితాద్వీపంబు ముంపంగ న
స్తోకశ్రీకమనీయదివ్య కవితాతుంగార్భటీఘోరగం
గాకల్లోలవతీపరీవాహభరవేగపరీక్రియల్చాలవే! 55

గీ. మిమ్మ్మఁబోషించు టేమి దోషమ్ము పతికిఁ?
దగని గర్వంబు మీకుండఁ దగదుగాక;
అంటుమామిడిగున్నపై నధివసించి
నంతనే కాకి కోకిలయగుట గలదె!

చ. "ఎఱుఁగక తూలనాడితి మహీనమతిప్రతిభాధురంధరుల్
తిరుపతి వేంకటేశ్వరుల దీటగువార మె" యంచు వేఁడ మీ
నరపతి యూరకుండె నని నామది నెంచెద; లేకయుండినఁ
సరసుఁడు పీఠికానగరనాథుఁ డుదారుఁడు మిన్నకుండునే!

గీ. "ఎదిరి మీతోడ వాదింప నెంతురేని
రెండు మాసంబు లిటు లూరకుండువారె
ఓడి" రనుకొనుచున్న వా ఋర్విజనులు;
ఎవ్వ రేమనుకొన్న నిం దేమి తప్పు.

గీ. లేడిపై దూఁకు సింగంబుజాడ వచ్చి
పడుదుమన్నంత వేగిరపాటు గలదు
"గౌరవించునో లేదో భూకాంతుకడకుఁ
బిల్వ కేగఁగ రా" దంచు నిల్వవలసె.

గీ. దీనికే నుత్తరంబు రాదేని మమ్మె
కాదుచూ ! గెల్చు టరయ, లోకత్రయైక
విజయసాధకమగు గొప్పవిద్య గల్గి
వా రటంచుఁ దలంచి యే నూరకుందు. 60

ఇట్లు,
దివాకర్ల తిరుపతిశాస్త్రి,
శతావధాని.

కాకినాడ,
20-8-10.

5

శాంతింపు పర్వము.

శా. శాంతింపుండని రాయబార మవురా ! శాంతింపకేమున్న ద
శ్శాంత * ప్రస్మృయ దస్మదీయ కవితాచండాసి ఖండీకృతా
హంతా దంతుర కాకవిప్రతివచఃప్రారంభరంభాకురు
ట్కాంతారమ్మ్రిలు సగ్గి ప్రమ్గి యసదై కన్పట్టు నిప్పట్టునన్.

శా. శాంతింపుండని రాయబార మవురా ! శాంతింప కేమున్న దా
క్రాంతాశేషదిగంతమామకగవీప్రాగ్భారదూరీకృత
క్లాంతక్లాంతనిశాంతశాంతకుకవిక్రవ్యాదనవ్యోదయ
ధ్వాంతంబుల్ ధరణీభృదంతికదరీద్వారంబుఁ దూఱంజనన్.

శా. శాంతింపుండని రాయబార మవురా ! శాంతింప కేమున్న ద
శ్శాంతప్రస్ఫురదస్మదాశుకవితా ఝుంఝూమరుద్ధూతదు
శ్చింతాదంతురితాంతరంగకుకవిక్షేమాభ్రదభ్రిచ్ఛటో
దంతంబుల్ చెవులారఁగా విని ప్రమోదంబందు నిప్పట్టునన్.

శా. శాంతింపుండని రాయబార మవురా ! శాంతింప కేమున్న దా
శాంతభ్రాంతమదాశుధారకవితాహంకారహుంకారవి

---

* నామధాతువుమీఁది రూపము

సమీకము: war; Combat

క్రాంతిక్లాంతదురాగ్రహగ్రహణకాకవ్యగ్నిణీగర్వదు
ర్వాంతుల్ గొంత ప్రశాంతిఁ జెంది లఘుతావాప్తిఁ సుషుప్తింగనన్.

శా. శాంతింపుండని రాయబార మపురా! శాంతింప కేమున్న దు
ద్వాంతస్వాంతవికారకాకవికవిత్వత్వగ్విభూర్వాహా
హంతాకాంతమదాశుధారకవితావ్యాహారనీహారవా
స్సంతానంబులు సత్సభాంతరసరస్సంపూర్తి గావింపఁగన్. 65

6
మండలింపు పర్వము.

శా. ప్రాదుర్భూత శతావధానకవితాప్రాగల్భ్యసౌరభ్యసా
రోదారాప్రతిమప్రబంధకవితాయోషావిభూషాయశః
కేదారాంతరతః కథంచిదుదయత్కింపాకనూత్నాంకుర
చ్ఛేది చ్ఛాత్రినమత్కృతుఁ దిరుపతిఁ శ్రీనాథుఁ డోముఁ గృపన్.

ఉ. మొగ్గిక్కినమొక్కు నేఁడు మఱిపుం గను నోటియవజ్ఞఁ జేసి యా
టక్కరి యాత్మభక్తుని జడత్వ మడంచెడియిచ్చ నేదియో
చిక్కు ఘటించి మొగ్గిక్కుబడిఁ జేకొని పోగిచు మృదుస్వభావుఁ డీ
దృక్కరుణుండు వేంకటగిరిప్రభుఁ డేలెడుఁ గాక తిర్పతిఁ.

శా. తిరుపతిశాస్త్రి! నీ వనుమతించిన శిష్యసమూహపాక మ
ప్పరశుగురుండు భీష్మపయిఁ బార్థునిపై నల కుంభసంభవుం
డరిగెడునట్లు కాక యల యార్యులు మిన్నక రజ్జు లాడు ను
త్తరుపయి కేగుచందమయి దడ్జుల కొండొకభంగిఁ దోఁచెడిఁ.

శా. నాకుఁ శిష్యులు నీకు శిష్య లనియెఁ నాకుఁ మఱి న్నీకు దే
హాకారమ్ములపట్లఁ దక్కఁ గవితావ్యాహార మందెందు భే
దాకాంక్షల్ జగ మొప్పికోనిదను నీ యంశంబు గుర్తించియు
న్నీకుం "గా" రని శిష్య నొక్కరుని మన్నింపం బనేమున్నదో.

ఉ. "గా" రని నీవు వ్రాసితివి గౌరవభావము చూపి, శిష్యుఁడో
"గా" రని వ్రాసినంతఁ దన గౌరవ మెక్కడఁ బోవునో! యటం,
చూరక "తిర్పతీ" యనుచు నుల్లపు మెల్లను నెల్లఁ జూపె వా
క్సారము లేక యెట్లొదవుఁ జక్కనిషక్కి లిఖించు పద్ధతుల్. 70

మ. తనకుఁ "కాస్త్రి"యటంచు వ్రాయవని కాదా! "తిర్వతీ" యంచు వ్రా
యను దా నీయెడ సాహసించెఁ; దన "కయ్యఁ" వ్రాసితే నీవు నీ
కును దా "నయ్య" పదంబు చేర్పఁజనదొక్కో! రీతి యిట్లుండ నా
కును శిష్యుం డటె యీతఁ! డే మనుచు నీకుఁ వ్రాసె నా పద్దెముల్

కా. నిన్నుఁ "దిర్వతి" యంచుఁ బిల్చుటకు మన్నిఁ డెట్లు సైరించె వి
ద్వన్నంద్యుం, డెటు పల్క నేమి యగు! విద్యాపాటవం బున్నచో
నౌన్నత్యమ్ము వహింపగాదె! కలుషవ్యాహారమా యున్నతుఁ
దన్నుంజేసెడి దాఁడుపోఁడుములు విద్యావిభ్రుతిఁ దెచ్చునే!

ఉ. మగతన మున్న దేనిఁ దనమాటను నిల్పుకొనంగ నెంచుఁ గా
క; గడుసుపోక లెందులకుఁ! గాఁబుమెయిఁ దెగఁదిట్టిపోసినఁ
బొగ రనిపించుఁ గాని కవిపుంగవలక్షణ మౌనె! విద్యకుం
దెగువ నృపాలుఁ డీ, కనుమతించెనె దేశికుఁ దిట్టిపోతకుఁ.

కా. జ్ఞానుల్ మున్నటి సత్కవీంద్రులు సభల్ సాధింపఁగాఁ బోరె! "నీ
వా, నేనా!" యనినప్పు డిప్పగిది దుర్వ్యాహారముల్ వల్కరే!
దానం బే రెటు వచ్చు? హెచ్చు నసమర్థత్వంబు పైపెచ్చు: వి
ద్యానైపుణ్యము లేదుపో! పెఱుచులేలా, నోటిసాం కేర్పడఁ?

మ. "అన లే" దంచు వచించి తప్పుకొనువాఁ డల్లంతనే పోక నే
రనియిప్పాండితిఁ జూపు టెందులకు? ధీరమ్మన్యతాదోషపుం
గనులా, నిన్నెదిరించువారు! ఘను లాకాంక్షింతురే విద్వద
న్యునితోవాద? "మధాత్తు" గాథ వినలేదో! నీవు మున్నెన్నఁడుఁ.

క. వ్రాసినయుత్తర మెందుకొ
ఆసంగతి విడిచి రజ్జులాటకు దిగి "నే
బా" సనిపించుకొనెద ననుఁ
నాస యతని కెంత మనమునం దున్నదియో! 76

క. సభ మాట విడిచి యూరక
రభసమ్మున నేదొ సోది వాగ్రిసిఁ దనకుఁ
బ్రభ గల్గునె? యకటా, రా
సభమే లోకమ్మ! చర్చ సలుపకయున్నే?

క. "చాలును దుర్వాదం" బని
బాలుఁడు తుది వ్రాసికొనియెఁ "బరువెఱుఁగని యా

వ్రా లటువంటిది" యని తన
లోలోఁ దలిసియును వాగిసె లోకముకొఱకై. 78

క. గురుధనమఁట! హరణంబఁట!
పఱపఱ నిటు వాగిసినంతఁ బాపనుఁడై తా
గురుధన మెఱుఁగని లోకో
త్తరచరితుం డాయె నంట! ధార్ష్ట్యం బవురా!

క. అప్పు గలదు పత్రము గల
దప్పునకుం దగిన భూము లం దున్నవి యీ
తప్పుడు ప్రసంగ మేమిటి
కిప్పగిదిఁ వాగిసి యొకొ్క యితఁ డధికుఁడగుఁ! 80

క. గురుఁ డప్పిడు ద్రవ్యం బది
తిరిగియు నీ భూమివలనఁ దీఱు. నితనికిఁ
గురుఁ డిచ్చిన ధనమునకుఁ
గుఱు తేమియు లేమి నీఋణం డెట్టులగుఁ.

మ. గురునామమ్మునఁ దలంపకే సభ నొగిం గూర్చుండఁగాఁ బోవు శాం
కరినామం బొకపట్టునఁ స్మృతికి నెక్కఁ దక్కినం దక్కుఁ గా
కురుగ్రంథ మొక్కఁ డిచ్చి యీ జగము దా నున్నంతకాలమ్ము స
త్పురుషుల్ మెచ్చుకొనం జరించితివి నీతో నీతఁడా పోలుటల్!

ఉ. విద్దెను సాటి గామి పృథివీతల మెల్ల నెఱుంగు నిఁ గురుం
"డద్దిర" యంచు మెచ్చె, నితఁ డందులకుం గొఱ గాఁడ, పత్రమున్
బద్దును నుండఁగా గురుధనంబు హరించుట నాఁగ నెట్టి! దీ
సుద్దికతమ్మునం దనకు జోడుగ ని న్నొనరింప నెంచెనో?

చ. గురుధన మన్న విద్యయ యగుఁ; దన కిచ్చినవిద్య సత్సభాం
తరములఁ జూపువేళ గురునామము డాఁచినవాఁడు పాపి; త
స్కరుఁ డన వేఱు లేఁ డతఁడ కాఁ దగు; దద్ధనహర్త వాఁడె; త
త్పరిచితి పాపహేతు వగు వాని మొగమ్మును జూడ రుత్తముల్.

క. మరియాదగ వ్రాసిన నీ
తరతమభావంబు దెలియుఁ దన కెట్లగు? బల్
దురుసుతనముఁ జూపుచుఁ గడు
నటిముటిఁ బద్దెమ్ము లంపు టది యేమిటికో! 85

ఉ. పేపరులోన నీవు తగు పెద్దలు పెచ్చుగ వ్రాసియుంటి; వా
రో! పరువంపుమాట లెటియో యొక కొన్నిటి వెట్టిమొట్టిగాఁ
బాపము నాక వ్రాసి యవి పడ్డెము లంచును జాటుగా గురు
శ్రీపతినైన నీకడకుఁ బేర్చిరి లోకము మెచ్చుఁ గోరుచున్.

ఉ. చాటునఁ దిట్ట లేరని ప్రసంగము గోరితి వొక్కొ! వారి వా
చాటతఁ జూప రాదె సభఁ! జాలునదే పదివేలు; నీవు న
చ్చోటి నొకంట నుండి యది చూచెద వీశ్వరవేరొ, జీర్ణబెం
డో! టకటొంకు లేమిటి కహో! పెడయుక్తులు గీర్తి నిచ్చునే!

చ. గురు వని చెప్పఁగా మఱపు గూరినఁ గూరెడుఁగాక యెందు కీ
యెటిఁగి యెఱుంగ రానిపలు "కీశ్వరవే" రని గూడ దాని సం
బరముగఁదా వినంగఁ "బినబాబు! వచించిన" దన్నచో, మనో
హరముగ విన్నవాఁడు తన కౌనొకొ! యిప్పు డసత్య మాడఁగన్.

తే. గీ. వినియెఁ బో! తాను "నీశ్వరవే" రనంగ
"నంతవాఁడనెకాఁబోలు"నంచు నెంచె
నిప్పుడే మయ్యె నాచేవ! యెదిరి నిన్న
వేరు గారాదె! బెండుగా మాఱనేల?

చ. ఎలమి నినఁ జయించి పయి "నీశ్వరవే" రగునేని "యింత యు
జ్జ్వలమతి శిష్యుఁ డయ్యె" నని సంబర మందుదుఁగాదె; యేను నఁ
దలఁపకయుండుఁ గాక గురుతాపద మాతని వ్రాఁతె చెప్పుఁ, ది
గ్మలగురుముద్రి వీఁపుపయిఁ గ్రాలు భుజంబు భజింప జంకినన్. 90

మ. "మన మేగం బని లేదు పీఠపరి కస్మచ్ఛిష్య లందున్నవా"
రనునానందము తప్ప శిష్యుఁడయి నా కర్పించు భాగ్యమ్మలే
దన్యతం బాడుకతానఁ బోవునది లే దౌరా! జగంబెల్ల బో
రన నూరేగిన మద్గురుత్వ మది యేలా డాఁపఁగా నెంచెనో.

ఉ. దాఁచిన దాఁగువాఁడ నొకొ తక్కినదేశికులట్ల! కీర్తిఁ
మోచినవాఁడ; "విజ్ఞుఁ" డని "మూఢుఁ" డటంచును గూడ వానికిఁ
దోఁచక పోయెఁ గాక; యెటు దోఁచెదు నీకలహమ్ము చూచి "యా
లోచన లేదు పాప" మని లోకులు నవ్వెడి యోగ ముండఁగన్.

ఉ. "చెప్పక పోవుఁ గాక యొకశిష్యుఁడు తన్ను గురుండటంచుఁ దా
నిప్పగిదిం బెనంగు టది యాతనికిం దగ" దంచు నన్నుఁ ద

"న్నిప్ప ృథుకుండు శిష్యుఁడయి యిట్లు కృతఘ్నత చూపు టెంతయుఁ
ద ప్పిది తప్పు త" ప్పనుచుఁ దజ్ఞులు వల్కుట తప్పు నేగతిఁ ?

ఉ. చాలఁ బఠించి పోసెనఁట ! చర్లకులాంబుధి చంద్రు సన్నిధిఁ
నాలుగొ మూఁడొ మాసములు నాకడఁ బొత్తముపట్టె నంట ! యీ
బాలుఁడు రెండుశాస్త్రములు వచ్చినవాఁడఁట ! యెందు కీయస
త్యాలపనంబు లన్నజనుఁ డక్కట, యొక్కఁడు లేఁడె యప్పురిఁ !

*ఉ. చాలఁ బరిశ్రమం బొకట సల్పినవా రఁట శాస్త్రపద్ధతిఁ ;
బాలకవుల్, గురుం డెవరొ, వచ్చిన శాస్త్రము లేవొ ? యిర్వురుం
జాలఁ బరిశ్రమం బొకట సల్పిన దెక్కడనో ? యసత్యమే
చాల పరిశ్రమం బొకట సల్పి గ్రహించిన పెద్దవిద్దెయో !

†ఉ. 'మూలము ముట్టఁగాఁ గవనముం గని యూరసి నార'లంట ! ప
ద్యాలటు లుండనీ వచన మంచు రచించిన గ్రంథపీఠికఁ
నాలుగు పంక్తులే నొరులు నవ్వనిపంక్తులు లేవు; దీనికే
"మూలము ముట్టినా" మని పరిమోదము చెందుదురయ్య ధీనిధుల్ !

ఉ. మూలము ముట్టఁగాఁ గవనముఁ గని యూరసినార లేమి ! గ
ద్యాలయు నాత్మకూరు వనపర్తియుఁ గాదు పితాపురమ్ము భూ
పాలుఁడు చిన్నవాఁడు, తగుపండితు లప్పటి కందు లేరు వా
చాలత లిట్టి వెట్లు కొనసాఁగెడి వేఱొకచో సదస్సులన్ .

చ. చరలకులాబ్ధిచంద్రుని పరిసాదమునఁ గణియించు శక్తివి
స్ఫురణము చూపరాదె ! యలనూరియు నన్ననుబోలె నక్కటా
"గురుఁడ నెట్లైతినో" యనుచుఁ గొంకఁగ మూలముడుంగ నేల ! తు
ప్పు రగులఁ దిట్టు టంచుఁ దలపోసెనొ ! సత్కవితావినోదముల్ .

చ. చరలకులాబ్ధిపద్యగతచంద్రుఁడు " బ్రహ్మమనీషి " యంచుఁ గొం
దఱు భ్రమ చెంది యీతని వృథా మనకుఁ సహపాఠిగా గణిం
తురఁట ! యిసీ, గురుండ నను దోసముపై నిది యొక్కదోస మో
తిరుపతిశాస్త్రి ! యెవ్వరు విధిఁ దరియింపఁగ నేర్తు రక్కటా!

చ. చరలకులాబ్ధిచంద్రుకడఁ జాలఁ బఠించునుగాక పీఠికా
పురవిభునొద్దఁ జూపిన యపూర్వపు విద్దెకుఁ గారకుం డెవం ?

---

*ఉ. చాలఁ బరిశ్రమం బొకట సల్పినవారము శాస్త్ర పద్ధతిఁ † మూలము ముట్టగాఁ గవనముం గని యూరసి నారమింక — వేం॥రా॥ గ్రంథమాల 4 వపుట.

డెటేఁగినవారికిం దెలియదే! యది మూసిన డాఁగనేర్చునే
గురుఁ డని నీవు వ్రాసినది 'కొంత చమత్కృతి' యంట, యక్కటా!

చ. 'గురుఁ డని శిష్యుఁ డంచు నొకకొంత చమత్కృతి చూపి'తంట! య
క్కఱ మెయిఁ ద్రోవఖర్చు లిడి గారముపై వెనువెంటఁ ద్రిప్పి య
క్కరము లొసంగినట్టిగురుఁ గా దని నందుకు మెచ్చి మేకతో
లెటేఁగినవాఁ డెవండు తన కెమ్మెయిఁ గప్పఁగలాఁడు పోడిమిఁ?

చ. గురు వని శిష్యుఁ డంచు నొకకొంత చమత్కృతి చూపు పెట్టికో
సరిగ లిఖింపఁగాఁ దగిన సాక్ష్యముగల్గినఁ జూపరాదె? త
త్తఱపడ నేల? పద్దెమునఁ దక్కిన యంశము లేల లేవు? మ
ద్గురుత దొలంచు సంగతులు గొండొక వ్రాయఁగరాదె యుండినఁ.

ఉ. మూసిన డాఁగునే! "కడుఁ బ్రిబద్ధుఁ డితండు గురుండు పేర్మిమైఁ
జేసినమేల్ వృథాగ మఱిచెఁ, జెటిచెఁ గురుశిష్య పద్ధతిఁ
వాసికిపై" యటం చననివాఁ డొకఁడుండునె! పక్షపాతపుం
దాసులు తక్క; నేమిటి కతథ్యవచస్కులతో వివాదముల్.

ఉ. నాలుగొ మూఁడొ మాసములు నాకడఁబొత్తముఁ బట్టినాఁడఁ టూ
శీలవదగ్రగణ్యుఁ; డిటు చెప్పగ నోరెటులొప్పె? నొప్పెఁభో,
భూలలనామనోహరుఁడు "పొచ్చెము మాని వచింపు" మన్నచోఁ
దేలకయుఁన్నె? మోముకళ దీనియథార్థము దెల్పకుండునే!

ఉ. ఏపని యేనిఁ జేసి తల యెత్తుకొనున్నరుఁ డొక్కమాట తా
నీపని, నాఁ!—గృతఘ్నతకు నెవ్వఁడు పాల్పడు వానిమోముపైఁ
గాఁపురముండు వెల్వాల, యొకఁ డొనరింప మఱొక్కఁ డొనువాఁ;
డీ పరమార్థముఁ దెలియు మేమిటి కింక బహుప్రసంగముల్.

ఉ. ఏవపువాద మేల! విను మే వచియించెదఁ గూపమందు గో
దావరియూట కొంత దిగెఁ, దద్గతనీరము గూడి క్షారమై
పోవునొ, క్షీరమే యగునొ బుద్ధిమదగ్రణులే గ్రహింత్రు నా
కీవిధమైన శిష్యుఁ డొకఁ డిచ్చు యశం బది యెంత పాటిదో. 106

చ. చదివెను నూరపండితుని సన్నిధి, నాపయిఁ దాను వ్రాయు స
ద్వాదితుఁడు చర్లచంద్రుకడఁ దెల్వినిగాంచె నొకించుకంత, నో
శ్మీదుపుటయుం గవిత్వమును మీఁదటిగ్రంథములుఁ బ్రధానసం
పద తగుపాటికాస్త్రయము సెకం డిడె నొక్కొ ప్రమాణపూర్తిగా!

ఉ. తోఁడు పరాపరోక్తుల నెఱింగి విచారణ సేయఁడేని మా
రేడును తోఁడె, తన్ననుసరించినశ్రీఫల మిచ్చుచుండు, నే
రేడును తోఁడె, యయ్యది భరించు ద్విజప్రకరమ్ము నెల్లఁ, బూ
రేడును తోఁడె, యయ్యది చరించెడి సత్పథమందుఁ బొందుగన్.

చ. తనకలరామకృష్ణకవి తద్దయు శిష్యుఁడు, తాను వాకు న
మ్మిన బలుశిష్యుఁ, డిర్వురను మీఱుట కేదియుపాయ! మట్టిచో
జనవరునొద్ద నాదగుప్రశంసయె యెత్తమి కేమి హేతు? వుం
డిన నది పేపరందుఁ బ్రకటింపఁగ రాదె జగమ్ము మెచ్చఁగన్.

*ఉ. సూరయగారితోఁ బలికెఁ జూ! యితఁ "డీ విడినట్టివిద్ది బల్
నీరసమై యెటో చనియె నీవు గురుండవు కావు నా"కటం
చా రసవేది నాకు నిది యంతయుఁ జెప్పె, స్వబుద్ధిమాంద్యమా
ధీనియందుఁ జొన్ప సువిధేయున కేపని సేయరా దిఁకన్.

మ. మధునాపంతుల సూరయాభిధుని సమ్మానించె నీరీతి, నా
బుధమాన్యుండు వచించె నిచ్చవడి "పో! పో! యెంతవారేని యి
య్యధమంపుం గలి నుండ వచ్చు" నని "తాతా! యీతనిం జెప్పఁబో
కు ధరన్ లేఁ డిటువంటిధీరుఁ"డని వాకుచ్చెన్ బరం బేగుచున్.

ఉ. సూరయగా రనంగఁ గడుసూరియుఁ చండిక్రికి మేనమామయున్
ధీరుఁ డుదారుఁ డీతనికి దేశికుఁ డుక్కుహానీయుపట్లనే
నేరమి నట్లు చూపిన వినీతున కే నొక లెక్కయే! "మహా
శూరుఁ డితం"డటం చదియ చొప్పఁత జెప్పెడుఁ బెక్కులేటికిన్. 112

ఉ. ఆసమెయిఁ బరమ్ముఁ గొని యాపయి దేవునిఁ నెత్తి మొత్తు భ
స్మాసురు లిప్పుడుం గల, రహంకృతిశాలుల నట్టిదూరవి
శ్వాసుల నొంచు శ్రీపతులు సజ్జనమాన్యులనుం గలారు "నే
బా"సని వారిమెచ్చు గుణవంతులనుం గలరయ్య, శ్రీపతీ!

---

*"...గారికి—మ. వెం. సుబ్బారావు.....లేక, గీరతమునఁగా2ని సూరయ్య తాతగారియొద్దఁ జదివినదంతయు మఱచి పోతినను కారణమున గురువులుగా వేసికొనలేదని వెనుక తమ యొద్ద నన్నమాట యెచ్చటనైనను తమరు వ్రాయింపుఁడు....."

వెం॥ సు॥ రా॥

ఈ వెంకటసుబ్బారావు మధునాపంతుల సూరయ్యగారి కుమారుఁడు.

చ. మొదటిగురుఁ ద్యజించె నొక మూలములేకయె నన్ను నీగతిఁ
బదపటివానిఁ బోవిడిచె, మధ్యగురుం డిఁక జర్లచంద్రుఁ డీ
కదనమునాఁటికిఁ మిగిలెఁ, గావున నాతని చేతియూఁత ని
న్నెదిరి జయింపరాదె!' యిటు లేటికి మూల మణుంగు పోఁడుమున్.

తే. గీ. ఉభయశాస్త్ర ప్రవీణులఁ టుభయులును మ
తేవి యా శాస్త్రములు? వాని యెఱుక యెట్టి?
దుభయ శాస్త్రము లన నసతో క్తులును గృ
తఘ్న తావాదములు నేమొ తత్త్వమరయ!

* క. బావయఁట! యతఁడు శాబ్దిక
జీవుండఁట! యతని కితఁడు శిష్యుండఁట! యే
మీ! వీరల పాండిత్యపుఁ
జేవయుఁ గవనంపుఁ జేవఁ జెప్పఁగ నేలా! 116

శా. "పుల్లాసారులు గారు వచ్చి రరుగో! పుస్కాంబులన్ దేవ యా!
మల్లాసారులు! శీలమంతులము మేమా! పుస్కామల్ దెచ్చుటా
యెల్లాసారులు గారు తెత్తు రకటా! యేమండి! కూర్చోండి! మీ
రల్లాగంటది దమ్మమా!" యనువిధంబౌ నీ ప్రసంగ మ్మహో!

† 3 సీ. బావకుశాబ్దికజీవత్వ మెటులబ్బెఁ? దనకెట్టులబ్బెఁ బ్రాథమిక పదవి?
అణుమాత్రముంగాని యవధానమున కెట్లు లత్యద్భుతపు బిరు దనుఘటించు?
తలమోఁదివార లెందఱో కవీశ్వరు లుండఁ గోరు నీతండు పెండేర మెట్లు?
పేరేడ! యూరేడ! పెంపేడ! సొంపేడ! ఘంటాశతంబేడ! కవనమేడ!

తే. గీ. ఏడ నీ! వేడ యీకవు! లేడ సూర్యుఁ!
డేడ ఖద్యోతములు! నీకు నింతమాత్రఁ
దెలియదేనియుఁ జూడుమా, దేశమాత
పత్రిక వచించు నివ్వారి పాటవంబు. 118

ఉ. ఆశుకవుల్ శతమ్మును సహస్రిము మున్నును నేఁడు నుండ వీ
రాశవహించు నెట్టి ఁకటా! కట! ప్రాథమికత్వమంద, న
బ్రాశి పటుంచి కూపమును బ్రాథమికంబన రెవ్వరేని యీ
యాశకు మేర లేదుగద! యందని పండ్లకె యట్టు చాఁచెడిఁ.

---

* ఉ. పన్నుగ నాకు సత్కవన పద్ధతి నేర్పినబావ శాస్త్రసంపన్నుఁడు.....
† ఈ కవితావిధానమునకు మేమే ప్రాథమికులము" 3 "సందేహములేదు బావ
శాబ్దికజీవా." (వెం॥ రా॥ గ్రంథమాల 19-28-49 వ పుటలు చూ.)

మ. మొనమొన్నఁ గతియించు శిష్టకులజుఁ మూర్తిఁ గవీంద్రుడ్యునిఁ
జను లింకఁ వినకుండుగాక ఘటికాసద్యశ్శతగ్రంథక
ల్పనచుంచుఁ భటరాట్కవిఁ దెలియరో!* లాఁతుల్ శతంబుండఁ బో
లని యీమాట గలట్టి కాగితము నేలా చింపివేయింపరో. 120

ఉ. చింపిననేమి కాగితము చింపక యుంచిననేమి యెవ్వ రా
దంపుడుపాట నమ్మ్రుదురు? తప్పుడు వాగ్రీతనుబట్టి చింపివే
యింపఁగఁ బూనుచోఁ "గవనమెల్ల వనం" బగునంచుఁ జింపివే
యింపరుగాక, "గ్రుడ్డికనులేటికి మూసిన మూయకుండినన్?"

మ. అటుకన్ గట్టిన గంగిరె ద్దటుకదే! యాత్మీయవాద్యధ్వని
స్ఫురణం బించుక విన్నయంత; నటులే సూరుల్ కలావాద దు
ర్భరతాఖండు లొకంటఁ గట్టుపడియున్ బాండిత్యకండూయనో
త్సరణోత్సాహసహాయులై కవులతో సంధింప కెల్లుందురో.

శా. వేడున్ వాడని కీడుమాట లిసిరో! "వేయిండ్ల పూజారియా
వాఁడా" యన్నవ్రనాథయై యొకట విద్వాంసుండు గూర్చుండు నే
మూడుంబోలె, మహాకవీంద్రచరితల్ మూఁడలేదొక్కొ "పం
డ్లూడుం బో!" యని నీవు మున్ననిదే యుక్తంబు మమ్మాటికిఁ.

ఉ. కుంటి కవిత్వమో మటియు గ్రుడ్డి కవిత్వమొ కాని నేఁడు మె
చ్చంటుట దుర్లభం బనియె యక్కట! యిక్కవు లట్టి కైత కై
కొంటకునై కడంగెదరు కొందఱు పార్శ్వులచేత గుండ్డులున్
గుంటులెకాక యన్యులను గొండొక పూజితు లా టెఱుంగరో!

ఉ. కబ్బము లచ్చువేతురఁటకా! యవియే వచియించుఁ గాక యా
రబ్బసమెల్ల నేమిటికి అవ్వయు ఱట్టును నీకుఁ? గోఁతికిం
గొబ్బరికాయలాగు సమకూడెను బత్రిక యొండు వారి; కా
గ బ్బది మున్నె లోకులకుఁ గన్పడె నొండొరులేల దీనికిఁ.

శా. లేకల్ వీరిపరీవీణతఁ దెలుపు నీ లేఖావివాదంబు లే
లా? కృష్ణం గని బోధనిఁ జదివి యన్యంబైన సత్పత్రికా

---

* ఖ్యాత శిరఘునాథనాయక దయాధారానువారోన్మిష, ద్వీణావాదన సంస్కృతాంధ్రకవితాసామ్రాజ్యలక్ష్మీభుజా, తత్తాదృష్టికార్థనిర్మితశతశ్లోకీ, ఫణిగార్మణీ, వాణీపాత్రకృతశాస్త్రనైపుణసమున్మీలద్యశశ్శ్రీజుషా॥ మధురవాణి (ఈమధురవాణి తంజాపురీ సంస్థాన విదుషి) స్వనర్మప్రకాశనీ పత్రిక చూడుఁడు.

నీకంబుఁ జవి చూచి యే మెటింగితో ! నీ వల్ల యాకాశవా
ణీకళ్యాణపుఁ బాట నొక్కటియు నేనిం జూడలేదా ! సఖా.

క. "మిడతం భొట్లు శకున" మను
వడువునఁ గన్నం బొకంటఁ బాటినయంతం
దుడుకు వడఁ డెల్లునే ! యె
క్కడ నెవ రున్నారొ సుంత గాంచఁగవలదే. 127

చ. "ఇరువుర మేము మీ రిరువు రిందెవ రెవ్వరిఁ గోరుకొంటి రి
ర్వురు నొకనన్న నే యెదిరి పోరి జయింతురొ ? లేక యిర్వు రి
ర్వుర నెదిరింతురో ? తెలుపఁ బోలు" నటన్న వృథాగఁ జాటుగఁ
మురిసిన నేమి లాభ మగు ? ముక్కున నూపిరిలేదె యాడెసన్.

ఉ. లోక మెఱుంగుఁ జూ ! కవితలోఁగల పాకము; శత్రివైన సు
శ్లోక కలకబ్బమం గని 'యిసీ' యనఁ జాలఁడు, మిత్రుఁడైన న
శ్లోక కవిత్వమైన 'బళిరే' యని మెచ్చుకొనండు; నీకు నే
లా కలహంబు ? లోక మె రసారసచర్చ యొనర్చుచుండఁగఁ.

ఉ. తాతాచార్యులు లోనుగాఁగలుగు తంత్రిజ్ఞుల్ పథానార్థమై
యే తేరం గన మెక్కొఁ ! సభ్యజను లీస్సీ యంటయుం గాంచమో!
యీ తంత్రిజ్ఞులు వారి కెంత వెనుకో యే తేరఁగాఁ దగ్గవా
రేతన్మాత్రులతో వివాదమున కీ వేలాగు కా లాఁగితో.

ఉ. "మా కవితావిశేషములు మానసవీథుల సంచరింప" నం
చా కవు లాడు మాటలకు నప్పురవాసులె గేలి గొట్టుచుఁ
"మీ కవితావిశేషములు మేదరవీథుల సంచరించుఁ జుం
డీ కవులార" యంచుఁ గడుసుల్లస మాడుదు రంట ! వింటివే.

ఉ. 'మా కవితావిశేషములు మానసవీథుల' పద్య మందు "వీ
రేకవి" యన్నచోటఁ గల 'యే' ప్రకృతస్థితిఁబట్టి ప్రశ్నగా
స్వీకృత మయ్యె, బెండ్లనుట సిద్ధము నయ్యె, రసజ్ఞు లెల్లరుఁ
మేకు బిగించి లాగుటయు మేకొనె నేమిటి కింక బీరముల్.

చ. కవి కవితావిలాసము జగన్మతితోఁ బనిలేనిదేనిఁ గా
కవియుఁ గవీంద్రుఁడే యగునుగాక వివేకముతోడ నేమి ! ఘూ
కవియుఁ గవీంద్రుఁడే యగునుగాక రసారస చర్చయేల ! యే
కవియుఁ గవీంద్రుఁడే యగును గా కిఁక బాకవివేక మేటికిఁ. 133

చ. ఎవనికవిత్వముక్ విని యహీనమహోమహిమానుభావులౌ
కవు"లిదికో! కవిత్వ" మని కంపితశీర్షచమత్కృియామహో
త్సవవిశేషసూచితసుధారసధారళళీకు లౌదురో,
కవియనఁగా నతండ యగుఁ గాకవు లేకవు లేనిఁ గాకవుల్.

శా. దారిం జిక్కిన లాడ మొండు గొని మోదం బంది "యీ మోదనే
స్వారిం జేయుఁగ మూఁడు లాడములు నళ్వ మ్మొక్కఁడుక్ లో" టటం
చూరం బొచ్చినభంగి బాలకవు లేలో కొంచె మార్జించి యా
ధారాధారమునక్ భవత్పదవికై ధ్యానించుచున్నా రహో!

ఉ. గారెల పిండివంటకఁపు కాంతుఁడు కాంతను బృచ్ఛ సేయు, నా
సారసనేత్రి వ్రే లొకటి చయ్యనఁ జూపి "యి దొక్కఁడున్న దా
ధార" మటన్న సామెతగ ధార యొకించుక కల్గుమాత్రినే
వీ రవధానపుంబనికి వీతిఁడులై ప్రయతించి రక్కటా!

ఉ. నీ వచనంబు లెందుకో మనీషులు నవ్వుదు రం టసత్యముల్
లేవనియో కృతఘ్నతలు లేవనియో గురునింద లిందులో
లేవనియో పరిమాదములు లేవనియో స్వవచోవిఘాతముల్
లేవనియో! మనీషులు మలీమసచిత్తులఁ గాని మెచ్చరో!

చ. గురునకుఁ బంగనామమిడు కోయిలపిట్టలు గాని పండితా
దరము వహింపరో! యుగవిధం బిదియో! యివి బోధ సేయు న
ప్పరమరహస్యశాస్త్రములు బావయుఁ దానును దక్క నేరరో
యొరు! లవి నేర్వఁగాఁ దగిన దొండొకశాలను దాము నిల్పిరో!

శా. తా నేదో మనమందుఁ దుమ్మికొని యాస్థానమ్మునన్ నన్నుఁ బే
రొక్క నుంకింపక పోయి, లోకులు "గురుదోహమ్ము గావించె" నా
గా "నే నీశ్వరవేరు వారి" కనుచున్ గర్జించి నీ కోడి గే
హానర్దిత్వముఁ బూనె నీతనిని నీ వింకేల జంకించెదో!

ఉ. "భారతనాటకమ్ముల నెబా సని లోకులు మెచ్చ వ్రాసి యీ
పాఱుఁ డెఱుంగఁడే యకట! పాటినవారినె పాఱఁదోలుటే
పౌరుష?"మంచు నిన్ను బుధవర్యులు దూఱరఁటయ్య! యెంచు కీ
సారవిచారులం గెలువఁ జాలఁబ్రియుత్వ మెవర్తు? పక్కటా! 140

శా. బాలమ్మన్యుల పోరు కీర్తికరమో! పాగ్రిగల్భ్యసందర్భమో!
శీలాలంకృతియో! భవత్సుకవితాసీమంతినీచారులీ

లాలాస్యానుగుణంబొ ! యేమిపనికై లాభించునో ? తెల్పు మీ
యాలం బింతట జాలుఁ; జాలు నిఁక నేలా తూలికాచాలనల్ !

మ. చదరంగమ్మునఁ గలావివాదగతులున్ సంగ్రామరంగమ్ములున్
ముద మీనేర వసాఁగు లన్యు లయినన్; మున్ను న్న నైపుణ్యసం
పద గూడం దొలఁగించు; నీ కెచట సంప్రాప్తించి రీసత్కవుల్ !
పదముల్ దొట్రిలు వారి కైత నడఁపన్ బ్రాజ్ఞుల్ ప్రశంసింతురే!

శా. సింగం బాఁకలి దీటి యున్నతటి నాచెంతం బ్రివేశించి వే
డ్కం గోమాయువు నోటిప్రక్కఁ బడుకండన్ లాగి భక్షించు, గో
లాంగూలాదులు హేలమై నరిగి వేళాకోళముల్ సేయు, నే
మిం గోపింపదు వానిపై, నటులె నెమ్మిం జూపుమీ వీరిపై.

చ. తిరిగితి కొంత దేశము పరిజ్ఞ లొనర్చితి నిల్పుకొంటి ము
ష్కరుల నదీర్చి సత్కవుల గౌరవ పద్యము లందుకొంటి "ది
క్కరి కెన యాతఁ"డన్ యశము గాంచితి కాంతువు కాంచుచుంటి వో
తిరుపతిశాస్త్రి ! నేఁ డనుమతింతువె భీరులతో వివాదముల్.

చ. నలుగది యేండ్లు వచ్చె నరనాథుల నేకులు నిన్నుఁ గోరువా
రలఘుమతుల్ గలారు, ధన మట్టులె యుఁచుము విద్దెలోన ని
స్తులుఁడగు కృష్ణభూవిభునితోఁ గడు నెయ్యముఁ దియ్యమున్న నీ
వలకవులక్ జయించి ఫల మావల నందెడిదేమి చెప్పుమా. 145

మ. ఫలమే యందఁగ నిచ్చ యున్నయెడ నీ పాండిత్యమున్ మేనిమున్
గలఁ జూపం జనఁగావలెం బిదప నీకవ్యగ్రణీవ్యగ్రితల్
తల యెత్తం గమకింప, నెత్తునెడఁ దద్భారంబు వారించు ని
గ్గులు నీ నేరని వొక్కొ ! తాతకును దగ్గుల్ నేర్పఁగా నేటికిన్.

శా. ఇంకన్ గ్రొత్తనృపాలురం గనియెదే ! యీ, వెన్న యేం డ్లయ్యె రా
జాంకుం డాత్మకుఁ బ్రభుం డిడిన మాన్యం బింతకుం బుచ్చుకో
నుంకింపన్ మది లేనివాఁడ వెవరో యుద్వేగులై నోటి గా
టింకన్ గోసినపట్టికోఁతలకు నీ వేలాగు లక్షించితో.

శా. మెనగాఁ డొక్కరుఁ డాఱుమాసములు సామం జేసి మార్మ్రోలఁ బం
బినభీపెంపున డాఁగియున్న ముసలాపెం బోరికిం జీరులా
గునఁ గూపస్థితదర్దుర ప్రకఁదుర్గోష్ఠీవిరావార్భటీ
జనితాహంకృతి కాలివై పెనఁగు టేచందంబు నీ బోఁటికిన్.

శా. "ఏదో నన్నని నీరు గాన సభ కీ రీతెంతురా!" యంచు వి
ద్యాదక్షుండు వచింపఁగా, కితరు లాతం డెవ్వఁడో, వాని వి
ద్యాదర్పం బడి యెట్టిదో, యెటిఁగి యేలా వత్తు! రేలా యనం
శాదారుం డిది యిచ్చగించు? నిజవిద్వత్సారసంవేదియై.

మ. ఉరువేగస్ఫురణాగపాటనపటుద్యోవాహినీవార్ధరీ
పరిణాహారభటీపటాత్కృతులకున్ బ్రభ్రిష్టసారంబులౌ
తరుషండంబులు నిల్చెనేని భవదుద్యద్వాగ్ధురాసారపు
ష్కరకోలాహలముల్ సహింపఁ గలుగున్ గాకవ్యహంకారముల్.

చ. కలదుగదా! యశోధన, మఖండు లనేకులు మిత్రు లున్నవా
రెలమిఁ గవిత్వరాజ్యరమ నేలుచు నుంటివి ము న్నెఱైన ని
శ్చలగతి నుండ కేమిటి కసారులతోఁ గలహమ్ము, లక్కటా!
తెలియవె "వృద్ధనారులు పతివ్రత"లంచు వచించు న్యాయముల్.

శా. ఉండుంగావుత శిష్యఁ డొక్కరుఁడు మాయోపాయమిథ్యావచో
ఖండప్రాభవశాలి నిస్తులకృతఘ్నత్వానుసంధాయివా
క్చాండుం డాతని సాదుసేయు టది నీశక్యంబె? నీ ముంద రా
తండెట్టుల్ నిలుచున్ సభాస్థలిని? గాతర్యంబు బాధింపదే? 152

ఉ. తేజ మెఱుంగలేని యొక ధీరవిచారుఁడు సారెకున్ మహా
రాజును "మాల" యంచుఁ దన గ్రామములోఁ దన వంటయింటిలో
భాజనముల్ వినన్ బలుకుఁ, బ్రాజ్ఞుఁడు దానిని లెక్కసేయునే?
యేజనుఁడేనిఁ జెప్పిన మటేటికి ధాటి వరాటకోటిపై.

శా. "ఊరున్ బేరును లేక యొక్కయెడ నెట్లో యెట్టులో యున్న యా
ధీరమ్మన్యుల పేరు పైకి నితఁడే తెచ్చెన్, వినిర్జించుఁగా
కారంభింపక మున్న వెన్ని డెడి విద్యాభీరులన్ వైరులన్
బాఱుంబోతులఁ దోలి లాభమ, యశంబా?" యండ్రి నిన్నున్ జనుల్.

ఉ. దగ్గఱవారికిం దెలియుఁ దత్త్వము; దూరపువార "లిర్వురున్
దగ్గరు తుల్యులే" యనియుఁ "దగ్గిన నించుకమాత్రిమే"యటం
చెగ్గులు చెప్పికొందు రిది యేటికి మానఁగదయ్య; వారి యా
పగ్గెలు లోకమే యెఱుఁగవచ్చుఁ గ్రమమ్మున నాఁడునాఁటికిన్.

శా. "మెట్టో మే మనలే దసత్య" మను నమ్మెట్టిన్ వినన్ రాదె! యీ
చిట్టుంబుట్టు లిఁకేల? చేసియును "నేఁ జేయంగలే" దన్నచోఁ

గీ. 6

నట్లావందగు దోసమైన సయిరిం పావశ్యక మ్మందు రీ
వెట్టిన్ మానఁగదయ్య ! కాకవిగణోర్వీజాతరుంధూనిలా !

మ. అవధానం బన నెట్టిదో యెఱుఁగరం చన్వానికిం బెట్టు పే
ళ్ళ విశేషించి పచించు "ధారణము లేనేలేద"టం చందు, వా
రివచోగుంఫమె సాక్ష్యమిచ్చు, "నివివో వృత్తమ్ములిం" దంచు న
య్యవధానమ్ములె చెప్పు, నే నెఱుఁగ రీ వ్యాపార మాఁపం దగున్.

ఉ. ఆసభఁ జూచి రెందఱు మహాత్ములు నందఱు నొక్కఁ బెట్టఁగాఁ
'గాసరకూసరయ్యె' నని కాని పచింపరు మేలి మాట; నీ
కీసు జనించుఁగాక, జగ మేటి కసూయ వహించెనో ! రసా
భాసము గాకయున్న నొక పద్దెము నొక్కరుఁడేని యిచ్చెనే !

*శా. శాంతింపంగదవోయి ! దుస్సలతనూజాతుండు మున్ గీర్తిడి వి
క్రాంతిం దా విని యేమిచేసెఁ ? గురువీరవ్రాతమున్ గాంచుపై
గంతుల్ మానఁడె యుత్తరుం ! డకట, కంగారైన యవ్వారిపైఁ
గంతుద్వేషిశిరస్సరద్వరఘురీకల్లోలముల్ నించెదే !

† శా. వీఁకన్ దమ్మును గోకిలమ్ములుగ నుర్విం బొల్చు విద్వాంసులన్
గాకుల్గా, బకముల్గ, గప్పలుగఁ, గొకశ్రేణిగాఁ జెప్పు ని

---

*శా. "శాంతింపంగదవోయి" యంచుఁ గడు వాత్సల్యంబు పెంపార మీ
యంతశ్శాంతి వచించెఁగాక ; కలరే! ద్యావాపృథివ్యంతరా
శాంతవ్యాపకసుప్రసిద్ధగురుశిష్యన్యాయవిచ్ఛేదివా
గంతేవాసికృతాపరాధసహనవ్యాపార పారాయణుల్.

మ. గురుధిక్కారణకారణం బయిన మతోక్కపాగ్ని కీ కత్తృణాం
కురముల్ చాలిన యింధనంబు లగునొక్కో ! దాని నార్పన్ ఘనుల్
దొరకో నేటికిఁ! దోడుగా నితరులం దోరించుచో నాఁడు కా
తరులం బ్రోవఁగ మీ ఘనప్రకృతిచేఁ దచ్ఛాంతి చేయుందగున్.

శ్లో॥ యఃకశ్చి త్తృణసరేణు రల్పధిషణఃకామం కృతఘ్నో రటేత్
కిం తేనేతి పరిత్యజంతు కరుణావంతో భవంతోఽధునా
నిందా మా స్సహపాఠిన స్స సహతే సవ్యాకృతివ్యాకృతి
ప్రజ్ఞాపర్థితసాహితీసుకవితా సర్వంకష శ్శ్రీపతిః. ఇతి శా॥

† తే. గీ. కాకి తోడేలు జక్కువ కప్ప గొంగ
లార ! కేలోర్మడ్చి మి మ్మిదె యడిగికొ నెద

ర్భీకుల్ బందుగు లోజగూర్చు గురువుల్ భీ మాన్పఁగాలేరొ! యీ
యాకంపం బటి యేల? నిన్ గెలువరాదా వారి గారామునన్ ?

క. ఏల పిక మ్మన్యులతోఁ
బోలనివాదమ్మ! లుబుసుపోకకు నీకీ
బాలకవు లేడ దొరకిరి!
చాలుం జాలింపు మీ విచారణ లింకన్.

క. "పనిలేని నాపితుఁడు పి
ల్లినిగొటిగె" నటన్నరీతి లేకులతోఁ బో
రొనరించి మెచ్చు గొందువె?
జను లెఱుఁగరె యెవరి శక్తిసామర్థ్యంబుల్ !

చ. ఎఱిఁగినవార లేని నృపు లీ వొనరించిన పద్దెముల్ చెవిన్
జొరఁబడుమాఁత్ర నీ మొగముఁ జూడక యేగతి మిన్నకుండ్రు! మం
తిరి తిరి వెట్టుఁగాక, కులదేవత వల్దనుగాక, లేక తొం
దరపను లుండుఁగాక, రసతత్పరుఁ డాఁగునె యిట్టిపట్టునన్ !

క. నాకే ప్రభుత్వ ముండిన
నీకవితాధారఁ జూచి నీ వొకచో నా
వాఁకిటికి రాకయుండిన
నీ కడ కేతెంచి కోరనే నీరాకన్ ! 164

తే. గీ. పాండవోద్యోగమునకుఁదోడ్పడు మటన్నఁ
దీర దన్నట్టివాఁడ వీభీకురకలహ
మునకు నేలాటి ధారను ముంచియెత్తి
తంపు మిఁకనైన నేఁ జెప్పమన్న కవిత. 165

ఉ. "జీలుగు బెండ్లు మీ" రని వచింపక పూర్వమె "జీల్గుబెండ్లమే
జీలుగుబెండ్లమే" యనుచు సిద్ధపడందగు బుద్ధిమంతులన్
బోలునె నీ వెమర్కొనఁగ ! బుద్ధులు కర్మముఁ బట్టి పోవుఁగా
కేల యెదుర్కొనం గడఁగి రిట్టి ప్రబుద్ధులు నిన్ను శ్రీపతీ!

గలకలము మాని వినినిండు పలుకుచుండెఁ
గండుఁగోయిల వీనులపండువులుగ. (కవిత 2వ సంచిక చూ.)

సీ. తిరుపతి వేంకటేశ్వరుల పేరులఁబట్టి తమపేరు లొనఁగూర్చఁ దలఁపవలయుఁ
వారి కబ్బములఁజొప్పడు పద్యములు పాదములను దస్కరణంబుసలుపవలయుఁ
నుప్పుపత్తిరి లేనియప్పు డవ్వారి శిష్యోపశిష్యులపోల్కి నుండవలయుఁ
జేకణంబులొ సంగ్రహించి యాపైఁ గృతఘ్నతకల్మిఁగోకిలల్ గాఁగవలయుఁ

తే. గీ. మీఁదఁ దిరుపతి నెదిరించి "మెమ్మెమే" యం
టంచు "డెంకాయ పిచ్చికొం" డనగవలయు
నంచు దైవంబు నొసట వ్రాయుంగఁబోలు
లేక యుండినఁ గలనె యీ లేకిపనులు.

* ఉ. కాకము నేనఁ టాయన పికం బఁట ! తాను గృతఘ్నుఁ డౌట కీ
కోకిల నేర్పె నంట ! వెతిగొల్లలు మేఁకలఁ బట్టి నేర్చుకో
లే కెటు పోయిరో మిథునలీలలు ! దుష్పథ మూన రాదుగా
కే కుటిలంపుజంతువులొ యేరికి నేర్పవు దుష్పరివర్తనల్ !

---

* కాకమా ! నీవు నల్లనిదానవు. నీ కంఠధ్వని కర్ణకఠోరము. కావున నిన్నెవ్వఁడు గనుఁగొనఁడు. సుఖమున దుఃఖమున, సంపదయందు నాపద యందు, వసంతమున వర్షఋతువున, నొకప్పుడనఁ జేల ? ఎల్ల వేళలయందు నుందువు. నిన్నెవ్వరు గనుఁగొనకుండుట కిదియొక మూలకారణము.....
అన్నా ! నీ పట్టి యనాదరమునకు నట్టి నిగ్రహమునకును భాజనమైతివా?
అయ్యో ! భగవంతుఁడు సృష్టికర్త నిన్నిట్లలచేసెను ?..... నీవును నల్లనిదానవే. కోయిలయు నల్లనిదే. నీవును గూయుచున్నావు. అదియును గూయుచున్నది. మీ రిరువురు గాయకులే మఱి యిఁక విశేషమేమన—కోయిల యాదరణీయ మయ్యెను, నీవు గర్హ్యాణీయమ వైతివి. దీని కేమి కారణము ? అది సమయోచితముగ గానము సేయుచున్నది. నీ వట్లు చేయవు. కోయిల వసంతా రంభమున మృదుమలయానిలవ్యావర్తితం బగు రసాలపల్లవము చెంత నధివసించి యభినవజ్యోత్స్నా సముద్భాసమానంబు లగు దిగంతముల ముఖరితములఁ జేయు నా ధ్వని నాలకించి జగ మెల్ల మిగుల మోహించును. .....నీవు మాత్రము నీ ప్రాగల్భ్యమును సమయానుగుణముగఁ జూపించుటలేదు. దానివలె నుత్తర మగిత మగు స్వరలహరిచే నీజగమును వ్యామోహ పెట్టుటయు లేదు. .....
కావునసే నిన్నెవ్వరును బేరిమింపరు. నీ గానతత్వము నెఱుంగ నెవ్వరును ప్రయత్నింపరు. ఎల్ల యప్పుడు వినుచున్న నీగానము నెవ్వరును వినరు. కావున నీ యన్నమును దిని పెఱిగిన పరపుష్టము సమయానుగుణముగ నొనరించి జయము

ఈ. "బాబుకుఁ బెండ్లి యయ్యె నని బాలుఁడు సంతసమందెఁగాని మే
కై బహివెట్టు చెట్ట సవతమ్మ ఘటించు టెఱుంగఁ డయ్యె!" నా!
రా, బధిరత్వ! మేను బికమైతిఁగదా! యని యుబ్బెఁగాని యీ
కా బకపుంగవీశ్వరుఁ డెసంగు కృతఘ్నతఁ జూడఁబోఁడహో.

మ. అనుకొన్నఁ బిక మానె కాకి? శునకం బావాసె? యానేగజం
బెనుఁబో? తౌనొకొ పిల్లి పెద్దపులి? యా యీ జంతునిష్ఠంబు సు

వొందె ననియు నీవు సమయాసమయములను లోకమర్యాదను దెలియనిదానవై నిజస్వభావమునే యవలంబించి పరాజయము నొందితివనియుఁ జెప్పుచున్నాము. ఈ ప్రపంచమునను మీ వంటివా రనేకులు గలరు. తఱచుగ వారిలోఁ జాలమంది కోయిలవంటి వారలే. తఱచుగఁ గోయిలవంటివారికే మిగులశ్రేయము. ఎల్లప్పుడు నేకస్వరంబున నీవలె గానము చేయువారలు పరభృతము నొకప్పుడును జయింపలేరు. ఓ వాయసకులతిలకమా! ఈభువనమున నందఱను జయించి వావదూకత్వము నొందుటకును నేర్పున జగమునెల్ల వ్యామోహ పెట్టుటకును నీవు కోరుచుందువేని సమయానుగుణముగఁ బ్రాగల్భ్యమును జూపనభ్యసింపుము. చిరకాలోపనతంబగు నీరాగమును బరిత్యజించి మంజులముగ గానముఁ జేయఁ బ్రయత్నింపుము. అవునుగాని, నీ కట్లు చేయ శక్తిలేదు. ఏలన నీవు కాకమవు, కోయిలవుగావు. కావున నో కాకమా! నీ వెన్నటికిఁ గోయిలవు కాకుము. ..... నీ వన్నివిధములఁ గోయిలకుఁ బినతల్లివంటిదాన వైతివి. యుక్తవయసు వచ్చుపఱకుఁ బినతల్లిచే సాదరముగఁ బెంపఁబడి సుఖముగ నున్నవారలయ్యుఁ బిదపఁ దల్లిదండ్రులను నిందింప వెనుదీయనికొందఱు నవనాగరికులవలెఁ గోయిలయు నీయెడఁ గృతజ్ఞతను వహించుటలేదు. ..... నానాపరిదేశములనుండి యొకొక్కఁ తృణమును సంగ్రహించి యొక చిన్నగూడు కట్టుకొని యా గూటిలోనే కోయిలపిల్లను పెట్టుకొని గృహస్థధర్మములఁ బరిపాలించుచుంటివి.... జగము నిజముగ బాహ్యాడంబరములచే మోసపోవుచున్నది. నీ స్వతసిద్ధములైన యీదార్యాది సద్గుణములను బిగ్గరగఁ దాళలయానుగుణముగ గాన ముచేసితివేని యప్పుడు నీవును బ్రసిద్ధిఁ జెందుదువు. ఇది నీకు సాధింప నలవి గాదు. ..... అన్నా! నీవు వచ్చి మాయింటిముంగిట నెండి యున్న మామిడికొమ్మపై గూరుచుండి తడిసిన యొక్కలను బటపట దులుపుకొనుచు యథాప్రకారముగనే కూయుము. మేమును నిన్ను బహుమానింతుము.. (కవిత)

స్వానముఁ బుద్ధియు ధీరాగరిమయుఁ జండాతిచండత్వముఁ
దన కేలాగు ఘటించు ? వర్ణసమతఁ దత్తద్గతుల్ గల్గునే !

సీ. కాకకోకిలముల పోకలం బట్టి యెవ్వాఁడు దేశికునితో వైర మూను ?
మేకపోతులఁ జూచి వేలుసీతి యటంచు నెవ్వాఁడు తల్లితో నవ్వులాడు
నాలమందలఁ జూచి యాఁ ఒళీ ! యిదియంచు భక్షించునెవ్వాఁడు పచ్చికసవు ?
తురకబిడ్డలఁజూచి సరియంచు నెవ్వాఁడు పినతండ్రి కొమరెలఁ బెండ్లియాడు ?

తే. గీ. పక్షులంబట్టి పశువులఁ బట్టి యితర
మనుజులం బట్టి నీతులు మనకుఁ గొన్ని
గలవు నేర్వంగ నివి కావు కావు కావు
పిల్లకాకి యెఱుంగునే వింటిదెబ్బ !

ఊ. కాకి గురూత్తముండును బికంబును శిష్యుఁడు నాట కేగుణ
శ్రీ కతమో, విచారణము సేయుఁ గృతఘ్నత యొండు చక్కఁ జే
యఁ కనరాదు హేతువు; పరీక్ష యొనర్ప నపశ్రుతిస్వరూ
పాకులగాత్రముల్ గలవె యక్కట, కోకిల లెక్కఁ జేనియుఁ !

క. "కోకిలము కృతఘ్నత్వ్వము
కాకియెడంజూపెఁ" నంచుఁ గాకవి చెప్పం
గాక, యది యెట్లు సరిపడు
నీ కల్పన సమ్మతింతురే సుకవీంద్రుల్ ! 173

తే. గీ. కాకి నామరూపమ్ములు గలుగఁజేసి
కోకిలమ్మును బోషించుఁ గొన్ని నాళ్లు
అంత నొక్కలువచ్చుబై నవలి కేగు
నంతమాత్రఁ గృతఘ్న మెట్లౌను బికము ?

క. మతిమాలిన మా టిది "తు
ష్యతు దుర్జన" యన్న నీతి నంగీకారం
బతికించుకొంద మన్నను
బ్రతిపక్షికి లేశమేని ఫల మున్నదియే ? 174

క. ఇది "సహృదయ" యను పత్రిక
బొదలెడునది యనిన వారు బుద్ధిగలిగి చూ
డఁదగఁదె, "ఎను బోతేసిన
యది" యనఁ గట్టుమని చెప్పనగునే దూడఁ ?

ఖీ. కల్లుద్రావుముకొక్కా! కలఁడల్ల బలరాముఁడనియెంచియెవ్వ రేనలఘుమతులు
జూదమాడుదురొకొక్కా సూత లేరేని ధర్మాత్మజాతుండు దృష్టాంత మనుచు
తల్లిఁజంపుదురొకొక్కా! తగ వేని యెవరేని బకశురాముండమున్న వాఁ డటంచు
కుక్కమాంసము తిందురొక్కా! విశ్వామిత్రమునిమూలి యున్న వాఁడని తలంచి

తే. గీ. ఉత్తమగుణంబు నేర్చుకో నొప్పుఁగాక
యధమగుణమున కకట! దృష్టాంత మేల?
కోకిలముగాఁగఁ జక్కని గొంతు వలయుఁ
గాని కృతమును మఱిచుటగాదు సూవె!

చ. మన మెనరించునట్టి పని మాన్యుఁడునుం బొనరించుఁగాక; యా
తనికి యశంబు దెచ్చినది తత్కృతియో, మఱియొక్కటో? యెటిం
గిన నరుఁడేనిఁ దా నొక యకించనకార్యము సల్పియుఁ నిద
ర్శనముగ నాతనిం గొనఁడు; సార మసారు లెఱుంగ నేర్తురే!

ఖీ. కొండెగాండ్రందఱుద్దండగాయకవరేణ్యుఁడు నారదునికీర్తి నొందఁ బోరు
కొంప లంటించు దుర్గుణరాసులెల్ల శ్రీ యాంజనేయులసాటి నందఁ బోరు
పరభార్యలనుగూడు దురితాత్ములెల్ల దేవేంద్రుతో సామ్యమ్ము నెనయఁబోరు
అనృతమ్ములాడు నీచాచారులెల్ల సాక్షాద్ధర్మరాజులై గ్రాలఁ బోరు

తే. గీ. ఒరు లొనర్చిన మేలును మఱచి "తిన్న
యింటి వాసాలు లెక్కించు" దంటలెల్లఁ
గోటిజన్మమ్ములకునైనఁ గోకిలములు
గారుసూ! కాకవిద్విషగర్వహారి!

ఉ. కోరుటువార లప్పు నొగి గూబలు నల్పి వసూలుచేతు, రె
వ్వారు కృతఘ్నతాప్తి గురువర్యుని గాకముమ్మాఁదఁ బెట్టి య
వ్వారిగఁ దిట్టి తాము పికవైఖరి గంటిమటన్న తృప్తిఁ జె
న్నారుదు? రట్టివారి కెవ రయ్యెదరయ్య జగాన శిక్షకుల్!

క. "గురుఁడను వే"నన "మీరా!
త్వరపడి మా బాబటంచు భావించితి నీ
పొగపాటు సైఁపుఁ" డను ధీ
వరు లిప్డును గలరుసూ! పరిపంచకమందుఁ.

క. "వంటింట నిట్టికృతి తగ"
దంటకు నొక్కింత కొంకి "యా నిది తులసీ

మంటప మనుకొంటి'' నతండి
దంట లీప్రదుఁ గెలరునూ ! శతమ్ములు వేలుఁ.

ఈ. ఉండఁగ నిమ్మ వారిక మహోదయమందము గాక యింతఁబ
హ్మాండము మోయునట్టి పరమాత్ముఁడు వారిని మోయలేఁడె ! తే
కుండిన నిట్టిసృష్టి కెటు లగాపైడి ? దేవునిదృష్టి తేఁటిపై
నుండెడునట్ల లేలుపయి నుండు నఖండుని కేటిభేదముల్ !

క. తేఁటి యితరకీటమ్ముల
మాటికిఁ దనయొద్దఁ జేర్చి మంత్రించుచు వా
వాఁటికి వాత్మ్మభేదము
వాటించుఁ దేలు వీలువడఁ బడఁ గుట్టుఁ.

ఈ. ఎందుల కీవివాద? మిది యెవ్వరుతీర్తు రరణ్యరోదనం,
బందటికిఁ భవత్కవితయందలిసార మెఱుంగవచ్చె, వా
రిందుల కుత్తరం బిడుట యెట్లు ఘటించెడి ? ని న్నెదుర్చు శ
క్తిం దమ కేడ నుండి కొని తెత్తురు ? చిత్తరు వేమి చేసెడిఁ !

మ. మనలఁ జూడరు మాట లాడ రెప్రదుఁ "మద్దేశికుల్ వీ" రటం
చనువా రెందఱు లేరు ! వారిపయి రోషావేశముఁ జూపితే
"యనృత మ్మాడి" రటంచు? నీతని యసత్యం బట్టులే సైఁపు మె
వ్వనికి న్నష్టము దీన నాకొ గుఱుతింపఁ లేరె లోకుల్, సఖా! 185

మ. మనశిష్యుం డనినంత నేమి యగు! సన్మార్గుల్ ప్రశంసింప ధీ
ఖనియై పొచ్చెము లేని యాశుకవియై కష్టావధానమ్ములఁ
ఘనులౌ వారలమెచ్చు లేని కుహనాకల్ప ప్రవిష్టుండు, శి
ష్యునియజ్ఞ్ఞము దేశికుఁ జడు నొనర్చుం గాదె ద్వత్కవీ !

చ. చరలకులాబ్ధిచంద్రుని ప్రశంసయు లేదొకపట్ల, నట్టియ
క్కరములు గల్గు పద్దెము నొకండును దా లిఖియించి నట్టి దా
ధరణిపుసన్నిధానమునఁ దాఁ బఠియించిన దేది ? చూపినఁ
గురువులకెల్ల నయ్యది యొకొండె నివేదనయై చెలంగుతఁ.

ఈ. నే నొకచర్లబ్రాహ్మయ మనీషినె చేరొక్కనినాఁడ నంట ! తా
వా నియతిఁ జరించెనఁట ! యట్టిప్రధాన గురుండు వీఁడె యా
గాని కులాబ్ధిచంద్రుఁ డెటు గాఁడగుఁ? ద ప్పానఁటించి యింక న
ద్దాని సమర్థనమ్మునకుఁ దాఁ బడుపాటు లెవం డెఱుంగఁడో.

సీ. రఘువంశము భుజంగరాడ్గురుసన్నిధి నింపుమీఱఁగఁ బఠియించినాఁడ
శ్రీపాద కృష్ణమూర్తికవీంద్రుకడ నైదు మాసముల్ శుశ్రూష చేసినాఁడ
కాజులూరను నూరఁగామసోములయొద్ద నొక మూఁడుమాసమ్ము లున్నవాఁడ
చామర్లకోటలోఁ జడివితి రాఘవాచార్యసన్నిధిని మాసత్రయమ్ము

‡ తే. గీ. పై ననంతార్య సూరయపండితు లిరు
వురును మూఁడుమాసమ్ములు గురువులైరి
పిదప శ్రీబ్రహ్మయమనీషి పేరు దెచ్చు
గురుఁడు నాకయ్యోఁ దన కట్టిగురుఁడనేను.

తే. గీ. "ఎవఁడు వెట్టిముండాకొడు కీనమస్సు
వాని"దన "నేనె" యని చెప్పువానిరీతి
నాకుఁ జేకూరి నందుకు నవ్వఁ బోకు
మయ్య ! యేనాఁటి కేమానొ యరయఁగలమె.

క. శ్రీకరము భాగవత మే
నాకృతికిఁ గృతి యొసంగ, నది కాదని నా
కీకవి కాకవ్యాసము
"కైకొను" మని కృతి యొసంగెఁ గడుభక్తిమెయిఁ. 191

తే. గీ. మధునపంతుల సూరయబుధునియొద్దఁ
జదివె ముందట, నామోదఁ జర్లకులజు
నొద్దఁ బఠియించెఁ, బిడప నాయొద్దఁ జదివి
కోకిలం బయ్యె; నింకొక్క గురు నెఱుఁగడు.

శా. ఓ, నా, మా, లను జెప్ప నొక్కగురుఁ, డింకొక్కండు దా నక్షర
జ్ఞానం బించుక వృద్ధి సేయుఁ, బయి శాస్త్రం బింక నొక్కండు రాఁ
గా నేర్పఁగ, గురుమాతృపిల్లలరు నమస్కారార్హులే యైన, వి
జ్ఞానం బబ్బినచోటు ప్రప్రథమపక్తవ్యంబు శ్రేయోర్థికిఁ.

* చ. కను మిది నన్నుఁగూర్చి "కవిగండఁ" డటంచు నొకంటఁ బద్యమున్
మును రచియించి యిప్పుడది ముద్రణమందునఁ ద్రోసివేసి రీ
ఘనమతు, లంతమాత్రమున గండర గండఁడఁ గాకపోతినో
మును పెటులైతినో ! యివియపో మనకోకిలకున్న యోజనల్.

---

‡ గురుపరంపరను దెల్పు పద్యములు తుది పుటలోఁ జూడఁదగు.

* ".....వెనుక వీరు యానాంలో శతావధాన మొనర్చినప్పుడు తమ

క. కోడియుఁ గుంపటి కే కే
"జూడం దెలవాఱు నన్న" సామెత గా వీ
రాడినమాట నశించినఁ
గాఁడే గండందు వీఁడు కాఁ దగియున్నఁ.

చ. తినుఁనెడ రాయి రాఁగఁ గసి దీఱఁగ వైష్ణవుఁ డిట్టివాఁడె లిం
గనిగ భ్రమించి తాఁ గొఁతికెఁ "గట్టని" నెట్టనఁ బండ్లు వోయెఁ బే
రొక్కని యది ముద్రణంబునను గూర్పనియంతన పోయెనొక్కఁ! వ్రా
సినజను లుండరే? యది నశించెనె! వారిని వారు వ్రాసిరే!

క. పంచాంగమ్ములు చించి "న
శించెఁ జుక్క" లను గణకశేఖరులకు వీ
రెంచఁగ నన్నలొ, తమ్ములొ!
కించిత్సంబంధ మున్నకీర్యఁ జూపట్టెఁ. 197

సీ. చామర్లకోట స్టేషనుపద్ద జరిగిన చిత్రమ్ము వినుమయ్య! చెలిమికాఁడ
అల పురాణపు వెంకటప్పయ్య రావుబహదరుగారును వారి యనుజుఁడైన
నాగభూషణముగా ర్నా కటఁ బొడకట్టి రవ్వారితో మాటలాడునప్పు
డీకోకిలయు వెంటనే యుండె నవ్వార లడిగి "శీతం డెవ్వ" రనుచునన్ను

తే. గీ. నే వచించితి "రావుసూర్యేందుగ్రహతవ
ధాను" లని, తా వచించె నీతండు "వీరి

సహాయములేనిదే వారేమియుఁ జేయలేక పోయిరను ననేక దృష్టాంతములచే నొక వ్యాస మేపత్రికకైన వ్రాసి ప్రకటించుటకు నా కనేక దినములనుండి యభిలాష కలదు....."

16—3—1911, పంతెద్దు రెడ్డినాయుడు.

'.....ఆపద్యము ఒకప్పుడు వెం॥ శా॥ గారి మీఁద చెప్పినామని చదివిరిగాని నాకు కంఠపాఠముకాదు. ధారణకు చెచ్చికొని యిందువ్రాసితి, నాల్గవపాదము నాకు విశ్రమస్థానమునుండి జ్ఞాపకము చాలదు.....యింత వరకు 'మాకు శతావధాన మసమాన" అని కొంత జ్ఞాపకము." వెం॥ సు॥ రా॥

ఉ. ప్రాకట సత్కవిత్వ పరిపాటిని మేటిసభాంతరమ్ములఁ
వీక శతావధానములు వేనకు వే లొనరించి యందు ము
క్కాకలు దీరినట్టి కవిగండఁడు వేంకటశాస్త్రియుండఁగా
(మాకవధానపుంగృతికి మానసమందుఁ దలంక నేటికిఁ)

శిష్యుఁడనె" యంచు సభలోనఁ జెప్ప కప్పు
డేల చెప్పంగవలయునో యొఱుఁగరాదు.

ళా. ఆనాఁడే కననయ్యె నయ్యెడల విద్యాదక్షుఁడౌ పేరి కా
శీనాథాఖ్యబుధేంద్రుఁ ; డయ్యనఘులో శిష్యత్వమున్ దెల్పె నీ
మానపాభవశాలి, రాజసభలో మన్నామసంబంధ మెం
దేనిఁ నుంత వచింపఁ బాపమయి యప్డేలాగు గాకుండెనో !

ఊ. ఇంతకు నాల్గురోజులయి యే నితఁ డుండెడి యూరికేగి "నా
చెంతఁ బఠించి రాజసభఁ జెప్ప, నొకుత్తర మేని వ్రాయ వే
వింత యి" దన్నఁ గోకిలయు వెల్వెలఁ బోవుచు "నారికేళపుం
జెంతకు గడ్డికై చనుట" చెప్పెడి సామెత మత్తరం బిడెఁ.

తే. గీ. రాజసభలోన నల్లచర్లకులచంద్రు
శిష్యుఁ డగుఁగాక యీతండు చింతలేదు
పిదప నొకయుత్తరము వ్రాసి ముదము గూర్చు
పాటి విద్దెయు నావల్లఁ బడయఁ డోటు ? 201

ఊ. "సత్కులమందుఁ బుట్టితివి సత్కవి వెంకటశాస్త్రిఁ గొల్చి యీ
షత్కవనంబు నేర్చితివి చాలుఁ గృతఘ్నతఁ గాంచనేల, యీ
పత్కర"మంచుఁ జెప్పితివి బాగునకై మదిఁ గోరి; దానిచే
నుత్కటమయ్యె నాతని మహోద్ధతి నీవిఁక నేమి చేసెదో !

ఊ. అర్భకులంచుఁ దమ్ము మది నారసితంట ! యెటుల్ ఘటించు నా
దుర్భరమైన మీసములు దొడ్డది గడ్డము నొడ్డు పొడ్డు పై
నర్భకు లొక్క మూగు,రెవ రాడుదు రర్భకులంచుఁ దమ్ము! మా
నిర్భయనిస్త్రపత్వములు నీ కెటు మాన్పఁగవచ్చు శ్రీపతీ.

చ. గురుధనమే హరించి తనుకొందము దానికి నెన్నిరెట్లులో
యురువగు దేవిభాగవత ముత్తమగ్రంథ మొసంగి దేశికా
దరమున కాలవాలమయి తత్కరుణఁ సిరి గల్గి నందన
స్ఫురణ మెలర్ప నొప్పెదవు పో ! యవివేకవివాద మేటికిఁ.

చ. ఇది తగునే యటంచుఁ దను నీవిపు డంటి, విఁ కొక్క రెవ్వరో
మది గలవారు నీవలెనె మంచిది గాదని మందలించుచో
నెదియొ యొకండు నింద పయి నెట్టులొ పొల్పి కృతఘ్నతన్ వెలా
ర్పఁ దలఁచునొక్కఁ! యెంతటి యుపాయము నేర్చెను శిష్యుఁ డద్దిరే !

'ఈ రంగా ర్యుడు వీరు వెవరో...?'

ఉ. పత్రికలందు, బొలుర యపత్రపలేమిగుటించి శ్లాఘ్యచా
రిత్రులు న్యాయవేదు "లరశే! యిది యెక్కడిపాప" మంచు స
ర్వత్ర హితమ్ముఁ బేరొక్కనుచు వచ్చిరి, వారలఁగూడ నిట్టులే
ఛాత్రి "లపాత్రు" లం చనఁగఁ జాలఁ బ్రయత్న మొనర్తురో కదే.

శా. ఇచ్ఛామాత్రమునఁ బ్రబంధముల నెన్నేనిఁ రసారామపుం
గుచ్ఛమ్ముల్ బలె సృష్టి సేయు నిను నెగ్గుల్ బల్కుఁగా కీతఁ డ
స్మచ్ఛాఖీయుఁడె కాక బందుగుఁడు మచ్ఛాత్రుండు గాకుండుఁగా
కచ్ఛమ్మైన కొలమ్ముఁవాఁడితని నాకై నీవు పైరింపవే.

క. నీ వెంత కాలు ద్రిప్పిన
మావాఁడతి శాంతమూర్తి మాటాడఁడు లో
నేవో చాటుగ ననుకొను
టే వానికి మాన్పవచ్చు, నెందుకుఁ జర్చల్ ? 208

శా. 'చూడంజాలని' మాట సత్యమె, యెటుల్ చూడంగనౌ! శిష్యుఁడౌ
వాఁ డీరీతిఁ గృతఘ్నుఁ డౌటయుఁ, బరిభ్రష్టావధాన క్రియా
పీడుం డౌటయుఁ, జేతఁగాని కవితఁ బెంపెది యలంతఁబో
కేఁడుఁ లేఁడని విజ్ఞవీఁగి తుద కిట్లోపాటు గైకొంటయుఁ.

శా. 'చూడంజాలని' మాట సత్యమె, యెటుల్ చూడంగనౌ! వట్టి యా
యీడంబంబులు, కుంటి గ్రుడ్డికవితల్, హేయాతిహేయమ్ములౌ
దూడల్, కూడని పోఁడుముల్, విటుగులుఁ, దుర్వారగర్వోచ్ఛ్వతల్,
క్రౌడుఁ బొంగ్రము లేని యాటసుడుకుల్, తథ్యేతరాలాపముల్.

శా. 'చూడంజాలని' మాట సత్యమె, కుశిష్యుఁ గర్ణునిఁ దుర్ణయుం
జూడంజాలెనె భార్గవుం, డిల వసిష్ఠుండు న్నిమిఁ శిష్యునిం
జూడంజాలెనె సాపరాధు! ననయుఁ శుక్రుండు వక్రాశయుం
జూడంజాలెనె రావణుఁ! వినఁడొకో శుద్ధాత్ములౌ పూర్వులఁ !

శా. 'చూడంజాలని' మాటయే నిజము, శిష్యుండైన రంగార్యుఁడీ
జూడం జూపఁగ దండిభట్లకులభాస్వజ్యోతి, భాష్యాంతవి
చ్ఛూడాలంకృతి, విశ్వనాథబుధుఁ డీసుం జెంది యంతేవస
చ్ఛూడాభారము వాపకే విడిచెనే, నూరుల్ ప్రశంసింపఁగ !

శా. "చూడంజాలక" యంట కర్థ మిది, శిష్యుఁ డొక్కఁరుం డాత్మకుం
బీడం గొల్పు కృతఘ్న తాభరముమైఁ బేరొంద నుంకింప వా

జాడం గొంత యెఱింగి లోకులకుఁ దత్సత్త్వంబు సత్యంబునుం
గూడం దెల్పి యథార్థమార్గమునకుం గొంపోవ యత్నించుటే.

క. 'కుండలలోఁ బాండిత్యము
డండిగఁ గలవాఁ' డటంచుఁ దమ గురుపుత్రిక
దుండగమున నిందించిన
పండితు లవ్వారి కుండపలదే తెగువల్. 214

మ. యతియుక్ బ్రాసముఁ గూర్చుమాత్రఁ గవియే! యామాత్రపుండెల్వి యా
క్షితి "యంబ్రహ్మల" కుండ దెందటికి! వాసిక్ మీసముల్ దువ్వి యే
ప్రతినక్ దా నొనరించు దాని సభ నిల్పంజాలు నెహ్వాఁడు, ని
ష్ప్రతిముండాతఁడు; నోటివాడుకిఁక "యంబ్రహ్మలే" మహాపండితుల్.

*మ. ఎఱుఁగక్ జాలరు బుద్ధిమంతు లిసిరో! "యింటింటి పూజారు" లం
చఱవంజొత్తురు విజ్ఞులుంబలెనె, యాకారాకార! బాణుక్ యశ
స్కరు నేమంచుఁ దనూభవుండు వొగడెక్ గాపంబికాప్యముక్
సరిగాఁ గన్నులు రెండు విప్పి కని చర్చక్ జేయ విస్పష్టమా.

ఉ. ఒక్కఁడు శిష్యుఁ, డింక నొకఁడో పరికింపఁ బ్రశిష్యుఁ డయ్యె, నీ
ప్రక్కకుఁజూడ నీవు సహపాఠివి, మూఁగురి మందలింపఁగా
హ కొక్కకయింత నాకుఁగల; డైనను లాభములేదు. వారు చె
ట్టెక్కిరి కోకిలమ్ములయి; యిక్కతన స్నిను మందలించితిక్.

చ. ఇది విని యేరిశిష్యుఁడును నిట్టి కృతఘ్నత చూపకుండుఁ గా;
కదియును గల్గెనేని గురుఁ డాచతురుక్ క్షమియింప కుండుఁగా;
కెదిరిని దమ్ముఁ దా మెటిఁగియే చరియింతురుగాక యేరు; స
త్పదము దొరంగియుక్ మరల దారికి వత్తురుగాక యుత్తముల్. 218

---

* శ్లో॥ ఆర్యం య మర్చతి గృహేగృహఏవ లోకః
పుష్పైః కృతశ్చాయత ఏవ మయా2త్మలాభః
సృష్టాచ యేనచ కథేయ మనన్యశక్యా
వాగీశ్వరం పితర మేవ త మానతో2స్మి. (కాదంబరి)

7

ఇతిహాస పర్వము.

కా. చూడంజాలవొ నీవు భూవతిసదస్సున? జూడఁగాఁ బోయినన్
తోఁ "డీతం డసమర్థుఁ" డంచు సభకు స్నిరాక రొప్పండొ! నిన్
జూడంగూడినమోఁద వీరి నటుపైఁ జూడన్ బ్రసక్తించునో!
చూడంబోమియె తమ్మ మన్నటని లోఁ జూడంగలే రక్కటా!

ఉ. "ఎందుకుఁ బోరు వీరు నృపుఁ డెంతయు దాత గదా" యటంచు లో
సందియ ముండవచ్చుఁ గవిసంతతి కయ్యది వాపు టొప్పు, న
మ్మం దగునేని నమ్ముదుతు మానిన మానుదు, రా నృపాలమా
ళిం దిలకింప నొప్పమికి లే దితరం బిది విన్మ శ్రీపతీ.

చ. కడియము తోనిగ్రామ మది కాపురమా మటి వాకుఁ బూర్వమం
దొడికపుఁగైత కెవ్వఁడు మహోదధి మత్పితామహానుజుం
డెడపక తోనిసన్నిధికి నేగకె కాలము పుచ్చె' నప్పు డా
తఁడు గలచోటికే నృపవతంసుఁడు వచ్చె రసజ్ఞుఁ డొటచేఁ.

* కా. నీలాద్రిక్షితిపాలుఁ "డేమి వలయుఁ మీ"కన్న "నా కన్నప
స్త్రీలం డెందు గొఱంత లేదు నరనాథా! నీవు మేల్ దాతవం
చేలా గీతఁడు గోరు నిన్ను! సకలం బీవిచ్చినట్లే; ధరా
పాలుర్ మీ రెపుడో యొసంగునిలయే బాలించెడిఁ మమ్ములఁ. 222

చ. తగ విను మయ్య! నాదగణితమ్మునఁ బండితు లొ టెటింగి మె
చ్చుగ మును మాదుపూర్వ్యులకు సూరిజనాదరు లెప్పుడో యొక
ట్టొగి నొకకొంతభూమి యిడి రోనరపాలక! మీనృపుల్; తదా
దిగ నదిపెంచుచున్నది మడీయుల నెల్లరఁ గామధేనువై.

చ. వలవనికోరికల్ తగవు బ్రాహ్మణజాతికి, నున్నదానితో
నలుపుటయొప్పు జీవనము; సంపద హెచ్చు కొలంది ముందువా
రలు మదమత్తులై చెడి పరంపరగాఁ గల వేదశాస్త్రపుం
జెలిమికి బాహ్యులౌదు; రటు చేసిన బ్రాహ్మణజాతియే చెడుఁ.

ఆ. వె. మూఁడు జాము లైన ముచ్చు పొర్దున్నలైన
నెవఁడు శాకమాత్రమేని యింటఁ

---

* నరసకవికృత వేంకటేశ్వర విలాస పీఠిక చూడుఁడు

దనకు నున్నదానిఁ దాఁ దినునో యట్టి
వాఁడు శ్లాఘ్యుఁ డంద్రు బ్రహ్మవిదులు.

శా. అంతో యింతయొ పండు భూమి గల దావంతైనను జింత లే
దెంతేఁ జింత యొకండు గల్గినను నాయాచింతయే మాకు న
శ్శాంతమ్ముక ఫలదాత, తత్ఫలములుక కాకమ్ములుక గల్గ మా
పంతం బెట్టులు చెల్లకుండు నృపతీ! భవ్యాకృతీ! సత్కృతీ.

ఉ. పొట్టకు లేనియప్పుడు నృపుల్ గల, రూరక నిన్నుఁగోరఁగాఁ
బుట్టదు మానసం; బితఁడుపూజ్యుఁ డటంచు నెఱుంగుటేసుమీ!
పట్టము గట్టుటన్న; నరపాలక! నీపరిపాటి నేఁడు గాఁ
బట్టదు పూర్వపుక యుగమువానిఁగ నిక మది నెంతు" నావుడుక.

ఉ. కోరియేతీరఁగా వలయుఁ గోరిన దిచ్చి యశమ్ము నందియే
తీరవలెక నృపుం డితఁడు; తేజము లేనియపాత్రిదానముల్
పే రొడఁగూర్చనేరవు, కవిప్రవరుం డొకఁ డిచ్చుపద్దమే
చేరుచు స్వర్గముక; యశముచేఁ గద! యయ్యెడ నిల్వఁ గల్గుట ల్.

క. నేరని కవి కవితాఖర
వారారోహణమహోత్సవమ్మునకన్నక,
నేరుచుకవి కవితార్వప
దోరూదారపరిహారయోగము మెఱుఁగౌ. 229

ఉ. ఇందుర్గిఁడు చంద్రుఁ డంచుఁ గవు లెందఱు సన్నుతు లెన్ని చేసినక
బందకవిత్వమేని యది, పాడఱు నున్న యశంబుఁగూడఁ; బే
రందిన నిమ్ముబోఁటికవు లాగర్గిహ మంది యొకంటఁ దిట్టినక
బొందు యశమ్ము దాన, రసపూరిత మయ్యది గాన సత్కవీ.

క. కుట్టికవి మహిషశతకము
గట్టిగఁ గోపించి చెప్పెఁగద! తంజావూ
ర్పట్టణ విభుపై నాతఁడు
దిట్టువడియు మెచ్చుకొనఁడె ధీవరుఁ డతనిక!

ఉ. మున్న మహామ్మదీయనృపముఖ్యుఁడు దా ననుమాటఁ దప్పగాఁ,
గ్రన్ననఁ గోపగించి కవిగండరగండఁ డొకండు తొల్లిఁ దాఁ
బన్ననకైత చింపి, పయిఁ బన్నెను దిట్టుచుఁ గావ్య మొండు; దా
నన్నృపుఁ డంది మోద మునిక సుకవీంద్రిమహత్త్వ మల్పమే!

క. కల ట్టినఁ జేకము లీ
కలికాలమునందుఁ గూడఁ గవుల చరిత్రల్;
కలరు నృపాలకు ట్టిరు
బలవంతపృటీవి యశము వడసినవారల్.

ఉ. కావున మీకతానఁ గృతిగావలె నీతఁడు కోరుఁ డెద్దియో,
పావనుఁ జేయుఁ డీ నృపునిఁ; బాత్రిము చేకుఱు నెంతవారి కాఁ,
బోవు ధనం జెటో; యశము పుట్టఁగఁ జేసెడిదాన మన్నచో
నీవిధమైన సత్కవుల కిచ్చినదే యది నిల్చునెప్పుడున్.

తే. గీ. సత్కవుల గ్రంథములు గాక సాక్ష్య మేది?
రాముఁ డెట్టిఁడో, యెట్టిఁడో రావణుండు?
తా రెచట నున్నమృగ్యులే తజ్ఞులెందుఁ
గీర్తికామున కల చక్రవర్తికేని. 235

క. అని చెప్పి కోరుఁ డని ప
ట్టును బట్టినఁ దాత గోరెడున్ విను ‘‘మోయీ
జనపాల! నాదుకోరిక
గను మది యిచ్చుటయె నాకుఁ గనకాచలమా.

చ. కల దని మున్నె చెప్పితినిగా! యిల మీ రిడినట్టి దింత, య
య్యిల కొకకొంత కట్టుబడి యేర్పడి యుప్పది మున్న; దానిలో
పలఁ గల మూఁడుభాగముల భాగ మొకం డది నాది; దానికిం
గలకరమున్ జెలార్పు మది గాఁదగు నాకొకకోటితుల్యమై.

క. కృతియున్న యామినీపూ
ర్ణతిలకలో నీదు పేరు నాటించితి నిం
తకుమున్న దేవునికి నం
కిత మది చేసితిని ధన మకించిత్కరమా.’’

క. అని యేనిసమాధానం
బు నెటో పొనరించె; నట్టిపుణ్యాత్మునికిన్
మునిమనుమఁడ నరసకవీం
ద్రునికిన్; నాయంత నరుగుదునె నృపుఁ జూడన్.

క. తిరుపతికి వేంకటేశ్వరుఁ
డరుగనియెడ కరుగు టొప్పు నని యెంతురె యె

వ్వరుగాని మనకుఁ గల్గిన
పరస్పరస్నేహ మెట్టుఁగు పండితమూర్ధుల్. 240

చ. ఇది యిటులుంచు మింకొకటి యీశ్వరవే ర్లట నున్నవారు నీ
కెద భయమూఁగదా యటకు నేగ ! నృపాలుఁడు పిల్చె నేనిఁ గో
విదు లెటు లెంతురో యనుచు వీసముఁ దాఁపిసము లేక కైత తా
వదరిన దీవెఱుంగవొకొ వారలధాటికి వాఁగ నేర్తువే.

* ఊ. ఊరును బేరునుం జెఱిచి "హు" ష్ణని తోలఁగఁ జాలుపండితుల్
ధీరులు రామకృష్ణు లరుదెంచి సభాస్థలిఁ గూరుచున్నచో
నోరు మెదల్పఁగాఁగలవె, నూటి కటుంచు మొకండు పద్దెమున్
గోరినఁ జెప్ప నేరుతువొకో ! వృథగాఁ జన నేటి కోసఖా!

ఊ. పల్లెలలోన న్కూ-ల్బడులఁ బామరసంఘమునోద్దఁ దక్క భూ
వల్లభసత్సభాస్థలుల వా క్కెటు లేచెడి నీకు ! నీదు వి
ద్యోల్లసనం బెవం డెఱుఁగఁ డూరక అంకెలు వైవఁ; "దల్లిపు
ట్టి" ల్లనునట్టి సామెతగ నీశ్వరవేరు లెఱుంగరే సఖా !

ఊ. వచ్చును రెండు శాస్త్రములు వారికి నీ కొకటేని రాదు; స
ర్వోచ్చముగాఁ గవిత్వ మలయుగ్మము నెప్పెడి నీవు చెప్పలే;
వెచ్చటనో రచించుటకు నిచ్చటికిం గడు భేద ముండు; ని
న్నెచ్చట మెచ్చి రొక్కఘను నేనియు సాక్షిగఁ జూప నేర్తువే?

చ. ఇటు మొగమోటముఁ విడిచి యే ననినాఁడ నటించుఁ గోపము
త్కట మగునేమొ నీకు; వృథగా మఱి నాపయి రాకు మీగతిఁ
రటనము సారెసారెకు దురంబుగఁ బత్రికయందు నించు మా
అటమొగపుఁ బ్రబుద్ధుల పరాకర్మపుఁ దెలువుల్ లిఖించితిన్.

క. కలకేమొ యిట్టివారి
క్కలియుగమున నేని యొండు కడ నక్కట! యీ
కలిబొల్లిప్రాఁతలే తము
కలవఱచునె సుకవివీరు లను సద్యశముఁ.

---

* ఊ. ..... ఈ హీరహియెంత పీఠపురి నీశ్వరవేర్లు వసించువారు నీ
యూరును బేరునుం జెఱిచి హుష్ణని తోలెద రేగి వాగిలుమీ. (సత్యసం
దేశము 6 వ పుట)

గీ. 8

క. ఎందులకుఁ బిచ్చివ్రాఁతలు
సందేహములేదయేని సత్సభకుం బో
డందఱుఁ గందురు మీ శ
క్తిం దగ ననిచెప్పఁ బోకు ధీరుఁడు లేఁడే.

క. మన యవధానంబటఁ ! వీ
రొనరుచు నవధానమునకు నొక నూఁతవ
తునఁ గూడ మాఁతదనియే
ఘనుఁడో లిఖియించె నంట ! కంటివె సఖుఁడా.

క. రెండును విడిచినవ్రాఁతకు
నొండొక సందియము కూడ నుండునె? నుటీయొ
వ్వండేని యొకఁడు వ్రాసినఁ
గొండురె తా మట్టివ్రాఁత కోవిదులేనిన్!

క. ఎవఁడో సీతను సైతము
వివేకరహితుఁడయి యాడె విని నమ్మెనె యా
యవివేకుని ప్రల్లదములు
కవిలోకము నిజము పిడపఁ గని వ్రాయదొకో!

తే. గీ. అట్లె యెవ్వండొ వ్రాయుఁగా కంతమాత్రఁ
జంకలం గొట్టుమురె వివేచనయె యున్న
తిరుపతి యెవండు ! వేంకటేశ్వరుఁ డెవం ! డ
టంచు నించుకయేని యోజించ వలదె.

క. గేహేనర్దు లొనర్చు దు
రూహలవలనన యశమ్ము లుడివోయిన నై
దేహి పతివ్రతయై తా
నేహానియు లేక జగతి నెటు వెలసె సఖా!

* క. బందరులో ఘనులందఱు
నిందించి రటంచు నెవఁడొ నెటి వ్రాసె నటం
చుం దారువ్రాసికొని రత
నిం దెలిపినఁ బిదప దాని నిక్కము తేలున్.

*అట్ట హాసము 10-11-వ పుటలు చూచుఁడు మఱికొన్ని ప్రల్లదములకు 17 వ పుట

ఆ. వె. వాగ్గులెల్ల కేని వాఙ్మిసిన యాపెద్ద
మానిసిని దగుంబమాణమెప్ప
నడుగఁ దగినవారె యడుగుదు కేల దో
బూచి దొంగబూచి బూటకములు.

తే. గీ. బంద రేపచ్చి యటులేని పర్జిష్ణు చూపి
ముసలితనపు మన వధానమునకు నేని
దీ టటన్నమాటను దారు దెచ్చికొన్న
మనల మ్రొక్కింపరే వారిఘనత కొరులు!

క. మసి పూసి యెట్టులో బిరు
దు సారముం గూడఁ జెఱిచి తుందుడుకున వె
క్కసమగు కోఁతలు కోసెడి
యసత్యపుంగనుల నెవ్వ రాఁగెదరు? సఖా !

ఉ. ఆతఁడు నాయెడఁ సలిపినట్టి కృతఘ్నత కీవు లోకవి
ఖ్యాతకవిత్వతత్త్వకృతి కల్పలతావలితాత్రమాఖివై
చేతకుఁజేత చేసితివి,చేకు మొదము; తిట్ట నిమ్మ్మ, వా
రితతి నెంత తిట్టినను నించుక ఖేదము లేదు తిర్పతీ !

ఉ. సంతసమైనదే యగును ఛాత్రుని వృద్ధి; మనంబునందు నా
వంత కృతజ్ఞతం గనఁడ యంతటఁ బోక వృథాగ వెక్కిరిం
పంతట నేనిఁ బోక యిటు లాఱడివాగ్రీతలు పిప్పిగంతులుఁ
బంతములుఁ; సభాస్థలికిఁ వచ్చునో? రాఁ డిది యేటి బీరమో!

చ. నరుఁడు శిఖండి యల్ల కురునాథుఁడుఁ దమ్ములు నొడ్లు ద్రోణు కిం
కరులయి విద్య నేర్చి కొనఁగా సమకట్టిరి నేర్చి రెల్ల; రం
దఱును బ్రవీణులైనను ధనంజయుఁ డొక్కఁడె తుల్యుఁడయ్యె నె
వ్వరు తన యగ్రిమందు నిలునం గల రన్న గురుం డెఱుంగఁడే.

క. గురువుల వంచించెడి ధ
ర్మరతులకుఁ ధర్మరాజు మార్గముఁ జూపెఁ
బరుషోక్తు లతనినోటఁ
దొరల వసత్యమ్మ్మ వానితోఁ దుల యగునే! 260

ఉ. ఆలములోనఁ గూడ గురునంఘ్రులకుఁ బ్రణమిల్లి గాని స
చ్ఛీలుఁడు పార్థుఁ డెప్పుడును జేసియెఱుంగఁడు యుద్ధ; మందుకే

చాలియుఁ ద్రోణుఁడాతనికిఁ జాలనియట్లు నటించి ప్రాణముల్
బాలిశునట్లు పోవిడిచి పాండవులఁ గెలిపించె ప్రేల్మిడిఁ.

ఉ. నీ కసమానకథ యిది నే ఘటియించితిఁ దప్పు సైఁపు మీ
లోకము ని న్నెఱుంగు "నతిలోకకవిత్వవిదుండ" వంచు; ని
న్నాకవు లేమి యన్న నవి యున్నియు నోర్వఁగదయ్య! యింతకే
చెకుఱుఁ గార్యసిద్ధి; యిఁకఁ జేయుపర్యత్నము లేటి కోసఖా!

చ. వలసినవారు "వీరలకు వారల కెంతటి వార యున్నదో!
తెలియుద" మంచుఁ గబ్బములు దీసి వివేచన సేయరొక్కొ! యీ
కలహ మదేల నీకుఁ? గవికాంతులతో నగు నేని యొప్పుఁగా
కిల నిటువంటి యర్భకుల నే మని నీవు జయించి మించితో!

సీ. తిరుపతివేంకటేశ్వర కవీంద్రులముందు నిల్తురో యివ్వారు నిల్వలేరో
వారికవిత్వమే సారవంత మెఱ్ఱిక్కొ వీరికవిత్వమే సార మెక్కొ
వారికి వీరికి నారయ గురుశిష్యభావమో సహపాఠిభావ మెక్కొ
అవధాన మన్న వీ రాచరించెడితంత్రమే యీనో యవ్వారిదే యగునొకో

తే. గీ. వారిపేరన్న వీరొక్కతీరుగాఁగ
నభినయించుట కేమొక్కొ యవసరంబు
అనుచు సంశయమున నోలలాడులోక
మిపుడు నిక్క మెఱ్ఱిఁగి స్వస్థపడుఁగాక.

ఉ. వీరి కసూయ యించును, నవీనుల సైఁప రటించుఁ, గొంద ఱె
వ్వారో వచింత్రు గాక; యది వాస్తవమైన, వధాను లెందఱు
న్నా రిపు, డట్టివారిపయి నాకును నీకు నసూయ లేక యి
వ్వారిపయిం బొసంగుటకు వారె యెఱుంగఁ గలారు హేతువుఁ.

క. పలుమాట లేల తోటఁ
దలఁ దూరిచి రోఁకటి కిఁకఁ దలఁకం బని లే
దిల "శూరులైన సూరుల
పాలకువ లిట్టివె" యటంచు బుధు లెఱుఁగరొకో! 267

నైవతపర్వము

8

నైవతపర్వము

* ఉ. తిట్టుచునున్నవారని ఘదింబది వార్తలు వచ్చుచున్న; వా
తిట్టులకెల్ల నుత్తరము దేవుఁడె తా నిడువాఁడు గాక; యా
దట్టుల కెట్టులో దొరలు తప్పుడుకైతకుఁ దోడు తిట్టులా
కట్టుట! యట్టికైతలకె కావలె నెక్కుడు తెల్వి శ్రీపతీ!

---

* నడుమ తమశ్లేమములు తెలియుటలేదు. రామకృష్ణకవులు, తమ ఊభ యులపైని "తిరుపతివేంకటేశ్వరీయ" మను నొక శ్లేషకావ్యము, అట్టిదే యొక శతకమున్నూ వ్రాసిరనియు అందు విగ్రహారాధనము చేయఁగూడదను నర్థము బాహ్యముగానున్నూ, తమరిని పూర్వులెవరైన పూజించిన పూజింతురుగాక ఆధునికులెవ్వరు అట్లు చేయరనియును అర్థమువచ్చునట! కొద్దిరోజులలో అచ్చు వేసి పబ్లిష్ చేయుదురట. అందుల వక పద్యమొక కుర్రివానివల్ల నా వద్దకు వచ్చినది, యిందుతో పంపించినాను. పయిసంగతులన్నియు.....గారి వల్ల విన్నానని ..... శాస్త్రిగారు నాతో హేళనగా చెప్పినారు, యిందుగురించి అనగా రామకృష్ణులుచేయు అనవసర ప్రసంగములను గురించి ..... సమాధానము వ్రాయుటలో తామును ..... పూనుకొననిచో శ్రీ॥ ది॥ తిరుపతిశాస్త్రిగారు అంతశ్రద్ధగా పనిచేస్తారని నమ్మకంచాలక నాకు ..... హేళనవినుట చాలా కష్టము తోచి విశదీకరించుకున్నాను."

లక్ష్మీనరసాపురం, 4-12-10. శ్రీరాములు.

క. "కొంగొంగురనుచుఁ గూసెడు
కొంగను ముంగిళుల మెలఁగు కొంచెపుకాకిఁ
బంగారుపంజరమ్మున
సింగారింపంగ నెవడు చిత్తముగొలుపుఁ."

గొల్లపోర్లు 31-1-11.

".....త॥ బ్రి॥ ద్విభాష్యం పుల్లకవిగారు నిన్నటిరోజున పిఠా పురం వెళ్ళినారు. ఆయనవద్ద తిరుపతివేంకటేశ్వరశతకం పిఠాపురం కవులు చదివి వినిపించినారట. ఆయన నాతో చెప్పిరి....."

అల్లంరాజు లక్ష్మీపతి.

పై సంగతికే 8-9 సంచికలుగల కవిత పైటిల్ పేజీకూడ చూడఁదగు.

ఉ. తిట్టుట నాకు సమ్మత మె, తియ్యనిపల్కులు మేల్మిశయ్యయిఁ
బెట్టిన కైతయేని యది పేర్మిలుపుం గద వారికిఁ ! వృథా
తిట్టుటపట్ల గార్మ్యులకుఁ జెల్వి విశేషము గాన వారలఁ
గట్టిగ మేపి తిట్టుఁ డనఁగాఁ దగదో! తమ కేటి కీశ్వరుల్?

ఉ. తిట్టుచుఁ జెప్పి వాగలఁట! తిర్వతివెంకటఈశ్వరీయ మం
టట్టి పబంధమందు నఁట! యన్నియు శ్లేష్మము లంట! "విగ్రహం
బెట్టిదియైనఁ బూజ్య మిఁక నీపయి గా" దని సారమంట! నీ!
యెట్టివివేక మాకవుల కిచ్చెనొకో భగవంతుఁ డింతకున్! 271

చ. తిరుపతివేంకటేశ్వరుని దేవుని వాని యభిఖ్యఁ బూనుత
ద్గురువుల మమ్మఁ బట్టికద తోఁచినవట్టును దిట్టఁజొచ్చిరి
ర్వ్వరు కవు లక్కటా! యిచట దోగ్రహము సర్వము వాని పేరునన్
బరఁగెడి మాది, యేమనినఁ బండితు లాద్యతిమై వినం దగున్.

"చ. కలి గనుఁగ్రొమ్మ నేలికలఁ గాదన నేమగు ! లాఁతివారలే
దలఁపరు వేల్పు లంచెడఁదఁ, దత్ర్పతిమూర్తులవార్త లేమన
న్వాలె! విపరీతవాసనల వాకొను వారును వీరు నీదు చె
ప్పులు దల కెక్కఁ గప్పమిడి మోయరె తిర్వతి వేంకటేశ్వరా! 1

చ. కొలఁదికి మీఱె నీదు గుణకోటి గణింపఁగ నెవ్వఁడోపు ! నే
తలమునకున్న వేల్పు లరుదా ! యటమానితు లౌట; యెట్టిగో
డలకడ నేని శోభనవిటంకము నీ దగునామ మొప్పి పూ
జలఁగొను వారిశ్రేయములఁ జూటుచుఁ దిర్వతి వేంకటేశ్వరా! 2

చ. కొలుతురు నిన్నుఁ బామరులుఁ గోవిదులున్ మఱి రాజరాజులున్
దలఁప నశక్య మొఁడొకఁడు దప్పను నీయెడ, నిట్టివీఁగినన్
దలగొఱిగించి "దండ మిడి దాసుఁడ నే"నఁగ బ్రోతు, దానఁజూ
కలియుగదైవతప్రథితిగాంచితి తిర్వతి వేంకటేశ్వరా! 3

ఉ. లేరె త్వదీయనామ మొకలీల ధరించినవార లెండఱో
వారును నీవునుఁ గవులె, వచ్చునె నీదు ప్రతిష్ఠ వారికిఁ ?
జేరువ నీరు పాటి యెటొ చేరినమాత్రిన పల్వలమ్ములుఁ
వాఁక మానసంబు లనవచ్చునె తిర్వతి వేంకటేశ్వరా! 4

తాడేపల్లి వెంకటప్పయ్యశాస్త్రి వండవోలు (రేపల్లె తా॥)

ఉ. గవ్వయుఁ బోనిమేము త్రిజగమ్ములకుఁ బ్రభువైనవాని నే
శెవ్వగనో ధరించుటకు నీకళ్ళు లొప్పక పోయి రందుచే
నవ్వఁ దొడంగి రాకుధరనాథునియోరిమిఁ జూచి; లేనిచో
నెవ్వఁడు నవ్వఁ జాలు నల యేలికఁ దిర్పతి వేంకటేశ్వరున్.

మ. అసమర్థుండు సమర్థపేరు గొనఁగా హర్షింపరెవ్వారు వై
కసమా తాదృశఘక్రి యంచుఁ దెలుపఁ గష్టించు మావారి యీ
వ్యసనంబుఁ బుధు లాదరించుటకునై ప్రార్థించుచున్నార మా
కసి యే మైనను దీనిసార మిటులే కన్పట్టె మా కియ్యెడన్. 273

తిరుపతి వేంకటేశ్వర స్తవము.

శ్రీమత్పరదేవతాయైనమః

"కలా వేంకటనాయకః"

శ్లో. "పాపధ్వాంతదివాకరం కుకవిరాడ్భద్రేభకంఠీరవం
రంగత్కోమలగద్యపద్యలహరీధారాదిధారాధరం
నానాశాస్త్రపురాణపావనకరం లక్ష్మీమనోనాయకం
ఆర్తత్రాణ పరాయణం తిరుపతి శ్రీ వేంకటేశం భజే."

ఉ. నీ కరుణాకటాక్షమున నిచ్చలు నెవ్వని జూతు వాఁడే
లోకములోన మెండుగ నెలుంగును; ని న్వినుతింప శక్యమే!
ప్రాకటమైన నీదు పదపద్మములన్ భజియించుచుండినం
జేకుఱుఁగాదె విద్యలును శ్రీకర! తిర్పతి వెంకటేశ్వరా. 1

ఉ. భారతవర్ష మందుఁ దగ భాసిలుచుండిన నాంధ్రదేశమం
దారయ నీదు నామమును వాత్మఁ దలంపనియట్టి కీర్తిని
స్తారుఁడు గానరాఁ డిదియె సత్యము సత్యము సత్యమయ్య! సు
శ్రీరమణీశ! సద్విబుధసేవిత! తిర్పతి వెంకటేశ్వరా! 2

ఉ. రాలకు మ్రొక్కఁగూడదఁట! రాతికి మ్రొక్కిన పాపమంట! భూ
పాలురఁజేరి గొప్పగ స్తవంబులఁ జేయఁగవచ్చునంట! మే
ల్మేలు! బళీ! యెటెంగితివె మేదినిలోపల నిట్టిమాటలన్
బాలితభక్తలోక జన వందిత! తిర్పతి వెంకటేశ్వరా. 3

చ. తిరుపతి వెంకటేశ్వరుని తేజ మొకింత యెఱుంగలేక త
త్తిరుపతి నేల చేరుదురు దేవుఁ డటంచు భజింతు రేల యం
చరయఁగఁ బల్కుచున్ సతత మక్కట! భక్తివిహీనులౌదు రీ
కరణి మదాంధులౌచు; దయఁ గావుము తిర్పతి వెంకటేశ్వరా. 4

ఆ. వె. కాని మమ్మఁ దిట్టి కసి దీర్చుకొనక యు
దిడిపుఁ దిట్టు టరిది; తెలివి యధిక
మైనకతన నిట్టిపూనిక గడె మా
వారి కదియు మాకుఁ బ్రాగ్భవం బె.

క. కాకవ్యాసము తమకే
మేకా గతి నిదియు నెత్తిమోఁదికి వచ్చుం
బో ! కత్తి సాము వేరని
ప్రాకృతులను గాలొ గేలొ బలి గోరుఁజుమీ. 275

చ. "గురుఁడను నేనె లోకములకుఁ, నను గొల్వఁ"డటంచు వేదుకఁ
నిరతము పల్కుచుఁ మఱియు నిర్భయలీలను నావహించి యీ
నరులను వేఁపుచుందువఁట ! నమ్మఁగరాదఁట! గల్గనొనె యీ
సరణి వచించువారలకు సద్గతి తిర్పతి వెంకటేశ్వరా! 5

చ. సరసిజసంభవాది సురసంఘకిరీటవినూత్నరత్నసం
స్ఫురితమరీచిజాలపరిపూరితపాదసరోజయుగ్మ ! నీ
వర కరుణారసంబునకుఁ బాత్రులు గారె కవీంద్రు లెల్ల రీ
వరధరణీస్థలిఁ సుకవి వందిత ! తిర్పతివేంకటేశ్వరా. 6

చ. నిరతము మీ మహాద్భుత వినిర్మలనామచరిత్ర మెప్పు డే
మఱుక యహర్నిశంబులును మానసమందుఁ బఠించు మానవుల్
పరమపవిత్రులై రనుచుఁ బల్వురచే వినియున్నవాఁడ నీ
సరికిని "రామకృష్ణ" యను చక్కని మంత్రిము దోఁచదయ్యె న
న్నరయఁగ నేమి చేయుదొ మహాత్మక ! తిర్పతివెంకటేశ్వరా! 7

మ. ధనధాన్యంబులు సంగ్రహింతురు సుహృద్దారాసుపుత్రాదులఁ
మనుపఁ రాజులఁ జేరి గర్వ లగుచుఁ దైవంబు లెక్కింపకే
ఘనమా సద్గురుసేవ సల్పరకటా ! గర్వాంధు లైనట్లు దో
చె నరుల్ కొందఱు భూమిలోఁ దిరుపతి శ్రీ వేంకటేశ ప్రభూ! 8

మ. ధరణిఁ క్షీరపయోధిమధ్యగతరత్నద్వీప రత్నావళిఁ
బరిశీలింపక నత్త గుల్లలనుచుఁ భక్షింపఁగాఁ బోవు కొ
క్కెర పల్గుంబలె సద్గురుఁ సభలలో గేణించు దుశ్శీలుఁడుఁ
స్థిర మోదంబును బొందునే ! తిరుపతి శ్రీ వెంకటేశ ప్రభూ.

మ. శతలేఖిన్యపధానపద్యరచనాచాతుర్యధాత్రేయుఁగా
నతిభోగాన్వితుఁగా సుశీలునిఁగ వార్యశ్రేష్ఠునింగా సమం

చ. తిరుపతిమార్గ మిట్టి వని తెల్పియె యుంటివి; వీర లట్టిచో
దిరుపతి కేగి మ్రొక్కులను దీర్పఁగడంగు టిఁకెప్ప! డక్కడన్
జరుగు మహోత్సవంబులపసం గని పొంగుట యెప్డు! వేంకటే
శ్వరచరణారుణాంబుజరజంబు శిరంబునఁ దాల్చి పెట్టిఁకన్.

చ. తిరుపతి వేంకటేశ్వరులతీరు లెఱుంగనివారు లేరు, ము
ష్కరములు సాఁగి రా వచట సాగిలి మ్రొక్కఁగఁ బోయి నప్పుడున్
శిరమున భార మున్న నలమ్రిపతి సైఁపఁడు; వానిఁ దిట్టుటల్
కొఱవిని నెత్తి గోకికొనఁగోరుట యందురు భక్తు లోసఖా!

చిత కీర్తిపరిదుఁగా నిగర్గళవచశ్శీతాదిగాఁ జేయునీ
స్థితకారుణ్యము భూమిలోఁ దిరుపతి శ్రీ వేంకటేశ ప్రభూ. 10

మ. సమదాటోపపతంగ పుంగవవిభాస్వద్దీర్ఘచంచూసమ
క్షమునం దల్పఫణావిజృంభణనటత్కాకోదరం బట్లు నీ
దు మహత్త్వంబెఱుఁగంగలేక యెపుడుం దూషించు దుర్మార్గుఁడున్
స్తి మితానందముఁ బొందునే? తిరుపతి శ్రీ వేంకటేశ ప్రభూ. 11

మ. గురువై యాప్తుఁడవై సఖుండవునునై కొండంతచుట్టంబవై
వరభక్తాళినిఁ బ్రోచుచుందువు కృపాపాథోధివై యెప్పుడున్
నరులేరుఁ నినుఁ గొల్వఁగూడ దనుచుం బల్కంగ మూఢాత్మకుల్
చిఱునవ్వుల్ జనియింపవే! తిరుపతి శ్రీ వేంకటేశప్రభూ. 12

మ. ఎవరేమన్నను నెట్టి భంగులను నిన్నెవ్వారు దూషించినన్
స్తవముల్ సేయకపోయినన్ మతియుఁ జర్చల్ చేసినం బండిత
స్తవనీయంబగు నీచరిత్ర సుజనుల్ సద్భక్తిఁ బూజింపరే
శివపాదాంబుజచింతనా! తిరుపతిశ్రీ వేంకటేశప్రభూ. 13

మ. శ్రీవణానందము నీచరిత్రము మహాసక్తిం బఠింపంగ స
త్కవిబృందంబుల నెల్ల నిశ్చయముగా ధన్యాత్ములం జేయవే
భువి నీనామము భక్తితోడ నెపుడున్ బూజించువారిం గృపన్
శివపాదాంబుజచింతనా! తిరుపతిశ్రీవేంకటేశప్రభూ. 14

ఉ. "బొంగు బుజాన వేసికొని పో" మ్మని కొందఱు వల్కినంతనే
భంగముగాదు మీ కెపుడు బాలురు వారలు పల్కినారు పే
ర్మిం గరుణింపు తప్పులు క్షమింపుము పుత్రులు తప్పుఁజేయ వా
రిం గనుఁగాదె తండ్రి కృప శ్రీకర! తిర్పతివేంకటేశ్వరా! 15

ఉ. బ్రహ్మసమాజముల్ పనికిరా వచటన్ గలికాలరీతి 'యం
బ్రహ్మల' పేరు విన్నయెడ మండిపడున్ జుమి యాతఁ, డాపర
బ్రహ్మమ రామతమ్ముని నెపంబుల కంకనిదేవదేవుఁ, డా
జిహ్మగశైలవాసునఁట! శ్లేషకుఁ దార్చెదరంట వీరికన్!

సీ. ఏడుకొండల వేంకటేశ్వరస్వామిపే ర్కుక్కుటేశ్వరుఁ డందఁగోరు టెట్లు?
వేంకటగిరిదేవవిభుమహైశ్వర్యంబు పీఠికాపురి వేల్పు బెరయు టెట్లు?
వేంకటేశపదారవిందసౌభాగ్యంబు గయరాక్షసునికాళ్లు గాంచు టెట్లు?
అలమేలువిభుని యుద్యానంబుతోఁ గోడిపుంజయ్య పూఁదోఁట పోలు టెట్లు?

తే. గీ. తోడఁ బల్కొడి శేషగిరీడధిత్య
కావతంసునితోడ సామ్యం బడెట్లు
గలుగు? దుర్వర్ణకగిరీశగహ్వరాంత
రస్థితం బగు మానముద్రకుఁ దలంప. 279

మ. సువివేకుల్ నృపులెల్ల మీదు మహిమన్ శోధింపఁగా నెంచి యి
య్యవనిన్ భక్తిని బూజసేతురు కదా! యత్రాంత మిప్పట్టునన్
భవదుద్యత్సగుణంబులం దెలియఁగన్ శక్యంబె మూఢాత్మకుల్
శివపాదాంబుజచింతనా! తిరుపతిశ్రీ వేంకటేపప్రభూ. 16

ఉ. పాఱుఁడనంటి నీచరణపద్మములే మని నమ్మియుంటి నె
వ్వారిని వేఁడనంటి నను బాలన సేయఁగ వేఁడుచుంటి నీ
ధారుణిలోన నీకు సరిదైవము లేఁడని చెప్పుచుంటి సు
శ్రీరమణీశ! సద్విబుధసేవిత! తిర్పతివేంకటేశ్వరా. 17

చ. స్థిరముగ నీదుహస్తమున దీనులగావఁగ ధర్మకంకణం
బరయఁగఁ దాల్చినాఁడవని యందఱుఁ జెప్పఁగ నాలకించి నీ
గుహతరసత్కృపారసముఁ గ్రోలఁగ నెంచితిఁగాన వేగమే
దరికిని జేర్పుమయ్య నతతాపస! తిర్పతివేంకటేశ్వరా. 18

మ. అనిశంబున్ భవదీయ నామకచరితాకర్ణనాసక్తి స
జ్జనసాంగత్యము ధర్మతత్పరత షట్శాస్త్రప్రవీణత్వమున్
ఘనసుజ్ఞానముఁ గల్గునట్లు వరమున్ గాంక్షించితిన్ నిన్ భజిం
చిన నేనున్ సురవందితా! తిరుపతిశ్రీ వేంకటేశప్రభూ. 19

చ. "తిరుపతి వీఁడు" మం చొకరు చెల్పిన యంతనె మాదు వేంకటే
శ్వరుఁ డటు జేయునంచు ఘనసాహసలీలను నెంచిరారు భా

శా. హాలాపానమొనర్చియున్ మృగయుగవ్యాపన్నతన్ గాంచి ము
న్నోలిన్ రాముఁడుఁ గృష్ణుఁడుం జనిరి యుద్యోగంబు చాలించి; పై
లీలన్ దిర్పతివేంకటేశ్వరమహాలి ప్తంబులై దిక్కు లు
ద్వేలశ్రీవహియించె నీతఁడొకలి న్వేల్పన్నచోఁ గా రొరుల్.

మ. కలి నిం కాటలు సాగి రా వనుచు వీఁకన్ రాముఁడున్ గృష్ణుఁడున్
దొలి రూపంబులు వీడి యేగి రటుపై దుర్మార్గులన్ శిక్షలన్
గొలుపన్ శిష్టుల రక్ష సేయ నలవైకుంఠంబు శేషాచల
స్థలి శ్రీతిర్పతివేంకటేశుఁ డయి సత్తావత్తఁ బెంపారెడిన్.

చ. "కలియుగదైవతపర్తిభగాంచెడిఁ దిర్పతి వేంకటేశ్వరుం,
డలయికమాత్రమే మనకు నర్చన లెచ్చటొకాని కానరా
విల గిరులందుఁ దద్గిరులకే గలుగున్ రసవత్త" యంచు ని
క్కలి తొలి రామకృష్ణులు జగద్గతికిన్ వెలియైరి తిర్పతీ.

చ. తిరుపతివేంకటేశ్వరులతీర్థముముందఱ నెన్ని ద్వారకా
తిరుపతి వేంకటేశ్వరులతీర్థము లెందుకు మాఱనేర్చు ! న
ప్పరధరణీభృదున్నతియుఁ బ్రాజ్ఞులు తక్కు కుభృద్విభూతిఁ దా
మెఱుఁగరె ! యాత్మ యొక్కటగు నేనియుఁ బిల్లలు వ్యాఘ్రు మెట్టు లౌ!

తే. గీ. రత్నగిరియందు సత్యనారాయణుండు
వెలసెఁ డద్వైభవము చూచి తెలియవలయు
నాయెడమగుట్ట బదరినారాయణుండు
వెలసెఁ, దాటాకు గుడిసెయు వెలసె మీఁద. 284

స్కరుఁడును ద్రోవఁదప్పినను సత్యము సత్యము సత్యమయ్య ! యీ
కరణిని జేయ వీవు బుధ కాంక్షిత ! తిర్పతి వేంకటేశ్వరా ! 20

ఉ. బ్రహ్మమతం బనంబడెడు మాన్యతకెక్కిన జాతియంట ! స
ద్బ్రాహ్మణు లందుఁ జొచ్చిరఁట ! పహ్వారె ! నీపదభక్తిమాని స
ద్బ్రహ్మము నీవు గావనుచుఁ బాటలుఁ బాడుచు నుండిరంట ! శ్రీ
బ్రహ్మమనీషి వంది ! గుణరాజిత ! తిర్పతి వేంకటేశ్వరా ! 21

మ. నను నారాయణరావు కూర్మసుతునిన్ బాలామహామంత్రచిం
తనసంపాదితచిత్రచారుకవితాధారాలసత్కీర్తిచం
దను సంలబ్ధమహావధానధను సీతారామనామాంకుఁ గాఁ
చిన మీ కివ్వె నమస్కృతుల్ తిరుపతి శ్రీ వేంకటేశప్రభూ ! 22

క. అల రామేశ్వరమును న
త్తలరామేశ్వరముఁ దూఁపఁ దలఁతురె తత్త్వ
జ్ఞులు, తలఁతురేని యవ్వా
రలె "కంసాలు" లన ప్రొక్కఁ రా దవ్వారిఁ.

క. రలయో రభేద మని హా
రలకుఁ ప్రొక్కంగఁ దలఁచు రాజులకుఁ గవీం
ద్రులకుఁ బుట్టిల్లగునో
కలికాలం ? బైన నట్ల గాని మ్మనఘా !

9

విద్వత్పర్వము.

క. త్యాగయ్యకృతులు గల వని
జ్ఞోగయ్యయుఁ జెప్పెఁగృతులు, శోధించి యటఁ
బాగోగులు దెలుప మహా
భాగులు లే రొక్కొ, సుకవిపంచాస్యంబుల్ !

క. ధనకోటి నాగరత్నం
బు నల భవానియును రసము పొంపిరి వోవం
గను బాడ వింటిఁ గోలా
ర నాగరత్నంబు గాత్రికుతములు గంటిఁ.

తే. గీ. హాయి యన నల్లపిచ్చాయి యభినయించె
సీ ! యనఁగ నింక నొకలేమ చేయిద్రిప్పె
దద్దదిందక్క పట్టొక్కతరుణి ద్రొక్కి
కాళ్ళనే పట్లు బియ్యమ్మ్మగా నొనర్చె.

తే. గీ. వేణుగానంబు చేసె శ్రీవిభుఁడు మున్న
శరభశాస్త్రియు నద్దాన జగమునిండె
రాణఁగనె నేఁడు సంజీవరావు దానఁ
బాడుచున్నారు పసుల కాపరులుగూడ.

తే. గీ. కాళిదాసును గవియె నిక్కముగ మనము
గవులమే; పరత్వమ్మును గాలి దూళి
యగుఁ బదార్థముల్; నిర్జరాపగయు నీరె
తక్కుకాలువలును నీరె, యెక్కువేమి ?

ఉ. ధారుణిలేనె మామిడులు, తత్ఫలముల్ మటి వేనవేలు బా
జారుల నుండు దింత్రిణులసంగతి నుండెడిఁ గొన్ని, కొన్ని ని
స్సారము లుండుఁ గొన్నిటి రసంబు విసంబుగ నుండెడిక, 'జహం
గీరు, నిమాక పసందు' దిలకించు పయిందిగదుడ్పు లన్నియుక.

క. 'నాజాకుపసం'దను ఫల
రాజ మొక్కటిండుగలదు రాజ్యాము, త
త్తేజం 'బిమాక, జహంగీర్'
తేజముకడ దివ్యటీకి దీపంబె యగుక.

క. నారాయణదా సనియెడి
ధీరు నెఱుంగుదుము కాదె, తేఁకువమై న
వ్వీరుంబలె నొకదాసరి
ప్రారంభము చేసి పాట పాడఁగ వింటిన్.

ఉ. ఎల్లజగమ్ములన్ దెలియు నెవ్వనివేఁట యతండె శాంబరీ
భిల్లుఁ డనంగ, నేఁటి పృథివీపతులందున వేఁట యన్నచో
'వల్లరి పెద్ద చేసి,' దిఁక బక్షుల నుండలఁ గొట్టుబోయలున్
బిల్లలు వేఁటకాం డ్రెలుకపిల్లల నల్లనఁ బట్టి పట్టునన్.

క. రవివర్మ నెవ్వరేనియు
నవివేకులు చిత్రరచనయందుం బోలం
దవులుకొనిన నది గమ్మఁగొని
నవుబాటని యననివా ర్గనంబడుదురొకో!

10

కాఁకరపత్తిపర్వము.

ఉ. కాఁకరపత్తి నుండెడి యఖండమనీషివరేణ్యులార! వి
ద్యాకమలాప్తులార! గురుశాభరితాంతరులార! బంధుతా
శ్రీకరులార! నాకు నల శిష్యునికిన్ సము లీర, లింపులో
నేకడ లోప మున్నదియొ యేర్పఱుపుండని మిమ్ముఁ గోరితిన్.

ఉ. శాఖకు నపర్తిష్ఠ, గురుసంతతికిన్ దలవంపు, శిష్యతా
రేఖకు వేరుపుర్వు, కరీతికిఁ బెంపుడుతల్లి సుండి మా
నైఖరి; యిందుఁ ద ప్పెఱుఁగ వచ్చినచోఁ దగఁ దెల్పి న్యాయవి
చ్ఛేఖరులై జగమ్మున విశేషయశంబు వహింపు టొప్పదే.

ఉ. విద్యకు నేమి! యెల్లరకు విద్యలె వచ్చెనె! యందు మీరు మా
హృద్యత నేర్పటింపఁగఁ బరిశ్రమ సేయుట లాభకారి గా
దద్యతనుల్ మహామహు లనంతముగా బుధు లుండవచ్చుఁ ద
త్తద్యశముల్ తదీయములు, తక్కిన వారవి గోర వచ్చునే.

మ. "గురుశిష్యత్వవిభాగ మెంత" యని నేఁ గోరన్, మఱేమన్న, నా
గురుతన్ సున్నను జుట్టుమీఁద సభలోఁ గూర్చుండి నామీసముల్
పరిహాస్యమ్ములు సేయు టొప్పగునె? యీపై నెట్టులోపచ్చె "నీ
శ్వఁడే" రన్నది సత్యమే యనుచు నే స్వాంతమ్మునం దెంచెదన్.

మ. గురుతన్ జెప్పనిహేతు వే నడిగితిన్, గొంకెన్ సమాధానపుం
దటి, నెట్లెట్లో క్షమాపణంబు నొడివెం దప్పైన నొప్పైన నం
తరమం దుంచికొనంగఁ జెల్లు నని యంతన్ మిన్నకే యుంటి, వె
క్కిరిపింపన్ దొసఁ గేమి చేసితి నహో! కించిత్తు యోజింపుఁడీ. 301

చ. తిరుపతిశాస్త్రియుత్తరము తీవ్రమొ కాదో జగం బెఱుంగుఁ బై
నతీమతి చాటుపద్యముల నార్యులు మీర లెఱుంగ లేరె! యు
త్తరముఁ గన్నఁ బూర్వము సదస్సున మీసముఁ బట్టి లాగు ము
ప్పఱతకు నేమి చెప్పెదరు? కాఁకరపత్తినివాసు, లుత్తముల్!

క. ఉత్తరము వార్యయుపై వా
రెత్తెఱఁగున నేమి యున్న నిష్టమె నాకున్

జిత్తం బెరియదె వారికి
నుత్తరమును జూచుపిదప నుత్తలపడఁ జే.

ఈ. చిత్తమునందుఁ దత్తఱము చేరినపిమ్మట శక్తి చాలియో
యుత్తలపాటు గూరియెు, మఱొక్కనిమిత్తము దాపరించియో
సత్తువఁబట్టి హేళనముసల్పిన సల్పఁగనిండు; దానఁ గిం
చిత్తును నన్నుఁ దాప మది చెందదు; మీసలజోలి యేటికిన్ ?

క. మీసలుఁ జుట్టలు నొక్కట
నే సూత్రములోన నుంట నిటు చేసిరో! యా
మీసల పద్దెము నాకై
చేసినయది కాదో? మీరె చెప్పఁగ వలయున్.

పీ. ఆణివిల్లికులాబ్ధి నవతరించిన మహామహులార! బంధుతామహితులార!
చర్లవంశమునందు జననమందిన మహామహులార! వైదుషీమహితులార!
వేదులాన్వయమున వెలుఁగొందు నో మహామహులార! సాహితీమహితులార
ఆకొండివంశమ్మునందు వర్ధిలు మహామహులార! పాండితీ మహితులార!

తే. మతియునుం గల బంధుసంబంధులార!
యెల్లయును మీరు పండితు లెల్లవిషయ
మెఱిఁగి యుండకపో రిందునెవరిదయ్య
మొదటితప్పిద? మెఱిఁగించి కడలుఁడయ్య.

తే. గీ. మొదటితప్పిదమే కాదు పిదపఁ గూడ
దురుసుతన మేరిదో మీకుఁ దోఁపకున్నె ?
చాటుపద్దెములను జూచి చాటు వదలి
తెలుఁపుఁ డయ్య సత్యము, వెనుదీయ నేల.?

ఆ. వె. ఎందు కీకృతఘ్నె? లెందుకయ్య శఠఘ్నె?
లకట కాకులేల, పికములేల?
పట్టి మీసములను బడఁ బీకఁగానేల ?
డాఁగ నేల! వేరు కాఁగనేల!

క. పౌర్వాపర్య విచారము
సర్వమునకు మీకు ముఖ్యసాధన, మది మీ
ర్వేర్వేఱఁ దెలిసికొన్నను
గుర్వారాధన పరత్వ గోష్ఠులు తెలియున్.

ఉ. కాఁకరపర్తి మూలమునఁ గాఁడ! ద్విజత్వము శాఖకెల్ల నిం
దాఁకను నిల్చె, నాఁదు పరిపితామహుఁడౌ నరసన్న సత్కవి
త్వాకలనమ్మునఁ గరిమ మంది ప్రబంధ మొనర్చి పిమ్మటఁ
వ్యాకరణంబు మాపురికి వచ్చి పఠించుట యే నెఱుంగుదఁ.

పీ. ఆతఁ డొనర్చిన 'యామినీపూర్ణతిలక' రెండు ప్రతులు మామకగృహమునఁ
గల, వందొకటమూఁడుగలవు భాగమ్ములు మఱియొకంటను నాఱువఱలుచుండు
రెండుప్రతులునూచి యెం డేమి కారణంబని యెంచుచుండ మాయయ్యగారు
"మొదటఁ జెప్పినదేమొ మూఁడెయాశ్వాసమ్ము లటుమీఁదిపుస్తకంబౌఱుసుమ్ము

తే. గీ. తప్పు లుంటకుఁ గొంకి మాతాతగారు
కారవల్లీపురమున వ్యాకరణమును బ
ఠించె" నని వారితండ్రి వచించినట్లు
చెప్పె ; నిది నిక్క మని మీకుఁ జెప్పవలెనె !

1 మ. కవియై కాఁకరపర్తి కేగి యచటఁ గష్టించి యామీఁద శా
బ్దవిధుల్ నేరిచి యాకృతజ్ఞతకునై తద్దేశికుఁ గ్రింథమం
దు విశేషించి నుతించె నయ్యనఘుఁ డీతోర్వల్ ప్రసంగింపఁ డీ
సువివేకం బిసుమంత నేరఁ డివి యిచ్చోఁ గల్గె ధీరోత్తముల్.

ఉ. కౌముది పూర్తిగాఁ జదివి కాదుసుఁడీ ! యతఁ డట్లు సన్నుతిఁ
శ్రీమహనీయు నాగురునిఁ జేసిన; దాతనిశాస్త్ర మెంతయో
యామహితుండు వ్రాసికొని నట్టిది సంప్రతి మిడ్డ నున్న; ది
ట్లే మహిలో ననేకబుధు లెందుఁ గలారు కృతజ్ఞతాఖనుల్.

2 తే. 'మేడపరఫుఁగోనయ్యగా' ర్డుఁడఁ దనకుఁ
జిన్నతనమునఁ జెలుఁగులు సెప్పుకతన
వారిసైతము ప్రొక్కిఁ గావ్యంబు మొదట
నరసకవిగారు వారి సెన్నఁబనియేమి.

---

1 మ. తనరారఁ న్నుతయింతు దాంతులను మేధావంతులఁ సాహితీ
ధననిశ్శాంతుల భాష్యకారసమసిద్ధస్వాంతులఁ మానసా
ర్చనగౌరీమణికాంతులఁ గుణవిభాస్వన్మఖ్యనామాత్మబో
ధనహృద్వేదుల వెంకటార్యజన భృత్సామంతులఁ కాంతులఁ.

2 తే. గీ. సరససుజ్ఞానవరమంత్రి చక్రవర్తి
సమదపరవాదిగజగజాశన కరాగ్ర్యి
జాగ్రదుగ్రప్రతాపసమగ్ర్యి మూర్తి
కోనయాఖ్యాంధ్రిగురుకీర్తి గూర్తు మదిని.

చ. ప్రకృతము చూచి కొందము; భవత్పర మప్పటి కేమి నేఁటికే
మి! కళకె కాదు, యోగ్యతకు మేల్మితనంబున కాటపట్టు శా
ఖకుఁ గుదు, రిట్టిపట్టున నఖండులు పండితు లుండి మిన్నకుం
టకుఁ గత మేమి! ధర్మమునెడఁ జనునే! వినువుల్ బుధోత్తముల్.

చ. గురుతనుగూర్చి చెప్పుమని కోరుట తప్పది నాదియే, యశ
స్కరులకు నన్నుపంటి చెడుగాకము దేశికుఁ డౌట యొట్లు! నా
గరుపము నెంచి మీసములు గట్టిగఁ బట్టి బలాత్కరించి నా
గురుతకు దక్షిణఁ గొలుపు కోరిక కే మనువారు మీ రిఁకఁ?

ఆ. వె. గురుఁడు గర్వియైన గురుని గర్వమ్మును
దల్లి చెడ్డదైనఁ దల్లి చెట్ట
తనము శిష్యసుతులు తడవినఁ జ్లెందేని
జడివియున్న బోధ సలుపుఁడయ్యా.

మ. గురుతఁ జెప్పనికారణం బడుగుటే కోపానకున్ హేతువం
దురో! లేదా, మును పే నొనర్చిన మహాదోషంబు నేదేని నా
కరయం జేతురో! అట్టి పద్యమును నీయం దేల యారోపణం
బు రహిం జేసికొనంగఁ జెల్లు ననుచున్ బుద్ధుల్ ప్రసాదింతురో!

తే. గీ. అన్నియును నచ్చుపడియున్న పరసియుందు
రేది యే లేది జరిగె మీ కెఱుఁగఁ జెప్ప
వలసి వచ్చిన నే వ్రాసి పంపువాఁడఁ
దగు ప్రమాణమ్ములను జేర్చి తథ్యముగను.

క. త ప్పెవరిదో సెప్పుఁడు! మా
యప్పలు, మీకన్న నెవ్వ రన్యులు దీనిం
దప్పింప నేర్తు! రూరక
యొప్పరికించు టిది మీకు నొప్పదు విబుధుల్.

తే. గీ. శంకరాచార్యు లిది తీర్పుఁ జాల రింకఁ
బ్రభువులేనియు దీనిని బట్టరుకద!
మీరు మా కిర్వురకుఁ దగు గారవంపు
బందుగులు గానఁ దీర్పుఁగ వలదె వాదు? 321

తే. గీ. గురుత యేమైన నగుఁగాక గురుఁ డపాత్రుఁ
డైన నగుఁగాక యాతనియందు ద్వేష
గీ. 10

మంకురించునుగాక సభాంతరముల
గేలి సేయుట కొప్పినఁ జాలు మీరు.

చ. నిజమున కీరు పాటుపడు నిష్ఠ గలట్టి మనీషులేని శి
ష్యజను లనాడిగా మిము యశస్కరులన్ స్మరియింతురేని నా
భజనమహత్త్వ మెట్టిదియొ బాగుగ మీ కెఱుఁగంగ నయ్యెనే
ని జగతి సందియంబును గణించి తొలంచుట మీకుఁ జెల్లదే.

ఉ. నాయెడఁ దప్పు లున్న వను నమ్మిక మీ కుదయించెనేని, లే
దీయెడఁ గొంకుతోడఁ బని; "యియ్యది నీదొసఁ" గంచుఁ దెల్పఁగా,
నాయెడఁ జూపఁగాఁ దగిన యాదరు వుండినఁ జూపువాఁడ; లే
దా, "యిదమిత్థ" మం చెటిఁగి తాపము మానెద మానసమ్మునన్.

11

సభా పర్వము.

మ. పిడపన్ గాఁకరపర్తి కేగితి నటన్ విద్వాంసులున్ బంధులున్
సదయాంతఃకరణుల్ మదీయకవితాచాతుర్యముల్ ప్రేమసం
పద వైవారఁగ సత్సభన్ గని జగన్మాన్యుల్ ముదం బంది ర
య్యెద నెల్లన్ సరసమ్ముగా జరిగె విద్యాగోష్ఠి యొప్పారఁగన్.

మ. ప్రతివిద్వాంసునియింటి కేగి కని సంభావించి యవ్వారి స
మ్మతికిం బాత్రుఁడనైతి; వచ్చిరి జగన్మాన్యుల్ సభం జూడ న
ర్చితుఁ గావించిరి పుష్పమాలికలచేఁ జేతఃప్రియం బొప్ప మ
త్కృతమౌ గీరతమందుఁ గొంత విని కౌతుక్కృష్ట్యంబు దీపింపఁగన్.

ఆ. వె. ఆణివిల్లవారి యలసౌధమున యందు
సకలబంధుజనులు సంతసింప
గీరతమును నెల్లగీరతుల్ విని మెచ్చ
వినికి చేసినాఁడ వినుము సఖుఁడ! 327

క. ఆసభ సమకూర్చిన యల
శ్రీ సీతారామకాస్త్రి శేఖరునకుఁ ద

చ్ఛాసనమును మానించిన
ధీసము పేతులకు నే నతిం బొనరింతున్.

ఆ. వె. వ్యాసలింగశాస్త్రివరుఁడు శిష్యాకొండి
కులజుఁ డుత్త ముండు గుణసముద్రిఁ
డంతరాంతరముల నస్మత్కవిత్వంబు
నకు శిరంబు నూఁచి నన్నుఁ దనిపె.

ఈ. శ్రీపరదేవతాపదకుశేశయబంభరితాంతరుండు గా
రీపతిశాస్త్రి గౌరవపరిస్ఫురణమ్మున నన్నుఁ జూచెఁ; జి
ద్రూపి పురాణపండకులధూర్వహుఁ డిమ్మహనీయుఁ బోలఁగా
నా పురిలోన వేఱొకబుధాగ్రణి లేఁడని యందు రందఱున్.

ఆ. వె. శ్రీద్వివేదివంశశితాంశుఁడు కవీంద్రిఁ
డమలహృదయుఁ డతిరసార్ద్రచిత్తుఁ
డెంతయేని ముదము నెనసె బ్రహ్మానంద
పండితుండు సుకవిపండితుండు.

తే. గీ. వారు వీ రన నేల, యె వ్వారుగాని
నాఁటిసభలోన మోదంబు నాటకున్న
వారు నా కెందుఁ దోఁపరు, వారిగుణమె
కారణం బేరు మెప్పింపఁ గలరు వారి.

క. ఒక యామము వినిపించితి
నకళంకముగాఁగ వినిరి యాప్తులు విబుధుల్
సుకవిత్వ మనుచు మెచ్చిరి
యిఁక నొకసభ మఱుదినమున నేర్పాటాయెన్.

12

చప్పట్ల పర్వము.

క. మఱునాఁటి యుదయమున నే
నటిముటిఁ గాల్యములు దీర్చి యారామ మొకం
డరయఁగ నేగెడిచోఁ దోఁ
పరహిత మనుపట్టె నొక్కపండితుఁ డనఘా. 334

తే. గీ. ఈయనఘుఁ డాణివిళ్లకులేందుఁడైన
యల్లసుందరరామసమాహ్వయుండు
ఆలమూరున మును మనదైన శతవ
ధాన మొక్షించినట్టి విద్వత్ప్రభుండు. 335

తే. గీ. గతదినము సభఁ జూడని కారణమునఁ
గోరె సారాంశమును దెల్పఁగొంచె మేను
మరల వినిపింప మొదలిడ మంచిచెడ్డ
లరయుచుండె మహామహుం డతఁడు పేర్మి.

తే. గీ. నీ రిజస్టరు త్తరము విన్పించి వారి
చాటు పద్యమ్ములను విన్కి సల్పినాఁడ
మోటు లేవియొ తెల్పె నా బుధవరుండు
వ్యాసలింగ మనీషి గేహమ్మునందు.

తే. గీ. వ్యాసలింగమనీషియు నయ్యనఘుని
నిర్ణయమె మంచి దనియొ సునీతియొఁగి
తెలివి తేటలుగల్గిన ధీరహృదయుఁ
డెవఁడు గురుదూషణము మెచ్చునే సఖుండ!

ఆ. వె. అంత నేగుదెంచి రయ్యెడ కిఁకఁ గొంద
అందు నిరువు రొక్క యంశమునకు
మున్నె వాదు సల్పియున్న కారణమున
మరల వాదమునకు మనసు నిడిరి.

తే. గీ. తలఁప 'డిద్ధడఖిద్ధ' యుద్ధప్రహసన
కర్త యందొక్కరుఁడు వేఱొకండు మఱొకఁ
డిరువురును నాదురాకకై యెంతయేని
వాదమొనరింపఁబూని రవ్వారిగాఁగ.

శా. ఆవాదం బిటఁ గాదు ప్రస్తుతము వారంతంత లెంతెంతకో
పోపం జేసి యథేష్టరీతిగ నుడుల్ పూరించి ఘోరార్భటుల్
చేవల్ దేఱఁగ నొండొక ళ్లుఱక 'సీ, సీ!'యంచు నేమేమొయం
చావేళ గదనంబు సల్పిరి భవిష్యత్సూచనల్ దేలఁగఁ. 341

ఉ. ఒక్కఁడు నాదుపక్షు మిఁక నొక్కఁడు వేఱొకపక్షుమండి 'వీ
రెక్కుడు వారె యొక్కు' డని యొక్కటి నెక్కటిఁ బోరఁ జొచ్చి "రీ

టక్కరు లేల యిట్టులు కడంగి" రటంచుఁ దలంచునంత మీ
రిక్కడ రాఁ గతంబెదియొ యేర్పడఁ జెప్పుఁ డటంచుఁ బల్కుడున్.

ఉ. కాఁకరపత్తి పర్వము దగన్ విని యుంటిరి నిన్నరాత్రి, నా
రాకకుఁ గారణం బది కరంబును దెల్పెడిఁగాదె యేటికిం
రాకడ యూరకుండుఁ డన అంకెలు కొండొక మాని రిద్ధియే
సూ! కరతాళ నాటకపుసూచక మాముఖి మంచు నెంచుమా.

ఉ. ఇం దొకరుండు యోగ్యుఁడగునేమొ యటంచుఁ మదిం దలంతు నెం
దెందుకుఁ గాక హీనకులులేనియు వాడని బూతుకూఁతలన్
బొందుగఁ గైత చెప్పిన ప్రబుద్ధుఁడు 'డిద్ధడబిద్ధ' కర్తము
న్మ్మందొనరించు నల్లరికి మూలవిరాట్టని లోనెఱుంగుమీ.

ఆ. వె. అతని ప్రహసనంబు నంపె నాకడకు ము
న్నది గనంగ భీతమయ్యె మనము
మందలించి దీని ప్రమందింపు మిది బూతు
చిక్కుఁ దెచ్చుననుచుఁ జెప్పియుంటి.

క. అది హేతువుగా నతఁ డి
య్యదనన్ నా కేదియేని యపమతిసేయుం
గదలంపఁబోలు; నుపకృతి
సదమలులకు నన్యతమా విషమగు నొరులకున్.

తే. గీ. చర్ల నారాయణమనీషిచంద్రుశిష్య
లొకరివెంబడి నొకరుగ నొకరిమొగము
లొకరు చూచుకొనుచు వచ్చి యొక్కపెట్టఁ
జుట్టుముట్టిరి నన్ను నప్పట్టునందు.

క. సుందరరామమనీషియు
గందరగోళమ్మ్మె జరుగుఁగా యని మెలమె
ల్లం దెలిసి చనియె, బ్రహ్మా
నందమనీషియును ప్రగ్గనం జనియె నటుల్.

క. అల రామకృష్ణకవి బం
ధులు దులువ ప్రసంగమునకుఁ దొడఁగిరి, కడుబం
డలు చుట్టును గరతాళము
లొలయించుచు నంగుసేయుచుండిరి తజితోన్. 349

తే.గీ. ఇంటియజమానుఁడైన కృతీశ్వరుండు
వ్యాసలింగాహ్వాయుఁడు తక్కుఁ బార్శ్వుఁడొక్క
రుండు నయ్యోడ లేఁడ, యయ్యోగ్యుఁ డూర
కుండె నల్లరినాఁగ శక్తుండుగామి.

సీ. కామది పాఠమ్ము గావలె నా కిప్పు డంచొక్కవిద్యార్థి యడుగఁ దొడఁగ
పోనిమ్మ రఘువంశమేనిఁ జెప్పుమటంచు నిఁక నొక్కవిద్యార్థి యాసడించె
కాఁకరపత్తి యాగ్రామం బెఱుఁగు మంచు వేఱొక్కవిద్యార్థి వెక్కిరించె
పెద్దపేరుగ విందు మిద్దియే నా పస యంచొక్కవిద్యార్థి హుంకరించె

తే. గీ. వీరినే పండితు లటంచుఁ బేరుపెట్టి
శృంగభంగాన లిఖియించేఁ గృష్ణసుకవి
అతని ధైర్యమ్మునకుఁ బోలునట్టి ధైర్య
మన్యతమునయందు నేనెందు నరయ సఖుఁడ !

ఆ. వె. అటులు చుట్టుకొనిన యవ్వార లెల్లరు
నఱవ లేనుగూడ నఱవ నగుట
"నఱవ గోల" యనెడి యార్యులమాట య
త్తటిని మదికిఁ దగిలెఁ దరుణ మగుట.

సీ. ఆర్టునకాలేజిలో నాంధ్రగీర్వాణపండితులు శ్రీవ్యాసమనీషివరుల
యనుజుఁ డొనర్చినయల్లరి యప్పట్ల వర్ణనీయము వినవయ్య సఖుఁడ !
భటరాజకవనంబు పచరింతు వీ వని యొక్కొక్క పరి నన్ను నొక్కిపలుకు
మీసాలుదీయించివేసెద నని మతియొక్కమా టాగ్రహం బొందుచుండు

తే. గీ. ఆయశస్వి సీతారామయాహ్వయుండు
భ్రాతృభక్తికి సౌమిత్రిపార్థుతని
కించుకయుఁ బోల రింతకు హేతువేమొ
యెఱుఁగుదే తిర్పతిమనీషి ! యిదిగొ వినుము.

ఉ. వ్యాసమనీషి కైతమును వహ్వారె యంచును మెచ్చనంట ! యే ;
నాసకలజ్ఞు మెచ్చని యహంకృతిశాలికిఁ బాచితం బిటుల్
చేసిన నొప్పునఁట ! యిటు చెప్పఁ దొడంగె నతండు దీర్ఘని
శ్వాసపురస్సరంబుగఁ; బ్రశాంతముగా నిటు లేను బల్కితిన్. 354

ఉ. వ్యాసులవారు నాకుఁ గడు బంధుగు, లెంతయొ గొప్పవారు, త
ద్దాసుఁడ నేను; వారి కవితాకలనం బది నాకు నచ్చ దే

దోసమొకాని, యే నొక బుధుండను గాను, మఱొక్క రమ్మహా
భ్యాసుని మెచ్చవచ్చు; బలవంతము పెట్టిన నేను మెత్తునే! 355

ఉ. నాకవనంబు వారలకు నచ్చదు, నా కలవారి కైతలో
బోకడ లింపు నింప; విది పూర్వ జనుర్మహిమంబొ యేమొ! న
న్నీకతన వృథాగ నిటు లిక్కడ నొక్కుట కిచ్చనేయు మీ
రాకడ ప్రాజ్ఞు లొప్పరు, కరం బిది క్రూరముగాఁగఁ దోఁచెడున్.

క. అని యేదో యొక తెఱఁగున
ఘను సీతారామమూర్తిగారిని వారిం
చు నుపాయమ్ములు వెదకుచు
వినయముతోఁ గల్పుచుంటిఁ బెంకితనమ్మున్.

క. నిన్నైనఁ గొట్టుదురు న
న్నన్న శాఖాభిమాన మడ్డుపడె నొ
యన్నా! యే మని తెల్పుదుఁ
జిన్నెలు పన్నెలును నాఁటి శిష్యులచెయ్దుల్.

క. నాపినతండ్రికుమారుం
డోపికమై వారి కేమొ యుక్తులు సెప్పన్
గోపంబె హెచ్చె వారికి
బాపురె, యే మందు నాసభాశోభ సఖా!

ఉ. నాలుకయొండె నాకుఁ జినవాఁడు మొదల్ మఱి నేఁటిదాఁక నా
కీలలి యెచ్చటన్ జరుగ దీపయినేనియు నాఁటిరీతి నా
కేల ఘటించు దైవ "మిహహీ యిహహీ" యని నన్ను సారెకున్
గేలిని గొట్టసాగిరి పగిల్చిరి భూమియు నాకసంబునున్.

ఉ. కాఁకరపర్తిలోనఁ గపికాండము లున్న వటంచు వింటి నేఁ
డాకలితంబులయ్యె నవి, యందఱు నొక్కటఁ జుట్టికొన్నచో
నాకవనంబు వారల నణంపఁగ నేర్చునె! దేహదార్ఢ్యమా
నా కొకభంగిదయ్యె, నిఁక నాగతి యేమగునో వచింపుమా!

తే. గీ. గణపతిని బోలు విద్యార్థిగణము కొంత
ఆంజనేయుని బోలెడు నదియుఁ గొంత
కుంభకర్ణుని బోలెడు కొంతగణము
చుట్టుముట్టె సేనాపతి చూచుచుండ. 362

క. సేనాపతి యగు నలవ్యా
సానుజువాగ్ధోరణికి నహంకృతికి మితిఁ
గానను; ఁలనరసిన యల
మానిసి కల్లరి యొనర్ప మన సెటు లయ్యెఁ!

తే. గీ. "నాయనా! బా"బటంచు సేనాయనాథ
గతిని చెలిఁబుచ్చుచును నొక్క గంటకాల
మెట్లో గడపితి నంతట నేగుదెంచె
చర్ల నారాయణమనీషిచంద్రుఁ డనఘు.

చ. "బ్రతుకుము జీవుఁడా" యని యపారముదంబును బొందునంతఁ బం
డితుఁ డతఁ డాస్య మెంతయుఁ గడిందిగ నెట్టువడంగ "శబ్దసం
గతి నెఱుఁగంగ లేక కవి కాదగు ద" ట్లని వెక్కిరించుచుఁ
మితికిని మించు నొక్క మిడిమేలపుఁ ద్రోవకు బండితోలుచుఁ.

ఉ. "కాముది చెప్పవేరవఁట! కాఁదగుసంగతి చూచికొన్మ, నీ
వీమెయిఁ గాగితమ్ముపయి నిట్లనె వార్తయు" మటంచుఁ గోపము
ద్రాముషితాత్మగౌరవభరంబుగఁ బల్కెను, వ్రాసి యీయఁగా
నామెయి నేను సిద్ధపడునంతట నొక్కకలార్థి వేగిల్మిడిఁ.

మ. తతవాగ్ధాటి చెలంగఁగా ననియె "చతుర్వింశదబ్దంబు సం
గత మెట్లయ్యెనొ తెల్పు"మం, చతని వేడ్కన్ దీర్చితిఁ; మోఁదఁ ద
ప్పితిరోషం బొక కొంత తగ్గె, నటుపైఁ బ్రాజ్ఞేతరాలాపసం
గతి యొక్కించుక తగ్గెఁ, జప్పటలు తగ్గంజొచ్చె నంతంతకుఁ.

తే. గీ. అశ్వమేన విమర్శమ్ము నందునున్న
'దుర్జయ'పదంబునందు సాధుత్వ మిట్టి
దనుచు నాయంత నేఁ జెప్ప నలఘుమూర్తి
చర్ల నారాయణమనీషి సంతసించె.

తే. గీ. ఏకవచనప్రయోగాన నిమ్మహాత్ముఁ
డింతదాఁకనె మట్లాడె నంతలోన
మరల గౌరవమును జూపి మాటలాడఁ
దొడఁగెఁ బండితుఁ డెట్లు తుందుడుకుచెందు! 369

ఉ. కోపవశమ్మనం గలిగెఁ గొండొక తుందుడు కిమ్మహాత్మనం,
దాపయి నెట్టులో యడఁగె నయ్యది; పిమ్మట మంచిరీతినే

చుఁపె నితండు శిష్యులును జూపరు దౌష్ట్యము నంతగా "యథా
భూపతి" యన్న న్యాయమును బూర్తిగ నేమది నఁ డ్డెటింగితిఁ. 370

చ. అదియునుగాక నాగశర మట్టులు దాఁచినపర్శ్న మంతలోఁ
బటు నడంగ నిం కితఁడు పట్టువడం డని తోఁచి గౌరవా
స్పదముగ మాటలాడుటకు శాస్త్రులకున్ మది గల్గఁబోలు; నా
కది గన నట్లు తోఁచె, నిజమౌనో, యసత్య మెయగౌనో! తిర్పతీ!

శా. ఈ నారాయణశాస్త్రిగా రనఁగ నెంతే యోగ్యులుం బందుగుల్
జ్ఞానుల్ తుందుడు కందు కారణము నేఁ గన్పెట్టితిన్ వీరిపే
రానంగాఁబడె గీరతమ్మున, నదే యాత్మఁ గలంగించె; లే
దేనిఁ "నీ" వని నన్ను వారనుట కెన్నే గుండె లుండుఁ, సఖా!

ఉ. వీరిగురుండు వీరయ వివేకి యొకించుక నాకు శిష్యుఁ, డా
కారణమై ప్రశిష్యతను గాదనఁజాలఁడు దేవుఁడైన; నీ
ధీరుఁడు నన్ను "నీ" వనుచుఁ దేఁకువమాలి వచించు టెట్లు! ధీ
దూరులు తొల్కిక్కతోల్వను బుధుం డెటుతొల్కిక్క? పచింపుమోసఖా!

తే. గీ. హీనసంబోధనము గురునెడలఁ దప్ప
గాదనుచు నీతఁడే బాలకవికిఁ జెప్పె
నేమొ, యని యెంచితినిగాని యిమ్మహాత్మ
పదపటిచరిత్ర మది ధృవపఱచదయ్యె.

మ. మితభాషిత్వము మేనిమేలిమియు సన్మిత్రత్వముం బొల్చు పం
డితుఁ డీతండు కలావివాదమునకుఁ డీకొంట యుక్తంబె; త
త్కృతికిఁ శిష్యుల నొప్పగించి వృథగాఁ గీకీధ్వనుల్ చప్పటల్
ప్రతియోగ్యుల్ విని నొచ్చుకోఁగ నొనరింపం జేసినాఁ డేటికో.

ఉ. "కాముదిచెప్ప"మం చొకఁడు, "గంటకు నూఱు వచింపు"మం చొకం,
డేమియుఁ దోఁపనీక యొకఁ, "డీ వసమర్థుఁడ"వంచు వేఱొకం,
డీ మహనీయుప్రేరణమునే గొని యల్లరి చేసినారు; వి
ద్యామహితుం డితం డెటులు తప్పపథమ్మునఁ గాలువెట్టెనో!

ఉ. 'పండితు డంచు వాగ్రిసెద వవారిగ సారెకు నెంత పండితా
ఖండలు డాతఁ'డం చడుగఁగా గమకింతువో, చెప్పనేల! యా
తండె ప్రమాణపూర్తిగ శతఘ్నికిఁ గర్త; తదీయపాండితీ
చండిమ మాశతఘ్ని పెలుచఁ వచియించెడిఁ జూడు మయ్యెడఁ. 377

ఉ. ఏదియుఁ జేతఁగా దనుచునే వచియించుట తప్ప నన్య మిం
కేదియు లేక పోయె నొకఁడేని యుపాయము; దానఁ జేసియే
నాదస వారి కెంతటి ఘనంబగు కోపము గల్గియున్న న
న్నేదియుఁ జేయలేక యిటు లింటికిఁ బంపిరి సుమ్మి తిర్పతీ !

చ. అడిగిన దెల్ల రా దనుట కాత్మను బొంగిరి గేలి గొట్టి రా
బెడిదము సైఁచితిఁ సురిఁగి వేఱొకచోటికి వచ్చుపిమ్మటం
గడబిడ నెల్ల నాఁగఁదగుకార్య మొనర్పఁగ వచ్చునంచు నా
యెడఁద నుపాయ మిట్టి దొకఁ డెట్టులొ తోఁచెను దైవికమ్ముగఁ.

చ. "కల రిట రామకృష్ణకవిగా రలవారికి మీకునుఁ సభఁ
గలిపెద, మెప్ప రెక్కుడొ తగఁ దెలియంబడు" నంచుఁ గొంద ఱు
జ్జ్వలితగతిఁ వచించి రల ఛాత్రులయందలివారు, వారికిఁ
దెలియదొ పూర్వవృత్త, మిటు తేఁకువమాలి వచించు టేటికో!

చ. తిరుపతిశాస్త్రి వారిపయిఁ దేఁకువ డీకొనినప్పు డోడి నేఁ
డరయక నన్ను మార్కొనుట కాకవిగా రెటు లొప్పికొందు ! రా
తిరుపతిఁ బిల్వఁ డందులకుఁ దీర్చును మీముద మంచుఁ జెప్ప వా
ర్దురుసుగ నాపయిం దొడరి తుందుడుకుఁ బచరించి రయ్యెడఁ.

శా. వారేకా దెవ రేగుదెంచినను నే వారింపఁగా నేర్తు నే
నాగామదర్పిడుండ నయ్యు సమయం బాలాటి దయ్యెఁ మహో
దారుఁ తక్కిన పండితోత్తములు లే రచ్చోట, నున్నప్పు డి
వ్వీరుల్ వీటిఁడిపోకలఁ జలిపిరే ! వీక్షింపు మో శ్రీపతీ !

మ. తతవిద్యాచతురప్రభావు లగు సీతారామశాస్త్ర్యాదు లు
న్నతఁఁ దప్పుడుపోక లొప్పరని విజ్ఞానుల్ కలార్థుల్ మహా
మతి నారాయణశాస్త్రిలున్ గనలి యీమాడ్కిన్ బ్రసంగింప కు
న్నతబుద్ధుల్ బలె మిన్నకుండి రిపుడన్నన్ లేచి రొక్కుమ్మడిన్.

ఆ. వె. "బాలనాయకంబు బహునాయక" మటన్న
యార్యజనుల మాట యాత్మయంచు
జ్ఞప్తిదగిలె నాకుఁ గాఁకరపర్తిసం
ఘమ్మ చుట్టుముట్టి కలఁచునపుడు. 384

శా. మీసాల్ దువ్వెడి వ్యాససోదరుల కేమేన్ జెప్పికో నెంతునా !
కీసుం బాసును లేని యల్లరులనే కే లెత్తి తూలింతునా !

"సీ! సీ! యిట్టిడవే కదా!" యనెడి కుస్తీవారి వారింతునా!
నా సామర్థ్యము దేని కిందుఁ దగు నన్నా! శ్రీపతీ, చెప్పుమా!

చ. కలకలముస్ గళార్భటులు గర్ణందుకొనం, దరిలేని చప్పట్‌ల్
వొలయుఁగఁ, బోటుమాటలును బొంపిరివోవఁగ, వెక్కిరింపుకం
పలమఁగ, నేమి చెప్పుదు నహా, యిఁక నా కగు శృంగభంగముల్!
నలుదెస ధార్తరాష్ట్రులును నడ్మ మురారియు నయ్యె నయ్యెడన్.

ఉ. ఆతతి విశ్వరూపమున నందఱధాటికి వాఁగెఁ గేశవుం;
డీతతి విశ్వరూపమున నెల్లరధాటికి వీఁడు లోఁగినాఁ;
డాతతి భీష్మ్రఁ డెట్టు లటు లయ్యెను వ్యాసమనీషి నేఁడు; పో
ఖ్యాతులు లేరు నెద్ద; లీఁక నయ్యెడ నల్లరి యెట్లు రూపఱున్?

ఉ. 'బందు వటంచు సైఁచి' రని వార్సి రదెక్కడఁ బోయెనొక్కఁ! యీ
సందునఁ బెట్టి నొక్కు-నెడ సాక్ష్యము వేఱొకఁ డేల! వారి వ్రాఁ
తం దిలకించినం దెలియదా! నికరంబును దేల్చికొన్న; డాఁ
చం దలఁపూనినం బయికి సత్య మెటో యుబుకున్ దనంతటన్.

ఉ. ఎంతని వార్యియుదున్ సలిపి రెంతటి గోలయు నేని, సర్వమున్
శాంతము నూఁతగాఁగఁ గొని సైఁచితి వ్యాసమనీషి "సాగ" దం
చింతయు నాఁగుయత్నమున కియ్యకొనం గమకింపఁ డెంతయున్
సంతస మిచ్చెఁ జర్లకులచంద్రున కీ యెకసక్కెపు న్నుడుల్.

మ. "మన దీయూరు గదా, యెట్టే నీతని జిమ్మం గట్టఁగాలేమె" యం
చనుకొన్నా రలవారు; నే నది నిజం బౌనంచు లో నెంచి యెం
దునకుం డిగ్గకపోతి; నంతనె ననుం దూలించిన ట్లెంచి రా
ఘనబుద్ధుల్; గను "శృంగభంగ" మను సద్గ్రింథమ్మ్మనం దంతయున్. 390

శృంగభంగము.

(కాఁకరపర్తినివాసి చర్ల వెంకటచలపతి శాస్త్రిగారి పేర బ్రికటితము)

పీఠిక.

"ఏదేశము మీకు సమ్మతమె?" అని వార్యియించిన చల్లపిల్ల వేంకట శాస్త్రిగారు "హూలెండు!" అనుమాటమీఁద మా గ్రామమునకు దయచేసి యీ క్రిందిచర్య నంతయు నడపిరి. ఇం దసత్యలేశముగాని, యతిశయోక్తిగాని, లే దనుట కిందుఁ బేర్కొ-నఁబడిన విద్వచ్ఛిరులె సాక్షులు. కవిసమయసిద్ధ మగు నేకవచనప్రయోగాదిక మిందుఁగలదు. పండితుల కది హర్షదాయక మగుననియే తలంచెదను.

(శృంగభంగము)

క. నారాయణునకు గురునకు
భారతకవయితకు వ్యాసపండితునకు జో
హారు లొనరించి కవితా
భారతికిఁ బ్రమొక్కి జయముఁ బఠియింపఁదగున్.

మ. ప్రశమం బబ్బ విరోధికృత్స్నమమహాసై శాఖశుద్ధత్రయో
దశినాఁ డిర్వ్వారు బందువుల్ నడుపఁ బత్రగ్రంథదుర్లేఖలఁ
దశలోనం గదియించి వేంకటకవీంద్రశ్రోత యేతెంచె దు
ర్వ్యశముం బాపుకొనంగ గెల్పుగొనఁ గారావల్లిమత్తల్లికిఁ.

వ. అట్లు బహు పండితమండితంబును కృష్ణకవినివాసగ్రామంబు నగు కాఁక
రసర్తికి శకటారూఢుండై యరుగుదెంచి సంపన్నుఁడును బందుగు నగు
నొక గృహస్థునియింట విడిసి యిష్టాన్న సంతృప్తుండును సుఖశ
యితుండు నయి—

ఉ. కాఁకరపర్తి పండితశిఖామణి మండలి వేఱువేఱ నా
లోకన మాచరించి తమలోపము లేదని తెల్పి రాముపై
వాకొనినాఁడ గీరతము వచ్చి వినుండని పిల్చి యొక్క సు
శ్లోకుని సౌధ మెక్కి తనశ్లోకములం బఠియించు నత్తటిన్.

ఉ. "వ్యాసకవీశ్వరుం డలఁతివాఁ"డని కబ్బములోన "నేడ నా
తోసరివాఁ డలే"రనియుఁ దోఁచిన రీతిఁ బ్రగల్భమూట రా
గా సభవారు సైఁచి రది కర్ణకఠోరమె యైన బంధుతం
జేసి విడంబముల్ మఱియుఁ జెప్పఁగ సాగెఁనతండు ప్రేల్మిడిన్.

చ. పలుపుర వేంకటేశ్వరుఁడె ప్రార్థనఁ బిల్చె దనంతఁ; గొందఱిన్
బిలిచెను దత్సభాపతియుఁ; బిల్వఁగలే దొకరైనఁ గృష్ణు; న
బ్బలి "ననుఁ బిల్వఁబంచెనె? సభాపతిగా" రన, దూత "లే"దనెన్;
గలహము నాత్మ నెంచి కవిగండరగండఁడు రాఁడు మేడకున్.

వ. వెండియు గీరతాఖ్యానమునందు "గురువులతోడం గూడియేని జయింప
రం" డను నర్థముగల యొక వికత్థనవాక్యముం జదువుచు నెదుట బృహ
స్పతిబోనివాని నారాయణ బుధేంద్రుం గని వెఱచఱచి,

చ. "ఎఱుఁగను మీమహత్త్వ మిదమిత్థ మటంచును దెల్లమయ్యె నేఁ
బొరపడి రజ్జులాడితిని, పోఁడిమి గల్గిన రామకృష్ణులఁ

(శృంగభంగము)

గురువులతోడఁ గయ్యమునకుం జనుదెండని తప్పవాసితిఁ
శర ణది తీసివైతు" నని చల్లఁగ దాఁటె యథార్థాభాషలఁ.

ఉ. మేకుబిగింపు పర్వమును, మేలగు నీశ్వరవేరుగర్వముఁ
గేకల మందలింపనెడు గిర్వము, జీలుగుబెండు గిర్వముఁ
స్తోకము శాంతిగిర్వమును జొప్పడు వాసినిగన్న గిర్వముఁ
గాఁకరపత్తి గిర్వమును గైకొనిపాడె నతండు వేడుకఁ.

క. కల్లరివారలజాబుల
నల్లరిపద్దెముల గీరతాక్షేపములో
బొల్లుల నుల్లాసంబునఁ
గొల్లలుగా నతఁడు విబుధకోటికి వినిచెఁ.

వ. అంత దివాకరుం డస్తాద్రి కేగుటయు నాఁటికిఁ గొలువు సాలించి యందఱుఁ తమతమ విడిదలకుం జనిరి. వేంకటేశ్వరుండును నిజనివాసంబునకరిగి కతిపయసుహృజ్జనపరివృతుండై "కృష్ణకవి బీరమ్మ గలాఁడేని యెల్లి నాతో నవధానము సేయఁగూడు" ననియు, "నేటికొల్వున నారాయణబుధుం, క్షమింపఁగోరుట వినయార్థం" బనియు నిచ్చానురూపమ్ముగఁ బద్యలాడుటయు నదియెల్ల నాస్థముఖమ్మునం దెలిసి శ్రీనారాయణబుధేందుర్విండు కృష్ణకవి రావించి యిట్లనియె.

ఉ. వింటివె రామకృష్ణ! మన వేంకటశాస్త్రిసచోనిరూఢి? న
ట్లింటికి నేగి వెండియును నెప్పటియాటయె యాడుచున్నవాఁ
డంట! యెదుర్వ మీనృపునియానతి యున్నదియొక్కొ నాఁగ, నా
దంట "భవన్నియుక్తి నవధానమునర్వఁగ మెచ్చు మేఁ"డనెఁ.

వ. క్రమమ్మున నారేయి గడచనుటయు మఱుచటినాఁడు పూర్వాహ్ణమ్మునందు,

సీ. అగ్రహారికుఁడు విద్యాధికుండు సుగుణశాలి సుందరరామశాస్త్రిగారు
ఘనకీర్తి హితకారిణిని గురుండును సాధుమతి వ్యాసలింగపండితుఁడుగారు
భవభాద్రిలో నుపాధ్యాయుండు సౌభాగ్యశాలి సీతారామశాస్త్రిగారు
గానవిద్యను బేరుగలవాఁడు చల్లాబ్ధిచందుర్విండు లక్ష్మణశాస్త్రిగారు
వేదులాన్వయవార్ధి విమలశీతాంశుండు సూర్యనారాయణసూరిగారు
అవధాని సంస్కృతాంధ్రాభ్యాయికాకర్త సూర్యనారాయణసూరిగారు

(శృంగభంగము)

తుని రాజుగారియుద్యోగి పండితపురస్సరుఁడు బ్రహ్మానందశాస్త్రిగారు
చళ్ళపిళ్ళాన్వయ సాగరేందువు కవిశశి చిన్న వేంకటశాస్త్రిగారు
సంస్కృతసత్కలాశాలలో నొజ్జ సజ్జననుతమతి రామశాస్త్రిగారు
సాహితీఘనుఁడు శాస్త్రప్రసక్తుం డభిజాతుఁడు వేంకటశాస్త్రిగారు

గీ. మఱియుఁ బండితులును గవుల్ మఱియు ఘనులుఁ
పిన్నలును పెద్దలును గూడియున్న సభను
చళ్ళపిళ్ళ వేంకటకవీశ్వరుఁడుగారు
గీరతము విప్పి వెండియు గేలిచేయ.

వ. కతిపయచ్ఛాత్రసహితుండై యాసభావేదికకు విచ్చేసియున్న నారాయణ బుధేందుర్గం డది సహింపఁజాలక సముచితభాషణమ్ములఁ వేంకటేశ్వరు గీరతపాతమ్ము నాఁగి,

ఉ. "మీరు రచించు చిత్రికుల మీటి రచించును గృష్ణశాస్త్రి నా
కూరిమి శిష్యుఁ; డెచ్చటనో గొప్పలు చెప్పుఁడు దేమి కార్యమో!
పోరుఁడి యాతనిం బిలువఁబుత్తు" నటంచు గురుండు వల్క, నా
ధీరుఁ డికేమి సెప్పుదును "దత్తెతె పెప్పెపె మెమ్మెమే" యనెన్.

క. ఎవియో బీరము లాడిన
నవధానము సేయఁ గృష్ణుఁ డరుదేఁడు యళం
బనల సుసాధ్యం బనుమతిఁ
గవి వేంకటశాస్త్రి రేయి గరువము నూపెఁ.

చ. తిరుపతిశాస్త్రి వచ్చునెడఁ దీర్పరి యాతఁడు సేయుఁగాని నే
మఱచితి నే మెఱుంగ ననుమాట యిదేమిటి నిన్న రేయియే
పురుషుఁడయేని కృష్ణకవి పోరెడివాఁడని యంటిరంట; నా
నురకయ పట్కినాఁడ నని యోడినతండు వచించె నద్దిరా!

ఉ. వారలలోనఁ గృష్ణకవివర్యుఁడు మధ్వయమందు నేనెపో
ధీరుఁడనంచు నెల్లరకుఁ దెల్పుచునుందురు గాన నిర్వురఁ
బోరఁడు మీవధానముల పోఁడిమిఁ జూతుమటంచుఁ బల్క నా
నేరుపరీకాఁడు మా తిడదు నివ్వెఱఁజెందఁగ సభ్యులందఱుఁ.

శా. నాకుఁ శిష్యుఁడు రామశాస్త్రికవి కొన్నాళ్ళేమొ మీచెంత నే
దో కాలక్షయ మాచరించుటయుఁ నోహో శిష్యుఁడం చెప్పఁడుఁ

(శృంగభంగము)

మీకబ్బమ్ములఁ జెప్పుకొందు గది మేల్మీకానె? మీరెట్టు లా
శ్రీకృష్ణుఁ గవిరాజుఁ జెప్ప? రన, నిస్సీ! మాట రా దచ్చటఁ.

వ. అంత

ఈ. కౌముది జేతఁబట్టి నయగారపుమాటల రామశాస్త్రి "మీ
రేమి యెఱుంగువారో, యిపు డించుక సెప్పఁ" డటంచు వేఁడఁగా
నామహనీయమూర్తి "యదియంతయు విస్మృతమయ్యె నిప్పుడే
నేమియుఁ జెప్పలే" ననియె నెల్లరు విఱ్ఱులు బిట్టు నవ్వఁగఁ.

ఈ. వ్యాకరణమ్మున న్గెలుతు వాదమునం దని రిత్తపడ్డముల్
గోఁకి; యిదేమి? నేఁడిటులు కొంచెమి లేదని నిక్కమాడుటల్
నాకు సతీర్థ్యులాకవులు, నన్నడిపింపఁగలేని మీరెటుల్
వాకొననేర్తు రావిబుధవర్యులయొద్ద; విడంబ మేటికిఁ.

ఈ. కౌముదిసెప్పుడం చడుగఁగా మతి వేదులరామశాస్త్రి యు
ద్గ్రామహితుండు పుస్తకము నంది పదంపడి కొంత చూచి "య
య్యా! మతిలేదు విస్మృతమె యయ్యెను సర్వము చెప్పలేను న
న్నేమనియాడువార లీఁక, నింత నిజం"బనె నెల్లకోవుచుఁ.

చ. సరగునరామశాస్త్రియుఁ బ్రభంస యొనర్పఁగఁ జెప్పనేరమిఁ
గిఱుదయి యాకవీశ్వరుఁడు కిర్రిందులు మీఁదులు సూచుచున్నచో
గురుఁ డిటు వల్కెఁ "శబ్దకృతిఁగూడ నెఱుంగనియట్టివార ల
బ్బిరుములు వాగియనే?" మనినఁ 'బెప్పెపె మెమ్మెమె చెప్పలే'ననెఁ.

ఈ. "తామువచింపఁగావలెఁ బ్రతాపచరిత్రముఁ దెచ్చినాఁడ నిం
దేమి పఠింపఁజేయుదురో? యి"ప్పని రామబుధుండు వల్కఁగా
నామహనీయుఁడుఁ "దిరుపతయ్యకవీంద్రుఁడు గాని యిందు నే
నేమియుఁ జెప్పఁజాల" ననియెఁ, నిజమాడినఁ దప్పులేదుగా.

చ. "వెరుఁగును బువ్వయుఁ" మెసవి పెద్దసహోదరుఁ దోడఁగొంచు స
త్వరముగ వత్తు నందనుక తాళుము నిల్వు" మటన్న బచ్చునాఁ
"దిరుపతివెంటరా నరుగుదెంచెద శ్రావణమాసమందు నే
మగల బలమ్మిమాఱు"నన మారొక్కని బుచ్చివధాని యిట్లనెఁ.

చ. "తలనరియుంగ వారలును దాతలు తండ్రులతాతలై మఱిఁ
గలహము సేయవచ్చెదరుగాని, యిదిట్లిపుడయ్యెఁ జాలులెం

(శృంగభంగము)

డలయిక నంద నేమిటికి? నల్కవహింపకుఁ డింక మీఁద మీ
బలమును వారిశక్తియును బాహ్యములయ్యె జగమ్ము మెచ్చఁగన్."

వ. ఇట్లు పరాజితుండగుటయు నొక సభ్యుండు లేచి;

ఉ. "వ్యాసకవీంద్రుఁ డింతయనువాఁడవె? నీవును బట్టుపద్దెముల్
జేసిన యంతమాత్రమునఁ జెల్లెనె? యాయన తేరిచూడ నీ
కూసుకవిత్వ మెంత? యిదిగో నన లోఁగితి; కారవెల్లకున్
మీసము లప్పగించి చనుమీ! యిఁక మాటలు వేయు నేటికిన్.

క. ఘనులు శిరసావహించెడు
ననర్ఘరాఘవముఁ దూలనాడెదు దానిం
గనుఁగొని నీ యిష్టము వ
చ్చిన దొకపద్దెమ్ము విప్పి చెప్పంగలవే?"

వ. అని యుల్లఁబుచ్చిపోనాడె నిట్లు కొలువు ముగియుటయు దుండగీలగు బాలకులు కొందఱు కరతాళంబులు సైచిరి. మధ్యాహ్నంబగుటయు నెల్లరుభోజనమ్ములకై తమతమ నెలవులకుం జనిరి. వేంకటకవీంద్రుండును,

చ. స్థిరపడి ప్రశ్నకుత్తరముఁ జెప్పఁగ నేరక కుఱ్ఱవార ల
ల్లరి యొనరించిరంచు నపలాపము సేసెడునంట బాపురే!
గురుఁడును కుఱ్ఱ, శిష్యులును కుఱ్ఱలు నాటికి నెంచిజూడఁగా
నిరువదియెన్మి దేడులకు నెక్కుడు ప్రాయము లేద యేరికిన్.

వ. వెండియు సాయాహ్నమ్మునందు సీతారామశాస్త్రి గౌరీపతిశాస్త్రి పురస్సరులగు బుధేంద్రులు కొలువైయుండ సతీర్థ్యసంఘమ్ముతో నల్లమరాజు రామబుధుం డచ్చటికి విచ్చేసి వేంకటకవివరు నుపలక్షించి "పూర్వాహ్ణమ్మున వారఁదఱు దూయఁబట్టుకొనుట నే నట్లంటి నని పల్కురఁట, నిక్కంబే?" యనుటయు నక్కవివరేణ్యుండును నిది యథార్థముకాదని ప్రతిపాదించె నంత మఱియు నొక ప్రధానచ్ఛాత్రుం డయ్యైపండితుల సాక్షులుగాఁ బలికి,

మ. "అవధానమ్మునయందు వ్యాకరణమం దధ్యాపనమ్మందు నే
వివిధప్రక్రియలందు మీకుఁగల ప్రావీణ్యంబు సూపింపుఁడీ
వ్యవధాన మ్మిఁకఁ లేదు కృష్ణుఁ డిదిగో వచ్చెన్ బుధా!" యన్న న
క్కవి పూర్వోక్తమె నిర్వచించెను వినంగాఁ బండితుల్ వెండియున్.

(శృంగభంగము)

చ. కల్లలువల్కి వార లని గ్రంథములఁ లిఖియింప నేలొకో ?
కొల్లలుగాఁగ దోషములఁ గోవిదులొప్పినవాని ప్రాసినా
రెల్లెడఁ జిమ్మచుండి, రవి యే బుధుఁడుఁ గనియుండుఁ, గాదనం
జెల్లునె ? వానిదిద్దుకొనఁ జేఁదె ? యథార్థము తా మెఱుంగరే ?

ఉ. వారు శతఘ్ని వ్రాసిన పవార్యములాటను దిద్దుకొందు మం
చీయ వచించిరారుగద ? యిన్ని యబద్ధము లున్నగ్రంథ మె
వ్వారలు సూచి యాడ, రిఁక వారలగ్రంథము మీఁద నెవ్వియో
దూఱులు వ్రాసినార లవి దోసములే ? ధర గొడ్డువోయెనే !

వ. కాదేని ముఖాముఖి వాదించి సాధించుకొనుం డనుటయు నాకవిశేఖరుం
డందుల కియ్యకొనక,

ఉ. "తిరుపతికాస్త్రి పల్కఁబడెఁ దిర్పతియంచును రామకాస్త్రిచేఁ
బరపతినిల్ప నేనిటకు వచ్చితి, దప్పదికాదొకో ?" యనన్
సరసులు సభ్యు లిట్లనిరి "చాలును వేంకటరామకాస్త్రి నా
తిరుపతి 'రామయా!' యనినఁ దీరదె ? తిర్పతిఁ 'దిర్పతీ' యనన్."

ఉ. వేంకటరామకృష్ణ కవివీరులు రిత్తలు వ్రాసిరంచు మీ
రంకము చేసినారలట యయ్య ! యథేచ్ఛగ, నెందు మీకుశ్రీ
కింకవిరాజ మత్తగజకేసరినామము నెవ్వఁ డిచ్చినా
డింక వచింపుఁడన్న, నది యేమె ధరించితిమంచుఁ జెప్పవో
వేంకటనేత ! వారినన వేడ్కయె ? మే ! లని రెల్లవారలున్.

వ. అట్లు సభ ముగియుటయు నాటిరాత్రి వేంకటకవీంద్రుండు భాష్యకార
బుధేందుర్గం గని యెట్లేని సంధినడపుఁడని కోరి వేకువకడ లేచి సబం
ధుండై తమ గ్రామమ్మునకు విచ్చేసె నంతనిక్కడఁ బౌరులు,

గీ. శతవధానముఁ జేయఁగఁజాలనన్న
యతని కింతవిడంబమే మనెడువారు
కౌముది మఱుచిపోయిన ఘునున కింత
యల్లరింజేయ నేమిటి కనెడువారు.

ఉ. తారె శతావధానులఁట ! తక్కినవారలు వేరుపెట్టుకొ
న్నారఁట ! లోకమందుఁ గవినాయకు లందఱు జన్నిదమ్మలో

(శృంగభంగము)

వారఁట! రండు పొండులఁట వచ్చారె! హీర్తివిడనాడి యాడు న
బ్బీరము లన్నియుఁ బుగియఁ బెప్పెపె మెమ్మెమె యయ్యె నేఁటికిఁ.

ఉ. తారును కృష్ణుడుఁ శతావధానముసేయఁగ మెత్తు మన్నచో
నేర నటంచు నిబ్బడిగ నిక్కము వేంకటశాస్త్రి చెప్పె, నిం
కారయ నెన్నియెన్ని యయథార్థము లాడిన నేమియయ్యెడుఁ
బీరమువోయె, గీరతము పిప్పియె సారము లేదు దానిలోఁ.

వ. అని చెప్పుకొనసాగిరి.

ఉ. శౌర్యముగల్గువాఁడని ప్రజల్ జయవెట్టగఁ దన్ను సింగమం
చార్యులు నవ్వ లేళ్లనుచు నన్యులఁ జెప్పిన కల్లరీడె దో
ర్వీర్యమునూపు చెల్లపిళ వేంకటశాస్త్రిది మేఁకపోతుగాం
భీర్యమటంచు నెల్లరకు వెల్లడియయ్యె; నిఁకేమికావలెఁ.

ఫలితార్థము.

చ. వినుకలి గిల్లికయ్యమును బెట్టిన వేంకటశాస్త్రి యోడిపో
యెను, గురుపాదభక్తుఁడగు కృష్ణునకుం జయమబ్బె నింకమీ
దను జెళపిల్ల వేంకటవధాని యెదేనియువాగ్యవారితోఁ
బెనఁగఁగ రామకృష్ణకవివీరులకుం బనిలే దొకింతయుఁ.

---

(1) ప్రశ్న.

ఈ శృంగభంగకవిత్వ మింపు వాగ్విలు చేసిన చర్లవెంకటబలపతిశాస్త్రుల వారిదే యగునా?

ఉత్తరము.

పల్లెపాలెము, 8-7-11

.....గారికి— మధునాపంతుల వెంకట సుబ్బారావు నమస్కార..... మఱియు రామకృ..... యీమధ్య నిచ్చటి కేతెంచి తాను చేసిన శృంగ భంగము, యిచ్చటి వారికి విన్పించి....."కారవల్లికిఁ మీసము లప్పగించి చనుమీ యిక చాలును నీప్రతాపముల్" అనుచుఁ గొన్ని పద్దెములు చదివెను ..... వెం॥ సు॥ రా॥

Acc no 11550

ఉ. ఇంతటిమాత్రినే విజయ మేర్పడునే ఘటియించునేని, వృ
త్తాంత మెఱుంగఁ బోవు నల యంజనపుత్రుని తోఁకఁ గాల్చి ని
శ్చింతత గన్న రక్కసుల శ్రీ గద యీ విజయంబు; మేలు, మే
లెంతటి బుద్ధిమంతు లుదయించిరి కాఁకరపర్తి నో సఖా!

మ. అపుడేఁ జెప్పితి వారితోడ "మిము నే నాఁగంగలే నియ్యెడన్
గృపమైఁ దణ్కనకోమ యొక్కడకో మీ రేతెంతు రేనిన్ భవ
చ్ఛపథంపుంబలుకుల్ గనుంగొనెద మీ సామర్థ్యముల్ నా కవి
త్వ పటుత్వమ్మును బ్రాజ్ఞలోకమునకుం దార్కాణమా నయ్యెడన్."

ఉ. కాఁకరపర్తి కేగునెడఁ గావలెఁ బో... మిం
కేకడనైన నయ్యది యొకించుక ... పట్ట, ... మ
శ్లోకులు పండితుల్ గలరు శుద్ధ...లు; వారిఁగూడ...
పాకులు లెక్కవెట్టరఁట! ... నరం... పిమ్మట...

14-7-11, విజయనగరము.

"............గారికి .... వేదుల సూర్యనారాయణ శాస్త్రి .... శృంగభంగమను పుస్తకములో ఆకొండి వ్యాసమూర్తిశాస్త్రి గారు తప్పులు చేసిన .... చేష్టల మాత్రము వ్రాయనట్టు అల్లంరాజు రామమూర్తి నాతో చెప్పినాడు అతడీమధ్య తీపర్రు వెళ్ళినాడు, ... శృంగభంగ గ్రంథకర్తయగు చర్ల చలపతికి కవిత్వమన నేమో తెలియదు. అతడు చేసినట్లు వీరు వ్రాసిరట, ఆహాహా యెంతవింతగనున్నయది. ఈయది విచారింప గలియుగ మహాత్మ్యమని తోచెడిని ...." వే. నారాయణశాస్త్రి

కాకరపర్రు, 23—7—11

"......యిందుతో శృంగభంగం ఒకటి పంపించుకున్నాను. ఈగ్రంథము రామకృష్ణకవిచేతనున్నూ కాకరపర్తి వెంకన్న చేతనున్నూ రచియింపబడి వేదుల బ్రహ్మన్నగారి కుమారుడు సూర్యనారాయణశాస్త్రులుచే తణుకు తీస్కు వెళ్లబడి చర్ల చలపతి పేర వచ్చు నొత్తింపబడినది. గాని యితనుమాత్రం గ్రంథకర్తగాడు. ఏమన యితను కవిత్వమెట్టిదో యెఱుగడు. యితను రామకృష్ణకవికి భావమరది అయియున్నాడు. యీ గ్రంథముకు యీ సూర్యనారాయణశాస్త్రులు చాలా ప్రేరేపణ కర్తయయియున్నాడు. గనుక యీ సంగతులు యావత్తు తమకు విశదపర్చుకున్నాను. ...."

చర్ల సీతారామయ్య వ్రాలు

NARLA MEMORIAL LIBRARY (V. R. NARLA) D.P.R.I. Acc. No.

ఉ. కాఁకరప ర్తివారికి నొకానొక లేఖను బంపుమయ్య, వా
రేకడ కేగుదెంచెదరో, యెందుఁ గవిత్వములో జయింతురో?
లేక ననున్ జయించినటులే కరకాశమహాహవంబునన్
దాఁకి నినున్ జయించెదరో! తథ్యము లోక మెటేంగి మెచ్చెడిఁ.

ఉ. ఈయెడలఁ శతఘ్ని నొక యించుక పాండితి నీకు నల్ల నా
రాయణశాస్త్రిగారిది కరంబును బోధపడెం గదా! సభఁ
శ్రీయుతమూర్తి యా సుకవిశేఖరు వాక్పటిమంబు సత్కవి
త్వాయతియుఁ జమత్కృతియు నంతయునుం దెలియుఁ క్షణమ్మునఁ

క. కనుగొంమ్రిగాక పండిత
జను లాయన కున్న శక్తి సత్సభ నీ కుం
డిన శక్తియు వెనువెంటన
వినమొకో పాటిమోఁది విద్దెల బలుముల్!

---

4 అగస్టు 1911—ఆలమూరు (పోస్టుముద్ర)

".....శృంగభంగంలో వున్న పేరు, రామకృష్ణశాస్త్రిగారి భావ మరిది, 20 సంవత్సరములు వయస్సుగలవాడు....." కామవరపు వీర్రాజు,

కాకరపర్రి 25—7—11,

".....రామకృష్ణు ..... బావయగు చలపతి పేరు పెట్టినాడు. .....కాకరపర్తి వెంకన్నయను నతడున్నూ యిద్దరుచేసినారు. రెండవ యతను పేరు పెడతానంటే అతను వద్దనగా, బావమరిది పేరు పెట్టినాడు యిక్కడ యింకా వేదుల సూర్యనారాయణ అను నొక పుణ్యజనుడు తనుకు స్వయముగా పట్టుకువెళ్ళి ముద్రణచేసినాడు....."

పురాణపండ సూర్యనారాయణశాస్త్రి.

23—7—11, పోస్టుముద్ర.

"కాకరపర్రు శ్రీభారతీనిలయము భాండాగారము సెక్రటరీగారి వద్ద నుంచి .....తిరుపతిశాస్త్రుల్లుగారి చరణసన్నిధికి—

.....కృష్ణునికి, శృంగభంగంపైని కర్తృత్వమున్న చలపతి, బావయగు, ...గురువు నారాయణశాస్త్రి మొదలైనవారు పద్యములు వ్రాయుచుండిరి ....." భా॥ భాం॥ శ॥

ఉ. కసి గలదేనిఁ దా స్వయముగా నెదిరించుట కొంత యొప్పుఁగా
క సరసులైన పండితనికాయము లున్న సభక్ రసౌచితిక్;
బసపస మూఁక నాపయికిఁ బంపు టిదేటి వివేక; మింతలో
వ్యసనము తీఱునే యకట! పాపము డాఁగదు డాఁచిపెట్టినక్.

ఉ. వింటివె, యీతఁడే సుమి వివేకులు నవ్వెడిరీతి నేవియో
కొంచెతనంపు మాటలను గొల్గుచు భారత నాటకమ్ములం
గుంటివిగా నొనర్చుటకుఁ గూర్చెడు శిష్యులకై యతించువాఁ
డంట! నిజమ్ముగాఁ దెలిసెనయ్య సమస్తము నాలమారునక్.

ఉ. ఆయెడనుండి నే నెడలి యూలము రేగిన తత్క్షణంబ "నా
రాయణశాస్త్రిగారు నొక రామసమాహ్వయుఁడో కలార్థియుక్
బాయక యశ్వమేధమును బట్టిరి పా డొనరింప" నంచు నా
రాయణమూర్తి సత్యపదరాజితుఁ డొప్పుగఁ జెప్పె నాకడక్.

తే. గీ. వట్టినారాయణుఁ డసత్యవాది యైన
నయ్యెడుంగాక సత్యనారాయణుండు
కాఁ డసత్యంబునకు నొడిగట్టువాఁడు
సత్య మియ్యది సత్యంబు సత్యమయ్యా.

---

2 ప్రశ్న.

సదరు చర్ల వెంకటచలపతిగారేమైన వ్రాసిరా!

ఉత్తరము.

దివాకర్ల తిరుపతిశాస్త్రి శతావధానిగార్కి,

1. నిత్యం భజామిశరణం। చరణంతవకామదం, శిష్యానుగ్రహసంసక్తం, వృషైస్సేవిత విగ్రహం। కథయామి తవేదంతు హృద్య మేతద్వచఃక్షణు, నమాం మన్యస్వసతతం శృంగభంగస్యకారిణం॥ 2. త్వయాచప్రేషితాం దృష్ట్వా పత్రి కాంజనకోమమ। జ్ఞాత్వా రిజష్టుర్రూపేణ। ఆగ్రహం కురుతేమయి॥ 3. ఏత దాభాషణంశ్రుత్వా అనుగృహ్ణం త్వమంజనం। భవతాం సర్వకార్యేషు మంగళం ప్రార్థయామ్యహం॥ 4 తస్మాద్యూయం మయిదయాం కుర్వంతు। త్వచ్ఛాత్ర సమూహేమామప్యేక ఇవమన్యస్వ। మయి ఆగ్రహం నాస్తీతి పరిత్యుత్తరం రహసి విక్షంతు॥ తప్పుల ననుగ్రహింపవలెను. చర్ల వెంకటాచలపతి

ఊ. "కాఁకరపత్తిలో నెవరో గాని విమర్శన మాచరించి" రం
చాకడఁ జూచి చెప్పిన కలార్థివ-నోరచనన్ లిఖించె ము
న్నే కడు సత్యసంధుఁ డొకఁ; డీ విషయమ్ము నెఱుంగుపాంటె నేఁ
గాఁకరపత్తి కేగితిఁ దగఁ సకలమ్ము నెఱింగి వచ్చితిఁ.

ఊ. ఆతఁ డెఱుంగఁ డంచు నొకఁ డాయన శిష్యుఁడు చెప్పఁ గాని పరి
ఖ్యాతకులుల్ మహామహు లఖండు లనేకులు గూఢపర్తన
స్థితి నెఱుంగఁ జెప్పి రిట వేఱొకఁ డేటికిఁ జెప్పఁగావలెఁ
జాతురి లేని పర్తనమె సర్వము దెల్పెఁగదా సభాస్థలిఁ.

మ. కపటం బెంతయు లేకయున్నయెడ నిష్కపంపమ్మగాఁ దా నప
తర్పి యొక్కింతయుఁ బూనకే యకట! "శబ్దజ్ఞానమే లే దెటుల్
కపితమ్మఁ రచియింతు వీ" వనఁగ వేడ్కల్ పుట్టునే! చర్లవం
శపయోరాశి శశాంకమూర్తికి వపుస్సారస్యసంస్ఫూర్తికిఁ.

మఱియొక యుత్తరము

"కాకరపర్తి శ్రీ భారతీనిలయ భాండాగారాధిపతుల వద్దనుంచి.

7 ఆగష్టు 1911, పోస్టుముద్ర.

.....ఇంకతమరు వాసిన ప్రశ్నలకుత్తరము, అతడు బహు కొంచెము కాముది చదివెను. పంచకావ్యములు, శాకుంతలము మొదలగు రెండు నాటకములు చదివెను. పాఠంచెప్పే సామర్థ్యం వున్నట్లు తోచదు. వయస్సు 20 సంవత్సరములు ..... ఇప్పుడు నారాయణశాస్త్రులుగారి శిష్యుడు— పైతెలుగు పద్యశైలిని ఆంధ్రీమున కవిత్వము కొద్దిగా చెప్పును. సస్కృత శ్లోకములు ఊహించతగు....."

ప్ర ప్రశ్న.

అల్లరిసభ యన్నందుల కాధారముకలదా?

ఉ త్తరము.

రాఘవభట్ల విశ్వనాథ కృతానేకనతయః ... యిక కాకరపర్తి సమాచారము, ఆ॥ సీతారామయ్యగారు వచ్చినవెంటనే యీసంగతి యావత్తును తమరు సెలవిచ్చినట్లుగానే చెప్పిరి. అల్లరికితానే ప్రోత్సాహకుడనని వప్పుకొనిరి. మా అన్నగారిని ఆక్షేపించుటచే చేసితిననిరి.

ఊ. "ఏమియు రాదు" మంత్ర మొకఁడే సమయమ్మునకుఁ స్ఫురించె, శ్రీ
రామునిమంత్రిమయ్యె నది; రాక్షసవర్గ మొకింత గొంకఁగా
సామముకల్మి నే నిలుపఁ జాలితి; దాని కొకింతదక్కఁ నా
గ్రామము దాఁటఁజాల నని గట్టిభయం బుదయించె నెచ్చెలీ!

చ. పలువురు పండితుల్ గలరు పల్వు రపండితులుం గలారు స
ర్వులు మనశిష్యవర్తనకుఁ బోలమి చెప్పెడివారె గాని లో
పల కొకఁడూని పైకి నొకఫక్కిగ వర్తిలువారు కొంద ఱీ
పలుగుతనంబుఁ జూపుటకుఁ బాల్పడి రజ్జులు తోడునీడగన్.

---

4 ప్రశ్న.

ఆ యీ అల్లరినిగూర్చి పనివచ్చినచో నచ్చటి యోగ్యులెవరేని సాక్ష్య మిచ్చెదరా?

ఉత్తరము.

కాకరపర్రు, 29—7—11.

పురాణపండగవరయ్య అనేక నమస్కారములు, ... తమరు వ్రాసిన కార్డుచేరినది. అందుల సంగతులు గ్రహించితిని. బ్రహ్మశ్రీ సీతా రామయ్యగారునూ మీరునూ కూడ నాకు బంధువులేయగుటచేత, తమయుత్త రమునకు బ్రత్యుత్తర మేది యిచ్చుటకు తోచక యింతకాల మాలస్యము చేయుడ మైనది. ఆయన సన్నిహితబంధువగుట చేతను వారియన్న గారు నాకు గురువులగు టచేతను సదరు విషయంబున నా సాక్ష్యంబు విడువగోరెద. ఇదియ నాప్రార్థన ఆకాలమున తమరు దాల్చిన శాంతత మాయుల్లంబుల కెంతయు నానందము గలుగ జేసెనని మాత్రము చెప్పగలను..... పు. గవరయ్య

7—8—11, తుని.

బ్రహ్మానందశాస్త్రి, నమస్కారములు.

తమ యుత్తరమందినది. కొన్ని కారణములవలన యథార్థములగు సంగ తులుగూడ వ్రాయఁజాలమికి క్షమింపగోరెదను. చిత్తగింపుఁడు.

మటియొకయుత్తరము.

.....శృంగభంగం పాడువార్తగానున్నది. ..... వ్యాసమూర్తి శాస్త్రిగారు ప్రత్యుత్తర మిచ్చుట కెట్టకేల కొప్పికొనిరి. ఏయేసంగతుల కిచ్చెద మని యడుగ మీయుత్తరము చూచికాని చెప్ప వీలులేదన్నారు. అల్లరి సభయ గునా కాదాయని యడుగ "రఘువంశపాఠము చెప్పనడుగుట యల్లరి కాకేమి" యనిరి ..... 5—8—11 వెం॥

మ. విదురాగ్రుల్ పలుమంది నాగపురిలో విచ్చేసియున్నార ల
య్యదునాథాగ్రిణిపూనికన్ దెలియువా రచ్చో సభన్ మాధవున్
మృదుతాశూన్యులు కౌరవాధములు బల్మిం బట్ట నుంకించిరే
కద! యాపైపని యెట్టిదైన; విరసుల్ గర్జంబు లూహింతురే.

చ. తతమతి మేటి నాదుపినతండ్రికుమారుఁడు వెంకటాఖ్యుఁ డు
ద్ధతభుజశాలి నాదుపినతల్లి కుమారుఁడు వీరయాఖ్యుఁ డూ
ర్జితు లల సాత్యకిన్ గదనరీతివిదున్ గృతవర్మునిన్ మహో
న్నతులు స్ఫురింపఁ జేసి రట నా కల కాఁకరపర్తి హస్తినన్.

ఉ. ఆయన సత్కులీనుఁడు కలాకరుఁ డయ్యును నేమొకాని నా
రాయణశాస్త్రిగారు ధృతరాష్ట్రి సుతాగ్రజుభాతి నీయస
త్కార్యము నాచరించి; రిది తథ్యము దేవళమందు దీపముం
బాయఁగ నార్పి చెప్పఁ గలఁ బాపము లేదు యథార్థ మాటచే.

శా. విద్యావాసనగల్గు హేతువున వీవిద్వాంసుఁ డెట్టెట్టులో
సద్యశ్శాంతి వహించెఁ గాని మఱి వ్యాసప్రీతిపాత్రుల్ పునఃపో
ద్యద్యన్నీ చవచఃప్రపంచమునకున్ బట్టిల్లఁ గా నెన్నియో
గద్యంబుల్ ప్రవహింపఁ జేసిరి తిరస్కారధ్వనుల్ భోరనన్.

---

5 ప్రశ్న.

ఇంకేమైన శృంగభంగముపంటి కల్పనలు బాలకవులు చేసిరా?

ఉత్తరము.

".....చక్రవర్తుల కృష్ణమూర్తి సిద్ధాంతి.....
తమకు మతిపోయినదని యిచ్చట ఓఁటి వెంకట్రామశాస్త్రి ఒక తంపివార్త వేసినాడు. దీని నిజము యెంతో తెలియదు. ఏమియు తోచడములేదు....."

ఇఁక నొకటి.

..... యింజరములో వెంకటశాస్త్రికి మతిపోయినట్లున్నూ డాక్టరు వచ్చి చూచినట్లున్నూ తిరుపతయ్యకు టిల్లిగ్రాము యిచ్చి నీవు తీసుకువెళ్లి నీవద్ద వుంచుకోవలసినది. అని చెప్పినట్టు వుకారు..... వెంకటాచలము

(పై రెండుత్తరములున్నూ యానాంనుండి వచ్చినవి)

చ. ముగిసెఁ గ్రమ్మ్మగా సభ నభోమణి యంబరమధ్యభాగమం
దొగి నిలిచెం బదంపడి యథోచితకృత్యము లాచరించి గ
ద్యగ సకలమ్మ్మ వ్రాసి విదితంబుగ సుందరరామశాస్త్రి కో
ప్పగ వినిపింప నాబుధవిభుండు దురాగత మంచుఁ దేలిచెఁ. 410

చ. పదఁపడి వ్యాసలింగకృతి భద్రగజం బగుపట్టె నాతఁ డ
య్యదన స్వకీయగేహమునయం దటు లౌటకుఁ జింత నొంది "దు
ర్మదు లొనరించు కృత్యములు మాన్యులు తారుగణింప" రన్న ధీ
సదనులశ్రోన దెల్పి తనసజ్జనతన్ బ్రకటించెఁ బిమ్మటన్.

మ. ధనవిద్యాగుణగౌరవాస్పదుని సీతారామశాస్త్రిన్ గనం
జన నాధీరుఁడు సర్వమున్ వినఁగ సచ్ఛాత్రుండుగా గేహవే
దిని గూర్చుండుడు విన్క చేసితి మహాధీరుల్ మఱిం గొంద ఱం
తన యేతెంచిరి మత్కృతిన్ వినిరి తాత్పర్యం బవార్యంబుగన్.

---

6 ప్రశ్న.

శృంగభంగపు వ్రాఁతపై వివేకుల కెట్టి యుద్దేశము కల్గుచున్నది?

ఉత్తరము.

నర్సారావుపేట, 30-7-11.

..... కాకరపత్తిలో మీ కసన్మానము జరిగినట్లు.....పద్యరూపముగా ప్రకటించిన ప్రకటన పత్రిక చూచి చాల దుఃఖించితి ..... దాని యాదార్థ్యమంతయు..... తెలిపి చింతాలతన్ ద్రెంపివేయఁ బ్రార్థితులు..... శతఘ్నిని చూచినకొలది చింత హెచ్చియున్న నాకు పాశుపతము వచ్చి యెట్లు నివర్తిచేసెనో యట్లే యీయపవాద విని చింతిల్లెడి నన్ను తదభావబోధక భవదీయలేఖ యానందింపజేయుగాక..... జా. పట్టాభిరామశాస్త్రి.

మఱి యొకటి.

..... పిఠాపురంనుంచి కవితతోకూడా రామకృష్ణకవులు పంపించిన కాగితం ఇందుతోపంపించినాను. ఇది చూచినప్పటినుంచి నాకున్నూ శ్రీబాబుల్కునూన్న వున్న ఖేదం వ్యాయచాలను. ఇందుల యథార్థం వెంటనే తబిసీలుగా వ్రాయబార్థితులు. 7-8-11, నూజివీడు. రా॥ వెం॥

ఉ. ఆపలుధీరులందు నొకయార్యుఁ డఖండకలాకరుండు గౌ
రీపతిశాస్త్రి; "యీతని వరించె సరస్వతి" యంచుఁ జెప్ప నే
నాపురి నెందు వింటి; నొకఁ డంచు వచింపఁగ నేల సర్వ వి
ద్యాపథముల్ వశమ్ములయి యమ్మహనీయుని గొల్చు దాసులై.

శా. సీతారామఘనుండు పండిజనశ్రేయోర్థి సాహిత్యవి
ద్యాతత్త్వజ్ఞుఁడుదారమానసుఁడు ఛాత్రశ్రేణియుక్తుండు సం
జాతామోదము మైమదీయ కవితాసందర్భమేకాక యా
ప్రాతఃకాలపువారి యల్లరిని దాఁ బ్రత్యక్షరంబుఁ వినెఁ.

చ. విని కడు నొచ్చుకొంచు 'నవివేకుల హేతువునఁ జగమ్ములో
ఘనమతు లున్నయూళ్లకును గల్గుఁగదా యపకీర్తి'యన్న చిం
తను వెలిఁబుచ్చునంతఁ గరతాళమహోహవకర్త వ్యాసపూ
ర్యనుజుఁడు నన్నుఁ గాంచి తన యాగ్రహమున్ బ్రకటించె నీగతిన్.

---

7 ప్రశ్న.

ఆయూర నల్లరిచేయు విద్యావంతులును గలరా!

ఉత్తరము.

13-2-11, తుని.

బ్రహ్మశ్రీ.....గారికి- ద్వివేది బ్రహ్మానందశాస్త్రి నమస్కారోపరి, కారణాంతరమున నే నిక్కడ నున్నప్పటికి స్వగ్రామ మగుటచే కాకరపర్రు రెండురోజుల క్రిందట వెళ్ళి నేడే అక్కడనుండి వచ్చితిని. కాకరపర్తిలో నెవరో కొందఱు మీకుఁ బ్రతికూలవాదము సేయుచున్నట్లు కాకరపర్తి నివాసు లెవరో మీకుఁ దెలియపరిచినట్లును ఆప్రకార మిప్పుడు మీవ్రాయు గీరతములో వారినిగూడ నెక్కించినట్లును గర్ణాకర్ణికగా వింటి. ఇందు నిజ మెంతో తెలి యదు. అక్కడిది మూడువంతులు కోతిమూక. మీకు వ్యతిరేకవాదు లొకరయి నచో నింకొకరిని వారిసెడు ప్రబుద్ధులు. కావున మీ గీరతములో నుదాహరింతు రేని తగు మనుష్యులవలన యథార్థమరయు టావశ్యకము. కొన్నిమాటలు తమ సమక్షమున మాటాడవలయు ననుసంకల్పమున్నను దూరమగుటవలన వలను పడకున్నది, అయినను అది వేసవి సెలవులలో సంఘటిల్లవచ్చు.....

(ఈశాస్త్రులవారే యల్లరిప్రారంభమైనతోడనే యాస్థలము విడిచి చని తమ పరితాపమును దెల్పిన పరమోత్తములలో రెండవవారు.)

ఉ. బిచ్చము నెత్తె నీదుపిత పేదతనంబున నీవుఁగూడ ని
ప్పచ్చరమున్ భరించితివి పాండితి నేఁటికిఁ గల్గుఁగాక యీ
యచ్చరముల్ యథార్థములొ, యట్టివి కావొ! వచింపుమన్న నే
నిచ్చలు నొప్పికొంటి నవి నిక్కము లౌ కతనన్ సహోదరా.

చ. అది విని యాణివిల్లకులుఁ డాస్యమునన్ జిటునవ్వొలర్ప నీ
ముదిమనుజుం డిదేమి యిటు మూలములేని ప్రసక్తిఁ దెచ్చె నం
చెద యొకయింత చేసికొని యేవము మోమున నెల్లడించు న
య్యదన మహాగ్రహమ్మ మెయి వ్యాససహోదరుఁ డిట్లు వల్కెడిన్.

---

8 ప్రశ్న.

నిజముగా నాయూరివారి కెవరికేని ప్రకృతవివాదమును సభాముఖమునఁ
దీర్పవలయునను నుద్దేశమున్నదా!

ఉత్తరము.

కాకరపర్రు, 21-1-11.

.....సభ జరుగుట యసంభవము. జరుగు టొకానొకప్పుడు (వేఱొక చోట) సంభవించినచో వెంటనే యా సంగతి వ్రాయవలయును. తప్పక రానుద్యోగించుచున్నాను, గనుక ముఖ్యముగా వ్రాయించ గోరుచున్నాను.....

చల్లా సోమనాథశాస్త్రివార్లు.

(వీరిదే ఇఁక నొక యుత్తరము)

..... మరియును "సభనుగూర్చి మీ గ్రామస్థులు యత్నించినట్లు విన్నాను..... వారేమి జవా బిచ్చినది వినగోరితిని" యని వ్రాసియున్నారు .....సభసంగతి మాగ్రామములో నున్న వేదుల బుచ్చన్నగారనే సుబ్బారాయుడుగారు వేళాకోళమున కొకసారి బాలురతో నుడివిరని కర్ణాకర్ణికగా వినియున్నాను గాని మరి యేపండితులవల్లగాని యగ్రహారీకులవల్లగాని మరి యే యోగ్యగృహస్థులవల్లగాని వినియుండకపోవుటయేగాక యట్టి యుద్దేశ్యమైనను మాగ్రామస్థ పండిత పామరుల కింతకుపూర్వముందుగాని యికముందుగాని కలుగ బోదని నిక్కముగా వక్కాణింపగలను. నాలుగురోజులక్రితం మాగ్రామము నుంచి యొకరు యూలమూరు వెళ్ళినపుడు బ్రహ్మశ్రీ కామవరపు వీర్రాజుగారు కాకరపర్తిలో సభాప్రయత్నము జరుగుచున్నట్లు తమకు బత్రికాముఖమున

క. మాయన్న గారికడ నం
తో యింతో చదువుమీర లొగిఁ దన్నిందన్
జేయునితని సైరించుట
న్యాయంబె! కృతఘ్ను లనఁగ నన్యులె చెపుఁడా.

ఉ. వెంకటరామకృష్ణులు వివేకులు గా రన నేల, మీరు ని
శ్శంకగ నట్టివారె విలసత్కవితారససేవధిక నిరా
తంకు మదగ్రజుక గణన తద్దయుఁ జేయనియాతనిక సభక
గొంకకనిందఁ జేయుఁ దొరకోని భవద్గుణవర్గ మేటికిక? 419

ఉ. ఈపగిదిక మహాగ్రహపీతుఁడు వ్యాససహోదరుండు సం
స్థాపితకోపుఁ డూరక సదస్సున నేదియొ వల్కచుండ గా
రీపతిశాస్త్రి యిట్లు లనుఁ "బ్రీతికి లక్షణ మిట్టిదౌనె! మీ
రేపగిదిక కృతఘ్ను లని యీమముఁ జెప్పఁ గలారు శిష్యులక.

మ. భవదీయాగ్రిజులక గవిత్వమునెడక బాటింప మన్నంతనే
యవివేకంబని చెప్పఁగాఁ గలమె యిష్టానిష్టముల్ సర్వవ
స్తువిశేషమ్ములయందు నొక్కొకరికిక దోఁచుక విభిన్నమ్ముగా
నవనిక; మెచ్చనియంత దూష్యులన నన్యాయంబు గాకుండునే!"

మ. అని గౌరీపతిశాస్త్రి వల్కటయు వ్యాసానుజుండుక గ్రమం
బున వాగ్ధోరణిఁ గట్టిపెట్టి యెటకో పోయెక ఘనుల్ యోగ్యతా
ఘనులున్నట్టి సభాస్థలమ్మున వృథాగా వాగ్వ్యయం బెట్టొ నే
య నెటుల్ సాఁగు నెవండు మెచ్చెడి నగస్త్యభ్రాతృధాత్రేయులక.

దెలియజేసినట్లున్నా అందుకు దమరు సిద్ధముగా నుంటిమనియును గాకరపత్రి లోనే కాదు..... తప్పక వచ్చితీరెద మనియును, ఆవీర్రాజుగారికి ప్రత్యుత్తర మిచ్చినట్లున్నా ఆయుత్తరమును వీర్రాజుగారు మాగ్రామస్తునకు చూపినట్లున్నా ఆయన యీగ్రామమంతయుఁ జెప్పినాడు. వినినవారందరు వారు సమర్థులగుట నట్లే వారిసెదరనియు జెప్పికొన్నారు. ఏతద్వ్యతిరిక్త మేమియుఁను జరుగలేదు..... చ. కవిత యొనర్చుటన్న నతి కష్టము దానికి సత్కవీడ్యమా! చవి గలుగంగజేయుట యసాధ్యము, అట్లొనరింపగల్గ నా। ఋవుగ రచించుటన్న నతి చోద్యము దానికి డోడు ధారుణీ। ధవుల సభాస్థలిన్ శతవధాన మొనర్పుఁ గడుటన్న శక్యమే." చల్లా సోమనాథశాస్త్రిగ్రాలు.

ఈ. పోవుచు "శృంగభంగ" మను పాత్తము రేపటి కేగుదెంచు నీ
కై విలిఖించెఁ గృష్ణకవి యల్లడె యచ్చునకేగె నిప్పుడే
కేవల మక్కటాన నిఁక గీరత మెల్ల నడంగు నంచు ని
చ్చావిధి నాడె నిప్పలుకు సభ్యులు విన్నడె సుమ్ము తిర్పతీ.

క. అల శృంగభంగమును గృ
ష్ణులె వ్రాసియుఁ బేరు మార్చి శుద్ధులకిర్యు నెం
దులకో డాఁగిరి సూ ! కో
కిలకాకముకన్న నిందుఁ గీ డున్నదియే.

చ. చలపతిగారికిన్ దుదిని శాస్త్రిపదంబు దగిల్చి దీని న
య్యలఘుఁడు చేసినట్లు సుమహాత్ములు కృష్ణులు వారసూరులున్
వెలయఁగఁ జేసి రీ నుడి వివేకు లెఱుంగరె? యెంద ఱెంద టే
క్కలహమునందు శాస్త్రులయి గారీరి కాఁకగపర్తి నో సఖా!

క. అల్లరిసభ గాదనుటకుఁ
గొల్లలుగా శాస్త్రిశేళ్లు గూర్చి రకట ! యీ
కల్ల నిజంబుల నాపుర
మెల్ల నెఱుఁగకున్నె ! యితరు లెఱుఁగకయున్నన్. 426

---

9 ప్రశ్న.

ఆయూరి పెద్దపండితుల కీ శృంగభంగ ప్రసంగము నెడలఁ గల్గిన యుద్దేశ మెట్టిది.

ఉత్తరము.

ఆలమూరు, 3-7-11.

.....కాకరపర్తి పద్యములు అచ్చుపడినవట, వేదుల సూర్యనారాయణ అవధానులు నేత్రవధాని యిక్కడకు వచ్చి నాతో చెప్పినాడు, మీకు వక ప్రతి పంపిస్తానని చెప్పినాడు..... మనము కాకరపర్తినుంచి వచ్చిన తరువాతను వారిలోవారికి చాలాకలహములు జరిగినవట. బ్రా॥ శ్రీ॥ సీతారామశాస్త్రులవారు వగైరాలు అంతా 'మంచిపని చేసినారుకారు' అని అన్నారట..... అంతా స్పష్టంగా తెలిసినది..... క్రియకు వీరు (అల్లరిసభలోనివారు) యెవరూ సహకరించలేదు..... కా. వీర్రాజు.

క. వా రెవ్వరి సాక్షులుగా
బేరుకొనిరో నేను వారిఁ బేరుకొనెద న
వ్వారలలో నొకకొంద ఱు
దారగుణులు గలరు వార లాడరన్యతముక్.

క. సీతా రామమనీషి య
నేతాదృశఁ డమ్మహాత్ముఁ డెది చెప్పిన వే
దాతిగము తద్వచన మది
గీతార్థముకన్న మిన్న కృతబుద్ధులకుక్.

ఆ. వె. ఆమహాత్ము నెదుట నల్లరి యొక్కింత
సలుప మొదలువెట్ట సాఁగనీక
యాఁగె నాతఁ డతని యభ్యర్హితత్వంబు
నింత యని వచింప నెవ్వఁ డోపు.

క. ధవళా ద్రిసీతరా మ
స్థవిరు లనిన ప్రల్లదములు తత్సవిధమునం
దవుటను సీతారామసు
కవినేత వచించు టొప్పుఁ గలనిజ మెల్లక్.

ఉ. సుందరరామశాస్త్రులు విశుద్ధులు సర్వము చూడలేదు వా
రిం దొక కొంతనే యెటిఁగి యెల్లవిశేషము లెట్లు చెప్పువా
రందఱు నన్నిసంగతుల నారయ రిందొక కొంద తేని యీ
చందము సర్వమున్ దెలియుసాక్షి పరాత్పరుఁ డొక్కఁడే సఖా.

---

10 ప్రశ్న.

మొదటి సభకు నధ్యక్షులగు శ్రీసీతారామశాస్త్రులవారి యాదర మెట్టిది.

ఉత్తరము.

బ్రహ్మశ్రీ ..... వెంకటశాస్త్రులవారి సన్నిధికి.

ఆణివిల్ల సీతారామశాస్త్రి ..... చిరకాలము అయినది తమ దర్శనమునకు నిరీక్షించుచున్నాము తమరు వ్రాయించిన వుత్తరమును చూచికొని తమరిని చూచినట్లుగానే సంతోషించినాము..... ఆ॥ సీ॥ శా॥ వైశాఖ శు ౧౦ సోమవారం.

క. గౌరీపతిశాస్త్రి మహో
దారగుణుఁడు వినియె నన్ను వ్యాసానుజు లే
ధారను నుతించిరో యది
వారక యాసుగుణి చెప్పువాఁడని యెంతున్.

ఉ. ఏపున నొక్కసారి మనకృష్ణకవిం గని సారవేది గౌ
రీపతిశాస్త్రిగారు " బళిరే ! యవధానివరేణ్య ! నాకడం
జూపఁగ నేర్తె పృచ్ఛ" యన "సూర్యనృపాలుని చెంతఁ దక్క నేఁ
జూప" నటన్న వా దొకటి సూరులు చెప్పఁగ వింటి నయ్యెడన్.

ఆ. వె. అట్టివాఁడు గురునియాజ్ఞమై నామీఁది
కపుడు వత్తు ననియెనంట ! వింటె
యెట్టికూటసాక్ష్య మిది " రాను రప్పింప"
నన్నపద్య మెచట నడఁగెనొక్కొ.

చ. ఎదుటికి రాకయే గెలిచె నీనను గర్వపరోధ మేతు వి
య్యెదన నృపాజ్ఞ నాఁగె నవురా ! యివి యెక్కడియుక్తు ! లిట్టులే
గద యశమున్ జయంబులును గాంచిరి పూర్వ ! లొకింతకాలమున్
బ్రదుకని పిల్లయా యశము వచ్చిన నే మది రాక యేమగున్.

---

11 పృచ్ఛ.

మాకవనమం దచ్చటి ప్రాజ్ఞులు 'బట్టుకవిత్వ' మనునభిప్రాయము కలవారేనా!

ఉత్తరము.

25—మె 11 (ఇది పోస్టుముద్రి)

..... వెనుక నేను తమ దర్శనమునకు బందరు వచ్చినప్పుడు.....
(15) ఈ పుస్తకముల నొసంగితిరి. అప్పటికి అనగా నే నున్నరోజులలోనే దేవీ భాగవతమును అచ్చువేయుట కిచ్చి యుంటిరి. పిమ్మట కొన్ని పుస్తకములు మాగ్రామం వచ్చినవి..... నాయందు సానుగ్రహులై అచ్చుపడ్డ దేవీ భాగవత సంపుటములనున్నా...నున్ననున్నా .....నున్నా .....నున్నా .....యావత్తు పుస్తకములనున్నా దయచేయించ గోరితిని.

చల్లా సోమనాథశాస్త్రి (కాకరపట్టి)

చ. కల ఫల శృంగభంగమునఁ గల్లలు కొన్ని నిజాలు గొన్ని యో
గ్యులు తమచేయునల్లరిని "గూడదు వో" యని దూఱుమోఁద న
ప్పలుకుల కోడి దుర్యశముఁ బాపికొనన్ బ్రయతించి వ్రాసిర
వ్వల నలశృంగభంగ, మట వాస్తవమున్ జగమే యెఱుంగుతన్. 43

చ. తుదిఁ గలపడ్డెముం జదువఁ దోఁచకపోదు నిజంబు గాన నే
విదిత మొనర్ప నేల యిఁక వేంకటశాస్త్రి నెదుర్పరారఁ ట
భ్యుదయము గల్గె నంట ! యిఁకయోగ్యులు కృష్ణుల కార ! యెట్టి నే
ర్పిది, యొకమాటు గెల్చినసుధీశ్వరుఁ డింకొకమాటు గెల్వఁడే?

శా. ఏదే రీతిని నల్లరిన్ సలుపఁగా నిచ్చల్ పిసాళించు దు
ర్వాదోదగ్రుఁడు కృష్ణసూరి తనదౌ గ్రామంబు నే నేగ దా
యాదుల్ వల్వర లేఁపి తా గృహమునం దంతర్థియై నుండి సం
పాదించెన్ విజయంబు తిర్పతికవీ ! ప్రావీణ్యమున్ గంటివే.

ఉ. తా సభ కేగుదెంచిన వృథాగఁ దనున్ మతి నీవు దుర్వ్యా
భ్యాసము చూపి జుట్టు నొగిఁ బట్టుక గొట్టుదు వంచు వ్రాసె నే
డాసరణిన్ ననున్ సలుప నాయనయే ప్రయతించెఁ జూచితే
యోసఖ ! "ఆత్మవ" త్తనెడి యోగ్యులమాట స్మరింపఁజేయుచున్.

మఱియొక యుత్తరము.

శతావధానిగారికి— 2-12-10 కాకరపర్రు-

వుప్పలధడియం వెంకటరావయ్య వ్రాసినది

క. ఘనచెల్లపిల్లకులమం । దున జననం బొంది దిశల తుదల యశముఁ జెం
దిన వెంకటశాస్త్రికి వం । దనములనొనరించి న్యాయునదియేమనినన్. చ. పటు
తరవాక్యనైపుణి పరిబంధములన్ రచియించి కీర్తిది । క్కటముల నంట జేసిన
బుధాగ్రణి యోరసి కాగ్రగణ్య వేంకటకవి ! మీదుగ్రంథములకై కడు సంతస
మంది పత్రి మొ క్కటి లిఖియించినాఁడ దమ, కారసి యయ్యవి వేగఁ బం
పుఁడీ. చ. 'ఇవి' యని నామధేయము లిఖించిన వాడవు కావు వెట్టివాఁ డవు
గద! వెంకటాఖ్యుఁడ! యటఁచును మీరు వచింతు రేమొకో భవతరుణీకటాక్ష
విభవాయితసత్కవితాధురంధరుండవు గద యుష్మదీయకృతు లన్నియుఁ జూతు
విపశ్చిదుత్తమా॥

చ. పలువుకఁ గూడి యెట్టెటులో పట్టుక గేలి యొనర్చి "నోటిలో
పల నొగి గుర్డ్డక్రుక్కి" రనువైఖరి యూఁతగఁ గీర్తి గొన్న; యో
గ్యులసభలేల ! కీరితికి గొప్పపర్యత్నములేల ! విద్దెలన్
గొలిచి పఱింప నేల యిది గూర్పదె కీర్తి క్షణంబులోపలన్.

ఆ. వె. అహహా! కృష్ణకవి గృహాంతరమ్మ్మ్మనుండి
నన్ను గెల్చినాఁడు నాకు శృంగ
భంగమయ్యె! నెట్టి ప్రాజ్ఞులు పుట్టక
యేమి ! కలియుగంబు నెఱుఁగ రెవరు. 441

ఉ. ఏయెడ నే రెఱుంగకయ యింపెసలారెడి పండితుండు నా
రాయణశాస్త్రి గారికడ నంతయొ యింతయొ నేర్చు శిష్యులే
హహా ! యని నన్ను గెల్చినపు డొండొరుఁ డెవ్వఁడు గెల్వ లేఁడు, నా
రాయణశాస్త్రిగారఁట, బృహస్పతియంట ! యెఱుంగుమోసభా.

ఉ. ఇంటనె కూరుచుండి యిటు లెల్లజగమ్ము జయించునట్టి బల్
దంటుల కాకరం బయి యిలన్ గడుఁ గాఁకరపర్తి యొప్పుఁ గా
కంటియు నంటకుండ జగమంతయు గ్రుడ్డిదిగాఁ దలంచుచున్
బంటుతనంబు చెప్పికొను ప్రాజ్ఞులు వొల్తురుగాక యెల్లెడన్.

మఱియొక యుత్తరము.

కాకరపర్తినుంచి

.....తమ గ్రంథములరసము యెంతగోలినను అమృతరసము సురలకుం
బోలె తనివి దీరక యున్నది, మరియు తమ గ్రంథములు అన్ని చూడవలె
ననియున్నను, శ్లో॥ అసంతుష్టా ద్విజా నష్టా' యనెడు వాక్యమును బట్టి యెక్కడి
కక్కడికి సంతసము నొందుచుంటిమి. కావున..... కటాక్షము వుంచి తమ
గ్రంథములలో కేవలకల్పితంబును కీర్తికందళమ్మ్మును నయిన శ్రీపణానందమ్మ్మును
... ఈపదకొండు గ్రంథములు ... పంపినచో ... నామనస్సు తృప్తికరం
బగును...

ఇట్లు తమవిధేయుఁడు,

వేదుల వెంకట సత్యనారాయణమూర్తి.

సీ. సూనృతవాక్యసుందరరామబుధోత్తముం డెటు లన్యతోక్తి వలుకు
తత్త్వవిగ్రహుఁడు సీతారామబుధనేత యేరీతి నన్యతాన కిచ్చగించు
కనులారఁ గాంచిన ఘనుఁడు శ్రీవ్యాసలింగమనీషి యేరీతిఁ గల్ల పల్కు
నఖిలం బెఱుంగు బ్రహ్మానందపండితుం డెందు కాడెడి నించుకేని యనృత

తే. గీ. మక్కటా ! నన్ను విద్యార్థి యడుగవలెనె
యల నారాయణమనీషి యడుగఁదగిన
పాటి తెల్వియు లేదె నావద్ద, నింక
కేమి యందురో విబుధు లే నెఱుఁగవలయు. 444

మ. ఇది యిట్లుంచుము వ్యాససోదరులత స్పేర్ష్యాటుగా శాస్త్రిగా
రెద నూహించినవెంటనే యతఁడు తా నెట్లో చనె న్మీఁదఁ గో
విదుఁ డయ్యాణివిశాన్వనాయుఁ డిటు చెప్పెం బేర్మి దైవారఁ, బ
ల్కఁది నేయుఁ బనికోటు లోతిరుపతీ ! యాలింపు వాకుర్చెదఁ.

"...మాయనుజుండు నిన్నటిదినమున తమవద్దనుంచి తెప్పించిన పుస్తకములు చూచి మాగ్రామములో వారందరు మీదాతృత్వమునకు గ్రంథసారస్యమునకు అత్యంతము సంతసము నొందినారు... ఇవి మటీవకరికి సాధ్యమగునా ! ఏవో రెండు మూడు పద్యములు అల్లుచు బంధువులు నలుగురు ముగ్గురు వున్న చోట్ల చులకనగు సమస్యలు వారిచేత నీయఁబడి అవి పూర్తిచేసి రాజసభలలో శతావధానము చేసినామను వారలా! కవులు ... నూటికి ఒకగ్రంథము తప్పుల కుప్పలతో చేసి ... కుకవులు మీగ్రంథములు చూచి తలలు వంచిరి. సుకవులు తలలెత్తిరి... కొందరు కుకవులు తమతో వైరముపెట్టి పద్యములు వ్రాయుచుండ "శ్లో॥ మహాగజాః పలాయంతే మశకానాంతు కాకథా" అని మీపాండవవిజయములో ఉదాహరించిన సామ్యతను జట్టి గొప్పకవులే పరుగెత్తుచుండ మనము వూరుకొంటేమేలనియయినా బుద్ధి తెచ్చుకొనిన బాగుండును. మీశతావధాన సారములో కొన్నివర్ణనలు పదములు ఇటీవల కవుల శతావధానములో కానబడుచున్నవి. ఆపాదములు ఇప్పుడు వుదహరించిన చిక్కనచ్చునని వుదహరింపలేదు. తమకు పంపుమను... నాశిష్యులకు కొందఱికి తెలుగు మనుచరిత్రము మొదలైన గ్రంథములు చెప్పుటకు యత్నించితిని. ఇప్పుడు తమ ప్రబంధములు చెప్పవలయునను కుతూహలముతో యుంటిని..."

వేదుల వేరయ్యశాస్త్రి, తణుకు తాలూకా, కాకరపర్రు.

చ. "సకలము మీదుగీరతము చక్కఁగ నున్నది విన్నవట్లు, మీ
రకుటిలచిత్తు లాతఁ డిటు లజ్ఞతచే మిము నిందచేసెఁ బు
త్రకుదొసఁగుఁ క్షమించు టది తండ్రికిఁ దప్పునె ! మీ రెఱుంగరే
యకట, తనూజశిష్యులకు నంతర ముండునె ! యెంచి చూచినఁ.

ఉ. కబ్బము చేసి శాశ్వతముగా నొనరింపకుఁ డంచు మిమ్ము నే
నిబ్బరమైన ధైర్మని మనీషులఁ గోరెద" నాఁగ నేనునుఁ
గొబ్బున "నోమహాత్మ ! మిముఁ గోరిక మైఁ గనుఁగొంటకుఁ ఫలం
బబ్బె యథార్థ మాడితి రహా ! మిము నే మని సన్నుతించెదఁ.

ఉ. అచ్చున కైనద్రవ్య మది యంతయు నష్టమ యౌనుగాక మీ
యిచ్చయె నాదునిచ్చ "క్షమియింపు" మటంచును శిష్యుఁడాడినఁ
జిచ్చున బుగ్గిగాఁగ నిది చింపి యడంచెద నట్లు కూర్పుఁ డో
సచ్చరితుల్ ! పరిమాణముగ సల్పెద మీనుడి మీఱ నేర్తునే."

"……తమచే రచింపఁబడిన శ్రవణానందము……గ్రంథములు మాబంధువులవద్ద...చూచి చదివి ఆనందలహరీనిమగ్నుడ నైతిని. కాని తమచే రచియింపఁబడిన గ్రంథముల నన్నిటిని చూచుటకు ఆతురతకలవాడనై యుంటి ...యీదిగువ పుస్తకముల పంపింపు డని ప్రార్థిస్తున్నాను ... న్యాయ మని యూహించి దీనితో 0—8—0 అణాబిళ్లలు పంపితిని……"

చర్ల పండుశాస్త్రిగారి కుమారుడు సూర్యనారాయణ, కాకరపర్రు
తణుకు తాలూకా. 27—11—10.

……అయ్యా తమరు చేసిన పుస్తకములను చూడవలె నని కుతూహల పడుచున్న నాకు తమరీ క్రిందిపుస్తకములు పంపింపఁ బ్రార్థితులు……

వేదుల సుబ్బారాయుడు.

12 ప్రశ్న.

గీరతమునం దచ్చటి ప్రాజ్ఞులకు పిప్పి యను నభిప్రాయము కలదా !

ఉత్తరము.

9-7-11, కాకరపర్రు.

"……గీరతంకూడా యెంత అచ్చుపడితే అంతే పంపించవలెను..."

చర్ల సీతారామయ్యప్రాలు.

*చ. అనినఁ "బ్రయత్నముఁ జేసి యాపయి వాఁగెద నచ్చు నాపుఁడొ
క్కఁ డెల" యటంచుఁ బల్కఁ విధిగా నటు చేసెద నంచుఁ జెప్పి య
య్యనఘునియాజ్ఞ గైకొని రయమ్మున నారయ శాస్త్రిగారి ద
ర్శన మొసరించి యాబుధుని శాసనముఁ వచియించితిఁ సఖా.

చ. అది విని యాతఁడుం బయికి "నట్టిదె యుక్త"మటంచు శీర్ష్ణముఁ
గదిపి బహూకరించెఁ దదనంతర మాయన యంప నేగి యా
పదపడి భాష్యకార బుధవర్యునితో సకలమ్ము దెల్పి కో
విదుఁ డతఁ డాచరించిన కవిత్వపుబంధముఁ గంటిఁ బిమ్మటఁ.

ఉ. ఈయన నిప్పుడే కలిసి యించుక గోష్ఠి యొనర్చినాఁడఁ గా
ర్యాయతి నిమ్మహాత్ముఁడు సభార్థము మున్నరుదేఁడు మేటి సు
శ్రీయుతుఁ డీతఁ డెంతయును జేవగలట్టి మనీషి సత్స్వభా
వాయతనమ్ముగాఁ దలిసెనయ్య యొకించుక చూచినంతనే.

శా. తర్కవ్యాకరణజ్ఞుఁడుఁ గవనబంధజ్ఞుండు గీర్వాణవా
క్కార్కశ్యప్రవిభేది బంధకవితాఘుట్టమ్మునం ధట్టుఁ డ
య్యర్కఁ బోలెడువాఁడు తేజమున నార్యాచారి యొద్దాన సం
పర్కం బీతఁడు వెట్టికోఁ డఁట! కలావ్యాసంగి వాలాయముఁ. 452

".....గీరతాది గ్రంథములను ముగిసిన వెంటనే పంపించుటకు ప్రార్థితులు."

చల్లా సోమనాథశాస్త్రి.

*"శ్రీ వేదమూర్తులగు చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రులవారి సన్నిధికి. అణివిళ్ళ సీతారామశాస్త్రి నమస్కారపూర్వకముగా చేయు విన్నప మేమనగా,..... తమతో మనవిచేసినట్లే వారితోకూడా చెప్పినాను. మేము మానుటయే కాని వారు చేయక మానరని చెప్పగా, వారు తిరిగీ యేమియు చేయరు, మీరు మావ వలసినదని చెప్పితిని. తిరిగి ఆలాగుననే చెప్పినారు. పిమ్మట యేమి తోచినదో అచ్చు వేయించినారు... మీరు చాలా యోగ్యులు, విద్వత్కవులు గాన విశే షించిప్రాయనక్కరలేదు. ఇట్టుపైని మీయిచ్ఛానుసారముగా చేయవలయును."

ఆ॥ సీ॥ శా॥ ఆషాఢ బ ౯ గు॥

శా. వెలనాఁట్యన్వయుఁ డొక్కఁడే వెలయు నవ్వీటఁ మహాపండితుం
డలఘుం డాతఁడు సోమనాథబుధుఁ డయ్యార్యుండు చల్లాకులుం
డెలమిఁ నాసభ లొక్కరెండు గనినాఁ డీసూరి చప్పట్లనేఁ
తలవేళఁ దరి లేఁడ యుండినను నీతం డాఁపలేఁ డల్లరిఁ.

13 ప్రశ్న.

అచ్చటివారిలో నెవరేని మమ్మును దూషించి చాటుగా నేనేని పద్యము లల్లుచున్నవారు కలరా!

ఉత్తరము.

కాకరపర్రు.

"..... యవరో కొంతమందికవులు తమరిమీద చెప్పినపద్యములని కొందరచ్చటచ్చట చదివిరి కాని యవి యిప్పుడు నాకు దొరకలేదు. దొరికినచో నేనే పంపించుదును. మీరు నాకు వేరే వుత్తరము వ్రాయవద్దు. యెందుచేతనన ..... కావున నేనే దొరకినప్పుడు తమకు పంపగలను. అచ్చు పత్రికలలోలేని పద్యములు....."

వేదుల వెంకటసత్యనారాయణమూర్తి.

"..... తమకు అయిష్టులైనకుకవులు కొంతమంది "కననము బాగున్నదికా" దని యిటువంటి మొదలైన కొన్ని వాక్యములచే వారికిన్నీ మాకున్నూ కొంచెము వైరము కలుగు చుండును. మేమున్ను ఒకొక్కవేళ "తే. గీ. నికటమున నుండి శ్రుతిపుటనిష్ఠురముగ । అడరి కాకులు బిట్టు పెడ్డార్చినప్పు । డుదధిరాయంచ యూరకయుండు టొప్పు సైఁపరాకున్న నెండేని జనుటయొప్పు॥ అన్నభీమేశ్వరపురాణకుకవినిందను బట్టి సంచరించుచుండుము. ..... మొదలగు గ్రంథమ్ములు నేను జెప్పించి స్వయముగా చూచితిని వాట్లయందు నైనఁగాని అక్కడక్కడ రసహీనపదంబులుండును గాని తమ పాండవవిజయ శ్రవణానందాదులయం దెచ్చటం గానరావు, ఆరామద్రావిడులలో యింతకీర్తిగల పురుషుఁడు ..... కలిగినవారిలో కానమని తలంచుచుంటిని— బ్రహ్మన్నశాస్త్రులవారి యశఃకందళమ్మ లగుమిమ్మో బొగడుటకు శ్వాసనగ్రపనాధిపునకైన అసామర్థ్యము, ..." ఆరామద్రావిడి వేదుల వెంకటసత్యనారాయణ, తణుకుతాలూకా, కాకరపర్రు.

ఉ. ఈయనయే "యితం డిటకు నెమ్మెయి రా గత"మంచు గొంద ఱం
దాయనమీఁదఁ గొంత విశయఁబును బూనిరిగాని యెట్టులో
పోయెను సంశయం, బదియ పోషక నిల్చిన నీతఁ డప్పుడిక
బాయు నవస్థ వచ్చునఁట! బాపురె! యా పురి క ట్టెటిఁగితే.

ఉ. పండితులైనవార లటఁ బల్వురు గర్ణియు నిట్టిపట్ల ను
ద్దండుల నాఁగఁజాలరఁట! తాదృశులేగద కృష్ణనూరికిఁ
గండరగండఁడఁ ఓరుదు గట్టిరి చూడుము "శృంగభంగ" మె
వ్వం డెఱుఁగుఁ గృహస్థ్రపతిభల్ వెలి కేగినదాఁకఁ దిర్వతీ!

ఉ. ఇఁక ముగియిఁతు నీగొడవ యిద్ధచరిత్రుఁడు భాష్యకారశా
స్త్రికి మఱిసోమనాథబుధశీతమయూఖునకుఁ గృతజ్ఞతం
బ్రకటన చేసెదఁ మిగుల మన్నన చేసిన యాణివిళ్లవా
ఱికి మఱి చర్లవారికి మఱింగల సూరులకుఁ గృతజ్ఞుఁడఁ.

తే గీ. భాష్యకారుల కవనంపు బంధములను
వినఁగ నారేయి యొకకొంత వెడలిపోయె
పిదప నిద్రించి తెలతెలవేగు వేళఁ
బయనమై యాలమూరికి వచ్చినాఁడ. 457

---

14 ప్రశ్న.

పాండవాశ్వమేధవిమర్శనము (శతఘ్ని) వెంకటరామకృష్ణ కవులదియే యగునా? కాఁకరపర్తి వా రెవరేని యందుఁగలరా?

ఉత్తరము.

ఆకిరిపల్లి, 22—3—11.

" ..... కాకరపర్తియు వెంక— కృష్ణులంటే అత్యభిమానముగ నున్నదఁట! ఆయూర మఱినలువురు శతావధానులు గలరఁట, వాండ్రు అశ్వమేధమును విమర్శించుచున్నారఁట గ్రంథము పూర్తి యైనదఁట శ్రీవణానంద ములో వృద్ధవేశ్య వర్ణనసీసము "వంది" యనునది స్త్రీలింగ విశేషణమగుట "వందిని" యఁండ వలయు నని యొకవాదము చేసిరి. ఇత్యాదులు వెక్కు లసందర్భము లొకవిద్వాంసుతో ముచ్చటించిరఁట. ....."

శివరామశాస్త్రి.

ఉ. పాండవపత్నినింబలెనె పండితకీర్తిని దస్కరింప నే
దుండగమో పొనర్చెనెడ దూఱువినా ఫల ముండ దంచు ధీ
శౌండుఁ డెఱుంగు నన్యులకు సత్పథముల్ గనరాని వ్యాజ మొ
క్కండును నూఁతఁ జేసికొని కాపథమం దడుగంటుదుర్ తుదిఁ.

చ. ఇపు డెటులన్న నేమి యగు? నీతనిదేశికతఁ దదీయశి
ష్యపదవి, కాకకోకిలము, నాత్మకృతిత్వము, మత్కృతిత్వముఁ
గపటపు శృంగభంగమునఁ గల్గిన కల్లలు నారయూరిగా
రెపుడో వచింత్రుగాక పరమేశ్వరుఁడే వినుఁగాక సర్వముఁ.

ఉ. కోకిలకాకమంముఁ గల కోడిగపుంగతికన్ననుఁ శత
ఘ్నీకృతియందుఁ గల్గు కడునీచపుధోరణికన్న శృంగభం
గాకృతి గర్వ్యమైనదియె! యన్యుని గర్తగఁ జెట్ట నేల? క
న్నాకు శతఘ్నికర్తయల నారయశాస్త్రి యిటుల్ విధించెనో! 460

ఉ. సూర్యునను గ్రహమ్మునఁ బ్రసూజనగుస్తిని పాండవుండుగా
నార్యులు కర్ణునిం దెలియఁజెరి యనంతరమందు డాఁగనే
కార్యము నేఁడు గుప్తముగఁ గాఁకరప ట్టిడియెల్ల డాఁచుఁగా
కార్యులమూలమై తుదకు నంతయుమం బయలెక్కఁడిఁ సభా.

కాఁకరపర్తి శృంగభంగము.

కాఁకరపర్తి కరతాడనంబు లాంధ్రిదేశమునకు నూఱుయోజనముల మీఁ
చనున్న కలకత్తాపురమందు, జాతీయ వైద్యకళాశాలలోఁ జదువుకొనుచున్న
మాచెవులకు, తప్పెట్లమ్రోఁతవలె వినంబడఁగా దద్దరిల్లి యేమియుఁ దోఁచక,
నిశ్శాంతపోయితిమి... ఇక్కడ నున్న యాంధ్రివిద్యార్థులలోఁ గలిగిన సంభ్రమ
మింతయని చెప్ప శక్యముగాదు.

మ. కవులీలోకమునంముఁ గల్గరె? దమిన్ గాల్ చివ్వకున్ ద్రివ్వరే।
యవుగాదంచనఁ జాలుపండితులు మధ్యస్థంబుగా నుండి స। త్కవి యీతండని
చెప్పరే బళిరె! యీకార్వల్లి గ్రామంబునన్ । గవులో ఘూకవులో యొన
ర్చుపని యేకాలంబునన్ గంటిమే. ఉ. జబ్బలు పట్టికూల్చి యొక సక్కెము
లాడుచు "శాస్త్రిగారు మీకబ్బినసాహితిన్ గనన మందఱు మెచ్చుగఁ బైట

చ. గురుఁడఁట ! పాఁదభ క్తి యఁట ! కొండొక యాజయ మిచ్చెనంట ! త
స్కరణపుఁపేపములో మును పొసంగక యోడినజాడ దెల్పు న
త్తటి గుగు వేమి యయ్యెనొకదా ! యగురా ! గుగు వెట్టిఁడో తిర
స్కరిణిని నేర్పి యిక్కరణిగా బ్రమకుం డని తోర్పిఁ జూపెనో!

చ. గురునిపసఁ గనుంగొనఁగఁ గొండొక చూతము గాక యాతఁడే
నరవరు నాజ్ఞ నాఁగునెడ నాటక మిగతి గట్టనేల ! త
స్కరణపుఁద్రోవలఁ యశము గైకొనఁ గోరఁగ నేల ! శిష్యుఁడున్
గురువును గూడి సత్సభలకుం జనుదేఁదగుఁగాదె శ్రీపతీ. 463

వేయుఁడీ । నిబ్బరమేమొచూతు" మన నేరిమి గల్గిన వేంకటేశుఁడా । దబ్బఱ గాండ్రిఁ దప్పికొని దాఁటుట పాటియె గాదె చూడఁగన్. నీ శాస్త్రార్థమునఁ గాని చప్పట్లఁ దేలునే వ్యాకరణమున నస్తోకగరిమ। సుకవిత్వమునఁగాని యొక సక్కుములదేలునే కవిత్వమునందు నేర్పుకలిమి । అవధానమునఁగాని యల్లరిఁ దేలునే ధారణాశక్తిలోఁ దారతమ్య । మనయాయతనుగాని ఘనరోషమునఁ దేలునే యొండుఁలొండుఁల యెక్కుఁవలును । గీ. కాకిమూఁకల యట్టులఁ గేకలిడుచు। గేలినేసిన యంతనె గెలుపుగలఁడె। ఇట్టిగెల్పునజాట సిగ్గేలదో। బళిర ! యియ్యడియే శృంగభంగమాయె. చ. "జరుపుదుమేము సత్సభను జయ్యనరం" డన రాక, "మీరలే । జరుపుఁ"డటన్న మార్పలుకఁజాలక, యొక్కని వేంకటేశునిఁ । దటీగనువెట్టి పట్టి కరతాడన పర్వము సల్పిరంట హా । యఁటుకఁగ లేక నాకు నితఁ డోడె "బలాదు"రటన్న చాడ్పునఁ. ఊ. వారును వీరుమాకు నొకవైఖరివారలె, వీరిలోన నె। వ్వారిని నేరు గెల్చినను వారికి వారికిఁ జాలినట్లుగా । గౌరవమేము సూపుదుము, కానిపనుల్ పొనరించువారలఁ। దూఱిక మాన మేరయిన, దోసము లోక మెఱుంగునట్లుగఁ."

ఇట్లు సుజన విధేయుఁడు,
దంటు సుబ్బావధాని,
191 బోబజారువీధి, కలకత్తా, 13-9-11.

(శృంగభంగమును గూర్చిన మంచిచెడ్డలను విమర్శించుకొనుటకై చదువరులకుఁ గొంత యాధారమునకై యాయా యీయుత్తరములు మొదలైన వుదాహరింపఁబడియె. గ్రంథవిస్తర భీతిచే నింకను బెక్కులున్నను నవి పదలఁబడియె. ఈ శృంగభంగము మొదట నేదోరీతిగా నచ్చొత్తించి పదఁపడి దేశమాతలోఁ బకటింపించి పిమ్మట వారికవితాపత్రికలోనే ప్రకటించుకొనిరనియెఱుంగునది.)

చ. గురుఁడు యథార్థముఁ దెలుపఁగోరెడివాఁడె గురుండునాఁగ న
ల్లరి పను లాచరించిన నలందురువాఁడె గురుం డనఁ యశ
స్కరుఁడె గురుండునాఁ దనకు సద్గతి చూపినవాఁడె యెల్లరుఁ
గురువులె యెల్లరుఁ హితులె కోవిదులే కలివేళ నోసఖా.

చ. గురువన నేమి ! సత్యమునకుఁ జవదాఁటనివాఁడె, నాఁకపుం
గురువన నేమి ! యల్లరులకుఁ ముదమందనివాఁడె, నిక్కపుం
గురువన నేమి ! దోసమునకుఁ దెరువీయనివాఁడె, యెల్లరుఁ
గురువులె యట్టులేని యల గుమ్మడుకాయఁ బగిల్చి చూడుమా. 465

చ. అకపటులైన శిష్యులకు నట్టియశమ్ములె గల్గుఁగాక నే
టికపటు లిట్టికీర్తిని గడింతురుగా కది తాటియాకుద
ళ్లికరణి వెంటనే దుసికిలంబడుఁగాక సదా యథార్థవ
ర్తికి జయమో మఱొక్కటియొ తీఱని దబ్బిడుఁగాక యేకమై.

13

శాఖా చంక్రమణ పర్వము.

రిజస్టరీ ఉత్తరమునకు సరియైన నకలు.

దివాకర్ల తిరుపతిశాస్త్రి, శతా
వధానిగారి వద్దనుండి
} శ్రీ వేదమూర్తులయిన చర్ల
వెంకటచలపతిశాస్త్రిగారికి -

ఉ. చూచితి శృంగభంగమునఁ జూపఱు నవ్వఁగఁ జిత్తమందు సం
కోచ మొకింతయుం గనక కొంకు వహింపక జంకులేక మీ
కీఁచురవంబు గన్పడ లిఖించిన యీ యసృతంపుఁ బ్రాఁత; దో
బూచులకున్ భయంపడునె భూతము లక్కట ! భూతలమ్మునన్.

ఉ. కాఁకరపర్తిలో నఁట ! జగంబులు మెచ్చ శతావధాన సు
శ్లోకతనఁ బ్రతిష్ఠ ప్రచురించిన వేంకటశాస్త్రి కెవ్వరో
యీకవిరాజ శిష్యపరమాణువు డీకొన మూలమూలలం
దేఁకిన పాఱుబోతఁట్లు ! యెదే నొనరించె నఁటెంతవింతయో! 468

ఉ. చుక్కలు రాలలేదు రవిసోముల పోకడ మాఱలేదు న
ల్దిక్కులు కూలలేదు జలధిజ్వలనం బుబుకంగలేదు నే
డక్కట ! రామకృష్ణకవు లర్భకు లేగతి నేయనేర్తు రా
ధిక్కృతలైరి వేంకటసుధీకవిమౌళికి శృంగభంగముల్.

ఉ. ప్రేలినఁ గీర్తి రా దనృతపిష్టము నూతినఁ బూర్తి కాదు రా
జాలిన రమ్మి మీకవుల సంబరముం గెలిపించుకొమ్మి బిం
కాలకు జంకువార మొకొ కాఁకరపర్తికిఁ గీర్తి తెమ్మి, సీ !
జాలమికేల వేగ మొక జాబు లిఖింపుము వచ్చి వ్రాలెదఁ.

శా. మున్నే కోరితి రామకృష్ణులను "మమ్మిం గెల్వ రండంచు" వా
రెన్నెన్నో లిఖియించి "యేసభకు మే మేతేరలే" మంచు మే
ల్కొన్నా రేటికి నీకు నీ దురద వీలుంజాలు లేకుండ న
ట్లున్నఁ, వారలఁ గూడి నేఁడయిన నా యుత్సాహముఁ దీర్పుమా.

ఉ. కాఁకరపర్తి యొక్కటియ కాదు, జగ మ్మఖిలంబు నేకమా
గా కల రామకృష్ణులకుఁ గల్గునె శ్రీపతి వేంకటేశ్వరా
స్తోకశతావధాన కవి ధూర్వహదివ్యతరప్రతిష్ఠతో
డీకొను శక్తి? యయ్యది ఘటించిన మాకును మోదమే కదా!

సీ. రామకృష్ణులు సభార్థము పిల్వలే దందుకొఅకు వేంకటశాస్త్రి యరుగలేదు
చుట్టాలతోఁ జెప్పి చూడ నేతేర మీ గ్రామమంచున్న శ్రీరామసేన
యూరి గౌరవమును నూరిలో నున్న పెద్దలగౌరవంబును దలఁపకుండఁ
జప్పట్లపర్వంబు జరిగించి యొక్కసక్కములాడుకొనుచుఁ బ్రశ్నములు వేయఁ

గీ. దగినటులు చెప్పుటయొకాక తగునె యాచట
యోగ్యతములకు బుజురీతి నుత్తరంబు
పొంగుచును నంతలో "శృంగభంగ" మనుచు
గోల గావింప మీకు సిగ్గేల లేదు !

ఉ. గోణము కట్టుటాది బుధకోటి నుతింపఁ గవిత్వనైదుషీ
వేణికయూచుఁ జేర్పడిన వేంకటశాస్త్రికి "శృంగభంగ" మ
వ్వాణి వినంబడం బ్రిజలు నమ్మరు చింతపహింప రింతకుం
బ్రాణముతోడఁ బంపిరని మాత్రిము మిమ్మ్ము నుతింతు రిచ్చలున్.

ఉ. ఆతఁడొకండె పో, సభకు నాయితమై గెలుపొందుఁగాక మీ
చేతులలోనిదే కలము చెప్పినటుల్ వినువారు సభ్యు లే
నేఁతలు నేయలే రతఁడు నేసిన దంతయుఁ గప్పిపుచ్చి యే
వ్రాఁతలు వ్రాయలేరు గుణవంతులు కాఁకరపర్తి పండితుల్!

సీ. ఎందేని సభసేయ నేర్పాటుఁ గావించి సభ కొక్కయోగ్యు నీశ్వరునిఁ జేసి
రామకృష్ణులచేత "రం" డంచువ్రాయించి మీ రేగుదెం డారుబూరు మనుచు
శృంగభంగమొ శిరశ్ఛేదంబొ కావించి తిరుపతి వేంకటేశ్వరుల రామ
కృష్ణకవులచేత గెలిపించి తెండు కాఁకరపర్తికీ పెద్ద గౌరపంబు

గీ. ప్రాజ్ఞు లున్నారు కవులు విద్వాంసు లున్న
వారు భూపతు లున్నారు వారువారు
సంతసింపఁగఁ జేయుఁ డీ సాహసంబు
నందుకొనుఁడయ్య యివియె నా వందనములు.

కాకినాడ,
26-7-11.

దివాకర్ల తిరుపతిశాస్త్రి,
శతావధాని.

ఈ రిజిష్టరుత్తరముపై నేవో కొన్ని వికటపు మాటలతో "సత్యసందేశ"మను పేర రిజష్టరుచేసి పంపిరి. సత్సభకు సంబంధించిన యుత్తర మందు లేమియు దుదాహరింపలేదు. దాని సత్యాసత్యము లుపోద్ఘాతమున నించుక విమర్శింపఁబడినవి అందుఁ జూడఁదగు.

14

పాశుపత పర్వము.

తే. గీ. సత్సభ యటన్న రం డనఁజాల నైతి
రల్లరి యొనర్చువారల కన్నలైతి
కార! ధీరులనై గడేకారిపదవి
కాస చేసితి రేమందుమయ్య మిమ్ము.

శా. నారం బన్నను గూపనీరమును, నెన్నం గప్ప లందెందు సం
చారంబుఁ జరిగించుచుఁ ఖ్యాతికటుల్ చాలఁ బ్రసంగించు నా
దూరావం బిడ నేర దేరికిని సంతోషంబు, నారాయణా
ఖ్యారూఢిఁ బ్రకటింతురే యకట! యే యూరావమో సేయుచుఁ.

ఉ. "పుట్టె నెటో స్వకాళ నిది పో దిఁక దోఁటకుఁ జేటు తెచ్చు నీ
చెట్టనెటింగి రక్ష నిడి శ్రేయము గూర్చుట మీకుఁ గీర్తి" యం
చెట్టులొ నేను జెప్పుటకు నెంచిన నల్లరిఁ జేసి నిందలన్
గట్టినయంత నే యశము గైకొన నేర్తురొకో యనామకుల్ !

† సీ. నాల్గుశాస్త్రముల నున్నతిగన్న వెంకటసుబ్బశాస్త్రుల వచశ్శ్రీతులకన్న
అశ్రాంతకవియు భాష్యాంతవేత్తయు నైన రంగార్య వాక్శ్రీసారంబుకన్న
సర్వశాస్త్రముల విజ్ఞత్వమ్ము గల వానమామలస్వామి సమ్మతులకన్న
మటియు నెందఱొమహామహులు మెచ్చియొసంగుజయపత్రికాసముదయముకన్న

తే. గీ. మిన్న యగునొక్కొ మీ వారియు చిన్నతనపు
శృంగభంగపు వ్రాఁతలు చెళ్ళపిళ్ళ
వెంకన యశమ్మునకు నివి వీసమేని
లోటు దెచ్చునె మీకు ఫల్గుతయె కాని. 480

శా. ఆయాపండితవర్గ మిచ్చు జయపత్రానీకముల్ వోయి మీ
దాయల్ మీరును వారియు కుచ్చితపు వ్రాఁతల్ బైటికేతెంచి "హీ
హీ !" యంచున్ ననుమీరునుంబలెనె యేరే నన్నఁ జూతున్; వృథా
హేయంబుల్ పచరించు మిమ్మడుగ నా కేలా ! యసద్వాదులన్."

చ. ఎటీఁగియు నిద్రవోవుజను నెవ్వఁడు మేల్కొనఁ జేయు ! వేంకటే
శ్వరుబలెఁ గొన్నికబ్బములు సల్పి వధానము లాచరించి కొం
డఱు బుధవర్యులన్ గని యనంతర మాతనితోడఁ బోరుసం
బరమున కీయకొన్న బుధవర్యులు మెత్తురు మీప్రయత్నమున్.

ఉ. మీర లుపాయశూన్యు లటు మేకులు చెక్కుచు శృంగభంగమున్
గాఱుగ వ్రాయఁవారె యది గాంచిన తోడన "క్రోధమూర్ఛితుల్
దూఱునకై దురుద్యమముతో నిది కూర్చి రిసీ !" యటంచు నే
మోఱకుఁడేని లో నొగులు మోసపువాసన గొట్టు నామమే.

మ. చరితన్ వ్రాయఁటొ ! దుఃఖమున్ దెలుపుటో! సత్యంబు వాక్రుచ్చుటో
గరితల్ వోలె గృహమ్మునన్ మడఁగి యీకాఱుల్ పరిసంగించుచో
ప్పరయన్ మాటికిఁ గాక కేవల మసూయామాత్రపర్యాప్త మై
విరసత్వమ్మును దెల్పుచున్న దిటువో ! విఖ్యాతి నార్జించుటల్.

---

† ఇందలి పండితుల ప్రశంసలు శతావధానసారమునఁ జూడఁదగు.

శా. తోలుంబొమ్మలయాటగా "నెవనినో దోకొంచు నేతెంతు మా
బాలు నీ నెదిరించెదే" యనిన నబ్బాలుం డెవం డంచు నే
వాలోచింపనె, వాఁడు నాయెదుటి కేలా వచ్చు? నామోము వాఁ
డేలా చూడఁగలాఁడు, నే నెఱుఁగనే యీ గారడీవేసముల్ !

* గీ. "రాను రప్పింపఁబని గానరా" దటంచు
ప్రాసి పఁకటించినట్టి యాభాలసుకవి
యితఁడు గాఁడొక్కొ రాసేల యిచ్చగించు
నల్లరికిఁ గాకయున్న నారయబుద్ధేంద్ర!

తే. గీ. అతని శక్తి మీశక్తియు నఖిలమెఱుఁగు
వాఁడ నీజన్మమంతయు వ్యవధి మీకు
సత్సభకు రండు నిల్వండు చాలు ; నోరు
మెదప నక్కఱలేదు మీచదువు తెలియు.

పీ. దాతృత్వమునఁగర్ణుదాఁటినా ఁడనుపేర్మి గాంచువాఁడు యశమ్మునించువాఁడు
అఖిలవిద్యలు చూతువని ప్రతిజ్ఞవహించి నెగడువాఁడు బుధాళి వొగడువాఁడు
తారతమ్య మెఱుంగఁ దగు పండితు ల్చేత మెలఁగువాఁడహితంబుతలఁగువాఁడు
విద్వాంసుఁడను పేరు విన్నంత నానంద మందువాఁ డాశీస్సు లొందువాఁడు

తే. గీ. రావు వెంకట శ్రీ సూర్యరాయవిభుని
ప్రోలఁ "జాల" మటంచు మీ బాలు రనక
యేని యామేటి యేటి కుపేక్ష సేయు
నారసి వచింపుమయ్య యో నారయార్య! 488

పీ. అచ్చులోఁ బొరఁబడ్డయక్కరమ్ముల నేరి దోషమ్ములను విజిగీషులార
భారతాదుల వాడఁబడినలక్ష్యము లెఱుంగక కుమ్మిలాడు మేటికవులార
ఎవరి నేతప్ప ట్టరలెనో యెఱుఁగక పత్రికల్ చెఱుచు సర్వజ్ఞులార
భానుపైనిఁ బరాగపటలిఁ జల్లఁగఁ జూచుప్రౌఢి చేకుతీనవిద్వాంసులార

తే. గీ. యింటఁ గూర్చుండి మీచిత్తమెట్లు వచ్చు
నట్లు గొప్పలు సెప్పికొం డంతెకాని
పత్రికలకు విమర్శనల్ పంపకుండు
మీరహస్యంబు బయలెక్కఁ జేలుకొనుఁడు.

---

* "రాను రప్పింపఁ బనిగానరాదుమాకు" అను పద్య మప్రస్తుత ప్రశం
సలో ముఖపత్రమందుఁ జూడఁదగు.

చ. అది చనుదెంచే * పాశుపత ! మందుఁ గృతఘ్నులున్ శతఘ్నులున్
బదునుచెడున్ మహామహుఁడు పార్థుఁడు మున్నది వాడె దాని కి
ప్పదనుదయించె గౌరవమహాహవ మిత్తటి నత్తమిల్లుట
గుదురుచుఁగాక యాశరము కూర్మిరగవీపటలావలేపముల్.

ఉ. ఇంటనె డాఁగి కృష్ణకవి యేవియొ ప్రుగ్గులు వెట్ట నేరినో
కొంటెల నంపి మీరలును గోల యవారిగఁ జేయఁజేయ నే
నొంటరి నేమిసేయఁగల "హూ" యిఁక లెండన నెట్టు లేతు మీ
దంటతనంబు లయ్యెడఁ గదా! ప్రకటింపవలెన్ మహోదయుల్.

ఉ. అల్లరికేమి యెట్టులనొ యజ్ఞతమై ఘటియింపవచ్చు మీ
యుల్లమె సాక్షిదాని, కడి యూరక పో దని లోన జంకి యే
కల్లలొ కొన్ని నించి యొకకబ్బము కూడన! దాని వెంటనే
వెల్లడిసేయుటా! యకట! పే రిఁక దానికి శృంగభంగమా!

చ. ఇది యిటులుండనిత్త మెటులేని యశమ్మును గోరు మీర లో
ప్పిదముగ నింటనుండ కెటు పిప్పిప్రసంగముగా శతఘ్నికన్
గుదిరిచినార లాపదును గోడు సమస్తము వెళ్లిఁగ్రక్కు మీ
కెదియును రాదు నిక్క మని యేర్పడఁ జేసెడి దానిపోకడల్.

ఉ. అందునఁ దాము లే మనెదరా, యది మీపుర మొప్పికోదు నే
నందకె పచ్చి మీ సలుపున్నల్లరి చల్లఁగ నోర్చినాఁడ మీ
రందుల నున్నసంగతి యథార్థముగాఁ గనిపెట్టినాఁడ మీ
నిందలకెల్ల సైఁచితి గణించితి నట్టియమూల్యతత్త్వముల్.

శా. శబ్దజ్ఞానము నాకె యున్నదియొ నిచ్చల్ మీకె తా నున్నదో
యబ్దంబుల్ మటి యెన్ని నాదుకడ శిష్యత్వంబు గావించుపై
శబ్దజ్ఞానము సుంత కల్గెడినొ యీసందర్భమే తెల్పు "హూ"
శబ్దజ్ఞానము పైపయిం గలదె! వాచాశూరతల్ కూడునే?

చ. "పలుకఁగవచ్చు నూ లొకటి వాగ్యుట శక్యము గా" దటన్న యీ
పలు కెపుడేని మీమదికి వచ్చెనె యూరక గేలిసేయు నా
ఫల మెదిరించెడిక్ గడచుప్రాజ్ఞత యుండినఁ గాచికొండు పే
రలుక వహించినట్టిఫల మందుఁడు యుక్తికిఁ జాల కుండినన్.

---

* "పాశుపతము" ఇది వారి శతఘ్నికిఁ బర్యుత్తరము.

ఉ. అల్లరిసేయ నేర్చిన కలార్థుల తో డిట సాఁగిరాదు వి
ద్యోల్లసనంబు గల్గ నుపయోగము సేకురు లేనిచోఁ గడుం
దల్లడపాటు పైఁబడు వృథా యొనరించిన వాగ్వ్యయంబు మి
మ్మెల్లవిధమ్ములన్ గడకు నింతకుఁ దెచ్చె లిఖింపుఁ డీపయిన్.

చ. ఒడలి బలమ్మునన్ గెలువ నూహయొనర్చితి రీరటంచు నా
యెడఁద నెటో గ్రహించితి సహించితి నాపయి మీరు శిష్యు లే
గడబిడఁ జేసినన్, దెలియఁగాఁ బడెనే యిపుడేని మీకు నా
యెడఁద తెఱంగు? పాండితి నొకించుక పాశుపతంబె తెల్పెడిన్.

తే. గీ. ఏకవచనప్రయోగాన నెక్కసక్కె
యనుగ "నీకు శబ్దజ్ఞాన మకట లేదు
కవిత యిఁక నెట్లు"లనుమాట జ్ఞప్తి యందుఁ
బెట్టుకొని యుత్తరమ్రాసి పెనఁగుఁడింక.

ఉ. వేంకటశాస్త్రినైపుణి వివేకు లెఱుంగనివారు కారు మీ
లెంకలు మీరుఁ దుల్యులని లేకియుఁ గూడ వచింపఁ డట్టిచో
లెంకల నంపి నన్ను నదలించెద రెంతటిసాహసమ్ము మీ
కంకఁగఁ జేసె దేవ్ర! డిపు డాతఁడె యడ్డెడుఁ గాక వీఁక మై.

తే. గీ. కూపకూర్మప్రసంగముల్ గూడవిచట
చప్పటలు గొట్టుటలు కొనసాఁగ విచట
పట్టిప్రల్లదములు పనకట్ట విచట
పాండితియు నైపుణియు సుంత వలయుఁ జుండి.

ఉ. వెంకటరామకృష్ణు లతివీరులు వాండ్రి నటుంట నిండు మీ
శంకల కుత్తరం బొసఁగి జాడ్యము వాపుట ప్రస్తుతంబుగా
వేంకటశాస్త్రి పూనె మును వేగిరపాటున నైచినట్టియా
అంకెలు సాఁగిరా విచట ప్రాఁతయనన్ బలిఁ గోరెడిం జుఁడీ.

చ. దయగలదేవుఁ డెట్టులో శతఘ్నిని ప్రాయఁగఁ జేసె మిమ్ము మీ
చెయి పచియించు మీచెయిది చెప్పకయే, జగ మక్కటాన నె
మ్మెయి గ్రహియించు వెంకయకు మీకును గర్లినవార, యూర ! యే
రియశము లేరి కబ్బెడు, పరించునె గీర్తులు తమ్ము తామయై!

చ. ఒడలిబలమ్మునన్ గెలుతు రొప్పితి, నందునఁ గూడఁ దిర్పతిన్
దడఁబడఁ గొట్టఁజాల రొకదద్దదదించకపట్టుఁ బట్టి నన్

గెడపుదు రట్టిపట్టులకుఁ గేవలవిద్యకు నేడకేడ ! యీ
వెడఁగుఁదనంపుఁద్రోపలు వివేకులు నేర్తురె కీర్తి నిత్తురే.

చ. ఇఁకఁ బ్రయతించి పాఱుపత మెట్టులో తీర్పిపికొనుండు దాన మీ
కకలుషమైన కీర్తి యగు నందుకుఁ జాలరయేని నన్ను మీ
రొకరె హసింపఁ బండితు 'లహో' యని యెల్లరు మిమ్ము నవ్వి 'హ
స్తికి నలదోమ యెక్క' డని తేల్తురు సారము బీర మేటికిఁ.

సీ. చర్ల నారాయణశాస్త్రియు నాకుండివ్యాసమూర్త్యాఖ్యమహాకవియును
అల్లపురాణపండానన్వయాభరణంబు మల్లయాఖ్యుఁడేంద్రతల్లజుఁడును
వెదకి తప్పులు నూప వెంకటరామకృష్ణకవీశ్వరుల్ కృతజ్ఞత్వనిధులు
వెంకటసూర్యరాడ్విభు నేలుబడి నుండి మానాటకమును సమ్మదముకల్మి

తే. గీ. పాడొనర్పఁ బ్రియత్నించి పంపినట్టి
యలశతఘ్ని జూచిన యనఘులెల్ల
మరల మా పాఱుపతమును దఱచిచూచి
గుణవివేచన మొనరింపఁ గోరువాఁడ.

*ఊ. "అంక మొకింత గల్గని మహాత్ముఁడు వ్యాసమనీషియుఁ నిరా
తంకుడు మల్లసూరియును దజ్ఞుఁడు యోగ్యుఁ డుదారుఁడైన శ్రీ
వెంకటసూర్యభూవిభుఁడు" ప్రేరకు లంచును వారిపద్దెమే
కొంకక తేల్చి నే నొకనిఁ గ్రొత్తగఁ జేర్చితిఁ జర్లచంద్రునిఁ.

ఊ. ఈయనయే ననుఁ మిగుల హేళనచేసిన బుద్ధిశాలి నా
రాయణశాస్త్రిగారి కెటులైనను జ్ఞానము గల్గనేని ల
జ్జాయతి నిట్టివాత లడుఁగంటు సటంచు మదిం దలంతు న
న్నాయన గేలిసేసినను నాయన కేను వచింతు నొప్పులఁ.

ఊ. తప్పొకఁ డాచరించితిరి దానిని గప్పికొనంగ నెన్నియో
తప్పు లొనర్చుచుంటిరి వృథా సుఁడి మీ రొనరించుయత్న మే
మెప్పెయు మిమ్ము మెచ్చఁడు 'నమోనమ' యంచు వచింపుఁ డెందుకీ
తప్పుడుతోగిన లెందుకుఁ గృతఘ్నశతఘ్నులలోనఁ దూఱుటల్. 509

ఊ. అంక మొకింత కల్గని మహాత్ముఁడు వ్యాస మనీషియుఁ నిరా। తంకుఁడు మల్లసూరియును, దాఁతలు సేమము చూచుచుండఁగా। వేంకటసూర్యరాయవృథి వీరమణుం డనుకూలుఁ డేలఁగా। వేంకటరామకృష్ణకవివీరులగారపుబిడ్డ కైతక॥ డ్డంకులు పల్కుపోటరులు డాఁగక లోఁగకయుండు నెట్లగున్॥

(కవిత 1911 సం॥ 10 సంచిక)

సీ. శృంగభంగమటంచుఁ జెలరేఁగి తప్పుదువార్తలు ప్రకటింప వచ్చుఁగాక
ఆటిముటిఁ బొరిఁబొరిఁ బురపురమై గురువరుని బుద్ధ్యుఁగఁ దిట్టవచ్చుఁగాక
చాలు మూలము లేక శబ్దార్థములు తప్పువట్టి పత్రికనింపవచ్చుఁగాక
చదువుకొంటినటంచుఁజక్కఁ బ్రాయముఁ దల్లిపై వసంతముచల్లవచ్చుఁగాక

గీ. 'హూ' యనఁగ వచ్చుఁగాక, యేమో యనంగ
వచ్చుఁగాక, రెండును వీడవచ్చుఁగాక
పైని మూటి జయింపఁగా వచ్చుఁగాక
పాశుపతమును ద్రిప్పఁగా వచ్చు నెట్లు !

ఉ. దిక్కుల నెల్ల నాత్మ గురుతేజము నింపి దివాకరుండు తి
ర్యక్కుల కందరాని గగనాంతరసౌధపుఁజందశాలపై
నెక్కుతటిఁ శతఘ్ని యొకఁ డిట్టులె రోజును రోజు ప్రేలు నే
తుక్కునొ మూర్ఖతుష్టికయి 'తుస్‌తుసు తుస్స'ని వెళ్లఁగఁజిక్కుఁజుఁ.

ఉ. పాశుపతాగ్నిహోత్రమున భగ్గున మండి వెలింగి బూదియై
రాశికి రాక దూళియుఁ బరస్పరమేళన లేమి బ్రుంగఁగా
నాశనమయ్యె దానికి వినాశనకాలము మూఁడి మున్నె మీ
యాశలతో శతఘ్ని; యిఁకనైన మేలొక్కని మేలొక్కనం దగుఁ

సీ. నాపల్లనే మీకు నామరూపమ్ములు వచ్చినమాట ధ్రువంబయేని
నాకున్నశక్తిలో మీ కున్నశక్తి యెన్నవవంతుగామి సత్యంబ యేని
కపటవర్తనులహృత్కాలుష్యములు భగవంతున కెఱుఁగంగ వచ్చునేని
పనిపాటులను వీడి పరులగుణాగుణములు నూచువా రిలఁ గలరయేని

తే. గీ. ఎందులకు నేను వార్ధియుట? యొల్లకల్ల
నిజములవి వానియంతనే నెగడు; నట్లు
కానినాఁ డేను గష్టించి కలదె ఫలము?
వ్రాసికొనుఁ డింక మీయిచ్ఛ వచ్చినట్లు.

15

ఉపసంహార పర్వము.

ఉ. ఊరక వాగ్రియు మంటి నొకయుత్తర మంతన నీదుపాండితీ
పారము నెల్ల జూపి తలవారలపై సభ యన్నచో గడే
కారులు వత్తురయ్య ! గుణగణ్యులు సేతురటయ్య యల్లరుల్ !
చోరులు త్రోవగాచునెడ శూరులో, వేఱొకపట్ల శూరులో !

తే. గీ. సభకు రాదగువారలు శాస్త్రవిదులు
కొంద ఱప్పారి నున్నారు కొంతవఱకు
వారి దెల్పియె యుంటి నవ్వారికొఱకె
చనవలసె సత్యసంధు లాఘనహృదయులు.

తే. గీ. తఱ్ఱులగు వారివారియుత్తరము లుండు
మెఱుగ కవ్వారి వేర్గూడ జెఱుపఁదలఁచి
తమకుటుంబమ్ములోఁ జేర్చి దబ్బఱలను
మనప్రబుద్ధులు ప్రకటించికొనిరి కంటె ?

* చ. చలపతిశాస్త్రివేరను రిజస్టరుపత్రిక నీవు పంప లో
పల దిగులంది యాతఁడు "కృపఁ క్షమియింపుఁడు త" ప్పటంచు వె
ల్వెలఁబడుచుఁ లిఖించి పయి వీరును నారును భీతి మాన్పి యె
గ్గులు లిఖియింప దాని పయిఁ గొండొక వ్రాలొనరించెఁ గంటివే.

గీ. "సత్యసందేశ" మఁట ! దానిఁజదివియుందు
వదియుఁ గవితయె ప్రకటించె నంతఁబోక
శృంగభంగమ్ముగూడఁ బ్రతికను జేర్చి
కొనిరి బయులయ్యె బాలురగుట్టు కంటె!

ఆ. వె. ఎవనిప్రాలొ చేసి యేడకో రమ్మని
వాగ్రియ నేల ? సభకు వచ్చుశక్తి
తమకుఁ గల్గియున్నఁ దమరెప్రాయఁగ రాదె
యింతమాత్ర మెఱుఁగదే ! జగంబు.

---

* ఈయనక్షమాపణ యుత్తరము 79 వ పుటలోఁ జూడఁదగు.

ఉ. ఇంతటిబుద్ధిమంతు లని యిప్పటికేనియు నీకుఁ జక్కఁగా
సుంత యెఱుంగఁగాఁ బడెనె కుంతలచేతలు పత్రిక సుధీ
కాంతులు గొంచుఁ దే ! తమకుఁగా లిఖియించిన పాడువార్తగా
నెంతురు లోకు లం చెఱుఁగ రేమన వచ్చెడి వారిచెయ్వులఁ !

ఉ. ఏదియొ గిల్కుచుందు రది యెవ్వరొ మెచ్చుచునుండ్రు వీరికిఁ
లేదు సుబుద్ధి వారలకు లే దది యంతకుమున్నె, మద్యశ
శ్శ్రీదరి కేగ నీదుడుకుచేఁతల కేమధికార ? మెట్లొ వా
పోదురుగాక యీ చెనఁటి పోకలు లోకులు విశ్వసింతురే.

చ. ఎఱుఁగని వారి వార్తలకు నేపియు నుత్తర ముండఁబోదు స
ద్గురుపదపంకజమ్ములను గొల్వఁగ నేరక తప్పువార్తలఁ
బురపుర నింపి పత్రికలు పుచ్చెడిశిష్యుల సైఁపుమయ్య కాఁ
కరపురిలోని పెద్దల మొగమ్ములనైనను జూచి శ్రీపతీ.

ఉ. శ్రీపతి వీవు నీకవిత సీత విశుద్ధచరిత్ర; యీ పె కే
ట్లో పనిఁబూని యెవ్వరొ జడుల్ దొసఁగుల్ పొసగింప నెంచఁ ద
ద్వ్యాప్తి నాఁగఁగా మొదట వా రెవరో యెఱుఁగంగఁ గోరి నే
నాపురి కేగితిం దెలియ నయ్యె నొకింతన వారిపోకడల్.

ఉ. సీతనుజూచి రామునకుఁ జెప్పఁగఁబోయిన వాయుసూతి తా
నాతఱి నయ్యశోకవనమం దొనరించినకృత్య మేమి ! యీ
దూతమనమ్మునం దపుడు తోఁచినయూహయె నాకుఁ దోఁచెఁ బ్ర
ఖ్యాతికి మూల మైన నగుఁగాక మఱొం డగుఁగాక శ్రీపతీ.

ఉ. పట్టిరి కొట్టి రయ్యనిలుపట్టిని బిట్టుగ సోకుముందఱఁ
బెట్టిరి తోక కాల్చిరి బిభీషికలఁ గవఁజేసిరిన్ని యుఁ
బెట్టిదముల్ సహించి యల వీరుఁడు గుట్టు నెఱుంగి రాఁడె ? యీ
పట్టునితోఁగవఁ బట్టితి యథార్థ మెఱింగితి నెట్లొ వచ్చితిన్.

క. దొంగ గతి తప్పఁ దనకు స
భం గెలు పిఁక లేక "శృంగభంగ" మనుచు వ్రా
సెం గృష్ణుఁడు మఱికొందఱు
వెంగలులఁ జేర్చికొని వివేక మెడలఁగఁ.

క. వెంకటరామయ తా నీ
పంకమ్మునఁగలఁడొ లేఁడొ వాఁడిన సతఁడు ముఁ
గొంకక కోకిలకాకము
పంకిలచిత్తులకుఁ గలవె భయభక్తు లిలఁ.

* క. గురుదక్షిణ యిడఁ గాదె శి
వరామకవి నీకు నూటపదియాఱుల నో
తిరుపతిశాస్త్రి! యిఁకఁడిడు
గురుదక్షిణ నేల యందుకొనఁ దగదొకొక్కఁ!

గద్య

ఇది శ్రీ ..... తిరుపతి వేంకటేశ్వర ప్రణీతంబగు
గీరతామ్నాయమ్మున నధికప్రసంగదమనమను
ప్రథమభాగము సంపూర్ణము.

---

* (తెనాలి శతావధాన పీఠికనుండి)

అవధానిగారి కొసఁగఁబడిన బహుమానము (రు 116—0—0) లును బ్రహ్మ సభవా రొసంగిన సత్కారము (రు 25—0—0) లును అవధానిగారు తమకుఁ గల భక్తి విశ్వాసములు వెలువడునటుల బ్రహ్మశ్రీ తిరుపతిశాస్త్రి గారికి సమర్పించిరి. గురువులయెడ శిష్యుఁడిట్లేకదా పరివర్తింపవలయును.....

ఇట్లు విద్వజ్జన విధేయులు
పరిభల వీరరాఘవులు.
పెద్దిభట్ల లక్ష్మీనరసింహం.

తెనాలి,
28—12—11.

తప్పుల పట్టిక.

పుట.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
2	19	వంశ	నంశ
4	10	కుబోఁలె	కుఁబోలె
20	11	బ్రబద్ధు	బ్రబుద్ధు
25	15	లేనని	లేవని
27	15	నీముందరా	నీముందఱా
28	20	ఱంతె	ఱంతే
32	21	వచ్చెబై	వచ్చుఁబై
34	22	యజ్ఞాము	యజ్ఞానము
36	2	జూడం	జాడం
,,	24	చెచ్చి	దెచ్చి
42	4	టేని	టేవి
,,	18	యువ్నది	యున్నది
55	2	పరత్వ	పర్వత
57	22	తెలుఁపు	తెలుపు
82	11	తాగ్రియము	తాప్రియము
,,	16	భోరనఱ	బోరనఱ
83	5	పదఁప	పదప
84	5	డిజన	డితజన
94	14	ధట్టుఁడ	దట్టుఁడ
99	8	గుమ్మడు	గుమ్మడి
102	19	బుధ	బుధ
103	15	పండితుల	పండితులు
104	18	నందకె	నందుకె
107	7	మూటి	మూఁటి
109	14	పొసగింప	పొసఁగింప

గీర్తన

(కరదీపిక)

1

ఉపోద్ఘాతము

చదువరులారా!

గీరతపర్వమభాగము చదివి యుంటిరికదా, సర్వవిషయములును నూత్నపాత్రయముగా నండే గతార్థము లగుటచే నిప్పుడు ప్రకటించు ద్వితీయభాగమున గాని, ప్రకటింపఁబోవు తృతీయభాగమునఁ గాని తెలియఁదగు విశేషాంశము లంతగా నుండవు. ఎన్నాళ్ళు చదివినను నాయా యీగర్వభాగములయందు—

(1) శిష్యుఁడు గురుద్రోహముచేయుట తప్పు. (2) అందులో నీ శిష్యుఁడు వత్సరములకొలఁది చదివిన శిష్యుఁడు గాని వేఱొక విధమగువాఁడు కాఁడు. (3) పైఁగా నితఁడు కృతఘ్నుఁడగుటతోఁ జాలింపక వదరుఁబోతువాగ్ధతలు, అసత్యములు, అపవాదలు లోనగునవి పర్వకటించుట మొట్టమొదలే తప్పు.

అను నీయంశములు దక్క వక్తవ్యాంశము గానరాదు. గురువే దోషియో, లేక శిష్యుఁడే దోషియో మీకు మొదటిభాగమువలననే గతార్థమై యుంటచే దీనిపర్వకటన మంత యావశ్యకమని మాకును దోఁచలేదు గాని మొదటిభాగము నందు విస్తరభీతిచే వదలిన యంశములు కొండొక యుంటచే నయ్యవి యిందు ఖండించు మిషమీఁద గురుశిష్యధర్మములు కొన్ని సంగర్వహించి చూపుటకై దీనిని ముద్రించితిమి. 'అట్టహాసము' అనునది పర్వథమభాగమందే యించుక స్పృశించి వదలఁబడినది. పిమ్మట గుంటూరిసీమ పూర్వరంగము 45, 46, 47 వ పుటలలోఁ గొండొకదాని బండారము బయటఁబెట్టఁబడినది. ఇందుంగూడ నక్కడక్కడ దానింగూర్చి ప్రస్తావింపఁ బడినది. 'అట్టహాసమే' యనసేల, మాశిష్యులు వ్రాసెడి వ్రాఁతలెల్లఁ బరికించి చూచినచో—

(1) మాగుమువు పండితుఁడుగాఁడు. (2) పాత్రుఁడుగాఁడు.

అను నంశము సాధించుటకై పాటుపడుటదక్క వేఱొక్కటిగానరాదు. ఇందులకు వారు చూపుప్రమాణములో, పేరు దాఁచికొని తోఁచిన ప్రల్లదము లెల్ల వ్యయపఱచిన తప్పుల వ్రాఁతలు. ఆవాగ్ధతలవలననే గీరత పర్వథమ

II

భాగము నిస్సార మనియో నిరుపయోగమనియో గూడ లిఖించి సంతసించుచుం డిరి. ఆవాగీతల తత్త్వము లోక మెల్ల నెఱుంగును. మాశిష్య లంతకుమున్నే యెఱుఁగుదురు. ఎటీఁగియును వానివలన మాకేదియో న్యూనత కలుగు ననియు నంతలోఁ దమ గురుత్వముకూడఁ బోవు ననియుం గాఁబోలును వీ రవి పట్టు కొని సాఁకు వేగిలాడుట!

"శ్లో॥ కతిపయదివయైఃక్షయంపర్యాయా, త్కనకగిరిఃకృతవాసరాపసానఃఇతిముటముపయాతి చక్రవాకీ వితరణశాలిని వీరరుద్రదేవే.

(విద్యానాథకృతము)

"తుష్యతు దుర్జన" న్యాయమున నాయా యాతప్పుడువాగీతలెల్ల నిజములే యైనను దమ కవి సాయముగావు. అవి మాకుఁ గల యశమును బోఁగొట్టినఁ బోఁగొట్టుఁగాక. తమ గురుత్వము నెట్లు పోఁగొట్టగలవు ? కావున వీరు మమ్మ్ల దోషులనుగాఁ జేయుటకు వాగీయు వ్రాఁతలేమి, యందులకై వ్యయపఱచుచున్న ద్రవ్యపరిదాతల సౌమ్మేమి వమ్మేగాని లాభకారి గాదని వారి కిప్పటికేనిఁ దెలి సినచోఁ గొంత యుక్తముగా నుండును. నానాఁటికి వీరు మఱియును నట్టడవిని బడుచున్నట్లు వాగీతలవలనఁ దెలియవచ్చుచున్నది. మొదట గురుని కపాత్ర త్వము సాధించుటకు "గాకి" యని పదరఁ దొరఁకొనిరి.

"పక్షిణాం కాకీ చండాలీ" అనుటవలన నది యపాత్రత్వమునకు సాధకమే. ఇటీవలనో ? ఈ వేంకటేశ్వరుఁడే యా వేంకటేశ్వరుఁ డని యభేదాధ్యవసాయము చేసికొని పడఁదిట్ట నారంభించిరి. అతివిస్తర మెందులకు? ఏదో విధమునఁ దిట్టుట వీరి ముఖ్యోద్దేశము. ఏదోవిధమున నీతి గఱపుట మాముఖ్యోద్దేశము. వా రందులకును మే మిందులకును బాటుపడవలసిన దని భగవంతుఁడేర్పఱచియుంటచే నేవో వాగిసికొనుచుందుము. రసారసవిచారముతో మాకుఁ బని లేదు. కావునఁ జదువరులు మమ్మ్ల నిందింపకుందురుగాక....

పగ్రకృత మగు 'కోకిలకాకము'ను గూర్చియు, నింతకుమున్ను పగ్రచురించిన గీరత ప్రథమభాగముపై వారు పగ్రకటించిన శంకలనుగూర్చియుఁ గొండొక వాగిసి విరమించెదము. "కోకిలకాక" మన్యాపదేశముగదా, దానిని మీపై నేల పెట్టుకొంటిరి ? అని ప్రశ్న రావచ్చును. అందులకుఁ బగ్రథమభాగ పీఠికలో

III

మాశిష్యుల వ్రాఁతలనే బోధకములనుగాఁ జూపి యున్నారము. ఇందుఁగూడ గొండొక చూపెదము.

(కవితలోని పరిభాకరపరామర్శమునుండి)

చ॥ .....మీగురులకుఁ దెల్లమే,.....మాగురులశ క్తి.....కుండిలు బద్ద శ క్తి.....డెబ్బఁదినుకాకియె కాక నినుంగెఱుంగునే॥

ఈ పద్యము 41 వ పుట మొదలుకొని యుదాహరించిన వేటూరి ప్రభాకరశాస్త్రి సతీర్థ్యసంపార్థన పద్యముల కిచ్చిన ప్రత్యుత్తరములోనిది. అతఁడు గురువును గాకి యని వ్రాయుట తప్పని మందలించిన పైని వ్రాసిన వ్రాఁతలో మరల నదే పాటపాడుచు లేదని బొంక మొదలిడిన వీరి తెల్విని, వీరి ధైర్యాను కూల్యమును జదువరులే విచారించుకొందురుగాక. ఈ బొంకులను దమపేరితోఁ బ్రకటింపక శిష్యునిపేరఁ బ్రకటించుటవలనఁ దా మతని మందలింపున కుత్తర మీలేమి స్ఫుటమగుచున్నది. ఏశిష్యునేరనీ పల్లదములను వీరు పరిచురించిరో ఆశిష్యుఁడే యిటీవల "పాణిగృహీతాశ్వినానందశ్యంఖల" యను పేరితో 120 పుటలకు మించిన బూతుఁగూఁతలను వ్రాసి లోకుల స్తోత్రముల కర్హమైన గుణవంతుఁడు. అతనిపేరా పుత్తమునఁ జూడఁదగు. ఆతని శంకల కుత్తరములు "శృంఖలాతృణీకరణము" చదివిన విస్పష్టముగఁ దెలియఁగలవు. ఆబూతుల వ్రాతలు వెం॥ రా॥ ల యెఱుకమీఁదనే జరిగినదనుటకు సాక్షిభూతము లగు నంశములు బోలెఁడుకలవు. అవిగూడ నన్యత్ర చూడవలయును. మఱియుఁ బ్రకృతమగు "ప్రభాకర పరామర్శము"నుండియె నుటికొన్ని యసందర్భప్రలాప ములను జూపుచున్నారము.

"మ॥...వ్రాయఁగ నాయంబె సతీర్థ్యులంచు ... కొద్దిగ శ్రీరామకవీం ద్రుఁ డొక్కరుఁడె విద్దెన్నెఱ్ఱె...యిర్వురఁ బిలిచెడే.

ప్రభాకరశాస్త్రి "సతీర్థ్యులార" అని వెం॥ రా॥ ల నిరువురను బిల్చుట తప్పఁట ! ఈతప్పిట్లు సమర్థింపఁబడుఁగాక. ఏండ్లకోలఁది వెంకటరామయ్య శిష్యుఁడు. రెండవయతఁడో? కొన్నాళ్ళు మాత్రము శిష్యుఁడు. దీనింగూర్చి భారవిమహాకావ్యములోని ద్వితీయసర్గమును, రామకృష్ణశాస్త్రి తండ్రిగారగు వృద్ధులు, బ్రి॥శ్రీ॥ రామచంద్రశాస్త్రిలవారును సాక్షులగుదురుగాక. మఱియు నీవిషయము 60 వ పుటలోని యుత్తరములోని 5, 6, 7,వ పంక్తులవలనఁ గూడఁ

మధునాపంతుల వంశకర్తలు —

IV

దెలిసికొనవచ్చును, అయుత్తరము రామకృష్ణశాస్త్రి పినతండ్రికుమారుడు వ్రాసినదే, అగుఁగాక. అతఁడుగూడ వేంకటశాస్త్రికే దగ్గఱబంధువని రామకృష్ణ శాస్త్రి యపలాపింపక మానఁడు. ఇట్టి యపలాపమునకు రోసి యొక రిట్లు వ్రాసిరి.

(1912 సం॥ సెప్టెంబరు అభినవసరస్వతినుండి)

ఓకృష్ణకవిగారూ! మీరు గీరతవిమర్శనమని వ్రాయుచు నందు నన్ను మీకిరువురకు సరిపడిన బందుగుడననియు మీకు గల్గిన తంపియంతయు పెట్టిన వాడను నేననియు, నుడివితిరి. అసత్యములేయాడ గంకణము గట్టికొనిన మీకిది యొక వ్యత్యాసముగ దోపకున్నను నాకు గడుగడు నసహ్యముగ నుండుటచే లోకులెఱుంగుటకై నాసత్యమును జెప్పుచున్నాఁడను. అది మీరును గ్రహింతురుగాత. నేను మీకే సమీపబంధువుడగాని బ్ర॥ శ్రీ॥ వెంకటశాస్త్రులు శతావధానిగారికి అంత బంధువుడగాను మీవాదసారస్యమునకై మీరు వేరుగా చెప్పునప్పటికి మనబాంధవ్య మెఱుంగువారెవ్వరు నొప్పరు.....

పల్లెపాలెం.

M. V. Subba Row, 16-8-12.

ఈయపలాపములను గూర్చి గ్రంథములో నచ్చటచ్చటఁ గొండొక చర్చింపఁబడుచునే యుండును. ఇది యిటులుండుఁగాక. అతఁడు 'సంప్రార్థనము' అని వ్రాయుటవలననే కొంతవఱకు యోగ్యత స్ఫుటమగుచున్నది. దానివలన వచ్చు దుర్ధ్వని నివారింత మన్నను నివారింపఁబడదు. అది యటులుండె, దాని నిండఁ దిట్లు శరపరంపరగా నున్నవి.

(1) ఉ॥...కోకిలకాకము వెల్లడించుటల్, మంకుతనంబటంచుఁ బలుమాఱికిలించితిరి... (2) చ॥...ఛాత్రుడ వెంకరామకృష్ణ ధీవరులకటంచు మొక్కుఁడు॥ (ఇట్టివనేకములు.)

ప్రభాకరశాస్త్రి 'మీ యడుగుల్ మ్రొక్కి' అని వ్రాసినది చాలదఁట! పైఁగా 'ఛాత్రుఁడ' ననవలె నఁట!

"చ॥...రామకవివీరుఁడె నీకు సతీర్థ్యుడైనచోఁ దిరుపతిశాస్త్రిగారును సతీర్థ్యులె"

తిరుపతిశాస్త్రి వెంకటశాస్త్రి వద్దఁ జదివిన దేదియును లేదు. అట్లే వెంకటరామయ్యకూడ నని శిష్యుని వ్రాలుతోఁ బ్రికటించు మా శిష్యులసాహస

V

మును లోకమే పరికించుఁగాక. తిరుపతిశాస్త్రి వెంకటశాస్త్రియందు గురుత్వ
మును జూపుటకుఁ గారణము, అతనికంటె నితఁడు ముందుగాఁ గవనము రచించు
వలవాటు గల్గిన వాఁడగుటచే నే కందపద్యలక్షణమునో యే యొక నిముషమందో
యితనివలనఁ దెలిసికొనుటతప్ప వేఱుగాదు. ఇఁక వెంకటరామశాస్త్రికిఁ గల
యావద్గురుత్వములో నెన్ని పంతులలోనో యొక పంతుమాత్ర మితరులదియుఁ
దక్కినదెల్ల వెంకటశాస్త్రిదియు నగుటకు భగవంతుఁడే సాక్షి కాఁగలఁడు.
దీనింగూర్చి మూడవభాగములో విస్తరింపఁదలచి యిందు సూత్రముమాత్రము
వ్రాసి విరమింపఁబడుచున్నది. అపస్తుత ప్రశంసలో మూడుమాసము లని
కృష్ణకవి వ్రాసినను, కోకిలకాకములో 'చాలఁగాలము విసివి' అని యిరువుర
చేవ్రాళ్లతోఁబ్రకటించి యున్నారు. "చాలఁగాల" మనఁగా, మూడుమా స
ములే యని పోట్లాడుదురా?అయినచో 'స్త్రీపర్త్యయాంతము కౌముది' చదువుట
పాసఁగదు, ఎక్కువ బుద్ధిమంతులకు మూడుమాసములలోనే స్త్రీపర్త్యయాంతము
కావచ్చునని వాదమునకు దిగినను నిలువదు. మూడుమాసములు శుశ్రూషచేసెను,
మాసము 1కి నధ్యాయములు 10 దినములు. అదిగాక మధ్యమధ్య నైమిత్తికములు
గొన్ని యుండును. అవి యెల్లఁబోద్రోసినచో షుమారు 45 దినములు చదివినట్లు
తేలును. ఆ దినములలోనే స్త్రీప్రత్యయాంతము చదువుటకు నైయాకరణు
లెవ్వరును నొప్పరు, పైగా నా నలుబదియైదు దినములేని పాఠము జరుగుటకు:—

"తా నెప్పుడుఁ బొట్టకూటికొఱకే తిరుగాడుమనుంట నేమియుం
జెప్పదు కాకి కోయిలకు", (కోకిలకాకము)

అను వారి వాక్యమొప్పికొనదు. కావున విమర్శించుచో మాశిష్యులు
వ్రాయువ్రాఁతలెల్ల నింతసారము కలవి, వారియదృష్టము మంచిది, కావున
వారికి గురుదూషణ, దేవదూషణ 'అన్యతోక్తులు' ఇక నేమి కావలెను? కలియుగ
మునకుఁ గావలసిన సామగ్రి యంతయుఁ దటస్థించినది. 'దానితో' బోలెడు
గ్రంథమును వ్రాయుచున్నారు, వ్రాయఁగలరు. ప్రతి గ్రంథమును నిట్లు
విమర్శించి నిగ్గు తేల్చువారెవరు? ఎవరికిఁ గావలెను ? స్థూలదృష్టిచేఁ దిలకించు
వారో, "కాఁబోలును" అని యనుకొందురు. ఇది యిటులుండె, "పరా మ
ర్శము" నుండి యిఁక నొకమూట నుదాహరించి దానిసారమును దెల్పి పదలుచు
న్నారము.

VI

"సీ॥ దయమీఱి నైషధాంతము కావ్యములు చెప్పి సాహిత్యయుతునిగాఁ జల్పినాఁడు"

వెంకటశాస్త్రికి శ్రీశ్రీపాదకృష్ణమూర్తిశాస్త్రులుగారు నైషధాంతము కావ్యములు చెప్పిరనియుఁ గవిత్వము మొదలైనవి నేర్పిరనియు వారియెడల వెంకటశాస్త్రి కృతఘ్నుఁడయ్యెననియుఁ బైపద్యమునందలి సారము, శ్రీకృష్ణమూర్తిశాస్త్రులవారివద్ద వెంకటశాస్త్రి చేసిన విద్యాభ్యాసాదికము నీకిర్రింది పద్యములవలనఁ దెలిసికొనఁగోరెదము.

చ॥ కదలి యనంతరం బచోటు కాటపరంబు నొక్కపల్లె కింపొంద వగనేగ..." (జాతకచర్యనుండి)

కాటవరమనునది శిర్రిశాస్త్రులవారి నివాసస్థానము. శ్రీవాణీవలఁ జాలకాలముకిర్రిందట రాజమండ్రి ప్రవేశించిరి.—

తే. గీ. అచట శిర్రిపాదవంశజుఁ డనఘమూర్తి, కృష్ణమూర్త్యాఖ్య సుకవి వరేణ్య నొద్ద, మొదలిడి కుమార సంభవమునను రెండు, సర్గలుపఠించె మూడు మాసములకెలమి" ... తే॥ గీ॥ గురువుఁ దత్సహపాఠియుఁ గూడితఱుచు, నాడు చుందురు చదరంగ మట్టియెడల, లక్షణంబెట్టు లట్ల తల్లక్షణంబు, నితఁడు గర్రిహాయించె నాదరమెసకమెసఁగ ... తే. గీ. అంత మేఘసందేశకావ్యమును మొదలుపెట్టి చదువుచు నున్నంత విఘ్నకార, ణం బుదయమందెఁ దత్సహపాఠిరూపఁబు దెలియఁ బఱచెద..." చ॥... గురునింతి మృతిఁగనె నాత్మదేహమం, దొదవె నొకించుకంత జ్వరయోగము, ... గురునికిఁ దచియించి యానమాఖ్య పురమునంజనెఁ దల్లిని దండ్రినింగనఁ"... (జాతకచర్యనుండి)

నైషధము శ్రీశాస్త్రులవారిపద్ధనే కాదు, మఱియొకరి యొద్దఁగూడ నిప్పటికిని వెంకటశాస్త్రి చదువనే లేదు. ఇంక ముందు చదువవలసియుండును, ఆయీయంశములకు శిర్రి శాస్త్రులవారే సాక్షులు, శిర్రిశాస్త్రులవారు వెంకటశాస్త్రిని గృతఘ్నుఁడనియందురో, యే మందురో 48 వ పుట. 12 వ పంక్తిలోని గాదే జగన్నాథస్వామిగారి పద్యములోఁ జూడఁ గోరెదము, గీరతప్రథమభాగమున 35 వ పుటలోని సీసపద్యమునఁగూడ శ్రీశాస్త్రులవారి విషయము కొంతకలదు. చదువఁగోరెదము, అథవా, శిర్రిశాస్త్రులవారికి వెంకటశాస్త్రి కృతజ్ఞుఁడు గాఁడు. అంతమాత్రమునఁ దమకేమి లాభము? అతఁడే రౌరవాదినరకముల కగ్గమై పోవుఁగాక, అతనిత్రోవ నింద్య మని యెఱిఁగియు వీరేల పట్టవలెను ?

VII

'యూన్యస్మాకగ్ం సుచరితాని' తానిత్వయోపాస్యాని. నో ఇతరాణి.

అని చెప్పినవేదవాక్య మేరెఱుఁగనిది! అతనిమంచిని గ్రహించినచోఁ బమ్మ్ర లోకము మెచ్చును గాని యందులకుఁ బరాఙ్ముఖులై యతని చెడ్డను గ్రహించినఫలమేమి, ఇది యిటులుండుఁగాక, ఇఁక వీరి గీరతవిమర్శనపు శైలి నించుక ప్రదర్శింతము.

'గీరత' శబ్దము సాధువు కా దని కొంత చర్చ వ్రాసి దూషించిరి, అది పండితులు చేయవలసినది కాని జ్ఞానలవదుర్విదగ్ధులెల్ల దానికి నధికారులు కారు. వీరు జ్ఞానలవదుర్విదగ్ధు లనునంశమునకు వారి "శతఘ్ని"యే మొదటిసాక్షి, ఈవిషయమును దెలిసికొనఁగోరువారు పాశుపతమును జదువఁ గోరెదము, పాశుపతమే యక్క-అలేదు. వీరొక కవితాపత్రికలో నెవరో మేజస్ట్రీటుగారు కాళిదాసకృతమగు "శృంగారతిలకమును" దెలిఁగించిరని వ్రాయుచు వారి పద్దెములను మెచ్చుటకుఁగా మా 'రసికానందమును' దెగఁ దిట్టి మొదలిడి కొన్ని పత్రికలు దానితోడనే నించి కాలక్షేపము చేసిరి, అందెనొ్న యసంగత ప్రలాపములను వావిడిచిరి, దిఙ్మాత్ర ముదాహరించుచున్నారము.

ఉ॥ రాతిరి మబ్బుచేతఁ దిమిరమ్మధికమ్మగ నుండె, వ్యాప్తిమై। నాతత కష్టుఁడై పతిరయమ్మ్రాన నిద్దురవోయె దొంగ లీ। రాతిరి యూరుచొచ్చిరి కరమ్మ్రను బాలనుగాన నెంతయుఁ। భీతిలుచున్నదాన నిఁక వేగమె నిద్దురమాను పాంథుఁడా! (రసికానందము)

పైపద్యమును విమర్శించుచు నందు "రాతిరి" అనుపదము రెండుసార్లు వాడుట తప్పని వెక్కిరింపఁ జొచ్చిరి

"వసంతతిలకము, ఈ బాలుఁ నెత్తికొని యింటికిఁ జన్ననన్నఁ, నాబంధులందఱు మనంబున నేమినారే, ఈబాలు సూర్యనిభు నిట్టులపెట్టిపోవంగా, బుద్ధి పుట్టదని కన్య మనంబులోనఁ"— భారత - ఆది - ౫౫

దీనింబట్టి యట్లు వాడుట భారతసమ్మతమని స్ఫుట మగుచున్నది. ఇంత స్వల్పవిషయమును గనిపెట్టిన వీరు పెద్దపెద్ద విషయములలోనికి దిగట "ఊట్టికి గురలేనియమ్మ స్వర్గమునకెగురుట"పంటిది. గాన వీరివిద్యావిషయక మగుశంకలకిట నుత్తరము లిచ్చుటకుఁ బ్రారంభించి కొన్నిపుటలు వమ్మొనర్పఁ దొరఁకొనము. అదిగాక గీరతమువలనఁ దమ నెత్తినిబడు నంశములేవియో వానిని

ఖండించుకొనుటకన్న శబ్దవిచారమేమి ముఖ్యము? కృతఘ్నత్వమును గాని యసత్యతత్పరత్వమును గాని లేకుండఁ గాపాడుకొనఁ బ్రయత్నించ వలయునే కాని యా శబ్దము బాగులేదు, అందలి యుత్తరములు వ్రాసినవారు 'తి॥ వెం॥ కవులకు బందుగులు' మఱియుఁ 'గొందఱు స్నేహితులు' లోనగునపలాపములవలన ఫలమేమి? ఒక రిద్దఱు మూగురు లేక నలుగురైదుగురు వెం॥ శాస్త్రికి బందుగులే యగుదురుగాఁ, వారు వ్రాసినవాక్యములలో నున్నవిశేషమేమి? వెంకటశాస్త్రికిఁ బిచ్చియెత్తిన దని యెవరేని పరిహరము చేసినప్పుడు దానింగూర్చి క్షేమసమాచారము తెలిసికొనుటకు వాకియువారు బందుగులు కాఁగూడదా? అంతమాత్రమున నందలి యుత్తరములెల్ల బందుగులవియు స్నేహితులవియు నని బొంకినఁబోవునా? మఱికొన్ని "తమంతఁదామే కల్పించినవి" యని కూడ వ్రాయ మొదలిడిరి. ఈ మాట కర్థమేమైనఁ గలదా? అట్లు కల్పించినచో నయ్యెవార లూరకుండుదురా? ఈ త్రోవ కొప్పరపుఁదోర్పవ, దీనింగూర్చి గుంటూరిసీమ, ఉత్తరరంగపీఠిక చూడఁదగు. యిట్టివే యనేకములు పల్లదములందుఁ గలవు. ద్వి॥ భాష్యం పుల్లకవి గారు వీరియందభిమానము కలవారా? కారా? ఆయన వ్రాసినయుత్తరము సీగుదుదక్షిణలోఁ బ్రచురించితిమి. 45 వ పుటలోఁ జూడఁదగు. ఆయనకు వీరియందుఁ గలయభిమానమును స్ఫుటీకరించుచున్నారము.

(కవితాపత్రికనుండి.)

క॥ శ్రీవేదమూర్తులైతగు, శ్రీవేదుల రామకృష్ణశేఖరునకుఁ దద్భవ్యకుఁ
డోలేట్యన్వయుఁ, డౌ వెంకటరామకవి సదంఘ్రిద్వయికిఁ ॥ం॥...మ॥ ఒకచో
ముద్దులు మూటఁ గట్టు నొకచో నొయ్యారముల్ నూపు నిం, కొకచో మంజుల
శయ్యాలందు నొకచో నుత్సాహముల్ పెంచు నిం, కొకచో నిండు నలంకియా
దులను; బ్రాజ్ఞుల్ సంతసింపంగఁ గొఁ, కక రాజిల్లెడు రామకృష్ణకవితా కళ్యా
ణలీలాగతుల్ ॥.....

యిట్లువిధేయుఁడు
ద్వి॥ పుల్లకవి, దుర్గాడ. 22-9-1910.

ఈయన కట్లు మన మేల విడిగి పోవలెనో యోజింపుఁడు. తా మొనర్చు దురుద్యమదుష్పరి సంగాదికములు తల్లివెనుకఁ దల్లి యనఁదగిన పెద్దతల్లిలోనగు వారికే రుచింపనియుప్పు డితర బంధువ్రజ కెట్లురుచించును, ధర్మబంధుత్వాదిక ము ననుసరించునది కాదుగదా. ఈ పుల్లకవిగారువెం॥రా॥ల భావిప్రయత్నమును గూర్చి యిట్లు వ్రాయుచున్నారు.

IX

.....తే॥ గీ॥ గీరతమ్ము విమర్శించు గిట్రిదొకటి, వెలువడుచునున్నయది దాని
పేనుకనుండి, నిజవిశేషమ్ములను గని నెగడవచ్చు...కుకవి కాండ వేదండఖండ
విఖండనాధ్వ్య.

30-7-13

ద్విభాష్యం పుల్లకవి,
గోదావరి డి॥ పిఠాపురం, డి॥ దుర్గాడ.

ఇది యిటులుండె, మాశిష్యుని పెద్దతల్లులిరువురు. వీరు కడు ధర్మతత్పరు రాండ్రని మాబంధువులెల్ల నెఱుఁగుదురు. ఆ యిరువురలో నొకరి హృదయము పరికృతవిషయమున నసంతుష్టమని కనిపెట్టఁబడినది. అందులకు సూచకమగు లేఖ 78 వ పుటలోఁ గలదు. అది వారి సౌహార్దమునే తెల్పునుగాని తక్కిన విషయములను దెల్పదు. దానింబట్టి తక్కినయంశము లెఱుఁగుదురుగాక. దానిని వ్రాసిన కాఁకరపర్తి నారాయణమూర్తి మాశిష్యునికిఁ బెదతల్లి కుమారుఁడని యెఱుఁగఁదగు. వేఱొక పెదతల్లిగా రీతని ప్రకృతోద్యమమునకు మొదలే సమ్మతింపరు గాని ఆవిషయమున మేమిట వ్రాయ నాధారములు లేవు. ఆధారమే యక్కఱలేదునుఁడీ, ఏమాత్రమేని మనస్సునువది యొకటి యుండెనేని కృతఘ్నత్వ దోషము నది యెవ్వరినిగాని సంతసింపనీయదు; కాన వారు వీ రనఁజేల, మాశిష్యుఁడు కృతఘ్నుఁడేయగునేని యితఁడొనర్చుపనులు మనుజజన్మమెత్తిన యేరికిఁగాని యసహ్యములు గాకపోవని చెప్ప సాహసించుచున్నారము. అది యటులుండె.

(1913 సం॥ అగస్టు 27 వ తేదీ ఆంధ్రపత్రికనుండి)

ఆంధ్ర చంపూభారతము.

ఈగ్రంథమిపుడు కవితాపత్రికయందు ముద్రితమైనది. పిఠాపురసంస్థాన కవులగు రామకృష్ణకవి లీగ్రంథమును సాదరంబున తమ కవితలో పరిచురించుటయే గ్రంథోత్కృష్టత చాటుచున్నది..... (తిరుమలవెంకటరమణకవులు)

పైపంక్తులవలన నాకవులకు వెం॥ రా॥ లయందుఁ గొండొక ప్రేమకలదని విస్పష్టమే. వీరు మాకడకంపిన పద్యములను 48 వ పుటలో ముద్రించి యుంటిమి. వీరి కృతఘ్నతాచరణ విషయమున వారికిం గల యేవము నవి పూర్తిగా వెల్లడించెడిని. సారమేమనఁగా వీరి వాక్పారుష్యాదికమును బట్టి బంధుపులేమి లోకులేమి వీరిని మందలించు తలఁపు గలవారగుచున్నారు. త్రోవలేక వారిని వీరు మాకు మిత్రులుగ నపలాపించి తన్మూలమునఁ దమకు శత్రుత్వమును సాధింపఁజూచుచున్నారు.

X

(కవికర్ణరసాయనమునుండి)

క. కాకేమి తన్ను దిట్టెనె?, కోకిల తన్నేమి ధనము కొకొమ్మనెనే
లోకము పగ యగు పరుసని, వాకున జుట్ట మగు మధురవాక్యము కలిమిన్.

మాశిష్యుల ప్రకృతస్థితి పైపద్యమును జ్ఞప్తికి దెచ్చుచున్నది. మొదట దా మవలంబించిన పికత్వమే కాకత్వముగా బరిణమించుచున్నది. దానిని వారింప నెవరితరము? ఇతరకారణములచే శత్రువులగువా రిట్టిపట్టుల నేవేని యవకతవకలు తమ్మునుగూర్చి వ్రాసినచో నవి తోసిపుచ్చియనగును గాని యట్టిది లవమును లేనివారు శత్రువులగుచుండగా వారించుట యెట్లు? ఈ విషయమును సమర్థింపదగు నంశములు పెక్కులున్నను దిఙ్మాత్రము సూచించి వదలితిమి. వీరికి గురుదోహ మనిన బెల్లమునుంగాదు. ఇది మాయెడలమాత్రమే యనుకొను చుంటిరేమో? అట్లుకాదు. సార్వత్రికము, దీనిని సూచించి వదలుచున్నారము.

"భగీరథశాస్త్రులుగారు, వీరు సత్తములు... యీయన యింజరములో నున్నప్పుడు భారద్వాజఘట్టములోని విశేషములు తెలిసికొనుటకై వెంకటరామ శాస్త్రిగా రాయన యొద్దకు వెళ్లినమాట సత్యమే"

ఇది కృష్ణకవివాక్కిత, చదువుకొనుటకు వెళ్లెనన్నచో బరువు దక్కుప యని యెంచి కాబోలు. "విశేషములు తెలిసికొనుట" కని వ్రాసి పాపపు బండి తోల మొదలిడినాడు. ఒకవిశేషము మాత్రమున్నది. కృష్ణకవివాక్కిత నాగఁ జాలకున్నను వెంకటరామయ్య తానుగూడ నిందుఁ జేవ్రాలు జేయకుండుటచేఁ గొండొక సంతసింపవలసియున్నది. ఈ గీరతవిమర్శన పరికరణమేమి, అట్టహాసమేమి, కృష్ణకవిగారి వాలుమాత్రమె కలవి యని చదువరు లెఱిఁగియే యున్నారు. ఆయనయొద్దకు విశేషములు తెల్పుటకై వెళ్లినట్లు లిఖించినను లిఖింపఁ గల సాహసి నుఁడీ కృష్ణకవి. అతని కసత్యమువలన లవమును భీతిలేదు. ఈయంశము శృంగభంగాదికము నలనఁ దెలిసికోవచ్చును. ఆతనికి దీటగువాఁడు చర చలపతి, అతఁడతని బావమఱఁది. అతనింగూర్చి వ్రాసినచో మాలేఖిని కెంతేని పనిగలుగఁ గలదు. "యతో వాచో నివర్తంతే" శ్లో॥ కథాపిఖలు... అశ్రేయసేయతః, పరికృతమనుసరామః, భగీరథశాస్త్రులవారి యొద్దఁ జదివి కొన్న సంగతి నొప్పికొన్నచో నావిద్యాభ్యసన కాలము ప్లవంగ సంవత్సరమగు టచేఁ దదనంతర భావియగు కీలకవత్సరములోనే వ్రాసికొన మొదలిడిన 'ఉభయ

XI

శాస్త్రిపరిపీణత్వము' బ్రితుకదు. ఇందునుగూర్చి గీరపరిథమభాగపీఠిక13, 14 పుటలలోఁ గొన్ని పంక్తులు చదువఁగోరెదము. దానిని బ్రితికింపవలయు ననిభగీరథశాస్త్రిలవారి శిష్యత్వమును బృచ్ఛకత్వముగా మాకృష్ణసుకవి యపలాపింపఁ జొచ్చెను తన బావమఱఁది యగు చర్ల చలపతి పెద్ద పండితుఁడని లోకమునకుఁ దెలియునట్టి కృష్ణశాస్త్రి కొండొక యపలపించెను. ఆసోదెవలన నితనికిఁ బ్రియోజన మెంతయున్నది? 'శృంగభంగ' 'సత్యసందేశముల' కవిత్వము తనదికాదని లోకము విశ్వసించుటయే దానికి ఫలము. ఎన్నియని చూపుదును. ఇతఁడసత్యమునకుఁ బుట్టినిల్లు. భగవంతుఁడును, దజ్ఞులును ఇందులకు సాక్షులు. ఆచలపతి వ్రాఁత కీతఁ డిట్లు వ్యాఖ్యాన మొనర్చుచున్నాఁడు.

"వెంకటశాస్త్రిగారి బండారమెంతో కృష్ణకవి తేల్చుననియు, నాపిదప దిరుపతిశాస్త్రి వెంకటరామశాస్త్రులుగార్ల సంగతి చూచుకోవచ్చుననియు నందు గల యర్థము యథార్థమని ముమ్మాటికి వారు విశ్వసింతురుగాక."

("రాను రప్పింపఁ బనిగానరాదు మాకు")

అను నపరిస్తుత ప్రశంసావాక్యము నెఱుఁగనిలోకులు దప్ప నీవృథారావము నెవ్వరు విశ్వసింతురో.

ఈ॥ వేదుల రామకృష్ణులఁట ? వెంకననంట జయించునంట? యెం, దో ? దురితంపుబండి నొగిఁ దోలెడిసాహసమందు; నింక నెం, దో? దుడు కందివాసి పయిఁ గోపక మి న్నగునటఁదు, నింక నెం, దో? దెలియంగరాద యది యొక్కటియే సభ తేల్చఁగా వలెఁ"

అది యటులుండె, పాపము ! ఆచలపతి * క్షుమాపణవాసికొని నిర్దోషియగుటకుఁ బ్రయత్నింపఁగా మరల నాతని నితఁడు దోషదూషితుని జేయఁజొచ్చెను జూచితిరా !

---

* క్షుమాపణ. ఇది నిందర్గార్హ్యమని వెం॥ రా॥ లశతఘ్ని, శ్లో॥ క్షుమాపణైకపదయోఃపదయోఃపతతిపీడయే (రసగంగాధరము) ఇందులకుఁ బాశుపత ముకూడఁ జూడఁబగు. ఆయీసమర్థనమెల్ల 'గుజినీపుస్తక'ములలోని పొరపాటులవలన నైనట్లు వావిడుచు మాశిష్యులను సభాస్థానమునకు రప్పించువారిక్కాలమ్మున లేకుండుట కడు విచార్యము. అప్పుడుగదా నిగుతేలుమ.

XII

"చర్ల వెంకటాచలపతిశాస్త్రి, యను నతఁడు నాకు బావమఱందియే... యితఁడు వ్రాసినట్లుగా వెం॥ శాస్త్రిగారి ప్రోత్సాహముచే నచ్చటి విద్యార్థులలో నెవ్వరో వ్రాసిరి."

వెంకటశాస్త్రిగారి పోత్సాహ మఁట, దానిపై నచటి విద్యార్థి లెవరో వ్రాసిరఁట! ('పృష్టతాడనాద్దంతభంగః') అన్నట్లిట్లు వాయు నీతనిఁ దజ్జులు మందలింపకుండుట కడు నయశస్కరము. తక్కిన యసత్యములును బ్రగల్భములును నటులుంతము. ఈవిషయముసేని ధుర్వినఁజుటకు నితఁడు సత్సభలో మాయెదుటికి రాఁగలఁడేమో మా చదువరు లడిగి తెలిసికొందురుగాక యని హెచ్చరించుచున్నారము. అక్షమాపణ చలపతి పేరితో నితరులే వ్రాసినచో వారిని శిక్షింపఁ జేయుట యుక్తముకదా? నేఁడు చలపతిపేర నిట్లు సృష్టించిన వారు మఱియొకప్పుడు రామకృష్ణులపేరనే వేఱొక క్షమాపణనుగాని, నోటును గాని మఱియొకటిగాని సృష్టింపవచ్చునుగదా? కావున నిట్టిపట్టుల నౌదాసీన్య ముచితముకాదని కృష్ణకవికిఁ దెలుపుదురని చదువరులను మఱిమఱి హెచ్చరించుచున్నారము. ఇట్లే 'ముఖమస్తీతి' వక్తవ్యముగాఁ గొంత సోదె వెళ్లఁబెట్టెను. దానినెల్ల నూఁచకోఁతగా ఖండించినఁ బ్రయోజనము లేమి నిందు విస్తరింప మైతిమి.

"అట్టి యుత్తరములు మాయొద్ద కోటానకోట్లు గలవు."

ఎట్టియుత్తరములు? గీరతములో, తి॥ వెం॥ కవులు పరిచురించినట్టియుత్తరములపంటివి. ఎన్నియున్నవి? కోటానకోట్లు! పదులుగావు, వందలుగావు, వేలునుంగావు, లక్షలునుగావు, కోట్లునుగావు, ఇకఁనెన్ని? కోటానకోట్లు. అబద్ధమాడినను నింత బట్టబయలుగా నాడఁబలయును గాఁబోలు; పోలు? పోలు? కోటానకోట్లగుఁగాక. అర్బుదములగుగాక. కృతఘ్నత్వము సుగుణమని వ్రాయు పెద్దమానిసు లేడదొగకుదురో? ఆయంశమును బోధింపని యుత్తరము లేమి పనిచేయును? లేదా, శిష్యత్వముసేని యాయుత్తరము లపలాపింపవలెను. ఈ రెంటికిని దక్కినయంశముల నెన్నిటిని వానివలన సాధించినను బ్రికృతమున కవి లవము నుపయోగింపవని మేము వేఱుగఁ జెప్పనక్కఱలేదు. పరిధానవిషయమును వదలికొని యప్రధానవిషయములకుఁ బాటుపడు వీరి పరిచారమువలన నీకింది లోకోక్తి స్మృతికివచ్చుచున్నది.

XIII

"జగతి శిరశ్ఛేదసమయమందునఁ దనకుండలమ్ముల యాస గొనెననంగ"

(యామినీపూర్ణతిలక.)

వీరు పరిచురించు నుత్తరముల స్వరూప మొక్కింత చవి చూపి విమర్శించుట పరిస్తుతముకాకపోదు గాన దిజ్మాత్రి మట్లొనరించుచున్నారము

(కవితాపత్రికలోని యొక యుత్తరమునుండి)

(1)"...రసికత్వాలోపమునకు జడిసి మీసముల బెంచి కవిత్వమున మాపరాక్రమమునకుగా నుంచితి మన్న నెవరు సహింతురు..."

ఇతరులు సహింపకుందురుగాక, దానికిఁ దగినఫలముంగూడఁ గాంతురుగాక, శిష్యపరమాణువులు సైఁప కుండుట తప్పుగదా? అంత రుచింపనిచో లోలోఁ బరితపింపవలెఁ గాని. "మీసమ్ముల్ మెలివెట్టి" అని సత్సభలలో వెక్కిరింపు మని యే వివేకి బోధించును? పైఁగా నెవరో కొంటెతనముగా వ్రాసిన "రసికత్వాలోపమునకు" ఇత్యాది యొకసక్కిపుమాటలను శిష్యులు పరిచురించుట తప్పు గా దని చెప్పువా రెవరు? ఇంతకు నిద్దానినలనఁ దమ కృతఘ్నత యేమి నివతిఁంచినది.

(2) 'మీ రింకను గొంతకాల మోపిక పెట్టిన లోకము మి మ్మాభ్రునిక కవిసార్వభౌము లని యభినందించును,

ఆవాఁతకన్న నీవ్రాఁత యుక్తమనవచ్చును. పరిసిద్ధులెల్లరు క్రమక్రముగా గతించినపిదప వీరినే యట్లు గౌరవించఁడగ్గ కాలము రావచ్చును. "దొడ్డోఁడు... దొంగలు దోలుకొనిపోతే...గొడ్డు...శ్రీమహాలక్ష్మి" యగునుగదా, ఆభవిష్యత్సార్వభౌమత్వమునకు మొట్టమొదట కీరొనర్పవలసినపరియత్నము గురుద్రోహమే యగునోటు?, అందులకా యీపూనిక, బాగుబాగు!, 1, 2, అంకెలు గుఱుతుగాఁ గల వాక్యములకు స్థానభూతమగు నుత్తర మొక్కటియేగాని, అది వాసినవారు మాత్ర మిరువురు. అందులో నొకరు వాలు తుదను 'గారు' అని తగుల్చుకొన్నారు. అదికూడ మూమీసమువలెనే యెందులకో తగుల్చుకొనిన ట్లూహింప వలసినదే. ఇంతటి తెల్వితేటలు గలవా రేమివాసినను వాయుదురు. అట్టి వారి పేరుల నిండేల ప్రమరింపవలెను. వలయువా రన్యత్ర చూడఁగలరని యుపేక్షించితిమి.

XIV

(3) "గీరతము నేతిబీరకాయగా భావించుకాలము రాకపోదు"

ఈవాక్యముగూడ, ఆ॥"గారి" గారిదే, వీరభోగవసంతరాయఁడు పుట్టఁగలఁ డనిచెప్పనట్టీయన భవిష్యద్వృత్తాంతమును దెల్పి రామకృష్ణుల నోదార్చి పరామర్శించుచున్నట్లు వాక్యముల శైలి చెప్పుచున్నది. పరామర్శించువా రెంతో యాప్తులుగ నుండవలయును, కావున మా వెం॥ రా॥ లిట్టివారియుత్తర ములను బ్రికటించుకొనుట స్వవచోవ్యాఘాత మని చెప్పక తప్పక వచ్చినది. మఱియు నింకెపరో మాకాప్తులుగా నుండువారే యొక సందర్భమున "పిచ్చి పుల్లయ్య" అని వెం॥ రా॥ లకు వ్రాసిరఁట. అవ్రాఁత యితరోద్దిష్టమైనను నయ్యది యెట్లో మాలోనొకరికి సందర్భించుమనఁట! దానింబట్టి వీరికేమి ఫలము కల్గెనో కాని యాసోది కొంత వెళ్లఁబెట్టిరి. ఆయీ యనుపయోగ పరితాపమెల్ల నేసందర్భమునందలి దనుకొంటిరి? మా 'పాశుపతమును' ఖండింపఁ బోవుటకు వ్రాయనుపోద్ఘాతమలోనిది. శాస్త్రము నుపయోగించుటకు వీలులేనియప్పుడు తా మింతకన్నఁ జేయవలసిన గత్యంతర ముండఁ బో దని యాసోదెకుఁ దాత్పర్య మనునది యావదర్థము. ఏపిచ్చిపుల్లయ్యయో యేదియో వ్రాసెను, దానిని ఖండించుట యుక్తమో? ఎవరో "పిచ్చిపుల్లయ్య" అనిరి గాన మేమును 'పిచ్చి పుల్లయ్య' అనియందుమనునది యుక్తమో? విజ్ఞులకు నొకరు తెల్పవలసి యుండునా? అదియటులుండె, వెం॥ రా॥ లు, దమయజ్ఞతను నిరసించువారినెల్ల నేసంబంధములేకున్నను మాకు మిత్రులనుగా నపిలపించుచుఁ దమకు శత్రువులుగా భావించుచున్నా రని యింతకు ముందే పరిసంగించి యుంటిమి. అందులకిఁక నొకయుత్తర ముదాహరింపఁబడుచున్నది.

"వెం॥ రా॥ కవులు, మేము అశ్వమేధమున పద్యములు ప్రకటించితి మను దురభిప్రాయముతో కవితాపత్రిక వెనుకటివలె రు 1-0-0 కి పంప మనియు పూర్తి వెలకుగాని పంప వీలు కాదనియు వ్రాయించిరి. యింతకన్న మమ్ము వీరేవిధమున సాధింపఁగలరో..." శేషాద్రిరమణులు (సోదరులు)

తమయకృత్యముకతమునఁ దమవలని లాభమునుగూడ గణింపక తమ మిత్రులు తమకు శత్రులగుచున్నా రనునంశమున కింతకన్న దృష్టాంత మేమి కావలయును? ఎవరో——"భంగుమేదుత్తారులు" తప్ప సుజనులెల్లరుఁ దమ యకృత్యమున కేపగించుకొనువారేకద. 51 వపుట 21 వ పంక్తిలోని చామర్తి

XV

జగ్గరావు తమకెట్టిబందుగుఁడు? అతనికి గీరతము నందాసక్తి యుండుటకుఁ గారణమేమి? పైఁగా నితఁడు, వెం॥ రా॥లకు, సహాధ్యాయి, బ్ర॥ శ్రీ॥ మధునాపంతుల నూరయ్యగారివద్ద వీరు మూగురును గాళిదాసత్రయమువఱకో, అంతకొంతతక్కువగనో చదివినవారలు. అట్టిచో నతఁడు గీరతమునభిలషించుట కర్థమేమి? అంతకన్న నెక్కుడుగ వారియాత్మబంధువు లేమి వాఁడగలరు? 54 వ పుటలోని 16 వ పంక్తిలోని ఆకొండి సుబ్రహ్మణ్యముగా రెంతమాత్రపు కలవారు? ఆయన మాశిష్యుని పెదతల్లికుమారుఁడగు బ్ర॥ శ్రీ॥ ఆకొండి రామమూర్తిగారికిఁ బినతండ్రి. అట్టివారెల్ల మాగీరత కావ్యము నేల యాదరింతురో? 53 వ పుట 23 వ పంక్తిలోని, ఆకొండి వెంకటశాస్త్రిగారు, దూరదేశస్థులు, మాయుభయులకునుశాఖామాత్ర బంధువులే కాఁదగువారు, బాగుగవిచారించి వచో శ్రీఆకొండి వ్యాసమూర్తి శాస్త్రిలవారికి దూరపు జ్ఞాతులేని కాఁదగువారు, వారినిబట్టి వెం॥ రా॥ లకే బాంధవ్య మెక్కుడనక తప్పదు. వారు మా 'గీరతము' నందేల ప్రేమ చూపవలయునో? ఇట్టివారికెల్ల నేదో 'పక్షపాతిపదమునో' 'మూర్ఖపదమునో, నివేదించి తమమార్గమును దాము వదలక మాకుఁ బనిగల్పించు మాశిష్యుల నెవరు సన్మార్గమునకుఁ దిప్పఁగలుగుదురో కదా? వీరెల్లరును మాయొద్దఁ బుస్తకములు వెలలేకుండ సంగ్రహించుట కట్టి వాఁడయిచున్న వారలఁట! అమాటకే యొప్పుకొందము. తమవద్ద నట్టిలాభమును బొందువారుకూడఁ దమమార్గము నేల నిందింపవలెనో? నరములేనినాలుక యిచ్చపచ్చినట్లుదిరుగును. అంతియ కాని పాఠ్యజ్ఞులగువారు కూలికి విసమెన్నఁడును దాఁగరు. అందులో నొక పుస్తక మూరకపచ్చునంతలోఁ గలుగు ఫల మెంతటిది? అదిగాక 'ఆపుస్తకమేని "కుక్కమూతి పిందె" గాని రసవత్తరమైనది కూడఁ గాదుగదా! అట్టిపాడు కాగితపు చెత్తకట్ట కాసించి యేప్రాజ్ఞులు గాని తమ్మును గర్వించి మమ్ము నర్వించుచున్నారని వాఁయుట స్వవచోవ్యాఘాతము కాక మఱియేమి? దానితత్త్వమిది. ఎవరుగాని పాపకార్యమునకు నను మోదకులుగా నుండ వెఱతురు. పుణ్యకార్యమునకో, నిస్సంశయముగాఁ దోడ్పడుదురు ఇందు లాభాలాభము లకించిత్కరములు. అదిగాక, స్వల్పలాభములతోఁ బనియేమి? వారలకు మహాలాభమొకటి కలదు. అది పుణ్యపాపసంపాదన రూపము. దేనిని గోరువారు దానికనుమోదకు లగుచుందురు.

వెం॥ రా॥ ల, గీరతవిమర్శనమునకుఁ గృష్ణాపత్రిక చూడఁ గు.

XVI

శ్లో॥ కర్తా కారయితా చైవ ప్రేరక శ్చానుమోదకః.

ఇంతతో నీవిషయము ముగించి విషయాంతర ముపక్రమింతము. చదువరు లారా! వీరి "కోకిలకాక" మునకై మేము వ్రాసిన పద్యములకుఁ బరిమితియే లేదు. కాని నానాఁటికి వీరి గోలనుండి విరమింపవలెనని యూహ పొడముట వల్లను, సత్యమిదివఱకే ప్రాజ్ఞలోకమునకు విస్పష్టమయినట్లు వారివారి లేఖల వలన మామనికిఁ బూర్తిగా వచ్చుటవల్లను జాలపద్యములను డిగవిడిచితిమి. అందుఁ గొన్ని మచ్చుచూపుచున్నారము.

చ. "గరుసగునే వికస్వరపికస్వర" మంటివి, వారిదార్భటీ
భరభరితాంతరంబగు సభస్సు "గుభాలు గుభాల్ గుభాలు" మం
చుఱుమఁగ విద్యుదుద్యదసులుల్లసిలం గరుసౌనొ? సారెకుఁ
బిరుసగునో? పికధ్వని కపిధ్వనియై తలకిందు లాడునో?

శా. గాంభీర్యంబది సన్నయంచుఁ దలిపెఁ గాకీ పికత్వ, మ్మిడే
దంభం, బెక్కడనేర్చి తీ యసృతవాక్తత్వం? బెవఁడిచ్చె? నీ
యంభోవాహవిహారఘోరవిపులవ్యాహారబాహుళ్యది
క్కుంభిశ్రీపతిఘీంకృతుల్ వినియు మీ "కోకో"ధ్వనుల్ నిల్చునే!

మ. సభలో లేవదు బావకుఁ గళము, తత్సాన్నిధానంబు మా నార్హమే
పరిభక్తై లేచినవెంటనే తవులు దుర్వారం బపధ్వానదూ
రభసం, బయ్యది నిల్వనీయదుసుమీ! బాజ్ఞశ్రీవోనిష్ఠసౌ
రభసౌభాగ్యపరంపరాగ్రహణమాత్రప్రేరసంచారులఁ.

క. కమ్మనఁగ శిరము, కుకవుల కమ్మనియను కొందమా? 'అకటియనఁ గొటి
ల్యమ్మడము గతి యగుఁ ది, ద్దిమ్మని కుకవితలదిమ్మ దింపుట తేలెఁ.

కవిత్వపుఁ బోలికకు నుదాహరించితిమే కాని పైపద్యములందు నూత్నం శము లెవ్వియు లేవు. మాశిష్యులను గృతఘ్నతాఘము నుండి తప్పింతమనియు, దానివలన నితరు లట్టితోఁగి వ తప్పని తెలిసికొందురనియు, మేమీపనికిఁ బూని తిమి కాని కృమముగా వారది బలపఱచుకొనుచుంటచే నింతఱకు మాపరిశ్రమకు సార్థక్యమే కనుపట్టదు. వీరి విషయమున నిఁక నొక రహస్యము తెలిసికొన వలసి యున్నది. వీరికిఁ జెడ్డ మంచిగను, మంచి చెడ్డగను గోచరించుచున్నట్లు మఱి కొన్ని వీరి వ్రాఁతలు బోధించుచున్నవి. వీరికి వ్యాసకృతభారతము తప్ప, ధర్మ

XVII

రాజపాత్రుడు, దురోధనాదులు పుణ్యాత్ములు, ఈయంశము వీరు ప్రచురించిన "కారవ గౌరవము"లో జూడదగు. ఈ విపరీతజ్ఞానమే వీరు సర్వత్ర వినియోగింపదగువారు. దానిచే కృతజ్ఞుడు మహాపాపాత్ముడుగను కృతఘ్నుడు మహాపుణ్యాత్ముడుగను గోచరింపక తప్పదు. వీరి కీవిషయము పరికృతము గడు ముఖ్యము. కావున వీరు భారతమును వదలుకొనక తప్పదు. అది గురువును నిందించుట కొప్పదు.

(మహాభారత శాంతిపర్వమునుండి)

భీష్మః॥ శ్లో॥ మాతా పితోర్గురూణాంచ పూజా బహుమతామమ... గురుర్గరీయాన్ పితృతో మాతృతశ్చేతి మే మతిః, ఉభౌహిమాతా పితరౌ జన్మ హ్యేవోపయుజ్యతః ... ఆచార్య శిష్టాయాజాతి స్సాదివ్యాసాజరామరా॥ శ్లో॥ వీధ్యాం పాపం భ్రూణహత్యావిశిష్టం, నాన్యస్తేభ్యః పాపకృదస్తిలోకే ...శ్లో॥ మాతృతః పితృతశ్చైవ తస్మా త్పూజ్యతమో గురుః... శ్లో॥ మిత్ర ద్రుహఃకృతఘ్నస్య స్త్రీఘ్నస్య గురుఘాతినః, చతుర్ణాం స్వయ మేతేషాం విష్కృతిరాన్నుశుశ్రుమ. (విస్తరస్తు తత్రైవద్రష్టవ్యః)

గురుశిష్య ధర్మ్మబోధకము లగు మటికొన్ని శ్లోకములు 32. 68, 69, 70, 71; పుటలయం దుదాహరింపబడి యున్నవి. పరికృతము మాశిష్యు లవలంబించినది గురుద్రోహ యజ్ఞదీక్ష. దానికి వ్యతిరేకమగు ధర్మమును బోధించునది వ్యాసభారతము. 'భారతః పంచమో వేదః' అని దానిని పూర్వపాత్రులేమి నవీనవిజ్ఞులేమి శిరసావహింతురు గాక. ఇతర పంచమవేదములయం దభిరుచి నించి తిరుపతి వెంకటేశ్వరాది దేవగురునిండల నొనరించు వీరికా పంచమవేద మెట్లు పరిమాణము కాగలదు? కావుననే వారి పరివృత్తి కనుకూలముగా వేఱొక భారతమును మాశిష్యులు వ్రాసికొనఁ దలఁచిరి.

"ఉ. వ్రాయఁగవచ్చు వ్యాసమునివర్యుఁడు వ్రాసినయట్టి భారతా, మ్నాయము లోనియంశములు మాటిచికూరిచి వేఱె భారతా, మ్నాయము... నమ్మరు గాక, పండితుల్" (ఆంధ్రభాషా పరిషత్పత్రికలోని కారవగౌరవము చూ.)

ఇంతకు మున్ను 'కుక్కమూతిపిండి' అని మాగీరతమునే వీరు దూషించినట్లు పరిథమభాగ పీఠికయందుఁ జూపితిమి. ఇప్పటికి 'వీరికి భారతముగూడ నట్టిదశకే వచ్చినది. ఇంతతో నేమయ్యె. ఇంకను వీరిచర్యలు వీరివాఁతలు

XVIII

ముందు చూడవలసి యున్నది. 'పండితులు నమ్మరట' కాని లేకున్నచో దల క్రిందుసంగతులతో వీరు వేఱొక భారతము వ్రాయుదురంట!

శ్లో. ఆపరితోషా ద్విదుషాం న సాధు మన్యే ప్రయోగవిజ్ఞానం॥

అని కాళిదాసంత మహాకవి వాకుర్చినది వీరికిఁ దృణప్రాయమే. వీగ్రంథముగాని పండితుల మెప్పునకును అపండితుల తిర్పునకును, నాస్పదముగా నుండఁదగు ఆయాయంశము పర్ధమభాగ పీఠికలోఁ గొండొక వివరించితిమి. ఇఁక నస్మచ్ఛిష్యసజ్ఞకమగు కృతఘ్న మతమున కనుకూలించు నొకవాక్యతయు దానికి మారకమగు నింకొకవాక్యతయు నుదాహరించుచున్నారము.

"ఈకారమునం దొకరి నొకరు తిట్టుకొనుటయే కవిత్వ మైనది. ఆతిట్లే యామ్నాయము లైనవి. భారతామ్నాయముతోఁ దుల్యములఁట!, మూర్ఖులు వానినే యాసక్తితోఁ బఠించుచున్నారు.

ఇటువంటివా రిట్లే వాక్యుట యుక్తము. ఇతఁడు లేశమును సహృద యుఁడు గాఁడనుటకా ఘట్టమునందలివే యీక్రిందిపంక్తు లుపోద్బలకములు.

"....ఈ వాక్యములు కాదంబరిలోనివి,...ఇవ్విధమున సందర్భము లేని యుపమలయొక్కయు శబ్దశ్లేషలయొక్కయు, జాబితాలు కొండవీటి చేదు తాక్షిణవలె...నొప్పారు కాదంబర్యాదులు..."

కాదంబర్యాదులే నీరసగ్రంథములని తలపోయు జ్ఞానలవదుర్విదగ్ధులకు మాగ్రింథము లేల రుచింపవలెను? రుచింపనక్కఱలేదు. అది యటులుండె, సహృదయులిట్లు శ్లాఘించుచున్నారు.

"గీరతమహాకావ్యములోఁగాని యిటీవల గుంటూరిసీమలోఁ గాని యొక పద్యమునకు, యీ చదువరి మున్నగువారి యుపనిషదుపన్యాసములు తుదకు "అసావాదితోభ్యబ్రిహ్మ" చేయించుటకైనఁ బనికిరావు. మెదడులో నేమాత్రిపు రసగ్రహణపుసిరలున్నను, సహనబుద్ధియున్నను, గీరతకావ్యము లోని శాంతింపు పర్వములో నొక్కపద్యముఁ జదివి భారతీముక్తిసౌధ మెక్కి తరించఁగలరు, లేనిచో సన్నిపాతరోగికిఁ జక్కిరయుఁ జేదే, యెవ్వరేమి చేయగలరు? (సుద ర్శనీ పత్రికనుండి,)

వా రట్లు నిందించుటకు హేతువేదో గాని వీ రిట్లభినందించుటకు హేతు విది. భారతము సకలసుకవిజనవినుత మేల యయ్యె? కేవలకవిత్వ ధర్మమును

XIX

బట్టియా ? కాము, దీనింగూర్చి వ్రాసినచో నింతట నంతటఁ దేలదు. భారతమునఁ బ్రధానరసమేదియో, తెల్పుఁడన నీనాఁ డెందఱో చేతులునలుపవలసినవారు కలరు. స్థూలదృష్టికి నందు వీరరసమే మో ముఖ్యమని తోఁచ వచ్చును. అది యట్టిదియే యగుచో దానికి నేత్రాద్యశగౌరవము రాదు. అందలి ప్రధానరసము శాంతము, యీ యంశమునకు,

"...భారతే శాంతిః, రామాయణే కరుణ, ఇతి, ఏవం రసాది ధ్వనయ ష్షడ్విధాఃll

అను సాహిత్యకౌముదియు, మఱియు ధ్వన్యాలోకమును బ్రమాణములు. అట్లు కొన్నిపట్టుల వివాదపరిధానముగా స్థూలబుద్ధులకుఁ బొడకట్టినను, మా గీరతముకూడ శాంతరసప్రధాన మనుట నిర్వివాదము. కావుననే యిది పాశ్చాత్యుల నుతికిం బాత్రమైనది. తదితిరులు విద్వల్లోకమునకు సహజశత్రువులు.

(1) శ్లోll మూర్ఖాణాం పండితా ద్వేష్యాఃll (భారతము.)

(2) శ్లోll...బుధజన ఇవ గ్రామ్యసదసి, (కాళిదాసః)

ప్రకృత మనుసరింపుదము. మాశిష్యులకు నస్మత్కృతగీరతమే కాక వ్యాన కృతభారతముగూడ గర్వ్యమగుచున్న దనునది పరికృతాంశము. వీరి కెపరో కొంద అనుయాయులుకూడ నుండుట సహజమే. ఏమతమేని యొకరితో నుండుట యెఱఁగును గని వినినది కాదుకదా ? అది యటులుండె, వీరిమతమున దుర్యోధనుఁ డెట్టివాఁడు ? కడు యోగ్యుఁడు.

మll ... దుర్యోధనుక్ష...గలియంశమ్మునఁ బుట్టినాఁ డనుచు వక్కాణింపఁగాఁ జెల్లునే! (కారవ గౌరవము)

ఇట్టి నిషధయోగ్యుఁ డగుదుర్యోధనునితో వీ రొక్కటఁ దమమతమునఁ గేవలాపాత్రుఁ డగునొకని కభేదము చేసి పరికృతసందర్భమునందే కొంత నిందించి యున్నారు. దాని కర్థ మేమో? వీ రపాత్రుఁడనుకొనుచున్న మానిసి నిషధయోగ్యుఁడు కావలసి వచ్చుచున్నదే ! లేదా, దుర్యోధనుఁడపాత్రుఁడగును. విమర్శించుచో వీరి తప్పుడు సాక్ష్యపు వ్రాఁతలెల్ల నింతటిసారము కలవియేగద. వీరికిఁ దా మొనరించిన గురుద్రోహాపరాధమును సమర్థించుకొనుట కీ తప్పుడు త్రోవలావశ్యకము లగుచున్నవి. కాని మొట్టమొదట వీరిమత మెట్టిది? పాశ్చాత్యసమ్మతమైనదియే! దానిని బుజువుచేయుట యెట్లు?, ఇటు.

XX

శ్రీశాంకర్యైనమః

చ॥ కులము ద్యజించి శాస్త్రములకుఁ బ్రతికూలత సంఘటించి యు
న్యులధనముల్ హరించుటకు నూహలఁ జేయుచు పొట్టకూటి వి
ద్యలఁ గని నాస్తికత్వపు మతంబున సంచరణంబుఁ జేయు వా
రలదరిఁ జేరఁబోకుము పరాకున నైనను మూఢచిత్తమా! ౧

ఉ॥ యాచకపాళి కొక్కతృణమైన నొసంగక యింటి మూలలో
దాచి వృథాపర్యాసము లెదంగనఁ బోక ధనంబటన్నచో
గాచముతోడుతఁ సమముగాఁ గనుఁగొంటయె మేలు, చచ్చుచో
బూచిక పుల్లయైనఁ గొనిపోదువె చెప్పుము మూఢచిత్తమా! ౨

ఉ॥ విత్తమువెంట రాదుసుమి, వేదన తప్పదు మీ,భవంబు పై
నత్తులబోను మీ, నిజముగా దలపోయుమి, యిప్పుడున్న సం
పత్తు లిటుండఁబోవు సుమి; పాపము నొందెదు సుమ్మి పైన నీ
చిత్తము చేతనైనటులఁ జెప్పితి నించుక మూఢచిత్తమా! ౩

అసలుకు సరియైన నకలు. ది 27-6-03 సం॥రం.
ఓలేటి వెంకట రామయ్య.

పైపద్యములు మాశిష్యుఁడు మాకడఁ జదువుమానుకొనఁబోవు దినములలో రచించినవి, అందులకందుగల తేదీప్రమాణము. ఆతేదీ శోభకృత్సం, ఆషాఢశుద్ధ తృతీయా శనివారమునకు సరిపడును. ఆసం॥ జ్యేష్ఠములో వెంకటశాస్త్రి యింట యింజరములో నూతన గృహప్రవేశము. అంతవఱకితఁడు శ్రద్ధగాఁజదువు చున్నవా డే. ఇందుల కాగృహప్రవేశమునకు వచ్చినవారెల్ల సాక్షులే, విద్యా భ్యాసారంభము కార్వరి సం॥ కార్తిణము. ఈమూడుపత్సరములును అవిస్తుత ప్రశంసలో మూడుమాసములుగాఁ గృష్ణకవి యపలపించెను. దానింగూర్చి యిందు బ్రస్తావించుటకన్నఁ బ్రశంసాఖండనముకుఁగా నేర్పడిన లోకాభి రామాయణములోనే ప్రసంగించుట యుక్తము. పైపద్యముల కాగితము మా శిష్యుని వ్రాలుంటయేకాక యతని స్వహస్త లిఖితాక్షరములుగూడఁగలది. కృష్ణ కవి దీని నెట్లో యపలపింపక మానఁడు. చర్లచలపతి క్షమాపణలేఖ కన్న దీని యొక్కువ యేమి.

"న సాహస మనారుహ్య నరో భద్రాణి పశ్యతి"

XXI

ఈ కారిక నత డసత్యవిషయమునఁ జేయూఁతగా గ్రహించుచున్నాఁడు. అది యటులుండె, ఆపద్యము లిప్పటియితని 'దేవగురు నిందాత్మకమగు మతము' నకుఁ దోడ్పడవు. ఈమత మిటీనల కుక్షింభరిత్వపర్యవసాన్తమైన 'గురుదూషణను సమర్థించుకొనుట కవలంబించినదియే, దీనిపేరేమి? వివేకదారిద్ర్యము. అది యవలంబించినవారి కొక మతమేమి, యొక తోడ్పడవేమి, యొక తెన్నేమి?

"శ్లో॥...వివేక భ్రష్టానాం భవతి వినిపాత శ్శతవిధఃఁ"

అను భర్తృహరి బుద్ధివిహీనుఁడా? శాంతం పాపం. ఇట్టి వీరి వాఁతల నేల విమర్శింపవలెను? విమర్శించుమావంటి మూర్ఖులను,

"కొయ్యతోఁటకూరకును సిగ్గులేదు, కొడవటికిని సిగ్గులేదు"

అని చదువరులు విసిగికొందు రని మేమెఱుఁగుదుము. కాని మాశిష్యపర మాణువు లిరువురలో రెండవమానిసి లిఖియించు ననృతములకుఁ బారము లేక యుండుటంజేసి సత్యపరీక్షకిఁ దత్పండమునకు దిగక తప్పని విధియగుచున్నది. వేయేల, ఆతఁడు వ్రాఁత యని ప్రారంభించినది మొదలు నేఁటివఱకును ప్రచురించిన యక్షరములలో నే యొకటి రెండు నిలుచునో గాని తక్కినవెల్ల 'హు' ప్పని యూఁదిన నెగిరిపోయెడివేకదా? ప్రకృత వినాదవిషయ మటులుంతము. ఈ కృష్ణకవి

"ఆభాష్యాంతమధీతం"

అని వ్రాసికొనియున్నాఁడు. ఈయొక్కమాట కీతఁడు స్వగ్రామమునండియేని తగిన సాక్ష్యమును దెచ్చుకోఁగలఁడేమో చదువరులు పరిశ్రమంతురుగాక. కాముది చెప్పినగురువెవరు? వ్యాఖ్యానములు చెప్పినగురువులెవరు? భాష్యము చెప్పిన గురువెవరు? అతని వ్రాఁతలో— 'పీతేశ్వరాత్' అనియున్నది. పరికృతము యశఃకాయుఁడగు నాపీతేశ్వరుఁడు మాయిరువురకు నొకింతయో మటికొంతయో శిష్యుఁడే! అటఁడీతని గురువులలో నొకరుఁడగు నారాయణ శాస్త్రిగారికిని గురువు. ఆనారాయణశాస్త్రిగారికి భాష్యాంతమునుజెప్పి యితనికిఁ జెప్పెనో, లేక యిరువురకును గల్పి చెప్పెనో, కాక యితనికిమాత్రమే రహస్యముగాఁ జెప్పెనో? ఈవిషయము నొకదానినేని శ్రద్ధ కలిగి తెలిసికొని యితని వ్రాఁతల తత్త్వమును లోకము గుర్తించుఁగాక. తుద కీవిషయము వకుఁ బ్రకృతము పీఠంబట్టి మాకు శత్రుకోటిలో నొకరుగా నున్న నారాయణ

XXII

శాస్త్రిగారేని యంగీకరించినచో జదువఁగలు విశ్వసింప వచ్చును, లేదా కృష్ణక వితండిగారేని "మా అబ్బాయిరామడుగుల వీరయ్యశాస్త్రిలవద్దఁగాని వేఱొకరి వద్దఁగాని భాష్యాంతము చదివికొనియె" నని చెప్పినచో విశ్వసింప వచ్చును ఇతనితోఁ జేరుటచే మాశిష్యుడు వెంకటరామయ్యకూడ నసత్యతత్పరుఁడుగఁ దోఁచుచున్నాఁడే కాని వాస్తవమున కతఁడట్టివాఁడు కాఁడు. వెంకటశాస్త్రిగారి యొద్ద నీవెంతపఱికుఁ జదివితివి ఎన్నాళ్లు చదివితివి చెప్పు మని యడుగువారున్నచో నిప్పటికేని నిజము చెప్పియే తీరును. పైఁగా గురుత్వగోపన మొనర్చుటకుఁ బ్రకృతము చెప్పు హేతువులను జెప్పఁడు. కృష్ణకవివెంటనుండుటచే నిట్టి కర్మము తటస్థించిన దనియే చెప్పును. కృష్ణకవికి వెంకటశాస్త్రి గురుపరంపరలో వాఁడయ్యను బరిగణింపఁ దగినంత గురువు కాఁడు, కావున నతఁడెవరినో పేరొక్కనియెను. ఇతనికిఁగూడ వారే గురువులుగావలసివచ్చినది. దానితో లోకములోఁగలకలముదయించినది. అదితుదకు వీ'రీశ్వరవేరు'లగుటకుఁ గారణ మైనది. దానివలన నింత మునిఁగినది. ఇది సంగ్రహము. ఎన్నిగ్రంథములేని దీనికే పెరుగు చువ్వవి. ఎన్నియసత్యములేని యిందులకే వినియోగించుచున్నారు. అసత్యమును పేక్షించుట పాడిగాదని మేము పరిశ్రమ చేయుచున్నారము. ఆయా యీ విషయములు ముందుభాగములలో విస్తరించియుండును గాన నిఁక ముగింపనెంచుచున్నారము. ఇండక్కడక్కడ నుదాహరించిన 'గురుగీత' అను గ్రాంథప్రతిని మాకు యాదృచ్ఛికముగా నొసంగిన బ్రా॥ శ్రీ॥ నైషధం భాస్కరరావుగారికి మాకృతజ్ఞతావందనముల నర్పించుచున్నారము. ఆయీ గీతభాగములు చదువునప్పుడు చదువరు లచ్చటిచ్చట నుదాహరించిన యుత్తరములయందలి విషయములను బరిశోధించుచోఁ గాఁకరపట్టికి సంబంధించినవాని నెక్కుడు శ్రద్ధతోఁ దిలకింపవలయుననియు నంచునను గృష్ణకవికి సంబంధించిన దేహబంధువులవి మఱియును శ్రద్ధగాఁ దిలకింపవలయు ననియు, ఆయీ యుత్తరముల కీలఁడు చెప్పు తప్పటర్థములను జాగరూకతతో విమర్శించినఁ దత్త్వము బోధపడగల దనియుం దెల్పుచున్నారము. ఇం దుదాహరింపకున్నను మా 'వేమపరాగ్రహార శతావధాన పీఠికలు' 67 వ పుటలో నుదాహరించిన 'ఆణివిల్లి సీతారామశాస్త్రి లవారి యుత్తరమును జదివితిరేని కాఁకరపట్టిని బురస్కరించుకొని కల్పించి కృష్ణకవివార్తియు తప్పడువార్తల పుట్టివో తెలియఁగలవని హెచ్చరించుచున్నారము. ఆగ్రామము పండితగ్రామ మగుటకుఁగాని అన్నదానానికతమును ప్రతిష్టకుఁ గుదురగుటకుఁగాని, మఱి యేయితర యశస్సునకుఁగాని మూలకంద మాణివిల్లి

వారు అందులో నీ సీతారామశాస్త్రిలవారు సర్వవిధములఁ బూర్వులను బోలిన వారు. అట్టియోగ్యునకు మాయెడల నెట్టి గౌరవప్రపత్తియో, ఆయుత్తరము చెప్పును. ఈకృష్ణకవికిని, ఆ ఘనఘునకును గల తారతమ్యము సర్వబంధుజనవిదితము. ఇతఁ డేయయుక్తపువ్రాఁత వ్రాసి యేమి చేయఁగలఁడు కాని, అయీ పరస్పరసందర్భము :లెఱుఁగని దూరస్థులకొఱకై తత్త్వనిర్ణయమునకుఁ గొంత సామగ్రి చూపవలయును. గాన దిఙ్మాత్రప్రదర్శనమునకై యీచిన్నిపొత్తములను, జిన్ని పీఠికలును మేము ప్రకటించుచుంటిమి. సత్యముకొఱకుఁ బరిశోధము చేయుట ప్రాజ్ఞలోక సమ్మతముగదా ?

శ్లో॥ త్యాగాయ సంభృతార్థానాం, సత్యాయమితభాషిణాం, యశసే విజిగీషూణాం, ప్రజాయై గృహమేధినామ్.

(ఇతి కాళిదాసః)

ఓమ్, సత్యం తపః, నాఽనృతం వదేత్.

ఇట్లు

తిరుపతి వేంకటేశ్వరులు.

1903 జూలై ఆఖర. వెం॥రా॥ శాస్త్రి [illegible] 1908 [illegible] 5 సం॥లు [illegible]
[illegible] possibility [illegible]

Z 111

ఓం

శ్రీమత్పరదేవతాభ్యోనమః

గీ ర త ము

గు రు ద క్షి ణ

(అను రెండవ భాగము)

I

ఆ శీ ర్వ చ న ప ర్వ ము

క. కొత్సుఁడు గురుదక్షిణ యిడ, నుత్సాహం బెంతయేనియును జూపఁగ "నో
వత్సా! వల" దనియెడి గుణ,వత్సలు వరతంతు మానివరుఁ బ్రణుతింతున్.

ఉ. 'తప్పక కైకొనంగఁ దగు దక్షిణ దేవర' యంచు వేఁడుటే
తప్పుగ నెంచి శిష్యుపయిఁ దాఁ గను లెట్టిఁగఁ జేసి "పొమ్మ తె
మ్మిప్పుడ కొన్ని కోటు" లని యేగురఁ బానతివెట్టిఁ దత్కథ
జెప్పిన కాళిదాసకవిశేఖరుఁ డెల్లజగమ్మ నేలుతన్.

తే. గీ. అంత ముకోర్కిపి, నంత దయార్ద్రచిత్తు,
నంత నిస్పృహు, నంత ధనైకలుబ్ధు,
శాంతు, సంతోషవంతుఁగా సలుపు కొత్సు
చరిత దురితాపహము సర్వసమ్మతంబు. 3

క గురుశిష్యధర్మముల నెఱుఁగను పల్వురు పెద్దలిపుడు కలికాలవశుల్
తిరుపతిశాస్త్రి! వారల కొఱకుఁ జుమీ గీరతాఖ్యగురుఁ డేర్పడియెన్. 4

క. గురుదక్షిణ నూహార్లు * శివరామకవి నాకు నిడఁగ వచ్చినకంటెన్
బరమానందమొసంగెడి, గురుదక్షిణ చూవె 'కాకకోకిలము' సఖా! 5

(బెజవాడ శతావధాన పీఠికనుండి)

*... అట్టిబహుమతిని నవధానిగారు (శివరామశాస్త్రి) తమకుంగల గురు

క. * కోలకాకముఁ గంటివె, యేకళగా నున్నదో యిహీ! యని నగరే
కోకిలకుఁ గాకియెడ గురుతాకల్పన మెట్లు కుదురఁదగునో యకటా! 6

భక్తింబ్రికటించుచు బ్రి॥ వేంకటేశ్వరశాస్త్రిలగారి కొసంగిరి కాని వారు నీభక్తియ నాకు వేయిన్నాటపదారులని గ్రహింపరయిరి....

ఇట్లు, గొల్లపూడి లక్ష్మణశాస్త్రి.

* కోకిలకాకము

గీ॥ బలునకు మఱంది; కృష్ణునిబావ జెట్టి। యు నగు భీమునకోడి సుయోధనుండు। ధైర్యమును గోలుపోయి యెద్దానడాఁగి। నాఁడొ యదియొండు దైన్యపాయన హ్రదంబు గీ॥ ఆమడువుచెంత నీరసంబైన చింత। కొమ్మపైఁ గూర్మమైఁ గులాయమొక్కండు। గట్టుకొని యందుఁ బలుగాకి కాకియొకటి। లాఁతికవులొక కొన్ని గొల్వఁగవసించు క॥ కాకవులు నాఁడు నాఁడును। నీకంఠస్వరము వర్ణనీయంబని త। న్నేకొని యాడఁగ నదినిజ। మేకదె! యని తలఁచి వాయసేశ్వరుఁ డెగయుఁ॥ గీ॥ కృమముగా గర్వమధికముగాఁగ గాయ। కోత్తముఁడ నేన టంచు నూరూరఁదిరుగు। కాకి పలుగాకిమూఁకలఁ గలసిమెలసి। కడకు గాయక బిరుదమ్ము గట్టుకొనియె॥ సీ॥ ఒకసారి పొగరెక్కి శుకశారికాదులఁ గయ్యంబునకుఁ బిల్చిగాలుద్రిప్పి। యొకమాటు కాకవిపక్షరంబు తనతీరు వినుతింపమత్తిల్ల విఱ్ఱవీఁగి। యొకచేత వెడఁగుబాలకులు గాలికి ముప్పఁ గట్ట మిన్నులు ముట్టు గంతువైచి। యొకనాఁడు తనపాటలకు మెచ్చు పక్షులఁ జేరి "కా" యని కూయు నోరుదెఱచి। వేఱొకప్పుడు తనరూపవిభవమెల్ల। వారుఁ గనుఁగొని యచ్చెరుపాటు నొందఁ। దలఁచి పటపట రెక్కలు దులుపుకొనుచు। నొక్కయొండిన చెట్టుపై నెక్కినిక్కి॥ క॥ ఏకడకు నేగినప్పుడొ। కాకోమరుల సౌధశేఖరంబులవ్రాలుం। గాక వికటఁబుగా మన। కాకేశ్వరుఁ డంతమాత్రి గరుడుండగునే?॥ చ॥ కొలఁది యెఱుంగలేని యెలకోయిల యొక్కఁడు వాయసేశ్వరు। న్వలఁతియ కాఁదలంచి తన వారలఁ జీరికిఁగోక ముద్దుగాఁ। బలుకున దయ్యా గానమునఁ బొండితినెక్కుడు సంగ్రహింపఁగాఁ। దలఁపునఁ జేసి వాయసపదంబున కేగెదంబు పెంపున॥ ఉ॥జ్ఞానములేని వాయసుఁడు గాయకుఁడంచుఁ దలంచి వానితో। గానము నభ్యసింపఁగఁ బికంబనభిజ్ఞత నేగుదేరఁగాఁ। దానును గాయకుండనని తత్త్వము మార్పడఁజేసి

దానికిం। గానము సెప్ప సిద్ధపడెఁ గాకము లోకమువారు నవ్వఁగన్॥ క॥ లో
కోత్తరమగు గానము। కోకిలడింభకము చదువుకొనవచ్చుట నెం। తో కులుకుచు
మన్నించెను। గాకిగుణం బెవ్వఁడేని కాఁదనగలఁడే॥ గీ॥ దినదినము మేఁతకై
దేశదేశములకుఁ। జనుచుఁ గలవారి ముంగిళ్ళఁ గనికిపాట్లు। పడుచునుండిన విడు
వక భక్తితోడఁ। గొలుచుఁ గోయిల విద్దెపైఁ గలుగు పేర్మి ॥ ఉ॥ గొప్పకు
నెందుఁ బోయినను గోయిలఁ దోకొని పోవుఁగాని దా। నెప్పుడుఁ బొట్టకూటి
కొఱకే తిరుగాడుచునుంట నేమియుఁ। జెప్పదు కాకి కోయిలకుఁ జెల్లియొక
ప్పుడు నెప్పఁజూచినఁ। జప్పని కూఁతదక్క సరసంబగు పల్కొకఁ డైన
రాదుగా॥ గీ॥ ఎన్నఁటికైనఁ జెవులకుసింపునింపు। నొక్కపలుకేని తేలుప
దొకో! యటంచు। గోకిలము పుట్టెఁడాసతోఁ గొలిచెఁగాని। యెప్పటికి
దానికోర్కి యీడేఱదయ్యె॥ క॥ ఎఱుఁగదు పికపోతము దన। గురువునకుం
గలుగువిద్యకొలఁదిఁ బసితనం। బరిగిన పిఱుందనే య। త్తెఱఁ గంతయు దాని
కొయ్యఁ దెలియఁగనయ్యెఁ॥ గీ॥ కాకి వైఖరి మన మెఱుంగనిది కాదు। కాకి
గానము గొత్తదిగాదు మనకు। గండుఁ గోయిలపిల్ల యక్కాలమందుఁ బసితనం
బాటఁ దెలియక భంగపడియె॥ గీ॥ చాలఁ గాలంబు విసిగి వేసారి తుదకుఁ।
గాకవికి గాణతన మెట్లు గలుగు ననుచు'। దెల్లమగుటయు మివులఁ జింతిల్లిపికము।
కాకమును వీడి తనవారిఁ గలసి చెలఁగు॥ గీ॥ అంతఁ గోయిలపిల్ల వసంతకాల।
మవతరింప రసాలము నధివసించి। సరసులెల్లరు మెచ్చ స్వజాతిసులభ। మయిన
గానంబు కర్ణపేయంబు సేయు॥ ఈ॥ కోయిలపిల్ల మేలు తనకుఁ లభియింపక
యుంటఁజేసి య। త్యాయత మానసూయ హృదయంబుఁ గలంస నహర్నిశంబు
న। వ్వాయసమూతిఁ భూమిఁగల వారికిఁ గోయిలపాటఁ జేఁదుగాఁ। జేయు
తలంపునం జెవులు చిల్లులువోఁగ గూయు నీగతిఁ॥ గీ॥ విబుధవరులార!
కోయిలపిల్లపాట। కర్ణపరుషంబు; మున్ను నాకడనె విద్య। నేర్చె; దీని కొకింత
యే నేరుపు; కల కంఠములు గౌరవార్హములె "కావుకావు"॥ గీ॥ చాలఁగాలము
నుండి ముచ్చటగఁ బాడు। కాకములసొమ్మె గానము; గాని మొన్న। మొన్న
వాయొద్ద నేరుచుకొన్న పికము। కలరవమ్ములు మధురముల్ "కావు కావు"॥
గీ॥ కాకియోర్వఁగలేక యిక్కారణి నెఱుఁగదు। 'కావుకా'వని కూయునకాని ధరణిఁ
నెఱుఁగరొకొ కలకంఠము నెల్లవారు। వినరొకో! దానిగానము వీనులార॥
క॥ కాకము దనకొక గురువని యే కోయిల నెప్పు, డైన నేమి? యసూయం। జేకొని

పికముం గాకం। బేకరణినొ నిందలాడ నే తలపోయుఁ॥ గీ॥ కాకి యొక నాఁడు కోయిలకడకువచ్చి। యీర ! పికపోత ! నీగర్వమధికమయ్యె। తొల్లి గానంబు నెల్ల నాతోడఁ జదివి। కృతమెఱుంగవు నీకింతకేరఁడంబె ?॥ క॥ అంచుం గించు దనంబునఁ। జంచువుఁగదలించి వాయసము దన్నఁ యీ। చించిన నొజ్జఁటికముఁ బ్రచురించెద నని కోకిలమ్మ రేపుఁ మాపుఁ॥ ఉ॥ తేఁకువగల్గువాఁడు పరదేశములం జరియించు వాఁడతి। శ్లోకుఁడు వేఁపపండ్లుదిని చొక్కెడు కాకవిసార్వభౌముఁడే। నాకు గురుండు నమ్మఁడనినఁ మన కోకిలపాక; మేలొకో। లోకమువారు నమ్మరది లోపముకాదుగ వారిబుద్ధికిఁ॥ ఉ॥ కాకము గాయకుండఁటఁ ! పికంబునకుం గురువంట ! తన్ను ను। శ్లోకులలోన వాకొననిలోపము కోయిలపిల్లదంట ! తా। నే కడుధర్మవర్తియఁట ! యిద్ధగుణుండఁట ! వింటి రయ్య ! యీ। సాఁకు లటంచుఁ జెప్పుకొనసాగిరి లోకులు వింతవింతగఁ॥ క॥ కోయిలకుం గురుఁడను నే। నే యని యెప్పుడును జాటు నెల్లెడలను గా। నీ యేరును బాటింపమిఁ బాయని రోసమునఁ గలఁతపడు వాయసుఁడుఁ॥ క॥ ఈ యున్నతటిని గండుం। గోయిల కాకము ననుంగుఁగొంగంగని యెం। దో యొత్తిలి నగెనఁట; యది। యేయొకరంధ్రిముగ విగ్రహింపఁగఁదొడఁగెఁ॥ ఉ॥ కోకిల మట్లు కయ్యమునకు న్మది గొల్పదు ముద్దులొల్కఁగా। వాకొని యెల్లలోకులను వశ్యులజేసినదయ్యె నెప్పుడో। కాకమునొద్ద నొక్కపరి గానము నేర్వఁగఁ బోయి యుండుటఁ। గాకికిఁ గోకిలమ్మనకుఁ గయ్యము తియ్యము గాక యయుండుటఁ॥ క॥ అదికారణమ్మ గాఁ ద। నెన్నదురఁగలే దని తలంచెనేమో ? కాకం। బొదిగి పికకూజితమ్మల। వెదకివెదకి చూపసాగె వెట్టిదోసంగుల్॥ చ॥ ఎఱుఁగదుగాక కాక మొకయించుకయేనియు నాత్మశక్తి; వా। డెఱవ నపస్వరంబులుగదే ! తనకుం బొడసూపు ! గాయకో। త్తరకలకంఠనాదమునఁ దానును దప్పులు పట్టఁ జూచినఁ। గరుసగునే వికస్వర పికస్వర మెవ్వరికేని యంతలోఁ॥ క॥ కాక మొకవక్క, కోయిల! మూకంబని మదిఁ దలంచు మొఱకులఁ దెలుపఁ। లోకోత్తర మగుఫణితిని। కోకోయని కూయసాగెఁ గోకిలమంతఁ॥ ఉ॥ చేసెడుచేఁత యుత్తములచిత్తము నుత్తలపెట్టుచుండుటం। గూసెడుకూఁత కర్ణములకుం బరుసంబుగఁ దాఁకుచుండుటఁ। వాసియు వన్నెయుం గలుగువారలు "హు"ష్ణనిపాఱఁ దోలినఁ। నాసరివారు లేరనియె నమ్మును వాయసుఁడేమి సెప్పదుఁ?॥ క॥ కొం గొంగురనుచుఁ గూసెడు। కొంగను ముంగిళుల మెలఁగు కొంచెపుఁగాకిఁ। బం

సీ. తాను నాయొద్ద వృథాగ శుశ్రూష చేసెనె కాని విద్దె చెప్పనఁట ! నేను
విద్దె చెప్పుటకేమి కొద్దిగానైనను జ్ఞానంబు గలవాఁడఁ గానఁజేను
పొరబాటుచే నాదు చరణ మంటెనెకాని తా నంతమున్నె విద్వాంసుడంట!
పొట్టకై తిరుగు టెప్పుడు నాదుపనియంట ! యక్కతమ్మునన రవంతయైన

తే. గీ. విద్దె చెప్పనెలేదంట ! విసిగిపోయె
నంట ! చెప్పిన ముక్కైన నంత మంచి
ముక్కగాదంట ! చప్పనిముక్కయంట !
పిపఁ దియ్యనిముక్కలు చదివెనంట !

సీ. పసితనం బరిగినపై నేను మూర్ఖుఁడ నని తాఁ దెలిసెనంట ! యంతమీఁద
భంగపడితిఁగదా! భగవంతుఁడా యంచుఁ జింతించి చనెనంట! యంతలో వ
సంతంబు బుతువంట ! జాతిసులభమైన విద్దె యబ్బినదంట ! వీను లలరఁ
గవిత చెప్పెడిచేర్పు కలిగి రసాలంబు నాళ్ళియించినదంట ! యకట! 'కంచి

తే. గీ. గరుడ సేవయె' కాని నాకాళ్ళఁబడిన
ఫలము లేదంట ! యెందుకో తెలియదిట్టి
పాడు వ్రాతలు, విన్న వాఁడ్రోడుపంక
దృష్టి నిగిడింతురనియేనిఁ దెలియఁబడదొ ! 8

తే. గీ. ధనికులగృహమ్ములఁట, యేను గునికిపాటు
లచటఁ బడుచుంచునఁట, ద్వారమందుఁ, దాను
భక్తితో నప్పుడుఁనుగూడఁ బాయకే యొ
నర్చునఁట సేవ, ఫలము సున్నయఁట తుదకు ! 9

సీ. తన సిరికోర్వక తప్పులు తనకబ్బములను బట్టెదనంట ! యెలమి నొకట
నెట్టులేనియు నన్ను నీవు దేశికునిగాఁ జెప్పికొమ్మంచు యాచించితినఁట !

గారు పంజరమ్మున సింగారింపఁగ నెవండు చిత్తముఁ గొలుపుఁ ॥ ॥ తెలిసిన తాను గానమును దెల్పినదేయగుచోఁ। గొలువకయున్న దోసమది కోయిలపిల్లడె కా। తలఁపఁగరానికూఁతలను దత్త్వమెఱుంగక కో । కిలమును దూఁటి వాయ సము కీరితిఁ జెందునొకో !

శ్రీ పీఠికాపుర సంస్థాన విద్వాంసులు, వేంకటరామకృష్ణకవులు.

తాను గోకిలమాటఁ దప్పంట కాకినౌ ననుఁ గురుగాఁ జెప్పికొనెడునెడల!
నయినను జెప్పుట కంగీకరించెనం, టామోఁద లోకు లీయంశము విని

తే. గీ. "కాకమఁట! తాను గురువఁట! కోకిలకఁట!
యిందులకుఁ గోకిలమొకింత యేని సిగ్గు
లేక యెటు చెప్పికొనియె సుశ్లోకులకడ"
నంచు నచ్చెరు పడిరంట! యనఘులెల్ల 10

క. అచ్చెరు విటఁజెందెడి యో, సచ్చరితులు! మీరుఁగూడ జగమునఁ గలరే!
పొచ్చెములేక వచింపుఁడు, చచ్చెనె మీయెడలఁ గూడ జ్ఞానలవంబుల్?

క. గురువుక్ 'గురుపని' చెప్పిన, దురితమ్ము సహింపరోటు! దుర్మార్గముగాఁ
బరికించితిరే మీరలు, సరిగా వచియింపుఁ డయ్య! సజ్జనులారా! 12

క. క్షమియింపుఁడు మీరును లోకమునం దున్నారటంచుఁ గాంచనుజుం డో
యమలాత్ములార! యీ యక్రమపుక్ వ్రాఁతలకుఁ జేయి కదలుట యెట్లో!

సీ. నాకంతరవము వర్ణన చేయు మీరెల్లఁ గాకవులంట! యక్కతన నాకు
గర్వం బెదిగెనంట! కాలికి మువ్వంట గట్టినారఁట! పలుగాకినంట!
పటుతరంబుగ నేను బటపట యొక్కలుదులుపుకొంచునుజరింతునఁట! యకట,
తాను నాయొద్ద విద్యను నేర్చుకో రాఁగ మన్నించి చెప్ప నమ్మించితనము

తే. గీ. గూడఁ గూడనిపని యంట! గొప్పకంట
తన్ను నే వెంటఁ దోకొని తరలుఁ జెల్ల!
నంతియేకాని చెప్పలేదంట ముక్క!
యొక్క డున్నాఁడొ భగవంతుఁ, డెంసు లేఁడొ! 14

క. ఓరా! భగవంతుఁడ! నీ, నేరుపు మెచ్చంగ వచ్చు నేఁటికి సృష్టి
ప్రారంభ మాది యిప్పటి, కీకీతి మహాత్మ్య జగతి కిచ్చిన కతనక్. 15

క. మంతనపు సంగతుల నలు, సంతయుఁ దూచాలు తప్ప కంతయు నే సు
స్వాంతుండెఱుంగు నాభగ, వంతుండున్నయెడఁ దెలియవలయు న్నిజముల్.

క. ఎంతో నీచ మగు తటా, కాంతరమున నేన్గుపావ మల్లనఁ గొను దు
శ్చింతము మొసలి నెఱుఁగు భగ వంతుండున్నయెడఁదెలియవలయు న్నిజముల్.

క. ఇంతి ద్రుపదాత్మజాత స, భాంతరమున దుస్సనేను నవమానంప్రం
గంతులకుఁ బాపఁగల భగ, వంతుం డున్నయెడఁ దెలియవలయు న్నిజముల్.

క. భ్రాంతిఁ బ్రజాదువు లుద, న్వంతునిలో డాఁచు డొంగవాని నసుర దు
శ్చింతుని గనుఁగొను నాభగవంతుండున్నయెడఁ దెలియవలయు న్నిజముల్

క. ఇంతి జగన్మోహిని దా, సంతర్పణఁ జేయ సుకలసందున నరి య
ల్లంత నిఱుకు టెటిఁగిన భగ, వంతుండున్నయెడఁ దెలియవలయు న్నిజముల్.

క. సంతమసములోన సుద, న్వంతునిలో నుండుకొండపర్శిక్ష జరుగు ప్ర
త్తాంతమ్ము నెఱుఁగు నాభగ, వంతుండున్నయెడఁ దెలియవలయు న్నిజముల్.

క. ఓయీ తిరుపతికాస్త్రీ !, నాయీ శిష్యుండు కాకి నాముము నాకుఁ
బేయాఱు లిచ్చుటకు బము, లాయుర్భాగ్యములు గోరి యర్పణఁ జేసెఁ. 22

ఉ. ఏనును నీవు నిక్ష్వపుఁ గవీంద్రులమే యగు టొప్పునేని దు
ర్మానిని మదీయశిష్య నపరాధ మ దెంతటిదైన నేమి య
జ్ఞానకృతంబుగాఁ దలఁచి కాచి నిను న్నను సద్యశఃపరా
ధీనులఁ జేయుఁగాతఁ బరదేవత శిష్యఁ జిరాయుఁ జేయుఁచుఁ. 23

మ. మనలం దిట్టినఁదిట్టుఁగాక, తగ నస్మచ్ఛిష్యుఁడౌ నీతనిఁ
ధనధాన్యాదిక మాయువుఁ సిరియు విద్యాబుద్ధులం గూర్చి వృ
ద్ధిని నందించెడిఁ గాత మాత, గురుభక్తిఁ వచ్చుజన్మానకే
ననుసంధించుతఁ, గీర్తియుం గలుగుఁగా కానాఁడె యవ్వారిగఁ. 24

మ. కలుగుం గావుత సూర్యరాడ్విభునకుఁ గళ్యాణపారంపరల్ !
దెలియుంగావుత వేరికన్నఁ గవులే దేవాంశసంభూతు లం !
చిల నీఱేఁ డొనరించు పుణ్యములె మాయీశిష్య దుర్దోషపుం
గలికాలంపుఁ బ్రివర్తనం బుడిపి పైఁ గాపాడి రక్షించుతఁ ! 25

సీ. మొదలంట నడుగంటి మూలమూలలనుండు వేదశాస్త్రమ్ములు వెలికివచ్చె
మనకు దిక్కెవ్వరో యనికుందు నాంధ్రికవుల కవిత్వము నేఁడు వెలికివచ్చె
నెందుకు సృష్టించె నీమమ్మ నని బిట్టువందుము ననదలవంత లడఁగె
నెట్లునిల్చెడినోకో యీపాఠశాల లిమ్మలనన్న శాల లుజ్జ్వలత కెక్కె

తే. గీ నెవని కతమున నట్టిమనీషిపాద
రేణుపావితసత్సభాశీవికాసుఁ
డార్యసూర్య రాయేందుర్ని ననర్ఘసుకృత
మగుమగాక మాశిష్యుని కంగరక్షు!

క. ఇఁక నీయవస్థవినుమా ! బక మైతివి-నీవు; నిన్నుఁ బకపక నెపుడో
పికపోతము పొగరున నెం, దుకొ నవ్వినదంట ! యేఁగుదువె,యదిసఖుఁడా!

క. అదియే కారణ మఁట ! నీ, మది గలఁగుట కక్కతమున మచ్చరమునఁ ద
మ్మొదిరింప రండటంచుఁ, గదనమునకుఁ బిల్చి తంట ! కంటివె యిదియుఁ ?

క. ఎదిరించెడి నేర్పది యు, న్నదియఁట ! చదు వబ్బకున్న నదియే పోయెఁ
గదనము గురుతోఁ జేయఁ ద, గదు పామ్మని మానెనంట ! కంటివె సఖుఁడా!

క. ఎంతటి తెల్వియొ చూడుమ !, యంతేవాసిత్వ మాతఁ డంతో యింతో
యెంతో నా కొనరించెను, జింతింపఁగ నేల నిన్నుఁ జెనఁకుట కనఘా ! 30

క. గాంగేయు నెఱుఁగఁడో ! పా, ర్థుం గనఁడో ! భారతమున; దొంగప్రసంగం
బుం గనలేరే లోకులు, "మంగలిమాధ్యస్థ్య" మనుచు మది నెంచెనొకో !

క. సందియ మందెను సరియే, పందవలెఁ బదరుపట్లు భయ మది లేదో !
యెందుల కీవ్యాస మ్మిడి, పందతనము తెలుప దొక్కొ-బాలునకేనిఁ. 32

క. భారతమున నున్నదొ యిది, గీరతమునయందుఁ గలదొ కేవలముగ ని
చ్చారతి వ్రాసినదేకద !, మోఱకు లనరొక్కొ-వినిన బుధవరులెల్లఁ ? 33

క. అన్యాపదేశ మన ని, ట్లన్యాయపుసార్థత యగునె ? యకటా, విద్యా
శూన్యులకుఁ జెప్పి, ధీరవ్మన్యులకుఁ మంచి చెడ్డ మహిలోఁ గలదే !

క. ఎవఁడేఁ డ్చెఁదన్న, 'శిష్యుఁడ నవుదును నే ననివచింపు' మని, లేదని బొం
కువిధము దీనికి నెంతో, సవిశేషముగాక యుఁ న్నె ? జదుఁ డెఱుఁగు నెటుల్.

చ. "చదివితి నిక్కమే, గురుఁడు చప్పనికూఁతలు నెప్పినాఁడు నే
నదివఱకే కలావిదుఁడ" నంచు వచించి పికత్వ మూని దు
ర్మదమునఁ గాకిఁగా గురుని మాటికిఁ జెప్పుటకన్న నొప్పదే
"చదువనె లే"దటన్న ! నిది సత్య మటంచుఁ దలంచెనో కదే!

ఆ. వె. వల్లకాటిసత్య మిల్లు వల్లెటిలోఁ
గట్టికొన్న పగిదిఁ గానఁబడెడి
నెల్లవారు నగరె! "యిహిహి" దురాగతం
బనరె! యేరు చెప్పి రకట యిట్లు ! 37

ఉ. కొంగఁగ నిన్నుఁ జేరొక్కి-నిరి, కోరినవాఁడవు నీవు వారితో
సంగర, మందులోఁ జొరఁగఁ జాలమికిఁ, "బికమేడఁ గాకితో

సంగర మేడ" నంచుఁ బెలుచఁ లిఖియించిరి హేతు, వింతలోఁ
గొంగవు కాకి వెట్లయితో ? గొంగ యనంగను శతుర్ వందురో. 38

క. అటుమీఁద శతుర్వునకుఁ, దటకాపడి మూలఁబడుట తథ్యమకాదే !
యెటు వాసి కొన్ననేమి క, పట మెఱుఁగం బడదె జగము పాషాణంబే.

గీ. దోమ యేనుఁగుకడ కేగె దొరకుపఱకు
రక్తమును గోరిలునిచ్చ, భదర్గిజరాజు
కొడలు తనపాలుచేసె, నీవెడఁగుదోమ
పాడుతుండంబునకు లేదు పాటవంబు. 40

క. నాకును దుండంబున్న ద, నేకపరాజునకుఁ గలద యిది యని యాపై
డీకొని పోరఁగఁ జొచ్చిన, నా కదనం బెట్టులుండు నరయుము సఖుఁడా !

(2) సూర్య రాయ పర్వము.

సీ. ఆకొండివారింట నాకంఠముగ మెక్కి సత్కింబు చెప్పిన జాణతనము
మధునపంతులసూరబుధు దేశికత్వమ్మ ముస్ను చెప్పినరీతి సున్నయిడుట
అటుమీఁదఁ దాఁ బికంబై నన్నఁగాకంబుగావ్యాసములు వ్రాయుఁగాణతనము
ఆవ్యాసములుకూడ నట నిట గోమయోదకసేచనము గోరు వెకలితనము

తే. గీ. గాంచి 'యేమి దురాగతం' బంచు నడుగు
వాఁ డొకఁడు లేఁడు గా ! యని వగచుచుండ
దొరకె నొక్కఁడు నూజివీటిపురమునందు
భోగ, రసజ్ఞుండు, సత్కవిచరణరతుఁడు. 42

క. విరప యను నూరుకాఁపుర, మరసినవాఁడతడు సకలమగు కావ్యములఁ
సరిగారు వెలమలఁ ధీ, వరు లతని కటన్న జడుల వాకొనఁజేలా? 43

క. ఎఱుఁగవె ? సంస్కృతభారత, పరమార్థజ్ఞుండు రావు వంగడమున నీ
పరిసరమునఁ గలకొరలకు, శిరోవిభూషణము సుగుణసింధుం డెంచన్. 44

ఉ. వెంకటసూర్యరావు సుకవిత్వవిచక్షణుఁడగు రామచంద్రనా
మాంకుని స్యాలకుండు ధనమం దెటులైనను బీతికాపురీ

పంకజబాంధవుం డనఁగ భాసిలు నేనికి ధర్మమూ ర్తికిఁ
వెంకటసూర్యరాయనికి వింత వివేకి * యథార్థవాదియుఁ. 45

క. ఆతం డడిగెద ననె; నిఁక, బూతులపంచాంగములును బొగరుఁ వగలుఁ
జాతురికిఁ దక్కఁ కోఁతలు మూఁతంబడు నమ్మఁ డతఁడు బొంకుంగూఁతల్.

క. 'దానఁ లాభంబే మని, యా'? నీవడిగెదవు, వారి కాపైనేనిఁ
జ్ఞానంబు గలుగు ననియుఁ, దానఁ యశమబ్బునని యుఁ దలఁచెద సఖుఁడా!

గీ. ఎఱుఁగు నీతండు నాయొద్ద నెంతవఱకుఁ
జదువుకొ న్నాఁడొ, పిదప నీసాహసమున
కెట్టులొడిగట్టి పాపంపు గుట్టనెక్కఁ
దలఁచుచున్నాఁడొ, సర్వమ్ము తథ్యముగను. 48

క. నాకడకు వచ్చునప్పటి, కీకవి జ్ఞానం బదెంతొ, యీడెంతయొ, నా
కాకత్వ మితని కోకిల, పాకత్వముగూడ నెఱుఁగు భవ్యుఁ డతండే. 49

---

* "మహారాజశ్రీ చెళ్లపిళ్ల వెంకటశాస్త్రిగారికి. శిష్యుడు రావు వెంకటసూర్యారావు కృతానేకవందనములు..... నేను యిచ్చటకువచ్చి వారంరోజులు అయినది. అది మొదలు యిప్పటివరకున్నూ, అత్యద్భుత శతావధానులదర్శనం చాదామని ఎంత యత్నించిననూ నాకు సందర్భించక పోయినందున రెండుసార్లు వారిబసకే వెళ్ళినను, సమావేశం కాలేదు. కారణం నేను వ్రాయచాలను. ఇంతకూ అట్టిలాభం నాకు ప్రాప్తించినదికాదు అని అనుకున్నాను..... ప్రస్తుతం చాలా పశ్చాత్తాపంలోకి వచ్చినట్లు నా ఆప్తులవల్ల యూహిగా విన్నాను. నేను వక్కసారి సమావేశమయినచో ఎంత అందముగానైనా యుండును. గాని వీలుపడ్డదికాదు వక్కసారి సమావేశమయిన యడల మీకు నేను శిష్యుడనైనందుకు గురుఋణం తీర్చుకొనిన వాడను అగుదును ఆపని ఈసమయంలో నెరవేర్చలేనందున నేనున్నూ వారివలె గుర్వ్యవిషయంలో కృతఘ్నుడనే కావలసివచ్చినది..... నా ఆప్తులున్నూ నేనున్నూకూడ మీగీరతమునే త్వరలో చదివి ఆనందించు కుతూహలంతో నున్నాము. గీరతంయొక్క పూర్వోత్తరం పిఠాపురంలో వున్న పండితులు అందరికిన్ని పద్యములు నోటికి రాకపోయినా సంగతియావత్తున్నూ చెప్పినాను. అటువంటి గ్రంథం బయలు దేరితే లోకమునకు ఉపకారమవుతుంది అని అన్నారు. అంతా.....వేస్తూన్నారట....."

రా॥ వెం॥ పిఠాపురం, 16-1-11.

ఉ. ఏ నలనూజవీడుపురి కేగి పధానము సేయునాఁటి కీ
జ్ఞానశిరోవిభూషణము ఛాత్రుఁడుగాఁ జనుఁదెంచెనాకు వి ✓
జ్ఞానము బోధ సేయఁటకుఁగా దయ గల్గిన వాఁడుగాన, ని
ర్వానిని సూర్యరా పప్రుడు వాస్తవ శిక్షని జూచినాఁడటఁ. 50

శా. సూరిశిరోసకలస్వవేత్త యగు నీసూర్యుండెనూ! పూర్వ మ
ప్పారాయేందుని సన్నిధానమునఁ గాపట్యంపు విద్యాఖనిఁ
శిరామాఖ్యశతావధానిపసఁ దేల్చెఁ; మిాఁడ నాసూరి న
ప్పారా వొక్కఁడె కాక తన్నగరమే వాకోదు తత్త్వజ్ఞుఁగఁ. 51

శా. అప్పారావుననంతరమ్మునను విద్యావేదులైనట్టినా
రప్పారావును, నమ్మహాత్మ్మనుజుం డైనట్టి సింహాద్రి శి
యప్పారావును జూడవచ్చినితఁ; డయ్యార్యుల్ "భవచ్ఛక్తి మా
కొప్పఁ బో" దని తండ్రిపోల్కఁని రార్యుల్ తత్త్వ మూహింపరే.

అ. వె. ఈరసజ్ఞమూర్తియే కాదు శిక్షూచి
కులుఁడు నారసింహకోవిదుండు
గూడ నెఱుఁగు నిశనిగురుతయు, నాశిష్య
భావ మడుగ నతఁడు పలుకు నిజము.

క. ఎవ్వారుపలుక నేటికి, అవ్వయు రట్టును నిదేల రసికులకు? ననుఁ
బ్రోవ్వఁగఁ దిట్టిన వ్యాసమె, మువ్వలు గట్టికొని యిట్లు మెఱుఁగుచునుండఁ

మ. ఎవ రీకోకిల! శ్రీమదోలెటికులాహీనాబ్ధిరాకావిధుం
డవు శ్రీ వేంకటరామశాస్త్రియను లోకాహ్లాది; కాకం బెవం?
డెవఁడో యెట్లగు శాస్త్రిగారి గురువౌ నీవేంకటేశుం డహో!
యెవఁడీ కొంగ? దివాకరాన్వయమణీ! యీవేసువీ శిక్షితీ! 55

సీ. వాయెడఁ దాఁ గృతఘ్నత్వనామకమహాపాతకి యౌట విస్పష్ట మంట!
ఈపాతకమ్మున కేర్పడ్డశిక్షఁ దాఁ బరమందుఁ గనుట తప్పనిదె యంట!
అంతియే కాని నాకాతఁడు శిష్యుఁ డం చని నేను జెప్పు టనర్హ మంట!
పైడానఁ దనకీర్తిఁ బబలించునేకాని నాకు యశంబు సున్న యగునంట!

తే గీ. ఔర! యెటువంటివేదాంత మభ్యసించె?
"నేమి శాశ్వత మాగోడ యించుకంత

యఖల జరిగించి పెట్టికొం" డని పచించు
వెట్టివేదాంతితన మిట "బట్టు" మనియె. 56

(3) స ం బు ద్ధి ప ర్వ ము-

క. "మావాఁడతిదుర్మార్గుఁడు, మీవాని శిరమ్మునందు మేకులు గొట్టుం
డేవేళ నేమి సేయునో, కాపలమున" నన్న నీతి గనఁజేసెదవా! 57

ఉ. వేంకటరామశాస్త్రి! విను విద్యపఠించితి నంచు నొప్పుకో
జంకియుఁ గోకిలమ్మవయి చక్కఁగ స్పష్టము గాఁగ నెంతయో
పెంకెతనంబుఁ జూపియును "బెప్పెపె మెమ్మెమె" యంచు నేఁడు ని
శ్శంకగ నొప్పికొంటి; వది చాలు జయం బగుఁగాక నీ కిఁక. 58

ఉ. "కాక" మటంచుఁ దిట్టుదువు గాక, శ్వపాకఁడ వందుగాక, యిం
కేకలుషంపుపేరు లిఖియింతువు గాక! స్వకార్యసిద్ధి నేఁ
జేకొనినాఁడ నేఁడుగద! చేకుఁ మొదము; నీవు తిట్ట లే;
దీకవి నీతఁడే యురక యిట్టులు తిట్టుకొనెఁ గుమారకా! 59

ఉ. "చప్పనికూఁతలే" యనుము ఛాతుర్యుఁడవైగద! నఁ భజించుచుఁ
జెప్పినఁ జెప్పికొంటివి పరిసిద్ధుఁడ వప్పటి కయ్యొ నీవు నీ
చెప్పను గాని నాదరిని శిష్యుఁడ వైతివి తండ్రి! నీమనం
బొప్పెనె యిట్టితిట్టుల కహో! యిటు కృష్ణుఁడు వాల్మిసిపెట్టెనే? 60

చ. మొదట "రిజస్టరుత్తరము" మోటుతనం బగుపట్టకుండ నేఁ
గద లిఖియించి తిర్పతిని గయ్యముకై పురికొల్పినాఁడ; నీ
పది గని యెంతగా బెదరి తయ్యయొ? పాతకినైతిఁ దండ్రి! నా
యదయత సైఁపుమయ్య! యిఁకనైనను భీతిని మాను మర్భకా! 61

చ. "తిరుపతిసింహ మొక్కమొగిఁ దీవ్రితరంబుగ వచ్చి పీఠికా
పురమున నున్న నాపయి 'గుభుక్కున' దూఁకు" నటంచు నెంతకా
తరపడినాఁడవో యకట! తండ్రి! కృతఘ్నత కాదు హేతు 'వీ
శ్వర' యను వేరునుమ్మ నిను జంకఁగఁ జేసిన దేమిసేయుదుఁ. 62

శా. నీయజ్ఞానము నీదులోభగుణముఁ నీదొ కృతఘ్నత్వముఁ
నీయల్పజ్ఞతఁ జేసి గాక యకటా! నీమీఁది కే మంచు యు
ద్ధాయత్తుం డయి రాఁగడంగు నొకఁ? డే నవ్వానిఁ బాణాలతో
డాయ న్నిత్తునె? నన్ను వీడిగద! కట్టా! చెట్ట వైతింతకఁ. 63

చ. తిరుపతిసింహాముఁ సరిగఁ ద్రిప్పి పరిశ్రాంతమొనర్ప వేంకటే
శ్వరునకుఁ దక్క నీయనుఁగుబావకు గీవకు నోజ గూర్చు నీ
గురునకుఁ జగ్గచంద్రునకుఁ గూడ వశం బెటు లయ్యెడిఁ? దుర
ద్ధర మది, నేను దానిబలుధాటికి నొక్కొకవేళ జంకెదఁ. 64

ఉ. కాఁకరపర్తిపై కుఱుకఁగా గమకించె నెఱుంగుదే? "శత
ఘ్నీ"కృతి సాహ్యకర్తలును నీవును బావయుఁ బోలె 'శృంగభృం'
గాకలనపరిసంగ మది యజ్ఞతమై లిఖియించినట్లె వా
పోకయ పోయినట్టులుగఁ బూర్తిగ డేఁకిరి జ్ఞప్తియున్నదే? 65

ఉ. వెంకన బందు వౌకతన వేఁదుఱువ్రాఁత లొకింత సైఁచు; మీ
ర్జంకుటగాఁ దలంచి పెలుచం గుఱుచల్ లిఖియించుచుంఁ; మీ
పెంకెతనాలు సాఁగ వల జెబ్బులిపై; వెలనాఁటి సింగ మి
ట్టింకుల నింకఁజేయు నెపుడేనియుఁ; డొంకలె సూ! శరణ్యముల్. 66

ఉ. ఏది, సదుత్తరం బతని యేఁ డ్తొఱవాగ్రీతకుఁ జెప్పుమా? శిర
శ్ఛేదమకాఁ పంచె మిడె! సిగ్గ గలట్టి నృజన్మ్రుఁడేని * "మీ
రే దెసకేని బొం" డనుచు నీయఁగఁ జేయునె యట్టి తరంబు డా
యాదుని పేరు పెట్టి! యపురా, యివిరా! చవిరాఁబీరముల్. 67

ఉ. "పాం డుల పీఠికాపురికిఁ బొం డటుపొం" డని నీదుబావ చా
వొండొకలేఖ్రహాసె, నది యూఁతగ నయ్యెడ కేగుదేర న
వ్వండొకొ యేఁడు "మీ రిటకు వచ్చితి రెటి?" కటంచు, నెందుకీ
గండతనంపువ్రాఁతలు జగంబు మొగంబుల నవ్వుచేటు సూ. 68

చ. "పిలిచినయప్డు రాక యటు * బెట్టుగ నుత్తర మిచ్చి యెవ్వరో
చలపతి 'పీఠికాపురముచక్కకిఁ బో' మ్మనినట్లు లెవ్వరో
గిలికిన వచ్చువాఁడవె? నగించెడి నీదుపరిస్థ్కి" యంచు న
వ్వల నల యేఁడు నవ్వలరఁ బల్కిన నుత్తరమేది పుత్రకా! 69

---

* గీరతము, 1 భాగము శాఖాచంక్రమణపర్వము చూ. 10 వ పుట

* శ్రీపిఠాపురీ రాజపుత్రోదయవిషయిక పద్యత్రయము.

సీ॥ ఉదయించె రాజు రావూపవన్వయోదన్వదభివర్ధనుండు నూర్యాంశవలన
జన్మ్రించె సంతానశాఖి నందనశుభశ్రీ పెంపుమీఱఁ బిఠాపురమున। వెడలె ఁ

ఊ. కరుణ గలట్టి మె త్తనగుఁకాకిని గేరడ మాడినట్లు గా
దరయఁగఁ గొంగపై కరుగు టంచని పూ ర్తిగ బుద్ధి పచ్చియుఁ

దనూసంభవు'డు సూర్యునంచు నారాయణాంశం బున్నడంచుఁ దెలుపఁ, బొడమె నాండాలమ్మకడుపు చల్లఁగ రాజసస్యంబు సజ్జన స్తోమ మడఁప॥ గీ॥ మంగ మాంబ గణించిన మాననీయ। సుకృతపరిపాక మెల్ల నేఁటికిలభించెఁ। గంటికగ పడె రావు గంగాధరోప। పదుఁడు రామావనీపాలపరుఁడు మరల॥ గీ॥ తనిసె సాధారణం బసాధారణముగ। మఱియు నందును నాశ్వయుజ్మాసబహుళ। పక్ష ముఁ దృతీయయుఁను శుక్రవాసరంబు। మకరలగ్నంబు సూర్యసంభవునివలన। మ॥ గురుఁడుఁ సూర్యుఁడుఁ జంద్రుఁడుఁ గుజుఁడు శుక్రుండుఁ బుధుండుఁ శనై। శ్చరుఁడుం గేతువు రాహుపుం గలసి యశ్రాంతంబు నీబాలునిఁ। సిరి దీర్ఘాయు వొసంగి, పోషితురు బుధాశీర్వాదముల్ తోడుగా। నరవిందాక్షునకుం సహాయు లయి సూర్యారాయభూపాలకా !

25-10-10
కాకినాడ.

దివాకర్ల తిరుపతిశాస్త్రి, శతావధాని.
శ్రీరాజా కొచ్చెర్లకోట రామచంద్ర వెంకట కృష్ణారావు బహద్దరుగారి యాస్థాన విద్వత్కవి.

True copy of letter from the Private Secretary to the Rajah of Pithapuram dated 29th October 10, addressed to Brahmasree Satavadhani D. Tirupati Sastri Garu.

"I am desired by the Rajah to convey his thanks to you for your congratulatory verses on the occasion of the birth of his son and heir."

(శుభలేఖ పంపినప్పటి విజ్ఞాపనము.)

మ. ఘనవంశావళి గల్గువాఁడవని చక్కఁ నీదరిన్ జేరి నే। రినచిఱ్ఱొత్తిన దుర్గజమ్ముల నఖక్రీడావినోదమ్ముగాఁ। దునియల్ సేయఁదలంచుచుండినమృ గేంద్రుండూరకే వచ్చిపో। యిన గర్వింపరె? యెప్పుడేని యిటఁజిక్కేపచ్చి భూభృన్మణీ!

తి॥ శా॥

దిరిగియు * "జార్జి" పద్దెములఁ దేఁకువమాలుదొసంగులఁ గసం
బఱుపఁగఁ బూను మీకుఁ బరువా? కఱవా? తెరువాటుదాఁటులఁ.

ఉ. "ఈశ్వరవేరు లన్న యెడ కేగుఁ" డటం చొక బంధుమాత్రునిఁ
బశ్వపతారు నూఁతగొని పల్కితి; రాతనిచెయ్వు లన్నియుఁ
శశ్వదుదారకీర్తుల పరిసంగములో బయలయ్యె వింటి: లో
కేశ్వరుఁ డెట్టిచుట్టుతీక మేర్పడఁజేసె సెబాసు! మేల్! బళీ!

క. వినుఁ నీపినతండ్రికుమా, రుని గనుఁగొను మతఁడు చెప్పు రూఢిగఁ; దాప్య
ఘ్నును నలతిర్పతిఁ దిట్టం, గనుబూన్చితి రెంతకేని గలవాఁగు సుమా.

క. అతఁడేల చెప్పవలె? సం, స్కృతనిశ్శేషావదాతభృతనిద్రాసం
గతిగతకాఁకరపర్తి, స్థితసుకృతనేత్ర మడుగఁ జెప్పు నఖిలముఁ.

ఉ. ఆట్టిఁడతండు కావునసె యాతనిప్రాల్ గలయుత్తరమ్ము మా
పట్టుననుండె నం చెఱిఁగి బావ "యతం † డది ప్రాయలే" దటం
చొట్టులు సత్యముల్ గిలికి యుత్పథచారిగ మూఁకఁ జొచ్చె "వీఁ
డిట్టిఁడు బొంకి యాత్మ కెటులేని యశం బొడఁగూర్చ" నం చొగిఁ.

క. తాదృశులుదక్కి మీ దు, ర్వాదములకుఁ దోడుసూప రా; రతఁడేనిఁ
బాదాక్రాంతత కొడఁబడి, నీదగు నఘ మడఁచెఁ గొంతనీతి గలాఁడే!

(*కవితా పత్రికలోని "అట్టహాసము" నుండి)

*...ఈపద్యము ప్రాసిన మహాకవి యెతడోయని యాలోచింపుచున్నట్టున్నాడు ఈయన పోలవరము సంస్థాన పండితుండు దివాకర్ల తిరుపతిశాస్త్రి శతావధాని గారు...పరి యాచకమున కేమిగాని యీపద్యము వెనుకటిదాఁకన్నను మధ్యి తిలోనున్నది. ..... ఇట్టితప్పులతడకను బ్రికటించి నందులకుఁ గొంకియే కాఁబోలు విశేషజ్ఞుఁడనిపించుకొనుచున్న వేంకటశాస్త్రిగా రీపద్యమును దోసి రాజని కృష్ణాపత్రికలోఁ దక్కిన 'పద్యములను మాత్రము ప్రకటించియున్నారు. (ఇట్టివనేక హాస్యములు)

† తి॥ శా॥ గారు శృంగభంగ గ్రంథకర్తకు రిజస్టరు జాబు వ్రాయుటకు చేఁగాని యాతఁడు వ్రాసినట్లు యధార్థవాది యభినవ సరస్వతీపత్రికలోఁ బ్రికటించిన యుత్తరముచేఁగాని ప్రయోజనము లేదు. ఆయుత్తరము సత్యాసత్యములు సమయము వచ్చినప్పుడు తేలకపోవు. ...

(నవంబరు 24 వ తేది 1911 సం॥ కృష్ణాపత్రికనుండి.)

చ. కలతెఱఁగుఁ లిఖించె నలకాతఁఁ డక్కట! పేరు పెట్టి; యా
వ్వల నెవరో లిఖించు నలపత్రిము తన్ను ఘటించి తీర్పతి
జ్వాలనము చుట్టుముట్టు నని సందియ ముండఁగఁ బోలుఁ బాప? మే
కొలఁదియుఁ గాని త న్నెరుఁగకొన్న జగంబు మటింతనవ్వదే!

క. తిరుపతి ధోరణి తెలిసెనె, "శర"ణని నీబావకై యశస్కుఁడు దత్తో
దరి నిడినబావమఱఁదినిఁ, బొరిఁబొరిఁబలికించి కాచి ప్రోచెఁ గరుణఁ.

చ. అతఁడు కృతజ్ఞుఁ డౌటఁ జుమి యాత్మకు వెంకననాము వీని నీ
చతరపికాభిధర్మని ‡ సద్గురుఁగా లిఖియించె; డానిచే
నితనికి వాఁడు తక్కు పని యొంచుఁ దిట్టితి వెంత బేలవో!
కృతమును జూపునంతటనె కేవలనీచుఁ డెవండుఁగాఁడుసూ!

చ. కృతమునుజూపకుండు నరుఁ డేమగునో! యిపుడేని స్పష్టమై
మతి నతికెంగదా! సకలమర్మ మెఱింగియుఁ దత్తజంబునఁ
మతి చెడి "కాక" మంచు నొకమాటును గల్పనఁ జేసి నన్నుఁ ది
ట్టితి పది యేమికార్యము! కడింది యశమ్ము గడించుతోర్పవే!

చ. "తిరుపతి నాపయిం గవిసెఁ దీవ్రత మద్గురువైన వేంకటే
శ్వరుని కతానఁగాదె" యని శాంతి యెఱింగిన నీవు తద్గుణ
స్మరణము చూపి యుత్తరము సూటిగ వ్రాయక యేటికయ్య? యా
చరణప్రవార్తత; కృష్ణుఁ డెటు దోఁపఁగఁ జేసెఁ గుమార! చెప్పవిా.

క. నరులకు శాంతిం గఱపెడి, పరమోత్తమగురుఁడ వీవు బాలక! నీకున్
గఱపఁగ నేఁ జాలుదునే, దురితపుఁగాకి నని నీకుఁ దోఁచినదెకదా!

చ. "గురు వని చెప్పనందులకుఁ గోప మిడేమిటి? కోపనుల్ యశ
స్కరమగునే?" యటంటి; వది సమ్మతమే; కొమరుల్ గలారు నీ
కరయఁగ నర్ధమాను లిటు లాచిరజీవులు నిన్ను నల్పున
త్తరుణమునందు నీహృదయతాప మెట్టిది యౌనో తెల్పవిా 82

---

‡ మ. భవుఁడున్ భావపదారవిందభవుఁ జెల్వొప్పిళ్ళవంశార్ణవో! । దృభవునిన్ శాస్త్రావదంపదాసహభవున్ భాస్వద్గవుఁ సాహితీ। ధవునిన్ మేఘుగభీర విస్ఫుట రవ్రన ధైర్యపరిభామేరువున్। గవితాసద్గురు వేంకయాభిధుని వక్కాణింతు నెక్కాలమున్ (ఇది తి॥శా॥ గారి మొదటికవిత్వము, కుమారసంభవములోనిది)

క. గురునకుఁ దండ్రికి భేదం, బరయంగా లేదు; శిష్యుఁడనఁ గొమరుండే
యెఱిఁగినవారికి; వాఁడే, తిరస్కృతిఁ జూప మదికిఁ దెగులు గిలుగడే.

క. ఇదిగాక నీవు చుట్టము, వదియు విచారింపఁ బుత్రికాపాదకమే
గద! * 'బా' బనివార్సిన నీ, పదములుగు లేఖ కలదు చదువుము దానిఁ.

క. నీజనకు నాయనమ్మయు, నాజనకుని తల్లి యొక్క నాయనకును నొం
డే జననికి జన్మించిన, యోజ నెఱుంగుదువో? మఱచితివో? గురునిబలెఁ

ఈ. ఏ నల చర్ల బ్రహ్మయ మనీషియెడఁ గడుభక్తియుఁ గృతం
బూనినవాఁడ నంచెఱుఁగు యోగ్యుఁడ వీ వది నమ్మెదేని నా
మానసమందు నున్న యిది మాత్రము నమ్మక పోవు కాన నీ
శానుని సాక్షిగా వినుము సర్వము దెల్పెద నారహస్యముఁ.

ఈ. ఏ నల పీఠికాపుర నరేంద్రునిచెంతను జేరి తన్నృపా
స్థానమునందు నుండుటకుఁ దద్దయుఁ గోరినవాఁడ నౌచు నీ
పైని నసూయ గొంటి నని పల్మఱు దేల్చితి వీవు వ్రాఁతలో;
నీనుడి నిక్కమే యగునె? నీవు నెఱుంగుదు వాదుభావమున్.

సీ. తనకు వేంకటశాస్త్రి తగిన సహాధ్యాయిగాఁ బాణినీయాబ్ధి కడచి
తెండు, భాషలలోఁ దత్కృపన్ గవియయ్యి నసేకముల్ శతలేఖినీకవిత్వ, తం
త్రముల్ పెక్కుగ్రంథమ్ము లాతనిసహాయమునఁ గావించి యయ్యనఘుఁ గూడి,
శ్రీపోలపరపురీభూపాలుఁడాంగ్లేయ భాషాపరీణుండు బహుకళాధు, తే గీ. రం
ధరుండతికాంతుండు సరసుఁడునగు, రామచంద్ర వేంకట కృష్ణరాయచంద్రు,
నొద్ద బుధుఁడును గవియుఁ మాన్యుండునై చె, లంగు తిరుపతి శాస్త్రి తెలుంగుఁ
జేసె.

* బ్రహ్మశ్రీ చెల్లపిల్ల వెంకటశాస్త్రులబాబుగారి సముఖమునకు. ఓలేటి వెంకటార్యమయ్య నమస్కారములుచేసి వారియు శుభలేఖార్థములు... శుభ ముహూర్తమునకు సకుటుంబపరివారముగా దయచేయగలందులకు ప్రార్థించు చున్నాఁడను... తమరు రచియించి అచ్చువేయించిన గ్రంథములు ఒక్కొ క్కటి చొప్పున పంపించగలందులకు ప్రార్థించుచున్నాను. దయయుంచవలెను."

పల్లిపాలెం, ఓ. వెంకట్రామయ్య.

ఊ. ఎందఱు రాజు లుండిరి ! యహీనులు నాయెడఁ బేర్మి భక్తియుఁ
విందుతనంబు గల్గిన వివేకులు; వారలయొద్ద నుంటినే !
గందరగోళ మైన యది గల్గినవాఁడఁ, స్వతంత్రుఁడఁ, జిదా
నందుఁడ నే ‡ నొకానొకని నాయకుఁగా వరియించి యుందునే.

ఊ॥ అన్నము లేదొ ! వస్త్రమున కై కొదవుండెనొ! యున్నదాని నే
యున్నఁగ నెవ్వఁడుం దినఁగ నిష్పటికిఁ మతి గానరాఁడు; నీ
యన్నముకోసమై మనమునందుఁ బ్రియత్న మడేల నాకు ? నీ
చిన్నతనంపుమాటలకుఁ జేతము పొక్కెడి దుఃఖ మెక్కెడిఁ.

ఊ. నిక్కముగాఁ బితాపురికి నేఁ జనుదెంచెడివాఁడనేని ని
న్నుక్కడఁగింపఁగా వలయునో ! వరపాలుఁడు నిన్ను నన్ను నో
డొక్కరుఁగూడ నేలుకొనఁడోటు ! సమర్థత లేనివాఁడొ ! నా
కక్కఱయున్న యేనికడ కంతకు ముఁ జనుదేరకుందునే?

ఊ. ఎందఱో భార్యలుండియును నింకొకచాన స్వయంవరంబుగా
నందమువొల్చుజాణ తనకబ్బినఁ గైకొనరే నృపాలు? రా
చందమునఁ మదీయకృతిచందనగంధిని గూడ మీన్నృపుం
డందఱితోటిపాటు తనయా ! కొని యేలఁగవచ్చు నచ్చుగఁ.

తే. గీ. ఏకపత్నీవ్రతముగూడ నిట్టిపట్టు
నందు రామాదులకుఁ బోలె నడ్డు పడదు;
రాము పేరిట నెందఱు ధీమహితులు
తమ కృతికుమారికల నిచ్చి తనియరయ్య !

ఊ. జంకితినందువో ! యధిపుసన్నిధికిఁ దగ నందువో ! తదీ
యాంకణముందు నొక్కఁడును నక్కట ! నాసరివాఁడు లేఁడె, "ని
శ్శంకగఁ గాకి పంజరపు సత్కృతికిఁ దగ" నందువే ! యెటుల్
బొంకెదు సర్వమున్ దెలిసి పుత్రిక ! తండ్రికిఁ జేటు గూర్చెదే?

---

‡ మ. నరనాథుల్ పలుమంది మిత్రులయి యున్నంగాని తత్సన్నిధిఁ
సిరవాస మ్మొనరించునట్టి పని నాచేఁ గాదు; నీవంటి స
తీ
త్కరుణాశాలిని హెంపఁగాఁ బెరిఁగి విద్యాబద్ధుల న్నేర్చి నేఁ
బరుల న్నిత్యము గొల్చు టొప్పగునె యంబా! దేవి! కామేశ్వరీ!(కా॥శ॥)

చ కడియములోనఁ గల్గు జనకాండము సర్వము నెన్నిమార్లు నఁ
గడెగడె కా నృపాలమణిఁ గాంచఁగ నేను మటంచుఁ జెప్ప? రా
నుడు లవి నేను నూఁకొనియునఁ నృపుఁ జూడమి కేమి హేతువో
కొడుక! యెఱుంగవే! యెటఁగి కొంకక "కాక" మటంచుఁగిల్కెదే?

క. కడియమునకు నీకిని నె, ప్పుడు సంబంధంబు గలదు పుత్రిక! నీయూ
ర్పుడమికి నీనికిఁ గల ది, క్కడిసంబంధంబు? చెప్పఁగలవే నాకున్.

*క. ఎందుకుఁ జన మానితినో, పొందుగ మును వార్సినాఁడ; బొంకందువొ? లే
కందుల కొప్పుదువో? నా, కిందులకున్ జింత లేద యించుక యేనిన్.

క. ఎన్నో బూతులు దిట్టితి, వన్నియుఁ గోకిలప్రగూఁత లనుకొనియెద; నా
కున్న యభీష్టము దీర్చితి, వన్నా! "కాక" మన నేమి, యుదియు ముదంబే.

తే, గీ. కడుపు నిండిన బేరమ్ము గాని నాకు
నేనృపాలుని జూడంగ నేమిపలయు?
నట్టిచో మానృపాలకుఁ డాతఁ, డతని
నేలదర్శింప రాకుండు నెఱుఁగఁజెపుమ?

‡ తే. గీ. ఎలమిఁ బిలిపించి స్వయముగ నెంతో ప్రేమ్మ
గారవించుచునుండెనూ! గొరినాళ
శాస్త్రి; స్కూలున నుద్యోగసరణినుంచి
యతని విడి వత్తునెట్లు లేనవుల కవుర!

---

* గీరతము 1వ భాగము ఇతిహాసపర్వము చూడుఁడు.

‡ శ్రీవేదమూర్తులైన శతావధాని చెళ్లపిళ్ల నెంకటశాస్త్రిగారికి. జంధ్యాల గౌరీనాథశాస్త్రి అనేక నమస్కారములు... మీ వుభయులున్నూ పరితిసంవత్సరం సంస్థానములలోకి వెళ్ళివస్తూ సంచారాభ్యాసం కలవారుగాన స్థాయిగా యేకతఁ వుండడం దుష్కరంగా తోచునేమో? ఇంతకు వెళ్లదగిన స్థలములు అయినవి వయస్సునకూడా వృద్ధియగుచున్నది. ఇట్టిస్థితిలో స్థాయిగా నిరుపద్రవమైన జీవనోపాధి యేకతఁ దొరికినప్పుడు అక్కడనే వుండి తీరిక కొలది గొప్పగ్రంథములుగాని పాండిత్యముతోచేరిన మరివకటి గాని చేస్తూ కాలయాపనం చేయడమందు మీకు తాత్పర్యం వుండవచ్చునని నేను తలుస్తాను. మీ వుభయులలో నెవరో యొకరు యీ ఉపాధ్యాయస్థానమును అంగీకరించ

(4) బ ం ద రు ప ర్వ ము .

క. గౌరీనాథ బుధుండనఁ, గా రాజో? చెడ్డో? చెప్పు కాకమ! యన్నన్
సూరియుఁ ద్యాగియు భోగియు, గౌరవభాజనుల నెఱుఁగు కర్మ్మఠుఁడుసుతా!

క. నూఁబుకభార్థులు మాకై, చాలఁ యత్నించి సభనుసల్పియు మెనమెం
న్నేలాగు గౌరవించిరో! బాలక! పొ త్తమ్మ్మనందుఁ బఠియింపవొకో?

క. బందరన నిట్టి దక్కడ, "సందేహము లేదుబావ శాబ్దికజీవుల్"
చిందులుదొక్కుఁజనఁగ గో, విందా! యనిపించు కవులు వేవేలు సుమీ!

క. బందరనఁగ నిట్టిదియట, నెందఱొయున్నార యెల్లయెడ విద్వాంసుల్;
తందరపడు నవధానుల, చిందు లచట సాగిరావు శిష్యుఁడ! వింటే?

క. 'బందరనగనెట్టిది' యని, సందేహము లేదు బావశాబ్దికజీవా
నందుని బోలెడు శ్రీరా, ముందగ నొకమాఱడిగి సమాల మెఱుఁగుమీ!

క. బందరులోఁ గోకిలకవి, చందిరులకు బిచ్చమైనసాగదు; కాకం
బుం దిలకింతురు, కపటపు బొందలయత్యద్భుతములు పొసఁగవు సుమ్మ్మీ!

క. బందరునకె యొకపరి మీ, "సందేహము లేదు బావ శాబ్దికజీవా"
నందునిసే రమ్మ్మంటిని, జిందులు సాఁగవని యటకుఁ జేరఁడువినుమీ!

క. అప్పటికిఁ జిలుక కాలే, దెప్పుడు పంజర మనంగ నెట్టికో యెఱుఁగం
డిప్పుడొకసారి యడుగుము, చెప్పు నతఁడు ధారణావిశేషము కలిమిన్.

క. ఇప్పటి కేనియు బహుమతు, లిప్పించెద వచ్చునేమొ? కృష్ణకవీంద్రిక్
దప్పక పేరిశేపింపుము, చెప్పుము నరపాలుఁడేల సెలవీఁడు? సుతా!

క. సంగన్నగారు వీణా, శృంగారవతీవినోదచేష్టాహృష్టో
త్సంగులు తత్తన్వంగ్యా, లింగితులై యెటకు నేని లేదే చనుటల్?

తే. గీ. ఒక్క-సంస్థానమందు మీయునికికేమి,
ఏటిపోలిక వారికి నెందు మీకు?

వలసినదని నాతాత్పర్యము. మీరు కావలసిన పరితిష్ఠము యిదివరకే పొందినారు. వచ్చే ఆదివారం తిరిగి మీటింగుచేసి యెవరినో వకరిని మేము అప్పాయింటు చేయవలసి వున్నది. ...అంతకంటె విళంబనము చేయజాలము. త్వరగా జవాబు పంపించకోరుతాను.

జంథ్యాల గౌరీనాథశాస్త్రి.

అక్కటా! * వీణరూపంబు నడుగఁ బాడు
చేసినది చూచి నేనెంతో సిగ్గువడితి.

క. ఈసిగ్గున కేమయ్యెడఁ, జేసిన యవధానమందుఁజెప్పిన కవనం
బేసరసముగాఁ బడినదో, యీ సర్వేశ్వరుని కెఱుక యది యట్లుండెఁగా.

క. ఆనరపతికిని మన యవ, ధానులు గండ లనఁగీర్తి దవులు, నదియుఁగా
కేనాఁడు నాజ్ఞగొని విద్యానిధు లెక్కడికిఁగాని యరుగుటలేదే!

క. ఇది యిటులుంతము; బంధరు, పదనెట్టిదో రామశాస్త్రిఁబరమాప్తప్రం
బదము గలశతవధానిం, గదిసి యడిగి తెలిసికొన సకలమును దెలుపుఁడా.

క. అప్పండితు నవధానము, నప్పుడు 'జడ్జీ కలెక్ట'రాదులు సభలో
నొప్పిరినూ! వారీ 'సీ' యనఁ, బెప్పెపియని యొకనమస్సుపెట్టి నడుగుమీ!

క. ఇది యప్రస్తుత; మతఁడును, సదయుత నినుఁబోలెఁగాక చక్కఁగఁగొన్నా
ళ్ళొదిగెం గాకము కడ బ, ల్లిగుఁడగు మీకృష్ణసుకవిలీలఁ దేలక.

(ఏ) సమృద్ధి పర్వము.

క. ఇఁకఁబ్రికృతము వినుమయ్యా, పికరాజమ! నెనుకఁబోలెఁ బృథివీపతులఁ
నకనకలాడెడి పొట్టకుఁ, గకవికఁ గనుఁగొను పరిస్థి కలుగదు సుమ్మీ.

ఉ. పొట్టలు మూఁడు మాని, సరిపోవును బుట్టలు మూఁడుమాకు; ని
ప్పట్టున నాకు మాన్యముల పచ్చిడి శిస్తది చాలదొక్కొ, నీ
కెట్టులు దోఁచె, లోకు లిది యెట్టులు నమ్మెదరంచు వ్రాసి తీ
చెట్టతలంపుమాట! యిటు చెప్పుట పాపముకాదె పుత్రికా!

చ. నెల కొక నూఱురూపికలు నీడయకమ్మ 'కనీసపక్ష' మొ
ప్పు లొలుకు నాదుపుస్తకపుఁబుత్రిలు దెచ్చి యొసంగువారు; పై
నెలమిని రోజు కొక్కొకటి యిత్తురు రూపిక నూఱులోన; నెం
దుల కిఁక దేవిరింపవలెనో? నను గోరని యొండ్ల సన్నిధిన.

(వెంకటరామకృష్ణ గ్రంథమాల 74 వ పుటనుండి)

* వీణాస్వరూపము, (సంగమేశ్వరశాస్త్రిగారు కోరినది)

క. వీణాస్వరూపమెన్నఁగ, వీణాగానంబుఁ బొగడ వేడుకతోడన
వైణికుల నభినుతింపఁగ, వాణియె యసమానురాలు వసుధాధీశా!

ఊ. ఎక్కడి కేగ కూరకయ యింటనె యుండ మటన్నఁ గాని నా
కెక్కడినుండియో సభల కెన్నియొ ♦ జాబులు వచ్చుచుండు; నం
దొక్కసభఁ బొనర్చినను నొక్కశతానకుఁ జావు లేదు! నీ
కెక్కడి యూహాపట్టై? నిది యెవ్వరి కిత్తునో తెల్పు పుత్రికా!

---

(1)♦ విధేయుడు బండా శ్రీశయిలం కృతాంజలికశిరస్సాష్టాంగనమస్కా
రములు. ...తమవలన జరుపబడు అష్టావధాన శతావధానములయొక్క కష్టము తెలిసి
తమకు సరియయిన మన్నన రాజలోకమువల్ల జరుగవలయునేగాని మాబోట్లు
యేమిచేయగలమా అనే భయము ముందుగా కలుగుచున్నది 'అయితే చందురినకు
నూలుపోగను సామెత పరికారం మాయొక్క శక్తిని గనిపెట్టి తమవంటి మహా
నీయులు యట్లయినను మాకోరిక తీర్పడమె ముఖ్యముగా ఆలోచించవలసినదయి
వున్నది. ...గనుక నా మనవి సంపూర్ణదయతో అంగీకరించి యప్పుడయినను
చరిశనమిచ్చి నాగృహపావనమయ్యేలాగు యీ బీదవాని గు...కు విజయం చేసి
కోర్కెను తీర్చగలందులకు ప్రార్థించుచున్నాఁడను. .....

ఆటపాక, 30-1-10 శేవక్డు, బండా శ్రీశయిలం.

---

2 నే పండ్రంగి రామారావు అనేక నమస్కారములుచేసి చేయుంగలవిన్న
పములు... నెనుక నేను మనవిచేసుకున్నప్పుడు తమరు శతావధానం చేసెద
మని సెలవుయిచ్చినారు గాని అప్పుడు మాయద్దేము నెరవేరలేదు. ఇప్పుడు
తిరిగి యిక్కడ కాలేజీ విద్యార్థులు అతి కుతూహలముగా నున్నారు. ఈవిష
యమై యిప్పుడు తిరుపతిశాస్త్రులవారి దగ్గరకు నెల్లి వారి అనుమతిని పొంది
నాము. కాబట్టి మాయందు దయవుంచి మాపార్థన కనుకూలమగు జవాబు తిరుగు
టపాలో వ్రాయగలందులకు గోరుచున్నాము చిత్తగించవలెను.

పిఠాపురం రాజావారి కాలేజి
హాస్టలు, కాకినాడ, 27-11-11 } పండ్రంగి రామారావు.

3 ఇక్కడ కాకినాడలో స్టూడెంట్సు అవధానము చేయించెదమని అడుగు
చున్నారు. మీకును వాగ్యుముగు మీ అభిప్రాయము చెప్పుడు... దిll తిll

---

(÷)...కర్ణాకర్ణి వినియుండి మిమ్మునుఁ బార్థించినచో బ్రహ్మశ్రీ తిరుపతి
శాస్త్రులగారి సహా మీరు వస్తారను నమ్మకముతో నిచ్చట నీనెల 19, 20

ఊ. ఇంతటివన్క్ర్ ప్రాసికొనుటే విషయమ్ము స్వకీయ మాటచేఁ
గొంతవొసంగు, 'దాత' నని కూడ లిఖించుట యెట్టు లొప్పుఁ? గా
సంత యుదారతాగరిమ యంటనిశిష్యులు బ్రిహ్మశాస్త్రి స
తాంతరభోక్తలంమఁ గల రం చనుకోకు కుమార! చెప్పితిఁ.

తేదీలను తమ రుభయులను శతావధానము సల్పుటకు నేర్పాటు చేసినారము గాన మీరు తప్పక 18 వ తేదీకే దయచేసి మమ్ము నానందింపజేయ మిక్కిలిగా ప్రార్థించుచున్నాము. తిరుపతిశాస్త్రిగారిని తీసుకొని మీరు తప్పకపత్తురని నమ్మకముతో కొన్ని ప్రయత్నములను జేసియున్నారము. కావున తమరు తప్పక రావలయును. చిత్తగించవలయును.

ఇట్లు విధేయులు

గుంటూరు
12-8-11 } రంగావర్ధుల హనుమయ్య. (జిల్లాకోర్టు ప్లీడరు)
వేమూరి వెంకటసుబ్బారావు, (జిల్లాకోర్టు శిరస్తాదారు)

(5)...హైలుదగ్గరనుండి గ్రామములోనికి సకలసంభ్రమలఁ దీసికొనిపోవలయునని కుతూహలపడుచున్నారు. గనుక తాముభయులు సమకాలమునకే పత్తురని యెంతును

శిష్ట హనుమచ్ఛాస్త్రి.

(6)...తమకు లోగడ యుత్తరము వ్రాసియుంటిని ...తమరు శ్రీతిరుపతిశాస్త్రిగారు ఒకసారిగా గుంటూరుకు దయచేసినయడల వుత్సవరూపకముగా గ్రామములోనికి తమరిని తీసుకరావలయునని నాకోరిక. ...గుంటూరు స్టేషను వద్ద స్నేహితులందరు తమరాకకు యెదురుచూచుచుందురు గనుక యీప్రకారము చేయుదురని నాకోరిక.

గుంటూరు, 15-8-11. మజుందారు వెంకటహనుమంతరావు.

---

(7)...తామున్న ఆరోజుకు యిచ్చటికి దయచేసి సభ జరుపగలందులకు మిక్కిలి వేడుకగలవారమై యున్నారము. ఇట్లు విధేయుడు

పినపాడు, 15-9-1911. తూములూరి కోటయ్య.

(ఓ)...12-12-11 అద్దంకిలో అవభానమట వత్తురా? సత్తెనపల్లికి వచ్చే ఆదివారం రాగలరా?...

గుంటూరు, 4-11-11. రంగావర్ధుల హనుమయ్య.

(6) బ్రి హ్మ గు రు ప ర్వ ము

ఉ. అమ్మహనీయుఁ డే రహరహమ్మును నీవును బావయుఁ జప
మ్మిమ్మగఁ జేయుచోఁ గృతము సీగతిఁ జేసినపాప మెల్లనుఁ
బమ్మాయి పోవు; నట్లొనరుపం బ్రియతింపుము; రామదేవుపా
దమ్ములు వొల్చి క్షేత్రిమునఁ దానమొనర్చి పొనర్పు మీక్రియఁ.

చ. ధవళగిరిన్ మహోమహుఁ డతం డొకసత్రిము వెట్టి, శిష్యులం
గవులను జేయుచున్ సుఖముగా మఱి వారికి నర్థకోటికిం
బ్రివిమల మన్నదానము నపారముగా నొనరించుఁ దద్గురుం
దవిలిన శిష్యుఁ డించుక యుదారత నేర్చుటదేమి లెక్కయా!

ఉ. అమ్మహనీయునింట నెల యయ్యెడు నంతకు నొక్క పుట్టెబి
య్యమ్మ సుమారు వారుఁ దమదైన కుటుంబముగాక శిష్యసం
ఘు; మ్మతిథివర్జమ్మును సుఖమ్మున భోజనమాచరింపఁ; బు
ణ్యమ్మున బ్రహ్మపండితునికన్న మఱొక్కని కెన్న నున్నదే!

ఉ. ఉన్నది రెడ్డిసీమ, తమ కుండెడి దించుక వృత్తి, దాని కె
న్నెన్నియొ యోగమల్ కుదిరెనేని ఫలించు, ఫలించు దానిలోఁ
దిన్నదిగాక తా రయితు దెచ్చి యొసంగుఫల మ్మ్రదెంత హె
చ్చున్నను వీరికొక్క నెలయోపునో, యోపదో! సందియమ్మగున్.

ఉ. ఆయనభూత్మ్నిభార్య గ, దా యిల్లాలనఁగ! నాఖ్యయనేల? నిజం
బే యన్నపూర్ణ యాపె, వృథాయుంతురె యట్టిచేరు తఱ్ఱులెవ్వర్!

ఉ. చెన్నఁటిచూపుచూచి యొకశిష్యునిసేనియు 'నేమిరా' యటం
చు న్నిరసించి పల్క దిది చోద్యము; దేశికభార్య లిట్టివా
రున్నది వింటిమే? మఱియునొక్కటి, లోకులు తన్నుఁదిట్టినన్
సన్నుతిఁజేసినన్ సమము; సాటిమ లెవ్వరు? బ్రహ్మకాణికిన్.

ఉ. "జాతకచర్య"యంచు గురుసంతతిఁ దెల్పెడుపట్టి వీరివి
ఖ్యాతిని విస్తరించితిని నక్కడఁజూడఁగలాడఁ, బిందులోఁ
బాతకహారి తచ్చరిత పాఠము నీకును, నాకు, బావకుం
బ్రీతదొసంగులన్ వొలిచి భద్రములన్ గలిగింప నెత్తితిన్.

శా. ఏనేఁ డాదు మఱొక్క శిష్యుఁడును మాయీసద్గురుబ్రహ్మవి
ద్యానాథున్ సురభావలోఁ దెలిపి కార్తఘ్నాఘభారాపహో
ధీనానూనవచస్కతన్ బరఁగెఁ దద్దివ్యద్వచోధార, ని
త్యానందాత్ముఁడు, మద్గురూత్తముఁడు నిన్నత్యంతమున్ బ్రోచుతన్.

ఉ. ఎంతటి పాపమేని రచియించునుగాక, కృతఘ్నుఁడై ఋజు
స్వాంతు గురూత్తమున్ దెగడి వర్తిలుఁగా, కలచర్ల బ్రహ్మవా
క్కాంతుచరిత్రమున్ జదివి కాఁగలఁ డుత్తముఁడంచు నెంచు మ
త్స్వాంతము; తచ్చరిత్రము కృతఘ్నుఁ గృతజ్ఞు నొనర్పఁజాలదో!

క. ఆచరిత వ్రాసి నతఁడును నా చినతండ్రికొమరుఁడును నాకడఁ, దిర్వ
త్యాచార్యు నొద్ద శిష్యత, నోఁచి పిదప బ్రహ్మసేవనోఁచి రెలుఁగువిూ!

క. కాననతండు సతీర్థ్యుఁడు, మా నిజశిష్యుండు నగుట మాకడ కల * బ్ర
హ్మానూన చరిత నంపెను, దీనిని ముద్రింపుఁడని విధేయత కలిమిన్.

చ. అలచరితంబు నీకు శుభమౌపని కెంతయుఁ జాలునంచు ని
మ్ములఁ గొని కొంత యియ్యెడల ముద్రితముం బొనరించువాఁడ; యో
గ్యులు గురుపట్ల నిల్లనుమి కొందఱు శిష్యులు వ్రాయువ్రాఁత; లే
ఖులుఁడును పాడువ్రాఁతలకు గాదిగఁ డంచిది చెప్పు నొప్పుగన్. 130

---

* శ్రీచర్ల బ్రహ్మగురువరచరిత్ర సంగ్రహము.

...శ్లో॥ విద్యావాసగృహం పరోపకరణోత్పత్తిస్థలం సత్కృపో। పఘ్నం పుంజిత సత్త్వ మున్నతయశఃకాయం ప్రతిష్ఠాలయం। రాజత్సద్గుణరత్నరోహణ గిరిం ధర్మస్వరూప మ్ముదా। విద్వద్బృన్దవతంస మాత్మనిధజే బ్రహ్మాఖ్యవిద్యాగురుం॥ ...శ్లో॥ గోదావరీమండలరాజమానో నీలర్షభగ్రామవర (కడియెద్దు) శ్చకాస్తి। ఆరాచ్ఛ విద్యాధరతీర్థవర్యా, ద్యతాత్ర విరాసీ ద్భగవాన్ కుమారః॥ శ్లో॥ ద్విజస్తస్మి న్నేకోఽవస దుపవదాద్రివిడవరః। ప్రసిద్ధో వీరాఖ్యోజనిము పగతో లోహితకులే। లసచ్చర్లోపాఖ్యో నియమితమనా స్సం చ్ఛుచిరపి। హరి డాలోకేకుర్వ న్దినకరనతీ ర్భక్తికలితః॥ శ్లో॥ ప్రాణాంభోనిధిరంధ్రవారిధిమితే ష్వబ్దే ష్వతీతేషు స। త్స్వకల్యాదిచ శాలివాహనశకే షట్పాత్రమానీందుషు కోధ్యబ్దేచసహస్యమాస్యధవళే పక్షే తృతీయే తిథౌ। జజ్ఞే తస్య చతుర్థసూను రిహచాఽ ముత్రార్థసంసాధకః॥ శ్లో॥ ఛాత్రాణా ముపబృంహణా దుతలస

ద్ధర్మస్యపుణ్యస్యవా। విద్యాయా అథవా నచే దధిగతబ్రిహ్మైక భావస్థితేః।
యద్వా2శేషజనోపకారక కలాశాలాది నిర్మ్రాణతో। బ్రిహ్మ త్యుత్తమనామ
సార్థకతయా పితా2స్య నిర్ధారితం॥ ...శ్లో॥ వారాణసీం। జగమిషుః పరిశిష్ట
శాస్త్రి। పాఠాయ భూసురవరస్న గురోరనుజ్ఞాం। లబ్ధ్వాతికాతుకయంత స్తదను
పత్రితస్థే। పౌరై స్సతీర్థ్యనివహైరపిభువ్యామాణః॥ .....శ్లో॥ కాశీనాధబుధో
హి యద్గురువరః కాశ్యాంవశిష్టాయితో। యచ్ఛిష్య స్సకలార్థవిద్గురుయశా బ్రిహ్మీ
బాలశాస్త్రి మహా॥ ఏవం శ్రీహరిశాస్త్ర్యు నుత్తమగుణో వాక్యార్థచాన్ద్రికరః।
కాశ్యాంభూపనిషేవితో వ్యజయత శ్రీరాజరాజో బుధః॥ ...శ్లో॥ ఇతి పూడశ
వాసరా నుషిత్వా। నిజగే హే స్వవివాహ సంభ్రమేణ। నిజ
సోదర దుర్గపండితేన పరితిగన్తుం ఖలు నిశ్చికాయకాశీం॥
...శ్లో॥ షట్చత్వారింశు షడంగేషు షడ్భాషా షణ్మతేషుచ। పర్జ్ఞా యస్యస్థితా
తస్మై బ్రిహ్మాంతర్వాణయే నమః॥ ... శ్లో॥ ఇత్థ మేవన్యపసన్నిధా బుధై।
శ్శాస్త్రిషడ్డపపరీక్షితో భవత। శ్లాఘితో బహుమతస్సభాస్థలే। నిర్జగామ బుధ
నిర్జయాయ సః॥ ... శ్లో॥ మూరేణ కాలనియమేన బహుద్విజానాం। కోలా
హలేన నియతాశనభోజనేన సత్రేషు భుక్తి రధికశ్రిమకారిణీతి। జ్ఞాత్వాహా
శిష్యనివహాయ దదాతిచాన్నమ్॥ శ్లో॥ ఇతి జగదుపకారస్య। పరితిపద మఖిలైస్తు
నుత్యిమానస్య। పరిణామశూల బాధా2పరిణతవయసో2పి దేశసంచారాత్॥
...శ్లో॥ శనకైరగమద్విద్వాంత్స్వగ్రిమం "సుకడియద్ద" నామానం। శ్రీరామో
వనవాసా। దివ సాకేతంన్యణాం పరిమోదేన॥ ... శ్లో॥ 'స్వస్యాలకః పతితు
మారభతా2గమం య। శాస్త్రిణి పాఠయతి శిష్యగణం స్వపశ్చాత్। విద్యార్థి
తాం తిరుపతిః కవివేంకటేశో। యాతౌచ యా కవితయా గురుకీర్తిసాన్ద్రి॥
...శ్లో॥ న కేవలం ఛాత్రిగణాయ భోజనం। దదాతి పాంథావళయేచ సన్తతం।
తత స్తదీయం సదనం సమీర్యతే। న పాఠశాలేతిన సత్ర మిత్యపి॥ శ్లో॥ రాత్రి
త్రిహోరాసమయే పరిబుద్ధః। కరిమేణశిష్యానఖిలా న్పరిబోధ్య। శాస్త్రిణి
సంపాఠయితుం ప్రవృత్త। స్సమాపయేద్ద్వాదశ ఘంటికాస్తే॥ శ్లో॥ చిత్రంకేచన
కావ్య నాటక మహాలంకారచమ్పూముఖ। గ్రిన్థా న్వ్యాపకశిష్యకర్ణ సవిధేసమ్య
క్పఠన్తో2నిశం। సాహిత్యపరిచు రాస్తత స్సవినయం బ్రహ్మాఖ్య సూర్యస్థితే
శ్రిమదాన్ధ్రకృతి మధ్యగీషత కిమస్త్యస్మా తక్కలాకాంక్షిణాం॥ శ్లో॥ యాదృక్పే
మగురో స్సశిష్యనివహే గురాన్వ స్తతోప్యున్నతం, ఖ్యాతైః కిం సుతనిర్వి
శేషమపితౌ సంపశ్యతో జంపతీ, దూరే బంధుజనా న్వివాహాయ పితరా దేశంద

విద్యార్థినాం, బాలానాం కిము సౌఖ్య మస్తి గురుసత్కారుణ్యతోఽన్యద్భవి॥ శ్లో॥ దానం కలావమృతసాధన మిత్యవోచత్, దానే ష్వనుత్తమమితిస్మృత మన్నదానం, పిత్యాత్తభూతపరితృప్తి నిదానభూత, మిత్యన్నహంపరితనోత్యమి తాన్నదానమ్॥ శ్లో॥ నిస్సాననన్యగతికా నితరా ద్విజాతీ, న్విద్యార్థినశ్చ కృతదారపరిగ్రహాంత్సః। కాశ్యామివ ద్విజనిమస్కరితా పిదాన, లబ్ధాతిదోష హరణాయ కరోతి విద్వాన్॥ ... శ్లో॥ మధ్యే మధ్యే కేనచి ద్ధేతునాఽయం। భక్ష్యేభోజ్యే ర్లడ్డుకై రన్నదానం। భూదేవానాం సంభ్రిమా త్సంతనోతి। పార్శ్వస్థాఽస్తేభూతతృప్తేః పరంకిమ్॥ శ్లో॥ చిత్రం ద్వాదశవాసరేషుమి లిత్వా గోదావరీ పుష్కర, స్నానార్థం ప్రతిపత్తి చోపదిశతో విప్రాం ల్సహస్రాధికాన్, నాఽలోచ్య శ్రిమమున్నతం ధన మయం సంపాద్య భక్ష్యా దిభి, స్సంతర్ప్యాధికపుణ్య మాప భువి కిందృష్టఃక్వచిత్తత్సమః॥ ...శ్లో॥వికా రినామాఽ సువికారకారీ, సమాగతష్షడ్రిపుకూటతోఽబ్ధిః, పుణ్యోచ్చయం బ్రిహ్మగురో రతీవాఽ, సహిష్ణునాజ్ఞప్త ఇవాబ్జజే॥ శ్లో॥ భూదేవాయుతతర్ప ణం దశదినైర్గోపాదతీర్థోజ్వల, తోఽవ్యూరాఖ్యపురేఽన్తిక పరివిలసచ్ఛ్రి కోటిలింగస్థలే, శ్రేతేర్పిపాదగయాహ్వయేఽపిచ నిజశ్వే తాదిపుర్యాం తథా, కర్తుం బ్రిహ్మసుధీ రియేష జగతఃక్షేమాయ కామాయచ॥ శ్లో॥ ఓషమ్యాం కృతాగ్ధస్థిథా బ్రిహ్మవిద్యా। సుపక్వాన్తమన్త్రాదికాన్తింసమాప్య, సుభ్రాషు విప్రేషు పశ్యంత్స తుష్యన్। పరిత్యజ్య దేహంగతో బ్రహ్మణైక్యం॥ శ్లో॥ ది వంగతే బ్రహ్మబుధేధరాఽ సీత్సశబ్దహీనా బతధర్మశూన్యా, కలార్థివర్గో విషలో బభూవ। క్షుధాతురఃపాన్థగణ స్తదాఽసీత్॥ ... శ్లో॥ తతాన్యలఃపతితాగమ స్సగుణభా, క్ష్మావిశ్వనాథో బుధ। స్థిత్వా తత్రతదార్జితాపనిధనై ర్వర్షాశతై స్సత్కృతఃఽ। విద్యార్థిపరికరం యథాకథ మథో తత్సకాలాగతం విద్యాబుద్ధియుతం కరోతిహి గురో ర్ధన్యత్వమాపాదయత్॥ శ్లో॥ వేమూర్య పాఖ్యనరసింహకృతం సభక్తి శ్రీబ్రిహ్మపండితచరిత్రమిదం పవిత్రం, యావ ద్దివాకరనిశాకరతారకాళి। స్థన జ్జయే త్సుఖయుతా మనుజా భవేయుఃశ్రీ

మ॥ కలిమానం బొకయ్యెడువే లరుగ నేకత్రిస్థసప్తగ్రిహ, మ్మ్మలకుక్ష్మాంతి యొనర్చుచుక్ష్మ శ్రమ లవమ్ముక్ష్మ లేకయే బ్రహ్మముక్ష్మ, గలిసెక్ష్మ బ్రహ్మ గురుత్తమండు దశమిన్ గంజాప్తవారంబునక్ష్మ, ఖిలసంచారి వికారి కార్తిక వాక్షి శ్రిగపక్షమ్మునక్ష్మ.

తి॥ వెం॥

మ. గురుభక్తిఁ బరశుప్రచారనిరతక్ష్మారావనీపాలసం
హరణప్రాప్తయశోభిశోభి జమదగ్న్యాతోగ్రదభ్రవ్రతఁ దెల్పు నా
కరశే! యిట్టిఁడ నెట్లు శిష్యుఁ డయితో? యం తేవసద్ధర్మదు
ర్మరణోపజ్ఞమరుద్యమక్వథితధీరవ్రాతచేతోంబుజా!

మ. గురుభక్తిప్రథితుల్ మహామహు లనేకుల్ సర్వలోకైకదు
స్తరవిస్తారిత నిస్తులైనసనితాంతధ్వాంతనిర్మూలనా
పరభాస్వత్తపభాస్కరుల్ వొలుచు నిక్కాలంబునఁ నాకు నీ
వరశే! శిష్యుఁడ వట్టులైతివొకదా, యాచార్యనిందావహా!

మ. ఒకఁడుఁ గన్పడఁడిట్టి యీకలిని నీ కోశిష్య! తుల్యుండు, పా
యకుపాధ్యాయునిఁ గొల్వకున్న నతఁ డత్యంతమ్ము పాపాత్ముఁ డం
చకటా, వ్రాసెడియంత సాహసి; మదీయాఘప్రభావంబె నిఁ
వికలాత్మం బొనరింపఁబోలునుజుమీ, వేత్తృత్వసత్తాఖనీ!

శా. నీకుఁ జిక్కిన యీకృతఘ్నతను నేనే నేర్పినట్లే తుదిఁ
లోకుల్ వాకొనువార లేమొ? యని లోలోఁ జింత నేఁ గాంతు; వి
ద్యాకల్పద్రుము లస్మదీయగురు లేతన్నింద రాకుండ నా
పాకం జేర్పడఁగా వచించి ననుఁ గాపాడఁ బ్రియత్నించుతఁ.

ఉ. ఏకుటిలంపుఁ బాపములు నీయఘతుల్యము కావు; భారత
శ్లోకము లిట్లు చెప్పు, నవి సూరివరుల్ శిరసావహింత్రు; నా
లీకచరిత్రలోఁ గను, మలీకము గాఁ దలపోయఁబోకు; మా
రా! కలికాలమేని యఘు మంత సహింతురె భగ్నచింతనుల్?

చ. గురుఁ డొకచో సహేతుకము కొండొకవేఁడిమి నూనుఁగాక కో
పరసము తగ్గఁ జేయుట కుపాయము లుండవె? వానిమీఁదముల్
బెఱుకుట, వానిగ్రంథములు వెక్కిరిపించుట, 'వేరు' లౌటయుఁ
జరిగెనె యొన్నఁడేని? యొకచాత్రి నుదాహరణంబు చూపెదే?

ఉ. ఊరక యుండు సేని యఘు మూరక యుండదు నీకు బౌద్ధకం
బై గహిఁ బీడ వెట్టు, నది యస్మదభీష్టము గాద; యిప్పుడో
కారణ ముండి కాళ్లఁ బడఁగాఁ జనుదేరక యుందుగాఁ నీ
దూరచనఁ గుఱించి మది దుఃఖము చెంది సుఖింతు వాపయిఁ.

చ. ఎటిఁగి యెఱుంగ కేయఘమునేని పొనర్చియుఁ బిమ్మటఁ జనుం
"డరరె! యఘుంబు చేసితి" నటం చొకకొంత మదిఁ దపించి దు
స్తరమగు పాపమేనియును దాఁటఁగఁ జాలెడిఁ, బైకిఁ బాపముఁ
బొరయుట తెల్పనేని సరిపోయె నిరాగసుఁ డాతఁ డంతతో.

ఉ. ఎన్నఁటికేని గాళ్లఁ బడుటే సదుపాయ, మఘుంబు నాఁడె పో
సన్నగిలుఁ; గుఱుఁ దెగడుసాహస మూని యెదో లిఖించి సం
పన్నగృహస్థులౌ జనులమన్ననఁ గైకొన, వెవ్వరో నినుం
"బన్నము బాగు బా" గనినఁ బాడకు నోరికి వచ్చినట్లుగఁ.

ఉ. చెప్పెడివారు నీ కకట! శ్రేయము గూర్చెడివార లగారు; నా
చప్పనికూఁతలే తుదకు సద్గతిఁ జూపును నీకు; సూర్యరా
విప్పుడు నిన్నుఁ గైకొనుటకేనియు నే నిడు చప్పకూఁతలే
తప్పక కారణంబునుమి! తప్పుడుతోఁ బికసేని వీడుమీ!

(7) ఆత్మవైభవపర్వము

ఉ. నన్నును గారవించు నరనాథులు లే కొకసాకు పన్ని నీ
యిన్నపదంబునం జెటులనో పడ నెంచితి నంచు నెంచఁ; కిం
చన్నను గారవించు నృపతుల్ శత మన్నను లోక మెప్పఁ; నీ
వన్నను విశ్వసింపవలదా? యిలఁ దా సకలం బెఱుంగదా!

ఉ. అప్పనృపాలుఁ డింక నొకయబ్దములోఁ దన పోకఁజింగి మేల్
చిప్పిల "శాస్త్రిగారి కెటు చేసితి వార్షిక మెల్లకాలముం
దప్పక యట్టులే యిడుఁడు నాకు ముదం బగు దానఁ జేసి" యం
చొప్పఁగఁ జెప్పి, నీ వెఱుఁగవో సుత! కోకిల వైతి వంతకే!

చ. ఎఱుఁగుదె యప్పరాయన్నపు? నించుక యాతనిసొమ్ము కాకితోఁ
దిరిగెడునప్డు తింటి, వది తేనుఱు వచ్చినయప్పుడైన న
న్నరపతి నన్నుఁ జూచెడు ఘనంబగు చూపు స్మరింపుమయ్య! త
త్పగులు కుమారు లాన్నపువిధమ్మునఁ జూతురు నన్ను నేఁటికిఁ.

తే. గీ. * ఆత్మకూరును గద్వాల యరయుచుండు
నాయురాకకు నేఁటి; నీయురూహ

---

* "మీరు ఈడిసెంబరులో నెంతత్వరగా రాగలిగిన అంతత్వరగావచ్చిన మా అందఱికి చాలా సంతోషము గలుగును....."
నూజివీడు, 16-4-11. నారయ్యప్పారావు

నీకు నుదయింపనేటికి నిన్నఁ జెఱిపి
బాగు పడనేల యిందఱు పగ్రిభువులుండి?

మ. పనిగాఁ దా బెజవాడలో డిగిసుమా ప్రార్థించె 'మున్నిచ్చు భూ
మిని బేర్మిం గొని తండ్రిగారి యశము మెట్టెక్కఁగాఁ జేయుఁ' డం
చును శ్రీయాత్మకురుప్రజాధిపు తనూజుం; డాతనిం బోలు వా
నిని జూపింపుము నేటిరాజులను నెండే శిష్యచూడామణీ!

ఉ. ఇచ్చినభూమి పుచ్చుకొనసేగని మాపయి నల్కఁ బూనకే
వచ్చి గ్రహింపుఁ డంచను నృపాలురు గూడను నేటి యీకలిన్

---

* TELEGRAMS.

"Starting Bezwada to-morrow morning 8-15 train come Bezwada"

Madras, 29th July 1911. Raja of Amarchinta.

"Atmakur Raja coming Bezvada to-morrow evening meet Positively." Cocanada, 19—7—11.

శ్రీరాజా సూరానేని వెంకట నారాయణరావు బహద్దరు జమీందారు పరగణే మయిలవరం వగయిరా దొరవారు దండం.

ఈనెల 19 తేదీని మయిలవరం గ్రామములో మీచే శతావధానము చేయించ దలచినాము. గనుక మీరున్నూ బ్రా॥ శ్రీ॥ తిర్పతిశాస్త్రిగారున్నూ మయిలవరం మకాముకు 18-4-11 తేదీకే రాకోరుతాను.

మైలవరం
7-4-11,

R. S. V. Narayana Rao,
Bahaddar.

శ్రీరాజా వెల్లంకి చినవెంకటరామారావు బహద్దరు జమీందారు ఆఫ్ నడిమితిరువూరు అండ్ వినగడప వగైరా యస్టేట్సు దొరవారు దండము.

.....అప్పుడు శతావధానము కూడా మీవలన చేయించవలెననివున్నది. మేము 1 డిశంబరుకె బందరు చేరుచున్నాము.....వెంటనే జవాబు వ్రాయించవలెను.

31-11-1912
మదరాసు

Raja Vellanky China Venkata
Rama Rao Bahaddar

గర్చ్చఅ నుండిరే? యశముగాక మఱొక్కటి నిల్వఁ బోదు; తత్సచ్చరితంబు శాశ్వతము దానము మే మని పట్టకుండినఁ.

ఊ. గుంటురి పోరుహేతువునఁ గోరిన యానరపాలుఁ జూడఁ బోకుంటిమి; యాన్నృపాలమణి యొండొక సైఁచనుగాక మమ్మ్రి; "హు" ష్షంట మఱెవ్వరో నుడువుమయ్య? భవన్నరపాలుఁ డొక్కొ? యాదంటయు నొప్పఁ డీనుడికిఁ దజ్ఞుఁడు యోగ్యుఁడు నే నెఱుఁగుదుఁ.

ఊ. ఆయనయొద్ద నెక్రమెరి యత్యములుం డతఁడేని యిట్లుగాఁ గూయుఁ నెడఁ సహింపఁ, డలఁకోవిదుదర్శన మాయె నాకు, బల్ ధీయుతుఁ డం చెటిఁంగితి; విధేయుఁ డతండును 'హుష్ణు' పల్కఁడో హో! యెవ రాడకుండినను 'హుష్ణు' జనించె భవన్మ్రిఖంబునఁ.

క. గుంటురి గుంటల వ్రాఁతలు, గంటిని బల్కాతి నటంచుఁ గ్రమ్మ్రికొనెదో? యప్పంటికి గుంటురి గొంటరి, జంటలు జనియింపమిఁ బొసంగ దది సుతా!

తే. గీ. ఇంకెవరు 'హు' ష్షనిరో వేరినెత్తితెల్పి
మల్లవారినె మెప్పించి యడఁతు నీదు
తప్పుడుపర్సిసంగమును; వృథా మొప్పెవగుచుఁ
బాడువార్ఁతలు గిలెక్కాదే భయము విడిచి.

శా. * సన్నాసుల్ మొద లెల్లరాజులు ననుఁ సారజ్ఞుఁగా నెంచి వే
ర్మి న్నామాటిలయందు నించి యనువర్తింతు ర్గురుఁ బోలె 'హు'

Madras, 24-10-12

(శ్రీరాజా నడిమితిరువ్వూరు అండ్ వినగడపవ్వై రాయ్వేట్టు న్ దొరగారి వద్దనుండి)

.....శతావధానముకూడా చేయించుచున్నాము ..... 6, 7 తేదీలకు తమరు బందరు మకాములో వుండుటకు ప్రార్థించుచున్నాము ..... మీ జాబుకు యెదురుచూచుచున్నాము. చిత్తగించవలయును.

———

శ్రీమత్పర దేవతా ప్రసాదోస్తు.

క. *దేవీ భాగవతాంబుధి, భావామృతము న్మథించి భక్తవరుల సం
భావించు మీదుచరితము, పావనమై దచ్చికడలఁ బ్రఖ్యాతి గనున్.

గీ. చక్కెర మెక్కెడి చలిచీమ వడుపునఁ, దీపిసీటి కెక్కు చేఁపగిది
భాగవతామృత పానసంసక్తిమైఁ, దనివి చనదడేమి దాహమహిమ.

(పరమ శివేంద్రసరస్వతి) జ్ఞానానందుఁడు

ష్ణా ! యెవ్వారినోట వచ్చినదో నా కామాట వాక్రుచ్చు, వా
రి న్నే నే చని యడ్డెదఁ ఘనుఁడో? సూరిశ్రేష్ఠుఁడో? భ్రష్టుఁడో?

ఉ. భ్రష్టుఁడు వల్కినేని యలవానికి వందనముల్ ఘటింతు; సు
తశ్రేష్ఠుఁ డెవండుగాని చని కే ల్మ్రొగిపింతు; వృథాగ నెందు కీ
ముష్టిప్రసంగ? మూరవుర, మూర్ఖత యెంతకు వచ్చెఁ! దిర్వతి
స్రిష్ట నెదుర్వలేక పెలుచఁ గుఱుచల్ లిఖియింతువే, సుతా !

మ. ఘనతేజుండు దివాకరుం డనఁ * గృతఘ్నఘ్నుండు తద్దేవుపే
రున నెవ్వానికులం బిలఁ బెలసె సారూప్యస్థితిఁ వానితోఁ
బెనఁగఁ జాలుకృతఘ్ను లుండుఁనెడ రేపే పచ్చి సాక్షాద్ధరో
చను నోడించుఁ దమస్సమూహజలదస్వర్భానుకేతుప్రిభల్.

మ. ఎవరీ 'హు' ష్ణనువారు? నీ వెఱుఁగుచో నేర్పాటుగాఁ జెప్పు, వా
రవనీపాలురొ? మంత్రిసత్తములొ? లోకాలోకపర్యంతభూ
భువనవ్యాప్తదివ్యకీర్తికలనాస్ఫూర్తిఁ విడంబించువా
రెవరేనిఁ జని వారిమెచ్చు గొని నీ యీవాక్కు బంధించెదఁ.

మ. ఎవ రా " వాసియు వన్నెయుఁ గలుగువా, రెందుండువా, రెట్టివా
భవ మెప్పారెడువార, లేమతమునఁ బద్ధాదరుల్? సెప్పు నీ
కవనమ్మునఁ గురుభక్తియుఁ మిగుల శ్లాఘాపాత్రి మం చెంచి న
న్నవమానింపఁగ "హుష్ణ హు" ష్ణ నిరొకో? యంతేవసద్ధూర్వహా.

శా. భావత్కపరితిభం గనుంగొని భవద్వాణిఁ విలోకించి నీ
భావంబున్ సరిగా గ్రహించినయెడఁ బల్కుం డొరున్ "హుష్ణు"; నీ
చేవల్ సూచిన వాని కింకొకనిపైఁ జీకాకునుం బుట్టునే?
దేవానాంప్రియతాఖనీ? గురుని నిందింతే యసత్యోక్తులఁ.

మ. ఒకసందర్భముఁ జూచినన్ సకలమున్ యోజింపఁగా వచ్చు నీ
యఃలంకత్వము వేఱె చెప్పవలెనే! యీయీ దురుద్యోగమే
వ్రికటించున్, బునరుక్తి కాస్పదుఁడవై వర్ణించుచోఁ, 'జె ప్పాకం,
డొకఁడో? సిద్ధి' యటన్న సామెతసుమీ యూహించుకో' మ్మాత్మలో.

---

* (శ్రీమదారామాయణములోని ఆదిత్య హృదయమునుండి.)

శ్లో॥ కృతఘ్నఘ్నాయ దేవాయ జ్యోతిషాంపతయే నమః

చ. 'గురుఁ డెటువంటివాఁడు? గుణకోటియెడన్, జరితంబుపట్ల, శాం
కరి! నను నెట్టివానిగను గన్గొన నేర్చితి? తచ్చరిత్రమున్
బరిపరి నాచరిత్రమును బట్టి వచింపు' మటన్న స్వప్నమం
దరయఁగఁ జేయనంబిక యథార్థ మటుల్ భజియింపు మీశ్వరిన్.

ఉ. ఆపె వచించు సర్వమును, నాయమ కెందును లేదు గోప్య, మే
పాపము నెట్టి పుణ్యమును బాలన చేసెడి తల్లి "హుష్షు" దా
నీపయి నుంచునో? నిను గణింపక నాపయి నుంచునో? పృథా
లాపము లూడ్చి కన్గొనుము లక్ష్యము తప్పక కొల్వు మంబికన్.

క. గురుశిష్యధర్మముల శం, కరుకతనన్ వినియె నాపె స్కాంపమునం ది
త్తెఱఁగు కనంబడు నీకున్, దరణోపాయంబు చూపఁ దగు నాపె సుతా!

క. ఓరా! నను హుష్షని నీ, సారాచారములు మెచ్చు జనులుం గలరో
కో? రమ్మరమ్మ పోవుద, మేరాజస్య కడ కేని యిది తేటపడున్.

ఉ. మూల ముడింగి సారెకును ముష్టిప్రసంగము నీవు బాపయున్
జాల లిఖింప వచ్చు, నెకసక్కెము లాడఁగ వచ్చుఁగాక, టా
ట్లా కైటు సాగు వేరొకయెడన్? బొనరించినలోపముల్, వృథా
పేర్మిటులున్ శిరమ్మునకు ప్రేఁగు ఘటింపక యీడఁబోవునే.

ఉ. ఎన్నటినేనిఁ గప్ప జగదీడ్యతరం బగుశక్తి, యట్టిదే
యున్నయెడన్ గురుండెగడి యున్నతిఁ గోరఁగనేల? కీర్తికిన్
దిన్ననితోర్మివయే కలదు, దేవుఁడు దాని నొసంగకుంటయే
యిన్నిటొసంగు లిక్కరణి నీవొనరించుమనిమిత్త మర్భకా! 163

శా. పాపంబుల్ పలుకీతు, లందెదియొ యెప్పాటన్ మనుష్యుండు తా
మాపో రేపా యొనర్పకుండుట యసంభావ్యంబు; నేఁ డన్న, హా
లాపానాదులు సైతమున్ ఘనులె హేలన్ జేయుచున్నారు నీ
వాపాదించు కృతఘ్నతాభరమొ? తాత్యజ్యంబౌఁ జుమీ యేరికిన్.

ఉ. దీనిమహత్త్వమున్ దెలిపి తిన్నని తోర్మివను బెట్టకున్నచో
హీనునిగాఁగ నన్ విబుధు లెంతురు, నీకును లేదు ముక్తి; డెం
దానఁ బునఃప్రనర్మనన నాగురుతన్ గుటిచేసి చేసి వ్యా
ఖ్యానమొనర్చి తిన్నఁబడి కైకొనుమయ్య కుమార! భద్రముల్.

క. నినుఁ జెఱుప నెంచినఁ న, న్నును * 'నేదో'కవి, యటంచునుం దిట్టినజా
బును తేనియొద్ది కంపినఁ, బనుపడదే, నాదుకోర్కి బ్రహ్మాండంబే? 166

పల్లెపాలెము.

* "శ్రీగంగాభాగీరథీసమానులను... రావుగార్కి. నీవు వెంకటరామ కృష్ణకవులకును తిర్పతి వెంకటకవులకును తంత్రిము పెట్టినట్టు విన్నాను నీకు అందువల్ల వెంకటయైనను లాభములేదు. ...నా పేరు వ్రాయకపోవుట మరచి వ్రాయలేదు. !(బూతుమాటలతో చేవ్రాలు)

ఇందు చేవ్రాలు మాలమాదిగలుకూడ నుచ్చరింపని బూతుమాటతో వ్రాయబట్లుండ నిది యెవరినుద్దేశించి వ్రాయఁబడినదో వారిని దిట్టిన తిట్లకుఁ బరిమితిలేదు. మఱియు నీయుత్తరము కాని కార్డుపై వ్రాయఁబడినది. మొదట పెన్సిలుతో వ్రాసినపిదప వేఱొక సిరాతో దిద్దఁబడియున్నది — ఇఁక నొకమాదిరి సిరాతోఁగూఁడ నొకక్రామడియుఁ గొమ్మును సవరింపఁడి మొత్తము మూడు వ్రాత లుపయోగింపఁ బడినవి. కార్డుపైని అడ్రెస్సు మ॥ రా॥ రా॥ అని యున్నది. లోపల వేరువిధముగా నున్నది. బూతుపేరితోఁ జేసిన వ్రాలు కార్డు పైనిగూడ పెన్సిలుతో వ్రాసినది కలదు మఱియు నిట్టిదే వేఱొక యుత్తరముగూడ నిట్టి చేవ్రాలుతో నీయన నుద్దేశించియే వ్రాసినది కలదు. విషయ భేదము లేదు గాని యందలి యంశములు మఱియుం బచ్చిగానున్నవి. ఇందు రెండుబొమ్మలు వ్రాయఁబడియున్నవి. ఎన్నో బూతు లనేకవిధముల నసందర్భములుగా లిఖింపఁబడి యున్నవి. అవియేవియు నిందుదాహరించుటకు రాజశాసన మెప్పదు కాని యందుఁ దుట్టుదుదను వ్రాసిన తప్పుడు సీసపద్యముమాత్ర ముదాహరణయోగ్యముగా నున్నది.

"సీ॥ పురుషుండవో కలిపురుషుండవోకాని ధూమకేతువుతోడ తుల్యమగుచు భయమొకింతనులేక నిర్భయంబుగ నీవు గ్రామమృగరాజుతో తుల్యమగుచు, నీపలుకును దాని పలుకొక్కటియె కాని కూయదెప్పు డొక్కసారిగాని తే॥ గీ॥ యిట్టి నీ దుష్టచరితంబు యింపుమీర, వ్రాసినాడను నేను వహ్వాయనగ.

చింతగింజవలెను.

యఁ. మిస్టరు. (అవాచ్యపు చేవ్రాలు)

యీపత్రికలు యితరులకుకూడా పంపినాను.

ఊ. "ఎప్పటికేని నీవచటనే సుఖముండువుగాక, నాదుపే
రెప్పకయుండినఁ నృపతిచే వినిపించెదఁగాక; నీదు వా
తప్పడుపేరు లేశతవధానమునుండి మరల్తుఁగాక" యం
చిప్పనిఁ బూనితిఁ జరిగె నిన్నియు నొక్కటి తప్పకుండఁగఁ.

ఊ. ఇప్పటికేని నీయెడలనే దయ నా కధికంబు, నీదు వా
తప్పఁబ్రిసంగ మంతగ నెదఁ జెదరింపదు, నీవు పెట్టువా

పై యుత్తరములు వ్రాయువారు వ్రాయించువారు వీనియం దుద్దేశింపఁబడినవారును జాల దగ్గఱబంధువులు. మాశిష్యులొనర్చెడి యసందర్భ ప్రసంగమును విని మందలించినందులకై వారివంకనుండి యిట్టి యుత్తరములు వెలువడఁజొచ్చినవి. వీనికి సంబంధించిన రికార్డు సర్వమును మూపద్దనున్నది. ఇటీవల నీయవాచ్యపు టుత్తరములంగూర్చి బంధుసముద్రులు కొందరుచేరి మంద లింపఁగా జరిగినయంశము లీక్రింద నుదాహరింపఁబడుచున్నవి.

..."ఈమధ్య వెంకట్రామయ్య యిచ్చోటికి వచ్చినాడు. అప్పుడు యీయుత్తరము నాకు వచ్చినట్లు ప్రసంగవశమున పచ్చినది. .....వెంకటాద్రి మయ్య తమ్ముడు సత్యనారాయణ ఎఱుగక వ్రాసినట్లు దక్షిణామూర్తి మొదలగు వారియొద్దను అన్నాడట. .....దగ్గరబంధుత్వకారణమున నేమియుదలచక మాటలాడ కూరకున్నారము. పాపపుణ్యములు భగవంతునకే యెరుక. ...మా విూద లేనిపోని మాటలాపాదించి ఎవరు వ్రాస్తే వారే యనుభవింతురని..... యూరకున్నారము... వెంకటాద్రిమయ్య తమ్ముడు మాత్రము "మా అన్నయ్య వ్రాయుమంటే నేను వ్రాసినా"నని అక్కడక్కడ అంటున్నాడు. (చేవ్రాలు)

దీనితరువాయినిగూడఁ గొన్నిపంక్తు లీక్రిందవి వ్రాయఁబడినవి.

"వెంకటాద్రిమయ్య తమ్ముడు సత్యము అక్కడక్కడ మా అన్నయ్య వ్రాయమన్నాడు గనుక ... రావున కుత్తరములు వ్రాసినానని చెప్పడముచేత వెంకటాద్రిమయ్యయే వ్రాసినాడేమో యని నేతలచి మొదట మీవిరోధములు నామీదకు కూడా వచ్చినవి యని మీపేరవ్రాసినామను."

శ్లో॥ కర్తాకారయితా చైవ ప్రేరకశ్చను మోదకః। అనునార్యో క్తింబట్టి పైయుత్తరములలోని సంగతి సందర్భములను బట్టియుఁ బ్రాజ్ఞులు విచా రించి మాశిష్యుఁడుగారి గురుభక్తిని నిర్ణయింతురుగాక. ఇతఁడు చెప్పి వ్రాయిం

తప్పుఁ బేరు లాశతధానము పేరును మాపుచుంట నా
ముప్పు నడంచుపొంఁ దెనిది పూనితి నిక్కము నమ్ము మర్భకా.

ఉ. పూనిన పూనికఁ దెలిసి "పొట్టకుఁ బూనితి సైఁపుఁడంచు నా
పై నెనరుంచుఁ డంచు నొకపాటిది యుత్తర మంపికోక, దు
ర్మానపుఁ ద్రోవఁ దొక్కికి యపరాధము పెంపొనరించి కొంటి; వి
ద్దేనియు మంచితోవఁ బడు మిం కపరాధివి కాకు వాకులఁ.

ఉ. ఛాత్రత దాఁచి వేఱొక యసహ్యపు మార్గముఁబట్టి పూర్తిగా
శతుర్గిత వెళ్ళఁబెట్టియుఁ బ్రసక్తికిఁ గాని పరిసక్తిగా గురు
స్తోత్రము లన్యథా సలుపఁ జూచెద, వింతటిలోనె నాయశ
స్సతి మపాతమూనె? పలుసజ్జను లుండఁ గవీందు లుండఁగఁ.

మ. 'అవధానం బొనరింప లేఁ డతఁడు, నాయూచార్యుఁడుం గాఁ' డటం
చవనిఁ మెచ్చఁగఁ జేయలేవు వినుమబ్బా! "తప్పు సైరింపుఁడీ
యవివేకం బొనరించినాఁడ" నన నార్యస్తోమముల్ మెచ్చ "ము
ల్లు వెలార్పంగను నొట్టు గొట్టికొనుటల్" లోకుల్ పరిశంసింతురే.

క. "దాసునితప్పులు దండము, తో సరి"; నామాట వినుము తుచ్ఛపుత్రాఁతల్
వాసి కలహమ్ముఁ బెంచకు, మోసుత ! బుధు * లాడుమాటలూఁకొనపకటా.

ఉ. గుట్టును మట్టునుఁ దెలియు కోయిలపిట్టవు గాన నా యెడఁ
జెట్ట యటన్న నిశ్చయముఁ జేకుఱె నీకుఁ గుమార ! నాకడఁ
జుట్టమె, దైవమో యనిన చూపున నున్న నృపాలు రెందతో
పట్టణసీమలం గలరు పల్లెలయందుఁ గలారు పుత్రకా! 173

చినచో నడుగ నేయక్కరలేదు. తనంతటఁ దానే యీతనితమ్ముఁడు వ్రాసి నచోఁ దమ్మునింబట్టి యన్నగారి వివేక మనుమేయముకాక మానదు. ఆయీ పోకలయందలి యోగ్యతను గూర్చి భగవంతుఁడును దత్తుల్యులగు యోగ్యులును విమర్శింపఁదగువారు.

* బ్రహ్మశ్రీ చెళ్లపిళ్ల వేంకటశాస్త్రిలవారి సన్నిధికి. (నవరత్నమాల)

చ॥ తిరుపతి వేంకటేశ్వర సుధీతిలకుల్ విలసచ్ఛతావధా। నరతిదలిర్పనై
కనరనాథ సభాస్థలులఁ జయంబుగాం। చిరవరకీర్తి దిక్తటులఁజెంది సముజ్జ్వల

ఉ. అందఱుగూడ మూర్ఖు లని యాడిలి, వేగతి నోరు వచ్చెనో
వందలు వేలు పండితులు పత్రిక లిచ్చిరి; యిందు నొక్కఁడున్
మందుఁడు గాని పండితుఁడు మంచి వివేకి యెసంగఁ డొక్కొ? నీ
చందముఁ జూచినన్ దెలియు సాహసి వం చెటువంటి పందకున్.

చంద్రికాపరి! స్ఫురణముఁజూపఁ బండితులు భూరిముదంబున సన్నుతింపఁగన్॥
ఉ॥ ఆరయ సర్వశాస్త్రములయందు సుదంచితమైన సాహితీ। ధోరణి మేలుమే
లని బుధుల్గొనియాడఁ గవిత్వవిద్య కా। ధారము వీరలేయనఁగఁ దద్దయుమించు
పొగడ్తగాంచి యా। ధీరు లుదారభావమున దీపితులై విలసిల్లుచుండఁగన్.
ఉ॥ వేంకటరామకృష్ణు లను పిన్న కవీంద్రులకు నేఁడు వారికిన్। వంకలఁబెట్టి
వారల పరిబంధములందు విమర్శనంబునాఁ। గొంకక వ్యర్థలోపములు గూర్చుట
తాతకు దగ్గనేర్పులై। యింకిటఁ బండితోత్తములకెల్లను గర్వ్యముగాఁగఁ దోఁ
చెడున్॥ ఉ॥ పిన్నలువారు పైకొను కవిత్వమదంబున బద్దులేమివా। కొన్నను
రాజబాట గొని కుంజరమేగ మృగంబులెన్నియో;। చెన్నడికూసినన్ బరువు
వీడొక్కనునో కరికంచునెంచి లో। నెన్నక వీరలయ్యది యపేక్షయొనర్చుట
మేలు సూడఁగన్... ఉ॥ వేంకటరామకృష్ణయకవి ప్రవరుల్! వినుఁడీరు
సత్కళా। సంకలితుల్ కవిత్వసరసజ్ఞులునంచెఱిఁగించు మీదు ప। ద్యాంకములం
గనుంగొనిన నద్భుతలీల శతావధానమా। తంకములేక చేసిన విభంబును దెల్లము
సేయు మీకృతుల్॥ ఉ॥ ఐనను మీకళావిభవ మంచిత చారుకవిత్వశక్తియున్।
ధీనిధులంచుఁ గీర్తిగను తిర్పతి వెంకట సత్కవీంద్రులన్। మానక నించఁజేసెడి
క్రమంబునకున్ బనిపూనినట్లుగాఁ। గానఁగనయ్యెడున్ దగవుగాదిది పండితు
లైనవారికిన్॥ ఉ॥ పిన్నలు మీరు వారుకడుఁ బెద్దలు విద్యలకున్ బొగడ్తకున్।
వన్నియగాదు మీకుఁ బెడవాదము వారలతోడఁ బూన; మీ। కున్న కవిత్వశక్తి
బుధులొప్పఁ బ్రబంధములందుఁ జూపుఁడీ। చిన్నతనంపుచేఁతలు రుచించవు
మీకపకీర్తి దెచ్చెడున్॥ చ॥ తిరుపతి వేంకటేశ్వర సుధీమణులార! యనేక
రాట్సభాం। తరముల మీరుగాంచిన యుదారయశంబున కిప్పు డిట్టులై। వ్యర
విలపించినన్ గొదవవచ్చునె సూర్యుని జేటుగప్పినన్ గురువగు తత్ప్రకాశమునకుం
గొఱవచ్చునె కాన మీరు బం। ధురమగు శాంతిభావమున నూల్కొని యేప్పటి
యట్ల యుండుఁడీ॥ ఇట్లు

అడవి సాంబశివకవి.

ఉ. 'కాకపు లెల్లఁ గాకవికిఁ గాలికి మువ్వనుగట్టి' రంటివే !
యేకముగా జగమ్ము లివి యెల్లను ద్రిమింగెడి నీదుబావ "ము
క్కాకలుదీరినట్టి కవిగండనిగా" నెటు సెప్పి నోట? నీ
కాకవిఁ గూర్చి, తాను నొక కాకవియో, కపియో, పికంబొకో?

చ. "భయపడ కేను రా" ననుచుఁ బల్కితి జ్ఞప్తి యొకింత లేదె! యా
శయమునఁ జూచికో మ్మొకట స్వాంతము మండి పితాపురంబు నా

"...తే॥ గీ॥ అట్టిమీయొద్ద విద్యల నభ్యసించి, కయిత మల్లంగ నేర్పును గాంచి తుదకు, మీరుగురువులు కారనిమిమ్మఁ దెగడు, ననుఁగుశిష్యులు గలరని యనఁ గవింటి. క. వారలదెసఁ గోపింపక, తారూరక యుండవేఁడెదను గాకున్నఁ దారించుక కోపించిన, వారికి నేమంబుగాదు పండితులారా! ఉ. ధర్మన ముఖ్య లోశతవధానశతాంగమ! దారినూపఁగా, నిర్మలమైన మార్గమున నిన్నల తిర్పతి వేంకటేశ్వరుల్, గూర్మినిదేశదేశములఁ గుమ్మరఁజేసిరి నేడునీదుదు, ష్కర్మమదేమొ యూర్చుచును గాకవులీడ్వఁగ దొల్లెదక్కటా. క. నీకుఁగల యశము సెడదిదె, కాకవులంబాఱఁదోలి ఘనతిర్పతి సు, శ్లోకుఁడును వేంకటే శుఁడు, సాఁకుచునున్నారు నిన్ను జయ మగు నీకున్. సూర్యభట్ల వైద్యనాథం.

..... శ్లో॥ యేగిరతం ప్రతిదినం పఠంతి విబుధాస్తుతాఃతే గురుదోగిహ పాపాత్ప్రి, విముచ్యంతే న సంశయఃఇట్లు, రామనాగేశ్వర భక్తిరస ప్రధాన కీర్తన శతకత్రియ నిర్వచనాంధ్రిరఘువంశ కావ్యకర్తయగు:— భమిడిపాటి అయ్యప్పశాస్త్రి, హెడ్ మాష్టరు.

మండవల్లి, లింగాలపోస్టు, కృష్ణాజిల్లా. 11-12-12

Injeram 6-8-10

"...ఉ॥ పూతచరిత్రులైన తమబోఁటిమహాకవులందు వ్యర్థపుం, జాతురిమాఱు వాగ్వ్యయము, సల్పినచోఁ దమకెంతయో మహా, ఖ్యాతిని గాంతురంచు మదిఁగర్వముచే నిలఁగొందటుందురా, నీతివిదూరులఁ గనిన నేరమటంచుఁ దలంచకుందురే. చ॥ కవులని పేరుపెట్టికొని కాలముపుచ్చుచు నొక్కచో మహా-కవులను ధిక్కరించుటయె కార్యమటంచుఁ దలంచువాఁడు కా, కవియగుఁగాని పక్కవికిఁ గాకవి నామ మదెట్లు చెల్లు స, త్కవులకు దీనలోపమది గల్గ దొకిం-

దయకు నివాసమైనయెడఁ దత్తఱ మందవో? పాటిపోవో? ని
శ్చయముగఁ దెల్పుమీ! పరితిన జార్చెద, వెంటనె వచ్చి తీరెదఁ.

ఊ. చక్రముఁ బట్టి నే ననుచుఁ జక్రి పరితిజ్ఞయొనర్చియుఁ దురా
పక్రమ మేగు దేర నది పార్థను పేక్ష యటంచు నెంచి 'యీ
యకర్మ మెట్టునేతు ననృతాత్ముఁడ నయ్యెద' నంచుఁ గొంకకే
చకర్మము దాల్చె శౌరి, యది సాహస మిచ్చెడుఁ గాక నాకిటఁ. 179

చుక యెంచి చూచినన్. గీ॥ గురువులనె వెక్కిరించెడు కుమతులింక, తల్లిదం
డ్రుల నేరీతిఁ దనుపగలరో, యహహా? వారలనేమనియనఁగవచ్చుఁ, గాలమా
హాత్మ్యమనియెయెఱుంగ వలెఁగాక.

వెలువలి వీరశంకరమూర్తి, సా॥ చింతామణి.

మ॥ గురువే బ్రహ్మ, గురుండె విష్ణుపను, వాక్కుఁ దూలఁగాఁ బుచ్చియే
తెరువో మాకమరెఁ గదా యనుచు నెంతే యుబ్బి తబ్బిబ్బుగా, సరసుల్
మెచ్చఁగ నెట్టులౌఁ బరమదే చాయఁ బొసంగుఁ బరా, త్పరుఁడెట్లూరక
యుండుఁ; దప్పని నసేతాద్యక్షమే లేదు, మీ, రరయుండీ యిదెబోధసేతువని
సత్యం బెల్లఁ జాటించు మీ, గురుశిష్య కర్మబోధి గీరతమునాకుఁ బంపుఁడీ
యెండు.....

ది 4-3-1911

శిష్టా వెంకటసుబ్బాస్త్రి
పొన్నూరు పోస్టు, గరికిపాడు

క॥ శ్రీ తిరుపతి వేంకటకవి, నేతలకు జగత్ప్రసిద్ధనిరుపమనిత్య, ఖ్యాతి
శీర్షతులకుఁ గరు, ణాతత్పరులకు విపక్షనాగహరులకుఁ. గీ॥ అస్మదీయభో
గేశ మాహాత్మ్యమందు, గురుమణీమాలలో మిమ్మఁ గూర్చుకొనెడి, నైభవము
పట్టకున్నను వ్యాకరణము, గఱపి ముం దేని సద్ధాని గరుణ నిడరె. గీ॥ వాయస
వ్యాసముఖమున వారెకృష్ణ, పక్షితకునొప్పికొనినట్లు స్పష్టమగుటఁ గోకిలలకు
రామాభిఖ్య కూడ దనుట, వారె కాకములుగను గావలసియుందుర్రి....సీ॥ కాకం
బు పేరిడి గర్హింపంబుముందుగాఁ గష్టించి చేసిన కారణమున, 'పాపీచిరాయు'
వన్వాక్యానుగతిఁ జిరజీవితకు గురుదూషించుకతన, పులిఁజూచినక్క" యనో
ల్కినే తదాచ్యబాధక నామము ల్వదలుకొనుట, బలివేయుమివిభుపీడ బయలెక్కి
నను తలల్ దక్కువుమనకని తారియుంటఁ గీ. గాకవీట్పద పట్టాభిషేకమునకుఁ

మ. అవధానం బొకమూల నుంచు మది యేలా, చక్కఁగాఁ బద్యముఁ
జవిగాఁ గూర్చి పఠింపఁ జాలుదువె? నీచాతుర్యముఁ జూతు మీ
యపనీతుం డయిదే నిమేషములు నా కర్పించుఁగా, కా దినం
బెవియుఁ జూడక వీడకే నిలుచున ట్లేఁ జేసి మెప్పించెదఁ. 180

చ. అయిదునిమేషముల్ "టయిము" నర్పణఁ జేసియు నైదు యామముల్,
పయి నెల లైదు, పిమ్మటను వత్సరముల్ మటీయైదు నిచ్చి "మీ
దయ" యనిపించుకోఁదగిన దార్ఢ్యము మద్గురుపర్య లిచ్చి; రీ
మెయి నది చూపుఁ గాకము ప్రమేయము గల్గిన నోపికఁ బికా. 182

చ. వెనుకటిపోల్కిఁ గాక మిది వృద్ధగుటం బని సేయ లే దటం
చనుకొనినాఁడ వో తనయ! యజ్ఞుఁడవై కద? కాక మంటి దా
నిని జిరజీవిగాఁ దెలుపు నిర్ణయముల్ విన వొక్కొ? యెప్పు డొ
క్కనియతినే కనంబడెడిఁ గాకము లోక మెఱుంగదే సుతా. 182

ఉ. "కాకము వచ్చె" నంచు నృపకాంతునితో వచియించు వాఁడవో!
లేక "బక" మ్మటందువొ? మలీమసుఁ డందువొ? చేఁడు దర్శనం
బీక యనాదరించు నటులే ఘటియింతువొ? త త్సభాస్థలిఁ
మూకత సంఘటించెదవొ? మొగిక్కెదవో? మఱి యేమి చేసెదో. 183

దగిన వారలు వారలే తగరు మీరు పరభృతత్వంబు "సంవర్గ పద్యములను, జెప్పి
కొనుటకు ఘల మిదిసిద్ధమయ్యె.... గీ॥ మొదల శిష్యుఁగాఁ గొనుఁడని మొదలు
పెట్టి తుదకు నే మేమొ చెప్పుఁగాఁదొడఁగినట్టి, తప్పు సైరించి నాయెడ దయ
నుబెంచి, వారితోఁ బోరు చాలించవలె క్షమించి. గీ॥ అహహా! యెవరెంత
ఘనులైన నన్యత వాదు, లగుచు గురుశిష్య మర్యాద నంతరింపఁజేయఁగాఁ
గూడదటువంటి శిష్యులేల? యన్నకీర్తికిఁ జోటు లేకున్నమీకు. గీ॥ ఎవరి
పాటవ మెట్టిదో యెవ రెఱుంగ, రెండు కసములతో వాద మేమిఘలము, పెనిచి
విషవృక్షమేనియు బెఱుకరాదు, తమకుఁదెలియని ధర్మముల్ ధరణిఁగలవె.
ఉ॥ గీరతపద్య వర్ష ములఁ గింకవి పంకజముల్ ముణింగె గం, భీరవచోఘనధ్వ
నుల పెంపునకుం గవికేకిలోక మిం, పారఁగఁ దాండవించెను మహాత్మకదంబము
లుల్లసిల్లె నా, భారత మేమిలెక్క యను భంగిని గీరతమున్ జెలంగెడిన్.

బందరుతాలూకా
పెడన.

సాధుజన చరణసేవకుఁడు
మల్లంపల్లి మల్లికార్జునుఁడు.

క. నాకంతనాదమును విని, కాకమె యనుకొనునో యేఁడు "కవిమూర్ధన్యుల్
నీ కిట్టు లనఁగఁ జెల్లునె!, సీ! కలిపురుషుండ వంచుఁ జీవా ట్టిడునో. 164

సతీర్థ్యసంప్రార్థనము.

(వే. ప్రభాకరశాస్త్రి) స్వధర్మపత్రికానినుండి.

శా॥ అమ్మా! భారతి! కేలుమోడ్చుకొని నిన్ యాచింతు నొక్కింత నీ। సమ్మానమ్మునఁ జేసి మాభరతవర్ష మ్మందు విద్యాతరుల్। రెమ్మల్ కొమ్మలు గల్గి పల్లతుల వర్ధిల్లన్ వలెన్ సర్వశాం। తమ్మై పోవలె నెందుఁ బండితవివాదస్ఫార చాతోద్ధతుల్॥ మ॥ ఉడుగుండయ్య సతీర్థ్యులార! యుడుగుం డొప్పానొ తప్పానొ మీ। యుడుగుల్ మెచ్చిక్కి విధేయభావమున నభ్యర్థించుచున్నాఁడ; మీ। నుడుగుల్ పత్రికలోఁ బఱించి రవి వీనుల్ నూడినట్లయ్యె నే। చెడుగుల్ కోకిలకాకమం గనిన మీ చెల్వియమ్మిలన్ మెత్తురే॥ ఉ॥ శ్రీకర చెల్లపిల్లకులసింధుశశాంకుని వేంకటేశ్వరా। ఖ్యాకుని సద్గురుపత్రికరుఁ గాకినిగా మటి నిష్కళంక స। ద్భీకుని దత్సమున్ దిరుపతిన్ గురుపండితుఁ గొంగఁగాఁ దనుం। గోకిలఁగా వచించుకొని కొండొక కైతము వెల్లడింతురే॥ శా॥ అచ్చానేకమహర్షినిర్మితమహాకావ్యాచార నిర్మాణముల్। స్వేచ్ఛాచారులు నేఁటికాలమునయం దెందెందటోవిజ్ఞవే। పచ్చన్నుల్ పడఁగూల్పఁ నందు గురుశిష్యన్యాయనిర్మాణ మూ। లోచ్ఛేదమ్మున కీపు పాల్పడితిరొకో! రామకృష్ణాహ్వయుల్॥ ఉ॥ చిల్లులగవ్వయే నభిలషిం పక విద్దియనేర్పి కూర్మి సం। ధిల్లఁగఁ గాంచు సద్గురు విధేయతమైఁ గనుచుం బదిం బదిం బల్లనివేళ సంస్మరణ సల్పుచు నుండుటలేక యిచ్చమైఁ గల్లలుపల్కి యేమి యథకమ్మ గణింపఁ దలంపుఁ గొంటిరో॥ చ॥ శ్రీమపడి విద్యలం గఱపి పాఁకి పర్యాయోజకుఁ జేసి వృద్ధికిం। బ్రీమదముఁ జెందు సద్గురు సభాస్థలిఁ బేరొక్కను టాత్మగౌరవ। క్రీమపరిహారకారణముగాఁ దలపోసెడువారి నేరిఁ గా। నము విన మెప్పు;డిప్పుడు కనన్ విన నయ్యెఁ గదయ్య యియ్యెడన్॥ మ॥ గురువుల్ తిర్పతివేంకటేశ్వరులు మీకున్ మాకు నిక్కంబు; త। త్కరుణాసారమె కార ణమ్మరయ విద్యాబీజ మొక్కింత యం। కురమందన్ మన కెల్ల నిక్కముగ మాకున్ వారికిన్ శిష్యతా। గురుతల్ లేవను మీనుడుల్ వినిన నేకూర్చిరుండు నుం గుండెడున్॥ ఉ॥ "చెప్పుటలేద" యంచును వచించితి రొక్కెడఁ జెప్పి,

ఉ. చూడఁగ నిచ్చయున్నయెడఁ జూపెద నాదగు వార్ధకంబు, నిఁ
జూడ మనంబునం గలదు నూ సుత! పుట్టెడుకోర్కె; బావ కీ
జాడ నెఱుంగఁ జెప్పి యొక జాబును బంపుము "ఫైరు" తీరు నె
న్నాడెద, శక్తిఁ జూపెద నహా! యని మిన్నపుఁ డక్కజం పడఁ. 185

సేనియుం। జప్పనికూఁతలే"యనుచు సాహసమెల్ల ను వెల్లడించినా। రొప్పులకుప్ప
లార! జగ ముండు టెఱింగి యిటుల్ లిఖింపఁగాఁ। జెప్పఁగ మీకు నెప్పగిదిఁ
జేయియు వాయియు నాడెనోగదే॥ ఉ॥ అన్నా! మీరను బండితప్రవరులే యన్విం
చుకోఁ గల్గి పై। నెన్నండే నొకశిష్యుఁడుం గలిగి వాఁడింతేని యంతేని వి। ద్య
న్నిక్కమ్మగ మీకడం జదువనై యల్పజ్ఞుఁడే యయ్యు మీ। కన్నఁ మిన్న
నటంచు మిన్నుఁ గన నెట్లో మీకుఁ జింతింపుఁడీ॥ ఉ॥ వేంకటశాస్త్రిపండితకవి
ప్రభుపాదము లాశ్రయించి ని। శ్శంకముగాగడించితిమి శక్త్యనుసారము సంస్కృ
తాంధ్రి కూ। లంకషసాహితిం గవనలాఘవముం దగు శబ్దశాస్త్రముం। జంకమ
యేమిఁ; మాచదువు సర్వముఁ దత్కరుణాత్తమే చుఁడీ॥ ఉ॥ పాల్పగ నభ్యసించి
తిమి ముప్పుర మేకముగా ననల్పమో। స్వల్పమొ శబ్దశాస్త్రమునయందు నవారి
కులీనుఁ డేనునుం। దెల్పఁగ నేమిలాభము! గతించెను వేంకటరామశాస్త్రి
యుఁ। వేల్పొఱుఁగుఁ గురూత్తముఁడు వేంకటశాస్త్రి మహార్థబోధముల్॥
ఉ॥ అంకిలిలేని చెల్మి కిరవైనయతం డతిశాంతమూర్తి ని। ష్కంకహృదంతకుండు
పిసుపాటికులోద్భవుఁ డాత్మవేదిశ్రీ। వేంకటశాస్త్రిసద్గురుని ప్రేముడి కెంతయుఁ
బాత్రి మింక మా। వేంకటరామశాస్త్రి కెన వేయిటి కొక్కరుఁడేని కల్గునే॥
మ॥ 'గురుడుఁ దైవములేఁడు నేఁ డకట! యాంగ్లో విద్యలన్నేర్చుబా। లుఁ'
కంచుఁ పచియించు పండితుని సోల్లంతమ్మ్రొగా నొక్క నే। ర్పరి యాంగ్లేయ
కలార్థి "మీచదువు నేర్వఁ భక్తిచేకూరునొ। నరయుం" డంచును మిమ్ముఁజెప్పి
నఁట, యయ్యా! యింకఁజాలింపుఁడీ॥ ఉ॥ ఏల వృథాపరియాసపడ నెవ్వఁ
డుంగరు మీకవిత్వపుం। బోలిక చాలికల్ తెలుసవో గురులెవ్వరొ తేట తెల్ల
గాఁ। జాలును జాలుఁ గన్గొన నశక్యమటంచును బాలుదార్పు మా। ర్జాలము
కన్నమాఁతలిడు చందము దోఁచెఁగదయ్య యియ్యెడఁ॥ ఉ॥ పుట్టకమున్న
వేత్తలయి పొల్చినఁ బొల్తురుగాక పామరుల్। పట్టిపఠింపరే నిజముపల్కుఁడు
వేంకటశాస్త్రిచెంత; హా। దిట్ట లటన్న పేరు చనుదెంచెనో లేదో యొకింతలోన

క. నీపుత్ర, బావయు, నృపుఁడును జేవ యనఁగ నిట్టి దనుచుఁ జెప్పికొనంగా
నావెట్టిపాట పాడెద, దేవుఁడు గలఁ డంచుఁ దెలిసి తిరుగుము తండ్రీ! 186

మీ! కిట్టిమతుల్ జనింపవలెనే గురుఁ గూఱిచి సత్కవీశ్వరుల్॥ మ॥ నుడికార మ్మున మించుగర్థము లజెనోక్తి కూర్చుచున్ 'శిష్యుఁడా। కొడుకా'యం చొరు లెంచ మించుదయఁ గన్గొంమం దగన్ విద్యనే। ర్పెడు కారుణ్యపుఁ బోర్వుమీఁద నటె తబ్బిబ్బుల్ వచింపించె దో। చెడుకాలంబ! యెటింగి యింకఁజనుమా! చీవాట్లపాల్గాకుమా॥ సీ॥ వీనుదోయికి విందు వియ్యంబులిడుమేల్మి నుడికారము లకుఁ బేర్వడినవాఁడు। నిద్దంపుఁ దేటతేనియచవుల్ గలకైత వెలయింప నెన్నఁ గోపలయువాఁడు। గోరుశిష్యులకుఁ జిక్కులుదీర్చి నెఱవిద్దె నెలమి నేర్పఁగఁ బద్దు గలుగువాఁడు। తెలుఁగుదేశమున వర్తిలు నెల్లరాజుల నలరించి విఖ్యాతినలరువాడు గీ॥ 'కావు కా'వని యఱచెడుకాకి యయ్యెఁ। బిప్పికూఁతలు నెప్పెడు చేలయయ్యె కటకటా! విపరీతమ్మిగాఁ ఓకత్వ!। మెనయునాతని శిష్యుఁ జేకొనినకతన.

చంపకమాల.

"తిరుపతి వేంకటేశ్వరులు తేఁకువ మాకడ వాకు విప్పనే। రరు, మముఁ జూఁడ గొంకుమరు, రా రిటకున్, విలసిల్లినార మే మిరువుర మిట్లు వార లకు నీశ్వరవేర్లు" మటంచుఁ గొంచకే। తఱుచుగ మీరు పల్కిన పదంపడి పైరము మీఱె మీరలా। తిరుపతి వేంకటేశ కవిధీరుల శిష్యులటన్నమాట ను। స్థిర; మిఁకఁ జాలుఁజాలు గురుశిష్యులకా యిటు గ్రుద్దులాట! యె। వ్వరయిన విన్న నేమనుదు; రద్దిర! యేమనుచున్నవార లి। త్తఱిని యెఱుంగుఁ; డెంత క విత్వమహానీయత కల్గినేనియుం। గురులకె పంగనామములు కూర్చుదలంచుట పోలునే? నిజం। బరయుద మైనఁ గాని కలదా యల తిర్పతివేంకటేశులం। దొరసెడిపాటివేత్తృతయుఁ। దుందుడుకందితీరు; నిక్క- మెక్కరణిని బోల్ప వచ్చు శతఘంటమహాకవిత్వవిలాసినీ। సురుచిరభోగభాగ్యములఁ జూరలఁ గొన్న రసజ్ఞవర్యులొ। తిరుపతి వేంకటేశ్వర సుధీవరులన్। మొనమొన్న వారి డ। గ్గులుసి పరిశ్రమం జరిపి కైకొనినట్టి యొకింత పాండితిన్। విరిసెడు కైత మున్ గలిగి వీధికి నెక్కుచునున్న మిమ్మ్మలన్। దిరుపతి వేంకటేశ్వరుల దీటగు వారని పేరుకొందురే। తఱుచుగ మీరునున్ శతవధాన మొనర్తుమటంచుఁ జెప్పి కొం। దురెకద! యెయ్యదీ పటుమతుల్ మన తిర్పతి వేంకటేశ్వరుల్। జర

శా. "వీడక జాలక వెంటవెంటఁ బడు నీ వేయింద్లపూజారి యే
వాఁడక జూచినన్ బఱిచు" టది భూ పాలుండె పాలించుఁగా
'కేఁడీ యాతఁ' డటంచు నేత్రిములు కెంపెక్కఁగ నిట్ జూచుఁ గా
కూడక గొట్టెదుఁ గాక నిర్భయదురుక్తవ్యక్తిరేక సౌభాగ్యముల్. 187

పిన వానికిన్ సవతు సల్పఁగ నొప్పగునట్టి దెప్పు డె। క్కఁరణిని జల్పి రెక్కడఁ? బ్రికాశము సేయుఁడు దాని వైఖరుల్ । చిఱుతలు పోపఁబోవఁగఁ బ్రసిద్ధి వహింపఁగ నర్హ్వా లక్కటా । గరువపుఁ జెడ్డయముల్ గలుగుఁ గా కవి యెండొక చోటఁ జూప కా గురువులపట్లఁ జూపఁ దొరఁకొంటిరె ? లేక జగమ్మ మెచ్చు మీ । పరువున కల్లవారు గురుపట్టమునంద ననర్హ్వాలై రె! భా। స్వర శరదిందు చం దిక్రిక చాడ్పున నెల్లెడ వెల్లిగాంచి దు । స్తర మగునట్టి వారల యశంబును దాఁటఁగ, మాటుపుచ్చ మీ। తరమగునే! తలంచుఁడు పృథా కృధ నింపకుఁడయ్య! అయ్యో బో । జరిగినదానికేమి సువికాల మనస్కతఁ జింతచేసి యి । ప్పరుసున నింక దండుగ వివాదములన్ మతి వమ్ముచేయ కా। తిరుపతి వెంకటేశ కవిధీరుల శిష్యుల మంచు మించు సం । బరమున నాత్మశుద్ధిమెయిఁ బల్కినమే ల్కవితాప ధూటి మీ । పరమయి యింపునింపు, గురువర్యులకుం దగు శిష్యులంచు మి। మ్మర యుదు రాదరింత్రు పర్జి లందఱు, దాన యశంబు మీకుఁ జే। కుఱు, గురువర్యులున్ మిగులఁ గూరిమిమీఱ మిముం దఁలంతు, రీ। శ్వరుఁడును మెచ్చు, మేముఁ గడు సంబరముం బడువార, మేమియుం। బొరయను బొచ్చెముం గలుగఁబోదు యథార్థముఁ జెప్పినాఁడ న । క్కఱగొని నాదు పల్కు వినఁగల్గిరయేనియు నాఁటనాఁట దు । క్కర నిరవద్యహృద్యశతఘుంటమహాకవితాలతానవాం। కుర ములు వాడిపోక చెలఁగున్ మెలఁగుం పలు తావులందు ముమ్మ్రరముగ నల్లి బిల్లి గొని మంజులపుం జిగురాకులెత్తి క్రొం । బరిమళముల్ వెలార్చు కుసుమమ్ముల బేరిమిగాంచి మిమ్ములం । బరిణత సత్ఫలమ్ముల ననారతముం దనియించు చుండెడున్. మ॥ 'తల కెక్కెం గరువమ్మ వీఁ డెవడురా! ధైర్యమ్మమై మాకుఁ ద । ప్పులు నొప్పుల్ గణుతింపఁబూనెఁ దలవంపుల్ కావలెన్ వీని'కం। చలుకం జూపఁ దలంతులేని యొక లెక్కా- నే! నుపాధ్యాయునిం । దలదాఁటం దలపెట్టు మీకు భయమందన్ రామకృష్ణాహ్వయుల్. శా॥ తేటల్ దేరిన సత్క- విత్వమునఁ గీర్తిం గాంచుచున్నట్టి మీ । బోఁటుల్ యత్క-వితామృతాంబుధికి నంభోదంబులై రా నిరా । ఘాటుల్ తిర్వతి వేంకటేశ్వరులకుం గారాపు శిష్యుండ నామాటల్ కొంచెము వీనులన్ జొనుపుఁడీ మన్నింపుఁడీ వేఁడెదన్.-

క. వృద్ధుఁడ నని, ప్రకటించితి కుర్ధుం డగు భీష్మ ముందు "కో ట కిస్క" గజ
శర్ధుండు కర్ణుఁ డేమగు?, శ్రద్ధ మెయిట భారతమ్ము ఁ జదువు కుమా రా !

తే. గీ. ఒక్క నీవు నన్నా డెడి యూ షరో క్తు
లెన్ని భూ షణో క్తుల జనియిం పఁజే సెఁ!
గాక నే నెంత వాఁడ సత్క విగణంబు
నన్నుఁ బొగడుట కో యవినయ ధురీణ! 189

ఉ. వందల లెక్క యే మకట! వారక లక్షలు వచ్చుఁగాక యే
పందయుఁ దండి ప్రేరు గురుపర్యని పేరును మార్చి చెప్పుఁ; డీ
చందములం దొకానొకటి సాధ్యముగాఁ గనుపట్టె నీకు; ము
న్ముం దిఁకనొక్క టింక నొక మోటికు సాధ్యము చేయునోక దే ! 190

మ 'అల నారాయణ శాస్త్రి నీ వెఱుఁగుదే?' యన్నంత నవ్వారికిన్
దల పంకించి యెఱుంగుటన్ దెలిపెదో? 'తతూ నానుఁడ నే' నటం
చెలమిన్ బల్కెదో? చెప్పుమయ్య! యటులే యీ నన్నుఁ బ్రశ్నించినన్
దలపంకించెద వంట! "శిష్యుఁడ నై" యన్నన్ లోపమే పుత్రికా! 191

.....చ. తిరుపతి వెంకటేశ ఫణిదేవుల పేరొక్కని రామకృష్ణు "లీశ్వర! మతి వేరులైతి" మని పల్కఁగ "నీశ్వర వేరు" లన్నయ । ట్లరసి యపార్థమూని శర ణార్థుల వ్యర్థులుగాఁ దలంతురే। తిరుపతి వేంకటేశ్వరులు దీనశరణ్యులుగారె సత్కవీ। చ॥తిరుపతి వేంకటేశ్వరులు దేశము లన్నియు గెల్చియుండియున్। సర సుఁడు పీఠికా నగరనాథుదరిం గల రామకృష్ణు లీ । చిఱుతపుఁబ్రాయప్రం గవిత చెప్పగఁ నేర్చుట తా మెటెంగియున్ । దుర మొనరింప రమ్మనుచు దూఁకఁగ ధర్మ మె సుంతయైన మా । నరపతినైనఁ జూడ వలదా? వలదా? మరియాద లేరికిన్.

ద్విభాష్యంప్రల్లకవి
గోదావరి జిల్లా, పిఠాపుర డివిజన్, దుర్గాడ.

(మఱియు నీసుకవి శ్రీరాజావారి సన్నిధికంపికొన్న ప్రకృతవిషయపుఁ బద్యములలోఁగొన్ని)

.....చ॥ తిరుపతి వెంకటేశకవిధీరులు వేంకటరామ కృష్ణధీ, వరులు కవిత్వసంగతుల వాదములాడఁదలంచి పత్రికల్, జరుపుచుఁ గయ్యముల్ పెనుప

చ॰ జనకునిపేరు డాఁచినను సత్సభ నంతగ శంక రాద, త
ద్దినమువఁ దండ్రి యెట్లో సభ దేశికుఁ డట్టిఁడె; యెట్లుడాఁపఁగాఁ
జను గురుపేరు? నీ కెఱుక చాలక కీర్తి కిట్లు డాఁచితె
ట్లును బయలెక్కెఁ గన్గొనుము లోకము మూయను మూకు డున్నదే!

సాగిరి తామదిగాఁచి తీర్పఁడీ, మఱవక రావువెంకటకుమారమహీపతి
సూర్యరాట్పుత్రిభూ ..... ఊ॥ గాసికిమూలమన్న? మొనకాదిది, నోటికి
వచ్చినట్లుగాఁ, గూసెదరేమొకో! యనిన? గోవిదగోష్టి, దురంతకృత్యముల్
దోసములన్న సత్కవులతోఁబని, రాజసభాంతరంబులం, దీసభ సేయ నొప్పమికి
హేతువు లెవ్వియు లేవు భూపతీ! క॥ మనరామకృష్ణకవులును, ఘనతరవిద్వ
త్పరివాహ గాంభీర్యులర, చ్చను గెల్తురు గెల్వకపో, యిన మాత్రముచేఁగ
ళావిహీనులగుదురే! ఊ॥ ఈకవిశూరవైరము మహీపతివిన్నను గంటలోపలఁ,
బాపక యుండునే పతి వినందగు యత్నముసల్పు మంచునఁ, లోకులు పొగ
డ్తసహింప జనలోలుఁడనై శ్రుతపర్చుకొంటిఁజు, మ్మా? కవిపాల వేంకటకుమార
మహీపతి సూర్యరాట్పుత్రిభూ?

దుర్గాడ
గోదావరిజిల్లా.

ఇట్లు, విన్నవించుకవి, రాజవిధేయుఁడు
ద్విభాషిఫుల్లకవి.

ఊ॥ మోకగనున్న నాఁడు గని ముచ్చటచే రసముంచి పెంచి తీ। వోకవి
రాజ! సద్గుణకళోదయశాలివి గాన దాని కిం। పాకసమాఖ్య వృద్ధి గనుపట్టునఁ
దాఁగనుపట్టె నెట్టనఁ। నీ కెది పోలకున్న నిఁక నేర్తురె? యన్యులు మిన్న
కుండగఁ. ఆ॥ వె॥ ఉభయ శాస్త్రములని కాక యుపరిశాస్త్ర। మొండు
నుపదేశమాత్రిన యూహసేయఁ। జాలియును జాల మింతకు మేలిగురులఁ।
దిట్టి నోరెత్తు కోయిల దిట్టతనము....ఆ॥ వె॥ శ్రోత్రియుఁడు ప్రతుర్ఫిజూడరా
వాఁడధి। కారియగటఁదోడి ఘనను లడిగినఁ। దనకుఁదెలియదన నితని తల్లి నరయుఁడీ
రసు చతండు పల్కెననఁగ వినమె....ఆ॥ వె॥ మగని మంచి దాఁచి మన్నించుఁ
గొమ యొడ్డ। గురుని దొఱఁగి లాతి గొప్పసేయు। శిష్యుఁ డింక నెద్ది సేయునో
పఁడు కలీఁ। గూడ దీ జగడము గురువరేణ్య. శా॥ నీ హంసత్వము గాంచి
యెల్ల బుధులు న్ని న్మానసోల్లాసిగా। నూహం జేర్చిరి యొడ్డుకా కవియన
యోజించిసదాభవ భూ। పాహారిత్వమె కాంతుర్ఫి తక్కొరుల హంసమ్మన్యులఁ

శా. ఏఁ బిట్ట న్నను నీవు బిట్టెదవుగా! యేసీమలోఁ జెల్లు నీ
వాదం బేగతి నెగ్గు? నేల విడి యెవ్వాఁకెని వర్తింతురే!
లేదే! శిష్యుఁడు దేశికుం డనునెడఁ లేశంబు భేదం బహో!
పాదంబుఁ శిరమొక్కఁడౌనె యురరే? పార్శ్వుండ విట్లాడదే. 193

ఉ. చప్పనికూఁత కాకికడ సంగ్రహణంబొనరించుపట్ల ని
న్నెప్పుడుఁ గాని తిట్టుటయొ యించుక మెట్టుటయో తటస్థమా
టొప్పుఁగదా! సరాసరిగ నొజ్జను దిట్టితొ? మొట్టితో? దగఁ
జెప్పుఁగదయ్య! యిప్ప డటునేఁతకు సిద్ధపడఁ గడంగెదే! 194

గాఁంక్షతి। వ్యాహారోద్ధతుల స్మరల్తు రిఁక నేలా వారితో వాదముల్. చ॥ సిరి యును వాణియు న్నిను భజించెను మున్నె యనన్య యుక్తిఁ ద । కొఁరు లెటు లాడ నేమి గుణకోటిఁ దలిర్చితి రాజు లెల్లఁ జా । మరములుడాల్చి భూషలిడి మాటికిఁ గొల్చిరి యప్పనంబు గూ । ర్చిరి యసమానకక్షు యిటఁ జెల్లునె? తిర్పతి వేంకటేశ్వరా.

ఇట్లు,
తాడేపల్లి వెంకటప్పయ్య కాస్త్రి, చందవోలు.

——

ఆ॥ వె॥ గురుఁడు కాక మనుచుఁ గోకిలమని తాను । విజ్ఞవీఁగ కెపుడు బెదరి బెదరి । తిరుగుచుండి గానవరములఁ బాఁపించెఁ । ద్యాగరాజు రాజ యోగవిదుఁడు.

హరి నాగభూషణం వాఁలు.

హితోపదేశము.

ఆ॥ నవశతావధాన కవిలోకమణులార । రామకృష్ణులార ప్రాజ్ఞులార । శిష్టహితుఁడు గాఁడె శ్రీ జగన్నాథము । చేయు హితము మీరు చేకొనవలె. తే॥ కాక కోకిల వ్యాసంబు, గడఁకవాఁసి । గురుల నిందించినా రీసీ? కొంక కింత । మీరు విద్యా విశారదుల్ సారమతులు । కాఁరె మిమ్ము నేమంచు నేదూ షువాఁడ. క॥ ఎఱుఁగనివారికి బుద్ధులు । గఱపుట మఱి దిద్దు టెందుఁ గరము సుకరమా । నెఱిఁగియు నెఱుఁగనివార్ల । తెఱఁగునఁ జరియించు మీకుఁ దెలుపం దరమే! క॥ అపచారంబని యోడక ! కృప విద్యలు నేర్పు వెంకటేశ్వర

ఊ. కాకము మీఁదఁ బెట్టి యిటుకాఱులు మీఱుటకన్నఁ జక్కఁగా
'నాకు గురుండె యాతఁ' డని నన్ను వచించినయంత నిన్ను సు
శ్లోకులు కొట్టిరే! నృపతి నూరిగ నొప్పఁడె? యిప్పుడేని యీ
పాకము నేర్చికొమ్మ గుణవంతుల మెప్పును గొమ్మ పుత్రికా! 195

గురుతో । విపరీతబుద్ధిఁ గలహం। బు పెట్టికొంట దగదెందు, ముప్పగుఁజుండీ....
చ॥ తిరుపతి వేంకటేశ కవిధీరులకంటెను మీరు పాండితీ । గరిమను గొప్పవారొ? మటీ కారొ? యెఱుంగనుగాని వారితో। సరిఁ గవిత్వమున్ నెఱపఁ జాలినవా రని యెన్నఁజాల నీ। తెరవునఁ బల్కినాఁడనని, తిట్టకుఁడీ భవదీయమిత్రుఁడన్.
మ॥ అరయఁ దేశికదేవ ధిక్కరణ శ్రేయస్కాములై నట్టి యె । వ్వరికిఁ గూడ దటంచుఁ జెప్పవలెనా? పరిజ్ఞావిశేషంబునఁ । గురుఁడే చూడఁగ వేంకటేశ కవి యోగ్యుల్ మెచ్చ మీ రిఁక మీ । గురుపాదంబులుపట్టి బాగుపడుఁడీ, కోపిధంబు లో మిగుచుఁ....ఊ॥ శ్రీపద కృష్ణమూర్తి కవిశేఖరు సన్నిధి మీగురుండు వి । ద్యాపఠనంబు చేసినది యారయ మానచతుష్కమయ్యె సం। దీపిత బుద్ధి నాతనిని దేశికుఁడంచును జెప్పుచుండు "నే । నేపగిదిఁ గురుం డగుదు నీతని" కంచు పచించు నాతఁడుఁ.....

బరంపురనివాసి,

గాదె శ్రీజగన్నాథస్వామి.

——

బ్రహ్మశ్రీ తిరుపతివేంకటేశ్వర శతావధానుల సన్నిధికి.

తమగీరతము చూచి శ్రీరామకృష్ణకవులఁ గూర్చి యీకీర్తింది పద్యముల వ్రాసియభినవ సరస్వతీ పత్రిక కంపియుంటిమి తాము చిత్తగింతురని సమ్ముఖమున కనిపితిమి " ... మ॥ అరుదెంచెఁ గద రామకృష్ణకవులారా! సర్వాది దేవ భా, స్వరసాంద్రాశుకవిత్వకీర్తినిచయశ్యామమనోహరులె, వ్వరో తిర్పతి వేంకటేశకవితాపాత్రంచద్ధనుర్మక్తమై, పరఁగంగాఁగల గీరతపర్వదరమబ్బా! యెట్లుసైరింతురో?...సీ॥ గుళికాత్రియంబుతోఁ గుంటుశతఘ్నిని బాశుబతంబట్టె పాఱఁదోలె, కవితావిమర్శన ఖండనమ్మునకు సర్వాంగముండనమట్టె యల్లుకొనియె, కాకవిగాజుపింగాణిబుడ్డుల జీల్గు బెండులమేకుతోఁ బీఁకుటాయె, ఏదేశమిష్టమో యెఱిఁగింపుఁ డీసభ, కన నిరుత్తరమునఁ జనుటమయ్యె

ఉ. వంకరతోరివ లెన్నఁటికి వంకరతోరివలె యందుఁ జొచ్చెనా,
శంకరుఁడేనిఁబేరుగనఁ జాలఁడు; చక్కనితోరివఁబోవు మీ
వెంకనగారి పట్టుదల వేల్పులు సైతము తిప్పఁ జాల రో
వెంకటరామశాస్త్రి! యవివేకి వెసైతి వెఱింగి సర్వముఁ. 196

ఉ. శ్రీ కలచోట నప్పుగొని చెచ్చెర దీర్పక మానెనేని త
ద్వాకము గారణంబుగను దద్గృహ మందెటులో జనించు నఁ
వాకులు సత్యమయ్యెఁ జుమి; నాబుణముఁ ననుఁ గాకిఁ జేసి నా
వాకిటఁ గోకిలంబ వయి వహ్వారె! తీర్చితి; ముట్టెఁ బుత్రికా. 197

క. అప్పు గొని తీర్పకుండిన, యప్పురుషుఁడు కుక్క యగుట యనుభవసిద్ధం
బిప్పుడు కోకిల లగు టిది, తప్పుడు కలికాలనూత్నధర్మంబు సుతా. 198

(౯) గీరతపరిశంసాపర్వము.

ఉ. * గీరత మన్న యిట్టి కృతికిఁ భవదీయ విజృంభణంబె సూ?
కారణ మయ్యె నిక్కతనఁ గల్గినలాభ మవారి నాకు, నీ
పేరిటఁగాదె యిట్టి సుకవిత్వము చెప్పితి; నాకు నే జమీం
దారును దీనిబోలె నెఱిదాత యటంచును దోఁచ దర్భకా. 199

గీ॥ శక్తిలోఁ దారతమ్యంబు చాటనయ్యె, కవితలోఁ దారతమ్యంబు గాంచ నయ్యె, నింకనీమాఱువేసంబు లెన్నివేసి, నిజము దాఁపఁగనుంటిరో నుజను లార.

ఇట్లు సోదరులు,

దూపాటి తిరుమలశేషాచార్యులు.

వెంకటరమణాచార్యులు

.....* గీరతము కొంత భాగమయిన నచ్చపడి యుండినచో నొక ప్రతి పంపఁగోరెదను.

ఆనందబాగ్ వేపరీ
మదరాసు 19-12-11

చిత్తగింపుఁడు,

జి. రామయ్య

శ్రీరాములు.

శుభమస్తు.

సీ. అవధాన విద్యామహాళాళి నింతింత వారి నెక్కించిన ధీరమణులు,
రసవత్ప్రబంధనిర్మాణచాతుర్యధుర్యుల నెల్లరనుజేయు లలితకవను, లుద్దండ

క॥ ఒకగంట నేను వాగిసెడి, చకచక కొకవత్సరంబు చాలదునీకుఁ
బకబకలాడుచు వాదము,నకు దిగకుము మంచితోగిప నడువుము పుత్రా. 200

క॥ గర్వియనుచు లోకులు నను, నిర్వచనము సేయనిమ్ము; నినుఁ బోలెడి గం
ధర్వుఁడు శిష్యుఁడు దొరకిన, గర్వని బాతకుఁడుగూడఁగావచ్చుఁగదా! 201

భాషాద్వయోద్దామసాహితీ పతుల నెల్లరఁజేయు పౌఢగురులు,బహుచమత్కృతి యుక్తభాషణోపన్యాస పటిమ నందఱికిచ్చు పటువచస్కు, లరయఁ దిరుపతి వేంకటేశ్వర కవీంద్రు,లే యటంచు మహల్లోక మెల్లనుడువ.వాసిఁగాంచినకవితా విలాసులార, దివ్యతర భవ్యకావ్యవర్ధిష్ణులార! మ. అతినీతిపద్యమై రసప్రచు రమై యాహ్లాదసంధాయియై, మతిమత్సత్కవిహృత్కుజార్కసమమై, మాయా లతా పాఠిభవ, స్థితిదూరంబయియొప్పు గీరతము భక్తిఁ బ్రొకుక్కు నాకిచ్చుమీర్ కృతికృచ్ఛిరులార! పండుదయా శీర్షచేతఁబైరీతిగఁ.

ది 21-7-1912
గరికిపాడు

ఇట్లు విధేయుఁడు,
శిష్టా వేంకట సుబ్బశాస్త్రి.

శా బాపట్లాదిసమస్తపట్టణములఁ బాఠ్యుల్ మిముఁ వేఁడఁదా, మేపట్లో గ్రహియించి గీరతమునం దించించు కేదెల్ప నే, నాపట్లఁవిని నీతిబోధక కథా వ్యాహారమా గీరతం, బీపట్లఁ దయచేయ వేఁడెదను స్వామీ వీ. పి. గా గ్రహ్కుఁనఁ.

ఇట్లు సుధీకవి విధేయుఁడు
25-5-1912. శ్రీరామకవి పుత్రుఁడు జమ్మలమడక కోటయ్యశాస్త్రి.

...క. మీయంతటి మహనీయులె, యీయెడ గీరతము వ్రాయ కెడఁగానున్నఁ, గూయవె గుంజలుసైతముఁ, బాయవె తలిదండ్రిలన్న భావములైనఁ.

కొండపాటూరు, 30-7-12. వలివేటి వేంకటనరసింహము.

.....ఊ (పంచపాది.) తిక్కనసోమయాజికవి ధీవర కల్పితమైనభారతం, బొక్కటి దక్కనింకొకటి బోధనసేయు నెనీతులంచు నే, నెక్కుడుగాఁదలంచ నొక నెచ్చెలి యిచ్చటికేగుదెంచి నీ, వెక్కుడుగాఁ దలంతువది వెల్లడియయ్యెను గీరతంబునం, దెక్కుడు ధర్మమార్గములు, తేట తెలుంగని తెల్పె నంతటఁ ... ...

12-7-1912 శనగల గోపాలకృష్ణయ్యగ్రహాలు
పెదనందిపాడు.

క. 'ఎవరిచ్చిరి కవితను నీ, కపనీపాలకత'యంచు ననవత్తువె! తా
రెవరిడిరి సింగమునకు న, టవిలో రాజ్యమ్ము మృగపటలములమీఁదన్? 202

క. 'గర్వం బెడిగెను గా!' నా, గర్వము చూచెదవు గాక, కానీరాదే!
సర్వాహంకృతివారణ, పూర్వాహ మగుసభ నొకఁడు దులిపెద రిక్కల్. 203

క. 'ఎవరిడిరి జోడుకాగడ, లవినీతుఁడ! నీకు'ననిన 'నాముదపుం జే
నివి యొసఁగె' ననుచుఁ జెప్పిన, యవివేకికిఁ గాకి నెఱుఁగు,మన్న యటంచున్

శ్రీశివాయనమః

...తిరుపతివేంకటేశ కవిధీర వతంసములార! మీకు నే, నెరఁగి తర్కియా
విధిన్ బుధ హృదీప్సితలక్షణ లక్ష్యభార సం, భరితము నీతిదాయకము ప్రాజ్ఞ
గురూత్తమ శిష్యవృత్తి సం, స్కరణ ధురీణసంఘజన సన్నుతిపాత్ర మరిత్రిపా
తిరస్కరణచణ ప్రచారణము సారవదర్థ సమర్థశబ్ద సం, చరణము తత్తదుత్తమ
రసప్రతిభాగతిభాసితంబునై, పరఁగెడుగీరత మొక్కఁడు బంపఁగ మిమ్ము
సతమ్ము వేఁడెదన్.

బాపట్ల తాలూకా, బాపట్ల పోస్టు, విధేయుడు
కొండపాటూరు. జమ్మలమడక శ్రీరాములు.

శ్రీ వీరవెంకట సత్యనారాయణస్వామి వారి సన్నిధిని వున్న ఆస్థాన పండితులు ధేరం మహాదేవ శాస్త్రిగారున్ను, యింకావున్న శ్రీస్వామివారి నవుకర్లున్ను, మీగ్రంథములు అన్ని చూచేనిమిత్తం కుతూహలులై యుండి అందులో గీరతమందు చాలా ఆసక్తితో వున్నారు ... తప్పక ప్రస్తుతం గీరతము పంపించగోరుచున్నాను.

చామర్తి జగ్గారావు, బెండపూడి.

..... క॥ ఘంటాశత పరిథముల మం, చంటారఁట! లోక మెంతకైనఁదగును
ము, క్కంటిని నేనని యొకఁడిటఁ, గొంటి..... బొట్టుపెట్టి గోలయొనర్చెన్ ..... శా॥ గంగోత్తుంగతరంగఘుంఘుమరవాకారానుకార్యార్భటీ,
భంగిన్ దార్ఢ్యగళచ్ఛనిస్నుతరసప్రచ్ఛన్న వేషంబు మీ, సాంగత్యమ్మునఁ
బొల్చు సత్కవితకే చందబునన్ సాటి? భూ, మిం గ్రీఁగంటిప్రసార శూన్యకవి.
తా మీనాఁకు లూహింపఁగన్.....

ఇట్లు జూపూడి హనుమచ్ఛాస్త్రి, శతావధాని.

చ. ఉడుగక వ్రాసి తెందులకో యొజ్జలకుఁ, "గురుఁ డాతఁ డంచు నే
నొడువక యున్న శిష్యుఁ డని నూటికిఁ గోటికిఁగూడ నీవు నె
ప్పెడునది చాలదే" యనుట పెంకెతనం బిడి, "యింటివాఁడు పే
రిడి యిది గొడ్డుగేదె" యన నింకొకఁ డాడునె పాడి గేదగన్. 205

క. కల రెందఁటేని శిష్యులు, కలిలో నాకుఁబలె నితరకవులకు; మఱి వా
రలకున్ వారికిఁ గలహము, గలుగని దెటు, నీకు నాకుఁ గలిగినదెట్లుల్? 206

సీ. నారాయణాస్త్రమ్మునకు నమస్కారమ్మ శ్రీకృష్ణుఁ డానాఁడు చేయలేదె!
భీష్మసాయకవహ్ని బిట్టేర్చి మండంగఁ గృష్ణుని పరితిన చెట్టెక్కలేదె!
పదునెన్మిదవనాఁటి పడుచుపాఱునిబారి కెదఁగొంకి పాఱఁడేకృష్ణుఁ డెటకొ!
సైంధవవధకు నాచార్య ప్రొక్కింపఁడే శ్రీకృష్ణుఁ డా నాఁడు క్రీడిచేత!

తే. గీ. నిజముగా నామసామ్యంబు నీదుబావ
మఱఁది కృష్ణునకున్న నమ్మహితగుణము

..... చ॥ చనువుది నూరనాది కవిచంద్ర పటుత్వ కవిత్వసారముక్, ముద
మెద నూరుచుండ మునుమున్నిఁక నెప్పుడు గూడ నట్లె నా, హృదయము గీర
తామృత మొకింత చవిఁగొను నాఁటఁగోలెఁ బా, యదురుచి సర్వకాల మవురా?
కవనం బిటులుండు టొప్పదే. ఇట్లు విన్నవించి నమస్కరించు

ఆర్యాపురము, విధేయుఁడు

రాజమహేంద్రవరము 18-1-1913 భమిడిపల్లి సీతారామయ్య.

.....నవీనముగా రచింపబడిన పంచము వేద పరితిమానంబగు గీరతంబును దయ
చేయించ గలందులకు ప్రార్థనచేస్కొన్నాను

సా॥ వెలగదుర్తి, తణుకుతాలూకా. నరసింహదేవర గవరయ్య

---

(1) ... కలకత్తాచేరినాను, తమగీరతము వినవలయునని యిచ్చటి యాంధ్ర విద్యార్థులందఱు నువిళ్లులూరుచున్నారు. కాన యీజాబు చూచినవెంటనే తమ గీరతము నీక్రింది విలాసమునకు పంప ప్రార్థించుచున్నాను.

(2)... గీరతమును శిరసావహించితిని ఆగ్రంథరాజము నొక్కపరి చదివి తనివిదీరక యకాళము చిక్కినప్పుడెల్ల నందలి భాగముల మాటిమాటికింజదివి యానందించుచుంటిని.

191 Bow Bazar Calcutta Dantu Subbavadhany

గూడ నున్నను గీర్తి చేకూఅనీఁడు
ఎట్టులో నిన్నుఁగాపాడి యేమిఫలము.

సీ. సకలాగమాంతసంచారి యాకృష్ణుండు సకలాగమాంతసంచారి యితఁడు
పరమసత్యాసక్తభావుఁ డాకృష్ణుండు పరమసత్యాసక్తభావుఁ డితఁడు

.....గీరత సందర్శనార్థమై చంద్రచకోర న్యాయముగా వేడుచున్నాడను.
వేగిర మంపకోరెదను. చిత్తగించవలెను.

K. V. Kristna Rao.

..... గీరతము అనుమహాగ్రంథమును వకటి నాకు పంపకోరుచున్నాను.
యీ గీరతము నేను చదివి జన్మసాఫల్యము చేసుకొనుటకై వ్రాసుకోవడమైనది

చీరాల ది 30-6-12 తేలప్రోలు సుబ్బారావు వ్రాలు.

.....మ॥ వెన్నంబోలిన మీకవిత్వ మొకబల్ విందయ్యె మిమ్మిప్పుడే, గన్న రంగని నే భవన్మధుర వాగ్వాధాన్యవాలోక నో, త్సన్నానంద విచిత్రచారు మణి సౌధంబెక్కఁ గాంక్షింతు ర, మ్మున్న వచ్చెదఁజెల్లపిల్ల పరవంశాగ్రణ్య ముక్తామణీ. సీ॥ అష్టావధానశతావధానము లనుపని చిన్ననాఁడె నేర్చినదికాదె! వాగ్వాదమందు విద్వాంసుల గెల్చుట కరతలస్థామలకమ్మె కాదె! కనవల్ప బంధ నిర్మాణ చాతుర్యమ్మె తమకు స్వార్జితమైన ధనముకాదె! దిక్సౌధసంచ రత్కీర్తి మీకొక స్వయుంపరలబ్ధయా ధర్మపత్నికాదె! గీ॥ యనుచు నుతులను సామాన్యజనమెకాదు, నైరులకునైనఁ జేయుకతీరదనుచు, నాకుఁదోఁచెను సత్క విలోకతిలక, వేంకటేశ్వర కవివర్య! వినుతచర్య. చ॥ మటీయొక చిన్నవిన్న పము మన్నన చేసెద రంచునెంచి యి, త్తెఱఁగున వేఁడుచుంటి భవదీయకృతి వ్రజమందు సత్సుధా, కిరదకలంకసంఘటిత గీరతమం బరికింప వేంకటే శ్వరకవివర్య ! మీకృతులు సర్వముఁ జూడఁగ వేడ్క యయ్యెడిన.

ఇట్లు అకొండివెంకటశాస్త్రి
బొబ్బిలి సంస్కృతపాఠశాలాపండితుఁడు.

..... ఆ. వి. పి. సంతోష పూర్వకముగా 3-8-0 చెల్లించి పుచ్చుకొని గీరతం చదివి పరమానందమును పొందినాను, రెండవ భాగముకూడా త్వరలో అచ్చువేయించి పంపించగలందులకు కోరుచున్నాను మ॥ రా॥ శ్రీ. వెం రా॥ గ్రంథమాల ద్వితీయగుచ్ఛకములో శృంగభంగమందు "కాముదీ జేత బట్టి" యను పద్యము మొదలు నాలుగు పద్యములు చదివినంతనే వారిభ్రాతలయందు

గాంగేయగౌరవాక్రాంతుఁడా కృష్ణుండు గాంగేయగౌరవాక్రాంతుడితఁడు
పూతనానాశనస్పీతుఁ డాకృష్ణుండు పూతనానాశనస్పీతుఁ డితఁడు

తే. గీ. అర్థభేదమ్ము దక్క లే దతని కితని
కెందు శబ్దంబు లొకగతినే పాసంగు
నేర్చికొను మాతనిగొనాలు నీకు నిహప
రంబులఁ బ్రీతిస్థ కథ్యంతరంబులేదు 20

క. గోవర్ధనుఁ డాతం డా, గోవర్ధనుఁ డితఁడు వీని కుచ్చితమే ని
న్నీవిధికిఁ ద్రిప్పెఁ దప్పుడు, త్రోవలు నీవింత మునుపెఱుంగ వెఱుఁగుదుఁ.

సం దేహముతో నుండిన మమ్మును మీ గీరతమువల్లను సంశయనివృత్తి చేసి వందుకు చాలా సంతోషముగా నున్నాను

Baruva Post
Ganjam District. } P. Janardanam Naidu.

...యీ గీరతంలో సర్వాంశములున్న వున్నవనిన్నీ బహుబాగా వున్న దనిన్నీ, చూచినవారు చెప్పడంచేత నాకు చాలా కుతూహలంగావుండి యీ వుత్తరం వ్రాసినాను గాన ముఖ్యముగా పంపించకోరుతాను.

ది 14-10-12, ఆ॥ సుబ్రహ్మణ్యం.

.....గీరతము ఇప్పటివరకు కొంత చదివితిని. యింతవరకు నాకు తీసి వేయవలసినపద్య మొకటియు కనుపడలేదు ఇది నాయొక్క నిశ్చయమైన యభిప్రాయము. (తమయొక్క) గీరతములో 34 వ పేజీలో "కృతి" యన్న కంద పద్యములో ప్రాసపోయినటులు నాకుదోచినది.

నూజవీడు, 28-7-12. నారయ్యప్పారావు.

అయ్యా! 12-7-12, చిత్రాడ.

తమరు పంపించిన గీరతము అందినది. గ్రంథంబు చదివినగొలది మాయు ల్లంబపరిమితానందవార్ధి డేలుచుండె పంచమవేదం బనంబడు భారతంబుగీతి మీ గీరతపుస్తకంబు పెక్కునీతులచే విరాజిల్లుచుండె. తక్కిన భాగంబులుకూడ అచ్చుపడిన వెంటనే పంపించగోరెదను. తమరు కాంక్షించిన శతావధానగ్రంథము లన్నియు వి. పి. గా పంపించకోరెదను.

ఇట్లువిధేయుడు

చెలికాని లచ్చారావు.

ఉ. ద్రావిడులందు మూగురుగదా ! గుణవంతులు, నేను బావయున్
నీవును సర్దుకొందము; "మనీషులు నవ్వెదికూళ" తిర్పతిన్
జేవయెటుల్ ఘటించు ! గురుశిష్యవినోదము లింత చక్కఁగా
నావలె నీవలెన్ దెలియునా ! వెలనాఁటి శతావధానికిన్. 210

శా. శ్రీకృష్ణుం డుదయించు హేతువున సుశ్రీ మించె రేపల్లె, నీ
యా కృష్ణుం డుదయించు హేతువుననో ! యాకారవల్లీసమా
ఖ్యాక గ్రామము దుర్యశోభ్యుదయపారావారమున్ దాఁటలే
కేకాకారతఁ గుందుచుండెఁ గనుఁగొంటే శిష్యచూడామణీ. 211

శా॥ అయ్యా! మీదగు శిష్యకోటికిఁ బ్రశిష్యప్రాయుఁడౌ వీరమ। ల్లయ్యాఖ్యుండు పఠించు విన్నపము మీయాంతర్యమందుం గొనుం। డయ్యో! యీయసమానకక్ష తమబోంట్లా పూను? టా రామకృ। ష్ణయ్యల్ పిన్నలు సర్వధర్మముల మీరైనన్ గృపన్ మానుఁడీ॥ ఉ॥ వారలతప్పు తోల్త గురుపర్యుల నెన్నకయుంట,పిమ్మటన్। దూఱుట; రెంటిలో మొదటి దోసము తప్పని వారెయొప్పిరా.। వేఱొకదోసమో? తమదు వేసము పోషణ నేసికొంటకా। దాఁనిఁ బోయిరందులకుఁ దగ్గ చివాట్లిడిరంత చాలదే. ......

Bezvada. 12—1—1911,

ఇట్లు విన్నవించు భవద్విధేయుఁడు,
కాశీనాథుని వీరమల్లయ్య.

— —

31-1-1911, గుంటూరు.

శుభము.

(1)...క॥ శ్రీతిరుపతి వేంకటకవి। భూతేశులు వినుఁడు నాయపూర్వప్రమనవిన్। మీ తెలుఁగు గీరతమ్మొకఁ। డీతఁడె నాకందఁజేయుఁడీ వీ. పీ. గాన్॥ క॥ అప్పటికాభారతమిఁక। నిప్పటికీ గీరతంబు నెన్నో విషయాల్। చెప్పఁగ వెలువడెనని యెద। నెప్పుడు చూతునో యటంచు నే ననుకొందున్. ......

(2)...గీరతము కడవఱకుఁ జూచితిని సక్రమము, సధర్మము, ససందర్భముసై యున్నది. ధారాస్వారస్యాదులకు మెచ్చనివారు ముందుపుట్టవలెను.

ఇట్లు, శిష్టాహనుమచ్ఛాస్త్రి, గుంటూరు.
తెల్గుపండితుఁడు, టౌనుహైస్కూలు.

— — —

ఈ. కాఁకరపత్రి లేఖలనుగాంచి సదుత్తర మేదిలేమి వా
ర్నాకు సమీప బంధు లనినఁ జగమొప్పెడి నంచు నెంచి,యా
సాఁకున దూరదేశగతసజ్జనులఁ గికురింప నెంచెదే?
యీకపటంబు కృష్ణకవిదే యగునో? మటి నీదియో? మతా. 312

---

(1)... గీ॥ మీ కవిత్వమునఁ బహు మిన్నగునఁట !। బహుకవులచేత సన్మతుల్ పడసినదఁట!। పరిక్షతులంగూడ సంతోషపఱిచినదఁట !। భారత మునకుఁ బ్రతియగు గీరతంబు.

(2).....మీరంపిన గీరతమందినది. దానిని సమగ్రముగా జూచినాను. మీగీరతమందు మాకు తెలిసిన విషయములు వారివిషయమై వినుండు. (1) గురువును మఱచుట. (2) రిజిష్టరుత్తరం త్రిప్పివేయుట. (3) చాటునపద్యములల్లుట. (4) వ్రాసినమాటకు బదులు వ్రాయకుండుట. (5) శృంగభంగములు వ్రాయుట మొదలయినవి గ్రహించితిమి. మార్గముఁ జూపినను తెలిసికొనలేనివారితో నేమి సార్థకము. ... తెలికేపల్లి రామకృష్ణయ్య, వేలూరు, చిల్కలూరిపేటపోస్టు.

...ఈ॥ గీరతమన్న సర్వగుణ కీలితమార్దవ పాకసార మ। వ్వారిగఁ జూచి చానిపరితివర్ణసరద్రసపూరమానఁ ద। ద్భారతవైఖరించెగడెఁ దక్కినభాగము లన్ని పూర్తిగా। గూరిచి వేగమంపుఁడిది గోరెదఁ దిర్పతి వేంకటేశ్వరా.

18-11-12, సోమవారం. గుంటుపల్లి గోపాలకృష్ణయ్య.

అయ్యా !

తమరు చేసిన గీరతము చాలాబాగావున్నదనిన్నీ, మిక్కిలి రసపంతముగా వున్నదనిన్ని, మీవాక్కు అనేసరస్వతికి ఈగ్రంథము ముఖ్యస్థానమనిన్ని వింటిని.

చర్ల సూర్యనారాయణబ్రాలు.

---

(1)...గీరతము I పరితిన్ని... ఈ వార్తాప్రతులు వీ. పీ గా పంపగల యునని నిత్యయి నమస్కరింపుచున్నాను.

(2) ... గీరతామ్నాయము కడవరకు చదివినాను. యియ్యది కలియుగ భారతమనుటకు యేమిన్నీ సందియము లేదాయెను.

పేరేచర్ల హనుమంతరాజుబ్రాలు, ది 6-9-1912.

కాకాని, సంతమాగులూరుపోస్టు.

* శా. నీమేనత్త కొమారుఁడే తెలిపె ? వానింగూడ నా బండు పం
చేమేనిక లిఖియింప నేరుతువె ? మాకృష్ణుండు నీతండునుక
సామాన్యంబుగ నన్నదమ్ములసుతుల్ ; సత్యంబునందొక్కఁడు
ద్దామం, డింకొకఁడో ? యసత్యమున విద్వాంసుండు శిష్యాగ్రణీ! 213

ది 13-9-10.

గొల్లకోట భైరవశాస్త్రి అనేక నమస్కారములు ... యీమధ్య తమరు అచ్చువేయించిన వాదపత్రిక నాకు వినడమందు చాలా కుతూహలముగానున్నది. పిఠాపురములో తమ పత్రికను చూచినవారు చాలా సంతోషించుచున్నారు... ...యీపత్రికయున్న పంపించితే దానిఖరీదులు దాఖలుచేస్తున్నాను.

ఇట్లు విధేయుడు గొ॥ భై॥ శాస్త్రి.

.....ఉ॥ వింటిని గీరతమ్మ మును వేదమె యౌనని ధర్మబోధయం
దుంటిని, వచ్చుపెట్టాయని యో గురుశేఖర ! గీరతమ్మ నే
డుంటిని వేదమే యనుచు నారసి యో రసవిత్ కవీంద్ర ! వా
క్కొంటిని వీ పి. గా నొకటి కోరిక నా కొకఁడంప మిమ్ములక.

ఇట్లు
శిష్టా హనుమత్ శాస్త్రిలవారి శిష్యుఁడు,
మంత్రాల కామేశ్వరరావు.

..... శ్లో॥ శ్రీమద్వేంకట రామకృష్ణకవిభి ర్మిథ్యాపరిలాపాత్మకో, యుష్మద్గ్రంథవిదూషణాత్మకతయాగగ్రంథస్తు యో నిర్మితః, దృష్ట్వాతం బహుధా వినిశ్చితధియా మస్మిన్పరిజానాంపచ శ్శ్రుత్వాకించిదపి, పరివక్తుమలస్తద్గీరతా దర్శనాత్ ॥ శ్లో॥ యుష్మన్ని రాఘూట కవిత్వధాటీ, సముత్థితాఖండయశోఝరీం తాం, సభాసువిస్తారయితుం మనోమే, నిరీక్షితుం కాంక్షతి గీరతంచ॥

ఇట్లు తమ విధేయుడు, మేడవరం సుబ్రహ్మణ్యశాస్త్రి,
కర్నూల్ జిల్లా, మార్కాపురం తాలూకా, యెర్రిగొండపాలెం

* ...తమ గీరతామ్నాయము అనేకమార్లు నేను చదివియున్నాను. దానిశైలి యిట్టిదని వర్ణించుటకు తగినంత సామర్థ్యం భగవంతుడుయివ్వలేదు...చప్పట్లపర్వ ములో మాసూర్యనారాయణశాస్త్రిలను నాటి అల్లరికి అంతకీ కారకుడుగా వా ర్యించినారు. అది అన్యాయమని నేను దలచుచుంటిని. అతడు వెంకట్రామయ్య వలె తమకు చిరకాలపు శిష్యుడు కాకపోయినను మారామకృష్ణశ్మంత శిష్యుడు

ఉ. వేదుల రామకృష్ణునకు వేదులవారును, జర్లకుఁ స్వాదా
యాదులునుఁ విరుద్ధులయి యర్భక! సత్యము తెల్పఁ బూను టు
న్మాదము పుట్టికా; దది పరిమాదములోఁ బడు వారిఁబట్టి దు
ర్వాదము చేయు టొప్పదని వారు తలంచుట నమ్మి పుత్రికా! 214

చ. ఒకఁ డెవఁడో వివేకవిరహుం డుదయించిన నంతమాత్ర స
త్ప్రకరపరంపరాజనిపదంబులు వంశము లపరిత్యజించేఁ
గకవిక గాంచఁబోవనుచు గట్టిగ చాటుట కున్నమాట వా
రకుటిలచిత్తులై దెలిపి రంచు జగంబు గ్రహించుఁ గావుతఁ. 215

కాకపోడు. వీరుభయులునూ మీయందున, మీకవిత్వమందున, విశేషమైన భక్తి కలవారైనను, మాపెత్తండ్రిగారి అబ్బాయి యిటీవల భక్తిలేనివాడుగా మీకు కనుపించుచున్నాడు. అతనిని గురించి నేను వ్రాసినను వీలులేదు గాని నిజానికి అంతరంగమునందు మీరన్నా, మీకవిత్వమన్నా, ఇప్పటికిన్నీ భక్తిగలవాడే అని నేనేకాక మాగ్రామమంతా కూడా యెరిగిన సంగతియే, మా సూర్యనారా యణశాస్త్రియో మీవిషయమై యెప్పుడుగాని, యేవిధమైన చెడుపరిసంగము చేసినవాడుకాడు యితనిని శృంగభంగంలో సీసపద్యంలో సాక్షిగా వేసు కున్నను సమయంవస్తే నిజంచెప్పేవాడే కాని వేరు మోస్తరువాడు కాడు, యితడేకాదు వాళ్లువ్రాసిన సాక్షులంతా పరిమేయంవస్తే, ఆవేళను జరిగిన పని తప్పుడుపని అనిన్నీ దానికి ముఖ్యకారకులు మారామకృష్ణమ్మ మాట అటుండగా, శ్రీవ్యాసమూర్తిశాస్త్రిలుగారి తమ్ముడువల్లనే అని మాగ్రామంలో చెప్పనివారు పక్కరు వుండరు. యిట్టిస్థితిలో మా సూర్యనారాయణశాస్త్రి ముఖ్యకారకుడు అని తాము అభిప్రాయపడుట అతనికిన్నీ నాకున్నూ చాలా విచారముగానున్నది. యీ సంగతి అతడు చాలాసార్లు నాతో ముచ్చటించి నాడు. శృంగభంగము తప్పుడుకూతలు అయినప్పటికిన్నీ అతడు అచ్చునకు తీసుకొనివెళ్లుట, అనాలోచన పనిగా తమరు నమ్మవలెను, ఇటీవల అవధానము లలో తమరిని గురుస్తుతిగా నుతించినాడు. ఆపద్యము నాతో చాలాసార్లు విన మని చెప్పినాడు. ఆసద్యములు ముందు అచ్చులోనున్నవి, చూడగలరు. ఆరెండ వనాటి అల్లరిసభలో కాకరపర్తి వెంకటశాస్త్రియున్నూ; నారాయణశాస్త్రి గారున్నూ, వీరికి సంబంధించిన వారున్నూ కాక మిగతా వారియుద్దేశం ల

చ. ఎఱుఁగని వారి కన్నుల నెటే నిసు మూరక చల్లపచ్చు; ద
గ్గఱఁగల బంధుజాతపు మొగంబులు మూయఁగ నేర; వూరకే
పరుగిడ కిప్పు డేనియు నెబాసనిపించు కొనంగ యత్నముఁ
బొరయుము; కల్లసత్కవికి బుద్ధిని జెప్పి మగల్పు మర్భకా! 216

వారు కారు. మీరుమాత్రం అప్పుడు అంతా దురుద్దేశం కలవారలే అని అనుకొనియుందురు. యిటీవల సత్యనిర్ధారణకు తోడ్పడినవాళ్లను తప్పించుటచే మాకాయర్థము స్పష్టమవుచున్నది మాసూర్యనారాయణశాస్త్రి అల్లాతోడ్పడకున్నప్పటికి దురుద్దేశము కలవాడు కాడు, యితడు మిగీరతంరాకకై యెదురుచూచుచు నన్ను పరితిరోజున్నా అడుగుచుండేవాడు. వచ్చినతరువాత మిక్కిలిగా సంతోషించిన భాష్యకారశాస్త్రి వగైరాలతో పాటితని నొక్కనిగా భావించుచు కెండవకూర్పులో యితనిని సవరించెదరని నమ్ముదును..... మరుదినమందు పశ్చాత్తాపపడని వారేలేరు, ఒకనాడు మారామచంద్రి పెదనాయనగారు, మారామకృష్ణమ్మను చీవాట్లువేయుగా నేనువిన్నాను. యెవళ్ళు యెంతదాచుకున్నా సంగతులు తెలియకపోవు కోకిలకాకములో 'కావు, కావు, కావు, అను కల్పనయె యిప్పటికిని మీ కవిత్వమందు వాళ్లకు భక్తి కలదని చెప్పుచునేయుండును. సీ॥ ఇవి రాజసుతులు చేయవలసిన పనులు కావు కావంచు గాకమ్మలఱచె' అను బుద్ధచరిత్ర సీసపద్యమును జూచినవారికి విస్పష్టమే, లోకములో సత్యమును గ్రహించేవారు పలువురు వున్నా అసత్యపు వ్రాతలు వ్రాసేవారు వ్రాయకమానరు. వేమవరంలో తమకు జరిగిన సన్మానమును తమరు అక్కడ జూపిన అసాధారణశక్తియు ఒకవిద్యార్థి అక్కడ స్వయంగా చూచివచ్చి మావూరిలో నాకు చెప్పినాడు, శ్రీశీతారామశాస్త్రి, మరియు మొదలైనవార్లు చాలాసంతోషించినారు. విచారించే కూటములో వారు గూడా కొంతమంది నావర్గర సంతోషించినారు. యిటీవల నేను యేలూరు వస్తిని అక్కడ ఆంధ్రపత్రికలో కామేశ్వరకవి వ్రాతచూస్తిని, ఆవ్రాతకున్నా నేనుపిన్నదానికీ సంబంధములేదు. ఆ వ్రాతలు ప్రకటించిన పత్రికాధిపతి తెల్వితేటలను గూర్చి నాకు చాలా విచారకరమైయున్నది. ఎప్పుడున్నా దుర్మార్గులు చెడుపనులు చేస్తూనే వుంటారన్నందులకు, ఆవ్రాత దృష్టాంతముగా యున్నది. యీవ్రాతల నిజము మావాడు యెరిగివుండి కూడా యేదో పేరపెట్టి ప్రకటిస్తాయుంటాడు, యిట్టి వ్రాతలవలన గాని వట్టికోతల వలన

చ. సకల మెటింగి నా కపయశం బొడఁగూర్పఁగ నెంచి వెట్టి దు
ష్ప్రకటనముల్ పొరింబొరిగఁ బత్రిక నించెదె? కొండపీటివా
రికి మటి బాసటయ్యెదె? యరిపత్రికరంబు లిఖించు దుర్వచః
ప్రకరము పొత్తమందుఁ గొని పల్లదముల్ లిఖియింతువే సుతా! 217

ఉ. పుట్టినదుత్తమాన్వయము, పోయి వసించినచోటు ధర్మ్రపుం
బట్టము పీఠికాపురము, పార్థివుఁడో యలధర్మ్రరాజె, నీ

గాని మీకీర్తికి యిసుమంతయు లోపంబురాదు .....బ్రహ్మానందశాస్త్రి వ్రాసినట్లుగా మాగ్రామములో కొంతమంది కోతిమూకవున్నది ..... పుంగవుల కొరకు గుంటూరులో మూడుమాసములు వసించిన మీరు మాగ్రామములో రెండురోజులైనను వసించినయెడల మీవైరులెంతగంభీరులో తెలియక పోవునా, చర్ల చలపతి వ్రాసిన క్షమార్పణ వుత్తరం వల్లనే తమకు గోచరించివుండవచ్చును...పిడుగుపంటిది తిరుపతిశాస్త్రిగారి వుత్తరం వచ్చినతోడనే అతనికే కాదు ఆపక్షములో పెద్దతలకాయలకును గుండెబలజనించె... మీతాటికి వారెవరు, వీరెందులోవారు. మహాగజాః పలాయంతే మశకానాంతుకాకథా, యిది పిచ్చుకపై వజ్రాయుధ మన్నట్లు యున్నది. అయిన నది ఒకమిషచేసుకొని మీరు మాబోంట్లందరికి గురుశిష్య ధర్మాలను వుపదేశించుటచే లోకోపకారమని చాలామంది పెద్దలెల్లరు నుడువగా నేను విన్నాను. మీగీరతమునుజూచి నారాయణశాస్త్రికూడా సూర్యనారాయణశాస్త్రితో 'నిన్ను కారకునిగా వ్రాసినారు. గాని యింతచేసిన మమ్మ యేమియు దూషణవ్రాత వ్రాయనేలేదుగదా. బాగుగానున్నదే' అని వకనాడు అనివున్నాడు ... రెండవ కూర్పులో సూర్యనారాయణశాస్త్రిని తప్పక నిరపరాధినిగా సవరణచేస్తారని నానమ్మకము యివియే అనేక నమస్కారములు.

సామవేద్లు సూర్యనారాయణావధానులు వ్రాలు.
సాకిన్ కాకరపర్తి.

క్షేమము, ఆశీర్వచనములు.

మీరు మావూరు వచ్చినప్పుడు ఇంకా వుంటారుకదా అనుకొన్నాము. వెంటనే వెళ్ళిపోయినారు. మీరు యెంతగొప్పవారయినను బంధువులను అనాదరించడము న్యాయముకాదు. మావూళ్ళో యెవళ్ళో అల్లరిజేసినారని మేమంతా

కిట్టిదురూహ పుట్టుటకు హేతువు గానఁగలేక సారెకుఁ
గట్టితి నిన్ను పద్దెము లఖండయశమ్మును నీకొ సంగితిఁ. 218

ఈ: "ఎంతటివాఁడొ శిష్యుఁ ? డతఁ డెంతటివాఁడును గాఁడయేని దు
ర్దాంతుఁడు వేంకటేశ్వరుఁడు 'తన్నుఁ దలంపఁ' డటంచు నింతగాఁ
జింత వహించునే ? మఱియుఁ జెప్పనె భారతమంత గ్రంథ" మం
చెంతురు లోకు; లెట్లయిన నేమి, కృతార్థుఁడనైతి పర్భకా ! 219

ఈ. ఎందఱు శిష్యులో కడు నహీనునిగా ననుఁ గొల్చుచుండ నీ
యందునె పట్టు పట్టు టది యూరయ నీదు పురాకృతంపు భా
గ్యేందిరకాక యిందు నొక హేతువు గల్గునె ? ధన్యమూర్తి వీ
వందఱు శిష్యులందునను నర్భక ! సందియ మిందులేదు సూ. 220

ఈ. "శృంగపు భంగముఁ" గని యిసీ ! యని కొందఱు రాజమాళు లీ
వెంగలివాగ్గీత వ్రాసిన పగ్గీణుల పగ్గిజ్ఞను సత్సభామహో
త్సంగమునందుఁ జూత మని జాబును మీకు లిఖింపనెంచి న
న్నుం గని పల్క, వారల ననుంగుల నేను మరల్చితిం జుమీ. 221

---

(9) సంకీర్ణ పర్వము.

ఈ. * పాపము ! వా రెఱుంగుదురె పాండితి నీయది ! వత్తు వంచు ని
న్నోపికఁ బిల్వ నెంచి రెటులో పిక ! యీ వొక సాకుపన్ని యా

దానిలో వాళ్లమే అని వూహించి మామీద శీతకన్నేయటం ధర్మముకాదు. రామకిష్టమ్మ వ్రాసిన తప్పుడువ్రాతకు మావూళ్ళో పెద్దలెవ్వరూ హర్షించడము లేదు. రామకిష్టమ్మ తండ్రిగారుకూడా కొడుకుచేసిన తప్పుపనికి చాలా నొచ్చుకోవడము నేను వినియున్నాను. తండ్రే మెచ్చుకోనప్పుడు యితరులు మెచ్చుకొంటారని మీరాలోచించడము తప్పు. ఆనిమళ్ల సీతారామశాస్త్రిలు వగైరాలు మీరు వెళ్ళినతరువాత రామకిష్టమ్మ వగైరాలను చాలా మండలించినారు. గర్వమానికి అపరిమితమైన పనులు పెద్దలెవ్వరూ సమ్మతించరు. నేను చదువక పోయినా మీకుమీకు వుండే తేడాపాడాలు యెరుగనివాడను కాను.

తాతపూడి భానప్పవాగ్గిలు.

* వుత్తరం...శ్రీశ్రీ...లు ... చిత్తగించినారు. ఇంతమాత్రము చేతను వారిమనస్సుకు తృప్తిగాలేదు. ...సభచేయించి తగు పండితులను ఆహ్వానం

భూపులఁ జిన్నఁబుచ్చెదవు పొచ్చెము పన్నుట కీవు నేరవే ?
దాపున బావ లేఁడె? యిది తజ్జులు దక్క జగం బెఱుంగునే! 223

ఉ. కోయిల యెల్లకాల మొకకోటరమందె వసింప, దొక్కపో
తీయని మావిగున్న నె గతిం దలపోయదు; మావిగున్నలం
దేయెడ సంచరించు టది యెవ్వ రెఱుంగరె? యొక్కసారి నీ
బోయి స్వశక్తిపద్ధతులు పొంపిరివో విహరింపు మర్భకా! 224

ఉ. కాకులబాధ బాల్యమునఁ గాని యనంతరమందు నుండ దీ
పాకము నీవెఱుంగవొకొ ? ప్రౌఢత గల్గిన కోకిలంబుతో
డీకొనవెందుఁ గాకములు డేకకు మూలల, సత్సభాస్థలిఁ
బ్రాకటశక్తిఁ జూపుము ప్రపంచక మెల్ల నిజం బెఱుంగెడిఁ. 225

ఉ. అల్లెదు పద్దెముల్, సరిగ నయ్యవి యుండెడి, సందియంబు లే;
దల్లెడియంతనే జగము లల్లన మెచ్చునె ? యొన్నిశక్తులో
పల్లవితంబులైనయెడఁ బ్రౌఢులు మెచ్చెద; రర్థపుగూడఁ గీ
ర్త్యల్లసనంబు దుర్లభమె యో పిక ! యోపిక నెంచి చూడుమా ! 226

ఉ. నిద్దుర వోవుమోము, గణనీయము గాని గళంబు, మేటియూ
పద్దళ దెల్సుధార, విన వాంఛ జనింపనివాక్కు గాక యే
విద్దియగాని నేర్చిన వివేకులు సత్సభలోనివారలఁ
దద్దయు మెచ్చఁజేతు రని దజ్జులు దెల్పుదు రీ వెఱుంగవే! 227

ఉ. పెద్దలు వచ్చునక్కొలఁది బిట్టుగ విస్మృతమౌ శరీరముఁ,
గద్దటిమూఁక జూచునెడఁ గంకెదు పెంకెతనమ్ము; వాక్కులం
బెద్దటికంబుఁ బ్రౌఢిమయుఁ బెక్కుగుణమ్ములు వొల్చు జాణయే
తద్దఁ బ్రపంచపున్నతికిఁ దా దగు నన్య లనర్హులే సుమీ. 228

ఉ. పెంకెకుఁ బెంకె, పెద్దకును పెద్దగ నెవ్వఁడు సంచరించునో
లంకకు వాఁడు వోయినను లక్ష్యము లేక జయించి వచ్చు, ని

చేసెదమనిన్ని వుభయపార్టీలకు పబ్లీకువుత్తరములు వ్రాయించెదమనిన్ని యీ వుత్తరం అందినతోడనే ఒకరోజు శల్యపుచ్చుకొని రావలసినదిగా శెలవుయిచ్చి వందున విన్నవించెదను. ది 11-8-11 (చేవ్రాలు)

శ్మంకుని నాంజనేయు నిట సాక్షిగఁ గైకొను; మాతఁ డెంతయో
పెంకె సురారికోటి యెడఁ, బృథ్వితనూజ యెడఁ వినమ్రిఁడే. 228

ఉ. ఈ వచియించులక్షణము లిన్నియుఁ గల్గినవార లెందఱో
భూవలయమ్మునం దొకటఁ బొల్పువహింప రొకండొ యిద్దఱో
సూ! వెలయంగలార, లివి చొప్పడెఁ జూ శివరామునం దెటో
దైవవశమ్మునఁ; వృథగఁ దజ్ఞుని వానిని దూఱు టొప్పునే. 229

ఉ. దూఱుము నన్ను సారెకును దూఱుకొలంది యశమ్ము నీకు నేఁ
జేరఁగఁజేతు; నూరక ప్రసిద్ధిఘటీల్లుచునున్న యప్పు డీ
వేరికి నేల జంకెద? విదే యొక విద్దెగఁ జేసికొంటి వౌ
ఘోరణి మేలు! మేలు! గురుదూటి యశమ్ము వహించి తౌ బళీ! 230

మ. * "అవధానంబది చేయలేదు శివరామాఖ్యుండు తద్దేశికుల్
శివరాముఁ గవిఁ జేసి వారె పనులఁ చేసేతఁ గావించి" రం
చు వివేకం బలరార ప్రాసితి వహో! శుంఠల్ పరిసంగించు దు
ర్వ్యవసాయంబులు నీకు సాఱులొకో? నీవవ్వానికిఁ మాఱె డే. 231

చ. అతఁ డతిధర్మతత్పరత నాఁజడికూఁతలు సైఁచినాఁడు; పా
ర్థ్జతగలవాఁడవే సతనిపర్జ్ఞ గనుంగొను; మింతయేల ధీ
యుతుఁ డతఁ డొక్క పద్దెము నొహో యని లోకము మెచ్చఁబోడు, నా
చతురత నీక కాదు చుమి సాధ్యముగా దది యెట్టిదిట్టకుఁ.

చ. అతనికి నీకుఁ బోల్కి_యగు నంచును దజ్ఞుఁ డెవండుగాని సూ
నృతమును బాడు సేయని మనీషియెయేని వచింపఁబోఁడు; నీ

(అట్టహాసమునుండి)

*.....కృష్ణ— ఇప్పుడు తిరుపతి వేంకటకవులు తమపుస్తకముల జాబితాలోఁ గలిపి పరికటించి యమ్ముకొనుచున్న యవధాన మదియేనా యేమిటి!

దేశమాత— ఔను. అదియే. మొదటనుండియుఁ బాపము! వారు దాని విషయమై చాల శ్రమ పుచ్చుకొన్నారు.

కృష్ణ — సరే! తెలిసినదిలే. శివరామశాస్త్రిగానఁగా బిడాలో పాఖ్యాన కర్తయేనా?

ఆంధ్రకేసరి — (పరిహసించుచు) ఆఁ. ఆఁ. ఆయనయే (చెవిలో) ఇట్టు లిట్టులు.

కుతుక మడెట్టి? దెవ్వడును గోవిదుఁ డుండనెకూడ దొక్కొ? నఁ
బతితుఁ డటంటి సమ్మతమె, ప్రాజ్ఞుల నన్యుల దూఱనేటికిఁ? 233

ఉ. చూడుము శక్తియున్నయెడ సూరిహితం బగు సత్సభాస్థలిఁ
వాఁడె ఘనుండొ? నీవు మతి బాధయు వానినిమించు మిన్నలో?
రాఁడనుకోకు రాఁగలడు రమ్మన, వచ్చెదవేని దానికిఁ
గాఁడు పరాఙ్ముఖుండు సరిగా లిఖియింపుము జాబు దీనికిఁ. 234

ఉ. *కాఁకరపత్తి రమ్మనెదొ? కాఁకరపత్తికె వచ్చు, శృంగభం
గాకలనంబు సల్పఁగల యయ్యలు తోడుగ నీవు బాధయిఁ
దాఁకఁగ నేర్తురే యతని? నాలుక వచ్చిన యట్టులెల్ల నె
ట్లోకలహమ్ము సల్పెదరె! యోగ్యులు లేరె! నిజమ్ము తేల్పఁగఁ. 235

ఉ. మానుఁడు వ్రాత లింక, నవమానపువ్రాఁతలు వ్రాయు దొంగదు
ర్మానుల నెల్లఁ బట్టుకొనిరాఁదగుశక్తిని దేవుఁ డిచ్చెఁ జూ!
సూనృత మాఁగ శక్యమె? సుషుప్తిని లోకము సర్వదా రతిఁ
బూనదు, మేల్కొనున్ నిజము పూర్తిగఁ దానెఱుఁగుంగ్రిమమ్మునఁ.

ఆ. వె. పత్రికాధిపతులు 'బాబో! ప్రమాదమం'
చన్నవ్రాఁత నూని యసత్యకల్ప

(తాలుకుట్టనమునుండి.)

*చ॥ శివుఁడనో లేక రాముఁడనో చేసెదనోమతి చేయలేనో నా, కవ
నముచూడఁగాఁ దలఁపుగల్గిన జాబులిఖింపుఁ దూరకే, నువిసువిఁ గక్కు
పద్దెముల నూరులు నవ్వ లిఖింపనేల? యే, కవితయొ తేరగా నొకటి గల్గుట
కుఁ ఫలమిట్టి దౌనొకో? మ॥ సభకుఁ రావలె నోరువిప్పనలె మీసామర్థ్య
ముం జూపి వాగ్విభుతఁ గాంచవలెఁ, వృథాగ నొక చక్కిఁ డాఁగి
నానాఁట రాసభముల్ గోఁకిన పాడువాఁతలకు దాసత్వమ్ము గావించు మీ,
కు భయంబా? మతిభక్తియా? యరకెటో ఘోషింతురిచ్ఛాగతిఁ. ఉ॥ వచ్చె
దరమ్మటన్న నృపపల్లభు నాజ్ఞను బొంది మీరలే వచ్చిన నింతకన్నను శుభం
బిటునేయుఁడు లేదయేని యే, పిచ్చియొ వెల్లఁ గక్కుకుఁడు పెద్దలు నవ్వుచు
మన్న వారు మీ, కుచ్చితవుం బ్రసంగములకుం జెవియొగ్గఁడు పాఱ్ఱుఁ డొక్కఁ
డుఁ (విస్తరమా గ్రంథమునందే చూడఁదగు)

నములు చేయుబావనాలుక కొకచందర్శి
హార మిత్తు, నెదుటి కనుపఁగలవె ? 237

చ. కల దొకకొంతసెల్వి, యది గాదని నేనన, నంతమాత్రచే
నిల సకలమ్ము మోసమునసే మునిఁగింపఁగ నెంచి యేదియో
గిలుకుచుఁ * "జేటభారతము" గీరతధోరణి నడ్డునంచు వా
క్కులు పరిచురింప నేల? వినఁ గూడనిపోకలు కట్టిపెట్టుఁడీ! 238

చ. తిరుపతివేంకటేశ్వరుని దిట్టుచుఁ జెప్పినయట్టిపద్దెముల్
గురువరు నింద సల్పినను, గొండొక చక్కఁగ నున్నవంచుఁ జె
ప్పిరి వినువారు, తిట్టినను బిప్పకవిత్వము కాదుగాన వా
విరి నవి పైటఁబెట్టుఁడు, పరీవీణత కయ్యవి సాక్ష్య మిచ్చెడిన్. 239

ఉ. తిట్టిన నేమి? న న్నురక దేవునిఁ జేసితి వంట! దాన నో
దట్టుఁడ! దేశికత్వమును దాఁటినమేల్పద మబ్బఁజేయు నా
తిట్టులు నాకు దీవనలె, తిర్పతివెంకనపేరు నాకు మున్
బెట్టిన యందు కీవు సరిపెట్టితి వంచు నుతింతు నిన్నిఁకన్. 240

ఉ. ఊగక యిచ్చినన్ గొనని యుప్పనిచప్పనికూఁత లెల్ల నె
వ్వారలొ "కర్చు" లిత్తురని వారక యచ్చునఁ గ్రుచ్చ నేల? దు
ర్వారరసపరిసారగుణబంధురదివ్యతరపరిబంధసం
సారులు గండు, వర్ధిలుఁడు, జాడ్యము మాని సుఖింపుఁడింపుగన్. 241

ఉ. బీజము లేని వాఁతలవి పెంపున హింపవు; మీకు బీజ మే
యోజ ఘటిల్లు? 'మే మురకయున్న గురున్ దిగఁదార్చి తిట్టఁగా
నాజడుఁ డూరకుండక యహంకృతిఁ జూపె' నటందురోటు! మీ
బీజము దెల్పినట్టులె వివేకులకున్ బొడకట్టెడిన్ జుఁడీ. 243

మ. యతులున్ బాసలు వెట్టి యెట్టులో కవిత్వాడంబరం బూని తి
ట్టితిరే యందము, దాన లాభ మది యెట్లేఁ గల్గఁగాఁబోదు; పం
డితు లాధోరణి మెచ్చుకొన్న, నల గోష్ఠిన్ సత్యవాక్పాతురీ
విభవప్రాజ్ఞత చూపకున్న విభయా వేయేల? చాలింపుఁడీ! 243

---

*... మనపిఠాపురపు వారు "చేటభారత" మొకటి వ్రాయుచున్నారట! ...

6-2-12 సుందరరావు

ఆ. వె. రాళ్లబండి శతివధాని వ్రాసివట్టి
పద్యముల సారమును మదిఁ బట్టుకొల్పి
త్రోవకుఁ రండు; దేశికద్రోహచింత
వలనిదోసంబు ననుతాపభరము మిగ్గు. 244

తే. గీ. ఏవిసార్థక్య? మేదియో యీవు వ్రాసి
వెంటనే యేను ఖండించివేసినంత;
సత్యమె జయమ్మునిచ్చు, యశమ్మునిచ్చు
సత్యమునఁ బొమ్మ మంచి యశమ్మ గొమ్మ. 245

ఊ. వెంకటశాస్త్రి నేరొ యవివేకులు తిట్టి రటంచుఁ గాని, యే
కుంకయొ సత్సభాస్థలిని గొట్టె నటంచును గాని యెవ్వఁడో
జంకక వ్రాయ నయ్యది యసత్య మటంచుఁ దలంపకుంటయే
పంకము, నమ్మచో మఁద మపారముగాంచుట చెప్పనేటికిఁ! 246

తే. గీ. శత్రునకు నేని యాపద సైఁపరాదు
సైని సంతసపడు టెంత పాతకంబు?
పరమశతుర్లు గిలికెడి పాడువార్తఁ
తార! పుస్తకమంచు వ్రాయంగఁ జనునె? 247

తే. గీ. అంతయో యింతయో యక్షరాస్యులైన
మీకుఁ బారమ్మ లేని నామోఁద నకట
రములె నేరని వారెమి రాఁ దలంతు?
రింతమాత్రము తెలియ వింకేమనందు. 248

క. మిముఁ బట్టి కొప్పరము కొ, ప్రముఁబట్టియు మీరు తప్పువ్రాఁతలు గిలుకఁ
శ్రమ మొకటి దక్క వెంకన, కమరునొకో యప్రతిష్ఠ యరయుఁడిఁకైనఁ.

క. బ్రిహ్మోత్సవములతోడఁ, బ్రిహ్మండం బగులుకీర్తి పరిబలించెడి యో
జిహ్మగులారా! మీ 'యం, బ్రహ్మతకు విచారమేల పడవలె నకటా!

శా. మీయజ్ఞానము కొపరిపుండెలివియఁ మేల్గూర్చెడి న్మాకు, మీ
రాయాసం పడకుం డసత్యములు వాస్తియంగా పరియత్నింపకుం
డో యీశిష్యుఁడ! "వేఁడినీళ్లకు గృహం బొక్కింతయఁ గాల" దా
హా! యజ్ఞానపుటట్టహాసములదుర్వ్యాపారపాకీనతల్. 251

ఆ. వె. అట్టహాసమంట! అద్దాని నిండఁద
ప్పుడు పరిసంగమంట! పుడమిఁజేఁడు
చూచియుండఁడొక్కొ? చూచియు వారింపఁ
డొక్కొ? చూడఁడను మెయొప్పవలయు. 252

ఉ. చూచిననూరకుండఁ "డిది శుంభప్రసంగము మానుఁ" డంచు బి
ట్టేచి చివాటులఁ గొలుప కెట్లును మానఁడ, పాఱిజ్ఞుఁడై యెటుల్
నీచత సమ్మతించు? నవనీపతి నిక్కము చూచియుండఁ డీ
తోఁచియుఁ దోఁచరాని నుడి తోఁపవలు మీనికిఁ జూడ నేటికిఁ! 253

చ. ఎవరు చివాట్లు పెట్టఁ బని యేమి? గురుండను నేనె చాలు, దు
ర్వ్యవహృతి పూర్తిగా నెఱుఁగు పండితమండలి చాలు, బుద్ధి చె
ప్పవలసివచ్చినఁ గురుఁడుఁ బండితవర్గము, వీరిపైని బా
ర్థివుఁడు వచింపఁగావలయుఁ; దేఁకువ గల్గిన వీరె చాలరే? 254

ఉ. తప్పుడు వాఁతలందును "శతఘ్ని" వాఁసెడునంతదాఁక వ్రా
యొప్పగఁ జేసితీ; విపుడొ యొక్కఁడె బావయ చేయుచుండెఁ; నీ
కిప్పుడు బుద్ధివచ్చినదియే? వచియింపు "శతఘ్ని" యూరకే
'ట'ప్పని వ్రేలి పాశుపత ధ్వాంక్షతి కుప్పనుగాక వ్రగ్గుటఁ. 255

ఉ. నీ కటు బుద్ధివచ్చుటయె నిక్కమయేని వచింపు మింకఁ బె
న్వీఁకఁ జరించు బావకు వివేకము గూర్పఁ యతింతుఁగాక! యా
కాఁకరపర్తివాసికి నఖండమృషావచనప్రతాపికిఁ
బాఁకటధర్మముల్ పలుకు పద్ధతి వేఱుసుమా! కుమారకా! 256

ఆ. వె. అకట! పాశుపతము నడఁపఁ బరాస్త పా
శుపతమనుచునొక్క "శొంఠికాయ"
వాఁతఁ వాయు బావ వైఖరి గనియు నీ
వేలయూరకుంటి వెఱుఁగఁ జెపుమ? 257

క. అందుఁగల యనృతధోరణి, "సందేహము లేదు బావ శాబ్దికజీవా
నందుని" సారము తేల్చెడి, నెందుల కా పిచ్చివాఁత లెతుఁగింపు సుతా!

కా. ఏదో వ్రాసెడివానిపోల్కి నెదియో యింతింత పంపంగఁ బై
"నేదో వచ్చుఁగదా?" యటంచు నకటా! కృష్ణాఖ్యపత్రంబు గై వ

శా॰ దూఁకెన్, బయి సిగ్గిలెన్ జుమి; వృథాకుంఠీభవచ్చార్యరే
ఖాదౌర్భాగ్య వచఃప్రచారకలనాగర్వాంధ్య మిట్లుండునే! 259

ఆ. వె. 'వ్రాఁత యట్టులుంచు పాశుపతమ్ముపైఁ
బాఱు పేరునీకుఁ బట్టుపడెనె?'
అంచు బావతోడ నాడు మీ! నాకునై
గురుని కింత సలుపు చరణసేవ. 260

క. ♦ బావ వచనములు వినకుము, భావవచనములను వినుము బాగుపడుము సం
భావించి భవుఁడు చెప్పిన, భావుకవచనములు భావవచనములనఁగన్. 261

గీ. అల్లకృష్ణుండు సంధికి వంకనీక
పార్థుల నపార్థుల నొనర్చె; బావమఱఁది
యంచుఁ గృష్ణునిబోధల నాలకించి
తాదృశుఁడ వీవు కాకు వృథావిధముగ. 262

ఉ. అన్యులతోడ మాకు నెపుడైనను వేరొకకారణమ్మునన్
జన్యము సంభవించునెడ సాయము వారల కాచరించి నీ
వు న్యశనున్ గలంచుటకు బుద్ధిని ద్రిప్పితి వెంత వెఱ్ఱివో?
ధన్యత లేనివారలను ధన్యులఁ జేయఁగ నీకు శక్యమే. 263

మ. ఒకచో గుంటురి కీవు పోదువనుకొ మ్మో వెఱ్ఱిశిష్యుండ! శా
ఖకునై వారలు నిన్ను నిట్టిగతి గాఁ గారింప యత్నింత్రు; నీ

♦ స్కాందోత్తర ఖండస్థగురుగీతనుండి.

శ్లో॥ అత్రినేత్రశ్శివసాక్షా ద్ద్విబాహుశ్చహరిస్స్వయం, అచతుర్వదనో బ్రహ్మశ్రీగురుః కథితః ప్రియే... శ్లో॥ గురోః కృపాప్రసాదేన బ్రహ్మవిష్ణుమహేశ్వరాః, సామర్థ్యమగమన్ సర్వే కేవలం గురుసేవయా... శ్లో॥ నగురో రధికం నగురోరధికం నగురోరధికం నగురోరధికం, శివశాసనత శ్శివశాసనత శ్శివశాసనత శ్శివశాసనతః॥...శ్లో॥...గురునిందాంకరోతియః, సయాతినరకాన్ ఘోరాన్ యావచ్చంద్రదివాకరౌ॥...శ్లో॥ "హుం" కారేణ నవక్తవ్యః ప్రాజ్ఞశ్శిష్యైఃకదాచన, గురోరగ్రే నవక్తవ్యమసత్యంతు కదాచన, గురుం తుం కృత్య హుం కృత్య...సభవేద్బ్రహ్మరాక్షసః॥ ...శ్లో॥...కాలమృత్యుభయాద్వాపిగురుస్సంత్రాతిపార్వతి॥ ... శ్లో॥ గురుదేవార్పణం యత్తుతేనతుష్టోస్మిసువ్రతే॥...

కకటా! దిక్కపుడున్నె? నాకొ? మటి నీవా! కాదు, నీవంటి వా
రొక వేయైనను లెక్కలేదుసుమి యోగ్యుల్ పండితుల్ స్నేహితుల్.

ఈ. వారలె లేకయున్నయెడ వాండుర్ను నీవ్రను గూడి దబ్బులల్
సారెకు వ్రాసి యెట్లయిన సాయముపట్టఁ బో; రసత్యపుఁ
భారము మోయుపర్జిగల పండితులొ కతనఁ యథార్థవి
ద్వారసికుల్ భవత్కృతుల నడ్డము రేమియొనర్ప నేర్తురో. 265

ఈ. కావున నిప్పుడేనియు వికారపుఁ జెయ్వులు మాని ప్రాజ్ఞులొ
ధీవరు లాడుపల్కులను దెల్లముగాఁ దలపోసి సత్యపుం
ద్రోవకు రమ్ము, నిక్కమగు దోర్హము నీ వొనరించియుఁ బుజు
శ్రీ విలసిల్లు హేతువున శిష్యుఁడ! మంచియశమ్ము గల్గెడిఁ. 266

శ. మనువచనమ్ములువిని తగ, మను, మనువచనములనంగ మనువచనము లే
మనుకొంటివొ? మనుమార్గ, మ్మనుమాన మ్మడిగి పట్టు మది యఘు మడఁచుఁ.

మ. ‡ త్రివిధేయుండు త్రిలోకజేతయనుచుఁ "త్రిష్వ్రప్రమాద్యఁ" మను
ప్రవచస్సారము తెల్సు నీవు కడగా పర్తిల్లుచున్నట్టి యా

...శ్లో॥ గురోఃపరతరం నాస్తి త్రివారం కథయామితే॥ ధన్యామాతా పితా ధన్యో గోత్రంధన్యంకులంభవం, ధన్యాచవసుధాదేవియత్రిస్యాద్గురుభక్తతా ఆకల్పజన్మకోటీనాం యజ్ఞవ్రతతపఃక్రియాఃతాస్సర్వాస్సఫలా దేవి గురుసంతోషమాత్రతఃశ్లో॥ ఏకాక్షర ప్రదాతారం యోగురుంనైవమన్యతే, శ్వానయోనిశతంగత్వా, చండాలేష్వభిజాయతే॥ ...శ్లో॥ సప్తకోటిమహామంత్రాశ్చిత్తవిభ్రమకారకాఃఏకఏవపరోమంత్రోగురురిత్యక్షరద్వయమ్.....శ్లో॥...కవిత్వాది గద్యం సుపద్యం కరోతి, గురోరంఘ్రియుగ్మే మనశ్చేన్నలగ్నం తతఃకిం తతఃకిం తతఃకిం తతఃకిమ్ (విస్తరస్తుతత్రైవ దృష్టవ్యఃఃః

హవనీయాగ్నిని గాలఁద్రొక్కియును వత్సా ! మూఁడులోకమ్ము లా
హవరంగమ్మున గెల్చుటఁ వృథయ ధర్మాధర్మ దుర్మర్మముల్. 268

శా. † ఆజన్మంబు గురుఁ భజించుసెడ బ్రహ్మాపాప్తికర్తండుగా
యోజించుఁ స్మృతివాక్యముల్, మృషయసుమ్మో వత్స ! యమ్మాట; నీ
కీజన్మమునఁ గొంతసేవయును 'హీహీహీ'లు 'హూహూ'లు త
ద్రాజద్బ్రహ్మసమాజమాన్యతకుఁ బాత్రిత్వమ్మునఁ జేకూర్చుటఁ. 269

మ. * తనయార్జించిన క్షేత్రముఖ్యధనముల్ దాతవ్యముల్ ముంముగాఁ
దన యాచార్యునకంచుఁ జెప్పు స్మృతి, తద్ధర్మంబు గన్పట్టె నో
తనయా ! నీయెడ; నెట్టులన్న, విను దుర్ధర్మంబుతన్ద్విత్త మా
త్తనయా ! నాయెడఁ దొల్తనీవు వినియుక్తంబౌట సూచించుటఁ. 270

శా. ‡ ఛాత్రిస్వార్జితవిత్తమందు నొక షష్ఠంబంశముఁ గైకొనం
బాత్రుండంట ! గురుండు వింటివె ? భవత్పి జ్ఞార్జితాచార్యదు
శ్చిత్రిత్రాణాఖ్య ధనంబు సర్వమును నస్మత్తాతకృతం బయ్యెఁ; నే
మాత్రంబో యిడ కంతయుఁ బెరిమ నిమ్మాడ్కిన్ గురుఁ జేర్తురే. 271

మ. ♦ శ్రుతిదూరంబయినఁ స్మృతిఁ దవిలె నెచ్చో నీస్థితుల్ "నిత్యము
ద్ధృతపాణిత్వము" చెప్పెఁగా ? మనువు, నీధీమత్తచే దాని నా

---

† శ్లో॥ ఇమం లోకం మాతృభక్త్యా పిత్రృభక్త్యాతు మధ్యమం, గురుశు శూషయా త్వేవం బ్రహ్మలోకం సమశ్నుతే॥ 233. శ్లో॥ ఆసమాప్తేశ్శరీరస్య యస్తు శుశూషతేగురుం,సగచ్ఛత్యంజసా విపోత్రిబ్రహ్మణ్యాస్సద్మశాశ్వతం॥ఏవం (మనుస్మృతి ద్వితీయాధ్యాయము చూ)

* శ్లో॥ స్నాస్యంస్తు గురుణాజ్ఞప్తశ్శక్త్యా గుర్వర్థమాహరేత్, క్షేత్రం హిరణ్యం గామశ్వం ఛత్రోత్రిపానహామాసనం, ధాన్యం శాకంచ వాసాంసి, గురవేప్రీతి మావహేత్ ఏవ అత్రివ్యాఖ్యా॥ స్నాస్యన్ను నర్థరుణాదత్తాజ్ఞో యథాశక్తిధనినం యాచితాన్వాపి ప్రతి గృహాదినాపి గురవేర్థ మాహృతాన్వా శ్యందద్యాత్॥ (మనుస్మృతి ద్వితీయాధ్యాయము.)

† శ్లో॥ షడ్భాగం స్వార్జితం విత్తం కృత్వానందాత్మకోనరః। ఏకంతు గురవేదద్యాత్ .....

♦ శ్లో॥ నిత్య ముద్ధృత పాణిస్స్యా త్నాధ్వాచారస్సు సంయతః, ఆసత్యా మితి చోక్తస్సన్నా సీతాభిముఖంగురోః॥ (మను ఎ. అ.)

ధృతముఁ జేసితి; వగ్ర మం దగపడఁ దేలుం జుమీ నీదుసు
ధృతపాణిత్వఫలమ్ము, స్మార్తమతవర్తి ! నీకగుఁ భద్రములు. 272

క. ♦భారతవచనమ్ముల మదిఁ, జేరుతమని భావనడుగు శ్రీరతులుఁ స
ద్ధీరతులు నీదుపద్ధతి, ఘోరతరం బనెడిరీతి గొనకు మిఁకైనఁ. 273

క. గురుశరవహ్నికిఁ గృష్ణుం, డటమునటి భీతివడు ధర్మజాదుల సత్య
స్థిరుల నసత్యంపుమహా, దురితమ్మునఁ దోర్చె నెఱుఁగుదో యెఱుఁగవొకో274

(భారతాదిపర్వమునుండి)

♦ కశ్చిదృషి ర్ధౌమ్యానామ ... తస్య శిష్యాస్త్రయో బభూవు రుప
మన్యు రారుణిర్వేదశ్చేతి, సవేకంశిష్యమారుణిం పాంచాల్యం ప్రేషయామాస
"గచ్ఛకేదారఖండంబధానేతి ... యస్మాచ్చత్వయా మద్వచన మనుష్ఠితం,
తస్మాచ్ఛ్రేయో2 వాప్స్యసి, సర్వే వేవతేవేదాః ప్రతిభాస్యంతి సర్వాణి చ
ధర్మశాస్త్రాణీతి ... తంచోపాధ్యాయః ప్రేషయామాస" వతోన్యపమన్యో
గారక్షస్వేతి ... మయ్యనివేద్య భైక్ష్యం నోపయోక్తవ్యమితి ... భో ఉపమ
న్యో క్వా2సివత్సైహీతి, స ఉపాధ్యాయవచనం శ్రుత్వా ప్రత్యువాచ ...
కూపేపతితో2 హమితి, తముపాధ్యాయః ప్రత్యువాచ. కథం త్వ మస్మిఁ
కూపే పతిత ఇతి, సఉపాధ్యాయం ప్రత్యువాచ. అర్క-పత్రాణి భక్షిత్వా2ం
ధో భూతో2 స్మ్యతః కూపే పతిత ఇతి, తముపాధ్యాయః ప్రత్యువాచ అశ్వి
నౌస్తుహి ... త్వాం చక్షుష్మంతం కర్తారా వితి, ... అశ్వినౌస్తోతు ముపచ
క్రమే, ... అశ్వినావాజగ్మురాహతు శ్చైనం, ప్రీతౌ స్వ ఏవతే2 పూపో2
ళాశ్చైనమిలి, ... నత్వహమే తమపూపముపయోక్తు ముత్స హేగురవే2 నివే
ద్యేతి, ... తమశ్వినావాహతుః, ప్రీతౌ స్వస్తవానయా గురుభక్త్యా,... చక్షు
ష్మాం శ్చభవిష్యసి శ్రేయశ్చా వాప్స్యసీతి, ... లబ్ధచక్షుః ... ఉపాధ్యాయ
మభ్యవాదయత్, ... ఏషతస్యా2పిపరీక్షోపమన్యోః, అథాపరశిష్యః ...
వేదోనామ ... గౌరివనిత్యం గురుణాధూర్షు యోజ్యమానః, తస్య మహతా
కాలేన గురుఃపరితోషంజగామ, తత్పరితో ష్టాచ్ఛ్రేయ స్సర్వజ్ఞతాంచావాప్త,
ఏషతస్యా2పి పరీక్షా వేదస్య.....

(విస్తరస్తుభైత్తిరీయాదిష్వస్యాః)

క. నిజమైనతిట్లు తిట్టుము, గజగజ నీకేల? లేని కార్లనకుము భూ
ప్రజలు సహింపరు లోలో, * స్వజనంబేనియును దప్పు సైఁపదెఱుఁగుమీ-

క. చదువెఱుఁగఁడనియుఁ, గంఠము, మృదువైనది గాదటనియు, నేరికి విద్దెల్
గుదిరి వచింపఁడనియు నా? పదరి జగము మెచ్చుగోరు పద్ధతిచెపుమా.

క. 'నాయొద్దఁ జదివినఁడె' యని, కోయిల నీవాయసంబు గూయుట తప్పా
నే? యరయుమయ్య! బావయె, వాగ్రియఁ పలె,నీకుఁజేయిరాదిటు వ్రాయఁ-

క. ఇరువురచేవాగ్భృండుట, యరసియు నీ కిట్లువ్రాయు టది రాదనియే
పొరఁబడితిఁ గొంతకాలము, పరమాప్తుఁడు రామమూర్తి పలికెడిదనుకఁ.

చ. తతమతి నీ కతండు పెదతల్లికుమారుఁడు, నాకు మిత్రుఁడు
న్నతుఁ డన్యతం బతండు జననంబును బొందిన వంగడమ్మ యా
కృతయుగ మాదిగా నెఱుఁగ; దిప్పుడు నీకయి నేర్వఁబోదు; సూ
నృతవచనుండు నీకతనసే విని నాకు వచించె నర్భకా! 279

చ. కుతుకముతో నొకానొకటఁ "గోకిల కాకము" నాకవిత్వ మం
చతనికిఁ జెప్పినాఁడపఁట! యయ్యది జ్ఞప్తికిఁ దెచ్చికొమ్మ; శ
క్తితకలిమిఁ వచింపఁడు బుధుం డతఁడేదో పరిసంగమందు సం
గతమగుటఁ వచించె నదుగం దగుసండియ ముండెనేనియుఁ. 280

చ. అనయుఁడనై పృథాగ నెపు డాఅడివాగ్రీతలు వ్రాయఁచుఁ నిజం
బు నడఁచి నేటికేనియు సుబుద్ధివికాక పరాకరిమించు ని
న్ననుసుజనుఁ బొనర్చుట కనుంగుఁజెలిఁ ఘనురామమూర్తిగా
రిని నొక సాక్షిఁ జేసితి నెటేంగి యతండు క్షమింపకుండునే 281

రాజమండ్రి.
ది 28-8-13

*...తమరు కాకరపర్రి వెళ్లినప్పట్లో "లోకములోని కవులందరు నా జంద్యములోనివారు" అని అన్నందుచే యీ అల్లరి జరిగినదనిన్నీ పిమ్మట తప్పు అంతయును కాకరపర్రివారిదే అనిన్నీ శ్రీ ఆ॥ వ్యాసలింగశాస్త్రిలవారు నాతో చెప్పినారు. యింకా కొన్నిసంగతు లున్నవికాని విస్తరించుటకు స్థలములేక వ్రాయలేదు. ... రామకృష్ణులు ముందు భారతము పర్యుదించెదరట. వారు రెయ్యిన్నివ్రాసినను గురుదోర్హమును బలపరచేవే అని శ్రీ, ఆ॥ వ్యాసలింగశాస్త్రి గారు అన్నారు.....

చె. కొండయ్యవ్రాలు.

ఉ. అందలు నాకు బందుగులె యంచు లిఖించెద వింతసాహసం
బెందుకు? దూరగుల్ బలెనె యింజర కాఁకరపట్టు వాసులుఁ
బొందఁబడంగలారె యిటు బొంకఁగనేటికి? రామమూర్తి నే
మందువొ చెప్పుమా యకట? యాతఁడు నా పెదతల్లి పుత్రుఁడే. 282

శా. చాడీలఁ బచియించువాఁడొ? జడుఁడో? చండాలపుంబుంత లే
నాఁడుఁ ద్రొక్కనవాఁడొ? త్రొక్కఁగలఁడో? నాబోఁటిలెక్కేమి యే
పోర్గిడల్ నెత్తిని బెట్టుకోఁదగిన సత్పుణ్యుండు, గణ్యుండు రా
వాడంబోయెనొకో యసత్యము? కుమారా! నిన్ను వంచింపఁగఁ.

శా. ఆడుంబో యసృతంబు నీకొఱకు వ్యాసాకొండి యెడ్డేని, పొ
ద్దాడంగాక మటొక్కచోఁ బొడమి కామాకొండిచేఁ బిల్లదం
బొడింపంగలదేమొ చూచెదనుగా కంచుఁ బరీక్షార్థమై
నేఁ డిచ్చో నొకసాక్షిగా నతని వర్ణింపఁ బ్రసక్తించెఁ జూ. 284

చ. ఘనుఁడల రామమూర్తి యెటుగా లిఖియించిన నెందుఁజేరునో?
తన లిపి యంచుఁ గొంకుఁజుమి తథ్యమెటింగియుఁ, బెద్దతల్లికిం
దనయుఁడె వేఱొకండిపుడు దా ధవళాద్రి వసించు; నాతఁడుఁ
ఘనుఁడు తదంబయు న్మిగులఁ గందురు నేటికి నన్నుఁ బేర్మితోఁ. 285

†క. కృతమీవుమఱచితివి నీ, కతనంగద? వారు నాకుఁ గడుఁ గూర్తురు; నీ
కతిశత్రుఁడు వారలకే, గతిఁ బేర్మాస్పదుఁడొ? తెలుపఁగాఁగలవెసుతా.

క. గురుఁ గాకముగానుడివిన, దురితపువ్యాసమ్ము గాంచి దుఃఖింపక యె
వ్వరొ మెచ్చిరనియు వ్రాసెద, వరరే! యిటువంటియోగ్య లవనింగలరే.

‡క. శతుర్గిలుమిత్రులు సైతము, పుత్రా! తలయూఁచిరనుచుఁ బొంగెఁగదా! మీ
పతిక్రిక, యూఁచుటకర్థ ము, పాతర్గివ్యాస మని చేయుఁపని గాదుగదా?

ధవళేశ్వరము, 26-8-13

†...శ్రీ మానాన్న గారు శ్రీ మాయమ్మ గారు, సదా మీ శ్రేయోభివృద్ధిని గోరుచున్న వారలు. కా॥ నారాయణమూర్తి.

(కవితనుండి)

‡ కోకిలకాకము, ఇది కోకిలమును గాకమును గూర్చిన యొకచిత్రకథ. శతుర్గిలు మిత్రుర్గిలుగూడఁ దలయూఁచిన పద్యములు.

క. నీకవితాపాఠిశ్రవ్య, శ్రీకలతనఁ గలుగు యశము చెందెడి ననుఁ; నీ
కోఁ? కృతమువఱచు పాతక, మే కడకుఁ మిగులు సారమిదియె కుమారా.

క. ఎందుకుఁ బెంచెద వఘుమిది ? యందఱకు న్నిజము దెలిసె; నాఁగునె కస్తూ
రిందాఁచినఁ బరిమళమది, బొందఁబడకు నిజమునుడివి పొందుము శుభముల్.

(10) మం గ ళ ప ర్వ ము.

చ. తిరుపతి ! నాకు నింతటి విధేయుఁడు శిష్యుఁడు గల్గి వాని సం
చరణము లీశ్వరుఁ దెగడు సాహసమూనెడి, వట్టివానికిఁ
గురువన నెంత? తాదృశుని గొండొక యోగ్యునిఁ జేయ వేంకటే
శ్వరుఁ డొనరించె ధర్మపుఁ బ్రిసంగ మెసంగు పరిసంగసంగతిఁ. 29I

చ. తిరుపతి వేంకటేశ్వరుని దిట్టి దిసంతులు గొట్టు వానికిం
దిరుపతి! వేంకటేశ్వరుని దిట్టి దిసంతులు గొట్టు టెంత? యే
మఱఁజన ధైననుఁ మనకు మంచికిఁ ద్రిప్పుప్రసంగ మేదియో
జరుపుట యొప్పు వాని కిఁక సాయముఁ జేసినఁ జేయకుండినఁ. 293

చ. హితముపచింపఁ దావొసఁగు నెవ్వఁడు వాఁడెపఁడుఁ వినండ; భా
రతమున నేమి, తక్కిన పురాణములందున నేమి, యెవ్వఁడే
హితముగ్రహించె? నట్లని మఱెవ్వఁడు చెప్పుటమానె? చెప్పఁ టే
చతురునికోయగున్ గణనసల్పి కృతార్థుఁడు వేఱొకండగుఁ. 293

ఉ. కావున నేరొనర్చినను గష్టకు లోకముకోసమే యశ
శ్శ్రీవిమలీకృతోజ్జ్వలదశేషవిశేషదిగంతరాళు లౌ
ధీవరులెల్ల లోకమునఁ దేలవలెఁ బరిశుద్ధలోకసం
భావితులే సుమీ జగతి భవ్యులు సేవ్యులు కావ్యభావ్యులుఁ. 294

ఉ. లోకము మెచ్చుగాంచు నతిలోకుని యాదవపట్టభద్రు ము
ష్కాకుఁడు దుర్జయుండు శిశుపాలుఁడు పట్టుకతిట్టె; దానిచే
నాకటివేల్పు పూజనము లడ్డెనె? పాక్షికలోక మెన్నఁడుఁ
లోకములోనఁ జేర; దరిలోకపు శోకము కీర్తికేయగున్. 295

సీ. ఖరముఖాసురకోటి కహకహార్భటిలేక రాముకీర్తికి నట్టిరాణ యెట్లు?
శిశుపాలదుర్ధ్వపాత్పశుపస్పశలు లేక కృష్ణుకీర్తికి నట్టికెలస మెట్లు
కనకకశిపుదుష్టకష్టచేష్టలులేక నరసింహుకీర్తి కాగరిమ యెట్లు?
ఖలనృపాలకహలాహలహాహాళి లేక కల్కికీర్తికి నట్టి కలిమి యెట్లు?

తే. గీ. ఎంతవాఁడేని విమతులొక్కింతసాయ।
మాచరింపక పేరెక్కఁడట్టులగుట
నిరతసత్కీర్తిదాతల నిర్గుణస్వ
రూపుల నుతించి గీర్తిఁ బ్రోచేపవలయు. 296

ఉ. నుతియింతున్ మనరామకృష్ణకవులన్ సున్నార్యభైర్మకస
ద్గతులన్ సూనృతవాగరాతుల, వృథాదంభాశుఘోషానృత
శ్రితులన్ దాదృశకోపరిపుంగవుల, నశ్లీలాపవాదప్రద
ప్రతిభాభూతల వారివీరిహితులన్ బ్రోంచద్యశోదాతలన్. 297

మ. దయకై కొల్చుటకన్నఁ దిట్టుటయ మేల్ దైవాఱధున్, బూర్వమే
జయుఁడున్ శ్రీ విజయుండు శాపహతులై శాసించి రీతోవ, త
ద్దయ సౌకర్యము దీనియం దగపడున్, దైన్యంబు గన్పట్ట; దా
శ్రయణక్లేశము సున్న, తుల్యము ఫలైశ్వర్యంబు యోజించినన్. 298

మ. కలికిన్ మంగళమస్తు దానికి సిరిన్ గల్పింప యత్నించు ధీ
రులకున్ మంగళమస్తు నిస్తులనచోరూఢిన్ గలిన్ బ్రుంచునా
ర్యులకున్ మంగళమస్తు వేదమతశాస్త్రోక్తార్యభైర్మకవ
ర్తులకున్ మంగళమస్తు గీరతవచోదుగ్ధాబ్ధికిన్ మంగళమ్. 299

గద్య

ఇది శ్రీ...తిరుపతి వేంకటేశ్వర విరచితంబగు గీరతామ్నా
యమ్మ్రానందు గురుదక్షిణ యను ద్వితీయభాగము,
సంపూర్ణము.

తప్పుల పట్టిక.

పుట.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
2	1	కోల	కోకిల
7	1	బాగ్నిజగువు	బాగ్నిజమువు
8	1	నెపుడో	నెపుడో
11	18	మెఱుగుచు	మెఱుగుచు
,,	20	కాహోది	కాహ్లోది
,,	26	బబలించు	బగ్నిబలించు
16	23	ర్ధమాను	వర్ధమాను
22	17	ద్దేము	ద్దేశము
24	25	గలాడఁ	గలాఁడ
28	7	నిక్కాలంబునఁ	నిప్పట్లఁ వృథా
33	15	వేరొక	వేఱొక
38	17	గిరతం	గీరతం
62	18	దజ్ఞులు	తజ్ఞులు
67	28	గైవ	గై
71	3	బారత	భారత
75	9	దైవాలదుఁ	దైవాదులఁ

77

నీరతము

(వ్యాకరణము)

ఉపోద్ఘాతము

చదువరులారా!

("వివేకభ్రష్టానాం భవతి వినిపాత శ్శతవిధః")

అను భర్తృహరిసుభాషితమున కుదాహరణమగ నుండునట్లు మా "దైవపంచితులు" ప్రకటించిన "తిరుపతివేంకటేశ్వరార్ధశతకమును" జదివియుందురు. చదివిన మీలోఁ గొంద ఱెట్టియేవమును బొందిరో ఆసందర్భమును దెల్పు నుత్తరములు గొన్నిటిని 41 వ పుటలో నుదాహరించియుంటిమి. లోకముచే నట్లు గర్హింపఁ బడుచున్న తిప్పుడుఁగూఁతల కుత్తరము వ్రాయుట వ్యర్థమని మే మెఱిఁగియుఁ బ్రసక్తానుపసక్తముగాఁ గొన్ని లోకోపకారములగు సద్ధర్మముల నీవ్యాజమునఁ బ్రచురింపఁ దలఁచి యాతప్పుడుఁగూఁతలనే గౌరవించి 'విగ్రహారాధనము' అనుపేరితో నీగీరతతృతీయభాగము ముద్రింపించితిమి. ఇంతకు మున్నది గీరతచతుర్థభాగముగా ముద్రింపించెద మని ప్రచురించి యుంటిమి. కాని గుంటూరిసభలో దీనియందలి పద్యములు కొన్ని విన్నది మొద లిద్దానికై నిత్యమును పచ్చనార్డ ర్లమితములుగా నుంటంజేసి లోకాభిరామాయణముకన్న దీనినే ముందు ప్రకటింపవలసినవార మైతిమి. అనేకమహావిషయము లిం దున్నవి, అవి చదువరులే గ్రహింపఁగలరు. అక్కడక్కడఁ గల విశేషముల నేకత్రి చేర్చి సమన్వయించుకొనువారికి బోధపడిన ట్లిది యితరులకు బోధ పడదు, కానఁ జదువరు లప్పట్ల జాగరూకులుగ నుండఁగోరెదము. ఇది యిటు లుండె. ఈయనగ్గశతకమును జూచి లోకులెల్ల నిష్కీవనమాచరించుచుండఁగా నీమర్యాద చాలక కాఁబోలు 'రామకృష్ణమ + హాభారత' మనఁదగుధోరణితో "రామకృష్ణమహాభారత" మను నేతిబీఱకాయ నొకదానిని మనదైవపంచితులు లేవఁ దీసిరి. ఇది పదుచు, లేచుచు, చచ్చుచు, పుట్టుచు, "చచ్చిచెడిచేయం గలవిన్నపములు" కావించుచున్నది. ఇప్పటికి 128 పద్యములు, 24 పుటలు 7 పర్వములుగాఁ దలచూపి రోదనసంఖ్యాపర్వ ముసమాప్తిలో నుండఁగనే మరల నాఁగిపోయినది- అపరిగలాభ్రనృతవచఃపూరితమగు నియ్యది వెలువడి నది మొదలు ప్రాజ్ఞలోక మిట్లు గౌగవించుచున్నది

"తిరిగి యీ నడుమ 'కవిత' పత్రికలో నిదివఱకు కృష్ణాపత్రికయందు బ్రచురించిన 'పరాస్తపాశుపతమును' బ్రచురించుచున్నారు. 'పాడిందే పాడరా పాచిపండ్లదాసరి' అను సామెతకుఁ దగియున్నది. మీ గీరతమునకు మరల 'భారతమును' వ్రాయుచున్నవారలు. ప్రారంభపర్వముమాత్రము వ్రాసిరి, వ్రాసినను మీరు దయచేసి వానికిఖండనముగా గ్రంథములు వ్రాయక యేవియో కొన్ని వ్యాసములు వ్రాసిన బాగుండును. కారణ మేమన? వారు వ్రాయుదానియందు విషయవిమర్శనముండదు కాఁబట్టి."

సికిందాబాదా (డక్కన్) చివుకుల అప్పయ్య. 24-9-13.

19-5-14. సికిందాబాదు, సెకండుబజారు.

"గీరత" ద్వితీయభాగమందలి సంబుద్ధిపర్వాదులను జూచిన రామకృష్ణసతీర్థ్యులిఁక శాంతింతురేమో యనుకొంటిని. మరల వారు తమ చేటుభారతమందు, తొంటి యవివేక ప్రసారమును గుమ్మరించుచున్నారు. పడఱుకొననిండు. యీ దేశమందు వారినిగూర్చి యేపపడని వివేకులు లేరు.

ముదిగొండ నాగవీరేశ్వరుఁడు.

---

(1) అబ్బో!, 'శతపర్వభారతంబఁట? మతిమంతులు వ్రాసిరంట?' ఇత్యాద్యుక్తులు కొంతవట్టు కాలుచున్నవి. స్థాణుపు పల్లవశోభ నందవచ్చును గాని మనవారు త్రోవకు వచ్చినట్లులేదే? ఇది కలిమాహాత్మ్యము. కేవలము వారి లోపము గాదు.

మ. కలికాలంబ? భవన్మహత్త్వగిరిశృంగస్థానశృంగాటకో
చ్చలదత్యద్భుతచర్యపుణ్యజనవాచాకీచకస్వానని
స్తులసత్యప్రతిబంధకల్పనకు సంతోషించి భక్తాగ్రగ
ణ్యులు మ్రొక్కుల్ పదివేలు మ్రొక్కెదరు మాయోపాయసంధానమా!

అని వేఁడఁ దగియున్నది, "బ్రహ్మ2-పి నరం నరంజయతి" కోటిలోనికి వచ్చినది..." శి॥ హ॥ 1-9-13.

(2)"కవితఁ" జూచి యుందురు, అందు శ్రీ "వారి" భారతము బయల్పడినది. ప్రారంభపర్వము ముందుదారిని సూచించుచేయున్నది. తత్త్వము లోక మెఱిఁగినపిమ్మటఁగూడ వీరి కీప్రయత్నములు శుభకరములు కావనియే ప్రాజ్ఞసంఘము నుడువుచున్నది...

"ఉ॥ "శిష్యయొనర్చి, యక్షరముఁజెప్పి, పరియోజకుఁ జేయు నొజ్జనేఁ దక్షుఁడనైతి నంచుఁ, గడుఁ దానవమానమొనర్చుఁగూళ" అని శ్రీమూక్తి వసుప్రకాశిక, రామకృష్ణకవులు మున్నగువారే, పయిసంగతికి నాధారమవుదురు. వీరి శృంఖలగాని, బృహద్భారతముగాని, భవత్పరితిభాయశఃపరిసరణములకు, పరితి బంధకములు కాఁజాలవు తాము మనుష్యమాత్రులుగా, నేపాఱిజ్ఞులచేతను దలఁపఁబడుటలేదు. మీ పరిబంధరాజములను అందు మరియు మీగీరతామ్నాయముఁ జదివిన విద్వత్కవులు, సాక్షాత్తుగ, మీరు తిరుపతి వేంకటేశ్వరులే యని, భావించుచుండిరి."

బాపట్లతాలూకా
పెదనందిపాడుపోష్టు.

జమ్మలమడక శ్రీరామకవి.
కొండపాటూరు.

అతివిస్తరమేల. "పువ్వుపుట్టినతోడనే పరిమళము—పుట్టినతోడనే కంపు" అను సామెతకు మన సువివేకులభారతము పరిథమోదాహరణము. అది యింతవఱకుఁ గొంచెము తక్కువగా "నేడుపర్వములు వెలువడిన దని వారసి యుంటిమి. ఏడుపర్వములలోఁ దుట్టతుదిపర్వము పేరు 'పునరుక్తిపర్వము'. దీనిలోని యీ పద్యముంబట్టి చూడ నయ్యల కప్పుడే నాడి వెనుకకు లాగుచున్నట్లు మూర్ఖులకుఁ గూడ సుగమమే.

గీ. "చాటుపద్దెములెద్దాని జాటితెలిపె
శృంగభృంగమునందెద్ది చెప్పఁబడియె
సత్యసందేశమును దేనిసంపరితించె,
నదియె వివరింపవలసె భంగ్యంతరమున"

ఏడవపర్వమునకుఁ బెట్టిన పేరుం బట్టియేమి, పైనుదాహరించిన పద్యపువాలకముం బట్టియేమి యయ్యల భావిగతి సూచితమగుచున్నది. చాటుపద్దెములగతి నెఱుఁగని వారెవరు? శృంగభంగ సత్యసందేశములదుర్గతి నెఱుఁగని వారెవ్వరు? ఆ పరిల్లదములుతప్ప గతిలేని దేవయ్య లంత పెద్దపేరుతో వారితకు దిగుటెందులకో? ఇప్పటికిని శృంగభంగ సత్యసందేశములనుగూర్చి సత్యాన్వేషులు మరల మరలఁ బరియత్నించి నిజమరసి "తస్య ప్రహరణములను" దగిలించుచునే యున్నారు. చూడుఁడు.

పినపాడు. 6-11-13

"నేను యీ నెల, 2-11-13 తేదీని కాకరపర్తిదగ్గిర నున్న "వడలి" అనేగ్రామమునకు కార్యార్థినై వెళ్లియుంటిని. అక్కడికి కాకరపట్టు చాలా సమీపమని తెలిసినది. కాకరపర్తిగాదా విషయమై ఎవరినైనను కనుక్కుం దామనే కుతూహలముతో నుండగా, 3-11-13 తేదీని సాయంత్రం, 7 ఘంట లకు కాకరపర్తినివాసులగు బ్రా॥ శ్రీ॥ కూచిభొట్ల మహాదేవయ్య, అనేవారు తట స్థులైరి. వారిని మీ తగాదా విషయమై నిజము యెంతవరకు, అని ప్రశ్నించితిని. వారు యీ క్రిందివిధముగా చెప్పిరి. మీరు కాకరపర్తిలో సభ చేసినప్పుడు తానుకూడ అక్కడ నున్నాననినీ తమరు పరిషమంలో గర్వింథము (గీరతము) చదువుచుండగా అందరికీ చాలా సంతోషంగా నుండెననినీ తరువాత అక్కడవారు యెవరో రచించిన పుస్తకమును మీకు చూపి మీ అభిప్రాయమును కోరగా అది మీకు నచ్చదన్నట్టున్నా అక్కడనుంచి అక్కడ నున్నవారందరు అనేకవిధములుగా మిమ్మ అవమానించవలయు నని పట్టుపట్టినట్టున్నా అట్టివాండ్రలో తనకుమారుడుకూడా వుండినట్టున్నా, వానిని వారు మందలించినట్టున్నా, చెప్పినారు. తమయందుమాత్రం ఏమీ లోపము లేదనినీ, లోపము వాండ్రిదే ననినీ మిమ్మలను ఎట్లాగైనా అవమానించా లని వాండ్రిందరు అదివరకే అనుకొని వున్నట్టుగాకూడా వారు అభిప్రాయము కనుపరచినారు. యింకను బ్రా॥ శ్రీ॥ రామకృష్ణకవులలో కృష్ణకవి అనేవారు తమదగ్గర శుశ్రూషచేసి అవధానరహస్యములున్నా ... మీవద్దనే తుదనెగ్గించు కొన్నట్లు సెలవిచ్చినారు. అంతేకాక మీకవిత్వముతో ఆవూరిలో ఎవరికవిత్వ మున్నా సరితూగచాల దనినీ మిమ్మలను జయింపలేరనినీ బ్రా॥ శ్రీ॥ పెద సీతారామశాస్త్రిలవారు పదిమందిలో చెపుతూ యుండగా తాను విన్నాననినీ చెప్పినారు వారి సంభాషణవల్ల ముఖ్యపరిపోర్టు ఏమనగా, మోసము రామ కృష్ణకవులదనినీ, ఆవూరియందు యింకా కొంతమంది దనినీ, తేలినది. అప్పుడు నేను "లోపము ఎవరియందువుంటే వారిని మీవూరి పండితులు మంద లించరాదా" అని అంటిని. అందుకు వారు రామకృష్ణకవులు అక్కడివారికి చాలా దగ్గరబంధువులు కావడమువల్ల ఏమీ అనుటకు వీలులేకున్నదనినీ, తిరుపతి వేంకటకవుల కీర్తి యితరులవల్ల పొయ్యేది కాదనినీ, మావూరియం దున్న పెద్దలు పూరుకుండియున్నారు. అని సెలవుయిచ్చినారు. మీరు గీరత

-ములో న్యాయముగా వెళ్ళినట్లు వారు చెప్పిన మాటలవల్ల నామనస్సుకు (తోచి) చాలా సంతోషించినాను..."

T. KOTAYYA.

ఈ. టి. కోటయ్యగారి గ్రామ మెక్కడిది ? గుంటూరు డి॥ లోనిది. పత్యన్వేషణతత్పరత్వము తప్ప నీయన కీపరిశ్రమేల ? సత్యజిజ్ఞానువులు చేయు పరిశీలనమున కెన్నాళ్ళు చావక యసత్యజీవనుల పదరులు నిలువఁ గలవు? అట్టిచో నా పాడుఁగూఁతలనే మరల మఁల నేల పదరవలయునో ? ప్రైవిషయమును గూర్చినదే మఱియొక యుత్తరము.

"నాలుగుదినములకిందట బ్ర॥శ్రీ॥ చెర్ల రామశాస్త్రులగారును, వారితో బ్ర॥ శ్రీ॥ ఆణివిళ్ల సీతారామశాస్త్రిగారును యీగ్రామము లౌక్యసం॥ కార్య ముమీద విచ్చేసిరి. మమ్ముల జూడవచ్చిరి. పేరువినుటతోడనే, బ్ర॥ శ్రీ॥ సీ॥ శా॥ గారిని "శృంగభంగము" వ్రాతలనుగురించి ముచ్చటించితిని. అంద బాలురచేష్టలును, తా మచటి కేగుట మొ॥ సంగతులు చెప్పిరి; తమయందు మంచితాత్పర్యం కలదు."

1-7-13 ఏలూరు. మై॥ కృ॥

ఇ ట్లెందఱిచేతనో ప్రతిక్షణమున విమర్శింపఁబడుచు నిగ్గు తేల్పఁ బడుచు సీ, యని రోయఁబడుచున్న తన కుకల్పనయం దింకను రామకృష్ణమ్మకు నాశా భంగము కలుగనేలేదు పైఁగా నా, శృంగభంగసత్యసందేశములలో రెండవ దానిని మేము మాగీరతమునఁ గైకొననేలేఁదట ? కైకొన్న "శృంగభంగము" వలనఁ దనకుఁ గలుగుచున్న మర్యాద చాలదా ? పునరుక్తిప్రాయ మగుదానిం గూడ నేల కైకొనవలెనో ? ఆ వ్యయమే యననేల ? ప్రకృతవిషయమునఁ దా నేది వ్రాసినను నయ్యది యపరిగలాభ్రమృతమయముగానే యుండెననుట యెవ్వ రెఱుంగనిది ? శృంగభంగసత్యసందేశముల కర్తృత్వ మెవని నెత్తిని బులుమఁబడినదో యా చర్ల చలపతి వర్తనముం బోలె నాయీ ప్రకటనముసను వెలుఁగఁ గల వని తలఁపని పాఱిజ్ఞు లెవరు ? చర్ల చలపతి వర్తనము కొంత గూఢముగా గురుదక్షిణలో 15 వ పుటలో సూచింపఁబడినది. మఱికొంత తెలి యఁగోరువారు మాశిష్యుఁడు వెంకటరామయ్య కొకవేర్లు విడిచిన పినతండ్రి యగు బ్ర॥ శ్రీ॥ ఓలేటి నారాయణశాస్త్రులవారి సరికొత్తయుపాసద్వంద్వ మును బ్రశ్నింపఁ గోరెదము. అట్టి యుత్కృష్టునికి స్యాలకుఁడగుట కర్మపఱ

ముగాని అందులకు దుఃఖింపక యవ్వానితో క్షీరనీరన్యాయమున నుండి కుకల్పనలు ప్రకటించుట తత్తుల్యత్వ సంపాదకము కాక తీరదు. కావునసే దూరగులు సైతము ప్రత్యయము చాలక రామకృష్ణుని వాగ్వితలు ప్రతిపదమును విమర్శించి తజ్జులవలన గుట్టుమట్టులను గనిపెట్టి త్యజించుచున్నా రనునంశ మింతకు మునుపే సిద్ధాంతీకరింపఁబడినది. దానినే బలపఱుచు నతని స్వయంకృతాపరాధబోధకము లగు నక్కరములు మఱికొన్ని చూపఁబడుచున్నవి.

(రా॥ కృ. భా. కథావతారపర్వమునుండి.)

చ. ఒకతతి రామకృష్ణకవులొద్దకు వెంకటశాస్త్రి చూడ ను
తున్నకుఁడును బోలె వచ్చి "తగుచోట ననుంగొని మీగురుండుగాఁ
బ్రికటన సేయఁ గోరెద భవద్గురుతాపదలబ్ధి నాకుఁ గొం
డొకయుపకార మూమతిలెడుఁ భవదీయనృపాలసన్నిధిఁ.

ఉ. వేసవికాల మేగుడును వెండియు నేమరుదెంతు మింత్రలో
మాసడి మీన్యపాలుని సమక్షమునందుఁ బ్రసంగమార్గముం
జేసి నచింపుఁ డేను నృపశేఖరుదర్శన మబ్బ యత్నముల్
చేసెద"నంచుఁ జెల్మి మెయిఁ జెప్పెను దత్సమయోచితంబుగఁ.

ఉ. మంచిది "వేంకటేశ్వరుఁడు మాకు గురుం డని పల్క మీకు లా
భించెడి దున్ననట్లై కలిపించెద" మంచు వచించి యాతనిం
బంచిరి రామకృష్ణు,లటు ప్రాప్తమనోరథుఁడౌట నాతఁ డిం
చించుక సంతసంపడియు నీసును వీడఁడు లేక మేనియుఁ.

ఇట్లు వెం॥ శా॥ తమ్మ నాళ్ళియించినది నిక్కమే యగునెడల నీయంశము "లప్రస్తుత ప్రశంసలో" ప్రాయమానటకుం గతము ప్రాజ్యము. వెం॥ శా॥ రాజదర్శనార్థియే యగుచో వీరి నాళ్ళియింపవలెనేమి? అసత్యమాడుపట్టులఁ గూడఁ గొంత తెల్వి యుండవలయును. అదియే యున్నచో నీమా "దైవము చితు" లీయంశమునుగూడ స్వాప్నికపర్వములోనేనిఁ జేర్చుకొనినఁ గొందఱు కాకున్నఁ గొందఱేని "పాపము వారికట్లు స్వప్నము వచ్చియుండఁబోలు"నని యనుకొనుటయైన ఁటస్థించునేమో? ఎట్లుతటస్థించెడిని? వాదిప్రతివాదులలో నొకరుఁ డింకొకఁడు చెప్పినట్లు తన కనుకూలించు సంగతులను గిలికి "ఇట్లాతఁ డెప్పుడుచెప్పె" నను ప్రశ్నము వచ్చినప్పుడు "స్వప్నమునం" దని యుత్తర

మిచ్చుచో నమ్మ తీర్పరు లెక్కఁడనుందురు? కావున నీస్వప్నపరిసంగము కూడ మా "దైవవంచితులు" శుద్ధాసత్యములను వదరు నికృష్టులని లోకులకుఁ జెప్పక చెప్పుట కేర్పడినదియే యని మేమిందు వేఱుగ వ్రాయనక్కఱలేదు. స్వప్నములో వెం॥ శా॥ చెప్పినట్లు లెనోన్ని సంగతులు కల్పింపఁబడినవి అందు రామకృష్ణమ్మకుఁ గల రిక్తమనోరథమును దెల్పఁదగు నొక యుపగల్భపుఁబద్దె మిట నుదాహరింపఁబడుచున్నది

ఉ. "పగ్గెకు మిమ్మ గెల్తు నని పల్కఁచునుందును గాని కృష్ణతో
నెగ్గఁగ లేము తిగ్మతియు నేనును నాతని పేరు విన్నచో
దిగ్గరనఁ బ్రమం? బెపుడు దృప్తమృగాధిపడింభమో యనఁ
దిగ్గనఁ బైఁ బడంగ నరుదెంచునొ యంచు భయంబుఁ జెందుదుఁ."

పాపము వీనికెంత కోరికయున్నదో ? అవును.

శ్లో. ఉత్పద్యంతే పరిలీయంతే దరిద్రాణాం మనోరథాః
బాల్యావైధవ్య దగ్ధానాం కులస్త్రీణాం...వివ.
"రిక్తుని మనసుకోరికలు పెద్ద"

అది యటు లుండె. ఇట్లని వెం॥ శా॥, వెం॥ రా॥ లతోఁ బల్కఁనపెప్పుడు? స్వప్నమనందు. స్వప్నఫలవేత్తలిట్టి పట్టున నర్థ మెట్లు చెప్పుదురు? "ఇట్టిమూట వెం॥ శా॥ వలన నీవెన్నఁడును విన నేరవు" అని చెప్పుదురు. అట్లేలచెప్పఁబడె నందురా? వేఱొకప్పుడు వెం॥ శా॥ యెదుటికి రాఁగానే నిలువునఁ దమ యుసురు లెగిరి పోయినట్లు కల వచ్చె ననుకొనుఁడు. అయ్యది యట్లు జరుగ వలసినదియే యగునోటు?

(దేవీభాగవత షష్ఠస్కంధమునుండి.)

శ్లో॥ నిదర్శియా చాల్యతే చిత్తం భవన్తి స్వస్న సంభవాః। నానావిధ మనో భేదాః... శ్లో॥ మృతం పితామహం స్వప్నే పశ్యతి స్వగృహాగతం...। భర్తామోఽయ మితి నిశ్చయః॥

దీని కిన్ని పరిమాణము లెందులకు, నిజముగా స్వప్నము వచ్చియే, వెం॥ రా॥ లట్లు వాగిసినను నది వృథా, వీరలకట్టిస్వప్నమే రానిచో నింకఁ జెప్పవల సినదేమి? స్వప్నముగాదుగాని యిది యొకజాతిపరిలాపసన్నిపాతపరియుక్త మగువికార మైనఁ గావచ్చును. ఈవికల్పములకేమి, "రామకృష్ణమ్మకు, తి॥ వెం॥

కవులను జయింప వలయునను మనోరథ మున్నది. అట్టిశ క్తి భగవంతుఁ డియ్యలేదు. అందుచే నిట్టిపాటులు పడపలసివచ్చుచున్నది." ఇది సారము, పై మనోరథ మెట్టిభయముతోఁ గలసి మెలసి వర్తించుచున్నదో, ఆభయ మెట్టితెల్వి తక్కువ పరిసంగమును జేయించుచున్నదో, యీకిందిసాకులవలనఁ దెలిసికొన వచ్చును.

(రా॥ కృ॥ మ॥ భా॥ పునరుక్తిపర్వమునుండి)

"చ॥... తారు తుల్యపదభాగులె మే మెసరేఁగి తాఁకఁగఁ.

క॥ సమశీలోద్యోగులకుఁ, సమవిజ్ఞానులకు సమసుచారిత్రులకుఁ
దమలో సఖ్యమును వివా, దము దగు నని వ్యాసభారతమ్మనలేదే."

ఇందుచేత తి॥ వెం॥ కవులు పిల్చినను వెం॥ రా॥ లు విద్యావివాదమునకు రారఁటె? సత్యమే కావచ్చును, వేదుల రామకృష్ణమ్మకీ విషయమైన పట్టుదల పూర్తిగానున్నట్లు బలవత్తరమైన సాక్ష్యమున్నది గానఁ బైసంగతి విశ్వసించి తీరవలయును. ఇతఁడు చర్ల చలపతితో వివాదమునకుఁ గాకున్నను వివాహమునకును స్నేహమునకును సంగీకరించి యశ మార్జింప యత్నించుట లోక విదితమే! శీలాదులయం దితని కతఁడు సముఁడు. "సర్వం సంపన్నం". ఇఁక వైపద్యమునకు బీజభూతమగు భారతశ్లోకముదాహరించి కొండొక చర్చింప వలసియున్నది.

శ్లో॥ యయోరేవ సమం విత్తం యయోరేవ సమం శ్రుతం
తయో ర్వివాహ స్సఖ్యంచ నతు ఫష్టవిపుష్టయోఃఽ

ఈశ్లోకమునకును ఆపద్యమునకును విశేషభేదమున్నను బ్రికృత మది యంత గణ్యముగాదు. "పైవాక్య మెవరిది? ఎవరిని గూర్చినది? ఈవక్తకుఁదుట్టి తుదకుఁ బ్రాప్త మైన గతియేమి" అనునది ప్రస్తుతము, పైపద్యము రాజ్య మదాంధుఁడగు ద్రుపదునిది, ద్రోణుని ద్వేషించి పలుకఁ బడినది. ద్రోణశిష్యులచేఁ దుట్టతుదకు వక్తకుఁ బట్టించినదుర్గతి సర్వవిదితము. కావున దానిననుకరించు వాండ్రిగతి విచారింపనేల? ఔరా! దైవవంచితుల ప్రమాదములు! "నీదయా, నీదయా, నిదయా". ఇంత తెల్వితక్కువలో నున్న తమరప? †ఉన్నతస్థానమం

† ఉ॥ క్రిందుగనున్నవాఁడు... తెగియించు... ఉన్నతిం బొందినవాఁడు ... సందియమందు...॥ (రా॥ కృ॥ భా॥ పునరుక్తిపర్వము చూ॥)

దున్నారష ! తి॥ వెం॥ కవులష! అథస్థానమున నున్నారష! వీరి కోడినను గెల్చినను లాభమేనష! తమకో? యోడిన నష్టమష ! కావున విద్యావివాదము నకు రారష! అంతియకాని సామర్థ్య మేమో చాలానున్నడష !!! ఏమో యున్నతస్థానస్థితి, సిగ్గుసిగ్గు

"ఎన్నఁడు నెఱుఁగనివాని కేగానిదొరకితే యెందులోఁ బెట్టనేకందుల బుట్టా",

అది యటులుండె, ఇప్పటి కచ్చయినంతవఱ కా వీరి నేతిబీఱకాయ భారత మిట్టియపగల్భనృతోక్తులతో నిండి యున్నయది, అందింతవఱకుఁ దెల్పినకథాంశ మేమియును లేదు. "కథావతారపర్వమని" ప్రారంభించి అందు మాశిష్యుఁడు చదివినగురువులను గొండొక పేరొక్కనిరి, అందు వెం॥ శాస్త్రిని మొట్టమొదట వదలిరి, పదపడి జ్ఞప్తికివచ్చి కాఁబోలు.

ఊ. ...చెళ్ పిళ వేంకటేశ్వరా,
ఖ్యాకునితో నెటో చదివెఁ గౌముది నిర్వదినాల్గుపత్రముల్.

అని యొకచోఁ దప్పుడుఁగూఁత నొకడానిని గూసిరి. ఈ కూఁతకర్థమే లేదు. లేవన్నందులకు * అప్రస్తుత ప్రసంశలో ప్రాసిన 'స్త్రీప్రత్యయాంతమే' అనునదియే సాక్షి. స్త్రీప్రత్యయాంతము 24 పుటలలో నిమిడియున్న కౌముదీ సంపుటములు కానరావు. చదివినది స్త్రీప్రత్యయాంతమును గాదునుఁడీ! వానికిఁ గౌముదిలో నెన్నియక్కరములు వచ్చునో అవియున్నియు వెం॥ శాస్త్రి భిక్షయే యని పంచభూతములును సూర్యచంద్రులును దజ్ఞులును నెఱుఁగుదురు కాన విస్తరింపఁ బనిలేదు. ఆయీ పరస్పరవిరుద్ధాప్రగల్భనృతవాక్కులతోఁ గాగితములు చెఱుచు మాదేవయ్యలకు జాగర్త్తన్నిపాత మంకురించిన దని యను మానింపఁ దగు నంశములుగూడ నానేతిబీఱకాయలోనే కలవు. అందొకటి వృథాగా వింజరగార్గిమును బట్టుక పడఁదిట్టుట. దీనింగూర్చి యీగర్గింథము తుట్టతుదను గొండొక విమర్శింపఁ బడి యున్నది. 49 వ పుట మొదలుకొని చూడఁదగు మఱియు నాయీ యీపర్వములలో మా 'దైవవంచితులు, వ్రాసిన పంగతులు సంగ్రహముగాఁ దెల్పుచున్నారము. "వెం॥ శా॥ గారికి శాస్త్రము

---

* "వెంకటశాస్త్రిగారిపద్ద వెంకటరామశాస్త్రిగారు వ్యాకరణము ప్రారంభించి కొన్నిమాసములకుఁ గౌముదిలో స్త్రీప్రత్యయాంతమే— ఎంతైన నేమి, చదివిరి. (అప్రస్తుతప్రశంస చూ.)

రాదు. మాయకవిత్వము వచ్చును. శ్రవణానంద, పాణిగృహీతా, నానారాజ సందర్శన, పాండవాశ్వమేధములు పనికిమాలిన చెత్తపుస్తకములు; గీరత మిన్నటి కన్నఁ బాడు. దీనిం జదివినవారికిఁ బాపము. వెం॥ శా॥ గారి యాజ్ఞమీదనే మే మీభారతము వ్రాయుచున్నారము. స్వప్నములో వచ్చి, వెం॥ శా॥ తాను దోషి నని యొప్పికొనియెను. వెం॥ శా॥ వ్యాసమూర్తిశాస్త్రిలవారికి మున్నె ఫుడో వింద చేసి విలువగల నూత్నవస్త్రములు కట్టఁ బెట్టెను. కావున వ్యాస మూర్తిశాస్త్రిలవారు చాల గొప్పవారు. వీరి కతఁ డొనర్చిన విందు శబరి శ్రీరా ములవారి కొనర్చిన విందువంటిది." ఇత్యాదులు వ్రాయఁబడినవి. ఇందులో నీవిందుమాట మాత్రము సత్యము. కాని శిక్షాస్త్రిలవారికి శబరివలె వెం॥ శా॥ యొంగిలిపదార్థములను బెట్టెనని వ్యంగ్యమర్యాదచే స్ఫురించునట్లువార్రియుట దండ్యమగు దోసము. మఱియు నీవిందు వ్యాసమూర్తిశాస్త్రిలవారు పెద్దలు పండితులు బంధుసముద్రులు అను గౌరవము వెం॥ శా॥ కిఁ గలదనుటకే బోధక మగును గాని వారి కవిత్వమన్న నతని కేవము లేదని తెల్పుటకుఁ బనికిరాదు. వారి కవిత్వమునందు లోకుల కెంత గౌరవమో, వెం॥ శా॥ కిని నంతియు యని విజ్ఞు లెఱుఁగుదురుగాక. అది యటులుండె. ఇట్లే అనుపయుక్తములగు మఱి కొన్ని సంగతులు వ్రాయఁబడియున్నవి, అనునది ప్రకృతము. ఆవ్రాసిన సంద ర్భములలోఁ దక్కినవి విమర్శనకు నాఁగనియసత్యము లగుట యంత తప్పుగాదు గాని వింజరదూషణ ముపానత్పరియోగార్హమని యనినివా రుండఁగూడదు. ఆభాగము ప్రచురించుసెడల నంతవఱకు వచ్చుటయు, దానిపై నది కొన్నిమాసము లాపి తుట్టతుద కొక సీసపద్యములో నాగాగ్రిమస్థులలోఁ గొందఱను భూషించి "పెంకాయపిచ్చికొండ" చేయుటయుఁ బలువు రెఱుఁగుదురు. మఱియు నాయీ తప్పడుభారతములో వెం॥ శా॥ గారి మీసములనుగూర్చి తాము వెక్కిరింపలేదనియు, నేమో యనియుఁ గొంత పరిలపింపఁబడినది. 'రాను రప్పింపఁ బనిగానరాదు మాకు'అనుదానికిఁదెల్వితక్కువగా వ్యాఖ్యాన మొసర్పఁ బడినది. దానివలనఁ దేలు సారము "మీరు వచ్చునెడల మేము మిమ్ము రప్పిం పము గాని మిమ్ము జయించుట కే పరిదేశమునకేని మేము వత్తుము. వచ్చుట మాత్రమే కాదు. విధిగా జయింతుము. అనునది, అగుచో నొకపరి బందరు పట్టణమునకే వచ్చుట యుక్తము. ఇందునుగూర్చి, గీరత 1 భాగము 45 వ పుటలోని "తే॥ గీ॥ బందరే వచ్చి" అను పద్యము చూడఁదగు. ఎప్పుడువత్తురో తెల్పునెడల సభ యేర్పఱిచి వారి రాకకై ప్రతీక్షింపఁబడును. చేప యే

యున్నచో శ్రీరాజా రావు చెల్లయ్యమ్మారావు బహద్దరువారి షష్టిపూర్తికాహ్వానింపఁ బడి 'వత్తు' మని యంగీకృతిం దెల్పి కూడఁ బలాయనమంత్రము స్వస్తి చెప్పుటకుఁ గత మేమో యెఱుఁగనివా రెవ్వరు? "పిల్లి కనులు మూసికొని పాలు దాగివిన" నది దాఁగుమెట్లు. ఇందుఁగూర్చి యీపొత్తమున 51, 52 పుటలు చూడఁదగు. ఆయీ సందర్భములెల్లఁ బరికించువారికది 'రామకృష్ణమ + హాభారతముగాఁ' గన్పట్టక యెట్లుమానెడిని. అది యటులుండె గీరత ముత్తమగ్రింథమని తెల్పఁదగు నుత్తరము లెన్నో, 1, 2, భాగములలోఁ జూపఁబడినవి. ద్వితీయాశ్వాస మీభాగమందును బ్రచురించితిమి. కాని యెన్నో యుత్తరములు లింకను నిల్వయున్నవి. కొన్ని యిటఁ జూపఁబడుచున్నవి.

(1) శ్రీ॥ శ్రీపతి వేంకటేశకవి సింహములార! శతావధాన వి। ద్వాపర భాగభారసకలాంధ్రిగ రాధరసత్సభాప్రభా। దీపకకీర్త్యుదంచితవిధిపరిణాత్మ కులార! సత్కృతి। స్థాపకులార! నేఁ దమపదంబులకుం బ్రణతుల్ ఘటిం చెదఁ॥ చ॥ చరితములందు గీరతము చాలరసాకరమయ్యె నీతి। విస్ఫురణము గాంచనయ్యె, గుయసూరులమన్నన హెచ్చనయ్యెనేఁ। డగుదుగ 'సీమ'యఁ చరిత మాద్యులు తాము రచించినట్లు నే। నెటఁగి లిఖింతు నొక్కప్రతి నీయెడ కుందయనేయ వీ. పి. గాఁ॥ క॥ అద్యతనోభయకవులం। 'దుద్యతీకృతిప్రతాపయుక్తులకలనఁ। హృద్యులగు తమకు నే నన। వద్యప్రణతిం బొనర్చి ప్రమదము గాంతుఁ. 6-3-13.

(2) తాముపరిచరించిన'గురుదక్షిణను'జూచితిని, ఇంతకు ముందటి పరిథమ భాగముం జదివియుంటిని. ఇక్కాలమున శిష్యహితోపదేశము చేయ నింతటి స్మృతిగ్రింథమును రచియించి, లోకోపకృతిబొనర్చుచున్న తమ్ముఁ సహాసర్థాకొనియాడుచు నొక్కగురుదక్షిణను వీ.పి. గా దయచేయఁబ్రార్థించుచున్నాఁడను.

గుంటూరు
16-11-13.

పెరవలి, పార్వతీశశాస్త్రి,
ఏ, ఈ, ఎల్, ఎమ్, కాలేజీ, సహాయాంధ్రోపాధ్యాయుఁడు,

పెద్దింటి హయగ్రీవస్వామి అనేక ప్రణామములు సా॥ ఆర్యవటం-గొల్ల పాలెంపోష్టు, కాకినాడతాలూకా, గోదావరిడిస్ట్రిక్టు. తాము చెప్పిన గీరతము వాకు వక ప్రతివెంటనే వీ. పీ. గా దయచేయించుటకు ప్రార్థించుచున్నాను.

చదువరుల కపరిమితానంద దాయకమని మన ప్రపెసిడెన్సీ యంతయు కీర్తివిస్తరిం
చెను. గాన సదరు గ్రంథము చదువనెంతో వేడుక కలిగి యీ విజ్ఞాపనపత్రిక
వ్రాసినాను.
ది 18-11-13.

———

తమ రిడివరకు రచించిన గ్రంథములు కొన్ని మాత్రము నావద్ద నున్నవిం
అందు, సర్వజనోపయుక్తంబై, కల్పభూరుహంబువలె సకలార్థదానశాలియై, కాల
మేఘుంబుచందంబున గంభీరధ్వని విరాజితంబై, భారత కథావిధంబున, నానా
వర్ణ సమస్తపదభూయిష్టంబై, యొప్పారుచున్న గీరత ప్రథమభాగమును జూడ
నాడెందం బమందానంద తుందిలంబయ్యె. మల్లాది వెంకటసుబ్బయ్య, గుంటూరు
14-3-1913.

———

19-1-13.

తమ గీరతము నామూలాగ్రముగఁ జదివితిని. మిక్కిలి యొప్పును దెలు
పుచు నానంద మొనఁగూర్చుచున్నది.

పురాణం, రామచంద్రశాస్త్రి. ముక్త్యాల (సంస్థానం) కృష్ణాడి॥

———

సీ॥ సరవిఁ గృతఘ్నుల జక్కడి జయమొంది ప్రభవిల్లు మీపాశుపతము
గంటి...భారతప్రతిభమైఁ బండితకోటిని దన్పెడు మీగీరతమ్ము గంటి..."
దార్వేముల, వెంకటశేషశాస్త్రి. 22-3-14

గోపువారిపాలెం, వీపూరుపోష్టు, వినుకొండతా॥ గుంటూరుడి॥

———

ఇట్లెందఱో నిర్వ్యాజముగా నుతించు పొత్తమును వెం॥రా! లెట్లు తిట్టిన
నేమి ప్రయోజనము? అదిగాక వారేని స్వస్థచిత్తులై వ్రాయువారితలో నిందిం
చుచున్నారా? పాపము! గీరతమును జదివి అవసరమం బట్టి ఖండింపనెంచి వీలు
లేక చేయు "హాభారతము" లోఁగదా తిట్టుచున్నారు. దుఃఖసముద్రములో
మునిఁగినవా రేమన్ననుఁ నది విజ్ఞులు పాటింపఁ దగదు. అదియటులుండె, చూచి
నంతలో నీ "హాభారతము" సత్యమునకుఁ జాలదూరముగ నగపడుచున్నది. కాని
యతిపాత్రిసాదు లనుకూలముగ నున్నవని జెప్పుటకు సందియము లేదు. అందీకింది
పద్యమును, వెం॥ రా॥ లెందుకో వ్రాసికొనియుండిరి.

క. 'ఒకపండితుఁ డొకపామరుఁ, డొకలోకంబైన నేమియో యనపచ్చున్
సకలమ్ముం దమఁదెగడిన, స్వకీయదోషమును దెలియఁజాఱరు కుకవుల్.'

లోకులు వీరిప్రవృత్తిని గుఱించి యేవఁబడుటనుగూర్చి గీరత మెల్లెడఁ బలు పర్యాయము లిచ్చియుంటిమి. అవి చదివి యీ పద్యమును జదివికొన్నవారి కిం దుల కుదాహరణమును వేఱుగ వెదకవలసి యుండదు గదా? ఇఁక నసత్యవ క్తల ప్రతిజ్ఞ లెట్లుండునో తెలిసికొనఁదగునొక యుదాహరణము మాత్రము వెం॥ రా॥ ల "వాభారతము" నుండి చూపుచున్నారము.

తే. గీ. 'అనృతవిషయమ్ము లెల్ల సత్యములుగాఁగఁ
జెప్పి మెప్పులు గొనుట మాచేతఁ గాదు
ఉన్న దున్నట్లు వ్రాసెద మొప్పుఁ దప్పుఁ
జెప్ప రారయ్య పండితశ్రేష్ఠులార.'

పండితశ్రేష్ఠులు రావలయునఁట!, పాప! మెంతధైర్యమున్నదియో, అస్తు. ఇందలి వ్యంగ్యమువలన గీరతమును లోక మెల్ల మెచ్చే ననుటకుఁ బ్రతిపక్షులుఁ గూడ నొప్పికొనక తప్పక వచ్చినది యని విస్పష్ట మగుచున్నది. అందనృత విష యమే యున్నదో సూనృతమే యున్నదో తెల్పవలసిన యావశ్యకత లేదు. ఈ యంశమును సాధింపఁదగు లోకాభిప్రాయము లుదాహరించి విసివితిమి. కాక, "ముంజేతికంకణమున కద్దమెందులకు" "జగ మెటిఁగిన బ్రాహ్మణునకు జందె మెందులకు" "నీరపల్ల మెఱుఁగు నిజము దేవుఁడెఱుఁగు" కొన్నిటి యందలి నిజ మును గనిపెట్టుటకు దేవునివఱకుం బోవలయును గాని "పట్టపగటి దొంగతనపు" వ్రాఁతల యందలి సత్యమును గనిపెట్టుట కెవ్వరేనియుఁ జాలుదురు. అట్టివ్రాఁ తలను వ్రాయుచు మా వెం॥ రా॥ లు లోకమును విశ్వసింపఁ జేయవలయు నని విశ్వప్రయత్నము చేయుచున్నారు. వారెన్ని యొట్లు, యసత్యములు, కావించి సంగతిసందర్భములు పఱికటించు చున్నను నయ్యని గని లోకు లేవగించు కొను చునే యున్నారు. అట్టిస్థితిలో వారొనర్పఁ దగిన దేమి ? పాపము స్వయంకృ తాపరాధము వలని ఫల మనుభవింపవలసినదే. ఒక యసత్యమునకై తొంబది తొమ్మిది యసత్యములను లిఖించి వానివలన లోకులచే గీర్తిం తు లగుటకన్న దుర్దశ యొండుండెడినా? ఉండదు.

శ్లో॥ అత్యుత్కటైః పుణ్యపాపై రిహైవ ఫల ముచ్యతే॥

అనుట కింతకన్న దృష్టాంత మేమి కావలయును, ముందు గురుత్వము చూచి "పిదప స్త్రీప్రత్యయాంత ము వలు" కని బొంకి పదపడి 24 పుటలు

మాత్రమే యని "నానాటికిఁ దీసికట్టు నాగంభట్టు" గాఁ బాట్లు పడుచున్న మా వెం॥ రా॥ల కష్టమును భగవంతుఁడే పాలింప వలయును. స్త్రీప్రత్యయాంత మన్నప్పుడు సుమారు సగమును, యిప్పుడు మరల నా సగములో సగమును లోపింపఁ జేసిరి. దీనివలన వెం॥ రా॥ గురుత్వ మేమో క్షీణించు నని తలఁచు చుండిరి గాని యయ్యది "యాదవ కులపు ముసలము" వలె నెంత యటుగఁ దీసిన నంత విస్తరించి చేయఁదగు పనిని జేసియే తీరునని మాత్రము గుఱుతింపఁ జాలకున్నారు. "స్త్రీప్రత్యయాంతము" కొన్ని పుటలు, కొన్ని టిలో 58 పుటలు, కొన్నిటిలో 49 పుటలుగను గానవచ్చెడిని. యిందుఁ దక్కువ సంఖ్యను గైకొన్నచో 24 దానిలో సగభాగముగఁ బరిణమించెడిని. యింతలో నజంతస్త్రీలింగములు ప్రారంభ మగును. తక్కిన సంగతు లెటులున్నను వెంకట రామయ్యకుఁ గౌముదిలో శబ్దాధికారము గూడఁ దుదముట్ట లేదని పై వ్రాఁతల వలనఁ దేలును. అగుచో నితఁడు "శాబ్దికజీవుఁ" డెట్లగునో? ఈ "శాబ్దికజీవ" త్వమునకై వ్యాఖ్యానాదుల వఱకుఁ బోకున్నను గౌముదిలో మఱికొంతయేని చదువ వలయును గాన నాభాగమునకు గురువ్రులను వెదక వలయును, చర్ల నారాయణశాస్త్రి గారినే పేరొక్కంద మన్నచో నాయన యొద్ద లఘుకౌముది మాత్రమే చదివినట్లు వ్రాసిన వ్రాఁత బాధించును. (చర్ల నారాయణ బుధేంద్ర సాకతమునఁ। గావ్య నాటకాదులు లఘు కౌముదియును) (రా, కృ, మ, భా. కథావతార పర్వము చూ.) ఇఁక—

క. "గణుతి గలవ్యాసముఖబుధగణులపై" (రా, కృ, మ, భా, క, ప, చూ.)

నన్యాయముగా నీభారము మోపవలెను, గాని యిందులకు వారును నంగీకరింపరు. పైఁగా——

("తటస్థించినపుడు...క్షణశకణశ.") (రా, కృ, మ, భా, క, ప, చూ.)

అను "గోడమీఁదిపిల్లి, వ్రాఁత" యంత భారమును మోపుటకుఁ దోడ్పడదు. ఇఁక నెవ్వరి యందీభారమును మోపవలెనో చదువరులే విచారింప వలయును. వెంకటరామయ్య కౌముదిలో 24 పుటలు మాత్రమే కాని స్త్రీప్రత్యయాంతము మాత్రమే కాని చదివె ననునది సత్యదూరము. అంతకన్నఁ జాలనధికమే చదివెను. గురువును మాత్రము వెదక వలెను. యెంతవఱకుఁ జదివెనో లోకాభిరామాయణ పీఠికలో వివరింతుము. పరికృత మీ యిసుకపాఁతఱి పని నుండి యింతతో విరమింతుము. వీరి యసత్యములను జూపుట కింతవఱకుఁ బెంచవలసి వచ్చినది. గాని పరిస్తుత మగు విగ్రహారాధనమునకును దీనికిని బొత్తిగా సంబంధమే లేదని మేమెఱుఁగుదుము.

ఇట్లు,

తిరుపతి వేంకటేశ్వరులు.

ఓం

శ్రీమత్పరదేవతాభ్యోనమః

గీరతము

విగ్రహారాధనము

"శ్లో. స్వస్తి ప్రజాభ్యః పరిపాలయన్తాం, న్యాయేన్యమార్గేణ మహీం మహీశాః
గోబ్రాహ్మణేభ్య శ్శుభమస్తు నిత్యం, లోకా స్సమస్తా స్సుఖినో భవన్తు.

శ్లో. కాలే వర్షతు పర్జన్యః, పృథివీ సస్యశాలినీ
దేశోఽయం క్షోభరహితో, బ్రాహ్మణా స్సన్తు నిర్భయాః. 2

శ్లో. అపుత్రాః పుత్రిణ స్సన్తు, పుత్రిణ స్సన్తు పౌత్రిణః
అధనా స్సధనా స్సన్తు, జీవన్తు శరదాం శతమ్. 3

శ్లో. మఙ్గళం భగవత్ విష్ణో, మఙ్గళం మధుసూదన
మఙ్గళం పుణ్డరీకాక్ష, మఙ్గళం గరుడధ్వజ. 4

శ్లో. నీలాచలనివాసాయ, నిత్యాయ పరమాత్మనే
సుభదాపాణినాథాయ, జగన్నాథాయ మఙ్గళమ్. 5

శ్లో. ఉపనయతు మఙ్గళం న, స్సకలజగన్మఙ్గళాలయ శ్శ్రీమాఁ
దినకరకిరణనిబోధిత, నవనళినదళేక్షణోరామః" శ్రీ. శ్రీ. శ్రీ. 6

గ్రం థ ప్రా ర ం భ ము

ఉ. కర్ణమలప్రభూతమధుకైటభభూతుకదుష్కృతఘ్న వా
దుర్ణయహారి శౌరి దలఁతుఁ మధుసూదను వేంకటేశ్వరా
భ్యర్ణసమాప్తవిద్య, రచితాగను, వేంకటరాము, దుర్వచః
పూర్ణముఖాంతరుఁ వినయపుంజసమంజసుఁగా నొనర్పఁగఁ. I

మ. సరియౌ నుత్తర మొండు లేమి నసురాచారుండవై వేంకటే
శ్వరునిం దిట్టఁ దలంచి స్వాంతగతవిశ్వాసమ్ముఁ బోఁదుంచి యీ
శ్వరదూరంబగు దుర్మతం బొకఁడు సంపాదించి యీరీతి ! ము
ష్కరవాక్యమ్ములు వెళ్ళఁ గ్రక్కెదె, కృతఘ్నా గ్రామచూడామణీ ! 2

మ. అనృత మ్మన్న గుడమ్ము నీకు, గురుదేవామ్నాయనిందాప్తి జీ
వనమే నీకుఁ, గుమార్గవర్తన మనఁ స్వారాజ్యమే నీకు ని
న్నన నేమున్నది ? జన్మకాల మటు సవ్యాసవ్యభేదమ్ములఁ
గనఁగా నీక కలంచుచుండెఁ, నెటు శక్యం బట్టిచో నర్భకా ? 3

ఉ. వెంకనఁ దిట్టిపోయ నల వెంకనతోడ నభేద మొండు నీ
కంకెను; రామకృష్ణులను నట్టు లభేదము చేసి తిట్ట నే
జంకఁగనేల ? కైత యది సాగదొ ? లేఖిని వ్రాయదో ? వృథా
పంకమునందు బ్రుంగుటకుఁ బాల్గిజ్జుఁ డెవండు కడంగు నర్భకా. 4

ఉ. ఏఁబది చెప్పి యుంటి, "వీఁక నేఁబది నెప్పఁగ నుంటి" నంటి; వీఁ
డేఁబదు లెన్ని చెప్పఁగలఁ డిట్టియభేదము పట్టెనేని యో
శాబక ! యుద్ధరంగమున ఖాతకృపాణిక పాణి నూని దు
ర్ధీబహుళారికంఠములు దెగ్గించునొ ? త్రెంచుకోనం దలంచునో. 5

శా. తిట్టక రాదని కాని యట్టి దొకసందేహ మ్మె లేకున్నచో
నెట్లో చెప్పుము రామకృష్ణులకు నిర్వ్యాయత్వసంసిద్ధి ? తి
ట్టక బొల్చెడి వేంకటేశ్వరున కేరుక దోసముక వీసముక
గట్టంగా వినఁబోము కృష్ణున కటుల్ గాఁదెంచువా రున్నచో. 6

సీ. జారుం డనఁగవచ్చుఁ జోరుం డనఁగవచ్చు
బానిసమగఁడంచుఁ బలుకవచ్చు

స్త్రీఘ్నుం డవఁగవచ్చు గోఘ్నుం డనఁగవచ్చుఁ
బసులకాపరియుంచుఁ బలుకవచ్చుఁ
గల్లరిఁ డనవచ్చుఁ గొల్లతోఁ డనవచ్చుఁ
బల్లెవాఁడని చుల్కఁ బల్కవచ్చు
ఉత్తముం డనవచ్చు సత్తముం డనవచ్చుఁ
బాఱుఁబోతని నొక్కి పలుకవచ్చు

గీ. చాకివాఁ డని యనవచ్చు సన్న 'బొంగు'
పెదవిఁజేర్చెడివాఁడని వదరవచ్చు;
ఏమనిననేమి భక్తి యొక్కింతగల్గి?
యేమనక యేమి యది లేని హీనజనుఁడు! 7

సీ. చెడుకంపు గొట్టెడి చేఁప నాఁజెల్లదో?
తాఁబేలని వచింపఁ దప్పు గలదో?
పంకానఁ బొరలాడు పంది నాఁ జెల్లదో?
అరమానిసి యటన్నఁ దొక్కా?
బలి నాశ్రయించిన పాఱువాఁ డనరాదో?
మాతృఘాతుకుఁ డన్నమాట తగదో?
తండ్రి 'పోపా'మ్మన్న ధన్యుండసఁగ రాదో?
త్రాగుఁబోతనుమాట తగనిదగునో?

గీ. తిండిపో తన్నఁ జెల్లదో? మొండిజగ్గఁ
డన్న సరిగాదో? కలికిగా నాడరాదో?
అతని పూర్వోత్తరమ్మ్యాల నరసి భక్తి
గల్గి యేమన్న దొసఁగొండు గలుగఁబోదు. 8

సీ. నిధవవాజి యటన్న బుధులొప్పరో? విషా
శ్రయుఁడన్న సత్కవీశ్వరులు వినరో?
ధీరహితుం డన్న సూర లొప్పరో? యశో
దాదారకుం డంచు వేదు లనరో?
నరకాభిగామి యన్న మహాత్ము లొప్పరో?
స్థిరగదుం డన విపశ్చితులు కనరో?

హతశిశుపాలకుం డనరొకో విష్ణులు ?
గోతోద్ధరణుఁ డనుకొనరో కవులు ?

గీ. ఎందుఁ గురుకులవిద్వేషి యీతఁ డనఁగ
వచ్చు, నీఱునక మ్మనవచ్చు; నిచ్చ
భక్తి యొక్కింత యేనియుఁ బాదుకొన్న
వాఁ, డితరుఁ డేమి యన్నను వమ్మ్ర నమ్మ్ర. 9

గీ. తల్లికి మగండు, * లంజకు భవుఁడు, నోట
మన్ను గొట్టుకొనినవాఁడు, మామగారి
కొంప గూల్చినవాఁ, డత్తఁ గొసరువాఁడు
లోనగు పదంబు లెన్నియు నేని గలవు. 10

తే. గీ. అన్ని పదములు భగవంతునందుఁ జెల్లు
నన్ని శ్లేషలు వానికి నన్యథా స
మంజసార్థప్రదము లయి మలయు; వాని
పేరు ధరియించుచోటఁ జేకూఱు నెట్లు ? 11

తే. గీ. మంచిగంధపుఁజెక్క_లసంచి రాస
భంబు లెటు లట్ల యా భగవంతునామ
మందఱును బేర్మి ధరియింతు; రంతమాత్రఁ
ద త్తదుచితంబులు గొనాలు దవులఁబోవు. 12

క. తిరుపతి వెంకనయనఁగా, దిరుపతివెంకనయె యనుచుఁ * దెగఁబొగడిరి కొం
దఱు; నీవో తెగఁదిట్టితి, విరుమతముల దేవతాత్వమే నన్నెనసెఁ. 13

---

* లంజా, లక్ష్మీ, (ఏట్టి, నిఘంటువు చూ.)

* తిరుపతి వెంకటేశ్వర నామము తమకు సార్థకమేయగుచున్నది... ఇమ్మహాకలియందు దేవరవారు నామమాత్రమునఁ గాక ... యు...ము... ము...మును...విచారించిన శ్రీ తిరుపతి వెంకటేశ్వరుని భాతిఁ జెలంగిరన్న నెంతయు నొప్పిదమే యగుచున్నది..."

వేలూరి సుబ్రహ్మణ్యం, అమరపరం, భద్రాచలంపోష్టు, 4-8-13

ప్రకాశ: — ఈవిషయమున కెన్నేని యుత్తరములున్నను విస్తరభీతిచే నొకటి మాత్రమే యుదాహరించి మిన్నకుంటిమి.

ఆ. వె. హితుల నహితుల కే మహితుఁడవయ్యాను నీవు, నన్ను దేవుఁ జేసినావుగాన
నతనియంశ మేదో యధిక మందఱికన్న, నన్నుఁ జెందినట్లు లెన్నవలయు.

ఊ. తిట్టిన నేమి, నీనుడువు తిట్లు మహత్తకు సాక్ష్య మిచ్చె; నా
"రొట్టియ నేతిలోఁబడియె"; రోసముతోఁ బని లేదు గాని నీ
పట్టినపట్టు తప్పు, పలుపాపము లక్ష్మ్-తనం బొనర్చుచు
న్నట్టులు నాకుఁ దోఁచు; నది యడ్డెద శక్తికొలంది నఁదుచే. 15

ఊ. ఏదియొ హేతు వుండవలె నించుక, తిర్పతివేంకటేశు మ
ర్యాదకు వీఁడు పాల్పడుట యున్నది యూరక యెట్టులబ్బు? వీఁ
డేదెసవాఁడు? తిర్పతి మఱేదెసవాఁ? డెటు లిర్వు రేకమై
రో? దురితపరిచారుఁకు నూరక గోచర మేల కావలెఁ. 16

ఊ. అందుకె కాదు, పూర్వకృత మున్నది యొందులకేని తప్ప; మే
పందయొ తక్ష్మ్- నీనుడికి బద్ధుఁడు గాని వివేకి లేఁడ; యిం
తెందుకు? నీవు దేవగురుహేళన సల్పుటకేని యేదియో
కందు పురాకృతం బొకటి కర్ణియ తీరవలెఁ గుమారకా. 17

ఊ. కర్మవశంబ కాక యిటుగాఁ దెగియింతువె? బుద్ధియెప్పుడుం
గర్మము నంటి పోవు; నది కార్యముచే ననుమేయ మయ్యెఁ; నీ
కర్మము త్రిప్ప నాతరము గాదని కొంత యెటింగియుండియుఁ
ధర్మము గామిఁ గొండొక వృథా ప్రలపింతు భవద్ధితార్థినై. 18

ఊ. కాన సమస్తమానవులు గర్మపుదాసులు, నిక్ష్మ్-మింత; య
ద్దాని కతాననే యెటులొ దక్ష్మ్-ను దిర్పతివేంకటేశు నా
మానఁ బ్రసిద్ధి చెందఁగల మాన్యత నా; కికఁ నీకొ? దక్ష్మ్- న
ద్దానని వేంకటేశగురుదైవతవైరకృతాపచారముల్. 19

గీ. ఒకఁడు వేంకటరాముఁ డింకొకఁడు రామ
కృష్ణుఁ డీరెంటిలోఁ గొంత గిలుబుఁజేసి
ప్రాఁకినా రెట్లొ వేంకటరామకృష్ణ
పదవి; కీపాట్లు మాకుఁ జొప్పడవు తనయ! 20

ఊ. వేంకటనేతఁ బిట్టినను వేంకట నామము మోము ద్రొక్ష్మ్- నీ
పంక మడంచుచున్నయది; బాలక! 'వేంకటఁ' దీసికొన్న స

ర్వాంకము రామకృష్ణునిదె యా; నొక "రామ" పదమ్మ్రలోన మీ
రింక నడంగఁగా వలయు నిర్వురు భావుకు లెంత కష్టమో? 21

ఉ. 'వేంకటరామ' లోనఁ గల వేంకట శబ్దముఁ దీసి, రామకృ
ష్ణాంకము లోని రాయ పద మట్టులె యాడఁగఁ బీఁకి, రామకృ
ష్ణాంకము దాల్చినట్టి గురునియాకృతి బేరునఁ దోఁపకుండు; మీ
రింక నటుల్ పొనర్పఁజను; హేయపు "వేంకట" నామ మేటికిన్? 22

ఉ. ఏ యవివేకియో యొకరుఁ డెట్టులొ * మీసములం దగిల్చి 'పి
న్నాయన!' యంచుఁ బిల్చెనఁట నాయన చెల్లెలి; నట్లె వెంకనన్
బాయఁగఁ దోర్చి నీవు గురుపట్టపుఁ బీఠమునందుఁ జర్లనా
రాయణు నిల్పుపూనికయుఁ బార్శ్వులకుం గనుపట్టు నర్భకా! 23

ఉ. ఏ యొకలేశమో నొడువుచేటి నిజ, మంతన నీకుఁ జర్లనా
రాయణుఁ డొజ్జయై యొరుఁడు రాయయు అప్పయు నయ్యెనేమి? నన్
డాయఁగ వచ్చినప్పు డొకటన్ మును కాఁకరపర్తిఁ జర్లనా
రాయణుఁడే పచింపఁ జుమియర్భక! తద్గురుతాల్పతాగతిన్. 24

క. ఏకాక్షరపరిదాశ్రిత, చేకొనియుం గురునిగాఁగఁ జెప్పికొనఁగ నౌ;
నాకిది యక్కఁజ, మితని, నేకతనన్ దోర్యఁగల్గి తెతిఁగింపవనా! 25

ఉ. వేంకటశైల దేవుపయి వేరము పుట్టుటఁజేసి వానిపా
పాంకము దాల్చువెంకనయు నట్టిఁడ యయ్యెను? బాగుబాగహో!
"వేంకట" యక్షపద మ్మరిది, వీడుము దాని; * నరిపర్తిష్ఠితం
బంకము పెట్టుకోఁదగని దందురు పెద్ద లెఱుంగు మర్భకా. 26

గీ. "కాలు వట్టుక పడలాఁగఁగాఁగడంగఁ,
జూరువట్టుక వ్రేలాడు"తీరుదోఁచె;
"బొంగది బుజానఁ బెట్టుక పొమ్మటన్నఁ,"
బోక వెంకన నీపేర డేఁకుఁ గంటె? 27

---

* "సీ. మేనత్తమూతికి మీసమ్ములంటించి పిన్నాయనాయని పిల్చినట్లు."

*"ఘోష వదాద్యంత రంతస్థం...(అనరిపర్తిష్ఠితం)...నామ కుర్యాదితి నామకరణ సంపర్దాయవిదో యాజ్ఞికాః.

ఉ. పేరది మార్చికొమ్మ్ము, పయి వేంకటనేతభయంబు నీకు దు
ర్వారము గాకయుండుఁ; గులపద్ధతి మున్నగఁ గొన్ని మార్చుకోఁ
గూరిన నీకుఁ బేరొకటి కొండొక మార్చిన నేమి పోవు ? ని
స్సారపుఁ ద్రోవ ద్రొక్కెడవె ? చాలు నిఁకఁ విడు మీదురంతముల్.

ఉ. ఎట్టికులమ్మ్మునఁ బొడమి, తెట్టియపాత్రపుఁద్రోవఁ బాపపుం
గు ట్టెగఁబ్రాకుచుంటి? విది గూడదుసూ, కసి గల్గినేని నఁ
దిట్టుము మిన్నకుండెదను; దేవునిఁ దిట్టకు, మెల్లలోకముల్
దిట్టి శపించు ని, న్నొకట డేఁకుదు నంచనుకోకు మర్భకా. 29

ఉ. ఎందులకేని యేఁగవలె నెక్కడకేనియు, "వీఁడె వీఁడె యీ
నిందకుఁ," డంచు వ్రేలికొన నిఁ గనిపించుచు నొండొరుల్ పరిన్
ముందర వెనక్ నాడుకొన ముచ్చముడుంగుట యెంత కష్ట ? మే
నిందకు సైఁచినఁ ద్రిభువనీపతి నిందకు సైఁప రెవ్వరుఁ. 30

షరా:— చదువరులారా? ఈ పైని, వెం॥ రా॥ ల॥ తిరుపతి వేంకటేశ్వరార్ధ శతకమునుండి గొన్ని పద్యాలదములనెత్తి చూపుచు వానికి సంబంధించిన మాసిద్ధాంతములను దెల్పుపద్యములు నెలకొల్పుదుము. వెం॥ రా॥ ల॥ మయుక్త పద్యసంగము సర్వమును జూడఁగోరువారు, వారియర్ధ శతకము పూర్తిగాఁ జూడఁగోరు చున్నాము. తి॥ వెం॥

(...సకలాంధ్ర జగమ్మున కీపవేల్పపై వెలయఁగ లేదుగా...)

శా. నాకుఁ దేవుఁడె, నీకు దేవుఁడె సుమీ నాయన్న! వెంకన్న; యే
లోకుల్ వానిని సన్నుతింతు రఘువల్లుల్ దెల్పఁగా; నాంధ్రపుఁ
లోకంబం దొకకొంత గాదు పదునాల్గుఁ లోకముల్ గూడ న
య్యేకాకారుని గొల్తు రేరొ విమతుల్ హీనుల్ జడాత్ముల్ వినా. 31

(...ఏరాజమహేంద్రిమందిరవరమ్మున నీకుఁ బ్రతిష్ఠ గల్గె...)

ఉ. రాజమహేంద్రిమందిరవరానఁ బ్రతిష్ఠయె లేదుగా? మహా
రాజనతాంఘ్రి వేంకటపరాత్పరమూర్తికిఁ; *బీఠికాపురీ

---

*(1910 సం॥ 1-2- సంచికలుఆర్యమతబోధినినుండి)
శ్రీతిరుపతి వేంకటేశ్వర మాహాత్మ్యము.

"శ్లో॥ స్రగ్భూషాంబర హేతీనాం సుషమావహమూర్తయే, సర్వార్థిశమ
నాయాస్తు వేంకటేశాయమంగళం." (వేంకటేశ్వరస్తోత్రం)

రాజమహేంద్రిమందిరవరంబునఁ గల్గినపూజకూడ నీ
కో జడబుద్ధి! సుంతయిన నూహకు రా దది యేమికర్మమో. 32

(పామరులైన దాసరులు బ్రహ్మరథమ్మును బట్టి దేవతాగ్రిమణివీవె
యంచును ముఖస్తుతి సేయుచునుండ్రు.)

ఊ. "పామరులైన దాసరులు పట్టిరి బ్రహ్మరథం" బటంటి; వా
నామము నెట్లు వ్రాసితి వనాథజనంబులు పట్టినప్పు? డీ

ఈకలియుగములో వేంకటేశ్వరుఁడు ప్రత్యక్షదైవమై యున్నాఁడు. కావుననే పెద్దలు "కలౌ వేంకటనాయకః" అని నుడివియున్నారు. వేంకటేశ్వరుఁ డార్తత్రాణపరాయణుఁడు. ఈతఁడు నతజనుల బాధలుమాన్ప, తిరుపతిలో వేంకటాద్రియందు వేంచేసియున్నాఁడు. నిక్కమైనభక్తితో నీదైవమును గొలిచిన డింగరీంద్రు సర్వవిధములగు బాధలనుండియుఁ దొలంగి సుఖపడుదురు. కావునఁ బ్రతివత్సరమును వేలకొలఁది భక్తులు తిరుపతివేంకటేశ్వరుల దర్శనము నకుఁబోయి యార్తిరహితులై గతకిల్బిషులై తమతమ నిలయంబులకుఁ జనుచుందురు. ఇయ్యది యాస్తికులగు హిందువులకెల్ల బాగుగాఁ దెలిసినవిషయమే యైనను నిప్పుడు మనహిందువులలోనే కొందఱు క్రీస్తుమతవికారమగు బ్రాహ్మమతమును గల్పించుకొని యీప్రత్యక్షదైవతమునొక్క మహిమను గూర్చి సందేహించుచున్నారు. సందేహించుటయేకాదు, భక్తిచే వేంకటేశ్వరుని సేవించు సాధుజనులఁ బరిపరివిధముల నిందించుచున్నారు. ఇట్టి వారికిఁ గూడఁ దనమహిమ బోధపడి వారు కూడఁ దనభక్తులై తరింపవలెనను వత్సలత్వముచేఁ గాఁబోలు గాఢముగా నీబ్రాహ్మమతప్రభ ప్రకాశించుచున్న బ్రాహ్మసామాజిక శిబిరములలోనే తనదివ్యమహిమను శ్రీవేంకటేశ్వరులు చూపుచున్నారు. ఈనడుమనే యీక్రింది మహాద్భుతము జరిగినది.

పిఠాపురపు సంస్థానాధిపతులై శ్రీవేంకటేశ్వర పాదభక్తులై యాస్తిక శిఖామణులై కీర్తిశేషులయిన శ్రీరాజారావు గంగాధరరామారావు బహదరు వారి భార్యలలో శ్రీరాజా భావయమ్మారావుబహదరుగా రనువారొకరు పిఠాపురపు సంస్థానాధిపతుల యింటనే యున్నారు. వీరొక సంవత్సరమునుండి యజీర్ణవాధిచే మిక్కిలి బాధపడుచుండిరి. ఏమి తినినను ఇముడుటలేదు. మంచినీళ్ళు పుచ్చుకొనినను దత్తుణమే వెళ్ళిపోయెడివి. దాన దేహము చాల

వేమటితోకొక్కా? బ్రహ్మరథ మెవ్వరు పట్టిన సార్థకంబొ వా
రే మటి పట్టి; రూర కరు లేడ్చి కృశించిన నేమగుఁ సుతా. 33

చ. ధనికడ దాస్య మూను నొక దాసరి, వేంకటనాథుపాదవం
దనమున దాస్యముల్ సలుపు దాసులు పామరు లంచు దూఱుటల్

శుష్కీభూతమై పోయినది. ఇప్పటి సంస్థానాధిపతులు తమ కామెయందుగల భక్తిచే ననేకవిధ ఘనవైద్యులచే వైద్యము చేయించిరి. ఆలోపధీ, హోమోపధీ, మున్నగు పథములెల్ల నయినవి. ఆయుర్వైద్యశిఖామణులగు పండిత గోపాలాచారిగారిని జెన్నపురినుండి రప్పించి వారిచే వైద్యము చేయించినారు. కాని యేమియుఁ గార్యము లేకపోయినది. మానవప్రయత్నమంతయు నీవిధముగా నిష్ఫలముకాఁగా నప్పుడా సాధ్వీమణి తనకు దైవమే శరణమని నిక్కముగా నమ్మి తమ యిలువేల్పగు వెంకటేశ్వరుని "అన్యథాశరణం నాస్తిత్వమేవశరణం మమ" యని యంతరంగమునఁ బ్రార్థింప మొదలుపెట్టినది. భక్తవత్సలుఁడగు వేంకటేశ్వరుఁడు తన్ను నే నమ్మిన యీభక్తురాలిపైఁ గరుణకలవాఁడై యొక నాఁడామెయం దావేశమై "నాకొండకు వచ్చి నన్ను దర్శించినయెడల నీరుగ్ణత నివారితమగు" నని పలికినాఁడు. అప్పటికి వ్యాధి మిక్కిలి హెచ్చుగానున్నది. కొండకు వచ్చెద నని మ్రొక్కికొనినది మొదలు వ్యాధి నివారించునని వేంకటేశ్వరులు వచించిరి. ఈవార్తను పిఠాపురపు సంస్థానాధిపతిగారికిఁ దెలిపిరి. వారు బాధ నివారణమగునెడలఁ దప్పక యట్లు మ్రొక్కుకొనవలసినదే యని మిక్కిలి సరసముగాఁ బలికిరి. ఆమెయందుఁగల భక్తిచే వారా మ్రొక్కును చెల్లించుట కంగీకరించిరి. వారిమాటపై యాసతి యట్లు మ్రొక్కికొనినది. అనియేమి యద్భుతమో! ఆ వేంకటేశ్వరుని ప్రభావమెట్టిదో! గాని మ్రొక్కికొనినదాదిగా నారోగమంతయు మటుమాయమై పోయినది. తినిన పదార్థము లెల్ల వెళ్ళిపోకుండ నిముడఁజొచ్చెను ఈ శుభవర్తమానము సంస్థానాధిపతి గారికిఁ దెలుపఁగా వారాశ్చర్యనిమగ్నులైరఁట! ఆమె భుజించువేళఁ దామ చ్చటనుండి భుజించినపిమ్మట గంటవఱకును నచ్చటనే యుండి తినినపదార్థమిం దుటను గని యామెను వెఁటనే మ్రొక్కికొనినప్రకారముగాఁ దిరుపతి పంపిం చిరి. ఆమె తిరుపతినెళ్ళి స్వామిని దర్శించివచ్చిరి. ఇప్పు డారోగ్యస్థితియం దుండినది. ఇక్కడ నామెభక్తి, శ్రీ వేంకటేశ్వరుల మహిమ, శ్రీపిఠాపురపు

కనిన వివేకి సైఁపఁడు, వికావికనవ్వు, నహో! ధనంబు* దం
ధన మని తిట్టుఁ; బామరులు ద్రవ్యపుదాసు, లొరుల్ వివేకులే. 34

రాజుగారి సరసతయు, చాల వర్ణనీయముగా నున్నవి. నిక్కమగు భక్తి యెన్నఁటికిని వృథాగాఁబోదు. "సర్వాత్మ కమనాయాస్తు వేంకటేశాయ మంగళం."

(1911 సం॥ 1, 2 సంచికలు, ఆర్యమతబోధినినుండి)

(వేంకటనాయకుని మహిమ.)

కలికాలదైవతమగు వేంకటనాయకుఁడు తనమహిమనంతను నిప్పుడు పిఠాపురపు కోటలోఁ జూపుచున్నాఁడు. కీర్తిశేషులయిన వెనుకటి పిఠాపురపు రాజుగారి రాణులలో నొక్కరు బహుకాలము తీఱనివ్యాధిచే బాధపడి తుదకు వేంకటేశ్వరుని దయచే నారోగ్యస్థితి నందెనని వ్రాసియుంటిమి. ఈసాధ్వి కీనడుమ మరల రుగ్మత్తకలిగినదంట. అంత దానికిఁ గారణము నారయఁబోఁగా మరల నామెయందు వేంకటేశ్వరు లావేశమై యిప్పటిరాజుగారికిఁ బుత్రీలాభము కలిగినప్పుడు తనకు 1116 రూపాయల ముడుపు చెల్లింతుమని వాగ్దానము చేసియును జెల్లింపనందున నీరోగము మరల నంకురించెనని నుడివెనంట. ఆపలుకుల నిప్పటిరాజుగా రాలించి జరిమానాసహితముగా 1116 రూపాయలను వేంకటేశ్వరులగుడికిఁ బంపఁగా నీసతీమణి రుగ్మత్తయంతయుఁ దృటిలో నివారిత మయ్యెనంట! ఆహా? వేంకటేశ్వరుని మహిమ చాల వర్ణనీయముకదా. నిక్కమగు భక్తిగలచోట దైవమహిమ కాన్పింపకపోదు.

(శ్రీ వేదాంతదేశికస్వామివారి శ్లోకములు)

*శ్లో. శరీరపతనావధి ప్రభునిషేవణాపాదనా
దబింధనధనంజయప్రశమదం ధనం దంధనం
ధనంజయవివర్ధనం ధన ముదూఢగోవర్ధనం
సుసాధన మబాధనం సుమనసాం సమారాధనం.

శ్లో. కాచాయ నీచం కమనీయవాచా, మోచాఫలస్వాదుముచా న యాచే
స్థితేఽకుచేలే శ్రితమాకుచేలే, దయాకుచేలే ధనదత్కుచేలే.

శ్లో. సిలం కి మనలం భవే దనల మాదరం బాధితుం
పయఃప్రసృతిపూరకం కిము న ధారకం సారసం

ఉ. కూఁతున కత్త సేరిడి రగుల్కొను కోపముకల్మిఁ గుంపటఁ
బాఁతివరీతి నెందులకొ పాడునుడుల్ జగదీశుఁ బల్కఁ నీ
వాతివివేక మే మనఁగ వచ్చుఁ గుమార? విభుండు ని న్నెటో
నీతికిఁ దిప్పి దోసము గణింపక నాకయి పోర్చుఁగావుతఁ. 35

మ. "గురులఁ దూఱుటత" ప్పటంచు సుజనుల్ గొండాడ, "లెక్కేమి? దే
వరనే దూఱెద నే" నటంచుఁ గవితఁ బాటించునీ తెల్వి కె
వ్వరు శోకింపరె? నీకు శ్రేయ మెటులో ప్రాపింపుతఁ వేంకటే
శ్వరుఁడే నా కయిత్రేమఁ జూపుచు భవద్వాచాలతల్ సైఁపుచుఁ. 36

సీ. వేంకటేశ్వరుఁడు నీవెకలితనం బోర్చి రక్షించుఁగాక మాపక్ష ముండి
యతనిదేవేరి మహాలక్ష్మి పతికోప ముపశమింపించి ని న్నోమఁగాక
ఆదేవు రెండవపైదలి భూదేవి క్షమ నిన్నుఁజూచి శ్రేయ మిడుఁగాక
యతనిపేరిముడిచాన యాత్మబుద్ధి నీపై నుంచి నీల కాపాడుఁగాక

తే. గీ. అతని కావాస మగు వేంకటాచలంబు
నీదోసంగు లడంచి మన్నించి "వేంక
టపతి" యనెడుమాట సార్థకగతి నెసంగ
సద్యశ మొందుటకు నిన్ను సాఁకుఁగాక. 37

("దేవరుగొట్టువై బయలుదేఱుదు తిర్పతివేం...")

ఉ. "దేవరుగొ" ట్టటంచు నలదేవుని దిట్టెడి నీదునాల్కకుఁ
శ్రీవిభుఁ డల్గకుండుత; స్వసేవ యొనర్చెడి నాకునై సదా
నీ వెటు ప్రేలినఁ సయిచి నీకు శుభం బొడఁగూర్చి నన్ను సం
భావన సేయుతఁ జగతిఁ బండితమండలి మెచ్చునట్లుగఁ. 38

మ. "పగనైనఁ వగనైనఁ ప్రాణభయముఁ ప్రాపించియైనఁ సదా
భగవన్నామ మెదం దలంచుటియపో భాగ్యంబు, ముక్తుండు వాఁ
డగు" నంచుఁ వచియించు గ్రంథములు; నీ పద్దేవునిండిట్టియే
ని గడింపం గల వమ్మహాత్మ్యపదము న్నిక్కమ్మి సుమ్మార్భకా. 39

మ. "చిరకాలమ్మునఁగాని భక్తిమెయి వాసిం గొల్చి పొందంగనే
రరు తద్దేవుని పాటదర్శనము; వైరం బూనుచో శిక్షిమే

అయత్న మలమల్లకం పథి పటచ్చరం కచ్చరం
భజన్తి విబుధా ముధాహ్యహహ కుక్షితః కుక్షితః

యరయం జాలుదు" రంచు విందు; మది తథ్యమ్మైనచో నీ కగుఁ
ద్వరలోఁ దిర్పతివేంకటేశపదపద్మప్రాప్తి యాతార్కరతిఁ. 40

(నీ। వదివఱ కీశ్వరుండవఁట?...నీకొకయయ్య...వైష్ణవంబిడినవాఁడఁట)

మ. హరుఁడే కా, యల వేంకటేశ్వరుఁడు ము? న్నల్లేయగుంగాక నో
రఱుగఁ దిట్టితి రుష్టుఁ డయ్యె నతఁ; డీయత్యాహితం బాఁగ నీ
గురుముఖ్యుండె గలండు, దేశికుని కెగ్గుల్ గట్టి నష్టత్వముఁ
బొరయఁ జేసెద వేది దిక్కు? * శివుఁడుఁ బూనండ యిప్పట్టునఁ.

మ. హరుఁడే దేశికు నడ్డఁజాలఁ డనుచో నన్యామరశ్రేణికిం
దరమే? వారలయంశ మింత గల ధన్యమ్మన్యసంసారు లె
వ్వరికేనిం దరమే? శరణ్య మెదియో వాకుర్తు నీ వేంకటే
శ్వరుఁడే సూ! యల వేంకటేశుఁడును గావఁ లేఁడ యిప్పట్టునఁ. 42

ఉ. "దేవుఁడె లేని మానిసికి దేశికుఁ డెక్కడినుండివచ్చు" నం
చీవల నింతకాలమున కించుక బోధకు వచ్చె; మేలు! నీ
చేవ, సెబాసు! నీపదను, సీ! పహావా! భవదాస్తికత్వ, మీ
త్రోవను బోవుసాహసికి దోర్గిహము చేయఁగ రాని దుండునే. 43

ఆ. వె. "అమ్మ చెవులు చెర్పిం మనమలాత్మ్మలకు నెంచుఁ
బిన్నతల్లి చెవులు బీఱుపూలుఁ
గావు" దేవుఁ దిట్టు గడుసుమానిసి కుపా
ధ్యాయుఁ డిట్టు లెంత తప్పిదంబు. 44

(జాతికి అప్పకు ప్రొకఁడెల్లు నే)

చ. తొలి నతఁ డీశ్వరుం డగుచుఁ దోఁచియు వేంకటనగస్థిక్తిఁ జె
న్నలరెను వేంకటేశుఁడుగ; నజ్ఞులరజ్ఞులకేమి, సోమయా
జులు మును గొల్చు వేల్పువలెఁ జు మ్మతఁడొ హరియుఁ హరుండు; మూ
ర్ఖుల కతఁ డొక్కఁ డాయియు నగుఁ దలదిమ్మ వదల్చపట్టునఁ. 45

ఉ. రాతిని దిట్టి తా "నొకయరాతిని తిట్టితి" నంచు నెంచు నే
పీతనయుండు, వాఁ డొకట వేరము భారము గాఁగ నెత్తితో

శ్లో॥ * శివకోపాద్గురుస్త్రాతా, గురుకోపాచ్ఛివోనచ। (గురుగీత)

రాతిని బిట్టు మట్టియు "నరాతిని మట్టితి"నంచు నెంచుఁ జు
మ్మోతనయా ! వివేక మిటు లూరుచు నున్నది నాఁడు నాఁటికిఁ.

ఉ. రాతి కరాతి నైతి, వలరాతిని దేపుఁడె యున్నచోఁ బురా
రాతి కరాతినైతివి, భరం బది మైమయిఁ బోవ దమ్మరా
భూతిమతంబు; దీనఁ బరభూతియు వక్త్రివిభూతియుఁ జెడుఁ. 47

చ. తిలకము లేనిమోము పితృదేవత లాదటఁ జూచి "యక్కటా !
తిల + కము మాకు నున్న" యని తిట్టి శపింతు రటం చెఱుంగ రే
యలఁతులు, వారిఁ బోవఁబడి యర్భక ! చక్కని యన్వయంబు తి
ప్పల కెరఁ జేసి తంచు పగవఁ పలసెఁ, దలిసెఁ భవద్గతుల్. 48

(దేవుఁడ వౌదువేని...వేంకటేశ్వరా)

ఉ. "దేవుఁడ డౌదువేని" యని దిట్టతనాన నెదో వచించి; తా
దేవుని కింతమాత్రమునఁ దీవ్రత పుట్టదు; ముందు మొగ్గిక్కి కో,
మ్మావెనుకఁ నిరాదరణ కగ్గము గ మ్మ్రపు డేమి యౌనో? యా
దేవుని దేవతాగరిమ తెల్ల మగు న్నిముసమ్మ్రి లోపలఁ. 49

శా. నేనే యించుక చర్చ చేసితిని నీ నేరంబు వారింప;నీ
వేనోరో యెర వొండు తెచ్చికొని యెంతేఁ బ్రేలు, మా వేంకటే
శానుం డీయఱపుల్ గణింపఁడు, శిలాసౌజన్యమే చూపు నీ
పై; నేమందువొ?* "యాదృశీ" యనెడివిద్వద్వాణి దుర్వాణియే. 50

(మహామ్మదు విగ్రహపూజ గాదనెన్)

ఉ. స్వచ్ఛపువంశముఁ గణన సల్పవ, పెద్దలమాట లెక్క లే,
దిచ్ఛకు వచ్చినట్టులుగ నేవియొ పల్లదము ల్లిఖించి యే
మేచ్ఛమతంబొ పట్టి పయిమిక్కిలి దేవునిగూడఁ దిట్టి సం
పచ్ఛకలంబుకోస మిటు పాటువడందగునే కుమారకా. 51

(విగ్రహారాధన సేయరెవ్వరు)

ఉ. విగ్రహముఁ ద్యజించి గురువిగ్రహముఁ దల కెత్తికొంటి, నీ
కాగ్రహచాప మెట్లయిన నావలకుఁ జనదయ్యె; గిన్న నే

తిల + కము, తిలోదకము,

*శ్లో॥ యాదృశీ భావనాయత్ర సిద్ధి ర్భవతి తాదృశీ.

దో గ్రహ మొండు చెడ్డదయి యోగ్యతకుం గడు దవ్వొనర్చె; నీ
వాగ్రహతృప్తి కీమతము నందితి వంతయు నే నెఱుంగుదున్. 52

(శంకరపాదుఁ డర్చికోపాసన నీసడించెను)

ఉ. కావలె భార్య, పుత్రులను గావలె, ద్రవ్యము గావలెన్, మఱిం
గావలె సౌఖ్యముల్, మఱియుఁ గావలె సర్వము; విగ్రహమ్ము పో
గావలెనే కుమార ? సరిగా విను "విగ్రహపూజనమ్ము మా
క్షావళి" కందు వేని యెటు లార్యులు శంకరముఖ్యులొప్పిరో. 53

(వ్యాసమతంబు...నేఁడు క్రొత్తగాఁ జేసినదారిగా దిది)

ఉ. వ్యాసులవారు సూత్రముల బ్రహ్మముఁ దెల్పి పురాణమందుఁద
ద్భాసుర చిద్విలాసముల భంగులు చెల్పిన వారు; సూత్రవి
శ్వాసము చూపి తక్కుగల సంగతులన్ ద్యజియించువారు స
న్న్యాసులు, భ్రష్టు లౌదురు గృహస్థు లటుల్ చరియింపఁ బూనినన్. 54

ఉ. అన్నిటి కేకవాక్యతగ నారసి చూచిన విగ్రహంబు సం
పన్న గృహస్థుకోస మనుభావము డేలెడి, నిర్గుణాత్మ నె
ట్లన్నఁగ నేర్చు వీఁడు ? గుణమే కడుముఖ్యము గాఁ జెలంగు నీ
సన్న యెఱుంగ రూరకయ జంతెము ద్రెంపెడి గేస్తు లర్భకా. 55

ఉ. .వ్యాసులు బ్రహ్మముం దలఁచి యాతని విగ్రహరూపమం దెదో
కోసముఁ బూని తిట్టు మనిరో ? విని రోయుదు రిట్టిద్రోవ జి
జ్ఞాసువు లర్భకా ! యిటులు కాసరకూసర బోధనేయఁ డా
వ్యాసుఁడు; దీని నింక నొకవ్యాసు నుపాసితుఁ జేసి నేర్చితే ? 56

ఉ. వ్యాసమతమ్ముఁ బట్టి యలబ్రహ్మముఁ గొల్తువుగాక, యేడ దీ
కూసుమతంబు ? దేవగురుకోపమహాపదవాప్తసర్వస
న్న్యాసకృతంబు; నీపలుకు లర్థములేని వపార్థపర్దనా
భ్యాసపు వ్యాసముల్ గిలుకువారలకాఁ బలసారముల్ సుమీ.

శా. వ్యాసుం డీమత మొప్పనే ? కటకటా ! వ్యాసాశయం బెట్లు ? స
న్న్యాసుల్ వోవుపథంబు గేస్తులకుఁగా వ్యాసుఁడు శాసించునే ?
దాసీదాసకళత్రపుత్రవితతిన్ దొడవ్వులం దోలకే
లా ? సంసారికిఁ గర్మబంధ మది వాలాయమ్మ్ డీలయ్యెడిన్. 58

ఉ. శంకరు లొప్పినారు మతషట్కము; విగ్రహపూజయందు ని
శ్శంక మె షట్కమున్; జడులసంగతి నిప్పటియట్ల పాపపుం
బంకము గా జగంబు నిలుపన్ గమకించినయార్యు డాతఁ డీ
శంకకుఁ బోఁడు, వ్యాసమతసర్వరహస్యవిదుండు గాఁడొకో. 59

క. శంకరమతమ్ము గా దిది, సంకరమత మైన నగును; శంకరుఁ డెట్లా
శ్శంకరిని బీతమున ని, శ్శంకమ్ముగ నుంచి పూజ సల్పుఁ గుమారా. 60

మ. తల బోడిం బొనరించి, జందెములు తద్దం డ్రెంచి, "సన్న్యసిపో
కలు గాఁ బోదు" మటందు రెవ్వ రలవా ర్కొంజాత్తులన్ వీడ, రే
తలఁపుల్ మానరు, "దేవళం" బనిన నిందల్ సేతు; రీచెట్లపో
కలు నీ కేగతి నబ్బుఁ దుట్టతుదకున్ గార్హస్థ్యసంచారికిన్ ? 61

శా. ఏకర్మమ్మును వారు మానరుసుమీ ! యీ కర్మమే తక్కు; నీ
వీకర్మం బన నేమిగాఁ దలఁచెదో ? యేకర్మ మార్యుల్ బుధ
శ్లోకుల్ శ్రీకరు లప్పదీక్షితముఖుల్ శోధించిరో వేదవి
ద్యాకంజాతభవావతారు; లది యేతచ్ఛబ్దతోబోధ్య మా. 62

శా. జ్ఞానప్రాప్తి కనేక మార్గములు విజ్ఞానుల్ పరిసంగించి ర
య్యానందాత్మని కిన్న మార్గములు తుల్యంబుల్ సుమీ, విగ్రహా
ధీనుల్ గొందఱు గల్గుమాత్రమున నే దేశంబు గోసెత్తెనే ?
జ్ఞానం బూరక కల్గునే ? యదియు నంగశ్శమ్ము కర్తవ్యమ్మొకో ! 63

మ. ఎవఁడో యొక్కని కబ్బుఁగాక శ్రమ లేకే జ్ఞానసంపత్తి; యిం
కవనిన్ దక్కినవార లెల్లరును నట్లౌవారె ? యవ్వారికై
శివవిష్ణ్వాలయముల్ చెలంగుత; మెటుల్ శిష్యుండ ! నీ కబ్బె నీ
యవివేకంపుమతంబు? దేవగురునిందానందసంధాయివై. 64

ఉ. వేదములందు లేదనుచు విగ్రహపూజన మొప్ప రంట ! యీ
వాదులు గొంద; ఱయ్యదియ వాస్తవ మందము; మూఁడుపూటలున్
సాదము మెక్కి కులుక్కుఁ డని సారెకు వేదము లేడ్చుచున్నవే ?
లే డట భుక్తికిన్ విధి; యళీకము గా దది మాన రాదొకో. 65

శా. ఏమీ, వేదము నంతమున్ దెలిసియే యీ మెట్టవేదాంతపుం
బూమె ల్వ్యట్టెనె ? దీనికిన్ ఫల మెదో పోనిమ్ము యోజింత, మా

ర్యామోదం బది తప్పిపోవుట, యుపాధ్యాయాగ్రహోదగ్రిసం
గ్రామారంభము నెత్తిపైఁ బడుటయుఁగా కన్యముం గల్గునే ?. 66

చ. తిరుపతివేంకటేశ్వరుని దిట్టితివే యను, మట్టితిట్లకున్
దురకలు దూదెకుల్ ముతయుఁ దొల్లిటి పెద్దలహద్దు లెట్టివో
యెఱుఁగనిమోఱకుల్ గద సహింతురు; వీరలమెచ్చు సత్కవీ
శ్వరులకు వారిశిష్యుల కసహ్య మెఱుంగుదువో, యెఱుంగవో ! 67

చ. ఇతరకులస్థుఁ డేమతము నేని గ్రహించిన నంత నష్టి లే;
దతులము బ్రాహ్మణాన్వయమునం దుదయించి పితామహాదులున్
ఖితరులు వోవుమార్గములు పిప్పిగ నెంచి స్వతంత్రులై ఋతి
స్మృతిధృతిదూరమైనగతిఁ జెందినవారియవస్థ శోచ్యమా. 68

క. రామానుజాదు లందఱు, నీమాత్రిము తెల్వి లేకయే విగ్రహపూ
జామంత్రిము లొప్పిరిగా?, యేమీ సాహసము తుదకు నిందు దిగితివే. 69

(సలాముఁ జేసి గుడిదూరెదు తిర్వతివేంకటేశ్వరా?)

చ. లలి మనవేంకటేశుఁడు "సలామిడు" నంటి; "సలాం" పదమ్మ్రిచేఁ
దెలియఁగ నయ్యె 'మల్క' కని; దేవుఁడు వానికి నల్గఁడే చుమీ,
"మలక పదమ్మ్ర సాచి తను మట్టుడు నర్చకుఁ గొట్టె దేవి" యట్
పలుకు లెఱుంగవే తనయ? భర్గిష్టతోఁ బనియేమి సామికిన్. 70

(తలఁకుచు...దండము పెట్టఁగవచ్చువారినే తలగొఱిగించి...చెప్పుతో...
గొట్టెదవు)

చ. తలఁకెడివాఁకే విభునిదండన, 'మేనుఁగు' జూచి భీతిమైఁ
దలరెడిమానవ్రండె యొకతప్పున ముప్పున కగ్గ మానఁగా,
కలగజరాజమార్గమున నట్టె చలింపక యుండుతాటియా
కులచెడుచెత్తముక్కలకుఁ గుంజరరాడ్భయ మేడ దర్భకా. 72

చ. అవుర ! విచిత్రి, మెంతటియనార్యమొకో కటి; బ్రిహ్మవక్త్రిసం
భవులకునంట ! మల్కుల* యపాత్రపుఁగూఁతలు గీతలంట ! హా

(* రద్దేహించుమూనుండి.)

సీ॥ కోతిరూపంబైన పోతుహన్మంతునూ వేపార్లు లైవమని వేడుకొనిరి...
అడ్డబొట్లందరూ "హరాహరా, బల్కిరీ సుద్దబొట్లంత హరి పెద్దయనిరి,...

శివశివ ! రామరామ ! హరి ! శిష్టవిగర్హితమైనమార్గముం
దవిలిన శిష్యునిన్ మనిచి ధర్మ్యపథమ్మునఁ బెట్టి పోగ్రివరే. 72

ఉ. సారాచారవిచారదక్షమగు వంశమ్మందు జన్మించి ని
స్సారుల్ మల్కలు వోవుమార్గముల నిచ్చల్ నించు నీచైదిచే
ధీరుల్ దూఱక యుందురే కటకటా ! "దీన్మావులా" వారికిఁ
వీరల్ దాసులు, వారిబాస తుద కబ్బెన్ వీరి కంచుఁ సుతా !

(లభించినమాయకీర్తికిఁ భంగముపచ్చె నీమహిమ పాడ్వడె)

చ. తిరుపతివేంకటేశ్వరుని దేవళ మూడినమీఁదఁగాని యీ
తిరుపతివేంకటేశునిపరిష్కకు భంగములేమి తేలె; నెం
దఱు మలకల్ ప్రయత్నపడి త్రొవ్వినపిమ్మటఁగూడ దేవళా
లొరుగక నిల్చియున్నయపియో వినియుండవుగాక యర్భకా! 74

కొంటెలందరుగూడి కృష్ణు డనిరి... సీ॥ ...పంచితము వేడలే బహుశుద్ధి అను
కొని యిల్లువాకిళ్ళ చల్లుకొనిరి,... భగవతాభక్తులు బారుగామానుకొని విగ్ర
హపూజలే యిష్టమునిరి, మలమూత్రిమే దోషములు తీర్చ్చనుకొని వేడ వుండలు
పంచితాలు తినిరి... శిలలు బొమ్మలు నిమ్మ్రి రక్షించగలవా... సీ॥ పార్వతీ
దేవిపై భస్మాసురుడు మోహించి దాని మొగునుని చంప తరిమినాడు...యింత
మండల బోతును యీనుగిడనక, కొల్వచలెనయ్య అల్లాను కర్రిముగాను ...
సీ॥...గీ॥ భిడియపడరయ్య దైవముకు రుడియరయ్య, మడ్డిపూజలు యిఖనైన
మానివేసి, ...గీ॥ సీ;...భాగవతమునుబట్టి పలుగు కృష్ణునిచెరియ నిజమువార్సి
తినయ్య నుజనులారా,...30॥ సీ॥ రామాయణమురంకు భారతంబేబొంకు గొల్ల
భాగవతంబుపొల్లుమనుచు,... తే॥ ఇహములోయొక్క ఖురఅను హెచ్చు
యనుచూ, సత్యపురుషులు చెప్పిరీజగతియందు...॥ 3ం సీ॥...మొహమ్మదు...
దేవతులనైననూ...రాళ్ళనైనా, పూజించకూడదని బోధించి చెప్పినామానలేదు,
...॥ 33॥ సీ॥ కుడిషరాగ్రంథమే ఖురఆను ఘనమయా యితరగ్రంథములన్ని
యెడమనుంచి,...॥ 3ర॥ సీ॥...గోమాంసములు మాకు గోమయంబేమీకు పాలు
మాకును పంచితాలు మీకు॥ ... రశ॥ సీ॥ ... గీ॥ శంకరాచారి
చేసె మీసంకరంబు, ... రవ॥ ... (మక్కా మక్కా నకలు)

(ముంగలవారు...దైవ మటంచు నిఁ గొనియాడువార లవి నేఁటికి
బూటక మయ్యె)

చ. ఎఱఁగియు నోర్వలేనిజడు లేవియొ ప్రోగినయంతమాత్రినే
"తిరుపతివేంకటేశ్వరు పరీక్షకు భంగముగల్గె" నంచు నీ
వఱచెదు; దుపాంగమై జలధి యంతయుఁ గల్లనుకోకు మయ్య! ది
క్కరిగ తినేమి యడ్డు భవకపరికరప్రకటారవార్భటుల్ ! 75

శా. అబ్బాయీ! నినువంటివాఁ డొకఁడు మర్యాదల్ దిగం ద్రావి యే
కబ్బంబో యొకఁడల్లినంత నది నిక్కంబై జగజ్జాలముల్
తబ్బిబ్బైబను బోనికీర్తి గలభూపస్వామి కెగ్గౌనె ? యే
మబ్బా ! సూర్యుని బుగ్గిచే నడఁచుదేవయ్యల్ ధరఁ గల్గిరే. 76

ఆ. వె. అర్ధశతకమ్మ తుదకు ననర్థశతక
మగును సంపూర్తిఁ జెందిన యట్టికతన
నప్పుడునుగూడ నీజోలి కతఁడు రాఁడు,
భయపడక తక్కసగ మెట్లొ పాడు మబ్బ ! 77

ఉ. తీతువుపిట్ట యభ్రము క్షితిం బడకుండఁగ నాఁగునంట ! విం
టే ? తనయా ! యటుల్ సుమి నగేశుయశంబది వోకయుంటకై
కైతయొకింత డాఁతును గర్వపుఁ బల్లదముల్ ; యథార్థమా
ఖ్యాతియ యేని దుర్భగుల కాఱులు దాని నడంప నేర్చునే. 78

(నీకుఁ గలట్టిపౌర్ణిమం బందఱులోన మెచ్చుకొనునట్టి యకాలము సంభవించె)

ఉ. ముందఱ మెచ్చు మెప్పులవి ముప్పులుగా నెఱుఁగం దగుఁ, యశం
'బందఱు లోన మెచ్చుకొని' నప్పుడయా; నెటువంటిపందను
న్మ్రుందఱ 'మేల్ బళీ!' యనియు, మో మటుతిర్పి 'యపాత్రుఁ డీతనిఁ
గందుమయేని పాతకము గల్గు' నటందురుగాదె పుత్రికా !

ఉ. చిందులు దొక్కికిక్కఁ 'నేను గుమశేఖరుఁ దిట్టుట కిట్లు దేవతా
నిందకుఁ బూనుకొంటి' నన నీకడనే 'సరిగా' దటండుర్వి పో
కొందఱు, కొందఱో, మొగముకొండొక దిర్పినమోఁద నేమిగా
నందురొ నీ వెఱింగినరహస్యమె నే వచియింప నేటికిఁ. 80

ఈ. మానసమే పరిధాన మగు మానిసి; కందలిభక్తి భక్తి, యం
దూనినపూజ పూజ, యది యొప్పినమె చ్చది మెచ్చు, దాని కిం
పైనది యింపు, దీనికి సమస్తజగమ్మును సమ్మతించు; నీ
మానసమేని యొప్పు; నది మాత్రిము బ్రిహ్మ సృజింపకుండెనే. 81

మ. మునుకొన్నాళ్లు త్రిశుద్ధిగా సతత మమ్మూర్తిక బ్రిశంసించి నే
డనిశమ్మున్ మదిసెంచుచుక బయికి నన్యాయమ్మలక గిల్కి యా
యనయ మ్మేరికొ కట్టి పెట్టెదవె? నీయాంతర్య మల్లోనుగా
కనఘుల్ తక్కినవారి కట్లగుట కే మత్యాహితం బర్భకా? 82

(నవ్యులు నీవు దైవత మన న్నగువారలు)

క. నవ్యుండు గాడె? శిష్టా, కవ్యగ్రణి హానుమదాఖ్య గలబుధుఁ; డెటు సం
స్తవ్యునిగ వేంకటేశ్వరు, నవ్యయు నుతియించెఁ జెప్ప మర్భక! నాకున్. 83

(1934 సం॥ ఫిబ్రివరి అభినవ సరస్వతినుండి)

తిరుపతి వేంకటేశ్వరతత్త్వము.

చ. "తిరుపతి వేంకటేశ్వరుఁడు దేవుఁడుకా"డని తిట్టుచున్న యా
పురుషుల సైతముక మిడుపుమూటలు కట్టునటుల్ పొనర్చి నీ
గిరి కరుదేర బుజ్జగొటిగించి పదంపడి చెప్పుడెబ్బ లే
ర్తెఱ నపరాధశిక్షగ విధింతువు తిర్పతివేంకటేశ్వరా! 1

ఈ. నీమహిమంబెఱుంగని వినీతులు కొందఱు నిన్నుదూఱుచో
సామము చేతనో, భయరసంబుననో మరలించి వారికిం
గామిత మీఁగడంగెదవ కాని నిజంబుగ నీవ యల్గినక
భూమిపుఱైన భస్మమయిపోరొకొ? తిర్పతి వేంకటేశ్వరా! 2

చ. పర్ణతులొనర్చి కేని తులువల్ పొనరించెడి దుష్టచేష్టలం
గణనయొనర్పఁబోకుమి, యొకానొకఁ డట్టులొనర్పకున్న ని
ర్గుణరహితుక సహింపకుమి, కోవిదులేరును దాన నిన్ను దు
ర్గుణుఁడనఁబోవ, రీ పథ మెఱుంగుము తిర్పతి ॥ 3

ఈ. భక్తులయందు నీకుఁ గలపారములేని కృపారసంబు సం
రక్తియుఁ జూపు పొంటె నపరాధుల నేరము వారినోట సా
మోక్తుల చేత ముందు వినకున్న భయోక్తులచేతఁ బిమ్మటక
వ్యక్తముఁజేసి మొక్కుబడు లందెదు తిర్పతి॥

చ. అపమతి నీకుఁ జేసెడు దురాత్ములగర్వ మడంప నెల్లమా
నవులును బూనియుండు తరుణమ్మునఁ దద్భరమేల నీకు? వా
స్తవమిది; సేనగల్గు నృపసత్తముఁ డెవ్వఁడయేని తాన శా
త్రవుల నదల్చు పూనికను దాల్చునె తిర్పతి॥

ఉ. దైవమవైన నీయెడలఁ "దప్పులు గల్గు"నటంచుఁ బల్కు బ
ల్కావలులైన వారిపయిఁ గారుణికత్వముఁ జూపఁబోకు మ
య్యా! విధిగానఁ జెప్పితిని, నాగ్రహమొందకుమయ్య! సేతకున్
సేనకులైన వారలు వచింపరె॥ తిర్పతి॥

చ. ఎఱుఁగక నీపరితాపము, సహింపక నీఘనగౌరవంబు, కా
ర్లఱచుచుఁ బత్రికావళులనంపియు నీదు సుదర్శనస్ఫుర
త్తరళగవీపరంపరకుఁ దాళక చొచ్చిరి సూర్యమండలో
పరిపథమందు దైత్యకవిపక్షులు తిర్ప॥

ఉ. దేవుని నిన్నుఁ దిట్టు దురదృష్టులులేరొకో మున్ను! దానిచే
నీ వహి తగ్గెనే? యిపు డనేకులు తావకదివ్యజంఘికా
పీవరకేశలేశమును బీఁకఁగలారె? భవత్ప్రతిష్ఠయుం
బోవుట యీజగంబు సరిపోవుట తిర్ప॥ 8

ఉ. భావమునందుఁ జంచలతఁ బాయఁగ దేవుని రాతియందు సం
భావన చేసినారు మును ప్రాజ్ఞులు, కాని నవీను లట్టి సం
భావన సేయఁజాలరఁట! భార్యయుఁ, దల్లియు నంచు భేదసం
భావన యెట్లుచేసెదరొ వారలు తిర్ప॥ 9

చ. "గురువును దైవమున్ మనకుఁ గూడ" దటంచు వచించువారికిం
దిరుపతి వేంకటేశ్వరుఁడు దేవుఁడు కాఁడు, యథార్థవస్తు త
త్పరులగువారికిన్ గలఁడు దైవము తిర్పతి వేంకటేశ్వరుం
డరమరలేక నీ వరయుమా యిది తిర్ప॥ 10

ఉ. దేశికుఁడంచు నిన్ను వినుతించెడివారిపయిం గృపారసా
వేశముఁ జూపుమయ్య! యొకవెంబరగొట్టు నఁతింపఁ డేని నీ
వాశకునిన్ సహించిన మహాత్ములు నవ్వుదు; రట్లుగాన నో
యీశుఁడ! తగ్గశిక్ష విధియింపుము తిర్ప॥ 11

చ. తెలియక నీప్రతాపము, మదిందలపోయక నీమహత్త్వముం
బలువలు తిట్ట, నాపదలు వచ్చినవేళల నీపదాబ్జముల్
గొలిచెడునట్లుచేసి కడకుఁ దరిఁజేరఁగఁదీసి వారలం
దలగొఱిగించి కొట్టు మిరుదొడలఁ దిర్ప॥ 12

చ. యశమువహించుఁ దప్తవిధి నబ్బిన నీ ఘనముదర్శిదాల్చుటం
బశువులుగూడ గోపతిసమాఖ్యవహించి చరించెడుఁ నిరం
కుశగతి సంస్కరించు నలగోవులఁ గావున నేరు నీకృపా
పశులు మహత్త్వముం గననివారలు? తిర్ప ॥ 13

ఊ. నీయభిధానముదర్శి గమనించెడుగోపతి కెవ్వఁడో సురా
పాయియొ, జారుఁడో, తులువ, పాపి, శఠాత్ముఁడు, శుంఠ మిక్కుఁద్రా
డో వ్యయఁ దలంచుఁగాక, యటువోయఁగశక్యమె ? శక్యమే నిలం
జేయుల వారి నీవు నిరసింపవె తిర్ప॥ 14

ఊ. పేరునునూరులేని పెఱవేల్పులనామము లుగ్గడించినఁ
జేరెఁడుముష్టియుం దొరకఁ జెల్లదు గాని భవద్భటుండు నీ
పేరుపఠించుచుఁ బయలువెళ్ళిన భుక్తికి లోటులేదు; నీ
పేరుమహత్త్వ మెంత వినిపింతును? దిర్ప॥ 15

ఊ. ముంగలివారు నీచరణపూజయొనర్పకయున్నఁ దావకాం
శంగొను రామకృష్ణులను సైతము పూజయొనర్పఁబోవ్రవా
రుం గలుగంగఁబోరుగద? రోయక వారినిఁగూడ నీవు నీ
బొంగు బుజానఁ బెట్టి కొనిపొమ్మిఁకఁ దిర్ప॥ 16

ఊ. నీపదముల్ భజించు నవనీతు లనేకులు దెల్వివచ్చి వా
రాపని మానిరంట! యిదియంతయు నిక్కమయేని పాప మా
పూపలు రామకృష్ణులకు బొంగుబుజంబునఁబెట్టి తోర్వయుం
జూపుచుఁ బొమ్మ నీవరుగుచోటికిఁ దిర్ప ॥ 17

చ. "పరమును మీర లందఱు నుపాసన సేయుఁ" డటంచుఁ జెప్పి, "య
ప్పరమవు నీవ" యంచనిన వ్యాసునిపై నిఁకఁగోపమేల? "యే
పరమును నీవుకా" వనుచు వాకొనువారల నొంచఁగా నిరం
తరమగుదీక్ష నెల్లఘడుఁ దాల్చును తిర్ప ॥ 18

ఉ, జ్ఞానవిహీన గోతి, యదిసైతము నీకథ వ్రాసె; నింక వి
జ్ఞానముగల్గుపూరుషులు మానుదురే? మతి గోతికన్ననుం
జ్ఞానము లేనిమర్త్యుఁడు రసాస్థలమం దెవఁడేనియున్నచో
వీనికిఁగూడ గాథ వినిపింతును దిర్వ ॥ 19

ఉ. "వ్యాసుఁడు కాలటేరుఁ"డని వాకొనుటెట్టిదొ, "రామకృష్ణు ల
భ్యాసముచేసినారు సురపానము, జారత" యంట యే ముప
న్యాసమె, "గంగిరె" ద్దని మహాత్ములు నిన్ను ను టట్టిదే; విప
ర్యాసముగాఁ దలంతు రిజడు లయ్యది తిర్వ ॥ 20

చ. కలవు రసపరివాహము, లఖండఘనాగమశృంగగౌరవం
బులుఁ గల, వద్భుతాధికవిపోషణజాతమహాఫలంబులుం
గలవని యెంచి నీకలిమి గల్పరి తిర్వతితోడ; దాని మా
ర్థ్ఖ లెఱుఁగలేక గుట్ట యనుకొందురు తిర్వ ॥ 21

ఉ. కనఁబడుఁ జిత్రధాతువులు, గన్పడు సిద్ధపదంబులుఁ, సున్న
గ్గనగణనీయవస్తువులుఁ గన్పడు, దృశ్యము లెల్లఁ దిర్వతిం
గనఁబడు బుద్ధిగల్గి సరిగా గురిగా గురుపాదసేవ సే
సిన యనఘాత్ములందఱకిఁ జిత్రము తిర్వ ॥ 22

చ. "తిరుపతిఁబట్టి నీకుఁగల తేజ" మటంచును, "నిన్నుఁబట్టియే
తిరుపతి" కంచు మూర్ఖులు పదింబదిఁ దంత్రము లెన్ని యేని యే
ర్పఱచినఁగాని మీర లవి పాటియొనర్పరు; బ్రహ్మచేత కె
వ్వరు పరితిసేయుఁగాఁ గలుగువారలు? తిర్వ ॥ 23

ఉ. "పాయియు ఉప్ప"యంచు నిను అవ్వయొనర్చు, "నీకుఁ దేజముం
బోయె" నటంచుఁ జెప్పు నెఱమూర్ఖులు తిర్వతి గ్రామసింహముం
జేయుఁగ నీకు గొప్ప మహనీయత గూర్తు; రెఱుంగరేమొ యీ
న్యాయము "రాతిభార్య పవ" లమ్మని తిర్వ ॥ 24

ఉ. ఏగిరియంచు నీవు వసియింతువో, లీలలు చూపుచుంచువో,
యూగిరి పల్లెయైన జను లంకురు తిర్వతియంచు, దానితో
యోగమె కాని యేటికి వియోగము నీకు ఘటించు? "పీడిన
భోగము లేదు నీ" కనుట మూర్ఖత, తిర్వ ॥ 25

చ. గురు వగునిన్నుఁ 'గా'వనుచుఁ గూయుటయే యొకతప్పు, దానిపై
గురువును బల్కరాని పలుకుల్ పలికించు టొకొక్కతప్పు, దు
స్తర మగుపాప మిప్పగిది సారెకుఁ జేసెడివారికోస మే
నరకము క్రొత్త దేర్పఅచినాఁడవో! తిర్వ॥ 26

చ. ఎవఁడు దశావతారముల నెత్తెనో వాఁడవు నీవ, త్వత్కథా
భవులనికాదె వ్యాసుఁడు ప్రబంధములం దల రామకృష్ణపుం
గవుల నుతించు, టీవు నొక కంటను గన్గొనుచుంటఁ బీఠికా
భవనమునం బ్రతిష్ఠ కనుపట్టుట తిర్వ॥ 27

ఉ. "దేవుఁడ" వంచు నీకు వినుతిం, బ్రణతిం బచరించువారెపో
కోవిదు, లట్టి కోవిదుల కోసమె నీవిభవంబు సర్వము
గావలె నంచుఁ గోరుదువుకాని కటా! తెగనాడఁజూతువే,
కావలులైన వార లది గానఁగ తిర్వ॥ 28

ఉ. రాజిత రాజరాజనగరంబు లనేకములంచుఁ జెంది తీ
వోజమెయింబ్రతిష్ఠ, యది యుండఁగని, మ్మటు మొన్నపొంది తీ
రాజమహేంద్రిమందిరవరమ్ముల మిన్నగు పీఠికాపురీ
రాజమహేంద్రిమందిరవరంబునఁ దిర్వ॥ 29

ఉ. ఎల్లను "నీవ యాదిపతి వీతర్రిజగంబుల" కంచు నిన్ను వే
నోళ్ల నుతింపుచుండఁగ, జనుల్ మజికొంచము "నీకు స్తోత్రమే
చెల్ల"దటంచు నిన్ను నిరసింపఁగసాగిరి, స్వామి! యేమి యీ
యుల్లరి! పెట్టపీవు చెవినైనను దిర్వ॥ 30

ఉ. కర్ణమునందుఁ బెట్ట వనికాదు సుమీ, వచియించు టింతగాఁ
బూర్ణముగాఁగ నించితివి ము; న్నడిచాలక యిప్డు తీర్థి వ్యా
కీర్ణత నొందుచుండిరి నికృష్టులు వారలు తృప్తిలేక; వి
ద్వార్ణవ! తృప్తి సేయఁదగదా? యిఁక దిర్వ॥ 31

ఉ. నేమముగోరి తిర్వతి వసించి ప్రసన్నతఁదాల్చి నేనక
స్తోమసుధర్ముంబ వగుచుఁ బిలసిల్లెడి నిన్ను రామరా
మా! మహి నేరొ దూఱుమురఁ! టంతటి మాత్రన నీదు పిక్కపై
రోమముగూడఁ బోదని దెమొఱుంగుము తిర్వ॥ 32

ఉ. కింకరులై భవత్సవ మొగిం బచరించెడి భక్తకోటి కే
కొంకును జంకులేని కఱకుందన మొక్కఁడొసంగి, వైరితా
టంకవతీమనోహరనిటాలతటాలకకుంకుమపరిభా
పంకముఁ బాపుశక్తి నిడువాఁడవు తిర్వ ॥ 33

ఉ. "పంబినవేడ్క నిక్క గొలుచు పార్థివు లజ్ఞు"లటంచు, "నీకు న
ర్థంబు లొసంగువార లపథంబునఁ బోయెడివార"లఁచు నై
చ్యంబు ఘటింతురి పాలకునియందునఁ గొందఱు "తిన్నయింటి వా
సంబులు లెక్కపెట్టు" సరసం బిది తిర్వ ॥ 34

ఉ. ఆదట గల్గి విన్మ, భవదంశసముద్భవులైన రామకృ
ష్ణాదుల కెందునైన జగమందున ముందు సపర్య చేసి యా
మీఁదను "నీవులే"వనఁగ మేకొనుదుర్మతు లుండ, రున్నచో
మోఁదరె యోగ్యులెల్లఁ బనిముట్టునఁ దిర్వతి ॥ 35

ఉ. పందలు వేలు పద్యము లవారిగ నిం బడఁ దిట్టుచుం గటా!
క్రిందును మీఁదుఁ గానక లిఖింతురు పత్రికలందుఁ గొంద; ఱీ
చందముఁజూడ వారిది దొసంగని తోఁచదు, వారికట్టి శ
క్తిం దయసేసినట్టి తమదే యది, తిర్వ ॥ 36

ఉ. "దాసులు నేసినట్టి పలుతప్పులనైన సహింతు" వంచుఁ, "బే
రోమ్రసినవాఁడవీ"వనుచు, మోరకులేగతి నిన్నుదూఱినఁ
రోసముఁజెందకుండుట "విరుద్ధమటం" చెవరేనియన్న నీ
చేసెడుకార్య మేమఱఁగఁజెల్లదు దిర్వ ॥ 37

చ. శరణము నీమనోహరయశస్సరసీరుహవైరిమూర్తికిఁ
శరణము నీమనోహరకనచ్ఛవిదంతురమూర్తికిఁ, నమ
స్కరణము నీపదాంబుజయుగంబునకుంగయిమోడ్చుచుం బుర
స్కరణము నీదుభక్తుల కొసంగెదఁ దిర్వ ॥ 38

ఉ. మంగళమయ్య నీదు మహిమంబున కాయలమేలుమంగకుఁ
మంగళమయ్య నీవు కడుమాన్యత గూర్చిన యెమ్మెలాఁడికిఁ
మంగళమయ్య నీగుడికి మంగళమయ్య భవద్భటాళికిఁ
మంగళమయ్య నీ కొకనమస్కృతి తిర్వ ॥ 39

ఈ. నేమము నీకు, నీయనుఁగుశిష్యులకుం గుశలంబు, నీదువి
ద్యామహనీయపద్ధతి కనామయ, మార్జితసర్వదిక్తట
స్తోమనిరంకుశపరిబలసుందరకీర్తిలతానతాంగికిఁ
నేమము, నీదుభక్తులకు నేమము తిర్వ ॥ 40

ఊ. పాలకుఁ డాత్మకూరునరపాలుఁడు గ్రింథమువాగ్రియఁజేసి యే
వేళను నీదునామము జపించుచు నిన్ను సదా భజించుచుఁ
గాలము వెళ్ళఁబుచ్చుచు సుఖంబుగ భోగములందుచుండెఁ; ని
న్నోలి భజింప లోప మొక టుండునె? తిర్వ ॥ 41

ఊ. "ఈవొక రాతిబొమ్మ" వని యెంతురుకాని నిజంబుగా మదిఁ
భావనసేయుచో బయట వస్తువు దీవ్యదఖండవైభవ
శ్రీవిజయస్వరూపమును జేకొని; మున్నొక పండితుండు నిఁ
* దీవరపెట్టఁగాఁ దలుపు దీయవె తిర్వ ॥ 42

ఈ. నీప్రతిబింబచిత్రము లనేకము లుండనియిండ్లు లేవు, నీ
సుప్రథితప్రబంధములు చూడనియోగ్యులు లేరు, వేల్పులఁ
బ్రథమంబు నీచరణపద్ధతికిం దల యీనివారు లే
రప్రతిమప్రభావ! జగమందునఁ దిర్వ॥

ఊ. పూచిన మావిగున్న గతిఁబొల్చెడి నీఘనవజ్రికంచుక
శ్రీ చెలువారువిగ్రహము చెల్వ గనుంగొనలేక నోటికిఁ
గోఁచినయట్లు పేర్లిడుదు భూస్తులు; వారలపాపమేమొ సం
కోచములేక చెప్పు వినఁగోరెదఁ దిర్వతి॥

ఊ. చిత్రమునందు శిల్పులు రచించిన బొమ్మలు తల్లిదండ్రులుఁ
బుత్రులు మిత్రు లంచుఁ దలపోసెదునిప్పటివారు దివ్యచా
రిత్రుని దేవు విగ్రహమురీతిగ భావనసేయలేరఁ టీ
చిత్రము వింటివే! మిగులఁ జిత్రము తిర్వతి॥

ఊ. రాజుల విగ్రహంబు గజరాజులపై నిడి యుత్సవంబులున్
బూజలు సేయు నిప్పటిజనుల్ గుడిలోఁగల వేల్పుబొమ్మకుఁ

---

*శ్లో॥ ఐశ్వర్యమదమత్తోఽసి మాం నజానాసి దుర్మతే
పరైః పరిభవే ప్రాప్తే మదధీనా తవస్థితిః॥

బూజయొనర్పరాదనుట పోలదు; గావున నెప్పుడేనియున్
బూజలు విగ్రహంబులకుఁ బోలును ది॥

ఈ. తిట్టెడినోటికేని నిను "దేవుఁడ, దేవుఁడ!" యన్న తిట్టె గ
న్పట్టును గాని వేలు గనుపట్టదు మార్గము; కాన నూరకే
పట్టిపగ్రిలాపముల్ పలుకువారల తిట్లఫలంబు వారినే
కొట్టెడు కాల మీవు కనుఁగొందువు తి॥

ఈ. ఎప్పటినుండియో భువి వహింపుచునుంటివి కీర్తి, యెందఱో
కప్పము నిచ్చువార లధికంబుగఁ దావకనామధారులై
యొప్పెడివార లెందఱో, యహో! యిటువంటివి నీయశఃప్రభల్!
'పెప్పెపె మెమ్మే'లు పెకలింతురె? తి॥ 48

ఈ. ఈవునిజంబు దేవుఁడవయేని భవన్మహిమంబు సర్వభూ
మీవలయాలయంబులను మేటితనంబు వహించెనేని చు
ర్ధీవశు లౌచు నిన్నుఁ జెడఁదిట్టినవారలమీఁదఁ జూపుమో
దేవర! తీవరంబు వెనుదీయక తిర్పతివేంకటేశ్వరా. 49

ఇట్లు, శిష్టాహానుమచ్ఛాస్త్రి.

———

చ. 'తిరుపతివేంకటేశ్వరుఁడు దేవుఁడుకాఁ'డని నీవు, 'కాదు, దే
వర' యని నేను, "లేదు, పలుబండలలో నొకబండ" యంచు నీ,
వురక యిదేటిరోఁత! మును పొక్కట నాప్తికునోరు నొక్కశం
కరుఁ; డది *"నాస్తిచే" త్తనెడి కారిక దానిఁ బఠింపు మర్భకా. 83

(త్వత్కథార్థముల్ శ్రావ్యములై విపశ్చితుల సంతస పెట్టవు)

ఈ. *ఏమన నేర్తు, నేమనిన నేమగుదొక్కొ? నృసింహభారతీ
స్వామి విపశ్చిదగ్రణియొ? జంతుసమానుఁడొ? యమ్మహాత్మునిఁ డెం

(*శ్లో॥ నాస్తిచే న్నాస్తినోహాని, రస్తిచే న్నాస్తికోహతః.)

(*శ్లో॥ శ్రీశేషశైల సునికేతన దివ్యమూర్తే, నారాయణాచ్యుత హరే నళినాయతాక్ష, లీలాకటాక్ష పరిరక్షితసర్వలోక, శ్రీవేంకటేశమమదేహి కరావలంబమ్.....శ్లో॥ తాపత్రయం హర విభో రభసాన్మరారే, సంరక్ష మాం కరుణయా సరసీరుహాక్ష, మచ్ఛిష్య మప్యనుదినం పరిరక్ష విష్ణో శ్రీవేం. ...

తే మునివంద్య నీగుణఖనిన్ వినుతించె; విపత్పరంపరా
గ్రాములొకో? "విపశ్చి" దధికారులు, కాలు లివేల పుత్రికా. 84

(ప్రాజ్ఞులు నుతింపరు)

శా. ‡భారద్వాజుఁడు మ్రొక్కె, గౌతముఁడు సంభావించె, నాకశ్యపుం
డారాధించె, యజించె నత్రియును, విశ్వామిత్రుఁ డర్చించె, స
త్కారించెన్ జమదగ్ని, తక్కుఋషియున్ గావించె జోహారు; వం
దారుల్ సప్తఋషుల్ ప్రపన్నజనమందారుం డతం డర్భకా. 85

శా. *మార్కండేయు నెఱుంగుదే మునిమణిన్; మారారిలింగార్చనో
దర్కుం డాతఁడు విగ్రహార్చకుఁడు కాలాఖిలపాశావళీ
కార్కశ్యంబు తృణీకరించె నలసత్కర్మిష్ఠుఁ డాపుణ్యసం
పర్కన్ వేంకటనేతఁ గొల్చె నలఁతుల్ వాపోవ నేమయ్యెడున్? 86

ఉ. ఉక్కునయందు సింగ మొకఁ డుద్భవ మందుట నమ్మ దేని "హా
యెక్కడ దేవుఁ డెక్క" డను ‡నెగ్గులు బొగ్గు లగుం గుమార! లే
దొక్కటికూడ దేవునకు నుండఁగ రానిప్రదేశ, మందులో
నొక్కొకచోటు ముఖ్యమను నుక్తికి ‡గీతలె సమ్మతించెడిన్. 87

ఉ. ఉక్కుననుండి, సత్కవులయుక్తులనుండి, జలమ్ము నుండి, నల్
దిక్కులనుండి, పావనుల దేహమునుండి, స్వతఃప్రభూతముల్
ఋక్కులనుండి దేవుఁడు దురీహులకై యవతార మెత్తు; దు
ర్వాక్కులె కాకయుండినఁ బురాణము లాగమపుండుకాణముల్. 88

క॥ గతిలేక తుదకు ‡"జీవ,న్మృతమత మొకఁ డాశ్రయించి మితిమీఱి దురా
గత మొడిగట్టిన నినుఁగని, క్షితి వగవని యోగ్యుఁ డొకనిఁ జెప్పంగలవే? 89

(తిర్పతి గ్రామ సింహము)

చ॥ తిరుపతి "గ్రామసింహ" మని తెల్లమ యెల్లరకున్; మకారమున్
దురుసుతనానఁ జేర్చితివి; నోరది పూర్తిగ *మూఁత వెట్టున

---

‡(సప్తర్షికృత-వేంకటేశ్వర శరణాగతి స్తోత్రము చూ.)

(* మార్కండేయ కృతవజ్రకవచము చూ.)

(‡ భగవద్గీతాదశమాధ్యాయము చూ.)

‡ శ్లో॥ య స్స్వధర్మాత్పరిభ్రష్టో వృద్ధైశ్చైవ బహిష్కృతః, స జీవన్నేవ లోకేఽస్మిన్ మృత ఇత్యభిధీయతే॥ (విష్ణుపురాణవ్యాఖ్య చూ.)

(* పకారస్యదన్త్యోష్ఠం, ఉపూపధ్మానీయానామోష్ఠౌ) (కౌముది చూ.)

కక్కర;మగుఁగాక యేమి చెడుఁ? గారుణికత్వముకల్మి వేంకటే
శ్వరగురుపాదరక్ష యది సాఁగఁగఁజేయుత నో ర్వొరింబొరిఁ. 89

ఉ. ఎందుకుఁ బ్రిలె దూర? కిఁక నేనియు నోటికి బుద్ధిఁ జెప్పికో;
మ్మండఁబు నీమొగమ్ము గనినప్పుడు చేసెడిచేత యేమొ నే
నిందు లిఖింపనేల? యది యింతకుఁ బూర్వమె నీకు స్వానుభూ
తిం దెలియంగ వచ్చు; గురుదేవవినిందకు సైఁప రెవ్వరుఁ. 90

(వేఱురీతి నెపు డీశతకార్థము)

చ. తనకపవాదలం బలికి తాండవ మాడుదుగాక యల్లఁ డా
యన; నగుచుండు "వీఁడెపఁడురా!" యని, మున్నిటులాడి *తత్పున
ర్నమున కగ్గమై శిరము సర్వము ముండిత మైనమీఁద మొ
క్కినజడు లెందఱుఁ గనఁ డకించనులఁ మనవెంకఁ డర్భకా! 91

(వందన మాచరించెదము)

ఉ. వందన మాచరించెదరె! బాగది మంచియుపాయమే; విభుం
డందికొనండు వందనము లట్టివికాని యెఱుంగఁ డేమి? యే
చందపు శీఘ్రముఁ మొగిచి సామి కెరంగుట యొప్పనో యటుల్
సందరిసించి వందనము సల్పుఁ డఘుం బిడియెల్లఁ బొల్లగుఁ. 92

(భక్తితో వెంట్రుకలే నొసంగఁ గృప వెంచెదవు)

ఉ. ఎవ్వని ‡రెండు వెండ్రుకలు కృష్ణుఁడు రాముఁడుగూడ నయ్యె న
ప్పువ్వులుకాని తండ్రికి "నమో" యనుపట్టున నెత్తినున్నయ
క్రొక్కు వ్యఱుఁగావలెఁ గనుకఁ గొండురు ముండన ముండనంబు; నీ
వివ్వివరం బెఱుంగమి నెఱే పదరం దొరకొంటి వర్భకా. 93

(బోధములేనికాల మది పోయెను)

ఉ. "బోధము లేనికాల మదిపోయె" నటంటి, వెవండు నమ్మ్మ? స
ర్వానమమైన యిక్కలికి నక్కట, బోధముగూడ నేడ! యే

(* వేంకటాచలమాహాత్మ్యము 2, 3 ఆశ్వాసములు చూ.)

(‡దేవీభాగవత చతుర్థస్కంధద్వావింశాధ్యాయము చూ.)

గాథలయందు నీతనికి ‡ గణ్యత సున్న; భవాదృశుల్ మహా
సాధువు లిక్కలిస్థితికి సర్వధనంబుచుమీ కుమారకా. 94

మ॥ కృతగుర్వంఘ్ర్యభిషేకు, లుజ్ఝితకుధీశ్రీకుల్, బుధశ్లోకు, లా
దృతిసర్వాగమవాకు, లుప్తపితృమాతృప్రీతిసంధాకు, లూ
ర్జితసత్యప్రతిభాకు, లాచరితసుశ్లైత్రికయాత్రాకు లి
ప్పతితుండొకలికిఁ విరోధులు సుమీ! భ్రష్టుల్ కడుఁ బందుగుల్. 95

శా. ఏకాలమ్మును బాపకార్యములనే యీతండు ప్రేరేచు, స్వ
ర్లోక మ్మన్నను, జన్న మన్నను, దదారూఢిఁ బ్రవర్తించువే
ఫైకదృష్టులు శిష్టులన్న నితఁ డత్యంతమ్ము ద్వేషించు, దు
ష్కాకుం డీకలి, వీనియాకృతియుఁ * బాపప్రాయ మోయర్భకా. 96

ఉ. ఆకృతిఁబట్టియే గుణము లబ్బెడి నందుఁ బెద్ద; లిట్టిభ్ర
ష్టాకృతి కెట్లు మంచిగుణ మబ్బెడి? ద్వాపర మేగె, నంత దు
ష్కాకుఁడు వీఁడు వచ్చెఁ; బసిప్రాయ మెటో చనె, బాల్య మేగు ని
ప్డీకలి కెట్లు బోధ మది యీతని కాలమునఁ జనించెడిఁ? 97

ఉ. భారతమందుఁ బేర్కొనెడిపాతకులఁ బ్రథముండు దుర్గుణ
శ్రీరమణుండు కారవకుశేశయశీతకరుండు దుర్యశ
శ్చారి ‡ సుయోధనుం డితనిసారమె యేమనుకొంటివో! యెటుల్
గూరు సుబోధ మిక్కలికిఁ? గొండొకవృద్ధి ఘటిల్లు నియ్యెడఁ. 98

చ. కలికలుషం బెఱుంగనియకాలపునెఱ్ఱు లబోధముఁ బదిం
దలఁతుర బోధ మంచు; విబుధపరివరుల్ జడబుద్ధులైన య
య్యలఁతులఁ జూచి 'యక్కటక్కటా! కలిగానికి లోఁగి వీరు త
ప్పల కెర యైరిగా!' యనుచుఁ బొక్కుదు రెమియుఁ జేయ నేరమిఁ. 99

ఉ. వీనియనంతరమ్మునఁ బ్రవేశమగుఁ † యుగరాజు వానిలోఁ
దానెగడుఁ సుబోధము; కృతజ్ఞు లెఱుంగుదు రీరహస్య, మా

(‡విష్ణు పురాణ షష్ఠాంశము చూ.)
(* శ్రీనాథనైషధ సప్తమాశ్వాసము కలివర్ణనము చూ.)
(‡ శ్లో॥ దుర్యోధనః కలేరంశః) (దేవీభా ర స్క-o, ౩౩ అ, చూ)
(† విష్ణుపురాణ చతుర్థాంశము చూ)

శ్రీనిధి మున్ను మిన్నయుఁ బ్రసిద్ధుఁడునయ్యు నొకంట నిప్పు డే
మేనియుఁగాక యుక్తసమయేక్షణతత్పరతక్ వసించెడిక్. 100

చ. కనుకఁ గలిక్ బ్రబోధ మది కల్గమి నిక్కువ; మీవు పూర్వపు
న్మనులమతంబు రోసితివి, ముగ్ధుఁడ వైతి వటంచుఁ దేలె; ము
గ్ధుని కొనరింపరాని దొకకూర్మిత యుండునె? యమ్మఁ దిట్టు, దే
వునిఁ జెడఁదిట్టు, దేశికునిఁ బూర్తిగఁ దిట్టెడిఁ, దిట్టుఁ దండ్రినిక్. 101

మ. కలిదోషం బిది, దైవసృష్టి నతఁ డొక్కఁ; డాతఁడేనిక్ జడా
త్ములయుం దాఁడెడునట్లు పండితులయందుం దాండవంబాడఁ, డీ
యలఁతిక్ వారలు లెక్కసేయరు; మహాచారపారంపరీ
స్థలదాచారులు వానిదాసులయి చక్కక్ బోదు రాచక్కికిక్. 102

మ. కలి సంపూర్తిగ నైనచే లరుగె, సాంకర్య మ్మొటుక్ దప్ప, ది
వ్విలయమ్మందును * నిశ్చలాత్మలకు దుర్విజ్ఞానముల్ ప్రుట్ట, వి
ప్పలు కావ్యాసమహర్షి దేసుమి! వృథాపాగల్భ్యశోరంధరీ
కులకో, సర్వయుగమ్మ లొక్కటియె సంకోచమ్మ లే దబ్బకా.

సీ. అకులీనుఁడగువాని నాశ్రయింపంగ విద్వజ్జనంబెపు డపత్రప వహించు
హద్దు మీఱిన తనయానుజాపుల వృద్ధి కెపుడు శిష్టకులమ్మ లిచ్చ రోయు
స్త్రీపునఃపరిణయవ్యాపార మెపుడు నీచాతినీచమ్మ్ము గా నరయు జగము
ఎపుడు కృతఘ్నుమో మీక్షించి విజ్ఞు లంబూకృతిపర్యవణతాముఖరులౌదు

తే. గీ. రది సుమీ కుట్ట! బోధమున్నట్టికాల,
మది గతించి యెన్నే నేఁడులయ్యె; నెలుక
చాలని భవాదృశులకు నిక్కాల మకట!
బోధమగలట్టి కాలమై పొలుపుమీఱె.

ఉ. బోధములేనికాల మది పోవుట చేతనె సూ! వితంతుబిం
బాధరలన్ వరించు సుగుణాఢ్యులు, వారల మన్ననేర్చిరకుల్,
శీధురతుల్, గుణారతులు, శిష్టజనేతరు, లెంచు విగ్రహా
రాధకదూషకుల్ ధరఁ బరంగిరి, మున్నిటు లుండ నేర్చిరే! 105

(*దేవీభాగవత షష్ఠస్కంధము చూ.)

వ. తొలి ధనాఢ్యులకెల్లఁ దలలోనివాల్కులై యెందు నాస్తికులు పెంపొందిరెలమి
మును ధనం బిడువారు ధనదాతలెల్లఁ "గళ్యాణంబు విధవానుయాయి" కన్న
బ్రహ్మవిద్వేషసంబంధమాత్రమున ముక్తజనులెల్ల మొక్కి రెవ్వనికి నేని
అంత్యజాచార్యమతావలంబనమును వెనుకటివారు గైకొనిరి తలఁచు

గీ. ఇప్పుడును నట్టి యుత్సాహ మెల్లయెడల
వ్యాప్తిఁజెందెఁ జెందుచునుండె వ్యాప్తిఁజెందఁ
గలదు; సరిపెట్టుకొంద మిక్కలుప మిట్లు;
కాక శోకించి చేసెడికార్య మేమి. 106

(వేఱురీతి... నీదుభోగముల్ ... నమ్రత... వహింపఁగ)

చ. తిరుపతి భోగి, యగ్గిరిని దీప్తినెసంగెడిసామి భోగి, నీ
వరయక భోగముల్ గినిసి యాడఁ దొడంగితి "వేఱురీతి" నీ
*దురిత మడంగు శంకరునితో యజనేత్ర స్మరింపు మాపె పా
దరజము శ్రీవిరాజితము ధన్యునిఁజేసినఁ జేయు నిన్నిఁకన్. 107

ఉ. బ్రహ్మమతంబు నిప్పటికిఁ బట్టితి, నాకడ నున్న యప్పు డ
య్యమ్మ ప్రసాదమే గతి యథార్థము సెప్పుము? యాపెయాలయ
మ్మిమ్ముగ నుండి మంత్రిజప మేగతిఁ జేసితి విట్టినీవు? మొ
త్తమ్మున నిన్నుఁ బోలెడుకృతఘ్నుఁడు లేఁడు సుమీ జగమ్మునన్. 108

ఉ. భోగము, భోగి, భోగినులు వొల్చెడి శంకరు నర్ధమూర్తి, యా
భాగిని మందభాగి నిను భక్తునిగాఁ దలపోసి సత్కలా
భోగిని గాన జ్ఞానలవభోగినిగానొనరించె. నిప్పుడే
లాగున దూష్యమయ్యెను శిలాప్రతిమార్చన మోహమారకా. 109

మ. భవితవ్యంబు నెఱుంగ నేరవు, భవత్పాపోదయం బిట్లు పం
డవలెం గావున వేంకటేశ గురుఁడన్నా! * భోగినీరాగివై
భువి నెందున్ వినుతింపఁగాఁ బడెడిఁ దప్పంగూఁతలం గూయుకా
కవి కీలాటిమహారహస్యము లెఱుంగన్ శక్యమె ట్లయ్యెడిన్. 110

(* దేవీభాగవత షష్ఠస్కందము చూ.)

(‡వేంకటాచల మాహాత్మ్యము, ౧ అ, చూ.)

మ. దురితం బీ వొడిఁగట్టినప్పుడు భవద్ద్రోహమ్ము సర్వమ్ము సే
నెఱుఁగం జాలిన యంతవట్టు నొడువన్ హేయమ్ముగాఁ జూడ రె
వ్వరు; నల్లైనఁ గృతఘ్నతాఘ మొకఁడే వాక్రుత్తు, నన్యాఘమో?
‡ పరకీయానననేయ, మూరక వృథాభారమ్ము నాకేటికిన్? 111

చ. *గురుపితృమాతృదేవులతగుల్ వివరింపఁగ రాదు, భోగముల్
తిరుపతివేంకటేశ్వరుఁడు తేలనివాఁ డని కాదు, దాన నీ
గురుతకు భంగమేమి? యిదికొంటెతనంపుఁబ్రసంగ; "మేల కొ
బ్బరితరు వెక్కె" దన్నఁ "దృణభారముకోస" మటందువే సుతా? 112

చ. "తిరుపతివెంకటేశగురుదేవుఁడు 'భోగి' యటన్నఁ దప్పా? 'చి
త్తర మలవాఁడు దేవయ కృతఘ్నుఁ' డటన్నది తప్పా? సుంత నీ
వరయఁగలేకపోతి"వని యాడుదు రీకవనమ్ము చూచి; త
త్తఱపడినాఁడ వెయ్యదియు దారి గనంబడకో యమాయికా. 113

(నీపదములేభజియించెడివారుగూడ...మున్నటివలె నిన్నుఁగొల్వరు)

చ. "'తిరుపతి వేంకటేశ్వరుఁడు దేవుఁడు మ, న్నిపు డట్లుకాఁడు కొ
ల్వరు పలుమంది' యన్నదియె లాఘవమో? 'కృతముం దలంపఁ డ
మ్మెఱి' కన లాఘవంబొ? కనఁ బోఁడితఁ" డందురు లోకు; లెంత త
త్తఱపడినాఁడ వెయ్యదియు దారి గనంబడ కోయమాయికా. 114

క. "దురితము లెన్ని కృతఘ్నత, సరివచ్చెడి? దానిఁ జెంచసాఁగె నితఁడు వేఁ
దుఱువాఁ" డందురు సుమి! త, త్తఱపడితివి దారియొండు దగులక పుత్రా.

క. తిరుపతివెంకనభోగము, లెఱిఁగించితి యాశము సురిఁగె నే? యింతట, నె
వ్వరొ తక్కఁ గీర్తిపరుఁడం, దొరకరె తాదృశులు విబుధ ధూర్వహులెందున్.

చ. ఇదిగద, నీవు ప్రిల్లదము లెన్ని పఠించినఁ దేలు సార? మీ
చదువునఁ గ్రొత్తగాఁ జెడు యాశమ్మది లేశము లేద; చాఁపరై,

---

‡ శా. చెల్లారెడ్డికిఁ దీసికట్టయితిమా-చీ? మాట లింకేటికిన్ (ఈపద్యపాద మెవరికవిత్వమో, దీని ప్రసక్తికిం గలసంగతి సందర్భము లెట్టివో మా శిష్యులు వెం॥ రా॥ లే చెప్పవలయును గాన పలయువారు వారివలన నెఱుఁగఁదగు.)

*శ్లో. భవానీశంకరాదీనాం పిత్రోర్వా కేళివర్ణనమ్, (ఇత్యాదినిషేధస్తు వదలంకార శేఖరాద్యాలంకారికగ్రంథేషు ద్రష్టవ్యః.)

చదరయి నిల్చి యిప్పటికిఁ జాల దినమ్ములు వోవుదెంచె; ని
య్యది గని యౌర్వలేని జడు లంతయునుండిన నెంతయేడ్తురో! 117

ఈ. కావున నున్నకీరితికె కావలె బోలెఁదు చోటు, నీవు నిం
దేవిధినేనిఁ గొంత గొను మిఁగలఁ డాతఁడు; నీకొసంగఁగా
నావల నిల్చినట్టిదియె యాతనికిఁ సరి పోవు; మాసియే
పోవునొ? పోవనీ, యశమపో' గడుఁ గాతీయ హేతు వర్భకా. 118

క. *తఱుఁగు నిఁకఁగీర్తి యనుకొని, పొరిఁబొరి లిఖియించి తీవు బూతులు; దానం
బెరిఁగెడినని భయపడు నతఁ, డరసితివే హేతు? వర్భకా! యిప్పట్లఁ.

చ. మును హరిశాస్త్రిగారి నొకమోఱికు, నీవల వేంకటేశ్వరుఁ
గనలి యవాచ్యముల్ గిలుకుకైవడి, నేవియొ ప్రేల దానికా
యన "జగమింత యుండ ననునాయలఘుం డటు దూఱుటే సుమీ
ఘనతకు నొప్పికొంట" యని కైకొనె మోదము నాఁగవింటివే. 120

సీ. భోగినీరతుఁడయ్య, భోగినీరతుఁడయ్యు భోగినీరతుఁడె యప్పుణ్యమూర్తి
విభ్రమద్గతియయ్య, విభ్రమద్గతియయ్యు విభ్రమద్గతియె యవ్విశ్వమూర్తి
అచలానుగతుఁడయ్య, నచలానుగతుఁడయ్యు నచలానుగతుఁడెయయ్యచలమూర్తి
శృఙ్గసఙ్గతుఁడయ్య, శృఙ్గసఙ్గతుఁడయ్యు శృఙ్గసఙ్గతుఁడె యాజిష్ణుమూర్తి

తే. గీ. సానుగతుఁడయ్యు, నతఁడు దాసానుగతుఁడె
వేశపరుఁడయ్యు, నాతఁ డావేశపరుఁడె
భీరహితుఁడయ్యు నాతఁ డాభీరహితుఁడె
ఏమెఱుఁగు దీనఁ గలభావ మెడ్డెజనుఁడు. 121

(మాసె భవత్ప్రతిష్ఠ యిదె మాయుచునున్నది మాసిపోవు)

చ. అటిమునె నేవియో గిలికి యంతన "దేవశముండఁ బో దిఁకఁ
దిరుపతి" నంచు నెంచు భవదీయవివేకము "వార్ధి దోయిటఁ
బురపురఁ దోడి లోఁగె" నని పొంగెడివానివిధమ్ము దెల్పె; సం
బరపడు, మేల నీముదము సల్పన సేయవలెఁ? గుమారకా! 122

---

* శ్లో॥ భాగ్యవన్తం ప్రసూయేథా, మాశూరం మాచపండితం, శూరాశ్చకృత
విద్యాశ్చ మమపుత్రావనంగతాఃఁ' (ఇతి డాక్తిపదీం ప్రతికుంత్యా లిఖితం)

ఉ. మాయును సూర్యుఁడుఁ, శశియు, మాయుఁ జరాచరజంతుజాలముల్,
మాయును భూమియుఁ, దివియు, మాయును సప్తకులాచలమ్ములుఁ;
మాయని వస్తువేది ? వినుమాయది, తిర్పతివేంకటేశ్వర
శ్రీయుఁ బ్రతిష్ఠయుఁ మిగులఁ జేవకుఁ దావయి పొల్చు నెప్పుడుఁ.

గీ. జగమఖిల మప్పుడిప్పుడవశమున మునుఁగు
నయ్యదనఁగూడ నచలమై యలరు శేష
* శయ్యపైఁ బొల్చు వేంకటేశ్వరుపర్వతిష్ఠ;
దాని మాయింప నొకరికిఁ దరమె పుత్రి! 124

(ఊరక లేనిపోనికా ర్లంద్రు భవద్గుణం బెఱుఁగ నట్టిరు)

ఉ. "కొందఱు తద్గుణం బెఱుక గూరక యూఁగక లేనిపోని కా
ర్లందు" రటం చెఱుంగుదువ; యంతయొ యింతయొ గాక పూర్తిగా
నెందుకు సర్వముఁ దెలిసి యేవపుఁగావలము ల్లిఖించి గో
సందెదవో ? యెఱుంగ నకటా ! వికటంబులు నీపర్విచారముల్. 125

(నిక్కము వల్క సెపింతు వంచు)

చ. అతఁడు "శపించు" నంచెఱుఁగు; దట్లగుటే ధుర్వి మేని మూఁడుమ
ర్గతియు నెఱుంగు; దేమనుచుఁ గాఱులు నూఱెదొ, పెంకెకొయ్యవై !
యతని దయార్ద్రిభావమకదా ? నిను నింతకుఁ దెచ్చె; నింక స
ద్గతి యిహమందు చేఱొకటఁ గల్గుట కేలెరువోయి, పుత్రికా ? 126

మ. గురువిద్వేషమె త్రోవయో ? యసృతవాక్కూ ర్కిరత్వమే తోర్వియో ?
తిరుపత్యద్రిపతిపర్కృష్టతరవిద్వేషిత్వమే తోర్వియో ?
చిరసంరూఢము వేదవిస్మృతము 'నిస్సీ' యంటయే త్రోవయో ?
పరమార్థమ్మున కేది చూచుకొని డంబాల్ గొట్టెదోయీ, సుతా ! 127

(తులువా తులువా యని నీవు...పలెక్కద వన్యుల నాపహించి)

మ. ఎవరో నీదగుతుల్వ చెయ్వులకు నెంతే లోనఁ జింతించి నీ
యవివేకమ్మును గోసి 'తుల్వ' యని ని న్నామంత్రితుఁ జేయ, వా
రిపచోధోరణి వేంకటేశ్వరుఁడు ప్రేరేపించిన ట్లొంచెదే
సువివేకీ? యతఁ డేమి సేయునుర ! నీశుంభత్వపర్యాప్తికిఁ ? 128

(* దేవీభాగవతం 3 వ స్కంధము చూ.)

ఈ. తా నొనరించుకర్మ మది తన్ను ఘటించి కలంచుపట్ల న
జ్ఞాని యటేచుమీ, పృథగఁ జాల దురుక్తులు వల్క దేవు; సు
జ్ఞానియొ కర్మముం దలఁచి, కష్టము నెట్టులొ సైఁచి, వచ్చుజ
న్మానకుఁ గూడఁబెట్టుకొనఁగా గమకించు సుకర్మపుంజముల్. 129

(ముట్టిచెంబుంగొని...బొంగు బుజానవేసికొనిపోదురు)

ఉ. "బొంగు బుజాన వైచికొని పోయినఁ" బోదురుగాక, "ముట్టిచెం
బుం గొనిపెట్టు" మంచడుగఁ బోయినఁ బోదురుగాక, "గంగిరె
ద్దుం గొని దేవుఁ డంచుఁ బలుతోర్పులఁ బోదురు"గాక; దేవనిం
దం, గురునింద సేయరుగద ! యలవారల కేల యల్గెదో ? 130

ఉ. శక్తుఁడవేని దేవగురుసంస్మరణం దిగఁదార్చి, ♦ పై నిక్క
ష్టోక్తులు పేర్చి దుర్మదులపల్లములం బగులింపు, ధర్మశా
స్త్రోక్తులు సమ్మతించు నిది; యూరక తీరికకర్మ నేటి య
వ్యక్తత, బక్కదాసరుల కల్గెదు నీసరులేమి కైసరా? 131

(బొంగుబుజాన వైచుకొని పొమ్మిరఁక దిర్పతివేంకటేశ్వరా)

ఉ. "బొంగు బుజాన వైచుకొని" పోఁడు; వరాంగముమీఁద నెక్కి మా
ర్దంగికరావ ముప్పతిల "దద్ద దదిందక దద్దదోం దదోం
దొంగిణతక్క తక్క" యని తొల్లిటి కాళియమర్దనంబు జ
ప్తిం గొలుపుంజుమీ, తుదకు వేంకటనేతపదారవిందముల్. 132

(మాసినమూవపేరుగళమండనము...నీవేసముసూడ నెవ్వరికివేడుక)

ఉ. దాసునివాసికిఁ సరిగ దైవము తత్తదుపాధిరూపముల్
భాసిలఁ జేయు; నీకు నగపట్టెను దేవునిగీర్వ నక్కటా !
"మాసినమూవపేరు"; కనుమాయని వజ్రపుజోడు గల్గు శ్రీ
వాసుఁడు నీకుఁ గన్పడఁడు వాస్తవరూపముతోడఁ బుత్రికా. 133

ఉ. స్వామి ధరించు * వజ్రికవచమ్మ నెఱుంగుదె ? యెన్నికోటు లా
నో ? మహిపాలుఁ డెవ్వఁ డిడెనో ? యటువంటి వివేకులెల్లరుఁ
బామరులా ? దురుద్యములపద్ధతుల న్నెగడింప సొమ్మ్మ వ
మ్మామరియాద కొప్పెడి ధరాధిపతుల్ సువివేకులా సుతా ? 134

(♦ సాఁగంచోత్తరఖండము చూ.)

(* వేంకటాచలమహాత్మ్యము 5 ఆ, చూ)

(శౌర్యము లేనివాఁడుగద శంకరుఁడు)

ఉ. ఈశునకమ్మ కృష్ణుఁడయి యీశుఁడు పూ స్త్రీతయం బటుల్ పొరి
న్నాశము నేసినాఁ డనుట నమ్మెడిచో నెటు "శౌర్యహీనుఁ"డం
రాశికి రానిమాట జనరంజక మా? మదిలోన నర్ధనా
రీశుని బెట్టి వ్రాసితివొ యీనుడి; దానఁ గవిత్వభంగ మా. 135

ఉ. "శౌర్యము లేనివాఁడుగద? శంకరుఁ" డంచొకబొంకు బొంకి, తే
యార్యులు విశ్వసింతు? "నిటలాక్షుఁడు శూరుఁడు గాఁ" డటన్న; నీ
ధైర్యమదేమి? దేవగురుతత్త్వముపట్టునఁగూడ బొంకులన్
గార్య మకార్యముల్ మఱచి క్రక్కెద, వెక్కడిపాప మక్కటా! 136

(నిం దిరుపతివేంకటేశుఁ డనఁ దీరదు తిర్పతివేంకటేశ్వరా)

చ. "తిరుపతివేంకటేశుఁ డనఁ దీర" దటం చొకవాకు డొక్కఁ, బై
"దిరుపతివేంకటేశ" యని దీర్ఘము నేమని తీసితో యి? యే
మతితొ? విడంబమో? యది ప్రమోదమె? హాస్యమె? తప్పుమాపికో
నతిముదఁ బాచితమ్మగఁ దదాహ్వయముల్ స్మరియించుటో సుతా! 137

(దాసరుల్ తిరిపము నెత్తువేళ నినుఁ దెల్పఁగ)

చ. తిరిపము నెత్తువార లొకతిర్పతివేంకటదేవుమాత్రమే
స్మరణ యొనర్పఁ; రొక్కొక రుమారమణుల్, మతి రాముఁ, గృష్ణు సం
స్మరణ యొనర్తు; రేటి కివి సాఁగనికల్పన? లింతమాత్రమే
వరదుఁడు వేంకటేశ్వరుఁడు వైభవశూన్యుఁ డెటుల్ కుమారకా? 138

ఉ. ఎంచి కనంగ లేదుకద? యెన్నఁడు నర్భక! * నారయప్పరా
పంచను "స్వామిసన్నిధి" యటంచును 'బైటె' యటంచుఁ దంబురా
గొం చరుదెంచుభిక్షుకులఁ, గొండొక చేని స్మరింపరేమి? యు
య్యంచితువాసి గాసిలుట కానొకొ? మానము లిట్టిగానముల్. 139

హిందూస్థానీ కీర్తన.

* అప్పారావు, దునియామే, నైరాజా, అప్పారావు స్వామిసన్నిధి బైటె, అప్పారావు వైకుంఠమే గై రాజా. అప్పారావు కాశిమేయినుకటిచే॥ పల్ల॥ ఖానే లడ్డూ దియా, పీనే తంబుల్ దియా, హాత్మే లకిడీ దియా, సోనే కంబల్ దియా, దునియామే నై రాజా, అప్పారావు। ౧॥ పీనేలోక్కు రాజా,

ఉ. ఎవ్వనిపేరు చెప్పికొన నించుక ముష్టియుఁగూడఁ బుట్టి దా
గవ్వ నెవండు పాడుఁ? దిగ్విజగమ్ములు మోసినవానిఁ దక్క; నీ
నవ్వున కగ్గమేమి? యలనారయభూరమణుం డలంతియే ?
యెవ్వరు నీకుఁ జెప్పఁ గల? రేవియొ పేగొలెదు తోఁచినట్లుగన్. 139

చ. అతని చరిత్రమున్ వినిన, నానృపుఁబాడిన, నావదాన్య దా
తృతకు నమస్కరించినఁ, దదీయయశమ్ము పఠించు భిక్షుక
ప్రతతిపదస్ఫురద్విజము ఫాలమునన్ ధరియించినన్ భవ
త్కృతము కృతఘ్న తాభర మెగిన్ శమియించు,నటుల్ పొనర్పుమా.140

హుక్కా దియా రాజా, గుడ్డుడ్ దియా రాజా, చిల్మదియారాజా, గంజాయి దియా రాజా, చిట్టా దియా రాజా, దునియామే నై రాజా, అప్పారావు॥ ఎ॥ బైట్నె చెత్తర్ దియా, సోనేత్నత్తర్ దియా, యేలూక్నే, యేక్ బడా సత్తర్ దియా,దునియామేనైరాజా,అప్పారావు॥3.i దూక్నే ఛతీదియా, పాంకు జూతీ దియా, సిక్కా టోపీ దియా, ఛడ్నె ఘూడీ దియా, దునియామే నైరాజా, అప్పారావు॥ ర॥ రోటీ ఖానేలోక్కు, రోటీ దియా రాజా, ఘూ తీనేలోక్కు, ఘూ, ద్దియా రాజా, దునియామే నైరాజా॥ ఏ॥ బామక్‌లోక్కు రాజా, ఏక్ సత్తర్ దియా, అన్లా దియా రాజా, బైగక్ దియారాజా, డాల్, దియా రాజా, ఘై, దియా రాజా, ఘీ, దియా రాజా, నమ్మక్ దియా రాజా, దుని యామే నై రాజా, అప్పారావు॥ ఒ॥ కాశీరోట్టుదియా, జగన్నాద్‌రోట్టుదియా, మదరాస్‌రోట్టుదియా, పర్యాగ్‌రోట్టుదియా, గయారోట్టుదియా, దునియామే నైరాజా. అప్పారావు స్వామిసన్నిధిబైటే॥ ఔ॥.....శ్రీ.శ్రీ.శ్రీ.

(షరా:—ఈ మహాపురుషుని పుణ్యకార్యముల నిదేరీతిని బైరాగులుగూడ గానము చేయుచుందురు. ఇయ్యనఘుఁడు సాక్షాద్భగవద్భక్తుఁడై జనులపాలిటికి భగవంతుఁడేయై యుక్తాయుక్తవిచక్షణత నెఱిఁగిన దాతయై నెగడెనఁటె? ఈతని యుక్త దాతృత్వమునుగూర్చి యొకమహాకావ్యము వ్రాసినఁగాని యింతతోఁజేలు నదికాదు. భస్మాహుతిపాత్రియముగ సొమ్ము వమ్మొనరించునేఁటిదాతల కనేకుల కీయనఘుని చరిత్రను నీతిగఱిఁపఁగలదని యెంచి కొలఁది దినములలో నీధర్మప్ప రాయల పుణ్యచరిత్రమును వ్రాయనెంచి యిప్పటికి గ్రంథవిస్తరభీతిచే నింతతో విరమించుచున్నాము.)

(తిరుపతి వీడి వేఱొకప్రదేశముఁ జేరితివేని నీ, పరపతి యెంత యున్నదియొ
పైఁబడుఁ దిర్పతి వేంకటేశ్వరా)

చ. తిరుపతి వీడి వేఱొకపరిదేశముఁ జేరిన వేంకటేశుఁ డే
పరపతి నుండెనో యెఱుఁగు వాఁచ జనించిన దేమి? చూడుమా
* కురుపతిపర్వత మ్మరిగి కొండొక యచ్చటనున్న వేంకటే
శ్వరు; మది సందియం బుడుగు, సంశయముండుట నష్టి పుత్రికా! 141

చ. కురుపతిపర్వతంబు గనుఁగొం టెటు లందువొ? యాత్మ కూర్పరిభున్
బరిచితుఁ జేసికొ, మ్మతని పట్టణసీమకు నుత్తరమ్మునన్
బరఁగెడు నాగిరీంద్రి, మట భాసిలు వేంకటనేత, వానిన
న్నరపతి యింటివేలుపుగ నమ్మి భజించు ననేక భంగులన్. 142

శా. దేవబ్రాహ్మణభక్తిపోరి పచటిపృథ్వీనాథుఁ, డెంతేని స
ద్భావుం, డాగమదేవదేశికులనందన్ జేయునవ్వారిఁ గ
న్నో వాంఛింపఁ డెఱుంగఁ జెప్పితిని నీకున్; వైష్ణవగ్రామణీ
సేవాతత్పరుఁ డానృపాలుఁ గన జేజే జూచినట్లుండెడిన్. 143

మ. సిరిఁ జెన్నారుమొగమ్మునన్ దిరుమణిన్ శ్రీచూర్ణముం బూని, శ్రీ
హరినామమ్ము జపించి, సాపసి, యథార్హాలంకృతుల్ దాల్చి, భా
స్వరవిద్వత్కవిగాయకు ల్గొలువ నాస్థానమ్మునన్ బొల్చిన
న్నరనాథున్ గనుఁగొన్న దేవగురునిందాపాపముల్ రూపఱున్. 144

చ. చేయఁ డపాత్రదానములు, చేయఁ డనర్హనమస్కృతుల్, మతిం
జేయఁ డనై దికార్చనలు, చేయఁ డవిద్వదుదారసత్కృతుల్;
శ్రీయు యశంబు దాత్మతయుఁ జేవయుఁ బొల్చెడివాఁడు, సత్కవి
ధ్యేయుఁ డతండు, పండితవిధేయుఁ, డహోయుఁ డెఱుంగఁ జెప్పితిన్. 145

ఉ. ఏగితివేని నీదుమత మెట్టిదొ కన్గొని, నీకుఁ గల్గువి
ద్యాగరిమమ్ము తేల్చి, యుచితం బగుసత్కృతిఁ జేసి, మీఁద న
య్యాగమవేద్యుఁ డున్నగిరి కంపు సహాయుల నిచ్చి; యూరకే
వాఁగుటె కాని నీ వెటకు వారక పోవఁగ లే వెఱుంగుదున్. 146

---

* (ఆంధ్రీకృత శ్రీనివాసవిలాసము ౧, ఆ, చూ.)

మ. అసహాయమ్మగఁ బోకు; మేగునెడ నయ్యాదీంద్రమం దెందు *వ్యా
ఘ్రిసమాజమ్ములు "గాండ్రు గాండ్రు" మనుచుం గర్జిల్లు నందెందు బ్ర
హ్మసమాజంబులు నేసమాజములు నేమం బీయ; వీదోసముల్
పసి గట్టం గల వామెకంబు లచటన్ భద్రంబు సూ పుత్రికా. 147

ఊ, భక్తు లనేకు లయ్యెడకు వచ్చుచుఁబోవుచు నుండ్రు; వారిపై
రక్తిగ నుండు నంట యవి; బ్రహ్మసమాజము భక్తదూరమా
రిక్తమతమ్ము గానఁ జెలరేఁగఁగ వచ్చ నటించు నెంచి సు
వ్యక్తముఁ జేసితిన్ దగినయట్లటకుం జని చూడు వెంకనన్. 148

శ. కురుమతియని కుర్మతియని, గురుమూర్తియునాఁగ మతియుఁ గుర్మూర్తియనన్
బరఁగెడిగిరి యది; యచటం గురుమూర్తియె నీకుఁదోఁచు గురువిభపముతో.

చ. "తిరుపతి, వేంకటేశ్వరుని తేజమునన్ యశ మందె" నంచు ము
న్నటిముటి వ్రాసి; తిప్పు డిటు లందుకు భిన్నము గాఁగ వ్రాసి; తే
మతితివొ? బుద్ధి కీడ్వడెనొ? "మాదిగమంచపుఁ" గుక్కయో? యెదో
యెఱుఁగఁగ రాదు; సంకరము లీవు లిఖించునుడుల్ కుమారకా! 150

చ. తిరుపతివేంకటేశ్వరుల తీ రది యర్భక! చందనద్రవ
స్ఫురణము భాస్వదాతపవిభూతి జ్వలజ్జ్వలనపరిభాస్ఫురం
ధరమును గా నెఱుంగుదురు తజ్జులు; మోజుకులో, యెటేనియుం
దిరిగెడి వారినాలుకలు తెల్లను గావు సుమీ కుమారకా. 151

ఊ. అంబ నెఱుంగుదే? మహిషునాగడ మాఁగినతల్లి, యాపెసిం
గంబు నెఱుంగుదే? దితిజగర్వము ఖర్వ మొనర్చి పేర్చె; నా
యంబయు సింగముల్ విడిగ నాకృతులన్ ధృతి మాలి యున్నె? యీ
వెంబరగొట్టుపోఁడుముల వేడబము ల్లిఖియింతు వేటికో. 152

(కాసుల పూరుషోత్తముఁడు... శిరికకుళాంధ్రిదేవుపైఁ జేసినయట్లు మేమును
రచించితి మీశతకార్థము)

ఊ. కాసుల పూరుషోత్తముఁడు గట్టిన పద్దెము లెల్ల భక్తి కా
వాసము; లీవుగట్టినవి బ్రహ్మసమాజసమాశ్రయత్వపుం

---

*వ్యాఘ్రిసమజ ఇతితుయుక్తం, తథాఽపీదం కేవలస్వార్థమాత్రితత్పరత
యానపరిస్తతఇతి కృత్వాసమాజఇత్యేవ ప్రయుక్తమితి తు రహస్యమ్

దోసము జెల్లఁగ్రిక్కుటను దుండగపుం జెడుగంప, లద్దిరా
కాసులత్రోవ కూసులగు కాసుల కూరక దేవుఁ డిట్టెడే. 153

ఉ. కాసుల పూరుషోత్తముఁడు గట్టిన పద్దెములందు రామునిక
రోసెను, గృష్ణురోసె, మతి ‡ రోయఁడ తిర్పతి వేంకటేశు; నీ
యీసునకుఁ సహాయఁ డతఁ డెట్లగు? వారల నీ వభేదముఁ
జేసెదొ? నీదురుక్తు లవి నీదుశిరస్థలి నెక్కితొక్కిడిక. 154

ఉ. "దేవునిఁ డిట్ట రా" దనియె తెల్పుదునో? "గురుఁ డిట్ట రా" దటం
చే వినిపింతునో? వృథయె యీయుపదేశము లెల్ల నెంతదు
ర్భావుఁడు గూడ నీపను లపాత్రము లంచు నెఱుంగు; నట్టిచో
నే పచియింప నేల? ఫల మెయ్యది కోరి యిటుల్ వొనర్చెదో. 155

ఉ. "నెట్టికి నేదియో ఫలము చేకుఱఁ బోలు" నటన్న సామెతం
బట్టితినా? యధఃపతనభాగ్యము తప్పద; పట్టకుంటినా?
తిట్టెద వింతకన్న; నిను దేవుఁడె యిందుకుఁ బుట్టఁ జేసె; నే
నెట్టులు బాగుసేయఁ గల? నేమయినఁ వచియించుచుండెదఁ. 156

(వివరించెద మింతకుమించి నీయపఖ్యాతిని దక్కఁ సామిశతకంబున)

ఉ. ఇంతకు మించి తిట్టఁగలవేమి! యదెట్టిదొ యింక నొక్కమా
ర్గొం తది విప్పుమా! భవదకుంఠితనీచతరప్రసంగవా
గ్గంకురతామ్రభగ్నతరకాంతహృదంతరసామనస్యవ
త్సంతతులే భవద్ధృదయసౌకరిసాకిరులై చెలంగుతఁ. 157

ఉ. ఈవఱకే "యపాతుర్రి" లని యెల్లరు ♦ మీనుడి యెత్తికొంచు ని
క్షేపనముల్ పొనర్చగతి చేకుఱె నాఁగద? యింతకన్న దు

---

‡సీ. అప్పనంబులు గొను నఖిలదిగ్మండలేశ్వరులచే వేంకటాచలనివాసుఁ
డరుదుగా నఱువదా అవసరంబుల మహాభోగంబుగొను నీలభూధ్రవరుఁడు
పానకంబాలుసాబాలు భక్తులకిచ్చి యెసఁగును మంగళాదీశ్వరుండు
పట్టికొలందియై పూతగాఁగొను మంచిగంధంబు సింహనగపర్వభుండు

తే. గీ. సాటిసాములరీతి నిచ్చోట నీవు
మూర్తిమత్త్వంబుఁ జూపక కీర్తిగలదె. చిత్ర॥

♦ (1) "ఈమధ్యను జూక, జూలై, కవిత, సంచికలో మరల తిరుపతి వేంకటేశ్వరనిండలు గన్పట్టినవనిప్రాయటకు దురపిల్లుచున్నవాఁడను. ఏతద్గ్రంథ

రాభవపు గూఁతలఁ బడరి పాఱిమికొనందగుభాగ్య మేమొ; పు
తా! వెఱపేల? పండితసదస్సున కించుక వచ్చి తెల్పుమా! 159

కర్తలకు మతి యొన్నఁటికిని బుద్ధిరానేరదని నాయభిప్రాయము.. "
విజయపురి, 1-9-13. K. S. Raghuramaswamy.

(2) చెట్టెక్కినవారింతలో శాంతిఁ బొందిన సరసముగానుండును. ఇప్పటికే యపయశస్సు లెస్సగా వ్యాపించినది చేయుపని యెంతమేలు చేయుచున్నదో గమనించుకొను పరిణతభకూడ సామాన్యము కాదుగదా!
గుంటూరు, 2-8-14. శి॥ హ॥

(3) "నేను స్వగ్రామముప్రక్కకు వెళ్ళినప్పుడు వీరి యర్థశతకాది పరిశంసను జెప్పఁగా యోగ్యులెల్ల'రిది యేమియన్యాయము... చదువుకొంటిమని లమంతటఁ దామే యొప్పికొనియు నన్యాపదేశముగనో మఱియెట్లో యింకను దిట్టి తిక్కనుబడుచు దర్బారక్కవులు దైవపంచితులగుచున్నా రే' యనియే పగవ సాగిరి, వారికి మనవిగఁ గొందఱుఁ వారిసికొందుమనియుఁ జెప్పిరి. మొత్తమున వీరి పరిస్థితికి సంతసించువారులేరు. కాపథమున కెవరభిముఖులగుదురు?" శి॥హ॥

(4) శిష్యులు గురునిందాపరులైరని, తాము మందలించుచుండఁగా వారు "అదేమి చూచెద విదిచూడు" మన్నట్లు కవితలో వేంకటేశ్వరునిఁ దిట్టి దిసమలు గొట్టసాగిరి. దేవా! పురాకృతపుణ్యవశమున నిట్టిశిష్యులు లభించినందులకు ననుకొనవలెను గాని వేఱేమముండును. కానిండు సాధారణముగా ధర్మచ్యుతి కల్గెడి యీయుగంబున మిగీరతధర్మసంహిత తత్తద్దోషనివారకంబై మహాశయహర్షదాయకంబై వెలుంగుఁగాక. బృందావనము నరసింహాచార్యులు,

పొన్నూరుపోస్టు, గరికిపాడు, బాపట్లతాలూకా.

(1913 సం॥ సెప్టెంబరు 30 తేది మంగళవారముశశిలేఖనుండి)

శ్రీరామకృష్ణకవులు, విగ్రహారాధననిరసనము.

అనుపేరఁ బేఁబదిపద్యముల రచించి తమ కవితారత్నమునఁ బ్రికటించియున్న సంగతి పాఠకులంద ఱెఱిఁగినదే. వానిం జదివిన వివేకులకు శ్రీరామకృష్ణకవులు సర్వలోకగురు తిరుపతివేంకటేశ్వర పూజానిరసనరూపమునఁ దమ గూఢశత్రువుల నెవ్వరినోదూషించుచున్నట్లు బోధపడకపోదు అయినను వారుంచినామమునుబట్టియు వ్రాసిన టిప్పణమునుబట్టియు జనసామాన్యమునకు విగ్రహా

రాధన నిరసనమనియే తోఁచుటనిశ్చయము. కానఁ బామరజనాళిబాగును గోరియుం "స్పర్ధయావర్ధతేవిద్యా" అను నార్యోక్తిని దలంచి పండితులును గవిసత్తములును వగు శ్రీరామకృష్ణకవులతోడి ధర్మవివాదమువలన నాకు విద్యాభివృద్ధియగుననియు నమ్మి వారు రచించిన విగ్రహారాధన నిరసనము మాత్రిమే యించుక నిరసింప మొదలిడుచున్నవాఁడను గాన సదయహృదయులగు చదువరు లిందలి యుచితాను చితముల నారయుదురుగాత....

ఋ॥'దేవపిత్కార్యాభ్యాం నప్రమదితవ్యం,'అనిశిక్షావల్లి,దేవపిత్కార్యములవలన ప్రమాదము చెందకుము, అనియర్థము దేవకార్యమన దేవతాపూజ. యని మనము తలంచవలయును (పరాశరమాధవీయము 41వ పుటయందు)'సంధ్యాస్నానం జపోహోమో దేవతానాంచ పూజనం' అని పరాశరుఁడు చెప్పియున్నవాఁడు; ఇందునలన దేవకార్యమన దేవతాపూజయని స్పష్టపడినది. దేవతలనేకులు కలరు. మనమే దేవుని బూజింపవలెను? దేనియందుఁబూజింపవలెను? ఇదివఱకెవరు పూజించిరి? అని ప్రశ్నలు కలుగకపోవు. వీనికన్నిటికిఁ బ్రత్యుత్తరములు గలవు. వినుఁడు. "సర్వజ్ఞశ్చ హి మాధవః" అనిబ్రాసికొనియున్న బ్రా॥ మాధవాచార్యులవారు తమపరాశరమాధవీయమున 68వ పుటను ఆగ్నేయేపి, శ్లో॥ అర్చనం సంప్రవక్ష్యామివిష్ణోరమితతేజసః, యత్కృత్వా మునయస్సర్వే పరం నిర్వాణమాప్నుయుఃఇందుఁజేయవలసిన పూజ విష్ణుపూజయనియు విష్ణునారాధించి మునులుముక్తినిబొందిరనియుఁ దెలియపచ్చినదికదా? ఇఁక నీపూజనెందుగావింపవలెనను విషయముంగూర్చి ముచ్చటించుకొందము. పైశ్లోకమువెంటనే "అప్స్వగ్నౌహృదయే సూర్యేస్థండిలే ప్రతిమాసుచ, షట్స్వప్యతేషుహరేస్సమ్యగర్చనం మునిభిస్స్మృతం.....

ప్రత్యహ్నంస్నాత్వాదేవర్షి పితృభ్య ఉదకదానం ప్రతిమాదిషు హరిహరాదిదేవపూజనం, ఇట్లు శ్రుతులు స్మృతులు పురాణములు విగ్రహారాధనగావింపుఁడనఁగా, మునులట్లుచేసి ముక్తిపొందఁగా, నది తెలిసి యాచరించిన కుల్లూకభట్టమాధవవిద్యారణ్యాది వ్యాఖ్యాతృ శిరోమణులు బోధించియుండఁగాఁ బాతాళలోకము (అమెరికా) వఱకు వేళ్లు దిగిదిగంతవ్యాప్తి నందియున్న యీ విగ్రహారాధన సాలవృక్షము శ్రీరామకృష్ణకవులవంటివారు చేయు నల్పవిమర్శన చికోర్తిడములయూఁపులకుఁ గడలునా ? కదలదు. ఇంతియొకాదు. వీరి బోధలచే రాజులవలనను బండితపామరులవలనను నిరంతరము ప్రజలు గైకొనుచున్న

ఉ. కీర్తి వసంతసేన, యది కేవలముక్త గుణరక్త దానికై
యార్తి శకారుఁ డూని యది యాత్మ వరించిన చారుదత్తునిక్
ధూర్తుఁడు తిట్టితిట్టి యల తోయ్యలిఁ జంపఁగడంగి యయ్యస
ద్వార్తనుఁ డేమి దా మిడికెఁ? దద్గతి నీకుచితంబె పుత్రకా! 159

(పరిజల్ పరమేశ్వరుఁ గొల్వనేర్చి యావెంగలి రాతిబొమ్మలను వేఁడరు)

చ. "పరుఁ డొకఁడున్నవాఁ" డనిన భాగ్యము లేదుసుమీ, కుమార! యప్పరువిక్రతుల్ గురుండు మతి పార్థివుఁడుక్త జనకుండు; నిందు నొక్కరు దిగఁ్రదావినక్త బరునిఁ గా దని యంటయె; వేదశాస్త్రములో మొఱ లిడు నిట్లు; దాని నొకమోఱకు 'గా' దనినంత నే మగుక్త. 160

(1) బ్రహ్మముఁగొల్వ దైవవిశ్వాసములేదు వీరికని ...దూఱెదవేమి)

చ. పరుఁ డన నెవ్వఁడో తెలియు భాగ్యము లేకయె పోవ్రఁగాక, తత్పరుఁడయి పెద్దలం గొలుచుభవ్యుఁడు భవ్యము లందఁగల్గు; నన్నరునకు విగ్రహమ్మునెడ, నాయనపట్టున, నమ్మచోట, భూవరుకడ, నొజ్జచాయఁ గనుపట్టుఁ బరాత్పరుఁ డేకరూపియై. 161

(జీసనుకీర్తిస్తునుం బ్రతిమ సేవను రోసెను)

మ. పరుఁ డెవ్వారికి లేఁడు? బొద్దులకు, నవ్వారేనియుక్త దేశికా
దరముక్త వీడరు; క్రైస్తవాదులకు నిత్యధ్యేయుఁడే యొజ్జ; యె
వ్వరికిక్త దూరమె నీమతం బెచట సంపాదించి తోతండ్రి? నా
తరమే నిన్ను మరల్ప? వర్ధిలుము శీతజ్యోతిచంపమ్మనక్త. 162

శ్రీతిరుపతి వేంకటేశ్వరుల పూజలకు లోటు వాటిల్లునా? వాటిల్లదు. "సత్యమేవజయతి నానృతం." (ఇందు విస్తరభీతిచే జాలవదలితిమి) తి॥ వెం॥

ఇట్లు విన్నవించువాఁడు మహబూబు కాలేజి సహాయాంధ్రోపాధ్యాయపద

విభాగి. శివానుగ్రహవిరాజి

శివపురపు వీరభద్రపాకయాజి.

సనాతన ధర్మబోధనీ సామాజికుఁడు, శికిందాగిబాదు.

(1) ఈగుఱుతుగల వాక్యము, వేంకటేశ్వరస్వామివారికి సమన్వయింపము. స్వామివారు బ్రహ్మముగొల్చువారల నెవ్వరిని దూఱిరి? పరిమాణమేమి? ఇట్టివెన్నోకలవు. మఱియొకటి మాత్రము చూపుచున్నారము. చ. పరులను

(వేర్పడు వనవర్తియు న్నిను సభాజనపాత్రిము సేయఁడు)

క. వీవనపర్తియు ఘనభువ, నావనవర్తి యగు వేంకటాచలపతిపై
నీవలెఁ గావల మూనఁడ, సేవించియెతీరునేవ చేకూరిన-నో॥. 163

తే. గీ. లుబ్ధకుఁడు వనవర్తి యాలుబ్ధకు లెటు
గొలుఁగో యట కొలిచెఁడిఁ గొసరికొసరి;
ఇంతయెందుకు ? చెంచురా జెవ్వఁ, డతఁడు
గాఁడె వనవర్తి ? కూఁతునె కాన్క-యొసఁగె. 164

గీ. వాని యేర్పాటు చొప్పున వాఁడు గొలిచె;
నదియు సామికిఁదగుఁగాక, యట్లు కాక
పోవుఁగాక, యవ్వానికి సేవకుండు
గాఁ డనెడి దోసమును గట్టఁబోఁడు సుకృతి. 165

క. "వేర్పడువనవర్తి" యటం, చేర్పాటొనరించితొక్క-? యిటు లగునేనిఁ
దిర్పతివెంకనకుఁ వాఁ, డర్పింపఁడు నుతులు నిక్క-మాడితిపుత్రా?! 166

(బహుమార్గవేదులంజేయులుగాఁ దలంపకుము)

ఆ. నె యేకమార్గవేదియే వేది, బహుమార్గ, వేది యేటివేది ? వేఁడు అతఁడు
ఏకమార్గ మన్న నే మనుకొంటివో ?, సత్యమార్గ మది ప్రశ స్తితెరువు.

ఉ. కారొకొ ? రక్క-సుల్ కడు నకార్యరతుల్ 'బహుమార్గవేదు' ల
వ్వారల మార్గముల్ తుదకుఁ బాడఱి యోఁతురె ? జయ్యొలైనవా
రేరును బెక్కు-తోర్పులనె యేగుచునుందు, రజయ్య లొక్క-టే
చారిని బోదు రయ్యది సదా జయ మిచ్చు యుపాయ మొసంగుచుఁ. 168

చ. అరయఁగ నేర్తు వీవు చతురంగ మొకించుక గుర్తులేదె ? యే
లురిపురి నిక్క-తొన నిను నొక్క-ట శిక్షితుఁ జేసినాఁడ, నీ
చరిత మటుండె, నియ్యెడ నజయ్యుల యెత్తొకతీరె యెఱ్ఱి, త
త్తఱపడి సారె నోటువడు తజ్ఞులదాఁటు లనేకమార్గముల్. 169

బూని తిట్టెదవు బ్రహ్మసమాజము జిహ్మవృత్తివై' వేంకటేశ్వరస్వామివారు బ్రహ్మసమాజము నెవ్వరి నావేశించి తిట్టినారో ఆయాచోట్లు పనిపడినచో దేవయ్యలకుఁ జిక్కు-తెచ్చెడివి యని యెఱుఁగుదురుగాక.

చ. ఒకయెడ మూలయె త్తొకట నొండొకయె త్తొకమాఱు తీనిబం
ట్లు కదలునెత్తు మంత్రికదలుక మటియొక్కెడ తోఁడె దాఁటు వే
త్తొకయెడ నన్నిటం దుదకు నోడుదు రీ 'బహుసూర్ణకేళి', లే
ఖికి జయ మబ్బు వార లొకరీతిని యెత్తుదు రెత్తులర్భకా. 170

(నీ సంగతి యెల్లవారికి నసహ్యమె యయ్యెను)

ఈ. ముంగల సద్గతుల్ వొలయు పుణ్యులకెల్లను వేంకటేశు స
త్సంగతి సహ్యమందులకె సల్పుచునుందురు సర్వదా; వృథా
భంగుర మైనకుక్షికయి పాపకృతుల్ రచియించువారి కా
సంగతి యెట్టు లబ్బెడి? నసహ్య మలభ్యము కొంతమందికిన్. 171

క. కటికివిగ్ధదరిద్రుఁడు, ఘటియింప దటం చెఱింగి కామ్యార్థుపై
నటియించు ననాదృతి; వేం, కటపతిసంగతియు నట్లకట? నీకయ్యెన్.

(విశ్వములోన నెల్లరు వివేకులు వేడుకతోఁ బఠింపఁగా)

ఈ. "హైదరుబాదు" వీధి నొకయజ్ఞుఁడు హేలకు నొక్కడేహిఁ జా
మోఁది చనంగ జేసొకఁడు వోవ్రుచు మొండెముఁ జూచి 'కత్తిబా
గాఁ దెగె 'సా' ఫిటుల్ వలయుఁగా?' యని మెచ్చెనఁ; టట్లులే సుమీ
నీచు కవిత్వపుంగరిమ నీతివిహీనమతుల్ పఠించుటల్. 173

(పొంగుచు నుంటి "నన్ జనులు పూజలొనర్తు" రటంచు)

చ. పతులకు నోఁచుకోని యెలపాప్రియపుటంగన లూరకే హిమ
ద్యుతిమలయానిలాదులను దూఱుదు, రాదర మొప్పతిల్ల సం
గతపతులైన కాంతలు నికామమహోత్సవముల్ పొనర్చి స
త్కృతులుగఁ జేతు రిందుఁ గల దేవరహస్యము నీ వెఱుంగవే. 174

మ. ఉపయోగింపవు దేశికాఖ్య మొదటన్ 'నోదాహరే దస్య నా
మపరోక్ష' మ్మను శాసనమ్ము కతనన్ మన్వాజ్ఞమై నట్టి త
ప్పపలాపింపఁగ వచ్చు నక్కటికటా? యాపై వృథాభాషక
త్వపదం బెక్కితి వేస్మృతిన్ జదివి? తేథస్యుండు శాసించెనో? 175

శా. అల్పంబే యగుఁగాక నాగరిమ నేనల్పుండనే యౌదుఁగా
కల్పత్వ మ్మది తిట్టునీకు నొకసాహాయ్యమ్ము గావింప, దే

కల్పమ్మందును నీ వొనర్చుపని యేకష్టుండు గావింపఁ; దీ
శిల్పం బేగురునొద్ద నేర్చి తరచే? శిష్యా, స్వయంవ్యక్తమో! 176

ఉ "వేదులవాఁడు నామఱఁది వేఁదుఱువ్రాఁతలు వ్రాసినాఁడు వాఁ
డీదురితమ్మునఁ జెడెడి నే నఘు మొంద" నటంచు నెంచె దే
మో? దురితంబు వాని దనఁ బోలదు నీకయి వాఁడు వ్రేలుటఁ
నీదియె పాతకంబు మహనీయుల చేతల నడి చూడుమా. 177

ఉ. గొల్లది చల్లలోఁ గలుపుఁ గొంపకుఁ గొంపకుఁగూడ నీళ్లు, లే
పల్లవపాణి యేనియు "నెబా! సిది యేమె యపాతుర్విరాల? యీ
చల్లకుఁ దెల్పు చచ్చె" ననఁ, జూన వృథా జల మిచ్చినట్టియా
తల్లులఁ దిట్టు "నేచెనఁటి తా నిట నీ రిడె" నం చెటులుంగుదే. 178

క. గురు నేల తిట్టితన, మా, గురువే యిటు చెప్పెనంచు గొణుఁగకుమా! యీ
దురితమ్మెల్లను మెల్ల ను, పరి నాశిర మెక్కు మిగుల బరు విది తనయా. 179

(తత్ప్రీతిమా రాధనము నిరసించినచోఁ బ్రధాననిబర్హ్ణాన్యాయమునఁ
దక్కిన విగ్రహముల పూజయు నిరస్తము)

ఉ. తిట్టఁగ లేదు నీవు మముఁ, దిర్పతివేంకటనాథు నే చెడం
దిట్టితి విగ్రహార్చనవిధి న్నిరసించుట, కైనఁ గాశికా
పట్టణనేత దిట్టుటకుఁ బాల్పడ వే? మతఁ డగ్రిగణ్యుఁ డా
దట్టునిఁ దిట్టినప్పుడ "ప్రధాననిబర్హ్ణ" నీతి సార్థమా. 180

క. 'కాశ్యత' ఇతి విపరణమునఁ, గాశ్యపి చనుఁగాక శూలకలితం బగుచుఁ
దృశ్య మగుఁ గాశి యది "య, ద్దృశ్యం తన్నశ్య" మనువిధికి లోఁగదుసూ-

(కలా వేంకటనాయక, అను వచనము)

క. కానఁ 'గలా వేంకట' యను, మాన మ్మండినను గాశి మహిమ మధిక మొ
న్నేనియు రెట్టగుటఁ 'బ్ర, ధాననిబర్హ్ణత' కదియ తగుఁ జుమి పుత్రీ.

క. క్షేత్రములలోనఁ గాశీ, క్షేత్ర మ్మత్తమము దానిఁ జెఱచినపై నే
క్షేత్రమ్మ నేనిఁ జెఱుచుట, పాత్ర మ్మద్దాని విడువఁ బాడియె కుట్రా. 183

ఉ. ఎండలు కాశి కేగుదురొ, యెందలు తిర్పతిఁ జూడఁ బోదురో?
విందుమకాద? సర్వపృథివీస్థలి క్షేత్రములెల్లఁ గాశితో

డం దులఁదూఁగ వయ్యది చెడఁ జెదు సర్వము, దాన నున్న రా
తిం దెగఁ దిట్టి విగ్రహవిధి న్నిరసింతువుగాక యీపయిఁ. 184

(దిక్కటి కొండయెక్కితివి దేవుఁడ? తిర్పతి వేంకటేశ్వరా)

ఈ. మొగ్గిక్కులు ముడ్పులుం గలుగుముగ్గులు మాత్రమె వేంకటేశుకొం
డెక్కుదు, రల్లకాఁ కెవరేనియుఁ బోయెద రట్లుకాన న
మ్మక్కిలికంటి లింగమును మీఱుము దూఱులు పోవు నంతఁ దా
దిక్కటి చాన విగ్రహవిధి న్నిరసించుట సర్వసిద్ధమా. 185

క. కావునఁ గాశీక్షేత్రము, పోవలయుఁ ముందు దానిపోకకునై వా
చావిభవము వెలయింపు వ్య, ర్థా వో దది చెడియెతీరుఁ దగుకవివేనిఁ.

ఉ. అట్లొనర్చితివేనియది గంగఁబడు, మీఁద రామేశ్వరము సముద్రమున మున్గు,
నాపైఁ బ్రియాగయు నటుపై గయాతీర్థియంబడుగంటుఁ దత్తదర్థస్థలముల,
వల్లంత రంగేశునవతార మదియుఁ గావేరిలో మున్గు దేవేరితోడఁ,
బిదపఁ గాంచ్యాదుల వేరొవ్వు, నంతలో దక్షిణదేశయాత్రి లవి సుమ్ము

తే. గీ. పైని "మక్కా మదీ" నాది పరమముక్తి
దాయక క్షేత్రములు మనధర్మశాస్త్ర
మూష్యపరదేశయాత్రిలు శిష్య! మన కు
పాస్యతాభాజనములు గావలయునొకొ.

(మే మీవిధిసర్వమంగళము నెప్పుడుఁ బొడుదుమయ్య నీకు-)

తే. గీ. "పాముతోఁ జెలగాటముల్" పనికి రావు,
శేషశైలేశుపై నేల రోష మన్న,
వింనుకో? విన, "విశ్వరవేర" నైతి,
విన పని యెటింగియునుజెప్పెదము గుమార!

మ. గురువిద్వేష మొకండుచాలదె? వృథా కూర్చుండి యీ వేంకటే
శ్వరవిద్వేషముగూడ నేమిటికి? దేవద్వేషమున్ దేశికో
త్తరవిద్వేషము రెండునుం గలియుచందం బెట్టిదో నీకు నే
నెఱిఁగింపన్ వలెనే కుమార! సుఖివై యీ త్రోవ రాఁబోకుమా. 189

మ. గురునిందాదురితంబు చాలక వృథా గొండాట లీ వేంకటే
శ్వరనిందాదురితంబు లేటికి; బళా! సంస్కర్తలల్ చాలఁ; దే

వరహాస్యమ్ములజోలిఁ బోకు మవి సంభాళింప శక్యమ్ముగా,
వరయం బోకుము భక్తి లేనియెడ నీ వద్దేవుపాదాబ్జముల్. 190

చ. నరుఁ డుమ్కైనచో నిడుతృణమ్మగు మేరువు, మంగళంబు లీ
పటిమయటే నెన్నపాడితివో యన్నియు నన్నియుఁకోటులై నినున్
దిరిగి వరించునట్టు లలతిర్పతి వేంకటనేత చేయుఁ ద
చ్చరణములెట్లు పట్టిన నొసంగు ఫలమ్ముల దేవుఁ డర్భకా. 191

ఉ. మంగళముల్ బలించుటది మంచిదియే గురుమూర్తిగూర్చి య
మ్మంగళమూర్తి నీమనసు మర్మమెఱింగి యితోధికమ్ముగా
మంగళముల్ ఘటించుఁ బ్రమాదములన్ క్షమియించి దానిచే
తం గరుణాళుఁడన్ బిరుదు దైవతమూర్తికి చెల్లుఁగావుతన్. 192

ఉ. ఆర్పను దీర్పనుం దగనియజ్ఞులయందున డాఁగి సారెకుం
దిర్పతి వేంకటేశ్వరుని దిట్టెదు నోరికొలంది, నిట్టినీ
దర్పము ధైర్యమున్ * గవిసవన్నెటో సకలమ్మెఱింగి యె
ట్లార్పులు పుచ్చుచున్నయవియో? కను మించుక విప్ర వర్భకా. 193

---

* భవత్ప్రణీతగీరతామ్నాయం శ్రుత్వా సంతోషవశా దేవం లిఖామి గృహ్ణంతు కరుణానిధయః॥

శ్లో॥ లోకేఽస్మిన్ కలినామకాంధతమసవ్యాప్తే తమో దూషితైః దుర్వ్యాదిత్యవినిందకైశ్చ ఖభూభిః దూరీకృతే సజ్జనే, కృత్వా గీరతభారతం బహుసుపర్వానందసంధాయకం దివ్యదోర్భ్యాందదతుః ప్రబంధ మతులం యాతౌ కవీంద్రౌ స్తుమః శ్లో॥ సన్మార్గగౌ శ్రీపతివేంకటేశౌ। కళాసమగ్రావివపుష్పవంతౌ। సుజ్ఞానదావజ్ఞజనస్య సమ్యక్ కృతాశితారౌ జయతాం రసజ్ఞౌ॥ శ్లో॥ గురుభూసురదైవదూషకాః, స్వకృతేనోఽంధదృశో విమ్రుష్టతత్వాః। కలిసంకలితాత్మకాః ప్రబుద్ధాః పరభూభృత్కటకాంచితాశ్చరంతు॥ శ్లో॥ ఏతాదృగ్గ్రంథనిర్మాణే లోకజ్ఞానాదికారణే। భవంతావేవ దక్షౌ ద్వౌ కింకవీంద్రఘటావారీ॥

పంచాగ్ని, మార్కండేయశాస్త్రీ. కనిగిరితాలూకా
పోలవరగ్రామవాసీ ప్రకృతే పాతగుంటూరుపురవాసీ.

శ్రీ [illegible] కవులు గురుశంకరదాసుఁగటచే నన్యులైనను శిష్యస్మృతి తుల్యమగు నిట్టిగీరతా గ్రంథమును దమచేఁ జెప్పించుటచే నెంతయుఁ బ్రశంసనీయులే.

తే. గీ. *అమ్మపుట్టిల్లు నీకింజరమ్మ, దాని
"లంజలకుఁ బంజరం'బనెడుం జెనంటి.

వారు చెట్టెక్కి కోకిలమ్మలైరి. తమ సదుపదేశములను వినరు సరికదా, ఏవియో సాహసప్రయుక్త శతకాదులనుగూడ రచింప సాగిరి. ఏదియో తీగఁ ద్రొక్కిన వారు దారితప్పినట్లు వీరిప్పటికిని ద్రోవకురారు. కానిండు, వారికై యమర్చిన గ్రంథము వారికొక్కరికిఁ గాకున్నను లోకమున కంతటికి నుపకారకము గాక తప్పదు....

నర్సాలుమాష్టరు. శిష్ట్లా వెంకట సుబ్బశాస్త్రి.
అప్పాపురం బాపట్లపోష్టు,

శ్లో॥ స్వచ్ఛందప్రసరత్సుధారసఝరీ మాధుర్యసారస్ఫుర। ద్ధీరోదార శతావధాన కవితాసింహాసనాధ్యాసినా। ఈతూమాత్రనిబద్ధ సర్వకుకవిప్రాగల్భ్య గర్వగ్రహా। శ్రీమత్తిర్పతివేంకటేశ్వరకవీంద్రా శిష్యకల్పద్రుమా॥ శ్లో॥ అంగీకురుతం కృపయా, చంపకమాలాం మదర్పితామేతాం, ఇత్యభివాద పురస్సర మభ్యర్థనమాతనోమి యువాం॥

చ॥ కలి కలుషోన్మదైకమదఖండనచండసరస్వతీసము, జ్జ్వలనయదానశౌండ ముపవారితవైరివృథావితండమై, వెలసెడుగీరతాగమము వీనుల విందుగ నిందు నెల్లవా, రలము పఠించినారను పరాపరమూర్తులరైన మీకు శిష్యులు కలిపూరుషుల్ గురుయశోఽసహనమ్మునఁ దమ్మ [illegible] కోఁదలంచి సరితూఁగ భ్రమించియు మీయశంబు దొం, [illegible] దమగీరత మెల్లెడ వెల్లడించె మేకులుబిగియించి లాగి[illegible]యని కూయఁగ [illegible]డన, మ్ముల జరిపించి మించితిరి. మూలముదుం[illegible], గుఁ[illegible]ంప నెంచితిరి, కోయిల లోర్చునె యట్టిధాటి[illegible] [illegible]తల [illegible] దగవంచు మీవిపక్షులకు జగమ్మెతాఁ దెలుపఁ [illegible] పికోద్ధతి చచ్చె, [illegible] భూ, వలయము మెచ్చె మీయశమభంగుర[illegible]హెచ్చె.... వైదు[illegible]ఁడ నుగాను నన్నొక చిన్న శిష్యుఁగాఁ, దలఁపుడు [illegible]... [illegible]నుండుదుఁ గడ్పమండలిని॥

కైపశేషశాస్త్రి. కమలాపురం, కడపజిల్లా.

V.R. NARLA MEMORIAL LIBRARY D.P.R.I. Acc. No.

‡(రామకృష్ణ మహాభారతము, వింజరపర్వమునుండి)
క॥ వింజరము... వేశ్యా (లంజల) పంజరము..."

వీవు ననుఁగాని యెవ్వరినేనిగాని
యెట్టితిట్లు తిట్టిన గణియింపవలెనె! 194

సీ. ఆలయయ్య నెఱుఁగుదే యతఁడు †పాచకమాళి తాత నీకగుఁజుమ్మి తల్లిపంక
అలకాస్త్రి నెఱుఁగుమవతఁడుపంటలవాఁడెయతఁడుబావకుజ్ఞాతియగునొకాఁడొ
*'మేల్మి' మీయాతఁడేమిక్కుటంపున్ ధూమపాయిజూదరి గ్రామపాచకుండు
ఇంకనొండొక‡చందుర్ఁ డెల్లభూములనమ్మి యేమిచేసెనో? నీకు నెఱుకపడఁదె

తే. గీ. ఇట్టియాత్మసంబంధులకెల్లఁ దవుల
నింజరమ్మును దిట్టితి, వింజరమున
కిక్కథకు నేమి సంబంధ? †మిల్లునాకు
నచటనుండినయంత నేమయ్యెఁ బుత్ర. 195

గీ. పాచకత, యాచకత, నీళ్ళుమోచుపనియుఁ,
గృతముమఱచి యవాచ్యముల్ గిలుకువాని
పనికిఁ దుల్యమ్ములనుకోకు; పడరువారు
నరకమున వారినేటికి నన్వేదీవు! 196

ఊ. ఇంజరమేమి చేసె మతిహీను నిఁక గని ప్రీతికల్మి *"నీ
కుం జన దిట్టిదుర్ణయము, కూళవుకాకుము, వేంకటేశు ప
త్కంజరజంబ వీ విపుడు కాఱులు పేర్చిలినలాభమేమి" నా,
"లంజలపంజరం" బయి యలందురునే? "కవికుంజరం" బరే?. 196

(† సీ॥...ణీ॥...పాచకులు, యాచకులు, నీళ్ళుమోచువారుగలరు కొందఱు వింజరగ్రామమందు") (రా, కృ, భా, విం, ప, చూ.)

(* ఊ॥...వింజరమందు మేల్మిబంగారమువంటి న్యాయపథగాములు..."సీ॥... అహిఫేన ధూమదండాదుల సేవించి యపగతభాగ్యులైనట్టివారు..." జూడం బాడి యప్పులపాలైన యట్టివారు,) (రా, కృ, భా, విం, ప, చూ.)

(‡వెలయాండ్రి) నసురక్తిగలయాండ్రిగా నమ్మియర్థమ్ము గోల్పోయినట్టివారు")

(† తే॥ అట్టివింజరమునఁ జెర్వుగట్టుదరిని, బెంకుటిలు గట్టికొని యుండె వేంకటే
శుఁడు") (రా, కృ, భా, విం, ప, చూ.)

(* క॥...కొందఱు విద్వ, ద్గణమునధిక్షేపింపన్ గణఁగుదురు")

షరా:— ఈ పద్యము నందేమి, దీనికిఁ బూర్వమునన్నున్న, 104,105. సంఖ్యలుగల గీతములందేమి, వెం॥ రా॥ లెవరిని మనమందుంచుకొని, శుంఠలు, గుణహీ

సీ. కాళికాపుట్టానఁగలవిజ్ఞుఁ డొక్కండు నిన్ను బర్హిర్ముఖునిం బొనర్చి
నైజామురాజ్యమ్మునఁ గలవారెందఱో నీపేరు వినుటకే యోపమనిరి
కడపకర్నూల్ప్రకృఁగల పౌరజ్ఞులెల్ల నిఁగలిపురుషునిగాఁగఁదలఁచుచుండి
రల్లనెల్లూరివై పంతకుమున్నె నిఁ బతితునిగా వార్సి పంపఁదొడఁగి

గీ. రెత్తిగె విజయనగరము నీ హేయదశను
దెలిసికొనియె గుంటూరు నీ చులుకఁదనము;
ఇంజరంబును గూసిన యెడ్డెకూఁత
లెన్నిగార్సిమమ్మలను గూసె దెలుఁగఁ జెపుమ. 197

శా. ఏయూరిఁ దెగఁదిట్టసేమి యగు, నీవెవ్వారలఁ గొట్టి నే
మా; యాథార్థ్యము డాఁగ; దింజరము మాటల్లుంచు నీ దబ్బఱల్
నీయాత్మఁ గనుపట్టవే, అది నిను 'న్నీచుండ వీ' వంచుఁ దా
రోయఁ మానెనె? దానిఁ దిట్టికొను మేరుఁ రారు నీజోలికిఁ. 198

గీ. రమణ శ్రీలక్ష్మినరసాపురమున మొన్న
రావు శీర్చెల్లయాంబకు రాణయెసఁగ
జరిగినది షష్టిపూర్తిఁ, యచటికి నీవు
రావు, బావయు రాఁడు. మీచేవ దెలిసె. 199

(1914 సం॥ నవంబరునెల 17వ తేదీ మంగళవారం శశిలేఖనుండి)

షష్టిపూర్తి, అవధానములు.

ఈనెల 9వ తేది సోమవారంనాడు చెల్లాయమ్మారావు బహద్దరువారి షష్టి పూర్తి మహోత్సవము జరిగినది... వెంకటరామకృష్ణకవులను, తిరుపతివెంకట కవులను అవధానములకు శ్రీ చెల్లాయమ్మారావువారు పిలిపించగా మొదట పమ్మతించిరి. అంత కార్యక్రమపట్టికలు అచ్చొత్తింపించిరి. ఏకారణముచేతనో

ములు, సంకరులు, లోనగునీచపదములతోఁ దిట్టమొదలిడిరో వారల్లఁ దగు మాత్రిము సాహిత్య సౌహిత్యములుగల్గి కవితచెప్పఁగలవారనియు, సంపన్నగృ హస్థులనియు, వీండ్రకృతఘ్నతకు రోయుటచే సకలము నెఱిగిన వారియెదుట నేమియు ననఁజాలక యిట్లుతిట్టఁబూనిరనియు, నెఱుఁగఁదగు, మఱివారినేకాక గ్రామము నెల్లఁదిట్టదొరఁకొనుటచే నాగ్రిమమంచలి వారలెల్ల వీరికృఘ్నతకు వేవగించుకొనువారేయని విస్పష్టమకాన వ్యాఖ్యాన మనపేక్ష్యము,)

రామకృష్ణకవులు వచ్చుటకు వీలులేనట్లు సూచన చూపింప నాకార్యక్రమపట్టి
కలు వదలి, తిరిగి కార్యక్రమపట్టికలు ముద్రింపించి... 8 వ తేదీ తిరుపతి వేం
కటకవుల శిష్యులలో నొకరగు బ్రహ్మశ్రీ వేలూరి శివరామశాస్త్రిగారిచేత
అష్టావధానము చాల బాగుగా జరిగినది. రు116లు బహుమాన మొనర్చిరి...అవధా
నులకు రెండు నూటపదార్లు బహుమాన మిచ్చిరి. తిరుపతి వేంకటకవులకు
వెంకటరామకృష్ణకవులకు సమావేశము కలుగుచున్నది. యెద్దియో వైచిత్ర్యముం
డునని అనేకయూళ్ళనుండి చాలమంది జనమువచ్చిరి... శ్రీరాజా చెల్లాయ
మ్మారావువారి పంటివారే పిఠాపురం ఆస్థానమునకు సంబంధించినవారు పిలపిం
చినప్పుడు సభకురాని వెంకటరామకృష్ణకవులను, మరి యేరాజులు వీరికి తిరుపతి
వెంకటకవులకును సమావేశము చూపించి సభ చేయింపగలరు. ఇంక యిట్టి
వూహ యెద్దియయిన ఎవరికయిన నున్నయెడల అద్దిమానుకుందురుగాక. ఇట్లు,

తులశి విశ్వనాధము.

చ. 'అనద'లటంచు మిమ్మెఱుఁగు నంతకుమున్నె జగంబు! చెల్లమా
జననికి షష్టిపూర్తి, మనశాస్త్రికిఁ దిర్పతి కిష్టిపూర్తి, భూ
జనులకుఁ దుష్టిపూర్తి, ధృతిచాలని బావకు నష్టిపూర్తియుఁ
దనరుకతాన సర్వావిదితం బది యయ్యె నిఁకేమి వ్రాసెదో! 200

చ. పిలువఁగలేదొ ? మిమ్ములను, బిల్చిన 'వత్తు' మనంగలేదొ ? వైఁ
దలఁ కుదయింపలేదొ ? కలతత్త్వము లోకమెఱుంగలేదొ ? య
న్యుల నటులుంచు, శ్రీకరుఁడు యోగ్యుఁడు సూర్యవిభుండు రాజబం
ధులును నిజం బెఱుంగి రని తోఁపదొ ? నీమదికేని యర్భకా! 201

గీ. సకలము నెఱింగియును నిన్ను సాఁకువిభుని
మోముచూచి నిన్నేమియు మొగము నెదుట
నాడకుండిరిగాక, నీయనృతములకుఁ
బార మున్నదె ? నీగుట్టు బయలుగాదె. 202

ఉ. ఈ వొనరించుదోషము లనేకము; లందును నింజరంపు భూ
దేవులజోలి కేగు టది తీరనిదోసము, వారి పాదముల్
కేవలభక్తి మ్రొక్కుట మరిగింపకు, 'మా చెడుకూఁత లెల్ల నా
బావలిఖించినాఁ' డనుచు వారికిఁ దెల్పుము శాంతి కల్గెడిక్. 203

ఉ. చూడఁడుగాక చూచునెడ సూర్యనృపాలుఁడు గూడ వేంకటా
దీ్రిడసమాన మొప్పినను దీనికి నొప్పికొనండు; గ్రామముం
దేఁడొ యొకండు నీకు సరియే యగుఁగా కది కారణమ్ముగా
గాడఁగఁ దిట్టిపోసెదవె గ్రామము నెల్ల; వివేకి సైఁచునే. 204

ఉ. ఎప్పుడుగాని సూర్యనృపుఁ డీవును బావయువాఁయు తప్పుడుం
డెప్పులమారి పిప్పినుడిచెయ్వులు తాఁ దిలకించి యుండఁ; డె
ట్లొప్పెడిఁ జూచెనేని; యతఁ డొప్పిన నొప్పత, మేముమాత్ర మా
యొప్పలకుప్ప యొప్పినటు లుల్లమునం దలపోయ మర్భకా. 205

ఉ. ఆయన దర్శనమ్మునకు నందనివారము మేము, కాకతా
శీయము గాఁగ నాన్యపనిలింపుఁడు మాసభ కేగుదెంచుచో
ప్పాయితమయ్యెఁ గాని యది యంతటిభాగ్యము లేనిదయ్యె, లే
దా, యతఁ డిందు కేమనునొ యానుడు లిందు లిఖింపకుందుమే? 206

చ ధనమిడి పత్రికన్నిలిపి 'తజ్జులమెప్పును గొం' డటంచు న
య్యనఘుఁడు సెప్పఁగాని 'కనినంకన కేల నుపానహమ్ము గై
కొని మరియాద సేయఁదగు కొంటె నుడు ల్లిఖియించి పాప భా
జనమగుఁ' డంచు నాన్యపతిచందు్రఁడు చెప్ప ననంగఁ జెల్లునే. 207

ఉ తిరుపతి వేంకటేశ్వరుని దేవుని దిట్టెడినీకుఁ బ్రాఁతె? యిం
జరము; భవద్విహంభ్రమనుజన్మ్ములు లే ర్దనుజన్మ్ము లుండు్రి నీ
చరితపుధోరణిన్ గడకుఁ దోర్చుచుఁ దిర్పవేంకటేశుఁ డిం
జరపురవాసులున్ సుఖ మొసంగి క్షమింతురు గాక వీఁకమై! 208

గద్య

ఇది శ్రీ... తిరుపతివేంకటేశ్వరవిరచితంబగు విగ్రహారాధనము
సంపూర్ణము.

తప్పొప్పుల పట్టిక.

పుట.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
1	1	న్యాయేన్య	న్యాయ్యేన
3	3	గల్లరీఁడనవచ్చుఁ	గల్లరీఁడనవచ్చు
5	21	కికఁ	కిఁక
7	6	బాగికుచుంటి	బాగిఁకుచుంటి
,,	11	ముందర	ముందఱ
13	3	దేపుఁడె	దేవుఁడె
,,	12	డౌదువేని	వౌదువేని
27	23	తెల్లమ	తెల్లమ
29	21	యక్కటక్కటా	యక్కటకటా
32	16	మ్మెఱుక	మ్మెఱుఁక

విగ్ర.

56

గీరతము

(లోకాభిరామాయణము)

గ్రంథ పరిచయము

షష్టిపూర్తి మహోత్సవమైన పిమ్మట గ్రంథముద్రణము ప్రారంభింపక పూర్వమే మా గురుపాదులగు శ్రీవేంకట శాస్త్రులవారు రుగ్ణులగుట తటస్థించి, దాదాపు ఆఱు సంపుటములు పూర్తియగు వఱకుఁ గూడ మంచముపట్టియుండిరి. కావున గ్రంథముద్రణమున మాకప్పుడప్పుడు పొడముచువచ్చిన సందియము లను వారి వలన దీర్చుకొనుటకు వలనుపడకపోవుటయే కాక అముద్రితగ్రంథము లింక నేమేమి యున్నవోకూడ దెలియవయ్యెను. ఇటీవల శ్రీశాస్త్రులవారి కించుక యారోగ్యము చేకూరిన పిమ్మట నేను వారిని దర్శించుటకుఁ గడియము వెళ్ళినపుడు అముద్రితగ్రంథములింక నేమేమి యున్నవా? యని యడుగ, ఏదో బీరువాలో నింకను గొన్ని యున్నట్లు సెలవిచ్చినారు. తీసిచూడగా నీ 'లోకా భిరామాయణమును' 'స్త్రీవిద్య' యను నొక యసంపూర్ణ గ్రంథమును లభించినవి.

1915, 16 సంవత్సరములనాటికే అచ్చగుచున్న గ్రంథముల పట్టికలో దీనినిచేర్చి ప్రకటించుచువచ్చిరి, గాన నింతకుమున్ను దీని పేరు వినినదియే. మఱియును, 'ఉ॥ ఇప్పటి కాఱువత్సరము లీ కలహమ్ము జనించియాయె' అను నిందలిపద్యమువలనగూడ నిది యీ వివాదమునకు సంబంధించిన మొదటి రిజిస్టరుత్తరము వ్రాసిననాటికి ఆఱుసంవత్సరముల ప్రాంతముల రచింపబడి నట్లు తేలుచున్నది. అనగా శ్రీశాస్త్రులవారు బందరు వదలిపెట్టక పూర్వమే దీనిని రచించిరి. రచనానంతరము అల్పకాలమునకే శ్రీశాస్త్రులవారు స్వగ్రామ మగు కడియము ప్రవేశించుటయు గ్రంథముద్రణ విషయమున అశ్రద్ధచేయు టయు తటస్థించినది. అంతలో శ్రీ వెంకటరామకృష్ణ కవులలో నొకరగు రామకృష్ణశాస్త్రిగారు దివంగతులగుటయు, పిమ్మట మూడు సంవత్సరములకు శ్రీ తిరుపతిశాస్త్రులవారు స్వర్గతులగుటయు తటస్థించి ఆ యీ కారణములచే నిది ప్రకటితము కాలేదు.

ఈ గీరతము ముఖ్యముగా సత్యనిర్ధారణమును గూర్చి ప్రవర్తించినది. అందులో ఈ నాల్గవ భాగము మఱియు నాయంశము స్థిరీకరించును. వెం॥రా॥ కవులు తమ మహాభారతములో, వెం॥ శా॥ గారు తమకు స్వప్నములో కను పడి యేమో పరిసంగించినట్లును, పిదప చిన వెంకటశాస్త్రిగారు పరోక్ష

మునసే తమతో నేమో పలికినట్లును, వ్రాసిరి. ఈ తుదికల్పనము చిన వెంకటశాస్త్రిగారు గతించిన రెండు సంవత్సరములకు బిమ్మట చేయబడినది. ఈయసత్య కల్పనమును రూపు మాపటకే ఈ లోకాభిరామాయణము రచింప బడినట్లు ఇందలి పద్యములనేకములు స్ఫుటపఱచెడిని. ఇక నిందలి కల్పన మును గూర్చి మాగురువుగారొక యైతిహ్యమును చెప్పిరి. వారి యింటనొక ముసలి దాసి పనిచేయుచుండెడిదట. ఎన్నడును దొంగతన మెట్టిదో యెఱుగని యా యమాయికురా లొకనాడు కర్మము చాలక కడుస్వల్పమూల్యముగల ఇత్తడి వస్తువొకటి దొంగిలించెనట. పిమ్మట నాసంగతి నిముడ్చుకొనజాలక ఆమె తనలో తానే గొణిగికొనుచు దొంగతనము బయటబెట్టుకొన్నదట. అందుమీద, మనస్సుయొక్క స్వభావము సత్యమునందే బద్ధదీక్షమగుననియు, దానిని ఆత్మ అన్యథా తిరిప్పినపు డాతని యాజ్ఞ చొప్పున బ్రివర్తించియును బిదప దన స్వభావమును వదలుకొనక లోలోవిచారించుచుండుననియు తోచి, వెంటనే ఈ గ్రంథరచనమునకు గడంగిరట.

తండ్రికి అన్నము పెట్టక ఇంటినుండి లేవగొట్టినట్లు రామకృష్ణమహా భారతమున వ్రాసిన విషయము శిష్టశాస్త్రులవారు బందరులో నున్నప్పటి కాలమునకు సంబంధించినదగుటచే నందలి సత్యము నస్మదాదులకు నిచటివా రెందఱో యెఱింగినదియే కావున విస్తరింపబనిలేదు.

ఆ యీ యసత్యకల్పనములచే శ్రీశాస్త్రులవారి కొడలు మండినప్పటి ఆవే శమున నపరిమితప్రయత్నముగా వెడలిన యీ గీరత కవితాధార శ్రీ తి॥ వెం॥ కవుల రచనముల యందు విలక్షణతాస్పదమై, ఆంధ్రభారతికి నపూర్వాలంకారము గూర్చుచున్నది. గుంటూరిసీమ కూడ నిట్టి యుత్కృష్టగ్రంథమే. తాత్కాలికములగు నా యీ వివాదములలో పాల్గొనిన ప్రధాన పాత్రలు అంతరించిన పిమ్మటకూడ భావికాలపుటాంధ్రులు చదివికొని ఆనందింపదగిన శాశ్వత రసపదార్థమీ గ్రంథములలో పరిపూర్ణమును నిండియున్నది. రసికజన హృదయంగమములగు నిట్టిరచనలు పాశ్చాత్యభాషలయందెన్నియేని గలవు.

ఇందలి 'రంతుల్ మానడు తిర్పతిద్విజుడు' లోనగు పద్యములు మరల కల గూరగంపలో చేరుట పరిమాదము.

కాటూరి వేంకటేశ్వరరావు,
ప్రచురణకార్యదర్శి.

ఓం

శ్రీమత్పరదేవతాభ్యోనమః

గీర్వాణము

---

4 వ భాగము

లోకాభిరామాయణము

ఉ. శ్రీపతి వేంకటేశకవిశిష్యుఁడు వెంకటరాముఁ డొజ్జలఁ
బాపము లాడి యాడి, కడుఁబ్రల్లదుఁడై యది కారణమ్ముగా
నేపఱు తాల్మితో నొకట నింటనె వందుచుఁ గాలయాపనం
బోపికఁజేయుచుఁ మదికి నూఱటగల్గమి నిట్లు పొక్కెడున్. 1

మ. అరరే! యేమి మహాద్భుతం బిది మనోవ్యాపార మాపంగనే
దురహంకారి వలంతి? వన్నిది "గురుద్రోహమ్ముగావించి, తె
క్కరణిఁ దీనిఁ దరింతువోరి?" యనుచుఁ గర్జించుఁ దర్జించు నేఁ
దరణోపాయము చెప్పఁగాఁగలనె యోదైవంబ! యోజింపుమా. 2

శా. నా మాటట్లులెయుంచు, మానవపశు న్న న్నేరు ప్రశ్నింతు? రీ
వేమో సర్వ మెఱుంగు నేతవని ని న్నేరేనిఁ బ్రశ్నించుచో
నేమాడ్కిఁ బ్రతిచెప్పనెంచితివో నా కింతేని వాకుర్చు మో
స్వామీ! నీమహిమం బెదేని యొకతోర్పఁ జూపి కాపాడదే. 3

చ. గురు వల వేంకటేశ్వరుఁడు కూరిమిబిడ్డనిగా గణించి వ్యా
కరణమొసంగెఁ, దచ్చరణకంజరజమ్ముగ నుంటి, నెన్నియో
పరమరహస్యముల్ కవితపట్టున నెట్టనఁ దెల్పెఁ, గన్నులం
దెఱచితి నక్కతాన; నెటు దేవుఁడ! నీకడఁ బొంక నేరుతున్. 4

ఉ. ఆతఁడు వెట్టె దీపమిది, యన్నమునొద్దను గూరుచుంటినా,
యాతని సేరె జ్ఞప్తికి రయమ్మున వచ్చును బూటపూట; కే
మీ, తగదే? కృపాళుఁ డతఁ డిచ్చిన విద్దియచేతఁగాదె యీ
జీతపురాళ్ళు నాకు నృపసింహుకతాన లభించు టెమ్మెయిన్. 5

చ. మఱిపుటిల్ల వగ్గరుఁడు మన్చినమన్పులు, లోడివాఁడు ద
బ్బఱలకు దింపఁగా డిగితిఁ, బాపములాడితి, నాడుచుంటి, ను
ర్వర నెవఁడో యొకానొకఁ డపాత్రుఁడు 'వహ్వారె' యన్న నేమి, యె
ల్లరును 'గృతఘ్నుఁ డీతఁ' డనులాగున కగ్గముగాఁగ నేర్చితిన్. 6

ఉ. నాతెలమోమువాఁతలకు, నాచెడుచేఁతలకుం బదింబదిం
జేతమునందు నొచ్చికొని "సీ" యనువారలె యెల్లవారు; నా
రోఁతల కేరు సంతసిలిరో, యలవా రల "వేంకటేశ్వరా
రాతు" లటంచు నామదిఁ గరమ్మ్ర నెఱుంగు సహేతుకమ్ముగన్. 7

ఉ. కొప్పరపుంగవీశులకుఁ గోరిరి గొప్పకుఁగాఁగ నాసనం,
'బెప్పుడు నేరు గోరఁదగ' దిట్లని పార్థ్థులు నవ్వఁ గొంద;ఱా
తప్పున కొప్పఁ డగ్గురుఁడు, దానికిఁగాఁ గలహించి యోడి యే
తప్పుడుఁగూఁతలో వదరి తజ్జు గురు న్నిరసించి రాఘనుల్. 8

చ. గురుఁడు సహాసనం బిడఁడ కొప్రపువారికి; నేఁడు కారణాం
తరమున నెట్లుబొంకినను దారసమానెడ నేనుగూడ వి
ప్పరమున కొప్పఁబోనని కటా! పరికటంబుగ నేరెఱుంగ? ర
క్కరములురాని కైతలకు గౌరవ మెవ్వఁడు సేయనొప్పెడున్? 9

ఉ. సీమకుసీమ యేకమయి చేయు దురుద్యమమెల్ల వమ్ముగా
నామియిఁ దాను బల్కు నుడు వాగమవాక్యముగాఁగఁ బాండితీ
ధాముఁడు మద్గురూత్తముఁడు తద్దఁ బ్రశస్తికినెక్కునాఁ డిటన్
నామదిఁ బొంగుమోదమది నమ్మనొ లోకము, నమ్మదోకదా? 10

మ. శివరామాదిసతీర్థ్యులం గలసి యాసీమన్ గురుస్వామితోఁ
గవితాసత్సభలన్ మెలంగఁదగు నక్కళ్యాణమున్ నోఁచుకో
నెవరిన్ జూడఁగలేని హేతువునఁ; బోనీ, దానికే మెట్లొ త
త్సవిధం బాత్మముదంబు తెల్పఁగల పత్రిం బంపినన్ జాలదే. 11

ఉ. అంతకుఁగూడ నోఁచికొనఁబట్టి దురుద్యమపాతకమ్మునఁ
సంతతముఁ మునింగి, పయి స్వాంతము చోరునిభాతి డాఁచి, శ్రీ
మంతు గురూత్తముఁ దెగడు మార్తురు కత్తృణమాత్రులేని 'వా
రెంతకుఁ జాలువారె' యని యేఁ బ్రికటించితి వ్యర్థవాక్కులఁ. 12

ఉ. చేసితి మెన్నియో గడుసుచేఁతలు హారలు నేముఁగూడి, పైఁ
గూసితి మెన్నియో దురుసుఁగూఁతలు; సర్వము గాలిఁబోయె, "నే
బా" సన మద్గురూత్తముని బ్రిహ్మరథమ్మ్రీలుపట్టుఁజొచ్చి, రీ
చేసినతప్పుచేష్ట లవి సిగ్గులచేటయి మమ్ముఁ బీల్చెడిఁ. 13

ఉ. వారికి దబ్బఱల్ గిలుకువారికిఁ గొపర్దిపువారి కెవ్వరో
ధీరవిచారుఁ డొక్కఁడయెడఁ దిక్కఁ దిగఁ దగుబుద్ధిచెప్ప దు
ర్ధోరణి కట్టిపెట్టిరఁట! తొల్లి కడుంజెడుత్రోవఁ బోయియుఁ
వారలు నేఁడు నెమ్మదికి వచ్చిరి; మాగతి యిట్లె పొక్కెడిఁ. 14

ఉ. తజ్ఞుఁ డొకండు తాదృశుఁడు తారసమై, ననుఁ బాపిఁజేయు దు
ష్ప్రిజ్ఞుని వేదులాన్వయజు భగ్నమనోరథు దుష్ప్రిగల్భతా
భిజ్ఞుఁ జివాట్లుపైచి యవివేకము వాపిన, నేను దత్కృతా
ప్రాజ్ఞత రోసి కొప్పరముపైఖరి మిన్నకయుండుదుంగదా. 15

మ. అటుపైఁ నిప్పుడు రోయు లోకులె 'సెబా' సంచు న్ననుఁ మెత్తు, రం
తట మద్దేశికుఁ డాగ్రిహమ్మ్ము విడి ఛాత్రశ్రేణితోపాటు వి
స్ఫుటకారుణ్యము నాపయిఁ జిలుకు, ధీశూన్యత్వజన్యైనస
చ్చట నానాఁటికి లోఁగఁజేయఁటకుఁ బశ్చాత్తాపమే చాలెడిఁ. 16

ఉ. అట్టిగురూత్తముఁ దెగడునట్టి కృతఘ్నుఁడ, 'నాదుజీవితం
బెట్టిది? యేరు మెచ్చిన, "దిసీ" యని యెల్లరు రోయ నూరకే
పొట్టకుఁగాఁగఁ గృష్ణుఁ డెటుపొమ్మన నట్లులె పోవుచుంటి; న
ట్టిట్టనఁజాల, వాని కదియేమొ బుతోక్తులు రావు నోటికిఁ. 17

క. కష్టించి వాఁడు "విగ్రిహ, పుష్టియు నైవేద్యనష్టి" పోఁపిరివోఁగా
శిష్టులు "సీ" యను కూఁతలు, సృష్టించు న్నాకు వణుకుఁ జే యప్పట్లఁ.

మ. పరలోక మ్మొకఁడున్నదం చెఱుఁగఁ డప్రాజ్ఞుండు వాఁ, డందుచే
దురితంబన్నను వెన్కదీయఁ, డిట నే దుఃఖించియేమాఁ? బర

స్పరముఁ జంటగఁ గైతసెప్పుటకు నిచ్చల్ పూనియుంటఁ బర
స్పరదోషమ్ము పరస్పమ్ముఁ గుడువఁ బ్రోత్సహించు నెట్లో యిఁకఁ. 19

చ. తిరుపతివేంకటేశ్వరుల తీరునఁ బేరులు కల్పి కైతముఁ
గరము రచింపఁబూనుటనుగాదె యిటుల్ ఘటియించె ముప్పు, త
ద్గురుతి యనేకులఁ సుఖముగూర్చియుఁ గష్టము మా కొసంగెడిఁ
బరిణతి కేమియానోకద? పాతకినై యిటు నందికుందెదఁ. 20

చ. అని కనుఁగొల్కులఁ దొరలు నశ్రివు లాపఁగలేక, కొంత నె
మ్మనమునఁ దన్మయత్వమున మ్రాన్పడి, వెంటనె రూక్షవీక్షణ
మ్మున ననలమ్మగ్రిక్కుచును మందర వేదుల కృష్ణుఁ డున్నమా
డ్కిని గని, పండ్లుగీటుచు నొగిం బలుకుఁ నరసింహరూపుఁడై. 21

శా. ఓరీ! కష్ట! నికృష్ట! కృష్ణ! గురువైరోచ్చైర్మహాపాతక
ప్రారంభార్ణవకర్ణధార! వితతాపత్కారినిత్యాన్నతా
సారాలాపకలాప! నారకమహాసంసారబీజాంకుర
క్రూరాకార! చెడుంగఁదీసితివిరా! గుర్వంఘ్రిరక్తు న్ననుఁ. 22

మ. కడుయోగ్యుల్ తలిదండ్రి, లెక్కతనఁ దద్గర్భమ్మునం దీవిటుల్
పొడమన్నేర్చితివో! యఘమ్మనినఁ బప్పుంబెల్లముల్ నీకు, * నీ
కడ కేతెంచిన చిన్నవెంకన 'ననుం గారించె నాయన్నగా
ర్గడుదుర్మార్గుఁ' డటన్నమాట నిజమాఁగా? కష్టముష్టింపచా! 23

---

* గీ. ఆంధ్రికవితాపరీక్షార్థియై యఱుగొఱ
కబ్బమొక్కటి గైకొని కడెమునుండి
సందియమునందుచునువచ్చె చల్లపిల్ల
చిన్నవెంకటశాస్త్రి మా యున్న బసకు.

క. వచ్చి,... యెవరడుగకయే ... వేంకటేశ్వరు కుచ్చితములఁ బల్కెఁ బూస
గ్రుచ్చినరీతిఁ.

ఉ. నన్ను విభీషణుండనుచు నవ్విన నవ్వుదురేమొకాని, మా
యన్నవిధంబు న్యాయమున కగ్గముగా; దతఁ డొడ్డశ్రేయమేఁ
గన్నులఁ జూడలేఁడు; మముఁగాంచియు నీసువహించు; నింకనే
మన్నది! నాకు నాతనికి నుల్లములఁ సరిపోదొకింతయుఁ.

మ. చిననాఁ డాతని తండ్రి స్వర్గతుఁడుగా, శిష్యుండుగాఁ జేర్చి, వి
ద్యనొగింజెప్పి, వివాహముఁ జలిపి, తద్దఁ ముద్దుగాఁ జూచి నం
దనుఁగా మన్నిన యన్నమోఁద నటు వాతప్పుల్ ప్రసంగింపఁ న
య్యనఘుం డీవును, నేను గాఁడుసుమి నీచాచార! వాచాటకా! 24

క. తనతండ్రి యతనితండ్రియు, మునుపెపుడొ విభక్తులైరి, మొగి నాతని కీ
తని కేమిజోలి యున్నది? యనఘుఁడు నాగురుఁడు పెండ్లి యతనికిఁ జేసెఁ.

చ. నగలిడు సొమ్మ పెంకన ఋణమ్మగఁ దెచ్చికొనెఁ, వివాహ మొ
ప్పగుగతి నైదురోజులు మహావిభవం బలరారఁజేసె నా
దుగురుఁడు చేతిసొమ్మ కడుఁదోరముగా వ్యయపెట్టి; యట్టిచోఁ
బగతునిగా గణించునటె! పార్శ్వుఁడు పెంకన మద్గురూత్తమున్. 26

చ. అనఘులు 'మేలు! మే!' లనఁగ నందు సదస్యమునాఁడు పాండితీ
ధనులకుఁ దక్కువిప్రులకు ద్రవ్యము హెచ్చుగ వెచ్చఁబెట్టె, రో
వనితలు వచ్చి మేళము వివాహము నైదుదినమ్మ లాడి, రా
వనితల కిచ్చుసొమ్మ గురువర్యుఁడె తా భరియించె సర్వమున్. 27

మ. "అనుఁగున్ వేశ్యలఁ బిల్చి పెండ్లికి ధనం బవ్వారి వెచ్చించి నా
యనగా ర్నాకు ఋణమ్మగట్టె'నని నీయగ్రిమ్మనం జెప్పి పెం
కన దుఃఖించినయట్లు గిల్కితివి; పెంకన్నఁ గడున్ యోగ్యుఁ డం
చు నెఱుంగున్ జగ మెప్పికోదుసుమి నీచున్ జేయ నీవెంచినన్. 28

ఉ. ఇంతకుఁ జిన్న వెంకనమనీషి గతించినమోఁద నీవు దు
శ్చింత నిటుల్ లిఖించుటది చెడ్డమహాదురితంబు, చచ్చి స్వ
ర్గాంతరమందు నున్నయనఘాత్ముఁ గృతఘ్నునిగా నొనర్చి నా
యంతటివానిఁ జేసి, సుకృతాత్మునిజేయుఁ దె నన్ను నీవిఁక? 29

ఉ. ఒండ్లన నేను బాల్యమున నుండుటఁజేసి తనంతఁదానె నా
పెండ్లికిఁ బెద్దయై తనకుఁ బ్రేముడిగల్గిన సానిమేళమున్
గొండ్లకిఁ బిల్చి యప్పనొడఁగూరిచె నా; కటుమోఁద నెన్నియో
యేండ్లు శ్రమించి యాఋణము నీఁగితి దైవ మెఱుంగు నాగతిన్.

(రామకృష్ణమహాభారతము, విజయదశమీపర్వము చూ)

ఉ. ఇప్పటి కాఱువత్సరము లీకలహమ్ము జనించి యాయె; నీ
వెప్పుడు వెంకనఁ గలిసి తీకలహమ్మున కాదియంచకా,
యిప్పటిదాఁక దాఁచి యతఁ డేగిన వత్సరయుగ్మ మప్పుడా
చెప్పెద? వాతఁ డున్నపుడు చెప్పినఁ జెప్పనఁ గొట్టితీరఁడే? 30

మ. అతఁ డున్నప్పుడు నీవిటుల్ గిలుకుచో నాశ్యేతరు న్నిన్ను సూ
నృతచూరుఁ దగుశిక్షసేయుననియే యిన్నాళ్ల కీమాట గ
ల్పితముఁ జేసితి; చెప్పడే నఘము నిఁ బీడింపకేపోదు; సూ
నృతవైరుల్ చనుతోర్పివఁ బోవునపుడేని న్నీకుఁ దారాఁకణమా. 31

ఉ. 'పెండిలి తద్దినమ్మగతిఁ బెట్టుఁడు, తద్దిన మాచరింపుఁడీ
పెండిలిగా' నటంచుఁ జినవెంకన చెప్పఁడు, చెప్పుదేబెలం
దుండఁడు; తాదృశుం డెటు "నిజోపయమమ్మున సానిమేళముఁ
మిండఁడు భార్గిత పెట్టె"నని మిణ్కిను నీకడ సుంతచెప్పమా. 32

ఉ. వెంకన చెప్పలేద యిటు, వేఱొకఁడేనియుఁ జెప్పలేద, నీ
వింక నిటుల్ లిఖించుటకు హేతు వెఱింగితి విమ్మ: మద్గురుఁ
వెంకటశాస్త్రి "మిండనిగ" వెల్లడిసేయుట; కంతమాత్రిచే
క్రుంకెనె తద్యశఃప్రసరకోమలశీతలసాంద్రచంద్రికల్! 33

* శా. 'చెల్లారెడ్డి' యటన్నపద్దె మెటులో చేఁజిక్కి మద్దేశికుం
డుల్లమ్మునఁ బగులించె దానిఁ గొని యాయొచ్చెమ్మ నెట్లోగఁగాఁ
జెల్లున? "దత్కవనం బదేరిదొ" యనఁ జేజేలు శిక్షింతు; రే
కల్లల్ గూసిన లోక మెట్లో యెఱుఁగుం; గాపట్యముల్ డాఁగునే. 34

మ. పరకీయాగమనేచ్ఛ త, ప్పదియు సంపాదింపఁగానేర క
త్తరుణీరత్నముచేఁ జివాట్లుతిని పద్యాల్ సెప్పుటో తప్పెకా
కరయన్నేర్చినఁ జావుకన్న నిరయంబందుంటకన్నఁ మహా
భర, మేతత్కృతి కగ్గమై గురు నదల్పఁ గొంప ముంచుంజుమీ. 35

మ. పరకాంతామణులెల్లఁ దల్లులనుచుఁ భావించువాఁ డెప్పుడుఁ
దురితం బన్న భయమ్ముచెందు, సుజనస్తోత్రార్హుఁ డట్టిండు నా
గురుఁ డెవ్వారికి హానిలేనిగతిఁ గోర్కుల్ మీఱ వర్తించుఁగా
కరయ న్నీవలె నావలెఁ బర, మిహ మ్మాఱఁ బ్రవర్తించెనే. 36

---

* దీనిని గూర్చి విగ్రహారాధనము చూ.

చ. మనవలెఁ జేసినట్టిపని మాటఁగ మాటి కసత్యమాతఁ డా
డను బ్రబయతింపఁ డొప్పికొనుఁ డక్కరికూఁతలు కూసి మున్ను చే
సినదురితంబు దెంపుగనఁజేతువు నీ వదియేమికర్మమో !
యన్యాయముకన్నఁ బాతకములంచు మఱొండు జగాన నున్నవే? 37

ఉ. మిండఁడొ, గండఁడొ, యతఁడు మేటి కవిప్రకరమ్మనందు భూ
కుక్కుండునిభాతి, 'కాదతఁడు కొంచెము నేరనివాఁడె' యన్మ్రి, భూ
మండలి దిక్కులేకగద మున్నన నాతనిఁ జేరివేఁడి దే
వుండుగఁ గొల్చి నేఁడకట ! పోకిరికూఁతలు గూయఁ బోయెనే ! 38

చ. "గురు"వని యొప్పికొం చతఁడు "కూళ" యనఁ ఫలమేమి ? తల్లి దు
శ్చరితయటంచు వేశ్యతనుజాతుఁ డెటింగియు గౌరవింపఁడే!
హర ! హర ! తల్లి పూజ్యయగు నందఱికుఁ గురుఁ డట్లులే, వృథా
యఱిచిన నేమిలాభమగు? నాతఁ డపాత్రుఁ డటంచు సారెకున్. 39

మ. మలినుండైనను జెట్టయైన నఘనిర్మగ్నుండెయైనఁ ముహు
ష్ణ్నలదాచారుఁడెయైన నెట్టిఁడయినఁ ఛాత్రుల్ గురుఁ, స్వాత్మజా
తులు తండ్రిఁ విడనాడరాద;సుచరిత్రుం డాటనే యేను నే
వలుగావించితినే మదీయపితకున్ ? వర్జింపనేలా గురున్ ? 40

మ. చెడె వక్త్రి మ్మనృతోక్తులాడుకతనఁ, జేతుల్ నెడెఁ సారెకున్
గడురోఁతల్ లిఖియించుకారణమునఁ గట్టా ! యిటేలాగు క
ట్టిఁడినై కాలముపుచ్చనేర్తు? నెటు నాడెందంపుఁ గుందాఱు? వీ
టిఁడినైతిఁ, జెడితిఁ, మహోగ్ర మెటు వారింపంగ నేఁజాలుదున్. 41

ఉ. అన్నయు దేశికుండునయి యాదటఁ బెండిలిచేసి తన్ను సం
పన్నగృహస్థుఁజేసిన కృపాళునిపై "దురితమ్ములాడె వెం
కన్న"యటంచుఁ గూసితివిగా యకృతాత్ముఁడ ! నీదునాలుక
న్నమువెట్టియే జలజసూతి యొనర్పఁగఁబోలు బాలికా ! 42

చ. కల రల చిన్న వెంకనకు గాదిలిచుట్టము లెంద ఱేని య
య్యలఘులతోడఁ జెప్పికొన కందఱికన్నను మిన్నవంచు నిఁ
దలఁచి భవత్సమక్షమునఁ దజ్ఞుఁడు వెంకన యేఁ డ్చెనేమి ! నీ
మలినమనస్క ! నీమనసు మ్రానొకొ ? లేక శిలావికారమో. 43

ఉ. వెంకనతల్లిగా గ్గలదు వేఁదుఁవాఁడ ! భవద్దురాగతా
లంకృతదుర్వచోరచనలక్ వినెనేనియు నిక్ శపించు నో
కుంకుదువేర ! నీ యఁబచుకూఁతలు రోఁతలు కట్టిపెట్టు, నీ
బొంకులు కాలిపోను దలపోటు జనించెడి నాఁడునాఁటికిక్. 44

ఉ. చచ్చినవానిమీఁదఁ బెలుచక్ గుఱుచ ల్లిఖియింతు, వాతఁడే
సచ్చరితుండుగానియెడఁ జచ్చి పిశాచముగాఁగ వచ్చి నీ
మచ్చనుమాపకున్నె ? "నిను మన్ననచేసి వచించినట్టి యా
యచ్చరముల్ వెలింబఱిచి" తంచు దురాగ్రహదుర్విషోగ్రుఁడై. 45

ఉ. కాఁ డటువంటివాఁ డతఁడు, కాఁడు కృతఘ్నుఁడు,కాఁడు తుల్యయుక్
గాఁ డనృతప్రలాపియును, గాఁడు గురుద్విడపాత్రబుద్ధి, యా
పోగ్రిడనెఱుంగు లోక; మెటుబొంకిన బొంకుము స్వార్థమై కటా !
పాడఱు నీపచోరచన, పాడఱ వాతనియోగ్యతాగతుల్. 46

క. కరటకదనునకులు భవ, త్స్వరూపమని చెప్పటది స్వభావోక్తి చతు
శ్చరణము లయ్యవి నీవో, చరణద్వితయాభిమానచతురుఁడ వరరే! 47

చ. చదునున మిట్టుపల్లములు చాతురివొల్చెడి శిల్పియుక్, చుర
భ్యుదయు లవాస్తవమ్మనెడ నొండొక వాస్తవముక్ భ్రమప్రీమా
స్పదులకుఁ దోఁచున ట్లొనఁగుపంగల, రించుక చర్చనేయఁగా
నది, యిదియుక్ మడిం దెలియు నద్దమునందలి మోముపోలికక్. 48

మ. శిరముక్ వంచుక యింటిలోన నొకటక్ జీవచ్ఛవప్రీకిర్యక్
"దురితం బియ్యది యెట్లువోవు" ననుచుక్ దుఃఖించుచున్నాఁడ, నె
వ్వరియింటక్ శుభకార్యమైన నల వాకాణాప్తలేయైన నే
నరుగక్ బిల్చినయేనిఁ, బోయినను ప్రమాదైయుంచు నేమూలనో. 49

కా. ఎవ రేమన్న జవాబుచెప్పటకు లేదే ! సుంత యాధార; మే
కవితా పత్రికయందుఁ జూచినను నిక్కంబింత లేదయ్యె, వా
స్తవవేత్తల్ గని యూరకుండరు, సమాధానంబు శూన్యంబు, నా
యవివేకమ్మున కెంత చింతిలుదు? నీయజ్ఞాన మెట్లూఁగుదుక్ ? 50

ఉ. నాదురవస్థ యెంతని మనమ్మున డాఁపఁగనేర్తు, డాఁచినక్
బో, దొకనాఁడు పెద్దతలి పుత్రీడు పుత్రిక పెండ్లిసేయఁగా

నాదెసకేగి యయ్యెడల నందలు బందులు దూయఁబట్టికోఁ
గాఁ దగునుత్తరం బెదియుఁగన్నడ కేఁ దలవంచి ప్రమ్గితిఁ. 51

ఆ. వె. ఆణివిళ్ళకులజుఁడైన కామన్న గా, ర్నన్ను నడిగినట్టి వెన్నో ప్రశ్న
లున్న ; వొక్కఁదాని కున్న దే యుత్తరం, బేటిబ్రాఁత బ్రాసి తోటిబ్రాఁత.

చ. చదువఁగలే ఁటందునో ? వెసఁ గురుఁ డాతఁడు గాఁ డటందునో?
వదరిన తప్పుఁగూఁతల, నబద్ధము, నాయవి గా వటందునో ?
కదనమునందు దేశికుని గట్టిగ నే నెదిరింతు నందునో ?
యెదియని నెగ్గవచ్చు? నటు లెల్లరు న న్నడికించుపట్టునఁ. 53

ఉ. "చచ్చినచావు"గా బ్రిదుకుసంగతి దెచ్చితి వెన్ని నా ళ్ళిటుల్
పుచ్చుదుఁ? బ్రాజ్ఞు లెల్లరను బూతిఁగఁ బాతకి వీఁ డటందుఁ్రి, నీ
గచ్చులు కొంపఁదీసెఁ, గడుఁ గాలులుపేర్రిలెడి నీదు చెల్మి నా
మచ్చను మాపుచున్నది పరిహాద మిదేగతి నీఁగఁజాలుదుఁ ? 54

చ. అన్నము లేకయుఁ బ్రిదుకనొ, పసనంబులు లేకయుఁ గుణం
బున్నెడ నెట్టులో మనఁగనొప్పెడిఁ, గీరితిఁగోరి దుర్యళో
భ్యున్నతిలో మునింగి యన్యతోక్తులు గూడుగ నెట్లు జీవనం
బు న్నడిపింపవచ్చు? నిజముం దెలియంగలవారిముందటఁ. 55

చ. ప్రపప్రరఁ గాగితమ్మఁ గొని * ప్రత్రుఁడు తండ్రికి దోర్గిహ యం చొక
ప్డ్డఱతువు, వేఱొక "ప్డనుజుఁ డన్నకు దోర్గిహ" యటంచు మిన్కొఁ, దీ
యఱపులు దూరగుల్ తెలియరంచుఁ దలంతువు సంతసింతు;ద
గ్గఱుఁగలవారి కన్న లెటుగప్పెదు పెప్పెపె మెమ్మేలతోఁ ? 56

చ. గురువరుఁ డస్మదీయన్యపకుంజరునొద్దకు నొండుకారణాం
తరమున రాఁడు గాక, మన తప్పుడుఁగూఁత లడంప వచ్చునో

---

*ఆ.వె. వారి వారి మాట వచియింపఁగా నేల
కలుషమనక మూఁడుకాళ్ళముసలి
యైన తండ్రిమీఁద నాగ్రిహముంబూని
యిల్లువెలిచెనంట యీఘనుండు. (రా॥ మ॥ భా॥)

పరా:— (ఈసందర్భమున నింకను గల పదరు బ్రాఁతలకు మాపురశ్చరణము. జూడఁగోరెదము.)

ధరణిపుత్రమోల నీయన్యతదంభవచోరచనాపరాధ మె
క్కరణి సమర్థనీయమగుఁ గ్రక్కున నాతఁడు నోయ నొక్కచో. 57

ఉ. ఏనును నీవు మద్గురుని యేడ్తెఱ కీఁగలుగూడఁ గామి ల
క్ష్మీనరసాపురంపుసభఁ జేరఁగలేక మహానసంబులో
మానసమందుఁ జింతిలుచు మ్రగ్గుటచేత నెటేంగె లోక, మిం
కేనియుఁ "గొప్పకైన గొఱగింపుడుఁ" గూఁతలు మాను టొప్పదే. 58

శా. "నంబీ! యేమిసహాయ" మన్న, "నెదుటఁ రాకుంటె సాయం" బటుం
చుం బలుక్కింగతిఁ 'జెల్లయాంబిక యశస్సు న్నిల్పి కాపాడఁ జి
త్తంబం దెంచి సభార్థ మేగ' మనుచోఁ దజ్ఞుండు నమ్మ్రం, డనా
లంబం భీనుడి సిగ్గులేమి నిటు బల్కింబూనినా మిత్తటిఁ. 59

చ. మనసభ శుక్రవార మని, మామక దేశిక మాళిసత్సభా
దినమది మందవార మని ధీరులు వేఱొకనాఁడుగాఁగఁ బం
చినది జగం బెఱుంగు, గురుశేఖరుఁడుఁ మన మేల యొక్కఁచో
టను గలియఁవలెన్ ? వెసఁగడంగి కచాకచిగాఁ బెనంగఁగఁ. 60

శా. ఏనిన్ వారలు దూఱు టెందులకు? వారి న్నీవు వారింపఁగాఁ
బూనం గాఁ బనియేమి? యట్టిపనియే పుట్టన్ బ్రసక్తించుచో
నానిండోలగ మెట్టులూర్పికొనుఁ? జెల్లాంబామనం బెట్టు ల
ద్దానిఁ సైఁచెడి? నూర కేమిటి కసత్యంబుల్ గడుంబేలెదో! 61

ఉ. అంబకువెక్క నంబయయి, యాదృతి ఏనిని మన్చినట్టి చె
ల్లాంబిక చేయుసత్సభనె యూహెకుమారుని దూఱువారు ని
క్కంబుగనున్నచో నదియుఁ "గాదనఁ దీతువుపిట్టరాయబా
రంబులతోఁ" బనేమి? యట రాజున కెందఱు గల్గ రాశ్రితుల్. 62

శా. ఈజన్మమ్మునఁగాని వచ్చుభవమందేకాని మద్దేశికుఁ
రాజత్సత్సభ నీ కెదుర్పఁగలధైర్యం బబ్బఁగాఁబోదు; నీ
సైజం బిప్పటి కే నెటేంగితిని, శ్వానం బేమిసేయుఁ? మహా
రాజశ్రీ కిరవైన యేన్గుగని వైరం బెంత లోనుండినఁ. 63

చ. మొఱుఁగునుగాక దూరముగ మోరవడఁ శునకమ్ము లేన్గు ద
గ్గఱకరుగంగఁజాలునె, యొకానొకపట్టున నట్లొనర్చుచోఁ

గరిపదఘాతముఁ సయిపఁగాఁగలవే?, యెఱుఁగం డెవండు కు
క్కఱపులు, వాపదూకుల వృథార్భటులుఁ మృగతృష్ణికాచ్ఛటల్? 64

ఉ. "కుక్కలు గూసికోఁ జెడునొకో? మఱి జంగము ప" ర్వ్యటన్న య
వ్వాకుక్కల కీవు వాఁగుచెడువాఁగు డుదాహరణమ్మ్ర సుమ్మ్ర, నీ
వెక్కడ! యొజ్జ యెక్కడ! జయించుటయెక్కడ! చాలుఁజాలు, "న
క్కెక్కడ? దేవలోకమది యెక్కడ? దూరవిచార మక్కటా! 65

శా. "వేఁడంబోద" మటన్న నొప్పవు, సభఁ వేరంబు సాధింపఁగాఁ
గూడంబోద మటన్న నెక్క వీఁక నీకుం దప్పఁడుంగూఁతలఁ
గాడంగూయుట తప్ప సత్కవివరగ్రామంబు మెచ్చించు నా
జూడల్ దోఁపవు, శ్వానమట్లఱచుటే శౌర్యంబగుఁ మానికిఁ! 66

మ. తెగి విద్వత్సభలోన దేశికుని గర్దింపఁ వలెఁ, దాన గె
ల్పగు, నోడేనియు సంభవించు నెటులే నౌఁగాక లాభంబె యం
దగుపట్టుఁ ధుర్వి, మెట్టటన్న, గురుతో నాలమ్ములో నోడినఁ
సొగసే, గెల్చిన వేఱచెప్పవలెనే! శూరత్వపర్యాప్తతల్. 67

ఉ. అంతియకాని "వెంకనకు నక్కరమొక్కటికూడ రాదు, మే
మెంతయు గొప్పవార"మని యేడ్చిన లాభములేదు, దీనిచే
గొంతుక బొంగువోవుటయుఁ, గోవిదు లెల్లరు 'సీ' యటంటయుఁ
గాంతుమకాని గౌరవము గాంచము నిక్క మెటింగి చెప్పితిఁ. 68

చ. గురుఁడు స్వశిష్యవర్గమును గూడుక చెల్లమతల్లిగారి య
న్నరసపురమ్మ్ర నేగునెడ వాకును నీకును భీతిగొల్పఁ జె
చ్చెర మన మల్లయార్యగృహసీమకు వచ్చినయప్పు డొజ్జమా
మరసి తటాల్న నీరయిన యాస్థితి దైవ మెఱుంగఁడే సభా. 69

మ. అకలంకుండు పురాణపండవర మల్లయ్యార్యు వీధీవిత
ర్దిక కష్యాన్వితుఁడై గురుపరివరుఁ డర్థిఁ దంతముల్ దోమికొం
చెకసక్కెమ్మ్రనకో యనంగ మనవై పీక్షించుచుఁ గడ్పోఁ గొం
డొకనే; పెందులకో యెఱుంగుదువె యార్యం డట్టు లేతెంచుటల్?

ఉ. 'పేర్మిలుచునున్నవా రురక పెగ్గెలు, బొగ్గులొనర్ప నేఁడిదే
వీలుదయించె, వచ్చితిని వే చనుదెండు సభాంగణమ్మునఁ

గూలుటో కూల్చుటో యగుటకుం బ్రయతింపుఁడు, మీకునైచుఁడీ
యీలలిఁ బట్టిపీల్చు జ్వర మించుక యెంచక యేగుదెంచుటల్. 71

ఉ. కూయుచునున్నవా రురక కూఁతలు రోఁతలు మూల మ్గిగ్గి నేఁ
డాయితమై పదండు సభ; కాయమ చెల్లమదేవి మిమ్మ్రనుఁ
"ధీయుతు"లంచు రాఁబిలిచెఁ, దేలెడి రో జరుదెంచె, నే జ్వరం
బీయది లెక్క-వెట్ట కిట కిందులకే చనుదెంచితిఁ జుఁడీ! 72

చ. అఱచుచునున్నవారు గృహమందున డాఁగి దురుక్తు; లన్నియుఁ
విఱిసెడిరోజు వచ్చె, నిటు వీలగునం చెదలోఁ దలంచి నే
నెఱుఁగఁజుఁడీ! ఘటించె మనయేలిక చెల్లమదేవిగారు ప
ల్వ్యడు గల సత్సభఁ దెలియుఁబో! గురుశిష్యుల తారతమ్యముల్. 73

చ. వదరుచునున్నవా రుర కవాకుచవాకులు; నోరునొక్కఁగా
నద నుదయించె నేనిపినయంబిక చెల్లమదేవి కల్మి; మీ
కెద బిదు గుండదేని, యిదె యేఁ జనుదెంచుచునుంటి రండు, మీ
కిది కడుఁజక్కనైన తఱి, యే జ్వరితుండ జయింపవీలగుఁ. 74

చ. వదరుచునున్నవార లపవాదలు నోరికొలంది, నేఁడు మీ
వదనముకంపు సొంపు జనవల్లభునగ్రమునఁ బయల్పడుఁ
బదఁడు సదస్సుజేర, నిదె వచ్చితి నే జ్వరితుండనయ్య మీ
మదమది చక్కఁజేసి మతిమంతులుగా నొనరించుపూన్కితో.' 75

శా. ఈయంశమ్మును దోఁపఁజేయుటకె సుమ్మా! దేశికుండట్లు చె
ల్లాయమ్మఁ గనఁజేసుచుఁ, మన మొగా లార్తిఁ బ్రవర్తింపఁగా
డాయఁ వచ్చిన, దాతఁ డేమెఱుఁగుఁ గట్టా? "వీండుర్రా"రంచు,'లో
భీ యెంతుండిన, వత్తు'రం చతఁ డెడఁ బేరాసఁజెందెంజుమీ. 76

చ. స్వయముగఁజూచియుంటిమి విశాలతరజ్వరయుక్తుఁడయ్యుఁ జె
ల్లయజననీనిదేశమున నయ్యెడ కేగెడియొజ్జ, నట్లుచూ
చియు 'జ్వరితుండుగాఁ' డనుచుఁజెప్పఁగ నోరెటువచ్చె? వ్రాయఁగాఁ
జెయి యెటులాడె? నీకకట! శిష్టకులమ్మున నెట్లుపుట్టితో? 77

చ. 'అన్యతములాడుపట్టున అవంతయు వీఁడు భయంపడండ, యిం
దునకు నిమిత్తమేమియని దుర్ణయు నిన్నుగుటించి చర్చచే

సినఁ దుద కొక్కహేతువది చేకుఁ బో నయశూన్య! నీవు దే
వుని యసమర్థతఁ దెలిసి బొంకెము వక్త్రిము పూర్తిగాఁ జెడఁ. 78

చ. అనృతములాడ నెల్లరు భయంపడువా, రది నీకు లేశముఁ
గనుపడ, దిందుకేర్పడిన కట్టిడిజాతులు వేఱు, వారిలో
జననమునంద వీవు, పెలుచఁ మఱిసారెకు బొంకనేర్తు, దే
వునియసమర్థతాగరిమ పూర్తిగ నీమది కెంత యొక్కనో. 79

చ. జను లన్యతంబుపల్కుటది "చచ్చినచావు"ఁగ గొంకుచుందు, రీ
వును మనుజుండవేయగుచుఁ బుట్టియు దబ్బఱలాడ లేశముఁ
మనమున నెక్కదీయు, వొకమాఱినవు రాయివి గావు నీవు, దే
వుని యసమర్థతాగరిమ పూర్తిగ నీమది కెక్కనోగదే! 80

చ. ఘనుల గణింపనేల? కడుఁ గశ్మలజాతులయందుఁగూడ నీ
యన్యతమునందుఁ గాలిడు దురాగతుమోమును జూచినంతఁ "జీ"
యనని జనుండుగల్గఁ, డిదియంతయు నీవు నెఱుంగు దైన దే
వునియసమర్థతఁ గనియె బొంకెదు వక్త్రిము వక్త్రివైచెడఁ. 81

మ. అదియే నాలుక, దేనియం దన్యతవాచారంభముల్ పుట్ట; వ
య్యదియే మానస, మేది దీనియెడ నిత్యద్వేషముంబూను; న
ల్లదియే జన్మము, దేని పోషణ కసత్యాలాపముల్ ప్రాపుగా;
విది నీకుఁ దెగి చెప్పుచుంటి నిటుపై నేమైన నాకేమిఁకఁ. 82

మ. అన్యతంబాడి భుజించునన్నమది తా నన్నంబుగా, దట్టు లం
దిన బల్పయ్యది బల్పుగా, దన్యతవక్తృత్వమ్మునంజేయు జీ
వనముఁ జీవన మెందుఁగా, దన్యతవాక్పారిగాభ్యరముఁ రోయకుం
డిన యేపారిణియుఁ బారిణిగా దెలుఁగుమీ! నీ కేను వాకుర్చితిఁ.

పీ. అన్యతకల్పనలు సారెనొనర్చు ఖలుకన్నఁ బ్రాణమేలేని శవంబు మేలు
రస నసత్యాలాపరసికుకన్నను "బట్టు"మని మోఁగు గర్భభంబైన మేలు
సత్యవాఙ్మధురసజ్ఞతలేని జడుకన్నఁ "గీ" యంచఱచు కీచురాయి మేలు
సూన్యతేతరవాగధీనవక్త్రిముకన్నఁ గశ్మలంబగు తూముకాల్వ మేలు

తే. గీ. ఎఱుఁగు నన్యతోక్తు లాడెడి కృపణుకన్న
శ్వపచుఁడే మేలు, వర్ణపరిశ్తియేల

ఇంతయెఱుఁగని నీకు నే నేమిచెప్పి
యేమిసార్థక మోయన్యతామయాత్మ! 84

సీ. ఎఱిఁగి యసత్యదుర్దరితపారావారపంకమ్మునం దిగఁబడకు భావ!
తెలిసి యన్యతవచఃకలుషనారకకూపపర్యంతమున నిద్రఁబడకు భావ!
ఆరసి తథ్యేతరవ్యాహారనీహారపటలమ్మలోఁ జొరఁబడకు భావ!
చూచి సూన్యతవచశ్చ్యుతిమయామయసన్నిపాతమ్మునఁ బుంగఁబడకుభావ! 85

తే. గీ. నీకొఱకుఁ జెప్పుచుంటి మన్నింపు భావ!
ఆత్మ వంచింపనెంచకుమయ్య భావ!
కీర్తిందుమాఁదులెఱిఁగి వర్తింపు భావ!
అన్యతగతి వీడి పర్థిల్లుమయ్య భావ! 85

శా. నీదుర్మార్గపుఁగూఁతలఁ గురుఁడు వన్నెందక్కఁ నం చేనిటుల్
వాదింపంజుమి, యూరకే యన్యతములో వాపోవు నీదుర్మద
ప్రాదుర్భావ మొకింత దింపుటకునై వాకుర్తు; నింకేని మ
ర్యాదాపద్ధతిఁ బట్టి పోయి యఘపారావారముఁ దాఁటుమా. 86

మ. మన మిట్లేతెగ గిల్కుచుంటిమి; గురు న్మన్నించువా రెక్కుడై
పనిగాఁ చిల్వఁగనంపి యుత్సవములఁ బల్మాఱుఁగావించి య
ర్చన లవ్వారిగ సల్పుచుండిరి హతాశాపాశబంధంబు నీ
జననంబుఁ వృథసేయుచున్నది; పగఁ సాధింపలే మిమ్మెయిఁ. 87

శా. ప్రాగుంబోతువిధానఁ బూర్వపరసందర్భమ్ము లే కెట్టులో
వాఁగఁ దాన యశమ్ము గల్గునె? వృథోపాలంభముల్ నోటిచే
ఁబేగా కన్యులగౌరవమ్మున కొకింతే నంకముంగూర్పఁ; వే
లాగో సత్సభలో నెదుర్చుటకునై లావింత యార్జింపుమా. 88

ఉ. 'తీతువుపిట్ట' యం చతనిఁదిట్టితి, భావిఫలం బొకింత నీ
చేతమునం దెఱింగితివె? చెచ్చెర నోటికి వచ్చినట్లుగాఁ
గూఁతువు, కొంపఁ గూలు ననుకో, విది యెక్కడి కర్మ, మాతనిఁ
బూతులుదిట్టినాఁడ నని పొంగె, దెఱుంగవు వచ్చుదుర్గతుల్. 89

ఉ. చూడుము కొప్రపుంగవుల, శూరులఁ ప్రేరణఁజేసి తప్పుడుం
జాడలఁబోయి పోయి పయి జాడ్యముపీడి కృతాపరాధముఁ

వీ్రడయె పాపఁగా నొకట నెన్క-టి తుంపుడుకెల్లఁదగ్గి మో
మోడుచు నుండి యిప్డిపు డయోగ్యత వీడఁదొడంగి రెమ్మెయిఁ. 90

చ. మనల ననుగ్రహించుటకు మచ్చరపుఁ దురితంపుఁ గూఁతలఁ
బ్రణయముకల్మిఁ బంపుగతిఁ బంపెడివారలు లేకకాదునూ!
గొనకొని ఋపర్షిపుంగవులు కుర్రింగిన హేతువు, వార లిప్డు లే
చిన మన కొక్క-యుత్తరము చేరదు సర్వము వారికే చనుఁ. 91

చ. 'తిరుపతివేంకటేశ్వరులు దేఁటెలు, కూళలు, మోరకుల్, కవి
త్వరచనచే యెఱుంగరు వృథాయశముఁ గడియించినారు వా
రిరువురు శుద్ధశుంఠ' లని యీవును నేనును మిణుక్-పోల్కిఁ బ
ల్వ్యారు లిఖియించి తుంటయలు పుచ్చిరి కొప్రమువారియొద్దకుఁ. 92

ఉ. అన్నియు శాఖలోనిజను లాసనచర్చకు నాగ్రహించుచుఁ
బన్నము వారి కొనసుచుఁ బన్నవే యవి; సిద్ధవస్తుసం
పన్నత యిట్టి ముష్క-రులవాఁగలచేఁ జెడవంచు నెంచి యీ
త్పన్నవివేకులై యిపుడు వాఁగరు కొపర్షువారు సీవలెఁ. 93

మ. మన కాబాపతు నుత్తరమ్ము లెకదా మాన్యేతరుంగాఁగ నో
జ్జను సాధించుట కూఁతమయ్యెడి, దురాశ న్నీవు గుర్తింప వ
జ్జననింద్యోక్తులు కొప్రముఁ జెటిచె; నీచందమ్ము నట్లోఁజుమీ!
యన్యతాహంకృతిముష్క-కృతాశ్రయుఁడవై యీతోర్పివకే పోయెదే? 94

ఉ. ఎందుల కట్టియుత్తరము లీవు లిఖించిన "శృంగభంగపుం"
దందనకన్న మిన్నలె? వృథా యది మన్నయి నిన్నుఁ బూతిగాఁ
బందనుజేసి, యియ్యెడలఁ బందలుగూసెడి తప్పుఁగూతలుఁ
జిందులుఁ జేర్చికొన్న మటి చేకుఱునే? మన కున్నతస్థితుల్. 95

ఉ. కాఁకరపతిఁ మద్గురుఁడు కార్యవశమ్మున వచ్చినట్లు నీ
వాకరుణార్ద్రితోఁ గలిసి యంఘ్రుల వ్రాలిన నట్లె తీఱుఁబో
యీకలహంబు; నే నచట నే యపు డుండిన నిన్నుఁబోలెఁ బ
ల్వోకలు వోయి యిక్క-రణి మూలముడుంగు నవస్థ దెత్తునే. 96

చ. ఎదుటికి నేగవైతివి, మఱేమియుఁ నేరని మామతెమ్మునిఁ
గదనముసేయు నంపితివి, కాఱు లతండఱిచెఁ గ్రిమమ్మగా

ముదిరెను గయ్య మాపయిని ముష్కరతాస్పదులైన కుట్టిలక్
గుదులుగుద్దుల నంపితివి కోఁతులదండు బలెక్ జయాశమై. 97

ఉ. అంతియకాని యప్పుడును నాతని యగ్రమునందు నిల్చి 'నీ
వెంత? త్వదీయపాండితి యదెంత? భవత్కవనం బదెంత? నా
పొంత' నటంచుఁ బల్కుటకుఁ బోవఁగ జంకితి, వూరకే యశః
కాంతకు దేవులాడెదవు కంపము నెమ్మది నిండియుండియున్. 98

ఉ. 'వేంకటరాముకన్నను వివేకిని నేను జయింతు సత్సభన్
వేంకటశాస్త్రి' నంచు నవివేకపుఁగూఁతలు గూతువోఁగదా
జంకఁగనేల నీకడకుఁ జయ్యన నాతఁడు వచ్చినప్పుడే
బొంకులొ వ్రాసి కయ్యమును బూర్తిగఁ బెంచఁగనేల యోలిమై. 99

ఉ. ఆతఁడు నీదు దండునకు నాత్మను బూర్తిగ జంకినప్పు డే
నీ తగురీతి నీ వెదుటి కేగిన ని న్నతఁ డేమిసేయు? నిం
కాతరుణమ్మ రాదుగద? యంత భయమ్మున మున్గు నీ వొగిన్
గోతువు కోఁత లూరకయ, కోసినకోఁతగఁ గైత నిండఁగన్. 100

చ. మనవిధ మెల్ల బైలఁబడె, మున్ను నృపాలకు మోమెకాక యే
యనఘునిఁగూడఁ జూచుటకు నర్హతలేమి దటస్థమయ్యెఁ; నో
కృనిముసమైన నెమ్మది సుఖమ్మగ నుండఁగనేరడయ్యె నిం
కనయినఁ దప్పుఁగల్పనలు గట్టిన లగ్గను నెంచిచూచుమా. 101

శా. నీతప్పుంజెడుఁగూఁతలన్ గొని నినున్ నిర్మిదర్శీతిప్రథా
స్ఫీతుంజేయఁగ నెంచి దేశికుఁడు సుశ్రీనించి కల్పించు వి
ఖ్యాతగ్రంథము లెల్లఁ గామగవులై కవ్యగ్రణీనిత్యసం
ధ్యాతంత్రోచితమంత్రరాజములునై వ్యాపించె వీక్షించితే. 102

శా. ఎన్నాళ్ళీగతి మిణ్కనేమగుదు? వృథా యీ వేనునుంగూడి; యా
పన్నెల్ చిన్నెలు నీకు నాకు నెటు రాపచ్చున్? యతిప్రాససం
పన్నంబయ్యు బుజూక్తిమూరమగు కావ్యం బెన్న సాహ్యోచ్ఛవం
బున్నట్లుండి కృమమ్మగా సురుఁగు మాయోపాయముల్ వాయఁగన్.

చ. అకట! శతఘ్నియంచు నొకఁడల్లితి, వయ్యది పొల్లుపోయెఁ ద
త్ప్రకటన నీకు నాకుఁ బరిభావము గూర్చుటెకాక సాయమై

న కతన వ్యాసముఖ్యుల మనంబులఁ గొండొకసిగ్గు గూర్చె; నీ
వొకటియు నేని నిల్పఁగల దున్నదె యందలివెక్కిరింపులన్ ? 104

చ. అవులఁ బరాస్తపాశుపతమంచు లిఖించితి సిగ్గుమాలి పై
దవుడలపైఁ "బురశ్చరణ" తాడన మక్కతనన్ ఘటిల్లె, నా
యవమతికూడఁ జాల కిపు డాయనతమ్ముని జిన్నవెంకనన్
బ్రివిమలచిత్తు దింపితివి పాడుకృతఘ్నగణమ్ములోనికిన్. 105

మ. జనకద్రోహియటంచుఁ బేర్కొలితివి వాచాలత్వమేపార వెం
టనె యాతండనృతమ్ముకూడ* దది సంధానించు దౌర్భాగ్యమం
చనిచెం బద్దెము; లంతతో భయము మై నాస్యమ్ము మూగయ్యె, నెం
దునకో తప్పుడుఁగూఁతలన్ గిలికె దీతోర్పివల్ ముదంబిచ్చునే. 106

ఉ. *కట్టుచునున్నవారు గృహకాండము నారకమందు; నన్నముఁ
బెట్టకతండ్రి నిల్ వెడలనెట్టినవాండ్రికుపై, గురుఁ దెగఁ
దిట్టినవాండ్రిపై; యొకటనే మన ముండవలెఁ దురాగతం
బుట్టిపడంగఁ గూయు భవదుక్తులు సత్యము లేని యర్భకా. 1

ఉ. తీసియె యుంచినారలఁట! తీఱనిగోతులు తండ్రినాత్మయా
వాసమునుండి గెంటునలవాండ్రికుపై; గురుఁ దప్పుగూఁతలఁ
గూసెడివాండ్రిపై; యొకటఁ గూలపలెఁ మన మీవు వాగ్యునా
దోసమునిక్కమేని; యెటు దోగ్రహము లూరక పోవు నర్భకా. 2

ఉ. చెక్కయయుంచినారలఁట! చిక్కనిమేకులు; నీకు నాకుఁబె
న్మక్కువ నంటఁగొట్టుటకు; మానరు మానుఁడటన్న, దండ్రికిం
దొక్కఁడు ద్రోహి, వేఱొకరుఁడో గురుపట్టున దోగ్రహాఁగదా!
నిక్కము వారికిం దెలియునే నవి నన్ను స్పృశింప వర్భకా. 3

ఉ. నూఁటియె యుంచినారలఁట! నున్ననికత్తులు ముక్కముక్కలౌ
తీరున, గోతురంట! వెనుదీయ కసత్యములాడువాండ్రియా
చూరసనన్ నిజం బపుడు తోఁపక మానదు, తండ్రి నింటికిఁ
జేరఁగనీమియుఁ గురునిఁ జెట్టలుగూయుటయుఁ బయల్పడుఁ. 4

చ. తెఱచియె పెట్టినారలఁట! తీవ్రదవానలభీకరమ్ములౌ
నరకములెల్లఁ దండ్రి భవనమ్మున నుండఁగ నీక తోర్పియు సం

శా. శ్రీ సూర్యప్రభుఁడిచ్చు బత్తెములతో సిగ్గేది జీవింపఁగా
వాసెం దేవుఁడు నీకు నాకు నొసటన్, బ్రారబ్ధ మిట్లుండె నా
యీ సాన్నిధ్యము వీడినన్, మనకు నేయే పాచితంబేని యే
మోసంబేని స్వయంకృతాఘములచే మూఁడున్ మఱెందేగినన్. 107

చ. నరకమటన్న నాయెద వణం కుదయించెడి, నందుఁ "గ్రొత్త వే
ర్పఱిచుచునున్న వా" రనుచు వాసెఁ గురుం డన్యత ప్రలాపికిన్

కరులను, దేశికుఁ దెగడుకట్టిఁడులఁ బడఁద్రోతురంట! యె
వ్వర మట కేగమో తెలియువాఁడు పరాత్పరుఁ డొక్కఁడర్భకా. 5

చ. నిలిపియ యుంచినారలఁట! నిస్తులశస్త్రపరంపరల్ దురా
త్ములకయి; తండ్రి నెల్వడలఁద్రోబ్బుట, దేశకు బూతుఁగూఁతల
బలుకుట, నేర్చికొన్న కవిపండితులయ్యెడ ముఖ్యులంట! త
త్ఫల మనుభూతమా నెడలఁ దథ్యము తేలఁగవచ్చునర్భకా. 6

చ. కలిపియ యుంచినారలఁట! కల్పెడివస్తువు దానితోడ, నే
యలఁతి పితఁ గృహాంగణమునావలికిఁ బడఁద్రోబ్బు, నింక నే
యలఁతి గురూత్తముఁ దెగడు నాయిరువాగునకై; కదంబువుల్
తలఁ బడునట్టి వేళఁగద! తథ్యము కానఁగవచ్చు నర్భకా. 7

చ. ఇహమున నెంద మేనిఁగల రిద్దఱదోస మెఱుంగు సాకిరుల్
నహి పరమం; దెవండు చని నారకముం గని వచ్చి చెప్పు ధీ
మహితుల; కిక్కతాన మనమంచియుఁ జెడ్డయు నిండె తేబుటల్
బహుజనసమ్మతం బగు సభాస్థలమందుకుఁ జాలునర్భకా. 8

ఉ. సూనృత ముజ్జగించి పెఱుచందనముఁ గడియించి వేర్చుదు
ర్మానమునఁ దురాగతపువాగితలు వాసినయంత చేమగున్?
ధీనిధు లెందు లేరె! గుటిలింపరె నిక్కము! నోరు నొక్కరే!
పైననరే యపాతుగిలని! పర్దనముల్ వదరంగఁ బోయెనే. 9

శా. బహ్వాలాపము లేల? కల్లనిజముల్ పాలించువాఁ డున్నచో
నాహ్వానించి స్వకీయలోకమున నీయాచర్చ గావింపఁడే?
కహ్వాచారులు డాఁగనేర్తురె? యటఁ గాపట్యముల్ నిల్చునే?
జిహ్వాచ్ఛేదము సిద్ధమా పెటిఁగి భాషింపఁ బ్రియత్నింపుమా 10

దురితము నిక్కమేని యెటుదుర్దశ నీకును నాకుఁ దప్పునో
మొఱిక ! వృథాగ నేమిటికి మో మరుగఁ దెగఁబ్రేలెదోగదా? 108

ను. ఎఱుఁగుదు నాదక మేగుదెంచునని నే నేడ్వంగఁ బో, నద్ది నా
కిపుడే సిద్ధ మదెట్లటన్న, విను మాయా దేశికద్రోహపున్
విపరీతస్థితిఁజేసి నాయెడఁద కావేగంబు పెల్లయ్యె నె
ల్లపుడున్ వ్రేలెడి మత్కృతఘ్న మదాస్యం బంటి పీడించుచున్. 109

మ. గురుతన్ ద్రోయఁగఁజాలినాఁడవె యవాకుల్ బల్ చవాకుల్ శతం
బఱువన్ జాలితిగాని, యుల్లెసుమి దాపై పైపయిన్ వచ్చు నా
నరకం బాఁగుటకూడ, నిప్పుడయినఁ నన్నా మహాభాగు పా
దరజమ్ముల్ దలఁదాల్పఁజేసి యెటులో ధన్యత్వముం గూర్పుమా. 110

చ. విటుఁ, డవివేకి, కాకవి, యవిజ్ఞుఁ, డనార్యుఁ, డనర్హుఁ డల్లవెం
కటకవి వానిఁ బూజ్యునిగఁ గైకొనకుండని నీవు సర్వదా
రటన మొనర్చుచుంటివి కరంబు శ్రమంపడుచుంటి వక్కట
క్కట! యతఁ డట్టిఁడైన నగుఁగాక జగం బతనిన్ భజించెడిన్. 111

ఉ. "దీనిఁ బఠింపు" డం చొకఁడు, "దీనిఁ బఠింపకుఁ" డంచు నొక్కఁడున్
మానుగ శీర్షికల్ నిలిపి మందులపట్టిక లంపుచుందు; రె
ద్దానినిఁ జూడవల్దనిన దానిని చూచుట లోకధర్మమూఁ
గాన నిషిద్ధవస్తువుని కాంతు రెఱుంగుదువో, యెఱుంగవో ? 112

మ. ఉపకారార్థము పెండ్లిచేసె గురుఁ డోహో! నాఁగ వెంకన్న, కీ
వపకారమ్మగ దానిఁ బొల్పొదవు ధైర్యం బెంత నీకున్నదో !
కపటస్వాంతుఁడ ! "పెత్తనమ్మను మిషన్ గాఁజేసె దర్పిష్యం" బటం
చపలాపించితి నీదు నాల్కకు నరం బావంతయున్ లేదొకో! 113

చ అతఁడు మహోపకర్తయగు నన్నపయిన్ దురితమ్ములాడె నం
చతికిన నీదురాగతికి నంతును బొంతును గల్గఁబోదు, నీ
బ్రతు కిటు తప్పుఁగల్పనలు పన్నుట కేర్పడఁబోలు; నీకు దు
ర్గతియెడ భీతిలేదు బహుకష్టము ని న్నిఁక విశ్వసించుటల్. 114

చ. "అనృతము కష్ట మిచ్చు, బుత మన్నిట సౌఖ్యమునిచ్చు, దేవుఁడం
చు నొకరుఁ డుండె సర్వమును జూడఁగలాఁ డతఁ" డంచు నమ్మనా

జనుఁ జను విశ్వసింప, నీఁక 'సర్వము కల్ల' యటంచు స్వార్థముం
బనిఁగొని సంగ్రహించు నలపాతకి నమ్మినవాఁడు పాడగున్. 115

(అ అ వ మే కు)

చ. భయము జనించె నాయెద భవత్సహవాసమునందు; ధైర్యమే
మియుఁ గనుపట్ట ద "య్యఅవమేకు" స్మృతింబడె, నట్లు నన్ను ని
శ్చయముగ నీవు చేయునెడ శక్యమె దాఁటికొనంగ, నో దురా
శయ! విను మక్కథావిధము సర్వము దెల్పెద నీకు బుద్ధికై. 116

చ. అఅవయు నొండు విపుర్రిఁడు ధనార్జనకై చనిరంట! దేశముం
దిరిగి ధనమ్ము మిక్కిలిగఁ దెచ్చినవారఁట! మార్గమధ్యమం
దఅవకు జబ్బుచేసి తుద కాశ వదల్కొనునంతదన్కఁ రా
నెటిఁగి యతండు లోన నిటు లెంతయుఁ జింతిలసాగె నం టొగిన్. 117

మ. 'ధనమార్జించితి మెంతో కష్టపడి యీద్రవ్యంబు దారాసుతుల్
దినుయోగం బది లేకపోయె నిది యీ దీసుండె సర్వమ్ము కై
కొను నావారలతోడఁ జెప్పఁ డెటులొకో? వీని వంచించి నా
ధనముఁ వీనిధనమ్మునుం గలిపి మద్ధామంబునం జేర్చుటల్.' 118

చ. అని మదిఁనెంచి యంతకభటావళి సన్నిధి కింకఁ గొంతసే
పున కరుదెంచునఁ సమయముం గనిపెట్టి స్వసన్నిధిఁ గనుం
గొనలను నీరు జాఱఁ దనకుఁ వగఁజెందెడి మిత్రుఁ బిల్చి "యో
యనఘ! యిఁటేల చింతిలెద వాయువు శాశ్వతమూనె యేరికిఁ. 119

ఉ. ఎప్పటికేని దప్పనిదియేసుమి మృత్యువు దీని దాఁటువా
రెప్పుడుఁ బుట్టలేదు, మతి యీపయిఁ బుట్టరు, పుట్టుజంతువుల్
తప్పక చచ్చుఁ, జచ్చినవి తప్పక పుట్టు, విచారమేల యీ
తిప్పలు బ్రహ్మముఖ్యులగు దేవతలేనియు దాఁటలేరుగా. 120

ఉ. కావున నన్నుఁగూర్చి యిటుగా విలపింపఁగనేల? నేనిదే
పోవుచునుంటి నాకునయి పుష్పకమల్లదె వచ్చుచుండె, నా
పై విడు మింకఁ బ్రేమ, బుణబంధ మిదే తెగుచున్న దెంతయో
నావిషయమ్మునఁ శ్రమమునఁ బనిచేసితి వీవు కూరిమిఁ. 121

ఉ. పాకెకు వైద్యునిం బిలిచి చక్కనిమందుల నీయఁజేసి, తిం
పారఁగఁ బథ్యమైనగతి నన్నముఁ గూరలు వండిపెట్టి, తె
వ్వారొనరింతు రింత సదుపాయము? నేను నిజమ్ముగా జవిూం
దారుఁడ, రోగిఁ గాను, గుణధామునిఁ నొకనిఁ గడించుటఁ. 122

శా. దారాపుత్రులఁ దివ్యముఁ దినుటకే, దారిద్ర్యమో, రోగమో,
ప్రారంభించినయప్డు చూడరు సుమీ! ప్రాజ్ఞుండ వీ వన్నియుఁ
నేరంబోలుదు, నీకథాన సుఖినై నేఁ బోవుచున్నాఁడ, సం
సారభ్రాంతుఁడఁగామి ని ష్టొకటి ప్రస్తావింతు నాలింపుమా. 123

ఉ. నా కుపచారముఁ సలిపినాఁడవు మిత్రుఁడ వంతెకాక స
ద్భీకుఁడ విట్టి నీ ఋణము దీర్పకపోతినయేని నాకు నా
నాకమునందు రాఁగల మహాపదవుల్ క్షణభంగురంబులౌఁ
గాక తిరమ్ము లెట్టులగుఁ ? గర్జము చెప్పెద నట్లొనర్పుమా. 124

చ. ధన మొకకొంత యిర్వురము దాఁచిన దున్నది యందులో సగ
మ్మున కధినేత నేను, జనిపోవుచునుండిన నాకు భాగమెం
దున? కది నీవ కైకొనుము, దుఃఖము నొందకు, మిందు లేశముఁ
బనుపకుమీ మదీయులకు; భార్యయుఁ బిడ్డలు నీకు నెక్కుడే! 125

ఉ. ఇందుల కొప్పవేనిఁ బయి నెన్ని భవమ్ములో యెత్తికాని సం
కీర్తనలోక మేను జనఁగా ఘటియింపదు; వచ్చు పుష్పకం
బుం దుదముట్ట రామి కిది ముఖ్యనిమిత్తము; మాటు చెప్ప కా
కీర్తన మాఁగి యింక నొకకామము నాయది తీర్పఁగావలెన్. 126

చ. అది యెుది యందువే, నిది రహస్యము మెల్లఁగ విన్మ: హంస లు
న్నదియును లేనిదిం దెలిసి యావిషయంబు వినిశ్చితమ్ముగా
నెదఁ గదియించి మేకొకటి యింతకుఁ బూర్వమె తెచ్చియుంచి నా
కది దిగవేయు మాసనమునందు మఱెవ్వరు చూడకుండఁగన్. 127

చ. అఖిల కర్మ మియ్యది, కులాచరణం బది, మానరాదు నీ
వెటుఁగ వీఁకెన్నియో కలప యిట్టివి దార్శివిడులందుఁ జిత్రముల్
గలుపలు సమ్మతించినపరికారము మానఁగనేల? యెందుకే
ర్పఅచిరో వారు, నీ విటుక్రపన్ సలుపన్వలె మానకెమ్మెయిన్ 128

ఈ. తప్పనుకోకు మిప్పని, పదంపడి నాకిది కారణమ్ముగా
నెప్పటియట్ల జన్మమొక టేర్పడునో మతియేమొ ! యూరకే
చెప్పరు పెద్దలెయ్యవియు, శేముషిచాలక వారివాక్యముల్
తప్పదు రొక్కకొంద, అది ధర్మము కాదని నీవెఱుంగవే? 129

ఈ. కాపున నామనోరథము కాదన కాదృతి సంగ్రహింపు మిం
కీపు పొనర్పఁగాఁడగిన దింతకు మించి మఱొండు గల్గ, దీ
సేవను బూర్తిఁ జావెఱిఁగి చేయవలెంజుమి, యట్లు కానిచోఁ
జావునకా నిమిత్త మిది, సద్గతి కాపయి నంతరాయమా." 130

చ. అని కడు మిత్రిభావమది యంతయు నట్టిపడంగ నా కుక
ల్పనకుఁడు బోధనేయఁగ స్వభావవినమ్రిఁ డమాయకుండు నౌ
ననఘుఁడు తోడివిపుర్రిఁ డది యట్టిదకాఁ దలపోసి చేసెఁ జె
ప్పిననుడి తప్పకుండఁ దనర్చేముడికాని ముదమ్మ దీర్పఁగన్. 131

ఈ. పిమ్మటఁ గొంతసేపునకుఁ బ్రేతనివాసపుభూమి కాశవం
బిమ్మగఁ దీసికొం చరిగి, రీతఁడు నింకొక కొంద ఱంతఁ గా
ష్ఠమ్మునఁ బెట్టునప్పుడు తటాలున మే కొకరుండు చూచెఁ బృ
ష్ఠమ్మున; వెంటనే పరికృతసంస్కరణం బది యాపి కోపియై. 132

ఈ. దగ్గఱనున్న వారలకుఁ దద్దతశంకువు చూప నందఱున్
బగ్గున మండి 'యోచెనఁటి ! పాతకి !' యం చొకపెట్టు లేచి 'యీ
యెగ్గితఁడే యొనర్చె' నని యేపడఁగంఁడెగఁగొట్టి న్యాయపుం
బ్రబ్గడతోడఁ జెప్పి రల పాఱులు వారని కాఱు లూరఁగన్. 133

చ. అతఁ డెటునేయఁగావలయు నంతయు నట్లొనరించి 'యోరి దు
ర్మతి ! యిటు లేలచేసితివి మర్మము మాని వచింపు' మన్న, నా
హతవిధి ! యున్న దున్నయటు లంతయుఁ జెప్పెను బూసఁగ్రుచ్చిన,
'ట్లుతుకవు నీ కుకల్పనము' లం చధికారి తిరస్కరింపఁగన్. 134

ఈ. కాఁడు కుకల్పకుం డతఁడు, కాఁ డపకారియుఁ, గాఁడు లోభియున్
గాఁడు దురాశయుండు, కొఱగాని దురాగతు మాయమాటలన్
గాఁడఁగ నమ్మి యక్కరణిఁ గ స్తికి నగ్గము గాఁగనై యసుల్
వీడె సమస్తయోగ్యులను 'వీని వధించుట యుక్తమే' యనన్. 135

ఈ. కానఁ గుకల్పనాపటిమ గల్గిన నీయెడ విశ్వసించుచో
హానికి నగ్గమూదు నని యాత్మ వణం కుదయించుచున్న, దే
మైనను మంచిదే విడుతు నాదృతి నీపయి నింకఁ; బాముతో
నేనయుఁడేని స్నేహమున కీకొని మోసము నందకుండునే. 136

ఈ. తప్పుఁగుకల్పనల్ సలుపుదారియె తారఁగరాదు కాని యం
దెప్పుడు నిల్చునో, 'హితుఁడు నింకొకఁ' డన్న వివేకమేమి ? యొ
క్కప్పుడు స్నేహమున్నయతఁడౌ, మఱియొక్కచో నరాతి; నీ
వప్పుడు నన్ను మాత్రిము దురాశయ ! యొప్పరికింపనేర్తువే. 137

చ. 'ఎఱుఁగమె కాలనేమి, నతఁ డెన్ని కుకల్పనలం బొనర్చి పా
డఁబె! నటులే యడంగు నని యందఱు కల్పన లెన్నరాద; యీ
యఱువ దురాశయుండయి, దురాశ హితుఁ మృతుఁజేసి ద్రవ్యపుం
బరణి సమస్తముఁ దనదు భార్యకుఁ జేర్పఁగఁజూచెనేకదా. 138

చ. మృతి వృథగా నతం 'డఱువమేకు' కతమ్మునఁ గాంచెఁ గాన సా
మెత యిది లోకమం 'దఱువమే' కని యెల్లరుఁ జెప్పికొందు, రా
కత నఱు వొక్కఁడే, యిచటఁగా దటు, లిర్వుర మర్వువారమే
కృతి కొనసాఁగనీయఁజుమి! కృతిత్రిమఘక్కిని నీవు దొర్కిక్కినన్. 139

ఛ. అఱువ యొనర్చు హేతువున నట్లపకీర్తికి జాతి సర్వముఁ
గుటియగుటయ్యెఁ గాని యిటు కొండొకశాఖయుఁ జేయవచ్చు; ము
ష్కరుఁ డల కాలనేమియుఁ గుకల్పకుఁడేకద ! వాఁడుఁగూడఁ దా
నఱువ యనంగవీలగునె ? యందఱయందును నుండుర్రి దుర్మతుల్. 140

ఈ. కానఁ గుకల్పనాపటిమ గల్గినవానిని జేరరాద, య
వ్వానిని జేర్పరాద యని వాకొనుటేయుచితంబు; నీవలె
న్నేనొక యర్వనయ్యి జననింద్యపుఁదోర్మలు తొర్కిక్కినేర; నీ
చే నెటువంటి తప్పయినఁ 'జీ' యనకే రచియింపఁగాఁబడున్. 141

శా. ఎన్నోకూసితి తప్పుఁగూఁతల, గురుం డెన్నేని సైరించు; నా
పన్నుల్ నోరికొలందు లాడుటయు సంపన్నుల్ మదింబెట్టమిన్
మున్నెందుం గలయట్టిదే, యఘు మొగిన్ బూర్ణంబు గానచ్చె, నే
బన్నం బున్నదొ ? యిప్పుడేని గురునిం బ్రార్థింపఁగాఁజెల్లదే. 142

తే గీ. "విష్ణుదేవుని దిట్టిన వెంకటేశు
దిట్టినట్లగు" నని సుంత తెలియు నీకు
వేంకటేశుని దిట్టిన విష్ణుదేవు
దిట్టినట్లగునని కూడ దెలియవలదె? 143

మ. అటు లొక్కించుక నీనెలుంగునెడ దుర్వ్యాహారముల్ త్రొల్లి వెం
కటనేతన్ గుతిసేసి పేర్చిల, వది యజ్ఞానపర్యుక్తంబ; యం
తట వస్తైక్యము డేశికుండు తెలిపెన్ దానన్ గనుల్ విప్పి చె
ప్పట కొం డుత్తర మబ్బమిన్ వృథగ వాపోవన్ ఫలంబున్నదే. 144

శా. విష్ణుం డెవ్వఁడో వేంకటేశుఁ డతఁడే, వేయేల? రాముండునున్
గృష్ణుండున్ మఱి వానిలేశములె, నీ కీజ్ఞానమే యున్నచో
జిష్ణున్ వెంకటనేతఁ దిట్టెదవె, నీ! నీ! పండితమ్మన్య! నీ
తృష్ణాతంతువు పూర్తిగాఁ దెగుట కాతిట్టే నిమిత్తమ్మిలన్. 145

ఉ. వెంకటనేతపై నకట! వేరము నీవువహించి తిట్టు నా
పంకము చూచి నాయొడలు బగ్గున మండెడి, దేనుగూడ నా
వెంకటనామధారి నని వీతఁడిపై తలపోయవైతి నీ
బొంకులు సర్వముఁ జెటిచెఁబో! గురుఁ, డింకెటు నోరు విప్పెదో? 146

తే. గీ. విగ్రహారాధనమునందు వెలయుపద్య
మొక్కఁడేనియుఁ దిర్పలే కుఱక "వాజ
కూత" లని నీవు మిణికినఁ గూతలగునె,
"గీత" లని వాని వైదుషీనేత లనరె! 147

ఉ. నీవల వెంకటేశు నెటు నేరక తిట్టితి వట్లు కృష్ణునిన్
వావిడువండు డేశికుఁ, డపాస్తనయున్ నిను మేలుకొల్పఁగా
దోవ యొకింత చూపి "యిటు దూటిన దూఱఁగవచ్చు" నంచుఁ గా
దే వెఱవున్ గనంబఱచెఁ డేఁకువ నీవలె నొజ్జ వీడునే? 148

ఉ. ఆతని తేఁకు వేమి, మఱి యయ్యనఘాత్మ నుపాయమేమి, వా
క్చాతురియేమి, నామనము సర్వ మెఱుంగు నెఱుంగ వీవు, నీ
చేతము మాత్ర మాతఁడు గర్హింపును గంత మటుంచు సారెకున్
భీతినిగొల్పు నక్కతనఁ బ్రబేలెదు దూరమునంచు డాఁగుచున్. 149

శా. ఎన్నో కొన్నిదినాల శిష్యుఁడవు నీ కౌట్టుల్ గురుస్వామి యు
ద్యన్నైపుణ్యమువొల్చు వాగ్గరిమ చిత్త మ్మెక్కు? నా కెప్పుడున్
దన్నైపుణ్యమె జ్ఞప్తిలో మెలఁగు, నంతర్వాణిమాన్యంబు కా
కున్నన్ లోకము మెచ్చునే యుఁరక నీ "హూహూ" లతోఁ బోయెనే!

మ. ఎవనిన్ దేవుని దిట్టఁగాఁ దగదటంచే బోధగావించె నో
యవివేకీ! యల "విగ్రహార్చనమునం"; దంధత్వము న్వీడు, మ
య్యవి వద్దెమ్మలొ? లేకరత్నములొ ? నీవజ్ఞుండవై పోక త
త్కవనమ్మ్మం గని బుద్ధిగల్గి మనుమీ గర్వంబు చాలింపుమీ. 151

శా. నీ తండ్రిన్ మదినెంచు మమ్మహితుఁ డీనిన్నెట్లు సైరించుఁ ద
చ్చేత మ్మెప్పుడు దేవతార్చనపయిం జెన్నారు, నప్పూజలే
కే తా నెన్నఁడు భుక్తిగైకొనఁడు "నీ వీలాటిదుర్మానివై
పో" తంచున్ మదినెంతగాఁబొగులు నాభూదేవవర్యుం డరే! 152

ఉ. నీ తలిదండ్రిలే మదిని నీదు దురాగతి రోయుచున్నచో
లాఁతులు నిన్ను మెత్తురె? తలంపు మెదన్; జలమున్ గుదింపు, మ
య్యో ! తగుమానిసింబలెనె యూరక "భారత" మంచు వ్రాఁతు; నీ
కూఁతలు కోఁతలై బుధులకున్ వెగటయ్యెడి నేమి నేయుదున్? 153

శా. స్నానంబున్ బచరింప వెన్నఁడును సంధ్యన్ వార్చ వేనాఁడునున్
భానుంజూడక దంతముల్ గడుగ వపాగ్నిష్టత్వపర్యాప్తి దు
ర్మానిన్ గాఁకరపర్తిలోన నిను సమ్మానించువాఁ డొక్కఁడుం
డేనిన్ గల్గిన వాని పేరు సెపుమా? యే నేగి పగ్గొనంచెదన్. 154

ఉ. అక్కట! వేదులాన్వయమునం దుదయించిన నీవు పాగ్గిద్దు జా
మెక్కినమోఁద 'బ్రి' ష్షాకటి యెంగిలిదే కరమందు నూని మి
ట్టెక్కి మొగంబుఁ గడ్డుటకు నేవముపొందినవార లెందతో
యక్కటికమ్మమై నుడివినట్టినుడుల్ విని యేడ్తు నీకునై. 155

శా. నీదుశ్చేష్టల నాఁగనేరక భవన్నిశ్శ్రేయసాకాంక్షిదా
యాదవేశ్వరుఁడు నీదుతండ్రి మదుపాధ్యాయున్ సదా కోరు 'మీ
రీదుశ్శీలు క్షమింపఁగావలయు న న్నీక్షించి' యం చీవు నీ
వాదార్థంబు నుమేరుశాస్త్రి నడుగన్ వాక్రుచ్చుఁ డెల్లమ్ముగన్. 156

శా. లేదా, తండ్రినె పోయి యడ్డు మతఁ డేలీలన్ బ్రిసంగించునో?
చే దెవ్వారికిఁ గాఁడు పుత్రికుఁడు తచ్ఛ్రేయోర్థులై వార లే
యేదైన్యమ్మునకేని పాల్పడుటలేదే? చూడమే? యట్టిచో
నీదౌర్గత్యము వాప నీపిత ప్రియత్నింపన్ దొసంగుండు నే. 157

ఉ. పొట్టకుఁగా నపాత్రమతముం గొని దేవుని దిట్టు పాపపుఁ
గుట్టవు నీవు గావుటకుఁ గోవిదుఁడౌ జనకుండు మోద మె
ప్పట్టునఁ బొందు? "వీఁడు కులపద్ధతిఁ గర్మ మొనర్చునంచుఁ దా
నెట్టులు నమ్మ నౌర! భవదేకతనూజు నిటుల్ పొనర్తువే. 158

మ. పరమాపాతుర్రిఁడనైతి నీకతన నాపారిభ్ధ మిట్లుండె, భూ
వరుఁడేని న్నిను మందలించుమనన నీవార్రితల్ గనం డాతఁ డ
గ్గురువర్యుండొనరించు గీరతములోఁ గొంతేనియుం జూడ నీ
దురితమ్మ న్నృపుఁ డాఁగుఁగాని యదియున్ దూరంబ యా జేనికిన్.

ఉ. "వేంకటరామకృష్ణు" లను పేర్వినవచ్చినమాత్రనే కృత
ఘ్నాంకము జ్ఞప్తిలోఁ దవిలి యందలు సీ యనిరోయుచుండి రీ
పంకము నీఁగఁగాదగు నుపాయము శ్రీగురుపాదసేవ గా
కింక మఱొండు లేదునుమి యెన్నివిధమ్ముల నెంచిచూచినన్. 160

చ. గురు నలవారు "తిట్టి" రని "కొట్టిరి" యంచని యేవో కొన్ని తుం
టరు లెదో కారణాన్తరమునన్ సృజియించిన తప్పఁగూఁతలన్
దురిమిన పత్రిక న్నడిపి దోర్రిహము నీఁగఁగఁజాల; మంత నే
గురుత దొలంగెనే? యఘము గుడ్పి బెగడ్పడఁజేయకుండు నే? 161

శా. సిగ్గొక్కించుక నీకు లేదుగద ? "సీ! సీ!" యంచు లోకుల్ సదా
యెగ్గుల్ వల్కిన లక్ష్యపెట్ట వరకే! యేనీచులో యీసుమై
దగ్గుల్ దగ్గిన వాని నూఁతగొని యీఁదన్ బోదు సందర్రింబు, నా
కగ్గిక మగ్గినయట్లు, బొందఁబడినట్లై డెంద మల్లాడెడిన్. 162

మ. ఎనరో కొందలు నిన్ను మెచ్చి గురు కైంతే దూతీరం చేవియో
యనిపేకోక్తులు చూపె, దే శకునులో యట్లన్నమాత్రిన్ బహు
స్త నీయుంబయి చెల్లెచే కురుకూలాధఃపాతమూలమ్మ దు
ర్వ్యవసాయమ్మ దురోదరమ్మ బహుళాపత్కారి కాదయ్యెనే. 163

మ. జగదేక స్తవనీయు నండతనయున్ శస్త్రాస్త్రవిద్యాబ్ధిపా
రగు గాంగేయు, దురాగ్రహమ్మునఁ దృణపాత్రయమ్మ్మగాఁ జూచి బల్
పొగరుం గూఁతలు గూయలేదె శిశుపాలుం; డందు కే మోఁడులో
"తగు" నం చాడరె? వాని శీర్ష మటుపైఁ దక్కించి యీఁగల్గిరే? 164

ఉ. బండతనమ్మునన్ మన మవాకుదవాకులుఁగూసి దాన "బ్ర
హ్మాండము మున్గిపోవు" నని యార్చుచుఁ బేర్చుచు "వంటయింటిలోఁ
గుండలలోన గుట్టిములఁగొట్టిన" మీసమె కాదు,వారివే
ల్లొందునుగూడ నూడ దయయో! మతిమాలు ప్రసంగ మేటికిన్. 165

చ. కొలఁది యెఱుంగకే "మురికిగుంట" గలంచిన వారు వార, ల
వ్వల నది చిమ్మ కర్రిమ్మికొనె వాసన "లోసరిలుం" డటంచు, నీ
తెలివికి నెంతయేడ్తు నది తెచ్చుక నెత్తిని రుద్దికొందు, వి
ప్పలు కలవారు వల్కిన "సెబా" సను లోకము, నిన్ను 'సీ'యనున్ 166

చ. మొదట "రిజిస్ట్ర"రుత్తర మమోఘము నంపిన వారెవా? రదే
కదపుటయౌనుగా కిఁక నొకం డెటులౌ? నదిగాక వారలన్
గదపుట కున్న దే మన కొకానొకబీజము? వారికుండెఁ గా
కిది పసిబాలుఁడే నెఱుఁగు నేటికి సామెత నెత్తిలోకదా. 167

ఉ. కాలను బోవుదాని నెసకమ్మున నెత్తిని రుద్దికొంటకే
గోలతనాన నమ్ముకిగుంటను బ్రుంగితి, విట్టి నీ పచో
బాలిశతావిలాస మది భావిగతిన్ దలపించెడున్, జెడుం
గూళల కెందునున్ "మురికిగుంటలె" కా పరమందు గమ్యముల్. 168

చ. కదపిరి వారతే మనలఁ గళ్మలచిత్తుల దుష్పరిమత్తులన్
బదపడి "రెండునున్ విడిచి" వారికి నుత్తర మిచ్చి యుంటి, మా
మద మది రోసి వెంబడినె మద్గురుమూర్తులు పూర్తిగా వృథా
పదరు లడంపఁగా "సభకు వత్సలు రండ"ని పిల్చి రేడ్తిఱున్. 169

ఉ. అందుకుఁ జాలలేమి జగమంత యెటింగె, భవద్భృదంతరం
బందును నాహృదంతరమునందును గల్గిన భీతి యేఁ డెఱుం
గుం, దన పిన్నతల్లి మనకుం గబురంపిన నొజ్జ వచ్చినం
చుం దలఁకందిగాదె యొకచో మన మిర్వుర మ్మడ్డ ప్రొగ్గుటల్? 170

ఉ. ఎప్పుడు దేశికుం డచటి కేగునుడుల్ వినవచ్చె నప్పుడే
తప్పె మొగమ్మ్మలన్ దెలివి తల్పులు మూసుక లోనబ్రింగుటల్
చొప్పడె, దీనికై మదిని శోకమునంతగఁ బొంద నేను; నీ
విప్పుడుగూడ వారలకు "నీశ్వరవేర్గమె" యంట కేడ్చెదన్. 171

ఉ. ఎప్పరొ యేల నీకొమరుఁడే యనుకొ 'మ్మ్మటకెందు కేగలే
దవ్వ కృపాధ్య చెల్లమ సభార్థము పిల్చెఁగదా' యటన్నచో
గవ్వల మేనుడి న్నొడువఁగాఁగలమో? వచియింపు మూరకే
చివ్వను బెంపఁగా నుడుకుఁ జెన్నఁటి కూఁతలు గూయఁ బోయనే. 172

శా. "ఆరామదభ్రివిడాన్వవాయవనదావాగ్ని స్ఫులింగ" మ్మ్మటం
చా రాజార్చితుఁ దిట్టఁబూనితివి నీయజ్ఞాన మేమందు? నా
ధీరుం డక్కటనఁ జెడుండుమమి, యా తిట్టేర్చు నిన్ను న్ననుఁ
నో శెట్లో తెగజార్చె దారయవు క్రిందున్మీదు సుంతేనియుఁ. 173

మ. పరమప్రీతిగ నొప్పునట్టి యల శ్రీపాదాన్వయాంబోధిశీ
తరుచిఁ గృష్ణకవీంద్రి వెంకటకవీంద్రిద్వేషిగా నెట్టులో
యఱపఁ బూనితి వంతమాత్రమున నే యాయుర్వరుఁ లోఁ బర
స్పర శత్రుత్వము దాల్తురేమి యవురా! చాతుర్యపర్యాప్తతల్. 174

ఉ. ఎంతటి హేర్మ్యయుఁ మఱియు నెంతటి గౌరవముండకున్న ధీ
మంతుని మద్గురూత్తముని మన్ననమైఁ గని "శిష్యుఁ" డంచు స
త్సాన్వయంతుఁడు కృష్ణమూర్తికవి భారత మాత్మకృతంబు నంపి "నీ
స్వాంతము ప్రాయమా" యనునె? శత్రుత యేగతి నిర్వచించెదో.

మ. మనకర్మ మ్మిటుకాలి దేశికునిపై మాన్యేతరాలాపముల్
పనిగా నేర్పడెఁగాక లోకమున నేపాపాత్ముఁడుఁ జేయఁడీ
పని, దుర్మార్గతకుఁ గడంగితి మపభ్రింశమ్ములంగిల్కి వా
రని దుర్వారకఘోరకూపమును జేరంబోవుచున్నా మహో. 176

చ. "అల భుజగేంద్రితోఁ జెలిమి యాతనికిఁ జెడె" నంచుగిల్కి, త
య్యలఘునకుఁ గురూత్తమున కర్మిలి మెండుగ నున్నవార్త వ్యా
సులఁ గనుఁగొమ్మ తెల్పెదరు చూచినవా రట వారు సర్వ; మెం
దులకు వృథాయసత్యములు నోటికివచ్చినయట్లు పేర్కిలెదో! 177

చ. అల భుజగేంద్రుసన్నిధికి వ్యాసమనీషియు మద్గురూత్తముం
డెలమిని బిల్వనంపఁబడి యేగిరి యప్పురి నొక్కనాఁడు పా
ర్థులుగల సత్సభాస్థలిని సూరులు మెచ్చ ననుపన్యసించి ర
వ్వల నదిపతిక్రతు గని యపారముదమ్మును గంటి నే నొగిన్. 178

శా. ఈ వెవ్వారికిఁ గొమ్మ లున్నవని యిం కేవారికిన్ లేవటం
చేవో తప్పుడుఁగూఁత లార్చితివో యీయీరజ్జు లాపత్రికా
భావం బూడ్చిడి, నోరనొక్కఁడి, వృథాప్రాగల్భ్యముల్ చచ్చు వి
ద్యావైశద్యము హెచ్చుఁ, గస్తురి నెటుల్ దాఁపంగ గూపెట్టెదో. 178

మ. పగ సాధించునుగాక దేశికుఁడు విద్వత్తాపరిసంగమ్మెటో
దిగఁద్రోయఁ గమకించి యేవిషయమో తేఁ; డీవొ యేతప్పుడుం
బొగరుంగూఁతలొ కూఁతు వయ్యవి పృథా పో కెమ్మయి న్మాలమా
దిగలుఁ రోయు కృతఘ్నతాఘమున నఁ దేలించి తూలించెడిన్. 179

చ. మన గురుతో నెదురొక్కనట మాన్యతగాంచెను గొప్పరమ్మ్మ శా
ఖను గలవారిచేనయినఁ; గర్మము కాలుటతప్ప లేకపో
యెను మన కెందు గౌరవ; మహీనుఁడు వేఁడిడుజీత మెట్టులో
తిని భరణమ్మ్మ గొఁ కసుదతి తీరున నుండఁగ ధాత వార్యుటఁ. 180

మ. గురుఁ డూరేగిన నేగి రొండొకయెడన్ గొవ్వింపువా;రొజ్జ బ్ర
హ్మరథస్థుండుగ నెందొ బ్రహ్మరథమం డవ్వారు నూరేగి; రె
వ్వరికింగాని యభమ్మునంబడి వృథా వాపోవుచున్ బొట్టకే
భరణమ్మ్మా గొను టొండుదక్క నొకసౌభాగ్యమ్మ్మ నీకబ్బెనే? 181

మ. నృపుఁడేని న్మన కట్టియుత్సవములన్ జేయింపఁ, డేమన్న, దు
ష్కపటంపు న్మనపర్తనం బఖిలముం గాకున్నఁ గొంతేని భూ
విపుచిత్తమ్మ్మ స్పృశించియుండెడి నెటో మేపించుఁ గా కట్టిపా
వపుఁశ్శీలుర కేమటం చితరసౌభాగ్యమ్మ్మలన్ గూర్చెడిన్ ? 182

మ. మన కేలాభము లేకయున్నను జగన్మాన్యంబు శ్రీదేశికా
గ్రణివాగ్ధోరణి వెంటనంటి మనవకర్పింపున్నడుల్ గోవుపా
లను గల్పంబడు గేదెపాలగతి వాలాయమ్మ్మ గార్హ్యంబులై
చను, నీలాభము చాలుఁ బ్రాజ్ఞు లిటులే శంకింతు రస్మద్గురున్. 183

సింహాము, ఎలుక.

చ. అఱచెద వూరకే గురునియంతరమున్ గనలేక, యెట్లు నీ
యఱపు లతం డడంపఁగలఁ? డాతని కంకవు మూల డాఁగె, డెం
దఱు "తగ" దన్ననున్ వినవు, దంభవచోరచనావిశేషముల్
గురిసెద వెన్ని యేని; యనుఁగున్ గురుఁ డేమియొనర్ప నేర్చెడిన్. 184

తే. గీ. క్షుద్రుఁడగు శత్రు వొకఁ డెద్దశూరునకుఁ ద
టస్థమగుచేని యది దురవస్థవాని
కపు దుపాయమ్ము క్షుద్రున కట్టిక్షుద్రు
నప్పగించుటెయని పెద్ద లనఁగ వినవె. 185

చ. కలదొకసింగ, మయ్యది యొకానొక యద్రిగుహన్ వసించు, నం
దలి యొక లాఁగఁ జేరి సతతంబును సింగపుజూలు మెల్లఁగా
నెలుక యొకండు పీఁకికొని యీమృగరాజున కంకకుండ న
క్కొలనఁగలట్టి లాఁగకు నొగిన్ జనుఁ జిక్కఁ దదెన్నిభంగులన్. 186

శా. హర్యక్షు మ్మలదానిఁ బట్టుటకు నిత్యమ్మున్ ప్రయత్నించుఁ ద
ద్ధైర్యస్థైర్యములున్ ప్రతాపమును గర్తస్థాయి యాయెల్కపైఁ
గార్యం బింతయుఁ జేయవయ్యె; నలసింగం బింతకన్మాయ దు
శ్చర్యల్ సల్పఁగడంగు నాయెలుక నిచ్చల్ బొచ్చొగిన్ బీఁకుచున్.

ఉ. ఎంతయు జాగరూకత మెయిన్ మృగరా జలపాడునెల్కపై
పంతముఁబట్టి మేలుకొని పట్టుదమంచుఁ దలంచి పొంచుఁ; ద
ద్రాన్వ్యంతము గుర్తెఱిఁగి యది యల్లన గన్నమునంద యుండు, నొ
క్కింత కనుల్ మొగుడ్పఁ నలయెల్క వెసన్ గృతకృత్యమై చనున్. 188

ఉ. పిమ్మట నొక్కనాఁడు గుహ వీడి మృగాధిపుఁ డొక్కవృక్షమూ
లమ్మునఁ గూరుచుండి తనలావు సమస్తము చింతఁజేసి "నా
గమ్ములఁ గూల్చుకన్నఁ, దురగమ్ములఁ జీల్చుటకన్న, నక్కరం
గమ్ములఁ బీల్చుకన్న, నెలుకంగని పట్టుట చాలఁగష్టమా." 189

చ. అని "యిది యేటిమాట, తనయంఘ్రితలమ్మున ముల్లు గ్రుచ్చుకో
గనపము వెట్టి తీయు టొనఁగూడునె, నూదినెకాక, నీచ శ

తుర్గిన కొకనీచు నేర్పఱచి తుర్గిల్లడఁగించుట యుక్త" మంచు గ్ర
క్కునఁ దెలివొంది యొక్కకయి కొండొకపిల్లని జేఁదలంచుచున్. 190

చ. ఆది యొచటన్ లభించుననునంతఁ గనంబడె పృక్షకోటరా
స్పదమగు పిల్లియొక్కటి, కృపన్ మృగరాజము దానిఁ గాంచి "నీ
వెద ననుఁ జూచి భీతిగొననేటికి? పృక్షము డిగ్గి రమ్మనే
మదగజభక్షకుండ నవమాన మెఱుంగనె? నిన్నుఁ దిందునే! 191

కా. నీతో నొండొక కార్య మున్నయది యంతేకాసినై మద్గుహ
జేతోమోదముమై వసింపుము భవచ్చిత్తానుసారమ్ముగా
నాతో నుండఁగవచ్చు భుక్తి సతము న్నాపంక్తి బోనేతుగా
కీతంటా లిఁక నీకు నెందులకు సర్వేభ్యమ్మ నీ కిచ్చట. 192

చ. పని యది యెట్టిదన్న విను పర్వతపృగుహా నానివాస, మం
దున నొక కన్నమందు నొక దుండగపృజెడునెల్క వాసముగ
గొని నడిరేయి నే నిదురఁగూరిన యప్పుడు మెల్ల వచ్చి గ్ర
క్కున మెడబొచ్చు నోటనిడికొంచుఁ జనుగ వన లాఁగలోనికిగ. 193

ఉ. పట్టుదమంచు యత్నము నపారముగా నొనరించినాఁడఁ, గ
న్పట్టదు, లాఁగలోన నొకపట్టున నెట్టన డాఁగియుండుఁ బై
తట్టున కేగుదెంచియును దబ్బున లాఁగకుఁ బోవు; నంతలోఁ
బట్టుట కీవు నేర్పరి వుపాయము నీయది నే నెఱుంగుదుగ". 194

చ. ఇటు నుతియించి పిల్లి నెటులేఁ దనలెంకగ సంగ్రహించి య
క్కటికముమీఱఁ బెంచు చలకన్నము దాపునఁ గాపువెట్టి వె
న్కటివలెఁగాక సౌఖ్యముగఁ గన్నులనిండను నిద్రగొంచు న
య్యటవిచరాధిపపర్వర మాగుహఁ గాలముపుచ్చునంతటగ. 195

మ. తనదుర్దర్పమడంచు పిల్లి యచటగ దానుంట గుర్తించియుగ
దిన నాహారముఁ దార్చి నీ రొదవమిగ దేహమ్ముశుష్కించి నె
ట్టన నెట్లో చనసెంచి యాయెలుక పైటగ రా వెసగ బిల్లి చ
ట్టనఁ బట్టగ దిగమ్రింగె; సింగమది వేడ్కగాంచి యగ్గింపఁగగ. 196

ఉ. కావున నీచశత్రునకుఁ గావలె నీచుఁ డొకండు, సింగపుగ
లావది యేమిచేసె నలలాఁగవసించెడి యెల్కమీఁద? న

జ్జే విను నీపయిఁ గురునియే డ్తెఁయుఁ బనిసేయు లేద, నీ
వేవియె తప్పుఁగూఁత లొకఁ డేగతిఁ బ్రేలెదు నెగ్గెఱుంగమిఁ. 197

శా. "రంతుల్ మాను" మటంచు మిఱ్ఱొదవు నీరంధ్రావివేకాన్విత
స్వాంతు న్నిన్నును నన్ను సత్సభకు నీడ్వఁ జేసి యస్మృత్కృవా
గ్వాంతుల్ మాన్చి శిరోభరం బుడిపి పై వాత్సల్యముఁ జూపి ధీ
మంతుల్ మెచ్చ ననుగ్రహించునఁట ! యీమర్యాద లాలించితే. 198

శా. రంతుల్ మానఁడు తిర్పతిద్విజుఁడు నీరంధ్రావివేకాన్విత
స్వాంతభ్రాన్తనిరంతరానృతవచఃపర్యాంతదుష్కల్పనా
ధ్వాంతకాంతకుకావ్యనవ్యరవిదీవ్యద్భవ్యతేజోంచితా
హంతాదంతురవాక్పరిణాళికల నీహామ్మార్ప కేనాఁటికిఁ. 199

శా. రంతుల్ మానఁడు తిర్పతిద్విజుఁడు ధీరమ్మన్యతారుద్ధత
స్వాంతాత్యంతదురాగతపరిణనీచాచారవాచాటకా
చాంతానంతకృతఘ్నతాభరసురాసర్వస్వనిర్వాపణ
ధ్వాంతుల్ కొండొక వృద్ధిచేసి మొగముల్ వాడింప కేనాఁటికిన్. 200

శా. అంతుల్ మానఁడు తిర్పతిద్విజుఁడు వికాంతాఖిలాశాంతనై
రంతర్యపరితిభాసమగ్నికవితారాజ్యంబు పాలించు ధీ
మంతుఁ జేశికు దూఱినాడిన భవన్మంతుస్థితుల్ వోవఁ ద
త్కాంతాంఘ్రిద్వయి మీశిరంబు లిరవొందఁ జేయ కేనాఁటికిఁ.

శా. అంతుల్ మానఁడు తిర్పతిద్విజుఁడు సారగ్రాహివిద్వన్మన
శ్చింతాధాయితథాకృతానుకృతరాశీభూతవాగ్జాతకు
ద్ధాంతాలంకరణైకతానకవితాధార్ట్యంబునంజేసి గు
ర్వంతస్తాప మొనర్చు నీచరిత మేఁదఁ జేయ కేనాఁటికిఁ.

శా. అంతుల్ మానఁడు తిర్పతిద్విజుఁ డనర్ఘ్యగ్రావభూమీనట
త్కాంతుద్వేషిశిరస్సగామరసరిత్కల్లోలలోలార్భటి
సంతానోపమచారుధారకవితాసంతోషితాశేషభూ
కాంతాస్థానచరున్ గురున్ జెనఁకుపాపం బాప కేనాఁటికిన్.

శా. అంతుల్ మానఁడు తిర్పతిద్విజుఁడు రారాజద్యశఃకన్యకా
సంతానాయితభూమిపాలకసదాస్థానంబునం దుండియుఁ

జింతాకంతయు లేక పౌరుషముతో సిగ్గుఁ విసర్జించి యు
త్యంతాసభ్యములాడు కాకవుల కార్యం బార్య కేనాఁటికిఁ. 204

శా. అంతుల్ మానఁడు తిర్పతిద్విజుఁడు సర్వాఘ్రాభృదాస్థానకు
ద్ధాంతస్థానచిరప్రసాదితయశ స్తన్వీసదోపాసనా
శ్రాంతశ్రాంతయశఃప్రభూతకవితాసామ్రాజ్యసింహాసనా
క్రాంతుఁ దేశికు దూఱు మోఱకుల పొంకం బార్య కేనాఁటికిఁ 205

శా. అంతుల్ మానఁడు తిర్పతిద్విజుఁడు పర్యాయదృతానేకసా
ధ్వంతేవాసికృతావధానసమయవ్యాఖ్యానవిఖ్యాపితా
శాంతస్థాయియశఃప్రసూనకవితాసౌందర్యరాజద్గళో
పాంతుఁ దేశికుఁ దిట్టు కట్టిఁడుల గర్వంబార్య కేనాఁటికిఁ. 206

శా. అంతుల్ మానఁడు తిర్పతిద్విజుఁడు నిర్యన్మాధురీహూత స
ర్వాంతర్వాణివరేణ్యపూతరసనాధారాదరోదాహృతా
వంతశ్లోకరసోరుపద్యరసపానాప్లాయిసాధుస్తుతో
దంతుఁ దేశికుఁగూర్చి వ్రాసిన యసత్యాల్ మాన్ప కేనాఁటికిఁ. 207

శా. అంతుల్ మానఁడు తిర్పతిద్విజుఁడు పారంపర్యసంప్రాపితా
చాంతామేయరసప్రసిద్ధకవితాసౌకర్యసాఫల్యకృ
ద్వ్యంతాసంఖ్యనవప్రబంధపఠనవ్యాప్తిర్లింగాభిధా
నంతుఁ దేశికు నొంచుపంచకుల పొం గార్పింప కేనాఁటికిఁ. 208

శా. అంతుల్ మానఁడు తిర్పతిద్విజుఁడు నిర్లజ్జావలేపుల్ వృథా
హంతాదంతురితాంతరాత్మకు లసత్యాలాపమూలాశ్రయుల్
భ్రాంతుల్ దుష్కవితారసజ్ఞులగు మూర్ఖశ్రేణి ప్రత్యర్థులై
గంతుల్ వైవఁగ వారిగంతు లఱఁగాఁగం జేయ కేనాఁటికిఁ. 209

శా. అంతుల్ మానఁడు తిర్పతిద్విజుఁడు మార్జారాభియానాదృత
స్వాంతంబౌ గజమట్లు కత్తృణము గాల్పం బూను కాలాగ్నియ
ట్లంతేవాసికృతాపరాధజనితాహంకారుఁడైపోరు ది
గ్దంతిఁ దేశికు వేఁడఁబోని ఖలకృత్యం బార్య కేనాఁటికిఁ. 210

శా. అంతుల్ మానఁడు తిర్పతిద్విజుఁడు పార్శ్వాతిరేకమ్మునఁ
గొంతేరమ్మలు మందు కయ్యమునకుఁ గూకట్లు జాడించి కా
సంతైనం దర్పపలేక పాఱుదురుగా కవ్వారిఁ బాకాలయా
శ్లంతస్థాయిఁల బైట కీడ్చి వదరుల్ మాయింప కేనాఁటికిఁ. 211

శా. అంతుల్ మానఁడు తిర్పతిద్విజుఁడు దుర్గర్వపర్వికోపమ్మునఁ
ఖ్యంతవ్యమ్ములు గాని నేరములు లక్షుల్ నేసి యాపిమ్మటఁ
గంతవ్యంబు నెఱుంగలేక మనముఁ గంపంబు వేధింపఁగా
గ్రింతల్ దూటియుఁ బేర్లువాండ్రి పస గంగంగల్ప కేనాఁటికిఁ. 212

శా. అంతుల్ మానఁడు తిర్పతిద్విజుఁ డనిర్వాచ్యప్రభావోల్బణా
కాంతానేకశతావధానకవనప్రారంభవేళాకృతా
త్యంతస్తోత్రిసముత్సనుత్కహిమవత్కన్యాదయాగణ్యకృ
తాంతుఁ దేశికు నల్వఁ గొల్వని యకృత్యంబార్ప కేనాఁటికిఁ. 213

శా. అంతుల్ మానఁడు తిర్పతిద్విజుఁడు సారస్యజ్ఞుచే గ్రంథముఁ
సాంతంబుఁ జదివించి యందలి యసత్యాలాపముల్ చించి మీ
చెంతఁ మీకృతులందు గోమయపయస్సేకంబు చేయించి భూ
కాంతాస్థానములందుఁ దద్యశముఁ బ్రాఁకంజేయ కేనాఁటికిఁ. 214

శా. అంతుల్ మానఁడు తిర్పతిద్విజుఁడు స్వారాజేనియుం బౌరుషా
క్రాంతంబైన మనమ్ముతో సతతముం గాల్ద్రవ్వు మాతోడ స్వో
పాంతంబందొ మఱెందొ యొక్కసభఁజేయంజేయు మీ మా కవి
త్వాంతర్యమ్ములుచూపి మీపొగరు మాయఁజేయ కేనాఁటికిఁ. 215

శా. అంతుల్ మానఁడు తిర్పతిద్విజుఁడు సంరంభమ్ముతో వర్ధి తా
హంతావేగముతో వధానభృతవిద్యాచాతురీధాటితోఁ
బంతంబొప్పఁగ వచ్చి పండితకవీట్పార్శ్వంతమ్మునం బాండితీ
కుంతాగ్రిమ్మున గొంతునొక్కి చపలోక్తుల్ మాప కేనాఁటికిఁ. 216

శా. అంతుల్ మానఁడు తిర్పతిద్విజుఁడు మర్యాదావిదుఁ భూపతిఁ
దాంతుఁ దాతృశిరోపతంసు నయవిద్యాజన్యసౌజన్యసి
ద్ధాంతుం గొల్చియు సుంతయేని యభిమానాహంయువుల్ గాక వి
క్రాంతాలాపము లాడువాండ్ర తలభారం బూడ్ప కేనాఁటికిఁ. 217

శా. అంతుల్ మానఁడు తిర్పతిద్విజుఁడు వైరంబున్నచోఁ బౌరుషం
బెంతేఁ జూపెడి వెల్మరాజ్యమున "మేమే" యుంచుఁ గైతమ్మునఁ
గంతుల్ వేయుచు వ్రాఁతవ్రాయుచుఁ గ్రియాకాలమ్మునఁ భీతి నా
పాంతం బోవని మోసగాండ్ర కలరూపుం దేల్ప కేనాఁటికిఁ. 218

శా. "అలఁతక జెందకు" మంచు మిన్కొదవు ని న్నం తేవసద్ధర్మసం
చలితుక దుర్లలితుక దురాగతు దురాచారపరిచారుక సభా
స్థలి కెక్కించి స్ఖలఁద్వచస్కు, గళదుద్యత్నోదుఁ గావించి లో
కులకుక జూపి శిగోనతుల్ గొని కృపాంకూరచ్ఛటల్ నించి ని
చ్చలు రక్షించి యనుగ్రహించునఁట! తచ్చాతుర్యముక గంటివే? 219

మ. "అలఁతక జెందఁడు వేంకటాచల"మపాత్రాం తేవసద్ధుర్మదా
విలనిర్భీకకృతఘ్న తాజ్వరభరోద్వేగప్రభావప్రభా
స్ఖలదాచారవచఃపరిచారవిలయాఖండౌషధప్రాయని
ర్మలనీహారమనోహరాత్మకృతిఁ బర్వంజేయ కేనాఁటికిక. 220

శా. 'రాపుల్ వీడు' మటంచు మిన్కొదవు ధీరమ్మన్యుని న్నిన్ను దు
ర్వ్యాపారుక సభలోని కీడ్చి భవదారబ్ధాపవాదాన్మతా
లాపంబు ల్మొదలంటఁ గాల్చి పయి వాలాయంబు శిక్షించి నీ
పాపంబూడ్చి నతుల్ గ్రహించునఁట! తత్పాత్రగల్భ్య మూహించితే! 221

శా. 'రాపుల్ వీడఁడు వేంకటాచల' మసారస్ఫారఘోరాన్మతా
లాపాం తేవసదాస్యకర్కటవిశాలశ్వభ్రిదుర్ద్వార్బహిః
ప్రాపత్కారతరావిలాంబుపృషదాపత్పాత్రికాత్మీయవా
గ్భ్రిపాసారపరంపరావిభవముల్ గుప్పింప కేనాఁటికిక. 222

శా. 'డంబాల్ మాను' మటంచు మిన్కొదవు ప్రౌఢమ్మన్యతాదోషమూ
ఢంబైనట్టి భవన్మనంబునకు వ్రీడక బుట్టఁగాఁజేయ ని
న్నుం బాండిత్యనిధాను లుండు సభయందుక బట్టి రెట్టించిగ
ర్వంబు న్మాన్చి యనుగ్రహించునఁట! తదాత్మల్యమూహించితే? 223

శా. 'డంబాల్ మానఁడు తిర్పతిద్విజుఁడు' వీర్డాశూన్యధన్యేతరా
లంబాలంబితగర్వధూర్వహదురాలాపానులాపస్వన
చ్ఛంబూకాయితనష్టధీకవికృతచ్ఛాత్రిపచారస్వరూ
పంబుక బూర్తిగ రూపుమాపి దెసలం బ్రాఁకింప కేనాఁటికిక. 224

ఉ. దవ్వులనుండి ప్రేలుటది త, ప్పెదిరించి వచింత మఁదులో
నవ్వులొ పువ్వులో? జగమునన్ మనకబ్బెడి, నందుకై మది
న్నెవ్వగ గూరెనేని విను నీచతకున్ గుదురా పరిసంగముం
దవ్వకు శీర్ష మిప్పటిక తద్దయు బొప్పెలుగట్టఁజూచితే. 225

మ. అవమానంబన వేఱెయన్నదియె కట్టా? చాలుమూలమ్మలన్
దవులంబోని యవాచ్యవాచకములన్ దద్దన్ బ్రసంగించుచున్
భువినెందుం దలవంపుగల్గు సరణిన్ బోనెంచుకన్నన్ హరీ!,
శివ! రామా! కరుణించి నాసఖు నెటో చీవాట్లు వైపంగదే. 226

మ. భగవంతుండవు నీవు, సీకొరులు చెప్పంగాఁ బనేమయ్యా? నే
నగుదున్ శిష్యుఁడ వేంకటేశ్వరున కీయన్నంబు తచ్ఛిష్యతా
ధిగతంబే; యటులయ్యు నగ్గురుపతున్ దిట్టంగనుంకించు నా
తెగువ న్నీ వఖిలమ్మునున్ సయిచి వర్ధిల్లంగఁజేయంగదే! 227

మ. చెలి యొక్కండు పురాకృతంబు కలిమిన్ సిద్ధించె; నవ్వాఁడు రో
తలకున్ దింపె నధోగతింబడితి డెందంబూఱటం గాంచ ది
క్కలి యేరీతిఁ బొకాలు నీకరుణచేఁ గా కోమహాభాగ! యీ
తులువన్ దప్పలు సర్వమున్ సయిచి నిర్దుష్టాత్మఁగాఁ జేయవే. 228

మ. పగఁజూపం డిపుడేని దేశికుఁడు; తత్పాదద్వయిన్ జూడఁబో
వఁగఁ బ్రీతింగని ప్రోచుఁగాని, యెటులో వాపోయి వాపోయి యే
మొగమున్ బెట్టుక దేశికోత్తమపదమ్ముల్ చూడఁగాఁబోదు నో
భగవంతుండ! యుపాయమున్న నెటిఁగింప న్నిన్నుఁ బ్రార్థించెదన్. 229

శా. అన్నం బేరు భుజింపరే! యసృతవాగాలంబనప్రాప్తమా
నన్నం బన్నమె, సున్నమే మెఱుఁగుగాదా, దానికన్నన్ శివా!
బన్నంబందు మునింగితిన్ జెడితి నాపన్నున్ గురుద్వేషసం
పన్న న్నెట్టులో కృపాంబునిధివై మన్నించి రక్షింపుమీ. 230

శా. నాకన్నన్ గలుషాత్మ లెంతటివొ నిన్నున్ ధ్యానించి పాపమ్ములన్
వీకన్ దుర్చించి యధోగతుల్ గొనక నీవిఖ్యాతికిన్ సాక్షులై
శ్రీకిం దక్కక యీయిలన్ మెలఁగి పైఁజెన్నొందు లోకమ్ములన్
బ్రాఁకన్‌గల్గి రటంచు వింటి; నటు నన్ బ్రార్థింతుఁ గాపాడవే. 231

మ ఎఱుఁగన్నేరక తప్పుతోర్చివలకు న న్నెవ్వాఁడు పోఁదోర్చె న
మ్మెఱుఁగుంగూడ సహించి యిప్పుడయినన్ ముందైన సద్బుద్ధికిన్
దెరువుంగా నొనరించి దుర్గతుల నందింపన్ బ్రియత్నింప కే
ర్తైఱ రక్షింపఁగదయ్య నీకరుణ ప్రమందించున్ సమస్తాళుమల్. 232

మ. గురువుం దిట్టు టొకండె కాదు మఱియున్ గ్రూరత్వముల్ పెక్కు నే
మర కేవేవియొ సల్పియుంటి; మది యన్యుల్ గూడఁ గావింపియుం
దురుగా, కీగురుదూషణాఘమున కెఁదున్ జొచ్చువా రుండఁబో
వరు మమ్మున్ బలె; దీని మారణమొనర్పన్ దేవ! యత్నింపుమా. 233

మ. ఒరులే చెప్పిన నాకుఁ బుట్టినను నీయుద్రేక మెంతేనియు
న్నరకంపుం దెలివోఁగదా? యొటు మది న్నా కూఱటల్ గల్గు? దే
వర కారుణ్యము దక్క నీయఘము సంబాళింప వేఱొండు ది
క్కరయంగాఁబడ దట్లుప్రోచెదొ! మహాత్మా! పాపదావానలా! 234

మ. గురుఁ డాడం దన్నృతమ్ము నేనెఱుఁగుదున్; గొండొక్కఁ డాడంగ న
ద్దురితాత్మున్ గరుణింపఁ డిక్కతన నే ద్రోహి న్ననున్ నైపకే
డ్తైఱ శిక్షింపఁగఁబూనె, నట్లగుట యెంతే మంచికిం ద్రోవ యం
చరయన్నేర్చియుఁ గాలకర్మమున నిట్లైతిన్ శివా! ప్రోవవే. 235

మ. అతఁ డేత ప్పొనరించినన్ సయిచు శిష్యవ్రాతమున్ బేర్మి; నా
నృతవాగ్ద్రోహ సహింపఁ డాదురిత మే నేనూఁత గాఁ గొంటి స
మ్మృతి లేకుండియుఁ గోడివానికతనం బాపంబు నానాఁట నా
మతి నిట్టింకులు వెట్టసాఁగె నెటులో మన్నింపు మోదేవరా! 235

మ. 'ననుఁ బ్రార్థించెదవేల? దేశికుని సన్మానించి నీతప్పులన్
వినుపన్ రాదె? "యనుగ్రహింపు" మనుచున్ వేఁడంగ రాదే?' యటం
చనెదేమో? సుఘనైనమార్గ మదియేయౌ, నైన నాకీభవ
మ్మున కాయోగ్యతలేదు; నీవెటులో యీమూఢున్ గటాక్షింపవే. 236

శా. పై కేకూఁతలు గూసినన్ గురుని సంభావింపకున్నట్టి దు
ర్ధీకుండంచుఁ దలంపఁబోకు ననుఁ, దాదృఙ్మానసార్చావిధా
నైకాలంబమ నీవు ప్రోచుటకునై హర్షింపఁగావచ్చు నే
దోకర్మమ్మున నిట్టులైతి నిది నీ వూహించి రక్షింపవే. 237

మ. గురుఁడున్ దేవుఁడు నిర్వురేకద? నరున్ గోపించినన్ గాచినన్
గరుణాళున్ గురు వీడి పాపమునకున్ గారాపుచుట్టంబనై
తరణోపాయము లేక నీచరణముల్ ధ్యానించుచున్నాఁడ దే
వర! యీ "దాసరి తప్పు దండమునఁ బోవన్" జేసి కాపాడవే. 238

శా. ఐదా తోఁడులు వోవ్రదెంచెఁ గలహం బారబ్ధమై; కృష్ణుఁ డే
సోదో గిల్కు నెకాని శాంతికొఅక్కై చూడండు; నే నింట నా
మోద మ్మించుక లేని మోమున నఘమ్ముల్ ప్రేల నిట్లుంటి, నా
కేదేరీతిని గోడుపాపఁగ దె లోకేశా! కృపాశాలివై. 239

మ. అని యెంతేనియు వేఁడి వేఁడి మది కాయాసమ్మురా నిద్రగై
కొని స్వప్నమ్మున నెవ్వరో యొకరు "నీకుఁ దేశికాంఘ్రిద్వయా
ర్చనచేఁదక్క శమంబుగల్గ దుర కాశాపాశబంధమ్ము చే
ననిశంబుఁ శివు వేఁడి యేమిఫల? మయ్యాచార్యు సేవింపుమా! 240

మ. ఎపరిఁ ధిక్కృతిచేసి నీపఘముచే నిల్లైతివో, వారినే
యవివేకం బఱఁజేసి వేఁడికొను మల్లంతన్ సుఖంబబ్బు మో
ము వికాసమ్మునఁ బొల్చుఁ బాతకశతమ్మం బోవు లోకమ్ములో
నెవరు న్నిన్నని దూఱఁబోపరు మనోభీష్టంబు సిద్ధించెడిన్. 241

మ. "ఒకచో నొప్పియు నొంట రక్షయు"నెటుల్ యోగించు? నీచేయు పా
తక మెల్లన్ గురుమాషణాత్మకమకాదా? దానికిన్ దేశిక
ప్రకటాంఘ్రిద్వయసేవ మారకమగున్, బ్రాల్మాలఁగాఁబోకు నీ
కకలంకత్వమె కామ్యమైనయెడ నాయాలోచనం బట్టుమా. 242

మ. "గురువీడన్ జనుఁగా, కయోగ్యుఁడయినన్ గూటించి తిట్టంబనే
మిర? యోరీ! యసృతాత్మ!" యంచు నిను నమ్మృత్యుంజయుఁడన్నను
త్తర మొండున్నదె? యేల యిట్లు గతమున్ ద్రవ్వన్, శివున్ వేఁడఁగాఁ
గరుణింపం డతఁ; డేగి వేఁడుము గురున్ గారుణ్యమున్ జూపెడిన్. 243

మ. హరుకోపమ్ము గుయుండు దీర్చ, గురుకోపాటోపమున్ దీర్చ శం
కరుఁ డేమాత్రముఁ జాలఁ డీనుడి నెఱుఁగన్ జెప్పి నీదేశికుం
డరరే! యాహితమెల్లఁ బోవిడిచి "దేవా! నన్నుఁ బోర్వంగదే!
పరమాత్మా!" యనినంతనే శివుఁడు నిన్ బాలింప నేతెంచునే. 244

మ. శివుఁడేమీ! యవివేకియే, యతనికిన్ "నై" న్నింతయున్ లేద? "మె
చ్చి పరంబాతఁడు కూళరక్కసుల కిచ్చె న్నన్ను రక్షింపఁడే?
యవివేకాత్మ" నటంచు నెంచితివో? గుర్వాక్షేపకుం డెవ్వఁ డా
శివుచేఁ బ్రోపఁబడెన్? వచింపు మొకనిన్ జేయెత్తి యున్మత్తుఁడా. 245

శా. 'కాకం' బేమిటి ? 'తీతు' వేమిటి ? వృథాకాఱుల్ ప్రలాపించి యీ
శోకంబేటికి నేఁడు ? పోయిలితి వెదో శోకించి యిప్డేమగున్ ?
వాకుల్ జాటితి వేడ్డెఱున్ దుదకు "దేవా ! ప్రోవు" మన్నన్ శివుం
డాఁకొట్టన్ వెఱవాఁడె ? యింత యవివేకోద్రేకముల్ సైఁచునే. 246

మ. గురుఁడే తండ్రి, గురుండె దాత, గురుఁడే కూర్మిరాఘుసంహర్త, డే
వరయున్ శ్రీగురుఁడే, గురున్ దెగడి దేవళ్ళ న్నతింపన్ వృథా
యఱుపుల్ వారు గణింపఁబోరు; చను మయ్యాచార్య సేవింపు ము
ర్వర పర్తింపుము శీర్ష మెత్తికొని పాపంబెల్ల గూపెట్టఁగన్. 247

శా. ఈలీలన్ జనుటొప్పు లేనియెడ మున్నె ట్టట్టులే దబ్బఱల్
వాలాయమ్మును గిల్కఁ-చున్ శిర మధోభాగమ్ము వాంఛింపఁగాఁ
నోలిన్ గాలము సర్వముం గడపి శాస్త్రోక్తప్రకారమ్ముగాఁ
బాలింపన్ జనుమీ! యఘుంబొ? సుకృతప్రాగ్భరమో? యన్యమో? 248

శా. నాకుం దోఁచినరీతి శాస్త్రగతికిన్ భంగమ్ము లేకుండ, ధ
ర్మైకాయత్తులు మెచ్చురీతి భవదీయాంతర్గతిన్ జట్టి నీ
శోకంబాఁగు నుపాయము న్నడివితిన్ శోధించి; నీమిత్రు దు
ర్థికున్ బట్టక వేగ బాగుపడుమీ? దేబయ్యవై పోకుమీ!" 249

మ. ఇటు బోధించినయట్టులై నిదురమ త్తెండేఁజనన్ మీఁద దృ
క్పుటముల్ విచ్చి దెసల్ గనుంగొని తనున్ బోధించు నప్పూరుషుం
డట నెందున్ గనరామి "స్వప్న" మని తా నద్దాని భావించి య
ప్పటి కాయోజనతోడ నుండె గురుదేవద్వేషదోషార్తుఁడై. 250

శా. లోఁ "దప్ప" ంచు నెటెంగి,పై కఘుపుజల్లుల్ వీఁక వర్షించును
న్మాదిన్ శిష్యునెఱుంగుఁగాక జగ, మంతస్తాపముం బట్టియే
పోఁదోర్గియన్ బ్రియతింతుగా కఘము శంభుండాదియా దేవతల్
వాదంబియ్యది శిష్యశాసకముగా వర్ధిల్లుఁగా కెల్లెడన్. 251

ఇది శ్రీ కింకవీంద్ర.....

తిరుపతివేంకటేశ్వర కవి ప్రణీతమ్మగు

గీరతమ్మున లోకాభిరామాయణము

సంపూర్ణము.

on

తప్పొప్పుల పట్టిక.

పుట.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
3	25	పోంపిరివోఁగా	పొంపిరివోఁగా
4	9	ముందర	ముందఱ
18	4	కట్టిడి	కట్టిఁడి
18	10	బూతుఁగూఁతల	బూతుఁగూఁతలం
22	20	బ్రగ్గడ	బ్రొగ్గడ
,,	,,	పాఱులు	విప్రులు
26	27	కురుకూలా	కురుకులా
29	11	కూఁతు	కూతు
36	22	వీకఁ	వీఁకఁ
37	10	సైపకే	సైఁపకే

మఱియు 35 వ పుటలో మొదటి పద్యమున మూఁడవ పంక్తి చివరనున్న 'లో' యను నక్షరమును 'ని' గాఁ బఱించి నాల్గవ పంక్తి వదలివేయఁ గోరెదము.

లోకా.

గుంటూరి సీమ

(పూర్వరంగము)

ఉపోద్ఘాతము

(ప్రథమ ముద్రణము)

"పుణ్యం కర్తుం గతవతి జనే పాప మభ్యాయతీతి"

'కాళీసహస్రము'

చదువరులారా !

"పుణ్యానకుఁ బోయినఁ బాపమెదురయ్యె" నను సామెత నెఱుఁగనివారే లేరుకదా ! ప్రకృత మీ గుంటూరిసీమలోని చరిత్ర మంతయు నీసామెత కుదాహరణమే యగు నని తుట్టతుదకు మీరే నిర్ణయింతురని మానమ్మకము. శ్రీకొప్పరపు సోదరులు గంట కిన్ని వండలు చెప్పిరి, అన్ని వందలు చెప్పిరి, కడుఁ జూరుకుగాఁ జెప్పెదరు, లోనగునంశములను బత్రికాముఖమునను, ఆప్తులద్వారమునను విని ప్రథమమున వారి ధారావిషయమున మా కొక విధమైన యక్కజమును, అవిశ్వాసమును జనించి యొక్కపరి ప్రత్యక్షములోఁ జూడ వేడుక పుట్టినది. ఈ వేడుకకుఁ గారణము, మేము గూడ నాశుకవుల మగుటయు, ఐనను వీరిని గూర్చి ప్రాసెడి వార్తలలోఁ గప్పట్లు నన్నివందలు చెప్పియుండకపోవుటయు, నిజముగా సోదరు లట్లు చెప్పుదురా? చెప్పుదురుగాక, అది కవన మను పదమునకుఁ దగియుండునా? అను సంశయము కలుగుటయునని యెఱుఁగునది. 'సంశయ మున్నప్పుడు మిన్నకుండక బందరురప్పించి వారిని ప్రత్యక్షములోఁ జూడనెంచనేల' యని మీరు శంకింపవచ్చును. మీశంక యుక్తమైనదియే కాని ఈయంశములను మాకు వ్రాసినవారిలో నొకరిద్ద ఱట్టివారుగా నున్నారు. పత్రికలలో నాయా యీ పెద్దమనుష్యులు నుతించి చెప్పిన పద్యములు 'పరగుణ పరిమాణాణు పర్వతీకృత్య' అను భర్తృహరి వచనమున కుదాహరణములు కావచ్చు ననుకొన్నను బరమాప్తులగువారు మాకు ప్రాయు నుత్తరము లట్టివను కొనుటకు మన మొప్పికొన్నదికాదు. ఆ ప్రాసినవారిలో నొకరు బందరునివాసులును సంస్కృతాంధ్రిహూణభాషావిశేషజ్ఞులును నగు, మ॥ రా॥ రా॥ కానుకొలను త్రివిక్రమరామారావుగారు. వీరు బి. యే. పరీక్ష ప్యాసుచేసి బందరు

నోబిల్ కాలేజిలోఁ గొన్ని పత్సరము లుపాధ్యాయపదవిలో నుండి పదపడి బి. యల్. చదువుకొనుటకు గాఁ జెన్నపురికి వెళ్లియున్నకాలమున శ్రీకొప్పరపు సోదరు లకృడకు దయచేసియుండిరి. వీరి యాశుధారను వారు పరీత్యక్షముగా జూచి యుత్తరమును వ్రాసిరి. వేటూరి ప్రభాకరశాస్త్రి వీరికన్న ముందే శ్రీకొప్పరపుఁగవులనుగూర్చి నుతించుచు...

"మున్నుమా, తిరుపతివెంకటేశ్వరులఁ దెల్పెదఁ బిమ్మట మిమ్ముఁ దెల్పెదఁ"

అని వ్రాసిన సంగతిని శశిరేఖలోఁ జదివియుంటిమి. దీనిచేఁ గొంత విశ్వసించుటచేతనే కవ పుటలో నుదాహరించిన పద్యములను జెప్పితిమనియు వారిని సగౌరవముగ నాహ్వానించితి మనియుఁ బ్రార్థించుచు నెఱుఁగుదుమాక. ఈయాహ్వానానంతరము శ్రీరామారావుగారి యుత్తరము వచ్చినది. ఆయుత్తరమును మేము కృష్ణాపత్రికకిచ్చి ప్రకటింపఁ జేసితిమి. ప్రకటించునప్పుడు పత్రికవారు తుట్టతుద నున్న కొన్నిపంక్తులను దీసివేసిరి. ఆపంక్తులలోని యర్థము మాత్రమే మాకు జ్ఞప్తియం దున్నదిగాని సరిగా నక్షరములు జ్ఞప్తియందు లేవు. శ్రీరామారావుగారు శ్రీసోదరులనుగూర్చి వ్రాసివ్రాసి యొందులకో గాని 'హను మంతునిముందఱి కుప్పిగంతులు' అను సామెత నుదాహరించి 'ఈవిషయము తమ కొక లెక్కలోనిదికాదు. ఐనను మాయానందమును విన్నవించినందుల కన్యథా తలంపకుందురుగాక' అనునర్థ మిచ్చువాటలను వ్రాసి యున్నారు. ఆయుత్త రమునూడ నిందుదాహరింపవలసినభారము మామీఁద నున్నను ఇక్కడికే గ్రంథ విస్తరమగుటచేఁ బ్రకటింప లేకపోతిమిగాన వలయువారు 1910, 1911 సం॥ కృష్ణాపత్రికలు చూడఁగోరెదము. ఇటీవల రామారావుగా రొకపరి చెన్నపురి నుండి వచ్చినప్పుడు కార్యవశమున మేమును వారును గృష్ణాకార్యస్థానమున కేగితిమి అప్పు డాయన తను యుత్తరములోని తుదియంశమును దీసివేయుటను గూర్చి చాల నిష్కర్షగాఁ బ్రసంగించిరి. అది యంత యావసర మని మేము భావింపలేదు. ఏమంటిరా? ఆయుత్తరము శ్రీసోదరులయాన్నత్యమును దెల్పుటకేర్పడినది. వారియందలి దయయో అభిమానమో యేదో యాయుత్తరమును మాచేఁ బత్రిక కెక్కించినది, అందులో మాయాన్నత్యము కూడ నేల ప్రకటింపఁబడవలెను, తీసివేసినవారే సదాశయముతో దీసివేసిరను మాకదిసమ్మతమే యయ్యెను. ఆకూటలున్నచో సోదరులు చాల గొప్పవారనియు, తి॥ వెం॥ కవు

లంతకన్నను గొప్పవారనియు లోకులకుఁ దోఁచు నని యే కదా! మేమభిల షింప వలసినది ఆయభిలాష మా కప్పుడే కాదు, ఇప్పుడును లేదు, దాని నటుండనిచ్చి శ్రీ మాకొప్పరపు సోదరులకును మాకును గల యనురాగసంపత్తిని గూర్చియే కొంత ముచ్చటింతము. శ్రీసోదరులను మేము ప్రీతిపూర్వకముగా నా హ్వా నిం చి న పి మ్మ ట ఁ గొంతకాలమునకుఁ బత్రికాముఖముగా మమ్మును గొంత భూషించుచు ననఁగా నిప్పు డెంత తీవ్రముగా దూషించుచు న్నారో అంతకు ముమ్మడుఁ గధికముగా భూషించుచుఁ బెద్ద సమాసములను బెట్టిన పద్యములను వ్రాసి తుట్టతుదను వచ్చుటను సూచించిరి. పచ్చినప్పుడు వారికి గాఁదగిన సమ్మానాదికమునుగూర్చి బ్రి॥ శ్రీ॥ రావుబహద్దరు పురాణం వెంకటప్పయ్య పంతులుగారు, శ్రీ గౌరీనాథశాస్త్రులవారు, లోనగు పెద్దలును హిందూ హైస్కూళ్లు విద్యార్థులను పిల్లలును సాక్షులే. కాన విస్తరింపఁ బని లేదు. ఒక మనవి; జరుగని విషయము నింతమాత్రము వ్రాయుటయుఁ నిప్పు డెయోజనమే యని మీకుఁ దోఁపవచ్చును. అట్లు తోఁచుట యుక్తమే కాని యీసమ్మానము సోదరు లిక్కడకు దయచేసినచో నిప్పుడేని జరుగఁగలదు ఎటిఁ గియో, యెఱుఁగకో మొదటి యాహ్వానములో వారిని శ్రద్ధాపథానమందుఁ గూడ సమగ్రులని మేము వ్రాసియుంటిమి నిజ మిటీవలఁ దెలిసినది. దానింగూర్చి యీ కిందిపద్యములు విస్పష్టముగాఁ దెల్పఁగలవు.

(1912 సం॥ మార్చి యేప్రిల్ కి-4 సంచికల అభినవసరస్వతి నుండి.)

బ్రి॥ శ్రీ॥ జానపాటి పట్టాభిరామశాస్త్రులవారికి—తిరుపతి వేంకటేశ్వరులు నమస్కారపురస్సరముగా వ్రాసికొను విజ్ఞాపనము.

1912 ఫిబ్రవరి సంచిక యగు మీ అభినవసరస్వతిలో మ॥ రా॥ రా॥ కొప్పరపు సోదరకవులు మీ కేర వ్రాసిన యుత్తరమును బ్రకటించి యున్నారు. అందు సుంతయేని మా పరిస్థితో నవసరము లేకున్నను సీ. "తిరుపతి వేంకటేశ్వరు లట్లు మముఁ దిట్టి" అని యొక తుట్ట మాపై మోపియున్నారు అందు మీఁద నీ కిందిపద్యములు వారినిగూర్చి వ్రాయవలసి వచ్చినవి. వీనిని మీ పత్రికయందుఁ బ్రకటింప వేఁడెదము.

ది 5-4-12

తిరుపతి వేంకటేశ్వరులు.

హిలోపదేశము

మ. అకటా! 'మమ్మును దిట్టి దెప్పి'రని నే డాత్మక్ష విచారించు మీ
వికలత్వం బది మా మనంబు మిగులక్ష వేధించెడి; న్నా'డు తీ
రికదా! చక్క'గ నుండలేక యెవరో నేర్పరేపు మీయంత మీ
రెకసక్కెమ్ములకుం గడంగితిరి; మేలే కొప్పరంపుం గవుల్! 1

శా. పశ్చాత్తాపము' దెల్పినందులకు మీ భావంబు మెచ్చంగనౌ;
దుశ్చిత్తు న్మిము' దోషి, రప్పు డెదియక్ష దో'పంగ'బోదయ్యె; నం
తశ్చాంచల్యము బైట వేసితిరి చింత ల్సేయ నేమియ్యెడక్ష?
నిశ్చింతంబుగ నుండ కిప్పు డిది చన్నే కొప్పరంపుం గవుల్! 2

మ. కలదేమో కలదంచు' దృష్టిపడ కెక్కెమ్ములక్ష లేని కొ
త్తలకుక్ష యత్న మొనర్చి యిప్పు డిటు చింతామగ్నులై సారె మ
మ్ముల దూషించిన నేమి లాభ? మెటు తప్పుక్ష బవ్మ్రవాల్? లేరు మి
మ్ముల' బోల్చేపిరొ వారినే యడుగు డిప్డుం గొప్పరంపుం గవుల్! 3

శా. మాకుం గావలెనేమి మీ గొడవయుక్ష మాన్యంబు మీ కైతయుక్ష?
లోకు ల్కాకులు, సత్య మెట్లొ యబుకుక్ష లోలోన నేవార లే
వాకు ల్లోకిన లేని శక్తి గను నెవ్వా'? డెందు నిర్హేతు వీ
చీకుక్ష జింతయు' దెచ్చుకొంటి రిటు లిస్సీ! కొప్పరంపుం గవుల్! 4

మ. మొగమేనిక్ష గనకుండ' బత్రికను ము న్ముమ్ము న్నేము మీకంపి పే
ర్మి గనక్ష జేసితి మంతలో నిముడ కేరే' బోరణంబేయ నే
తగవో యెల్ల రిసీ యనందగిన దంతం దెచ్చికొన్నారు పూ
ర్తిగ మీలోపమె మీకు నష్టి నొడ'గూర్చెం గొప్పరంపుంగవుల్!

శా. మీవారందఱు' మమ్ము' దిట్టినను నెమ్మి న్మిమ్ము న్మి భూషించినక్ష
మావారందఱు' మిమ్ము' దిట్టినను గర్నక్ష మమ్ము భూషించినక్ష 6
జేవ ల్లేనివి వచ్చునే యకట! సుశ్రీ మించు సామర్థ్య మే
మీ, వాసిన్ జెడుటేమి? వేకొకరిబల్మిక్ష గొప్పరంపుంగవుల్!

మ. దిగుమంచుక్ష బలుమంది జెప్పుదురు 'దిద్దీ' యంచు' దాళమ్ములక్ష
దగ వాయింతురు,లాభమేమి? చెడువా' ర్దా రేరునుంగాము మీ

V

రంగనేని న్నిజమెప్పికొండు మముంగాదే శిష్యుంగాదే కవి
త్వగతిఁ బోలెద రేరినో తెలుపుఁ డప్పా ! కొప్పరంపుంగవుల్ !

మ. బిరుదు ల్మున్నటికన్న హెచ్చె నెచటం బెంపార నూటేంటికిఁ
దెఱఁ గొప్పంగ వధానముఁ సలుపకే దీండ్రింపఁగాఁ బూను టె
వ్వరు విన్నఁ నగరే ? మదిఁ గనుఁ డహో ! 'పంచాననుఁ' ల్వేరులే
కఱవా ? పెట్టికొనుండు వ్రాసికొనుఁ డింకఁ గొప్పరంపుంగవుల్ ! 8

శా. "పర్బారం" చొకపత్రిక న్నిలిపి నిత్యమ్మునఁ మముఁ దిట్టుచుం
"బాఁబ్బారు" ల్పత్రికటించు సోదరులు మీమాన్యత్వమిప్పింతు రం
తర్బాధల్ దొలఁగింతు రూర కిటు చింతల్ నేయఁగా నేల? మీ
"ర్దర్బారం" గవు లైతి రాఁగుఁ డిఁక జింతల్ గొప్పరంపుంగవుల్ !

శా. ఏమేఁ వాగ్యుఁడు మీరు మీయనుఁగు, లింకేనిఁ స్వశక్తిప్రభా
భూమత్వంబు లెఱింగి వర్తిలుఁ డు తప్పంద్రోవలఁ బట్టి తా
రే మాన్యుల్ మిముఁబట్టి మమ్ములను నెంతే దూఱుచున్నారొ మీ
రామాన్యాశ్మల మదలింపుఁ డు యశంబొఁ గొప్పరంపుంగవుల్ !

మ. మము వార్ధూపణ చేసినంతటనె యేమాన్యుండు మాకన్న మీ
రు మహాభాగు లటంచు నొప్పికొనఁ డేరో మీస్వకాఖాపత్రిజల్
గుములై పైకనుచుంద్రు లోన నలవా ర్ధూడన్నిజం బెంతు ర
క్రిమునన్ మానస మొప్పికో డెఱుఁగుఁ డింకన్ గొప్పరంపుంగవుల్ !

శా. ఏదో దుర్జన-హేతుకం బగుచు మా కీమధ్య నేర్పడ్డ దే
వాదో, యంతట నేమి సత్పథము దప్పం బోఁడు; మీమాకలా
పాద్రిదుర్భాతిని రామరాట్సుకవి తత్త్వజ్ఞుం డతం; డాతనిన్
బ్రోదిఁ జెప్ప మనుండు సర్వమును జెప్పుం గొప్పరంపుంగవుల్ ! 12

శా. వారున్ వీరును జెప్పనేల? " యకటా ! వంచించి మమ్మిందు నే
వారోడింపి " రటంచు మీ రనిన యవ్వాక్కు ల్చెవిం బడ్డ వా
రేరో చెప్పిరి వారు మీగురులె, పే రిందేల వాకుర్వ్వ; మీ
సారం బొండొరులేల చెప్పవలె నిచ్చ బొక్కస్పరంపుంగవుల్ ! 13

మ. సరియా కీర్తిని గోరువాఁడు గురు నిచ్చల్లొల్చి తత్పాద సు
స్థిర తాత్పర్యముమైఁ గలాగ్రహణ మెంతేఁజేయుటొప్పఁ బృథా

పరిపాటు ల్పని నేయ వూర కెవరో వాయించుతాళమ్మ్రోలా
స్థిరకీర్తిక ఘటియించు? నాత్రి యది గాదే కొప్పరంపుంగవుల్. ౧౪

శా. మామాట ల్బపదంతరంగమది సంభావించు శాఖాస్థు లే
మేమో "వ్రాయుఁడు వ్రాయుఁ" డందు రటుగాదే నేటికో వ్రాసినా
రాపై * "విన్నప" మంచుఁ బద్దెముల నాహా! దానికేమించుఁ బై
మీమాటల్ నెఱవేర్చుకొం డెపుడో నెమ్మిక్క గొప్పరంపుంగవుల్.

శా. బీరంబున్ వహియింపుఁ డూరక మదిక్క బీడించుదైన్యంబు పైఁ
బాఱంద్రోయకుఁ డన్నిలోపములు 'దర్బారే' సమర్థించు; లో
నారాధింపుఁడు దానివ్యాసములు మీ కాధ్యత్వముంగూర్చు మీ
సారం బయ్యది హెచ్చునేయు నిఁకనిచ్చల్ గొప్పరంపుంగవుల్.

మ. కవితాపత్రికవారు సాయపడు పోక ల్దోఁపఁగా వచ్చె మీ
రవలోకించితిరో, మఁతేమొ, యివి రెండవ్వారిగా మమ్మ్రఁ ది
ట్టి విశేషంబుగ మీకుఁ గీర్తి యిడు; వాటింపుండు ధైర్యమ్మ్ము మి
మ్మ్రవురా! తిట్టితిమేమి? యెట్లనెద రయ్యా! కొప్పరంపుంగవుల్.

సీ. పడఁదిట్టి యెట్లెట్లో పత్రికల్నించు ధీరవరేణ్యుఁ డగు పోచిరాజు గారు
జంకుఁ గొంకును వీడి కొంకిరిహాస్యితలు వ్రాయఁగల్గిన కూచిరాజుగారు
కల నిజం బెటేఁగియుఁ గల్ల వాస్తితలు వ్రాసి ప్రకటించు నల మాచిరాజుగారు
తాటాకుపడియన్న మాట లో నెటేఁగి బీరమ్ము వాసెడి వేచిరాజుగారు

తే గీ. మఱియు శర్మలు లోనగు మాన్యులు మిముఁ
బూజ్యులను జేయుటకె సుఁడీ పూనినారు
చింతపడకుండు వెసఁ గార్యసిద్ధి గలుగు
మమ్మ్రఁ దల పెట్టి మొఱలింక మాను టొప్పు. ౧౫

మ. అల శ్రీరాముని శ్రీనివాసుని నితాంతానాథనాథ్యు మహో
జ్జ్వలు లక్ష్మీరమణున్ సదా మదిని సంభావింపుఁ డా మూర్తి మి
మ్మ్రల రక్షించుఁ బొనర్చు లోపపువిధమ్ముక్ దెల్పు మాన్యత్వ మి
మ్మ్రల నిప్పించెడి నే మెఱుంగుదుమె యే పుణ్యమ్మ్ము నే పాపమున్.

---

* ఇందునుగూర్చి ఉత్తరరంగము చూడఁదగు

ఉ. ముచ్చట దీరఁగా బిరుదము ల్ప్రకటించుట కేమిగాని, యే
రచ్చనొ నూఱుమందికె భరం బనుకో కవధానపుంగృతిఁ
బొచ్చెము లేక సల్పి పయిఁ బూనుఁడు; లేక "శతావధాను" లం
చచ్చెరము ల్లిఖించి కొన వందుఁజుఁడీ! ఘృతకోశసామ్యముఁ.

ఉ. పేరున నున్న గౌరవము పిప్పి యొనర్పకుఁ డయ్యలార! మీ
రున్నఁ బనిపించి కైకొనుఁడు; నూటికి నొక్కఁడనేనిఁ జెప్ప కా
పేరుధరించు టొప్పగునె? పెద్దలఁ గన్గొనుఁ డేరుగాని బీ
యే, రహిఁ బ్యాసుగాక బిరు డెందును బొందిరె మీరెఱుంగరే! 20

క. కవిసింహులు లోనగునవి, యెపరో మనయందుఁ బ్రీతి నిడవచ్చు; నెటు
ల్లవిత శతానకులేక "శతవధాను" లటన్న బిరుదు దాల్చితిరొకో!

క. నిజమాడిన నిష్ఠుర మని, ప్రజలాడుట యొఱిగి వ్రాయుపలసెను మాపై
రజముం గుప్పక పేర్మిఁ దగు జవాబుం జెప్పుఁడయ్య! కొప్రపుఁగవుల్.

ఇట్లు,

తిరుపతి వేంకటేశ్వరులు.

దీనిపై సోదరులిచ్చిన 'జ్ఞానోపదేశము' అను ప్రత్యుత్తరము కడు నీచముగానున్నది. నీచతకేమి, కోపవశమున వ్రాఁతయం దది కొందఱకు క్షీరకంపులకు దొరలుచుండును. ప్రధానాంశమున కుత్తరముగూడ నందు లేదు. దానినుండి కొన్ని నికృష్టోక్తులను, 95-96 వ పుటలలో నుదాహరించి యుంటిమి, చూడఁదగు. శ్రీ సోదరులయొక్క నికృష్టోక్తిపూరితములగు పద్యముల నేమి తత్పక్షీయుల నికృష్టోక్తులను దెల్పు "పండితబ్రువులక్షణాదికము" నేమి యిందుఁబూర్తిగా నుదాహరింప నేరని మమ్ము వారును వారును గొండొక క్షమించి మా గుంటూరి సీమకుఁ బ్రత్యుత్తరముగా వ్రాయ నెంచితి మని సోదరులు 15 డిబ్రవరి 1913 సం॥ కృష్ణలోఁ బ్రకటించిన (1) "జల్లిసీమయందొండె (2) నారాయణాస్త్రమందొండె వలంకరించికొని యశ మార్జింపఁ గోరెదము. మే మీ గ్రంథమున వ్రాసిన యంశములలో నేవేని ఖండింపఁ దగిన వున్నచో నందే సహేతుకముగా ఖండించి చూపినచో నవి సరియైనవియే యైనయెడల రెండవకూర్పులోఁ దప్పక కృతజ్ఞతాపూర్వకాభివందనములతో దిద్దికొంచున్నారము మఱియు నీసోదరుల జ్ఞానోపదేశమునందలి నికృష్టసంభాషణమునకుఁ బలువు రేవపడి మా పేర వ్రాసియుండిరి. అందొక బి. యే. సీనియర్ వ్రాసినసీమా త ముదాహరించుచున్నారము.

(1)... "కొన్నిరోజులకిందట "దర్బారు"పత్రికయందు జ్ఞానోపదేశము అను పేర సోదరులు 15 పద్దెములను వ్రాసిరి. తాము వానిని చిత్తగించియె యుం దురు. పిచ్చికూతలు తప్ప వేరులేవు. రాజసముఖమున జెప్పిన పద్దెములనుండి "బొంగు బుజాన" యనుదానిని గైకొని వారి పద్దెములో నిమిడ్చినారు. చెన్న పట్టణములోను గుడివాడ తాలూకాలోని ప్రతి గ్రామమందు ... శ్రేష్ఠుని ఎవ రేపది రూప్యములనిచ్చిన గ్రహించిన విషయము వారలకు జ్ఞప్తికి వచ్చినదికాలో లు. వారి... చెంబు ఇప్పటికి నిండకపోగా ఇతరుల దూషించుట వారి యహం భావమును వెల్లడించుచున్నది ... బ్రా॥ మానాయనగారు శం॥ లక్ష్మీనారాయణ శాస్త్రిలగార్లు గూడ దానిని చూచినారు చాలా దుడుకుగానున్నది... కడపటి పద్యము గూడ పిచ్చివార్తి. తమకాలమున వీరియంత పండితకవులు గాని శతా వధానులు లేరుగాబోలు. దేవులపల్లివారు, తాతాచార్యులు, శ్రీనివాసాచార్యులు వీరి యంత గొప్పవారు కారు కాబోలు ఆహా! ఏమి— వీరివీరి కవనతత్వము (ఆశు) బాగుగ వెల్లడింపవలెను. స్టాక్‌లో, నున్న పురవర్ణనలు సభావర్ణనలు వీచారిత్రయందుగూడ పరించుటయె. నేడు గౌరీకళ్యాణము, రేపు సీతాకళ్యా ణము మరునాడు రుక్మిణీ కళ్యాణము, ఏమి వీరి యాశుధార....."

———·———

(2) "...తరువాయి పేపర్లుగూడ తెప్పించి చూచినాను. అవి మిక్కిలి దుడుకుగానున్నవి. దానిలోనె "సత్యనిరూపణము" క్రింద చాలాప్రల్లదము లున్నవి. తాము నెలవిచ్చినట్లు వీరికి జవాబులు సీమగ్రంథములో లోకము చూచుగాక..." (సత్యనిరూపణము 51 వ పుట 4 నెం, అధిష్ఠానదేవతది)"

———·———

ఇట్లే యీపద్యములలోని నీచోక్తులకు నేవపడి యస్మచ్ఛిష్యులలో నిరు వురు బాలకవులు కొన్నిపద్యములు పత్రికకంపి మఱికొన్ని నాళ్ళకు మావద్దకు వచ్చి "మేమిట్లు చేసితి"మని చెప్పిరి. దానిపై నది మన మెఱుఁగకున్నను జగ మట్లు భావింప దని తలఁచి వారి నట్లు చేయుదగదని మందలించుచు వెంటనే యీపద్యములు పత్రికటింప వలదనియు నాపిల్లవాండ్రు కేవలాయికులనియు నిప్పుడు జరుగుచున్న వాదము నియోగిత్వవైదికత్వపర్యుక్తముగాఁ దుదకు బరిణ మించి యున్నదనియు నట్టిస్థితిలో! నీమాశిష్యులు నియోగిబాలకులై స్వశాఖవారు పట్టినపట్టు బాగు లే దని వ్రాసిన వార్తలవలన నియోగులలోఁ గొందఱికు భారముగాఁదోఁచ వచ్చు ననియు వీరిప్పుడు బాలురగుటచేత మాయఁడలి గురు

భక్తినే పరిధానముగాఁ జేసికొని మమ్మును వెనుకవేసికొని యేవో పద్యములు వ్రాసియున్నారు. వానింబట్టి వీరిని స్వబంధువులు కొందఱు మిక్కిలిగ దూషిం పవచ్చునని మాకుఁ దోఁచుచున్నది గాన నయ్యవి ప్రకటింప వలదనియు మేము వ్రాయునవసరమున నా బాలకవులు 'తా మిప్పు డిట్లు వారించినలాభము లే' దనియు 'మే మీ పద్యములపైతి నొకదానిని శ్రీ కొప్పరపుసోదరులకుఁ గూడ నంపి యుంటి' మనియు వచించిరి. పిమ్మటఁ జేయునది లేక మిన్నకుండవలసి వచ్చినది. మాతో నేసంబంధమును లేని సుదర్శినీపత్రికాధిపతులవంటి నియోగి శిఖామణులు మమ్మును బురస్కరించుకొని వ్రాసినను నయ్యది మమ్ము ఘటింపదు. గాని మాశిష్యులలోఁ జేరిన నియోగిబాలకులు మమ్ముఁ బురస్కరించి వ్రాయు వ్రాఁత లెంతన్యాయ్యములైనను నయ్యవి మాకుఁ బ్రతిష్టాకరము లగుటలోఁ బూర్తిగా సంశయింప వలసిన వగు టట్లుండఁ బైపెచ్చపకీర్తికిఁ గారకములగు నని మేము బాగుగా నెఱుఁగుదుము. ఈవిషయ ముత్తరరంగమున విశేషించి చర్చింపఁబడెడి, పత్రికయిమా చిన్ని నియోగిశిష్యులు మాసోదరులను మందలించు టకై చెప్పిన పద్యములు చదువరులకై యిదాహరించుచున్నారము.

(1912 సం॥ జూలై 7 వ సంచిక అభినవసరస్వతీపత్రికనుండి)

మ. అకటా ! కొప్పరపుంగవీశులు ! వృథాయాసంబు మీకేటి కా
ఋకవిత్వంబునఁ బ్రజ్ఞయే గలుగ వచ్చుఁ గాక, యద్దానికే
సుకవుల్ తిర్పతివేంకటేశ్వరులు పూజ్యుల్ పండితుల్ ; వారి నూ
రక దూషించుట కీర్తిదంబె ? కవులారా ! సుంత యోజింపుఁడీ!

సీ. తిరుపతివేంకటేశ్వరులు సభకుఁబిల్వ నోరిమిమై మిన్నకుండుకతన
శివరామశాస్త్రి వ్రాసినయట్టి యుత్తరమ్మునకు జవాబు నీయనికతమున
నేనువ్రాసినలేఖకేనిఁ బ్రత్యుత్తరం బొసఁగకయే మీరలున్నకతన
బూతుకవిత్వ మెప్పుడు పత్రికన్నింపి ప్రకటించునట్టి లోపమ్ముకతనఁ

గీ. గొప్పరంపుఁ గవీశ్వరుల్ గొప్పయెల్ల
మృష యటంచును మాకందటీకిని దోఁచె
నిజము కాదేని గెల్చి నిర్నిద్రకీర్తిఁ
గొనుఁడు మీకీర్తిఁ జాటించుకొనుఁడు వినుఁడు.

శా. మీకుం గల్గిన పాండితీగరిమయుఁ మీసర్జ్ఞ సర్వంబునుఁ
లోకాతీతము, చెప్పనేటికి? కిఁక జాలుఁ గాని యార్భాటముల్

మీకుం జెల్లునె ? యేరు విన్న నగరే ? మీబోంట్ల కవ్వారి వి
ద్యాకాశల్యమునందు గెల్చుటకు శక్యం బౌనె ? యేనాఁటికిఁ.

మ. ఒకఁ డీవాచాటపుఁబత్రిక న్నిలిపి యేమో నోటికిం దోఁచిన
ట్లకటా ! వ్రాయుచునుంగ్రు బూతులను, విద్యాకాశలంబున్న వా
రికిఁ జేయందగురీతియే ? బుధులు గర్హ్యాంపం బ్రయత్నింపరే ?
కుకవుల్ పోయెడి దారిఁ బోయినను మీకుఁ దుర్యశం బబ్బదే!

చ. అనృతమటంచు సుంత మనమందున నెంచక, పత్రికఁ లిఖిం
ప నెటులు చేతు లాడె విను మానిసు లెల్లరు నవ్వ 'వార్ పలా
యనులయి' రంచు, మేము వినినట్టినిజంబు నె యిట్లు వ్రాసినఁ
వినివి కల్ల వ్రాయు టొకవింతయె ? యక్కట ! కోప్రపుంగవుల్.

చ. తెలుఁగున సంస్కృతంబున నతిప్రతిభామహిమమ్ముఁ జూపి యి
మ్మిల సుకవీశ్వరుల్ సతతముం బొగడఁ గవనమ్ము సెప్పి కీ
ర్తిలతను నాటినట్టి కవిధీరులఁ దిర్పతివేంకటేశులఁ
గెలిచెద రంచుఁ జెప్ప ధరణిఁ మిము నమ్మెడి వెట్టి లుందురే ?

ఞ. ఓరాసాహస ! "మెండుగండికవులారా" యంచు శంకింప క
వ్వారిం దిర్పతివేంకటేశ్వరులఁ బిల్వం బాడియే మీకు ? ని
స్సారంపుంబదముల్ రసంబుచెడఁ గూర్చఁ మాత్రమే నేర్చు మీర్
వారిం దెప్పెద రేమి యాగడము ? ధీరమ్మన్యవంకాగ్రిణుల్.

ఈ. "మీరు శతావధానమును మేలనఁ బండితులెల్లఁ చేసియు
న్నారలె పూర్తిగా గురుజనంబుల ప్రోల" నటంచు మిమ్మిలఁ
వా రడుగంగ దానికి జవా బిడుటల్ పడఁదిట్టుటొక్కొ ? యే
వారలు విన్నఁగాని నగుబాటగుఁగాదొకో ? కోపగ్రిపుంగవుల్.

చ. ఇలఁగల సత్కవీశులు మహెందఱో తిర్పతివేంకటేశులఁ
గెలువ యతించి, వారలనుగెల్చుట శక్యము కా దటంచునుఁ
దెలిసి తదాది వారికి నతి ప్రకరం బొనరించుచుందు రా
తెలువులకన్న మీతెలివితేటలు మిన్నలె ? కోప్రపుంగవుల్.

అ. వె. "ఊరిపీడవచ్చి దారిఁబోయెడివారి;మీఁదఁ బడిన"దనెడిమాదిరిగను
దిట్ట జానపాటి పట్టాభిరామకా, స్త్రీలనుగూడఁ దిట్టఁదొడఁగినారె!

మ. సుకవుల్ తిర్పతివేంకటేశ్వరులు హెచ్చుం బ్రిజ్జఁ జూపించి వా
రియు కవిత్వంబున నొక్కపద్యమునకుఁ యోజింపఁగాఁ బోలఁ జా
లక పోవుంగద మీకవిత్వ మదియెల్లన్; దీఁకూర్చుండి యూ
రక శ్రీతిర్పతి వేంకటేశులను దూఱఁ జేటు వాటిల్లదే!

మ. 'కవిచూడామణు' లంచు వారలను లోకంబెల్లఁ బూజింప వా
రి పధానమ్ముఁ గవిత్వవైఖరియు మీరే చూచియున్ మిన్నకుం
డి విశేషంబుగ 'మేము సాయమును సంధింపంగ మీకే పరా
భవముల్ జేకురవయ్యె' నంచు లిఖియింపం జెల్లునే పత్రికన్ ?

మ. కలరే,వీరలకన్న: బ్రస్తుతము సద్గ్రింథంబులన్ బేర్పొతి
ష్ఠలు గైకొన్నకవీందు ల్రొండొరులు ? నిచ్చల్ మీకుఁబూజింప న
ర్హ్తులుగారే ? యిది మీరెఱుంగనిదె ? యేమం జెప్పరే ? మంచిచె
డ్డల యోజింపక యిట్లు ప్రాయుదురె?కట్టా ! కొప్పరంపుంగవుల్.

సీ. తిరుపతివేంకటేశ్వరుల గెల్చుట ముఖ్యమేయని చెప్పు రామేశ్వరుండు
తగనియోగమును నిల్పఁగ యతింతమటంచు నేకీభవించు కోటీశ్వరుండు
న్యాయవాదినటంచు నన్నికల్లలను వాగ్రియించినయట్టి లక్ష్మీశ్వరుండు
మిమ్ముగెల్పింప యత్నమ్ముఁగావించి యెంతెంతో కష్టించు నేకేశ్వరుండు

గీ. నిందలును గూడి సాహాయ్య మిచ్చుటకును
సిద్ధమై యుండ గెల్పు ప్రసిద్ధ మనుచు
నెంచఁ బోఁకుడు మీయాట లింక సాఁగి
రావు మమ్మాటికిని సాగి రావు రావు.

ఉ. చాలుదురేని మీరలు వెసన్ జనుదెంచి వివాదమంతయున్
దేలుచుకొండు పెద్దలు సుధీమణు లెల్లరు మధ్యవర్తులై
గాలఁగ; లేనిచో గెలువరా దలవారల, నంచు నుండుఁ డే
మూలనో, పైకివచ్చి చెడుపోకలఁబోయిన ముప్పుమూఁడెడున్

ఇట్లు బుధజనవిధేయులు

పద్మమన్నాటి నృసింహశర్మ

పింగళి లక్ష్మీకాంతము.

ఈ పద్యములతో సోదరులు పూర్తిగా వెనుకతగ్గినవారైరి గాని సోదరకవులకుఁ జాలదగ్గఱిబాంధవ్యముండుటయే కాక యాంతరంగికత్వస్నేహసంబంధమున్న యొక యష్టావధానినామధారి మాశిష్యులఁ బడఁదిట్టుచుఁ గొన్ని పద్యములు దర్బారులోఁ బ్రికటించెను, ఆపద్యములు ప్రాసినతఁడు పరికృతములక్ష్మీవిశిష్టుఁడని చేవార్లిపలన గ్రహింప వలసియున్నను కొంత కాలముక్రిందట నితఁడు హనుమద్విశిష్టుఁడుగా మాకుఁ బ్రత్యక్షమయి యున్నాఁడు. ఇట్లు పరిత్యక్షమై చిరకాలమైనను దైవవశమున నీయంశము స్మృతికి రాఁగా నితనిపద్యములుకూడ శతావధానసారములోఁ గనఁబర్చెను, పిమ్మట నీతఁడు వేమపరాగ్రిహారావధానసభలో నగుపట్టెను. ఫలానా, అని మాలో నొకరికిఁ దెలిసినపిమ్మట నష్టావధానిగారిని సమీపించి, "నాయనా! హనుమత్కవిగారు క్షేమముగానున్నారా?" అని ప్రశ్నింపఁగాఁ బాపమాతఁడు వెలవెల పోవలసినవాఁడయ్యెను, మేము గుటితింపఁజాల మను నమ్మకముతోఁ బేరుమార్చికొనిన ట్లభినయించి వాగ్రిసినవాగ్రిత బయలగుటచేనతనికట్టి యపస్థ తటస్థించియుండును. ఇందేమి యక్కఱమును గనరాదు. అతఁడనుకొన్నట్లుగాక యా గుట్టు దైవవశమున మాకెఱుక పడినతోడనే "మర్మజ్ఞం న ప్రకోపయేత్" అనునార్యోక్తికుదాహరణమై యాయవధాన సమయమున నక్కడనుండియు నుండనివాని తెఱఁగున నెట్లోయడఁగి మడఁగి కాలక్షేపమొనర్చెను, మధ్యమధ్య వీలైనప్పుడెల్ల నితనితో నతిప్రీతిగా మేముసంధించుచునే యుంటిమి కాని యితని మోము వెలవెలవాఱుటతప్పఁ దొంటిరీతిని బ్రకాశింపఁ జాలదయ్యెను, తుదకుఁ బశ్చాత్తాపసూచకమగు సంభ్రాపణ కొంత వెల్లఁబుచ్చుటచే నెట్టివాగ్రిత వాగ్రిసినను నితఁడుగూడ యోగ్యుఁడే యని మామనస్సాక్షికి వచ్చుచున్నది. రాక చేయవలసినదేమి? ఇంతకన్న యోగ్య లీ వివాదములోఁ గలుగఁజేసికొని వ్యవహరించు వారిలో మాకు దొరకుట దుర్లభము గానఁ దటస్థించినంతలో వారి వారిమంచిగుణమునే మేమిందుఁ గైకొని మాకు దాపరించిన యీవిద్యాకలహము యోగ్యులతోడనే వచ్చిన దని చదువరులకుఁ దెల్పి సంతసించుచుందుము. మీరును మమ్ము ననుగ్రహించి యట్లే విశ్వసింపఁ బ్రార్థితులు. 51 వ పుటలో నుదాహరించిన వారిపేరులలో నీయన చేర లేదు. ఆభాగ మచ్చుపడునప్పటికీయన బయటికి రాలేదని యెఱుంగునది. బైట రాకుండుటకు హేతువు పూర్వమీయన మాయొడలఁ గనఁజేసిన యాచ్ఛాదైన్యదోషమే కానివేఱు కాదు. యాచ్ఞ దారిద్ర్యమూలకము, ఆదారిద్ర్యము నిట్లు ప్రాచీనకవులు వర్ణించియున్నారు.

(మృచ్ఛకటికపరిభమాంకమునుండి)

శ్లో॥ దారిద్ర్యాద్ధిక్రియ మేతి హ్రీపరిచితః పరిభ్రంశతే తేజసో
నిస్తేజాః పరిభూయతే పరిభవాస్నిశ్వేద మాపద్యతే
నిర్వ్రణ శ్శుచ మేతి శోకపిహితో బుద్ధ్యా పరిత్యజ్యతే
నిర్బుద్ధిః క్షయ మేత్యహో! నిధనతా సర్వాపదా మాస్పదం॥

ఇప్పటికే యీ యష్టావధానిగారిని గూర్చి విస్తరించి వ్రాసినట్లు చదువరులు తలంతురు గాని యింకను వ్రాయవలసిన యంశములుగొన్ని మిగిలియున్నవి. వీరిని గలసికొని తుట్టతుదకు వేమవరములో మాలో నొకరు మాటాడునప్పటి యంశములను జాల మంది పెద్దమనుష్యులు వినియున్నారు. అప్పు డీయన చెప్పిన పరిత్యుత్తరాదికమునువారిపలన నెఱుఁగఁగోరెదము. బ్రహ్మశ్రీ తూములూరి కోటయ్యగారప్పు డా నికటమునఁగలరు. ఈ యంశమునకు వారిని బరాతముచూపుచు నీయష్టావధానిగారు సలక్ష్మికులు గాక పూర్వము చెప్పిన యాచ్ఛాపద్యములను శతావధానసారము (పరిభమ ముద్రణము) 125-126 వ పుటలలోఁ జూడఁ దగునని చెప్పుచు సలక్ష్మికత్వ మబ్బినపిమ్మటి రచన నొండొక చూపుచున్నారము.

(16 అక్టోబరు 1912 సం॥ దర్బారు పత్రికనుండి)

చ. జరిపిరె కొపర్వులు సత్సభయందు శతావధానమం
చరుదుగ వ్రాసినారలుగదా? మనుజేసితిమంచుఁ బొత్తములో
గరువముతోడఁ దిర్పటయెకాని భవత్ప్రియు లాత్మశక్తి యం
దలుఁగనఁ బూర్ణమైన యవధానముఁ జేసిరె పర్యుతస్థితిన్. 17

గీ. "తా మునింగినయడె గంగ తాను వలచి
నదియె రంభయటుం చ"ననట్టి మాట
ధరణిఁ దిరుపతి వేంకటేశ్వరుల కన్నఁ
గవులు లేరను మీయుండె గాంచనయ్యె. 25

గీ. తగని యోగంబునిల్ప యత్నంబొనర్చి
ననుచుఁ గోటీశుఁ దెగడి నిజాన్వయంబు
దూఱువారలలోపలఁ జేరి సుకవి
వరుల నిందించు టేల మీవంటివారు? 27

ఉ. జ్ఞానము, కోడి, వేడి, వ్యభిచారి, నవామకు, నూరపంది, ము
ష్టైనపతిక, సురాపుని, నిజాన్వయదూరు, నశౌచు, సూతకుక
బీనుఁగు, మాల, గార్దభము, పిల్లిని, నూసరి, నంటి యెవ్వఁడే
స్నానమునేయఁ డాఖుని సత్యమ్రోయగలేదు, వహ్నిలోక.

రుక్మాంగదచరిత్ర

సజ్జనవిధేయుఁడు
పోతరాజు లక్ష్మీనృసింహకవి, అష్టావధాని.

స్థాలీపులాక న్యాయముగాఁ జూపిన యీపద్యములలో 17 వ సంఖ్యా గలపద్యము వలన శ్రీసోదర లవధానము నెఱుఁగ రని యొప్పికొన్నట్టు తేలు చున్నదిగదా! వారితోపాటు మేము గూడ నెఱుఁగనివారమే యని లిఖించి నాఁడు, లిఖించుఁగాక, అందులకు మేము వేఱుగ శ్రమచేయ నక్కఱలేదు; 'సహృదయాః ప్రమాణం'. ఇఁక నీ లక్ష్మీవిశిష్టుని వార్తపై మాశిష్యులు మా యెఱుకమీఁదనే యిచ్చిన ప్రత్యుత్తరపుఁ బద్యములన్నియు నుదాహరించుచు న్నారము.

(నవంబరు 16 వ తేదీ 1912 వ సం॥ దర్బారు పత్రికనుండి)

ప్రత్యుత్తరలఘుఖండన

మ॥ రా॥ రాజశ్రీ పోచిరాజు లక్ష్మీనరసింహాస్థావధానిగారికి.

ఆర్యా!

తమరు దర్బారు పత్రికాముఖముగాఁ బ్రకటించిన వ్యాసమును జూచితిమి. కవితా రసాభ్యున్నతికి మిగుల సంతసించితిమి. కాని మీ వ్రాఁతలో న్యాయవాదులు గర్హించు నంశములు స్ఫుటముగాఁ గలవు. అవి ప్రకృతము మాత్రి ముపేక్షించి తక్కిన వానిలోఁ గొన్ని ముఖ్యాంశములకు మాత్రము జవాబు నొసఁగెదము:—

మీరు మమ్ము "నిజాన్వయదూరుల" నుగాఁ బరిగణించి కొన్ని నిక్కట్లు కుత్తల నాడియున్నారు. ఇందలి సత్యా సత్యముల నొక్కింత చర్చింతముగాక మేము మనయన్వయమును దూఱితిమనుటకు మీరిచ్చిన యాధారము "తగని యోగమును నిల్పఁగ యతింతమటంచు నేకీభవించుఁ గోటీశ్వరుండు" అను వాక్యమేకదా! ఇందు మీరు యోగమును నియోగముగాఁ జేసినారు. అది

మాకభిప్రేతమగుఁ గాక, కాకపోవ్ఁగాక, అంతమాత్రమునకే నిందయేమున్నది? ఇంతలో మేము నిజాన్వయదూషకుల మగుదుమా? ఇఁకమమ్మ రుక్మాంగద చరిత్రములోని పద్యమునుదాహరించి నిక్కష్టతమమగు తిట్టులను దిట్టు తాము నిజాన్వయభూషకులా? చక్కనిబుద్ధితోఁ దిలకింపుఁడు. ఏదోవిధమున నియోగ పదము మావచ్చియూరాని కవిత్వమునందు వితీగినంతనే మేము దూషకులమగు నెడల బుద్ధిపూర్వకముగా వేరొకయర్థములేని "పీనుఁగు" లోనగు నిక్కష్టోక్తులను నియోగులమైన మాయెడల నుపయోగించు మీరు నియోగభూషణులై యుద్ధరించువారా? కానిండు. మీకట్లు భగవంతుఁడు తోఁపించినప్పుడు మేమేమి చేయఁగలము? మీరనిన మాటలను బట్టియే మీరు వృథాభిమానులని తెలియుచున్నది.

చ మజిలియొకటూలకింపుఁడు పరిమాదపుమాటలు గట్టి వైట్టుఁ డ
త్తటి సభ నేతుమంచును వృథాగఁ బ్రిగల్భములేరు వాగ్రిసి రె
వ్వరు వెనుదీసి "రాజి" యని వాగ్రియఁగఁ జేసిరి, మీరెఱుంగరే!
"గరువపుమీస" మన్న నుడిగల్గిన పద్యము లీపు లేవొకో!

క. మిమ్మిటకుఁ 'మీకవులఁ, దెమ్మనివాగ్రియంగ' బ్రాసితిరొకో మీరుఁ
మమ్మును మాగురువర్యుల రమ్మని; యూరార! యేటి బ్రాతలుచెపుఁడీ?

మ. చరణంబుల్ విడనాడి కొన్నిటను బాగ్రిసస్థానముఁ గొన్ని తొం
దరలోఁ బాడొనరించి కొన్నిట యతిస్థానమ్ములన్ మాఁచ్చి య
క్షరముల్ గొన్నిటిమధ్యమధ్య దిగమిగ్రింగఁ నేర్చియున్నట్టి కో
ప్పరపుఁ వారల యాశుధారకవితా వ్యాపార మేపాటిదో ?

ఉ. గంటకు రెండునూర్ల కధికంబుగఁ జెప్పిన నేమి లాభ! మ
న్నింట నొకానొకండును గణింపఁ బ్రిశస్తరసాతిహృద్యమై
యుంట నభస్సుమంబు, మజిలియొక్కొడ గంటకు నూఱు చెప్ప నూ
ఱంటఁ బరీక్షసేయఁగ మజిన్ విరసంబులు దోఁప వంతగఁ.

ఊ. మమ్మును గొప్పరంపు కవిమాన్యులనుఁ బిలిపించి మావధా
నమ్ముల మాకవిత్వపు గుణమ్ములనుఁ దిలకించి; తారత
మ్యమ్ముల నిర్ణయింపఁగల యట్టిరసజ్ఞుల ప్రేమ నున్నస
త్యమ్మును వెల్లడింపు మవధానవిధానకుశీలవాగ్రిణీ!

శా. అంతో యింతయొ దేశికోత్తముల పాదాబ్జమ్ములక్ గొల్చి మే
మంతేవాసులమై మెలంగుటను మా కబ్బెన్ గవిత్వమ్ము; మే
మాంతర్యమ్ములలో ప్రధానములఁ జేయంగోరుచేకాని యొ
క్కింతేనిన్ బడయ్యాఁ గోరికను మీరేఁ దీర్పఁడయ్యా! యిఁకన్.

చ. తిరుపతి వేంకటేశకవిధీరులు మీరలు కోరుచున్న మీ
పురమున కేగుదెంచెదరు పో! రయమొప్పఁగఁ; గాని యక్కటా!
పొరిఁబొరివచ్చి మీపురికిఁ "బుల్లయ వేమవరంబు" పోలికన్
మరలిన నేమిలాభ మని మాకును మీకును సందియం బటన్.

క. తిరుపతి వేంకటకవిధీ, వరులరుదెంతురు తమపురవరమునకును మీ
ర్జరిగించినసభ; జరిగింపరెని మీయూరు వచ్చువారలె వీరల్!

ఉ. రమ్మనినారు మీపురవరమ్మునకున్ మము మా గురూత్తముల్
సమ్మతి చూపవచ్చుఁ గొనసాఁగినచో సభ మంచిదేకదా!
మమ్మును బిల్చి మీరు సభ మానక చేసెదరన్న మాకు మీ
నమ్మకమేమి? కానఁ దగునమ్మక మిం డరుదెంతు మెయ్యనన్.

క. వీరినిడీకొనఁ గొప్పిరు, వారికి శక్యంబె? యకట! పంచాననముల్
బోరికిఁజీరునెహరిణ మయాశే! యిదియేమిచిత్రమయ్యా! చెపుఁడీ.

ఉ. సున్నయె సంస్కృతంబు, పరిశోధనసేయఁగఁ డెల్గుభాషలో
సున్న పరిజ్ఞ మయ్యదియు నొక్కరవంతయె; సత్కవిత్వమం
దున్న రసప్రసారమదియున్ లవమే, యిటుపంటివారు పై
రెన్నిక గన్న సత్కవుల నేటికి నేఁటికి దూఱుచుందురో!

శా. పాండిత్య మ్మదియుండఁగావలెఁ గవిత్వప్రౌఢవోద్దండుఁ డై
యుండఁగ గావలె నాశుధార కవితావ్యూహమ్ము ఛేదింప శ
క్తుండైయుండవలెన్ వధానమున నెంతో పరిజ్ఞచూపఁ గవలెన్
లెండీ! యేగతిఁ గొప్పిపుంగవుల గెల్పింపఁ బ్రియత్నింతురో.

ఉ. వారవధానమున్ జలుపువారలు కారనుమాట కుత్తరం
బీరు లిఖించుచో సరిగనే లిఖియించిరి; "దొంగజండె మే"
వారనువీరుఁబూని రనువైఖరి తేల్చితి రంతెచాలు ను
న్నా రెది దొంగజండెమొ వినన్ వచియించెడి పోర్గడలెండతో.

క. వార్ధియవలసివచ్చిన నె, న్నేయుక్తులుగలవు; నాఁచు నీళ్లకుఁ దెగులౌ
చాయ మజీమాట మాటకుఁ, బాయక తెగులౌటమానపలనైఁ జుండీ.

ఇట్లు బుధజన విధేయులు,

వడ్డమన్నాటి నరసింహశర్మ.

పింగళి లక్ష్మీకాంతం.

ఈపద్య పత్రికటనానంతరము సభంగుటచి ప్రతిపక్షు లేవిధమైన యుత్త రమును నొసఁగలేదు. పిదప నీ యిద్దఱిలో నొకకవికి బెజవాడ వెళ్లినప్పుడు మ॥ రా॥ రా॥ పాటిబండ వెంకటరమణయ్యపంతులవారియింట శ్రీబెల్లంకొండ రామారావుగారు కనుపట్టి రఁట! అక్కడిప్రసంగమును దెల్పి నతని యుత్తర ముదాహరించుచున్నారము.

"... తరువాత మఱికొన్ని పద్యములు చెప్పితిని అపునప్పటికి 3 గంట లైనది. రమారమి 190 లేక 200 పద్యములవఱకు నైనవఁట. ఎల్లవారును మిగుల నానందించిరి. తరువాత నేను శ్రీ పాటిబండవారి యింటికి మ॥ రామారావు గారిని జూచుటకుఁ బోతిని. వారి యింటిలో కొప్పరపువారి యొక్కయు మన యొక్కయు స్మరణయే తప్ప మఱియేమియు లేదు. నేనేగునప్పటికి రామారావు గారు ... పాఠముచెప్పుచుండిరి. నేను కవిత్వము చెప్పగా చూచినవారు నొకరో యిద్దరో యుండిరి. మఱియొక రెవ్వరో "గీరతమేగుదెంచెఁ దమకీరితిఁ బూరితిజేసె" నను పద్యమును పత్రికనుండి చదువుచుండిరి. మఱి యొకరు గీర తము చదువుచుండిరి. అప్పుడు నేను రామారావుగారికి నమస్కారము పెట్టితిని. అది వారు గ్రహించినట్లు తోచదు, కూర్చుండుమని కూడననలేదు. నేనే కూర్చుం టిని, తరువాత నొక వృద్ధు నా పేరును నింటిపేరును నడిగి తెలిసికొని మీరేమి చదువుకొనిరారని యడిగెను. కాలేజీలో చదువుచున్నానని చెప్పితిని. సంస్కృ తమేమి చదివితిరని రామారావుగారడిగిరి. ఏనియు చదువలేదని చెప్పితిని. మీరు వ్రాసిన పద్యములు సంస్కృతపదభూ యిష్ఠములుగ నున్నవే కారణమేమి యని యడిగిరి. అందులకు నేను మిన్నకుంటిని. ఆపద్యములు మీరు వ్రాసినట్లుగా నభిప్రాయపడినారు. గుంటూరుసీను తయారైనదా యని రామారావుగారు నన్న డిగిరి. అగుచున్నదని చెప్పితిని. మీరాశుకవిత్వము గంట కెన్నిపండలు చెప్పె ధరని యడిగిరి. నాది పండల బేరము, గంటలబేరము గాదని చెప్పితిని. రామారావు

గారు చాల యసూయాగ్రస్తులై యున్నట్లు నాకు పొడకట్టినది ... నాదర్బారు పద్యముల మీద నేమైన జవాబు వచ్చినదా? వచ్చినచ్చిన నాకు తెలియ జేయుడు"

....." బెజవాడ (చేవ్రాలు)

ఉత్తరములో వ్రాయలేమగాని శ్రీ వెంకటరమణయ్య పంతులవారి పిల్ల వానితో జేసిన పరిసంగము మటికొంత యున్నది. అది "న్యాయమైనను స్వాభావ్యతిరిక్తముగా నెన్నడును వ్రాయఁగూడ" దను నంశమును మాత్రము దెల్పెడిని. అది యీ చిన్ని శిష్యుఁడు చెప్పఁగావింటిమి. శ్రీ రమణయ్యపంతులు వారిప్పుడేని యధార్థముకన్న బంధుత్వాదిక మెక్కువ కాదనియు దానినిబట్టి చరించువారి కొకప్పుడు చిక్కు వచ్చినను శాశ్వతకీర్తి గలుగవచ్చుననియు నెఱిఁగి విద్యకును శాఖకును సంబంధమే లేదని బోధించువారుగాఁ బరిణమించినచో నెక్కుడు లోకోపకార మొనర్చినవారగుదురని హెచ్చరించుచున్నారము ఇంత పరిశ్రమపడి మేమీ గ్రంథమును రచించుటకు ముఖ్యఫలము నియోగివైదికులు సహోదరులు గానవీరి కీవైషమ్యములును ఈ వృథాపవాదప్రసంగములును దగవని తీర్మానించుటకే కదా? మా పరిశ్రమలో నెన్నవ పంతుగాని శ్రీ పంతులవారొనర్చినచో నది కోటిగుణితమై యీ గోలను దగ్గించఁగల దని మానమ్మకము. ఇట్టితరుణమున వైదికులలోనున్న కుమార్గులను వైదికులును నియోగులలోనున్న కుమార్గులను నియోగులును మందలింపవలయునే కాని వారిని వీరును, వీరిని వారును మందలించినచో నది ప్రయోజనకారి కాదని శ్రీ పంతులవారి హృదయమునకు రాక యుండదు నని మేము తలఁపము. వారు పెద్దలు, విశేషజ్ఞులు. అయినను దమకన్న నసేక విధములఁ జిన్నలగు మ॥ రా॥ రా॥ కృత్తినెంటి గంగరాజు గారివిషయమున నొనర్చున్నయంత గాని శ్రీ సుదర్శినీ పత్రికాధిపతిగారును, కాల్లేలియట్ పత్రికాధిపతిగారును లోనగువారొనర్చున్నంత గాని తుదకు పట్టనున్నాటి నరసింహము లోనగు నియోగి బాలకవు లొనర్చున్నంత గాని ప్రయత్నమునేని బొనర్పకుండుట మిగుల శోచనీయము. ఇఁకనేని మాయుద్యమమునకు శ్రీ పంతులవారు చేయూఁత కొసఁగి నియోగివైదికులకుఁగల పరస్పర వైషమ్యములను వారించి పుణ్యము గట్టికొందురని నమ్మచున్నారము. చదువరులారా! ఇందులకు సంబంధించునవియే యైనను బ్రసంగాంతరములచే నీకు విసుగు పుట్టించుచుంటి మేమో యని సంశయించుచున్నారము. శ్రీ పంతులవారిని గూర్చి వ్రాసిన ప్రసంగము

వారు పెద్దలగుటచే నీగ్రంథమునకు మంగళదాయకమని మా యభిప్రాయము. "మంగళాదీని మంగళమధ్యాని మంగళాంతాని" అను మహాభాష్యము సహృదయులెఱుంగనిది కాదు. మరల శ్రీ సోదరులకును మాకును సంబంధించిన యనురాగ సంగ్రహములోనికిఁ జిత్తముంతురు గాక. సానురాగముగ మాచేఁ బ్రార్థింపఁ బడియు సోదరు లెందుకో బందరు రాలేదు. తీరిక వనుసరించి రాదలఁచిరని మేము తలఁచుచుంటిమి. కాని లోకులలో వేఱుగానభిప్రాయములు బయలు వెడలఁ జొచ్చినవి. ఒకరిద్దఱు ప్రాజ్ఞులు మాతోనన్న మాటలుకలవు. అవి యటులుండుఁగాక. గుంటూరిలో సోదరులను బ్రత్యక్షముగాఁజూచు పర్యంతమును లోకుల యాశయమును మేము విశ్వసింపకుంటిమి గాని, చూచినపిమ్మట విధిలేక విశ్వసింపవలసినవారమైతిమి. మే మింకను గుంటూరికి నెలదినములకేగుదు మను నప్పటికే వీరిపరిజ్ఞానుగూర్చి వేఱొకతెఱఁగు వ్యాసమొకటి యభినవసరస్వతిలోఁ బ్రచురింపఁబడినది. కాని యయ్యది కూడ మేము మొదట విశ్వసింపనివారిలోనివారమే, ఆవ్యాసమునకు మున్నొక పెద్దయుత్తరము మాకు వచ్చినది. అందుఁ జేవ్రాలు లేదు. శ్రీసోదరుల యాశుకవితావిధానమునుగూర్చి వ్రాయుచు 'నిట్టివారికిఁ దామెట్లు ప్రశంసాపద్యములు పంపిరి' యను నభిప్రాయమును వ్యంగ్యముగాఁ జేల్పఁజొచ్చినది. ఆయుత్తరమునుగూడ మేము విశ్వసింప నేలేదు. మాకుఁ బ్రత్యక్షములోఁ జూచినపిమ్మట మాత్రము వీ రేదో విధమునఁ బద్యము లల్లినను బ్రార్థించువారిచే నంగీకరింపఁ దగినస్థితిలో లేరనియు నదృష్టవంతులు గాన నచిరమ్మున యశమందిరనియు నిప్పుడేని గొలఁదికాలము గురుశుశ్రూష చేసినచో వీరికి సహజముగనో యభ్యాసవశముననో యలవడిన యీ ధార మంచిస్థితికి రావచ్చునేమో యనియును దోఁచనై యీయాయంశము బందరులో వారికి మనము చేయఁదలఁచుకొన్న సమ్మానము జరిగినపిమ్మట మనయందు వారికి తగినంత విశ్వాసము గలిగినయనంతరము వారి యంతరంగమున కెక్కునట్లు బోధింపవలయు ననియనుకొంటిమి. కాని యది యంతపజీకును నాఁగక మ॥ రా॥ రా॥ యేకా రామయ్యపంతులవారి విందుపరిసంగములో మాలో నొకరి నుండి వెలువడవలసిన దయ్యెను. అప్పుడటనున్న పెద్దమనుష్యులలోఁ గొందఱి పేళ్ళను (౫) వ పుటలో నుదాహరించితిమి. కాని యుదాహరింపఁబడినవారు పలువురుగలరు. అందులో నొకరు తద్గృహాధిపతులు శిష్టాహ్నికాస్త్రి గారు వేఱొకరు జానపాటి పట్టాభిరామశాస్త్రి గారు, ఇంకను నెందఱో విద్యాధికులగు పెద్ద లక్కడఁగలరు, వారిపేళ్ళను మేమెఱుఁగనిహేతువున నందుఁ బేర్కొన

మైతిమి. ఈ ప్రసంగమునుగూర్చి వ్రాసిన గ్రంథభాగములో శ్రీకొప్పరపు సోదరులకు గురువరులగు బ్ర॥ శ్రీ॥ రామడుగుల రామకృష్ణశాస్త్రిలవారిని వ్రాయ మఱచితిమి. ఇటీవల వేమవరము వెళ్ళివచ్చినప్పుడు శాస్త్రిలవారు ప్రసంగవశ మున, దా మా సమయమున మన్నట్లు చెప్పిరి. శ్రీశాస్త్రిలవారూరక సోదర కవులు మాపైఁ బ్రయోగించుచున్న. పల్లదములకు మిగులఁ జింతించువారిలో నొకరు. వీరు శిష్యులను బ్రిపర్థమునఁ బూర్తిగా మండలించిరి. అందుకువారు వ్యతిరేకులు గాలేదఁట! కాని మే మిప్పుడు పరవశులము కాన నిట్లునటింపక తీరదని గురువుల కుత్తరము నిచ్చిరఁట! ఈయంశము నింతకు మున్నుదాహ రించిన మాహితోపదేశము 13 వ పద్యములో నొకించుక సూచించితిమి. దీని మీఁదనే వారి జ్ఞానోపదేశములో నీకిర్రిందిపద్యములు పుట్టినవి.

"శా. ఏకోపంచనఁ జేసి దింపి కలహం బేర్పాటు గావించి రం
చూరుం జేరనులేని యూగురున కోహో! మే మెటింగింపుటల్
భీరుం డాతఁడు మాచెవిక విడుచుటల్, ధీరత్వముం బూని మా
రీకీతిక దెగియించి వల్కుటలు నెంతే నవ్వు పుట్టింపవే!

శా. తప్పంబల్కితినంచు రేపితివిగాదాయంచు దుర్వారమా
ముప్పుం దెచ్చితి వంచు వేమరలుపక బుత్తెంతురే యంచు మా
యొప్పున్నెమ్మది నెంచి యొండొరులు లోలో గుర్తిద్దుకోఁబోరె తాఁ
జెప్పండే! భవదీయజీవసముడౌ శిష్యుండు మాచందమున".

వాగిగురువులను మేము సాక్షులుగాఁ జూపిన సోదరులు మాశిష్యులను సాక్షులుగాఁ జూపిరి. ఇది మాటకుమాటసంటిదో నిక్కమో విజ్ఞులే గుర్తింప వలసియున్నది. శ్రీరామకృష్ణశాస్త్రిలవారు మాకన్న సర్వవిధములఁ బెద్దలు. ఐనను వారేకారణముననో చిరకాలమునుండి మమ్మును మిక్కిలిగాఁ బ్రేమిం చుచుందురు. మాపద్యములలో నసేకములు మాకు రానివికూడ వారికిఁ గంఠ పాఠముగా వచ్చును. ఇట్టి శాస్త్రిలవారు తమ శిష్యపరమాణువులు మమ్మ మిక్కిలిగా దూషించునప్పుడు చేయవలసినదేమి? పాపము! అశక్యవిషయ మగు టచే వారూరక విచారింపవలసినవారైరి. వారివిచార మిప్పటికేని మాసోదరుల హృదయమునకు రాకపోదు గాని యీ మా సోదరులు కారణాంతరమునఁ బ్రకృ తోపయుక్తమగు రామకృష్ణమత మను నొక కొత్తమతమును సమ్మానింపవలసిన

వారైరి. ఆమతము నామసామ్యమునుబట్టి గురుమతముగాఁ దోఁచుచున్నను నిజమునకు గురువుల కించుకయు సమ్మతమైనదికాదు. ఈనూతనగురుసిద్ధాంతములో గురువును దిట్టుట లోనగునవి ముఖ్యాంశములు, అవి వీరు పూర్తిగా నవలంబించి నచో నెట్లుండునో కాని యిప్పటి కంతగా నవలంబింపమి సోదరులేకాక మేము గూడ ధన్యులము. ఏమందురా? మాతో వివాద కొనితెచ్చుకొనుటచేతగదా! రామకృష్ణుల శృంగభంగాదికమును వీరు గురుపదముగాఁ బట్టకలసివచ్చినది. ఆపట్టుట పూర్తిగాఁ దటస్థించుచో వీరికి గురుదూషణముకూడ నలవడవలసినదే కాని యింతవఱకు నది విశేషించి తటస్థించినట్లు కానరాదు. స్వల్పము గణింపఁ దగదుగదా! శ్రీసోదరు లసత్యమును బెల్లముగానో లేక యుప్పుగానో వాడుక చేయుచున్నారు. ఇది చాలఁ దప్పిదమును బెద్దదోషము గాదనువార లుండరు. ఈయంశము వేమవరపుసభలోని కేదో యుత్తరము నంపితిమని చెడబొంకుచు నటీవలఁ గృష్ణలోఁ బ్రచురించిన యుత్తరమువలనఁ దెలిసికోవచ్చును. దీనిం గూర్చినవిస్తరము వేమవరపు శతావధానపీఠికవలన నెఱుఁగఁదగు. వారీ యసత్యము నాత్మగౌరవమును నిల్పుకొనుటకును బంధుప్రీతికిని వహించుచుంటచే దానివలని దోషము నంతగా పొందవలసియుండదు. మాయావచ్ఛక్తిని వినియోగించి శ్రీసోదరులు సర్వవిధముల ధన్యులే యని సమర్థింప యత్నింతుముగాక! పరప్రత్యయనేయబుద్ధులగుటచే వీరివిషయమున మాసమర్థనమును లోకమును విశ్వసించుఁగాక. ఇఁక వీరి కవితాప్రాశస్త్యమును గూర్చి కొండొక వ్రాయదము.

శ్లో. ద్విజ బాలఃకరీరశ్చ యంత్రితోఽయంత్రితఃకృమాత్,
నశేందృమాళిమానంచ సర్వకీపద్ధతిం వహేత్.

ఈశ్లోకము సత్కృతిర్యులును శ్రీ పెద్దాపురపు సంస్థానాధిపకుటుంబములోనివారును నిరంకుశసంస్కృతభాషాసాహితీధురంధరులునగు శ్రీరాయ జగపతిరాజుగారు రచించిరి. వీరిచరిత్రము నట్లుండనిచ్చి శ్లోకతాత్పర్యమును విచారింతము. వస్తువెట్టిదైనను శిక్షలేనిచో నది యపహాస్యాస్పదమగు ననునది యిందలి ముఖ్యాంశము. శ్రీసోదరుల కవితాధారయు నశిక్షితమగుటచేఁ బైనుదాహరించిన వెదురుబొంగువలె నంబరమార్గము నంటఁజూచినను దానికి శిక్షితుల కవనమునకుఁ గల గౌరవమును బాగ్జు లీయనేరరు. శిక్షితమగు కవితా

ధారయో, కొండొక వకర్పరిసారియైనను బల్లకీబొంగుపంటి సన్మానమునకుఁ బాత్రి మగు ననుట నిర్వివాదాంశము. ఇట్టిస్థితిలో వారు పోవునట్లు విద్వత్కవి పరివర్తించుట కెన్నఁడుగాని యొప్పికొనునా? ఈయంశము ఆయా యీ పుటలలో దిఙ్మాత్రము తెల్పియే యుంటిమి; మఱియు నుత్తరార్ధములో దీని నింకను విస్తరించి తెల్పితిమి. కావునఁ జర్వితచర్వణ మొనర్పక ముఖ్యాంశము మాత్ర మిటఁ దెల్పుచున్నారము. ఈ సోదరకవులను బురస్కరించుకొని వ్రాయు శ్రేయుతులు మమ్ము నెన్నియో నిక్కట్లోక్తులతో దూఱుటయే కాక "అపధారా శూన్యులగుటలేదో?" అనికూడ వ్రాయుచుందురు. ఆవాగ్వితలకేమి, వారిలో నవేకులకుఁ దలుపును ద్వారబంధమును లేకయే వ్రాయువాడుక కలదు. కారణాంతరమున బైటికి రాఁజాలని శాఖాభిమాని శాస్త్రిగా రొకరు వీరికిఁబద్దెములు వాసి యిచ్చుచుండుటచే నిందుఁజాలమందికిధార శుద్ధముగనే యున్నట్లుగూడఁ గన్పట్టెడినిగాని, అసత్యములు దుండగములును మాత్రము మితిమీఱియుండును. అవి దిఙ్మాత్ర మచ్చటచ్చటఁ జూపఁబడుచునే యుండును. దానినటుంతము, ఏకర్మము నెఱుఁగని సోదరులతోపాటుగా మే మిప్పుడు క్రొత్తగాఁ బఱుగిడుదు మని యేల చెప్పవలెను? పరుగిడఁగలుగుదుమా, లేదా? యనునది విషయాంతరము, ఆతప్పులకును ఆదోసములకును నొప్పికొన్నచోఁ బరుగిడవచ్చును. ఇది పఱకే చిరకాలాభ్యాసవశమున నిది దోషము, ఇది గుణము, అను నంశము మనమున నాటికొని పోయినది. ఆసంస్కార మీజన్మమునఁ గాదుగదా, వచ్చు జన్మమునకుఁ గూడ నశింపదు. అట్టిచోఁ దప్పొప్పు లని యెంచక తిరుపతి వెంకటేశ్వరులు పరుగిడ వలె నని యనుకొన్నచో నిట్లు జరుగవలెను. ఎట్లనఁగా? ఏదేని దైవకారణమున వారి కిప్పు డున్న గుణదోషవిచారణమును శాస్త్రజన్య జ్ఞానమును బూతిఁగా నశించి కవితాధార యనునది నామమాత్రావశేషముగా మిగిలి వీరు తిరుపతివేంకటేశ్వరులు కారు, యెవరో, అను తెఱఁగునకు వచ్చి

"సోఽన్య ఏవ భవతీతి విచిత్రి మేతత్"

అను శ్లోకపాదమున కుదాహరణము కాఁగలిగినయుత్తరక్షణమే వారినిమించిపరు గిడఁ గలరు. ఉన్నశక్తులలో నూటికిఁ దొంబదివంతులు తగ్గించుకొనుటకు యత్నింపవలసినదే కాని యాపగునకై యిప్పుడభ్యసింపవలసినది లనమును నుండఁబోదని ప్రాజ్ఞులెల్ల నెఱిఁగినదియే కాన విస్తరింపవలసిన యావశ్యకతలేదు

కాని యీపరువు ప్రాజ్ఞమహాకవిసమ్మతము కాదు. కావుననే భట్టుమూర్త్యాదు లెంతపజకుఁ బరుగిడుట యుక్తమో యంతవఱకే యవధి నేర్పఱిచికొని "ఘటికాశత గర్ంభకరణధుర్యత" దనుకనే యంగీకరించియున్నారు. ఇందలి గర్ంభ శబ్దము పారిభాషికమని తెలియఁదగు ఈసంకేతము పండితు లెఱుఁగుదురు మఱియు వేఱొకవేశ్య "ఘటికార్ధనిర్మితశతఘ్నోకీ" అని ప్రాసుకొనియున్నది. కాని దానిపోకడకూడ మన సోదరులపోకడ కప్పయో చెల్లెలో కాక తప్ప దని మాయాశయము. ఆకుత్వముకూడ ఘటత్వాదికమువలెనే యేదో ఖాంతర్ బర్ాహ్యప్తము కాఁ దగినదియే కాని ధారావిశాంతిశూన్యముగాఁ బ్రతిక్షంపఁ దగినది కాదు.

ఋ॥ దశా2-స్యాం పుతాా నాఢ్యేహి

అనుశ్రుతికి, దశఘుతుర్లు, దశపుతిర్కలు, అనునర్థము చెప్పి యిరువది మందివఱకు నాజ్ఞను గనుపఱిచినవారు ప్రకృతాశుఘూోషసంప్రదాయము ననుస రించి వందలకొలఁదిగ నాజ్ఞ లేల యీలేదో విజ్ఞులకుఁదక్కఁ నితరులకుఁ దెయదు. ఆశుగశబ్దవాచ్యత్వము మలయమారుతమునకును దుక్కుఁటూఁగరలఁ గల్పికొని పుల్లాకుల లోలోపల నిడికొనిపోవు తలనొప్పి గాలికిని నవిశేషముగఁ జెల్లునదియే యైనను మలయమారుతమువలెఁ దలనొప్పి గాలివర్ణ్య మగుట కవి సమయసిద్ధము కాదు. మఱి మీఱినచో నాశుధార యాశుఘూోష యని చెప్పఁదగి యుండును. వేయేల? వీరిపరుగు న్యాయ్యమైనది కాదనుట కెన్నియేని యుదాహరణము లీవ చ్చును. ఇది కవితాపదదూర మగుట కే సందేహమును లేదు. ఏకర్మము నెఱుఁ గని గాయకాభాసుని స్వరకల్పనకును సుశిక్షితుని స్వరకల్పనకును భేద మెంత యుండునో పార్ిజ్ఞు లెఱుఁగరా? గుంటూరిలో వీరు స్వోక్తి పరోక్తి శూన్యము గఁ గాలుదర్విన తత్తఅపాటంతోనే వెనుదీయఁ బడినదిగాని, లేనిచో నీయం శములెల్ల సభ్యులకు వాకుర్చ్చి వీరి పరువునుగూడ ననుకరించి చూపి యిది తప్పుడు మార్గమని పార్ిజ్ఞులచే నొప్పించియే తీరుదుముగాని తజ్ఞులు వీరికిని మాకును సభ యనుటకే యంగీకరింపకున్నారు. అది యీ కర్ింది యక్కరములవలన విస్ప ష్టమగును.

(చావలి వెంకటకృష్ణయ్య బి. యే. సీనియర్ గారి వ్యాసమునుండి.)

"సభావిషయమున మేమన్నమాట లప్పటికి ఇప్పటికి జన్మాంతమువఱకును నిల్పుకొనఁనెంచి యొక రిరువురు పండితులకడకు కవులకడకు నేగితిమి. సావధాను

వైవినుఁడు ... అయ్యా! తమరు జడ్జీలుగా నుందురా అంటిమి. దానికి వారు తిరుపతి వెంకటకవులేడ! కొప్పరపువారేడ! కొప్పరపువారికి కవిశబ్దమే వర్తించదు... కలక్టరు, జిల్ కలక్టరులకు నెంత తారతమ్యము కలదో' ... అటులనే తిరుపతివేంకటేశ్వరులకును కొప్పరపువారికిని భేదము కలదు. ... అని యేకరు వెట్టి ఆ సంగతి మాకడ నెత్తవలదని మమ్మును బంపిరి. అయ్యా! సభ చేయించ నెంచికొనినందుల కిట్టి మర్యాద జరిగినది. ఎట్లయినను మీ విరోధము మాపుట మాకు ముఖ్యావసరము కనుక మరల నేరికడకైన బోయి మొఱ పెట్టుకొందుము గాని....."

వైపంక్తులు శ్రీ సోదరులు వేమవరాపధానానంతరము తోలిన పాపపుబండి యుత్తరమూలలోని యుంశములలో సభనుగూర్చిన ప్రసంగమునకు వారి నాహ్వానింప నేగినమూగురలో నొకరు కృష్ణాపత్రికాధిపతులకంపిన "రోషావేశసాంత్వన" వ్యాసమునుండి కైకొనఁ బడినవి. విస్తర మన్యత్రి చూడఁదగు. పార్శ్వశిరోమణులిట్లు నిరసించుచున్నను నపతర్కిపాఖూన్యముగ మా సోదరులు "మావైరులు, మా శత్రువులు" అని సారెసారె మమ్మును బేరొక్కనుచుందురు.

శ్లో॥ వివాహశ్చ వివాదశ్చ సమయో రేవ శోభతే"

అట్లల నేల? వీరిశతుర్విత్వ మిట్లు సమర్థింతము గాక 'అదృష్ట పిశాచ న్యాయమున' మాకు వారు మితుర్లు మేము వారికి శతుర్వులమును గాఁగూడదా? లేక యీ పంచతంత్ర వాక్యములవలన నేని కాఁగూడదా?

"శ్రోతియభర్ష్టకియాణాం (మూర్ఖపండితానాం) సజ్జనదుర్జనానాం

దీనింబట్టి యిది సహజవైర మనుకొన్నను దప్పు లేదు. తప్పులేకేమి, వీరిశత్రుత్వమిత్రత్వముల కించిత్కరములగుటచే నివి రెండును బరిత్యాజ్యములేయని విజ్ఞులనకమానరు. ఇది యిటులుంతము, సోదరుల యేవార్తకును నర్థ ముండదు.

(ఫిబ్రవరి 15 వ తేది 1913 సం॥ కృష్ణాపత్రికనుండి)

"...మఱియు మాశతుర్వులు (గుఁటూరుసీమ) అను నొక పుస్తకమును రచియించుచుండిరఁట. అందు మా వివాదాంశముండునఁట! అది బయలు పెడలఁటకుఁ బూర్వమే యీసభ జరుగవలయును. అది బయలుపెడలుటకుఁ బూర్వమే సమకూర్పలేనియెడల మేము వ్రాయుచున్న (1) జల్లసీమ (2) నారాయణాస్త్రము అను రెండుగ్రంథములును బ్రకటింపఁబడిన పిదప సమకూర్పవలయును. ఆ మధ్యకాలములో సభయగుటకు వీలుపడదు. అని చెప్పితిమికదా!..."

XXV

ఈవార్తిత కర్థమేమైనఁ గలదా? గుంటూరిసీమ ప్రకటనము సభ కేమి యపకృతిచేయునో కదా! జల్లిసీమవ్రాతఁకు సభ యేల ప్రతిబంధింపవలయునో? "కొబ్బరిచెట్టు, దూడగడ్డి," ఇంతకన్నఁబై వాక్యముల కర్థముకన్పట్టదు. కన్పట్టకేమి? గుంటూరిసీమ గుట్టు బైటఁబెట్టును గదా, పైనిసభయెట్లు? ఏమి గతి?

(పిబ్రవరి 15 వ తేది 1913 సం॥ కృష్ణాపత్రికనుండి)

"...ఈక్షణమునైనను, ఈదినమునైనను, లేక ఈజన్మాంతముపఱి కెప్పుడైనను సరియె, వచ్చి మాశత్రువుల మీసములను దీయింతుము..."

ఈపంక్తులను గృష్ణ యవిచారితరమణీయములుగాఁ బ్రికటించినది. గాని యాంధ్రపత్రిక పత్తిపాటి కామేశ్వర వ్యాసపు దెబ్బను దిని యుంటచేఁ గొంకి జంకినట్లు నటించి నిరసించినది. ఈవిషయము, వేమవరపు శతావధాని పీఠికలో విస్తరించి చూడఁదగు. ఎంతటి తెల్వియో చూడుఁడు, వివాహమునకు రమ్మనఁ బునస్సంధానమునకే సిద్ధపడు మోటు పెద్దపెండ్లికొమరుని దలపించు నీవాక్యము లెవ్వరు రోయకుందురోగదా? సభకు వచ్చినతోడనే జరుగఁదగినది మీసములు గొఱిగికొని పోవుటయే గాఁబోలు? 'గారెల బూరెల' సామెతగా, నెంత తంతు జరుగవలెనోకదా! అవును యీయక్షరజ్ఞానమాన్యులకు జరుగఁదగిన తంతేమి యున్నది? వచ్చి, వచ్చినవెంబడినే మీసములు వట్టికొని వీలైనంత వఱకు వచ్చినంతవఱకు సంగ్రహించుకొనుటయె కర్తవ్యము. ఔర! మీసపు రోమములు! మాసోదరులు వీనికెంత మాహాత్మ్యమును గలిగించిరి. మతకర్త యగు మహాత్ముగారి మీసపురోమములను జ్ఞప్తికిఁ దెచ్చుచున్నవే! దీని సంపర్దాయము తఱ్ఱులవలన నెఱుఁగఁదగు. ఈయపభ్రంశపుఁ బల్లదముల నీభారత మడఁచివైచుఁగాక.

"ఊ. వచ్చినవాఁడు ఫల్గునుఁడవశ్యము గెల్తు మనంగరాదు"

(విరాటోద్యోగములు చూ) భీష్మాచార్యునివంటి జగజ్జేత కీతెల్వితేటలు తగుఁగాని మనక్షీరకంఠుల కెట్లు తగును? అక్షరజ్ఞాన మిట్లుండఁగాఁ గొందఱు తలతిర్గిప్పులమారులు తగుదు మని యేదో వ్రాయుచు సోదరుల పరువు సహజమైనది కాన తెచ్చిపెట్టుకొన్నధార గల తి॥ వెం॥ కవుల కనుకరింపఁ దగినది

కాదని శాఖాభిమానమును చెల్లడించుట చూచి మాకెంతో యక్కజము గలుగు చుండెడిని. అవురా! పనివడినను రథము దిగి పాఱు నుత్తుని పరువు విజయిన కళక్యమే యగునేమోకదా? అతఁడు శత్రువులకు వీఁపు చూపక కదా పఱవిడ వలసివచ్చును. పైవారు "మెయిల్ రన్నరు" వలెఁ బనివడి నేర్చుకొన్నను వాని పైనుండు నధికారులు పగుగెత్తనేరరనియు నందుచే వారికి వీరు లొచ్చనియుం గూడఁ జెప్ప సాహసింతురోటు! ఏమీ! తారతమ్యజ్ఞానవిలసనము? ఇట్లు ప్రాయువారి వాఁత లెంత వెలగలనైను వీనినిగూడఁ బాటించి మాశిష్యులలో గొందఱు పాండిత్య లనిపించుకొనుచున్నవారే తమ పాండిత్యము నొక్కొకఁడు దిగ దార్చి మాయాపరిహారాఖ్యులపలె నటించుచు నీయాశుఘోష కలవాటు వడిరి. అందుఁ బతకాదుల నంటిరి. ఈ యలవడినవారిలో మొదటివాఁడవ్వారి సుబ్రహ్మణ్యశాస్త్రి. ఇతఁడు, నితనికొక ప్రేలువిడిచిన మేనల్లుడును, మా కేకలవ్య పాండ్యశిష్యుఁడును నగు నిఁక నొక సుకవియును నిందులకు సభ లొనర్చు చున్నారు. ఆయంశ మీకర్థించి యుత్తరముల వలనఁ దెలియ నయ్యెడిని.

నెల్లూరు　　నమోగురుభ్యః　　30-10-12

(1) అవ్వారి సుబ్రహ్మణ్యనామ్నశ్శిష్యస్య శివతాతిర్విజ్ఞప్తిః శ్రీరాయ పోలి సుబ్బరాయేణ మమభాగినేయకేన సాకమహం కావలి పట్టణ మాగత్య తత్రాష్టావధానం ఏకస్మిన్నహని ఆశుకవితామన్యస్మింశ్చ ప్రచాలయామిస్మ, పౌరా భృశంతోషితాః; యైః కొప్పరపుకవ్యోరాశుకవితా ఋగితా, సప్తాహా త్పాగ్గిడం పురంప్రావిశావ అత్రాచప్రథమ మాశుకవితా తతోఽష్టావధానమితి ద్వేమిలితే పరిషదౌ, భవిష్యతిచైకా, ఆశురచనయా ఘంటాత్రిశతీ నిరూఢా, ఏవమత్రిపంచషేషు పర్వదేశేషు ప్రదర్శయితుకామా చరావః సర్వథాగురూణా మాశీః పరిమాణం.

బుచ్చిరెడ్డిపాలెం　　8-11-12

(2) మేము నెల్లూరిలో రెండు సభలు జరిగించి యీబుచ్చిరెడ్డిపాలెములో కొప్పరపుకవులను పెద్దగా గౌరవించి గంటలువేసిన పట్టాభిరామరెడ్డి యను నాతడున్నాడని విని యిచ్చటకు వచ్చినాము. ఇక్కడకువచ్చి ఆరురోజులైనది. నిన్న నిచ్చట సభ జరిగినని. ఆశుకవన మల్లబడుచున్నది పరితిపాద్యము ద్రౌపదీ వస్త్రాపహరణముఘంటాత్రిశతినియమముగాఁజెప్పుచున్నాము. యిట్టిస్థితిలో"...

ఈ సుబ్రహ్మణ్యశాస్త్రి వేమవరములో నాళువును జెప్పి యున్నాఁడు. సభ్యు లానందించిరి. ఇఁక డితరపర్జిజ్ఞలు కలవాఁడు. కాన నప్పుడు కొండొక దొసఁగులు పొసఁగినను సమర్థించుకొనఁగలఁడు. ఏకర్మము నెఱుఁగని సోదరుల కీకాలుద్రవ్వు ప్రసంగము నెందులకో? తప్పు తప్పన్న నేరికిని నశక్యమే. వీరి కొప్పు తప్పన్నను నమస్కారేతరమగు గతి గానరాదుగా? పాపము! సోదరు లమాయికులు. పూర్వస్మృతిదూరులు. ఏదో మోమోటపడి వీరియాశ్రయ ణామునకును,

సీ. "బళిబళీ మీతాత బల్లెమ్మ చేఁబూని పుల్లాకుతూటుగాఁ బొడిచినాఁడు"

వంటిబట్టుకైవారపుఁ బద్యములకును లోఁగి కొందఱు పార్శ్వులు కొన్ని సమ్మతిపద్యములను వ్రాసి యిచ్చిరే అనుకొందము. అంతతోఁ డృప్తిపడి —

"జాగా యేటిఁగి బైటోగా"

సంచరించినచో వారివరము లింతలో నుపసంహరింపఁ బడవు. వెంటనే గర్వపర్వత శృంగాధిరోహణ మొనర్చి తారతమ్యజ్ఞాన మవలకుఁ ద్రోసినకతన వాయువారు నిజాభిప్రాయములను భంగ్యంతరముగా వెలిఁ బుచ్చిరి. అందు మొదటివాయ శ్రీ కవిరాజుగారు, వీరి భంగ్యంతరపుఁ ద్రోవ గ్రంథమం దచ్చటచ్చటఁ జూపఁబడియున్నది. ఇట్లు మార్చికొనుటకూడ న్యాయ్యమే. దేవతలు తామిడిన వరములను మరలఁ గైకొనలేదా? భూదేవతలట్లొనర్చుటలోఁ దప్పేమి? పరిక్షత మనుసరామఃఁ, పాపము! అవ్వారియతఁ డనుకరణార్థ మీ యాశు ఘోషకు దిగియు నిందుల కెంతయు సిగ్గుపడుచుండును. వేమవరమునుండి వచ్చుచో నర్సారావ్రుపేటలో నీతనియాశుధారకుఁగా నొక సభ జరిగినది, దానికి డిప్టీకలెక్టరు పదవిలోఁ బ్రకృత మాపురము నలంకరించియున్న బ్రా॥ శ్రీ॥ విష్ణు భట్ల రామకృష్ణయ్యగా రధ్యక్షస్థానాధిపత్యమును వహించిరి. గంటకు 350 వంతున నతఁడు పద్యములు చెప్పెను. ఇతనికి దానియందు దొరలు తప్పులను దెలిసికొనఁ గల్గు తెల్వితేటలు భగవంగతుఁ డిచ్చి యుంటచేఁ గాఁబోలును, దనలోఁ దానే * లజ్జించుచుండును. ఇట్టి కవనములను గూర్చి శ్రీజగన్నాథ పండితరాయ లిట్లు పలికెను.

---

* ఊ. సిగ్గును వీడి చెప్పితివి శిష్యుఁడ! మానసమందుఁ జాల నీ
పగ్గకు సంతసించితిని బాగును నోగును జూడ కెట్టులో

"నోచే ద్దుష్కృతమాత్మనాకృతమివ స్వాంతాద్బహిర్మా కృథాఃఁ"

(పండిరాజశతము చూ) ఇట్లు మాశిష్యుఁడు చెప్పినయాశువును బూర్తిగా వినియు నాయాశువునకు సభ్యులకుఁ గొప్పరఫుసోదరులకే యీసామ్రాజ్యపట్టాభిషేకమును గట్టవలయునని తోఁచెడిని, గాని మేమొండె మాశిష్యులొండెఁ గొంతకాకున్నఁ గొంతయైన నీయేలంపాట యాశుఘోషలో భాగమును గల్పించుకొనుటకు రుచింపని వ్రాసిన వాగ్రీత యందలి పరమార్థమును గ్రహింపఁ గలుగువారు కొంద రేని యుండకపోరని తలఁచెదము. ఉండకుందురుగాక 'కించిన్న మేతావతా' ఈకిర్రింది భవభూతివాక్యమే మాకు శరణ మగుఁగాక.

"ఉత్పత్స్యతే మమతు కోఽపి సమానధర్మా కాలోహ్యయం నిరవధిర్విపులాచ పృథ్వీ" (మాలతీమాధవము చూ)

మటియు నీయవ్వారి సుబ్రహ్మణ్యశాస్త్రి నూజివీటి సంస్థానాధిపతులలో నొకరును శ్రీరామచంద్రాప్పారావువారి పుత్రులును నగు శ్రీనారయప్పా రావు సింహాద్యప్పారావు బహదరులచేఁ నియోగింపఁబడి యీయాశువు ననుకరించెను. అచ్చటివారందఱును సంతసించిరి. కాని శ్రీజమీందారులు తమ సంతోషమును బైకి వెల్లడించినను ఇయ్యది వృథా పరిశ్రమ మనియు నిట్టిఘోషకు బురికొల్పి వారి వాక్కు... నేల వ్యర్థపుచ్చపలయుననియు లోనను వాక్యములు నొడువ మొదలిడిరి. ఇద్దానింబట్టి చూడ నిది పాశ్చాత్యులగు కవులకేకాక తాదృశ

గొగ్గిగఁ బాడుపాటలకె కొందఱు మెచ్చులు చూపుచుండ నీ
వాగ్గరిమంబు మెచ్చుటకుఁ బండితమండలి వెక్కదీయునే!

ఈపద్యము మాశిష్యుని యాశువును విని నాఁటిసభలో మాలో నొకరు చెప్పినది. ఉత్తరార్ధమువాత్రిము కారణాంతరమునఁ గొండొక మార్చితిమి. మనఃపూతిగాఁ గాకున్నను. హాస్యపాత్రియముగా నాఁడు మాచే నీఘోష యను కరింపఁబడినది. దానిశైలి యెటులుండెనో, వాక్రుచ్చభారము సభ్యులును సభాధిపతియును వహింపఁదగువారు. ఎవరో కొందఱు సంతసించినను మేమిద్దానికి సమ్మతించువారము కా మనియు సహేతుకముగ ఖండించి తీరువారమే యనియుఁ బాశ్చాత్యులోక మెల్ల నెఱుఁగుఁగాక. (కో వేత్తి కవితాతత్త్వ మీశ్వరో వేత్తివా నవా)

లగు జమీందారులకుఁ గూడ రుచింప దని మేము చెప్పక తప్పని దగుచున్నది. ఒకవేళ నిది సోదరకవులు చెప్పినప్పుడుమాత్రము శ్రవణపేయముగా నుండి యితరులు చెప్పినప్పు డట్లు లుండదేమో యనుకొందమన్నఁ బ్రాజ్ఞులు వారు చెప్పినదానినిగూడ సహేతుకముగా నేవగించి ఖండించియే యుండుటచేత వారికిగూడా వృథాఘోషించుట దక్క శ్రవణసుఖమును గల్గించు గాత్రిమాధుర్యము మిక్కిలి సామాన్యమని ప్రత్యక్షములోఁ గనిపెట్టుటచేత మేము వీరిని బ్రకృతము నుతించువారు కేవలాభిమానికోటిలోనివా రనియు నీగుంటూరి వివాదకు మున్ను నుతించినవారు 'పరగుణ పరమాణు పర్వతీకరణచణ' కోటి లోనివారుగాని, యాశ్రయణమునకు లోఁగి యేదో వ్రాసియిచ్చు తెఱఁగువారి లోనివారుగాని యగుదురని స్థిరపఱచుచు నెట్టిదైనను నొక ప్రజ్ఞను సంపాదించి దానిచేఁ గొంతవఱకు లోకమున వ్యాపించినవారెల్ల నంతో యింతో భగవదంశము కలవారే కావున మాసోదరులను మేము సభలో సహాసనదానముచే గారవించి వారొనర్చు కల్లిబొల్లిపద్యపు సమ్మానమ్ముల నందఁ జూడకున్నను మాకుఁ గవితా మిత్రులును వారికి శాఖాసంబంధులును నగు మఱికొందఱు కవులచేత నేని సహాసనము నొసఁగించుముఁ గొంత సంతోషపెట్టుఁ దలఁచితిమి కాని సోదరులపాక మిటేవల మిక్కిలిగా ముదిరినట్లు వారి వ్రాఁతలవలన నెఱుఁగఁ బడుచుండుటచే వారివారి యాసనదానము లీయుదాహరింప వెఱచుచున్నారము. అయినను జదువరుల వినోదార్థ ముదాహరింతముగాక.

(అబ్బరాజు హనుమంతరావుగారి సుగ్రీవ పట్టాభిషేకమునుండి.)

(1) తే. గీ. వరుసఁ దిరుపతి వేంకటేశ్వరులఁ గొలిచి
కొప్పరపు సోదరకవులఁ గోర్కి దలఁచి..."

ఈయనఘుఁడు స్తుత్యర్థమై మమ్మిరువుర నొక్కచోఁ గూలవై చెను.

(2)"...ఇకాలమ్మునఁ బగటివేషములువేసికొని కవిహింసల మని కవిచక్రవర్తుల మనియు మిట్టి పడుచు ... కవిఘటాపంచాననుల మని మాకు సమానులు లేరని మీసములు దువ్వుచు ... చేయి యాపక కవిత వ్రాయుచుమని విజ్ఞాపీఁగుచు..."
("టిప్పు" నుండి)

(2) వ నెంబరు 'టిప్పు' గ్రంథకర్త మా యిరువుర ను వెక్కిరించుటకై యొక పంక్తిని గూల వేసెను. ఈ వెక్కిరింపులోఁగూడ శాఖాభిమానముచే సోదరులకే మొదటిపీఠము నిచ్చినందులకు సంతసింప వలసి యున్నను నితనివ్రాఁత—

"గూఢపుత్రాణీవాత్ర."

యగుటచే నితఁడు సోదరులయెడ దయకలవాఁడయ్యుఁ బైకి నిట్లభినయించు ననియు, మొదటికవివలె నితఁ డమాయిక శాఖాభిమాని కాఁ డనియుఁ గేవల మనాత్మజ్ఞశాఖాభిమానిశిరోమణికోటిలోని వాఁడనియు నిర్ణయించుచు విలువగల యిచ్చో నితనివ్రాఁత కింతకన్నఁ దావొసంగక దూరముగా విడుచుచున్నారము.

"స్యాచ్చేద్బ్రహ్మగణోఽయమాకృతిగణస్తత్రేష్యతేచేద్భవాన్"

ఈ మురారింబట్టియే సోదరులను గవిగణములోఁ జేర్చుటకు వీలుండదని యెఱిఁగిన మాలో నొకరు సహోసనమున కనర్హులనుగా బల్కియున్నారు. పిదప వారి కాలుదప్పు ప్రసంగమునకుఁగూడ నిట్లే యుత్తరమిచ్చుటకు సిద్ధపడియుండి నను రెండవవారు సోదరుల నభిమానించి పెద్దమానిసుల కొండొక మోమోటపడుటచేత నట్లు జరుగదయ్యె. అందుచేతనే వీరిప్పటికిని నుత్తరకుమార ప్రజ్ఞలను బ్రకటించుచు మీసమును దఱచు దలపెట్టుచుందురు. తుట్టతుదకా పెద్దమనుష్యులు పన్నిన

"నీకంటిలో వేలు నానోటిలో వేలు"

అనురీతి రాజీకై 27 అక్టోబరు 1911 సం॥ కృష్ణాపత్రికలో మా యిచ్చిన ప్రత్యుత్తరము లోకులు చదివియే యున్నారు. అందలిదే యీ క్రిందివాక్యము

గీ. ఘనులు పండితరాయాది కవులు చూపు, త్రోవలం బట్టి పోదుము దేవుసైన, లక్ష్యపెట్టము మాకు వల్లభులు లేరు"

సోదరులవలెఁ గాకున్నను శ్రీ పండితరాయలపైఁ గొందఱు కవిపదవాచ్యులే కాలుదప్పియుందు రనియు వారికిని దనకును గలవారనుబట్టి యాతఁడేవగించుకొనువాఁ డనియు నతని ప్రాస్తావికశ్లోకములలోఁ గొన్నిటివలనఁ దెలియ నయ్యెడిని. అందుఁ గొండొక ప్రధానశ్లోకము లుదాహరించెదము గాక,

"శ్లో॥ మాద్యత్కుఞ్జరకుమ్భ కోటిదళన ప్రోద్యత్కరః కేసరీ
దైవాత్క్వధ్రి పులిన్ద సున్దరదరీ మాఘాకతాం వార్ధకే
తత్రాఽసహ్యమిదం హి జమ్బుకభయా మ్భాగర్త సంవర్ధితైః
ప్రోత్ఫుల్లైరపి సారమేయశిశుభి ర్యోద్ధుం సమాహూయతే.

శ్లో॥ ఆబద్ధకృత్రిమసటాజటిలాంస భిత్తి
రారోపితో మృగపతేః పదవీం యది శ్వా,
మత్తేభకుమ్భతటపాటన లమ్పటస్య
నాదం కరిష్యతి కథం హరిణాధిపస్య.

శ్లో॥ అయి డమ్బర మారకూట ధజ్నే
కనకస్యా2పి య దన్యతో నికామం.
నికషానికషం హితత్తథాచే
దనుమన్యే సుధృకా మలఙ్క్రియాత్వం

శ్లో॥ కుసుమాని లిఖన్తు నామ చిత్రే, కతిచి త్కాలవిశేషరూఢశిక్షాః
సురభిత్వ మమూని కిం లభన్తే, కథ మేతేషు రసం పిబన్తి భృఙ్గాః.

శ్లో॥ హారం వక్షసి కేనా2పి, దత్త మజ్ఞేన మర్కటః
లేఢి జిఘ్రతి సంక్షిప్య కరో, త్యున్నత మాసనం.

దీనింబట్టి అపండితులు పండితులపైఁ గాలుదర్వినప్పు డౌదాసీన్యము కన్న నన్యము శరణము లేదని స్ఫుట మగుచున్నది. ఈయంశము నింతకు మున్నే 'పశ్యా పశ్యో' సమస్యావిషయమునకు సదుత్తర మొసంగుటకుఁ జేతఁ గాక బూతులు ప్రకటించు శాఖాభిమానుల నుద్దేశించి వ్రాయఁబడిన 'పండి తాయతే' లోనే తెల్పియుంటిమి. అయ్యది యుత్తరరంగమునఁ జూడఁగలరు. ఇప్పుడేని మే మితరులను లక్షింప మనుట కగ్గనేమో విజ్ఞుల మదికి వచ్చి యుండెడిని. ఈరీతిగా శ్రీపండితరాయలవారికి మా సహానుభూతిని దెల్పుచు పీఠపూర్వరంగమెల్ల నుపోద్ఘాతపాత్రియముగనే యుండుటం జేసి విరమింప మంకించుచుఁ గొండొక ముఖ్యాంశముల నుదాహరించు చున్నారము. (51) వ పుటలోఁ దిట్టుఁబోతు వ్రాయసకాండ్రి జాబితా కనుపఱచియుంటిమి. అందు (4) వ సంఖ్య కధిదేవత యగునతఁడు విస్తరించి పద్యములు వ్రాసియున్నాఁడు. అతనినోటికిఁ దలుపును ద్వారబంధమును నున్నట్లు చదువరులు నిర్ణయింపరు, కాని యతనింగూర్చి వినుటలో నతఁ డెందుఁ బండితుఁడో మాయంతరాత్మకుఁ బూర్తిగా వచ్చి యున్నది. అట్టివానిధారలోఁ గొన్ని పాండిత్యద్యోతకము లగు ప్రయోగములు "గంజాయి తోఁటలోని తులసిమొక్కలవలెఁ" గాన వచ్చుచున్నవి. దీనికిఁ గారణ మిటీవల ఋగ్రితమైనది. కారణాంతరమునఁ బైకి శా వీలులేని యొక శాఖాభిమానిశాస్త్రిగారు వీరికిఁ బాసటయై వీరుప్రయ మఱుచు పల్లదములనెల్లఁ బద్యములుగఁ జేసి యిచ్చుచుందురఁట! ఇంతియ కాక వీరుగొన్ని ప్రగల్భములాడుచున్నట్లు కూడ వింటము. పైకి వచ్చినప్పు డా యన స్వహస్తలిఖితములను జూపి తగుసమాధానము నీ నెంచి యిప్పు డిం

దుపేక్షించుచున్నారము. (84) వ పుట మొదలు (94) వ పుట వఱకును నుదా
హరించిన మా సోదరుల యుత్తరములోని యంశము లాఘట్టమందే సంగ్రహ
ముగా విచారించిఁబడినవి. మఱియు గంజామువారింటి యొద్ద వివాహ మగు
నపుడు తి॥ శాస్త్రి, కాకినాఁడలో లేడనియుఁ ముక్తీశ్వరములో నాముహూ
ర్తమునకే జరుగుచున్న శ్రీయుత జయంతి రామయ్యపంతులవారి భవనము
నందలి వివాహమం దుండెననియు మాచదువరు లెఱుంగుదురుగాక. ఆతప్ప
పల్లదపు టుత్తరమును శ్రీమాసోదరు లెవరిపేర వ్రాసిరో యాయనఘుఁ
డొకగ్రామణీమాత్రుఁడే యయ్యుఁ జాల సమర్థుఁడని విని యతని ప్రాఁతిణ్య
మున కక్కజపడుచుందుము.

"శ్లో ఘటం భింద్యా త్పటం ఛింద్యా త్కుర్యాద్వా గార్ధభస్వరం

యేన కేనాఽప్యుపాయేన ప్రసిద్ధః పురుషో భవేత్॥"

ఈపుణ్యజనుని పావనచరిత్ర మొక యొనుబదేండ్లకవిచే సమగ్రముగా
నెఱిఁగితిమి. పూర్వకాలమున గ్రామపుంగరణములలోఁ గడుసమర్థు లుండిరని
వింతుము కాని యీకాలమున నింత చల్లని యీబ్రిటిషుపరిభుత్వమున నింతవా
రుండుటకు మిక్కిలిగ నక్కజపడవలసి యున్నది. సత్యనిర్ధారణార్థమై మాకు
నవ్యాజముగా నప్రయత్నముగాఁ దోడ్పడిన యుమాయికుల కీయపరపౌలస్త్యుని
కతన నేవిధమగు నీతిబాధలును రాకుండ సకలలోకనాథుఁడగు పరమేశ్వ
రుఁడనుగ్రహించుఁగాక. ఏపరమేశ్వరుఁ డాకరణముగారిని బ్రేరేపి సభలో
నీప్రల్లదపుటుత్తరమును జదివింపఁ జేసెనో, ఏలోకనాథుఁ డాకరణముగారి
హృదయపీఠము నధిష్ఠించి వారివారిని నకళ్లు వ్రాసికొనుటకు సమ్మతింపఁజేసెనో
యీసర్వమయుని కనేకవందనము లొనర్చుచున్నారము, ప్రకృత మనుసరామః,
ఈవృథా కాఖాభిమానులెల్లరు లోలోనఁ గుట్రిలుపన్నుటకే కాని యెవరేని
తగు మనుష్యులు వీరు తీరి కూర్చుండి కల్పించిన యీసనచర్చాదికమునుగూర్చి
యడుగ నుద్యమించినచో "మే మెఱుఁగము మే మెఱుగ" మని తప్పుకొనువారే
యని తెలియవచ్చుచున్నది. ఒక పెద్దమానిసిని జేఁతోక మహోద్యోగి యీసన
చర్చనుగూర్చి యడిగి మందలింపఁబోఁగా నా సంపన్న గృహస్థశిరోమణి నిస్సం
శయముగాఁ దానా సభలోనే లే నని బొంకి తప్పించుకొనియెనఁట ! చదువరు
లారా ! ఈమాటయే నిజమైనచో నీయీసనచర్చ పెట్టిన పెద్దలుగూడఁ దమ

పట్టినపట్టునండెంత పిలువ కల దను నమ్మకముకలవారో తేలుచున్నదిగదా? ఈవిషయ 'మాప్తవాక్యం ప్రమాణం' అను శాస్త్రాధారమున వ్రాసినది. ఇంకను బత్రికాధారమున వ్రాయవలసిన యంశము లనేకములు గలవు. ఆ పత్రికలుగూడ మాకన్నియుఁ జేరనేలేదు.

శ్రుతి॥ భరద్వాజోహ తిభి రాయుర్భి ర్బ్రహ్మచర్య ముషాస"

అను శ్రుతిలో నుదాహరింపఁబడిన తపస్వి మాలో నొకరికి గోత్రకర్త. అయ్యనఘుఁడు వేదము నార్జింప నెంత యత్నముచేసెనో మే మీ వృథాశాఖాభిమానుల తొమ్మిదవయర్థముల నార్జింప నంత తపమొనర్చితిమి. అతనింబలెనే మాకును గడు స్వల్పముగాఁ జిక్కినవి. సంభవమైనంతిలోఁగూడ గ్రంథవిస్తరభీతిచే ననేకాంశములు వదలుకొనుచున్నారము. ఎంత వ్రాసినను సారమింతే.

(1) పండితాపండితులకు వివాదము సమంజసము కాదు.

(2) నిజము నిడివిమీఁదఁ దేలక మానదు.

(3) శాఖాభిమానమును బురస్కరించికొని పెద్దపెద్ద లనుచితపుఁగార్యము లను సహింపఁ గూడదు. అది పెద్దతప్పు.

(4) కవులకుఁగల స్వాతంత్ర్యమును మనముగాని మనయుద్యోగములుగాని యూఁగఁజాలవు. చాలనే చాలవు.

(5) కవియనఁగా నెట్టిఁడో ప్రాజ్ఞులకుఁగాని ప్రతి మనుజునికిఁ దెలియ వలసి యుండదు "సుకవితా యద్యస్తి రాజ్యేన కిమ్"

ఆ యీ యంశములను దెల్పుటతక్క నీ గ్రంథమునకు వేఱొండు ప్రయోజనము లేదు. ఉత్తరరంగమందు మతికొందఱకు మా కృతజ్ఞతను దెలుపుకొందుము. ఈ గుంటూరి పర్యాణములో మాకుఁ దటస్థించిన యసహ్యపు గోల కెంతేని చింతింప వలసి యున్నను దానికిఁ గొండొక పరిమళము గల్పించిన వారు మ॥ రా॥ బెల్లంకొండ రామారావుగారు. వీరి సాహిత్య సౌహిత్యములు కడు మంచివఁట!

శ్లో॥ కృతేతు పర్తికర్తవ్య మేష ధర్మ స్సనాతనః

అను నభియుక్తోక్తికతన రావుగారి లీలాతరంగిణి కధోగతిత్వము నాపాదించి యుంటిమి. కాని యంతమాత్రమున రావుగారియందు మా గౌరవము సడలదు.

"శ్లో॥ శతోర్వరపి గుణా వాచ్యా దోషా వాచ్యా గురోరపి"

వీరిగుణాధిక్యము నుత్తరరంగమున విస్తరించి తెల్పుదుము. "పశ్య" శబ్దమునుగూర్చి మహామహోపాధ్యాయులుగూడ దిగి యిప్పటికిని బనిచేయు చున్నారు. కాని యింతదనుక మాయాదృచ్ఛికోక్తియే మేలు చేయి యగుచున్నది. శ్రీరావుగారు కొందఱు ప్రేరణచే మా సభకు వచ్చినప్పుడే దీని వాదము తేలవలసినది. కాలకర్మవశమున నట్టిబుద్ధి వారికిఁ గలుగక శాఖాభిమానుల వలలోఁ బడవలసివవారైరి. దానిచేఁ బశ్యావాద మింతపఱకు వచ్చుటయు లీలాతరంగిణి యథోగతికి దిగుటయుఁ బోచిరాజాదులు బయలుదేరుటయు గొగ్గివార్తలును బార్శ్వించినవి.

"సీ॥ అగ్రిహారత్రితయాధిపుం డతఁడు వారకదేవురించు యాచకులుమీరు"

రావుగారిట్టి పర్యుదపుధోరణులకు హర్షింపఁ దగ్గవారుకారు. మా యాచకత్వ మెట్టిదో వినికివలన నేని యెఱుఁగని వారును గారు.

"వసిష్ఠ ఇవ విశ్వామిత్ర ఇవ స్వస్తివాచనికో బ్రాహ్మణ స్తే పరశురామ"

అను మురారినాటక పంక్తిని బఠింపని వారును గారు.

"సీ॥ భృత్యానుభృత్యులై పేర్మిమించురాజుల యాస్థానముల కేగ యాచ్ఞ యగునె?, యాహ్వానములు సేయుననఘుల యూళ్ళకు నవధానములకేగ యాచ్ఞ యగునె?, కృతులుగైకొనినట్టి మతిమంతు లిడెడివేయాఱులు కొనఁగేగ యాచ్ఞ యగునె?, నిజపాండితీ తుష్టసుజనవర్యులయిండ్ల నర్చనల్ గొనఁగేగ యాచ్ఞయగునె?, తే॥ యుభయభాషాభి వృద్ధికై యుద్భవించి, తిరుగుతిరుపతి వేంకటేశ్వరకవులను "దేవురించుచుయాచ్ఞకై తిరుగుచుండు" రనుచు నీరీతి దూషణం బాచరింప. (అభినవసరస్వతి)

పైనుదాహరించిన యుభయకవిమిత్రుఁడు పట్టాభిరామ శాస్త్రులవారి యుపదేశమును మన్నింపని వారును గారు కాని యీ మా పాడుగోల కొకింత విలువ నిచ్చుటకై యిందు దిగవలసివచ్చిన దని తలంచుచున్నారము. విస్తర మ్మత్తరరంగమునఁ . జూడఁదగు; పుణ్యపురుషు లని ప్రఖ్యాతికెక్కిన మ. రా. రా ఏకా రామయ్య పంతులవారు ప్రీతిపూర్వముగా మా కొనర్చిన విందును గూర్చి కూడ నుత్తరరంగమే వాక్రుచ్చును. ఆసనచర్చానంతరముగూడ వీరు మమ్మంత ప్రేమతో నాదరించుట యెంతయేని శ్లాఘ్యము. 'యశఃకన్యకా పరిణయాదిక' మెల్లను ఉత్తరరంగమునందే కలదు. శాంకరీ అను మకుటము గల పద్యములును

నండేయున్నవి. వేయేల? దీనికిఁ బ్రధానభూతవిషయ మంతయు నుత్తరరంగ మండేయుండును. ఇది యెంత విస్తరించి యున్నను నుపోద్ఘాతమువంటిదే, కపటవర్తనుల తత్త్వమును దెలుప నేర్పడిన యీ నాటకమున కియ్యది ప్రస్తావన వంటిది. కావున నే పూర్వరంగ మని పిలువఁ బడుచున్నది. శ్లో॥ పూర్వరంగఃప్రసంగాయ నాటకీయస్య వస్తునఃll

విస్తరభయమువలనఁ బ్రయోజన మేమి? ఇఁకఁ జాలును, మిక్కిలి దూరపు జ్ఞాతు లనఁ దగు నోకొప్పరపు సోదరులారా! మీ బిరుదులలో (కుండిన కవి హంసలు) అనునది గుంటూరిలో నెవరైననేమి మీ కిచ్చియున్నారు. ఇచ్చిన వారి మర్యాదకొఱకేని మీరు హంసల గమనమును నేర్చి కొనక తప్పదు. కాకవిగతికిని దానికిని గడు భేద ముండును. నిజమైన యాశువునకు హంసల గతియే యనుకార్య మని యెఱుఁగుఁడు. అందులకు మాయుపదేశముకన్న భారతము మీకుఁ జక్కఁగఁ దోడ్పడఁ గలదు. దానిలో కర్ణపర్వము ఆవ ఆశ్వాసమునందలి హంసకాకోపాఖ్యానము జదివికొనుడు.

మా లోకానుభవమును బట్టి మే మిక్రిందిపద్యము ననుకరించి వర్తింతుము.

చ. వెనుబడి కాకపుల్ తనదు వీఁపుపయిఁ జరణమ్ము లుంచి తా఼
చిన నది లెక్కసేయకయ చివ్వకుఁ బూనక వైనతేయుఁ డే
మనక శిరమ్ము వంచుకొని యల్లనఁ బోవఁడె? శక్తిమంతు లెం
దును నలఁతుల్ పొనర్చ నలతుందుడుకుఁ గణియింప రంతగఁ.

తారతమ్య జ్ఞానహీనుల యుపదేశములను జెవిఁ బెట్టకుఁడు. ఇట్టివారే కదా మన కీ కయ్యమును బెట్టినవారు. చూడుఁడు.

క. ను క్కశ్వము పై నెక్కిన, నిక్కపు సంతోసమందు నిపుణులు కవులం
దెక్కువ తక్కువ లరయుదు, రొక్కో? యిది విన్న నవ్వరొక్కో! విబుధుల్.

పైపై రెండుపద్యములును నుత్తరరంగములో రాఁ దగునవియైనను జవిచూపుట కిం దుదాహరించితిమి. మీరును మీపక్షమువారును దిట్టు తిట్లు మేము లక్ష్యింపము.

శ్లో. శరీరం యే వినిందంతి తే సహాయా జనా మమ,
ఆత్మానం యే వినిందంతి స్వాత్మానం స్వయమేవహి"

సోదరకవులారా! మీరును మీకు సంబంధించిన మహాభాగులును నైరంతర్యముగాఁ బ్రచురించు నసత్యములు లోనగునవి నైఁప వీలుగాక యశోరక్ష

ణార్థమై మా యొనర్చిన యీపరిశ్రమమును మావలనఁ బ్రత్యక్షముగాఁ బ్రత్యక్ష రమును వినియుఁ దెప్పించుకొని కనియుఁ దమతమ యభిప్రాయములను గొంద అంపియున్నారు. అందుఁ గడుఁ గొంచెముగఁ జూపుచున్నారము ఇంచును గూర్చి యుత్తరరంగము విశేషించి తెల్పఁగలదు రక్తమాంసములు క్షీణించు నంతపరిశ్రమ చేసి రచించిన యీ చేటభారతమెల్ల నిట్టి యోగ్యులకొఱకే కాక మఱెందుకు.

నాగులుప్పలపాడు, చదలవాడపోష్టు; ఒంగోలుతాలూకా 7-1-1913

చిరుకుల శ్రీరాములు నమస్కారములు.

"అయ్యా:— మీరున్నా శ్రీ తిరుపతిశాస్త్రిగారున్నా వేమవరాగ్రహార ములో శ్రీ భాగి చెన్నయ్యగారింటిలో రెండు దినములు జేసిన యవధానము సాంతముగా నవలోకించి మూడవదినమందు మీరు సభకు వినిపించిన "గుంటూరి సీమ" యను గ్రంథ ముదయము 8 గంటలు మొదలు మధ్యాహ్నము 3 గంటల వరకు కాలవేగము నెఱుగకుండా వినుచున్నవారిలో నేనొకరుండ. గుంటూరిలో నాసనపుచర్చ యుత్తరప్రత్యుత్తరముల కాలములో నే నచ్చట యున్నాను. మీరు వినిపించిన సంగతులన్నియును వాస్తవమని చెప్పగలను.....

క. "గుంటూరిసీమ" ముగిసిన, వెంటనె యొకపుస్తకంబు వీ. పీ. గనుమా
యింటికిఁబంపగ మిము శత, ఘంటకవీ! వేఁడువాడఁ గడుభక్తిమెయిన్."

"...నెలరోజులకిందట వేమవరపుసభలో "సీమను" తాము చదివి వున్నారఁట? విన్న నామిత్రులందరు యథార్థము తెలుపుటలో 'సీమ' వంటిది లేదనియు, దానిని చదివినచో శక్తిలేని పరుగులెత్తరాదు, అసత్యపుదారి త్రొక్కరాదు, సత్యబలము సర్వబలములకంటె గొప్పది" అను అంశము దీనివలన దెలిసితీరును. అని చెప్పిరి... 'సీమను' వి. పి. గా వెంటనే దయచేసి చిత్తగింపుడు కందాళ నరసింహాచార్యులు, వైకుంఠపురం, 19-2-13."

ఆర్యా, 1-3-13.

"ఈకార్డు తమ సన్నిధికిఁ జేరిన వెంటనే 'గుంటూరిసీమ' అను తమ పుస్తకము నొకటి వీ. పీ. గాఁ బంపగోరెదను. ఆలస్యము సేయవలదు. ఎప్పుడెప్పుడా

అని చందర్చికోరన్యాయముగా గనిపెట్టుకొని యున్నాను.....పోతరాజు వరదయ్యవాక్కులు. ఏర్చూరుగారిమము, సంతమాగులూరుపోస్టు, గుంటూరిసీమ"

———

"గీ. శిక్షరోభయభాషాగరిష్ఠకవిత
మృదుమధురచారచే నిష్ఠమిమ్మెయెనసె
గాన గవిసింహబిరుదవిఖ్యాతు లైన
తమకు సాష్టాంగము లొనర్తు దయను గొనుఁడు.

ఈ. వేమవరాగ్రహారమున వీనులవిందుగఁ దాము సత్కవి
స్తోమము గోరు కోర్కిపయి శోధితకామను సీమ నెత్తి ని
స్సీమకవిపర్భం జదివి చెప్పి తదర్థము లచ్చటచ్చటఁ
స్వామి! యఖండమోదము నొసంగితి రందఱికుఁ దిక్కుద్ధిగఁ.

గీ. అట్టి గుంటూరిసీమ నేఁ డచ్చునుండి
బయలు వెడలినదని విని వాక్కుయుచుంటి
వీ. పి. గా నొక్కప్రతి నాకు వేంకటకవి
చందర్? దయచేయుఁడని భవత్సముఖమునకు.
గుండెపూడి శంకరనారాయణ, కొత్తపేట, గుంటూరు. 3-3-13

———

"నేను వేమవరం శతావధానమునకు వచ్చినప్పుడు తమరు చేయుచున్న గుంటూరిసీమలో పద్యములను విని సంతసించితిని... తయారుకాగానే నాకొక బొక్కు వి. పీ గా పంప ప్రార్థించుచున్నాను."

3-3-13 Malladi Ramakristnayya, Teacher,
Marripudi, Bapatla Post.

———

"నేను వేమవరమందు చేసిన శతావధానమునకు వచ్చి యామూడునాళ్ళకడు సంతసమవునటుల చక్కగా చూచి యుంటిని. అప్పుడే మీరు చదివి వినిపించిన గుంటూరిసీమ చర్యయంతయు విన్నానుగాని యథావిధిగా పుస్తకము చూడవలయునని కోరిక కలిగినది. వీయందు దయవుంచి ఒకపుస్తకము గుంటూరిసీమ ముగిసిన వెంటనే V. P. Post గా పంపమని ప్రార్థించుతూ యున్నాను" గొల్లపూడి నరసింహారావు, బ్రాహ్మణనిడుమానూరు.

———

బూలపువారు గీరతకారయితలు, తరువాత వారు గుంటూరుసీమలోని కథానాయకులు, అటుపిమ్మట వారు పైవారల ననుకరించువారును,..... శ్రీ నివరులపై నిపుడు మన్యులు కాలుదర్పుటను గుఱించి పూర్వ మెన్నఁడో తాతలకాలమునఁ జేసిన వీరదిగ్విజయసమయమున నంతపాటివా రెవ్వరును లేమిచే నెటో కనులు మూసి గంతకట్టి యశముపడసిరనియు నిపు డెందఱో మహానుభావులు విలసిల్లుటచే వీరియాట లెంతమాత్రమును సాగిరాకున్నవనియుఁ గొంద ఱభిప్రాయపడుచున్నారు. కాని పర్యాలోచనపు మన మన్యులవలె శ్రీ కవివరుల దిగ్విజయసమయమునందలి పండితపౌండులు స్వశక్తి నెఱుంగక "యేనకేనాప్యుపాయేన ప్రసిద్ధఃపురుషోభవే" త్తను శ్లోకప్రమాణానుయాయిమండలితో గణింపఁబడి బుధజనపరిహాస యోగ్యత నిచ్చగింపక గౌరవపరిరక్షణము గాంచుకొనిన సంగతి వారు (పైవిధముగ నభిప్రాయపడువారు) గమనింపలేకపోవుట శోచనీయమని వాక్రువలసివచ్చినందుకుఁ గష్టముతోఁచుచున్నది.....శ్రీ కవివరులవలని పరాభవము సహితము గ్రంథస్థమై శ్రేయోదాయకమగుటంబట్టి మన్యుల కెట్లుచూచినను లోటుగలుగదు.....పర్యాలోచనపు మన వృథామత్సరగర్వస్తుల చారిత్ర మెంతవార్సినను లేఖకులకు విసువు పుట్టవలసినదేకాని యెప్పటికినిఁ దుదముట్టునట్లు తోఁపదు. కనుక నిఁకనొకపద్ధెమును మాత్రము వ్రాసి మాలేఖిని కొకింతవిశ్రాంతిగలిగింతుము.

సి. భట్టవర్యులలోన దిట్టయౌ నన్నయభట్టారకున కాదిఁ బుట్టువొంది
చాళుక్యపంశసంజనితుఁడౌ రాజేంద్రితోరంపు ముంగిట దోఁగియాడి
అలకృష్ణదేవరాయలవారిసభలోనఁ దకదింధిమంచున్నృత్యం బొనర్చి
తంజాపురీశునాస్థానమంటపమందు మంతుకెక్కఁగఁజాల అంతుసల్పి

గీ. ఇపుడు కింకవిదంతి మృగేంద్రి లైన
సరస తిరుపతి వేంకటేశ్వరుల యింటఁ
బీఁటవెట్టుక నూర్చుండెఁ బృథులహావ
భావరసపేటి సత్కవితావధూటి.

సికిందాబాదు
8-7-1913

ఇట్లు,
చివుకుల వేంకటాచలశాస్త్రి.

మూడు తారతమ్యము నెఱుఁగని వారెవరు? మాకుఁ దెలియకున్నను నితరులకుఁ దెలిసియే యున్నది. ఈ క్రింది వాక్యములు గూడఁ దిలకింపుఁడు.

(1) హితోపదేశము.

"కొప్పరపుకవులు నియోగులైనందున్న శాఖాభిమానముచేఁ గొందరు కల్పించిన కారణముపల్ల యీ రెండవ కలహామును కలిగినవని ప్రతిమనుజునకును తెలిసిన యంశమే...పండితకవులలో అద్వితీయులని ప్రఖ్యాతిగాంచి... బ్రి॥ తిరుపతి వేంకటకవులు సంపాదించిన విశాలమైన కీర్తియే యితరులకు కన్నెర్రజేసి యిట్టి కలహములకు కారణభూతమైనది. నియోగిశాఖాభిమానులు న్యాయ వివక్షతలేకనే సోదరకవులను పురికొల్పి అదివరకు వారికి బ్రి॥ తిరుపతివెంకటకవులయందున్న భక్తి విశ్వాసములను విడనాడజేసి దుఃఖభాజకములగు ఇట్టి కలహములు కలుగజేసినందుల కెంతయు చింతింపవలసియున్నది ..... లేని పోని ద్వేషములను మనసునందుంచుకొని పండితతిరస్కారమునకు పురికొల్పుట మిగుల సాహసము. దేశానర్థదాయకము, పరిహాసాస్పదము...పండితులైనవారు వైదికులయిననేమి నియోగులయిననేమి మటియొక శాఖవారయిననేమి...కావున ఓ నియోగి సోదరులారా! మీశక్తియంతయు కేవల దుఃఖాస్పదమయిన యీనిష్ప్రయోజకపు కలహములయందు వ్యర్థపుచ్చక దేశహితార్థము వినియోగించగలందులకు ప్రతికరణశుద్ధిగా మిమ్ములను వేడుకొనుచున్నాను. కలహాముల నుపసంహరింపుడు; నిష్కళంకమైన మనములతో విచారింపుడు దోసములున్న క్షమింపుడు"

జగ్గయ్యపేట. ఇట్లు, హితముగోరు, మూలుగు సుబ్రహ్మణ్యం

"... అట్లుగాక తారతమ్య విచక్షణవిడనాడి శాఖాభిమానము మొదలగు కొన్ని వైషమ్యములను మనసునందుంచుకొని తిట్లకు మొదలిడి తమకేమో గొప్ప సంఘ బలమున్నదని భావించి తగవునకు సిద్ధముగా నున్నట్టియు పాండిత్యమువందు తగుపాటి సామగ్రిలేనట్టియు శ్రీ కొప్పరపు సోదరకవులతో జరుగుచున్న తిట్లతో కూడినచర్చవల్ల భాషకుకాని దేశమునకుగాని యెట్టిలాభమును లేదని నాతలంపు. యీకొప్పరపువారు గురుకులవాసముచేసి పాండిత్యము గడించినయుండలేదను నంశమందరకును విశదమె, కాని వారియందభిమానముగలవారు మాత్రము వారియం దెక్కువగణ్యతను తెచ్చిపెట్టుటకు తమశక్తికి మించిన ప్రయత్నము చేయుచున్నారు. యింతమాత్రమున వారికిలేని పాండిత్యమును గొనితెచ్చెదరా?... వారికున్న పాండిత్యమునకు తగు గౌరవము నిల్పిన నంతెచాలును. బ్రహ్మశ్రీ తిరుపతివెంకటకవులతో అకారణముగా తమస్థితి తామెఱుంగక కలహమునకు దిగుటచూడ కొండతో డీకొనినచెంచు గొఱ్ఱెపోతుచందము జ్ఞప్తికివచ్చు

చున్నది. సంఘబలముండిన నుండుగాక! యిదేమి యన్యాయము! యిందులకు కారణము శాఖాభిమానుల ప్రోత్సాహమే. వారు ప్రోత్సహింతురుగాక వీరేల సమ్మతింపవలెను.....వారి పేరు లడుగువారెవ్వరు..."

జగ్గయ్యపేట
4-7-13

ఇట్లు,
శ్రీ వీరభద్రయ్యవాగ్గేయకారులు.

ప్రాజ్ఞు డెట్టుఁగనిది లవమును నుండదు. వారి కావ్య చరిత్ర గ్రంథముల తోఁ బనియే లేదు. కాని కొన్ని కారణములవలన వారుగూడ నంతరంగవ్యతిరిక్తముగా నడుపవలసివచ్చును. అట్టివారు మరలఁ దమయంతరంగముల నన్యథా వెలిపుచ్చుటను గూర్చి పూర్వరంగమున దిఙ్మాత్రప్రదర్శనము చేయఁబడినది. ఇటి మఱికొందఱినుగూర్చి పరిసంగింపఁబడుచున్నది. ఈ యుత్తరము దిలకింపుఁడు.

..."అయ్యా! యిందుతో... సంగతులు కొన్ని...వ్రాసుకున్నాను... నేను వ్రాసినసంగతి ప్రమాణస్ఫూర్తిగా నిజమైనదిగాని... లలో కొందరివలె అభూతకల్పన కల్పించి వ్రాసినవిగావు. అవసరమగునేని యీ సర్దీవము జర్పిన శ్రీ శాస్త్రిగారివల్లనూ, వెంకటసుబ్బయ్యగారివల్లనూ వొప్పించెదను...కొప్పరపు సోదరులచే పిసపాటియందు జర్పబడిన సభయొక్క విషయములు కొందరివల్ల నాకు తెలియబడి వాటిలో నిజమని నమ్మటకు...వీలులేని...యా స్తుతులలోని నిజానిజములు తెలియగోరియుండగా కారణాంతరముచే నాటిసభ కగ్రాసనాధిపతులున్నూ, అగ్రహారీకులున్నూ, ఆధునికాంధ్ర మహా కవులున్నూ, సుపర్సిద్ధులును నగు బ్రహ్మశ్రీ అమరవాది రామశాస్త్రిగారి నివాసగ్రామమగు బాలేమర్రు నేనువెళ్లి శ్రీ రామశాస్త్రిగారిని గూర్చి అయ్యా!...గనుక శలవీయగోరితిని. అని కోరగా నా సుధీవరులిటునుడివిరి...అవుట వల్లనున్నూ, ఆసభజరుగుటకు మూల కారకులున్నూ, అప్పటి మా ఖండం...రున్నానగు...పంతులుగారి ప్రోత్సాహం వల్ల నేనా సభ కగ్రాసనాధిపతి పదవి కొప్పితిని... పండితులు అగ్రాసనాధిపతులుగా నుండదగిన కవులు సోదరులుగారని నేను స్పష్టముగ జెప్పెదను. నేను వారిని గూర్చి చెప్పిన... పద్యములుగూడా శ్రీ ... గారి...వల్లనని యెఱుగుడు. అని అనుచుండగా, అంతకుముందునుంచి అక్కడ కూర్చున్నవారిలోని వారున్నూ అగ్రాగామాధికారులున్నూ ... న్యాయైకపక్షపాతులున్నూ, నగు బాలేమర్తి వెంకట

XX

సుబ్బయ్యగారిటు నుడివిరి. "శాస్త్రిగారూ! నాటిసభయందు సోదరులనుగూర్చి ...పద్యములు చెప్పుటకు మన సొగ్గకయూ చెప్పుకుండినచో బంధుమిత్రుల మనసు నొప్పింపజేసినవాడ నవుదునని యెంచి ఎట్టకేలకు...అను నర్థముగల పద్యములను జదివితిని ... యీ పద్యములు సోదరులు విని ... తోనున్నా వంశీకుల తోనున్నా పోల్చిరేకాని తమ్మునుగూర్చి పొగడలేదని ... యిదిగాక బ్రహ్మశ్రీ తిరుపతివెంకటేశ్వరులకు సంబంధించు అవాచ్యపరిసంగములు సభలో పారంభించుటయె కాక వారి నేమో సాధించెద మనియెదరు,... అనాదినుంచి హెచ్చుకు వేనునూన్నా, తగ్గుకు దోమనునూన్నా పోల్చుటకలదు గాని వీరిపట్ల దీనిని కూడా వుపయోగపర్చుటకు తగదని నేను చెప్పెదను" యీ సంగతులు బాలేమర్రి గ్రామములో బాలేమర్రి లక్ష్మీనరసింహంగారి యింట్లో చర్చించబడినవనిన్ని యథార్థములనిన్ని నేను చెప్పుచున్నాను."

కలవకొలను రామయ్య, వరపు రామకృష్ణయ్య, యీనాందారు, పెద పరిమి, మకాం, కొడవటికల్లు, నందిగామపోస్టు, కృష్ణాజిల్లా.

20. November 1913.

వీరివలెనే బ్ర॥ శ్రీ॥ వేదము వెంకటరాయశాస్త్రులవారుగూడ దమయంతరంగము నొక సంపన్నగృహస్థునకు నొసంగియున్నారు. ఆయంశమును దెలుపు నుత్తరము మేమిట నుదాహరింప నసమర్థులము. లకోటాప్రశ్నగా జెప్పుచున్నారము, వారి యంతరంగము వేఱు, ముమ్మాటికిని వేఱు, వేఱు, వేఱు. దీనినిటులుంచి శ్రీశాస్త్రులవారి మెప్పు నీకిందనుదాహరించుచున్నారము.

(1914 సం॥ జనవరి 3 వ తేదీ కృష్ణాపత్రికనుండి)

"...వేంకటరాయశాస్త్రులవారు చెప్పుటలో ... అన్ని పద్యములును మిగుల బాగుగా నున్నవి. లోపముజే కనుపించలేదు. (ఉభయభాషలయందును) వీరికిగల సమర్థతను దెల్లడించుచున్నవి..."

పైయక్షరములలో మిగుల సంశయింపనలసినది, మాచేఁ గుండలీకృత మగుభాగము, దానిఁగూర్చియే శ్రీ శాస్త్రులవారికి మున్నుదాహరించిన సంపన్న గృహస్థుత్తరమును వ్రాసినది. ఇంతవఱకు నడచిన ప్రసక్తియెల్ల మేమెఱిఁగినదియే. ఇట్టిప్రసక్తి కిడిన ప్రత్యుత్తరమే చూడరాని కట్టుబాటులతో వచ్చినది. అందలి సంగతులనే మే మనుమానప్రమాణములవలన గ్రహించినది. మాయను

లకుఁ దత్తద్గ్రంథాపహరణ దోషమునే మాయుండాపాదించి గ్రంథచౌర్యదోషము వాపాదింపకుండఁ బ్రార్థితులు.

ఈ పంక్తి లిప్పటికి 6 పత్సరముల క్రిందట వ్రాసినవి గాని నేఁటివి కావు. ఈ సంపర్దాయముంబట్టియే మా 'గురుదక్షిణ' లోని
పీ॥ మొదలంట నడుగంటి మూలమూలల నుండు వేదశాస్త్రమ్ములు వెలికివచ్చె

అను సీసపద్యము శ్రీకృష్ణాపత్రికవారి కవిత్వముకాక మాకవిత్వము కావలసియుండును, 'అష్టభాషా' పద్యమువలెనే మొదలంట, పద్యమునందును నిటే వలగీతి మార్పఁబడినది. ఆయీయాయంశమునకు 28 అక్టోబరు 1910 సం॥ తేదీ కృష్ణాపత్రిక చూడఁదగు, ఇంతఁబకుఁ దెలిసికొనినంతటి తెల్వితేటలు భగవంతుఁడీయని యప్పుడా యీయీమానిసు లెట్లు ప్రసంగించినను చప్పులేదు గాని యిట్టివారల వాగ్ధాతలకుఁ బ్రత్యుత్తర మిడుటమాత్రము మాది తప్పు కాక పోదు. ఆతప్పు సోదరులతోడి వాదిప్రతివాదిభావముకన్న నెక్కుడుది కాదు, దాని కెవరు సమ్మతించుచున్నారు, ఎవ రీసడింపకయున్నారు? ఎవరు విచారించుట లేదు? చూడుఁడు.

ఉ. "కొప్పరపుంగవీశ్వరులకుం గలపాండితి తెల్లమయ్యె మీ
రిప్పనిఁ బూని వారల జయించెద మంచు వచించుటెంతయున్
గొప్పయుఁగాదు దీటయిన కోవిదుతోఁ గలహంబు సేసినన్
చప్పని చెప్ప రేరును ఘనం బగు నయ్యది వెంకటేశ్వరా!

ఓకొప్పరపు సోదరకవులారా!

మ. అరరే! దుర్మదపూరపూరితమహాహంకారహుంకారని
ర్భరతుండాహతిపీడ్యమానసుజనవ్రాతక్షమాజాతనీ
చరటత్కాకవిమత్తసామజశిరస్సంభేదనిర్ద్రక్రకే
సరులౌ తిర్పతివేంకటేశ్వరుల మీసాల్ పీక మీశక్యమే?

మ. కలరే! గర్వితకాకవిశ్వకలనాకాశల్యదుష్పాండితీ
చలదౌర్బల్యవికీర్ణబాలతృణనీచగ్రాసగర్జీవనా
స్థలఘుప్రాణకుమార్గగామికుకవిస్థాయత్కరంగాళికిం
బులులౌ తిర్పతివేంకటేశ్వరులతోఁ బోరాడువా రద్ధరన్.

మ. అవురా! నిస్తులసర్వశస్తిఘనవస్త్రాలంకృతామోదని
త్యవిరాజత్కకుబంగనావిరతిధైర్యస్తోత్రపాత్రప్రథా

సవిధస్థానవిరర్గళపర్కటభాస్వత్సత్సభాశోభిస
త్కవులా తిర్పతి వేంకటేశ్వరులతో గాల్ద్రవ్వువార్ మీరలే?

మ. నిమిషానేకవిధప్రబంధరచనానిర్ణిద్రవిద్వత్సమా
జమనీషాపిర్యుసద్రసప్రథితశశ్వచ్ఛంభదత్కార్భటీ
పరిమళాలంకృతసత్కవిత్వవిలసత్తాండిత్యగాంభీర్యదు
ర్గములా తిర్పతి వేంకటేశ్వరు లనంగా దోమలై తోచిరే?

మ. సతతప్రస్ఫురదాంధ్రిసంస్కృతకలాసందర్భవిస్ఫీర్జస
త్ప్రతిభాశక్తి విమోహితపర్థితభటవ్రాతప్రభావాద్యలం
కృతవిద్వత్కవి మూర్ధరత్ననుతసత్కీర్తిస్ఫురన్మాన్యస
మ్మతులా తిర్పతి వేంకటేశ్వరులతో మారాడనోరాడునే?

శా. చండీసత్కరుణారసాప్తకవితాసామ్రాజ్యధారేయతా
ఖండైశ్వర్యయశోభిమండితదిశాకాండపర్చండార్భటీ
పాండిత్యశనిపాతసాధనరిపువ్రాతాద్రినిర్భేదనో
ద్దండుల్ తిర్పతివేంకటేశ్వరులు వాడంబేటికవ్వారితో?

పిశుపాటి చిదంబరశాస్త్రి,
శతావధాని

కరవది
ఒంగోలు

క. అను పద్యంబుల వేగ, ఘనదీర్ఘులసత్సమాసకంబులతో నే
బనిచితి వారలకడకున, బనిబూని లిఖింపరైరి ప్రత్యుత్తరమున.

చ. కవియన నెట్టిడో యతనికార్యమదేమొ యతండు డేనిసం
దవిలిపరింపఁగా నగునొ తత్ప్రతియేమొ పచో విశుద్ధి యెం
తవఱకు నుండఁగావలెనొ దాని నెఱుంగని యట్టివారలన్
గవులని చెప్పుచోఁ గవులు కానిజనుల్ జగమందునుందురే!

క. తెలిపితి మీకీసంగతి, నలఘుయశోభాసురా! యిదంతయు నీలో
కులకుం దెలిపెదరనియెం, చి లలిన్ గ్రహియింపుఁడీ విశేషములింపున.

పిశుపాటి చిదంబరశాస్త్రి.

(జనవరి 1914 సం॥ అభినవ సరస్వతినుండి)

సుకవిరిపుకపోలచపేటము.

ఇంచుమించు నాలుగు సంవత్సరములనుండి శ్రీ తిరుపతి వేంకటేశ్వరకవ్రల
మీఁదికిఁ గొందఱు పండితంమన్య లొంటికాలిపైన లేచుచున్నారు. అందగ్రతాం

మితిలోఁ బొరపాటున్నచో శ్రీశాస్త్రిలవారు తెలుపఁదగుదురు. వారు సర్వథా పెద్దలు. మా యనుమానమును బలపఱుపఁదగు మఱికొన్ని బీజము లుదాహరింపఁ బడుచున్నవి.

యేలూరు 20-1-1914.

"...మహారాజశ్రీ మంత్రిప్రగడ భుజంగరావుగారి లోపల వివాహము వాల్లవరోజున మహారాజశ్రీ కొప్పరపు కవీశ్వరులను ...పార్వతీపరిణయము చెప్పమనగా చెప్పినారుగాని యేమీ బాగాలేదు. గంటకు 75 పద్యములు చొప్పున చెప్పినారు. 'ఆశుకవి శిఖామణి' యని బిరుదులుకూడా యిచ్చినారు. తరువాత ... గారు వీరిని పెంటబెట్టుకొని... దగ్గరకువెళ్లి అడుగగా నిరసన భావము చూపుటవల్ల మోతేవారిని ... పడితే వారు ఒకసభ చేయించినారు ఆరోజునకూడా బాగాలేదు,... వీరికి వున్న బిరుదులన్నీ స్వశాఖాభిమానులు యిచ్చినట్లు తోస్తుంది..."

Ellore,

5-2-1914. గుండు వెంకటకృష్ణమూర్తి

"తాము వ్రాయుచున్న గుంటూరిసీమ రెండవభాగము తయారు అయిన వెంటనే వి పి. ద్వారా నాకొకపుస్తకమును పంపించగోరుచున్నాడను కొప్పరపువారికిని మీకునుగల వివాదయందు విద్యావిషయము పరిశీలించుటకన్న శాఖాభిమానమధికముగా యుండుటచే ధారు ఆ వేషములతో సంచారముచేయుచున్నారు. యీమధ్య యిచ్చట మోతేవారి ఆఫీసులో కొప్పరపువారు చెప్పిన ప్రహ్లాదచరిత్ర ఆశుకవిత్వమువల్ల వారి పాండిత్యపటుత్వము న్యాయబుద్ధి కలిగినవారికి తెల్లమైనది ... సభామధ్యమున కొండగుంటూరి నాగభూషణకవి గారు ప్రశ్నించగా అది తప్పించుకొనుటకు యెన్నో తప్పుదారులనుత్రొక్కియు తుదకు మాకు అంతే తెలుసునని వెల్లడిగా కవులు నుడివిరి ... కొందరు శాఖాభిమానులు... న్యాయవాదులమని వేరుపఱించి ... న్యాయబుద్ధివిడిచి ... అడ్డము వచ్చిరి....."

చిత్తగింపవలెను

Ellore T. Ramanjulu Naidu

మఱియు బేతపూడి ప్రకాశము గారను నొక విద్వాంసయోవృద్ధులా నాఁటి సభ కేగి వచ్చి ప్రసంగవశమునఁ జెప్పిన యక్షరము లాయాయి యుత్తరములను

బూర్తిగా బలపఱుచుచున్నవి. శ్రీరాజా భుజంగరావుగారును, శ్రీవాసుగోవింద రావుగారును, శాఖాభిమానులై సోదరులను సుకవులంజేయఁ బ్రయత్నించు గురుతులనేక మాయీ సభకు సంబంధించినవి కలవు. అంతు సంపూర్ణావధాన మొకపరియేని యేజన్మమునఁగూడ * జేయనివారికి 'అవధానిపంచానన' 'శతావధాని' అను బిరుదములను శ్రీవారు తమ యాహ్వానపత్రములందు లిఖించుట యొకటి, సర్వసామాన్యముగా నేర్పడిన యాశుఘోషాప్రయుక్తమగు సభను శ్రీగోవిందరావుగారు పరీక్షార్థమై యేర్పడినదానిఁగాఁ బోల్పఁజూచుట వేఱొకటి, ఇది యిటులుండుఁగాక. వీరిపువురును వహించిన శాఖాభిమానమునకుఁ శ్లాఘ్యము కాకపోదు. ఏమన? శాఖాభిమాన, కులాభిమాన గోత్రాభిమానాదులు ప్రతి మనుజునకు నుండఁదగు సద్గుణములు, అదియటులుండె, పరిష్కృత వైవాహిక కవిమండల సభకు సందర్భించిన యీకింది వంక్తులం దిలకింపుఁడు.

(1914 వ సం॥ జనవరి నెల 1 వ తేదీ, సుదర్శినిపత్రికనుండి)

వైవాహికోదంతము

"...సుదర్శినీ పత్రికాధిపతియైన కస్తూరి శివశంకర కవి గారని శ్రీరాజా గారు సభకు నాహ్వానముఁ జేసినతఱిని ఆయనచే శ్రీవారికి వ్రాయఁబడిన విజ్ఞాపన మీకింద నుదాహరించఁబడుచున్నది....

చ. తిరుపతి వెంకటేశ కవిధీరులకు స్మృతి కొప్పరంపు సో
దరులకుఁ గల్గుచుండెనుకదా చిరకాలమునుండి పాండితీ
తరతమతాపరిశ్రిక యిడండి వివాదము దానిఁ దీర్పఁగా
నొరు లెవ రింక నీవు వినకుండిన సత్కవిరాజచంద్రమా.

---

* శ్రీ శివాభ్యన్నమః. ది 26-6-13

క॥ గుంటూరుసీమఁ జడివితిఁ। గంటిక గొప్పింపువారు కర్ణోద్ధతులై
గెంటినవారితల విద్వ। త్కంటకులగు నెందు వారికర్మమె కాదే॥ తే॥ గీ॥ దూర
దేశఁబునందున్న కారణమునఁ। బత్రికలెమకు దిక్కయి పఱలె నందుఁ। నవియు
సత్యేతరముగూడ నభిలిఖింపఁ। దత్త్వమిడియని తెలియఁగాఁదరమె మాకు॥
చ॥ అరయక పత్రికాధిపతులందఱు నజ్ఞులు పంపులేఖలఁ। బిరబిరఁ గూర్చి
వ్రాయుదురు విజ్ఞకిఖామణులైన నేలొకో। పరువడి "దున్న యీనెననఁ బట్టుఁ
డు గట్టుఁడు గాట"నంచు నం। బరపడువానిపోల్కి నొగి వాస్తవముఁ గనఁ

చ. కడు రసవేత్తవీవు బహుకావ్య నిబంధనచాతురీధురీ
ణుఁడవు రమావిలాసుఁడవును న్మతి యింతకు త్యాగభోగరా
యఁడవును నయ్యఁ దిర్పతిమహాకవి యుగ్మము నేల పిల్వ? వి
ప్పుడొకద యర్వాచైన తతి వొల్చెడు నిన్నిదినాల కెంతయున్.

వెండియుం బండితకవినుండలాభండలు లగు నత్తిరుపతివెంకటేశ్వరు
లను విడిచి మీరలు గావించు పండితకవిసభ యెట్లన్వర్థయగు? మీరు కవుల
య్యును భుజంగరాజులగుటచే మీకుఁ బక్షపాతము విరుద్ధమయ్యెడిని గదా!
మీయట్టి చాలినవారు పూనకున్న నీకార్య మెంత కాలమిట్లు విచారణీయమై
యుండవలెను..... ఇందెవరి కెవరు జెవరుచున్నాకో తజ్జులకుఁ దెలియ
వలయును..."

పైపంక్తు లనేకసందర్భములను వ్యక్తీకరించుచున్నవి. మేము శ్రీవారి
గేహమున జరుగు వివాహమున కాహ్వానింపబడనివారము కాము. మాకుఁగా
వేఱుగ సభ నేర్పఱుపకున్నను శ్రీవారి రందఱితోపాటు మమ్మాహ్వానింపకపో
లేదు. ఇంతకు మున్ను చాలదినములనుండి "విఘ్నేశ్వరుని పెండ్లివలె" నాఁగి
యున్న వేమనరాగ్రిహారశతావధాన పర్యుక్తసనాత్రనమునకుఁగా గుంటూరు
వెళ్లవలసివచ్చినది. ఆ యీ సందర్భమును మా 'సత్కుతర్కిని' విచారవాక్యముల
వలన నింతకు మున్నే స్ఫుటముగాఁ దెలిసికొని యుందుము. ఎట్లో దానిని ముగిం
చుకొని శ్రీవారి సందర్శనమునకు రావలయు నన్న రావచ్చును గాని పచ్చినచో-

"అవధాని పంచానన' యన నేమి, 'శతావధాని' యన నేమి"

అని సోదరుల నడుగకున్నను శ్రీవారి నడుగ వలయు నని లోలోపలఁ
గుతూహలము బోలెఁడు కలదు. ఈప్రశ్నము వైమనస్యమునకుఁ గారణ మగునే
కాని తగిన సత్తరము రాఁదగినది కాదు. కావున నాప్రయత్నము సంక్షేపిం

జాల రక్కటా...॥ క॥ ఐన సోదరకవులొగి। మానగరమునందు నైన మా
న్యతఁజాలం। గా నుడువ్రదురఁట యట న। ద్దానిక వ్రాసెదను గోరెదను బ్రక
టింపక॥ తే॥ గీ॥ ఇం దసత్యంపు వ్రాత సుంతేనిలేదు। వాకియంచున లపమేని
పగయులేదు। సత్యమును వెలిఁజేయు వాంఛదవిలితి। సాక్షులున్నారు పెక్కం
డుర్వి చతురమతులు॥ క॥... ముస్త్యాల రామ ముఖ్యుండు ... చేసె వేడ్క
సప్తాహంబుక॥ క॥ అపుడు కొపరంపు పెద్దకవి... పద్యములక... జదువఁగ।

కొంటిమి. ఆయీ విషయము పరిక్షతమున కంతగా సంబంధించినదికాదు. ఈవివాదము శాఖాభిమానపర్యవసాయినదిగా పెంచఁదగదను నియోగిశిఖామణు లనేకులు గలరు. ఈయంశము ధ్రువపఱుపఁదగు ననుభూతాంశములెన్నో కలవు. అందొకటిమాత్ర మిట నుదాహరింపఁబడుచున్నది.

చ. ఒకదినమందు గర్తపురి కొండొక దాపునఁ గట్టుచున్న పే
టకడఁ గనంగనయ్యె నొకటఁ సుగుణుండు నియోగియొక్కఁ, డం

...లేదీతనికి ననిరి తజ్జులగు బుధుల్ ॥ శా॥ 'శబ్దజ్ఞానము లేదు సుంతయయినఁ సాహిత్యముఁ లేదితం। డబ్దంబుల్ ప్రభవాదులఁ జదువుటల్లాత్మీయపద్ధ్యవళిఁ। శబ్దం బాకసమంటఁగాఁ జదువు నిశ్శంకఁబుగా వర్షహీ। నాబ్ధాన్నముఁ బోల్పవచ్చుఁ గవితావ్యాహార మిట్లొప్పునే'॥ క॥ అని తమలోఁ దమరసు కొని। కని కొప్రపుటతని కనిరి 'కవివోటకు నెం। దునుఁ జాలవీవు చదువుము। తెనుఁగుఁ సంస్కృతముఁ బిదపఁ దీర్పము కవితఁ'... తే॥ గీ॥ మనుచరిత పద్యములుకొన్ని ... గొపర్తిపుంగవిగుప్పె ... యందఁ జూపు డిహిహీ యని మందలింపఁ... సీ॥ ఒకడు వ్యస్తాక్షరి నొసఁగెదమన దాని యత్నంబుఁ జేయలేదని యెను గవి। కావ్యపాఠంబు నొక్కఁడుగఁగా వానిఁ జదువలేదని చెప్పె సరసతముఁడు। ఒగిఁ బురాణార్థంబు నొకసు కోరఁగ నెఱ్ఱి చెప్పుట లేదని చెప్పె మేటి। ఒక రత్నరనిషేధ మొనరింతుమన్న నెక్కుడుభారమగునని యుడిగెధీరుఁ। తే॥ గీ॥ డిట్లు ధారణ, పాండితినైపుఁగకయె వ। భానమని పదుగురకుఁ బద్యములఁ జెప్పె। నెల్లజను "డిహిహీ" యని నెల్లుగోలఁ। జేసి రిడె వారి యవధాన మోసుధంచర్చి... ఈ॥ అంతటఁ గొప్రపుంగవి... వెంకనఁ జెగడ... నీరసన సిప్పుడె... పాఱుఁడాయనెఁ॥ క॥ అనవుడుఁ గవి భయ మెడఁగొని। చనియెఁ...
తే॥ గీ॥ ఆర్య! వీరలు మాపురమందుఁ జేసి। నట్టిపని యిదియే పొండినట్టి గార। వం బిడియె వేరొకటిలేదు వారలచటఁ। బ్రిమదమున నాడునుడులు దబ్బఱలు పినుఁడు... ఈ॥ కావున సత్కవిత్వమును గానని యిట్టి కవుల్ వచించు మి। థ్యావచనమ్మునెలఁ గలఁత నందకయుందురుగాత మానవుల్। భావమునందుఁ బండితులఁ బల్మఱుమెత్తుచుగాత సత్యపుం। దోవఁ జరింత్రుగాతఁ జెఱుత్రోవలఁ దోఁగక కొపర్తిపుంగవుల్॥

ముదిగొండ నాగవిశేశ్వరుఁడు, కశస్తుబజారు, శికిందాబాదు.

తకు మును మమ్మతండు విదితమ్ముగఁ జూచినవాఁడు గాఁడు, వి
న్కి కతనఁ బూర్తిగా నెఱిఁగి కేవలసక్తుఁ డితండు మాయెడఁ.

ఊ. ఆపుహితుండు మాయెదుటి కాదృతిమైఁ జనుదెంచి ప్రమొక్కి 'యో
స్వామి ! భవద్యశంబు విని సారెకు దర్శన మాచరింప నెం
తే మది నూరుచుండు సుకృతోదయ మిర్వురఁగూడ మిమ్ముఁ దా
నీమెయి నీపురమ్మున కియెట్టులొ తెచ్చెఁ గృపానుషంగియై.

ఊ. ఐన మఱేమి మిమ్ము మనసారఁ గనుంగొని మాటలాడు పు
ణ్యానకు దూరగుండను గదా ! మఱి నేను నియోగినౌట; న
య్యో ! నయమింతలేక తమయోగ్యత, యస్యులశక్తి, పూర్తిగా
లోన నెఱింగియుండి చపలుల్ కలహం బిది వెట్టి రీసునఁ.

క. "కటికుక్క గంగిగోవుగ, విరచింపఁగ నెంచి" రంచు విని నెమ్మది"నీ
చరితము!హులిక్క పుక్కటిపురాణ, మ"నియెంచుకొందుఁబూర్వంబెపుడుఁ.

చ. ఇపు డెటువంటి పార్శ్వతములేని జగమ్మున నుండవచ్చు నం
చపరిమితమ్ముగాఁ గలిగె నాఁటినమ్మిక, లేనిమాట తా
నెపుడును బుట్ట దొక్కయెడ నెట్టులొ పుట్టిన నిల్వనేర దే
చపలుఁడొ యట్టివాఁ డొకఁ డెసంగుటనే జనియించె నానఁడుల్.

చ. అది యటు లుండనిండు మనముందలి కోరికి దీర్చుకోఁగ మీ
పదయుగదర్శనంబునకు పత్తునొ, వెంటనె కట్టులోనిదు
ర్వాదుఁ డెపఁడేనిఁ జూచి మఱి యేమనునో యని సంశయింతు, దు
ర్మదులకు నక్కటా ! కలదె మంచియుఁ జెడ్డయు నడ్డమాకయుఁ.

చ. "అతఁడు నియోగిగానఁ దగఁ డాసనసత్కృతి" కంచు మీరు వ
ల్కితిరె? వృథాగ నెందులకు లేపిరి కట్ట నియోగివైదికప్ర
తతికి ? విద్దెయున్నయెడఁ బక్షము యుక్తము; విద్ద లేనిచో
వితగద పక్షపాత, మవివేకుల పద్ధతు లిట్టివేకదా!

చ అని తన నెమ్మదిం గలుగునట్టి యథార్థమునెల్లఁ జెప్పి తో
చినగతి నొచ్చుకోఁ దొడఁగె; స్వీయు లొనర్చెడిదానినైన స
జ్జనులు దురుద్యమంబును బ్రశంస యొనర్పరు గాని వారణం
బునకు యతింపఁ గొంకుదురు మూర్ఖులకుఁ జగమెల్ల జంకుఁగా.

ఇట్టినిష్పక్షపాతులను గణింపక మాసోదరులు తప్పుడుసృష్టులు లోనగు కార్యములచేఁ దమకుఁ దోడ్పడ నుంకించు సామాన్యులను మిగుల గౌరవించుచున్నారు. ఆసృష్టిస్వరూపమింతకుమున్ను 1వ పుటలో నుదాహరించినదియే, (వశెం నరసింహయ్యలేఖచూ) మఱియొకటి యిటఁ జూపుచున్నారము.

(మక్కికిమక్కినకలు) 28-7-13

"...మీరు ప్రకటించిన గుంటూరుసీమ అను అబద్ధపు పుస్తకము పీఠికలో 41 పేజిలో మీపుస్తకమును ది 1-3-13 వ తేదిన నాకు వీ. పీ. గా పంపింపుడని కోరుచు నొకజాబు వ్రాసినట్లు ప్రచురించి యున్నారు. అట్టిజాబును మీకు నేనెన్నడును వ్రాసియుండలేదు. ఆయుత్తరమును మీ రే యూహారమున బ్రచురించితిరో వెంటనే తెల్పవలయును."

పోతరాజు వరదయ్య, సంతమాగులూరు పోష్టు.

———

ఈ యుత్తరముఁగూడ మొదట వ్రాసిన వరదయ్యగారే వ్రాసియుందురని మామనస్సాక్షికి వచ్చుట లేదు, అందలిలిపికిని, ఇందలిలిపికిని, లేశమును బోలిక లేదు, అయినను నిందలి తత్త్వమును దెల్పుటకు నిజమైన వరదయ్యగారు ప్రార్థింపఁబడుచున్నారు. ఆ యీ మాయవేషములెల్ల మఁదు శిష్ట సోదరులు ప్రకటింపఁబోవు 'నారాణణాస్త్రము' లోనగు నేతిబీఱకాయ పొత్తములయండుఁ జూడ గలము, తత్ప్రతికియ యగు 'నమస్కారమున' వాని తత్త్వమును దెల్పఁగలము, కావున నిటఁ జర్చింపవలసినది లేదు, సోదరు లిష్మడొనర్చుచున్న పరిశ్రమమెల్ల * నెట్లైనిని ప్రకృతచరిత్ర బోధకము లగుమాగ్రంథములను మాయింపవలయునని తప్ప వేఱొకటిలేదఁట! ఇందులకు వీరు వారి వారిపేర వ్రాయు నుత్తరములు కడు శోచ్యస్థితిలో నుండుటయు, ఆకారణమున వీరు వారివారిచే మందలింపఁబడుటయుఁ బ్రత్యక్షముగా మే మెఱుఁగుదుము, ప్రకృతము సోదరు లొనర్చుచున్న.—

'కష్టము కిష్టారాయనికే యెఱుక'

---

* గుంటూరు 17-2-14

...గడచిన సంవత్సరం ది 14-6-13 తేదీన వేమవర అగ్రహారం సనాతన ప్రగామ కాపురస్తుడు ... అనువారు మీపేరవ్రాసిన వుత్తరం వేమవరం శతావధాన పీఠికలో నుపహరించియున్నారు. ఆవుత్తరమునకు వ్యతిరేకముగా

సర్వథా వారియుద్యమము ఫలించుఁగాక,ఇంతకుమున్ను తమకైయాత్మను పంచించి యవాచ్యములను బ్రిచురించిన పర్లిడులకు వీరు చూపనెంచిన కృత జ్ఞతాస్వరూపము నీకర్పింది సోదరుల యుత్తరమువలనఁ దెలిసికొనవచ్చును.

"శ్రీ పోతరాజు లక్ష్మీనరసింహ సత్కవికి, ప్రియమిత్రమా! మీకాహ్వా నపత్రికలు వచ్చియెయుండునుగదా ... మీకు వినుకొండ, సొలస గ్రామము లలో రెండుచోట్లను సన్మాన శూన్యమయ్యెను ... మీకు పరిభవముగా శ్రీ విద్వత్పరిభవర్యనిచే సన్మానము చేయింపవలెననియు, ... మీ పేరచ్చట వెల్లడిచెయవలెననియు, ... దలంచితిమి, ... కాన ... 15 వ తేదీ సాయం కాలమున కిచ్చటికి తప్పక వచ్చితీరుడు మీకుఁ జెప్పవలసినసంగతులనేకములు గలవు, ... అది వివాహము, ... కావున, ... ధరించు వస్త్రములు. ఉష్ణీష చెప్పనక్కఱలేదుగదా, ... 1, 2 తావులకాగితములు, ఒక పీన్సిలు, ఈండ వలయును, ... ఇట్టిసమయములో మీరు వెల్లడికి రానిచో నిఁకనెప్పటికిని, ఏల్చూరు, ముప్పాళలలోషాహుకార్లు ఎప్పుడు సభచేయింతురా, అని ప్రతీక్షిం చుచుండవలసినదే కాని వేఱుకాదు, ... కాన రేపుసాయంకాలమునకు మిమ్మీరమ్మని కోరుచున్నాఁడ, ... ఆంతరంగిక మిత్రత్వకారణమున నిట్లు వ్రాసితిని, ... చి॥ మన్నికంటి (గురునాథుని) యొద్ద వివాహాహ్వాన పద్య శతాన్నళియను మా పుస్తకమొకటికలదు, దానితో నత్యవసరము, కాన వానిని విచారించి ... వీండ్రిచే బంపవలెను,..."

12-12-13

ఇట్లుభవన్మిత్రుడు,

కో॥ వెంకటసుబ్బరాయశర్మ.

... బాలదాసత్వమునకు (విశ్వనాథునిఁ) బుత్తెంచుము.

———

ఘుమారు నెల రోజులక్రిందట సోదరకవులు ... గారు కొప్పరం వెళ్లగా వారికి విందుచేసి పద్యములచే భూషించి "ఆవుత్తరంలోని సంగతులు నాకు తెలియవు, యెవరు వ్రాసినారో" మొదలైన సంగతులతో వారి స్వదస్తూరి నొక వుత్తరం సోదరులు వ్రాయించుకున్నారట ... మీకు వుత్తరం మొదట వ్రాసి తిరిగి యీలాగు వారికి వ్రాసియిచ్చుట చిత్రముగావున్నది, ..."

W. V. Subbayya.

ఇందుఁ గుండలీకరింపఁ బడిన గురునాథ విశ్వనాథులే గురువిశ్వనాథ కవులు, అనుపర్ల్లదులు, ఇట్లెందఱనో సోదరులు కవుల నొనర్చుచున్నారు దూర గులు మోసమున మునుఁగుచున్నను దగ్గఱవారు నొచ్చుకొని * నిజమును వెలిపు చ్చుచున్నారు. ఆ యీ 'గూడుపురాణ' లోని కొందఱయోగ్యతలను దెల్పు వ్యాస ములనే యభినవసరస్వతి యుపేక్షించినట్లు నెనుక వ్రాసియుంటిమి. గ్రంథవిస్తర భీతిచే మేమునూడ వారివారి వాక్యములనెల్ల నిందుదాహరింప లేకపోతిమి. విషయమంతయు వ్రాయఁజాలకున్నను శైలీ ప్రదర్శనార్థమై కొన్ని యక్కరము లను మాత్ర మిట నుదాహరించెదము.

(1)...సీ॥ గుర్రిడిపుల్లమకడ నడ్డదిడ్డపుఁగూఁతలను గూయుటాయని యనె డివారు... తే॥ గీ॥ తనదు బండారమును మంగతాయియొద్దఁ, జూపఁగా వలెనో యంచుఁ జోద్యమనుచుఁ, బలువిధమ్ములఁ బలికిరి పాప మతని సరసు లైనట్టియా సభాస్తారులెల్ల॥ తే॥ గీ॥ లౌకికజ్ఞానహీనులు లక్షణంపు, వాసననుగొంచె మెఱుఁగనివారలెల్ల, సుకవులకు శోభగూర్చెదు సుజనులగుట, వారు చిరజీవులైయుండ వలయుఁగాక.

---

*... తమకు "హెచ్చరిక" అని వ్రాసినకవీశ్వరులు యేమి తెలియనివారు. వారిని గురించి క్రిందవారి విశేషంబులు వ్రాయుచున్నారము. గురుకవిగారి యొక్క బుద్ధిబలముఁ ఈ కిర్రించి సంగతులవల్ల తెలియును. ఒకరు యేలూరిలో జమీందారుగారి కొమార్తవివాహవిషయంబులో 'కొప్పరపు కవీశ్వరులకుయేమి బహుమానము యిచ్చినారు'. అని అడుగగా మెడల్సులు యిచ్చినారు ఒకొక్కటి 30 శవర్లుయుండునని చెప్పిరి. యెంతవెడల్పు, యెంతమందము, వుండునని ప్రశ్నించగా అర్ధణా వెడల్పు అర్ధణా మందము వుండునని చెప్పినారు వారి యొక్క బుద్ధిబలము దీనిలో తెలియును. విశ్వనాథము అనుకవికి 10 సంవత్స రములు వచ్చినపిదప 'కృష్ణా' అన మనినయెడల 'కుత్తా' అనెడివాడు యిప్పుడు యితనికి 15 సంవత్సరములు వయస్సు యుండును. ఈ సంగతులను బట్టి వారి యొక్క సంగతి మీరే గ్రహించ కర్తలు. 'హెచ్చరిక' అని వ్రాసినపద్యములు కొప్పరపు కవీశ్వరులు వ్రాసి వీరల పేరులు పెట్టినారు. విశ్వనాథము అనే అతను పోతరాజు లక్ష్మీనృసింహ కవిగారి సహోదరుడు....."

(చేవ్రాలు,) 10-1-14

సాలసగ్రామం, ఫిరంగిపురం పోస్టు, గుంటూరు డిస్ట్రిక్టు.

(2)...మ॥ వినవయ్యేన్ గడుహేయపద్యతతి తద్విఖ్యాత కారుణ్యుచే
తను నాతండదివిన్నదాదిగను జింతన్ జేయఁ జొచ్చెన్ గవీ, తుని మర్యాదనుజేయు
హెచ్చుగఁ; గవీశుం డద్ది గాంచంగ లే, కనుమానంబొక యింతలేక కడుధైర్యం
బొప్పనుండెం బురన్॥ ... ఉ॥ పాపము...లకుఁ బాలుగనయ్యెను శర్మశాస్త్రి
యుం, చాపలు గాకి కిట్టులనె యంతట నంతట నైనఁగాని తా, నీపనులెల్ల మానఁ,
డని యింతసె యాతఁడు సిగ్గునొందెనే?, 'యీపని యెంత వాని' కని యెంచెడి
వారును నైరి వీటిలో॥ ... సీ॥ ఓదార్పవచ్చిన యోజఁ జే 'రిది నీకు మర్యాదగా'
దని మరలువారు ... "తగనిగర్వంబూనెఁ దగినలాభం బొందెఁ గను బుద్ధినిఁక"
నని చనెడివారు॥ గీ॥ పలువురును బలువిధములఁ బలికి పలికి । యేడ్చువానిని మఱి
మఱియేడిపించి । రెట్టిమన్ననగఁ జేసి రే నేమి వారితు, నెంతయైన స్వభావోక్తికే
కో అంత॥ ... సీ॥ "పిప్పికూఁతలుగూసి ... దినువారెల్లఁ గవులనఁబడ" రటంచు
... తే॥ గీ॥ పురమునందలి పెద్దలు పొలుపుమీఱ, నాడి సిద్ధీకరించిరి యంతనుండి,
యింటిలోనుండి వెల్వడఁ డెంతకష్ట, మక్కొ నాతని కోరార ! యహహ! కర్మ॥"

పాపము, సోదరు లీపాటికేని మంచితోవకు వచ్చువారే గాని, మనోరంజనీ, హితకారిణులవ్వారి నేమో యుద్ధరించునను భ్రాంతి వెనుకకు లాగుచున్నది. అవి చేయుచున్న యధిక ప్రసంగమునకు సుదర్శనీ పత్రికాధిపతికన్నఁ జక్కని హితబోధకులు దొరక రనుట నిక్కము. కాని యిప్పుడిప్పుడాయనం గూడ నవి తిరస్కరించి దూషింప మొదలిడుచున్నవి. సోదరులో ! వానికన్నను మించి ప్రసంగించుచున్నట్లు పూర్వరంగమునఁ బెక్కు సందర్భములు చూపఁ బడినవి. ఇందు వారి రిజష్టరుత్తరము చదివిన వారికి వారివాచాటత పూర్తిగా గోచరించెడిని. వారి హృదయమునకుఁ గడు నికృష్టముగా నెక్కినమా 'గుంటూరిసీమ' పూర్వరంగము ప్రాజ్ఞుల కన్యథాగా దోఁచుటకుఁ గారణమేమో సుంత విచార్యము కాక పోదు. గానఁ దద్బోధకములు గొన్ని యుత్తరము లుదాహరింపఁ బడుచున్నవి.

అభినందనములు

తమ సీమ పూర్తిగఁ జూచితిని. కడు రసవంతముగనున్నది. 'త్రాపి యెత్తించి తన్సంస్కారులు' అను కందమునకు సాటిమఱియొక పద్యములేదు, ..."

మ. అవురా! శీతధరాధరేశ్వరగుహావ్యాప్తాతిగాంభీర్యగ
ర్వవినాశిత్వదుదారవక్త్రవిసరద్వాగ్జాహ్నవీపూరధా

తవిరుద్ధాశయపంకపామరహృదాదర్శమ్మలందెల్లఁ గా
కవిఘూకాననమల్వివర్ణములుగాఁ గన్పట్టె నిప్పట్టునన్.

మ. కలుషస్వాంతు లనామకు ల్నకపిధిక్కార పిశ్యు "ల్నత్యవా
దులు" నౌపెద్దలడంగ సాదులయి సూమ లాశ్రిల చుర్మంత్రితం
తుశ్రిలు గూలఁగ దమ 'సీమ' వాస్తవము నుద్ఘోషించుచ్రో నం దస
ల్లలయూఁతయు నెల్లవారలకుఁ దెల్లంబయ్యె నుల్లంబులన్.

శా. అంభోధ్యాభసభస్సభోచ్చగత సూర్యాలోకసంతప్తులై
జృంభ ల్గ్రిక్కుచుఁ గృష్ణలోనఁబడి వే "క్రిందెట్టు మీఁ దెట్టు క్రి
ష్ణంభల్లే" మటుమాయమై చనిన శుంభ ల్లొంద అవ్వారిసం
రంభం బెల్లనడంగఁగాఁ దుదకు సీమ న్బట్టిరీనాఁటికిన్.

శా. సత్యాధార మసత్యదూర మగుచున్ సర్వంసహాచక్రమం
దత్యన్నత్యముఁ గాంచి సర్వవిబుధాహ్లాదానుసంధాయియై
సత్యాభాసులగుట్టు బట్టడఁచి విశ్వస్తుత్యమై యెప్డు గీ
ర్పత్యుక్తాగమరీతిఁ గ్రాలఁ గల దస్మత్సీమ నిస్సీమమై.

కాశీ కృష్ణాచార్యులు.

శా. కంటిన్ గుంటురి సీమలోనఁ గనకక్ష్మాజాతబీజోల్లస
త్పాంటూస్వాదన నష్టధీకుకవిరాడ్భ్రాంతిపర్యాదకిర్యా
లుంటాకాషధదాత్మ సత్కవిభిషగ్లోకోత్తరోపజ్ఞతా
కాంటక్యాపహదుర్జనార్జునముఖాఖండకీర్యోద్దండతల్.

మ. బళి! భావత్కకషాయపానమహిమంబై జాడ్యమందాగపుం
జలబున్నీరు హరించెఁ గర్ణకటువుల్ చండాశుధారాశ్రుత
మ్మ్మలునుంపగ్గె బడాయిదగ్గ లఫుడే పోయెన్ జుఁడీ! దొంగవ్రాఁ
తఁమాగ్రిగన్నిఁకఁ బుట్టఁ గూడ దస లంతర్ధాము లెట్లన్నవో!

శా. బండాటంపు మఁమ్లుచాళిమొగముల్ వాయంగ దన్నం బళా!
గుండెల్ కొండొక దాని కుండునె భవద్గుంటూరు సీమాభిధా
ఖండగ్రంథనిబంధనోత్తకవితాకఁఖాణికిం దక్క సీ!
పండుల్నైతము రాలఁగొట్టిన దదే పాపమ్మ విశ్వత్కవుల్.

శా. చుట్టాలం దనియించుపూన్కి మెయి హెచ్చుల్ గర్చుచాలుం గొట్టి యే
లట్టాలుం బయిఁ బెట్టుకోక యెటో కాలక్షేపముం జేయు నా
గుట్టుం గిట్టలతోడఁ జిమ్మినది మీ గుంటూరిసీమాహ్వయా
రట్టానీతవినీతవీథి నిజధారాచాఁచక్యంబునకు.

శా. గంటల్ గుంటకుఁ జేర్చి మున్నొకఁడు మీ గారాబు శిష్యుండు దా
నంటుంగాజు లొసంగె శాత్రవుల; కయ్యా! "యంత మాత్రంబుగా
నుంటేచా" లనుకొంటి మప్పు; డిపుడయ్యా! గాజులుఁ గాల్చె మీ
గుంటూర్సీమ కృతిప్రతీతకవితాఘోటీఖురాఘాతముల్.

శా. కల్లల్ కొల్లలుగూర్చి లోకము నెటో కన్గప్పి వాచాటపుం
జల్లు ల్గప్పిన దొంగయుత్తరములఁ సంధించి రన్నన్న! మీ
ఫుల్లస్ఫారవచోరుచు ల్గని తమఃపుంజంబు లెట్లేనియుం
దెల్లంబాఁ బటుం చెఱుంగ రెద మాడేబన్న లోసత్కవుల్.

శా. గేహేనద్దులు పత్రికాళుల దుర్వ్యక్తి చాటించి నై
జాహంయుత్వముతో ముదంపడుట లాహా! కానఁగానయ్యె నీ
యాహూతప్రిపలాయికత్వనవచఃప్రారంభసంరంభస
న్నాహంబు నొమ్మదలంటఁ గూల్పవె భవన్నవ్యామృతవ్యాహృతుల్.

మ. గురుధిక్కారముఁ జేసుని ర్వ్యరసు మున్గూటించు మీ కిప్పు డీ
గురుగర్వాంధుల వీడుఁ బెట్లు తగు? వీర్గూ పెట్టుసందాఁక నెం
దరయం బెల్లముకొండ మిర్రింగఁగలధై ర్యావార్యుఁ డకొక్కండకొ
ప్పరము న్వీడు నటన్నమాట కలజే! భావింపుఁడో సత్కవుల్.

శా. అన్నా! యెన్ని పథాలఁ బోయిరి త్వదీయానూనకీర్తి ప్రకా
శోన్నత్యంబు హరింప దస్యు, లఘు డాయఁదార్లలోఁ గంపఁ గొ
ట్టి న్నిక్కంబుగ మీక చెల్లు నొను లీటాటోటులం 'బట్టి కొం'
డన్నం బట్టఁగ లేద; యంచనన కాదా! వారి కాచీరముల్.

శా. జల్లిం బల్లిదు లెత్తువారలఁట! యీ సత్కవ్య మెట్లుండునో!
చిల్లు ల్వల్లనినామమే తెలిపెడుం జేఁ దిర్పిప్పినంగాఁ దె పొ
ట్టల్లంతఁ బయికేగుదెంచు; నటుపై నస్త్రంబొ? యస్త్రంబొకో?
తెల్లంబే, చిరజీవియౌనటుల మీ ర్దీవింపుఁడో సత్కవుల్.

ఈ పద్యములు ...నాశరీరము చాలశోచ్యావస్థలో నుండుటచే నింతటితో నంతరింపవలసివచ్చునేమో యను శంకచే నిప్పుడు పంపకొంటిని. నాయందు దయయుంచి వీనిని గ్రహించి నన్నాశీర్వదింపుడని కోరుచున్నాను.

2-9-13. రాళ్ళబండి వెంకటసుబ్బశాస్త్రి.

Guntur.

.....నిన్నటిదినమున నామూలాగ్రముగా తమ సీమంజదివితిని. చదువు నపుడు ప్రత్యక్షరము మేన గగుర్పాటు కలిగించె. ఇది అతిశయోక్తికాదు. కొన్నికొన్ని భాగములయందు తాము యథార్థ్యమును వెల్లడింప వ్రాసిన వ్రాతలు చదువుచో నాకు గన్నీరుపొడమె. విశేషించి కొప్పరపు తప్పుడుజాబు ఘట్టమున మీరుచేసిన కష్టము, మీరు వెళ్ళినపోకలు, తిక్కనను మఱపించినవి. భారతపు ఘక్కాయంతయు మీకొక్కరికే యలవడినది. అపరతిక్కన యని మిమ్మాదలంచుచు మీపాత్రమును గన్నుల నద్దికొంటిని. ఇంతకంటె నాసంతోషము వెల్లడింపలేను. ప్రతిపక్షులైనను నీగ్రంథమును డిగ్రీద్ధిగా శిరసావహించి తీరవలయునని నానమ్మకము.

B. Lakhmikantam.

...గుంటూరిసీమ చేరినది దానిని... అందుకొంటిని. దానిని చదివిన నాటి నుండియు నాకు కలిగిన యానందమును మీకు వ్రాయజాలను. మీరువ్రాసిన వ్రాతకున్నూ మాగుంటూరులో అన్యాయముగా, అక్రమముగా జరిగిన అల్లరికి యేమి భేదములేదు. తమరు వ్రాసిన పుస్తకములవల్ల మాగుంటూరులో 'సత్య వాదుల' మనియు... దొంగపేరులు పెట్టుకొని సంచరించుచున్న వారియొక్క డంబము అణచినది అనినేనుధృఢంగా వ్రాయుచున్నాను. మీయెముటిపక్షము వారి యొక్క... కట్టివేసినది..."

11-4-13 గుంటూరు. మాటూరి బసవయ్య.

చ. తిరుపతి వేంకటేశ్వరులు తెంపరులై మనకొప్రపుం గవీ
శ్వరుల వృథాగ దూఱరని వ్రాసెడువారికిఁ దారతమ్య సం
కరముగఁ బఱ్ఱవారలకుఁ గాఱులఁ బత్రికలందుఁ జేర్చు ధీ
పరులకు 'రామలక్ష్మి' యన వచ్చును గుంటురుసీమ నెంతయున్.

ఉ. ఎక్కడి వేంకటేశ్వరుఁ డిఁ కెక్కడి తిర్పతి ! రామకృష్ణులే
దక్కఁగనీరు వారిఁ, దగఁదక్కఁగ నిచ్చినఁ గొపర్తిపుంగవుల్
నిక్కు విదల్పఁగా గలరు, నిశ్చయమం చని వార్తియుచున్న య
వ్వాక్కులు వ్యర్థముఁ సలుపువారల మిమ్మ్రల నెన్నశక్యమే.

సీ. "భువి మహోకవులతోఁ బోరిన ననుభవింపక తప్పునా ! యంచుఁ బల్కు-వారు
"తిరుపతి వేంకటేశ్వరులనఁ దిరుపతి వేంకటేశ్వరు లం" చు వినుచువారు
ఆత్మకూరాది రాజాస్థానగత కథాభాగంబులను జ్ఞప్తిఁ బట్టువారు
ఎదిరింప మునుపు వాయినిఁగట్టినట్టి పెద్దలచరిత్రలు మదిఁదలఁచువారు

తే. గీ. నిన్న గాకనె మొన్న నిందించినట్టి
రామకృష్ణులు దృష్టాంతరంబటంచు
సారెఁదలపోయఁ జేసె గుంటూరిసీమ
విబుధమండలమందు వ్యాపించుచేత.

మ. ఎలమిఁ గొప్రపుజల్లిసీమయును మీ రీవార్తియు గుంటూరు సీ
మలఁ జేఁ బట్టి నిజంబుఁదేల్చుకొని నమ్మఁ వచ్చు సత్యంబు ని
శ్చలచిత్తంబున నంచుఁ బూనితిమి యీసాహిత్యయుక్తుల్, నియో
గులునుఁ బైదికులన్న నొక్కటియె మాకుఁ బెక్కు లింకేటికిఁ.

..

సోదరకవులు { దూపాటి తిరుమల శేషాచార్యులు.
వేంకటరమణాచార్యులు 5-5-13.

... గీరత, గుంటూరు సీమలయొక్క భాగము లచ్చముగిసినతోడనే నాకు బంపుట కొరకు నాపేరును రిజిష్టరుజేసికొని...కృతజ్ఞతాబద్ధుని గావింపవేడుచున్నాను...నిన్నటిదినమున కొప్పరపు వెంకటసుబ్బారాయకవిగారి గ్రామమరుదేరగా గుంటూరుసీమవలన వారిస్వభావము [illegible] చేసే, అయ్యా! గుంటూరు సీమందిలకించితిరా? తమజల్లిసీమ [illegible] నేమేమో ప్రగల్భములంబలికి జల్లిసీమ నెలదినములలో చూపునిరి...గుంటూరుసీమయొక్క పూర్వరంగమును తనివిదీరగాంచితి. కొప్పరపువారి [illegible] తమ సత్య నిర్ధారణలును మధురసుధాధారలోలుకు తమ [illegible] పుణ్యమును నాకే గాక సర్వాంధ్రులకమందానందము [illegible] ఘంటాపథముగఁ జెప్పక తప్పదు.

మాకరాజు నారాయణరాజు. గుంటూరు 17-4-13

V.R. NARLA D.P.R.I. Acc. No.

గవర్న మెంటు ట్రయినింగుస్కూలు.

... గుంటూరుసీమ చదివితిని. అఖండమగు మీకవితయందలి కథావిషయ గమనము అత్యద్భుతముగ నున్నది. ఈకథా సంవిధానపరిపోషణ ఆంధ్రీవాఙ్మయమునందు ఒకరిద్దఱు సనాతన కవులయందు తిక్కన, పినవీరభద్రుఁడు తక్కలాఁతి యెడలఁ గనుపట్టదు..."

రుక్మామాత్మజ తిరువల్లిణి 2-7-13.

రాయప్రోలు సుబ్బారావు.

...గుంటూరుసీమ పూర్వరంగమను గ్రంథమును ... నందుకొంటిమి... సదరు గ్రంథము మాసంశయములను బోగొట్టి నిజమైన విషయములను దెలియఁబఱి చినందులకు మేమెంతయుఁ గృతజ్ఞులము. "నిజమునిలకడమీఁదఁదెలియు" ననులోకోక్తి కల్లగాదుకదా! వేయేల! సర్వవిధముల యీగ్రంథము సప్రమాణముగాను, బక్షపాతరహితముగను, చరిత్రాత్మకముగను, వ్రాయఁబడినననుటకు సందేహములేదు. దీనింగాంచియైనను గలహాశీనులు మానముదాల్చి వహింతురుగాత.

Secunderabad Daccan. ఏ. యఱ. రామకృష్ణులు. 30th March 1913

ఉ. చూచితినండి'సీమ' పరిశుద్ధసచ్చరిచయాభిరామ వి
ద్యాచతురప్రమోదఘనధామ, యథార్థకథానకోక్తిసం
దర్భణకామ, గ్రామ్యకవితంత్రిబహిష్కృతిదేవభూమ, యం
బాచరణాంబుజాతరసబంభర! శ్రీపతి వేంకటేశ్వరా!

శా. పశ్చీపశ్చిమదిక్స్థితాంధ్రకుకవిప్రాణానిలాహీంద్రమై
వాచాదోషవిషాక్తరిక్తజనతావక్త్రీవటూసారమై
భూచక్రోపకృతిప్రసూనలతికాస్ఫూర్జద్వసంతర్తువై
తోఁచెఁ జుండి చరిత్రయుగ్మము కవీంద్రశ్రేణి చూడామణీ!

క. గీరతమా! యత్యద్భుత, ధీరులపసఁదేర్చె 'సీమ' తేర్చె సహోత్థ
శ్రీరాజులపస; నార్యులు, చాటుపద్యులు భవత్ప్రశాంతికి మెచ్చఁ.

భాషాత్రియకాలి. 22-4-13 గుంటూరు అగ్రహారం

D Ramaswami Sastri

ఉ. దైవముఖమ్మఁజూచి సమతఁ వహియించి చరిత్రయుగ్మముఁ
భావవిదుల్ సెబాసనఁగ వ్రాసితి రానసుశైలిఁ దాము, మీ

చేవ యథార్థ గౌరవ విశిష్టము శిష్టజనైక వేద్య మో
దేవ! భవత్ప్రతాప మతిదృష్యదరిపరిబంధకం బహో!

గీ. సకలలోకమ్మ్రలకు సత్యసత్త్వనిష్ఠి
డనుమఁ దేల్పంగఁదాము వారిసనచరిత్ర
'సీమ' నా కొండుపరితి వీ. పి చేరఁజేయ
వెంకటకవీంద్ర మొర్రికెక్కదవేవిధముల.

మాగంటి వీరరాఘవశాస్త్రి. 24-8-13

...గుంటూరిసీమ యను వివాదాంశగ్రంథమును నామూలాగ్రముగా జది
వితిని. సోదరకవులకును మీకును గలిగిన వివాదసందర్భములో మీ తప్పేమిలేనట్టు
యీ గ్రంథమువల్ల యథార్థము బయల్పడినది...ఉత్తరరంగము గూడ ... బంప
గలందులకు ప్రార్థించుచున్నాను. ఖరీదు ఎంతయిననుసరే మందు పంపుమని సెల
విచ్చిన బంపెదను.

చించినాడ వేంకటరత్నశాస్త్రి బెజవాడ 29-4-13

గీ. సిరులఁజెన్నొందు గుంటూరుసీమ ప్రథమ
రంగమునుగాంచి తుష్టాంతరంగుఁడైతి
వెలయ నుత్తరరంగము వేమవరప
వావధానము వీ. పి. గాదయనుబంప,
గోరి వందములునేతు కోర్కెమీఱ.

చివుకుల పిచ్చయ్యశాస్త్రి.

స్కూళ్ళ సూపర్‌వైజరు, పొదిలె, నెల్లూరుజిల్లా, మకాం తర్లుపాడు 21-7-13

చ. కనుఁగొనలేక మీప్రతిభఁ గల్లరు లల్లిన ప్రల్లదంబులఁ
గని విని యుబ్బ పండితుఁ డొకండు శతంబున కైన నున్నె? యుం
డిన నలదిక్కటూహముల నిండి పయిఁ బయిఁ బొంగి నింగిఁ బా
తిన భవదీయకీర్తిలహరిన్ నిలుపంగ నెవార లోపెడిఁ.

చ. అనదలు కూళ లేరొకొ యహంయువులై తమనోటి యూసుపో
ప నుడువురిత్త పల్కులను పంచనకల్గునె? "యూరకుక్కకూ
సినయెడ జంగమయ్య కిలఁ జేటగునే?" బుధులేరు విన్న సీ!
యనుచుఁ జకారగుళ్ళోసగరా నగరా మొగమెత్త నిత్తురా.

ఉ. "అక్కనమాదనల్ చెలఁగునందల మెక్కి సరప్ప సాటికిఁ
నిక్కుచుఁజెక్కు కట్టపయి నిస్త్రపతఁ వెస నిల్చుమాడ్కిఁ" దా
రొక్కటరెంటఁ బామరులయొద్ద రహఃకుహనావధానముఁ
జక్కనొనర్చిరన్నఁ దమసాటికి వత్తురె? తక్కుఁగైసరుల్.

చ. అనవసరంపుఁ జివ్వకు సహాయమువులై విఫలోరుశాఖ దార్
వెనఁగొని మున్గడించు వెనువేరుల నీటఁగలంచినట్టి రీ
వినయవివేకశాలు లిఁకఁబెగ్గెల వీడి రహస్థ్సలంబులఁ
గొనఁగుటమాని యిష్టయిన 'గుంటురిసీమకు' మొగ్గిక్కఁగాదగున్.

క. సారతరహృద్య పద్యసు, ధారసనిష్యంది గీరతముబలె నరయఁ
మీ రచిత, సీమ, సరసంబై రాజిలె నఖిలసూరు లౌనని మెచ్చఁ.

రామడుగు సీతారామశాస్త్రి. 14-1-14

..."గుంటూరిసీమ" చేరినది ... మిక్కిలి శ్రమకోర్చి ఆయాపత్రికల యందలి విషయములను ముందెన్నడో గ్రంథము వ్రాయవలయునని సేకరించి గ్రంథము తయారుచేసినందువల్ల తమకు 'చాణక్య' లనుబిరుదు సార్థకమైన దానినిగా దలంచుచున్నాను. తాము నిజములని వ్రాయించిన విషయములెల్లను నేను పత్రికలయందు చూచినవగుటచే యిందుమీరెంత మాత్రము అన్యథము వ్రాసితిరని తేతలంపను.

వేమూరి సుబ్బరామశాస్త్రి. ఆళ్ళమూడి 6-6-13

గీ. అంతియేకాక నారాయణశాస్త్రి మొకఁడు,
బయలు వెడలి గుంటురిసీమ పటిమనెల్లఁ
జించిచెండాడి వెనుఁజూపఁ జేయునఁట ! యిఁ
కేమిపురికెక్కు గుంటూరి సీమపగ్గె.

గీ. కాన నారాయణాస్త్రమ్ము గ్రమ్మియాఁటు
మూడుసేయక మున్నె సమ్మోదమలర
నారయఁగ గోరినాడఁ గుంటూరిసీమ
లోని యుత్తరరంగమ్ము లోకవినుత.

తెలికెపల్లి రామచంద్రయ్య. 25-2-14

శ్లో॥ ...పూర్వరంగ మమలం దృష్ట్వా ఽఖిలం మానవ
స్వాంతే మోదముపైతి సంత్యజతికాఖాపక్ష పాతాదికం.

శ్లో॥ కావ్యస్యైవ సమస్తం ప్రకథిత మను జాత్యైక దేశ ప్రగల్భ
సూచాశాభిమాన పరికటిత పశగాకృత్ దౌర్జన్యజన్యం..."

శ్లో॥ ... శాఖాం విజానాతి హి నీతి బాహ్యకః॥

శ్లో॥ రాజ్ఞాంగృహేషు ధనశూన్యగృహేషు కుర్వంత్యుద్వాహకాంశ్చ విభ్రై
ర్నసమాస్స్యారేవ తద్వత్కవిత్వరచనా సుచసంతిబహ్వ్యః పాండిత్యైవ భవ
మిదంతువిచారణీయం॥ భమిడిపాటి అయ్యప్పశాస్త్రి. 4-4-1913

మండవల్లి, లింగాలపోష్టు, కృష్ణాజిల్లా.

మ. హరనారీచరణాబ్జచింతనమరందాసక్తహృద్భృంగ! యు
త్తరరంగం బెపుడబ్బునో? యనుచు నత్యాసక్తుడై వేంకటే
శ్వరదైవజ్ఞుడు దానినే మదిసదా భావింపుచున్నాడు కా
నరయంబొప్పగ బంప వేడెదగవీ ద్వారి! మువర్ణంబైనచోట.

ములుకుట్ల కోటీశ్వరశ. 9-7-13 యింకొల్లుగ్రామం

..."గుంటూరుసీమ" యనుగ్రంథములు ఆరుకాపీలు V. P. ద్వారా తగునంతతొందరలో నా అడ్రసుకు బంపఁ బ్రార్థించెదను. ఉభయ భాషా కవిత్వ మహాకవులను తాము ప్రకృత చర్యనంతయు కలికాలమునై ద్రోసివేసి... వంతలో ... మాహాత్మ్యము... అధికమగుననియు, పెద్ద లనుకొనుటను వినివిశదపఱచు కొంటిని

మన్యం సీతారామయ్య. 2-4-13
టీచర్. టవును హైస్కూల్ గుంటూరు.

...గుంటూరుసీమను చూచినాను అందు నిజానిజములు తప్పక తేలుచున్నవి. యిట్టి సత్యమును దెలుపు యీ పొత్తము దేశమంతటను వ్యాపింపచేయుటకు భగవంతుని సదా ప్రార్థింపుచున్నాను.

బొడ్డుపల్లి శేషయ్య బోర్డుస్కూలు, మాస్టరు. మండపాడు 27-3-13

స్థాలీపులాకన్యాయమునఁ జూపితిమే, కాని మావద్ద నున్న సామగ్రిలో నెన్నవసంతు గాని కైకొనలేదు, సరికదా వాతి నామములుగూడ నుదాహరింప లేదు, పాడుకర్మము ప్రతివిషయమునకును గ్రంథవిస్తరభీతియే మమ్ము నెను బీయించుచున్నది. పీఠికలో నక్కడక్కడ నుదాహరించిన ప్రతివిషయమును నేదోయొకటితక్కి నిట్టే లవలేశముగాఁ గైకొనినదియే కాని యేదియును బూ

లిఁగా కైకొనలేదు. ఈలోటు రాఁబోవు 'నమస్కార' గ్రంథపీఠిక తీర్చుఁ గాక యని యింతతో విరమించుచు నిఁక నిఁదలి తప్పులంగూర్చి కొండొక చర్చించుచున్నారము. ఎచ్చటనేని యతిప్రాసములు, వ్యత్యస్తము లగుటంగూర్చి పాఠ్జులు గణింపరు. అది భ్రాంతిమూలకము, అనివార్యము, దానింగూర్చి యితరులకు గోచరించినంత గ్రంథకర్తకు గోచరింపదు. ఆవిషయము కనిపెట్టుటకుఁ బాండిత్యముతో నవసరములేదు. యతిస్వరూప, ప్రాసస్వరూపములను దెలిసికొనుటకు సరిగా 5 నిమేషములకన్న నెక్కుడుకాలము పట్టదు అట్టి స్వల్ప విషయమును గూర్చికూడ దిసంతులు గొట్టువారు నేఁడు బయలుదేఱుటచే నీకాలమయొక్క దుస్థితికిఁ జాల విచారపడవలసియున్నది. పరికృతము, హితకారిణీ మనోరంజనులు నూకుఁ దప్పులు చూపఁజాలయుననియెంచి పైరీతి తప్పులనే యత్నించి యవాకుచవాకులను వదరుచున్నవి. పరిథమముద్రణమునందలి స్ఖాలిత్యములు నిటీవల పరించితిమను మాటకూడఁ బాటింపక యీపత్రిక లూరక ప్రోఁగపెఁడ లిడుట మఱియును విచారణీయము. స్వాత్మదౌర్బల్యప్రకటనమునకై తమంతఁ దామే పలువిధముల సాక్ష్యము నిచ్చుచున్న యీపత్రికలు చూపు తప్పులెట్టివో తెలుపుటకుఁ బ్రకృతగ్రంథమునుండి కొన్ని యుదాహరించుచున్నారము.

"వి। ద్యామహేందుర్లు పశ్యశబ్దముపైని సారెకుఁ గొంచము

ఇంచు విశ్రమము పారఁబడినది దీనింబట్టి యజ్ఞతిను సమర్థింపనెంచుచో తి॥ వెం॥ కవులకు, యతియనఁజేమో తెలియఁదని కాని, అక్షరజ్ఞానము లేదనికాని, మొఱుఁగఁజేసియుండును. ఈమాట విశ్వసింపఁజేయుట కడుఁగష్టము. ఇట్టి ప్రయత్నమునకుఁ బాటుపడువారి నేమనఁదగును? మఱియు,

డం। బలరు సియోగి నైదికులు నంగుచునుందురు.

(పూర్వరంగము 4 వ పుట 16 పంక్తిచూ)

ఇందుఁ బ్రాసము పారఁబడినది, పైపద్యము రేఫప్రాసకము కావున, అలరు, ఒరయు, అందు, ఒందు, గా మార్చికొన్న సరిపోవచ్చును. యతివిషయమున 'పశ్యశబ్దము తప్పుగాదని కొఁదఱు' అని సవరించుకోవలెను. ఇట్టి భ్రాంతి ప్రయుక్తములగు స్వల్పలోపము లెందఱచేతనో యెన్నిసారులో సంస్కరింపఁబడుచువచ్చినను భారతాదులయందుఁగూడ నిప్పటికిని గ్వాచిత్కముగాఁ గానవచ్చుచున్నవన నస్మదాదుల లెక్కయేమి! భ్రాంతినశించినఁగాని యీలోపములు

మళింపవు. అది ప్రపంచముతోపాటుండఁదగినది, బ్రహ్మాదులుకూడ దానికి దాసులు. ఇది విషయాంతరము. ఇంకను వ్రాయవలసినవి చాలనంశములుగలవు. వ్రాసినవానిపలనఁ దక్కినవి యూహించుకొందురుగాక. పూర్వరంగోత్తరరంగ మములలో సూత్రప్రాయముగా నాయూవివాదకు సంబంధించిన యూపద్ధాథయు మనుడ్పఁబడినది. ఆని ఆసనచర్చయు, అంతము వేమపరావధాన ప్రయుక్తమగు సమ్మానమును నని యెఱుఁగుదు, ఆసమ్మానసమయమునందలి పద్యములుమాత్ర మందాహరించి విరమించుచున్నారము.

చ. తిరుపతివేంకటేశ్వరసుధీకరయుగ్మ మలంకృతంబు చే
సిరికద! కంకణంబులఁ బ్రసిద్ధులు నల్వురు చెన్నయూమ ల
బ్బురమును సంతసంబు నెదఁ బొంపిరివోవఁగఁ జూచుచున్నయం
దజనయనంబులం దవి కనంబడుమన్న పదేమి చిత్రమో.

తి॥ శా॥

ఉ. గోడకు వెల్ల వేయు టది గోడహితమ్మును గోరి కాదు మో
మోడి భవత్కథాహలము నోమఁగ సింగపుమేల్మిబంగరుం
బోఁడిమికంకణమ్ము లివి పూచుచునుంటిమి యిందు కర్థ్యుఁడౌ
వాఁ డెవఁడో, యెఱుంగఁగల ప్రాజ్ఞులు మృగ్యులు నేఁడు చూపఁగన్.

వెం॥ శా॥

శ్రీమత్పరదేవతాయై నమః.

గుంటూరి సీమ - ఉత్తర రంగము

శ్లో. ఉన్నతం పద మవాప్య యో లఘు, ర్లీలయైవ న పతే దితి ధ్రువం
శైలశేఖరగతో దృషత్కణ, శ్చారుమారుతధుతః పత త్యధః.

(రసగంగాధరము)

శ్లో. యద్యపి నదతి సరోషం, మృగపతి ప్రథతోఽపి మత్తగోమాయుః
తదపి నకుప్యతి సింహో, విసదృశపురుషేషు కః కోపః.

(అలంకారశేఖరము)

శ్లో. సంత స్సచ్చరితోదయవ్యసనినః ప్రాదుర్భవద్యంత్రణా
స్సర్వత్రైవ జనాపవాదచకితా జీవంతి కృచ్ఛ్రం సదా
అవ్యుత్పన్నమతిః కృతేన నసతా నైవాసతా వ్యాకులః
కృత్యాకృత్యవివేకశూన్యహృదయో ధన్యో జనః పాంకృతః.

(కువలయానందము)

(సదుపదేశము)

చ. వలదు నియోగివైదికవిభాగము, కొంపలు మున్గు దాన, వ
ర్తిలుఁడు యథానుపూర్వ్యగ, విధేయులు విద్యకుఁ గండు; శాఖకుఁ
బల మిడ నెంచి స్కంధమును బాయఁగఁ ద్రోచు టజేటి తెల్వి ! పూ
ర్వుల హృదయం బెఱుంగుఁ డని బోధ యొనర్పఁ గదమ్మ, శాంకరీ !

చ. వలదు నియోగివైదికవిభాగము, వల్ల దసత్య గోష్ఠి, ము
గ్ధులను విదగ్ధులఁ సరిగఁ దూఁచెడి తక్కుడపై పరియత్నమా
వల, దపలాపముల్ గిలుక వల్వదు వల్వ దటంచు నంబ ! కే
వలదురితంబుగా నడుచు వ్రాఁతల కాళ్ళ కురిక ఘటింపుమీ !

చ. వలవని కోర్కులం బడినవా రెవరుఁ దుద నెగ్గ లేద, యీ
కలియొడఁ గూడ సత్యమునె కాంతురు గాని యసత్యమున్నఁ బే

ద్దలకుఁ బ్రివత్తి లేదు, ఋజుధర్మము పట్టి చరింపుఁ డంచు మూ
ర్ఖుల నుసికొల్పు పెద్దలకుఁ గొండొక బోధ యొనర్పు మంబరో !

గ్రింథపర్యావృత్తి.

ఉ. సత్య, మసత్య మంచు మనుజన్మ్రుల మంచికిఁ జెడ్డకుఁ సదా
దాత్యము సేయుచుం డెడి పదార్థములందొకదాని కింకొకం
డత్యయముఁ ఘటించెడి యథార్థపదార్థము నిల్ప యోగ్యులుఁ,
వ్రాత్యులు వేఱొకండు నిలుపఁ బ్రయతించుచునుండు శాంకరీ !

చ. నిలిపిన నిల్వఁజాలని దనిత్య మసత్యము, నిల్పకున్నను
న్నిలిచి యెసంగఁజాలినది నిత్యము సత్యము, సత్వరప్రిభా
కలన కెదే నిమిత్త మది గావలెఁ గావున దానికై మహా
త్ములవచనంబు లూఁత గొని పుస్తక మియ్యది సేతు మంబికా !

ఉ. నోటుకుఁ గాలదోష మది నోటియెడఁ గొఱ గాదు, కాన నె
ప్పాటనొ యుక్తి సేయుడు నపర్ణత గల్గదు, తప్పతోఁచలం
దాఁటెడిచారి రజ్జులు వృథా, ఋణమిచ్చి యపర్ణుఁడుఁ ద్విష
త్కోటి నెదిర్చి పేర్చి కవికుంజరుఁడుఁ వెలుఁగొందు నంబికా !

మ. మనవాఁ డెవ్వఁడు ? సత్యముం బలుకు సంపత్కామి, యన్యుం డెవం ?
డనృతం బాడెడి దేబె, యీనియతికిఁ న్యాయైకదృష్టుల్ శ్రుతుల్
దనియఁ బ్రొగ్గెద; రన్యులో, మొఱకులై "తాఁబట్టుకుం డేటికిఁ
జనుఁ బాదత్రయమే" యటన్ననుడికిఁ దాసానుదాసాగ్రణుల్.

మ. ధనముఁ జూడరు, వేషభాషలకు బందల్ వోలె లో జంక, రె
వ్వని కేగౌరవ మంతెకాని యధికత్వం బొప్పఁగాఁ బోరు, స
జ్జనులఁ దక్కఁ దదన్యులఁ మనముఁ జర్చింపఁగాఁబోరు, ధీ
ఖను లంచుఁ జననీ ! ఋతం బడఁచు ప్రాజ్ఞశ్రేణికిఁ దెల్పుమీ !

పూర్వవిద్యానాగరికత.

శా. "మీవిద్దెల్ ధన మిచ్చి కొన్నయవి, మీమీ పోకలెల్లఁ ధనా
శావిద్ధంబులు, పూర్వనాగరికవిద్యాభ్యాసముల్ వేఱు, త
ద్భావజ్ఞుల్ వేఱు, వారు మనకై దైన్యంబు గైకోరు మీ
తోర్పివల్ వారికి సైప రాని" వని యూటోబ్ధింపుమీ శాంకరీ!

శా. పూర్వాచారుల విద్దె నేర్చు గుణలుబ్ధుల్ వారి మర్యాదలే
సర్వోత్కృష్టముగాఁ దలంతు రిపు డాచారమ్ము లే మున్న వీ
చుర్వారుల్ గనఁబోరు, దూర్వ లెనయా దుర్వాసుతో నందు రో
శర్వాణీ! యిటువంటి యోగులను లక్ష్య మ్మేలసేయఁ వలెఁ.

టూటోటురటకుఁడు

ఉ. కొట్ట నుపానహం బదియుఁ గొండొక కొంకు వహించు, నెవ్వనిం
దిట్టఁగ డానిఁ గుట్టు నల దీనుని నాల్కయు వెన్కఁదీయు, నా
పుట్టుగు బమ్మచారి యెటుబొంకిన నేమగు? నట్టి చీపురుం
గట్టలు గిల్కఁ వ్రాఁతలకు గౌరవ మెక్కడి దమ్మ! శాంకరీ!

మ. ఘటచేటీకరనీచకాచకలనాక్రాంతంబు కర్ణద్వయం
బఁట! నానానృతపాతకాంచితవ్యథాహంకారపంకాంకితం
బఁట! చేతం; బటువంటివాఁ డొకఁడు పే రాసించి టూటోటులఁ
రటియింపఁ గటువౌనుగా కవియు ధీరవ్రాతముల్ చూతురే.

ఉ॥ "ఆవులు దూడలుం గలుగ నార్పులు గుంజల కేల?" తా నెవం?
డీవిషయంబు నేమెఱుఁగు? నింతకుఁ ద న్నెవఁ డీసడింపకే
పో విడుచుఁ? జరిత్రిమన బొంకులు బూతులుఁగూడ నౌనొకో!
కావల మేడ! సత్యపుఁ బ్రికార మడేడ! వచింపు మంబికా!

ఉ. ఇట్టి వృథా పరిజల్పకుల హీనపు వ్రాఁతలు కీర్తికామినిం
గట్టుడు నాపె "కాళ్ళ కురి గట్టి" నటం చొకమూల నాఁగుచోఁ
బట్టపగంటఁ జుక్కలపరిభావము వెల్లకపోదు "తా డొగిఁ
రొ ట్టెయుఁ గాకపో, దొకనరుం డలతానును గాకపోఁ" డిఁకఁ.

ఉ. వానిది నోరు గాద, యల వానిది నాల్కయుఁగాద, తోఁచిన
ట్లేనరుఁడే నసత్యములనే నెగడించునో యట్టివాఁడు శ్రీ
జాని స్వనామమూనినను జంఘనమూనిన రాసభంబె, దూ
రానఁ బరిత్యజింతు రల వ్రాయసకాని నుడుల్ బుధాగ్రణుల్.

ఉ. ఉన్నది యున్నయట్టులుగ నోపిక మీఱ లిఖింతు మంబరో!
కన్నపుదొంగ వాగ్వితల ప్రకారము నోటికి వచ్చినట్లుగాఁ
బన్నము, బన్న మాగిలికువ్రాయసకాండ్రి శిరాన నుంచి వి
ద్వన్నుతమైన మార్గమునఁ బంపెడి భారము నీది యీడెసఁ.

(త్రిశంకుస్వర్గము)

చ. అతనిని రాజుగి యంచు రెవఁ డల్ల వసిష్ఠగవీస్రివంతికై
మతిచెడి పోరి యోడి మతిమత్తముఁడై తప మాచరించి బ్రి
హ్మత యొకకొంత గాంచె నల యాతఁడె గాధిజుఁ; డాతఁ డిచ్చె స్వ
ర్గతి నొక రాజసూతికి, సురపర్భుఁ డొప్పమి కాగ్రహించుచుఁ.

ఉ. గడ్డము మీసముల్ పెరిఁగి గాధిజుఁ జేయవు వేనినేని యా
చెడ్డ మునీశ్వరుం డొకని శ్రీపతియన్నను జేర్పఁ బోయి తాఁ
బడ్డ పరిశ్రిమంబు భగవంతుఁ డెఱుంగుఁ, గృతార్థుఁ డయ్యెనే?
అడ్డఁడె యింద్రుఁ! డాపయికథాంశ మెఱుంగనివారు లేరుగా.

(పౌండ్రికవాసుదేవీయము)

ఉ. ఉండుర్వి జగమ్మునందు మును పుండినయట్టులె యుండువారు పె
క్కుండుర్వి, వృథాభిమానమునఁ గర్జమెఱుంగక కొంద ఱెట్లో చే
కొం ద్రవమానముఁ దనుకుఁ గూడని బల్ బిరుదుల్ ధరించి; యీ
*పౌండ్రిక వాసుదేవుల నెవండు గణించు వచింపు మంబరో!

(గౌతమీనది — సెలయేఱు)

ఉ. కొండలు వీర్చిల బండ లొగిఁ గొట్టుక పోవుచుఁ దేల గౌతమీ
చండతరప్రివాహ మది శాశ్వతమై భువిఁ బర్వ నెన్నియో
కొండలనుండి వచ్చి యడఁగుఁ సెలయే ర్ఱిట నూరుఁ బేరు లే
కుండఁగ "దివ్వటీసరస నుండెడి దీపములో" యనం బొరిఁ.

ఉ. అంతన పుట్టు నంతటనె యాఱుఁ గడుఁ రయ మొప్పఁ బాఱు నో
క్కింత వెడల్పుఁ బొడ్డు గల యే ఱదియే సెలయేఱు, దాని బై
సెంత? మహాప్రివాహముగ నెల్లపుడుఁ బ్రివహించుచుఁ బవి
త్రాంతరమై తనర్చెడి మహానది గౌతమిముందు, శాంకరీ!

(చ్యవనమహాముని)

ఉ. కొండలు బండలుం గలిసి గొప్పగ నెంచి స్వపక్షపాత మా
ఖండలుచేతి కత్తి కిడఁగా గరుడుం డిడఁ బక్షపాతియై
యుండియు నీకమాత్రి; మదియుఁ బ్యవసుం డిడఁ; డాత్మశక్తి యి
ట్లుండు నటంచుఁ దెల్పుటకు నోజగదంబ! తృణీకరించుచుఁ.

---

* హరివంశోత్తరభాగము-ఆఖ్యాసము 6.

శ. తనబలము నెదిరిబలమునఁ, గననికతన వజ్రిమట్టి ఘనహేతియె కీ
ర్తిని గోలుపోయెఁ గొడవ, శ్లనిమొన నటు లాచరింప నవి యేమగునో!

(కాళింగులు)

ఉ. అంగమునిండ భూతి నిడి, యల్పపువస్త్రము గట్టి, చెంబు కే
లం గొని శుద్ధసద్ద్విజులలాగు నటించుచు నెందుఁ బోవు కా
ళింగులపోల్కి నేఁ డకట! లేకు లనేకు లొకింత నేరు పెం
దుం గనకే వధానిబిరుదుం దలఁదాల్తు రదేమి పాపమో!

ఉ. వేసము పొట్టకోస మెటు వేసిన వేతురుగాక, యీరసా
భాసులు నిక్కపుం ద్విజులఁ బట్టుక "మీరును విప్రులే? మిముఁ
భూసుర లంట తప్ప మముఁ బోరునఁ గెల్చినఁగాని మీకు మీ
భూసురనామ మొప్ప" దని మోఁగుదు రేమిటి కంబ! శాంకరీ!

(లూత)

ఉ. అంబకమందు *సాలెపురు వాదరు వింతయు లేక వ్రేలుచం
దం బొకయల్ల తోఁచు నది తథ్యమొ? కా, దటమున్నె యల్లియుం
చుం బహుతంతుజాల మది చూరున నంటుక యుండుఁ, దాని దా
రంబు మొగంపుదారపుఁ బరంపరతోఁ గలుపుఁ దిగంబడుఁ.

ఉ. నేయుఁనుగాత లూత యది నేర్చిన నేఁతగఁ బొట్టకోసమా
నాయము; బట్టకోసము జనంబు కువిందుని గోరుఁగాని యా
మాయపుఁబుర్వు నేఁతకయి మానస ముంచునె? యుంచుఁబో, యెటో
కాయమునందుఁ గప్పికొనఁగా నది వచ్చునో! మట్ట విచ్చునో!

---

*21 వ సెప్టెంబరు 1912 సం॥ కృష్ణాసత్రికనుండి

ఈఁగపులి

తే. కీటకములందు మిక్కిలి కీర్తిగంటి। నీఁగపులి యందు రదనము నెలమి
వన్నఁ।, గాదె యంచును మది వృథా గర్వపడకు। సరసు లది విన్న నగుదురు
సాలెపురుగ! కపటమున నేదొ యొక పన్ను గడనుబన్ని। యీఁగలను మోస
పుచ్చుట నీఁగపులివి। కాని యెదుటగ నిలఁబడి కలనఁ గెలిచి। పేరుపొందిన
డేదిరూపింప లూత!।ఎట్టులో యొకరీతి నీ కీబిరుదము। కలిగె నామాట లటులుంచు
కలిగినంత। మాత్రమున నూర్ణనాభ మామదిని మివులు, । తలనుదాఁటిన గర్వంబు

ఉ. అల్లిన దానినే మరల నల్లును, గొత్తవిధాన నల్లఁగాఁ
జెల్లదు సాలెపుర్వునకుఁ జేతయుఁ గా దది యెన్ని సారులే
నల్లిన యల్లికే మరల నల్లెడి; దానికె సంతసింతమా?
యల్లిక యెందుకేని గొఱలైనది గాదుగదా మహేశ్వరీ!

(నీరసాశుభూషానిరసనము)

చ. ఎటిఁగియు గార్హ్యపుం గయిత కేమును బాల్పడఁబోదుమేమొ! కొ
ప్పర మొకవేళఁ బోరికి సభాస్థలికిఁ జనుదెంచెనేని; కాం
కరి! యది కాము కూడ దని కంకకుమమ్మ! పరిసక్తి దీరు సు
త్తరపు క్షణంబునఁ మరల దానిఁ ద్యజించెద మాజ్ఞ యిమ్మొగిఁ.

చ. ఎలమిఁ దురుష్కనిం దగిలి యేగిన నాతికిఁ బ్రీతిఁ గొల్ప మొ
క్కలుఁడు దురుష్కతాప్తికయి కట్టిఁడిమార్గముఁ బట్టు భంగి వెం
గలులకుఁ బ్రీతిగొల్పఁ గల కాకపితం బురుడింప నెంచి క
ళ్మలమగు గ్రామ్యధాటి కొడిసాచెడి తప్పను సైఁపు మమ్మరో!

ఉ. తప్పులఁ దోఁపనీకు, మెడఁదం గల శాస్త్రము గప్పిపుచ్చు, మే
చొప్పునినో దడాబిడిగఁ జొప్పళలాకలఁ బోలు పద్దెముల్
గుప్పఁగఁ జేయు, మెయ్యెడలఁ గొంకు ఘటింపకు, మెట్లొ నూఱులన్
జెప్పినచే మహాపదవి సేయుము, మూయుము గార్హ్యవక్త్రికుల్.

ఉ. కష్టముగా నెటో భవదఖండకృపామహిమమ్మ కల్మి నీ
మ్రుష్టి కవిత్వమధ్యమున ముద్దులు మూటలుగట్టఁజాలు ని
ర్దుష్టపుఁ బద్యమున్న నది తోల్లిరచించిన దండ్రి, వారి సం
తుష్టికి నట్లు కాదనుచుఁ దోఁపఁగఁ జేయుట యెట్లు కాంకరీ!

దాల్పఁదగునె। నీపరాక్రమమునకును నీయశమునకు। నీదుబిరుదంబునకు లోన
నీవు మెచ్చ। వలయు నీజాతివార్ మెచ్చ వలయుఁగాక। యింక నెవ్వరు
మెత్తురో యాఁగలపులి!, యెన్నియో గొప్పకీటము లున్నవి సుమి। వాని కేమియు
గర్వంబు గానఁబడదు।, వెడక రప్పంత యల్లి కల్లుదువో లేదో। మేలు నీదు
గర్వము పట్టఁజాలకుండెఁ।, జాలునింతటి నుంచైన సాలెపురుగ!।, బుద్ధి తెచ్చు
కొని నయాన బుజము లెగరఁ। వైచి కొనుటచాలించి గర్వంబు విడిచి। భద్రముగ
నుండు మిటియు నీబ్రతుకు చెరువు.

పిప్పర సోదరకవులు

ఉ. గిరగిరఁ ద్రిప్ప మోఁగెడిఁ బకీరుకరమ్మున నొక్కయంతఁ, మా
'కిరకిర' బాలురఁ దనుపఁ గీల్కొనుభంగియె మాన్యమైనచోఁ
బరపరలాడుచుఁ గవితఁ బాడె దడాబిడిగా నటంచుఁ బా
మరులు నుతించుపూనికయు మాన్యతఁ గాంచుఁగదే మహేశ్వరీ!

మ. స్వరవర్జ్యత్వమెఱుంగకే పొరిఁబొరిఁ సంగీతముల్ వాడి యె
వ్వరు మెప్పింతురు! గాయకోత్తములు 'పహ్వా' నాఁగ; నట్లే పర
స్వరసందర్భము శ్రోతఁ బేయుతయు సాశబ్దాంబు లే కెట్లులో
విరచింపఁ గవితల్ శ్రోయోయుగళికిఁ విందుల్ ప్రసాదించునే!

చ. "పదనిస, సానిదానిపస, పస్పసరీసరి, గామగారిసా,
సదగద, నీరిసారి, దరిసా, గరిసా, నిరిసా, రిసా, రిసా,
గదగద, పాదపాద, సదగా, పదగా, నిదగా, దగా, దగా,"
యిది యొక గానమేని యెడియేనిఁ గవిత్వ మగుఁ బహేశ్వరీ!

ఉ. "చేసిన దోసముల్ బయలుసేయఁగ నెంతువె! దుష్కవిత్వవి
న్యాసము పైటఁబెట్టుటకునై గమకించెదవేల" యంచు దే
వాసురయుద్ధముల్ గెలిచినట్టిఁడు పండితరాజుచేత నీ
వీసడిలంగఁజేసి మము నెందుకు దూర్చెద విందు శాంకరీ!

ఉ. ఎంచి పురాదులైన పదునెన్మిది వర్ణ్యములంగుతించి వ
ర్ణించి కథానుగుణ్యముగ నించి రచించియె యుంచి రంచుఁ బ్ర
శ్నించినచో సదుత్తరము చెప్పుటకుఁ దగవైనయుక్తి దో
పించి యనంతరమ్మ నడిపించుమి యీకృతి కో మహేశ్వరీ!

చ. కవివరులెల్ల మేలనఁగ గ్రంథములఁ రచియించి కప్రపుం
జవుల జగమ్మ్ర మించెడి ప్రశంస ఘటించియు నేఁడు కొప్రపుం
గవులకతమ్మునఁ రసము గన్పడకుండెడి దిక్కుమాలు కా
కవితకు మమ్మ్రఁ బాలుపడఁగా నొనరించెద మాలచ్చివమా!

చ. గడియకు మూఁడువందలఁట! గంటకు డెబ్బదివందలంట! త
ప్పుడుకవనమ్మ్ర చెప్పుటకుఁ బూనినవారిని బట్టఁజేసి యె
ప్పుడు సరసాశుసత్కవనముఁ బచరించు మదీయవక్త్రికుఁ
"బడబడ" మోఁగు "తాషమరపా" నొనరించెదవమ్మ? యీశ్వరీ!

ఉ. వృత్తవిశేషముల్ చెడి వివేకము పాకముదప్పి సద్గుణా
యత్తతఁ దక్కి శయ్యా యొకఁ డంతగ బొంతగ సంగ్రహించి యే
పాత్తును రోయకే పలుపు పోకడ చేరిపి మాదుకైత ను
న్మత్తతమైఁ జరించు కసుమాలగఁ జేసెదె మాలదైవమా!

చ. తొరతొర గ్రామనామములు తొంబదియో పదియో సహస్రమో
పరపర గ్రుక్కతిప్పకయె వాగెడి విప్రవినోదివైఖరిన్
జరచర నోరు జార్చు టది సత్కవిధర్మము గాదటంచు నీ
వెఱిఁగియు దానికై మనము నేటికిఁ గొల్వైదవమ్మ శాంకరీ!

ఉ. అక్కట! నీరసాశువున నందముఁ జందము లేక యెట్టులో
గుర్రిక్కలు మిగింపుచున్ వెడఁగుగొల్లల సుద్దుల నెఁతపాడినన్
దక్కునె 'కైత' యన్ పదవి దానికి? "గాడిద గంపెఁడూఁక దాఁ
బొక్కిన నేమి లాభమగు" బొంకక తెల్పఁగదమ్మ శాంకరీ!

ఉ. అబ్బెస మేల నేయవలె నంబరొ! తంబుర యొంటికంటి త
బ్బిబ్బు మృదంగ మిద్వయమె వేషముపట్టున లోటు గాని యా
బొబ్బిలిపాటగాండ్ర తలఁపుం గొలుపంగల పాడుకైతమున్
సిబ్బితి గల్గి పండితులచే నుతిగాంచెడి కోర్కె యున్నచోన్.

చ. కవితయుఁగాని సంతతియుఁగాని జనించిన యుత్తరక్షణం
బవిసి నశించెనేని ఫలమబ్బునె? గర్భభరమ్ముడక్క నా
యువు లవమేని లేనిసుతు లొక్క సహస్రము నొప్పపాటులో
శివ! శివ! పుట్ట నేమియగుఁ జెప్పఁగదమ్మ, మదంబ! శాంకరీ!

ఉ. 'అశుకవిత్వమందు రస మారయరా'దని యప్ప నెప్పె, నో
యీళకుటుంబినీ! జననమే లిఖియించిన బంతికిం దనే
నాశముఁగూడ వ్రాయు టది నల్వకు సమ్మత మౌనుగాక, గ
ర్భాశయమే స్రవించుటకు నక్కట! దీనికి భేదముండునే?

ఉ. "మారుని గేరఁజాలు సుకుమారుఁడు, కన్నులు చేరఁడేసి, బం
గారము మే" నటంచు మృతి గాంచిన బాలున కేడ్చుభంగి వి
స్తారరసమ్ముగల్గుటయు సంభవ మందెడుఁగాక, నిల్వఁగా
నేరని కొప్పిపాశుకవి నేరపు లేటికి మాకు, శాంకరీ!

చ. పలుకుల కల్కినేర్పిన సుభాషితముల్ జతఁజేసి కచ్చపిట్
బలుకఁగఁజేయ దానికి మపశ్రితిగా శ్రుతివిందునేయుచుఁ
గలకలలాడు కంకణవికస్వరసుస్వర మట్లులుండు మా
పలుకు లొనర్చెదే యినుపబాడిగ బండిరపంబు లీశ్వరీ!

చ. కలుషితమైన నీర్ దురుసుగాఁ బ్రవహించెడునట్లె తప్పుఁగై
తలు దొరలుఁ దడాబిడిగఁ; దజ్ఞుల కెట్లు రుచింపనో, శర
ల్లలితకలావిలాసవిమలమ్ములు సత్కమలంబులో, రస
జ్ఞులకు రుచించునట్టిది యగుఁ హిత మాకుకవిత్వ మేరికిఁ.

‡ (తలకుఁ దగని వార్తలు)

మ. కవితాతత్త్వరహస్యవేత్తృతకునై కష్టించునుత్కృష్టు లి
ప్పవివేకుల్ కులగోత్రనిందకులు వేదాచారపారంపరీ
చవపహ్నుల్ సకలాన్నభోక్తలు సమస్తస్త్రీకుటుంబుల్ మహా
సువివేకుల్ విపరీత మీ తెలివి విజ్ఞుల్ రోయ కెట్లుందుగో!

ఉ. దుర్మతముల్ కడుం బ్రిబలి తొందర గొల్పెదుపట్ల ధర్మపుఁ
మర్మ మెఱుంగునార్యు లవి మాపినయట్లె కవిత్వతత్త్వవి
త్కర్మఠు లాఁగఁగా వలెఁ గుకావ్యము; తాపృశధర్మ కార్యమే
కర్మమెఱుంగఁజాలని యకర్మపరుల్ నిరసింప నేమగున్?

---

‡ (మే 10 వ తేది 1913 వ సం॥ కృష్ణాపత్రికనుండి)

చరణాయుధ ప్రశంస

ఒక భాషాభిమాని

ఈ పోట్లాటకు అంతంలేకుండా ఉన్నది. ఈ కవులు కోళ్ళనుగూడా మించి పోయినారు. తురుష్కయుద్ధమైనా ముగిసేటట్లున్నది కాని యీ కవుల కలహ మెప్పు డారంభమైనదో దానికి నిసుగు విరామము లేకుండా ఉన్నది. అంత కంతకు కత్తులు పరిబలుతున్నాయి. ఇరుపక్షములచుట్టు గ్రామసింహాలుచేరి గర్జనము మొదలు పెట్టినాయి. ఈ పోట్లాటల నాపించే పరిభు వెవడు కనపడడు. వీటి విషయమై ఆంధ్రపత్రికలు జాబులు ప్రకటించకూడదని దొరతనము వారొక చట్టంచేస్తే బాగుండును కవులకే బుద్ధిలేనప్పుడు నావంటివా రేమి చేయగలరు?

ఈ. జన్నము లాఁగి పోయెనో! యశస్వుల సత్కీర్తు లాఁగిపోయెనో!
అన్నము మూల మాదిగల దండఱకుం బ్రియమై తనర్చెనో!
దున్నల కాలు భార్య లయి తోసము వండెనో! పోషిత శిష్టసం
పన్నగృహస్థపుత్రికరపంకజ మంటెనో! వీరియూర్పులఁ.

ఊ. ఐనది కాదు, కాని దగునం, చది దేశము సుద్ధరించు నం
చేనరమాత్రులో గిలుకు నేవపు వాగ్రీతల కూఁతమై యశో
ధీనులఁ బూర్వపండితగతి స్మృతిఁ జొన్పెడి జ్ఞానులఁ మహా
ధీనిధులఁ వృథా దెగడు తెల్వ్యాలవిల్వాల నెంచ నేటికిఁ?

(మే 15 వ తేదీ 1913 వ సం॥ సుదర్శనీ పత్రికనుండి)

కవుల కలహాములు

గతవారపు కృష్ణా పత్రికలో కవుల కలహాములను గూర్చి విచిత్ర చిత్ర వళిలో నొక చిత్రము ముద్రింపఁబడినది. అందు రెండుతలల కోళ్లు రెండు ముఖా ముఖిగా నిలుపఁబడి యుద్ధము చేయుచున్నటులను ఇరు పక్కలను శునకములు అఱచుచున్నట్లును జిత్రింపఁ బడియున్నది. ఇది చూచుటకు మిగుల నచ్చెరువు గానే కన్పట్టుచున్నది. గాని కొంచెము దీర్ఘదృష్టితోఁ జూడఁగా మిక్కిలి జుగుప్సాకరముగఁ బర్యవసించు చున్నదని తెలుపుటకుఁ జింతిల్లుచున్నారము. ఈ జంటతలల కోళ్లరూపముతో నున్న కవులెవరో యెల్లరును జెప్పకయే తెలిసి కొనఁగలరు...ఇంతకాలముసుండి వీరిట్లు వాదోపవాదములు చేసుకొనుచుండఁగా నింతవఱ కెవరి కేమి యనర్థము కలిగినదో చెప్పఁగలరా? వైదిక నియోగి కక్షలు పెరుగు చున్నవందురా? ఆపాప మిందుమూలమునఁ బండలేదు. అది యిది వఱకే పండి బ్రిద్దలయినది... ఈ తారతమ్యచర్చ ప్రతివిషయములోనను గలుగు చుండును..."నిరంకుశాఃకవయ" అనునట్లు వారిలో వారు చర్చచేసుకొనుచుం డఁగా నడుమవారు వారిని గోళ్ళతోడను గుక్కలతోడను బోల్పఁజూచుట యనాలోచితము... కోళ్లు, కుక్కలు మొదలగు నీచోపమలచే వారిని బ్రిజారంగ మునఁ బడవేయుటకంటెఁ గొదమసింగములఁగానో మదగజములఁగానో ప్రదర్శిం చినచో సత్యమైన యర్హామయిన గౌరవమయిన ప్రదర్శనమయి యుండును... మఱియు వీరిట్లు నీచోపమలచేఁ జిత్రరూపమునఁ బ్రదర్శించుటయే కాక దాని వ్యాఖ్యానములో "ఈకవులకు బుద్ధిలేదు" ఇత్యాది పరమతృణీకారనీచ వాక్య ములచేఁగూడ సంభావించిరి,

తే. గీ. జననమరణాల లీస్టు విస్తరమొనర్ప
నవతరించిన యయ్యలే యగుదురొక్కొ!
పండితులటన్న గవులన్న బార్శ్వులన్న
బత్రికలు వ్రాయువార్శత లప్పగిదిగాక.

తే. గీ బుద్ధిలేదటె? కవ్వలకు; బుద్ధి గల్గు
వార లిక నెవ్వరో! కులాచారములకు
సున్న చుట్టెడి మేటిసంపన్న లొక్కొ?
వీరలు నిగర్వులష? గర్వ లేరు? జనని!

చ కవికలహాపరిచారములు కట్టిడులన్ గరఁగింప లేవు కో
ళ్లవుదురు వారికిన్ సుకవు; లన్యులు కొందఱు కుక్కలౌదు; రీ
యవినయమున్ సహింపనిగుణాఢ్యుల కీలిఖియించు పార్శ్వు లే
మవుదురొ? నీ వెఱుంగని రహస్యములుం గలవే? మహేశ్వరీ!

(1913 వ సం॥ ర ం॥ జూన్ నెల 15 వ తేదీ సుదర్శనీపత్రికనుండి)

ఇప్పుడు వివాద పడుచున్న కవియుగ్మములను గూర్చి కృష్ణాపత్రికలోఁ గొల్లుగను గుక్కలుగను పరమనీచోపమగాఁ బ్రస్తుతించఁగా వర్తమానకవులలో గౌరవనీయులయి యున్నవారి నింత నీచపరుచుట చాలజుగుప్సాకరముగ నున్న దని మేము వ్రాసినది పురస్కరించుకొని "కవులు కలహించ వలెనఁట" యను వ్యాసమొకటి సువర్ణలేఖ, యొక చదువరిచేఁ బ్రకటించెను ... అంత కంటెను అధికులు చర్చించుకొనుచుండుటేని వారి ప్రశంసయే యెత్తుకొనము. ఎందుచేత, వారి వివాదము తీర్చుటకు మనమెంత మన బ్రతుకెంత యనెడు స్వసామర్థ్య దౌర్బల్యమునుబట్టి మనతోడ్పడను మనము పోవుదుము. టర్కీ బాల్కను రాష్ట్రముల మహాప్రవిదారణము సంధిచేయ బ్రిటిషుప్రభుత్వము వంటివారికే యశక్యత గలదుగాని, యలపుంచిలి పాపయ్యిటర్లు వీమి చేయఁగలరు. ... ప్రస్తావనకవు లేతన్మాత్రులుగారు, కల షెట్లు చేతఁబట్టవలెనో తెలియని "చదువరి" పరిష్కృత్యస్మదృశు లందఱును వంక దొరకఁగదాయని యెద్దియేని యనిష్టకారణమున వారిని దోఁచిన ట్లెల్ల నీచపఱచుట కధికారము లేదు...చమత్కారముగా యుక్తిపరియుక్తికముగా వాదములు చేయుచున్నారు సొంపుచెడి నట్లు మధ్యస్థులకుఁ దోఁచుటలేదు ఇష్టములేనివారు వారి వాదములను బ్రకటించక

గీ. కోడిగుర్రిడ్డంత యన్నమ్మ గొసరె నొకఁడు
నిమ్మకాయంత గోరె సత్సమ్మతుండు
వేఱొకఁడు; దీనఁ గలసువివేక మజ్ఞి
లెఱుఁగ రది విజ్ఞులకుఁగాక యెట్లు తెలియు?

మ. ఉపమాకల్పనఁ బట్టి కాల్పనికునం దూహింపఁగా వచ్చు ని
ష్కపుసౌభాగ్యము లెన్నియేని; యది యజ్ఞ గ్రాహ్య మెట్లౌ? వృథా
కుపితుల్ తోఁచినయట్ల గిల్కుదుర సంకోచింప రల్లంత న
య్యపలాపంబు సదోవిగర్హితముగా నడ్డెంతు రజ్ఞత్వముఁ.

ఉ. అజ్ఞులవ్రాతలే ప్రకటనార్హము లౌనఁట? తాళ్యముల్ మహా
విజ్ఞుల వ్రాత లౌనఁట! వివేకులు కోళ్లఁట, కుక్కలంట! ధ
ర్మజ్ఞత మేలుమే, లిదియు బ్రహ్మసమాజమతప్రపత్తి స
ర్వజ్ఞతయొక్కొ! యన్యమతవర్తుల కంబరొ! యింత జ్ఞానమే.

పోవచ్చును...వీరికి నిజముగాఁ గవులు కలహించి పాడయి పోవుచున్నారని పరితాపమా, లేక వారిలో నెవ్వరియందేని యనిష్టకారణమున నేదేని వంకఁబెట్టి యేవో వెలితి "రిమార్కు"లు చేసి తద్వారమున నయినఁ దమయనిష్టమును దీర్చుకొంద మను దురుద్దేశమా?...తొలుత రామకృష్ణకవులు తమకీశ్వర వేరులన్న మాట వినగానే తిరుపతి వెంకటేశ్వరులు 'గుర్రిడ్డువచ్చి పిల్లను వెక్కిరించినందుకై' కంటగించుకొని కొంచె ముద్ఘోషణము చేసిరి. ఇట్లె గుంటూరి శతావధానములోఁ గొప్పరపుకవి గారికిఁ దమ రంగస్థలములోఁ దమతో సముఁడన్న సిద్ధాంతముమీఁద సహాసనమీయఁగా నట్లు వలదనిరి. లోక సామాన్యమర్యాదకై మీరెట్టి యాసనమిచ్చినను మాయభ్యంతరము లేదు గాని, పరిత్యేకించి మాతో సముఁడన్న సిద్ధాంతముపై యాసనమిచ్చిన మే మంగీకరించ మనిరి.

ఇందు దప్పేమియున్నది? సన్యసించి తపమాచరించుకొనువారినైనను నీవు కొలఁది వాఁడవందుమేని యాతఁ డూరకోఁడే! అట్టియెడ మానుషము విడనాడని లౌకికకవిమాత్రులు స్వగౌరవన్యూనతాపరాభవము నెట్లు సహించఁగలరు.... కాఁబట్టి సర్వవిషములను ఏపంకనో తమ యనిష్టమును దీర్చుకొందమను దురుద్దేశమే యీ పరితాపమునకుఁ గారణమని ఘంటాపథముగాఁ జెప్పవచ్చును... ఈ హృదయకల్మషముల కొక్క పరిబలదృష్టాంత మిచ్చుచున్నాము.

పీ. అమ్మ యెంతటిధన్యురాలో యీబిడరజస్వలయయ్య మొగియడిప్పటికిఁబెండ్లి
కితనియోగ్యత సెన్న సెపనిశక్యము పెండ్లియాడె నల్వదియేండ్లయాఁడుఁబడుచు
నాపెసంస్కరణపరాయణత్వము మిన్నయాఁ బుత్రవతి పెండ్లియాడె విధన
ఆతఁడిందఱికన్న నధికుఁ; డేమన జందెమును దీంచె బాలుఁడైనను దెగించి

తే గీ. ఇట్లు ధర్మేతరములనే యెపుడు వినుతి
సల్పు పత్రిక లెక్కడ! సహజధర్మ
బద్ధ బుద్ధికిఁగాని కన్పడని సత్య
మనెడి పరమార్థ మెక్కడ! యఖిలజనని!

చిత్తగించుఁడు... నిన్నటి సువర్ణ లేఖలో... "ఓర్వలేక తగవులాడు కవులను జుట్టుజుట్టు ముడిపెట్టి ఇనుపగొలుసులువేసి లాగుచున్నారండో! శ్రీరామరామ" యనునొక సందర్భములేని యపలాపమును వ్రాయించినారు... 'కవులను' ప్రత్యేకించి నిర్దేశమేల చేయబడెను? కవులనే కాని, యోర్వలేనిగుణము గల యితరుల నెవ్వరిని శిక్షింపరా యేమి?... లెడుబీటరు దొరగారు చెప్పినట్లు కామము చీర్చుకొనుటకు అకృత్య మెంత యుపయోగమో క్రోధము దీర్చుకొనుట కిదియు నంతియ యుపయోగము. ఈ యమపటవర్ణనము విధాయకమే గనుక ఓర్వలేక తగవులాడు కవుల నొక్కరినే కాక యాగణములోని వారి నందఱినుగూడ నా లోకమునఁ బ్రతివధచేయుట తప్పనిసరి యని తెలియఁజేయుచున్నాము. కలహించుఁగూడ దను వీరి సిద్ధాంతమే సర్వదా ఆచరణీయమగునేనియు, నట్టివారి నెల్ల నేకోళ్ళుగనో యేకుక్కలుగనో చిత్రించవలసియుండునేనియు నిప్పటివఱి కనేకవిషయములలోఁ గలహించుచు వచ్చిన కవులు, విమర్శకులు, పత్రికాధిపతులు, పండితులు, సంఘసంస్కర్తలు, పూర్వాచారపరాయణులు మున్నగు మహామహుల నందఱి నీవినమునఁ గోళ్ళు, కుక్కలు, పిల్లులు, పందులు, గాడిదెలుగాఁ గూడ వరుసగాఁ జిత్రించి వారికి బుద్ధిగఱపుచుండవలెననియుఁ దెలియఁ జేయుచున్నాము. ముందు విఘ్నేశ్వరపూజగాఁ దొలినాఁటి కలహకవులయిన దండి కాళిదాసులను జెఱియొక కుక్కగను వారికిఁ దగవుదీర్చిన దేవినొక యాఁడుపందిగను జిత్రించి యని మొదలు మొన్నటివఱకుఁ దగవులాడిన శిష్ట కృష్ణమూర్తి, పిండిపోర్లు లక్ష్మణకవి, వెంకటరత్నశర్మగారు, వీరేశలింగం పంతులుగారు, వేదము వెంకటరాయశాస్త్రిగారు, కాశీభట్ల బ్రహ్మయ్యగారు,

సీ. ఘనుని బట్టుక నీచజనుఁ డేది వార్చిన నది శిరమ్మునఁ దాల్చునట్టి ఘనులు
నీచుని నీచత నిక్కమ్ముగాఁ దెల్పువారి వాక్కులు బుట్టువైచు ఘనులు
సత్యమ్ము నెఱిఁగియు శాంతులపోల్కి నొప్పరికించు పరిపాటి సురుఁగు ఘనులు
ఏదియో పోట్లాట నూఁదినఁ బత్రిక కబ్బ 'మేట' రటంచు నరయు ఘనులు

తే. గీ. పత్రికాధిపతిత్వంబుఁ బడసిరేని
దానివలనను గల్గెడిహాని జగతి
కెంత యని చెప్పఁగలము లోకైకజనని!
సత్య మడుగంటు నెగడు నసత్య మెందు.

కథా ప్రారంభము

వ॥ అంబా! దీనికేమి, పరికృతవృత్తాంత మ్మవధరింపుము.

(సూర్యోదయము)

మ. పరితస్సర్పదపారభాస్వరగవీపారంపరీనున్నతై
మిరభారుండు దివాకరుండు త్రిజగన్మిత్రుండు మందేహధి
క్కరణోద్యోగి జలింగె నార్యులు "కృతఘ్నఘ్నాయ దేవాయ" యం
చెరఁగఁ దస్కరకోటి కాలొక్కలఁది నెండేఁ బందలై పాఱఁగఁ.

చ. సరసిరుహోష్ణపాదములు సారెకు నుప్పరమందు నెందుఁ గొ
ప్పరపు శిరమ్ములందు నొగిఁ బార్శ్వికి ఘనాలయపంక్తి మీఁదుగా
ధరణికి డిగ్గి యెల్లెడలఁ దామయి యామెయి వారి శైత్యపుఁ
భర మఱఁజేయుచుఁ నెగడెఁ బండితపామరరంజకమ్మునై.

(కొప్పరపువాని కాలుద్రివ్వుట)

చ. దురుసుగ నుండె నుత్తరపుఖోరణి యుత్తరుఁగత్తరంబలెఁ
ద్వరపడి తిట్టి బందుగులదాపునఁ జూఱుట స్పష్ట మయ్యె నె

వడ్డాది సుబ్బారాయఁడుగారు, శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారు మున్నగువారి నందఱను వారివారి యర్హతకుఁ దగిన జంతువులతోఁబోల్చి చిత్రింతురుగాక అపూర్వోపనిషన్మతము వెలయింతురుగాక.

త్తటి నెటఁ జేయునట్టి * యవధానము నెత్తుట వీర్పలాయన
మిసిగు లని యెంతమూర్ఖునకుఁ జెప్పక చెప్పఁ దొడంగె నంబికా!

క. అలనూజిపీట శీర్షికా, కుళమున మటికొన్నిచోట్లఁ గోవిదు లెఱుఁగఁ
జలిపిన పరిత్యేకపుసభ, లలవా రెఱుఁగమియుఁ స్పష్ట మై కన్పట్టెఁ.

‡క. నసహాయుఁబుగ నవధా, నసభఁ బొనరించునట్టి నరుఁడె ఘనుఁడో తా
నసహాయుఁడు ఘనుఁడో యది, నుసుమలకుం దెలియుఁ నే ఘనులకుం దక్కఁ.

♦క. తెలుఁగట! మీసంబఁట! అది, నిలుపన్ పలెనంట! వీరు నేరుతురొకో
తెలుఁ, గౌరా! తెలుఁగనఁగాఁ, దెలగాల్ మాటాడు పచ్చి తెలుఁగేయగునో!

తే. గీ. బళిర! యీవార్తతెఱుఁగెల్లఁ "బాటిమీఁది
పందికొక్కులు బల" మన్న పగిదిదోఁచె
వీరికి జవా బొసంగుట విజ్ఞులొప్ప
రయిన సామాన్యలోకు లట్లనరుగాక.

క. అని యెంచి వారు పద్దెము, లను గిలుకఁ మేము వానిలక్షణమును నే
రనిపోల్కి †వచనమున జా, బును బంపితిమంబ! వారుపురపురఁబొక్కఁ.

---

* బ్రహ్మశ్రీ తిరుపతి వేంకటేశ్వర కవీశ్వరులకు.....

సీ॥ అష్టావధానంబు నాచరించెదనేని యద్దానిమించి నేయంగలేమె
శతఘంటకవనంబు సల్పఁబూనెదనేని యద్దానిమించిసేయంగలేమె...

‡ గీ॥ అన్యునిసహాయ మించుకయైనలేక, పద్యమవధానమందు జెప్పంగ
లేని, మీ మహాధారణాశక్తి.....

♦..... తెలుఁగు మీసంబు నిలుపంగ దివ్వుడింక. (20-8-11)

† మహారాజశ్రీ కొప్పరపు వెంకటసుబ్బారాయ కవిగారికి అయ్యా!
పద్యమయంబగు తమ యుత్తరమందినది, "మీపరుపు మాపుయాటపు జవాబు
నొసంగినవాఁడ నమ్మఁడీ" అని వ్రాయించినారు. ఏసందర్భమునం దేవిషయ
మునం దేరూపముగా మాయేమాట మీయేపరుపును మాపినదో యావిషయము
విపులముగా వ్రాయించినంగాని మీకుఁదగిన యుత్తరమిచ్చుటకు వీలులేదు.
కావున వెంటనే దయచేసి పైవిషయమును వ్రాయింతురుగాక.—

21—8—11

ఇట్లు, దివాకర్ల తిరుపతిశాస్త్రి.

క. 'పద్దెములు వ్రాసితిమి వి, ద్వద్దశ గూపెట్ట మనము పలుచనగా వా
రద్ది మిటు గొట్టి'రని లో, గుర్తిద్దుకొనం దొడఁగి రంట? కొప్రపుసాములే.

క. 'మను రామకృష్ణులకుఁ జ, క్కనిపద్దెమ్ములను వ్రాసి ఘనతనొసఁగి రి
య్యనువున మనలం జూచిరి,'యని లోలో వగచిరంట? యాతర్కింపుఁగవుల్.

క. అనుకొంటి మేము వీరికి, ననవద్యపుఘక్కి వచనమైనఁ వ్రాయం
జనద, యది గ్రామ్యశైలిం, బనుపడుటే యుక్తమనుచుఁ బదపడి జననీ.

క. కాని యటు మొదట యోజన, మానసమునఁ దవులకున్కి మటి యాఁటికిఁ
బూని లిఖియింప మైతిమి, దానికె యక్కువుల కెడఁద తబ్బిబ్బయ్యెఁ.

క. తగినంతగూఢగతి మే, మగుపఱచిన వీరికర్థ మగుఁ బట్లటు వా
యఁగ నర్థము తముఁగోరఁగ, నగరాజకుమారి ! వీరి నగరా? విజ్ఞుల్.

సీ. అవి యనఁడ్వాహమ్ములన, "మాకునిత్యమియ్యావియె కూర"కటన్న దెవరుజనని?
ఒక్కరో? యిర్వ్వురొక్కో? దేవులనుకేలి 'కెద్దు'లంచనుకొన్న దెవరు జనని?
"లవణం"బనిన నేదో యవలికిఁ జని తెచ్చి యెలమి వడ్డించిన దెవరు జనని?
సభ "నథాతో బ్రహ్మ"చదువ "నీతాత" లోనవుపర్సిసంగము నేసి దెవరుజనని?

గీ. వారిలో వారు గారొ కొప్రంపువారు
కాక యుండిన గీత మెక్కితిన వృత్త
మయ్యె వీరికి? నీలాటి యభముశుభము
నెఱుఁగని యమాయకులు మీసలెత్తనేల.

క. ఇది యిట్లు లుండె మాజా, బది వారికిఁ జేరె మరల నలవార్జాబ్ద
గుదురుచుకొను నీలోపలఁ, బొదలిన వేఱొకవిశేషముఁ వినుమంబా.

(మ॥ రా॥ రా॥ ఏకా రామయ్యపంతులుగారింట విందు)

ఉ. ఇంతకునున్నె విందనుచు నెల్లబుధుల్ విన రామయార్యుఁ డే
నంతసమానియో పిలిచేఁ జట్టున, నాఁడె నియోగివైదిక
స్వాంతము లెట్టిఁబొమ్మొఁ గొనసాగని యాసనచర్చకీమ్మ, ధీ
మంతుఁ డితండు మున్ననినమాటకు దాఁటక వచ్చి చెచ్చెరఁ.

ఉ. నేఁ డరుదెంతుమన్ననుడి నిక్కమొనర్పఁ డటంచుఁ బిల్చి మో
మోడిన తోర్పగన్పడఁగ నొయ్యన నయ్యనఘుండు వోయెఁ"బో
గూడదు కూడు" నంచు నొకకొందఱు దండడిఁ జర్చఁజేసి రా
పాడి గడింప 'కేగుటయె బా' గనె వెంకన నిర్వ్యళంకుఁడై.

ఉ. విం దనుకూలమై జరిగె వింతన లోప మొకింత లేద, యెం
దెందులకేని మంచి దని యెంచిరో యేమొ, మఱొక్కపంక్తి మా
కుం,దమవారి కందఱికుఁ గొండొకపంక్తియుఁ గాఁగ నేరుపా
టుం దగఁ జేసి రయ్యది కడుఁ సుఖ మిచ్చె ననేకభంగులఁ.

ఉ. పట్టురుమాల్ బుజమ్మ్రపయి బాలరవిప్రభ లీనఁ బంక్తికిఁ
రాట్టయి యగ్రపీఠమున రాజిలెఁ గొపర్దిపుసుబ్బరావు, బల్
దట్టులు మందపాటికులభన్యుఁడు లోనగువార లాతనిం
బట్టి కర్దిమమ్మ్రగా నతనిపంక్తి నెసంగి రభంగురస్థితిఁ.

తే. గీ. జరిగె నారీతి విందు పర్దిశ్రమగరిమ
భోజనానంతరమ్మ్రున నోజఁ గొంద
ఱేగుచెంచిరి వారు కోటీశశర్మ
శాస్త్రిముఖ్యులు పదపటిచర్య వినుము.

మ. చిఱుమామిళ్ళకులుండు యోగ్యుఁ డలలక్ష్మీపూర్వనారాయణుం
దురుకీర్తిస్థవిరుండు వచ్చెనట కుద్యోగిత్వమైతిర్దిఁ, ధురం
ధరులై తక్కినచుట్టలుఁ మఱియును దక్కుంగలా రొప్ప భా
స్వర మయ్యెఁ దగుపాటిగా సభ భవిష్యచ్చర్య సూచించుచుఁ

శా. ఏకారామయగారితమ్మ్రలఁట ! బీ,యే,బీ,యులై ప్లీడరీ
దాఁకఁ వచ్చినమేటియంట ! మఱి యీ భన్యుండు తాంబూలమున్
వీఁకఁ గొన్ని ఫలమ్మ్రలుం గొని సభఁ వీక్షించి తాఁ బంచె; నా
పోకల్ కొండొక వర్ణనీయము లనంబోలుంజుమీ శాంకరీ!

ఉ. మంచు భుజంగరాయనృపమూర్తికో, కొపర్దిపుటయ్యకో, ఫలం
బందఁగఁజేసి యీపిదప నన్యులు బందుల కిచ్చి మీఁద న
స్పందిలకీర్తి కంఘ్రిజనిభాస్వరుఁ డౌ నలమేటి కీయ నా
విం దతఁ డందకే కడు వివేకి మముఁ గరసంజ్ఞఁ జూపుడుఁ.

ఉ. రామయగారితమ్మ్రఁ డలరారెడియోగ్యతఁ బొల్చువాఁడు సు
శ్రీమహితుండు లక్ష్మీనరసింహ సమాఖ్యుఁడు మా కొసంగెఁ ద
ద్దీమహితత్వమేమి, మఱి తేఁకువయేమి మది న్నుతించుచుఁ
బ్రేమ ఫలమ్మ్ర వెంకన పరిగ్రహణం బొనరించెఁ గ్రన్ననఁ.

చ. తిరుపతి పుచ్చుకోక యొకతేఁకువ దాని ననాదరింపఁగాఁ
గరము మదిఁ దలంచి యటు కర్జమునఁ గుశలత్వమూనె, నం
తరమునఁ దత్ప్రదాత యది తా గ్రహియించె నొకింత చర్చయుఁ
సరసముగా నెసంగె నది సభ్య లెఱింగినదే మహేశ్వరీ!

ఉ. రామయగారికిఁ మతియు రామయతమ్ముఁడుగారికిఁ గడుఁ
ధీమహితత్వమందునను జేఁకువయందును గల్గువారకుఁ
మామదిఁ జర్చ సల్పుచుఁ గ్రమమ్మగ వచ్చినతోఁవ నింటి కే
మేమియొ చెప్పికొంచుఁ దగ నేగితి మానిసి వోయె సీగతిఁ.

చ వెలవెలవోయెఁ జుక్కలు వివేకవిహీనులమోములట్ల ని
ర్మలసలిలాశయంబులు పరిమాద మెఱుంగని వారి మానసం
బులబలెఁ దెల్వి మీఱె ఘనపుణ్యులు వైదికులు న్నియోగులుఁ
గలిసి యొసంగునర్ఘ్యములు గైకొనుచుండె దివాకరుం డొగిఁ.

మ. అది వర్షర్తువుగాన మేఘపటలం బావంత దన్నప్పఁ గో
విదమాన్యుండు దివాకరుండు తనగోవిస్ఫూర్తిచే జ్ఞానిదు
ర్మదముంబోలె నపాకరించి నుదినప్రఖ్యాతి యవ్యోళకుఁ
గదియఁ బెల్లఁదొడంగెఁ గాకవితతుల్ ప్రాసార్థ మట్టాడఁగఁ.

క. తరువాతఁ దనదు సొమ్మగు, "గుఱుతరలీల" యనుపదముఁగొని పద్యంబుఁ
బురపుర లిఖించి మీసము, స్మరియించుచుఁ గొప్పరంపుచతురుఁడు పెలుచఁ.

ఉ. * పత్రిక నంపి యప్పుడును బద్యము ప్రాయక యుత్తరించు మా
పత్రికఁజూచి "వీర్మనకుఁ బద్దెము ప్రాయమిఁ జూడ,'నేటి కీ
యాత్రిము మీరు మాకుఁ గవులేయని తోఁపరు మీరు తిట్టినన్
శత్రిత మాకుఁ బుట్ట'దను చందముగా" మదిలోఁ దలంచుమఁ.

---

* మహారాజశ్రీ తిరుపతివేంకటకవులకు.....చ॥ గుఱుతరలీలరేపె సభ
యూర్పుగ నుంటిమి గాని, భానువా। సరమున దక్క రారెవరు...ఆశుకవిత్వశతావ
ధానముల్ । విరచనసేయరావలయు, వెంటనె, మేమవి యాచరించి ధీ। వరసభ
మీపరితిజ్ఞ దెలుపం గలమీసము దీయఁజేతుము..."

గుంటూరు,
22-8-11.

ఇట్లు,
కొప్పరపు వెంకటసుబ్బారాయశర్మ, శతావధాని.

క. పదపడి*పదనమె వాగ్రియుచుఁ, దుదిదనుకం బత్రికలకుఁ దొడగెఁ'సుకవుల్
పదుగురుగల సభ'యన న, ప్పెడలోరాయివడి వ్రాఁత లెల్లఁ సురిఁగెఁ

క. ♦తటిమితటిమి మునుమా కు, త్తరములు లిఖియించు నతని తత్తఱమాపై
విఱిగి సురిఁగి కరిగెనో? యఁ, త్తరమే పచ్చటకు మిగులఁదడవై పోయెఁ.

గుంటూరు, 23—8—11.

* మహారాజశ్రీ కొప్పరపు వెంటసుబ్బరాయశర్మగారికి. అయ్యా... మీసపుఁ బద్యమున కర్థ మేకారణముననో మీకుఁ దెలియలేదనుకొనియెదను... తెలియఁడేని పెద్దలనడుగుఁడు... (4) ఈపరిజ్ఞ పరిస్తుతవిషయము కాకపోయి నను మీయంతట మీరు పురస్కరించుకొని వివాదకుం దిగుటచే నయ్యది యిం తటినుండి మీయెడలఁగూడ నిర్వహించుట కంగీకరింపక తప్పినదికాదు... (9) మీరు మాకుఁ దెలిసిన యంశములలో నేకదేశపరిష్టులు మాత్రమే యయినను మీకోరికంబట్టి మీసభకు రా నుద్యోగింతుమే యనుకొనుఁడు రేపిక నొక రాంధ్ర భాషైక దేశమగు గ్రామ్యభాషయందుఁగాని నిర్యతిగణపారిసస్వరశబ్దరసాభాస కవిమార్గమునఁగాని యన్యత్రఁగాని మమ్మ జయింపుఁడని కాలుద్రవ్వినచో మాగర్హాచారమందుకు నొడఁబడవలసినదేనా! అందులకుఁ బ్రాజ్ఞులు సమ్మ తింపవలసినదేనా! మాకుఁగల శక్తులలో నేకైక దేశమున నంతో యింతో యెంతో యెఱిఁగినవారెల్ల మమ్మెదిరింపఁ దగువారేనా! శాంతం పాపం... (12) ఈ వ్రాతవలనఁ దెలుఁగుసేని మీకు వదలితిమని యనుకొనకుఁడు..."

గుంటూరు. 27-8-11.

♦మ॥ రా॥ రా॥ కొప్పరపు వెంకటసుబ్బరాయ శర్మగారికి, అయ్యా, (1) జరూరు "అని 25 వ తేదీని మేము వ్రాసిన యుత్తరమునకు 27 వ తేదీ 11 గంటలకు మీ రిచ్చిన జవాబు అందినది...౧. సభ ముందు మీరే చేయ వలెను. ముం దుత్తరము వ్రాసి యవధానాశుకవిత్వములకై కాలుద్రవ్వినవారు మీరుకాని మేము కాము...౨' మా విషయమై మీరును మీ విషయమై మేమును సవధానపు టేర్పాటులు చేసికోవలసినదేకాని యయ్యవి సభ్య లేర్పఱుపఁదగినవి కావు. ఉభయులచే నేర్పఱిచికొనఁబడిన సభ్యులు న్యాయాన్యాయములును రసా రసములును దారతమ్యములును విచారింపఁదగినవారు మాత్రమే. ౫. ఈ విష యముల కంగీకరించుచు మీరు సభ సమకూర్పుఁడు, లేదా మేము సమకూర్చె

క. లలి "బాజాసంవడి మం, గళ సూత్రిము మఱిచినట్లు" గా సభకై ముగి
గిలికిన రవివాసర మా, వలికిక జని వచ్చె సోమవాసర మంతక.

చ. సభయగునన్న యాదినము సందడిగా జను లేగుదేర రా
సభమయి పోయె నెచ్చెల్యాడల సంచుల గొందుల పంటపూటియిం
డ్ల భరముగా జనుల్ విడిసి "డాబులు డాబిరి యేలనేయరో
సభ" యని కొపర్తిపుంగవుల సారెకుఁ గేరఁ దొడంగి రంచికా!

సీ. పుట్టదిట్టము లేదుపో? నిల్చు చెట్లు కొప్పరమంచుఁ బలుమాఱు వలుకువారు
తన్నుఁగట్టలబల్మి తనయున్నతిని నిల్పు నెంతదన్కనటంచు నెంచువారు
తన్నానుబండలే తన్ను వంచననేయు నవసరంబైనప్పు డనెడువారు
నేల విడిచి సాము లేలూకో? యొకచోట నంతలోనే యుండకనెడివారు

తే. గీ. వింధ్యగర్వం బగస్త్యునవంధ్యమహిమ
మగ్గడించి యిసీ! యని యొఱలువారు
హంసకాకచరిత్రి మిష్టందఱికును
స్మృతికిఁ దగిలె నటంచు వచించువారు.

దము...లా. జరూరని వ్రాసినను నెనుకటివలెనే ఆలస్యముచేయక లేఖ సూర్యోదయమునకుఁ దప్పక జవాబు పంపవలెను.

ఇట్లు
దివాకర్ల తిరుపతిశాస్త్రి.

ఉదయం 8 గంటలకు 28-8-11, గుంటూరు.

అయ్యా! ఈ దినమున సభ తప్పక జరుగునను మీ ప్రకటనను బురస్కరించుకొని యనేకులనేక గ్రామములనుండి వచ్చి నిరీక్షించుచున్నారు. వారిని వృథాశుల నొనరించుట యుచితముకాదు కావున నవధాన సభావిషయ మేమయిన దియుఁ బ్రకటించి వారి సందియము తీర్పుఁడు. మా యుత్తరమునకుఁ బ్రత్యుత్తరము రాకుండగనే మేము ప్రకటింపుట యుక్తము కాదుగదా?

ఇట్లు
దివాకర్ల తిరుపతిశాస్త్రి.

మ. ఒకచేఁ జైలిగ నొక్కచేఁ వడిగ నోహో! యంచుఁ గవ్యగ్నిణీ
పరికరం బెంచఁగ నంచ యేఁగె, నటు "రారా"మ్మన్న కాకంబు ము
న్నొకతీ, రాపయినొక్కతీరు, పయినెనో తీరుచై డస్సి, నూ
టొకయానమ్మలు చూపి కాదె శరణం బొందెఁ మరాళపర్భుఁ.

క. అని పూర్వగాథలెన్నుచు, మనమునఁ దమపడిన శ్రమకు మతిమతి విసువుం
గనుచుఁ దిరిగిపోనెంచుచుఁ, బునఃపునర్యోజనలకు బుద్ధి ఛొనుపుచుఁ.

ఆ. వె. కొండవీటిసామిదండ నుండెడిలేడి
కొండ యేనికూఁతు గుఱ్ఱమునకుఁ
దఱుచు భయముచెంది దండంబులీడునో య
ద్దానితోడఁబెనఁగు తలఁపు గొనునో!

తే. గీ. సింహగమనంబు నేర్వంగఁ జిన్నిలేడి
కెన్నిజన్మము లెత్తిన యేని గలదె!
పాల్యపాలకభావసంబంధ ముడుపఁ
దలఁచు టది యెంతయేనియుఁ దప్పిడంబు.

ఉ. తనపాదములు మనమ్మున, నయము మనమ్మ సల్పినప్పటికిఁ దాఁ
గనికరము కడము గని చా, నిని మూర్ఖుఁగ జూడకున్న నేరము హరిదొ.

ఉ. హరికిఁ హరిణమునకు సం, గర మది హాస్యాస్పదంబు గాదనువా రుం
డరు దానికేమి హరిణము, కరి నెదురుటె యంద మెట్లు ఘటియించునటుల్.

ఉ. రంకువు శిఖ్రిగామియని రాజులు పట్టపుటేన్గు వీడి గా
జ్యాంకము గాఁగఁ గైకొనిరె యక్కట! యేనుఁగుతోడఁ బోర నా
జింకకు శక్తియున్నదె? ప్రసిద్ధికిపై "యెదిరింపు" మంచు నే
కొంకును లేనివారు పురికొల్పినమాత్రిన యేమిలాభమో!

చ. అరుల కభేద్యమైన చతురంగబలమ్ములు గల్గు నేనితో
గొతియలగొల్ల మేఁ డెదురుకోలు ఘటింపఁగ నెంచి "మీరలుఁ
గొతియలతోనె రం"డనుచుఁ గోరిన "సీ" యని రోసి, దానికే
"సరి"యని సిద్ధపడ్డ వెడజాబుపరాబుల డాబు లేటికో.

ఉ. ఇచ్చి వరమ్ము గైకొనరె యెల్లసురారులకు న్నిలింపు; లా
సచ్చరితుల్ మహామహు లసన్మదహారులతోనిఁ బట్టి వా

రిచ్చినమెచ్చు లాగికొనుటేమి యపూర్వము! మెచ్చినంత నే
హెచ్చును దగ్గునట్ల వలవదే? తలదాఁటినపోక లొప్పునే.

ఖా. దేవబ్రాహ్మణవృత్తుల విడిచి వర్తింప న్నియోగించి భూ
దేవుల్ వీడుదు రాలపోతు నది భూదేవాజ్ఞకుం దక్కి దు
ర్భావం బౌతటి నూరకుండరుగదా, పైవచ్చుచో నెవ్వరిం
గావఁజూతురె? కావలం బడఁపరే? కాల్దివ్వఁగా నిత్తురే.

ఊ. చెక్కిలినొక్కుచు జనులు చేఁపఁగ ముద్దిడుకొంచుఁ బేర్మిమై
నక్కునఁ జేర్చికొన్న సమయమ్మున బాలుఁడు పాలు గోలుచు
ముక్కు 'కటుక్కున' గొఱుక ముద్దదియెల్లను మూలఁబట్ట"నా
యక్క! ఇదేమిరోరిచెడుగా" యనదోసమె? దాన రోసమే.

చ. విత్తతరపరిబంధముల విశ్వజనీనములఁ రచించి కీ
రితి జగమెల్ల మించుచుఁ జరించెడి తిక్కనసోమయాజుల్
మతిచెడి కొపర్తిపుంగవుల మాయకవిత్వముతోడఁ బోరికిఁ
గుతుకము పూనినా రని జనుల్ విని నవ్వుదు రేమొగమ్మునఁ.

ఊ. అల్లిక కేమి సాలెపురు వల్లదె? 'హరి' ప్పని యూఁదునంతలోఁ
బొల్లగునల్లికల్ సరిగ బుద్బుదముల్ గద! దీని కేసుద్మ
ల్లజుచిత్తమేనియు యథార్థముగా ముదమందునే? యెటో
యల్లిన దేల కాచనఁగ నం 'చదిమే' లను టొక్క మెచ్చొకో.

ఊ. మంగలివాని యద్దము క్రమమ్మున మున్నరచించినట్టివే
ముంగలి కీడ్చి పాత్రమును బొల్పుగ నప్పఁగఁజెప్పశిష్యుపో
ల్కిం గడు ధాటిగాఁ జదివి కేవల మెక్కడొ యొక్క టొక్క టో
జం గయితంబు సెప్పుట యశస్కరమే, సుకవీంద్ర నుత్యమే?

ఊ. విపర్వినోదిసంచి నెటు వేఱొక వస్తువు లుండు నట్లులే
కొప్రపువారు సంచి నిడుకొందురు వర్ణన లన్ని చేసి, యా
శు పర్యాకృతిఁ రచించి రని శుద్ధు లమాయికు లందు ర్మముఁ
సుపర్థితుల్ గర్హింతు రిది చూచిరి పట్టి రచేకు లెల్లెడఁ.

ఊ. గుట్టిది పైటఁజెట్టుటకుఁ గొందఱెఱింగియు సంశయింతు రీ
చెట్టి నడంపకున్న నెటు చేటు దొలంగు? మహాకవిత్వ వి

ధట్టసుధాసధామకవితానవతామరసాననావచఃపట్టణవైభవపరిఢిత బంధురసౌధవిలాసలక్ష్మికిఁ.

ఉ. జీవనమూడె మాకని వచింతురుగా కొకకొంద ఱట్టి వా
రేవగవైన జీవనము నీపయిఁ జేతురుగాక, కైత యే
కావలెనే? మఱొక్కగతి గానఁగరాదె? యమాయికాత్ములఁ
జీవికకై జగం బపహసించునటుల్ గికురింపఁ జెల్లునే.

చ. ఇటులొక కొంతమంది కడు నెల్లిదపుంగతి దోఁపనాడ న
ప్పటుమతు లాడుపల్కఁ లలపక్షమువారు సహింప "కేల యీ
కటువులు? కొపరిపుంగవు ఁఖండులు వారల శక్తి చూడుఁ, డు
త్కటమని, గోరతం బనెడికావ్యమునం దగుపట్టు" నావుడుఁ.

ఈ. అప్పరమేశ్వరీ దయకు నాకర్షులఁ గదలించి దానిచే
గొప్పను గోరి గర్తమునఁ గూలి యెటో పయి రాఁగడంగి యీ
కప్పలరావముల్ కొఱయుఁ గావని లోనఁదపించి పొక్కునీ
కొప్పరపుంగవీశులకు గోరతమే హితమెన్ని భంగులఁ.

చ. అనుటయు వారిపక్షపు జనావళి వారలయోడు పూర్తిగా
మనమునఁ బట్టియుంట మఱుమాట వచింపక యూరకుండ వ
చ్చిన జనసంఘమందలి పరిసిద్ధులు కొందఱు కొప్పరంపువా
రిని గని కొన్ని మాటలను రేఁగగనేగెద మంచు నెంచుచుఁ.

క. చనుచుండ వారిపక్షము, మ్మనవారొకకొంద తాఁగి మొగి నేమేమో
యన మొదలిడ 'మీరెవ్వరు? చనుఁడా, మేమడుగ నటకుఁ జనవలె'ననుచుఁ.

ఖా. కాలిం దగ్విప్రతి రూరకుండెదరె? సంస్కారుల్ జగ మ్మందు జే
వేలున్నా రఁవారిఁ గోరికొనుఁ డావిద్వాంసు లేతెంచి మీ
మీలోపమ్ములఁ జేర్పరించెదరు సౌమ్మే మ్మేరి కెవ్వారికిఁ సా
వీలో తెల్పెద రీనుడిఁ వినఁగ నువ్వి ట్లూరెడిఁ లోకముల్.

క. తిరుపతి యెట్టిదియో? కొ, ప్పరమెట్టిదియో కవిత్వభర మెట్టికొ? సం
స్కరణం బెట్టిదియో? ధి, క్కరణం బెట్టిదియొ? తెల్పఁ గలరవ్వారల్.

చ. పరు వెటువంటిదో? చెఱుచు బాసయు నెట్టిదొ? లేశమేని సం
స్కరణము పూజ్య మయ్యు సరిగంగలనాడుట యెట్టికో? సమ

స్ఫురణకు నాసనమ్మ్రనెడఁ బోరెడిధీరత లెట్టివొక్కొ? వి
ప్లవము లొసంగు లెట్టిదియొ? సత్కవితావనితావినోదముల్.

ఉ. కోరిక యెట్టిదో? యచటఁ గొంకుదయింకమి యెట్టిదో? పరి
హారము లెట్టివొక్కొ? మమకారము లెట్టివొ? యంతఁబోక ధి
క్కారము లెట్టివో? పయివికారము లెట్టివొ? బారుబూరలం
కారము లెట్టివొక్కొ? యధికారమదెట్టిదొ? కారమెట్టిదో.

ఉ. సారము లెట్టినో? పయి నసారము లెట్టివొ? కాలుద్రవ్యుర్వుం
కారము లెట్టివో? పయిఁజకారము లెట్టివొ? యంతలో దభ
క్కాతము లెట్టివో? మఱి నికారములెట్టివొ? పిమ్మటం దిర
స్కారము లెట్టివో? పొరిఁ జొకారము లెట్టివొ? కాఱు లెట్టివో?

ఉ. నీరము లెట్టివో? తిరుగు బేరము లెట్టినొ? పిమ్మట న్నమ
స్కారము లెట్టివో? పయిప్రకారము లెట్టివొ? యాపయిఁ వష
ట్కారము లెట్టివో? పయి నకారము లెట్టివొ? మీదు మీదు నా
కారము లెట్టివొక్కొ? నుడికారము లెట్టివొ? నైరమెట్టిదో?

ఉ. హారము లెట్టివొక్కొ? వ్యవహారము లెట్టివియొక్కొ? యాచమ
స్కారము లెట్టివొక్కొ? బయికారము లెట్టివియొక్కొ? పైబహి
ష్కారము లెట్టివొక్కొ? యుపకారము లెట్టివియొక్కొ? యాయహం
కారము లెట్టివొక్కొ? యపకారము లెట్టివొ నేర్వ నెట్టిదో?

ఉ. పారము లెట్టివొక్కొ? పయివారలహూరత లెట్టివొక్కొ? స్వీ
కారము లెట్టివొక్కొ? గుణకారము లెట్టివొ? చుట్టునున్న పా
రీకారము లెట్టివో? పయిలకారము లెట్టివొ? చాటు చాటు స
త్కారము లెట్టివో? తెలుపఁగాఁ గలవారలు పండితుల్ గదా.

చ. కవి యన నెట్టిఁడో? కవిత గా దగునట్టిది యెట్టిదో? వృథా
రచణము లెట్టివో? కవుల రావము లెట్టివొ? సత్కవీశ్వరో
త్పవచరితమ్ము లెట్టివొ? బుధత్వ మదెట్టిదొ? యేరి కేరికిఁ
శివ! శివ! సామ్య మెట్టిదియొ? చెప్పఁగలారు బుధోత్తముల్ గదా.

చ. ఎవరును నేరు నొక్కరుడ నెల్లరు మెచ్చుగఁ గూరుచున్న నో
ప్పవునొకొ! యేరికిం దగదొ? యక్కట! శక్తులు పట్టి చూచి "వీ

ర్క్‌వు, లలవారలో, కపులు గాఁ దగువార " లటంచుఁ దెల్పఁగా
నెపరితరంబు? పండితకవీంద్రులు దక్క్‌ జగత్త్రియమ్మునఁ.

ఉ. రా మనిరొక్కొ! పండితులు, రమ్మని కోరనెలేదొ? సద్యశ:
కాములు మీరు వారిపయిఁ గాలటు దర్విన్ యుపేక్షసేయఁగా
నేమి! వృథాగ లోకమున కింత పరిశ్రమ మేల పెట్టినా?
కీమెయి నూరకుంట తగునే! యని కంకెద మంచుఁ బోవ్రుచో.

ఉ. ఏమిది! యీ జనంబునకు నింతటి పక్షము వారియందుఁ ద
న్నామము వీరి కింతగ మనమ్మున కెక్క్‌ఁగ నేల! కొప్రపు
న్నామము కోపపాత్రిముగ నాటగ నేల! స్వదేశవాసు లక్
ష్మీమముగూడఁ గన్పడ దరిపరికరమ్మును మించి రీ పర్రిజల్.

చ. అని మనమందు నెంచుకొని యవ్వలి పక్షపువారు "మీరు ప
చ్చిన పని చూచిపోవుటకుఁ, జెప్పెడిమాటలు పెద్దమాట, లే
ఖ్ఖను లయి మీకుఁ గట్టములు గప్పెద? రింతటి కంతశోషకుం
బని గనుపట్టు" దంచు నడువక; " బని లేనిదె వచ్చినారమే.

మ. కవితావాద మటన్నఁ జూచుటకునై కష్టించి యీసత్సభా
సువిశేషంబుల నాలకించుటకు నచ్చోనుండి యిచ్చోటికిక్
జవసత్త్వమ్ములు వెచ్చఁబెట్టుకొని రాఁ జన్నే! వృథాహంకృతి
స్థవిరుల్ నించిన పత్రికల్ గని యథార్థం బంచు నూహించుచున్.

మ. అదిగా కూరక వ్యాఖ్యిముం గదుపులా గంతంత మిట్టిక్కి నె
మ్మదికి న్నెమ్మది దక్కి మీసములపై మాత్యర్యముక్ గర్రిక్కి సా
గద యంచుక్ దల గుర్రిక్కి పాఱుకపులక్ గన్నోఁ జనక్ రాదె! యే
మిది! మీపూనిక యెందు డిందె!" నని హేర్మిన్ బల్కఁగాఁ గూడదే.

చ. అడిగెద మేము మి; మ్మడుగుఁ డట్లు లె మమ్మును మీ, రటన్న వె
న్నబడమి యదెట్టిదో! కపటపద్ధతు లుద్ధతు లెట్టివొకొ్క! యీ
గడబిడ లేమి యయ్యెనొకొ? కా లటు దర్విపు ట దేడ కేగెనో!
మడమలు దొర్రిక్కి మీసమును మట్టునడావడు లేడ డాఁగెనో.

ఉ. "మీసము" లంచు మీసములమీఁదికిఁ బోవుటెకాక వారియ
ధ్యాసనమందుఁ జేరుటకు నాసన మూఁచుటె కాక యెన్నియో

దోసపు బాసలఁ గిలికి తుందుడు కందుఁ కాక పైరసా
భాసము చేసి పాఱు టిది భావ్యమె కొప్పరపుంగవీశ్వరుల్.

చ. సమరము చూచి ఖేచరులు సంబర మందుట యొందు విందు మ
య్యామరులువోలె సభ్యులు జయాపజయార్థులు గాక వారు ప్ర
శ్నము లిడ నెవ్వ "రడ్డుఁడు పసఁ గనుఁ డడ్డెద" మంచు వారు స
కృమముగ వాఁయ నందులకుఁ గాక పరాఙ్ముఖులైతి రేటికో.

ఉ. గుఱ్ఱిద్దె నఁ టాంజనేయుఁ డొక గుద్దును రాపణుఁ బట్టి మూర్ఛపై
నద్దివిజారి జాఱి తెలి వంది "బళీ" యని మెచ్చెనంట! యా
సుద్దికి నంజనాసుతుఁడు సుంతయు సంతస మంద 'కార! నా
గ్రుద్దురుచిఁ బచించు టొనఁగూడెనుగా!' యని వంచె వక్త్రిముఁ.

ఉ. "మీసము" లన్న "జు" ట్టసుచు మిమ్మును వా రన వచ్చుఁగాదె! యే
వాసియు లేనివారియెడఁ బంతము పాఱ్జులఁ కేల? మీ రసా
భాసపువాఁతయే లెలుపుఁ బండితదూఁపు లటంచు; సర్వథా
దోసము మీది, మీరి క నొదుంగక చేసెడి దేమి కైసరుల్.

చ. "గురుతరలీల" పద్య మది కో! యని యూర్చుచు నుండె మీరె పై
బరు విడుకొన్న వారలు సభం బొనరించుటకంచు, నేల యీ
పిటికితనంబు సెప్పుఁ డని బి ట్టడుగఁ బలె" నంచుఁ బోయి కొ
ప్పరపు కవుల్ కనంబడక వచ్చిరి వా గ్మముఁజూడ నంబరో!

చ. అపు డొకచోట విందునకుపై చనియుంటిమి మేము మా నివా
సపదము చూచి 'వీరలును జాతీరొకో!' యని యూహుకొంచు 'న
ట్టిపనియు నుండునే!' యనుచు, డీకొని కొట్టెడిసేనపోల్కి న
య్యాపరిమితపర్జానిచయ మయ్యెడకే చనుదెంచె నంతటఁ.

శా. అందఁ గొందఱు బ్రాహ్మణుల్ మఱియు నైశ్యశ్రేష్ఠులుం గమ్మవా
రెందుం గన్నడి రిందఱఁ గవితకై యే తెంచుటంజేసి యం
దం దించించుక గోష్ఠి గల్గు టనుమేయం బయ్యె నోయంబ! మే
మెందు న్మ న్గనియుండ మిండఱను దాద్యగ్రిక్తిసంపన్నులఁ.

ఈ. నాలవజాతియందలి జనంబులు తూర్పున నుండు గాని యీ
నాలవజాతివేఱు పయి నాగరికత్వముమాట కేమి వి

ద్యాలయములన్నఁ బ్రాణముల నర్పణ చేసెడిపాటిభక్తులుం
జాలఁ గలారు కమ్మకులజన్మలలో శతమున సహస్రమున్

ఉ. వారలు నన్యులుం గడు నవారగ వీధికి రెండుప్రక్కలన
బారులు గట్టి నిల్చి యిట వచ్చుట, కొపర్తిపువారిఁ జూడఁగాఁ
గోరికతోడ నేగి తమకున మఱి వా రగుపట్టనిన వృథా
యై రహి నిండ్లకున మరలు టాదిగ నొండొరు లాడుకొం చొగిన.

శా. అయ్యా! తిరుపతివేంకటేశ్వరులు! మే మత్యాశలై వేడ్క మీ
కయ్యంపున సభఁ జూడ వచ్చితి మిటన, గా ల్గిన్విన్నా రెవ్వరా
యయ్యల్ మోమును జూటు వెట్టి రిఁక మా యాయాసముల్ వ్యర్థమే
యయ్యెన, వచ్చినతోర్పునఁ బోవుదుమె? లేదా, యందుమో? తెల్పుఁడీ!

చ. ఎఱుఁగుదు మేము 'కొప్పర' మఱెట్టిదొ? వారిని జూడ రాము, మి
మ్మెఱుఁగము మీదుపొత్తముల నింపెసలారు "ఫొటోలు" దక్క నే
డరసితి మయ్యె ధన్యము భవాదిక; మూరక పొ మ్మటందురో?
దరిసెన మిచ్చి నందులకుఁ దగ్గఫలం బొసఁగం దలంతురో?

చ. అనుచు ననేకభంగుల జనావళి మాపయిఁ గల్గుపేర్మిమున
గనుపడఁజేయుచున, జలుకఁగా నపుడేము వసించుసౌధ మొ
య్యన డిగి నాటకాలయమునం దొకమేటిసభన బొనర్చి నే
ర్చినగతి వారికిన గలుగఁ జేసితి మగ్గల మైన మోదమున.

సీ. 'తిరుపతివేంకటేశ్వరులఁ జూచితి' మంచుఁ బలుమాఱు సంతసంపడెడివారు
ఊర్వీత్తుగా లేచి యొక్కదండములీలఁ బడి నమస్కారమ్ము లిడెడివారు
కొపర్తింపువార లీగొడవఁ దెచ్చుట మేలె యయ్యెఁబో! యని పేర్మినాడువారు
కయ్యంపుసభఁ జూడఁగలభాగ్య మిఁక లేదు వారుపొటిరటంచు దూఱువారు

గీ. పాఱ కేమి యొనర్తురు వారికున్న
సరుకు నెఱుఁగమెయని చర్చసలుపువారు
ఐనచోఁ గాలు ద్రవ్వనేలనెడివారు
అడుగు మవ్వారి నటకేగు మనెడువారు.

ఉ. అన్నిట వీరిదృష్టిని శతాంశము వారలుగారు దద్దడన
దున్నుకవిత్వమందు పలఁతుల్ మనవారలె యౌదు, రంచు; నే

మున్నది దానిలో ననుచు, నుండిన దేదియొ యున్న దంచు, నా
తెన్నొకకష్టమే యను, చుదీర్ణతరమ్ముగ వాదులాడుచుక.

ఊ. ఏమియు రానివార లెటు లేది యొనర్చిన మంచి దౌ, సుధీ
గ్రామణు లట్లొనర్చునెడ గ్రాంథికు లొప్పరు సాగఁ దీతు రిం
తే, మనవారు వోలె నలతిర్పతివేంకటపండితుల్ వచ
స్తోమము జార్చ లేరె యది దోసముగాఁ దలపోయ కుండుచో.

ఊ. జార్తురుగాక నో రెటులొ చయ్యన, నొయ్యన నట్లె పద్దెముల్
గూర్తురుగాక వీరు "చెవి గోసిన మేఁకల" పోల్కిఁ జాలనే
పార్తురె! డయ్యచే! యుభయ లంత బలాఢ్యులె? దేహదార్ఢ్యమం
దేర్తురు కొప్పరంపుఁ గవు లీకవియుగ్మము నొక్క ప్రేల్మడిక.

చ. అనునెడ దేహదార్ఢ్యమునకా యలవారలు గాలు దర్వివ్వి? రి
ప్పనియెడ నేను జాలనొకొ! పాండితియన్న భయమ్మ్మ గాని వీ
రిని మతి వారినిం గలిపిరేనియు నాబుజ మొక్కఁ జేసి నుఁడీ
పనిఁగొని యాఁపు నం చొకఁడు బాహుబలాఢ్యుఁడు పల్కఁ నల్కఁ నై.

శ. అని వారి వారికిక దోఁ, చినగతిగాఁ "బిచ్చపాటి" చెప్పికొనుచు భో
జనపుం బసలకుఁ జని మఱు, దినమున నటనుండి బయలు దేఱిరి వారల్.

చ. సెలవును వార్సి సూక్ఁలునకుఁ జెచ్చెర వెంకటశాస్త్రి మున్నె, యా
కలహము దేలునంతకును గాల్గదలింప నటంచుఁ బంతముం
గలిగి వసించె నప్పురిని, గయ్యపుసంగతు లాలకించి శి
ష్యులు మఱికొంద అయ్యెడకుఁ జూడఁగ వచ్చి తనుక భజింపఁగక.

చ. సరసులు యోగ్య లౌజనులు సంతతమక గవితాదరమ్ముమై
నెరఁగుచు వింతులన్ దనిపి యెంతయు గౌరవ మాచరింప న
ప్పుర మది వాసమై యచటిపూజ్యులకుక దలలోని నాల్కయై
తిరుపతి యప్ప డప్ప డరుదేరఁగ, వెంకన యుండె నయ్యెడక.

శా. "ఆసీమాంత మొనర్చి గాని విడువం డాపెంకటేశుం" డటం
చాసీమక జనులెల్లఁ జెప్పికొన నిత్యమ్మ్మక గవిశ్రేణి కెం
తే సంతోసము గూర్చుచుక విమతు లంధీభూతచేతస్కులై
యాసుక జెంది కృశింప మూఁడునెల లండే యుండె నుద్దండతక.

ఆ. వె. మొదట గాలు పెట్టినది యల్ల * శిష్టా హ
నూమదార్య్యగేహసీమ, యచటి
నింబభూరుహంపునీడ సాఖోత్కల్ప
పాదపంబునీడ గాదనర్చె

ఉ. చాపలు నిండి బల్లలకుఁ జాలి రజఃకణకీలితంబు భూ
మీపద మాకర్మిమించి పయిమిక్కిలి వీధికిదాఁకి గేహపుం
దాపున నున్న యన్యసదనంబుల ప్రక్కల నిల్చి సారెకున్
శ్రీపతి వేంకటేశ్వరులు చేయుపసంగము వింతు రెల్లరున్.

శా. అంబా! నింబము నీనివాస మదియో? యభ్రింకషానూనశా
ఖం బచ్చో నెపుడీవు పొల్చుటది నిక్కంబే, భవత్సాక్షికం
బుం బూజ్యాశయసాక్షికంబు। నగుచుం బొల్పారుతత్తత్సభా
లంబంబౌ కవితాపసార మదియేలా నొక్కి వాకుర్చుటల్.

మ. ఎటు నీభక్తులవాఙ్మధుద్రవము లందేపారె, శతుర్విధం
బటకున్ పచ్చి మనంబునందు నెటు "ఫీ" లౌవార, లాకొప్పిపుం
గటువాక్యమ్ముల కెట్లు వారురక దుఃఖం బందువా, రెట్లుగా
గుటకల్ ద్రిమ్గెడివారొ? నీమది యెఱుంగున్, జెప్పఁగా నేటికిన్.

ఉ. ఐనను శాఖ బాధ కయి యావలికిం జని తప్పుచొప్పులన్
బూని యవాచ్యముల్ గిలికి పుచ్చియు నెమ్మన మాఁగ లేక మా
పై నెనరున్న యట్టులుగ పచ్చి రసం బది గోరి లోపు వా
రేని యథార్థముం దెలియు నెల్లరు నీవును డాఁగురింతురే?

చ. ఎలమి పచించి తీరవలె నీకపటాత్మ్మలసత్స్వభావ; మీ
యలఘుల కేము శతుర్విధులమై మతి మావచనంబు లెట్లు వీ

(గుంటూరినుండి బయలుదేఱు సమయమునఁ జెప్పినది.)

*సీ. తిరుపతి వెంకటేశ్వరుని కొండకు నీకు భేదమే కనుపట్టలేదు తల్లి, శ్రీశై
లమల్లేశు శిఖరమ్మునకు నీకు భేదమే..., మధురమీనాక్షి వేశ్మస్థలికిని నీకు
భేదమే..., కాశికావిశ్వేశు గర్భగుడికినీకు భేదమే... తల్లి, తే॥ గీ॥ ఎట్టి సుము
హూర్తమందుఁ దాఁగట్టెనొకొ?, ఘనుఁడు శిష్టాహనూమదాఖ్యాక సుకవి,
ఆడుగు వెట్టిన దాది బ్రహ్మసభఁజేసి, పంపుచుంటివి నినువీడవలనె నేఁడు. (వెం॥శా)

నులకు రసాయనంబు లగునో? యవి జీర్ణము లైనవెంట లే
ఖల కపవాదముల్ గిలుకఁగాఁ గరముల్ దిరుగాడు పెట్టులో!

క. ఖలజనులవర్తనములకుఁ, జలయని తోఁక యని చెప్పఁదరమే? యులపా
పులకేమి నింబకుజభూ, తలసభ లవి యెంతకేని దగు జగదంబా!

చ. అరులగువారి కిట్టు లెదయందలికుంపటివోలె నుండి యా
తిరుపతివేంకటేశ్వరులు "తీర్పరులక్ బిలిపింపుఁడీ, సభన్
జరుపుఁడి మీసముల్ వెఱుకఁ జాలినచోఁ బెఱుకుండ" టంచుఁ దీ
పరముగఁ దెల్పఁ గొప్పరపువారిబడాయి కనుక్రమమమ్మగన్.

ఉ. తగ్గి యిడెట్టులేనియును దప్పికొనన్వలె నంచు నంతటన్
బగ్గెలు వాయ మాని తమపక్షము దుర్బల మూట సెట్టులు
న్నెగ్గ దటంచు లోనెఱిగి * నెయ్యొకుం గడు గూఢవృత్తిమై
నగ్గతి డాఁచి స్నేహ మగు టర్థ మటంచు లిఖించుచున్వెసన్.

చ. పయికఁ బ్రగల్భవాక్యులె పలుక్కుచు నప్పరమండె తీరికన్
గయికొని కూచుచుండిరి పరికంపితమైన మనంబు చంచలె
చెన్నపురి; లైబ్రరీ, గురువారం

*...నిన్న కొప్పరపుంగవులు నాపేర 8 పేజీల ఉత్తరం వ్రాసినారు, వివాదచరిత్రమును వ్రాసినారు. తమదోషము లేశమును లేదనియు వెం॥ శా॥ అన్యాయముగా గర్హించిరనియు, మొదలుగా వ్రాసినారు. దాని సైఖరిచూడఁగా వివాదమునుండి తప్పించుకొనుట కిష్టపడుచున్నారని దోఁచుచున్నది. అట్టి ప్రయత్నమున్నచో తప్పక మీరును అంగీకరింప వేఁడెదను. ఈ వివాదసభలు కార్యకారులుకావు. నడుమ వారికి పండువు, పోరాడువారికిర్వురకు శ్రేయము కన్పడదు. ఈ సభలలో తీర్పుతీర్చువారెవరు? ఎట్లుసాగును? "లోకోభిన్నరుచిః" తత్తా ఒపి స్వస్వపక్షాభిమానోబలవాన్ బాధతే. వారు 'ఛాలెంజి' పరిచురించినందుకు, శివరామశాస్త్రి మరల పరిచురించెను. ఇంతట నాగిన బాగుండునని నేను తలంతును నాపార్థన మిదియే. ... ఏపక్షమునైనను తగవుమాపుకొనుట బాగు. నేను వారికేమని సమాధానము వ్రాయుటకును పాలోపకయున్నాను, జవాబు వెంటనే వ్రాయించవలెను...."

వే॥ పరిభాకరుఁడు.

———

ల్లయెడల నెల్లరుందెలిసి "లావటి" రంచు వచించుచుండు న
ప్రియములు పూర్తిగా వినియు బీరము మానర వారు మాటలక్.

ఈ అంతట వాకిపక్షమున కాచరు హే కులవృద్ధుఁ "డక్కటా!
యుంతన తేలి పోవు నని యంపు మటంటిమి పత్రి మల్లవా
రెంతటిపట్టు పట్టికొకొ? యిప్పుడి వీడరు కొప్పరంపువా
రెం తలవారి ధాటి? కిపు డేమనుకొన్న మటేమి లాభమా.

మ. పులిపై జెడ్డను వేసి చెట్టుపయికిం బోవక వెసక దక్కొజ
స్థలమందే యది పీఁట పెట్టి యెటులో సాధించుఁ గాడే పగక్
బొలి నాలోచన చాల దయ్యె నపు డేమో హరియు మన్నార మి
డ్డలఁతిం బోకది "యేకు మే" కనెడిసామ్యం బయ్యె నెట్లో కదే!

ఈ. పాపము! "వారిదాసులము వారలలోన శతాంశమేనిఁ గా
మోపము వారి" కంచు నతియోగ్యుఁడు కొప్పరిపుజ్యేష్ఠుఁ డప్డు తా
నోపిన యంత్రవట్టు మొగ మోడక చెప్పె; వృథాభిమానపుం
దాపము నాఁడు మామదికిఁ దద్వచనమ్ముల నెక్కనీ దహో!

ఈ. ఎంతటి ధైర్యముక్ మఱియు నెంతటిశక్తియు లేక యున్న ని
శ్చింతగ నాఁటి సభ్నభ "ననేమిర వారల కాసనంబు మా
చెంత ఘటింపఁ గూడ" దని చెప్పఁగ నేర్చునె? వేఱు సీమ య
న్నంతన భీతి పుట్ట వలదా? కలదా? యిటువంటిచేపయుక్.

చ. పర్ముఖుల మెంకెమంది పని పట్టితి మక్కట! వారిముందు మా
అ మయితి మింత కెంతటిపరాభవ? మూరక కొప్పరంపువా
రి మొరప మిక్కుతమ్మునఁ బొరిం బొరిఁ డగ్గఁగఁ జొచ్చినే యుపా
యమునకొ వీరిపైఁ బడునపాయముఁ బాయఁగఁ జేయఁగా వలెక్.

మ. * అని యోజించుచు నుండె నంత నొకనాఁ డాయాప్రసంగంబు నె
ల్లను విన్పింప సభం బొనర్చి తగుహేలక్ వినిక్ నేయంగ వ
చ్చినవా రెల్లరుఁ బత్రికల్ వినుచు మంచిక్ జెడ్డ యోజించుచుం
డునెడక్ గొందఱు వచ్చి రయ్యెడకు నెట్లో యాసవ స్నాఁగఁగక్.

---

* నిష్పక్ష పాత హృదయులును యథార్థపరిజ్ఞాతలును గుంటూరు ప్రరవాస్త
వ్యులు నగు నార్య సోదరులారా! కొప్పరపువారు ప్రతిజ్ఞా పూర్వకముగా

ఊ. పచ్చిరిగాని యాసభ యావార్యముగా జరిగెఁ, సమస్తముఁ
దిచ్చుననంటిపండుబలె విజ్ఞులద్దృష్టికి స్పష్ట మయ్యె "ని
ప్పచ్చర మెందు కీగతి గబాగబ లాడిరొకో?" యటంచు నె
న్నిచ్చినవారి దూఱి "రిహిహీ, యిహిహీ!" యని కొంద ఱయ్యెడఁ.

ఊ. పనిగొని యుత్తరాల్ వినుచుపట్టున నాసభ నాఁగుపూనిక్ వ
చ్చిన యలశీనివాసగుణిశేఖరువైఖరి "కొప్పరంపున

---

27 వ తేదీ ఆదివారమునాఁడు సభకు రావలయునని ముందుగా మాపైఁ గాలుదర్పి వ్వి పత్రికవ్రాసి, యందులోని యసంబర్భములను దెల్పుచు మేము త్తరమీయఁ గా వానికిఁ దగు సమాధానము వ్రాయక యేవో కొన్ని యుక్తులతోఁ గొన్ని యుత్తరములు వ్రాయుచు సభ ఆదివారము దప్పించి సోమవారమునకు మార్చిరి. తుద కాదివారమునాఁటి రాత్రి యనేక గ్రామములనుండి విచ్చేసిన మహాజనుల విఫలమనోరథులంజేయుట యుచితము కాదని మేమాదివారమునాఁడు వ్రాసిన యుత్తరములోఁ గొన్ని పండితసమ్మతములైన నిబంధనము లుదాహరించి "యీ ప్రకారము మీరు సభకూర్చుఁడు లేదా మేము గూర్చెదము అంగీకారానంగీ కారములు లేపుదయమునకు దెల్పుఁడు లేదా మీరీయుద్యమము మానుకొన్నట్లే పర్గిజలు దలంతురుగాక" అని స్పష్టీకరించినను దానికిజవాబు వ్రాయక సభానిర్ణ యచినమునందుఁగూడ నుదయము 8 గం॥కు మరల 'రిమైండరు' పంపినను దానికిని నేమియుఁబలుకక చల్లఁగా నాదినమెల్ల దాఁటించి ఆమఱునాఁడు 29 వ తేదీని మాకవసరము లేకున్నను మేము మరల "మీయుద్యమము మానుకొన్నట్లే యని తలఁచి మేము కాకినాడ వెళ్ళుచున్నా" మని వ్రాసిన యుత్తరమునకును దగిన సమాధానము నేమియు వ్రాయకుండుటచే వారు సభను మానుకొన్నట్లు మమ్మా టికిని స్పష్టపడినది. పిదప సభమాటట్లు లించి మీ మా యుత్తరప్రత్యుత్తర ములలోని సారాసారములును న్యాయాన్యాయములును ప్రాజ్ఞులమూలముగా దీర్చికొని పిమ్మట విద్యావాచమునఁ బ్రవర్తింతమనియు, ఇందుఁకు లేపుదయము 8 గం॥కు లోఁగా జవాఁబిండనియు 29 వ తేదీ రాత్రి 7 గంటలకు మావ్రాసిన యుత్తరమునకు నేఁడు 10 గంటలకు పనపసరపు యుక్తులతో దానికిఁగూడ నంగీకారమును దెల్పక "యుత్తరప్రత్యుత్తరములు ముగించుకొన్నాము" అని వ్రాసిన యుత్తరమునుగూడఁ జూచి వారికి జవాబు వ్రాయుట యిఁతతో

ర్తనములయుత్తరమ్మ లవి ప్రాజ్ఞసభానుకూలదుర్వచఃఖను లని యెల్లవారలకుఁ గన్నవఁ జెప్పక చెప్పె నొప్పుగఁ.

ఉ ఏమిటి కాఁగఁగా వలెనొ? యెల్ల రెఱింగిన యుత్తరమ్ములక్
శ్రీమహితుల్ మహామహులు చేరిన సత్సభ విన్కి సేయుచో
నామహితుండు పార్థుఁ డగునట్టిఁడు గావున వారితప్పుడుం
బూమెలు కంపు గొట్టునని బుద్ధి గలంగినవాఁడు గానిచో.

ముగించుకొని ఆయాయంశములు లోకులకు శ్రుతపఱుపఁ దలఁచి ఈనాఁటి సాయంకాలము 6 ఘంటలకు శ్రీ ఫస్టుకంపెనీ నాటకశాలలో నుపన్యసించు చున్నారము గానఁ దామెల్ల విచ్చేయఁ బార్థితులు.

గుంటూరు, 30-8-11. } ఇట్లు, తిరుపతివేంకటేశ్వరులు, శతావధానులు.

పై నుదాహరించిన యాహ్వానపత్రిక ననుసరించి శ్రీ ఫస్టుకంపెనీ హాలు లోనికి నసేకులు పౌరులును నితరులును నగు మహాజనులు నియమితకాలమునకు మున్నే వచ్చియుండిరి. పదపడి కాలేజి ఉపాధ్యాయులగు బ్ర॥ శ్రీ॥ మల్లాది వెంకటసోమయాజులవారి కోరిక ననుసరించి శ్రీమాన్ పంగిపురం కృష్ణమాచార్యులు బి. ఏ. ఎల్. టి. (వీరును కాలేజీ యుపాధ్యాయులే) గా రధ్యక్షస్థానాధిపత్యమును వహించిరి. వీరు సంస్కృతాంధ్రములలో గ్రంథముల రచించిన పండితకవిసత్తములు. పిదప నాయాయీ యుత్తరములు తిరుపతివెంకటేశ్వరులు వినిపింపఁదొడంగిరి. మొదట వెంకటశాస్త్రిగారు శ్రీకొప్పరపువారి మొదటియుత్తరమును మాత్రము వినిపించి ఆనాఁడే 12 గంటలు మొదలు మూఁడు గంటలవఱకును గోర్టులోఁ గంసాలులనుగూర్చిన వ్యాజ్యములో సాక్ష్యమిచ్చి యుండుటవలని యాయాసముచేఁగాబోలును పదపడి యుత్తరములను దిరుపతి శాస్త్రిగారిని వినిపింపుమనిరి. తిరుపతిశాస్త్రిగారు వినిపించుచుండఁగాఁ గొందఱు పెద్దమనుష్యులువచ్చి యంతతో ప్రకృతసభ ముగించుటకై వెంకటశాస్త్రిగారిని గోరిరి గాని తగినంత హేతువునుజూపి కోరనందున వెంకటశాస్త్రిగారందుల కంగీకరింపరైరి. పిదప గంభీరముగాఁ దిరుపతిశాస్త్రిలుగా రాయాయీయుత్తర ప్రత్యుత్తరముల నుపన్యసించుచుండఁగా వేంకటశాస్త్రిలుగారు దాని నాఁపనుం చువారితో సహేతుకముగా మెల్లఁగా నుపన్యసించుచుండిరి. పదపడి సభ

క. ఉత్తరముల తత్తఅములు, సత్తములకు నేహ్యమైన చందము గలవం
చుత్తముఁడు శ్రీనివాసుఁడె విత్తములకు సాక్షి యని వివేకు లెఱుఁగుతఁ.

క. *కుచమర్దనాదిపదముల, రచనం బచరించు కొప్పరపువారి వచో
నిచయము గల పత్రికలకు, నచటం గల సభ్యు లేపమందిరి పెలుచఁ.

నాఁపుడని కోరినవారు తామేదో మధ్యచెప్పుటకు నవకాశమిండని కోరిరి. అందులకును దుట్టతుదకుఁగాని వీలులేదనియు నప్పుడేని యగ్రాసనాధిపతుల నడుగఁదగియుండుననియు వెం॥ శా॥ గారు బదులు చెప్పిరి. పదపడి యుత్తరములనెల్ల దిరుపతిశాస్త్రిగారు వినిపించినపిదప నెవరు సమర్థులో, యెవరుకాగో యెవరియుత్తరములు దురుసుగానున్నవో యెవరిపట్టివికావో, యెవరు కోరిన షరతులు పండితసమ్మతములో యెవరివికావో, యెవరి నెనుకతీఁతవలన సభకాలేదో లోనగు నంశములు సభ్యులకేకాక సభనాఁపవచ్చిన యుత్తమపురుషుల హృదయములకుఁగూడ స్పష్టపడినవి. ఆ యీయంశములనే శ్రీ అగ్రాసనాధిపతిగారు తుట్టతుదనుపన్యసించుచు "మీసములపద్యము యొక్క యర్థమునుగూర్చి" తాముగూడ నిదివఱకుఁ బొరపాటుగానే యన్వయించుకొంటిమనియు నిప్పుడది స్పష్టముగాఁ దెలిసినదనియు నుభయభాషలు రానివారు దానిజోలికిఁ బోఁగూడదనియు సంస్కృతముకాని తెలుఁగు గణనీయము కాదనియు నుపన్యసించుచుండఁగా సభనాఁగుపూనికతో విచ్చేసినవారు పరికృతమావిషయము నాఁగవలసినదని కోరిరి. దానిమీఁద నగ్రాసనాధిపతిగారు "వీరికోరిక ననుసరించి యాపద్యార్థము నిప్పుడు విస్తరింపక వదలితి" మని చెప్పి యావిషయమును తమ కీయుభయకవులయందును భగవంతుఁడు న్యాయముగాఁ దోఁపించిన యభిప్రాయమును వెల్లడించిరి. అదివిని సభ్యులెల్లనానందించిరి. పిదప శ్రీ వెంకటశాస్త్రిలవారు కవితయన నేమో, కవియన నెవరో, ఆశుకవితయన నేమో, కవికి వలసిన సామగ్రి యేమో తేటతెల్లముగా నుపన్యసించిరి. పదపడి సభనాఁగు పూనికతో విచ్చేసియున్నవారిలో నొకరగు మ॥ రా॥ రా॥ గోవిందరాజుల శ్రీనివాసరావు పంతులు బి. యే. బి. యల్. గారు సర్వసమ్మతమగు తమ మనోరథమును వెల్లడించిరి. వారి పూనికకు వెంకటశాస్త్రిగారు తమ సమ్మతిని దెల్పిరి.

*(3) ఇంతనైన మీ స్వకుచమర్దనలు మానుకొని"...

30-8-1

ఇట్లు,
కొప్పరపు వెంకటసుబ్బారాయ శర్మ-శతావధాని.

ఓం

శ్రీమత్పరదేవతాయైనమః

గుంటూరు సీమ

పూర్వరంగము

—: గుంటూరు :—

శ్లో. "స్వాధీనో రసనాంచలః, పరిచితాశ్శబ్దాః కియంతః, క్వచి
త్తోణీంద్రో ననియామకః, పరిషద శ్శాంతా, స్స్వతంత్రం జగత్,
తద్వ్యాయం కవయో, వయంవయ, మితిప్రస్తావనా హుంకృతి
స్వచ్ఛందం పరితిసద్మ గర్జత, వయం మానవరితాలంబివః"

(సాహిత్యదర్పణపీఠిక)

I ఉ. మామయు నల్లఁడే వెనుక మాటకు నత్తయుఁ గోడలే, యటుల్
భూమి నియోగులెల్లరును బూర్వము వైదికు లయ్యు నెందు కీ
సాములు సాము చేసెద రసత్యము నూఁతగ నూని వైదిక
స్వాములమీఁద, నేఁ డిది విచారణసేయఁగదమ్మ శాంకరీ!

(1911 సం॥ నవంబరు 8 వ తేదీ ఆంధ్రపత్రికనుండి)

నియోగ వైదిక కక్షలు.

I తిరుపతి వేంకటేశ్వరులవారికిని కొప్పరకవిసోదరులకును జరుగుచున్న వివాదముల ఫలితము, యీగుంటూరుజిల్లాలో వైదికనియోగకక్ష లసితముగా బెరుగుటయయియున్నది. రెండువైపులను నారదమహాములును యీకలహము లను అమితముగ వృద్ధిచేయుచున్నారు. బి. ఎ. బి. ఎల్. పరీక్షలలో ప్యాసయి ఇట్టిభేదములవలన దేశమున కనర్థము వాటిల్లుచున్నదని ఎఱింగియు వీటిని వృద్ధి చేయుచున్న మహాజనుల నేమనవలయును! బ్రిటిషుప్రభుత్వమే లేకపోయిన యెడల ఒకరొకరి గొంతుకలను పరపర తెగగోసికొని యుందురని వ్రాయుట లలో నతిశయోక్తిలేదు. ఈ భేదములవలన జనించుచున్న ద్వేషాగ్ని ప్రతిపట్ట ణములోను గ్రామములోను మూలమూలలను వ్యాపించుచున్నది. బడులలో జదువుకొనుచున్న పసిబాలురును బాలికలును యీ వైదిక నియోగభేదములనే

మ. కవులుఁ బండితులై నృపాలకులు గాన్కల్ వెట్టఁగా వైదిక
ప్రవరుల్ వోలె నియోగు లుండిరి, ధరాపాలుర్ నియోగించుకా

చర్చించుచు నొకరితో నొకరు దగవులాడుచున్నారు... వేయేల? యీగుంటూరు జిల్లాలోని స్త్రీపురుషులు బాలికా బాలకులందరును యీ విషజ్వరముచేతనే బాధపడుచున్నారు. ఈ కార్చిచ్చు నార్పుటకు 10, 15 సంవత్సరములయినను కావలసియున్నది విద్యాధికులమని ఖ్యాతిగన్నట్టి పెద్దమనుష్యులసందర్భమున చేయవలసినట్టి కర్తవ్యములేదా ?

.....గుంటూరు ఒక ఆంధ్రుడు.

(1911 సం॥ నవంబరు 15 వ తేదీ ఆంధ్రపత్రికనుండి.)

ఒక మాసముక్రింద బ్రహ్మశ్రీ తిరుపతివేంకటకవుల శిష్యులగు వేలూరి శివరామశాస్త్రిగారు మాకాలేజీ బాలురు చేయించుటనలన శతావధానముసల్పిరి. వారికి 28 వ తారీఖున బంగారుపతకము కాలేజీహాలులోయిచ్చిరి. వారినిమర్యాదచేయుటకు "గుంటూరు ఎమెత్యూర్స్" అను నాటక కంపెనీవారు చౌ, చౌ, నాటకమాడిరి. ఆరాత్రియే వేంకటకవిగారిని, శివరామశాస్త్రిగారిని, బ్రహ్మసిడెంటుగారిని గుఱ్ఱపుబండిమీదెక్కించి యూరేగింపించిరి. 29 వ తారీఖురాత్రి వారికెదురు పార్టీవారైన నియోగులు నియోగివంట బ్రాహ్మణుని గుఱ్ఱముమీదనెక్కించి యూరేగించిరి ఆహా ! లోకమెట్లు మారినదో చూడుడు. ఇరువది సంవత్సరముల ప్రాయముగల బాలుడు శతావధాన మొనరించెనన నేరికైనను తలవంపేగదా ! ఇదెంతయు నరసిచూడ యేమియు బాగుండలేదని నాతాత్పర్యము. ఇదంతయు పులినిచూచి నక్క వాతపెట్టుకొన్నట్లాయెను. మాపురమంచు కక్షులధికమగుచుండె. ఇవన్నియు బాపుకొనుడని నేను ప్రార్థించుచున్నాడను.

గుంటూరు ఒక కాలేజివిద్యార్థి.

(1911 సం॥ నవంబరు 16 వ తేదీ దేశాభిమాని నుండి.)

శివరామశాస్త్రిగారిని యూరేగించిన మరుదినము, ఒక పంటలవానికి జగన్మోహనకవి యని పేరిడి గుర్రముమీద నెక్కించి, ఆవిరిదీపములు-బేండువాయిద్యములతో నూరేగించుటయేకాక, దారివెంటను కొందరు వైదికుల యిండ్లనుండి వరను గలభా చేసిరి.

ర్యవిధుల్ దీర్చుచు సేవచేయుచు నియోగ్యాగ్రేసరుల్‌వోలె నే
డవనిఁ వైదికులుండి, రేటిపని కంబా ! * వీరి కీభేదముల్.

(మ॥ రా॥ రా॥ కార్పెర్ల శ్రీనివాసరావుగారి
"కొప్పరపుకవులు, ఆశుకవిత్వము," అను చిన్న పొత్తమునుండి.)

ఇప్పుడు జరుగుచున్న సంగతులన్నిటిని బాగుగాఁబరికించి చూచిన కశ్మ నియోగులకుఁ గలదుకాని వైదికులకు లేదని తోఁచుచున్నది.....కానఁగశ్మ నియోగులకు మాత్రమే కలదు. 2 వైదికులగు శ్రీ తిరుపతివేంకటేశ్వరకవులు శతావధానమును మిగుల శ్లాఘాపాత్రముగా నొనరించుచుండుటచే వారికవిత కొప్పరనియోగికవిగారి కవితకంటె వేయిమడుఁగులధికముగాఁ బ్రకాశించు చుండుటచే నోర్వజాలక నియోగిప్రముఖులు సభలో నేదోయొక యల్లరి పెట్టి రని బుద్ధిమంతుల కంపరికిని దీనిమూలముగాఁ దోఁచక పోదనితలఁచెదను..... ...కాన నియోగులే కశ్మనుపహింంచుచున్నారని దీనివలనను దేలుచున్నది..... శివరామశాస్త్రిగారు ..... శతావధానమును మిక్కిలి జయప్రదముగా నొనరించిరి. సభవారానందించుటయేకాక సంతోషాతిశయముచే నవధానిగారిని బురవీధుల నూరేగించిరి. అందుపై నియోగిప్రముఖులు నియోగిపుంగవుండగు వంటబ్రాహ్మణు నొక్కని దీసుకొనివచ్చి 'వంటలశతావధానికీ జే' యని కేకలు వేయుచు నూరంట నూరేగించిరి. ఇతరులు చక్కఁగా గవిత్వమును చెప్పిన వీరలకెంత కడుపుమంటఁగానుండునో యిదియే బోధింపఁగలదు. నియోగులగు కొప్పరకవుల నియోగులు కొన్నితావుల నూరేగించుచు వచ్చిరి. అచ్చటి వైది కులు తమలోని వంటబ్రాహ్మణుల మరల నూరేగించిరా? అట్లు బుద్ధిమంతు లెవరును తలంపఁజాలరు. అసూయ లేని వారు కనుక నట్లు వైదికులు చేయ లేదు, లేకున్న నేలచేయరు?.....నేను వైదికినిగాను, నియోగినిగాను, ఉభయుల క్షేమమునుగోరు ద్విజేతరుఁడను. ఇవి నాయూహలు. దేశక్షేమ మును గోరి నేనిట్లు వ్రాసితిని.

* (జూను 15 వ తేదీ 1912 సం॥ దర్బారులోని, కే. వి. లక్ష్మణ రావు, ఎమ్. ఏ. గారి యుపన్యాసమునుండి)

.....ఇందుచే వైదికులు తమశ్రోత్రియత్వమే కారణముగాఁగల యాధిక్య మును మఱువవలెను. ఇటులే నియోగులుకూడ తామధికులమని యనుకొనఁగూ

చ. తెలుఁగుకవిత్వముఁ సలిపి ధీవరమాన్యత గాంచినా ర్నియో
గులు మును పెంద జేనియును, గొందఱు సంస్కృతమందుఁ గూడఁ బ్ర
జ్ఞలు గలవార లుండి, రొకసంస్కృతమే తమ జీవనంబుగా
మెలఁగిరి వైదికుల్, తెలుఁగువిూఁదికి నంతగ రారు వా రొగిఁ.

చ. తెలుఁ గలసంస్కృతమ్మునకుఁ దీయనిచుట్టము; సంస్కృతంబొ, యా
తెలుఁగునఁ గల్పకున్నయెడఁ దీపి జనింపదు చప్పనౌ; నటుల్
కలియవలెఁ నియోగులును గ్రందుగ వైదికు, లట్లు గానిచోఁ
గలిగెడునట్ల మెప్పరిదొ గాంచఁగ లేదె పృిపంచ మంబికా.

చ తెలుఁ గన! నీవు, సంస్కృతము దేవర శుద్ధశివుండు, నీకునుఁ
గలుగవు మాయకుఁ భిదలు, గన్గొనువారికి నీకు భర్తకుఁ
గలుగు నభేదమేర్పడెడుఁ గాని యశక్తులు దీని నొప్పరో
లలితరొ! సార మియ్యది బలంబు సమస్తము నీకు భర్తయే.

చ. పరశివు వీడి నీ వొనరుపం గలకార్యము సుంత లేదు, ని
న్నఱమర సేయుపై నతని కంతియె కాని స్వయంప్రకాశుఁ డా
స్మరహరుఁ, డిట్టిభేదమునుమా! తెలుఁగుఁ మఱి సంస్కృతంబు డం
బలరునియోగివైదికులు నందుచు నుందు రెఱుంగ నేర్చినఁ.

డదు. వీరు తామధికులమనుకొనుటకుఁ గారణమేమి? తాము లౌకికధూర్వ
హులమనియు రాజకీయాధికారముచే శోభితులమనియు రసికులమనియు వైదికు
లట్టివారు గాక యాచనయే జీవనాధారముగాఁ గలిగి లౌకికజ్ఞానము లేని యరసి
కులనియుఁగదా వీరితాత్పర్యము. ఈయంశములు పూర్వకాలమున నెంత నిజ
మయినను నేఁడు నిజములుకావని యందఱకుఁ దెలిసినవిషయమే. ప్రస్తుత మనేక
వైదికులు ఇంగ్లీషులో గొప్పపరీక్షలనిచ్చి తహసీల్దారులుదారు డిప్యూటీకలెక్టరు
మొదలయిన గొప్పయుద్యోగములను జేయుటయు వారి యింటిలో నియోగియగు
సింగన్నపంతులుగారు, పాకాధ్యక్షుఁడుగా నుండుటయు మనము ప్రత్యక్ష
ముగా నిప్పుడు చూచుచున్నాము. ఇట్టి సింగన్నపంతులుగారు నేను అమాత్య
పదవికి నర్హుఁడను కావున ఈవైదికికంటె శ్రేష్ఠుడనని చెప్పినయెడల హాస్యా
స్పదముగనుండదా? కావున మనమిట్టి గర్వము విడువవలెను. ప్రస్తుతము వైది
కమునందేమి లౌకికమందేమి యంటిమను సమానులయినారు.....

శా. మాయాస్థానము తెల్గు, సంస్కృతము సాంబస్థానముల్ జెందె; నం
బా! యీకెంటిని బ్రాహ్మణప్రవరులే పాలించుచున్నారు తా
శేయేయాశ్రయ మేరొనర్చెదరో వా రేర్పాటుగాఁ దద్గుణ
శ్రీయుక్తింగన కెట్లుమానుదురు, నీచే మాన్పఁగా శక్యమే.

గీ. ఉభయభాషాశ్రితులకబ్బు నుభయగుణము
లేకభాషాశ్రితులకబ్బు నేకగుణము
తత్తదను సారముగ వారిదారులుండు
నదియ యీకబ్బమందు నీవరయవలయు.

ఉ. ఎన్నఁటికేని మాయ యది యింకక మాన దటంచు శుద్ధస
త్త్వోన్నతి తత్త్వముల్ దెలియు యోగులు చెప్పెడిమాట నిక్కమే
యన్నయెడల్ నిజం బెటులొ యార్యులవ్రాతలె తేల్చుఁగాక ప్ర
చ్ఛన్నులవ్రాఁతలంగల యసత్య మవశ్యము బైటఁ బెట్టుచున్. 9

† ఉ. కొప్రపువారిపైఁ గలదు కూరిమి బోలెఁడు మాకు, హారి యా
శుప్రతిభావిలాస మది చూడఁగఁ బత్రిక నంపియుంటి మా

---

† (1911 జనవరి 17 తేది మంగళవారము శశిలేఖనుండి)

—: శ్రీ కొప్పరపు సుకవి ప్రశంసానవరత్నములు :—

శా. అయ్యా! కొప్పరపుం గవీశ్వరులు! మీయాస్థంబు మే మెప్పుడే
నొయ్యంజూడఁగలేదు శిష్యుఁడొకఁ డోహో! యంచు మెచ్చెన్మిమున్
వెయ్యార్గియ్యఁగ శక్తిలేదు కొనుఁడీ వెయ్యారులే యంచు మే
మియ్యంబూనిన పద్దెముల్, మనుఁడి మీ రిచ్చో నిరాఘాటులై.

చ. "అరుదగు మీకవిత్వ" మని యాప్తుఁడు శిష్యుఁడునైన మా ప్రభా
కరము వచింపఁగా విని యఖండముదంబును బొందినాము బం
దరు దరి కేగుదెంచియును దా మటకున్ జనుదేరకుంట మీ
దరిసెన మబ్బదయ్యె బరితాపకరం బిది మాకు నెంతయున్.

చ. "సరిగ శతావధానములు చక్కఁగఁ జేసెడివారు పూర్వమే
వఱలిరి నేఁడు లే" రనెడి వార్తలు కల్లలు దివ్యవాగ్ఝరీ
భరిపరిపూరితాద్భుతసభాసదలంకరణప్రచారసుం
దరతరభావభావుకకనద్భవదీయవధానసంపదన్.

చ. "చనెడి శతావధాన మను జాహ్నవి సందర్శునందు డిందఁగా"
నని జగమాడు నప్పలుకులన్నియు నేఁటి కబద్ధమయ్యెఁ ది
న్నని కవితాప్రవాహమున నాటకవేషము లట్లుగాక మీ
రొనరుచుచున్న దివ్యకవితోదయమగ్ర హ్రద మడ్డుపచ్చుటఁ.

ఉ. ఏమొకకొంతకాల మెదియే నొకతీరు శతావధానముల్
గ్రామములందుఁ బల్లెలను రాట్సభలన్ మఱి రాజధానులఁ
స్వామికృపావిశేషమున సల్పినవారము సల్పుచుంటి మిం
కేమగునో! మఱేమికొఱ వీరవధానుల రుద్భవించుటన్.

ఉ. బందరువచ్చి యచ్చటి సభాసదుఁ దనియించి వారిచేఁ
జందనమో! సుమంబొ! మఱి శక్తికిమించని దేదిగాని మీ
రంది కృతార్థులన్ సలుపుఁడయ్య! మముఁ, మిముఁ జూచుకోర్కి మా
డెందములందు మిక్కిలిఁ గడిందిగ సందడి చేసెడిన్ జుఁడీ.

చ. అనఘులు! కూపకూర్మముల యట్లొకచోటనె మగ్గిసగ్గి నూ
తనమగు పాడుతోవ నవధానము మానము గంగఁగల్పి తా
మన్యతమె యూఁతగాఁ గొనెడి యర్భకప్రం గవు లట్లుగాక మీ
రొనరుచుమార్గముల్ మది 'కహో' యని మెచ్చొడఁగూర్చెడున్ జుఁడీ

క. మీ నామంబులు మీ యవ
ధానమువిని మాయకవులు తలలెత్తక లో
లోన నిఁకనేని సిగ్గును
బూని యొకట నుండుగాక బొమ్మలపోల్కిన్.

క. శశిలేఖలోనఁ జదివితి
విశదంబయ్యెన్ భవత్ప్రవీణత మీకున్
యశముబ్బఁగాక భగవ
ద్వశమై యాయువును సిరియు వఱలెడుఁగాతన్.

ఇట్లు, తిరుపతి వేంకటేశ్వరులు.

క్షిప్రకవుల్ ఐతేమెు దయసేయరు పిమ్మట వారిసీమకే
‡ సుపర్ణితానురాగమది చొప్పడి మమ్మును బిల్చెఁ బెల్చనన్.

* చ. అచట నియోగివైదికుల కంతకుఁ బూర్వమె కక్ష లంట! త
త్ప్రాచురత సుంతయుఁ దెలియ వచ్చినవారము గామిఁ బేర్మి మే

(12-8-11 గుంటూరు.)

‡ బ్రహ్మశ్రీ... గారికి, ... మున్నగు పెద్దలచేత ... తిరుపతి శాస్త్రులుగారును తామును ... శతావధాన మొనర్చినట్లు సభ ... ధ్రువపఱుపఁబడినది... పై పెద్దల చేవ్రాళ్లుగల యాహ్వాన పత్రిక రేపు తమకును, తిరుపతి శాస్త్రులవారికిని జేరితీరును. తాముభయులును గలసివచ్చినట్టి వీలును దా మేర్పరప వలయును. తమ సభండిలకింపఁ బెక్కు గ్రామములనుండి పల్వురు తటస్థులు రా నుత్సాహ పడియున్నారు. తమదర్శనమె తరణోపాయమన్నంత యెన్నికయిటఁ గల్గియున్నది. తాము వచ్చినప్పుడె యిచ్చట ఘట్టుకంపెనీవారు తమ పాండవవిజయముఁ బ్రదర్శింపఁ గుతూహలులైయున్నారు, ... పెక్కురు పరసులు తమరాకకై నిరీక్షించియుండిరి, ... దేవుని వరమడిగినట్లు దేవరవారి నొక్కటి వేఁడికొనుచున్నాఁడను తాముభయులును బందరునుండి యేగోజున నేటయమున నేబండికి నేటయమునకు గుంటూరున దిగుచుకో దయయుంచి దెల్పినచో నే నాబండిని గాచుకొని యుందును. అటుపై నాకుటీరమున నా రెండుపూటలును నివసింపఁ బెక్కుసాష్టాంగము లాచరించెదను. అనేకజన్మార్జితపుణ్యఫల మిదియే యనుకొందును.

శిష్టా హనుమచ్ఛాస్త్రి, టవుక్ హైస్కూల్ తెల్గుపండితుఁడు.

* (1911 సం॥ నవంబరు 5 వ తేదీ, దేశాభిమానినుండి.)

ఈ గ్రామమున నియోగి-వైదిక కక్షలు బాగుగ ప్రబలినవి-ప్రబలుచున్నవి. వీటి కంతకు కారణము యీ పత్రికయం దింకొకచో ప్రచురింపబడిన "నియోగి, వైదికశాఖలవారి కొకవిజ్ఞాపన" యనుదానియందు సూచింపబడిన, "ద్వైవాద్వైత" ఏర్పాటే కారణమని తలచెదము.

(ఫిబ్రవరి 2 వ తేదీ 1912 సం॥ కృష్ణాపత్రికనుండి ఒకనియోగివద్దనుండి.)

... దీక్షితులుగారు చనిపోయిన తరువాత కొంతకాలమున కీగడబిడయణగెను. ... ఇట్టికాలమున ద్వైవాద్వైత మతస్థాపకులగు ... శర్మశాస్త్రిగారు బయలుదేరిరి. ఆదిశంకరాచార్యులవారు అద్వైతమతస్థాపకులు, ఆచార్యులవారికి

మచటికి నేగి మేటిసభయం దవధానము చేసియుంటి ను
ప్డచటికి వచ్చెఁ గొప్పరపుటాయన చూచు కుతూహలమ్మునఁ.

చ. తగుగతి మాట లాడితిమి తద్దయుఁ బ్రీతి జనింప లేశమే
నగుపడదేరియందుఁ గలహాంకుర, మాదిన మట్టులేగె నొ
ప్పగ మఱునాఁడు మాబసకుఁ బ్రొద్దుటవచ్చె, బహూకరించినా
మగణితమైన ప్రేమమున నయ్యయిగోష్ఠులఁ బొద్దిపుచ్చుచున్.

గీ. "తఱచునీపాదములె మాకుఁ దొరలుచుండుఁ గైతలో" నని కొ ప్రపుఁగవి
వచించె,వయసుచేఁబెద్దలముగానవచ్చునంచు,నతనిమాటకుబదులుగానంటిమేము

చ. పిదప నెనో కవిత్వమును విన్పఁ యొనర్చెను వింటి మెంతయున్
ముదము నటించి యుంటిమి సమున్నతు లెందఱో యప్పు డయ్యెడన్
బొదలుచు నుండి రంతటను బుట్టెను సుంత వివాదబీజ మ
య్యది వివరింపఁగా వలదె యార్యులనెమ్మది కెక్కు నట్లుగన్.

ఉ. స్నేహమ్మకల్మిఁ దిర్పతి వచించె "నొకించుక మీరు శాస్త్ర స
స్నేహము కల్గియుండిన ఘనప్రతిభుల్ మిము నింతకన్న ను
త్సాహముతోడ మెచ్చెదరు సంస్కృతభాషకుఁ దెల్గుభాషకున్
స్నేహము మెండు" నాఁగ నొక శ్రీకరుఁ డాంధ్రనియోగి యిట్లనెన్.

ఉ. "బాగుగఁ జెప్పినార లిటు పల్కిననాఁడనె యేనుగూడ స
ద్యోగతిగాఁ గవిత్వ మది యుండిన నుండెడుఁగాక మేటిసు
శ్లిగల కావ్యముల్ సలుపుచేఁతకుఁ బాండితి యుండుటొప్పు లే
దా! గణుతింప రెవ్వరును నార్యులు, గాలికిఁ బోవు నాళువుల్." 16

సమస్తశాస్త్రములు సాంగోపాంగముగా తెలియును. శర్మశాస్త్రిగారికి ఒక్క శాస్త్రమైనను రాదు. ఇంతే ఆచార్యులవారికిని శర్మశాస్త్రిగారికిని గలభేదము. వీరునియోగ మతసిద్ధాంతమును పునర్జీవిగాజేసి నియోగులకు బంధుయాజనయును వైదిక పురోహితత్యాగమును నేర్పుచు శిష్యులను పోగుచేసికొని తమకు వచ్చి నంతవరకు ..... తద్దిన మంత్రములను శుభాశుభకర్మలను ఇంకా ఇతరములను నేర్పుట నియోగులనుండి చందాలు పోగుచేయుచు ... దండము చేత ధరించియు దేశసంచారము చేయుచు ముఖ్యముగా గుంటూరుజిల్లాయందు మనిచేయుచున్నారు.

గీ. ఇతఁడు జూపూడికులుఁడు సంస్కృతమునందుఁ
బ్రజ్ఞగలవాఁడు * నుకవి స్వభావనమ్ముఁ
డల్లసీమ నియోగులయందు రామ
రావు తరువాతనితఁడె కరంబు మేటి.

క. జూపూడి హనూమత్కృతి, యీపగిదిఁ బలుక వెంటనే యానుడి సం
స్థాపించుచుఁ గోటేశ్వర, కాపాయుధుఁ "డౌను జదువఁజను వీర" లనెఁ.

చ. మగుగును నిట్లు వల్కుటయు మోమున వెల్వెల దోఁచెఁ బాప మా
సుగుణికిఁ గొప్రపుంగవికిఁ; జూచి యి దొప్పనిత్రోవయంచు వీ
రిఁగ నిటు లాడుచుండినను నిందుల కొప్పఁగ రా దటంచు నొ
ప్పిగఁ గని వేంకటేశ్వరుఁడు పేర్మి గనంబడ నిట్లు వల్కెఁడుఁ.

ఉ. "ఏగతి నిట్టులాడెద రహీనుల రయ్యును విద్దె రానిలో
చే గణియింతు, రీయనఘుఁ డెంతయు దట్టుఁడు పూర్వ పుణ్యమే
సాగఁగఁ జేయు నీతనికి సత్కవితాగరిమం" బటంచుఁ దా
నాఁగఁగ, వార లిట్లనిరి యాతని కేకము గాఁగ మూగురుఁ.

ఉ. "ఎందుల కిచ్చకంబు, లెవఁడేనిఁ గవిత్వము చెప్పనేని మె
ప్పందునయేని విద్యయెడ నంతయొ యింతయొ ప్రజ్ఞ యుండు టెం
దుం దగు లేక యున్నయెడ దోసము లుండకమాన"వంచు వా
రందఱు నేకవాక్యముగ నాడిరి యుక్తివిశేష మేర్పడఁ.

చ. అది నిజ మంచెఱింగియును నాప్తుఁడు కొప్రపుసోదరుండు నె
మ్మది నెటు లెంచునో యనుచు మాటికిఁ గొంకుచుఁ "బోతరాజు గా
రెది పఠియించె, నింక నొకఁ డేది పఠించెఁ! బఠింపకున్న నే
కొదయును రాదు నిక్క" మని కొప్పరపుంగవిపక్షు మూనుచుఁ.

బ్ర॥ శ్రీ॥...గారి పాదపద్మముల సన్నిధికి.

* చ. నవకవితావిలాసినికి నాయకు లాంధ్రనృపాల సత్సభా। భవనము లందుఁ బూజ్యులు శుభంకరమూర్తులు దుష్పరివర్తనో । ద్భవకుకవీంద్రగౌతము లుదారులు తిర్పతివేంకటేశ్వరుల్ । స్తవమున కర్హులాకవులసన్నిధికిఁ బిలిఖింతుఁ బత్రముఁ. తే. గీ. శతవధానాది కవితాప్రశస్తులైన । మీకు నేఁబద్యముల్ వ్రాయమేలుగాదు । కొంచెమో గొప్పయో నేనుగూడ నట్టి । వాఁడననుటను దెలియక వ్రాసినాఁడ.

4-2-11

జూపూడి హనుమచ్ఛాస్త్రి,
శతావధాని, బండారుపల్లి.

సం. సీ. 2

క. వాదింపఁ దుదకు నెట్టులొ, వాద మెదుటివారు నెగ్గి "పాండితి కవికిఁ
లేదేనిఁ గవిత యది కొఱఁ, గా" దని సిద్ధాంతపఱిచి కడుఁ బేర్మి మెయిఁ.

క. బోధించిన విని యాతఁడు, సాధుత మెఱయంగఁ జదువుఁ జదువఁగనొప్పెఁ
గాథ యిది వేంకటేశుఁడు, శోధించుచునుండె శంక చొప్పడుకతనఁ.

ఉ. ఎందుల కీపరిసంగ, మితఁడెట్టిఁడయే నగుఁగాక, చూడ వ
చ్చెం దనవారుఁ దాను; నిటు శ్రీపతి యాడఁగరాద, ఆడెఁబో
బందుగులొ నియోగులును బల్కుట యేటికి సంభవించె, నెం
దెందునొగాక యీపలుకు లిక్కడ వచ్చు టయుక్త మెంతయుఁ.

ఉ. చూడకమున్న మెచ్చితిని సోదరులఁ, మఱి చూచినంతలోఁ
బోఁడిమి కొంత తేలె, నిఁకఁ బోలవ వేఱొకమాట వల్క 'ము
క్కేఁడొ యొకండు గోసికొన నెల్లయుఁ గోసికొనంగ లేదె' యా
జాడయె యిప్డు పట్టవలె సత్యముతోఁ బని లేను సుంతయుఁ.

చ. తిరుపతి మెచ్చ లే దనియుఁ దీరిక నూరక మెచ్చె వేంకటే
శ్వరుఁ డొకరుండుమాత్ర, మని స్వాంతమునందు నెఱింగిచేని యె
వ్వరు పయి కాడువార "లని పంపిరి యిర్వురుఁగూడ" నందు ర
ందరసినఁ గన్పడుఁ దిరుపతయ్యయు వారికి సాక్షిభూతుఁడై.

తే. గీ. అట్టిచో నిప్ప డిటులాడు టంత మంచి
మాటగా దల్లవారికి మంచి గోరి
చెప్పినను నన్యథాబుద్ధిసేయు జగము
కాని యిందొక్కలాభంబు గలిగెనేఁడు.

క. తిరుపతితోఁబాటుగఁ గొం, దఱు తద్బంధువులుగూడఁ బద్యాక్యమునే
సరి యనుఁ బె కాక మున్నే, తఱుచుగ బోధించువిధముతగఁ జెప్పిరొగిఁ.

చ. మనయెడఁ ‡ గొప్పరంపుఁగవి మన్ననయుఁ గడుభక్తియుక్తి యుం
డి నడచుచున్న యట్టులు గడిందిగ సాక్ష్యము లుండె వీరలఁ

---

‡ (1910 సం॥ డిశంబరు 10 వ తేదీ ఆంధ్రప్రకాశికనుండి.)

కొప్రపువారి అష్టావధానములోని పద్యము

చ. అరుదుగనిచ్చ మెచ్చి పిబుధావళియేతమ్మొక్క మెన్నఁగా
హరువుగ శ్రీసమన్వితులునై విజయానుచరత్వమూని యా
తిరుపతి వేంకటేశ్వరుల తీరునఁ జెప్పఁగనొప్పినా రిలఁ
దిరుపతివేంకటేశ్వర సుధీరులె శ్రీకనుపర్తివంశజా!

గనకయె మెచ్చియుంటిమి పగల్ మతి యెవ్వియులేవు, వారికిన్
జనవున సేని యెందులకు సల్పవలెన్ హితబోధ బాధగన్.

(1911 ఫిబ్రవరి 1 తేది బుధవారం శశిలేఖ, నుండి)

శ్రీ తిరుపతి వేంకటేశ్వర కవీశ్వరుల ప్రశంస.

చ. తిరుపతివేంకటేశ్వర సుధీశ్వరులార! మహేశ్వరీకృపా
భరపరిలబ్ధభవ్యమతివల్లభతానతసర్వసత్కవీ
శ్వరధరణీశ్వరార్పితలసద్రసవత్పదపద్యమండనా
దరణగుణప్రభూతకవితావనితామహితానురాగసుం
దరతరమూర్తులార! రచితాద్భుతకృత్ప్రథిత ప్రబంధబం
ధురతరహృద్యపద్యచయతోషితపండితమండలీసుధా
కరసిజనిస్వరన్మధురసభ్రమకారిముదశ్రివారిశీ
కరపరిషిక్తహస్తపటకల్పితశీతలవాతపోతవి
స్ఫురితతనూసుఖాకలిత పుణ్యజనస్తుతివాగ్విరావసం
భరితసమస్తపట్టణనివాసజనాంచితమానసాంతరాం
కురితనవానుమోద రసగుంభితపద్యకవిత్వమల్లికా
పరిమళితాష్టదిక్కుహరభాసురకేసరులార! భూసురో
త్కరమణులార! మిత్రిజనతామరసాకర మిత్రిలార! సు
స్థిరపరమోపకారగుణసింధువులార! శతావధానధీ
పరిణతులార! పూజ్యకవిబాంధవులార! విధేయులైన సో
దరకవులిచ్చు వందనశతంబులివే కరుణన్ గ్రహించుఁడీ.

చ. ప్రవిమలభవ్యసద్గుణవిభానురుఁడైన పరిభాకరాఖ్యస
త్కవివరుఁడెట్టొ యస్మదవధానము గన్గొని తెల్పినంతనే
సువిలసితాఖిలార్థపదసుందరపద్యకదంబకంబు మా
కవునని మెచ్చిపంపిన దయాళుల మిమ్ము నుతింప శక్యమే.

క. ఒరులన్ మెచ్చినచోఁ దన । పరువుచెడునటంచు నెంచుపద్ధతి నీర్ష్యా
కరమగునీకలివేళన్ । బరమామోద మిడె మీస్వభావంబు బళీ.

ఉ. యత్నపసంపదం గనినయట్టి ధనాఢ్యులొసంగు వేయి నూ
ర్లాత్నుణ ముండియేచనెడి నత్నరసంపద గన్న మిమ్ముఁబోల్
దత్నులు మెచ్చి యిచ్చు సుకళాంచిత మైతగు శ్లోక మెంత కే
నత్నరసంపదన్ మిగుల నందినశ్లోక మొసంగఁజాలెడిన్.

చ. అనిమనమందు వెంకన తనంతన సందియ మందుచుండి యా
తనియెడఁ బ్రీతి యెక్కుడుగఁ దద్దయుఁ జూపి బహూకరించుచు
న్నను మనమందు నాఁకవి "నాకిటుతిర్పతికాస్తి బోధచే
యునె" యని కొంకుచున్నటులె యూహకువచ్చుచునుండె మెండుగన్.

ఉ. ఇంతకు మున్నె చెప్పఁదగు నింకొక సంగతి; రామయాఖ్యుఁడ
త్యంతము కీర్తిశాలి ఘనమై తగుపద్ధతిఁ బొల్చువాఁడు శ్రీ
మంతుఁడు మమ్మ్రివిందునకు మన్ననఁబిల్వఁగ నేగుదెంచె స
త్సాన్వంతులు బంధుగుల్ బలసి తన్నును వెంబడిఁ గొల్చుచుండఁగన్.

ఉ. వచ్చినతోడనే పలికె వారక యాతఁడు "మిమ్ము నేఁడు మే
మిచ్చటఁ గోరుకోర్కులివి, యెయ్యవి యందుకయేని! విందుకై
వచ్చట యొండు, వానువునఁ బామరులన్ గరఁ గించుటొండు, వి
ద్వచ్చయమాన్యతల్ మునుపె తద్దయుఁగాంచితి రీరు నావుడున్.

చ. జననుతులార ! మీపురమునన్నిధిగ్రామరు గోగ్రువోలులన్
గని యవధానముల్ జరుపుకాలమునం దటకేగుదెంచి ద
ర్శన మొనరింపఁగా మదిని జాలఁగఁగోరితి మప్పుడింటఁ ద
ప్పని పనిగల్గుటన్ జనుట పాల్పడఁగావున నాఁటికోర్కె దీ
రని పెనుచింత యింత యని వాగ్యఁగ శక్యముకాదు లేఖినిన్.

శా. లాఁతింబోని రసజ్ఞశేఖరుల కుల్లాసంబుగల్పించి వి
ఖ్యాతింజెందిన మీకుఁ బద్యముల నీఁ గాంక్షించినా మివ్వి మీ
చేతఃప్రీతిఘటింప నేర వయినన్ జేకొంగ్రుగా కాప్తులై
"శితాంశో రమృతార్పణం" బను నుడిం జింతించి ధీరోత్తముల్!

ఉ. సత్కవితావిలాసము పొసంగఁగ నీమదరాసులో సుధీ
రోత్కరమాదరింప నిపు డుండియు బందరుచేరి మిమ్ము సం
పత్కరులం గనుంగొనెడు భాగ్యము గోరుచునుంటి మింక వి
ద్వత్కవివర్యులార ! భగవంతుఁడు మాకది సంఘటించుతన్.

క. అరనిముస మయినఁ దీరిక, బొరయుమిచే నిన్నిశాళ్లు బోయెనుబ్రత్యు
త్తరముక్ర్వాయఁగ నావునఁ, గరుణక్షమింపవలె నిది జగన్నుతచరితుల్.

ఇట్లువిధేయులు, కొప్పరపు వెంకటసుబ్బరాయ,-వెంకటరమణయ్య.

ఉ. పలికెను వేంకటేశ్వరుఁడు భావ మెటేంగి "పధాన మైనయ
వ్వల నది యట్లచేయుదము పండితులొప్పని ఫక్కియేల! వా
రలు మతీయన్యు లొప్పికొనురాణనె పోవుద" మంచుఁ బల్కినన
ప్పలుకులు వించుఁ దిర్పతియుఁ బల్కె సమంచితఫక్కి నీగతిన్.

ఉ. కోరినకోర్కిలం దొకటి గొప్పదిగాదు, మఱొక్కటో, మహా
భారము, పామరుల్ గరఁగుపద్ధతిగాఁ గవనంబు చెప్పనా,
దారులు మున్నెఱుంగ మది దవ్వని దందురయేని వ్రీడసం
హారము కాక యెట్లొదవు నట్టికవిత్వము నేఁడు మా కొగిన్

ఉ. "వ్రీడ" యటన్న పల్కితఁడు వేయక వేయు తెఱంగుఁ జూపె నా
వ్రీడ వచించుమాట యది పూర్తిగ వ్యంగ్యపురంగు లీనుచున్
"దూడలతోఁ గవిత్వ మది తుందుడుకొప్పఁగఁ జెప్పకంటె సి
గ్గేడను లేదు దానికిఁ గవీంద్రులు పూనరు వేయునేటికిన్.

ఉ. కొప్పరపాశుధార యది గొప్పగ మీమది నెంచి మీరు మ
మ్మిప్పగిదిన్ దడాబిడిగ నల్లుట కోరుచునున్నవార లా
తప్పుడుకైత చెప్పినపదంపడి * పండితులెల్ల నవ్వునా
యొప్పమికేమి పాల్పడుదు రూరక వాఁగుటయున్ గవిత్వమే!

చ. చదువనివాని పోలికిని "జర్చర చర్చర"విద్య నేర్చువాఁ
డెది వచియింపఁగాఁ గలఁడె! యెందును 'లా' యెఱుఁగంగ లేనివా
ర్వదరెడిపోల్కి 'లా' తెలియువారు వచింపఁ గలారె! శాస్త్రసం
పద యడఁచుచున్ వ్రదావదత, పామరమాన్యత కైత కేటికిన్.

(4-9-11 వ తేదీన వేటూరి ప్రభాకరశాస్త్రి పేర కొప్పరపువారు వ్రాసినలేఖనుండి.)

" ... మరుసటిదినము ఉదయమున వారు (తిరుపతి వెంకటేశ్వరులు) రంగావర్ఝుల హనుమయ్యగారు అను ప్లీడరుగారియింట్లో నుండఁగా దర్శనము చేసికొనుటకు వెళ్లినాను, వెళ్లివారినిగుఱించి నాకుంటుసంతోషమును భక్తి భావమును వెల్లడించుచుఁ గొన్నిపద్యములను చదివి 11 గంటలకు మరల భోజన వేళయగుటచే శ్రీవీకా రామయ్యపంతులుగారింటికి వచ్చినాను,...

(శ్రీజయంతి రామయ్యపంతులవారి యుత్తరమునుండి)

.....ఈకలహమునకుఁ బూర్వము వారికి మీయందు గౌరవముండెనని నే నెఱుఁగుదును, వారికి మీరు సాదరముగాఁ బద్యములంపినారు, మీకీ భేదము నితరులు కలుగఁజేసినారు....

* శ్లో. నాకవిత్వ మహర్మాయ, మృతయే దండనాయవా, ఋకవిత్వం పున స్సాక్షాన్మృతి మాహుర్మనీషిణః. (మహాకవి దండి)

ఉ. "ప్లీడరు బల్ల గ్రుద్దె" నని వేమరుఁ జెప్పుచు మెప్పు చూపు నా
జాడకవిత్వముల్ సలుపు శైలికి సత్కవి పోఁడు చక్కఁగా
దూడలు రాకయుండుగతి దూఁకుడుగాఁ గవనంబుఁ జెప్పనా
పోర్విడలె పెద్దనాదు, లిటు పోయిన వారికిఁ బేరు నిల్చునే

ఉ. బొబ్బిలిపాట మెచ్చఁ దగుపూజ్యులు గొందఱు, బొమ్మలాటపెల్
బొబ్బలు మెచ్చఁగాఁ దగిన పుణ్యులు గొందఱు, వీరిమెచ్చుకై
సిబ్బితి వీడి యే సుకవి చెన్నఁటికై తఁ బూన నేర్చు! 'మే!
లబ్బెను మ్లేచ్ఛభాష తుద' కన్న బుధోక్తికిఁ దా వొసంగుచున్.

చ. రయముగఁ బండుధాన్యము కరం బహితం, బది కూలివాలికిన్
వ్యయ మొనరించి యించుక యనంతర మేయవి పండు వానినే
కయికొని గాదెఁ బోసికొనఁగా ఘననాగరికుల్ దలంతు ర
ట్లయతిగఁ జెప్పునాతువును నాతువు నప్రియముల్ ప్రియంబు నా."

ఉ. ఇంతటివ్యంగ్య మిచ్చుగతి యేర్పడఁ దిర్పతి పల్కె దానిపైఁ
గొంత మనమ్ములో వగపుఁ గొప్పరపుంగవి దాల్చె; దానికిన్
జింతగలట్టి వెంకనయుఁ జేయునుపాయము లేక యెట్టులో
సంతసముల్ ఘటించుటకుఁ జల్లఁగ నీగతిఁ బల్కె నొప్పగన్.

మ. "వినుఁడీ రామయగారు! మాహృదయముల్, వేయేల! ఘంటాశతం
బును జెప్పం బ్రయతించువాఁడె * కలువుల్ బూర్వోక్తముల్ పద్యముల్
మనవా రెట్టులు కల్పకుండు! రిది సామాన్యంబు, పూర్వోక్తవ
ర్ణనముల్ చేరని యట్టి దేకథయు నుండన్ బోదు లోకమ్మునన్.

ఉ. అప్పుడె కైత చెప్పినను నజ్ఞుఁడు నమ్మునుగాని, ప్రాజ్ఞుఁడో!
చెప్పిన విందుఁ దూర్చెనని చిత్తములోఁ దలపోయు 'నాతుగాఁ

---

* (జూలై 1912 సం॥ ఆంధ్రభారతిలోని శ్రీకవిరాజు శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రిలవారి వ్యాసమునుండి.)

......మఱియు నీయాశుకవులు:— "గీ. జల్లిపదములు నాలుగు సంతరించి! గురువులిడుచోట లఘువులు కొన్నిగూర్చి! విరతిగూడక మాఁదులు వెదకికొనుచు! నచ్చుపొల్లుల పైనుంచు నతఁడు కవియె." అనునీపద్యాభిప్రాయమునకుం బాత్రులై దేశాటనము చేయుచుం బ్రార్థించి సభలు చేయించుకొని సభలలో నేదే నొకవిషయమీయ దానిఁగూర్చి పద్యములు నోటికివచ్చినట్లు చెప్పుదురు, ఆచెప్పుటలో నదివఱకుఁ బెక్కుచోట్లఁ జెప్పినవియు నుండును.........

——

జెప్పెడివారిపట్ల నిది చెల్ల' దటందురో ! * కొన్ని యాశుగా
జెప్పను వచ్చుగొన్ని మును చెప్పియుఁ దూర్చను వచ్చుగొల్లగ.

చ. వలసినఁ జూపువార మిది వాస్తవ; మిట్లొనరింపకుండ నా
నలువయు నాఁపనేరఁడిది నమ్మరయేనియుఁ గొప్పరంపువా
రల నడుగుండు భిన్నమగురాణను జెప్పుదు రేమొ" యంచు న
వ్వల నల కొప్పరంపుఁగవివంకకుఁ గాంచి సుహృత్త్వమేర్పడఁ.

మ. "కలదే మాదగుప్రశ్న కుత్తరము వక్కాణింపుఁ, డీ రట్టివా
రలు గా, రాశువునందె చెప్పుదురు సర్వంబుఁ మఁతేరేని యి
ట్టులు వాదించిన వారి కుత్తర మడెట్టుల్ ! పూర్వపుంబద్దెముల్
గలియఁ మానెడువెట్టులుండు రని వక్కాణింపఁగా నేర్తుమే.

(* 1911 సం॥ జూలై, అభినవసరస్వతిలోని ఆచార్యశిష్యవ్యాసమునుండి.)

(సోదరకవులు)

.....నిర్దుష్టములగు వృత్తములు నూటికి 45 కి పైగా వల్లించిన పద్యములైయుండునని రెండు మూడు సారులు వీరి యాశు కవితను వినియేమాత్రమైనధారణగల్గు ప్రతిబాలునకును దోఁచకపోదు. దీనికి దార్ఢ్యముగ "సరసిజ వైరివైరి నెక సక్కెములాడెడు మధ్యమంబుతో సరసిజవైరివైరినగఁ జాలెడుమేలగు కప్పు కొప్పుతో, సరసిజవైరివైరులపసం దులఁ దూఁగు కుచద్వయంబుతో సరసిజగంధివచ్చె నలుసన్నిధికిఁ మదనాశుగంబనఁ" అనుపద్యము మున్నగుకొన్ని పద్యములు పట్నములో నలచరిత్ర యాశుధారగఁ జెప్పినపుడు చదివితిమని మాగురువుగారికి వినిపించిరి. ఆపై పద్యములనే గుంటూరిలో జరిగిన రెండపసభలో సావిత్ర్యుపాఖ్యానములో "నలుసన్నిధికిఁ" అనుచోట "నృపసన్నిధికిఁ" అని మార్చి చదివిరి. ఇటులనే "నిష్కపటస్వభావమున" ఇత్యాద్యనేకపద్యములు శ్రుతపూర్వములే వినవయ్యెను. ... ...

(1912 సం॥ ఆర్యమతబోధిని 8 వ సం పుటమునుండి)

..... వీరు (కొప్పరపువారు) చేసికొనియున్న పద్యములు చదువుదురనుట సత్యమునుగాదు; అసత్యమునుగాదు. అదివఱకుఁ జేసికొనియున్న పద్దెములొకింత సారము కలిగియుండును. అప్పటికప్పు డల్లునవి చాలపేలవముగానుండును. వీరు చెప్పిన పద్యములే మరల మరల చదువుచుందురనువాడుక పూర్తిగా నసత్యము కాదు. ఒక్కసారియే విన్నవారి కీవిశేషము తెలియకుఁ గాని రెండుమూడు సభలకుఁ బోయి విన్నవారికి సందియము తీరిపోవును. గంజామువారియింటను, గళాశాలలోను జదివిన పద్యములు కొన్ని పోతాప్రగ్గడ వారియింటను వచ్చినవి...

గీ. 'అమ్మతో'డని 'బాబుతో'డని వచించి
జందెములు వట్టికొని సరస్వతిని సాక్షి
భావమున నిల్పి నమ్మింపవలయునంత
కర్మ మేమిటి కథ్యాకవనమేల.

మ. అవధానాదుల భిన్నభిన్నముగ నాయావృత్తముల్ గోరఁ జె
ప్పువిధానం బది యాశుగాది ! యచటఁ బూర్వోక్తముల్ చేరు నం
చెవఁడుఁ బల్కఁడు పల్కినేనిఁ ద్రుటిలోనే వానినమ్మింపనొ
నెవఁడున్నమ్మనిపూన్కి యేల యని మే మీక్షింప మీయాశువుఁ.

గీ. భిన్నభిన్న విషయంబులు పెట్టిచెప్పి
నమ్మఁగాఁజేయవచ్చు నిక్కమ్మ బుధుల;
నంతియేకాని కథలుఁగళ్యాణములును
జెప్పినమ్మింప లేమింత సిద్ధ" మనుడు.

గీ. ఉత్తరము లేనియట్టియాయుక్తిఁజూఁడ
నన్యమేమియుఁబలుకక "యీనునిజమె
నమ్మవలె నమ్మకున్నను నమ్మఁజేయఁ
దగినయాధార మదిలేమి తథ్య"మనియె.

క. పిదప"నిది యితరవిషయము, సదమలమగుమీదుపూన్కి సత్యమ యగు" నం
చెద నతనికొంకు దీర్చిన, పదపడి వా రెల్లఁ జనిరి భవనంబులకున్.

గీ. వెడలునపుడు కొప్రంపుఁగవి యొకయింత
తనదు మదినొచ్చినతెఱంగు కనఁబడంగఁ
"దమకు సాధ్యముగానియద్దాని నొరులు
ఖండనముసేయు నెందునుగలదె"యనియె.

క. అనుమాటకు మార్పలుకక, చన నిచ్చి యనంతరంబు చర్చించిరి యా
తనితుదిపలుకునఁ గలదు, ధ్వనియును నాతనికిఁ గలుగుదరోద్ధతియున్.

చ. తిరుపతి యిట్లుపల్కఁ "వెనుదీయపు పత్రిక యెందు కంపి తీ
వరయక యక్కటా ! సుకవితాచరణంబు లనంబు లేదు త
త్పరిచితి కించుకేనియును బొండితి గన్పడ దెట్లొ యూరకే
పరుగిడువారిపై నెటులు పర్వె భవత్కరుణాకటాక్షముల్ !

తే. గీ. వెట్టివెల్నాఁటి గాన వివేకియయ్యు
నాశ్రయణమునకోడి నీకలప్రభాక

రుం డొన ర్చె 'సిపారసు' నొండు నీదు
తెలివి యేమయ్యెఁ! బద్దెముల్ గిలుక నేల?

ఉ. ఆగ్రహ మేగుదెంచిననున ట్లై యనుగ్రహమైన నట్లనీ
యుగ్రత, నీదయోదయము నొక్కని దించు మటొక్కనిఁ యశో
వ్యగ్రు నొనర్చు నీకివి కళాకళ, లట్టులె కాదయేని నీ
వాగ్రచనావిశేష మెటు పర్వెను గొప్రపువారివోఁదికిఁ.

క. నిన్నటిసభలో నెదొ చె, ప్పెన్నా రాయణ ! యదియుఁ గవిత్వమె యకటా!
నిన్నే మనందుఁ గనుమోఁ, దన్నెఱి మెచ్చంగ రాదె తత్తఱమేలా.

చ. పురపురఁ బంపినందులకు బుద్ధిని జెప్పెద రింకఁ జూడు వా
ర్పరపర చెప్పుపద్ధతిని బాడఁ గలాఁడవె నీవు? లేనిచో
గరువమెకాని యాశుకవి గాఁ డలవెంకన యంద్రు సూచనా
స్ఫురణము కొప్పరంపుఁగవి పోవుచుఁ గన్పడఁ జేసెఁ జూచితే"

చ. అనవుడు వేంక జేశుఁడను "నంతకు వచ్చుట నిక్కమేని నేఁ
బనిగొనువాఁడ నప్పనికిఁ, బస్పస నాశువె చెప్పలేనె ! యం
దునకుఁ బ్రయత్న మేల! యిదె తుందుడుకుం గవితఁ వచింతుఁ గ
న్గొను"మని చెప్పఁగాఁ దొడఁగెఁ గొక్కిరి బిక్కిరిపద్యపుంజముల్.

చ. తిరుపతి యిట్లు పల్కఁ, నిడిదెప్పరమే, "తుద కెట్టులబ్బె నీ
తురకలబాస" యంచు నిను దూఱుదు రక్కట ! పండితుల్, యశ
స్కరపుఁ గవిత్వముఁ గలుపు * సత్కవి కియ్యది త్రోవ గాదు, కా
దరయఁగ నాశు వియ్యది; రయంబునఁ బాడినయంత నాశువే?

---

* (శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రులుగారి వ్యాసమునుండి.)
.....మఱియు నీయాశుకవిత్వమందు గంట కిన్నవందల పద్యములు కావలయున నియేకాని యిట్టి యిట్టిపద్యములుండవలయును, అన్వయము సరిగనుండవలయును గణములు, యతులు, ప్రాసములు, ఛందము, వ్యాకరణము, శబ్దము, అర్థముసరిగ నుండ వలయునని నియమములేదు. ఊన్నదన్నను లాభములేదు. ఆపిచ్చిధోరణి లో నొక ప్రాసమునకు మఱియొక ప్రాసము,నొకపద్యమునకుమఱియొక పద్యము, మూఁడు చరణములు రెండుచరణములు, రెండున్నరచరణములు,నొక్కచరణము గలపద్యములు పుట్టుచుండును. మఱియు నసేక మహాదోషములిందు నిండియుం డును. అట్టియాశుధారా కవిత్వము వినునప్పుడు మదికింపు సంపాదింపదు. ఓటి తాటియాకు చేద వాయించుచున్నప్పు డెట్లుండునో యట్లు వెగటుగానుండును

చ. నిజమగు నాశుధారయన! నెన్నెనె తెత్తెతె పెపై పేలు లే
కజతరుణీ కృపక గలము నాఁగక చెప్పుటో గుప్పుటో యగుక.

అని నిశ్చయముగాఁ జెప్పఁగలను. ఇది పద్య మెఱుఁగని పామరులకుఁ దక్కఁ దక్కిన వారికందఱకు నిట్లే యుండుననియుం జెప్పఁగలను. ఇట్టి కవిత్వముచెప్పు టకుఁ బ్రయత్నించువారు గురులఘుజ్ఞాన మించుకంత సంపాదించుకొని యిప్పు డిప్పుడే ప్రపంచమునఁ దలయెత్తుచున్నవారని నిశ్చయించుకొనునది. అట్టివారికి నహంకర్తృత్వాభిమానము మెండు. వీరేక్రాగుచున్నపాలు. ... (ఆంధ్రభారతి)

(23 వ జూలై 1912 సం॥ సువర్ణ లేఖలోని, టంగుటూరి శ్రీరాములు, ఫ్లీడరు, బి. యే. కార్లిలియక ఎడిటరుగారి వ్యాసమునుండి)

సుకవులా - శుకములా.

..... కవిత్వమన నేమో కవులనగానేమో చక్కగ తెలిసియుండవలసిన సదభిప్రాయులగు కొందఱు విద్యాధికులుగూడ ఇద్దరు కవిమాత్రులను లేక యేవో పద్దెము లల్లగనేర్చినవారిని దైవసములుగ పూజించుచున్నారు. వారిని కొప్పరపు కవులని పిలచెదరు. మరికొందరు సరస్వతీ అవతారములనియు కవిచక్రవర్తులనియును భావించుచున్నారు. అక్కడక్కడ వారికి స్వర్ణపత కములు నగలు బహుమానములు,కవిసింహులు, కవిచంద్రులు, కవిభాస్కరులు మొదలగు బిరుదనామములు నెన్నియో యొసంగబడుచున్నవి నవయౌవనులును విద్యాధికులునగు శ్రీపిఠాపురమురాజుగారు గూడ వీరి చిత్తజల్లుమాటల కవన మున మోసపోయి ఈ రెండవరకముపద్యనిర్మాతలకుగా రూ 1116 లు పాడు చేసిరి. ఏది మంచికవిత్వమో, ఏదికాదో యసునంశము నింతమంది విద్యా ధికులు సైత మెఱుగకుండుట మిక్కిలి వింతగనున్నది. వింత వింతధ్వనులు గలమాటల కవిత్వమునకు పశువులుమ, బొలురును, ఆటవికులును, సంతసింపదగి నది. విద్యాధికులన్న నట్టికవిత్వముగాక కొంత సత్కవనమును కోరదగినది. అవాచకములనో సువాచకములనో ఛందోబద్ధముగ వాగ్యుటగాని నుడువుట గాని కవిత్వముకాజాలదు. ... ఆంధ్రకవిత్వము యొక్కయు ఆంధ్రవాఙ్మ యము యొక్కయు నభివృద్ధిని కోరుపట్ల ప్రజ్ఞారహితమును అనర్థదాయక మునగు కవనమనబడుచున్న కొప్పరపు సోదరుల యాశువును నిరసించుటకు బదులు ఎందరో అనాలోచనముగ వారికి పోత్సాహము గలిగించుచున్నారు. ఆంధ్రకవిత్వమును ఆంధ్రవాఙ్మయమును నభివృద్ధి నొనరించు మార్గమిదియేనా? ఆంధ్రవాఙ్మయమున స్వతంత్రగ్రంథ రచనకు ప్రోత్సాహముకలిగించు మార్గ మిదియేనా! సుకవనమందు సదనురాగము గలవారందరు ఇట్టి కవన మనెడి

గజిబిజి వడ్లుబియ్యమును గాఁ బచరించుట నిన్ను బోఁటి యా
రజపుఁగవుల్ గొనందగదు రంకుగతిఁ బరుగెత్తు * టాళువే!

యాశువును నిరసించుట విధాయకమగునా, కాదా? పిఠాపురము రాజు గారి వంటి ధీయుతులుగూడ ఈకీతిగల కవిత్వమునకుగూడ 1116 లు ఎందుకు పాడుచేయవలెను....

(1912 సం॥ 19 జూన్, దేశమాత సుండి)

..... అయితే నేను వారివీరమాటలను విన్రాయువాడనో కానో నన్ను ఎరిగినవారందరు ఎరుగుదురు. నాతో ఎదురుగా వాదించిన వారి నందరను కొప్పరపువారి కవిత్వము నిజమైన కవిత్వము కాదని ఒప్పించియున్నాను. మాపత్రికలో వీరి కవిత్వమును గురించి నాకు తీరుబడిగావున్నప్పుడు ముందు ముందు విశదముగా తేటతెల్లముగా వ్రాయు నుద్దేశముతో నే మాగత సంచికలో ప్రచురించిన చిన్న ఉత్తరమును నేను వ్రాసియున్నాను. చర్చలకు వాదములకు కొన్నికొన్ని నీతి పద్ధతులున్నవి. ఆ పద్ధతులకు లోబడి చర్చించువారితో చర్చించుటకు నేను సిద్ధముగానున్నాను. వారు పొగడినారు వీరు పొగడినారు కాబట్టి మీరుపొగడవలెనంటె నేను ఒప్పుకొనువాఁడనుకాను. కవనమనగాఏమిటో,కవులనగానెవరో,కొప్పరపువారి కవనము ఎట్టికవనమో ఈ అంశములునిమ్మళముగా చర్చించి నన్ను ఒప్పించినయెడల నేను వారికవనము పొగడుటకు సిద్ధముగానున్నాను. చర్చించవలసిన అంశములను గంగలోకలిపి పచ్చిబూతులపంచాగములువిప్పి దెబ్బలాడ తలచుకొన్న గొప్పగొప్ప పండితులతో సమానముగా దెబ్బలాడ శక్తిలేనివాడను కనుక, వారితో నేను చర్చింప తలచుకోలేదు. తిరుపతి వెంకటేశ్వరకవులని పిలువబడు వారికిన్ని కొప్పరపుకవులని పిలువబడు వీరికిన్ని గుంటూరులో జరగిన కాట్లాటవంటి కాట్లాటకు నేను శక్తిగలవాఁడనుగాను. 18-6-12 టంగుటూరి శ్రీరాములు.

* (అభినవసరస్వతి, ఆచార్యశిష్యవ్యాసమునుండి.)

.....కావున సరస విద్వత్కవివరేణ్యుల కవిచ్ఛిన్నమును నిర్దుష్టమును దాత్కాలికమును నగు పద్యధారయే యాశుధారగాని పలుతెఱంగుల బాదనియమములేని తోడుపదము కొనదాఁక పెట్టుకొని గంటకిన్ని యన్ని యనులెక్కతో నవసరము లేదని నా యభిప్రాయము.

(సువర్ణలేఖలోని టంగుటూరి శ్రీరాములుగారి వ్యాసమునుండి)

.....స్వతంత్రములును మానవమనోభావములను వెదచల్లునట్టివియును నిర్దుష్టములును, నూతనములును, జీవయుతములును, ఉత్సాహకరములును నగు పద్యములు 10 వ్రాసిన రెండవరకముపద్యములు రెండువేలైన నా 10 కి సరిగాజాలునా?

తే. గీ. * ఆశుకవిత యనఁగ నదివేఱు శ్రీశిష్ట్లు
కృష్ణమూర్తి జగతి కెఱుఁగఁజేసె
నంచువిందు మట్టి యసమానవిద్వాంసుఁ
డేడ ! యిట్టి కుకవులేడ ! "యనుఁడు.

ఉ. "ఆకవితాఁవిశేష మది యక్కఱ లే దిట, వేగ మొక్కఁటే
చేకొనిపోవ నీజనులచిత్తము మెచ్చెడి, సిగ్గు వీడి నే
నాకవితఁ రచించి దురహంకృతి మాపెద, నింక నెందు నా
పై కతఁ డేగుదేఁ డని ప్రపంచక మీవు నెఱింగినట్టిదే.

ఆది యట్టుండనిండు. చిలుకపలుకులు పలుకువారిని మహాకవులని మిన్నుముట్ట కొనియాడువారు కవిత్వమును గూర్చియును కవులనుగూర్చియును తమకుగల యల్పపరిచయమును లోకమునకు వెల్లడిచేసుకొనువారగు చున్నారు.

(శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రులువారి వ్యాసమునుండి)

.....ఆశువునం దభ్యాసము చేసినవారు తమకవిత్వము (గంట కిన్నివందలను లెక్కగలది) వాగ్రూపముగాఁగాక లిఖితరూపముగాఁ జేసినప్పుడుగదా మెప్పునకుఁ బాత్రిమగును. వాగ్రూప పద్యసంఖ్యలో నిపుడు కొన్ని రెట్లు తగ్గినను దృగ్గోచరమై విమర్శపాత్రమై యిదమిద్ధమనుటకుం దగియుండును. ఇట్టి లిఖితరూపమగు నాశుకవిత్వము నవసరముపడె నేని యొరులకుం దీసిపోకుండ నేనిప్పటికిని జెప్పుటకు సిద్ధముగా నున్నాఁడను. (ఆంధ్రిభారతి)

(* 1912 సం॥ ఆర్యమతబోధిని 8 వ సంపుటమునుండి)

.....ఇటీవల శిష్ట్లు కృష్ణమూర్తికవి, మాడభూషి వేంకటాచార్యకవి లోనగు ప్రబంధకర్తలును నాశువునందుఁ బనిచేసిరి. ఇప్పుడు పనిచేయుచున్న వారును బల్వారుకలము. సర్వవిషములఁ బ్రౌఢులు రసవత్ప్రిబంధకర్తలు నగు మహాకవులు కొందఱు వినోదముకొరకై యాశుకవిత్వమునుగూడఁ జెప్పుచురాఁగా రసవంతమగు ప్రౌఢకవిత్వము చెప్పఁజాలనివా రాశుకవిత్వము చెప్పుటకై బయలువెడలి రసహీనమైనను వృత్తనియమాపాయము కలిగినను భావశూన్యమైనను నెట్లో పద్యములల్లుటయే ప్రధానముచేసికొని నీరసపద్యముల ప్రాయుటకుఁ బ్రారంభించి ఆకవిత్వమునకు రసభావాదులు ప్రధానములను దలంపుపోయి త్వరగాఁ బద్యములల్లుటయే (యుత్తమగుణముగా నెంచుకొనువారును గంటకు నూఱులకొలఁది పద్యములల్లువారును బల్వారు బయలువెడలిరి. నిక్కమగుకవిత్వముయొక్క విలువ రసజ్ఞులగువారికిఁ దెలియుచుగాని జన సామాన్యమునకుం దెలియదు. లోకములో రసజ్ఞులు తక్కువగను దక్కినవారు హెచ్చుగను నుందురు... ...

క. ‡ వీరిరువురు నీరసగతి, గా రచియింపంగలారు కవనము, రఘువం
శారంభతం ద్రు లవధా, * నారామోదారజాత కాష్టమచంద్రుల్.

---

‡ (కాశ్చెర్ల శ్రీనివాసరావుగారి పొత్తమునుండి.)

.....వైదికులు సత్యమునుమీరి నిందించుచున్నది లేదుగాని కొప్పరకవులు నియోగులనుశాఖాభిమానము నొక్కటానిని పెట్టుకొని కొందఱు నియోగిపుంగవులతిమాత్రముగా వారిని ముఖస్తుతిచేసి వారికొక విధమైన నష్టమును గలిగించుచున్నారు. వీరి సభలకు నేనుజని చూచియున్నాను. వీరికిఁ బుట్టుకీటుతక్కువ, కవిత్వము పేలవముగా నుండును సహజమైన కవితాధారకలదు. వీరు కొంత కాలమింకను గురుకులవాసముచేసి బాగుగా గ్రంథపరిశోధనముచేసి యాపైఁ గవిత్వము చెప్పుటకు మొదలుపెట్టిన బాగుగానుండును. ... ...

(1912 సం॥ ఆర్యమతబోధిని 8 వ సంపుటమునుండి.)

ఇఁకం గొప్పరకవుల యాశువుంగూర్చి ముచ్చటించుకొందము. వీరికి సహజముగా గవితాధారకలదు. బాల్యమునుండియును వీరుపద్దెముల నల్లుట కలనాటుపడియున్నారు. కాని సంస్కృతముగాదు తెలుగునందున సైనను మంచిపాండిత్యము సంపాదించుకొని యుండలేదు. గ్రంథపరిశోధన మంతగాలేదు పిండికొలఁదిరొట్టె యని కోవిదులకు వేఱుగఁ జెప్పనక్కఱలేదుకదా - వీరు వడిగఁ గవిత్వము చెప్పుచురనుటకు సందియములేదుగాని యది పేలవమై బహుదోషములు కలిగి మూడు వంతు లర్థశూన్యముగా నుండును. ... ...

(12-9-11 (Marutur) పురవాసుల యుత్తరమునుండి)

.....కొప్పరపు వారు... తెలుగునందు బాల వ్యాకరణమైనను చదివినట్లు కను పడదు. నోటికి వచ్చినట్లు తప్పులొప్పులు తెలియక రసజ్ఞానమంతకు మున్నే తెలియక చెప్పువారి ఆశుకవిత్వమునకే... ... ...

---

*(ఆర్యమతబోధిని. 8 సంపుటము. 3, 4, 5, 6 సంచికలనుండి)

కొప్పరకవుల యవధానము.

కొప్పరకవు లాశువుగాఁ బద్యములల్లుటమాటయటుండ వీరు సభ్యులుకోరి వరీతిగాఁ బద్యములఁజెప్పుచు శతావధానాదుల సరిగఁ జేయఁగలరాలేదా యను సంశయము లోకమునకుఁగలదు. ఏమన వీరట్లు చేయఁజాలరని వాడుక పుట్టిన తరువాత గుంటూరులో శతావధానము చెప్పఁబోయిరి గాని యది చెడినది. కవి గారవధానమధ్యమునఁ దలనొప్పివచ్చి పడిపోవుటచేత నదియాగిపోయినది చెన్న పురిలో శ్రీ రెంటాలవేంకటసుబ్బారావుగారొకకథనిచ్చియొకకొన్ని నియమములు

ఈ. ఆశువు చెప్పువారలకు నందఱికిఁ సులభంబ నిక్క మ
త్యాశువు దానితాత పరమాశువు సైతము, నీద్వ్యయంబు నే
కోశమునందు లజ్జయును గొంకును * వీడిన యుత్తరక్షణం
బే శరణాగతంబగు; జయం త్రవి వీడినవారు లోకముల్.

కోరి యట్లు చెప్పఁడనినప్పుడును వీరికి జబ్బుచేయుటచే నాఁటిసభ యాగిపో యినదఁట. అది దైవవశము కావచ్చును అయినను బల్వారకు సందేహము మాత్రము బాధించుచున్నది. రవిపత్రికలో వ్రాయబడియున్నట్లుగా శతావధానులు, అష్టావధానులు పెక్కండ్రుకల యీపురియందు వీరొక సభలోనైన శతావధానము చేసియుండిన బాగుగానుండును. అట్లు చేసియుండలేదు. "ఆంధ్రభాషావధూటికి నివాసమగు నీపురమున శతావధానులు, అష్టావధానులు, పెక్కండ్రు కలరు. అట్టి పండితులందఱు కలసి యీసోదరుల కొకబిరుదము నిచట కూడ నిచ్చుట యుచితము" అని రవిలో వ్రాయబడియున్నది. సోదరకవులు కాకినాడపురమునంగల శతావధానులు అష్టావధానులును మెచ్చఁదగు రీతిగా నవధానములఁ గావింతురేని వారు బిరుదుల నిచ్చుటకును సందియములేదు. పురజనులు కోరలేదు గనుక చేయలేదనుటకు వలనుపడదు. శ్రీవల్లూరిరాణిగారు తామొక సభచేయింపఁదలంచి యున్నామనియు నిదివఱకు నాశువుగా నాకాశపురాణములు రెండుమూడు చెప్పియున్నారు గాన మేము శతావధానము చేయింతుము మీకిష్టమేని తెలుపుఁడు అని కొప్పరకవులకు వ్రాయించియుండఁగా మేము వెళ్ళిపోవుచున్నాము. గాన నిప్పుడు చేయలేమని సమాధానమిచ్చిరి. అట్లు సమాధానమిచ్చిన తరువాత నాలుగు దినములవఱకును నిచ్చటనేయుండిరి. ఒక సంపన్నులును సభ చేయింతుమనియుఁ దగురీతిని సన్మానింతుమనియు వ్రాసిననుగూడ శతావధాన మొనరింపకయే యీపురమునుండి వెడలిపోయిరి. అట్లు చేయక శతావధానముచేసి పిమ్మటఁ జనిన బాగుగా నుండును.

* (శ్రీ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రులవారి వ్యాసమునుండి)

... ... నాకుఁ దొంటి నుండియు నాశుకవిత్వమందభ్యాసముకలదు. మఱియభ్యాసమును క్రమక్రమముగాఁ దగ్గించుటకుఁ జాలప్రయత్నముచేసి. శ్రమపడి కొంతవఱకుఁ గృతకృత్యుఁడనయితినని విన్నవించుచున్నాఁడను. ఈవఱకుఁ బోతుఁగవిత్వ మభ్యాసము చేయవలయునని ప్రయత్నించువారు కనుపడినచో నెల్ల (పుల్లియాకు)— "గీ. పుల్లియాకుఁజూడఁ జిల్లలు దినివేయ । రోడ్లయందుఁ దిరుగ నడ్డుపడుచు । బాటసారి గమికి బాటుగూర్చెఁడుగానఁ । జక్కఁబెట్టి వలయు జనవరేణ్య॥" పెండ్లికి:— క॥ పెండ్లికిఁ బీకినమేనికి । పేండ్లమ్మను గలుగఁజేసి వెసనెత్తురులుఁ । గుండ్రముగఁ బుట్టఁజేయుచు । నాండ్రకు మగలు

చ. పలికెడివేళ మధ్య భగవంతునినామము సాకెకుఁ యతి
స్థలమునఁ దూర్చి కొందఱు ప్రసంగమొనర్తు రెఱుంగుదే! యటే
యలవడి రీకవుల్, సులభమాగతి నందఱు నేర్వవచ్చు నా
పలుకులు నీకవిత్వము; నపత్రప రెంటికిఁ గూడఁ ద్యాజ్యమా.

చ అతితరమైన యాశువు మహాకవి చెప్పనుగాక, కాకవి
ప్రతతి వచింపఁ గాక యొకపద్ధతిపే దొసఁగుల్ పొసంగు, నా
చ్యుతి మతికెక్కఁ సూరులకు, నంతకు "సర్వము తోఁటకూర సం
గతిఁ" గనుపట్టు భేదమిది, గాక సమస్తము తుల్యమే యిఁకఁ.

చ. నిలిచినయప్డు నాదము జనింపనిజీవము లుండుఁ గొన్ని, యి
ట్టులె యొక కొంతమందికిఁ గడుంగడుఁ బర్వుచొటఁదప్పఁ దా
నలవడవంట! కైత, యది యట్టిదయే యగునేని దానికిం
గలుగు రసంబె దీనికిని గల్గు నటంచు వచింపఁ టొప్పదే.

క. ప్రతికెడి నాడియు 'వాచియు' ప్రతికెడి కవితయును దగిన వడిగల్గి యథో
చితగతి నడుచుట యుక్త "మ్మతి సర్వత్ర" యని పెద్దలాడుట వినమే.

శా. 'ఆలోచించి రచించువారలకు లేవా! దోసముల్, మాకు నే
లా లేకుండెడి!' నండుగొఁద, అది వీలా! యట్టులేనిఁ ధరా
పాలుండఁగ మనమొక్కయన్న మెకదా! భక్షింతు, మప్పట్టునఁ
వాలాయంబుగ భేద మే మనిన, నెవ్వారేని సైరింతురే.

ఉ. పద్దెములల్లు మంచనెదొ! పంబలపాటలు పాడుమంచువో!
సుద్దులు చెప్పుమంచనెదొ! చూతువుగాని మదీయధార, యే
హద్దును బద్దు లేనియెడ నాశువుచెప్పు టదేమిలెక్క! యీ
విద్దెయఁ విద్దెయే! యిది కవిత్వమె! దీనికి నింతయేటికిఁ.

మ. మను శ్రీనాథుఁడు గొల్లసుద్దు లొకటఁ మూర్ఖావనీశుల్ తనుఁ
ఘనవిద్యత్కవి మెచ్చ లేనితపినే కట్టెఁగదా! యంతక
న్నను నుత్కృష్టకవుల్ గలారె! మనముఁ గైకొందమామార్గ; మీ
ఘనులఁ మెచ్చుఁగఁ జేయ వచ్చి యిఁకఁగొంకఁ లాభమేముండెడిఁ?

మును సుఖమునతుకు నరేంద్రా॥ ఇత్యాదులు సర్వదా చెప్పుచు నభ్యాసముచేయ వలయును. ఇట్లు చేసినచో గంటకు 4, 5, 6 నూఁతులవఱకుం బద్దెములు చెప్పు మహాశక్తి 2-3 నెలలలో బరిపూర్ణముగాఁ గుదురునని దృఢముగాఁ జెప్పఁగలను.
(ఆంధ్రభారతి)

క. పద్దెములకన్న నాశువు, సుద్దులలో నెక్కువేగుఁ జూపించెద నా
సుద్దియుఁ జూతువు నాకీ, విద్దలలోఁగలదునూ! ప్రవేశంబుసభా.

క. రయమే ముఖ్యమువీరికి, భయమేనిఁ! యదే యిటఁ సభఁ జూపింతుఁ.
నయవిదుఁడు కాళిదానుఁ డ, నియె * గ్రామ్యసభఁ గుఱించి నీవదివినమే

క. కల రెండ యేని యిటఁ బ్రా, జ్ఞులు వారికి వీరికవిత నుంతయుఁ బడ దే
కలయు నెఱుంగని తల్లి, ప్పులమారులె వీరి కిడిరి మను బిరుదు లిటఁ.

క. వారలె వీరిని మనపై, కారోహింపంగఁ జేయ నాలోచనముఁ
వారక చేతురు తుదకుఁ, సారాసార పరిసంగచర్చయు వచ్చుఁ.

గీ. ఏమివచ్చిన వచ్చుఁగా కెంతమనకుఁ
దోఁపఁగాఁజేయు నాత్మ నాతోర్వఁదక్క
నిచ్చకపు మార్గమునఁ బోవుటిది హుళిక్కి,
ప్రాజ్ఞలోకంబు మెచ్చనిఫక్కి.యేల."

క. అనివాదించి పిదపఁ గ్ర, న్నన భోజన మాచరించి నాఁటిసభకుఁ బో
యినపై జరిగినకథ చె, ప్ప నవసరం బంత లేదు పత్రికలుంటఁ.

ఉ. ఊరును బేరు మార్చికొని యూరక ప్రాసినపిచ్చిప్రాఁతలఁ
గౌరవ మెవ్వఁడుఁ ఘనుఁడు గైకొనఁ, డెవ్వఁడొ యట్టివాఁడె త
ద్వార మెఱింగియుండియును దానిన యూఁతగఁ జేసి యేవియో
కాఱులు గిల్కఁజుండు నవి ఖండిత మైనను వాఁడు గైకొనుఁ.

ఆ. వె. ముఖ్యమైన యంశముల కుదాహరణంబు,
తగిన వారి ప్రాఁతదక్కఁ గొనము
చరితమాత్రఁ జెల్పుసంగతి కెవ్వరి
వేని గొందు మింత యెఱుఁగు మంబ.

శా. ఏకారామయగారు లోనయిననా రే కారణంబైన నే
మీ! కొపర్యింపుఁగవిఁ సహాసనము పై నెక్కించ నుంకించి; రే
సాకో సభ్యులు చూపి యూఁగి, రది చర్చఁ బెంచె, నామోద నే
యేకల్లోలములేని గల్గె; నటుపై నేమందు మాప్రాఁతలఁ!

---

* "బుధజనఇవ గ్రామ్యసదసి" (కాళిదాసు)

మ. సభలో విద్వదుదారస్థ్ర వివరస్థానోన్నతిఁ బొందరా
మి భరంబున్ గని తత్క్షణంబ చని బల్మిన్ బంచుగుల్ నూప బల్
రభసప్రక్రియఁ బంపెఁ బత్రిమును ధీరమ్మన్యపున్ వాఁతతో
నభయుఁడై యలకొప్పరంపుఁగవి మా కానాఁటనే రాతిరిన్.

ఉ. ఇంచుక విస్తరించి వచియించెద మాసనచర్చలోని యా
మంచియుఁ జెడ్డయుఁ విబుధమండలియుఁ భవదంతరంగముఁ
గాంచునుగాక;కూకలిడఁ గాఁదగువారిని మందలించుఁగా;
కంచితు లైనవారలకు నబ్బఁగఁ జేసెడిఁగాక కీర్తులఁ.

చ. ఒగి సభకేగు ముందఱఁ జలోక్తికి వెంకటశాస్త్రి తిర్పతిఁ
దగఁగని "నేఁడు నీశతవధానము కొప్రపువార లాశుధా
రఁ గురియఁ జేసి మెచ్చెదరు రచ్చనుగూడ "నిదేటిధార" యం
చగడుగఁ బ్రొద్దుటంబలెనె యాడుదొ! యేమె!"యనంగ నాతఁడుఁ

ఉ. హాయిగ నుండెనేని "వహవా! యనిమెచ్చి బహూకరింతు, లే
దా! యది నిన్ను ఁబోలె విని యాదరము న్నటియింప నేర,"నా
రాయణ! ఓమ్ హరో"మనుచు నాడుట నిక్కము, యింకనైన వా
రీయలవాటు మానికొని యిం పగుషక్కికి వత్తు రొప్పుగఁ.

క. * హరిదేవర సుబ్బాయని, తెఱఁగునఁ జనువారి మెచ్చితివి వారలు నీ
మరియాద కలరి దానికె, గరువముగొని బాగుపడెడిగతిగన రకటా.

ఘా. సంగీతం బన రాగపల్లవులు నిచ్చల్ సత్స్వరో ద్రేకపున్
భంగుల్ గాని; యపస్వరాపలయదాంపత్యంబు దైవార నే
రంగో నించెడి గూని రాగము లనన్ రా,దట్టులే చిత్త ము
ప్పొంగన్ జేయునదే కవిత్వ; మితరంబో! పో! కపిత్వంబె యా.

చ. డివిడివిడివ్విడివ్వి గరిడీలు రుచించునె యన్న, నిక్కమే
యపమతి నేసి నట్లగుఁగదా! యపు డిట్లనుచో ననంగ, నే
నవమతినేయ,నక్కవులయం దభిమానమె నాకుఁగూడ, నే
చవియును లేని పద్దెములు సైఁపవు నాచెవి కేమిసేయుదున్!

(* 1912 సం॥ 8 వ సంపుటము, ఆర్యమతబోధినినుండి)

..... ఈదినములలో నాశువునందే కాలము గడపిన వారునుగలరు. కీర్తిశేషు లైన హరిదేవర సుబ్బరాయ కవిగారిట్టివారే. ఈ సుబ్బరాయకవిగారు మనకొ ప్పరపుకవులవలెనే పద్యములతోడనే వడిగాఁ బ్రసంగించెడివారు. తుద కాయన కవిత్వమంతయు గాలిపాలే యయినట్లున్నది. ... ...

శ. వారినె యనసేటికి ని, స్సారంబులు నీవియేని సైఁపవు, నీపై
గౌరవములేదె నాకు? వృ, థారటనమ్మునకు నలయ తజ్ఞుఁడు కలఁడే?

ఉ. ఆడుదు నేను బ్రల్లదము లాడినదాడకయుండ నట్లు నీ
వాడఁ గలాఁడవే యనిన నార్యుఁడు దానికి సిద్ధమైనయ
ట్లే డివిడివ్విపాట కెటు లీవు గడంగెదు చెప్పుమయ్య! నీ
పోఁడిమి దానఁ జేసి చెడిపోదె! బుధుల్ హసియింపకుందురే!

మ. మనకుఁ సాధ్యము గాదఁ టాకవనసామర్థ్యంబు! కొపర్ంబు దా
ననియెఁ బ్రొద్దుట వింటివే! యది నితాంతాహంకృతింబట్టి వ
చ్చినప, లెక్కట్లును దప్ప వీ దినము 'కుస్తీపట్టు' లీ విద్ధ శాం
తిని బోధించెద వూరకుండెదవె యేదీ! చూత మప్పట్టునఁ.

క. నాకెందు కూరకుండెద, నీకుఁ సివ మెక్కనేని నేఁ గాదుగదా,
లోక మ్మెల్లను నొకటై, తాఁకియు వారింపలేమి తథ్య మెఱుఁగుదుఁ."

క. నాపుడు "మనకెందుకు వా, చేవో పద్దెములు చెప్పిరేని వినుము, లే
దా! వినక యూరకుండుము, నీవలెఁ బ్రితివాఁడుఁ చెప్పనేర్చునె కవితల్!

క. పనివడుచోఁ గయ్యంబది, చనుఁగాక వృథాగనేల, సత్యమనుచుఁ బ
లికిన నది సత్యమెయైనను, మనమున నవ్వారి కొదవు మాత్సర్యంబుల్."

క. అనుచు భవిష్యత్సూచన, కనుగుణముగ నాడికొంచు నరిగిరి సభ కే
మనవచ్చు దైవఘటనం, బును! సభలో బీజమొకఁడు మున్నే మొలిచెన్.

(ఆ స న చ ర్చ)

* ఉ. ఆసనమొండువేసి, రదియక్కఱలేదని కొంద, అున్నచో
దోసమె! యంచుఁ గొందఱును బోఁచినయట్లు వివాద మెంతయున్
జేసిరి కొంతసేపు, పయిఁజెప్పిరి కొప్రభువారికోసమై
వేసితిమంచు వేసిన వివేకులు గుట్టుని బైటి కెక్కఁగన్.

ఉ. "కొపర్భువారి కాసనము కూడదు నేఁ"డని కొంద, "ఔర! యే
మపర్థితాత్మలే! యటుల నాడుట కం"చొకకొంద, "అంతయున్
సుప్రథితుల్, తథాపి యది చొప్పడ" దంచును గొంద, తీగతిన్
బర్పర్థమంబు వాదమును బాచుకొనన్ బొనరించి రెచ్చుగన్.

---

* (1911 సం॥ 7వ సంపుటము, ఆర్యమతబోధినినుండి)

—: రెండవదినపు చర్య. :—

.....మొదటిదినము మిక్కిలి వర్ణనీయముగా నడచుటచే నాకీర్తి పురం

మ. "ఘనులౌ సత్కవులున్ బుధుల్ శత మిటన్ గన్పట్టుచున్నారు వా
రిని గా దంచును గొప్పరంపుఁగవిగారిన్ దెచ్చి యర్చించు టూ
హ్పనో కో!" యంచొక కొందఱాడ, "నదియొప్పున్ దుల్యుఁడీతండు త
క్కినవా ర్గా" రని కొంద రందునొకయు క్తిన్ జెప్పిరొప్పారఁగన్.

బునందంతటను వ్యాపించి రెండవనాడు పురజనులు చాల హెచ్చుగా సభకు విచ్చేసిరి. సభాభవనము చాలినదికాదు. రంగస్థలమున మొదటిదినమున నిద్దరు కవులకును సభాధ్యక్షునకును వేసిన మూడుకుర్చీలును గాక నేడెవరిచేతనో వాలవకుర్చీకూడ రంగస్థలమున నుంచఁబడినది అప్పుడు సభలో నీక్రింది ప్రశ్నోత్తరములు జరిగినవి. (ప్రశ్న) పైఁగా నీ కుర్చీయెందుకు? ఎవరువేసిరి? (ఉత్తరవు) ప్రయోజనముండియే వేసిరి. (ప్ర) అదియేమి? (ఉ) కొప్పరపు కవులు కూర్చుండుటకు. (ప్ర) నేఁడాయన యవధానము చేయుటలేదు. వారి పని నేడులేదు. వారును నిన్నటివలెనే మనతో గూర్చుండవలెను గాని నేఁడవధానము చేయువారితోఁ గలసి కూర్చుండుట యెందుకు? (ఉ) వారును శతావధానులే కావున. (ప్ర) శతావధానుల కందఱికిని కుర్చీపెట్టవలయునా? (ఉ) పెట్టవలెను. మనము "Satavadhanies welcome" అని వ్రాసినాము గాన నీశతావధానిగారికిని కుర్చీ యీయవలెను. (ప్ర) మనము "The Satavadhanies welcome" (ఈ శతావధానులకు స్వాగతము) అని వ్రాసినాము కావున మనము నిర్దేశించినవారు నేడు శతావధాన మొనరించుచున్న తిరుపతి వేంకటేశ్వరకవులే యగుచున్నారు. వారికి స్వాగతమనినాము. వారికి స్వాగతమిచ్చువారము మనమందఱమునునై యున్నాము మనలోనివారే కొప్పరపువారును నగుదురు. కావున మనమందఱమును నెచ్చట కూర్చుంటిమో యచ్చటనే వారును కూర్చుండవలెను... ... ...

(1911 సం॥ సెప్టెంబరు, శివ తేదీ దేశాభిమానినుండి)

.....తిరుపతి వేంకటేశ్వరుల శతావధానము హిందూనాటకశాలలో ముందుగ జరుగుట దటస్థించినపుడు ప్రథమదినమున కొప్పరపు సోదరులలో నొకరగుకొప్పరపు వెంకటసుబ్బారాయశర్మ యనువారు మొదటితరగతి చూపరులు గూర్చొను గోతిలో వేయబడిన కుర్చీపైగూర్చుండిరి. మరుదినమునగూడ నట్లేజరిగియున్న బాగుగా నుండియుండెడిది. పై సూచించిన ప్రకారము తలతలపెత్తనాలగుటచే ననాలోచనపరులగు నెవరో యొకరు మరుదినమున నింకను గతదినపు విషయమును బూర్తిపరచు బాధ్యతగల తిరుపతి వేంకటేశ్వరులతోపాటు కొప్పరపు సోదరునికిగూడ రంగస్థలమున గుర్చీ యిడవలయునని మూడవకుర్చీ నొక దానిని వేసియుంచిరి. దానినెవరువేసిరో యింతవరకు దేలలేదు.....

చ. సభ వినుచుండె నల్లతెరచాటునఁ గొప్రపు సోదరుండు నీ
గుభగుభలెల్లనుం గనుచుఁ గోరికతో నొకచోట నుండె, నా
రభసము చూచితీరవలె రాఁజఁదొడంగెఁ బరస్పరంబు నా
సభికులకుఁ వివాదశిఖి, శాంతముగాదది యెన్ని భంగులఁ.

ఊ. ఎవ్వరు తెచ్చిపెట్టిరొకో ! యెందులకుం గొఱగాని పీఠపుం
జివ్వ, మహాగ్రహ గ్రహవశీకృతులై నటియించు చొండురుల్
గ్రొవ్వుగ వాడికొంచు నొగిఁ బోరిరి యెంతనిగ్రాయివార మీ
నవ్వు ప్రసంగ మెల్లెడఁ గనంబడుఁ బత్రికలందుఁ జూచినఁ.

* ఊ. అంతట నెవ్వనో యనిరి "యగ్రపుఁ బీఠ మలంకరించె నే
శాంతుఁ డతండ యాసనపుఁజర్చను దీర్పఁగ నొప్పు" నంచు, "మే
లంతియ" యంచు వా రడుఁగ, నాయన "కొప్రపు వారి కిప్పు డీ
చెంతను నాసనం బడుగఁ జెల్ల" దటం చనియెఁ దిగ్ధిగఁ.

---

* (1911 సం॥ సెప్టెంబరు, 3 వ తేదీ దేశాభిమానినుండి.)

.....అభిమాన మనునది యొకటి పట్టి భాధించుటచే నట్లు చేసియుందురనియు నాయభిమానావేశము చేతనే, యాకుర్చీని తీసివేయవలయునని గొందరును, ఆ కుర్చీ నట్లెయుంచి కొప్పరపుసోదరు నందుగూచుఁండ జేయవలయునని మరి గొందరును పోరాడుచు నాసభకగ్రాసనాధిపతులుగ నున్నవారు మూడవ కుచీఁని వేయదగదని తీర్మానించినను వినక కలహము పెరుగుటకు దగు పర్యవత్నముల జేయుటయు దటస్థించినదని తెలిసికొనుటకు మిగుల విచారము నొందుచున్నాము. ఆనాటిసభలోనివారు పాశ్చాత్యవిద్యావివేకసంపన్నత కలవారై హెచ్చుగ నుండియు, నగ్రాసనాధిపతిగారి యాజ్ఞోల్లంఘనజరిపినదిచూడ మనమిక బాగుపడుటయు నైకమత్యాభివృద్ధి నొందించుకొనుటయు నెట్లో తోచకున్నది. అభిమానమనునది వదలి యన్నివిషయముల నిష్పక్షపాతబుద్ధితో జూచు కాలము వెంటనే కొలది కాలములోనైన దటస్థింపకున్నచో, మనమిక యథాగతిపాలు కావలసి వచ్చును. ... ...

(కొప్పరపు వారు. వే. ప్ర. కార్యస్థికి వ్రాసిన యుత్తరమునుండి)

.....కుర్చీ అచ్చటవేయుఁడనగా గొంద రిదివద్దనియు గొంద రిదియుండవలెనని యుననుకొను చుండినారు..... నేను వారితో "నిన్నటిదినము దిగువ కుర్చీ మీద గూరుచుండలేదా, వారు సభచేయుచుండగా నేను వారి ప్రక్కను గూరుచుండుట మాత్రము గౌరవమా,..... నా కెప్పటి చోటనే కుర్చీ వేయించిన యెడల గూరుచుండెదను, సభజూచుటకువచ్చి యేమేమో అభిప్రాయ మెంచుల"

ఉ. తార్కికుఁ డమ్మహాకవి యతండుగ్రీడు హేతువు లెన్నో చూపి తీ
ర్వార్కనిచందమైన నిఁక నాయనకుం బ్రతి చెప్పలేక దు
స్తర్కపుఁద్రోవఁబట్టి "యెటు తప్పదు యాసన" మంచు గోల యా
కర్కశు లాచరించి రధికారితిరస్కరణంబు చూపుచున్.

కని నేను వారలతో జెప్పినను "మొదటవేయుట యెందులకు! తరువాతతీయుట యెందుల" కని నడుమగలవారు వాగ్వాదము జరుపుకొనుచుండిరి. అప్పుడు నేనే వెళ్ళి క్రిందవేయబడిన కుర్చీనొక గూరుచుండ దలంచుచుంటిని. యీవాగ్వాదము అవధానము జరిగించు సభాప్రదేశమునగాక ఆ ప్రదేశమునకు వేరుగా నుండు మరియొక చోట జరిగినది.....ఇంతటిలో నగ్రాసనాధిపతిగారు.....యీ సంగతిని విచారించి కొంత ప్రసంగము జరిపిరి. ఆప్రసంగము.....యుక్తియుక్తముగా నుండినది. ... 2000 మంది మహాజనులు కూడిన ఆ సభలో వెంకటశాస్త్రిగారు లేచి "ఆ ఆశుకవిత్వము మాకవిత్వము వంటిదికాదు. ఆశతావధానము మాఅవధానమువంటిదికాదు, కావున ఆశతావధాని మాప్రక్కను గూరుచుండుటకు మాసరసనునిల్చి యుండుటకుదగ"డని...అందుచే వారికిని మాకును ఆశుకవితావధానముల విషయమయి కొంచము కలహము ప్రాప్తమయినది ఇందు కొంతభాగము నడుమ నున్నవారి మహాత్మ్యము.....ధర్మపథవర్తులును మిత్రవరేణ్యులును న్యాయప్రియులునగు తమకు యథార్థమును విన్నపించుకొనినాము,

ఉ. వారిని మేము మమ్మ్మరివారును జూడక యుండినప్డు వి
స్తారము గాగ స్నేహము నెసంగగ జేసిన బుద్ధిశాలివో
ధీరవరేణ్య నీనయవిధిఁ గణుతింపగ ! మాకు శక్యమే
కూరిమి బాపి యా నడుమ గొందరు జేసి మనోవికారముల్
కూరిచి యల్లరిఁ జరప ఘోరముగా దలపెట్టియుండి రీ
వైర మసాధ్యమై ప్రబలవచ్చునటంచును దోచుచుండె లో
నీరస మింతలేక మది నెంతయు న్యాయ్యమె కోరుచున్న వి
చ్చారసికుండవంచును హితాగ్రణివంచును విన్నవించి నా
మీరస మెట్లుమారునో గ్రహింపుమి కీర్తికరా ! ప్రభాకరా !

గుంటూరు, ఏకా. రామయ్య గారియింటిలో } ఇట్లు విధేయులు, కొప్పరపు వెంకటసుబ్బా రాయు, వెంకట రమణులు. 4-9-11

క. "తిరుపతి వెంకటకవులకు, * సరి కొ ప్రవువారు, వారిసరసను మటి వి
ష్టరముండి తీరవలె న, క్క-ఱలే దన్యులకు వారు గారు సమానుల్."

మ. అని బింబప్రతిబింబభావ మిడి యధ్యక్షున్ రవంతేనిఁ గై
కొనకే పట్టినపట్టు నెగ్గుటకునై కోలాహలమ్మున్ దమం
తనెటో సల్పాడి దంటలక్ గని నితాంతక్రోధబాధాభరం
బునఁ జిత్తంబు వశంబు దప్పుటయు నాపాంగార్చి యల్లల్లనన్.

(* 1911 సం॥ ఆర్యమతబోధిని 7 వ సంపుటమునుండి.)

ప్రశ్న... అట్టి సమయములో నేడుపనిలేని కొప్పరపు కవిగారికిఁగూడ నిందుఁ గుర్చీయేల పెట్టవలెను? ఉ॥ శతావధానులుకనుక. ప్ర॥ అట్లయిన నిచ్చటనున్న శతావధానుల కందఱికిని గుర్చీలువేయక యొక్క- కొప్పరపు కవిగారికిమాత్రమే కుర్చీ వేయఁటకుఁ గారణమేమి? ఇటనింకను బ్రహ్మశ్రీ జానపాటి పట్టాభి రామశాస్త్రులవారు కలరు. బ్రహ్మశ్రీ ములుకుట్ల వేంకటకృష్ణశాస్త్రులవారుగలరు. ఇంకను బల్వారుగలరు వీరెల్లరు శతావధానులుకదా? వీరికందరికిని గుర్చీలు పెట్టవలయునుకదా? ఉ॥ తిరుపతివేంకటేశ్వర కవులతో సమానముగాఁ గవి త్వము చెప్పగలమని వచ్చువారందరికిని గుర్చీలు వేయవలసినదే. ప్ర॥ ఇతర శతావధానులకుఁ గుర్చీలు వేయవలసివచ్చినవారినిఁ బరీక్షించి మటియీయ వలెనా! కొప్పరపువారినిమాత్రము మన యిష్టపరికారము కూర్చుండఁ బెట్టి వలయునా? ఉ॥ కొప్పరపుగవులు తిరుపతి వేంకటేశ్వరకవులతో సమానులు గానఁ కూర్చుండఁబెట్టవలెను. ప్ర॥ ఇతరులుకారా? ఉ॥ సమానులమని రమ్మనుఁడు. ప్ర॥ కొప్పరపువారికేల యీప్రశ్న లేకపోవలె? ఉ. వారు సమానులు కనుక. ప్ర॥ మనమా ? యీనిర్ధారణము చేయువారము. అయినను సభాధ్యక్షులయుత్తరువును దీసికొందము, అని సభాధ్యక్షుల యుత్తరువును గోరిరి. వారీక్రిందితీర్పును జేసిరి:— "నేడీకుర్చీలు ఇచ్చటనున్నవారి తారతమ్యము నెంచుటకై వేయఁబడినవికావు. అవధాన మొనర్చువారు నిరాతంకముగా సభ్యులకు దృగ్గోచరులగుటకై వేయబడినవి. వీరికి మించి మటియొక శతావధానికిఁ గుర్చీనిత్తుమేని మిగిలిన శతావధానులకందఱికిని గూడ నీయవలసి యుండును. అట్లిచ్చిన మన యుద్దేశమే చెడును. నేడవధానముచేయువారి యందుఁ బ్రత్యేకముగా లక్ష్యముండుటకుఁగదా మనము వీరుభయులకును గుర్చీలు పెట్టినాము, శతావధానులమని వచ్చువారికెల్ల కుర్చీలఁ బెట్టుదుమేని మనయూహకు భంగమురాదా? వారు వీరితో సమానులగుదురా! కారా! యను వాదము పెట్టుకొందుమేని అది సంవత్సరమునకైనను దేలదు..... అగ్రా

చ. మనమున వేంకటేశ్వరుఁడు "మాటికి నక్కట! వీర లిట్టులే
గొనగొనలాడుచుండెదరు కోవిదమార్గ మెఱుంగలేరు ధీ
ఖని యగు నీసభాధిపతిఁ గాదని గోల యొనర్తురింక నే
వినిచి యథార్థమున్, సభను వీడఁ గడంగుట కొంత మేలగున్.

క. తెగదీవాదము నేఁడు వృ, థగఁ బెట్టిరి బందరేగఁ దగు శీఘ్రముగా
నగుబాటుసభకు వచ్చితి, మిగదా! స్కూల్ విడిచి, సెలవు మేకొను పెట్లో.

చ. అదియటులుండుఁగాక "సము"లంచును గొప్రపువారి నూరకే
పదిఁబదిఁజెప్పవీరి యపవాదము లీసభసైఁచుఁ గాక యీ
యవనునఁ గొప్పరంపుఁగవి "యట్లనఁ గూడదు త"ప్పటంచుఁ దా
నెద సకలం బెఱింగియు నిసీ! తెరవెల్వడఁ డెట్టి ప్రాజ్ఞుఁడో!

చ. తనకును నస్మదాదులకుఁ దజ్ఞతలోఁ గలవార మూర్ఖుఁ డౌ
జనుఁ డెఱుఁగండుగాక తనస్వాంత మెఱుంగదె, "యెందు కీసహా
సన" మని యూహరాదె! తెరచాటది వెల్వడివచ్చి, దానఁ ద
న్మను జగమెల్ల మెచ్చఁదె యనుంగులు మెచ్చిన మెచ్చకుండినన్.

గీ. భారయొక్కటి మాత్రమే తనకుఁగలదు
దానికెన్నియుండిన మీఁదఁదజ్ఞుఁడొప్పు
తండ్రులమ్మలుమాత్రమే యుండి యెవఁడు
షడ్రిసోపేతముగ భుక్తిసలుపనేర్చు.

క. 'అన్నమ్మ్రి యవాగువు నే, మున్నది లవణంబు తినఁగదోయీ!' యన నా
పన్నుండుచక్క నే సం, పన్నుం డప్పట్ల సిద్ధపడి సాపడెడిన్?

గీ. ఇంతయెఱుఁగఁడె! తానింక నెన్నియేండ్లు
చదువుపైఁ దుల్యుఁడగు? నేరొజడులు తుల్యుఁ
డన్నయంతన యదివిని "యనుముమినుము"
ననక చాటునఁ గూర్చుండె నక్కటకట!

సనాధిపతులు చేసిన యీతీర్పు న్యాయముగానే యుండినను రోగపీడితునకు పథ్యము రుచింపనియటులు పక్షపాతపీడితు లగుకొప్పవరకవిపక్షము వారికి నది రుచించినదికాదు. అందుపై నాపలకుఁ బోయి యేమేమోయాలోచించుకొని మరలవచ్చికొప్పవరపుకవికిఁ గుర్చియీయక తప్పదనియు నాతఁడు తిరుపతివేంక టేశ్వరులతో సమానుడనియు నుడివిరి. ... ...

చ. సభయెటులుఁ జెడెఁ దుదకు సాగమి నిక్కువ, మంతరాయపుం
గుభగుభ లేర్పడెఁ ; * వృథగఁ 'గొప్రపువారును వీరుఁదుల్యు' లఁ.
రభసము నెత్తిపైఁ బడియె; రాఁదగు నెద్దియొ పచ్చఁగాక యే
మిభయము ! నిక్కముం బలికి మేలనిపించెదఁగాక ధీరులఁ.

క. తగుసమయంబిది యిప్పుడు, మొగ మోడఁగరాద, సుంత మొగ మోడినచో
నగుదురు పండితు లిపు డిది, వెగటయ్యును బిదప సారవిత్సమ్మతమా.

గీ. ఇంటిపేరుమాత్ర మేకమైనంతనే
తగినజ్ఞాతియగునె తనకు ! దాని
కెన్నియెన్నియట్టి వేకమ్ము గావలెఁ
గవియటన్న మాత్రఁ గలదె ఫలము!

క. తనకాణాచిని దూరగుఁ, డని యెటీఁగియు నెవఁడు జ్ఞాతి కర్పించెడిఁ బా
లును, గొప్రపుసోదరుఁ డీ, ధనమునకుం దగఁడు మిగుల దవ్వగు కతనన్.

సీ. చరికొండధర్మఁ డార్జన చేసె నీపీఠ మేలె దేవేంద్రుఁడై యెన్ని నాళ్ళో,
అవలఁ 'బట్టాపల్లమై భట్టునకు వచ్చె నెల్లూరి రాఘవుని కది చేరె
మాడభూషికి నది తోడివేదంబయ్యెఁ దిరుపతి వెంకటేశ్వరుల కబ్బె
తగిన వారికి వారు దఖలుసేయక యున్న నాక్షేపణకుఁ బాత్రులగుటధ్రువము

గీ. కొప్పరపువారలియ్యెడఁ గూరుచుండి
నిర్వహించుట సున్న ; యఖర్వధార
ణాబలములేక సుంతేని నడువనట్టి
పనికిఁ బుట్టిన దీపీఠధనము ఘనము.

మ. వినమే భోజుని యంతవాఁడు ఘనదోర్వీర్యుండు శ్రీవిక్రమా
ర్కునిపీఠమ్మునఁ గూరుచుండుటకునై కోర్కిల్ పిసాళింపఁ బో
వునెడన్ బంగరుసాలభంజికలు "పో! పో! దీనఁగూర్చుండునా
ఘనయోగంబదినీకు లే"దనవె? చక్కంబోఁడె యాధీరుఁడున్.

క. కావున నున్నయథార్థఁ, భావిపక్షతమాట యొప్పు నటు పూర్వంపుం
గోవిదులసరణిగన్పడు, నేవెడఁగులొ ఫలుకుమాట లెవఁడు గణించుఁ."

చ. అని కృతనిశ్చయుండయి హృదంతరమందలివాణి యూఁతగా
వినయము తోడుఁగా నిలిచి వెంకన కొంకొకయింతలేక జం

---

* శ్లో. హేమ్నఃఖేదోన దాహేన చ్ఛేదేనకషణేనచ, ఏతదేవపరం దుఃఖం
యద్దుంజాసమతోలనం. (పండిత రాజశతకము)

కనునది దూరమై చన జ్వరార్తికి మున్నె కృశించియుండియున్
ఘనతరసుస్వనం బెసఁగఁ గానిటు పల్కె సయుక్తికమ్ముగన్.

చ. "గురుకులవాసమున్ సలిపి కూరిమి మాధుకరంబు వారముల్
జరుపుచు నమ్మ గాని యొకసాధ్వని "అమ్మ" యటంచు "బా" బటం
చొరులను గొల్చి నేర్చితిమి యొండొకశాస్త్రము, పండితుల్ 'సెబా
సుర !' యనిమెచ్చఁ బద్దెములు శ్లోకములున్ రచియింతు మాశుగన్.

ఉ. కొప్రపువారునుంగవులె, కొపర్తిపువారికి మాకు విద్దెలో
నుప్రథితంబువార, యది సూరు లెఱుంగుదు రల్లవారలే
ప్రప్రథమత్వమందినను బాల్పడ దియ్యెడ వాసనంబు వ్యా
య్యపర్తిభక్ జెలంగెడి మహాత్మ లెఱుంగరె ధర్మ పద్ధతుల్.

క. అల సుబ్రహ్మణ్యుఁడు తా, నెలమిన్ బాదునెడ నూరకేయుండును స
భ్యులలోన వైధ్యనాథుఁడు లలి నీతఁడు పాడుపట్టులను నతఁడట్లే.

క. సముఁలైనను లేకమహో, త్తములైనను నొకని పెండ్లితతి నందలమం
దిముడఁ దలంపరు వేఱొక, రమలినహృదయులకు సర్వ మవగతమెకదా!

ఉ. వాదముకోస మొప్పదము వారలె హెచ్చని, యట్టులేని యొ
ట్లోఁదగు మాకు నేర్పడిన యీసభ మాసరిగౌరవంబు మీ
రేదెసఁ జూడలేద ! పురమేగెడిచోఁ బమశిష్య పెండ్లిలోఁ,
బాదచరత్వ మూను గురువర్యుల, నట్టులె యట్టితండ్రులన్.

గీ. అట్టిచో సామ్యమేలేని యప్పు డిట్టి
చర్చయేటికి "విద్యలో సము" లటంచు
నాసనము వేయుటది గూడ; దన్యథా యొ
సంగిరే నాసనము మాకు సమ్మతంబె.

క. * తగదు తగదు తగద"ంచును, మొగమోటము దక్కియిట్లు మమ్మాటికిఁ బ
ల్కఁగ నేమని చెప్పుదు! మా, గఁగరా దాసభ్యజనుల కలకలమపలన్.

క. "హరిలే దచ్యుత లే"దను, తెఱఁగునఁ దిరుపతియుఁ దెలిసి తెలియనియట్లు లా
తిరుపతి భూధరశృంగము, స్మరణకుఁ దగిలించుచుండె సభ్యులకెల్లన్.

---

*...అప్పుడు బ్రహ్మశ్రీ వేంకటశాస్త్రిగారు లేచి "ఇదివఱకును మీలోమీరు చేసికొను సంభాషణము మీలో మిమ్మును గూర్చిగాన మేమూరకుంటిమి. ఇప్పుడు కొప్పవరపుకవులు మాతో సమానులని పడేపడే తత్పక్షావలంబులు చెప్పుచున్నారు. గాన మేము మాటలాడవలసివచ్చినది. కొప్పవరపుకవులు

ఊ. "పొద్దిటికితీఁ జూడఁ బొరపొచ్చెము తిర్పతిశాస్త్రిగారి యం
దెద్దియొ తోఁచె, వేంకట కవీం ద్రునియం దది గాన రాద, యే
మిద్ది? క్షణమ్మలో ననల మేగతి శీతలమయ్యె! నీరమె
ట్లద్దిర! వేఁడ్రమయ్యె!"నని యూరసి చూచిరి కొంద ఱయ్యెడ.

చ. "అనవసరంబు గాన నపుడంత నె పోవఁగ నిచ్చె నిప్పుడో,
పనివడెఁ గొంతువట్టికొనెఁ బట్టుక తిట్టుట తప్ప నిప్పు డిం
క నొక యుపాయ మేదియును గానఁగరా దటు సేయఁ గొంద ఱొ
య్యనఁ బ్రయతింత్రు చూడు"మనియూ డెఘనుండొకఁడొక్కమిత్రుతో.

క. ఇటు ఘనమతు లగు కొందఱు, తటకాపడిచూచుచుండఁ దగుఁదగదంచుఁ
బటుమతులు గొంద ఱనుకొనఁ, జటులతరం బగుచవం బెసంగెఁ సభలో.

చ. విలయపయోధిలోని పటువీచికల ట్లొగిలేచి వీఁక స
భ్యులు "సరిగావచించె నిది పోలును" "పోలదు, శక్తి యుండుఁగా
కలఁతిగ నొండొరుఁ బలుకుటారయఁ దప్పగు" "తప్పకాదు ని
ష్కలుషులచంద మిట్టి" దని సారెకు వాద మొనర్చుచున్నెడఁ.

చ. అది తనుఁగూర్చి కానియటు లన్నియు విం చొకకొంతసేపు నె
మ్మదిగను గూరుచుండె మఱుమాట వచింపక వేంకటేశుఁ, డ
య్యుదనుఁనఁ గొపర్శిపుంగవుల యాప్తులచూపులు కొన్ని వహ్నికిం
గుదురులుగాఁ గనంబడియు గొప్పకు నంతగఁ దప్ప వొయ్యనఁ.

క. ఒకపాటిబండతన మిం, చుక లౌకికవిద్యగలుగు శూరులు మతి నై
దికవిధిశూరులు ధుర్మత, వికటితు లొకయిర్వు రట్టివేళఁ గడంకఁ.

ఊ. లేచి మహాగ్రహగర్హామలీమసులై కవి వేంకటేశునిఁ
నీచముగా నదల్చి "వినునీవెపు డొండొకరుఁ సహింప విం
తే, చదు వెంతయున్న నది యెందుల!"కం చొకకొంత గొగ్గిసం
కోచముతోడ నయ్యెడనె కొంకుచుజంకుచునుండి రొక్కఁడఁ.

ఊ. నీచత గర్హిక్కువారిని మనీషివిదూరులుగా నెఱింగి వా
నాచపలుల్ వచించు నుడు లంత గణింపఁడు వెంకటేశుఁ, డా

మాతోసమానులుకారు. కాన వారు మాతో సమానముగా గూర్చుండుటకు మీరొప్పినను మేమొప్పము. అనిచెప్పిరి.....(ఆ॥ బో॥ 7వ సం॥ 1911 సం॥)

నీచులత్రోవఁ బట్టక వినీతిగఁ గొందఱు కొప్పిపుఁ హితుల్
లేచి యధోచితంబుగ లలిఁ * జని రుగ్గిమహాగ్గిహాగ్నుఁ లై.

క. వారలలోపలఁ గల రధి, కారులు మఱికొంద ఱనధికారులును గడే
కారులు యత్కించిత్సం, స్కారులు నానావిధ ప్రకారులు తలఁపఁ.

గీ. అట్టు లధికారు లధికారులగుచు నేగఁ
గ్రొత్త యించుకయును లేనిఁగొలువునందు
నేరికి విచారమది యుఁదయింపదయ్యె
నిఁక గడేకార్లపోకకు నెవఁడు పొగులు.

ఉ. "సోలెఁడుపాలె చాలు" ననుచుఁ వచియింతురుకాదె పెద్దలా
లీల ననంతరంబు లవలేశము దోసము లేక యొప్పె స
చ్ఛీలసమంచితంబయి యశేషమనీషిమనఃప్రమోదమై
గోలయడంగి యాసభ సుగోష్ఠికిఁ దావయి పేర్మిఁ ప్రోవునై.

చ. జరిగె వధాన మాపయిఁ బ్రశస్తసమస్త మహాకవీశ్వరో
త్కరహృదయాంబుజాతసతతప్రమదావహహృద్యపద్యవి

---

* (కార్చర్ల శ్రీనివాసరావుగారి పొత్తమునుండి.)

...సర్వవిధముల మధ్యవర్తులు ఘనపండితప్రకాండులు నగు సభాధ్యక్షులు "కొప్పరనియోగికవు లవధానమొనరించువారితోడిపాటుగాఁ గూర్చుండఁ దగ" దని తీర్మానించిన వెంటనే యేదో యొక సాకును గల్పించుకొని నియోగి పరిముఖులెల్లరును లేచిపోయిరి. వీరికి వైదిక కవుల కవిత్వముపై నసూయ పుట్టినదనుట కింతకంటెఁ బ్రమాణమేమి కావలెను. వీరసభనుండి లేచిపోవుటయు వీరు నియోగివైదికకక్ష పరిధానముగాఁ గలవారని వేవిధములఁ జాటుచున్నది నియోగికవులసభలు జరుగుచుండినప్పుడు వైదికులిట్లు మిషలు గల్పించుకొని లేచి పోయిరా? లేదు... ... ...

(ఆర్యమతబోధిని 1911 సం॥ 7 వ సంపుటనుండి.)

...అగ్రాసనాధిపతులు తమకు వ్యతిరేకముగాఁ దీర్పు చెప్పుటచే కొప్పవర కవిపక్షపాతులు సభనుండి లేచిపోవనెంచి సందును వెదకుచుండిరి. ఇంతలో వేంకటశాస్త్రిలవారు వైవాక్యములను బలికియుండుటచే నది మిషచేసికొని సభనుండి లేచిపోయిరి. ఇంతవరకును బైట నిలువఁబడియున్న కొప్పవరపు కవియు సభనుండి లేచిపోయినవారును గలసి యిండ్లకుఁజనిరి. కలహమునకు బీజమిది .....

స్థిరసరసప్రచారవితతశ్రుతిపేయరసపరిసారబం
ధురతరసాధుగోష్ఠిపరితోషితదివ్యసభానుభూతియై.

ఉ. ఎంతయొ మబ్బు వట్టి పని యొయ్యదియో * చెడునంచు నెంచుచు
న్నంతఁ బటత్పటద్రవ మనంతముగా సుడిగాలి వచ్చి యే
చెంతకొ దుమ్మ దూళిగ నశింపఁగ మబ్బును బాఁదిపోబ్బిన
ట్లంతట నా సభాస్థలము నందలివారికిఁ దోఁచెఁ బూర్తిగన్.

సీ. మను మెచ్చి యిప్పుడీయన యింత చుల్కఁజేసిన నేమిలాభమంచ నెడివారు
మెచ్చినయంతనే పచ్చి నెత్తిని గూరుచుందురే! యని కోప మొందువారు
"ఎచట బావా! యన్న నేమది పంగతోఁటకడ సాగ" దటం చనుకొనువారు
లౌకికులయ్యు నేలా కోరి రీకోర్కె? యంచొక్కరొకరిఁ బ్రశ్నించువారు

తే. గీ. చర్చలకు నేమి సభ చక్కఁ జరిగెఁదుదకు
నపరిమితమోదమబ్బెఁగా యనెడువారు
సభజరుగకేమి, యీనాఁటి † ఛాందసత్వ
మెల్లను నియోగులదటంచు నెందువారు.

సీ. తా నెంచుకనవలెఁ దగుమనుష్యులు లేరె యంచు వెంకటకవి నెంచువారు
అధ్యక్షుమాటపై నాఁగిన వేంకటేశ్వరుఁ డిట్టు లనఁడంచుఁ బలుకువారు
అతఁ డూరకున్నచో నావాద మీపాటికైనఁ దేల దటంచు ననెడువారు
"నీవునీ"వనిపల్క రే వారొ యవ్వారి నెఱుఁగుదే యని చెవిఁగఱచువారు

---

* తిరుపతి వేంకటేశ్వరుల గుంటూరి శతావధానపు పీఠిక నుండి.

..... మరల మఱునాఁడు సభ 3 గంటలకు సమకూర్పఁబడెను. కాని కొన్ని యనివార్యములగు నంత రాయములచే సభ మానుకోవలసినంత దుర్యోగము జరిగినను, గుంటూరివాస్తవ్యుల సుకృతముచేతనో, సిద్ధసంకల్పులైన తిరుపతి వేంకటేశ్వరుల మహిమచేతనో సభ జయప్రదముగా జరిగెను.....

బలిజేపల్లి లక్ష్మీకాంతకవి, పొత్తపైర్పిటరు, చంద్రికా ముద్రాక్షరశాల.

† (1911 సం॥ ఆర్యమతబోధిని 7 వ సంపుటమునుండి)

.....పైదానినంతయు బట్టిమాచిన గుంటూరుపోరునకు బీజమును నాటి రస పోషణముచేసి దాని పెంచినవారు కొప్పవరకవి పక్షపాతులని బాలునికైనను దెలియఁగలదు. ఒకరికార్యము జరుగుచుండగా వారితోఁగూడ సమముగాఁ

తే. గీ. ఏమనిన నేమి? తుదకు జయింపఁగలిగి
రే వృథావాక్కు లయ్యవి పోవుఁగాలి
కనెదువారు "నిల్లలికినయంతఁబండు
వగునె" యిఁకఁజూడుఁడేమూనో యనెదువారు.

గూర్చుండఁగోరుకొనువారు బాలురుకాని ప్రాజ్ఞులు కారుగదా. ఒకడు పెండ్లిలోఁ బల్లకినెక్కి నందుగూర్చుండఁ గలహమాడువారు బాలురు కాకమఱెవరనురు. అట్లనే యొక్కరు శతావధానము చేయుచుండఁగా నడుమ నింకనొకరువచ్చి వారితో సరిగాఁ గూర్చుండఁ బ్రయత్నము చేయుటయును నొప్పుచుండునను. మమ్మిట్లు గౌరవింపుఁ డట్లుగౌరవింపుఁడని కోరుకొనుట వెంగలితనమును గాని పౌరుషత్వము కానేరదు. అనేక పండితప్రకాండులు కవివర్యులు విశేషించి శతావధానులు క్రిందఁగూర్చుండుట కంగీకరించి యవధానమొనరించువారికి నున్నతాసనము లిచ్చియుండఁగా నా యున్నతాసనము తమకుఁగూడ నిచ్చినంగాని లోపలికి రామనుట పిచ్చిపనిగాని మంచిపనికాదనుట కంగీకరింపనివారిలో న్యాయదృష్టి కలవా రెవరుందురు? తిరుపతివేంకటేశ్వరకవుల సరసము గూర్చుండుటకుఁ గొప్పవరపుకవులు ప్రయత్నించిరన నదియే మొదటివారి యాధిక్యతను వేనోళ్ళ జాటుచున్నది. రెండవవారికది వాసినిదేఁ జాలదు. ఇఁక నీప్రయత్నము పరిహాసపాత్రముకాదా? మొదటిదినమున వచ్చి సభ్యులందఱును గూర్చుండినతావునఁ గూర్చుండిన కొప్పరపుకవిగారు రెండవనాఁడు మఱియొక ప్రయత్నమేల చేయవలసి వచ్చెనో? తామవధానము చేయునప్పుడు తా మున్నతాసనములఁ గూర్చుండియుండఁగా శ్రీకృష్ణమాచార్యులవారు మున్నగు శతావధానులు క్రిందఁ గూర్చుండిరిగాని తమతో సమానముగాఁ గూర్చుండఁ బ్రయత్నింపలేదని కొప్పరపుకవిగారెఱుంగరా? "అక్కన్నమాదన్న గార్లందలమెక్కిన సాటికి సర్వప్ప చెఱువుగట్టెక్కి" నన్నట్లు తిరుపతి వేంకటేశ్వరకవు లెంత యున్నతాసనమునఁ గూర్చుండిన మనమును నంతయున్నతాసనము వేయించుకొని కూర్చుండినమాత్రమునచే మనము వారితో సమానులమగుదుమా? మనయందు నిక్కమగుప్రజ్ఞకలదేని అది యొచ్చటగూర్చుండినను ప్రకాశించుచునే యుండునుకదా...అప్పులలో పంకమధ్యమునఁబడియున్న పద్మమునకున్నఖ్యాతి ఆకాశమునొరయు బూరుగుకొనయందున్న పూవులకు వచ్చునా? కావునఁ గొప్పవరపుకవిగారును దత్పక్షపాతులును నాడుచేసిన

గీ. ఏమియగుఁ ! దెల్వితక్కువయెందు నపజ
యమ్మనకుఁగారణం బది యాచరించు
పక్షమెన్నఁటికేనియుఁ బడుట ధ్రువము
వెట్టివేసముల్ సాఁగవు విద్దెపట్ల.

ఉ. తక్కినవానికేమి యవధాన విధాన మదట్టులుంత మిం
పెక్కిన * గీరతశ్రవణ మెంత నుతించినఁగాని తీర దా
చక్కని పాక మెట్లొదవు ! సార మదెంతయు లేక యున్న న
మ్మక్క ! నిజంబుగాఁగవనమన్న ! నడే యగు వేయునేటికిక.

చ. అనుచు నసేకమార్గముల నయ్యయి వారు ప్రశంస చేసికొం
చును ముదమందుచుక జనిరి చూడఁగవచ్చినవా, రసూయలో
మునిఁగినవారు కొంపఱు ప్రబుద్ధులు "తప్పడు వాఁతవ్రాసి పే
రును జెడఁదీయలేమె" యని రోఁజుచు నేగిరి యేదొ గొణ్ణుచుక.

పని పిచ్చిపని. కొప్పరపుకవులు తిరుపతి వేంకటేశ్వరకవులతో సమాను లనిపించుకొన నెంచుఁగాని వారివలెఁ దామును హృద్యానవద్య పద్యకావ్యముల విరచింపవలె. వారివలెఁ దామును సరసజనవేద్యంబులగు గద్యకావ్యంబుల నిర్మింపవలె. వారివలె దామును నేత్రశ్రోత్రశృంగాటకంబులగు పాటినాటకం బులఁ గల్పింపవలె. వారివలెఁ దామును సులక్షణలక్షితంబులగు లక్షణగ్రంథ ముల గూర్పవలె. వారివలె దామును నుభయభాషలందును రసపోషితంబగు కవిత్వము చెప్పవలె వారివలెఁ దామును శత్రుమధ్యమునందైనను నిరాతంకముగా నవధాన మొనరింపవలె. వారిదేహము లే యున్నతస్థితియందున్నవో యాయున్న తస్థితియందే తమదేహములను విడిచినఁ గార్యములేదు. వారి జ్ఞాన మెట్టి యా న్నత్యమునందియున్నదో అట్టి యౌన్నత్యమును దమ జ్ఞానము నందియుండు నట్లు చేసికొనవలయును. అంతియేకాని తమవారిలో బలపంతులెవరోఁ దమ్మును దీసికొనిపోయి బలాత్కారముగా తిరుపతి వేంకటేశ్వరుల సరసను గూర్చుండఁ బెట్టినను, అంతకంటెను నొకమెట్టుదాటి యాతిరుపతివేంకటేశ్వరకవులఁ బడ ద్రోసి వారుకూర్చుండిన యాసనములందే వీరిని గూర్చుండఁబెట్టినను దానఁ దమకు లాభముండనేరదు

* ఇందులకు సంబంధించిన యుత్తరములు గీరతపీఠికలోఁ జూడఁదగు-

క. "పంచశుభం పంచాశుభ" మంచుఁ బుధులాడుమాట యచ్చుపడఁగ దీ
వించుచుఁ దిట్టుచు మెచ్చుచుఁ, గుంచించుచు నరిగి రంతకుఁ సభముగిసెఁ.

ఉ. ఇంతకుఁ బూర్వమే స్వజనమెల్లరు స్త్రీపురుషాదు లాత్మలోఁ
బంతము పుట్టి "శాఖకిది పర్వ నణంచె" నటంచు నెంచి "వి
క్రాంతి నియోగులంగలుగుఁగాక యెటుల్ మతి దాని వెదికుఁ
గాంతు" రటంచు నక్కవికి గాటముగాఁ బురి నెక్కఁజేయుచుఁ.

ఉ. "ఒక్కరో, యిర్వురో! జనము లుండిరి వేలకువేలు, తాదృశం
బక్కట! యీసభాస్థలమునం దొక వైదికమాత్రుఁ డెంతయు
న్నిక్కు గనంబడఁ బలుకునే! నిను నింతటిమాట, విద్దెలో
నెక్కువతక్కువల్ గలుగునే యను మంతనె యింతగర్వమే.

ఉ. గర్వపుదేమొ చూచెదము గా కిది గుంటురిసీమ, యియ్యెడఁ
బూర్వపుఁ లెందతో గలరు తొల్లిటినుండి నియోగు, లిందెటుల్
దుర్వినయంపు వైదికులత్రోవలు సాఁగెడి! నస్మదాదులం
దర్వినఁ "బ్రక్క నిల్వఁగ నితండు దగం" డనుమాటఁ బల్కునే!

* ఉ. మీసము "రెండు భాసలకు మేమె కవీంద్రుల" మంచుఁ దాల్చినా
వాసిని గోలుపుచ్చి మనవైపునియోగులచేఁ జూపి "మీ
దాసుఁడ" నంచుఁ బల్కెడివిధమ్మున కక్కవిఁ దేకయున్న నీ
వేసము లేల! పాగలును వింతలకోటులు బవ్వకోసమే.

ఉ. "ఉన్నను బాండితీగరిమ మెండొక వైదికులందు యోజనల్
సున్న" యటంచుఁ ‡ బెద్దనతిశుద్ధిగఁ బెప్పెనుగాదె, యేదియో
పన్నిక పన్ని యిక్కవులపంత మడంతముగాక, ఛాందస
తోన్నతు లేమిసేయఁగలరో! కనుఁగొందముగాక వైదికుల్.

---

* ఉ. దోసమటంచెఱింగియును దుందుడు కొప్పఁగఁబెంచినార మీ
మీసము "రెండుభాషలకు మేమె కవీంద్రుల" మంచుఁదెల్పఁగా
రోసముకల్గినఁ గవివరుల్ మము గెల్వ్వఁడు గెల్చి రేని యీ
మీసముదీసి మీపదసమీపములఁ దలలుంచి మ్రొక్కమే.

(నానారాజసందర్శనము చూడుడు)

‡ "బుద్ధిజాడ్యజనితోన్మాదుల్ గదా శోత్రియుల్" (మనుచరిత్ర)

మ. ఇది గోదావరితీరమంచు మదిలో నేమేమొ యూహించెనో
విదితం బందు బలమ్ము వైదికుల, కావేసమ్ము లిప్పట్టునం
గుదురంబోమి యొయ్యంగఁ జేయవలయున్; 'గుర్చి సమానంబుగా
నొదవన్ రా' దనుమాట కర్థమది యేమో! చూత" మంచుద్ధతిన్.

ఉ. కొప్పరపుంగవీశుఁ బురికొల్పుచుఁ "బత్రిక వ్రాయు మిప్పుడే
చప్పున, వారు లేపకడఁ జన్నపయిన్ మన మేమి చేసినం
దప్పునబాక, మానిసిని దక్కవియుగ్మము నాటకంబునం
దొప్పెడిఁ బత్రమక్కడనె యొప్పఁబఠించి యొసంగి వచ్చుటల్.

క. వినిపించి యొసఁగ నయ్యెడ, ఘను లందఱు విందు రంత గర్వ మడఁగు నె
త్తిని దీనిఁబెట్టికొని వార్, చనునట్లొనరింపకున్న శౌర్యము గలదే!

క. 'ఆలస్యాదమృతంవిష' మిలాగున వ్రాయు" మంచు నేర్పఱిచి తనున్
గోలగ నెసకొల్పిన మది, డోలాందోళనకు దిగి కడున్ వడఁకుటయున్.

ఉ. పాపము! కొప్రపుంగవికిఁ బద్యము వ్రాయఁగఁ జేయరాదు; లో
లోపలఁ బూరిగా దిగులు లోఁతగిలింపఁగ సాఁగె; సారె దా
దాపుననుండి బందుగులు ధాష్ట్యము నేర్పఁగడంగి రేదియుం
దోఁపదు పాప! మాతనికి "నూయియు గోయియుఁగాఁ" గనంబడున్.

ఉ. 'కాలెటు త్రవ్వువాఁడ సభ గావ్రుటయే ధ్రువమైనచో, నెటుల్
చాలుదు గచ్చు విచ్చుమెయిఁ జర్చరగేంటెడి యాశుఘూషచేఁ
దూలుదురే, వధానులు బుధుల్ కవు లాశుకవిత్వ తత్త్వవి
త్పాలవిలోచనుల్! చెడుఁగదా! మును పుండినకీర్తి దీనితో.

ఆ వె. క్రొత్తనీరువచ్చి కూలమ్ముఁ బెకలింపఁ
బ్రాఁతనీరు కూడఁ బైకిఁబోవు
నేమిసేయువాఁడ నిది వీరెఱింగియు
దిగుమటందు' రనుచు వగచుటయును.

ఉ. ఆముఖవైఖరిన్ దెలిసి యాప్తులు బందులు పల్కిరంట! "నీ
కేమి భయంబు వైదికుల కియ్యెడ వాటలు సాగ వెందు నీ
సీమ నియోగిసీమ, సభ చేయనె చేయము చేయుచో నెటో
నీమహిమంబె మెత్తము మనీషులు జంకుదు రొండు వల్కఁగన్.

తే. గీ. తెల్లవాటినదాది యేదేని పనికి
వచ్చి లౌకికులను జూడవలయు నట్టి
పండితులు మాకు వ్యతిరేక ఫణితిఁ బోరు
ఎల్లబుధులు తిర్పతివేంక టేశులొక్కొ!

చ. ఇది యిటులుండుఁగాక;సభయెట్లగు? స్కూలునఁ "దెల్గుటీచ"రఁ
పదమున నుండె నందొకఁడు, వాదముకోసము స్కూలువారు "పా
పద"మని యిత్తురే సెలవు? పల్కులు వేయును నేల! రేపె పో
యెద రలవారు నీకు జయ మేర్పడు, నోర్పడి యుండ్రు వైదికుల్.

ఉ. పంతముపుట్టి వా రొకట వాదముకోసము నిల్చిరేని య
ల్లంతన జీవనార్థమగు నాపని యూడెడి, మీఁద దానితోఁ
గొంత యడంగు గర్వ;మది "కుంచెడువోయెను సోలకేగ" నం
చెంతురు లోకు, లెట్లయిన నేమి పరాభవమైన యట్లగుఁ.

ఉ. వ్రాయుము 'మీదు మీసమును వాదములో గొఱిగింతు'నంచు వా
ర్చేయఁగలట్టి దిట్టిదియొ చేతురు, చూతముగాక;నీకు మా
సాయము గల్గ నిట్టి దొక సందియమేటికిఁ 'గేసు' దెచ్చుచో
మాయదియే సమస్తము;ప్రమాదము లేశములేదు దీనిలో.

శా. మేమే వ్రాతుముగాని మాకుఁ గవితోన్మేషంబు ముఖ్యంబు గా
దేమో కొంచెము వ్రాయనేర్చినను మే మీవృత్తిలో లేము;మ
మ్మా మోదింపదు లోక మట్లగుట నిన్నర్థించుచున్నాము నూ!
మామా వ్రాళ్ళిట నున్నయట్లుగ సంభావింపు నిశ్శంకగఁ."

చ. అని పలుమాఱు చెప్పినను నాత్మకు నన్యులకున్న యంతరం
బు నెఱుఁగు కొప్పరంపుఁగవి పూర్తిగ సందియమున్ విడండ, యా
తనిగతి గాంచియంతట నతండ్రుఁ డొకానొకవృద్ధు వల్కఁ 'ని
న్ననఁ బని లేదు,నీకు బిరుదాదు లొసంగిన తప్పు మాదియే.

ఉ. ఐనది యయ్యె నీ కిడిన యాబిరుదమ్ములు నూఱులాఱులున్
మానుగఁ బెట్టిపొమ్ము మఱుమాట వచింపక యట్లు గానిచో
దీనత మాని పత్రికను దేఁకువమై లిఖియింపు మొండుచం
దానకు నొప్పుకో' మన నతం డిది యెట్లును దప్పదంచొగిన్.

చ. మనమునఁ జింతనొంగుచు నమాత్యులు చెప్పినయట్టి యంశముల్
గొని తననేర్చు చందమునఁ గొండొకకైతరచించి వ్రాలొన
ర్చిన నది కేలఁబూని దయచేసిరి మాకడ కొక్కయిర్వు రిం
తని వచియింప రాని * వినయం బనయంబు మొగమ్మ్రగ్గమ్మఁగన్,

క. వీ రిరువురు మటికొండలుఁ, గాఁబులు ప్రకటించి పత్రికలు నింపిరి ను
ర్వ్వారుల నివ్వారల నా, చేరువవా రెఱుఁగుమరు ప్రసిద్ధులె వీరల్.

చ. ఒకఁడు 'యథార్థవాది' యగు నొక్కఁడు దా నగు 'సత్యవాది' వే
ఱొకయెడ రెండు వేసములు నొక్కఁడె తాల్చి పరాక్రమించు మ
న్నొక మహిషాసుఁడండె కద! యొక్కతుర్గిటిన్ శతసహస్రసహస్రశః
ప్రకటితరూపుఁ డయ్యె నని భాగవతంబు వచించు నంబకో!

ఆ. వె. పలుకులేల! 'సత్యవాది' 'యథార్థవా
ది' యనుపదయుగమ్ము తిట్టుగాఁగ
మార్చినట్టి వీరి మహిమను నుతియింప
శేషఫణికినైనఁ జెల్ల దంబ!

క. పనిలోఁ బని యివ్వారల, పెను దుండగముల నొకింత వినిచి పిదపఁ ద
క్కినకథ నుడివెద మింతటి, యన్యతాత్పర్యములఁజూచియెఱుఁగమంబరొయెందున్.

చ. ఇదివఱ కే మెనర్చినటులే యవధానము నాఁడునుఁ * సభా
సదు లలరఁ బొనర్చితి, మసంగత మైనను వారు పట్టు ప
ట్టది తుద నెగ్గనిచ్చునెడ నౌదుము వీరికి మంచివార మ
య్యాది బుధగర్వితం బగుట నందుల కొప్పకపోతి మంబికా!

---

* "అతివినయం ధూర్తలక్షణం"

*.....19 వ తేదీ పగలు 2 గంటలకు హిందూనాటక సమాజము వారి నాటక శాలయందు సభ సమకూర్పఁబడెను. గుంటూరునందలి పౌరులేకాక చుట్టుపట్ల నున్న పల్లెలవారును నవధానసభాదర్శనకుతూహలులై వచ్చుటచే నినుముచల్లినను రాలకుండునట్లు నాటకభవన మంతయు నసంఖ్యాకములగు జనములచే నిండి నిబిడీకృతంబైయుండె, 2 1/2 గంటలకు నవధానము ప్రారంభింపఁబడెను. ఒకరి రువురేమి తక్కువయోకాని పృచ్ఛకులు నూర్గురు గూరుచుండిరి. వారును నూర్గురికి చెప్పటకు సంసిద్ధులైయుండిరి. కాని అవధానులొక్కొక్కరికొక్కొ

♦ చ. ప్రతిఘటియించుచోట నలపద్మభవుం డగుఁ గాక లేక త
త్సతి యగుఁ గాక పోరు టది తప్పద న్యాయముకోస, మిట్లె తి
ర్పతికిని వేంక టేశునకు రాఁ దగుఁ జేరది వచ్చె; నేఁడు వీ
ర్కతికివ మాత్రఁ బోవు నదికా దని యెవ్వరెఱుంగ రంబికా!

క. గాడిదగ త్తరవ్రాఁతలు, బూడిద బుస్సన్న లెవరొ పొల్పినఁ గీర్తుల్
పాడఱునెడ "దగ్గినచో, నూడెడిము క్కుండు నేమొకో! తుమ్మెనెడ"

క్కు పాదముచొప్పున నలుబదిమందికి పద్యములు చెప్పునప్పటికి మ. రా. రా ఏకా రామయ్యపంతులుగారును, కొండా వెంకటప్పయ్య పంతులుగారును బ్రహ్మశ్రీ రంగావధ్లుల హనుమయ్యగారును మొదలగు పెద్దలు, 'నలుపదిమంది చాలరా! ఏల యాయాసము, కాలముచాలపట్టు' నని వక్కాణించుటచే నాఁడు 7 గంటలగువఱకు, నప్పుడప్పుడడిగిన ట్లెల్లతా మిది వఱకు నాయారాజులపై రచించిన పద్యములసభ్యకర్ణపేయముగాఁ జదువుచు నలువదిమందిలో నిరువదిమందికిపూర్తిగా నాలుగు చరణములు చెప్పి, చదివివేసి మిగిలిన యిరువదిమందికి రెండురెండు చరణంబులచొప్పునఁ జెప్పివేసిరి.....బ్రహ్మశ్రీ వేంకటశాస్త్రిగారప్పటికి జ్వరపీడితులైయున్నను వారు తమయుద్యమమును నెఱవేర్చి సభ్యులకుఁ గలుగఁజేసిన బ్రహ్మానంద మనితరసాధ్యమని వక్కాణించుట తక్కు విశేషించి వర్ణించుట నాబోంట్లకు శక్యముకాదు. ఇంక నారోగ్యస్థితిలో వారొనరించు నవధానమెంత యానంద కరమై యుండునో యెవరుచెప్పగలరు! నాఁటిరోజున మిగిలిన రెండుపాదములు చెప్పి మరలఁ జదువుటకుఁ గొంచెము కాలమేపట్టినను రాత్రి 8 గంటలవరకు వారి యసమానకవితాసుధాధారలచే సభయంతయు నిస్తరంగంబైన సముద్రము వలె నుండెను. పిదప "జయజ" యేతిధ్వానములతో సభ ముగింపంబడెను. నాటి రాత్రి హిందూనాటకసమాజమువారి పాండవవిజయప్రదర్శనమున కంతరాయము కలుగుననికాని లేనిచో సభ యెప్పటికిముగిసియుండునో తెలియదు. అవధానాంతమున నాయాయి పండితులు తమయానందమును వెల్లడించుచు చంపకోత్పలాది మాలికలచే నవధానుల నలంకరించిరి... ... ఇట్లు,

బలిజేపల్లి లక్ష్మీకాంతకవి, చంద్రికాపత్రిక్ష్ము, గుంటూరు 29-8-11

♦ ప్రతిఘటించిన నెంతవాఁడైన లక్ష్మీపము (నానారాజసందర్శనము 39 వ పుటయందు చూడుడు)

ఉ. తప్పుడు వ్రాత వ్రాసెఁ బ్రతీకారకులేనియు నొక్కఁ డ్రోవ నొ
క్కప్పుడుఁ బోవరైరొక యుదాహరణం బిట నిత్తు మంబ! యీ
కప్పల కూఁత లారయుము * 'కాచుమముక్త శివరాముఁ' డంచుఁ దాఁ
జెప్పు నొకండు వేరొకఁడు ‡ 'శిష్యుఁడు మూర్ఖుఁ'డటంచు వాఁగెడుక.'

క. అవధానమె యెఱుఁగనికొ, ప్పవరపుసోదరుల వేయి పాళ్లధికులుగా
నెవఁడో యొకండు వాగియును,శివ! శివ! యవ్వానికెట్లు చేయినదుచునో!

క. ఒక్కటిగా దరయుంగా, దక్కట! పదిగాద యిరువదైనను గాదే!
ఒక్కపటి ♦ వేయిరెట్లే, యొక్కిరి కొప్పఁంపువార లీతని వ్రాఁతక.

తే. గీ. శాఖలోఁగొంద ప్రాకాశ సౌధ మొకటి
గట్టిపెట్టిరి కొప్రపుఁ గవులకొఱకు
'ఎక్కలేము మెట్లో'యన నెక్కితీఱ
వలయునని త్రోయుచున్నారు బలముకొలఁది.

శా. అంబా! యీజగమెల్ల నీవలనఁగాదా! పుట్టి వర్ధిల్లు ని
క్కంబుక దెల్పు మసత్యపుంబటిమచేఁ గల్పాంతము న్నిల్చునో

(పండిత బ్రువలక్షణము అను బండతిట్ల పొత్తము నుండి.)

*.....మఱపుకురాదు దెబ్బ, పొడిమాటలుడాచినఁ బోదు నొప్పి; నన్నరసి
యొవండు గాచునిఁక హా! శివరాముఁడ, స్వామి! యంచు.....

(22 వ సెప్టెంబరు 1911 సం॥ ఆంధ్ర కేసరినుండి.)

.....తరువాత నయ్యో యదియట్లయ్యెనే యనువ్యసనముచే గాబోలు వారి శిష్యుడగు వేలూరు "శివరాము" డను చిన్నవానిని పిలిపించి విద్యార్థులద్వారా కాలేజీహాలులో నేటికి నాల్గురోజులకిందట నొక సభగావించిరి... (సత్యవాది)

‡(22 వ సెప్టెంబరు 1911 సం॥ ఆంధ్రకేసరినుండి)

.....సమరంబున కర్ణు డీల్గినట్లు యీ శతావధానము పూర్తియైన దని చెప్పట కెంతమాత్రము సంశయయములేదు.....(సత్యవాది)

(డిటో ఆంధ్రకేసరి.)

♦ .....వాడు తిరుపతి వెంకటకవులుచేసిన యవధానముకంటె కొప్పరపు కవులు చేసిన యవధానము వేయిరెట్లెక్కువగా నున్నదనుట కెంతమాత్రము సందేహములేదు.....(సత్యవాది)

ర్తింబుట్టించు నసామకప్రజల నెండే గంటివే నొక్కల
క్ష్యంబుక్ జూపుము వేసశాస్త్రముల, లేదన్నక్ బురాణమ్ములక్.

ఉ. కొండొక యీసుచే నెవఁడొ కొంతెతనమ్మున మాఱు పేరితో
నుండి యెదో లిఖింప నది యొండొక యూఁతగ లేచి మాకృత
జ్ఞుం డొకరుండు దబ్బఱలు గొన్నిటి వాగ్రియఁగఁ జొచ్చె నద్దిరా!
"తొండకు వెల్గుసాక్షి" యనుతొల్లిటిమాట స్మరింపఁ జేయుచుక్.

చ. ఇరువదిరెండు వత్సరము లేగెను వీ రవధానభారముక్
శిరమున నూని, యొక్కపుడు చెట్ట లిఖించినవాఁడు లేఁడు నే
డుఱక యెవండొ కొంతె యెదియో లిఖియించిన నమ్మి కెట్ట టం
చెఱిఁగియుఁ మాకృతజ్ఞుఁడరరే! యది పట్టుక యోలలాడెడిన్.

ఉ. వేయికి నొండె లేక యరవేయికి, నందు సగాన కొండెఁ, గా
దే, యొకనూటికొండె, మఱి యేబదికొండెను గాదు, * నల్వ, దిం
తే! యెటు తప్పిరయ్యెడ సుధీశులు తిర్పతివెంకటేశు లం
చీయనవాగ్రిత ఛీ! యనకయే గ్రహియించెను మాకృతజ్ఞుఁడుక్.

ఉ. తప్పుడువ్రాఁత కొప్పరపుఁ దజ్జులకై లిఖియించె నెవ్వఁ డో
మెప్పె స్వశాఖకై; యతఁడు పోయినపోకడ లొప్పఁగాక "వా
తప్పుప్రసంగ" మంచితనిదారిని దజ్జులు దూఱుచుండ మా
యప్పకు 'నట్టహాస' కవి కా నుడు లెక్క వడేటి తెల్వియో!

‡ఉ. అప్పుడు "సత్యవాది" యు "యథార్థపు వాది" యు నన్న పేళ్ళతోఁ
దప్పులువ్రాయు వారల విదగ్ధత మా పెదునట్టియూహయే

(1911 సం॥ ?-10 సంచికలు, అభినవ సరస్వతినుండి)

*... శతావధానమే ప్రారంభించి యేయుద్దేశముతోనో కొందఱిచే 40 మం
దికే చాలునని యొత్తిపలుకఁబడిననీఁద నంతకే ముగింపనెంచి చెప్పుచున్న
వానిలోని యవశిష్టాంశమును నుడువసాఁగిరి-పూర్వదివసము 40 మంది కన్న
పేరేకాని యవధాన మధ్యమున నితరప్రసక్తి నెండఁట. .....

‡ J. GURUNADHAM, B. A., RAJAHMUNDRY
Editor, Andhrakesari. Dated 13th Oct. 1911

Sir,

Re—Your registered card dated 11th Oct. 1911 you are requested to refer to the Andhrakesari,

యుప్పతిలెక్క ప్రమమ్మున రుషోదయ మయ్యెది తగ్గి వారిపై
నిప్పుడు ప్రేమ పుట్టెడి నదేమిటికన్న! పచింతుమంబరో!

చ అనృతము ప్రాయుఁగాక యది యాత్మకునుంబలె నొల్లకుఁ సుఖం
బున ననృతంబుగాఁ దలియఁబోల్కిని ప్రాసెను 'సత్యవాది'; వీ
నిని బరమోపకారి యని నిక్కువ మెచ్చఁదగుఁ "యథార్థవా
దిని" మతి యట్లె చెప్పవలెఁ దిట్టి రనేకులు వీరినెంచుకో

చ తనలిఖియించు వార్తలకుఁ దద్దయు మోసము చెంది పత్రికా
జను లపరాధిగా మతి యసత్యవచస్కునిగాఁగఁ దన్నుఁ దె
ల్పిన నొకమూలఁ గిమ్మనక పేర్చినభీతిని డాఁగినట్టి వాఁ
డనృతము ప్రాసియు న్నిజము నావలఁ దెల్పినవాఁడె యౌఁగదా!

తే. గీ. * దిద్దుబాటును బత్రికాధిపతి ప్రాసి
"సత్యవాది" యపరాధమ్మపైఁచి డాఁచి
నట్టిసంగతి నెతిఁగియు నదియె పట్టి వ్రేలఁ
బడు మాకృతజ్ఞుఁడు వెట్టివాఁడు.

---

dated 29th September 1911, page 6 column 3, when a 'correction' was published regarding the matter you have written to me about
I am advised to add that nothing more can be done.

I am, Yours faithfully,
J. Gurunadham, Editor.

M. R. Ry.
R. HANUMAYYA PANTULU GARU, B. A.,
First Grade Pleader, Guntur

(* 29 సెప్టెంబరు 1911 సం॥ ఆంధ్రకేసరి నుండి)

దిద్దుబాటు.

గుంటూరు అవధానము.

"గుంటూరు అవధానములు" అనుపేరట "సత్యవాది" యను ఉపవిలేఖరి మాకు ప్రాసినలేఖను వెనుకటి పత్రికలో ప్రచురించియున్నాము. అందు వేలూరి శివరామశాస్త్రిగారిచే చేయబడిన శతావధానము సరిగా చేయబడలేదని సత్యవాదిగారు వ్రాసెను. ఇది అసత్యమగు లేఖగా మాకు తరువాత తెలియ

ఆ. వె. "ఇంటివాఁడు గొడ్డుదిది యనఁ బొరుగున
వాఁడు పాడి"దంచుఁ బలుకురీతి,
మెలఁగు మా కృతజ్ఞు మెచ్చ వాలుక రాప,
యెవని నేని మెచ్చ నిచ్చగించు.

ఉ. చచ్చిన వాఁతఁ బట్టికొని సాఁకుచు ముద్దిడుకొంచు నచ్చునఁ,
గ్రుచ్చుచు నక్కునందు నిడి కుల్కుచుఁ గన్నుల నద్దికొంచు ని
ప్పచ్చరమైన సామెతకుఁ బాల్పడు మా కుహనావధాని కే
మిచ్చిన నీయవచ్చు నిటు లేమము దా నొడిగట్టి నందుకఁ.

వచ్చినది. మఱియు శివరామశాస్త్రిగారిని శివరాముడనియు సత్యవాదిగారు వ్రాసిరి. మేము ఈపేరు కవిత్వము చెప్పుటయందు తమ నమ్రత (Modesty) ను జూపుటకు వహించిన నామమని దలంచి దిద్దుబాటు చేయకుండ ప్రకటించి నారము. వీరినిగూర్చి మేము ఎప్పుడును వినియుండకపోవుటచే ఇట్టిపొరబాటు తటస్థించినది. మరియు సత్యవాదిగారు విద్యాధికులనియు లేఖుల వ్రాయుటందు తమ జవాబుదారి గ్రహించిన వారనియు మేము భావించుటవలన వారిలేఖను పరిచురము జేసినారము. ఇట్టి పొరబాటు గల్గినందుకు చింతిల్లుచున్నారము.

షరా:— ఈదిద్దుబాటునకు మఱియొకలాగునఁ దాత్పర్యమును కల్పించుచున్న కవితాపత్రికలోని వ్రాఁత నీకిందఁ నుదాహరించుచున్నారము. ఆవ్రాఁతలోని దురాశయును, దెల్వితక్కువయును, అకృతార్థతయు లోనగు సుగుణములు చదువరులే నిర్ణయించుకొందురుగాక.

"కృష్ణ—కేసరీ! ఈసంగతి పొరపాటని చెప్పితివఁటగాదా? ఆంధ్రకేసరి—(నవ్వుచు) అవి గాదమ్మా! ఆయునపేరు శివరామశాస్త్రియనుటకు శివరాముడనుట పొరపాటని చెప్పితినిగాని తక్కినవిషయమును గుఱించి నేనేమియు నసత్యమాడలేదు. ... ... (1912 సం॥ కవితాపత్రిక 2 వ సం॥ చూ)

రాజమండ్రి 13—10—11

చిలకమర్తి లక్ష్మీనరసింహము నమస్కారములు, అయ్యా! దేశమాత కార్యదర్శిగారి పేర మీరు వ్రాసిన జాబు చూచితిని. పత్రికానిర్వాహపు భారమును నేను యితరులపైఁ బెట్టితిని. వచ్చిన యుపవిలేఖకుల జాబులను నేను చూచుటలేదు. పత్రికానిర్వాహముఁ జేయువారు గూడ పొరబాటున వానినిఁ బ్రకటించియుందురు కాని యుద్దేశపూర్వకముగా మిమ్మ్మగాని తిరుపతిశాస్త్రులుగారినిగాని తిరస్కరింపరు. కావున మన్నింపవలయునని కోరుచున్నాను.

చ. ఇది యిటులుండుఁగాక "నది నీఁద శ్వపుచ్ఛము నూఁత గొన్న" కో
విదులఁ గృతజ్ఞులఁ గడువివేకుల గీరతమందుఁ జూచుకో
కది యిచటేల! వారిబులు పయ్యెడఁ దీర్తముగాక, అంబరో!
పదపటిగాథకుఁ హృదయపద్మ మొకించుక త్రిప్పు మెప్పుగఁ.

సీ. వినయార్థముగమేము వినుచుపల్కులనెల్ల నసమర్థతకు గుర్తు లని లిఖించె
*ఘనుఁడైన కాశికృష్ణుని బట్టికొ మాకునై యేదొ సూచించెననిలిఖించె

(1-11-1911 తేదీ ఆంధ్రపత్రికనుండి)

ఈశతావధానములను గురించి వ్రాయువా రికముందు దమపేరులను వ్యా
పాంతమున ముద్రించుట కంగీకరింతురేని వారి వ్యాసములను స్థలమున్నయెడల
ముద్రించుట కంగీకరించెదము. సత్యవాది. హితవాది, పృచ్ఛకుడు, అని వ్రా
సినయెడల ముద్రించుటకు వీలుపడదు. (ఆ॥ ప॥ సం॥)

(ఈక్రిందియుత్తరము కృష్ణాఫీసునుండి వచ్చినది)

*...మీయవధానము బాగుగ జరిగినదని పత్రికలో వ్రాయుటకంటెయధార్థ
వాదియొక్క వ్యాసమే మీపరిఖ్యాతిని మఱింతస్థిరముగ స్థాపించినదనియు,
ప్రజలయభిమానముకూడమీపట్లచూపుటకుకారణమైనదనియునమ్ముచున్నాను...
అవటపల్లి నారాయణరావు.

(1911 సం॥ సెప్టెంబరు 1వ తేదీ కృష్ణావత్రికనుండి.)

* ...వీరవధానముచేయునపు డగ్రాసనాధిపతి యేదియోవ్రాయుచుండిరి. ఈ
వ్రాఁతపైకవీశ్వరులు తమవీక్షణములు పరిసరింపఁ చేయుచువచ్చిరి. (యథార్థవాది)

(అక్టోబరు 6వ తేది 1911 సం॥ కృష్ణాపత్రికనుండి.)

.....అయ్యా, తాము తమపత్రికలో మాగుంటూరు శతావధానము (తిరు
పతి వేంకటేయము) ను గూర్చి యథార్థవాదిగారి వ్రాఁతనుప్రకటించియున్నారు
అందనేక విరుద్ధాంశములును నసత్యాంశములును గలవు అవియన్నియు నాకు
సంబంధించినవికావు. కావున వానివదలి "కాశీకృష్ణమాచార్యులు (అగ్రాసనాధి
పతి) తన చేతిలోవ్రాసి, స్రగ్ధరావృత్తమనియవధానులకు సూచించె" నను నంశ
ము, నేనవధానపద్యములు వ్రాయుచు గూర్చుండుటయు వారవిచూచుచుండు
టయు, కేవలమసత్యమని చెల్పుచు నా "యథార్థవాది" యెవరో దయచేసి తాము
తెల్పునెడల మీయెడ మిగులఁగృతజ్ఞుఁడనై యుందునని వాక్రుచ్చుచున్నాఁడను.

ఇట్లు, కాశీకృష్ణమాచార్యులు,
బాలసరస్వతి, శతావధాని.

గుంటూరు
25-9-11.

‡ మమ్మ మన్ననసేయు నమ్మహాత్ముల నెల్లఁ బక్షపాతులటంచుఁ బడలిఖించె
నది యిది యననేల! యఖిలమ్మ వ్యతిరేక మెటులౌనొ యొంచి తానటులిఖించె

గీ. "అ" యనఁగ నపశబ్దమా "ఊ"యన నుప
శబ్దమాను "నారాయణస్మరణసేయ
బూతగు" నటన్న సామెత పూర్తిగాఁ గృ
తార్థ మగునట్లు నడిచె "యథార్థవాది."

* తే. గీ. "చేసియో చేయకో మేముచిన్న నాఁట
'శతవధాను' లటన్న మచ్చనొకదాని
గొంటి మదినేఁడు పోఁగొట్టికొందమన్న
'బాలబాపగోగపు' మచ్చ పగిదిఁబోదు."

క. అని వినయంబున మాకుఁ, మనమున నవధానమందు మసలినవిసువుఁ
ఘనమతులు మెచ్చ నొడివిన, ననయుండు "యథార్థవాది" కది విషమయ్యెఁ.

♦ క. "మందఃకవి" యను శ్లోకము, నందుఁ శ్రీకాళిదాసునంతటివాఁడే
నిందించుకొనియెఁ దనప్ర, జ్ఞం దానికి నేవవడిన జడులుం గలరే. 193

క. అతఁడే మందుఁడు ననికొనె, మతిహీనుఁడు కాళిదాసు మతి యీతనిఁ బం
డితులు నుతించుట వితయను, వితముగద! "యథార్థవాది" వేఁదుఱు వ్రాఁతల్.

---

‡ (సెప్టెంబరు 1 వ తేదీ 1911 సం॥ కృష్ణాపత్రికనుండి)

.....పూర్వపుసంగతి యెట్లున్నను ప్రస్తుతము మాయూరియందు వారుచేసిన యవధానమునకు సన్మానించుట కభిమానమే కారణమని నిశ్చయముగా జెప్పగల ము.....(యథార్థవాది)

* (సెప్టెంబరు 1 వ తేదీ 1911 సం॥ కృష్ణాపత్రికనుండి)

...మొన్నను వారు (తిరుపతివెంకటేశ్వరులు) స్వవిషయమై చెప్పికొను సంద ర్భములో పసితనంబున చిన్నబిడ్డచేష్టవచ్చినప్పుడు కాల్చిన రక్షయొక్క మచ్చ ఆజన్మాంతముండునట్లు వారు చిన్నప్పు డార్జించిన "శతావధాను"లను మచ్చ యిప్పటివఱకు నిల్చియుండినదని వచించిరి ఆహా! ఏమి వీరియుపమానము! కింక వీందర్శిఘటాపంచాననులనోటనుండి రావలసిదేనా! వారికీర్తినివారే మచ్చతో బోల్చుకొనుచుండ మేము వేఱుగఁ జెప్పవలయునా!.....(యథార్థవాది)

♦ శ్లో. మందఃకవియశఃప్రార్థీ, గమిష్యామ్యపహాస్యతాం"(మందఃనిర్భాగ్యుఁడు,
శ్లో. "మూఢాల్పపటునిర్భాగ్యామందాఃఅని నిఘంటు చెప్పుచున్నది.

ఆ. వె. దీనికేమి తెల్వితేటలు లేని జా
ల్మ్మలకుఁ దగినయూహా పొడము పెట్లు
అవియుఁగాక కేవలానృతమ్ములువాఁయు
వాఁక్రాఁత కొక్కఁవరుస గలదె! 195

క. "మాదిగమంచమునకుఁ దల, యేదెస?" 'కాళ్ళకడ,' యనఁగ నేదెస? యట్లే
పో! దుర్విదగ్ధ లెదియో, సోఁకఁ క్రాయుచురు దానిఁ జూతురె ప్రాజ్ఞుల్.

చ. ఇతఁ డిటు క్రాసినఁ సుజనుఁడే యనుకొందము దేవి! యింత కు
న్నతులు గలారునూ! జగమునఁ మఱి కొందఱు; వారు సుపర్వి
ద్ధత గలవారిపైఁదఱుచు దప్పుడు వార్తలు వేయుచుండ్రు "స్వ
ర్గతు లయి" రంచుఁగూడ వృథగాఁ బ్రికటింతురు దుర్విదగ్ధులై.

* చ. (1)"తిరుపతి వేంకటేశ్వరులు తీఱి" రనఁ మఱి తీఱ లేద (2) 'వేఁ
దుఱు గొని' రన్న వేఁదుఱునఁ దూఁగఁగ లే (3) 'దవధానమందుఁ ద

---

* షరా:— ఈపద్యమున నున్న (1) మొదటియంశ మిదివఱక నేకులు విని
యున్నదియే, దీనికి సంబంధించినలేఖలు క్రకృత మిట లేమిండజేసి యుదాహరింపఁ
బడవయ్యె. ఇఁక (2) రెండవ యంశమునకు సంబంధించిన లేఖ, గీరతములోనుదా
హరింపఁబడి యుంటచే నిందు మరల నుదాహరింపలేదు. సెప్టెంబరు 16 వ తేదీ
1912సం దర్బారులోని చట్టి నరసింహారావుగారి క్రాఁతకూడ నీయపవాదమునకుఁ
దోడ్పడుచున్నది. (ఎవరోయొక వెట్టినెంకయటావలనఁ బేర్కొనింపఁబడి క్రా
సినతలంపు) ఇది శ్రీకవిరాజు శ్రీపాదకృష్ణమూర్తి శాస్త్రిలవారు నీరసాశుకవన
మును గూర్చి వారికిఁ దోఁచినయభిక్రాయము నాంధ్రభారతిలోఁ క్రకటింపఁ
గా నది కూడ మాక్రేపణవలననే జరిగినదని యీ చట్టి నరసింహారావుగారు
వాకిని, మమ్మును, దూషించుఘట్టములోని వాక్యరత్నములలోనిది! ఈయన
సత్యవాదిత్వ మిక్రింద నుదాహరింపబడు దర్బారులోని శ్రీ కవిరాజు గారి
వాక్యములవలనఁ దేలఁగలదు.

(అక్టోబరు 1 వ తేదీ 1912 సం॥ దర్బారునుండి)

....."ఆ నావ్యాస మొకరి నుద్దేశించి క్రాయంబడినది కాదు. ఏ వెట్టినెం
కటాయ" క్రేరణయు నటలేదు. నేనొరుల దాక్షిణ్యమునకుఁ గట్టుపడియుండు
వాఁడఁగాను. క్రస్తుత మింటింటికిం బరుగురవధానులు నాశుకవులు బయలు
దేరుట చేతను, వారివలన లోకమున కుపకారము, లాభము, లేవని నామనికిం

ప్పి" రనినఁ దప్పలేద; రిపుభీకరులై తమపేరుమీఁదఁ †బ
ల్వురు బ్రతుకన్ భవత్కరుణ పొంపిరివో సుఖముండి రంబికా. 198

* ఊ. మోసపు రాసభాసురుల మోఁతలు నీకడఁ జెప్పనేల ? రా
కాసులచైదముల్ దెలియుఁగా ! భవదీయహృదంతరంబు, మా

దోఁచుట చేతను నిడదవోలుసభలో నించుక చదివిన విషయమునే విపులముగ వ్రాసియుంటిని. దానివలనఁ దమ కింత కినుక పచ్చుటకుఁ గారణములేదు.....

శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి,

షరా :— ఇది యిటులుంచి యీరావుగారి "వెట్టి వెంకటాయ" ప్రయోగసార స్యమునుబట్టి మన కొప్పరపుసోదరుల పక్షమును నిర్వహింపఁ బూనిన గుంటూరుసీమలోని సనామకు లెట్టివారో లోకులు గ్రహించి వీరింబట్టియే యనామకుల వ్రాఁతలయందలి గౌరవములను గూడఁ దెలిసికొని "యింత విద్దె చూపిన" మీరావుగారిని మిగుల గౌరవింతురుగాక. ఇదేతీరుగా మమ్మ దూషించు బుద్ధిమంతులు మఱికొందఱు గలరు. చదువరులకుఁ దెలియుటకై వారి పేళ్లుమాత్రి మిట నుదాహరించుచున్నారము, (1) పాటిబండ సూర్యనా రాయణరావుగారు, (2) బండా సూర్యనారాయణగారు, (3) మున్నంగి నృ సింహశర్మగారు, (4) పోచిరాజు సీతారామయ్యగారు, (5) మన్నవ నరసిం హముగారు, (6) తురుమెళ్ళ వెంకటసుబ్బశర్మగారు, (7) కాళ్ళకూరి నారా యణరావుగారు, ఈ మొదలగువారి వ్రాఁతలు పెక్కులు, గ్రంథ విస్తర భీతిచే వాని నుదాహరింపని మమ్మ నవ్వారుమన్నింతురుగాక. అవకాశము న్నచో మందు మందుదాహరించుటయే కాక యుపోద్ఘాతమున దిఙ్మాత్ర ముదాహరింపఁగలము. వఱసినవారు దర్బారు, మనోరంజని, అను పత్రికలలోఁ జూడఁగోరెదము.

† (వేలూరి శివరామశాస్త్రి తెనాలి శతావధానమునుండి)

శ్లో. కేచిచ్ఛ్రీపతి వేంకటేశ్వర కవీ దృష్ట్వాఽథ శుశ్రూషయా, కేచి త్కేచి దమిత్రతాము పగతాఃకేచిత్పరి త్వాఽంతికే, అభ్యస్యంతిశతావధాన కలనాం కీర్తిం లభంతే ధనం, తస్మా దాధునికావధానిగురుతా హేతూ కవీ సంశ్రియే.

ములుకుట్ల వెంకట కృష్ణశాస్త్రి శతావధాని.

* (ఫిబ్రవరి 24 వ తేదీ 1911 సం॥ కృష్ణాపత్రికనుండి)

వేఱొకచో కైతవశతావధానులను శిక్షకక్రింద బ్రిచురించిన వ్యాస

వేసముఁ బూని పట్టువడి వెల్వెలమై నొకరుండు ముఁ్రరసా
భాసయి పోయె నంట! యొటువంటి ప్రబుద్ధులు లేరు! శాంకరీ. 198

మును మాచదువరులను శ్రద్ధగా జూడగోరుచున్నాము. ఇట్టిమోసమును దెల్పు
ను త్తరములు మాకును, బ్రహ్మశ్రీ శతావధానులు వేంకటశాస్త్రిగారికిని రెండు
మూడు నెలలనుండియు విశేషముగా వచ్చుచున్నవి శతావధానులు తిరుపతి
వేంకటేశ్వరులమని భిక్షాటనమునకు బయలుదేరుచున్న కృత్రిమపురుషులనుబట్టి
ముందుగ బుద్ధిచ్చునట్లు సత్కరించి యనంతరము పోలీసువారి స్వాధీనము
చేయగోరుచున్నారము. లేనియడల, దేశమంతటను విచ్చలవిడిగా తిరుగుచు
జనులను మోసముచేయుచున్న యీయపాత్రులపనులు తుదముట్టజాలవు.

కైతవశతావధానులు.

జనవరినెల **27** వ తేది సాయంకాలము సుమారు (5 గంటల సమయమున
ఎల్లుపాలెములో నివసించుచున్న మద్బాంధవుడును మిత్రుడును నగు మాడపాటి
తిరుమలరావుగారి గృహమునకు బోయియుంటిని. అచ్చటనున్న యాస్తరణము
(కురిచీ)లలోనొకదానిపైన నొక క్రొత్తపురుషుడు కూర్చుండియుండెను. ఆయన
వయస్సు 50 సంవత్సరములుండును. మిగుల బొడగరిగాని పొట్టికాని కాక
మధ్యస్థమగు నెత్తును, గిరదాతో గూడిన పెద్దజుట్టును, సామాన్యములుగ నుండిన
మీసములును (ముఖమున మచ్చయున్నట్లు నాకు జ్ఞప్తి) గలిగి కొంతవఱకు సుం
దరపురుషు డనదగియుండెను. ఆయన ధరించియుండిన ఆకుపచ్చరంగుగల శాలు
వతోగూడ గులాబిరంగుగల పట్టురుమాలు వల్లెవాటుగనుండి నారివేషమునకు
లౌకిక వైదికమిశ్రిమగు కళనొసంగుచుండినది. పెద్దల బొడగన్నప్పుడు వారికి
నమస్కృతు లొసగు నాకేకారణముననో వారియందట్టి భక్తిభావము కలుగలేదు.
అది యట్లుండె నేనును నొక్కచో నచ్చట గూర్చుండిన పిదప వారికిని నాకును
నీక్రిందిసంభాషణ జరిగెను. (నేను) అయ్యా! తమవాసస్థలమేది? (నూతన
పురుషుడు) 'మాకాపురము బందరు' (నేను) 'తమపేరు?' (నూత) (నిరసనభా
వము నభినయించుచు) ఏదోపుల్లయ్య (నేను) 'తమగృహనామము' (నూత)
'చెల్లపిల్లవారు' (నేను) (కొంచెమాలోచించి) ప్రసిద్ధపండితులగు శతావధాని
వేంకటశాస్త్రిగారితో తమకేమయిన బరిచయముగాని బాంధవ్యముగాని కల
దా? (నూత) (ముసిముసినగవుతో) మీరాయన — మీరతని నెక్కడఁజూచి
తిరి? (నేను) వారిదర్శనము ప్రత్యేకముగ జేయలేదు కాని వారివలన వ్రాయ
బడిన గ్రంథముల బఠించితిని (నూత) ఏమేగ్రంథములు, (నేను) పలుగ్రంథ

ములు. అప్పుడచ్చటనుండిన గృహమేధియగు తిరుమలరావుగారును మరియు నాగ్రామస్థులుగు మరికొందరును నచ్చట వాదుకప్రకారము కూడియుండగా నాకొత్తపురుషుడు తన పాండిత్యమును గొప్పతనమును చెల్లడింప నుద్దేశించి పూర్వకవికృతములగు నవికొన్నియు శతావధాన శ్రేష్ఠులగు బ్రహ్మశ్రీ తిరుపతి వేంకటేశ్వరకవులచే రచింపబడిన గ్రంథములలోనివి కొన్నియు పద్యములను స్ఫుటముగా జదివి తాము గద్వాల సైసూరు మొదలగు సంస్థానములలో బిరుదముల నందితిమనియు, నానారాజసందర్శనము మొదలగు గ్రంథముల వ్రాసితిమనియు నాంగ్లపత్రికయొక్క సంవత్సరాది సంచికయందు తమ పటములు వెలువడినవనియు బలికి తుదకు నేనే యావేంకటశాస్త్రినని ధైర్యముగజెప్పిరి. విఖ్యాతచరిత్రులగు శతావధానుల ఛాయాపటముల ననేక గ్రంథములలో నంతకుమున్నే చూచియుండిన నాకు నారు చెప్పుమాటలనుగూర్చి సందేహము కలిగి వందున వారినిగురించి నాకన్న నెక్కువగా నెరింగియుండిన తిరుమలరావుగారి వంకజూడ వారియొక్కయు తదితర సభికులయొక్కయు దృక్కులు నాయభిప్రాయమునే బలపరచెను. ఇదియంతయు నాక్రొత్తపురుషునకు దెలియకుండునట్లే జరిగెను. అంతట మాగ్రామమందిప్పుడున్న బ్ర॥ శ్రీ॥ భాగవతుల లక్ష్మీపతిశాస్త్రిలుగారును కొన్ని కారణములవలన మాయూరియందు వైద్యులుగనచ్చియున్న బ్ర॥ శ్రీ॥ మండా సుబ్రహ్మణ్యశాస్త్రిలుగారును (వీరిరువురును శతావధాని శ్రీవేంకటశాస్త్రిలవారి శుశ్రూషాగౌరవము నందినవారు) క్రొత్తశతావధానిగారి కభిముఖులైరి. వారిలో లక్ష్మీపతిశాస్త్రిగారికి క్రొత్తశతావధానిగారికిని చక్కని వివాదము జరిగి పిదప సదుత్తరము లీయజాలని యాపండితంమన్యుడు తనగుట్టు బయలుపడుననికాబోలు మూర్ఖవాడమునకు దిగెను. లక్ష్మీపతిగారు తుదకు వీరు బూటకులుకాని వేంకటశాస్త్రిగారు కారని ముమ్మాటికి మొక్కిచెప్పిరి సుబ్రహ్మణ్యముశాస్త్రిగారు దానిని బలపరచిరి. అంత సభముగిసెను. క్రొత్త వేంకటశాస్త్రిలుగారు నాటిరాత్రి తిరుమలరావుగారి యింటనే భుజించిరి భోజనము లయినపిదప మరల మేమందరము సమావేశమై చూచువరకు గృత్రిమశతావధానిగారి ముఖము తొంటికాంతిని గోల్పోయి వెలవెలబారెను. చూపులు బెదరుపాటును బొందెను. అక్కడికి తెచ్చికోలు గాంభీర్యమును సహాయముగ గొని యేదియో వాగియుచు సభికుల ముఖము జూడజాలక గూర్చుండియుండెను. అది సమయము కాదని మేమందరము వెళ్ళితిమి. మరునాడుదయమున వారితో బ్రసంగించు నుద్దేశముతో

ఈ. మోసము తుల్యమైనను "నమోనమ" యందుము వేసగాని, మే
కానునో తెచ్చుకోఁ దలఁచి గౌరవముఁ బ్రికటించె వాఁడు నీ
దానుఁడు; సత్యవాదులు 'యథార్థపువాదలు' చేయుమోసముల్
దోసపుఁ దప్పుల్రాఁత లివి ద్రోహపుటూహ వెలార్చునంబికా.

ఈ. దగ్గఅనున్నవార 'లిది తప్పుడువాగ్రిత' యటంచు మోర్పై
బొగ్గులు వోతు రంచెఱిఁగి పూర్తిగ నామము డాఁచె దూరగుల్
నిగ్గది తేలునంతకు నసేక విధమ్ముల శంకితాత్ములై
మగ్గిరి * సంశయాంబునిధి మాయలమారి 'యథార్థవాది' చే. 201

మేమువచ్చువరకు వారు పలాయన మాత్రిమును బఠించిరని తెలిసెను. పిమ్మట మరునాడు (అప జనవరి) మాతాలూకా తహశీల్దారుగారు మ- రా- జీవన రావుగారు మడుపిల్లెయను గ్రామమందుండఁగా నావేషధారి యచ్చటికిబోయి వెనుకటిదినమున నప్పగించిన పాఠమునే వారియెదుటజదివి చిల్లరగా రు 50 లు పొందుటకు వాగ్దత్తమును బడసి దానిలో గొంతపైకమును హస్తగతముజేసికొనిరి. అంతతో మాడపాటి తిరుమలరావుగారు మధురకు వెళ్ళుట సంభవించి యాసమయమున తహసీల్దారుగారిని, నరసింహారావు పంతులుగారను, మరియొక న్యాయవాదిగారిని, దర్శించి నప్పుడు కృత్రిమ శతావధానిగారిని గూర్చినప్రసంగము వచ్చినపుడు తిరుమలరావుగారు వారివృత్తాంతము నామూలాగ్రము నెరింగించిరి. అంత నావిపరీత శతావధానిని రప్పించి వారినిగూర్చి కాస్త్రీయమైన చర్య యేల జరపబడగూడదని ప్రశ్నింపగా నావేషధారి తాను పొందిన రొక్కమును మరల నిచ్చివేసి పాదాక్రాంతుడై వేడగా దయడలచి వారినంతటితో వదలిరి. పాపమా విద్వాంసమ్మన్యునకు అంతకు మునుపు దొరకిన రొక్కముతప్ప వాగ్దత్తమైన రు 35 లు చెందలేదు. ఈకపట వేషధారి ముందెచ్చటికి బోవునో తెలీయదు. కాని యీయనకు జయముకన్న పరాభవమే యెక్కువకలుగునేమో యని తలంపవలసియున్నది.

జములాపురపు వేంకటకిషన్‌రావు

* ...తమకు యెక్కడికి వెళ్ళిననుదిగ్విజయమేకలుగుననినిన్ను మిమ్మును జయించువారుగాని తుదకు తమకు తుల్యులుగాని ప్రస్తుతము యెక్కడనులేరన్న సంగతి నాకు బాగా తెలిసివున్నప్పటికి- యిప్పుడు వుండే కల్లోలములనుబట్టి తమవల్లజరిగిన నిజస్థితి తెల్సుకొనువరకు మనస్సుకు నెమ్మదిలేకయున్నది గనుక- అపధానమును గురించి సవిస్తరముగా వ్రాయకోరెదను.....

K. GANGARAJU.

గీ. ఘనమతులు వల్కుదురు "నూఱుకల్లలాడి
యొకగృహము నిల్పు" మంచుఁ దమ్ముక్తి నెటిఁగి
కొప్పరము నిల్ప యత్నించెఁ దప్పుఁ ద్రాత
లఘు మనక ద్రాసిద్రాసి'యథార్థవాది.' 202

తే. గీ. ఆడె సీతఁ డపార్థమ్ము లాడుఁగాక
స్వార్థమును గోరి కాదు దేశార్థమంబ!
ఇల్లు నిల్ప నూటికి నాజ్ఞ యిచ్చువారు
కొప్పరము నిల్ప నీరొక్కొ- కోటికాజ్ఞ!

చ. ప్రతిసభలోన వీఁడొకఁడు వంచకుఁ డుండు మెటింగి యెవ్వరో
నతి యొనరించి * "ద్రాయకుఁడు నాయన! తప్పుడు ద్రాఁత, లార్య స

---

* (నరసారావుపేట శతావధాన పీఠికనుండి.)

.....ఇట్లునిర్విఘ్నముగనవధానము పూర్తియైనపిదపనగ్రాసనాధిపతి మొదలగు పలుమంది పండితులు పలువిధముల వారి పాండిత్యాతిశయముం గొని యాడిరి. నాఁటిదినము డిప్యూటీకలెక్టరులగు మహారాజశ్రీ విష్ణుభట్ల రామకృష్ణయ్యగారు, తహశీలుదారులగు మహారాజశ్రీ రావులపాటి చెలపతిరావుగారు మొదలగు పలుమంది యుద్యోగస్థులును, బ్లీడర్లును, ననేక మహాజనులును సభ నలంకరించియుండిరి. అప్పట్లు బ్రా॥ రావిప్రోలుసుబ్బారావుగారు లేచి "వీరిపై నసూయచేఁ గొందఱు సత్యవాదులను నేరుతో నసత్యప్రకటనలు చేయుచుండిరి. కావున నేఁడు జరిగిన యంశములకు భిన్నమైనవాక్రిత బయలు దేయనప్పు డీ సభ్యులెల్లరును సాక్షులుగానుండ వలసినచ్చునని చెప్పిరి.....

చావలి వెంకట కృష్ణయ్య.

షరా:— ఇంత కట్టుదిట్టముగాఁ బెద్దమనుష్యులను సాక్షులుగఁజేసి రిజస్టరు చేసినట్లు కొందఱు యోగ్యులు శ్రమచేసినను పాపద్రాత ద్రాయువాఁ డిరమింపనేలేదని యెఱుఁగునది. అందు మమ్మును అగ్రాసనాధిపతి కాశి కృష్ణాచార్యులుగారిని కొంతవఱకు దూఱి తుట్టతుద వ్రాసిన పంక్తులుమాత్ర మిక్రింద నుదాహరింపఁ బడుచున్నవి. ఆపంక్తులవలననే ఆద్రాయుసకాని కడుపుమంట విస్పష్టమగును.

(1-11-1911 తేదీ ఆంధ్రపత్రికనుండి)

.....గ్రామస్థులు కవీశ్వరులు వచ్చినప్పుడు వాయిద్యములతో నూరేగించుచు

మ్మతిగ వధానమయ్యె నిటమాన్యులు మెచ్చిరి, శంక గల్గుచో
బ్రతిఘటియించి యిప్డుగ వచ్చు" ననక బ్రతి చెప్పఁ డొక్కఁడుక.

ఉ. దొంగ యెవండొ యుండె ని తోఁచి దయాళుఁ డెవండుగాని "యో
దొంగ! మహానుభావ! యిదె తోఁచిన వస్తువు పుచ్చుకొమ్ము రా
త్రిం గలగుండు నెట్టకుము దీపము లాఁపి" యంచు వేఁడ నా
దొంగ యటుల్ పొనర్చి తనదోహము మానుట యెందుఁ గంటిమే.

ఉ. అట్టులె యార్యులైనజను లాతని వేఁడుటెకాని దబ్బఱల్
గట్టిగ వారియు నాజనుఁడు గన్పడి మాటనచింపఁడెల్లరుక
"జెట్టలిఖించు వీఁడె" యని చెప్పుచు వ్రేలను దన్నుఁ జూపున
ప్పట్టునఁ దన్నుఁ గానిగతి భావగభీరత నుండు నొక్కఁడక. 208

ఉ. ఎంతనివాతు మీమహితు నెమ్మెలఁ గూటిచి "సత్యవాది" య
న్నఁతన'నన్ను నట్లనకు'మంచును గుఱ్ఱలు సైత మెంతయుక,
గాంతురు కోప, మట్టులె మొగమ్మ ముడుంతురి "యథార్థవాది"య
న్నంత, నిటుల్ వృథా చెడుఁగదా! యొక కొన్ని సుశబ్దముల్ భువిక.

పీ. అప్రాప్తశబ్ద మయ్యది తిట్టుగా మాఱె బాహ్యశబ్దం బది పాడువాఱె
సంభావనాశబ్ద సౌష్ఠవం బడుగంటె గంధర్వశబ్దంబు ఘనత దరిగె
దామోదరాఖ్యకు దారిద్ర్యము ఘటించె ఛాందసశబ్దప్రశస్తి చెడియె
కరణిక మ్మనుపేరు కడకు దుర్ధ్వని నిచ్చెఁ గైంకర్యపదము పాపాంకమయ్యె

మర్యాదతోఁ దీసికొనిపోయిరిగాని తిరిగి వారు వెళ్ళినప్పుడట్టి మర్యాదలేమియుఁ జేయనందులకుఁ జింతుల్లుచున్నాను. బహుశః కవీశ్వరులు తొందరమీఁద బైలు దేరుటచే నటుల జరిగియుండునని యూహించడమైనది. (సత్యవాది)

పఁ:— పైపంక్తులుగల వ్యాసమును మాత్రము వేసి పత్రికా సంపాదకుఁడు మేలుకొని నింకకు మున్ను 48వ పేజీలోనుదాహరించిన పంక్తులువ్రాసి నిరసించుటను సూచించెనని యెఱుంగునది, మటియుఁ బ్రతి స్థలమునందును, ఎవనినో "శ్లోకటి, గానిని బంపి కలహమేర్పఱిచి" ఆకలహమును ఔద్దచేసిదానని "తిరుపతివేంకటేశ్వరలు నెట్టి"రని పత్రికలకు వ్రాయఁ జొచ్చి" రనియెఱుఁగునది.

గీ మంచిశబ్దమ్ము లెన్నియో మంటఁ గలిసి
తనకులేని దురర్థమ్మఁ దాల్చి పెల్ల
వాని ధరియించు నొకకొన్ని వస్తువుల మ
హత్త్వమే కాని వేఱుగా దరయు మంబ.

ఈ. వీ రటులుండఁగాఁ దమవివేచన కొందఱు మూల డాఁచి శా
ఖారుచిరాంగికై వలచి కాసరకూసర లొక్కఁ బెట్టి ని
చ్చారతి వ్రాయఁ జొచ్చిరి ప్రసక్తికిఁ గాని పరిసక్తిగా జమీం
దారుల యట్టివారలను దత్త్వము డాఁచిన నేమనందగున్.

ఈ. వీర వివేకవంతులుఁ బ్రవీణులు నేర్పరు లింతెకాక మా
ధీరత గుత్తెఱుంగుదురు తేఁకువకున్నిలయంబులయ్యు శా
ఖారుచిరాంగిపాలఁ బడి క్రన్ననఁ బ్రక్కకు వంగి తప్పు మా
పై రహిఁ బెట్టి తప్పగలవారిని వీడుచు వ్రాసి రంబికా.

ఈ. ఊరును బేరులేని యెవరో యెదియో లిఖియింప నంత గా
భారము దోఁచదయ్యెఁ గవిబాంధవుఁడైన భుజంగరావు వి
ద్వారసికుం డుదారగుణధాముఁడు శాఖకు లోఁగి వ్రాయు నా
ధోరణిఁజూచి చిత్తము కుతూహలియయ్యె బదు ల్లిఖింపఁగన్. 211

సీ. * కొప్రంపు వారలఁ గొమరులకన్న నత్యధికమ్ముగా మన్చినట్టి మేటి
తప్పానర్చిన వారి దండించు నధికారమునఁ బరమావధిఁగనిన ఘనుఁడు
'అనల మందొకటి చందనమందొకటి' యన్న నుడికి దృష్టాంతమైనడచుసుజనుఁ
డవసరంబైనచో వాంఛేయులకుఁగూడఁ దగవు దిద్దఁగఁ జాలు ధర్మమూర్తి

తే. గీ. భక్తబాణపరిత్రాణపరుని హరుని
ననుకరించుచు వ్రాసిన యట్టిజాబు

---

*"...కొప్పరకవులకును మీకును వాక్కలహము కలిగినట్లు తెలిసి వ్యసనపడి నాను, ఉభయపక్షముల స్నేహసంబంధమున్న వాడనగుటచే నట్లయ్యె, మీ రవధాన మొనరించునప్పుడు వారి కున్న తాసనమియ్యవలెనని కొందరు పట్టు పట్టుటచే నీవివాద కలిగినది, ఆపట్టుపట్టినవారే కలహకారకులని చెప్పవలసి యున్నది. ... మీకు వారు వ్రాసిన మొదటి పద్యములలో మీ మీసపుపద్యము నుదాహరించుట యుచితము, వీటినన్నిటినిబట్టి కృమముగాఁ గలహము పెరిగి

కన్ననన్యుల వార్తలు మిన్నలగునె
నీకు నీభక్తులకుఁ ద్రిలోకైకజనని.

క. వీరెల్లరు వైదికులని, వైరులు వచియింపవచ్చు వాదునకై, క
స్తూరీపరిమళమాపై, వారించుత వైరిలఘునవాసన లెల్లన్.

తే. గీ. ప్రకృతము భుజంగ రాయభూపాలవరుఁడు
లేనిపోని ప్రసక్తి మాపైని బొలిపి
నట్టిప్రాతకు మేమిడినట్టి యుత్త
రంబు వినుమంబ! ప్రత్యుత్తరంబు గాఁగ.

{ 1911 వ సం॥ నవంబరు 1 వ తేది ఆంధ్రపత్రికనుండి.
శ్రీరాజా భుజంగరావుగారి పద్యములపై విమర్శనము. }

ఈదిగువ ప్రాయబోవు పత్రికకు బీజభూతములయిన శ్రీరాజా మంత్రి ప్రగడ భుజంగరావు బహద్దరు జమీందారువారి పద్యములు, వానిపైవిమర్శనము.

సీ. "తిరుపతి వేంకటేశ్వరులు గద్వాలాది దేశములఁ బోరు దెచ్చికొనిరి
అదియుఁ జిరంతనంబయ్యెఁ ద్రవ్వఁగనేల యొకవంకరామకృష్ణకవియుగము
నొకవంకఁ గొప్పవరకవియుగ్మమ్మును నెదిరించి బవరమ్ము వదలరైరి
వృథఁజేయుచుండిరీవిధి ననర్గళమైన కవిత నక్కట! యేమిగల్గెదాన...

ఇందుఁ "దెచ్చికొనిరి" లోనగువాక్యరణి శ్రీవారిహృదయమును బూర్తిగా వెల్లడించుచున్నది.

చ. "తిరుపతి వేంకటేశ్వరులు.....'వీరుమా
సరసను గూరుచుండుటకుఁ జాలరు, మాసరిగాఁ గవిత్వముఁ
విరచనఁ జేయజాలినను వీరలనొప్పెద' మంచుఁ గొందటిఁ
'గురువులటంచు మమ్మనరు కూడదటంచు' వచింతుగొందటిఁ."

ఇందలి తుదియంశము నాక్షేపించుటచే గురుశిష్యసంప్రదాయము నెఱుఁగమి సూచించుటయేకాక గురువనఁజేమో, అతనికష్టమెట్టిదో, యతనిఋణమునుఁ శిష్యుఁడెట్లుతీర్చు కొనవలయునో, యిందులకు వేదములేమి, శాస్త్రములేమి, భార.

వది, సుప్రసిద్ధులగు మీకిప్పుడు జయము కలుగుట యొక విశేషముకాదు సాధ్యమైనంతవరకు వివాద పెరుగ కుండజేయుఁగోరెదను, ... మీకీభేదము నిత రులు కలుగఁజేసినారు...." జి. రామయ్య

తాదులేమి యేతీరుగ మెట్టలిడుచున్నవో శ్రీవారు బొత్తిగాఁ బరిశీలింపక యేదోతీరున నేరముమోప నెంచిరని స్ఫుటమగుచున్నది. రెండవయంశము నెత్తి కొనుట యుక్తముగాఁ దోఁచినను, అందులకుఁగల బీజమును బూర్తిగా నెఱిఁగి యుండియు దానినెత్తికొన్నచో నపరాధులు నియోగి మహాజనులే యగుదురని సంశయించుటచేఁ గాఁబోలు మెల్లఁగా జాఱవిడుచుటచే వీరెట్లో నియోగికవు లను బైకిఁదెచ్చి వైదికకవుల నడుగంటఁ జేయవలయునను నుద్దేశముకలవారని విస్పష్టపడుచున్నది.

3. "గీ. ఒక్కకాలమునందు నహోబలుండు
వైదికుండని బ్రిమసి సంపన్నుఁ డొకఁడు
పొగడె; నంత నియోగిగా నెగడెనంచు
నొక్కఁడు నిదర్శనముఁ జూపెఁజక్కఁగాను."

ఈపద్యమును జదివినవారికెల్ల నిది శ్రీవారు వ్రాయనున్న పత్రికకు బొత్తిగా సంబంధింపనిదనియు, శ్రీవారికిఁగల స్వశాఖాభిమానమును మాత్రము వెల్లడించుననియుఁ దోఁపకమానదు. కాన నుపేక్షింపఁబడియె.

సీ. 'కొప్పరపువారు గూర్చుచు గంటలో ముద్దుగా నేనూఱుపద్దెములను
తిరుపతివేంకటేశ్వరులతో నిరుబాస సాహిత్యమునఁదూఁగఁజాలకుండ్రు...'

ఇందులో శ్రీవారిరువుర ను సములనుగాఁ జూడవలెనన్నట్లు కొంత ప్రయత్నించిరికాని తుదకు వారిమనోరథము నెఱవేఱక శాఖాభిమానమే వెల్లడి యగుచున్నది. ఏమందురా? తిరుపతి వేంకటేశ్వరులకు సంస్కృతాంధ్ర సాహిత్యము మాత్రమే యున్నదనియుఁ గొప్పరపువారికి ముద్దెన యాశ్యాశు కవిత యున్నదనియుఁ దేల్చిరి. ఈ 'ముద్దు' ప్రాసకోసము వాడినదని చెప్పక తప్పదు. అందులకు శ్రీవారించు మఱియొకచో వ్రాసిన "ముక్కుతిమ్మన తోడి ముద్దుపల్కులు" అను సీనపాద మొప్పించి తీరును. అది యటులుంతము. తిరుపతివేంకటేశ్వరులు కొప్పరపువారితో నాశుకవనముఁ జెప్పుదురో చెప్పరో, వారి యాశుకవిత యెట్టిదో, వీరియాశుకవన మెట్టిదో, యది సభా ముఖమునఁ దేలవలసియున్నది అందుల కెవరి యసామర్థ్యమువలననో గుంటూరియం దీసభ యూఁగిపోవుటచే నది విస్పష్టముగాఁ దేలలేదు. తేలని యంశమును శ్రీవారిందు నిర్ధారణముచేసి వ్రాయుట యెంతవఱకు సమంజసమో చదువరులే నిర్ధారణము చేసుకొందురుగాక-ఇదిగాక, కొప్పరపువారు సంస్కృతాంధ్ర సాహిత్యములోఁ దిరుపతి వేంకటేశ్వరులకుఁ దీసిపోవుదురను సంశము

కూడఁ బక్షపాతమునే సూచించుచున్నది. రఘువంశమేని సంస్కృతములోఁ బాఠముఁ జెప్పలేనివారనియుఁ దెల్గులో విజయవిలాసాదులలో నెద్దాని నేనిఁ బాఠము చెప్పనేరనివారనియు శ్రీవారు పూర్తిగా నెఱిఁగియు నించుమించు భేదమున్నట్లే యున్నట్లు సూచించుటచేఁ గొప్పవరపువారు సంస్కృతాంధ్రములలో మంచిసాహిత్యము కలవారేగాని తిరుపతి వేంకటేశ్వరులకు నించుక తీసిపోదురనియుఁ గవిత్వములోఁ బూర్ణముగా హెచ్చుదురనియుఁ దేల్చినట్లు ధ్వనివేత్తలు నిర్ణయింపక మానరు. ఇందులకు త్తరము ముందు వ్రాసికొను పత్రికలో వ్రాసికొనఁదలఁచి యిచ్చట శ్రీవారి సహృదయత్వమును మాత్రము వర్ణించుటలోఁ దృప్తిఁజెందు చున్నారము.

ఆ. వె. "వీరికున్న విద్య వారికిలేదన్కఁ, హెచ్చుతగ్గులెన్న నెవరివశము
కాన వీరి వాదకలన వినర్థము, హాసభాజనంబు నగుచునుండు."

ఈపద్యములోని యుత్తరార్ధము చక్కని యర్థము కలయదియే కాని కొప్పవరపువారి నెవ్వరును నవ్వరు. ఈవివాదమువలన వారికి లాభము లేకపోలేదు. తిరుపతి వేంకటేశ్వరులనే ప్రాజ్ఞులండఱును నవ్వుదురు లేశమును వీరికీవివాదమువలన లాభములేదు; అను నంశ మిప్పుడేని శ్రీవారి మదికి వచ్చినచో నిట్లు వ్రాయ సాహసింపరని తలంచెదము. వలసినచో నీయంశమును సమర్థింపఁదగు నుత్తరములు కడుఁ బాఠ్యజ్ఞులచే వ్రాయఁబడినవి శ్రీవారి సన్నిధి కంపుకొను చున్నారము. మఱియుఁ బూర్వార్ధములో "ఒకరికున్నవిద్య మఱియొకరికి లే" దను నంశముకూడ సత్యదూరమై యున్నది. వివేకానందసన్న్యాసికిఁగల ప్రజ్ఞ తిరుపతి వేంకటేశ్వరులకును, దిరుపతి వేంకటేశ్వరులకుఁగలపాఠ్యజ్ఞ "వివే కానందస్వామికిని" లేదని యన్వయించుకొమ్మనినచోఁ జెప్పనేరము కాని కొప్పవరపువారికున్న విద్య తిరుపతి వేంకటేశ్వరులకు లేదనుట కేవలము హాస్యాస్పదము. తిరుపతి వేంకటేశ్వరులకున్న విద్యలు కొప్పవరపువారికి లేవన్నచో నేబాలుఁడైనను సమర్థింపఁగలడు కాని దీనిని దేవుఁడేని సమర్థింపనేరఁడని మనవిచేసుకొనుచున్నారము. వలసినచో ముందు విపులముగా వ్రాసికొనఁదలఁచి యిప్పటికీ పండితరాయల శ్లోకమును జక్కఁగా నర్థముచేసికొండని శ్రీవారినిఁ బ్రార్థించుచున్నారము. (ఇందే 32 వ పుట చూ)

ఆ. వె. "కొప్పవరపువారి గుంటూరువారలు, బిరుదులిచ్చి చాలఁ బెద్దఁజేసి
రప్పుడెల్ల నీశతావధానులు గల, రంచువారు మదులనెంచలేదొ!"

ఈ పద్యమున కర్థమే కనుపట్టదు. ఎక్కడనో జమీందారుఁడున్న వాఁడని బీదవానికిఁ బెండిలియే కాకపోవునా! 'ఢిల్లీకిఢిల్లే పల్లికిపల్లే' "ఒకని పెండిలిలో

మల్లొక్కఁడా పల్లకీ నిఱుక నుంకించు టెంతేనిఁ దప్పు" అను సీసపద్యమును జదివికొనఁ బ్రార్థితులు. అది కృష్ణలో నచ్చగుమన్నది. అంకాలమ్మకు జాతర సేయువారు శివకేశవులు లేరనికాని, శివకేశవుల కుత్సవ మొనర్చువారంకాలమ్మ లేదనికాని యూహింతురనుకొనుట యనుభవవిరుద్ధ మని మనవి చేసుకొనుచున్నారము.

చ. "వరపరవస్తురంగకృతివర్యుఁడు పండిత వేంకటార్యుఁడుఁ
దిరుపతి వేంకటేశులును ఖ్యాతఁబూని శతావధానముల్
జరిపెడువాఁడు డీకొనఁదలంపరు, వారలపైకి శిష్యులఁ
బురికొలుపం దలంప రిటు బుద్ధులు లేవొకో వైష్ణవాళికిఁ."

ఇందుఁ దిరుపతి వేంకటేశ్వరులు శిష్యులను గొప్పనరపువారి మీఁదికిఁ బురి కొల్పిరనుట సత్యమునకుమారము. వేలూరి శివరామశాస్త్రికి మేము త్తరమేని వార్తియలేదనియు, నతఁడెవ్వరో యెవ్వరికో వ్రాసినయుత్తరమును నవ్వారు వినిపింపఁగా విని దాని సత్యాసత్యములు కలిసికొనఁదలఁచి హఠాత్తుగావచ్చి మేము త్తరములు విన్పించుచుండగా సభలోమమ్మఁగలసికొనెననియు మాకురు పాదసాక్షిగ మనవిచేసుకొనుచున్నారము. 'యథార్థవాదులును', 'సత్యవా దులును' వ్రాసినట్లే దేవరకూడ వార్తియబూనుట మిగుల సాహసము. శివరామ శాస్త్రి కొప్పవరపువారికన్న నసేకవిధముల మిన్నయని తమరే యెఱుంగుదురు. అయినను వివరించెదము. శివరామశాస్త్రికిఁ బాణినీయశాస్త్రమునందుఁ గా మది పూర్తిగానైనది. పరిభాషేందుశేఖరము చదువుచున్నాఁడు. కావ్య వాట కాలంకారములయందుఁ జక్కని సాహితికలదు. చదివినంతలో శిష్యులకుఁ బాఠము చెప్పు శక్తి గలదు. తగుమాత్రము సంగీతములోఁ బ్రవేశమున్నది. ఇంగ్లీషులోఁగూడఁ బరిచితి యనఁగా 'ఫోర్తు ఫారము'వరకుఁ జదివియున్నాఁడు. మఱి కొప్పవరపువారో! పైఁజెప్పిన యంశములలో లేశమును బ్రవేశములేని వారు. వలసినచో సభాముఖమునఁ దమరే నిర్ణయింపఁగలరు. శివరామశాస్త్రి సంస్కృతమున ధారాళముగాఁ గవిత్వమల్లును. కొప్పవరపువారికి దానిప్రసక్తియే తెలియదు. ఇఁక నిరువురకును గల ప్రజ్ఞలు:— 1. తెలుఁగులోఁ గవిత్వము జెప్పుట, 2. శతావధాన మొనర్పుట, 3. అష్టావధాన మొనరించుట, 4. ఆశు రచన. పైవిషయములలోఁ గూడ నుభయభాషలలో సంపూర్ణశతావధానము మొనర్చినవాఁడు శివరామశాస్త్రి. అసంపూర్ణ శతావధానమును ఒకభాషలో మాత్రము చేసినవారు కొప్పవరపువారు ఇంకను నింకు వెలిఁబుచ్చుఁదగని పనేక

రహస్యములు కలవు. అవి యటులుండుగాక. వ్యస్తాక్షర్యాదులుగల యష్టావధానమును జేసినవాఁడు మొదటియతఁడు. మసిపూసి నేరేడుకాయను జేసినవారు రెండవవారు. ఇఁక మనకు మిగిలినదొక యాశుధార. అందులో వారియిచ్చవచ్చినట్లు చెప్పనిత్తురేని అతనినే కాక యెవ్వరినేనిఁగొప్పవరపువా రతిక్రమింతురని తమకుంభోలె మాకును నమ్మకము కలదుగాని ఆయాశుధారాకవిత్వమునగూర్చి మాకిన్ని సంశయములు కలవు. అష్టావధానమునకు ప్రశ్నలను జేసి యుంచుకొని, వానిని సమయోచితములుగాఁ గల్పించుకొని తాత్కాలికముగా నేవో కొన్ని పద్యములుమాత్రము చెప్పఁగూడదా? అట్లు చేయకుండ భగవంతుఁడేని వారింపఁగలఁడా? ఇది యటులుండుఁగాక. భిన్నభిన్నవస్తు వర్ణనములలో వీరికిట్టియాశుధార పరిసరించునా? అందువీరాశుకవులని పేరుగల యెవరినేని నతిక్రమింపఁగలరా? అతిశయింపనిచో శ్రీవారు పైనిజెప్పిన కాపట్యమును నమ్ముదురా? ఇఁక నొకటి, అవ్యాజరచనయే యనుకొందము. అందు లక్షణముతప్పకుండునా? సందర్భముండునా? ఇదియునుండుఁగాక. వీరు నిజముగానే సలక్షణముగానే గంటకయిదునూఱులు పద్యములను రచియింతురుగాక! అప్పుడేని శివరామశాస్త్రి నతిక్రమించినవారగుదురా? శివరామశాస్త్రికిఁగల ప్రజ్ఞలలో నేకదేశమందు మాత్రమే యతిశయించు వీరు శివరామశాస్త్రికి గురువులమగుమాయిఁదఁ గాలుద్రవ్వి మీసములు గొఱిగించెదమని వాగ్వసినవాగ్వితకు దేవరహృదయము సంతసించి, యద్దానికై పరితాపమందు శివరామశాస్త్రి తనకంటె నసేక విషయములలోఁ గేవలము తెలియనివారును నేదో విషయమున నేకదేశమున నతిశయించువారునునగు కవిసోదరులను విద్వద్వివాదమునకుఁ బిల్చుటకు మిగులఁ జింతిల్లుచున్నందులకు మావిచారము పట్టఁజాలకున్నారము. ఇంకను నీయాశుకవనమునుగూర్చి విశేషించి వ్రాయవలసియున్నను, అది యన్యత్ర విస్తరించియుండుటచే నందుపేక్షించి, శివరామశాస్త్రి కొప్పరపువారిపై కేగుటగూడఁ గొప్పరపువారికే గౌరవప్రదమనియు శివరామశాస్త్రికి లేశమును గౌరవావహము కాదనియు, నతఁడు మాప్రేరణచే రాకయున్నను దమవంటి సత్యసంధులు నిర్ణయించు విధానమునుబట్టి అనుకూడ మానెత్తిపై వచ్చుటచే నందులకు మేము విధిలేక సమ్మతించుచున్నారమనియు, మనవిచేసికొనుచున్నారము. ఎవరుగాని ఎవరితోనేనిఁగాని యుద్ధమునకో విద్వద్వివాదమునకో కడంగునప్పుడన్ని విషయములును నుభయులకును సమములుగా నుండవలయునేకాని ఏదో యేక దేశమునాత్రమే యున్నవారొక్కరును, వేఱొక్కరనేక విషయము లెఱింగినవారును నైనచో వారియెదిరింపుగాని, జయింపుగాని, హాస్యా

స్పదమనియు విన్నవించుకొను చున్నారము. చతురంగబలములుగల యేనిలో కొకపదాతివర్గము మాత్రమేయున్న ముతాదారు తనంతదానై యెదిరింప నెంచుచు "మీరు మీకున్న గజాశ్వాది సైన్యమును దీసికొనిరావలదనియుఁ బదాతివర్గమును మాత్రమే తీసికొని రం"డనియుఁ గబురంపినచో దమవంటివారయ్యది విశ్వసింప రని మానమ్మకము;తరువాతఁ దమచిత్తము.

ఇఁక వైష్ణవులు తిరుపతి వేంకటేశ్వరులపై డీకొనఁ దలంపరనుమాట కుత్తరము చిత్తగింతురుగాక. గద్వాలాదులలో విద్వాదివాదము తటస్థించినదని శ్రీవారెత్తి కొనియును మరల నీవిషయ మన్యథాగా వ్రాయుటచే గద్వాలలో జరిగిన యంశమును బరిశీలింపకయే వ్రాసిరనుకొనవలసివచ్చినది. గద్వాలలో నేమి, ఆత్మకూరిలో నేమి, మమ్మెదిరించినవారు శ్రీవైష్ణవులే, వారిప్పుడు సజీవులైయున్నవారు. ఆవివాదమునకు వైష్ణవత్వస్మార్తత్వములే ముఖ్యహేతువులు. వలసినచో నా సంస్థానాధిపతుల పేఁ దాము వ్రాయించినచో వారు యథార్థమును దెలుపకపోరు. ఒక భేదముమాత్రము లేకపోలేదు. మేము నియోగులము కాక అంతోయింతో ఆంధ్రకవనముగూడఁ జెప్పుచుండుటచేతను, ఈ గుంటూరి మండలములో విశేషించి నియోగి మహాజనులుండుటచేతను, గొప్పరపువాకిసీమలో నియోగిశిఖామణులగుటచేతను, వారితో సహాసనమును విద్వాన్విషయమున మేము సభ్యులతోపాటుగను, అగ్రాసనాధిపతితో పాటుగను నంగీకరింపని హేతువుచేతను వారికిని మాకును వాదిప్రతివాదిభావము గల్గుటయుఁ దమవంటి ప్రాజ్ఞులభయులను సరిచేయనెంచుటయు, హెచ్చించుటయుఁ, గుంచించుటయుఁ బటస్థించినవి. కాని యే హేతువుచేతనో తారతమ్యవివేచనకై సభమాత్ర మీకీమనుగాలేదు. అక్కడ నట్లుగాక మామాభేదములయి సభాముఖమున నా సంస్థాపకపరిభువులు తేల్చి సమ్మానింపఁదగురీతిని సమ్మానించిపంపిరి.అందులకుఁ గారణము మమ్మెదిర్చినవారు పండితులగుటచేతనని దేవరచిత్తమునకు రానివిషయము కాదు. కాన నిఁక విస్తరింపఁదలఁపక యింతటితో విరమించుచు నీక్రిందివిన్న పమును జిత్తగింపఁ బ్రార్థించుచున్నారము.

మ. రా. రా. శ్రీ, శ్రీరాజా మంత్రిప్రగ్గడ భుజంగరావు బహద్దుర జమీందారువారి దివ్యసముఖమునకు, తిరుపతి వేంకటేశ్వరులు వినయపూర్వకముగా వ్రాసికొను విజ్ఞాపనము.

ఆర్యవరా!

తమంతటఁదామే యేకోపక్తిఁగల్గించుకొని "వివాహమహోత్సవాశీర్వచన పద్యరత్నావళి యందలి పీఠిక" యని యచ్చొత్తించి ప్రకటించిన పత్రికలో మాకును గొప్పరపు సోదరులకుఁగల తారతమ్యమును నిర్ణయింపఁబూ

మటచే మేము మిగుల ధన్యులము. మాకును సోదరకవులకును విద్యావివాద మో సభలోఁ గల్గినదో యెంచులకుఁ గల్గినదో ఆవివాదమువకుఁ గారకులెవ్వరో ఆయా యంశములను దామాసభలోనే దయచేసియుంటచే బూర్తిగా నెటుంగుదురు. 'యథార్థవాది' 'సత్యవాది' నామముల నవసరమునుబట్టి ధరించిన సోదరులుగూడ నాసభలోనివారేయైనను వారువ్రాసిన వ్రాఁతలయందలి విషయముల కేవిధమా యిన ప్రత్యుత్తరము నొసంగఁజాలక "నిజమెట్లు బయటికివచ్చునురా! భగవం తుఁడా!"యని నిత్యమును బరితపించుచు, మాకుఁగల యావత్కార్యములను వడలుకొని, జీవనోపాధియగు నుపాధ్యాయకవి, యాస్థాన విద్వత్తయనువానిని లక్ష్యింపక సుమారు రెండుమాసములనుండి యీగుంటూరునఁ బడియున్న మాకు దేవరవారి పత్రిక యెంతోసాయమొనర్చుచున్నది! * ఇట్టి తారతమ్యమునకు నిజముగా దమవంటి విద్వత్ప్రభువులే తగినవారు. మావ్రాయు నంశము స్తుతి మాత్రము కాదమటకు నీక్రిందిపద్యము నుదాహరించు కొనుచున్నారము.

"సీ. అష్టావధానము వాచరించితినేను సంస్కృతమ్మును గొంతఁ జదివియుంటి
నాటకమ్ములు వచనములు ప్రబంధముల్ నవలలు మున్నుగా వివిధకావ్య

---

* ఆర్యులారా! గుంటూరుపురమునం దిదివఱకు రమారమి రెండుమా సములనుండి కింకవీంద్ర ఘటాపంచాననాది బిరుదాంకితులగు బ్రహ్మశ్రీ తిరుపతి వేంకటేశ్వరకవులకును, మ॥ రా॥ శ్రీ కుండిన కవి హంసేత్యాది బిరుదాంకితు లగు కొప్పవరపు సోదరకవులకును, జరుగుచున్న కలహము సర్వజనవిదితము. కాని, గుంటూరుపురవాసులు విద్వత్కవిసభ నొకటేర్పరచి దానియందున శ్రీ తిరుపతి వేంకటేశ్వరులను, శ్రీకొప్పవరపువారిని రావించి విద్వజ్జన సమ్మ తముగ వారివారి సామర్థ్యమును బరిశీలించి గౌరవించకపోవుటచే వాకవుల కలహము నానాఁటికి నభివృద్ధిగాంచుచున్నది. దీనితోపాటు హిత, సత్య, యథార్థ, వాదులసంఖ్యయు హెచ్చుచున్నది. మఱియు నిప్పుడిప్పు డసంబద్ధ ప్రసంగములుగూడఁ బెరుఁగుచున్నవి. ఈపైవిషయము లాంధ్రపత్రికా చదు వరుల కెల్లరకు విశదమైయుండవచ్చును. ఈకవుల కలహమును మాన్పువారొక రును గన్పడరైరి. గాని, బొంబాయియందుఁ బ్రచురింపఁబడు నాంధ్రపత్రికా మూలమున బ్ర॥ తిరుపతి వేంకటేశ్వర కవీశ్వరులు శ్రీరాజా మంత్రిప్రగడ భుజంగరావు బహద్దర్ జమీందారుగారిని "కవిపండితసభ నొకదానినిగావించి, యాసభకు మమ్మును, కొప్పవరపు సోదరకవులను రావించి, మావిద్యాసామ ర్థ్యముల విద్వత్కవి సమ్మతముగఁ బరీక్షించుటకుఁ దగినవా"రని 1-11-1911

విరచనఁజేసితి నిరుపమానం బగు కవితారసాస్వాదకలనఁగంటి
గ్రంథమ్ములను జెక్కఁగాంచితిఁబండితకవులతోఁబలుమఱుఁగలియుచుంటి"

పైపద్యముపఁ దాము మాయుభయుల తారతమ్యమును సభాముఖమున నిర్ణయింపఁ బూర్ణముగా నధికారము గలవారని మానమ్మకము. మేము వైదికుల మయినను దాము నియోగులైనను బక్షపాతముండు సూచనలు తమపత్రికలోని యంశములు చెప్పుచున్నను మేము తమసన్నిధి నీయంశమును సభాముఖమునఁ దేల్చుకొనఁ బ్రయత్నించుచున్నారము కాని యీగీతము కొంత సందియము నాపాదించుచున్నది.

గీ. "కాని యీగతి వాదముల్ గానసైతి
విబుధవరులార ! నాదొక్క విన్నపంబు
ఇచ్చ దీరంగఁ బోరుల గ్రచ్చుకొనుఁడు
దాని ఫల మెద్దియో దయఁబూని చెపుఁడు"

ఈరీతివివాదములు తాము కాందలే దనుట యొప్పిదమేగాని 'పగులఁ గొట్టించి తుద్భటవివాదపౌఢి గొడడిండిమభట్టు కంచుఢక్క' ఇత్యాదులు పూర్వపండితులకును నిట్టివాదములు కలవని ఘోషించుచున్నవి. ఒకవేళఁ దాము 'ఈరీతి వాదము'లనఁగా, ఇట్టి యసమానకత్తు,లని వ్యాఖ్యానము చేసినచో

తారీఖున కోరిరి. ఇది సమంజసమని ముమ్మాటికిఁ జెప్పితీరవలయును. శ్రీరాజా గారును విద్వత్కవికుంజరులగు తిరుపతి వేంకటేశ్వరుల విజ్ఞాపన నాలకించి యొక పండితసభగావించి శ్రీకవిద్వయయుగళమును రావించి, వారిచే వీరిచే శతావధానాదుల జరిపించి, విద్వత్తల్లజాభిప్రాయానుసారముగ నెవరు జయ మొందుదురో ఆజయము నాంధ్రపత్రికలద్వారా తెలియఁబఱచినయెడల నీక వుల కలహావిషయమై యనృతవ్రతులై కవులకంటె రెండుపాళ్ళెక్కువగాఁ బ్రయాసపడుచున్న యీహిత, సత్య, యథార్థ వాదుల కొకింత విశ్రాంతినిచ్చిన వారగుదురు. శ్రీతిరుపతి వేంకటేశ్వరుల మనవి నాలకించి యటులఁజేయుట వలన వారికి నుతిపాత్రులగుదురు; మఱియు లోకమున కంతకును నిజము దెల్పిన వారగుదురు. కావున శ్రీరాజాగారు త్వరితముగా నొక విద్వద్కవిసభ గావించి వారివారి సామర్థ్యములను లోకమునకుఁ దెలియబఱచి సంస్తవనీయులు కాఁగలరని కోరుచున్నాను. (చివుకుల అప్పయ్యశాస్త్రి, సికందరాబాదు.)

(1911 సం॥ 11 నవంబరు ఆంధ్రప్రకాశికనుండి.)

మేమొసఁగు నుత్తరము లేదని విన్నవించుకొనుచున్నారము. ఈవిద్యావివాదము నకు ఫలమేమని సెలవిచ్చియున్నారు. పూర్ణమైన ఫలముకలదు. ఎట్లందురా, కవిత్వమన నెట్టిది? ఆశుకవనమన నెట్టిది? ప్రబంధకవనమన నెట్టిది? కవికిఁ గావలసిన సామగ్రియెట్టిది? సామగ్రి లేక కవిత్వము చెప్పఁబూనుట యెట్టిది? అతనిని గవి యనవలయునా? వేఱు పేరఁ బిలువవలయునా? అందులకుఁ బూర్వ లాక్షణికు లెట్టిపరిష్కారములను జేసియున్నారు? ఎవరెవరి నెదిరించుట యుక్తము? ఎవరివాగ్గాటి శుద్ధము? ఎవరిది కాదు? ఎవరిని బండితులొప్పుదురు? ఎవరి నొప్పరు? న్యాయమేది? అన్యాయమేది? అను నంశములు వీనివలనఁ దేలును. దానిపై నిఁక నెవ్వరును నిట్టి కాలుద్రవ్వుటలును, ఇట్టి యనవసరపు టాసనచర్చలును సలుపకుందురు. ఇట్టి ఫలమున్నది గాన నిది యెందులకని విద్వత్ప్రభువులు నిరసించుట కవులదురదృష్ట మనుకోవలసి వచ్చుచున్నది. కేవల ముపనిషత్తులనుబట్టి తామే వివాదములకును జోక్యమును గలిగింపఁదలఁపనిచో ననవసరముగా నీయంశము నెత్తికొని, మాలోమేమెట్లో సరిపెట్టుకొని మిన్నక యెవరియూరికి వారు పోఁదలఁచుచు నేవో కొన్నిగంటిభాగవతము లాపల్లెను ఆపల్లెను జరుపుకొనుచు వారిచ్చిన ద్రవ్యమును సంపాదించుకొనుచున్న మమ్మ నిందుఁ బేరొక్కనితారతమ్యనిర్ణయమునకుఁ గడంగుటయే యుక్తము కాదు. కలుగఁజేసికొనుట కొప్పితిరేని యనుగ్రహించి సభాముఖమున మా తారతమ్యములను బండితసమక్షమునఁ దేల్చి యీకాలమునకు వికృతిమార్కులో భోజులో యనుసద్యశమును వహింపఁ బ్రార్థితులు. ఇది నైతికనియోగికక్షా మూలకముగాఁ గల్గినట్లు తాము తమ పత్రికలో నూచించియున్నారు. అది సత్యమెయైనను (మేమునియోగులయెడలద్వేషభావము లేనివార మనునంశమునూ పల్లెటూళ్లపట్టుదలలు దేవరవారి మంజువాణీపత్రికయే ప్రకటించియున్నది గాన నంచావిషయము తేలును. కనుకనిందు మేమధిచర్చింపక వదలుకొంటిమి, ఎట్లో దేవరమ మ్మనుగ్రహించి మామాతారతమ్యములను సభామూలమునఁ దేల్పఁ బ్రార్థించుచు నిందలి తప్పులను మన్నింపవేఁడుకొనుచున్నారము.

గుంటూరు
18-10-1911

ఇట్లు తమవిధేయులు,
తిరుపతి వేంకటేశ్వరులు.

చ. అతని నుతింపఁగా వలదె యక్కట! కాళికు నిట్టు లెంచఁగో
వితగఁ బ్రయత్నముల్ సలుపువేళ యథార్థము పత్రికన్ సమం

చితగతి వ్రాసి యిందఱకు సిగ్గు ఘటిల్లఁగఁ జేసి సర్వస
మ్మతమగు త్రోవఁ ద్రొక్కి బుధమాన్యత గన్న సుదర్శినీశ్వరుఁ.

ఈ. సాహస మెంత చేసెనో!యసాధ్యఁ డతండు,స్వకాళివారు ని
ర్వాహకులై మహామహులు బ్రిమ్మని దిమ్మగ దిమ్మ బ్రిమ్మగా
దోహద మాచరించుసెడ "దోర్గిహము కూడదు త" ప్పటంచు సం
దేహము వీడి వ్రాసెఁ దనతెంపు బుధుల్ వినుతింపుచుండఁగఁ.

ఈ. పక్షముఁ బూని వ్రాయు తమ బంధుల వ్రాఁతల నెల్లఁ బూర్తిగా
శిక్షయొనర్పఁజాలెడి విశేషములం బ్రకటించి పత్రికా
ధ్యక్షత సార్థకంబుగ యథార్థముఁ బట్టి చరించినట్టి యీ
యక్షయసూన్యతాత్మునకు నంజలిసేసిన నబ్బఁ బుణ్యముల్.

ఈ. సత్యము వ్రాయఁ డొక్కఁడు శాఖకు లోఁగుటఁజేసి,పత్రికల్
దౌత్యము సేయఁగాఁ దొడఁగె దారిని దప్పి,యిదేమి ! యెంత దౌ
ర్గత్యము దాపరించెఁ గలి కాలమహత్త్వముఁబట్టి యంచొగిఁ
నిత్యము చింత సేయునెడ నీతికి నీతఁడు నిల్చె నొక్కఁడుఁ.

క. కల రెందఱొని లోలో, పల "నిది యన్యాయ" మనుచుఁ బలుకు నియోగుల్
ఫలమేమి!పయికి రారొగిఁ, జెలఁగి పయికివచ్చె నొక్క శివశంకరుఁడే.

సీ. "కస్తూరి" యనుసమాఖ్యవహించినట్టి యీతనియింటికిఁ బ్రశస్తి తనరుఁగా
"శివశంక" రాభిఖ్యచే నెసంగెడియీతఁ డనుపమప్రఖ్యాతి నందుఁ గాత
తనపేరు సార్థకత్వము దాల్ప నితనిపత్రిక "సుదర్శిని" పేరు దెచ్చుఁగాక
త్రికరణశుద్ధిగా దేవుఁడుండుట యెఱిఁగిన యీతనిమనంబు మనెడుఁగాక

గీ. ఇతనివ్రాఁత యాచంద్రార్క మెల్లబుధుల
మెచ్చునకుఁ బాత్రమై పొరపొచ్చెములను
బెట్టి వ్రాయు వ్రాఁతల చెంపపెట్టుగా ను
దాహరించెద మంబ ! ప్రత్యక్షరంబు. 220

(సుదర్శినీ పత్రికనుండి)

తిరుపతి వేంకటేశ్వర కవులు.

ఆహా ! కష్టించి గురుకులవాసమొనర్చి పాణినీయవ్యాకృతిపవిత్ర
మయిన యున్నతవిద్య నభ్యసించి యుభయభాషానిరాఘాటసాహిత్యముతో

పాటు బహువిధ విచిత్రావధానసహితానవద్యహృద్యసద్యశ్శతఘంటకవనరచనా ధురంధరులై యనేక సలక్షణ ప్రబంధనాటకాది సద్గ్రంథనిర్మాతృశిరోమణులయి వివిధవిద్వత్సభారంగాభంగవిజయసుభంగభావుకులయి యాంధ్రదేశంబునకేకవీరులై విరాజిల్లుచున్న శ్రీ తిరుపతి వేంకటేశ్వరులకును గొందటిచేగరోవపసంహారనీతిబోధలు ! వేదాంతోపదేశములు!! ఔరా!! ఏమి కాలకర్మము!

దైవమిచ్చినమాత్రపుజ్ఞానముతోఁ గొప్పవరపువారు శతావధానులమని బయలుదేరి వారిత్రోవను వారుపోవుచుండఁగా మధ్యఁ గొందఱు గలహాశనులు వారిని, తిరుపతి వేంకటేశ్వరులను నొక్కచోఁజేర్చి యందు "పక్షపాత గౌరవ సూచనమునకో" యనునట్లు వారి సన్నిధిని వీరి కాసనమిచ్చుటయు 'న్యాయమును బట్టి విద్యావిషయమున మాత్రము మాతో సమానముగా వారి కాసనము (సీటు) నీయఁగూడ' దని తిరుపతి వేంకటేశ్వరు లన్నందుపయిని వారును వీరును గలసి యా తిరుపతి వేంకటేశ్వరులను నానావిధముల ధర్షించుచుండుటయు, దానికిఁ దాళములువేయుచుఁ గొందఱు పరిముఖుల మనిపించుకొనువారే తమ విద్యాతారతమ్యవివేకిత్వము నొకమూలఁ ద్రోసి కేవల గతానుగతిక సేవ్యము లయిన పక్షపాతాదులనే పురస్కరించుకొని "తిరుపతి వెంకటేశ్వరులు సభారంగమున వారి నట్లు తృణీకరింపరా" దనియు 'నెవరి యంతటివారు వా'రనియు నిత్యాది నీతివాక్యములు వాగియుచుండుటయు నందున కాకవికుంజరు 'లట్టి సబాములు చెప్పట యన్యాయమో' యని వాటికి వారికి నంగివంగి సలాములుచేయుచు విన్నపము లంపుకొనుచుండుటయుఁ జూడ నీప్రాంతముల సత్కావిండిత్యప్రాభవమునకు దిక్కులేకుండఁ బోయినదనుట కావంతయు సందేహము లేదు.

ఏపత్రికలోఁ జూచినను యథార్థనాదులే! న్యాయవాదులే! గర్వము కూడదనువారే! స్వాతిశయము వలదనువారే! నీతులవ్వారిగఁ గురిసిపోవుచున్నవి గదా! అబ్బ! ఈనీతు లెవ్వరికి రావు? ఇవి యొకరి కుపదేశించుపట్టుల లోక సామాన్యములే యయిపోయినవి! అయినను ఇంతటి మహాపరాధము వీరేమి చేసిరి చెప్పుమా! కొప్పరపువారు విద్యాసభారంగమునఁ దమతో సమాన గౌరవమును బొందుట కర్హులు గారనుటయా? మేలు!

ఇదియొక తప్పుగా విద్యాస్వాతంత్ర్యాభిలాషు లెవ్వరును ఎంచఁ జాలరు. ఏమనఁగా? మల్లులెట్లు పరమల్లుల బలాధిక్యమున కంగీకరించరో

యట్లే విద్వాంసుల్లలుగూడ వివాదవిషయము వచ్చినప్పుడు మాత్రము పరుల నిర్వ్యాజప్రజ్ఞలనే యంగీకరింపరు. అట్టియెడ సామాన్యప్రజ్ఞ నంగీకరింతురా! మధ్యస్థులగువారే వారివారి తారతమ్యములను గనిపెట్టి యర్హా గౌరవము లీయ వలసియుండెను. అట్లుజరుగనప్పుడు వారే కలుగఁ జేసికొని తమ తారతమ్యము లను దెల్పుకొనవలెను. అట్లు గాక, వారు నూరకొని వీరునూరకున్నచో నిఁక సద్విద్యాపరిశ్రమయొక్క తారతమ్యము లెట్లు గమనింపఁబడును?

ఈసాత్త్వికనీతు లుపదేశించు సాధువులు, ఇట్టి సంగతులలో నాత్మదృష్టాంతము ల నిచ్చికొన్నచో లెస్సగఁ దెలియఁగలదు.

కష్టపడి గురుకులవాసముచేసి, యనన్యాయన బ్రహ్మచర్యము లాచరించి యఫ్. యే. బి. యే. పరీక్షలనిచ్చి యనేకములయిన 'లా' గ్రంథములు చదివి యర్హాధాటితో ధర్మశాస్త్రచర్చానిబద్ధమయిన న్యాయవాదము చేయుచొక ప్లీడరుగారు, పొట్టచింపినను ఇంగ్లీషుముక్క లేక తెలుగైనను బూర్తిగా నెఱుఁగక 'లా' యన నేమియో తెలియక కాలకర్మవశమునఁ బట్టువడిన శ్రోత్రియ పాండిత్యమునుబట్టి గంటకు వందలకొలఁది యర్థములేని బండయుక్తులను బ్రయోగించి వాదించు నొక చెట్టుక్రింది వకీలు తనతో కోర్టులో సమముగా గౌరవింపఁబడునప్పుడాతనిఁ జూచి యెట్లుసహించగలరో యూహింతురిగాక.

ఎంతో చాతుర్యముగ,యుక్తియుక్తముగ,రసపోషణముగ,సలక్షణముగ, ద్వంద్వార్థముగ.నర్హా వేగముతో, గర్వోపసంహారాదివ్యాసములు వ్రాయునొక పత్రికావిలేఖకుఁడుగారు, ఇవెవ్వియును చేతగాక ఊరక యేవో పొడిమాటలను అనేకాపభ్రంశములతో గంటకు దస్తాలకొలఁది బరుకఁ గలఁడను నంతమాత్రమున నొకనిందెచ్చి తనతో సమునిజేసి కూరుచుండఁ బెట్టినప్పు డెట్లు కొఱకొఱలాడునో యూహింతురిగాక.

ఒక భాగ్యశాలిగారు, వివాహాదులయందుఁగాని యన్యత్రగాని సామాన్యజనుల పంక్తియందుఁ దాము గూరుచుండక రాజబంధుపంక్తియని "కేటరింపు" గా వేరొక్కపంక్తి తీర్పించుకొని తమతో సమానులయిన రాజబంధువులతోడనే కూరుచున్నప్పుడు సామాన్యజనుల నా పంక్తిలోఁ గూరుచుండఁ బెట్టిన నెంతయాగ్రహము వచ్చునో పరికీలింతురిగాక.

ఇట్లేప్రతివారును ఆత్మదృష్టాంతముల నిచ్చుకొందురేని సుశిక్షితవిద్యాబలధారేయులయిన తిరుపతివేంకటేశ్వరులకు శ్రోత్రియపాండిత్యముచేఁ గేవలమును

భామరజనమాత్రిరంజకంబయిన యాశుకవిత్వకవచం బొండు దొడిగికొనివచ్చిన యొకరు తమతో సమగౌరవమునొందునప్పుడు వారి తల యెంతకంటగించుకొనునో తెలియఁగలదు.

అనేకులు తమకుఁ దెలిసినది స్వల్పమయినను తమకన్న నసేకగుణములు మిన్నలయినవారినే గడ్డిపరకలవలెఁ దిరస్కరించుచుందురు. ఆట్టిసంగతిలో సంపూర్ణవిద్యాబలదర్పితులయి రెండువైపులను వాఁడిగల్గి చికిలిచేసిన కత్తులనఁ జెల్లు తిరుపతివేంకటేశ్వరులు తమకన్న నసేకగుణములఁ జిన్నలయిన కొప్పరపువారిని విద్యాసభారంగమునఁ దమతో సమానగౌరవమునఁ జూడఁదగదనుట తప్పయిదా? వారు కష్టించి చేసిన విద్యాపరిశ్రమయంతమాత్రపు టధికారమున వకైన నోఁచుకొనలేదా?

ఎవ్వరినేని తిరస్కరించఁగూడదనుట సామాన్యధర్మమే. కాని యొక్కొక్కప్పుడు విశేషధర్మము చొ॥ నట్లు తటస్థించక మానునా?

ఉద్యోగస్థులను జూడుఁడు. ఎవరికైనను ఉన్నతోద్యోగమిచ్చినప్పుడు అంతకంటె నెక్కువ (క్వాలిఫికేషన్సు) గుణములుగలవారు "ఆయుద్యోగమాతనికీయఁగూడదనియు నతనికన్నఁ దనకెక్కువ గుణములున్నవిగనుక, ఆగౌరవము తనకే యిప్పించఁవలె"ననియుఁ దగవులాడుదురు. అప్పు డీయుపనిషన్మత మవలంబింతురా? వేదాంత మవలంబించుటయే ప్రధానమగునెడల సభలును విద్వత్ప్రకటనలును గౌరవములును ఆశించక తపమాచరించుకొనుచుఁ గూరుచుండుటలెస్స అవి కావలసివచ్చినప్పుడు తారతమ్యగౌరవములును వెంబడినే కావలసియుండెను. ఇప్పటి జమీందారులు కొంచఱు విద్వత్సంభావనలిచ్చుపట్టుల నీయుపనిషన్మత మవలంబించి సముచితముగా సంభావన లిప్పించరాదా? ఒక్కరికి రు 1116లు, మఱియొకరికి పట్టి రు 116 లు నీయనేల? కావునఁ దారతమ్యము గమనించితీరవలెను. తిరుపతి వేంకటేశ్వరులు సత్యము పల్కిరి. "మాకున్నన్నిప్రజ్ఞలు వారికిలేవు గనుక వారిప్పట్టున మాతో సముచితాసనమును స్వీకరింపఁదగ" దనిరి. ఆ సంగతి సత్యమొ కాదో విజ్ఞులు తాము ప్రత్యేకముగ సభఁజేయించి నిర్ధారణము చేయలేకపోయినారా? అట్టి తారతమ్యవిచారణసభ కెవ్వరుదారో, వచ్చి యెవ్వరు డీల్పడుదురో, వారి నప్పుడే నిరసింపవచ్చునుగా! పత్రికలలో నీసడించి వ్రాయవచ్చునుగా!

గుంటూరుపురవాను లెవ్వరిదౌర్బల్యమునకు రహస్యముగా నెఱిచియో యీసభఁ జేయింపరైరి. అట్లు జరిగినచో, ఇంతమంది కీ వ్యర్థశ్రమ లేకుండ నప్పుడే తేలిపోవును. అట్టిభాగ్య మెప్పటికైనఁ గలుగునా? అదిగాక మన వారు కొందఱు చెప్పినట్లు గౌరవాభిమాననిర్వహణమే యక్కఱలేనియెడలఁ గొప్పరపుశర్మగారు సభవారందఱితోపాటు నేపక్కనో కూరుచుండక ప్రస్తుతావధానులతోపాటు సమానముగఁ గూరుచుండ నుంకించిన దెందుకొఱకు? స్వగౌరవప్రకటన కొఱకు. తరువాత తిరుపతి వెంకటేశ్వరులట్లు వారిని గూరుచుండరాదనుట యెందుకొఱకు? తమ నిరుపమానవిద్వత్కావిపట్టగౌరవము నిల్పుకొనుటకొఱకు. తరువాత వీరిని వారు "మీసములు దీయించెద"మని రణోన్ముఖులగుట యెందుకొఱకు? స్వగౌరవము నిల్పుకొనుట కొఱకు. కొంద ఱప్పుడు కొప్పరపుశర్మగారిని ముందు గూరుచుండఁబెట్టుటయును, ఇప్పటికిని ముందునకు దేఁజూచుచుండుటయు నెందుకొఱకు? స్వజాతి గౌరవముకొఱకు-వేయునేల? యుక్తిప్రయుక్తులను బ్రియోగించుచు నిట్లు గంభీరవ్యాసములు వ్రాయుచుండుట యెందుకొఱకు? ఒకరికన్న నొకరు మిన్నలన్న గౌరవము కొరకే- కావున నట్టి గౌరవము కుంఠితమగుచున్నప్పుడు మన శాంతిమంత్రములు పాఱవు

కొప్పరపువారు స్వశాఖవారని గౌరవము మనకున్నప్పుడు మన యిండ్లకు వచ్చినప్పు డెగువపీఁటలును దిగువపీఁటలును వేయుదుముగాక. సంబంధ బాంధవ్యములు నెఱపుకొందుముగాక. అంతియకాని యీ మమకారమును బురస్కరించుకొని విద్వత్పరికాండుల నీసడించవచ్చునా?

ఇంతవఱకు వ్రాసినంతలోఁ గొప్పరపువారి నెంతయు గణించుట లేనటుల కనఁబడుచున్నయది- కాని, సత్యముగా మాయభిప్రాయమదికాదు. విద్వత్పరికాండులగు తిరుపతి వెంకటేశ్వరుల ద్వారమున వీరినిటు తగ్గించవలసి వచ్చినదిగాని, లేనిచో దేనియందలి యసాధ్యతచే యతి కుదిరినఁ బ్రాసకుదురకయుఁ బ్రాసకుదిరిన గణముకుదురకయు, తొంబదితొమ్మిది నిఘంటువులు ముందువేసికొని పెద్దపెద్ద కవులమనిపించుకొనువారే యొక్కపద్యము వ్రాయు వప్పటికి మూడుముంతలనీళ్లు దాగి, గ్రుడ్లు మిణుకరించుచుందురో యట్టి పద్య కవిత్వము గంగాపరివాహమట్లు అక్షయముగా, నాశుధారను వర్షించుశక్తి శ్రీకొప్పరపుకవిసోదరులు దేవతాసమానులనుట కావంతయు సందేహము లేదు. మనకందఱికిను వారు పూజ్యాతిపూజ్యులే కాని, తిరుపతి వెంకటేశ్వ

రులకొక్క యడుగు వెనుకనే యుండక తప్పదు. ఏమనఁగా! వీరికున్న యాంధ్రాశుకవిత వారికిని అగ్రస్థాటితోఁ గలిగియుండుటగాక విశేషించి విద్వత్పరిజ్ఞ లేకున్నైయున్నందున వారికి వీరిలక్ష్యములేదు. అదిగాక సత్కావ్యరచనము చేసినప్పుడే కవియనఁదగినది. కొప్పరపువారొక్క గ్రంథమునైనఁ బ్రకటించలేదు. తిరుపతి వెంకటేశ్వరులు పంచమవేదమును దృశ్యప్రబంధమొనరించి యాంధ్రదేశమునకు మహోపకార మొనర్చిరి. మఱియు నెన్నెన్నో సత్ప్రబంధములను రచించిరి. వారొకవేళ నొక్కొక్కగ్రాస్త్రమునఁ బరమావధి ప్రజ్ఞలుగల మహాపండితకుంజరముల కొక్కింతజంకిన జంకుదుర్లేమోకాని తక్కిన వారికి దుర్నిరీక్ష్యులు. మనము వాలుగు ముక్కలు వ్రాయఁగల్గుదుముగదా యని యేమేమో వ్రాసినంతమాత్రమున వారితేజము కొఱంత పడునదికాదు. ఎంతవ్రాసినను ఇంతే. పరమార్థమొక్కటి వినుండు.

చ. పనిగొని పంతగించి ఘనవాతపరంపర లొక్క పెట్టు మే
దిని వడివీవఁ దైలమయదీపిక లాతిన నాఱుఁగాక! శో
భనఘనకాంతివిస్ఫురదభంగథగద్ధగధాళధళ్యస
న్మణిమయనిత్యనిర్వికృతిమంగళదీపిక లాతిపోవునే.

షరా:— పత్రికాధిపతులందఱును దయయుంచి యీవ్యాసమును దమతమ పత్రికలలోఁ బ్రకటింపఁ గోరుచున్నారము. ప॥ అ॥

(1912 సం॥ అక్టోబరు 1 వ తేదీ సుదర్శిని పత్రికనుండి.)

కవుల కయ్యములు.

మనోరంజనీ పత్రికాధిపతి గారికి విన్నపములు:—

మిత్రమా! లోకమందఱికిని ఎవ్వరును హితులుగారు కొందరికిష్టులును గొందఱి కనిష్టులు సగటు విధాయకము. లోకానందసంధాయకుఁడైన కళానాథుఁడే కొందరిచే బుర్రవ్రఁడిట్టఁబడుచున్నాఁడు. చూడలేదే! ఇది విహితంబ కాని, మనమందఱమును భాషాసేవ సేయుచున్నవారము. సరస్వతీ కటాక్షవీక్షణములకై సర్వదా ప్రతీక్షించుచున్నారము. కావున సారస్వత ద్రోహచింత మనకు స్వప్నమందును లేకుండునుగాక! చంపవచ్చిన వాఁడయ్యును నిక్కమగు విద్వాంసుఁడయ్యెనేని యాతఁడు విద్వాంసుఁడు గాఁడని యనకుందుముగాక! విద్వాంసులపాదరజస్సును శిరముల ధరింతుముగాక! ఎందువలన? "విద్యానేవ విజానాతి విద్వజ్జన పరిశ్రమం, నహి వంధ్యా

విజానాతి గుర్వీం ప్రసవవేదనాం" అనునట్లు పండితుని పరిశ్రమము తల్లులసుల కుఁగాక యితరుల కెట్లు తెలియును? దుర్భరమైన ప్రసవవేదనము, వంధ్య(పిల్లలు కలుగని యామె) కెట్లు తెలియును? తిరుపతి వేంకటేశ్వరులకును కొప్పరపు వారికిని జరుగుచుండెడు ఘర్షణములో నందఱమును గొలఁదియో గొప్పయో ప్రాసియున్నాము. ఈనడుమ తాము మనోరంజనిలో, తిరుపతి వేంకటేశ్వరులకు న్యూనత్వసూచకముగా, కొప్పరపువారినిఁ గూర్చి విశేషించి కొనియాడుటయు నందుపైని మీపురమందలి కార్చెర్ల శ్రీవాసరావుగారు గాని లేక మీరు వ్రాయించినట్లు మఱియెవ్వరో బ్రహ్మరక్షస్సు కాని పెద్దకథ నొండు ప్రకటించుటయు నందఱు నెఱిఁగినదేకదా! మీరేమో యంతఃకలహములను బెంచుచున్నారని వారు వ్రాసినందున కాక్షేపించుచు నట్టి కలహబీజములు వారి వ్యాసములోనే పూర్తిగా నున్నవిగాని మీవ్యాసములో లేవని మీరు వ్రాసియున్నారు కాని, కలహబీజములు మనవ్యాసములోను స్ఫురించుచున్నవి. కొప్పరపువారినిఁ బొగడినవారు కవిపండితచక్రవర్తులనియుఁ దిరుపతి వెంకటేశ్వరులను బొగడినవారు సామాన్యులనియు, మీరు స్పష్టముగా వ్రాయుచున్నారు. పామరపక్షమునఁ జూచితిమేని నడుమ నిది యొక కలహబీజము కాదా? అది యటుంచుఁడు; మీరు వ్రాసినట్లు వారు కవిపండితచక్రవర్తులే, వీరు సామాన్యులే. ఇందుఁ దగవుపెట్టిన ప్రయోజనములేదు. కాని, యింత మాత్రిమునకో మీవాదమున కొక్క- యణుమాత్రము నుపయోగము కన్పించుటలేదు. ఈ కవులతారతమ్యములను గూర్చి వ్రాసినవారొకరిద్దఱు సామాన్యులే కావున వారి వ్రాఁతలు విశ్వాసపాత్రములు గావని మేము స్పష్టముగా జెప్పుచున్నారము. ఏమనఁగా, లోకములో ఘనులైనవారు తమయొద్దకు ఏదో యొకింత చనువుకొని పండిత సంపాదనమునకై ముందుగావచ్చి యాశ్రయించిన వారిని జేరదీసి తమమంచిగుణముచే నొండె లేక వారి విద్వత్తనుబట్టి యొండె వారిని గౌరవించి కొనియాడుట ధర్మమయి యున్నది. అందునను మహదాశ్చర్యకరమైన యాశుకవితాప్రవాహము వెల్లివిరియఁజేసిన కొప్పరపు వారినిఁ గూర్చి పెద్దపొగడుట యొకవింతలోనిది కాదు. కాని వారిచే వారట్లు పొగడఁబడిన మాత్రమున లోకములో నీకనందఱును కొలఁదివారయినారని మన మనుకొనరాదు. వారప్పు డాకవులను సమాయానుకూలముగా గొప్పవారని పొగడియున్నారేకాని యాసందర్భమునఁ దిరుపతివేంకటేశ్వరులు

వారికంటె తక్కువవారని వారేమియు స్థిరపఱచినట్లు మన మెవ్వరమును వినియుండలేదు. ఆకవిపండితచక్రవర్తులు ఉభయులఁగూర్చియుఁ జర్చించి అందు తారతమ్య నిర్ధారణము జేసియున్నచో వారాంధ్రదేశమునఁ బెద్దలై యున్నారుగనుక "ఆపరితోషాద్విదుషాం నసాధు మన్యే ప్రయోగవిజ్ఞానం" అను న్యాయమును బట్టి వారి సిద్ధాంతమును మనము శిరసావహించుటకు సందియము లేదు, ఇదియిటు జరిగినదా ? ఏకదేశ పరిశంసవలన ఫలమేమి ? మఱియొకప్పుడు తిరుపతి వేంకటేశ్వరులు వెల్లి వారి నిరాఘాటోభయభాషాకూలంకషపాండిత్య ప్రవాహమును వెల్లివిరియించినచో నప్పుడు వారిని బ్రశంసింతురు ఇది పెద్దల ధర్మము. కావున సామాన్యవిధిచే వారు చేసిన ప్రశంసలు తారతమ్యచర్చలకుఁ బనికిరావు. విశేష విధిచే వారు ఉభయులనుగూర్చి చర్చించి తీర్పు చెప్పినచో నట్టితీర్పు అంగీకార్యమగును. ఏదీ ? అట్టిభాగ్యము ఆంధ్రదేశమున లేదయ్యెను "సభ సభో" యని పౌరిష్ఠకపు లంగలార్చిరి. వినువాఁడు లేకపోయిరి ! తూష్ణింభావమును వహించిరి. కారణ మూహింపలేము.

కవులండఱును గోడకట్టెడువారితోఁ బోల్పఁబడుదురు. కొప్పరపు వా రతిలాఘవముగా గోడ పెట్టఁగలరు. కాని, అది యిసుక పాచుపు పెట్టి కట్టెడుగోడ, వారికి యుక్తమైన రాళ్లు దొరకవు. ప్రట్టకీటు తక్కువ. తిరుపతి వేంకటేశ్వరులకుఁ దగిన సాధనసంపత్తి కలదు. వారియొద్ద శతఘ్నులకును బగులని గట్టిరాళ్లగని యున్నది. ఆగనియందుఁ గోరినరాళ్ళును రత్నములును సక్కగ తన్నముగ దొరుకును. వారి కూర్పుగూడ నీరంధ్రమయినది. ఆగోడ ప్రళయము వఱకును శిథిలముగానిది. లాఘవమునంచుఁగూడ వా రసాధారణులు. పిల్లలవినోదార్థమై యిసుకతోఁ బిచ్చుకగూండ్లను గట్టువారిని మహాసౌధనిర్మాతలతోఁ బోల్పఁ జూతురిది యేమి పాపము ! వారుగూడ మహాసౌధములు నిర్మించనిండు. అప్పుడు చూతము.

మనము భాషాభిమానులము గామా! సరస్వతి మనలను దన భక్తులనుగా ననుగ్రహించవలదా ? యెద్దియేని యనిష్టకారణమున నిట్లు సరస్వతీసంపూర్ణావతారపదులయినవారినెల్లఁ దొర్గిసివేయుచుందుమేని, యిక సరస్వతి మనలను బరమవిరోధిగణములోని వారినిఁగాఁ జూడదా ! తిరుపతివేంకటేశ్వరుల తక్కిన విషయములు మాకుఁదెలియవు. వారెట్టివారో కనులనైనఁ జూచి యుండలేదు. వారి గ్రంథరత్నములఁ బఠించిన పక్షపాతము మమ్ము దోషులను జేసినఁ జేయవచ్చును.

తాము మనోరంజనిలో నొకరుచెప్పిన కత్తెరపద్యమనుచు నొక పద్యమును,ఆకత్తెరమీఁదనే కొప్పరపువారు చెప్పినారనుచు మఱియొక పద్యమును ప్రకటించినది చూచినాము. నిజముగా కొప్పరపువారు చెప్పిన దన్న పద్యమున కెంత విలువ యిచ్చినను ఈయవచ్చును. రెండవ పద్యముఁజూడ నిక్కముగా సిగ్గే వేయుచున్నది.

అప్పటికప్పుడాశుధారగా రచించిన పద్యమే యంత మనోహరముగానున్నప్పుడు స్థిరచిత్తులై యూహాసహాయమున వీరేదిరచించినను నది యలోకసామాన్యమయి యుండుసనుటలో నతిశయోక్తిలేదు. కాని * అదియే నిజమయ్యేనేని తమ శక్తియంతయుఁ గన్పఱచఁదగిన శ్రీజార్జిచక్రవర్తి వర్ణన పద్యములు'సరస్వతి'లోఁ గొప్పరపువారు వ్రాసినవి అంతనీరసముగా నున్నవేమి చెపుమా ! ఏది స్థిరపఱచుటకును జేయూడదు. ఇంతకును గొప్పరపువారేవయినఁ

---

* ప.రా:— సుదర్శినీపత్రికాధిపతిచే మిక్కిలి మృదువుగా మందలింపఁబడుచున్న యీ మనోరంజనీపత్రికాధిపతి యనఁగా ! యగు వృథాకాఖాభిమాని, కొండొక యతిప్రాసములకూర్పు నెఱిఁగిన వాఁడును "శతావధాని" యను నొకవిగపు జంబెపుఁబోఁచ తొడుగుకొనినవాఁడును నని యెఱుఁగునది. తన నాటకముపైఁ దానునుకొన్న తెఱఁగున నభిప్రాయమెసఁగనిది మొదలు మమ్మునితఁడు ద్వేషించుచుండును. నేటికిఁ గొప్పరపువారి వంకదొరకి యిందులో మాకేదియో విష్ణుచక్రము చేయఁదలఁచి శరపరంపరగాఁగొన్ని వ్రాతలు "కొమ్మలు తిరిగిన యవధానపుంగవులజత" లోనగు ప్రగల్భపుఁబల్లదములతోనింపఁ జొచ్చెను. అవి యసత్యబహుళములగుటచే నార్యమతబోధిని యీ కీర్తిదితీరున దుమ్మురూళి చేసెను.

(1) "మనోరంజనిలోని వ్రాఁతలను చూచితిమి అందసత్యములు చాలకానిపించుచున్నవి. మనోరంజనీ సంపాదకుఁడుగారు గంజామువారియింట మున్న గుతావుల కొప్పరకవులు అవధానము చెప్పుచున్న సమయమున పద్యములను తాము వ్రాసికొనినట్లుగా ప్రకటించిరి. గంజామువారింట జరిగిన సభలో వీరి ప్రక్కనే మేము కూర్చుంటిమి. వీరప్పుడువ్రాసికొనలేదు. మఱియును అప్పుడు

గొన్ని పరిబంధములు రచించువఱకును వారిని తిరుపతి వెంకటేశ్వరుల ప్రచార ముతోఁ గలిపి ముచ్చటించవలదని పండితపక్షపాతులయిన మిమ్ము వేడుకొను చున్నారము. ఈవ్రాయటవలనఁ గొప్పరపువారిని సామాన్యులనుగా గణించు చున్నామని కొందఱు భ్రమపడుచున్నారు. తిరుపతి వేంకటేశ్వరులతోఁ బోల్చుట యను నొక్కటెట్టి భ్రమను విడనాడితిరేని యనంతరము మీచిత్తము. వారి నెంత మెచ్చినను దనివిపొందనక్కఱలేదు. అట్లు కాదేని,

చ. పనిగొని పంతగించి ఘన వాత పరంపర లొక్కటెట్టు మే
దిని వడివీవఁ దైలమయ దీపికలాతిన నాఱుఁగాక శో

వారు చెప్పిన పద్యములకును మనోరంజనిలో ఇప్పుడు ప్రకటింపఁబడిన పద్యములకును చాల భేదము కానిపించుచున్నది. కొన్ని క్రొత్తపద్యములుకూడ కానిపించుచున్నవి. ఉదాహరణము:— సభలో "తిమ్మినిబమ్మిగా" అని అన్నగారును "పండినినందిగా నందినిపందిగా" అని తమ్ముఁడును సీసపద్యము పెద్ద పాదములు చెప్పగా మనోరంజనియందు గీతములో "బమ్మదిమ్మని దిమ్మబమ్మిగాఁగ" అని వ్రాసిరి. నందినిపందిని మొదలగునవి లేవు "చ. కనుఁగవ శోణ కాంతులెసఁగన్" - అను పద్యము కొత్తదిగానున్నది." (1 కొత్తపల్లి సూర్యరావు. 2 నేత్రకంటి శేషగిరిరావు 3 మాచర్ల హనుమంతరావు 4 కోగంటి లక్ష్మీనరసింహాచార్యులు. 5 శ్రీసముద్రాల వెంకట అప్పలాచార్యులు)

(2) 'కొప్పరకవులను స్తుతించువారలలో నేను నొక్కఁడనైయున్నను, వారినిగురించి ప్రచురించిన వ్రాఁతలు చాలఱఅకు సత్యేతరంబులుగా మనోరంజనిలోఁ గాన్పించుటచేత నిట్లు వ్రాయవలసివచ్చినది. అటుధార వారికి సహజముగా నున్నదని యంగీకరించియు, నందు ప్రచురించినప్రకార మున్నట్లు నాకుఁ గాన్పించుటలేదు. వారాశువుగాఁ జెప్పిన పద్దెములకును నిందలిపద్యములకును చాల వ్యత్యాసమున్నది. "తిమ్మిని, బ్రహ్మిని" యని విశ్వామిత్రుని వర్ణించునప్పుడు సీసపద్యపాదముగా వర్ణించినారు. ఇందది గీతపద్యపాదమైపోయినది. ఇది విశ్వామిత్రుని సృష్టిగూడ మాఱియున్నది. ఇటుగాక, వారియాశువు లందలి పద్దెముల వ్రాయుటకుఁగూడ వీలులేనట్లు చెప్పఁబడియుండఁగా వీరు వ్రాసి యెట్లు జూగ్రత్తపెట్టిరో తెలియకున్నది వారట్లక్కడక్కడనే కొన్ని కొన్ని పద్దెములు వ్రాసినట్లిప్పటివఱ కెవ్వరు నెఱుంగరు. ఇది కడు శోచనీయము. ఇందలిపద్దెములకును వారుచెప్పిన పద్దెములకును శైలిభేదముగూడఁ గాన్పించుచున్నది'

కిడాంబి వేంకట వేదాంతాచార్యులు

భనఘనకాంతి విస్ఫురద భంగభగద్ధగధ్ధాళ ఘళ్యస
న్మణిమయ నిత్యనిర్వికృతి మంగళదీపములాతిపోవునే."

---

(3) 'మనోరంజని పత్రికయందు కొప్పరపుగవ్వల నుతించుచు గంజాము వారియింట నల్లఁబడిన పద్దెములని కొన్ని మచ్చుచూపఁబడినవి గంజామువారి యింట రచింపఁబడిన పద్దెములకును నిందలి పద్దెములకును జాలభేదముకలదు. శైలి భేదముమాత్రమేకాక యచ్చటచ్చటఁ జెప్పఁబడిన యూహల నేర్చి యొక్కపద్దెముగా వ్రాయుటయు నందుఁజెప్పఁబడని పద్దెములు నూతనముగా నిందుఁ జేర్చుటయు జరుగుటచే స్తోత్రముచేయుటయే ప్రధానముగాఁ జేసికొనిన యీలేఖకులు సత్యేతరములగు వ్రాతలు వ్రాసిరి.

Ch. L. Narasimhacharyulu,
Math Asst.
Mc. Laurin High School.

(4) "నేను మనోరంజనీపత్రికలోఁ గొప్పరపు సోదరకవుల కవిత్వముగాఁ బ్రచురింపబడిన పద్యములను జూచితిని. వారొనర్చిన సభలకన్నింటికి నేనుబోయియుంటిని. వారాయా సభలలోఁజెప్పిన వానికిని నేఁడిందుఁ బ్రికటింపఁబడినవానికిని నందందు చాలభేదములున్నవి."

ఏలేశ్వరపు సుబ్రహ్మణ్యశాస్త్రి.

(5) "కాకినాడ కళాశాలంజరిగిన కొప్పరపకవుల కవితాగోష్ఠికింజనితి. వారి యనర్గళధోరణి వింటి కాని యిటీవల ప్రకటింపఁబడిన మనోరంజనిలోఁ గొప్పరకవుల కవిత్వమని ప్రకటించిన పద్యములుమాత్ర మవికావు. ఆపద్యములు హేలవముగానున్నవి- ఇందు గొన్నికొన్నిపాదము లిటీవల కల్పింపఁబడియుండవచ్చును- ఏమన వారి ధోరణి వ్రాయుట కవకాశములేనిది-"

జయంతి భావనారాయణ-

(6) "మీరువ్రాసిన లేఖను చూచితిని, కాలేజిలో కొప్పరపుకవులు ఆశుధారగా కవిత్వమును జెప్పినపుడు కొంతసేపుంటిని- అప్పుడు ఎవరును పద్యములను వ్రాయలేదు. వ్రాయుటకుఁదగినంత సావకాశము వారు కవిత్వము చెప్పినపుడుండదు. జ్ఞాపకముంచుకొనుటకైనను ఏ యేకసంధాగ్రాహికిని వీలు పడదని నాతాత్పర్యము. మీరు పంపిన పద్దెములు వారేచెప్పిరని నేను వ్రాయ లేను. ఇటీవల వారుచెప్పిన నెపరైన వ్రాసియుందురు. ఆసమయములో వారు

తే. గీ. నైదికులును నియోగులు వాదులాడు
నపు డుభయపక్షములకు నన్యోన్యలేఖ
లుపకరించెడి నవియు నటుండనిమ్మ
జనని! బ్రాహ్మణేతరుల వాక్సరణివినుము.

చెప్పినవి యెవరును వ్రాయలేదు. ఆభావముగల పద్దెములుగా గన్పడుచున్నవి."

పెండ్యాల వెంకటసుబ్రహ్మణ్యం.

(7) "కొప్పరపుకవులు గంజాంవారి యింటియొద్ద చెప్పిన పద్యములకును మనోరంజనిలో ప్రచురపరచిన పద్యములకును భేదమున్నట్లు తోచుచున్నది గంజాంవారి లోగిటియందుఁ జదివినపద్యములను మాత్రమే నేనువినియుంటిని.";

తా॥ నారాయణమూర్తి.

వీనినిబట్టి సభలోఁ గొప్పరకవులు చెప్పిన కవిత్వమునకును మనోరంజనిలోఁబ్రకటింపఁబడిన పద్దెములకును భేదమున్నట్లు తెలియవచ్చుచున్నది. ఈభేదమునకుఁ గారణమేమి? సభలో నాశువుగాఁ జెప్పిన పద్దెములు నిస్సారముగా నుండుటచే నింటికడ సాపకాశముగా నున్నప్పుడు వానిని దిద్దివేసి మనోరంజనిలోఁబ్రచురించిరిగాన నీభేదమువచ్చినది, ఈదిద్దినవా రెవరన? మనము కొప్పరకవులేదిద్దిరందము..... (31 జూలై 1912 ఆర్యమతబోధిసుండి)

షరా :— పిదప, మ. రా. రా. కార్చెర్ల శ్రీనివాసరావుగారుకూడ సత్యనిష్ఠకుల్లై తన భ్రాతకును తన పట్టిన పట్టునకును నొకింతబాధకులని తలఁచి యీయనను గూడఁ దూరుపాఱఁ బట్టుచుఁ గొంతవార్తిత వెళ్లఁబెట్టెను, కాని పూర్తిగాఁ దనగుట్టు బైటఁబెట్టిన బోధినిని ఖండింప నాధారము చిక్కనందున నిట్టూర్పులు పుచ్చి రోఁజుట తప్ప నితనికి గత్యంతరము లేక పోయెను, ఇతఁడు తనతోపాటు మఱికొందఱను గూడ వెట్టి తోర్పకు దింపుట కడుశోచనీయము, పాపము! పాడి వెంకటస్వామిగా రితనికి గురువులో శిష్యులో కాఁదగువారు, ఈయన నెసకొల్పి కొప్రపువారి నతిమాత్రస్తుతి చేయించుటలోఁ దప్పులేదుగాని ఆస్తుతిమధ్యమున యావత్పండితమండలిని గాకులనుగా నపలాపించుట పూర్తిగా మండలింపఁదగు దోసము, "పండిత కాకాయితదుష్ప్రలాపములు" (15 జూలై 1912 సం॥ మనోరంకని చూ) ఈవెంకటస్వామిగా రమాయికులు. ఏ దొంగ జండపు శతావధానియో వ్రాసి యీయన చేవ్రాలుచేయించినట్లా పద్యముల శైలి చెప్పుచున్నది, నిజము భగవంతునికే యెఱుక, దీనింబట్టి యీ శాఖాభిమాని "తాఁజెడ్డ క్రోతివనమెల్లఁ జెఱిచె"నను సామెత కుదాహరణమగునేమో

ఉ. కార్చెర్ల శ్రీనివాసుఁడ, మచ్చిన పొత్తమ్మటుఁడ ‡మతియొకరుఁడు క
వ్యర్చకుఁ డతితరవృద్ధుఁడొ, నర్చిన చర్చయును గొంత నాటింతు మిటక్.

విజ్ఞులు పరికింతురుగాక. ఇతరవిషయములలోఁ గేవలము భిన్నాభిప్రాయములతో గొండాడు బోధినీ సుదర్శను లీయన "యసత్యవాది" యనుటలో నేకీభవించు చు యిందులకుఁ బ్రిబలాధారము ఇత్యాది సర్వ విధముల గురుశుక్ర సమాగమము వంటిది, దీనివలననే యితనివాగ్రీత సర్వాసహ్యముగానున్నది, యనిజగమెఱుఁగునని యెంచి గ్రంథవిస్తర మొనర్పక విరమించితిమి,

(1911 సం॥ నవంబరునెల 10 వ తేది శశిలేఖనుండి)

‡"చ. తిరుపతి వేంకటేశ్వర సుధీమణు లాదిని శబ్దశాస్త్రసా
గరమునుదాఁటి తర్కమును గల్పము ఛందము యోగమాగమో
త్కరముఁ ద్రయిఁ గ్రహించి కవితారుచి భూరిశతావధానముల్
ధరణిపు లెన్నఁ జేసిరి యథావిధి, వీరిని నే నెఱుంగుదున్.

చ. తిరుపతి వేంకటేశ్వరసుధీయుగళాంచితసాహితీమహా
గరిమనుతింప నాతరము గాదని సెప్పిన నొప్ప కప్పుణీ
శ్వరుఁబురికొల్ప నాతఁడును వాకొనఁజాలఁ డదేమనఁ? జచా
భరమునఁ దూలుటఁ బ్రుతివిభాసురుఁడెన్నఁడు గాకయుండుటఁ.

చ. తిరుపతివేంకటేశ్వరసుధీమణియుగ్మము గూడి విస్మయా
కరముగ రాజరాజులును గావ్యరసజ్ఞులు మెచ్చి రచ్చలఁ
నిరవధికావధానము లనేకములాశువుగాఁ బ్రిబంధముల్
నెరపిరి శిష్యసంతతికి నేర్పిరి వీరిని నే నెఱుంగుదున్.

చ. తిరుపతివేంకటేశ్వరసుధీమణు లించుకజంకులేక భూ
వరు లహుదంద గొప్పగల వాదుల నైరుల విగ్రహించియే
బిరుదుల జంద్రహారములఁ బేటిక లాటనిహాటకోజ్జ్వలాం
బరములఁ దెచ్చిరెన్నిటినొ బాగుగ వీరిని నే నెఱుంగుదున్.

చ. వెఱపుగలట్టి గుండెయుఁను విక్రమమూరని పల్కొకండునున్
బిఱికితనంపుఁగండయు వివేకవిహీనులఁ గోరనండయున్
సరసము లాడకుండమియు సాహితిచాలనిగండెఱుంగ రీ
తిరుపతివేంకటేశ్వర సుధీమణు లిన్నియు నే నెఱుంగుదున్.

ఉ. ఏనుఁగుసెక్కినారు కృతులెన్నియొ లీలగఁ జెప్పినారు దు
ర్మానవ వారముఁ గడిమి మాటికిమాటికి దూఱినారు స
న్మానము లందినారు మునిమార్గములారసి నారు వీరటం
చేనుదలంచి పద్యతతి నే మణిమాలగ నిచ్చితీక్రియఁ.

ఉ. శ్రీరమణీమణీవిమలచిత్తశరన్నళినాళిహేళిదే
వారివిదారిశౌరికరుణాకలితేక్షణవర్ధితార్థశృం
గారకవిత్వసత్త్వగుణకార్యుఁడు కార్యముపూడి రాజను
న్నారు శతావధానకవి, న్యాయము నారసిప్రాసె నీకృతిఁ.

వివేకులకు, విద్వాంసులకు, విద్వత్కవులకు నేనొక విన్నపము చేయుచున్నాను. అవివేద్దియన, వియ్యమునకు, నెయ్యమునకు, కయ్యమునకు, సమత వలయుననికదా సదావిబుధులు వక్కాణించెదరు..... తిరుపతివేంకటేశ్వర కవుల బిరుదప్రసాదం దీయించెదమని వెనుకొని గుంటూరి లోఁదారసించి ప్రాసినపద్యములాదిగఁబరస్పర ప్రేషితోత్తర ప్రత్యుత్తరములుగల చిన్నపుస్తకమొకటి చిరంజీవులు వినిపించఁగావింటిని, తత్తద్విషయములం దెలిసికొంటినిగాని, ఇదమిద్ధమని నిర్ణయించుటకు తగిన విద్యావివేకములుపరమకారుణికుఁడగుభగవంతుండొసఁగియుండినను, దేశ కాలముల ననుసరించి యూహకుండవలసినవాఁడనైతిని. అది యేమంటిరా. మొదటినుండియు నియోగిబ్రాహ్మణులయందు గుణాగుణ నిరూపణ విచక్షణులు మెండుగనుండియే యున్నారు. ఇప్పటికాలమం దంటిమో? లెక్కింపసెక్కెముగాక అంతట దండిగనిండియున్నారు ఇట్టివివేకనిధులె మక్కువపడి తగవును మిగుల తెగువతోఁ బెంపు సేయఁచుండ బ్రాహ్మణేతరుఁడ నగు నేనేమిసేయగలను.... మాచీరాలపేరాల గ్రామములలో సోదరకవుల సభలు జరిగినవి. సభ్యులు గౌరవించిరి. నేనును నావారును గొండాడితిమి. వెండియు, తిరుపతి వేంకటేశ్వరకవులను ఆమఱు నాఁడేదయచేసి మాగ్రామములం బాపనముచేయఁదురని నే నీ పద్యముల వ్రాసియుంచితిని. అట్లు పటస్థించమిచేఁ బత్రికలయందుఁ బ్రకటింప వలసి వచ్చినది. మాగ్రామములలోఁ దగుపాటి ద్రవ్యవంతులును, చదువరులు, యోగ్యులు, శాస్త్రజ్ఞులు నగునైదిక బ్రాహ్మణులు కలరు. తగుపర్యత్నములు జరుగుచున్నవి. సభకాఁగలదు. అప్పుడు మహామహులగువారి దర్శనమువలన అస్మదాదులము ధన్యులము కాఁగలము." కార్యమపూడి రాజమన్నారుకవి శతావధాని, పేరాల.

క. న్యాయమ్ముకొఱకుఁ గాక పృ, థా యాశ్రమమేల? వృద్ధతముఁ డీతని కే
మాయోపాయమెఱిఁగించెడి, ధీయుతుల కిదెంత చింత దెచ్చునో యకటా!"

తే. గీ. ఇటు కర్తవ్యమ్ముగఁ బ్రాజ్ఞుల యెఱుక కలిమి
కూటవాదుల వ్రాఁతలు కూలఁబడఁగ
నెగడఁగాఁజొచ్చె సత్యంబు "నిజము నిడివి
మీఁద తేలు"ననియెడి సామెత ధ్రువంబు.

ఈ. సత్యపువిల్వ లోకమున సాఁకెడివారలు లేమిఁ జూల దౌ
ర్దత్యము చెందె, నించుక యొకానొకచో నది డాఁగియున్న దు
ష్పత్యయులౌ నరాధము లబద్ధపుసాక్ష్యము లిచ్చి దానికిఁ
మృత్యులు గాఁదొడంగి, రొకమేటి యెవండొ పెనంగ నేమగున్!

చ. పొరఁబడుఁగాక వెంబడిగఁ బొందిన మోసము తెల్పినట్టి'కే
సరి'కిఁ బురస్కృతుల్ మొపట సల్పి, పదంపడి'దేశమాత'నం
తరమున మెచ్చి,'కృష్ణ'కుఁ గృతజ్ఞత చూపుచు,'నాంధ్రపత్రిక'
గరము బహూకరించెదముగాక మనోవిషయంబు తెల్పుటన్.

ఊ. తుంటరి పోకఁబోయెడి విధుంతుదులన్ విలసద్యశస్సుధా
కంటకులన్ నిగూఢతరకర్మకులన్ విదళించి,వీండ్రి నె
ప్పంటికి సత్కళానిధుల పాలిటి శత్రులుగా గణించి, మి
న్నంటు యశమ్ముగొన్న యసురారి 'సుదర్శిని' మొక్కుటొప్పదే.!

సీ. అల బిడాలాదుల నాజిఁ గూల్చుటకన్నఁ గొండగొఱ్ఱెల బలిగొనుటకన్న
మహిషాసురుని బరిమార్చివైచుటకన్నఁ జండముండులఁ బట్టి చంపుకన్న
ధూమ్రలోచను తల దూలి నేయుటకన్న రక్తబీజుని నేల రాయుకన్న
బండలలో నెల్ల బండలు శుంభనిశుంభదైత్యుల వధించు పనికన్న

తే. గీ. నీకు నీసింగమునకును నేఁడు మిగులఁ
గష్టమగు పని పుట్టె నో కాళికాంబ!
అన్యతము నడంపవలయుఁ, సత్యంబుఁ బెంప
వలయుఁ, గడు జాగరూకత వలయు జనని!

సీ. అదరిపాటున మీస మంటి కుంటిన కొప్పరంపుసంరంభంబు దింపినావు
గుంటూరిపురిలోని కొంటెవారలు పన్ను పద్ధతు లడవిపా ల్పఱచినావు
అవధానమధ్యమ్మునందు లేచిన దుర్వ్యాదుల గోల లంతలో నిలిపినావు
బ్రాహ్మణకోడూరఁ బరమోత్సవమ్ము గల్పించి మేనాల నెక్కించినావు

తే. గీ. అద్వితీయద్వితీయపార్థాభియాన
విక్రమోపక్రమము దలపింపఁ జేయు
నీకరుణ కేమి నిష్కృతి నేర్తుమమ్మ!
సరసతిరుపతి వేంక టేశ్వరనియంత్రి!

సీ. దోమ యేనుఁగుఁ బట్టి దోరించె, నొకనక్క సింగంబు నెల్లెత్తి చీరి యెదిరె
పిల్లిజో డెదిరించి పెద్దపులిని జంపె, గొడ్రాలి కుపయించెఁ గొడుకుఁ గుట్టి
చెవులపిల్లికిఁ గొమ్మ్మకవపుట్టె,నాకాశమం దెన్నియేని హర్మ్యములు వెలసె
నంది యయ్యెను బంది,పందియయ్యెనునంది,యప్పాలుకప్పలై యాడఁదొడఁగె

తే. గీ. ననుచు వ్రాసెడి వ్రాఁతల నాదరించి
మంచి యిది చెట్ట యంచు నొకించుకేని
చర్చ సేయక పర్కటించు చతురమతుల
నేమియన నేమియగు భవానీ! మదంబ.!

చ. "అదె కనె దున్న దూడ" ననినంతన "గొట్టములోనఁగట్టు"మ
న్నది ధ్రువ మంచు నేఁటి మన యాంధ్రుల పత్రికలందుఁ దోఁచు,నే
రెది లిఖియించిరేనియు సరే యని పత్రిక నింపుకొందు, రొ
ప్పెది యెది తప్ప టంచు గణియింప రొకింత యదేమి పాపమో! 231

ఉ. పత్రికలంచు నేవియొ యవాకుచవాకులు వ్రాయు వాని సౌ
భ్రాత్రము నమ్మి పండితులుఁ బామరుల్ం గడు మోసపోదు, రీ
పత్రిక లెందుకో ? నిజము పాడఱు కాలము వచ్చిగాక; దు
ర్వ్రాత్రము లివ్వి, వీనినడకల్ కడు వక్రము లక్రమార్భటుల్.

ఉ. రాజులు చారచక్షులయి ప్రాణము లెంపటివేని దీసి, రా
యోజనె పత్రికాధిపతు లొక్కరి వ్రాఁతల విశ్వసించి య
వ్యాజయశస్కులన్ దొసఁగు లంటఁగఁజేయుచురీ హిమాని పా
థోజహితున్ దనంతఁ బిహితుం బొనరించినఁ జూత మంబికా!

ఉ. గవ్వను రత్నముఁ జేసి పుచ్చఁగా గల రెవ్వరు! కొంగ హంసయై
నివ్వటిలంగఁ జేయుటకు నేర్పరు లెవ్వరు! కుక్క గోవుగా
నెవ్వ రొనర్ప నేర్తురు! యథేచ్ఛగ వ్రాతురుగాక,యుక్కటా!
అవ్వకు జవ్వనం బొదవునా! ముసలయ్యకుఁబండ్లు వచ్చునా!

గీ. కవులమై పొందగా నెంత గలదో యంత
గౌరవమ్మును మునుమున్న గాంచివార;

మిపుడు మాపేరఁ గల యర్థ మెల్లగతుల
సార్థకంబయ్యె నీసీమయందు జనని!

గీ. అక్క జంపు* గౌరవములు పిక్కటిల్ల
నచట మే ముండుతఱిఁ బత్రికాధిపతులు
పారఁబడుచుఁ బ్రకటించునప్పు డొకకొన్ని
వ్రాఁతలంగూర్చి యిటు కించ పడఁగవలసె.

సీ. కలనైన సత్యపుఁగం పెఱుంగని పక్షపాతులెల్ల యథార్థవాదులైరి,
పూర్వపండితమార్గముల నెఱుంగని యసద్వాదులెల్ల యథార్థవాదులైరి,
పరమున్న దనెడి భావమె యెఱుంగని కూటవాదులెల్లరు సత్యవాదులైరి
యెఱిఁగియు నిదిర్పించు పరమకృత్రిమసార్వభౌములెల్లరు సత్యవాదులైరి,

గీ. మీకతమ్మున, మిమ్మ నమ్మితిమయేని
ఆఱు మూఁడగు మూఁడాఱు నగు ధర్మివముగ,
మిమ్మ నడిపించువారి లోపమ్మ మిమ్మ
గ్రమ్మచుండెడిఁ బత్రికాకాంతలార!

(* 1911 సం॥ అభినవసరస్వతి 9-10 సంచికలనుండి)

గుంటూరు సమాచారము.

గుంటూరులోఁ గొందఱు పెద్దమనుష్యులు శ్రీ తిరుపతి వెంకటేశ్వరుల నాహ్వానము చేసిరనియు అగష్టు 19-20 తేదీలలో సంపూర్ణ శతావధానము జరుగఁగలదనియు నా కొకస్నేహితుఁడు వ్రిలిఖించె. అందుపై 19వ తేదీకే పోవునట్టి ప్రాప్తిలేక 20వ తేది గుంటూరుప్రవేశించి శ్రవణానందాద్యనేక గ్రంథపఠనముచే వారి విద్వత్కవిత్వాతిశయ మెఱింగియున్నవాఁడ నగుట ట్టి మహానుభావుల దర్శన మెప్పుడు చేయుదునా యను తత్తఱపాటుతో వారి బసకుఁ జేరుసరికి నాయింటిముందట బైస్కిలును గుఱ్ఱపుబండ్లును మూఁగియుండి యంతఃప్రవిష్టుఁడనగుటకే యతిశ్రమ పడవలసివచ్చి యెట్టకేలకు ప్రవేశించియుఁ గొంతకాల మావలనే పడియుంటిని. అందుకుఁ గారణము వారిదర్శనమునకు వచ్చిన మహాజనుల సందష్టమే.....మరల తిరుపతి వేంకటకవుల శతావధానములు బ్రాహ్మణకోడూరులోను దెనాలి, నరసరావుపేటలలోను జరిగి యీ పార్శ్వములఁ బలుమందిని నవధానసభలు సలిపింపఁ బురికొల్పుచున్నయవి. తథాస్తు, సర్వేజనా స్సుఖినో భవంతు.

గీ. అప్రయోజకుఁడగు పుత్రునందుఁ బుట్టు
పాతమూనుట యది స్వభావంబె జనని,
కెఱుఁగుదురు నీదువాత్సల్య మెల్లవారు;
దేశమాతరో! నిన్ను నించుంచు నెవఁడు.!

మ. ఘనతం బొల్చెడివారి నూరక శిలాకారమ్ములా కొండ లె
ట్టని పంకమ్మునఁ బొల్పి నీదరికిఁ జేర్పఁ నీవు గుర్తింప కెం
దును వారిఁ గుటిలస్థితిఁ సరసులందుఁ జేర్ప నీగుట్టు పె
ల్చనఁ దత్పంక మడంచి తేల్చుఁజుమి కృష్ణా! వారి యాథార్థ్యముల్.

ఉ. పత్రిక లేమి నేయు, నవి వ్రాయఁగనేరవు; లోకులందు సౌ
భాగ్యత్రిము నుంచి వా రనుపువ్రాఁతలు సంగ్రహణంబొనర్చి స
ర్వత్ర చరించుచుండు, నల వారలు మోసము చేసిరేని త
త్కృతిమతావిశేషము నొగిఁ గన లే వరయుఁ గ్రమమ్మగఁ.

గీ. మొదటఁ బొరఁబడి పత్రికల్ పిదపఁ గన్న
దెలిచి వచ్చినవ్రాఁతల తెఱఁ గెఱింగి
'బుట్టదాఖలు' సేయుడుఁ బుట్టె నంత
లోన "దర్బారు" మమఁ దిట్టఁబూని జనని!

చ. ఇతరులవ్రాఁతలంగుటిచి యించుక తెల్పితి మింతవట్టుఁ ద
ద్గతమగు మంచిచెడ్డలను గాంచితి వంబరో! యింకఁ గొప్పిపుం
జతురుల తప్పుఁ * బ్రబ్లదపుఁ జాతురి కొండొక చూపి వార్ పలా
యితులగుటఁ గుటించినది యింకొకచో వివరింతు మంబికా! 242

కొప్పవరపువారి తప్పువాఁతలు.

* శ్రీరాములు.

కొప్పరము- సంతమాగులూరిపోస్టు,
24-7-12.

సుహృద్వర్యులును సకలగుణగణా లంకారులును విద్యాభిమానులును బ్రహ్మశ్రీ...శర్మగారిసన్నిధికి - నమస్కారపురస్సరముగా చేయువిజ్ఞాపనము మేధానిధీ,

తమరు వ్రాయించిన యుత్తరమును పద్యములునుజూచి పరమాహ్లాదము కొందితిమి. మేము కాకినాడనుండియే బ్రహ్మశ్రీ కోన వెంకటరావుగారికి

చ బవరముకై లిఖించియు సభాస్థలికిఁ జనుదేరలేమి ము
న్నవమతి కగ్గమై యది స్వయంకృత దోషముగా నెటింగి, బం
దువులది గప్పిపుచ్చుటకుఁ దోఁచినసాయ మొనర్చుచుండ, నో
రు విడువఁజొచ్చెఁ గొపర్తిము పరుల్ తనదబ్బఱ లేవగింపఁగఁ.

క. 'రాజీ' యను చొక రాకడ, గాఁ జనుదెంచుటయు, మేము గాదనుటయు వా
రాజికి రాఁజాలమిని బ, రాజితు లగుటయును దబ్బఱలకుం ద్రిప్పెఁ. 244

చ. ఇది మొద లెంత తప్పులిపికేనియుఁ గొపర్తిము సిద్ధమయ్యెఁ గొ
న్నిదినము లేగుమోఁదఁ దమ నెయ్యపుబంధులతోడఁ బెండ్లికిఁ
గదలియుఁ గాకినాడ చని 'కాళ్లకు' రాతనిఁ గూడి వాడు ప్ర
ల్లదములొ ! రామకృష్ణకవులఁ గడుయోగ్యులఁ జేసి పుచ్చెడిఁ.

జాబుఁ వ్రాసినప్పుడే తమకుగూడ యొకటి వ్రాసితిమి. అది యేకారణముననో చేరలేదని తమ జాబువలన గ్రహించితిమి.

మన కోన వెంకటరావుగారి సభానంతరము మణికొండసంస్థానాధిపతిగారు తమ కుమార్తెకళ్యాణమునకు సమాహ్వానమొనర్పఁగా వెళ్ళితిమి. అచ్చటి శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి కవిరాజుగా రంగాసనాధిపత్యము వహించిరి. ఆసభలో రాజాగారు 232 రూ బహుమానముగా నంపిరి. కవిరాజుగారు పద్యగౌరవ మొనరించిరి. అచ్చటనుండి నిడదవోలుకు - పండితసభకు వెళ్ళితిమి. అచ్చట చిలకమర్తి లక్ష్మీనరశింహ్యంగా రంగాసనాధిపత్యము వహించిరి. చంద్రారెడ్డిగారు రు 116 లు బహుమతి యొసంగిరి. అచ్చటినుంచి కాకినాడకు గంజాం వెంకటరత్నం పంతులుగారి యింటికి వివాహకార్య (చర్చికా) హూతులమై వెళ్ళితిమి.

ఆ వివాహగృహంబున బ్రహ్మశ్రీ దురిసేటి శేషగిరిరావుపంతులుగారి యొక్కయు బ్రహ్మశ్రీ కస్తూరి శివశంకరశాస్త్రిగారియొక్క (ఆ) గ్రాసనాధిపత్యముక్రింద సభజరిగినది.

ఆసభకు శ్రీపోలవరపు రాజాగారు వచ్చిరి, జడ్జీలు మొదలు సమస్త ఉద్యోగస్థులును సభను నిండిరి.

ఆసభకు తిరుపతిశాస్త్రి నెందరు పిలిచినను రాలేదు. ఆ తిరుపతిశాస్త్రి గుంటూరులో రంగావ (ద్య) ల హనుమయ్యగారి యింటియొద్ద ప్రాణమిత్రులు పోగైయుండగా కొప్పరపుకవులు గోదావరి (తీ) దాటివచ్చినట్లయితే బుఱ్ఱ

క. అటుఁ దవ బొబ్బిలి పాటకు, నఁట ! మేమిరవ్వరము వెళ్లమఁట! తవకుం జతకుటచేతనంట ! యిట్లని, కటువుగ రటనఁబు నింపఁగాఁదొడఁగి రొగిక.

క. తిరుపతినఁట ! సభలోనఁట !, దురుక్తులను బెట్టి కిట్టు దూతిరఁట ! యతం డరయఁగ నేటికిరాఁడని, తిరస్కృతిక జూపిరంట ! తెలియు నిఁదల్లక.

గొరిగించెద" నని చెప్పెనట. ఆమాట విన వారమగుటచే ఆసభలో జ్ఞప్తికివచ్చి అతడు సభకు రాకుండుటను విచారించి,

గీ. బుట్ట గొరిగించెద నటంచు బొట్టబలిసి
యెవ్వడో పల్కెనట తొల్లి హీనుడగుచు
కంచుదివిటీని వెదకిన గానరాడు
ప్రాణముండెనో లే, దొక్కొ! పశువొ, నరుడొ !

అని చెప్పితిమి. అప్పుడు తిరుపతిశాస్త్రి యొక్కడే కాని వెంకటశాస్త్రి లేడు. ఎండకాలపు సెలవులగుటచే బందరునుంచి ఇంజరము నతని స్వగ్రామమును వెళ్ళినాడు; వెళ్ళి తిరుపతిశాస్త్రికి, కొప్పరపువారు కాకినాడకు వచ్చి సభలుచేయుచు సభలలో నెట్లు ప్రసంగించిరను, నేనులేనిది-సభకు నీవు వెళ్లవద్దు అని జాబు వ్రాసినాడట. అందుచేత తిరుపతిశాస్త్రి సభకు రాడయ్యెను.

2 వ సభ శ్రీ పోలవరపు రాజాగారును అనగా తిరుపతిశాస్త్రిని యుంచుకొనినవారు, దివాక బహద్దరు దురిసేటి శేషగిరిరావుగారును రావు బహద్దరు కొమ్మరెడ్డి సూర్యనారాయణమూర్తి గారును కలసి ఆ పిఠాపురంరాజాగారి కాలేజీలో చేయించిరి. ఆసభకు 2 వేల మందికి పైగా సభ్యులు చేరిరి. జడ్డీలు కలెక్టర్లు, తహశ్శీలుదార్లు, ప్లీడరులును మఱియితరులైన యుద్యోగీయులునునిండిరి. ఆసభ కధ్యాసనాధిపత్యము పోలవరపు రాజాగారె పొందిరి. (ఆ) ధ్యాసనాధిపత్యము బ్రహ్మశ్రీ వంకా వెంకటరత్నశాస్త్రిగారను పెద్దపండితుడుగారు బొందిరి. ఆసభకు ముందు రాజాగారు తిరుపతిశాస్త్రిగారును తమ దివాణములోనుండ సభకు తిరుపతిశాగారిని రాజాగారు రమ్మని కోరితే ఆయన ప్రత్యుత్తరము.

రాజా—ఏమండీ తిరుపతిశాస్త్రిగారూ! సభకుబయలుదే (రమా)?

తిరు—సభ యెవరిదండీ?

రాజా—కొప్పరపు సోదరకవులది.

తిరు—అటులైతే వారిసభకు నేనురాను.

ఈ. ఇంతటి గొప్పఁ జేసితిమి యే మని చాటుగ వీరలొక్క ధీ
మంతునికిఁ లిఖించి రది మాకెటులో లభియించె నిక్క మిం
దెంతయొ కల్పితం బటియు నెంతయొ పోలవరప్రభుండు ధీ
మంతులు తక్కుసభ్యులును మాటికిఁ జర్చ యొనర్పఁగావలెఁ.

ఈ. నిక్కముగ వీరియుత్తర, మక్కట! నీచాతి నీదమై యున్నది యా
వాక్కులకు సైఁచు గౌరవ, భాక్కులు సభ నుండరంచుఁ బలికెద మంచా!

రాజా:- ఎందువల్ల రారు?

తిరు:- నేను రాఁదలఁచుకొనలేదు.

రాజా:- శాస్త్రిగారూ! మొన్న కవీశ్వరులను మాయింటికి నేను విందునకు పిలచితినిగదా! ఎల్లప్పుడును మాయింటిలోనే భోజనము చేయుచుండే తమరు భోజనమునకు సపంక్తికిరాక "భోజనమున కీపూట యెందుకురా లేదండి" యని నే నడిగితే, "నిన్న జ్వరమువచ్చినది, యీదిన ముదయ మున పత్యపుమెతుకులు తినినా" నని యేదోసమాధానము చెప్పితిరి గం జామువారింటిసభ కెందరు వచ్చి పిలిచినను రాకపోతిరి. ఈ సభకు రమ్మని నేను పిలుచుచుండగా రాదలంచుకోలేదనుచుంటిరి. ఇది యేమి సరసముగా లేదే.

తిరు:- సరసముగా లేకేమిలెండి.

రాజా:- శాస్త్రిగారూ! తమరు గుంటూరులో కొప్పరపు కవులు గోదావరి దాటి వచ్చినయెడల బుట్టగొరిగించెదనని అనినారట నిజమేనా, మీ రట్లా అనవచ్చునా?

తిరు:- సరి, సరి, బాగావున్నది. అమాట గుంటూరులో ఏగాడిదన్నాడు. నేననలేదు.

రాజా:- మీరన్నారో అనలేదో, గంజాంవారింట సభలో వేయిమంది విను చుండగా,

కం. "బుట్టగొరిగించెదనటంచుబొట్టబలిసి, యెవ్వడోపల్కినట తొల్లిహీనుడగుచు
కంచుదివిటీనివెదకిన కానరాడు, ప్రాణముండెనో లేదొక్కపశువో నరుడో"

అని పద్యముచెప్పి కొప్పరకవులు సింహగర్జన చేసినారు. పద్యము చెప్పినట్లు మీరు విన్నారా, లేదా?

తిరు:- విన్నానులెండి.

క. ఈపదమువ్రాత తమకే, కాపురుషత గలుగఁ జేయుఁగాని పయికి రా
నోపదనుచు లిఖియించిరి, పాపము! పాపంబు డాఁప బ్రహ్మవశంబే!

రాజా:- మీరు గుంటూరులో చాటుగా అంటే, కాకినాడకు వచ్చి నిర్భయముగా వారు సభలో పశ్చాతాపమును సాటించిరి. ఆపద్యమును వింటే మాఁవంటివారికే కఠినముగా దోచినది. ఇక మీ కెట్లు యుండవలెను.

తిరు:- తమరు మరల ఆప్రసంగమే యెత్తితే యెట్లు! అన్నవాడు గాడిద అని అంతవట్టు వేసికొంటినిగదా! ఇకనైన నమ్మరా?

రాజా:- దానికేమి, పోనివ్వండి; ఈసభకు మీరు రాకపోతే బాగాయుండదు.

తిరు:- బాగుండకేమి, యీసభకు రాకపోతే మనకేమితక్కువ?

రాజా:- ఈమాట చాలా సంతోషమే. ఈసభ యెవరిది? మనది కాదా! మేము చేయించే సభలో మాఆస్థానములో నున్న మీరురాకపోతే సభ్యులిదివరకే అనుకొన్నదానికి నిదర్శనముగా నున్నదని మిమ్ముల నెట్లు అంటారో మీరెఱుగుదురా?

తిరు:- ఇదివర కేమనుకున్నారు?

రాజు:- "కొప్పరపుకవులే సమర్థులు కావున రంకెలువేయుచున్నట్లు సభలో నిర్భయముగా నిట్లు చెప్పుచున్నారు; పెద్దవారు కనుకను, కవితాసామర్థ్యము మేధాసామర్థ్యము తప్పిపోవుటచేత, తిరుపతిశాస్త్రిగారు అసమర్థులవలె సభకు రాలేదు" అనుకున్నారు. ఈమా సభకు గూడ రాకపోయినతప్పక అసమర్థులని అనరా?

పరు:- ఎవ రేమనుకుంటే మన కేమిలెండి.

రాజు:- అనూయగా మెండివేస్తే రాజకూడు, అ(న్న)ట్లు భయగ్రస్తులైన బలహీను లంతే అనేది. ఎందు కింత భయము?

తిరు:- భయములేదు కాని, మావెంకటశాస్త్రి 'పోవద్దు' అనిజాబువ్రాసినాడు.

రాజు:- జాబేది?

తిరు:- (జాబుతెచ్చి చదివి వినిపించును)

రాజు:- వెంకటశాస్త్రిగారు సభలో కలహమగునని పద్దనెను కాని వేరుకారణము కాదు. నేనున్నాను, మీకుపరవాలేదు. రాండి.

తిరు:- రాను లేండీ.

రాజు:- రాకపోతే మీరు భయడినారు. ఓడిపోయినారు.

మ. సభకుఁ దిర్పతి పోని మాటనిజమే; శక్తుత్వమున్నప్పు డా
సభకుఁ బోవఁగ నేల? యింతకుఁ బరీక్షాసంగతింబట్టి యా
సభ యేర్పడ్డది యొక్కొ? మున్నువృథగా "చాలంజి" తూలించి పా
ఱు భయభ్రాంతులు పాడు పాటలు వినఁ రోఁ తెఁగదా! శంకరీ!

తిరు:- మీ రేమన్నా అనుకోండీ.

రాజు:- ఇక మేము వెళ్ళవలసినదే (నా) యీడినము 5 గంటలకు సభ అని నోటీసులలో అచ్చుపరిచితిమి, 6 గంటలైనది.

తిరు:- నేనొక కథ ఇచ్చెదను. దానిమీద గంటకు 50 పద్యముల చొప్పున చెప్పితే నాజండెములు తీసివేసుకొంటాను.

రాజు:- ఏమి కథ?

తిరు:- భీష్మజననము.

రాజు:- దీనిలో నేమి కష్టము?

తిరు:- అట్లా అనకుడు. గంజామువారింటిలో సీతాకళ్యాణము స్త్రీప (ర్డ్) (పురవర్ణన వనవర్ణనలు) ఇదివరకు వారువర్ణించుకొన్నవే చదివిరి. భీష్మ జననములో మాటలులేదు కాబట్టి దీనిమీద 50 పద్యములు చెప్పలేదు చెప్పితే జండెములు తీసుకుంటాను.

రాజు:- పండెమునకేమి, వద్దు. రండీ!

తిరు:- నేనురానుకాని అది అడుగండీ!

రాజు:- ఇంతమాత్రానికింత బింకమెందుకు అని 6 గంటలకు సభకువచ్చిరి వారే (ఆ) గ్రాసనాధిపతులు. ఉపగ్రాసనాధిపతులు వంకా వెంకటరత్నప్పకాస్త్రి. భీష్మజననమే కోరిరి, దానిమీద గంటకు 3, 4, 5 వంద చొప్పున చెప్పితిమి. సభ్యులందరు పరమానందాశ్చర్యము నొందిరి. పలువు గుపన్యసించిరి. కవులనేకులు పద్యములు చెప్పిరి. ఆకవులలో తిరుపతి వెంకట కవులకు తెలుగునకు గురువుగల్గె. ఆంధ్రపాణినీ (య) ధ్వ బిరుదాంకితులైన బ్రహ్మశ్రీ పాటి వెంకటస్వామినాధగారును ఉత్క (న) దేశబ్రాహ్మణుడు గూడ మిగుల స్తుతించెను. వారి పద్యములలో నొకటి ఇందుదహరించితి.

మ. యతియే యుండఁగ గ్రాసమే గదియ దేయంశంబునం దన్వయ
స్థితియేలేదు సమాస మిల్ల యని విద్వేషంబుతో బల్కుపం
డిత కాకంబుల దుష్ప్రలాపములు శాంతింబొందెడుఁ గాక సభ్యులై
ప్రతతాభూక్తులఁ గొప్రపుంగవుల కావ్యంబింత యాలించినన్. 253

ఉ. పోలవరంపు వేఁ డరిగి ప్రొద్దుట మెచ్చిన మెచ్చు విన్నచోఁ
జాలదె? యాతఁ డే మనెనో; సత్యము నీహృదయం బెఱుంగు; నా
కీలవదగ్రగణ్యు కడఁ జెన్నలరాడెడువా రెఱుంగుదు
ర్గోలయుఁ గూడఁ గైత యను కోవిదుఁ డాతఁడు గాఁడు శాంకరీ!

ఇట్ల నేకులు చదివిరి ఈలాటి పద్యములు శత్రువుల హృదయములకు బిడుగులుగదా!

విక్ర (రు) సమాసమనియు అసూయాగ్రస్తుల మాటలు పాటింపరాదని యు మిగుల శ్లాఘించిరి. వెంకట రత్నప్పశాస్త్రిగారు సరస్వతీస్వరూపులే యని స్తుతించిరి తరువాత సభ్యచిత్తానుసారముగారు 2 నూటపదులు 2 బంగారపు బతకములు యివ్వంబడెను.

సభాంతము మేము చెప్పినపద్యములు.

సీ. జందెంపు బందెంబు సంధించువారల జాడింపమే సభాస్థలికిజేర
తొడదట్టి కడు మిట్టిపడునట్టి వారల జాడింపమే సభాస్థలికిజేర
మీసాలపందెంబు వేసి దూకెడి వారి జాడింపమే సభాస్థలికిజేర
గోడచాటునజేరి గోళ్ళు గిల్లెడి వారి జాడింపమే సభాస్థలికిజేర

గీ. అరయ పదియవనాటి ముత్తైదు వలన జాటు మాటున జేరి వాచాటులగుచు
వాగు టిదియేల సత్సభాభవనమునకు వాడిమైచేరి (ని) గ్గిపోవలయుగాత.

ఉ. ఆతడు మూతిమీసమునుగలట్టి మగన్నయె యయ్యెనేని తా
నీతతి వచ్చి సత్సభ నహీనగతిన్ జయమందవచ్చుగా
(1)కోతివిధాన నెందు సొరకో తలు కోసినలాభమేమి, యీ
భీతియె తొల్లియున్న నిటు పెప్పప కొమ్మెకొ యంట గల్గునే.

అనియిట్లు పలుపద్యంబులు చెప్పి ద్వైపాయన (పా) దము నందు (2) దుర్యోధనుడు (లే) చిడాగగా ధర్మరాజాదులెట్లు పలికిరో అట్లే పలికితిమి, కాని ఆదుర్యోధనుడు మానభనుడగుటచే హృదయమును నెడలి యుద్ధమునకు వచ్చెను. తిరుపతి శాస్త్రి తద్వ్యతిరిక్తుడగుటచే సభలో నెన్ని యనినను యెవరెట్లు పలికినను ఒకమాటైనను మాటాడక నింటిలో యుండెను. ఆసభ ఆప్రకారముగా జయజయేతి శబ్దంబులతో ముగిసెను.

పిదప వెంకటశాస్త్రి ఇంజరమునుండి తిరుపతి శాస్త్రిచే బిలుపనంపబడివచ్చెను. అతను వచ్చిన తరువాత శ్రీపోతాప్రగ్గడ బ్రహ్మానందరావుగారింటిలో మరియొకసభ.

చ. ఘనులగువారి లక్షణ, మొకానొకఁ డేదియొ విద్దె చూప నె
మ్మనమది రోయుచుండినను "మంచిగ నున్న" దటంచుఁ బైకి మె
చ్చును గనఁ జేయుఁ బోగద ; యశోభరితుం డగు కృష్ణరాయధీ
ఖని మనవారియాశువును గాదనునే సభలోన శాంకరీ ! 254

ఆసభకు తిరుపతికిని వెంకటశాస్త్రికిని అందరికి బంపినట్లే ఆహ్వాన పత్రికలు బంపిరి. ఆఆహ్వానపత్రికలు తీసుకొని వెళ్ళినవారితో మేము రా మని చెప్పిరి.

ఆసంగతిని విని బ్రహ్మానందము గా (నే) వెళ్ళిపిలిచిరి. పిలిచిన రామనిరి. అంతట శ్రీవెంకటస్వామిపాఠీగారును మరికొందరును కలిసి వెళ్ళి పిలిచిరి మేము రామనిరి. అప్పుడు వెంకట స్వామిగారికిని వారిలో వెంకట శాస్త్రికిని జరిగిన సంభాషణ.

వెంకటస్వామిగారు:- వెంకటశాస్త్రిగారూ ! మీరెందుకు సభకు రారండి?

వెంకటశాస్త్రి:- మేము రాము.

వేం॥ స్వా:- తిరుపతిశాస్త్రిగారు వెంకటశాస్త్రిగారు పోపద్దని యుత్తరము వ్రాసిరి కనుక నేను రానని కాలేజీలో జరిగిన సభ నాడని నారుకద! యీదినము మీరిరువురును ఉండి రామని యనుటకు కారణమేమి?

వెం॥ శాస్త్రి:- ఎందుకో రామన్నాము, అది మీకెందుకు?

వెం॥ స్వా:- మీరు మాకు మిత్రులగుటచే మిమ్మలను యీబాలగోపాలము "కొప్ప రకవులను చూచి తిరుపతి వెంకటకవులు భయపడినారు. కనుకనే రెండు సభలలో వారు వీరిని ప్రతాపోక్తులబలికి సభకు రమ్మనియు దానిలో పదియవనాటి ముత్తయిదువలనియు నతికఠోరముగా బల్కినను రాలేదు. యింతటి అసమర్థులగు తిరుపతి వెంకటకవులు కొప్పరకవులమీదికి కాలు ద్రవ్వుట ఎందుకు" అని ఎచ్చటమాచిన మిమ్మును దూషించుచుండుటచే మేము విని సహింపలేక మేము పిలుచుచున్నారము.

వెం॥ శాస్త్రి:- ఎవరెట్లు అనుకున్న మాకేమిగాని నేను ఒక ప్రశ్నయిచ్చెదను అది ఆనాటిసభలో గంటకు పదిపద్యములచొప్పున చెప్పినయెడల నేను చెవిని కోయించుకొనెదను.

వెం॥ స్వా:- ఆహా, మీతిరుపతిశాస్త్రిగారు జందెంబులపందెంబులు వేసుకొనిరే! అంతే, మీచెవుల పండెము.

ఉ. ఆయనగూడ సభ్యుఁడయి యందఱితోఁదల యూఁచెనంట! యా
రేయి మొదల్ సదా హృదయరీతి వెలార్చుచునుండుఁగాఖ; కై
సాయము సేయ నెంచుచు నసత్యపు మెచ్చులు మెచ్చువారిలో
నాయనఘుండు చేరఁడు యథార్థమ పల్కఁగ వింటి మంబికా! 255

వెం॥రా:- అట్లాగా - మా తిరుపతిరాస్త్రీ పిచ్చివాడు గనుక సకలవర్ణనములు గల కథ కోరెను. నేనుకోరునది అటువంటిది కాదు.

వెం॥స్వా:- అది యేకథ చెప్పండి.

వెం॥ రా:- అభిమన్యు వధ.

వెం॥స్వా:- ఇదికష్టమే, అయిన వారి కొక లక్ష్యముగాదు.

తిరుపతి:- ఏమండో వెంకటస్వామిగారు, యీకథ భీష్మజననము వంటిదికాదు. మావెంకటరాస్త్రీ కోరినది, అభిమన్యుకథ అండో.

వెం॥స్వా:- యేది యెట్లయినను తమరు రండీ.

తి॥వెం:- మేమిద్దరము రాము.

వెం॥స్వా:- రాకపోతేమీరు వోడిపోయినట్లే

తిరుపతిరాస్త్రీ:- అంతేకాని మీరుపొండి

వెం॥స్వా:- పోతే తప్పదు చెవులు వూమతుందిలెండి, అని వచ్చిరి. ఆసభలో గంటకు 500 లైన చొప్పున పద్యములు చెప్పితిమి బహుమానము జరిగిన పిదప

గీ. ఘోరసింహం (బు) లట్టుల కొప్పరంపు
కవులు చనుదెంచి నాటి (రీ) కాకినాడ
యందు కవితో (న్న) తినివిజయ (3) ధ్వజంబు
మి (న్న) యై దీని పీకు మగ (న్న) యెవడో.

క. కట్టితిమి విజయఘంటిక, మెట్టితి మదివరకు (కు) కవిమూ (ర్ధ) ము లగలక్
బట్టితిమి కాకపురి జయ, మట్టిబ్బవరానిమోవ (యా) శక్తి శివా!

గీ. కొండపీటి మహోగుహా కూ (ర్కు) జెందు
సింహములు రాగ నీగ్రామ సింహములకు
బ్రతుకుఁ దెరువును వర్తన పరిష్ఠవిలునె!
చాటుమాటున మెరుగుటే జరుగుగాక.

ఇట్లనేక పద్యములు చెప్పితిమి. యీసంగతినివిని మరుసటి దినమునం దెవ్వరితో చెప్పకనె తిరుపతియు వెంకటశాస్త్రియు ఇంజరమను గ్రామమునకు వెళ్లిరి. ఆగ్రామము కాకినాడకు కొంచెము దూరము.

ఈ. ఆయనయాజ్ఞమీఁద నిటు లంబరో! వ్రాయ; మసత్యమైనచోఁ
'జీ' యనుఁ గాక మమ్మును సుశీలుఁ డతం; డిది నిక్కమేని యా
ధీయుతుఁ డూరకుండుతఁ; గుశీలుర గోల లడంప సాక్షిగా
వ్రాయము మముఁ మదిఁ విమలవంశజుఁ డా యనఘుండు సైఁచుతఁ.

పిదప, సైడా అయ్యన్న శ్రేష్ఠిగారు తమగృహమున నొక సభజేయిం పఁగా నచ్చటి కింజరపుంజి వెంకటశాస్త్రి తనమిత్రులను కొందరిని పంపిం చెను. ఆ సభాధిపతి "తిరుపతిశాస్త్రి మిమ్మన్నమాటకు మీరుబదులు వేమిచెప్పి రని"విని యడుగగా,

గీ. బుజ్జిగొరిగించి సున్నపు బొట్లు పెట్టి
ఖరము నెక్కించి యూరేగగానొనర్చి
మాలదాసులు'చీ'యని గేలిగొట్ట
తిరుపతిని వెంకటన్నను త్రిప్పినా (ము.)

పిదప, కాకినాడపురలక్ష్మిచేత సెలవునొంది, నిడదవోలు వచ్చుసరికి తణుకు, నర్సాపురము, భీమవరము కరణములు జమాబందికిరాగా అచ్చటి డిప్టీ కలెక్టరుగారు తమవలెనే వివిధోత్సవములతో మిగుల గౌరవించెను. పిదప ఇంటికి వచ్చి కుశలముగానుండి వారము. మేము ఇంటికి వచ్చి తమజాబును పద్యసముదయమును జూచి పరమానందము జెందితిమి. తమరు కవిత్వపరిశ్రమ జేయుటగూడ మాకు చాలా ఆనందముకలిగించినది.

గీ. షట్సహస్రి నియోగి వంశజులయంగు
శ్రేష్ఠపదవి వహించి ప్రసిద్ధికెక్కి
తనయ మీశ్రేమలేఖ మోదంబుగూర్చె
నయుదయా కర్మ శ్రీ.....శర్మ.

చ. నరుఁడయి ధాత్రియందు జననంబయినాఁడని యన్నమాత్రి సం
బరమగునే, నయోన్నతియు భాగ్యము సాహసముఁ వదాన్యతా
పరిణీతియుఁ బొసంగవలె వంశము వృద్ధియొనర్పఁగావలెఁ
హరువుగ.....యివియున్నయు గల్గెను నీకు మేల్ బళీ!

ఉ. మెచ్చితిమి మీదు కవనము, మెచ్చితి మెద నీనయంబు మెచ్చితి మెంతే
హెచ్చగు నీయభిమానము, నచ్చినవేడుకను.....సుధీరా!

ఊ. ఆతటి వీరికైత విని యాతఁడు చెందిన యేప మంతయుఁ
ద్రాఁతుమటన్నఁ దోలవలె బండ్లను గాగితముల్ ; వివేకితా
ఖ్యాతుఁ డతండు వీరి నడుగం దగుమాటలు పృచ్ఛచేసె, వీ
రాతటి నేమి చెప్పిరో రహస్యము తల్లిరొ ! నీ వెఱుంగవే! 257

ఈవార్తను ప్రాజ్ఞులను బంధువులను యనవద్యులును నైన బ్రహ్మశ్రీ రామబ్రహ్మముగారికిని, బ్రహ్మశ్రీ ఉలిమి పిచ్చయ్యగారికిని, బ్రహ్మశ్రీ మునిపల్లె వెంకటసుబ్బయ్యగారికిని, శ్రీ లింగయ్యగారికిని, శ్రీవేంకటేశ్వర్లుగారికిని, స్కూలుమాష్టరులకును మన సర్వమిత్రవర్యులకును వినిపింపగోరెదను.

మీ అల్లుడుగారును నయశీలురునైన శ్రీ.....గారియొక్కయు పుత్రికా పుత్రకులయొక్కయు మన బంధుమిత్రుల కుటుంబవృద్ధి యొక్కయు కుశలము వ్రాయించగోరెదను. చిరం॥ మాతమ్ముడు వెంకటరమణశర్మ ఒక అవసరముచే చెన్నపురికి వెళ్ళినాడు. ప్రస్తుత మనావశ్యమని తోచి యచ్చటనే యుంచితిని. తాము కవితావృద్ధి వొనరించి సంతోషమొసంగుడు, మేమందరము కుశలము. కొన్ని యాహ్వానములు వచ్చుచున్నవి. ఇప్పుడు వెళ్ళము.

చిరంజీవులైన
కొ॥ వెంకట సుబ్బారాయశర్మ,
(అనియున్నది)

పరా:— ఇట్లు తీరికూర్చుండి తమయొక్కయు సద్బంధులగు కొందఱు కాఖాభిమానుల యొక్కయు మనస్తుష్టికై కల్గిబొల్గి వ్రాఁతలను నింపుటయేకాక అందితరులను బూర్తిగా దూషించుచు నత్తరకుమారప్రజ్ఞలను వెళ్ళగ్రక్కెడి యీమా సోదరుల వ్రాఁతలను విమర్శించుభారమును లోకమునకే వదలుచున్నారము. ఇందు "పాడి వెంకటస్వామిగారు చెప్పిన" దని వ్రాసినపద్యములో "పండిత కాకంబుల" అనుమాట మనోరంజని పాఠముకన్న భిన్నముగాఁ గన్పట్టుచున్నది. దీనింబట్టి మొదటి పాఠ మిడియే యనియుఁ బిదపఁ బత్రికా సంపాదకుఁడు గారు 'కాకాయిత' అని దిద్దియుండుఁరనియుఁ దెలియనయ్యెడిని, మఱియు వీరు రహస్యముగా వ్రాసిన యీయుత్తరమునంగల సదుద్దేశములను వీరు దర్బారులోఁ బ్రచురించిన జ్ఞానోపదేశమునందలి మద్దుఁబలుకుల నుండియు, మఱియుఁ గాకినాడ సభలోఁ జెప్పినట్లు మనోరంజనిలో ప్రచురింపఁబడిన పద్దెము నుండియు మఱియుఁ గాకినాడనుండి వీరు బయలుదేరి వచ్చినప్పుడు రచించిన సీసగీత పాదమునుండియు నెత్తిచూపుచున్నారము.

చ. అటు కడు దైన్య మయ్యానఘు నగ్రమునఁ బరిం చి యూర! పి
మ్మటఁ డకటొంకు లాడు నల మానినులఁ సమయంబు వచ్చుచోఁ
బటుమతి కృష్ణరాయనరపాలుఁడు బైటికిఁ బెట్టఁడొక్కొ ! త
క్కటిప్రజ యాతఁ డెన్నఁటికిఁ గాఁడని ప్రాసితిమంబ ! యింతయున్.

ఉ. ప్రాయక మానుటే మెఱుఁగు, ప్రాసిన లాభ మొకింత లేద, యా
ధీయుతుఁడే వచింపవలెఁ దెల్వి జనింపవలెన్ మొగాల, కీ
ప్రాయఁట యెంత ? యిం దెదియు ప్రాయఁగలేకయెపోతి మాతఁడే
సేయవలెఁ బ్రసంగ, మటుచేసినచో విని తీకఁగావలెఁ. 259

---

(1)॥...ముష్టిచెం। బుంగొని పెట్టుమం చడుగఁ బోతిరో తిర్పతివేంకటేశ్వరుల్.
(2)ఉ॥...వెట్టిచేష్టలఁ। జేసితి రిద్దివానిఁ గలశేష మొ తిర్పతివేంకటేశ్వరుల్.
(3)ఉ॥ మీకొఱగాని కృత్యములు మీచెడుపోకలు నెంచలేఁ! మీ
కాకులగూడు పొత్తముల గాకు ఘటింపఁగఁ బూనలేఁ, మీ
చీకుఱుఁ జింతలుఁ బయలుచేర్పఁగ నూకొన లేఁ దయెందుకీ
కాకరుతంబు లేటికి వగఁ గొన దిర్పతి వెంకటేశ్వరుల్.
(4)చ॥...చంకదుడ్డు శరణార్థులు తిర్పతి వేంకటేశ్వరుల్,
(5)చ॥.....కాకరపర్తి శృంగభంగమై
పఱపును మాపటో నిజముఁబల్కుఁడు తిర్పతి వేంకటేశ్వరుల్.
(6)చ॥...రావణ కుంభకర్ణుల, న్యుల యభివృద్ధి కించుకయు నోర్వక...యే,
యెలమిని గాంచి రద్ది గ్రహియించుఁడె తిర్పతివేంకటేశ్వరుల్॥
(7)చ॥...అ, జ్ఞత చెడ నిక్కసుర్రిక్కితిరిగాకట! తిర్పతివేంకటేశ్వరుల్
(8)చ॥ సి, గ్గును గనకేల డంబమును గొట్టెదరు...తిర్పతివెంకటేశ్వరుల్
(9)చ॥...కారవు లేమియైరొకో తెలియుఁడు ... తిర్పతి వేంకటేశ్వరుల్
(10)శా॥...నాటిసభ నెల్లరు మిమ్మే బరాభవింప మా, చేసిన సాయముఁ
మఱవఁ జెల్లునె జన్మశతాలకేనియుఁ.
(11)శా॥...నేఁడిటుల పేర్మిలఁగ నెవ్వరి యూఁత దెల్పుఁడీ!
(12)ఉ॥ ప్రాసములుఁ విరామములు పాడొనరించుచు బూతుపద్దెముల్
వాసిరి నాటకంబులుఁ బ్రబంధములంచని పేరుఁ బెట్టి యు
ద్వాసన మాచరించి కలప్రాక్కవి మార్గము లట్టి వీరి కి
రోసములా యటంచు మిము రోయరె తిర్పతి వెంకటేశ్వరుల్!
(13)శా॥ కాఁకగపర్తియే సలిపె గర్వము మానిపి శృంగభంగముఁ
కాకులయట్లు బాఱఁగఁ జికాకొనరించెము బైడిపాడు పై

క. తామేమో తమపొట్టకు, నై మాటికిఁ బడెడిపాటు లవి చెడగొట్టం
గా మే మరుగుమె సభ, కేమీ ధ్వజమింతమాత్రకే నాటిరిగా!

క. విజయధ్వజ మెత్తితి మని, బుజము లెగరవేసికొంచుఁ బొడిమాటలతో
గుజగుజలు వోవునంతనె, నిజ మెట్లో పయికివచ్చి నెగడకయున్నే!

యాకులపాటుఁ దెచ్చి బలమంతయుఁ బాపెను గొప్పరం బీకక
గూకలు మాని యెందో తలఁ గుక్కుఁడు తిర్పతి వేంకటేశ్వరుల్!

(14)మ॥...ఎందుగండి కవులారా!

(15)మ॥...మీ, యసమర్థత్వము దుర్జనత్వమిఁకఁ గట్టా! నేగిసంధింపదే.

(16)సీ॥...మిమ్మ బొమ్మలఁజేసి (1) తిమ్మాటలాడించి పోరుఁ బెంచిన...
(ఈప్రల్లదములకు, 1912 సం॥ జూను 18-19 సంచికలు దర్బారు చూడుడు)

(17)చ॥...తిరిపపుఁ (1) దిమ్మపోతరముదింపిజయంబిడుమమ్మ కాంభవీ" (15 వ
జూలై 1912 సం॥ 8 వ సంచిక మనోరంజని)

(18)సీ. గీ. "మహిమ నీకాకినాడ నస్మద్విజయపు। (3) ధ్వజము నాటించి
తీవె శ్రీవాగ్భవాని" (చేగంటి బాపిరాజుగారు ప్రకటించినపుస్తకము.)

(19) " గీ. రోస మున్న నిజంబైనమీ సమున్నఁ, బాఱిపోవుటగూడదు పందవగుచు
వైతపనమునఁబాండవోత్తములచేత, సింధుపతిపడ్డపాట్లుగాంచెదవురమ్మ.

(20) ఉ॥ ఆశలడంగి- నీగురులయంతటివారెదిరింపలేకయా, వేశముదక్కియుండిరి
కఁటిన్నవు, కాఁగలవాఁడ విప్పుడే, యాశుకవీంద్ర సింహముల కాగ్రహముఁ
గలిగింపఁబోక వ, తాశివరామశాస్త్రి! సుగుణాఢ్యుఁడవైయశముఁ గడింపుమా!

పైనుదాహరించిన 19-20, సంఖ్యలు గుర్తుగాఁగల పద్దెములు శివరామ
శాస్త్రి యెడుట లేకున్నప్పుడు గన్నవరంలో గొప్పరపువారు నోరుచేసికొన్నవి.
(1913 సం॥ 15 డిశంబరు. జనేవరు 12-13 సంచికలు మనోరంజనిచూడుడు) అ
యా సోదరుల ప్రల్లదములు పిదప వాను తప్పుకొన నెంచెడివికావు. వారి
యుత్తరములోని యంశము లీప్రల్లదముల కించుక దాఁటినను మొత్తము
సారాంశ మొకటే, ఇదిగాక ఆయుత్తరములోని పాట వీరు చెన్నపురి
మొదలుకొని కొప్పరము వఱకును గనుపడిన వారితో
నెల్లఁ బాడుచునేయున్నారని యిటీవల వేమనరాగ్రహారమున కవధానార్థ
మరిగినప్పు డనేకులవలన వింటిమి. వీరికిట్టి ప్రసంగమున కధికారమిచ్చిన భగవం
తునికి వందనములు. మనోరంజనీ పత్రికాధిపతి యెట్టిఁడో ఆర్యమతబోధిని
తేల్చినదికదా! అసత్యవేదములో నతఁడు గొప్పవాఁడో సోదరులే గొప్పవారో
అని చర్చించఁగా వీరే గొప్పవారని సహేతుకముగాఁ జేలినది. పోతాప్రగ్గడ
వారింటిసభలో గంటకు 100 చొ॥ చెప్పినట్లు వీరి ప్రల్లదపు టుత్తరమునఁ
గలదు. 15 వ జూన్ 1912 సం॥ మనోరంజని 200 వందలచొ॥ అని మాత్రమే

చ. "ధ్వజమును నాటి నార"మని దబ్బఱ లాడుట కేము రోయ మా
విజయమమాత్ర వ్రాసికొని వెట్టినుడుల్ లిఖియింపకున్నచో
నిజమగు నేని నిక్కమగు నిక్కము గానియెడ మఱొండగుఁ
గజిబిజి లేని కల్పనలఁ గాగితముల్ నెడఁగొట్ట నేటికిఁ.

వ్రాసినది. దీనిం బట్టి మే మాయా తారతమ్యమును గని పెట్టితిమి. దీని నిటుంతము ఈమనోరంజని మాశిష్యునిగూర్చి వృథాగాఁ దనయసూయ నెల్ల వెల్లడించినది. విలువగల యిచ్చో నావాగ్వ్యయమునకుఁ దావొసఁగము. మఱియు నిది మేమాం ధ్రభాషా పరిష్పత్రిక కొసఁగిన "ఆంధ్రమహాకవి ప్రశంస"నుగూర్చి కొంత తెలివితక్కువగా వెక్కిరించినది. ఆవెక్కిరింపులోని యొకపంక్తి నుదాహరించెదము.

"భాగవతమును దెనిగించిన పోతనామాత్యుని శ్రీనాథునకుఁ జాల నీవలి వానిగఁ దరువాతఁ జెప్పిరి." (15 డిశంబరు జనేవరు 1913 సం॥మనోరంజని)

చూచితిరా? తెలివి, శ్రీనాథుఁడును బోతన్నయు బావమఱఁదులని కూడ మాకుఁదెలియదని యీపత్రిక యభిప్రాయము. మఱియు నీ మనోరంజని శివరామశాస్త్రిని బడఁదిట్టిన కొప్పరపువారి నోటిదుడుకు ప్రసంగపుసభ నిట్లు నొక్కినొక్కి నుతించుచున్నది.

"...సోదరకవులకుఁ బ్రతిపక్షులగు బ్రహ్మశ్రీ తిరుపతి వేంకటేశ్వరకవులకుఁ బ్రాముఖ్యులగు బ్రహ్మశ్రీ వేలూరి శివరామశాస్త్రిగారు సబంధుమిత్రముగా నీసభకు విచ్చేయుటంబేసి లోఁగడ జరిగిన సోదరకవుల సభ లన్నిటికంటె నిది యగ్రగణ్యమై వారి జీవచారిత్రమునందలి ప్రధానవిషయములలో నొక్కటి యగుచున్నది."

షరా:— దీనిస్వభావము దెల్పుటకివి చాలినను నుదాహరింపవలసినవి బోలెఁడు కలవు. సోదరకవులు సశిష్యముగా నప్రసక్తముగా ననాలోచనముగా మఁమ్మ్మ బడఁదిట్టుటను సర్వమును గోడమీఁది పిల్లివాటముగాఁ దానే ప్రకటించుచు నిది యెట్లు సాహసించి చెడ బొంకుచున్నదో!

"...మావెనుకఁ బద్యములఁ జదివినవారిలో నొకరు తిరుపతి వేంకటేశ్వరకవులయెడ నిరసనభావముగల యొకపద్యమును జదువఁబోఁగా సోదరకవులు వెంటనే లేచి యట్టిపద్యములం జదువరాదని వారించుచు నీకింది పద్యముం జదివిరి....."

కా. పోతాప్రగ్గడగారు జా బొకటి మమ్మునంగూర్చి పంపించె "మే మేతేరక గల" మంచు మీకవులతో నేర్పాటుగాఁ జెప్పి పై "నేతెం" డంచు లిఖింపుఁ డన్న నతఁ డాయీమాటపై నేమిగా మాతోనాడెనో యిప్డు చెప్పఁడొకొ ! యీమాన్యుండు సత్యంబుగక.

షరా:— సోదరకవులఁట ! మమ్మునఁట ! యితరులఁట ! వారికొఱకఁట! నిందింపఁబూనిరఁట ! ఆనిందకఁట ! సమ్మతింపలేదఁట ! ఈవాక్యాత "బిచ్చ గానిని బొమ్మన్న కోడలి కలిగి యత్త చేసినపనికి" స్మారకమగుచున్నది. మేలు మేలు ! మనోరంజనీ ! మంచివానిచేతఁ బడితివి ! ఇదియే సోదరులను దుష్పథమునకుఁ గొండొక ద్రిప్పిన దని చదువరు లెఱుంగుదురుగాక. దీని యశక్తిదుర్జనతకై యీయిచ్చిన యుదాహరణములు చాలును, పనిలోఁ బని పేరు చెచ్చికొందమని యిది యత్నించుచున్నది. సోదరుల ప్రల్లదములకు మొట్టమొదట ప్రత్యుత్తర మిచ్చినందులకే సిగ్గుపడుచున్న మే మీతనికిఁ గూడఁ ప్రత్యుత్తర మీయనెంచము. సోదరుల ప్రల్లదపు టుత్తరమును "మక్కికిమక్కి"గాఁ బ్రచురించితిమి. సందియములున్నచోఁ గుండలీకరించితిమి. సోదరుల యభిప్రాయము చొ॥ వారికి యశస్కరమును మాకు లజ్జాకరమును నని తలఁపవలసిన యీ యుత్తరమును వారికై సహించి శాశ్వతపుగ్రంథమునఁ జరిత్రకార సంప్రదాయము ననుసరించినవారమగుటచే ముద్రించినందులకు వారు కృతజ్ఞులై తాము ప్రకటింపఁ బోవు "జల్లిసీమ, నారాయణాస్త్రము" లోనగు చరిత్రగ్రంథములలోఁ దత్సూచకముగాఁ బ్రవర్తించి సత్యము విలువ నెఱిఁగి ముందేగుదురు గాక. నకలు మాకుఁ జేరిన విధమును జూపుచున్నారము.

1...కొప్పరకవులు జాబులిఖించిపంపిరి. అందంతయు తమ్ముల నిందించుటయే తప్ప వేరేమియు లేదు, మీయుభయులను పోలవరపు జమీందారుగారైన శ్రీకృష్ణారావుగారు వారుచేయించిన కాకినాడకాలేజిసభకు రమ్మనమని వారెంతవేడినను తమరు దానికియ్యకొనలేదట, ఆదిగాగల సంగతులతో ఎమిటనుండి గమనించినవానిరీతిగా సంభాషణ యంతయు వింతగా వ్రాసిరి...దాని యథార్థమంతయు మాకు దెల్పిరి. ఆజాబునందలి మాటలు చాలా కర్ణకఠోరముగా నున్నవి అందంతయు వారి యూహ్యత్యమును, మీ—ప్రకటించుమాటలే కాని వేరేమియులేవు. దానియొక్క నకలు నావద్ద కలదు. తమరు పంపుమన్నచో పంపెదను. తమరు ఆగృహస్థుని పేరుమాత్రము మీయచ్చుగ్రంథముల యం దెచ్చటను ప్రకటింపవద్దని నాప్రార్థన...దానినుండి యీకిందిదానిని

ఈ. ఆయన యుత్తరం బొకటి యంపుట సత్యమ, అంతెకాని మ
మ్మాయన వచ్చి పిల్వఁడ,యనంతర మాయన 'ప్రస్సు' వద్దికే
పోయి వచించినార మటు; బుద్ధిమదగ్రిణి యాతఁ డట్టిచొ
ప్పీయకొనండ, యి ప్డతఁ డహీనుఁడు వేఱొకలాగు చెప్పునే !

ఈ. "వెంకటసామిపల్కె" నని వీరలు డాబినడాబు సర్వముఁ
బొంకుప్రసంగ, మాతఁడును బొంకఁడు యోగ్యుఁడు, బొంకుమంచు ని
శ్శంకుఁ డొకండు చెప్పఁగల సాహసుఁ డుండెడుఁగాక నీకుఁ దా
జంకఁడె యంబరో ! కడు నసత్యము సత్య మనంగ నేర్చునే ! 284

యొత్తివ్రాయుచున్నాను.—ఏమి యీ సాహసము,...వీరు శాఖాభిమానమే చేయూతగా చేసికొనియున్నారు...వెంటనే జాబుప్రాయ ప్రార్థితులు.

2...వారు ప్రాసిన అసలుత్తరమునకు నకలు పంపుచున్నాను,...యిది దానికి సరియైన నకలని తమరు నమ్మవచ్చును. యీవుత్తరమును ... గారికి ప్రాసిరి....మీకును వారికిని సరిపడకపోయినను వారి కాన్నత్యమున్నచో దానిని స్థాపించుకొను విధము లనేకము లుండగా దూషణచేత జయింప నుంకిం చుట నాకు చాలా కష్టముగా నుండి నే మీకిది పంపుచుంటిని...చూచి తమరు దీనిని మీయిచ్చివచ్చినట్లు వాడుకొనవచ్చును, నాకు తమయందు గౌరవపూర్వ కమైన భక్తియె యిట్లుచేయ నన్ను పురికొల్పినది. (చేప్రాలు)

3...అప్పుడు యీజాబు చూపెను. యీజాబు నీకెట్లుదొరికినదని... అడుగగా అతనిట్లనెను,..."అందువలన ఆవుత్తరమును వీరికి చూపుమని...గారికి ప్రాసిరి. వారట్లుచేసిరి. దానిని నేను చూచి ...సరియైననకలు తీసుకొంటిని" అని...చెప్పినాడు యిదియె నా కది దొరికినవిధము. నిన్ననే మీకుపంపుటకు ఆ...వద్దనుంచి యీసంగతులకు జవాబు తెప్పించుకొని ప్రాయుదమని యనుకొని యతనికి ప్రాసితిని. అతను వెంటనే జవాబు పంపనందున నేడే మీకిట్లు వ్రాయుచున్నాను. మీకతను వ్రాస్తే నాకియవచ్చును. అది సరియైన నకలేను.

(చేవ్రాలు)

4...శ్రీకొప్పరపుకవీశ్వరులు కాకినాడాది గ్రామములకు వచ్చినపుడు అక్కడ జరిగిన సభలలో మిమ్మును దిరుపతి శాస్త్రిగారిని ఆహ్వానముచేయగా రా మని మీరు చెప్పినట్లున్న అందుమీద కొన్ని ప్రశంసలు జరిగినట్లున్న, ఇంకా మొదలైన కొన్నిసంగతులతో శ్రీకొప్పరపుకవీశ్వరులు తమ మిత్రు

ఉ. వేరొకరుండు తోడగుట వెంకటసామినిగూర్చి సందియం
బీరహిఁ దోఁపఁజేసె, నతఁ డెంతయు యోగ్యుఁడె యైన; నింక వీ
రేరిని బేయు గుర్చ్చిరో యొకింతయు వారలఁ గూర్చి శంక చె
న్నారద, నూర్యుఁ డింకొకదిగంతరమం దుదయించెనేనియున్.

మ. "సహవాసమ్మున నబ్బుఁగాదె గుణదోషంబుల్" మహాపండితుల్
బహుమానించెద రీవిశేషమును, సంబంధంబు తత్తాదృశం
బహముఖ్ తేయియు నుండు హేతువున యోగ్యత్వంబు చెన్నారు ధీ
మహితుఖ్ వెంకటసామిఁగూర్చి మదిలో మాకబ్బె సందేహముల్. 266

ఉ. వెంకటసామి కుండెనొకొ వేలకు వేలుగ గుండియల్! వృథా
కొంకక యట్టివాదమునకుందిగునే శివ! యెవ్వఁడో నిరా
తంకునిగూడి 'కాకు' లని తజ్ఞుల దూటిన దూఱుఁగాక, యీ
పంకము నీఁగుపెట్టినని వాక్కిఁక నాతనికిఖ్ జనించునే!

ఉ. వెంకటశాస్త్రితో నటులు వెంకటసామి వృథా ప్రసంగముఖ్
శంక యొకింత లేకయును సల్పఁగఁ గారణమేమొ? యైనచో
నింకొకమాఱు చేయుటకు నేటికి సందియ మింత యేల? యీ
బొంకుల కాతఁ డొప్పునెడఁ బోవలె నాతని మీఁది కయ్యెడఖ్.

లయిన...వారికి ప్రాతమూలకముగా తెలిపినారు...ఆ అంశములన్నియు విశదముగా...వల్ల తమకు విశదమైనట్లు నాకు ... వద్దనుంచి ఉత్తరము వచ్చినది. తమకు పంపిన నకలు శ్రీకొప్పవరపువారు వ్రాసిన లేఖకు సరియైన నకలై యున్నది...అచ్చటచ్చట అక్షరములలో కొన్ని పొరపాటులు పడియుండ వచ్చును...శ్రీకొప్పరపుకవులు పంపినదాని నకలు నావద్దచూచి నిజము తెలిసి కోవలెనని నావద్దనుంచి తీసుకవెళ్ళినారు. తిరిగి తమవద్దనుంచి తనకు ఉత్తరం వచ్చినట్లు యీరోజు వుత్తరం వ్రాసినాడు. అందువల్ల దీనిని తమకు విశదపఱ నిమిత్తం వ్రాసుకున్నాను. శ్రీకొప్పరపువారు వ్రాసిన వాటిలో యథార్థమును మాకుగూడ తెలుప ప్రార్థించుచున్నాడను. చిత్తగించవలెను. (చేవ్రాలు)

షరా:— పైయుత్తరమ్ములన్నియు వారివారి వాళ్ళతో నుండినను కాఖాభిమానులవలన వారి కేయుపకారమేని జరుగునని యెంచి వ్రాళ్ళును కొన్ని సందర్భములును విడువఁబడియె.

ఉ. డూరక వ్రాయు వ్రాఁతలకు యోగ్యుని నాతనిగూర్చి వ్రాయుటల్
సారవిదుల్ గణింప, రెకసక్కెపు వ్రాఁతకుఁ బూని యేరినో
దూఱఁగ నెంచి పండితుల దూషణ చేసిన దానఁ జేసి యా
కాఱులు సైఁపరామి నిటుగా వచియించితి మింత యొప్పదే!

ఉ. "పాడి" యనంగ నీతి యగుఁ, బండితులం బడఁదిట్టఁ బూనుచోఁ
బాడికి నేమి యర్థ మగుఁ? బండితు లేమి యొనర్చి రీతనిఁ?
వేడుక యయ్యెనే? యకట! వెంకటసామికిఁగూడ; నేరి నో
నాడనివాఁడు పండితుల నాడునె కాకులు గాఁగ నక్కటా!

ఉ. "కా దతఁ డట్లు వ్రాయఁ" డనఁ గన్పడుచుండెను వ్రాఁత యింతగాఁ
బేదయిరొక్కొ పండితులు! చెన్నఁటి యెవ్వఁడొ వ్రాయుమన్నచోఁ
బో దల తెల్గు పాణిని స్వబుద్ధిగఁ బోవలె మున్నిటుల్ చనఁ
లే దలమేటి పాణిని; బలే బలె! పాణినిగారు పుట్టిరే!

చ. "బిరు దిడినాఁడు నా" కనుచుఁ బ్రగ్గెకు నేదియొ వ్రాయఁబోయి సం
స్కరణ మొకింత కల్గియును జక్కనిధార విదూరమాట న
క్కరణిని జెప్పెఁ గాని బుధకాండము సర్వము దూఱఁబోవఁ డె
వ్వరినొకొ దూటియుండు నన వాస్తవమేయగు, దిద్దికోఁదగున్.

ఉ. ఒక్కరి గొప్పఁ జేయుటకు నొక్కరిఁ దిట్టినఁ గాని గాదె! యే
మక్కట, పండితప్రవరు లందఱు కాకులె! యెంతవాఁడు తా
నొక్కనిఁ బోలఁగాఁ గలుగునో! యిఁక నేనియు నిట్టిత్రోవలన్
ద్రొక్కక చక్కఁగాఁ దెలిసి దూఁకుదు వాకులు గట్టిపెట్టుతన్.

ఉ. కాకపురంబు వాస మను కారణ మీనుడి తెచ్చిపెట్టెనో!
కాకవి తోడునీడ యగుకారణ మీసడిలోన దించెనో!
లేక యశమ్ము కైకొనెడి లీలయొ! పాకపు సొంపొ! కంపొ! యా
రా! కడు మేరమీఱెఁగదరా! నవపాణినిగారి ధోరణుల్.

తే. గీ. అరిగె భీముండు, సోముండు సురిఁగె నకట!
జరిగె సర్వజ్ఞదీక్షితసార్వభౌముఁ
డేమి! పేరూరి దౌర్భాగ్య మిపుడు పప్పు
శంకరుండఁట! వ్యాఖ్యాతృచక్రవర్తి!

ఉ. ఇంజరమేము నిర్వ్యరము నేగుటగూడ నసత్య ; మొక్కఁడే
గెం జనుమీఁద నయ్యెడలఁ గేవలభ క్తిని జేసి *యుత్సవ
బుం జరిగింప సెల్లరును బూనిరి యప్పుడు వారు వచ్చి పి
ల్వం జనుదెంచెఁ దిర్పతి సభక బొనరించితి మంత నయ్యెడక.

ఉ. పోలవరంపు జోఁడరుగఁబోవుచు నాసభ కట్లు తిర్పతిక
జాల బలాత్కరించెడి ప్రసంగముగూడ ‡ నసత్య మే మనక
శ్రీలలితుక జయంతి కులశేఖరు రామయగారిఁ జూడఁగా
నోలి “మొటారు” బండిపయి నూరికిఁ దిర్పతియేగె నయ్యెడక.

ఉ. రామయగారు కోటిఫలి రా నల వారిని దోడుకొంచు రాఁ
గా మఱి జోఁడు బండిని దగక బనిచెక, జనెఁ దానిమీఁద నా
శ్రీమహితుక గనుంగొనఁగ శ్రీపతి; వచ్చెడువేళ వాన దా
నామెయి మార్గరోధిగఁ బ్రియాణము మందత చెందె నంబికా! 378

చ. తిరుపతి యేడుగంట లగుదెంచుడు రామయగారు తాను ధీ
వరుఁడగు మల్లయార్యుఁడును వచ్చిరి, యేగిన దొంటిగంట; కే
కరణిని సైదుగంటలకుఁ గాఁదగు నిట్టి ప్రసంగ మంబ! సా
కిరు లిట రామయార్యుఁడును గేవలధీరుఁడు మల్లయార్యుఁడుక.

చ. పదపడి ప్రొద్దువోవుపయి బండిపురమ్మున కేగుదెంచె, న
య్యదనున దానఁ జేసియె మహాత్ముఁడు రామయగారు గూడ “వీ
రిది సభ” యం చెఱిఁగియును నేగఁగ లేదఁట! దీని తత్త్వ మి
య్యది, సభ కేగునప్పు డెటు లౌ నటువంటి ప్రసంగ మంబికా! 280

చ. మఱియొకయప్పుడేని యొకమాట వచించుట, దాని కుత్తరం
బరసి వచించు, టాపయిని “నౌ” ననుకొంటయుఁ, గాక యట్లుగా

(* 1912 సం॥ జూలై 10 వ తేది ఆంధ్రపత్రికనుండి.)

జూను 18 తేదేని శ్రీతిరుపతి వేంకటేశ్వరకవులు ఇంజరమ్గ్రామమునం దు శతావధానంబు నొనరించిరి ఉమ్రాఅలీషాకవిగారును నూకల అమ్మన్న శాస్త్రిగారును కవిత్వమునుగురించియు ను అవధానమునుగురించియు ను చక్కని యుపన్యాసములనిచ్చిరి. అవధానానంతరము శ్రివేంకటేశ్వరకవులు సత్కరింపబడి జనులచే నూరేగింపబడిరి. నందికోళ్ళ గోపాలరావు.

‡ 104 పుటలోని శ్రీవారి జాబుచూడుడు.

జరుగునె యంబ! వాద; మది సత్య మెయ్యా నెడ నిప్పు "డింతయుఁ జరిగె" నటంచు మాన్యపుఁడు సాక్ష్య మొసంగుట కేమి శంకయా!

ఉ. పోలవరప్రభుండు తనపొంతను దిర్పతి యుంటఁజేసి యీ
గోలకుఁ బూనుకొన్న నది కొందఱు వేఱుగ నెంతు రంచు స
చ్ఛీలుఁడు జంకునేమొ! యని సాక్షుల నన్యులఁ జూపినార మా
శ్రీలలితుండె చాలు నిది చెచ్చెరఁ దీర్పఁగ, నింద యేటికిఁ?

ఉ. వీరలు, కాకినాడయును, వీరులిఖించిన వేళ్ళు నిక్కమే;
యీరయఁ దక్కసంగతుల యందొక లేశము సత్యముండినఁ
వీరు లిఖించుపోకడలు వీసము సత్యము గా; వసత్యపుం
ధోరణికేమి; ప్రల్లదపు దూఁకుడు కేమి వచింతు వంబికా! 383

చ. "తిరుపతి వెంకటేశ్వరుల ధీరుల మేము జయించినార" మం
చొరులకుఁ దెల్పి సంతసము నొందుట కింతయు నల్లి, రట్లు సం
బరపడ రాదె? తిట్టులను వ్రాయఁగ నేటికి? చేతిచేఁటె? యుం
బరో! యిది డాఁగనేర్చునెటు, "వ్రాత బలింగొను" నం టెఱుంగవే!

ఉ. ఇదిగాక పెద్ద లేమని, రది నీ వెఱుఁగనిదె? యజ్ఞ లాకర్మంబుఁ
మది నెఱుఁగ రక్కట! "శతం వద, ఏకం మాలిఖి" యనువా రలఁతులొక్కో!

చ. ఎవరికి వ్రాయ నేమియగు? నేగతి నయ్యది పైకిఁ బోవునో
శివ శివ! చేయునట్టిపని చెడ్డది యైనపు డించుకంత జం
క వలదె? యంతదాఁక మది గట్టిగఁ బట్టుక యేగి సన్నిధిఁ
బవరపుగెల్పు దెల్పికొన వచ్చెఁగదా! తమయిచ్చ చొప్పునఁ. అంటా

చ. అదియును *బైకివచ్చుఁ జుమి యంబరో! సాజపు బొంకు పాండితిఁ
బదఱఁగవచ్చు "లే"దనుచు; వ్రాఁతకు నయ్యది వీలు గాదు, కొ
ట్ట దిదియుఁ గొంతమందిని, గడంగుదు రియ్యెడఁగూడఁ బొంకఁగా
నద నగుచోటఁ గొందఱు మహాత్ములు; చెప్పఁగనేల యిక్కలిఁ.

---

*శ్రీహయగ్రీవాయ నమః

హాల్ మకాం, పొన్నూరు.

బ్రహ్మశ్రీ చెళ్ళపిళ్ళ వెంకట శాస్త్రివారికి, నమస్కారములు,

ఇదివఱలో మా దేశవాసులగు కొప్పరపు సోదరులు కాకినాడలో నాశు కవిత్వము చెప్పినపిదప గుంటూరులో కొందరు పెద్దమనుష్యుల ముందు "మిమ్ము

ఈ. "వ్రాయనె లేదు మే" మనుచు వచ్చెడి వాదము దక్క దీనిపై
నోయఖిలాంబ! వాద మిఁక నుండదు, సాహసు లెందుకేనియుఁ
రోయరు రోయకుండుతఁ, బరోక్షము నీ కొకఁడున్నె! నీదుకం
దోయిని గప్పునేర్పరులు తొల్లి వినంబడ రిప్పు డుందురే! అరా

సభలోనికిఁ బిలిపించిన రాజైతిరనియు రాజావారిద్వారా పిలిపింప నిడెవచ్చెడ
మని పరాఙ్ముఖు లైతిరనియు పిదప మీరు వెరచి రానందులకు సభ్యులయెదుట
"అకట! పదియవనాఁటి ముత్తైదు బోలె, డాఁగి యున్నారె" అనియు,
"గురుత లభించ దంచు నళుకుఁ బెళుకుఁ బలుగాకి కూసి సో, దరు లగు
రామకృష్ణులను దద్దయుదూషణచేసి నంతనే, జరిగెను శృంగభంగము" అని కంస
వధ సందర్భమున శ్లేషగ చెప్పితిమనియు, మతియొక కర్ణకఠోరమగు పద్యమును
బ్రచురించి విజయముగొంటి"మని చెప్పిరి. ఇందలి సత్యాసత్యముల విచక్షణ
సేయు పెద్ద లిక్కలికాలంబున గానరారు, గాన తామైన సత్యమును బత్రికా
ముఖమునఁ బ్రచురించి చదువరుల సందేహనివృత్తి యొనర్పుఁడు. బలవద్విరో
ధమునకు జంకి యథార్థవాదినామమున నిట్లువ్రాసితి, వలయుఁచో నేను చిరు
నామ తెలుపుటయే కాక సాక్షిని గూడ కాగలను. (యథార్థవాది)

యేర్చూరు.

24-2-12.

.....సోదరకవుల యొక్క మాతామహస్థానము మాగ్రామమే అవుటవల్ల
ననున్న, శాఖాభిమానమును జూపక న్యాయపక్షముగా తక్కువులతో మాట్లాడు
టవల్లనున్న, యీగ్రంథము విశేష అవసరమైయున్నది. తరుచు యీగ్రామ
ములోనేయుంటూ దగ్గరలేని యెనుము దున్నను యీనిన చందముగా యీగ్రా
మము వచ్చినప్పుడెల్ల మాట్లాడుచుండగా మేము తద్విరోధముగా మాట్లాడు
చుందుమని మాయం ఉనూయులై యుందురు.

(చేవ్రాలు.)

కాకినాడనుండి మ॥రా॥రా॥ ఆనరబిల్ కె. ఆర్. వి. కృష్ణారావు బహా
దరు బి. ఎ. గారు పంపించిన యుత్తరము నీక్రింద పొందుపఱచుచున్నారము.

శ్రీకొప్పరపు కవులు కాకినాడ పురమునకువచ్చి సభ యొనర్చినపుడు
తిరుపతి వేంకటేశ్వరు లాసభలో వారిచేఁ బరాభూతులైరని శ్రీకొప్పరపు
కవులు అక్కడక్కడ పర్యటించుకొనుచున్నట్లు మామిత్రుల కొకరు వ్రాసిన
యుత్తరమువలన దెలియవచ్చినందున నిజముగ నీపురమున జరిగిన సభావిశేషము
లీక్రింద వివరించుచున్నారము.

ఈ. తప్పికొనంగఁ జూచినను దప్పద వెంటఁబడున్ గవిత్వపుం
జొప్పు వెలార్చు పద్దెములు చొప్పళలాకలఁ బోలునట్టి వీ
తప్పుడు వ్రాఁతలోఁ గలవు, తక్కిన వానిని వీనిఁ బోల్చుకో
న్నప్పుడె "గుప్ప గుప్ప" మని యజ్ఞులకేనియుఁ గొట్టు వాసనల్.

ఊ. గుంటపురమ్మ్ర నందు ననుఁగుల్ తమచుట్టును జేరి "యెట్టులో
గెంటుఁడు నల్వదింటికిఁ దెగింపుఁడు ధారణతోఁ బనేమి? మే

శ్రీ గంజామువారియింట వివాహమున కాహూతులై శ్రీకొప్పరపు కవులీపురమునకు వచ్చిరి. వివాహ సందర్భమున కేర్పడిన సభ ముగియంబడిన తరువాత పురవాస్తవ్యులు శ్రీకొప్పరపు కవులచే గోరబడి యొక సభ గావించిరి. ఆసభ కాలేజిలో జరుపఁబడినది. అందునకు శ్రీ తిరుపతివేంకటకవులు రాహూతులయ్యును కారణాంతరమున రాలేరైరి. వారందులకు రాకపోవుట శ్రీకొప్పరపు కవుల క్షేమము కోరకేయని తలచి వారిని బలవంత పరచమైతిమి. పై సభ జరిగిననాడు శ్రీతిరుపతివేంకటకవుల మాపద్దనే యున్నవారు. వారు భీతిజెంది పలాయనులైరని కొప్పరపువారు చెప్పుకొనుమాట లసత్యములును నిరాకరింప దగినవియును అగును. శ్రీకొప్పరపు కవులకోర కీయూరజరిగిన సభలలో నెందును వారికిని వీరికిని సమావేశపరిసంగము జరుగనేలేదు. కాలేజీలో జరిగిన సభ విషయమై శ్రీ తిరుపతివేంకటకవుల పోత్సాహ నిరుత్సాహము లేమియును లేవు. శ్రీ కొప్పరపు కవులకును తిరుపతివేంకటకవులకిని సమావేశ మీయూర నెచ్చటను గలుగలేదు. మా యొద్దను గలుగలేదు. శ్రీ కొప్పరపు కవుల మూలమున శ్రీ తిరుపతి వెంకట కవులయం దుండు గౌరవ ప్రపత్తు లెవ్వరికి దగ్గిపోగలవి కావని మానమ్మకము. ఇచ్చట శ్రీకొప్పరకవుల నిమిత్తమేర్పడిన సభలోని విశేషము లింతకన్న నిట వ్రాయ ననవసరము. ఇచ్చట జరుపబడిన వనుకొను గజారోహణాదు లీసభతో సంబంధించినవి కావు. వానిగాథ వేరు.

కాకినాడ, 27-11-12. K. R. V. Kristna Rao.

(ఇట్టియుత్తరమునే రాయ బహద్దరు కె. సూర్యనారాయణమూర్తినాయడు గారును పంపినారు.)

గుం. సీ. 14

ముంటి" మటంచుఁ దోల నది యూని * బడల్పడునప్పు డేము లే
కుంటిమె చుట్టుపట్లఁ, జనియుంటిమె యీసభ కోమహేశ్వరీ! 290

(*1911 వ సం॥ నవంబరు 15 తేది దేశమాతనుండి.)

గు ం ట్రూ రు జా బు

"...క్రిందటినెల 1 వ తేదీ మధ్యాహ్నం బంగ్లాడెండుగంటలకు అవధాన మహోత్సవము జరుగ బోవు గుంటూరునందలి ద్వితీయనాటకశాల సర్వసుహృత్పదంబై యున్నిట నద్వితీయంబయి వెలింగె. నాడు విచ్చేసినవారిలో సర్కారుద్యోగస్థులు ప్లీడర్లు మొదలగువారుండిరి. సర్కారుద్యోగస్థులలో మ. రా. శ్రీ వెమ్మరాజు కామరాజు పంతులుగారు (డిప్యూటి కలెక్టరు గుంటూరు) మ. రా. శ్రీ మందపాటి లక్ష్మీనారాయణ పంతులుగారు (తహశీలుదారు) మ. రా. గిరిరావు పంతులుగారు, (టవునుమేజస్ట్రీటు)మ.రా. చిరుమామిళ్ళ లక్ష్మీనారాయణప్రసాదనాయుడుగారు (పొ॥ డి. త.) పోలీసు యిన్స్పెక్టరు (ముసల్మానులు) సబ్ ఇనస్పెక్టరు కానిస్టేబిలును, ప్లీడర్లలో మ రా ఏకా రామయ్య పంతులుగారు వు. రంగారావు పంతులుగారు మొదలగువారును విచ్చేసియుండిరి డిప్యూటికలెక్టరుగారి సరసను మ రా. వింజమూరి భావనాచార్యులువారు దయచేసియుండిరి..... అంతట బృచ్ఛకులలో నొకరగు మ॥ వు రంగారావుపంతులుగారు సరిగ నూరుమందికి నవధానము సేయ జూడ గుతూహలము కలదని యగ్రాసనాధిపతికి విన్నవించిరి.అట్లు చేయుటకు... వీలు లేదని చెప్పిరి... తరువాత నవధానము నొక్క రొక్కరుగ విశదలలో బాపట్లలో జేసిరిగాన నిచ్చటసోదరు లిర్వురును గలసి యవధానము చేసిన బాగుండునని వు. రంగారావు పంతులుగారు తమయభిమతంబును దెలిపిరి. అదియు నయ్యగ్రాసనాధిపుఁడు వారించెను, కాని సహేతుకంబుగ గాదు... ఇద్దఱుపిల్లకాయలు...పిల్లజగడము బెట్టికొని కర్ణాశ్వత్థామలకథ జక్కగజ్ఞప్తికిదెచ్చిరి. సబ్ ఇనస్పెక్టరుగారు రంగంబులోనికి వచ్చి యాపిల్లకాయల విడదీసి యొక సభికుని నెట్టుచుండ "అయ్యో అతను మనవాడండి" యని యొక నియోగి సబ్ మేజస్ట్రీటుగారితోననిరి యీయవసరంబున రంగంబునలంకరించిన పృచ్ఛకులు లేచి నిలిచిరి ...నాడు నలువదియొక్కమంది పృచ్ఛకులు గూర్చుండిరి. ... పృచ్ఛకుడు నేను వృత్తమడిగితిగాని గీతముకాదనియె, కవీశ్వరులలో ననుజుండు గీతమును వృత్తమే యనిరి. పృచ్ఛకులలో నొకరగు మ॥ వు. రంగారావుపంతులుగారు గీతము వృత్తము కాదనియు వృత్తజాత్యుపజాతులలో వృత్తములు వేఱనియు వారికి నుడివిరి. అగ్రాసనాధిపతిగారుపజాతులలో

మ. శివరాముం డొనరించెఁ గాదె విబుధుల్ సేబా సనక్ బూర్ణమా
నవధానం బపు డప్పరిం గలదుగాదా కొప్పరం; బేల తా
నవలోకింపఁగ రాదొ! నీవెఱుఁగవా? యప్పట్ల నీతీరుగా
శివరాముండు ప్రగల్భముల్ పలికెనే 'సీసీ' లకుం బాత్రమై.

చ. తగుదుమటంచుఁ గాలెటులొ త్రవ్వి పరిపంచక మెల్ల "దోమ యే
నుఁగులకుఁ బోరు సాఁగె" నని నూటికి నొక్కఁడు తప్పఁ జెప్పికో
నగదున కాస్పదం బయి పలాయనమంత్రము స్వస్తిచెప్పి యే
మొగమున మాసహోదరులు ముచ్చట లచ్చుగ నిట్లు వ్రాఁతురో! 292

క. మాసత్రితయం బటు మా, మీసము తలపెట్టు తమకు మేము వృథాగాఁ
జేసితిమి గర్త పుగమున, వాస మ్మొదిరింతు మన్న వాసి యడంపక్.

వృత్తములు లేవా యనియు మఱియు బృచ్ఛకులు సమవృత్తమో విషమవృత్తమో చెప్పరైరనిరి. అంతట రంగారావు పంతులుగారు గీతములకు నుపజాతివృత్తములకు సంబంధములేదనిరి. సరియే యని యొప్పుకొని యవధాని యంతట వృత్తము జెప్పిరి. ... ఈ పద్యముల కన్నింటికి ప్రథమపాదమగువఱకు సాయంకాలము 4 గంటలు ఆయె ... అవధానపద్యముల బూర్ణముగ వ్రాయువారిలో మ॥ ఏ. లక్ష్మీనరసింహంపంతులుగా రవధానిగారి ప్రక్క నెట్టి పెన్సలుతో దాశఫల ప్రమాణంబులగు నక్కరములతోను, మ॥ పాటిబండ సూర్యనారాయణ రావు పంతులుగారు నల్ల పెన్సలితో నవధానిగారి తమ్ములదెసను గూర్చుండిరి. పద్యంబుల రెండవపాదంబులు జెప్పుసమయ మాసన్నమాయె. ఈయెడ ధారణా పటిమ యంత యొక్కవై కనపడలేదు. 3 వ పద్యముయొక్క 2 వ పాదము చెప్పుచు అవధానిగారు దాహముకొరకు, కాదు క్షీరమునకని తరువాత దెలిసినది, యవనిక మఱుగున కరిగినతోడనే వారి యనుజులును మ॥ సూర్యనారాయణరావుగారును లోనికరిగిరి. కొంచమునేపటికి సోదరులిర్వురును సభలోనికి దిరిగివచ్చిరి. అంతట నవధానిగారు 11 పద్యములవరకు జక్కగజెప్పిరి; 12 వ పద్యము రెండవ పాదము చెప్పుతఱికి నవధానిగారికి దైవవశంబున సభ్యుల కానందము మందముగా శిరోవేదన సంభవించెను ..... కొంతతడవట్లే బాధపడుచునైన బూర్తిగావింపనెంచిరి ... మఱల శ్రీ సుబ్బారాయావధానిగారును సూర్యనారాయణరావుగారును ధూళిపాటి లక్ష్మీనారాయణగారును (లేఖకులలో నొకరు) మఱిలలోనికివెళ్ళిరి, పిమ్మట గవీశ్వరులు మఱికొందరుం దక్షిణపు బంచాదిలోనికి వెళ్ళిరి. అచట గొంచెము గాలి గొట్టుచున్నందున నచట గుర్చి వేయించుకొని కవిగారు కొంచెము విశ్రమించిరి....

ఉ. అప్పుడు పాటిపోయి పయి నాప్తులఁ దామును జేయుచున్న యీ
చప్పుడులుఁ బడాయినుడి చాయలు దబ్బఱి లెల్లవారికిం
జెప్పక చెప్ప గర్తపురిసీమయుఁ, గర్తపురమ్మునందు మ
మ్మెప్పుడుఁ దిట్టిపోయ జనియించిన పత్రికయుఁ మహేశ్వరీ!

ఉ. చెడెఁగద! మూఁడు మాసములు చెన్నఁటిపోరు ఘటిల్లుటఁ వృథా
గడబిడతోడ గర్తపురిఁ గాలము; కాక స్వకాఖ తోడుగా
నడరెడునప్పు డెంచుకని యక్కట! వారలవంకఁ బోక యే
బెడఁదయు లేకయుండ, నెటు వేఁదుఁబ్రాఁతలు వ్రాసిరోకదే! 295

చ. కడియమునుండి వెంకన యొకానొకనాఁ డలయింజరంబుఁ బోఁ
గడఁగి స్వమార్గమాటఁగద! కాకపురమ్మున కేగె, నాఁడె య
క్కడ సభ యయ్యె, నిక్క మగుఁగా; కెవరో స్వయ మేగుదెంచి పి
ల్చుచుఁ జనఁ, డేమి? యిట్టులనుచుఁ లిఖియించునె యంబ! తిట్టుచుఁ

అంతదిరిగి యవధానిగారు రంగమునకు వచ్చి కూర్చుండిరి... ఇంతలో నవధాని గారికి శిరోభారంబు తగ్గదయ్యె. సభికులందఱు వారిశ్రమ జూచి నాటికేయి మఱింత శ్రమపెట్టజనదనియు మెదడుతోగూడిన పని గనుక నింకను శ్రమ జేయునెడల ముప్పు సంభవింపవచ్చునని తలంచి యెటులనైన నాటికాతిరే యవధానము బూర్తిచేయవలయునని సర్వథా జతనము సేయుచున్న వారిని వారించి సభచాలించి తమతమ నివేశనంబులకరిగిరి. ...ఇంక రెండవనాటి చరిత్రము క్లుప్తముగ వ్రాసెదను. నేటిదినము మ॥ శ్రీమాన్ వంగిపురం కృష్ణమాచార్యులుగా రాధిపత్యము వహించిరి నాడును (2-10-11) సభ యొంటిగంటకు ప్రారంభమాయె నాడు మొదటినాటికంటె బదిమంది నెక్కువగ నేర్పరచి వారికియు నవధానము సేయబూనిరి... మ॥ ఏకా రామయ్య పంతులుగారు "సరే యిక నిన్నటి 12వ పద్యము నెత్తికొం" డనిరి...అంత గొందరు పృచ్ఛకులు "వరుసగా గాక యొక్కడనడిగిన నక్కడ చెప్పుచురా" యన నట్టి నీమము తాము పెట్టుకొనమనియు వరుసగానే చెప్పెదమనియు నవధానిగా రనిరి. పెర్గిసి డెంటుగాఁ "మీరట్టినేమము పెట్టుకొనినచో బృచ్ఛకు లిష్టానుసారము నడుగ వీలుండ" దనిరి. లేఖకులగు మ॥ ఏ. లక్ష్మీనరసింహము పంతులుగారు పా. సూర్యనారాయణపంతులుగారు నిన్నటివలెనే కూర్చుండిరి ... అన్నిటికిని రెండుపాదములు చెప్పినతరువాత మ॥ విం. భావనాచార్యులుగారు మిగిలిన రెండుపాదముల నొక్కసారిగ జెప్పిన చాలబాగుండునని యన్న నవధానిగా

ఉ. ఇంతటి పాఱుఁబోతు లని యెల్ల నెటింగియుఁ గాలుదవ్వి ధీ
మంతులు నవ్వ గర్తపురి మాయెదుటఁ బడ కేల మానిరో!
హంత! సమస్తముఁ గడచునాపయి నెవ్వరు నమ్మ వార లం
చింత బడాయి వాగీతలకు నేమనిపూనిరో! మాసహోదరుల్.

ఉ. ఎందుకు వీరితోఁ గలహ? మేదియొ పూర్వము వచ్చెఁ బోయె, వీ
రెందు సమర్థు? లీకపుల యెమ్మెలతో మనకేమి, వీరు తా
మెందుల కేగ నచ్చటికి నేమును సిద్ధముగావు టొప్ప దం
చుం దలపోసి మానుటది శూరులఁ జేసెనె? పాఱుఁబోతులఁ.

ఉ. 'వచ్చినవాఁడె చాలు బలవంతులు బందుగులున్న వారితో
బిచ్చపువైదికుల్ సరిగఁ బెన్గఁగలారె? స్వశాఖవార లే
పొచ్చెమె చేయుచుందు రది పోకడపఁ గడుఁ గష్ట' మంచు మే
మిచ్చఁ దలంచి వారిఁ ద్యజియించుట యొండొక దోస మయ్యెఁగా!

క. "రాజీకి నొప్ప వలవదు, యోజించుకొనుండు మదిఁ గుయుక్తులివి మహా
రాజశ్రీ కొప్పరము వృ, థా జయములు సెప్పి కొనఁగఁ దలఁచెను జుండీ!"

రందుల కిష్టపడరైరి నాల్గవపాదము చెప్పువేళ నాల్గవపాదము వరుసగా జెప్పు టయు వెంటనే యాపద్య మెల్ల చదువుటయు దటస్థించినది. ఇట్లు 11 పద్యము లగువరకు జాలప్రొద్దుపోయె అందువలన మిగిలిన పద్యముల జదువ బనిలేదని సభవారనిరి. ఎట్లయిన రాత్రి 11-40 గంటల కవధానము ముగిసెను. పిమ్మట స్తుతిపద్యములు నగ్రాసనాధిపతిగారి యుపన్యాసమగువఱకు రాత్రి 12 గంట లాయె. అంతట సభికులిండ్ల కేగిరి. కాన పంచాశదవధానమునకు 16½ గంటలు పట్టినవి. ఈసంగతినొకటి గమనింపవలయు. ప్రతిపద్యము యొక్క 2వ పాదము చెప్పకముందే యాపద్య ప్రథమపాదము రెండుమూడు మారులును 3వ పాదము చెప్పునెడ మొదటి రెండుపాదములు రెండుమూడుమారులును నాల్గవపాదము చెప్పుతఱి మొదటి మూడుపాదములు రెండుమూడుమారులును నవధానిగారు చదువుచువచ్చి కావలసినపాదముల వేయుచుండిరి. ఇట్లుండ మ॥ కొం. వెంక టప్పయ్యగా రవధానిగారితో పదేపదే మీరు మొదటినుండి పద్యముచదువుట యేల? యేపాదము చెప్పవలయునో దానినే చెప్పుడు. కాలము చాలయగు చున్నదనిరి. అంతట నవధానిగారు వెలుపలికి జదువక తమలో దాము జదువు కొనుచువచ్చిరి. వెంకటప్పయ్యపంతులుగా రద్దాని జూచి లోపల లోపల జదివిన వెలుపలికి జదివిన నొకటే, వెలుపలికే చదువుడనిరి ... అవధానసమయమున నే వేనియు గొన్నిపద్యములు చదువుం డంచు రంగారావుపంతులుగా రన నగ్రాస

క. అని * కొంతమంది మాకై. పనిగొని వ్రాసి రహ, డేము పరికింపక సం
ధిని విశ్వసించుచో వీరిని బట్టఁగఁ బగ్గములు ధరిత్రిం గలవే! 30

చ॥ తమసభ కేగకున్న నిటు తచ్చనలఁ లిఖియించి, రేగి య
క్రమములఁ దప్పులఁ వెదకి కంతము నొక్క యతింతు మేని లో
కము మము నేమనుఁ "మునుపుగాక మటిక్కడఁగూడ నేల యు
ద్ధము? వెనుకంజ వేసినను దా ర్విడ"రంచును మమ్మ దూఱదే!

శా. "నాగన్నా! పడకయ్య మాయెదుట నెన్నండుఁ మఱెన్నండు మే
మేగంబోము భవద్భగంతికము, నీవింకేగు" మన్నట్లు మే
మిగ్గోష్ఠిఁ విడనాడి, తిట్టినను మా టీకుండ నున్నప్పు డీ
లాగుఁ వ్రాతురె! భానుమూర్తి కృతి యేలా దీని లో నెంచునో?

మ. అతియోగ్యుండగు భానుమూర్తి విబుధారాధ్యుండు లోకైకస
మ్మతుఁ డీవ్యాతకు నేమిగాఁ దలఁచునో! మామానసం బమ్మహా
మతి దివ్యాశయముఁ వినఁ దలఁచెడిఁ మాన్యాత్మ్యుఁ డాతండు ముఁ
వితగా మమ్మ ‡ మరల్ప నెంచుకతనఁ వేడ్కయ్యెడుఁ దెల్పఁగఁ.

నాధిపతి వారిని వారించిరి. శతావధానులనుట కొకసారియైన సంపూర్ణశతావధానము జేసినగాని యొప్పదు. సభానిర్ణేత లట్టి యవధానము చేయించుట కీయకొనక యొప్పుడో ముందు చేయింతుమనిరి. కానిండు, ముందైన నీకవీశ్వరుల వలన నిర్ణయమైనట్టి దానిఁ జేయించి వారిబిరుదములకు సార్థక్యము గల్పింతుమఁగాక.

నాళ్ళచెర్వు రంగారావు.

* 12-9-11 (Marutur) పురవాసుల యుత్తరమునుండి.

...తాము వారితో రాజీకి వప్పితిరేని మీరు వారికి ఓడినట్లు ముద్రణయంత్రములలో ముద్రించుటకు సిద్ధముగానున్నారు. 'మహాగజాః పలాయంతే మశకానాంతు కా కథా' యన్నట్లు వీరా మిమ్మలను గెల్చునది! వారియావజ్జీవము సాధించినను మిమ్మల గెల్వజాలరు, జాలనేజాలరు కింకవీంద్ర ఘంటాపంచాననులను బిరుదు వీడియండే సార్థకముకావలెను ... గ్రంథవిస్తరభీతిచే నింతటతో ముగించితిమి. లేకున్న నొకరీముకాగితములు పట్టును.

ఇట్లు పురవాసులు.

‡ బ్రహ్మశ్రీ శతావధాని తిరుపతి వెంకటేశ్వర కవివరుల సముఖమునకు. సే॥ చెన్నాప్రగడ భానుమూర్తి యనేక నమస్కారములు చేసి చేసికొను విన్నపము.

తమకును కొప్పరపు కవిద్వయమునకు పొసగిన వివాదలను బత్రికాముఖ

ఈ. ఎవ్వరు యోగ్యులో! కలహ మెవ్వరు కోరెడివారో! యెట్లుగాఁ జివ్వ జనించెనో! యెవరు చెన్నఁటిత్రోవలు త్రొక్కువారో! యీ అవ్యయు ఁట్లు సర్వమును రాఁ గత మేమొ? సమస్త మిప్పు డే నవ్వియుండు స్పష్ట మగునట్లు లిఖించెదుఁగాక రాంకరీ!

మున విని విచారించుమంటినేకాని కొంతవరకు కింకర్తవ్యతామూఢతను మరి కొంతకాలము మీయున్కి నిశ్చయముగాఁ దెలిసి త్రోయము కోరికను ఇంతవరకు విలంబమైనది. .....కవిలోకమునకు రసజ్ఞులగు ప్రభువుల సమ్మాన మరుపగుటంజేసి ప్రాయికముగా భిన్నరుచులును, సాహిత్య శూన్యులును దుర్విదగ్ధులునగు పామరుల మెప్పుగాంచి యశము నొందవలసిన యవస్థ పట్టినది. గావున కవితా గౌరవము గ్రహించి రక్షించుకొనవలసిన భారము ముందు మీ మూపునను పిమ్మట పరిత్యజనేయబుద్ధులగు నితరులపైని నిలిచియున్నది. మరియును మీరు పెట్టినదారి ననుసరించునట్టి వారియెడ నొకవేళ లోపమున్నను సైరించి గారవించు భారమును మీదియేకదా! .....మీరలు కలతపడి కలహమునకు దిగుట లోకానర్థహేతువగుటయే కాక యుభయపక్షము లకు ప్రియమును హితమును గోరు మావంటి సుహృదులకు వ్యాకులకారణము, మిత్రుల చిత్తశాంతికైనను మీరు పొందుపొసగి యుండుట మీ కవశ్యకర్తవ్యము. "గజానాం పంకమగ్నానాం గజా ఏవ ధురంధరాః," అన్నట్లు సంధానోపాయమును మీర చింతింప దక్షులు, మాబోట్లు చేయదగిన దింతియకానెంచి యింతటితో విరమించెదను.....

చిత్తగించవలెను.

2.....మాకేల? వారికిని నేనెరింగి నంతవరకు నేటికిని మీపట్టున నసేక కారణములచే గౌరవభావమేయని నా నమ్మిక. నడుమ కలహప్రియుల కుతంత్రములవలన నిది పొసగినదని నాయూహ ఏది యెట్లున్నను కొంతకాలమైనను మిత్రకోటిలో నున్నవారితో కలహము పొసంగినను కొంత సైరించుట ధర్మమని నాతాత్పర్యము. మీరు సైరించిన సర్వమును సమంజసమగును. మీ యుదాశయము ప్రకటీకృతమగునేకాని పర్యవసానము వేరొండు గానేరదు. మీరు శాంతించుట మావంటి వారల ప్రార్థన నంగీకరించి చేసినను చేయుదురుగాని మీయందు భక్తి తాత్పర్య పరిపూర్ణులగు దూరము విచారింపని కొందర నాష మాతరముగాదు. కాన నాభారముకూడ మీపైనే నిలిపెదము.....

చిత్తగించవలెను,

సే. చెన్నాప్రగ్గడ భానుమూర్తి.

చ. తిరుపతి వెంకటేశ్వరులు తీరిక నూరక కూరుచుండి సం
గరములు పెట్టుకొందు రనిగా! మును వ్రాసిరి కొంతమంది; వా
రరసి లిఖింత్రుగాక తమ యాశయముల్, "పరికించి యిట్లు వ్రా
సిరి" యని లోక మొప్పుకొని చెప్పికొనఁ గమకించుఁ గావుతఁ బెఁట

కా. తల్లాప్రగ్గడవంశవారినిధిశీతజ్యోతి కాఖాభిమా
నోల్లాసం బొకకొంత కల్గియును నెంతో యుక్తియుక్తమ్ముగాఁ
జెల్లం బొగతి *కాంతి కూర్చు కవితాధీరుండు మాసోదరుల్
కల్లల్ నించుచుఁ దిట్టుచుండుటకు నేకారుణ్యముఁ జూపునో!

మ. ఒగిఁ దల్లాప్రగడాన్వవాయుఁ డిపుడే నొక్కింత శ్రీకొప్రపుం
జగడంపుండెఱుఁ గూహసేయుఁత వృథాసందేహముఁ మాని వీ
రు గడుఁ సాహసులం చెఱుంగుత మదిఁ రూఢిఁ విచారింప కే
మిగ ముఁ వ్రాసెనో "వీర్వభానులని" పేర్మిఁ దానిఁ దా దిద్దుతఁ.

(నిండుకుండ తొణకరాదు.)

.....తిరుపతి వేంకటేశ్వరులు నాకు పూర్వ పరిచితులు. ఆంధ్రలోకమున వారి పేరు దిగంత విశ్రాంతముగ వెలసినది. వారి విద్యా ప్రాగల్భ్యమును, కవిత్వవైదుష్యమును, నిరుపమానములని పేరువచ్చినది. వారు బయలుదేరు నాటి కిట్టి మాదిరి ఆశుధారా కవిత్వమును, అవధాన కవిత్వమును, నరుదుగా నుండెను అట్టి కాలమున వీరు దీని నుజ్జీవింపఁ జేసి దానియందే మహా యత్నమును సంపాదించినారు. వారికిప్పుడు వయసు తిరిగినది. భాషాసతి వారిస్థానమునఁ దగినవారిని మఱికొందఱిని నిలువంబెట్టి ప్రరోవృద్ధికరులగు మఱికొందఱు పుత్రులం గాంచినది. ఇప్పుడు కవిద్వితయములును, అవధాన కవీశ్వరులును, చాలమంది బయలు దేరుచున్నారు. వారందఱును వీరి మోఁదికి కాలు ద్రవ్వుచున్నారు. త్రవ్వనిండు. త్రవ్విన వీరికేమి కొదువ. అట్టిసమయమునఁ దిరుపతి వేంకటేశ్వరు లేమి చేయవలయు? వారు తక్కిన వారితోడ సములుకారె. వారు విద్వత్కవీశ్వరులు దిగంత ప్రతీతిఁ బడసినవారు. వారిక్రింద బయలుదేరిన శిష్యగణమె విశేషముగ నున్నది. వీరందఱునువచ్చి మేము మీకంటె గొప్పవారమని డీకొనిన "నీవెంతరా" యని వారితోడ వీరుఁదలపడుట దగవగునా? శిష్యుఁడు గురువునకంటె యెక్కువవాఁడయిన గురునకు గాక గౌరవము మఱి యెవ్వరికి? ఈ అవధాన కవిత్వమును బయలుదేరఁదీసినది వీరుగాక

ఉ. చూడని యప్డు మావలెనె చొప్పడియుండును భ్రాంతి; యాశువుం
బాడుట తక్కా వీరలకుఁ బట్టదు ధారణయంచుఁ బూర్తిగా
నేఁడెటు మే మెటిఁంగితిమొ నిక్కము వీరటులే యెటిఁంగి యీ
యీడునఁగూడ వారిధృతి కేము తలంక మటం చెఱుంగుతఁ.

ఉ. వారిని జూడకున్న పుడు వ్రాసిన వ్రాఁతలకేమి యెట్టులో
దూరపుఁ గొండలన్నగతి దోఁపఁగవచ్చు "వధాను" లంచు మే
మటి యెవ్వరు ? ఒక్కవేళ వయసు దిరిగిన వారిప్పుడు నూతనముగ బయలు దేరు పిన్నవయసు వాండ్రితో వడినిఁ దీసిపోయినఁ దీసి పోవచ్చును. ధారణా శక్తి యొక్కింత తగ్గవచ్చును. అంతమాత్రమున వారి కొక లోటు వచ్చునా? కొప్పరకవులకును నాకును వతిర్కాముఖపరిచయము దక్క మటియొండు లేదు. ..... తిరుపతి వేంకటేశ్వరులారా ! మీ విద్యావివేకములు వీరియెడ నేమియుఁ బనికివచ్చినవి కావు. విద్య వినయమునకు మూలము. మీరు తలపడుట పిన్న వాండ్రతోడనా? వారి వయ సెక్కడ ! మీ వయ సెక్కడ ! ఆంధ్రిలోకం బునకెల్ల భాషాపరిజ్ఞానమున గురువులుగాఁ బరిగణింపఁబడుచున్న మీ కిట్టి వాద ప్రతివాదములు తగవు. మిమ్మెవ్వ రేమనిన మీకీర్తికేమి కొదువ ? ఈ మీ కయ్యములు భాషాచారిత్రమున శాశ్వతముగ నిలిచిపోవును. ఈయపయశస్సు రాకుండఁ గాపాడుట కయినను, మీమీ వినాదములను వదలు కొనుడు.

ఓ కొప్పరపుకవులారా ! మీకీర్తి యచిర కాలమున దిగంత విశ్రాంత మయినది. ఈ వచ్చినకీర్తి స్పర్థచే వచ్చినదా ? మీకేల అనవసరపు గలహము? అవసరమే కలిగిన దనుకొనుఁడు. ఎవరిపలన లోటున్నదో ప్రపంచము గనిపెట్టి లేదా ? ప్రాజ్ఞులెటిఁంగిన చాలదా ? మీ రెదుక్కొనినంత మాత్రమున మీ కెక్కువకీర్తి వచ్చునా ? మీరిప్పుడు వయసునఁ జిన్నవాండ్రి. "పరిమాదో ధీమతామపి" అనునట్లు పెద్దలొకవేళ మదిఁదప్పి వర్తించినను మీరు తొందర పడరాదు.....మీ, ఆశుధాటి పెద్దనాదుల ధాటినికూడ మించిన దని చెప్పు కొనుచున్నారు. అంతమాత్రముచేత మిమ్ము పెద్దనాదుల కంటె ఘనులని యందురా ? అట్టి తలఁపు మీమనస్సునకైన జనింపవచ్చునా ? ..... పెద్దల యెడ నెట్టి కొదువ లున్నను వారు మీకు వందనీయులు. (1911 వ సం॥ సెప్టెంబరు 27 వ తేదీ దేశమాతనుండి.)

తల్లాప్రగ్గడ సూర్యనారాయణరావు.

మూరక వ్రాసి మీఁద భ్రమనొందితిమం చనుకోమె? సోదరుల్
కాఁయులు వ్రాసి * తిట్టుటకుఁగా గమకింపరె మమ్ము దానికై. 310

చ. ఎఱుఁగనియప్డు వ్రాసియు నిటీవల దిద్దికొనంగవచ్చు నిం
దయఁగ శంక యేమి? యిటు లాంధ్రీపుఁబాణినిగారి శిష్యుఁ డొ
క్కరుఁ † డొకచోట వ్రాసె, నదిగా మఱి వేదము నేఁటికాలమం
దటికిని; దానిఁబట్టి యయినఁ బొరపాటును దిద్దికోఁదగుఁ.

మ. తల్లాప్రగ్గడరావుగారు మము వార్ధక్యమ్మునఁ ధారణా
చిల్లీలఁ గవి సోదరుల్ వృథగఁ గించిత్తేని యోడింతు రం
చెల్లఁ మున్ను లిఖించువ్రాఁత వితఁ, వా రీకర్మమే నేర; రే
కల్లల్ నేరని రావుగారికి వృథాగా భ్రాంతి కల్గెఁగదా! 312

క. ఉభయాయనుండు సూర్యుని, యభిఖ్యధరియించు మిత్రుఁడఖిలమెఱిఁగి తా
నుభయహిత మభినయించుచు, నభిమానము వెల్లడించుటది యొప్పుఁగదా!

ఉ. వీరలు వారి నాశువునఁ "బెద్దనకన్నను మిన్న"లన్న యా
ధోరణి, మమ్ము "సర్వకవిధూర్వహు" లంచని కొండ నుంచు నా
ధోరణి, రెండుఁగూడ దయతోఁ గదు "నిండినకుండ" కించిదా
ధారవశమ్మునఁ దొణికి తద్రిస మిట్టటు చిమ్ము చేయగుఁ.

ఉ. ఏదియె వ్రాసె మున్నొకఁడు వృద్ధుఁడు కల్లలుఁ బ్రల్లదంబులుఁ
బాఁదుచుఁ బండితుం డయిన బంధుసముద్రున; కేది గాంచి "యీ
మాదిరి వ్రాయునే యకట! మాన్యుఁడుఁ గూడ" నటంచు నెంచి దా
యాదుఁడు చింత నొందెనో; మహాత్ముఁ డతం డిపు డేమి వ్రాయునో!

---

* (దర్బారులోని కొప్పరపువారి జ్ఞానోపదేశమునుండి.)

మ. "అనుమోదంబున వేలనియ్యఁదగమన్నా? పవ్యముల్ గొండటం
చును మున్మున్నవచించి యీర్ష్య నిపుడిచ్చో సామ్యముఁ గూర్ప రా
దనుచుఁ రెండువిధాలఁ ద్రిప్పనిది నాల్కా? తాటిపట్టా?"

‡ (మనోరంజని 15 వ జూన్ 1912 సం॥)

.....తాను స్వయముగఁ జూడనివిషయమును బరుల మాటలనుబట్టి నిర్ణయింపఁ
బూనుట యంతకంటెను బొరపాటు ఏవిషయమందైన నిజము తెలియకముం
దేమనుకొనినను, దెలిసిన వెనుకఁదన యభిప్రాయము మార్చుకొన కుండుట
యన్నిటికంటెను బొరపాటు.....

చ. ఎవఁ డలనూజవీట మను నించుక చూచినయంత భీతిమై
నవసెనొ "గుట్టు మే మెటిఁగినా"మని; సున్నలపన్నమున్ దగం
గ వినిన బ్రహ్మరాక్షసునికైవడి మానుడి కెవ్వఁడేనిఁ బె
ల్లవకరమున్ వెలార్చుచు భయంపడె నాతఁ డిఁకేమి వ్రాయునో !

గీ. ఎవఁడు "హితవాది" పేరున నేదొ సోద
స్ఖలితోడన వాగ్రిసి యొచ్చటికొ యనిచి
తుట్టతుద నేదియో తనపొట్ట నున్న
తుట్టఁ గ్రక్కినొ యతఁ డిప్పు డెట్టు లనునొ !

ఉ. ఆలీపియందు నొక్కయెడ హంసపదం బిడి దిద్ది స్వీయమా
వ్రాలునఁ గొంత వ్రాయు నొకపండితుఁ డిప్పుడు "కొప్పరంపువా
రేల వృథాగఁ బల్లదము లిన్ని లిఖించిరొ తెల్పు" మన్న నే
మూలను డాఁగునో జనని ! మ్రోఁగునొ, వేఱొకతోగ్రివ కేగునో ?

ఉ. వృద్ధునివాగ్రిత గూర్చినది, పేరిట లేమిని గొంతమందికిన్
శ్రద్ధగఁ జూచినప్పటికిఁ జాల దురూహముగాఁగఁ దోఁచుఁ బే
సిద్ధము, వీరియుత్తరము చేతికి రామిని నిట్లు వ్రాసినా
మిద్ధరణీసురుండును నికృష్టుఁడు గాఁడు ప్రసిద్ధుఁ డెంతయున్.

ఆ. వె. ఊరిపేరు వ్రాయ నున్నగుట్టంతయు
బైటికెక్కి నితని వ్రాత నొకటఁ
"బాగ్రిడ్వివాకు"లాడి పలుమంది చూచి'సీ'
యని రటంచు వింటి మంబ ! యేము.

కా. చాలన్ వృద్ధత గూరియుండియును వాచాదోషముల్ వ్రాసి తా
నే "లా"చూపి యమున్ జయింప మదిలో నీతండు తా నెంచెనో ?
కాలం బెట్టిది! యిప్పుడేని దనకుం గాఁబట్టదే సత్యపుం
జా,లౌరా ! యితఁ డింతగా మునుఁగునే కాఖాభిమానాంబుధిన్.

గీ. చాటువ్రాఁతల కేమి వాచాటులగుచుఁ
బైకిఁ బత్రికలందున * బరుకు వాగ్రిత

---

* చ॥...హారు నిటలాక్షుదృష్టి నివహంబులపాలయి స్వస్థ్సులయ్యెడిన్.
కా. తామే దక్షులమంచు నిక్కెదరు విద్వద్ద్వేషమున్నాని !

లెట్టులున్నవో యెఱుఁగవా ? చెట్టలకును
వ్రాయరాని వ్యాఁతలుగూడ వఱలునొక్కొ.

ఊ తొలిపల్కినచొప్పున ముష్టిచెంబు గే, లంగొని బిచ్చమెత్తుటయె లాభమటంచునెఱుంగరాదొకో ! చ॥...పడఁబోలునె బూతుల...

(15 అగస్టు 1912 సం॥ మనోరంజని)

(దర్బారు పత్రికలనుండి)

.....బ్రహ్మశ్రీ తిరుపతి వేంకటేశ్వరులకు— చి॥ చక్రవర్తుల సుబ్బా రాయశాస్త్రికి... మ॥ అరుగంజాలరు క్రోశమాత్ర మొకనిన్ హర్షమ్మునై జూడలేరు రుజగ్రస్తులనై తలల్ నెరయగా రూపంపు సొంపెల్ల పేదరిపో వార్ధక మందె...శా॥ ఆసన్ద్రుంపుము,.....మదమ్మంత్యమ్ము నొందింపు...చ॥ కుట్టి! మాటల నహీనత హీనతదోచుచుండుటల్, తిరుపతి వేంకటేశ్వరులు దేశికులా! యిక జెప్పనేటికిన్॥

17—1—12.

"(పశ్యా పశ్యే నపశ్యతః విమర్శనశేషము.)"

.....యః ఎవఁడు తప్పఁద్రాగుటచేత (ఇది ప్రకరణముబట్టి తెచ్చుకోవలెను) నపశ్యతి ఏమియు కనజాలఁడో,యః మఱియెవఁడు పశ్యతి జగత్సర్వం అర్థాత్ కావాసుందరీ మేదృష్టిపథమియాదితి, (ఇదం సాహచర్యనియమలభ్యం) చక్కని దివతె కంటఁబడునా యని జగమెల్ల కలయజూచునో,తావుభౌ అపశ్యే ఆచదివిన యపండితు లిరువురును పరం ఆత్మానం పరుఁడగు నాత్మని నపశ్యతః కనఁజాలరు. పశ్య (మిత్రమా) చూడుమా.....

బ్రహ్మశ్రీ తిరుపతి వేంకటేశ్వరకవులకు.

.....చీ యనకుందురే జనుల్...పూర్వసువాసినీ గౌరవంబు॥...
.....కొంగా ! హంస నెదిర్చి భంగపడకే కోల్పోకె నీమానమున్।...
...తే. గీ. మేటికవులనితోచిన మీరెవారి, చరణములధూళి శిరముపై జల్లికొ నుఁడు, ఇంక నేమేని యొనరింపుఁ డింతెకాని, కలుపకుఁడు మమ్మిమాత్ర మికార్యమందు;..... మీసింబోతు గాంభీర్యము నింకెంతకాలము వఱకు పర్రిజలకుఁ జూపెదరు. తటాలున యొకరినని "పండితబ్రువము మొదలగు గ్రంథములకు కథానాయకులగుటతో నైనఁ దమకు తనివితీరలేదా?..... మీపాండిత్యమునకుఁ దోడు సభకూడ జేయవలయునా..... సీ. అగ్రహారతిర్రి తయాధిపుం డతఁడు వారక దేవిరించు యాచకులు మీరు..... సీ.అల్లి

క. ఆయీ వ్రాఁతలఁ గన్గొని, రోయుచు నొక వృద్ధసుకవి రూక్షేక్షణుఁడై
'సీ' యనియంతటవిడువక, ధీయుతుఁ * డెటువాఁడొనొకొ! తెలియఁదెఁబననీ!

చిల్లిగ నాల్గు కల్ల లల్లి లిఖించి కడిమి జూపెడు దివాకర్ల భట్టు, వెట్టిభంగిని తోఁక మొఱి వ్రాతలు వ్రాసి వేరుగాంచెడు చెళ్లపిళ్లభట్టు...
(ఇట్టివాఁతలకు మితియేలేదు)

షరా:— ఆయీవ్రాతలు, గొందఅవ్రాళ్ళుగల చేటభారతపు వ్యాసముల మండి స్టాలీపులాక న్యాయమున నెత్తిచూపఁబడియె, విస్తర మాయీదర్బారు పత్రికలయందే చూడఁదగు. ఏతిట్లుతిట్టినను శిరసావహించి "దర్బారు" ప్రకటించుచున్న దనుటకు విస్తరించి యుదాహరణము లవసరములేదు. జగమే సాక్ష్యమీఁగలదు. విస్తరించి యుదాహరింపఁ బూనుదుమేని దర్బారు సంచికలలో మూడువంతు లుదాహరింపవలసియుండును. అట్లు చేసినచో గబ్బము విస్తరిల్లుటయే కాక తిట్లమయము కావలసివచ్చును. పాఠ్యము లింతటితోడనే తృప్తినందుదురు గాక.

(* 1912 సం॥ డిశంబరు అభినవసరస్వతినుండి)

ఈక్రిందఁ బ్రకటింపఁబోవు పద్యములను బ్రహ్మశ్రీ అమరవాది రామ కవిగారు మాకుఁ జాల దినములక్రిందట నంపిరి. ఇమ్మహామహుఁడు కడువృద్ధుఁడు. ఈయనఘునికవిత్వము వసుచరిత్రపాకము ననుసరించి యుండును. ఇప్పటి కాలమున నాంధ్రకవిత్వ మీకట్టుదిట్టముగాఁ జెప్పు మహాకవులు మాసీమయందే కాక యితరత్రగూడఁ గడు నరుదు. తిక్కనాదుల కాలమునుండి మాకొండవీటిసీమ మహాకవులకు నివాసమై యశమునందుటయు నేటి కట్టిసీమను సుకవులు తండోపతండముగా బయలువెడలి సుకవిసంరక్షణకుఁగా సుకవినందన మొనర్చుచుఁ గడునజ్ఞానులై వర్తించుచుండుటకుఁ గొంకి దీనికలన మీము కెల్ల నప్రతిష్ఠ వచ్చునని తలంచి యీవృద్ధమహాకవి యీపద్యములు వ్రాసి పంపిన ట్లూహింపనయ్యెడిని—

శ్రీ మేధాదక్షిణామూర్తయే నమః

క. అలమేలు మంగలాభా ప్తివర్తిలు నొక్కఁ డలమేలు మంగలాభాధ్యులొకరు
విబుధసపర్య శోభిలుచుండు నొక్కండు విబుధసపర్య శోభిలుదు రొకరు
శ్రీమత్కళావృద్ధిజీవనుం డొక్కండు శ్రీమత్కళావృద్ధి జీవు లొకరు
రాజితాహీనగోత్రస్థితుం డొక్కండు రాజితాహీనగోత్రస్థ లొకరు

తే. గీ. నామమాత్రానఁ గాక గుణకర్మమున
సములు తిర్పతి వెంకటేశ్వరున కట్టి

క. ఈయమరవాది వంశజుఁ, డీయనఘుం డీమహాకవీశ్వరుఁ డకటా!
రోయునె రామసుకవి యొరు, లే యవివేకమును జూపరేని భవానీ!

సరసతిరుపతి వేంకటేశ్వరులఁ దెగడు
వారు విబుధాపకారులు గారె తలఁప.

సీ. గద్వాలనృపతి రంగ ద్వాలఖిల్యాభమతు లంచు విత్తసమ్మతులఁ జేసె
నాత్మకూరున మదంబాత్మ కూర ఘటిల్లె రోహణోపమగజారోహణంబు
వేంకటగిరిరాజు వేంకటగిరిడూప ఫణితుల్యులని ధనార్పణమొనర్చె
విజయనగరి, వాద విజయనగరిపుదేశికు లంచు రాజకాశికులు మెచ్చి
తే. గీ. రందు నిందన నేటికి? నఖిలలోక
మస్తకన్యస్తకీర్తి పరిశస్తులగుచు
వఱలు తిరుపతి వేంకటేశ్వరసుకవుల
నీర్ష్య రిపు లేవగించిన నేమి తఱుఁగు.

సీ. కావింతు రెవ్వారి గాథోత్సవుల సుధీదుర్లభబహుపారితోషికముల
భావింతు రెవ్వారిఁ బరిచితగ్రింథశబ్దపరిష్క్రియార్థవైదగ్ధ్యసరణి
సేవింతు రెవ్వారిఁ గోవిదపారిప్యతధ్వాస్వద్గుణాంశముల్ పట్టువడఁగ
రావింతు రెవ్వారిఁ బ్రాజ్ఞగోష్ఠి చర్చికల కగ్రిగణ్యులఁ గావరించి
తే. గీ. సకలదిగ్దేశధీరరాజన్య లట్టి
సరస తిరుపతి వేంకటేశ్వర సుకవుల
ఖలు లసూయాపిశాచసంగ్రస్తు లగుచుఁ
బదఱుటయు వారలకు నొక్కప్రాభవంబె!

సీ. ఆత్మయశోవర్ధనాసక్తియే కాని పరకీర్తికి నసహ్యపడుట లేదు
వైదర్భరీతిఁగావ్యము లల్లుటయె కాని పటిమకై గౌడిఁ జూపుటయు లేదు
పరకావ్యముల గుణస్ఫురణ మెన్నఁటెకాని తప్పు లన్వేషించు తలఁపు లేదు
పామరునైన సంభావించుటయె కాని యొగి గర్వమతిఁ జూడకుంట లేదు
తే. గీ. కలరె యిటువంటి బుధులని కవులు మెచ్చ
వఱలు తిరుపతి వేంకటేశ్వరుల నీర్ష్య
నింద సల్పిన వాండ్రికే నిందగాక
వారి కీర్తికి సుంత లోపంబు గలదె.

సీ. కోవిదామోదంబుఁ గుమతిదుర్వాదంబుఁ బూన్పరే మాన్పరే భూరిసభల
సంస్థానములయందు సరసాసనములందుఁ బఱపరే నెఱపరే పద్యబహుత
చటులశబ్దపథంబు శతవధానవిధంబుఁ బాపరే చూపరే స్వకవనముల
సాహిత్యజననముల్ సాహిత్యకవనముల్ చేర్పరే నేర్పరే శిష్యతతికిఁ

కే. "వెంకన్న"* యనిప్రాసివెక్కిరించితి బాగుగానంచునొక్కండు మేనుమఱచు
"వెంకటే" సని ప్రాసి జంకు నాకేమని యొక్కండు సంతోసమొందుచుండు
"వెంకప్ప" యని ప్రాసి వేఱొకం డాత్మలో నానందపారవశ్యమును జెందు
"వెంకం"డనుచు ప్రాసియించుకేమికావలె ననుచుమఱొక్కండు గను ముదంబు

గీ. అరి యొకఁడు "వెట్టివెంకటాయ" యని ప్రాసి
పరమసంతోషవారధిఁ దిరుగులాడు
నేమనఁగవచ్చుఁ గొపర్ంబు నోమఁదలఁచి
పడెడి పాటులు తత్ప్రతిపాతు లకట !

గీ. దాదృశోదారశీలసందర్భులగుచు
పఱులు తిరుపతివేంకటేశ్వరసుకవుల
నీర్ష్య నిందింప వారల కేమికొఱఁత?
కొఱఁతఁ బఱికినవారికే కొఱఁతగాక.

కే. ఆరూఢ సాహితీవ్యాకరణభ్రాజదతికళ్యఫులయం దవతరించి
చర్చితార్యసభాప్రసంగవాక్ప్రౌఢిదంభాదితిస్తన్యపానాప్తిఁ బ్రబలి
పంస్కృతాంధ్రకవిత్వచాతురీకైతవచాలోపనయన సంస్కరణ మొంది
వరకావ్యమోదితనరపాలబహుమతివ్యాజనానాకళ లభ్యసించి

గీ. బహుళితశతావధానాదిపాటవాఖ్య
బలిసవనయుక్తిఁ బెరిఁగి విశ్వమయుఁడయ్యె
సరసతిరుపతివేంకటేశ్వరయశస్వి
విక్రముం డయారె ! వారి భావింప వశమె !

* (16 వ ఆగస్టు 1912 సం॥ దర్బారు పత్రిక నుండి)

..... ఓ ఏడుకొండలవాడా! ఓ తిరుపతి వెంకన్నా ! ఓ మహాప్రభో ! నీవు చాటుననుండి యమాయకులను ప్రేరేపించి వారిని యావహించి యపవాదముల వేల పలికించెదవు? నీవు వానికిని వీరికిని పూనుటకంటె ప్రత్యక్షమయి యేమి కావలెనో యేల కోరరాదు? వెయ్యి కొబ్బరికాయలు వడపప్ప పానకము చేసి నిన్ను శాంతిపరచెదము. మాయందు దయనుంచి నియోగి వైదికులకు వైషమ్యములను జంప వరమియ్యుము. అప్పుడు నీపేరు సార్థకమగును. కోపించి యపవాదములను వెల్లడించిన ఈ యిరువదవ శతాబ్దములో నమ్మువారెవరు? కావున శాంతింపుము. శాంతింపుము. 'నియోగి'

షరా:— ఇట్లు స్వయంకృతాపరాధమును మాపైఁబెట్టి ప్రాసినను, ఈ యున తిట్లుతిట్టని హేతువునఁ గడుయోగ్యుఁడనుకోవలసియున్నది. వెంకన్న, అనునదియే యొకతిట్టుగా నాయన తలఁచి యుండునుగాని మాకంతమాత్రమునఁ

ఈ. ఇంకొక డెవ్వరో తెలియ దేవపు "బండితపుంబ్రువంబు" నే
కొంకును లేక ప్రాసె మముఁ * గూర్చియె యంచును బత్రికాధిపుల్
జంకక తేల్చి, రయ్యదియు సత్యమె; బండయుఁ గూడ నట్లుగా
బొంకులుఁ దిట్లు ప్రాయఁ డని పూర్తిగఁ దోఁచెడి నంబ, శాంకరీ!

ఊ. ఆదుశ్చేష్టకు యోగ్యులెల్లరును 'నాహా' యంచు 'సీ' యంచు "నే
మీ! దౌష్ట్యార్య్య" మటంచు నొచ్చుకొనఁగా మిన్నంది "మేల్ మేల్ బళీ"
నాదంబుల్ పచరించుచుఁ 'గవిత' విన్నాణంబు చూపించె నౌఁ
గా! "దుత్తూ రది భంగులోఁ" గలియఁచో నాశ్చర్య మే ముండెడిఁ?

క. ఈపాటు లీయసత్యము
లీపోకడలెల్ల "నారికే మాసనముఁ
బ్రాపింప" మనుచు మాపైఁ
గోపించుటఁజేసి పుట్టి కోస కిట్లయ్యెఁ.

ఆ. వె. ఆసనమ్మ కొఱకు ననుఁగుం గవులు విద్దె
లభ్యసించు నొక యుపాయ మేది
యేని జూడవలయు నిస్సిరో ! యీతిట్టు
లేమిసేయు నింత యెఱుఁగ రంబ !

బోయిన దేదియులేదు. నిజమగు మా పేరదియే యగుటచే సంతసించుచున్నా
రము. ఈ కథను బెట్టినవారెవరో యీ కబ్బములోని పాఠ్యాంశాల లేఖలవలన
విస్పష్టపడును గాన నిఁక నేని యీయన నిజ మెఱిఁగి తన ప్రాఱొక్కు-ను జెల్లించి
కొనుఁగాక.

* (22 డిశంబరు 1911 సం॥ ఆంధ్రకేసరినుండి)

"రామేశ్వరీయము" అను పండిత బ్రువలక్షణము :— ఈ చిన్న పద్యగ్రంథము
రామేశ్వరకవి గారిచే రచియింపబడినది. వెల ఒక అణా. ఇది తిరుపతి
వేంకటేశ్వరులకును కొప్పరపు కవులకును జరుగుచున్న కలహము విషయమై
రచియింప బడినట్లు కనబడుచున్నది".....

షరా:— ఈ కేసరిపంక్తులవలన "పండితబ్రువము, అనునది ప్రకృతకల
హమునకు సంబంధించినదేయని తేలునుగదా ! ఇంతకుమున్ను దర్బారు పత్రిక
దానిని మానెత్తిని బెట్టినదనుట విస్పష్టము. మఱియు నీయంశమునే కవితా

శా. * మున్నే తెల్పితి మేల తిట్టెదరు మీమూర్ఖత్వముల్ సారెకున్
వన్నెల్ వాఱెడిఁ గాని దాన జనియింపఁగ బోదు లాభం బటం

పత్రిక కూడ తెల్పినది దానింగూర్చి గీరత పీఠిక చూడఁదగు, పండితబ్రువమును గూర్చి యెవరో పండితకవి యేవగించుచుఁ బద్యములు వ్రాసి పండితబ్రువ మను పుస్తకమునందే అంటించి పంపియున్నాఁడు. ఆపద్యము లీక్రింద నుదాహరింపఁ బడుచున్నవి.

మ॥ తమపాదమ్ములు పట్టి తొల్త దమనిందన్ బిమ్మటన్ జేయుమా, ర్గము గైకొన్నమహాత్ములల్లెై యిపు డీరక్షోగణంబెంచి...... నీచశ్లాఘ్య మిగి త్తమున్ భ్రిమదీరంగ లిఖించె దీనిఁ దమ రుగ్రప్రజ్ఞ వారింపరే. ఉ॥ ఊరును బేరు లేక గొబయొారఁ జరించెడి కొండబల్లి లీ, తీరున విఱ్ఱవీఁగుటకుఁ దేలెను గొం డబెఁమ్ము హేతువం, చేరు పెకల్పలేరనుచు నెంతురు కొండను కొండప్రక్క వా, రారయ మీరు కన్ దెఱచునంత షెడీలునఁ గొండఁ గూలదే. శా॥ నోటన్ గీటము లుప్పతిల్లునటు కన్నున్ మిన్నునుం గాన కే, చేటోమూఁడి పనాటుఁ డెవ్వఁడొకొ నించెం దిట్ల డచ్చీలు ది, వ్యాటోపస్ఫుర దాశుధారకవితాత్యా నంపసద్గ్రంథవా, ధ్గాటిన్ బాటిలు మిమ్ము నిందలదురాస్థన్ ముంచి తేల్చన్ వెసన్. శా॥ చెంపన్ గొట్టినయ ట్లసాధుతను బెంచెంగాదె యాకాశి యా, పెంపుం బెంపొనరించి కొన్నిట బుధప్రీతిన్ బొసంగించు ప, శ్యాంపుశ్యాం ప్రకటింపఁ గావలయుఁ గొండా! కూలు, బండా! పడున్, గంపన్ మేసెడి కొండబల్లి లకు వైక్లబ్యంబు గల్గుంజుఁడీ. ఆ॥ వె॥ కొండబలము బండకుండె దానిబలమ్ము, కొండబల్లియలకునుండె నార! బండ, కొండ, కొండబల్లియల్ కుయివెట్టఁ, జేయు బిగువు తమకె చెల్లియుండె॥

* (శాఖాభిమానప్రవర్తకులగు లౌకికశిరోమణుల కొకహెచ్చరిక.)

ఉ॥ తిట్టిన లాభమేమి! కసిదీఱఁగ వీలగునేని యెప్పుడో
కొట్టిన లాభమేమి! యది కోవిదమార్గము గాదు, మున్ను చే
పట్టితి రెట్టులో విలుగు బాడిత కొమ్మలు రెండు, వానిచే
నెట్టఁ దలంచినా ర్మము వినీతికిఁ దక్క భుజాబలమ్మునన్.

చ॥ పయినొక చింతకొమ్మ కెగఁ బ్రాకితి, రందలి పండ్లు పుల్లఁగా
నయి వెగటై యసహ్యమయి యందఱకున్ దలవంపునించె, నే
మియు నొనరింపలేక పయిమిక్కిలిమీఁదికి దూఁకుచుంటి, ర
య్యయొ! జగతీతలం బెఱుఁగదా! నగదా! పగదాఁగనేర్చునే!

చు, న్నానాఁటికి బుద్ధి గల్గెడి నటంచుఁ మేము భావింప నే
మన్నఁ లే దభివృద్ధి చెంది నకటా ! మాంద్యంబు సాంద్రంబుగఁ.

శా. మేమే కా దిటు లెంతమందియొ, సదా మిన్నంది దూషింప ను
ద్దామల్ వీరిని మందలించి లెవరిఁ దా మింత లెక్కింప కే
మేమో తిట్టుచు వ్రాయుచుందు రకటా ! యీ పేని యవ్వారికిఁ
ధీమత్వంబు నొసంగు మంబ ! యటుపై ధీజాడ్యముల్ వోయెడిఁ. 318

శా. చల్లా పిచ్చయశాస్త్రి నీతి గఱఁపెఁ జాజ్వల్యమానప్రభా
కల్లోలాకులమైన పద్యతతితో గాథాగ్రహోదగ్రుఁడై

ఉ॥ రాజును బట్టుకొన్న పయిరాష్ట్రిజనుల్ చెలరేఁగితిట్టు నా
యోజను మాయొనర్చు పనులున్నవి శాఖకుఁ గీర్తిదెచ్చు టీ
యీజతనంబులం గలుగునే ! పయి పెచ్చపకీర్తిఁ దక్క నా
హా ! జగమెల్ల గ్రుడ్డిదనియా ? సకలమ్మ్రానకుం దెగించుటల్.

(విస్తరము "పథ్యం పుథ్యం" లో చూడుడు)

తిరుపతి వేంకటేశ్వర స్తవము

(1912 వ సం॥ సెప్టెంబరు 9వ సంచిక అభినవసరస్వతినుండి.)

శా॥ "వెంకన్నా !" యనునంత లోటగునె నీవిఖ్యాతి విద్వచ్చమూ
సంకాశస్ఫుటవైదుషీభరితవాచాచాతురీశ్రీనిరా
తంకప్రోత్థమహాఘసంఘటితపద్యజ్యాలసద్ఘంటికా
టంకారమ్ముల నాలకించి చనుబండల్ వేంకటేశప్రభూ!

మ॥ తలలన్వాంచి కరమ్ముల న్మొగిచి పాదద్వంద్వముం బట్టి త
ప్పుల సైరింపుఁడు మీకు దాసులముగామో యంచుఁ గాల్చెప్పు ద
బ్బలకాసించెడి వారిఁ జూడకయె గప్పాల్గొట్టి ని"న్నేడుకొం
డలవాఁడా !" యన నీ యుశోరమకు లోటా ? వేంకటేశప్రభూ !

శా॥ అంకేల్వేసిన లాభమా ? మిగుల బారల్సాచినఁ లాభమా
బింకాల్గొట్టిన లాభమా ? వెడనుడు ల్పేర్చిలంగనే లాభమా ?
జంకున్వీడి ముఖాముఖిఁ గనవలెఁ సామర్థ్య మామీఁదటం
జంకల్గొట్టవలెఁ 'బళీ !' యన బుధేశా ! వేంకటేశప్రభూ !

శా. జంకుల్గొల్గఁగ నొక్కవే, కడలినిచ్చల్ దాఁటుచో రెండువే
లంకంజేర్చిన మూఁడువేలని కపు ల్లంగూలముల్ ల్సాచి ని

పిల్లుల్ వోలెఁ దదీయథాటి కొకటన్ బెంపేది వాచాటకుల్
చల్లంగా నొదుగంగఁ జొచ్చిరి వచస్సారస్యంబు దూరంబుగన్..

శ్శంక న్మ్రొక్కెడి యాలువేలయిన నీసౌమ్యత్వముంజూపి వే
టెంకాయల బ్బలివెట్టువారలఁట వింటే! వేంకటేశ ప్రభూ!

శా॥ అంకమ్మన్భజియింతురో, యటులుగా కొండమంగొల్తురో
కంకాళింగనఁబోదురో, మఱియు మేఁక ల్మ్రింగుదేవర్లకుం
గైంకర్యమ్ములఁ జేతురో! హరిహరీ! కాకున్న లోకత్రయిం
బంకాఁజేసిన నీకెటుల్ శివములప్పా! వేంకటేశప్రభూ!

మ॥ ఎటనో మూలనుగూరుచుండి తనపే శేమూలనో దోపి ప
ట్పటఁ బండ్లూరక పిండిఁజేసికొని కంఠస్థాభిమానమ్ముతో
గుటకల్మ్రింగుచుఁ దొంటి వాగ్రితలకు సంకోచింపకే లేచి చ
ప్పటులంగొట్టఁగ నీకు లోటగునె యప్పా! వేంకటేశప్రభూ!

ఉ॥ ఏడనొ కొండనుంటివని యెంతురుగాదె కపీంద్రులెల్ల న
ట్టాడెడు కొండలన్ని తునియల్వొనరించు టెఱుంగరైరి మో
మోడి భజించువారలను బ్రోతువటందురు కాని నెత్తిబో
ర్చ్పాడఁగఁ గొట్టుచుందువని యూహ యొనర్పరు వేంకటేశ్వరా!

చ. తెలియఁగలారె యెల్లరును దిర్పతితో వసియించియున్ జగం
బులఁ గలజీవరాసులనుబొంది జగానిగలీను కీలుబొ
మ్మలవలె నాడఁజేతువని మాటికిమాటికి నోటితీటచే
గలబిలసేయుచున్ శివముగాఁ దలపోతురు వేంకటేశ్వరా!

మ. పెసలే చాకగనున్నవో! యకట యాబెల్లంబె బల్చాకయో
వెసఁ దమ్ముం గడతేర్చి యెల్లపుడు దోర్వీర్యంబు సంధించుచోఁ
బొసఁగం జాలినయంత నీకు వడపప్పున్ పానకాల్సేతురం
ట! సెబా సెంతటిమాట వింటిమయ కట్టా! వేంకటేశప్రభూ!

మ. కరముల్దొప్పలు సేతురంట! మదిలో గర్వంబు లేదంట! గు
ర్గురలేమూలమ లేనెలేవఁట! పరాకుల్ తెల్పువారంట! త్వ
చ్చరణాంభోరుహచంచరీకులఁట! మీసాత్త్వియ లేరంట! యా
వరముల్ కావలెనంట యేమనెదు? దేవా! వేంకటేశప్రభూ!

ఇట్లు, చల్లా పిచ్చయ్యశాస్త్రి.

క. * సుమనో2 వతంసకృతిక, ర్త మహాభాగుండు సుగుణరాశి యితఁడు స
ర్వము. నెఱిఁగి మందలించిన, క్రమ మంబరో! సర్వసుజనగణ్యమకాదే.

ఉ. వంగిపురాన్వవాయు నటువంటి మహాత్మని గూడ సుంత పే
ర్మిం గన రీప్రబుద్ధులు సమిద్ధపరాక్రము లంబరంపువీ
ధిం గడు దూఁకులాడుదురు తేఁకువ కొండొకయున్నఁ గాదె చె
ప్పం గలవారు చెప్పుటయు వారక వింటయు నోమహేశ్వరీ! 231

(* శ్రీమాన్ వంగిపురం కృష్ణమాచార్యులు. బి. యే. యల్. టి. గుంటూరు కాలేజీసహోపాధ్యాయ విరచిత "సుమనో2 వతంసము" నుండి.)

క. శ్రీనాథుం డిల సత్యము, నేనాఁడును బ్రోచుచుండ నింపుదలిర్పన్, ధీనిధి
సత్యవిమర్శన, చే నెగడుచు నుండుఁగాత శిక్షితమతియై॥.....చ॥.....గుం,
టురిపుర వాసులార! వెగటుం బడ కీసు వినుండు సాధు స, చ్చరణసరోజ
సేవనల సత్సుమనస్సులు కింకవీంద్ర సిం, ధురపృథుదేహనిస్సరదనూనమదా
వహృతి ప్రభూత సు, స్థిరనిరవద్యదిగ్వితతిదివ్యవిభూషణసద్యశస్సుఖర, త్తిరు
పతివేంకటేశ కవిధీరమృగేంద్రుల చెంతఁ జేరి సా, దరమతి విద్యనొంది కవి
తాపరికల్పనచాతురీ ధురం, ధరుఁడయి...వే, లురి శివరామశాస్త్రి బుధలోలు
పమానసపద్మఁ డట్టి గుం, టురిపురికాలేజీ కవివినోదనపూరుషసంఘమందు
దు, ష్కరనిజధీవిలాసకృతిచందము లెల్లను జూసి శారదా, పరమపవిత్ర విగ్ర
హవిభాసితకాంచనముద్రి నందుడుఁ, నరతతి మోదవర్ధనినాదసముచ్చయ
పూర్వకంబుగా, వరశకటాంతరంబున విభాసిలఁ గూరిమినుంచి యాబుధుఁ
బురి రమణీయవీథులను బొల్పుగ నుత్సవమొప్పఁ గాలెజీ, సరసకళార్థులెల్లను
ప్రసన్నముఖుల్ విహరింపఁజేసి చే, రిరి నిజమందిరాళి 'భళిరే' యని పెద్దలు
మెచ్చుచుండ; న, ద్దిర! మఱునాఁటి రాతిరి హృదిం బురికొల్ప కుతూహలంబు
మై, సరగునఁ బాకశాస్త్రివిదు సౌమ్యముఖాశ్వవరాధిరూఢు సుం, దరముగ
నూరఁదిప్పిరి వృథా వ్యయమెంతయొ చేసి కొంద ఱె, వ్వరో; సుమనశ్శ్రేవఃి
కుహరపాటనమూఁ గద దీని విన్న; న, వ్వరో బుధసంతతుల్, శ్రుతికిఁ బర్వ
మెకా యని మెత్తురొకొ! చే, సిరో లఘుతాలఘుత్వ పరిశీలన సన్మతు లిట్లు
లెప్పుడేఁ? సరసతఁ బాకముల్ నవరసంబుల నొప్పఁ గవీంద్రపాచకుల్
పరఁగఁ గృతుల్ రచింతు రని వారల సామ్యము చాటియుంద్రొ! యే కరణి
నలంకృతుల్ గుణనికాయము శ్రావ్యమనోహరధ్వనుల్, విరివిగఁ గల్గియుండి
కవిబృందమనోహరయై చెలంగు నా, వరకవితాతనూజఁ గను భాగ్యము పాచ

శా. కార్యాకార్యవిదుండు సూనృతవచఃకైవల్యపాథోధిసం
సార్యగ్రేసరుఁ డాంధ్రభారాణముఖభాషాశేషుఁ డీకృష్ణమా
చార్యుం డూరక పొత్త మొండు విరచించఁ దీరి కూర్చుండెనే
ఆర్యుం డెన్నఁటికిఁ సహింపఁడుకదా ! అన్యాయథన్యాత్ములఁ.

కుఁ డంద నేర్చు? ని, ట్లరయక లోకగర్హ్యాకృతి హర్షముతోఁ దిలకింప
న్యాయమా?, అరుదగు శేముషీమహిమ కక్కజమందుచు విద్వదర్హా స, త్కఁర
ణము నేయ దోషమె? బుధప్రవరాళినికారసక్తులఁ, విరసమనస్కులఁ గురు
వివేకరమాధ్యులు "కూడ విట్టి తుం, టరిపను లంచు గొబ్బున జనంబులు మెచ్చ
నివారణంబు సా, కిరులయి చేయకుండ రది కేళి విలాసముగాఁ దలంచి.....
విమర్శనేయుచో నొరులని యస్మదీయులని యొప్పనిభేదము లెన్ను బుద్ధి స,
త్వరమయి న్యాయవృక్షటిమ వాయుచు స్వీయజనాళికృత్య మం, దరసియుఁ
గాన దొక్కనెర్పైనను; జూపిన ధర్మ మంచనుఁ, బరకృతియం దనేక
గుణవారము దోషవితాన మంచొగిఁ, దురుసుఁదనంబుతోఁ బలికి దోసపు
లేశము గొప్పఁజేయు; నీ, పురి విపరీతవార్త వినఁబోలును; దాన నెటింగి
మద్వచ, స్సరసత సద్విమర్శనము సల్పును మిత్రిమ! అద్ది యేది యం, చరయ
నియోగివైదికుల కక్కట! పోరు సముద్భవిల్ల నొండొరులు ప్రభిన్నమార్గ
లయి యొప్పగఁగూడరు వైదికక్రియా, చరణము నందు; వాక్కలహాచండత
ద్వేషము పెద్దసేయ సా, గిరఁట; నియోగి యాశుకవికిం దగు కారణ మేమి
లేకయే, పరు లవధానులిద్దఱు సభఁ దమ నైపుణి చూపుచుండ, నా, సరసన
పీఠముంచి రది 'సత్సభ గూడను గూడ' దంచు ను, ద్ధుర కలహాంబు హెచ్చి
డు "వధూవరులెక్కఁగఁ బల్లకీని నె, వ్వ రితరు లెక్కఁగోర" రనిపల్కెడి
నిద్దటిలోన నొక్కఁ డం, దఱు వినుచుండ; నైనను వృథాగఁ దదాసనచర్చ
మానకుం, డిరి; మది నొవ్వఁగా నతఁ డనెఁ "దన చెంగటఁ బీఠమందు నె,
వ్వరునునఁ గూరుచుండఁ దగు పండితుఁ డయ్యెడి నీతఁ"డంచుఁ దీ, వరపడి;
యంతనంత ఋతిపాటనకారివచోహతాత్ములై, యశిరనంగఁ గొందఱు రయంబున నాశుకవీంద్రుతోడఁ జే, రిరి గృహముల్; నిజాతిశయరీతుల నాశుకవీంద్రుఁ డంత రా, తిరి ప్రకటించెఁ బత్రికలఁ దేఁకువ నాఁడెఁ దెలుంగుమాస మి, ర్వ్వురు నిలుపుండటంచు, నెగఁబోసిరి లేఖలపైని లేఖలఁ; బురజను లెల్ల రుండఁగ నమోఘ

ఉ. ఈయనఘుక వచించుపయి నింకొకనిక వచియింతు రప్పురిక
ధీయెడ యోగ్యతాగరిమఁ దేఁకువ లోఁకువగాని శక్తి; గాం
గేయునికేని లోపము లగింపఁగఁగొండొక వచ్చు, నీయుపా
ధ్యాయునికిక బి. యే. ఎలిటి. కంబరో! లేదు కళంక మెయ్యెడక.

విదగ్ధవచశ్శారుచ్చలక, మరలఁగఁజేయువానివలె మాటలుసెప్పి యథార్థవాది మ,
త్సరమును బెంచె;నిట్టి కవిసంగర మాఁపఁగ నెంతవాఁడేక, దరమ! వివేకవం
తులు వితాకువడం గడు వృద్ధియయ్యె...స్థిరగురుపక్షపాతమొ విశేషవిరోధమొ
కల్గియున్న హ్మ, త్సరసిజ మెట్లు కల్మషదశం గనఁగల్గు నిజానిజంబులక...సర
సతమీఱు కృష్ణఘనుసన్నిధినిం గవిహంస లొప్పి సు, స్థిరయశ మందుచుం బడ
గతిక భళి చూపిరి" యంచుఁ గొంద ఱం, దురు; "నిజ మిట్టు లుండునె?
వినోదపదం బని హంసలెన్నఁడేక, సరసత మీఱు కృష్ణఘనుసన్నిధి సంస్కృత
పాదనృత్యచా, తురి నెటు చూపు? ..... పూర్వమందె త, ద్విరచితమైన
వర్ణన లతిత్వరఁ బాడి" రటంచుఁ గొంద ఱం, దురు; 'నలుదిక్కులక వెలయు
దొడ్డయశస్సు గణించు ధీప్రభక, వఱలు శతావభానులఁట బాపురె యంచు
జగంబు మెచ్చఁ జూ, పిరి తమనేర్పు వీనులకు విందుగ' నన్న యథార్థవాది బా,
గరయక దోషతండమునె యల్లనఁ జూపును, సత్యవాది మా, యురె! గుణ
మెంచ కెంతయు మహోగ్రతతో శివరామపండితుక, ద్వరపడి దూఱి సాహా
సము తద్దయుఁజేకొని మాటకారియై, "గురులు సహాయులౌచుఁ దన కొంకును
మాన్పెడి భారమూన దు, స్తర మగు ప్రశ్నలన్నియు నెనక సభపెద్ద నిరాక
రింపఁ డెం, పరియయి సల్పుఁ జక్కఁగ నవారణలీల శతావధాన" మం, చొరు
లు నగంగ జాటెడి నయోగ్యపు దబ్బఱ లెన్నో!.....శతావ
ధానిధీవరకృతి వర్ణనీయ మని పండితు లిల్లన సత్యవాది, సాకిరియయి కాదటంచు
బుధఖేదము వర్ధిలఁ జేసె..... అరయుచు దీని దుష్ఫలములాఁపఁగఁ గొందఱు
సంధిసేయఁగో,రిరి యెటులైన బండితవరేణ్యుల మాటలఁ ద్రిప్పలేమి వా, రెటిఁగి
కృతార్థతం గనక యిమ్మాల నుండిరి.....రసములొల్కుఁ జిల్కయుననంతర
మిట్లని పాడె; "నక్కటా!, వెఱి పొకయింత లేకకడుఁ బిన్నతనంబునఁ గొంద
ఱర్భకుల్, పఱచిన పాచకోత్సవ మపారముదావహమంచు, మన్మనో, హరగుణ
శాలులై నిరత మార్య విధేయత నొప్పుబాలు రుం, డిరి యని విన్న మద్ధృదయ
నీరజ మట్టె విచారమగ్నమై, విరిసెను. సాధుమార్గమును వీడిన వీరలతోఁ బ్రసం
గ, మెట్తెఱఁగునఁ జేయఁ దన్మతులు తిన్నని పద్ధతి నుండునోకదా!.....ఎఱుక

ఉ. బోలెఁడు ఖర్చు పెట్టి యిటు పొత్తము వ్రాయుట కేమి హేతు? వీ
కాలమునందునుం గలరుగా! గుణగణ్యులు, వారి మెచ్చి దు
శ్శీలుఁడతోఁ బ్రసంగములు చేసి గణించినపాతకంబు ని
ర్మూలము చేసి మోదమున మఁన్ననకే యనుకొమ్మ్ర శాంకరీ! 33

తే. గీ ఇట్లు మా పేరులను బెట్టి యేరిదెంత
తప్పొ వాగ్విసరి కొందఱు తఱ్ఱు లంబ!
మఱియుఁ గొందఱు మహితులో, మమ్మఁ బేరు
పెట్ట కేదియొ వ్రాసి రెట్టెట్టొ బిట్టు.

జనింప బాలురకు నెట్టలనైన హితంబు సెప్పఁగా, గురులకు ధర్మ మంచు బలు కూరిమితో వచియింతు నిట్లు.....యే, మరయుచు వంటవానిఁ బరిహాసక్రతి ప్రవణాత్మ సంగతిఁ, బురి నలువీధులం దమిత మోదము తోఁ గడుఁదిగిప్పి సూరి సత్కరణము గేలిచేసితిరి, తప్పని మీమదిఁ దోఁచకున్నె? మా, యురె! బుధ మాన్యపూరుషమహోత్సవదర్శన మేవగింతొగ్గి?.....వైదికార్భకులు, కట్ట! నియోగిగృహాళిచెంత న, ల్లరి గడునేసి రంచు నుడులఁ వినయయ్యెడి నెల్లవీధు లఁ!, హరి! శివరామనుత్సవమునందున నాబుధుకీర్తనంబు న, ల్లరియొకొ! యేమి చెప్ప! కనులం గన కల్ల పురాభిమాని ది, ట్టరిశ్రిన మొప్పఁ జూచెఁ గట.....
నిరుపమ శేషుషీమహిమనిష్ఠ మెయిఁ మన సంస్కృతాంధ్రవా, గ్గరిమను బెంచు నార్యుల నికారము న్యాయ్యమె? చక్కఁజూడుఁడీ, అరసి మహాద్భతోరుగుణ మార్యులు మెత్తురు గాన, మీమతుల్ నిరసనసేయ కెప్పుడు గుణి పరిణుతిం జెలు వొందనిండు భీ, తిరహితమార్గులౌచుఁ గుమతివ్యతిషంగము సల్పకుండుఁడీ; ప్రర బుధ వాగ్వివాదముల పొంతకుఁ జేరుట మానుఁడింక!, స, ద్వరమతి దూయమాన యగుఁ దప్పుడు చేష్టలు మీ రొనర్ప.....భాస్కరుఁ గని మిత్రుఁ డంచు నల కంజము హాసమునేయు, వానినే, యరియని కల్వపూ వెదను హత్తినభీతిఁ గనంగ లేక లో, నెరియుచు వాడుచుండు.....మధురగీరతు లీకథ సత్కరింతు రం, చెఱుగుచు సత్కవీంద్రులకు, నింతటితో విరమింతుఁగాక యీ, వర "సుమనోవ తంస" సుఖవాసనపూతదిగంత కీర్తి, ని, ద్ధరఁ గుజనుల్ హసింతు రది తప్పదు పద్మజసృష్టిలోనఁ; గొ, ప్పరపుఁ గవీంద్రులిర్వి శ్రుతిపర్వద వాఙ్మధురాశు ధారలఁ, విరివిగఁ జల్లి యర్థమధుభృత్కృతకల్పన ఖ్యాతిగాంతు; వే, లురి శివరామశాస్త్రి భువిలోపల మేటి శతావధానియై, సురుచిర మానసోద్గతవిశుద్ధ రసాశ్రయకల్పనా సుమో, త్కరకృతకావ్యమాలిక, లఖండముగా రచియించి మించి సు, స్థిరయశమంది లోకవినుతిం గని భాసిలుచుండుఁగాక; ఆతిరుపతి

ఈ. (1) ఆశువు పేరుపెట్టి యొక రట్టులె బిట్టుగ గుట్టుతోడ (2) న
త్యాశువు పేరుపెట్టి యొక, రన్య లొకానొకరో (3) శతావధా
నాశువు పేరుపెట్టియును నాత్మకుఁ దోఁచిన రీతి బ్రాసి రో
యీశకుటించినీ! కలహ మేర్పడు హేతువుచేత స్వేచ్ఛగఁ.

వేంకటేశకవిధీమణిసత్కృతుల న్వేలింగి క, ప్పగపుఁ జవుల్ చెలంగమునుపుఁ
బలె మోదము వృద్ధిఁ జేయుఁ; దత్తిరుపతివేంకటేశవినుతిం జెలువారుచు నెల్ల
వేళ, ష్మాం, తరగతసృష్టవ స్త్వచిరతాకరణపర్వణోరుకాలభీ, కరపరిపంథి
దుష్కృతినికర్తనదక్షము కావ్యసద్యశ, స్సురపృథివీతలంబున జనోపకృతిఁ
జెలుగొంది మించుతఁ.

(1912 సం॥ ఆగస్టు మానవసేవ పత్రికనుండి)

(1)...ఈ. ఆశుకవిత్వ మన్న నిపు డందఱికుం బరిహాసపాత్రమై, వేశలభావ
శూన్యమయి వృత్తుల కామడదూరమై గ్రహా, వేశము రీతిఁ బట్టి పలవింపఁగఁ
జేయుచుఁ గొందఱఁ వృథా దేశము లెల్లఁ ద్రిప్పెడు క్షితిఁ నిరపత్రపవృత్తి
నకట్టా!॥ గీ॥ యతులు గనిపెట్టిచూడ దుర్గతుల నొందెఁ, బ్రాసములు చూడఁ
జూడ సన్యాసులయ్యె, ధర్మ ధర్మ్మవిభేదంబు దగ్ధ మయ్యె, నౌర! నీ కెట్టి గతి
పట్టె నాశుధార!॥ గీ॥ పదపటుత్వమ్మ్మ నీకడఁ బనికిరాదు, సరసవాక్యమ్మ్మ నా
నీకు విరసమగును, రస మనెడిపల్కఁ విన్న నీరసము గల్గు, నౌర! నీ కెట్టి గతి
పట్టె నాశుధార!॥ గీ॥ పద్యమని చెప్పటకు నిన్ను వలను పడదు, గద్య మని
చెప్పటకుఁగూడఁ గానరాదు, చరణములు లేమి సరసమా సరణి లేమి, నౌర!
నీ కెట్టి గతి పట్టె నాశుధార॥ గీ॥ పుల్లియాకులు గాని చీపురులు గాని, చెప్ప
రా నట్టి యది గాని, నీ! యి దేమి, కాలమహిమమ్మో! నీకు లక్ష్యమ్మ్మ
లయ్యె! నౌర! నీ కెట్టి గతి పట్టె నాశుధార!॥...ఈ॥ ఎవ్వనిఁ బల్కరించిన
"ని దేమి కవిత్వము? మూల నుండు మా యవ్వ వచింపలేదె? రసమా? పద
సౌష్ఠవమా? మృదుత్వమా?, నవ్వనివార లుండురె వినంగనె దీని? నిఁ కిట్టి యాశు
వుఁ, బ్రువ్వ వచించి పామరులమోర్ల గడించుఁడు ద్రవ్య" మం చనుఁ॥
గీ॥ రసము పాండితియుఁ బదమార్దవము భావ, హావహేలలు భాసిలునట్టి కయితఁ,
జెప్పు సత్కవు లిట్టినిం జేర నీరు, హా! యిఁ కేఁటికి నీబ్రదు కాశుధార!॥
మ॥ అవధానమ్మ్మల ధారణాపటిమ యత్యాశ్చర్య సంధాయకం, బవురీతిఁ బ్రక
టించి పండితులు వహ్వా! యంచు శ్లోకింప నుం, డపలేఁ లేనియెడఁ రస
మెమ్మెలుక గ్రంథమ్మ్మల్ రచింపఁ బలెన్, గవులావారికి రెండు పద్ధతుల
యిక్కాలమ్మునం దర్వామ్మల్. —శతావధాని, పిఱుపాటి చిదంబరశాస్త్రి.

తే॥గీ॥ ఎంతకాలమ్మునుండియో యింపు సరిగఁ
బనియొనర్చి మెప్పునుగన్న వారలుండ
వృథగ నస్మాదృశులఁ బట్టి విద్య నింద్య
మనెడివారల నేమన నగు మదంబ!

ఈ. కావున వారి వ్యాఁతలను గాదను వారమెకాని వారితో
నీవిషయమ్మునం గలియ; మెంతటి సత్కవులేని వారు స
ద్భావముగల్గి వ్యాజము లవమ్మును గల్పక విద్వదీడ్యమా
త్రోవను బోవుచో నెదియుఁ ద్రోయక కైకొనువార మే మెఱిఁగి.

(సర్వజ్ఞూన్య శతకము నుండి)

(2)సీ. అష్టభాషలకు వాగనుశాసనుండైన నన్నయ్యకవి పెంచినాఁడు మున్ను
ప్రేమానుబంధంబుతో ముద్దుముచ్చటల్ తిక్కన్నకవి మున్ను దీర్చినాఁడు
పరువుగాఁ బల్లకీపై సర్వదేశముల్ శ్రీనాథకవి మున్ను దిగ్గిపినాఁడు
లలితశయ్యారసాలంకారవస్తువుల్ పెద్దన్న మున్ను పంపించినాఁడు

గీ. నేమములు దాఁటనీకుండ నిలిపి నారు
సూరనాదులు తక్కిన ధీరులెల్ల
నేఁటి కేతెంచెఁ గవితకు మేటికీడు
సకలగీర్వాణజనమాన్య సర్వజ్ఞూన్య॥

సీ. అబల సుగాత్రి విద్యావతి గడు సౌకుమార్యంబుగల చాన మందగమన
బల్మిమై బరబరఁ బడలాగుచున్నారు వేగంబు ముఖ్యంబుగాఁగఁ గొంద
అత్యాశుకవు లక్కటా !దాన నెమ్మేని యంగకంబులు డస్సి నవసె మనము
సంధులు విజీగె విశ్రామంబు గఱపయ్యెఁ బదసౌష్ఠవంబెల్ల భగ్నమయ్యె

గీ. నీరసం బెక్కువయ్యెఁ గన్నీటఁ దడియుఁ
బైఁటకొంగునఁ బెనుధూళి వడఁదొడంగె
సుకవితాకన్య యాపద చూడుమయ్య
సకలగీర్వాణజనమాన్య సర్వజ్ఞూన్య.

సీ. అధమాశుకవన ముపాధిగాఁ గల్పించి కవుల జంగాలలోఁ గలిపినావు
పద్యాలు పాటగాఁ బాడించి కవుల బొబ్బిలిపాటగాండ్రిఁ గావించినావు
పరువైన యత్యాశు పదమున కర్థంబుఁ జెఱిచి చెండాలంబుఁ జేసినావు
కవు లను పేరఁ దత్కార్యంబు గావించి తోలుబొమ్మలఁ బాఱఁదోలినావు

తే. గీ. కవులనే కాని వారల కవితఁ గాని
తప్పులెన్నక యవ్వారిఁ దనుపు కల్ప
వృక్షములఁ గాని నిరసించు వెట్టివారి
నేము సుంతయు మెచ్చమం చెఱుఁగు మంబ!

ఉ. నన్నయ నాఁటనుండియు ఘనప్రతిభుల్ కడు గొప్పఁజేయఁ బే
రున్నతికెక్కి- నేఁటికెవరో మముబోఁటులు తత్త్వశూన్యతఁ
జిన్నతనంబు దేఁగ నది శ్రీ తొలగించునె సత్కవిత్వపుం
గన్నియ? కేటి కిట్టిగతిగా లిఖియింతురు కొంద అంబికా!

గీ. పండితులు మెచ్చు కవితానుభావమెల్ల
పామరులమెచ్చులకుఁ బాలుపఱచినాఁడ
వీవు దలఁచిన నేమి చేయింపలేవు
సకలగీర్వాణజనమాన్య సర్వశూన్య.

సీ. కవితారసంబు చాకలిచేతఁగూడ మెప్పించుకాలంబుఁ దెప్పించినావు
ఆశుకవిత్వార్థ మంబష్ఠుచేతఁ జెప్పించుకాలంబుఁ రప్పించినావు
కవిసింహబిరుదంబు కవిఖరులకును నర్పించుకాలంబుఁ గల్పించినావు
చిరతరంబగుకీర్తి సిగ్గులేమికి సమర్పించుకాలము నిరూపించినావు

గీ. నీళ్ళలో దూదిబుంగ మున్గింపఁగలవు
రాళ్లు దేలింపఁగలవు నీరంబులోన
నఘటనాఘటనాపటీయః ప్రభావ
సకలగీర్వాణజనమాన్య సర్వశూన్య.

సీ. బొబ్బిలికథ చెప్పి పొట్టలు పోషించుకొనెడు జంగాలతో నెనయువేష
ములఁ దాల్చి చెవులకు ములుగంపలంబోలెఁ బీడఁగొల్పెడునట్టి పాడుధార
నూఁతగాఁగొని తప్పులో యొప్పులో చెప్పి సిగ్గుసమూలంబు మిగ్గఁజేసి
దగ్గో, కవిత్వమో, తాత్కాలికంబగు సన్నిపాతంపుఁ బ్రసారమొక్కో

గీ. యనఁగఁ జూపట్టు కుకవిత నాత్మరోసి,
పైకి మన్నించునట్టి సుధీకులను సృ
జించితివి నీవకావె ప్రసిద్ధతేజ
సకలగీర్వాణజనమాన్య సర్వశూన్య.

సీ. చెన్నంగిసుద్దులు చెప్పలేరను నపవాదఁబాపితి కవీశ్వరులకిప్డు
గొల్లసుద్దులుచెప్పకోఁజాలరను దుర్యశంబుఁబాపితి కవీశ్వరులకిప్డు

ఉ. వీరల తోడనే యొకరి చేరిడి వ్రాసిన వారు గారు భా
షారుచిరాంగి కబ్బిడి దొసంగునకై వగఁజెందునట్టి సం
సారులు, పేరుపెట్టి మము సాఁకు నాఁబిఁ జేయ వ్రాయు ని
స్సారుల బుష్కవిత్వపుఁ బసందున కేమనుదాన వంబికా!

గీ. సారెదర్బారులోన వాచాటకులు దు
రీహతో వ్రాయువ్రాఁత లెన్నేని మున్ను
సంగ్రహంబుగ నించుఁ బ్రసంగవశతఁ
దెలిపితిమి వాని సారంబు దెలియు మింక.

తండనాల్పదముల యందంబు కవులకే దను నపర్తిష్ఠను నణఁచితిఫ్డు
ఆలగాపరులట్లు నార్తురే కవులను గొప్ప కొఱంతఁ బోఁగొట్టి తిపుడు

గీ. పచ్చికయితంబునకునైనఁ బతకములను
నూటపదియాఱు లిప్పించు మేటికాల
మేగుదేఁజేసితివి దయాసాగరాత్మ
సకలగీర్వాణజనమాన్య సర్వశూన్య.

సీ. బూతుకైతకు మహాదాతయౌనరపతి వేనూటపదియార్లు దాన మొసఁగు
టరయఁగా నదిచాతయద్భుతౌదార్యంబుఁ జాటునుగాని యాచచ్చుకైత
గౌరవంబునుజాట దారయమేఘుండు ఫుల్లాకుగుంటలు పూర్తిఁజేయ
జెఱువులకున్న యౌచిత్యంబు దానికి గల్గునే? సజ్జనగణ్యమగునె?

గీ. సహజపాండిత్యగౌరవస్ఫారదశకు
బహుమతులు లేక పోయినఁ బటిమచెడునె
పతకములచేతఁ జెందునే పటిమ కుకవి
సకలగీర్వాణజనమాన్య సర్వశూన్య.

(౩) అ వ ధా న ము లు

(కప్పగంతు శ్రీరామశాస్త్రిగారి వ్యాసమునుండి)

.....ఇంతలో నీభూరుహముల కొక యాతి బాధసంప్రాప్తమయ్యె, అయ్యది శతావధానాష్టావధానముల నహమహమికచే నొనరించుటయ. ఈయాతిబాధ యే దేశతాపాపనోదార్థ ముదయించిన వృక్షముల కాటంకము కాఁగలదని చెప్పవచ్చును,... ఓశతావధాన నిపుణులారా! ఆకుకవిసింహులారా! మీ ప్రబల ప్రయత్నము నంతయు దేశహితాచరణమునం దుపయోగింపుడు;... ధనవంతులగు భారతీయులారా! మీరును వృథాగా మీద్రవ్యమును వెచ్చఁ బెట్టక...ప్రతిష్ఠాపనల నభివృద్ధి పఱతురుగాక! (21 జూన్ 1912 సం॥ కృష్ణ)

ఉ. లోపల వీరు మాయెడల లోకముపాటిగఁ బ్రేమచూపు వా
రే పరమేశ్వరీ! * అదియు నించుక వీరలు తిట్టుపద్దెపుఁ
బాపము లందుఁ గన్పడెడు బాఖకుఁ గీర్తి ఘటింప నెంచి యే
పాపపుబ్రాఁత బ్రాసినను భక్తిబయల్పడ కెట్లు దాఁగెడిఁ.

ఉ. డాఁగదు మానసం బెటులు డాఁచినఁ బైకది వచ్చుచుండుఁ దా
లోఁగదు లోఁగఁజేసినను లోఁగఁగఁ జేయ యతించుమానవుం
డొగొనరించుపట్ల; నది యొండొక లోఁగినయట్లె యుండి పై
కేగుఁ గనుంగలేఁడ జనుఁ డిట్టి దురాగత మోమహేశ్వరీ!

చ. ఒగిఁ జదరంగపున్నడక లొక్కఁ బ్రతిటిఁ గ్రహియింపవచ్చు న
ప్పగిదిఁ దెలుంగునఁ యతియుఁ బ్రాసయుఁ గూర్చెడి నేర్పుగూడ రా
నగుఁ బ్రతిలోన; మీఁద నుభయంబును గష్టమె; కొంద అంతదఁ
బొక్కఁ గనక యాట యాడుదురు కైతయుఁ జెప్పదు రిచ్చ కచ్చుగఁ.

ఉ. ఈగతివారలే యిపు డనేకులు పద్దెము లల్లి మమ్ముఁ దా
మోసును బాగునుం గనక యూరక బాఖకుఁ గాఁగఁ దిట్టు ను
ద్యోగులు; చెట్టుగొట్టికొని యూరక నెత్తిని వైచుకోఁగ నే
యాగడమో పొనర్చు సుగుణాఢ్యులఁ బ్రోవఁగదమ్మ యీశ్వరీ!

(*దర్బారులోని విశ్వేశ్వరప్రశంసనుండి)

.....చ॥ తిరుపతి వేంకటేశ్వరు లుదీర్ణగుణాఢ్యులు సత్కవీశ్వరుల్। వరమతు
లార్యసంస్తుతు లవారితకావ్యకళావిలాసు, లే మెఱుగమె! వారి వారికళ లెల్లను
మొన్నటి దన్క నీపురిం, దఱుచుగఁ దాము నక్కటకటా! పలు మాఱును
సెన్న నేటికిఁ.

(దర్బారులోని బుధవిధేయుని పద్యములనుండి)

.....సీ॥ పరిబలగర్వాలభూపాల భర్మధరాధరమ్మున భూరిపర్జమ్ముగొనుటఁ
ఆత్మకూర్మాన్వయరాజ్యమదేభముల నెక్కి-వీథులలో విజ్ఞవీఁగిచనుట, గజపతి
క్ష్మాపాలనిజకరార్పితకాంచనాదులఁగొని చింతలేది చనుట, పోలవర క్షమాలో
లాభ్యుదయకీర్తికాంత మన్ననలనే గాంచిమనుట గీ॥ సరసకవిత్వసంధాన
చాతురీణ, ధీవిశేషపాణింధమ శ్రీవిలాస, గరిమ నని యెంచుచుంటి మక్కటఁ!
పురాణ, వాక్కలనఁగాని యన్యమ్ముపలనఁగాదు...

ఈ. వీరికి మమ్మఁ దిట్టెడి కవిత్వపుఁ బ్రాఁతయె విష్ణు నాథు పూ
జారచనంబు; మున్నెదియు శాంకరి ! పద్దెము ప్రాసి యుండ రీ
శూగులు; వీరిహేతువున సొంపు వహించెడుఁగాక శాఖ; నీ
కారుణికత్వముం గని సుఖంబు యశంబును వీరు గాంచుతక్.

ఈ. తిట్టికటంచుఁ గొందఱు మదిక్ దురపిల్లుదు రేము సంతసం
బుట్టిపడంగఁ బొంగితిమి యొండొక హేతువులేక యూరకే
తిట్టుట స్తోత్రమే యగు నుతించునుడుల్ వినుకన్నఁ బ్రాజ్ఞు లీ
తిట్టులె హాయిగా విని మదిక్ సుఖమందెద రో మహేశ్వరీ!

ఈ. బండతనం బటంచు నిది పండితు లాడెదరేమొ! "బండకుక్
బండకుఁ జెల్లు వాద" మని బండతనంబునుగూడ నేర్చి యె
వ్వండెటు తిట్టినక్ మరల వానిని దిట్టక వానితిట్లయం
దుండిన మంచినే గొనెద మోజగదంబ! ద్విరేఫముల్ బలెక్.

ఈ. అట్టి ద్విరేఫతాగరిమ యాత్మకు నీక్ష్ణఁజేసి పేరునం
బట్టియె దానికిం బలెనె వచ్చెను దిగ్పతివేంకటేశ్వరుల్
తిట్టులు లెక్క సేయరు సుధీమణు లీవును నుండ నూరకే
కట్టిఁడు లెంత వాగినను గాలికిఁ బోయెడిఁగా! మహేశ్వరీ!

క. ఎఱుఁగని మెఱఁకులతిట్లును
నెఱుఁగని యాశుకవనములు నెక్కటిగా రూ
పఱు గాలికిఁ బోయెడి యల
కొఱగాని పరాగ మట్ల కోవిదజననీ! 350

ఈ. కొప్పరపుంగవీశులు రగుల్కొను కోపము కల్మి మమ్మ నె
ల్లప్పుడుఁ దిట్టుచుండుటకు నంతగ నక్కజమందఁబోము * మ
మ్మెప్పుడొ యెవ్వరో కడఁగి యేమొ పరాభవ మాచరింప వీ
రప్పుడు కాచిపుచ్చిరట! అందుల కంబరొ! యక్కజంబగున్.

ఈ. కాఱుల్ వ్రాయుచు సోదరుల్ గడఁగి "నాల్కా తాటిపట్టా" యటం
చారంగా మును పాడిరాఁగద ! యవే యస్మాదృశుల్ పల్కఁ బో
ధీరుల్ మెచ్చరు దేవి! వీరెపుడు వర్ధిష్ణుల్ మఱి గాచి? రే
కారామార్యుఁడు చెప్పఁగావలయు, లోకంబెల్ల మెచ్చన్ వలెన్.

---

* (ఈ విషయమునకు 95 వ పుటలోని 23-24 పంక్తులు చూడుడు.)

క. ఏకా రామయ గా రది
సాకల్యముగా నెఱుంగు సాధ్యు లగుదురో
లేక మఱొక్కరు వలయునో
శ్రీకరు లలసోదరులు వచింపఁగ వలయున్.

ఆ. వె. 'ఏమిసాయ'మన్న 'నెదురుగా రాకుంటె
సాయ' మన్ననుడి పరిసక్తమయ్యె
కొంకు జంకు లేక కోఁతలు కోసెడి
ఘనులధాటి కడ్డు గలదె జనని!

క. వీరల కాశుకవిత్వపు
ధోరణితో పా టసత్యధోరణి దొరలున్
సార మసారమనక 'ద
ర్బా' రదిపరికటించు మందు పరికింప దహో!

మ. తన జన్మించిన దిందుకోసమని యేతప్పైన 'దర్బారు' గై
కొను నామాత్రిన లాభమే? కనినలోకుల్ మెత్తురో లేదో లోఁ
గనఁగావల్వదె? యేమి భాగ్యము వృథాగాఁ దప్పులన్ గుప్పు నం
తన, నానాఁటికిఁ బ్రొద్దు లోకమునకున్ దత్త్వంబు గన్పట్టదే.

మ. మఱి దర్బారది పుట్టకుండగనె తన్మార్గమ్ములున్ దాని సం
బరమున్ దాని జనించు హేతువును దత్త్వజ్ఞుల్ ‡ విచారించి పం
పిరి కైకొంటిమి దానిప్రాఁత లవి యెట్లే నస్మదుద్యద్యశ
స్ఫురణక్ హెచ్చొనరించు నిక్క-మని నమ్మక మామనం బంబికా!

గీ. కుకవుల హళాహళులులేక సుకవియశము
మిగులఁజెలువార దనికదా మేటిసుకవు

(‡ ఈ క్రింది పద్యము లొకానొకరు పంపిరి)

ళా. దర్బార్ ... తెగి... గాదే! భవ, న్నిర్బాధప్రథితావధాన కవితా
నిమ్న స్వభావాపగా, హిర్బుధన్యప్రభ సత్క-విపరిభుమనో హేలాలవాలోర్మికా
వార్బిందూత్క-రకర్చరద్యుతుల, వహ్వా! క్రిందుమీ దెంచదే॥ం॥క॥ ఉప్పాడ...
కొప్పరపుం..... చెప్పిన యొప్పని టప్పా, లొప్పం దర్బారునందు నూహిం
పొకో॥ఆ॥

* లంచు రది నిక్కమగునేని యంబ ! మాకుఁ
గరము నుపకారి 'దర్బారు' గాకపోదు.

క. తనవలెఁ దప్పుడుర్వాఁతల
కనుమోదింపదని "కవిత" యభినవపదపూ
ర్వ నకట ! సరస్వతిని గై
కొన, దీదర్బారు నెత్తికొని ముద్దాడుట. 260

గీ. ఎఱుఁగునో లేదో పాప! మిడ్డె ఱుఁగుఁ గాక
తనకు దర్బారె కాదు బాంధవ మొనర్ప
నల మనోరంజని యొకండు గలదు త్రితయ
†మెక్కటిగఁ జూచుచున్నారు యోగ్యతములు.

చ. వెనుకయు ముందునుం గనక వేఁటఱుర్వాతలు ర్వాసినంతనే
చనవు సుకీర్తి, లంతనె యశంబు గణింపరు మాయికుల్; నిజం
బును గనిపెట్టు నేర్పుగల బుద్ధిమదగ్రణు లక్కడక్కడెం
దును గలరంచు లోనెఱిఁగి ర్రోహులు వర్తిలు టొప్పు నీపయిఁ.

తే. గీ. అభినవసరస్వతీమణి యనృత మాడి
మమ్ము వినుతించు నఁట! యిట్టి మాట లకట!
మాకృతజ్ఞులు ర్వాసిరి,మఱియు మమ్ము
దూఱినంతన యశమది దొరకు నొక్కొ!

---

*సీ. 'ఏమహాత్ములు గల్గ భూమీశసభలలోఁ గవులకు బహుళవిఖ్యాతి గల్గె,
(భట్టుమూర్తి)

† ...ఆర్యా ! సందర్భాసందర్భములను సమయాసమయములను తెలియక విందయే ప్రధానముగానెంచి వాపోవు దర్బారు, కవిత, మనోరంజనీ, పత్రికలు మాడ మామనంబులకు నత్యంతకష్టముగానున్నది.....మీరు ఇట్టి తరుణములో ఆశ్రద్ధచేసినయెడల.....కొప్పర రామకృష్ణకవీశ్వరజయమను నామముతో గాని లేక యింకొక నామముతో గాని గ్రంథమొకటి మీతదనంతరము బయలు పడగలదు గావ తగుకీర్తిని పుట్టినవాదును పుట్టినట్లుగా చంపుటకు తగుపర్యత్న మూలలో యుండవలెను. .....

బెజవాడ

24-11-12

చిత్తగించవలెను

వేలమూరి గోపాలకృష్ణశ్యా.

క. తమగుట్టు గీరతము స
కిమముగఁ బైటఁ బడవేసెఁ గా! యీపొత్తం
బమలము "దర్బార్" వాిఁతల
శ్రమ మెల్లను బయటఁబెట్టి సంరక్షించుక.

తే. గీ. అభినవసరస్వతి * వచించునట్టి పలుకు
లే నిజంబులొ! సారెకు నెపుడు ననృత
మాడు దర్బారుకవితల యఱపులే ని
జంబులొ! యెఱుంగు నిటుపైనిజగము జనని!

తే. గీ. తగుదు నంచును 'గవిత' యే తలకుఁ బాయు
♦ దబ్బఱలనో లిఖించెడిఁ దగ్గ దకట!
మందలించిరి యెందఱోమహితు,లైన
నేమి, దానికి జనియింప దింకబుద్ధి.

---

*(1912 సం॥ మార్చి యేప్రిలు అభినవసరస్వతిలోని మిత్రవిజ్ఞప్తి నుండి.)

.....మిత్రులారా! మీవ్యాసములెన్ని చూచినను దిరుపతివెంకట కవులనిందతో నిండియున్నయవి.....మన బోటులు మహాకవుల కవిత్వమును విమర్శించుట కడు శోచనీయము. మనకు వారిపాదధూళి శిరమున ధరింపఁదగు యోగ్యతయేని లేదు.....తిరుపతి వేంకటేశ్వరులకీర్తి దిగంతవ్యాప్తమైనది.మన దేశమందుఁ బ్రతి పాండ్యునకును వారియందు గౌరవము విశేషించి కలదనుటకు వారికి జరిగిన సపర్యయే సాక్ష్యమిచ్చును.....కాస్త్రేతరవిషయమును మీరేమి వ్రాసినను దిరుపతివేంకటేశ్వరులు వ్రాయరు. ఈయంశము మీవ్యాసములు వారి వ్యాసములు చూచిన వారే యెఱుఁగుదురు.....ఈ సీమవారైనచోఁ దిరుపతి వేంకటేశ్వరులు మనకు జంకుదురేమోకాని యితర సీమవాసులు వారిని కాస్త్రవాదముచే జయింపవలసినదే కాని దూషించియు నేమో చేసియు మనము జయింపఁ గలమా?.....

♦(1912 సం॥ సెప్టెంబరు కవితలోని అట్టహాసము నుండి.)

..... అభినవసరస్వతి—(తొట్రుపాటుతో) తిరుపతివేంకటకవులే మాగొప్పవారు. (30-6-1912)దర్బారు—(చిఱునగవుతో) అవధానులెవ్వరును లేనితరుణమున శతావధానులమని నటించుటవలననో...యెట్లయిన నేమి, తి॥పెం॥ లకు గతకాలమునఁ గొంతవఱకు గౌరవ మున్నమాట సత్యమే. అభిన—(నివ్వెఱతో) నే నేమెఱుఁగుదును ?మాపట్టాభిరామాస్త్రిగారటు చెప్పినారు.

తే. గీ. తనదు డబ్బుఖ్రాఁతలు ఘనులు పూర్తి
గా నెఱింగిరి కావునఁ గష్టపడక
"కవిత" యిఁక నేని యసృతముల్ గట్టిపెట్టి
ద్రవ్యదాతకుఁ బేర్గార్వఁ దలఁచుఁగాత.

ఈ. పాఱేరి యోడిరంచు "దరబారున" సారెకు ఖ్రాయునంతనే
చేరదు మీకుఁ గీర్తి, యుల "శృంగపుభంగము" రామకృష్ణులఁ
ధీరులఁ జేయఁగాఁగలిగెనే! నిజముఁ గనిపెట్టు ధీరులు
న్నారుచుఁడీ! వృథాగఁ గవనం బసృతంబున నింపఁబోకుఁడీ!

తే. గీ. 'కవిత'వారి తోర్పవను బోవు కారణమునఁ
దాదృశంబగు ఘనతయే తవులు మీకు

దర్బారు—జోను. ఆయనతఱుచు 'వింతనార్త'యనియు 'మిత్ర విజ్ఞప్తి'యనియుఁ బేర్లతోఁ ది॥ వేం॥ కవులను బురస్కరించుకొని వార్తియుచుండును. అభినవ—(రోషముతో) వారి విషయమై యిట్టిమాటలు నీవనవలయుంగాని మఱెవ్వరు ననరు. దర్బారు—పోనీ! వారియందుఁ బ్రజకెట్టి యభిప్రాయమున్నదో దేశ మాత నడుగుదము. దేశ—ఎందుల కూరక కలహించెదరు. ఆవిషయమై కవియు రాజునగు మంత్రిప్రగడ భుజంగరావు బహద్దరువారి నిష్కృష్టాభిప్రాయ మొకటి చాలును, వినుడు. కృష్ణ—దర్బారీ! అభినవసరస్వతి మాటలకేమిలే, దాని కేదియైన వార్తిసియిత్తురని వారి నట్లూరక పొగడుచుండును.....

షరా:— ఈ 'కవిత' మాయశమును తగ్గించునూహతో నేయే ఖ్రాఁతలను ప్రమాణముగాఁ దన 'అట్టహాసములో' లిఖించెనో అందన్నియు మృతప్రాయము లను నంశము 45 వ పుటలోని ఇంగ్లీషుత్తరము మొదలు 48వ పుట తుట్టతుద వఱకును గల దిద్దుబాటు లోనగు భాగముచే విస్పష్టమగును. శ్రీ శ్రీ భుజంగరావు బహద్దరు వారి శాఖాభిమానపుఁ బ్రసంగము 58వ పుట మొదలు 68వ పుట వఱకును జదివికొన్నచోఁ బూర్తిగా ఖండితమనియుఁ, దానిపై వారు ప్రత్యుత్త రము నొసంగకుంటచే వారి యభిప్రాయము నిండెత్తి కొనుట మఱియు ననవసర మనియు అభినవసరస్వతిని కృష్ణపక్షపాతినిగాఁ బలికినట్లుఖ్రాసినఖ్రాఁత బొత్తి గాఁబనికిరాదనియు నందులకుఁ గవితలోని యీ బొంకు ప్రసంగమును జూచి యస త్యమును విస్పష్టముగా వెలువరించిన శ్రీ కృష్ణాపత్రికా సంపాదకులే పరమ ప్రమాణమనియు నెఱుఁగఁదగు వలసినచో నిందునుగూర్చి బ్ర॥ శ్రీ॥ ముట్నూరి కృష్ణారావు, కృష్ణాప్రస్ వారికి ఖ్రాసి తన సంశయమును గవిత తీర్చికొనఁదగు.

కొప్పరంపు సోదరులార ! తప్పుత్రోవ
లింక నేని మానుఁడు లిఖియింపకుండు.

తే. గీ ఆసనం బీయకున్నంత నంత శతృ
భావమేటికి ? మము * గర్దభములుగాఁగ
వ్రాయు మీబందుగుల వ్రాఁతవైఖరులను
గనియు మా సహాసనమునఁ గాంక్షచనునె.

చ. శివ ! శివ ! ♦ "పండితబ్రువుల" చెంతను "గాడ్దల" చెంత మీకు గా
రవ మిడునే సహాసనము ! ప్రాజ్ఞులు సర్వ మెఱింగి నాఁడు బాం
ధవు లెటు పట్టుపట్టిరో కదా యది యబ్బకపోవుటేసుఁడీ
శివకర మయ్యె మీఁకు గవిసింహులు ! సంతసమందుఁ డీపయిన్.

క విద్యావివాద మనునది
హృద్యం బనవద్య,మందు నెవ్వరు మను పీ
సద్యఃఫలముల నన్యతపు
గద్యమ్ముల నాడ, రడుగఁగాఁదగు బుధులన్.

క. తిట్టితిమి బాగుగా నని
యట్టే ముదంపడకుఁ డయ్యా! అతిట్టులె మీ
రెట్టిరో తెలుపునుఁడి యి
ట్టట్టనకుం డన్యతములకు నలవడకుఁ డిఁకన్.

క. ఉత్తరరంగమ్మున మీ
యుత్తరముల తత్తఱములు నొగి రాజీకై

---

* (పండిత బ్రువలక్షణమును బండతిట్ల పొత్తమునుండి.)

చ.....నా, సరసకు నీవు రాఁదగవు చాలును బొమ్మని కూయ నంతలో
నరుగునె తాను గాడిద నటించు నెరింగియె కూసెఁ గాని.....గాడిద చెంత
నిల్వ గేసరి కది పోలునే.....

♦ (పాటిబండ సూర్యనారాయణరావుగారి పండితలక్షణమునుండి.)

చ...నా, సరస నిలంగ నేరికిని శక్యము గా దనుచుం బ్రగల్భ వా, క్స్ఫర
ణి వచించుచుండుట ప్రశస్తతరం బనిపింపఁ జాలునే...మూర్ఖశేఖరుడు ...
ద్దాంభిక పండితబ్రువుల్ (1911 సం। అక్టోబరు 13 వ తేదీ కృష్ణాపత్రికనుండి)

యెత్తిన యెత్తులు యుష్మ
త్సత్తాసంపత్తియును బ్రసంగింపఁబడుఁ.

ఉ. వ్రాసినయింతలో ననృతవాక్కులు గల్గినఁ జూపుఁడీ! వృథా
యాసము తిట్టఁబోకుఁ, డిఁక నందఱకు న్నిజ మిద్ది తెల్పు మా
మీసము, మీదురోసమును మేలు గనుఁ, యశ మంద విద్దె ల
భ్యాసము సేయుఁ, డీనుడిని భావనసేయకుఁడన్యథా మదిఁ.

క. అంబా! యార్యుల లేఖలుఁ
మటి యనార్యవ్రాతముల్ వ్రాయు నం
శంబుల్ గొన్ని యిటఁ లిఖించితిమి, సత్సంఘంబు నీవుఁ
థ్థంబుంగూర్చి విచారణల్ సలుప నాధారంబుగా; నింకఁ బ
త్రింబుం దెచ్చి యొసంగువారల వికారంబుల్ వినంగాఁ దగుఁ.

ఉ. తెచ్చిరి పత్ర మట్టులు విధేయుల పోల్కి నటించుచుఁ; జనం
బచ్చట నెందఱో గలర యప్పుడు మా 'విజయంపు' నాటకం
బెచ్చుగ నామనుండె,నట నెట్టులొ పత్రము విన్చి మాకు వీ
రిచ్చటకుఁ గడంగి రది యేగతి సాగనిదయ్యె నయ్యెడఁ.

క. మొదటఁ మాకొసఁగిరి, యా
పదపడి యది వినికిసేయవలయు నటంచుఁ
బదిఁబది నడిగిరి, తిర్పతి
యదలింపఁగ యుక్తి లేక యరిగి రనదలై.

ఉ. కూసెను గుక్కుటంబు లొగిఁ గొక్కురుకోయని, కాకవుల్ రొదల్
సేసె దివాకరుండు దయచేసెడిఁగా! యని, ఘూకవుల్ మదిఁ
ద్రాసముతోడఁ గొండగుహ దాఁగఁ దొడంగెను,నాటకంబు ము
న్నే సరిగా ముగింపఁబడె,నిండ్లకు నేగితి మంత నంబికా!

గద్య

ఇది శ్రీ...తిరుపతి వెంకటేశ్వర రాశీకృతంబగు
'గుంటూరుసీమ' యందుఁ బత్రికా
కషాయాపరనామకమ్మును,
ఉపోద్ఘాతప్రాయమ్మును
నగు పూర్వరంగము.

తప్పొప్పుల పట్టిక.

పుట.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
13	7	దన్ప	దప్ప
22	26	మఆ	ఆ
25	1	రస్క	రసత్క
,,	12	యేమె	యేమొ
28	6	చొండు	చొండొ
40	14	లోఁతగి	లోఁతగ
45	14	ఛీ	చీ
50	18	యటా	టాయ
70	9	యిదా	యినదా
76	16	మాచర్ల	మోచర్ల
78	27	రంక	రంజ
86	24	శాగా	శాస్త్రిగా
113	21	దుక్కొ	దుర్కొ

గుం. పూ.

V

గుంటూరి సీమ

(క్రీ శ. ౧౮౦౦ ము)

క. ఆమెయి సాక్షా దశ్వా, త్థామక బురణించుతేజు దశదిశలలమం
గా మా శిష్యుం డల శివ, రామయ చనుదెంచె సభ కరం బలరారక.

ఉ ♦నచ్చి సభాంతమందుఁ దన వచ్చిన హేతువు, తాను విన్నయా
యచ్చెరువుక, సభాధిపతి యాజ్ఞను బొంది సభాసదుల్ "బలే!
నచ్చిన శిష్యుఁ డీతఁడె" యనక విన నింపగు కంఠమాధురిక
హెచ్చగు గానపుంబటిమ యేర్పడఁగాఁ జదివెన్ గ్రిమమ్మగక.

క. పదపడి సభ్యులు సారెకు, నెద శివరామకవి వాణి కెంతయు మెచ్చుల్
వొదలఁగఁ గరతాళంపు ని, నదములఁ జెలరేఁగఁ గ్రన్ననక సభముగిసెన్.

క. ఆమఱునాఁ డుదయము శివ, రామయ కొప్రంపుఁ గవిని "రారమ్మ సభా
సీమ" కని యుత్తరంబు, ద్దామత లిఖియింతు" ననుడుఁ దద్దయు నెమ్మిన్.

ఉ. వెంకటశాస్త్రి పల్కు— "నిది విన్న బుధుల్ మము నవ్వినట్లె ని
శ్శంకగ నిన్ను నవ్వుదురఁ శాస్త్రము నేర్చియు సాహితి న్నిరా
తంకతఁ బేర్చియున్ శతవధానివియై యసమాన కక్షగా
ఱంకెలు వైచెదే? "సభకు రం" డని కొప్రపువారిఁ బిల్చుచక.

ఉదయము-9-గంటలు.

♦పదపడి యంతకొక యరగంటకుమున్నే రైలుదిగి సభాభవనమునకుపచ్చి యున్నట్టియు తిరుపతి వెంకటేశ్వరుల శిష్యుఁ డైనట్టియు, చిరివాడ గ్రిమ కాపురస్థులు శ్రీ వేలూరి శివరామశాస్త్రిలవా రీకిర్రింది పద్యములఁ జదివిరి.

ఆ. వె. రాజుశ్రీ భుజంగరావు, చెల్పతిరావుఁ గూర్చి యిటులువార్రిసె
గుంటురిపురి, జరుగుచున్న వైరచర్యయందునఁ దిర్పతికవి, వెంకటకవి తెరువు
త పై॥1॥ చ॥ అనవిని యంత నామడలునామడలుం బడిపోయినట్లు వ, చ్చిన
నది మిథ్యయంచుఁ దెలిసెన్ గవితాసభ లేకపోయెఁగా, కనువుగ ధారణాబల
మునంచున నాశుకవిత్వ మందునన్ దనివిగఁ గొప్రిపుంగవుల దారులుతీరులు
చూచి తీరనే॥2॥ తే॥ గీ॥. కాశినాథ బుధేందుర్రిఁడు ఘనుఁడు శ్రీని, హాస
సూరియు నెందఱోపలఁతులైన, కవులుపీఁకనిమీసమ్ము కఱచిపట్టి పీఁకనున్నారె
కొప్రింపుఁ బిదపకవులు 3 తే. గీ. కలదునేత్రావధానంపుగరిమయొకఁడు. కలదు
గర్భావధానంపుగరిమయొకఁడు, కలదు హస్తావధానంపు గరిమయొకఁడు, వీని
నెఱుఁగని సూరులెందేని గలరె 4 ..."

———

క. †అసమానకక్షియని మము, రస దూఁబెడివారి యుత్తరము లివిగో! నీ
రస మీ కయ్యము మాకున్, బొసఁగెం దనయంతఁ బూర్వపుం గర్మమునన్.

చ. జ్వరితుఁడ నయ్యు సజ్జనులు సారెకు రమ్మని పిల్వ రానిచో
గరువముగాఁ దలంతు రని కస్తి గణింపక వచ్చినాఁడ ని
ష్ప్పరపునియోగివైదికులపా త్రిసుమంతయు నే నెఱుంగ దు
ర్భర మసమానకక్షు యిటు రాఁదగి యుండఁగ నెట్లెఱింగెదన్.

ఉ. ఐనను గాలుదర్వ్వుదొసఁ గాదెస నుండుటఁజేసి యంత మా
పై నెపముండ, దీ విపుడు పత్రిక నంపెదవేనిఁ బోరికిం
దా నయిపిల్చినట్ల యయి "తక్కుడ" సామెతగాఁ దనర్చు సీ!
మానఁగదయ్య యిట్టి యసమానపుఁగక్షకు దీక్ష యేటికిన్.

ఉ ఎప్పటికేని మాయెదుటనే పడఁగావలె వార, లప్పు డా
తప్పుడుకైతపద్ధతులు తజ్జులకున్ విశదంబు కావలెన్

---

1. †... యిదివరలో వున్నదే అసమానకక్ష అని అనుకుంటూ వున్న సంగతిలో పులిమీద పుట్రలాగున్న యిదివకటి వచ్చినది దీనిని గు॥ కొన్ని రోజులు వ్యర్థపుచ్చడమున్నూ శ్రమతీసుకోవడమున్నూ నాకు సుతరాం యిష్టంలేదు..."

ది 28-8-11 రా॥ వెంకటసూర్యారావు.

Masulipatam.

2 బ్రహ్మశ్రీ శతావధానులు తిరుపతి శాస్త్రులవారిసన్నిధికి, మీరు కృష్ణా రావుగారి పేరున వ్రాసిన జాబు చేరినది. మాయుభయుల నమస్కారములను అంగీకరింపవేడుచున్నాను. యథార్థవాదియొక్క వ్యాసము యథార్థముగనున్నను లేకున్నను దాని సత్యాసత్యములు మేము గ్రహింపజాలము.....మీకీ లేనిపోని కలహములలో జిక్కుకొని ఆరోగ్యమును బుద్ధిని చెడ గొట్టుకొనుట మా యభిప్రాయము కాదు. వారిని గెల్చినను మీకీర్తి హెచ్చునా? ఇదివఱకే నిఖ్యాతి జగద్విఖ్యాతమైనపుడు మీకీపోరాటము లెందుకు? వారు కుర్చీమీద గూరుచుండిన మనకేమి? ఇంటి కప్పుమీద గూరుచుండిన మనకేమి? మీ బలాబలములు లోకము పూర్తిగ నెరిగియే యున్నది. ఈ పోరాటములను గుంటూరు చెరువులో దొక్కి వెంటనే బయలుదేరి రావలయునని మాప్రార్థన..."

ఆ॥ నారాయణరావు.

బిస్పిప్రసంగముల్ సలుపు పెద్దలతోడుత నీకు నేల? నేఁ
జెప్పినమాటచొప్పునకుఁ జేతము చొన్పుచు మిన్నకుండుమీ.

చ. వెనుఁబడి కాకవుల్ తనదుపేరుపయిం జరణమ్ము లుంచి తా
చిన నది లెక్కగాఁ గొనక చిచ్చకుఁ బూనక వైనతేయుఁడే
మనక శిరమ్ము పంచుకొని యల్లనఁ బోవఁడె? శక్తిమంతు లెం
దును నలఁతుల్ పొనర్చినఁ దుదుంమడుకుఁ గణియింప రంతగఁ.

ఉ. ఇంతకు నీవు పత్రికల నెన్నిటి నంపిన నేమి లాభ? మా
వింతకవీశు లెన్నఁటికి విజ్ఞులు తీర్పరులున్న సత్సభా
భ్యంతరమందు ని న్నెదురువా రనుకోకుము వారితందనాల్
గాంతు రెవారు వారికడ గంతులు వేయుచునుం డెరిఁగుమీ.

శా. "ఓ కనోన్మతివంక" లన్నఁ జెలియఁ యోజింపఁగాలేని స
ద్ధీకుల్ వారికిఁ దోడు, వారిదియుఁ దాదృగ్విశేషంబె యీ
యేకాకారులు సత్సభాస్థలికిఁ దా రేనుంచు నేతెంత్రు? నీ
వీ కార్యమ్మునకుం గడంగకుము మేమే యుంటి మన్నింటికిఁ."

చ. అనుటయు నాతఁ డప్పటికి నన్యము చెప్పక మిన్నకుండె నె
మ్మనమున బాల్యచాపలము మానని చందము తోఁచుచుండె, నా
తని కొకకొంత తిర్పతి స్వతంత్రత నిచ్చె ననంతరంబు వెం
కనఁ గికురించి యిర్వురును గ్రిక్కుననేగిరి "ప్రస్న" పర్వకుఁ.

ఉ * పద్దెము లచ్చు వేసి యవి పంపి నభోమణి రెండుయామముల్
పొద్దును దాఁటునప్పటికిఁ బూర్తి యొనర్చినమేటికార్యమున్
పద్దయుఁ మెచ్చుకోఁచు బసపట్టుకుఁ జనుదెంచి చెప్పి రిం
కెద్దియుఁ జేయ రామి సహాయించెను వెంకన కొంతనోవ్వతో.

మ॥ రా॥ రా॥ శ్రీ కొప్పరపు వెంకట సుబ్బరాయశర్మగారికి.

* చ॥ తిరుపతి వేంకటేశులకుఁ దెంపరివై సరివైఖరిం గవీశ్వరుఁడను
వాఁడు నోటనుడుపక గడు సిగ్గిలునాశుధారకున్, బురికొలుపం దలంచితె 'నమో
వము' యంచు వచింపకేటియ, ల్లరియిది సింగ మేస్తుపలలంబు భుజింపక పూరి
మేయునే. మ॥ అనిమిత్తంబుగఁ గాలుద్రవ్విన త్వదీయాహంత నాఁపుంటలం,
బ్రువ నీసీరసనిర్గుణాశుకవనంబున్ జెప్పి నిగ్గెల్వ నెం, చిన యస్మద్గురువర్యులన్

శా. * రామస్వామి యనంతరమ్మ కడుధీరత్వమ్మ చెన్నార నే
మేమో పద్దెము లల్లి తెచ్చి యవి మ మ్మిాక్షింపుఁ డన్నఁ క్షణం
బేమిం జెప్పక పిమ్మటం జదివి "మే! లీపద్దెముల్ వారిదౌ
సామర్థ్యమ్మఁ గడుఁ బ్రయత్నమున నిచ్చల్ నచ్చి వాకుర్చెడిఁ.

సుకవితాశిక్షుర్యులఁ మానిపిం, చినుఁ గెల్వఁగ వచ్చినా నిదె సభంజేయిం
తువో వత్తువో. ఉ॥ గంటలు గట్టికొంటివట! "గంటకు వందలు వేలుపద్యముల్,
గెంటుదు' నంచు నేఁడు పరికించెద గెంటుటయెట్టిదో? నినుం, గెంటెద నే వధా
ను న గెల్చెద నీరసధారయంచు నీ, ఘంటికలూడఁ గొట్టెదను గాచుకొనం గమ
కింపుమి త్తఱిన్. సీ॥ గురుపాదసేవఁ జేకూటిన వ్యాకృతిపాండిత్యగరిమ యటుం
డనిచ్చి, యుభయభాషాకావ్య విభవాభిరామమా పాఁడిత్యగరిమ యటుండనిచ్చి,
రసవత్ప్రబంధనిర్మాణధీచాతురీపాండిత్యగరిమయటుండనిచ్చి, సురుచిరలక్షణ
భరితాశుకవికృత్యపాండిత్యగరిమ యటుండనిచ్చి॥ గీ॥ ఆశుపఠనంబటంచుఁ గొం
డాడఁదగిన, తావకాశుకవిత్వంపుఁ జేవగూడఁ, దావకశతావధానవిధంబుఁగూడఁ
జూడఁదలఁచితి వెంకటసుబ్బరాయ! చ॥ తిరుపతివేంకటేశ్వరసుధీవరశిష్యుఁడ
నాదుపేరు వే, లురి శివరామశాస్త్రి యని లోకము వాకొను నాఢ్యమైన వ్యా
కరణముజీవనమ్మ నధికారము కావ్యపురాణనాటకా, కరములఁ; జేయఁజాలుదు
నఖండము నాఁగ శతావధానమున్॥

గుంటూరు,
31-8-11.

ఇట్లు వినీతవశంవదుఁడు,
వేలూరి శివరామశాస్త్రి, శతావధాని,

---

* మహారాజశ్రీ కొప్పరపు సుబ్బరాయశర్మగారికి— సీ॥ అఖవదేశంబున
నవధాన మొనరించు, టోకాద! యిదియు గుంటూరుసీమ, పల్నాటిసీమలోఁ
బద్యంబులను జెప్పు, టో కాద! యిదియు గుంటూరుసీమ, ఆయూరనాయూర
నాశుకవితసెప్పు-టో కాద! యిదియు గుంటూరుసీమ, గుడివాడసీమలోఁ గొన్ని
యూళ్ళనుజెప్పు - టో కాద! యిదియు గుంటూరుసీమ, గీ॥ యెట్లుదక్కించు
కొందురో యిపుడుమీరు, నిండుకొల్పిన మీకున్నదండిబిరుదు, లూరకేపోదు
పూజ్యులఁ గాఁజులఁబోవ, నాశుకవిసింహ కుండిన హంసలార॥ ఉ॥ బట్టులరీతిఁ
బద్యములఁ బల్కఁ జెకాని శతావధాన మె, ప్పట్టుల నేదిచేసితిరి పండితులెల్లరు

ఉ. వారలకన్నఁ దెల్గునెడ వారక సంస్కృతమందుఁగూడ నీ
వారయఁ బెద్దపండితుఁడ వైనను వారలు బ్రాహ్మణుల్ మహా
శూరులు మేల్నియోగులును "శూద్రుఁడ వీ" వని యీసడింతు రీ
వేరమునందుఁ గా లిడక వేగమ యేగుమ యంగలూరికిన్.

తే. గీ. వారి తప్పుఁదారను వడిగఁ బోయి
సభ్యులఁగరంప నీకు నసాధ్య మెప్పు
డేని పనివడ్డచో మేమె యేగవలయుఁ
బిదప నిది తప్పటంచు నొప్పింపవలయు "

చ, అనుటయుఁ బిన్ననవ్వు నగి యాతఁడు "చిత్త" మటంచు నేగి యే
మని మది నెంచెనో ? తుదకు నాతని పద్దెము లచ్చులోనికిన్
జనుటయ కాక, కొప్పరపుసన్నిధికిం జనె; వీని నెల్ల మే
మనిపినవే యటంచును యథార్థ మెఱుంగనివారు చూఱఁగన్.

మెచ్చినాకలో, గుట్టుగఁ బోవకీగతిని, గొంతెతనంబును జేయఁజూతురే, "వెట్టి
లుక్రోవ్వి పుంజుపయి, బీరముఁ జూపిన" లాగుఁదోఁపవో॥ గీ॥ జగతి వైదికు
శాట మీసాలఁదీసి, కొన్న నెవ్వరు నవ్వరు; నిన్ను నవ్వ, కుందురే కన్నవారు
వియోగివయ్యా, మీసములఁ గాచుకోలేక మిడుకుచుండ॥ క॥ గంటలఁగట్టెదరే!
ము, క్కంటితురగములకు హాలికవితానంబీ, గంటలు మతియేకార్యము, పాంథ
వచింపుండు కొప్రపుం గవులారా॥ సీ॥ శతఘంటకవనంబుసల్పుదు మన్న మీ
శక్తియడంప నేఁ జాలనొక్కొ, అష్టావధానంబు నాచరింతుమన మీ శక్తియడం
ప నేఁ జాలనొక్కొ, ఆశుకవిత్వంబు నాచరింతుమన మీ శక్తియడంప నే జాల
కొక్కొ, సద్గ్రంథరచనంబు జరపుదుమన్న మీ శక్తియడంప నేఁ జాలనొక్కొ,
గీ॥ ఇంగిలీషునవత్తురో యెఱిఁగియడపఁ, గరము నేఁ జాలనొక్కొ మాగురుపులేల,
రండు వేగమీ బిరుదులుదెండు పెట్టి, పొండు నిండుసభను గొప్పింపుఁ గవ్వలార॥
గీ॥ ఓడినారని తలపోయువాఁడ మీరు, నాకుఁ బ్రత్యుత్తరంబును నీక మాన,
ముద్గ్రహియింతురేని నీముచ్చటెఱిఁగి, ముందుపనిఁజూడుఁడీ కొప్రపుఁగవ్వలార,
క॥ శివరామకవికిఁబోలెన్,జవాబునొసఁగకయె వృథగ జంపు నడిపినన్। వ్యవసా
యముకలదుసుఁడీ, వ్యవధిం గయికొనక యిండు ప్రత్యుత్తరమున్॥

అంగలూరు
3-9-1913

ఇట్లు బుధజనవిధేయుఁడు,
తిరుపురనేని రామస్వామి.

———

ఊ. ఊన్నయథార్థ మియ్యది మహోత్తము లొప్పుదు రంచు మేము సం
పన్నగృహస్థుం డనుప వ్రాసిన; మింకొక కుట్టిశిష్యుడుఁ
గన్నను * గొన్ని పద్దెములు గానుక గొప్పిపువారి కంపె నా
చిన్నతఁ డొక్క సాహసము చేసె వచింతుము తత్స్వరూపముఁ.

బండరు.

శ్రీమద్దురవేనమః.

(ఇయ్యది కొప్పవరపువారికి వ్రాసినయుత్తరమునకు పఠయైన నకలు.)

* చ॥ ఉరుకరుణాయుతుండు, సమయోచిత ధీమహితుండు, భక్తులం, దలఁపకిని గల్పకద్రిమవిధంబుననుండెడువాఁడు పట్టియా, తిరుపతివెంకటేశ్వరుఁడుఁ తిన్ననిచూపుల మిమ్మఁజూచి యే, ల్లరును ముదంబు నొందునటులఁ దయా, మీకజయమ్ముగూర్చుతఁ॥ 2. చ॥ ఉరుతరధీవిశేష మహిమోన్నతులార! గుణాఢ్యులార! కో, ప్పరపుకవీంద్రిలార! వినవచ్చెను మీదుపరితిజ్ఞ; యెంతో సం, బరమువహించినాఁడను, రమాపతి మీకజయంబునిచ్చునా, తిరుపతివేంక టేశుల నెదిర్చి గ్రహింపుఁడు వారిమీసముల్॥ 3. చ॥ ధనముగడించి యుంటి రవధానములం బొనరించి మీరలిం, దనుక శతావధానులనునామముతో; నిఁక మీఁద నట్లు కా, దనుచు శతావధానముల నక్కడనక్కడఁ జేసి పండితుల్, వినుతియొనర్ప మీసములఁ బీఁకుఁడు నూతననామధారులై॥ 4. గీ॥ తెలుఁగు తిర్పతివేంకటేశులకుఁగూడ, వచ్చుఁగావున నోడింప భారమగును, గాని వారికి నేతావధానమందుఁ, బ్రజ్ఞలే డందుమీరుగెల్వంగలారు॥ 5. క॥ నేతావధాన మది స; ర్వత్రిజయంబిచ్చుమీకు, వదలకదానిక, మాత్రమె పెట్టిన నప్పుడు, శత్రులనోడింప మీ కసాధ్యంబగునే॥ 6. ఉ॥ వినుతగుణాఢ్యులార! యొక విన్నపముఁ వినుఁడయ్య "గ్రుడ్డు పి, ల్లను గని పెక్కరించినటులఁ" గను పట్టెను వీరియత్న" మం, చు నిట జనుల్ పచించి రది సుంతయు నామది నమ్మఁబోవనే, మనిన నియోగిసాటఁ దగవా? యదినమ్మ మిముండ్యజించుటల్. 7. మ॥ "సభమీరెచ్చటఁ జేయువార" లని ప్రశ్నఁ వేసిరవ్వారు, మీ రుభయుల్ మాపురికేగుదెంచి యిట సభ్యుల్ మిమ్ముఁ గీర్తింపఁగా, సభసేయుం డుఁడు, తోఁచినంతపఱకుఁ సాహాయ్యముఁ జేతు నా, కభిమానంబది మీయెడం గలదు రం డామోపముం బొందుమఁ॥ 8. ఉ॥ "ఱయ నీవు చేసెడిసహాయ

ఈ. బందరునుండి పద్దెములు వారికిఁ బోష్టునఁ బంపి మీఁద మా
కందఁగఁ జేసె దానిపగిది; యక్కట! యీఁగుట యెట్లు? లిట్లులే
క్రొందఱు * స్కూలుశిష్యు లొకకొన్నిటి నంపిరి, మే మెటేంగిన
ట్లందఱు గాక యున్న జను లందురు గొందఱు మాన్ప నేర్తుమే!

చ. "తిరుపతివేంకటేశులకుఁ దీవ్రముగా సభ కేగుదెం డటం
చజిముఖి వ్రాసి కొప్పరపుటాయన దా సభ కేగుదెంచెనే?

మడట్టిది? పిల్లవాఁడ" నం, చూరక నెంచఁబోకుఁడు మహోదధివారి నిబంధ
నంబు చే, కూఁఁగ రాముఁడయ్యుడవిఁ గోతులసాయము గోరలేదె? సు, శ్రీ
రహిమించ మీరు దయచేసి జయంబు వహించుఁడో బుధుల్॥ 9. క॥ తప్పక
దయచేయుఁడు మీ, రిప్పుడికి జవాబు వీని కిడుఁడు సరగునఁ। మెప్పు గనుఁ
డయ్య వైళమ! కొప్పరపు కవీంద్రులార! గుణమణులారా!

'VIth Form C. Division,

Noble College.

Masulipatam.

ఇట్లు

సుకవిపాదరేణువు,

వడ్లమన్నాటి నరసింహశర్మ.

శ్రీమత్పరదేవతాయైనమఃఁ.

11-9-11 బందరు.

* గురువర్యా! చ॥ మనమున భక్తినిల్పెదను మాధవపాదసరోజయుగ్మ
చింతనపరిలబ్ధదివ్యకవితావనితామహితపరిభావ సం। జనితలసద్యశఃకుసుమ
జాలవినిర్మితహార ధారులై। తనరెడు వేంకటేశ్వరబుధాగ్రణి! మీవగుపాద
కంజముల్. ఈ॥ ఇందులనుంచు పద్యముల నేనె రచించియు నచ్చువేయఁగా, సంది
య మొండుగల్గి తమసన్నిధి కంపితి వానిఁజూచి నా, కుందయవ్రాయ వేఁడెదను
గొంకకయెట్లులు నేయుమందుకో? యందులనుండుదోషములనన్నియు దిద్దుచు
నంపవేఁడెదఁ. మ॥ తమసందర్శనమెప్పుడబ్బునని చింతాక్రాంత చిత్తుండనై,
కుముదంబుల్ శశిఁగోరుభంగిఁదమ వాక్సానామృతాన్వేషసం, భ్రమమేపారనె
సంగువాఁడ నిట ధీరాగ్రేసరస్తుత్య ని, త్యము లేఖార్థము చూచువాఁడఁగృపతోనం
పంగఁ బ్రార్థించెదఁ.

చిత్తగించవలెను

ఇట్లు తమశిష్యుఁడు

కోకా రాజారావు, హైస్కూలు, బందరు.

పరపర వ్రాసి రమ్మనిన, బాఱుద" మం చలసూక్తులుగుట్టి లెం
చిరి యని తోఁచుఁ జర్చఁ దగఁ జేసినయోగ్యులకెల్ల నిప్పనుల్.

క. ఎటు దోఁచిన సరియే మే, మిట లేశమెఱుంగ మెఱిఁగి యే మెవ్వరి నాఁ
గుటకు యతించితిమో? వి, స్ఫుటముగ మునుముున్న దానిఁ జూపితిమికదా!

చ. చరితము గాన వ్రాయఁదగు సంగతి వ్రాసితి మంతె కాని యే
రెఱుఁగరు మేము కొప్పరిమున కిట్టులు శిష్యుల రేఁపి పంపుసం
బరమున కొప్పువార మెు? స్వబాహుబలమ్మునఁ బోవువార మో?
యరులు నిజం బెఱింగియును నాడఁగఁ జొచ్చిరి వేఱురీతిగఁ.

చ. ఎఱిఁగినదేకదా, జగతి యెల్లఁ గుశిష్యుల రామకృష్ణులఁ
మతి యలయిర్వురందు నొకమానిసి కన్న బహుశ్రుతుండు కొ
ప్పరమున వారి కంపె నొకపత్రిక * "నేత్రిపథానమందు వ
త్తురె" యని రామకృష్ణు లటుదూఁకఁగఁజేసి రనంగఁజెల్లునే.

మ॥ రా॥ రా॥ శ్రీ. కొప్పరపు సుబ్బారాయశర్మగారికి... మ॥ ధరణీ చక్రిము గూలఁగా వలదె! సప్తాంభోధిభాస్వద్వసుం, ధరభారంబు వహించి మించునలమాతంగంబులుఁ వీడి; కొప్పరపుం బండితమానులార! తమకుఁ భాషాద్వయీ కావ్యసం, భరితుల్ తిర్పతివేంకటేశ్వరులతో వాదంబు శ్రేయం బొకో" మ॥ కరిశార్దూలమృగేంద్రసత్తములు గంగాభంగకల్లోలలీ, ల విజృంభించి పెనంగుచుండఁ గవిమార్జాలాదిసంపూజ్యలీ, రవధానంబు రచింపబూనితిరహా! హాస్యంబె యార్యోక్తియుఁ 'శివుఁడుందాండవమాడనాడవె పిశాచీభూతజేతా శ్మశుల్... ఉ॥ చెప్పినమాట చెప్పకయె చెప్పఁగ నేర్తుఁగవిత్వధారగా, నొప్పి దమావిధంబున బుధోత్తములందఱు మెచ్చనీరముఁ, దప్పిక దాల్చివుభంగి వచనం బున గెల్వఁగరండు నన్నహో!, కొప్పరపుం గవీశ్వరులకుం దగదేమెుకో? నా ప్రతిజ్ఞయుఁ.....'

---

* నిద్యాచర్చాపత్రిక.

"అయ్యా! తమకును బ్రహ్మశ్రీ తిరుపతి వేంకటేశ్వరమహాకవులకును, ఒక మాసమునుండి జరుగుచున్న కవితా కలహంబును పత్రికాముఖంబున వింటిని ...సర్వసాధారణమైన యాశుకవితకేమి? తమకు నేత్రావధానంబున నెన్ని బిరుదు లున్న వో... వాని ని మీ కంటె నతిశయించి కాఁకరపర్తి విద్వత్సభలో

చ. పనిగొని రామకృష్ణులు "సెబాసు! బళీ!" యని కొప్పరంపువా
రొనరుచు తప్పలన్నిటిని నొప్పులుగాఁ దలపోయు టేరెఱుం
గని? దల వారిబంధువను కారణ మొక్కఁడె చూచి యట్లనఁ
జనునె? యశ స్కిదుగ్జనత సర్వవిగర్హిత మెన్ని భంగులఁ.

క. ఇది యిట్టులుండె మమ్మఁ, బదిబది యాసీమ నున్న పార్శ్వులు పూజా
స్పదులుగ నవధానాదులఁ, బొదలించుచునుండి రరులు పురపురఁబొక్కఁ.

శా. ఆపైఁ గొపర్శిపువారిపక్షమున వా రాలోచనల్ సేసి "రిం
కీపై నెయ్యది కార్య? మీపురమునందే వారికిఁ పాఱెకుఁ
బార్శిపై గౌరవ మిట్టు లౌనె? యిది యెప్పాటఁ సహింపంగ నౌఁ
గోపం బూనుటయే యనుగ్రహముగాఁ గూర్చుండి రవ్వారిటఁ.

సీ. చుట్టుపట్టులనుండి చూడ వచ్చెడివారిసంఖ్య వందలకన్నఁ జాలహెచ్చు
వచ్చి "మాయూరికి విచ్చేయుఁ" డనువారిసంఖ్య యేఁబదికన్నఁజాలహెచ్చు
'రాఁజాల' మన్నఁ 'దీరదురాక' యను వారిసంఖ్య యిర్వదికన్నఁ జాలహెచ్చు
ఏమాట వినిచిన నింపుమై వినువారిసంఖ్యయో? వేలకుఁ జాలహెచ్చు
తే గీ. పద్ధతినియోగులం దేరొ పట్టుదలకుఁ
నెగకున్నను నెల్లవా రేగి వారి
చుట్టునుం గూరుచుం డ్రిది చూచు పెట్లు
త్రిమతములు వారిపక్షమై తిరిగిపోయె.

శా. ♦ ద్వైవాద్వైత మొకండు దక్క నఖిలద్వైతంబు నద్వైతముఁ
శైవంబుఁ మఱి వైష్ణవంబు నొకటై ఛత్రింబుగా వారలఁ

ది 20 సెప్టెంబరు 1911 సం॥ రం తేదీని తత్తదంశంబుల నెఱవేర్చి యూఁడఁబెఱుకు చున్నాను గనుక నీనోటీసు అందిన వెంటనే మీప్రజ్ఞా విశేషంబును గనుపఱుప నారోజునకుఁ గాఁకరపట్టుమీరు రాఁగోరెదను "లేనిచో మీతో విద్యాచర్చలకు రాఁజాలను" అని నాకొక జాబైనను వ్రాయఁగోరెదను...

ది 14-9-1911 సామవేదుల సూర్యనారాయణాపధాని

నేత్రిపధాని, అండప్టాపధాని, మకాం, కాఁకరపట్టు అగ్రహారం, తణుకుతాలూకా

* ద్వైవాద్వైతము.

పరా:— అనఁగా, నిది యొక నవీనమతము, దీనికే పద్ధతినియోగ మని

బూవుంబంతులపోల్కిఁ జూచెదరు రేపు న్మాపు నవ్వారితోఁ
బోర్గివై యుండుఁ బురంబు వారిపచనంబుల్ వేదముల్ వీరికిఁ.

చ ఇతరులమాట కేమి? మది నించుక గోపము కర్ణి యున్నచా
కుతుకముగూడ వారనినఁ గొండొకపర్వులు వాఱు, వారివా
క్ప్రతతి వినం గుతూహల మపారము గర్ణియుఁ బోను వారిపెం
కెతనము నాకు నచ్చమియె కేవలమింతకు మూల మెమ్మెయిఁ.

ఉ. 'పెంకెలు గారు సాధువులు పేర్మికి నిక్కలు గర్వదూరు' లం
చంకిలి లేక చెప్పికొనునట్టిరునుం గల రల్లవారి; ని
శ్శంకగ వారు వారి కటు చల్లఁగఁ దోఁచుటయున్ని జంబె; యే
పంకమొ యస్మదాదులకు వారు రుచింపరు వేయునేటికిఁ.

ఉ. పాండితి లేని యామనము పాండితిపట్టున వారి గెల్వ లే;
మొండొక తోర్గివఁ జూడవలె "హుమ్మసు" వారిది మాపఁగావలెఁ
గండతనం బడంచుటకుఁగాఁ గబురంపితిఁగాని బెల్లపుం
గొండకవీంద్రుఁ డేమిటికిఁ గొంకెనో? "రా" నని యుత్తరం బిడెఁ.

తే. గీ. తీరి కూర్చుండి పెట్టి రీవైర మనుచు
నతఁడు కొండొక నిరసించినట్లు వినికి
యితరులకు నట్లె తోఁచుఁగా కిదియునట్టి
దెట్టులగు? నాసనము నీయరేమి మనకు!

ఉ. పండితపామరుల్ గలిసి వారలకే హితు లైరి;వారలఁ
గండడఁగించు పెట్లు? మనకక్షు జయించుట యెట్లు? తోఁపదొ
క్కండు నుపాయ"మంచుఁ దన గాదిలిపద్ధతివారితోడఁగొ
ల్వండి విచారణల్ సలుప నొండొక నేర్పరి పల్కెఁ నీగతిఁ.

యుం బేరు, ఇది సదుద్దేశముతోడనే శ్రీ నందిరాజు లక్ష్మీనారాయణ దీక్షితుల వారు పుట్టించిరి. నైదికు లసురులనియుఁ దాము దేవతలమనియు వారిసిద్ధాంతము,ఆ యీయాయంశము దైవాద్వైత పదమే తెల్పెడిని. నుపర్శిద్ధాద్వైతము వీరికి నసురాద్వైతము. విస్తరము వారి విశ్వపత్య సురవిజయము లోనగు గ్రంథముల వలన నెఱుఁగఁదగు. పర్శికృత కలహామునకుఁ గారకు లేతన్మతావలంబులలో స్వల్పసంఖ్యాకు లని చదువరు లరయుదురుగాక.

చ. అవమానం బది యెంత గాపలయునో యాసర్వ మవ్వారికిం
జవిఁజూపెఁ మనకొప్పరంపుఁగవి; మీసాల్మాట సామాన్యమే?
యెవ రెచ్చో నలవారి నిట్లనఁ గలాఁకే? యంతియే చాలు న
న్యవిచారం బిఁక నేల? నాకొకయుపాయం బిందుఁ గన్పట్టెడిఁ.

మ. అవివేకంబొ వివేకమో జరిగె నేలా "సంధి మిచ్చంతి సా
ధవ" యన్ వాక్యముఁ బట్టి పోవుదము విద్వత్తాకవిత్వాభిజా
త్యవిశేషమ్ములఁ జేసి యింపులకు వా రంగీకృతిం జూప రం
చు విచారింపకుఁ డట్లు కావుటకె యీచో ప్రాప్తహ్యా మెబ్బంగులఁ.

క. కొఱుకంగ రానికొయ్యలు, తిరుపతివెంకటకవు లని తెల్లము నేయఁ
బఱికించితి సదుపాయము, గర మాలోచించి దీని గ్రహియింపుఁడనఁ.

తే. గీ. వృద్ధుఁడిట్లను "బాగు నీవెఱవు, దీనఁ
గలదు కష్ట మొకండు; లోకమునఁ గొప్ప
రంపువార లసారులు గ్రామ్యకవులు
వా రనేతాదృశు లటంచుఁ బేరుగలరు.

తే. గీ. అట్టిచో సంధియనుటకు నర్థమేమి
యగునో? పరికింపుఁ డది యసమర్థకును
నపరపర్యాయమగు" నన నతఁడు పల్కెఁ
"నగును మీరన్న నుడియు నేనరసినాఁడ.

గీ. కాని యిపుడింతకన్నఁ జక్కని యుపాయ
మొండు గన రాదు సభనేయకుండ వారి
నిప్పరమునుండి పంపుటకింక నొక్క
సాధనం బేది? యానతిసల్పుఁ"డనుఁడు.

తే. గీ. కొంత యోజించి యావృద్ధు కొసకు సమ్మ
తించి రాజీకిఁదగునట్టి మంచిమాట
లెల్ల వ్రాయించి వార్గిళ్లు చేయించుటకును
బెద్దలగువారియొద్ది కంపించుటయుఁను..

ఆ. వె. ఈసడించువార "లిహిహీ" యనెడివారు
పెదవి విఱుచువారు "మొదలలేని

శాంతి యిప్పుడేల చాల్చాలుఁ బొండు పొం"
డనెడువారు నైన మనసువిఱిగి.

క. చని కడచిన వృత్తాంతమ్మ్మును వృద్ధునితోడఁ జెప్ప మెగ మించుకయై
వనటం బడి తెప్పిఱి యేమిని దోఁచక యుండె నపరిమితయోజనతో.

తే. గీ. "నే నిడుదుఁ గంటిలోఁ ద్రేలు, నీపు నాను
నోట వ్రేలిడు" మన్నట్లు "లేటికిట్టి
సంధి" యని యెల్లరాడునాచంద మేను
మొదటఁ దెలిసియుఁ బంపితి మోసపోతి.

క. అని కొంతసేపు తన చేసినయపలోకికపుఁ బనికిఁ జేతమ్మ్మున నె
క్కిన సిగ్గుకల్మిఁ జింతం, గొనుచు నుపాయాంతరములకుం గడఁగునెడన్.

చ. మఱియొకఁ డిట్లుపల్కి "మఱుమాట వచింపకుఁ డింతకన్న నో
డరయఁగ దుష్టాయ మొకటైదుగురేనియుఁ జాలు వార్ని క్ష
ణము నొనరించినంత విలునై చెలువారెడునంత వారుగా
దొరకవలెఁ బరాసరిగఁ దూఁగెడువారుగ నుండఁగావలెఁ.

తే. గీ. శాఖ కొకొక్కరుండుగాఁ జర్చచేసి
యేరి వ్రాళ్లుచేయించితిమేనిఁ జాలు;
సంధి కన్నప్పుడేమని సమ్మతింప?
రరయఁ "సంధిమిచ్ఛంతి" యన్న నొడువు?

సీ. ద్వైతులకెల్ల నాతనిచేతఁజేయింత మద్వైతులకు నెల్ల నతనిచేత
నతనిచేఁ జేయింత మలవిశిష్టాద్వైతశాఖకెల్ల నతండు చాలువాఁడు
ఇంక ద్వైవాద్వైత మిందుఁ జేసెడివార లెంద ఱేనియుఁ గల రెంచనేల
శుక్లయజుశ్శాఖ సుముఖులకెల్ల నయ్యనఘుచేఁ జేయింత మతఁడె చాలు

గీ. తప్పెవరిదేని యగుఁగాక తగుమనుష్య
లిరువురకు సంధిగూర్చుచో నేమిదోసఁగు?
పైకి నటియింత మిట్లు చేవ్రాళ్ళు దొరకు
వఱకుఁ బిమ్మటి మనయిచ్చ నుఱుకవచ్చు.

ఆ. వె. సంధి కొప్పిరేని "చాలలే" కందము
సమ్మతింపరేని "శాంతిదూరు"

లంద మపల; దీనియట్టి యపాయమ్ము
మనకుఁ గానరాదు మఱియొకండు.

క. చెఱియొకటిగఁ బంపినఁ గొ, ప్పరమునకుఁ లాఘవంబు ప్రైఁబడ దెవరో
యెఱిఁగిన వా కెట్లాడిన, నరయరు దూరగులు యోగ్యు లందురు మనలన్.

తే. గీ. ఒక్క రొకరికి నెప్పట్లనోడువారు
కారు, తుల్యులు కయ్యమ్ము గలిగినప్పు
డేరి నేరు జయింతురో! యింతలోన
సంధి చేసిరి ప్రైవాయశాంతి గోరి.

క. అనుప్రథ గల్గిన మనకున్, ఘనతయె, మనకవుల కింతఁ గన్నను గొప్పం
గొని తేఁగలమే? మును పా, సనమేనియుఁ గోరు టీయశమ్మునకే కదా!

తే. గీ. ఆసనం బిడ నందుల కల్లవాఁ
డీ సములు బీఁకుదు మటన్న బాస చాలు
నిపుడు మనపన్నగడ ఫలియించె నేని
"కోటలోఁ బాగవేయుఁబో! కొప్పరంబు."

క. అనునతనిమాటచొప్పున, ఘనుఁ డా వృద్ధుండు సలుపఁగా నెంచియు వా
ర్తనుకూలింపమిఁ గొండొక, దనుకఁ మాకడకుఁ గాగితము రా దయ్యెన్.

గీ. అంత బ్రాహ్మణకోమారి యగ్గిజమ్మ
లెల్ల మమ్మ్రనాహ్వానించి యెలమి నొక్క
సభను గావించి మేటియుత్సవ మొనర్చి
గౌరవించిరి ప్రైయలు కళవళింప.

క. పిడపఁ బినపాడులో నొక, పద స్నిటులె జరిగె నంత ఛాత్రుఁడొకఁడు గో
విదమయ మగు కాలేజీ, సదస్సులో శతవధానచతురిమ నెఱపెన్.

గుంటూరు కాలేజీ శతావధానము

చ. ఎఱుఁగడు పిల్లకాయ యెటులే నొనరించు శతావధానమున్
సరసులు మీర లెల్లరును సభ్యులు చేర్మి ననుగ్రహింపుఁ డా
దరమునఁ దప్పులన్ విడిచి తద్దయు నొప్పులు చూచి మెచ్చుఁడీ
తిరుపతివేంకటేశకవిధీరుల శిష్యుని వృద్ధికామునిన్. (వెం॥ శా॥)

☞ అవధానపద్యము లన్నియు వదలఁబడినవి.

.....

శా. నీకుఁ శ్రీయును ధీయుఁగల్గుత మఱి నీ కంఠసారస్య మ
సోకంబె యలరారుఁగావుత నినుం దూలింపఁగా లేక దు
ర్దీకుల్ గార్హ్యశతావధాను లిక వ్యర్థీభావముంగండు గా
కేకాకారయశంబు గైకొనఁగదోయీ! ఛాత్రచూడామణీ!

మ. కుతుకంబొప్ప సరస్వతిం గొలిచి నేఁ గొంతా ర్జనం జేసితి
స్మృతిమస్మృఖ్యుని బ్రహ్మఁ గొల్చి మఱికొంత న్నేర్చితిఁ విద్దె ని
చ్చితి నీకు న్మఱిఁ గొంతమందికి యశశ్శ్రీ నిల్పి తీ వో జగ
న్నుతనామా! శివరామ! నీకు నొనరింతుఁ దీవనల్ హెచ్చుగఁ.

మ. ఎదిరిం దమ్మ నెఱుంగకే యెవరో మ మ్మెంతేని నిందించునా
యదన న్వచ్చితి వడ్డు చొచ్చితివి ని న్నవ్వారు లక్షింప రై
రది లోకం బెటులో యెటింగె సభ గణ్యత్వంబు నీ కిచ్చి ర
య్యా! దెసల్ నిండె భవద్యశంబు శివరామా! ఛాత్రచూడామణీ!

ఉ. నీతండ్రి వేదవిద్యాతత్పరుం డిట నున్నచో నెట్లు నిన్నోమునోక్కా!
నీతల్లి లోకవిఖ్యాతదివ్యచరిత్రి యిది గన్నఁ దా నెంత ముదముగనునో!
నీయన్న విద్యావినీతితత్పరుఁ డిట నిపుడున్న నెంతటి యెలమి గనునో!
నీతమ్ముఁడవధాన నిపుణుఁ డీకృతి గన్న నెంతయా మోదమ్మ నెనయునోకొక్కా!

గీ. ఇది హఠాత్సంభవంబు నీయెల్ల బంధు
వులను బొందెడి మోదమ్మ గలిసి యొక్క
నన్ను నే పొందె; భరము ఘనంబు మోయు
నెట్లు శివరామ! చెప్పవోయీ! కుమార!

మ. కలవిద్దెం బలుమంది కిచ్చితిని వీఁకం గొంద ఱెట్టెట్టులో
యెలమిం గూర్చిరి పంగనామ మిడి యెట్లేఁ గొంద ఱానందముం
గొలుపం బూనిరి నీకతమ్మనన దగ్గంగాక యాయెగ్గుఁ ద
గ్గులు; వేవే శివరామశాస్త్రి! మది పొంగుంగాక నాకుద్ధటిక.

శా. "సంతానం బది లేదు నా" కను మనశ్శల్యంబు నీవైదుషీ
కాంతుల్ ద్రోచెఁగదోయి! తండ్రి! నినువాక్కాంతుండుఁదద్భార్యయున్

స్వాంతం బుంచి యనుగ్రహించి బహుధా సంతుష్టునిం జేయుచుఁ
మంతు ర్గాత సమస్తలోకమును సమ్మానించుఁగాక న్నినుఁ.

చ. "అఱువదియేఁడు లాయు" వని యందురుగా కలిలోన, నల్వదే
వఱకే గతించె నిప్పటికి వ్యాఘ్రమనఁ జర నోరువిప్పి మ
మ్మరయుచునుండె మాభరమునంతయు నీతలఁదాల్చి చేయు మే
ర్పఱచిన తోర్పివ నోయి శివరామకవీ! బహుళావధానముల్.

క. 'య'స్సనుచుఁ గొంపఱినఁగా, 'బ'స్సనుచుం గొందఱినఁగబాలుఁడవయ్యున్
నిస్సీమయశముగొంటి మ, హస్సాగర! వృద్ధినందుమా! శివరామా!
చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రి, శతావధాని.

మ. జగతీనాథులు పెక్కుమంది ముదితస్వాంతంబునం గాన్కలం
పఁగ సాంగంబు సలక్షణంబుగ శరద్వావింశతిం బేర్మి హె
చ్చుఁగ మా యేలిన యీ వధానకవితాసామ్రాజ్యభారంబు మో
యఁగఁ బూనంగదవయ్య తండ్రి! శివరామయ్యా! చిరంజీవివై.

మ. రిపు లేతెంచిన రూపడంచుచు ధరితీర్చినాథు లర్పించు న
య్యుపదల్ గైకొనుచుం బ్రిమత్తుఁడవు గా కుద్యన్న వేందుండవై
విపరీతం బగు తోర్పివఁబోక కవితావీరుండవై వర్ణనీ
యపరాకాంతి వహింపుమయ్య, శివరామయ్యా! చిరంజీవివై.

శా. బాలోద్యద్రికమువై నెదిర్చితివి కోపర్పింపుంగవిం గర్పింథసా
కల్యంబుం బొనరింతో లేదో యని నీకై కొంకు నస్మన్మన
శ్శల్యం బిప్పటి కూడఁదీసితివి వత్సా! సత్సభాశోభివై
కల్యాణంబులఁ బొందుమయ్య! యిఁకవీఁకన్ శిష్యచూడామణీ!

మ. అవనీదేవులు నిస్సమానకవితావ్యాపారవాకాశిసం
భవపీయూషరసాభిలిప్తలలితవ్యాహారనీహారులై
యపలోకింప శతావధానమున మాకానందముంగూర్చి గౌ
రవము న్నిల్పితివయ్య మాబుణము తీఱన్ శిష్యచూడామణీ!

క. స్వర్ణీలావతులెల్ల రద్భుతపదవ్యాపార మేపార మా
చర్ల బ్రిహ్మసుధీగురూత్తముని వాచాపూర్తిఁగీర్తింపఁగా

క. మాకును మాశిష్యులకు న, నేకులు పార్శ్వులిటు లెల్లయెడఁ జేసెడి యు
స్తోకప్రగౌరవముల కల, లౌకికు లెంతేని జింతలఁ జివికి వెసఁ.

గీ. యత్న మెంతేని యొనరించి యంత "విశద"
లాఖ్యఁదగు పల్లెలో సభ ననుఘటించి
రా సభావిశేషంబుల నరసి తీర
వలయు నంతియె యంబ! నీ వరయ లేదె?

గీ. వాసి "కలవాటులేని యుపాసనములు"
కొప్పరపుసాము లొనరింప నొప్పికొనరు
పాప! మేమి సేతురు వారిఁ బట్టికొనిన
గ్రహములనుబట్టి మిక్కిలి కష్టపడిరి.

క. "తాటికెగఁబారికఁబూనిన,చోటఁ మటియెయెంతదనుకఁ"జోచో"యనుచుఁ
మాటికి నెగఁద్రోయుదు" రను, మాట కుదాహరణముగ శ్రీమంబదియొప్పెఁ.

గీ. కొప్పరం బవధానంబు కొఱకుఁబూని,
‡వశము గాక పడెడి భంగపాటులెల్ల
మాసయిని బొల్పుదొడఁగిరి మంత్రిబలము
చాలఁగల కూటలోకికాచారపరులు.

మ. అవధానం బెటు చెడ్డనేమి, "బళి, మే, లాహా, జగమ్మందు లే
రవధానుల్ మటి యొక్క రిట్టి" రని యూహాకారముల్ వ్రాసి తా
నెవఁడో పత్రిక కంప దానిఁ గని "యిట్లే నిక్క" మంచున్ జగం
బవలోకించు మనమ్మునందు నిజ మేలా తేలు నప్పట్టునఁ?

ఉ. ♦'బాగుగ నుండెఁ గొప్పరపువారి' డటంచు లిఖించునప్పుడుఁ
డాఁగిరొ గిల్కఁ రెందఱో; హుటాహుటివ్రాఁతలు డాఁగనేల? యే

గీర్లాభంబును గోరి మాదరికి భక్తిఁ శిష్య లేతేరఁగాఁ
దర్లంజేసితి వస్మదీయగురువిద్యావంశచూడామణీ!

దివాకర్ల తిరుపతిశాస్త్రి, శతావధాని.

‡ ఈ భంగపాటులనుగూర్చి పూర్వరంగము 106, 107, 108, 109, 110 పుటలుచూ

♦(1911 సం॥ రం 13వ అక్టోబరు తేదీ, ఆంధ్రి కేసరి పత్రికనుండి.)

(గుంటూరి శతావధానము.)

....సభ అసమాన వైభవంబుతో జరుపబడినది. 51 పృచ్ఛకులకు నిరాఘాట

వాఁడొ ఎల్లఁ బెట్టునెడ ప్రాయసకాఁ డటు నేయుఁ గాక "మేల్! బాగు! భళా! భళా" యనెడి పట్టున డాఁగుట కర్థ మేమగున్?

క. కల నిజమెల్ల నిటులె యీ, కలహమ్మునఁ దెలిసికొనఁగ కాక తెలియ; దే
పలుగో పేర్మార్చి యెదో, గిలికెడి నిజ మెట్లు తెలియుఁ గృతబుద్ధులకున్?

ఉ. ఇయ్యెడ భిన్నభిన్నతను వేటికి నెత్తిరో! ప్రత్తిపాటి కా
మయ్యయు, రామకృష్ణులును, నందఱి దాఁటెడి కాల్లకూరి నా

ముగా జరుపబడినది. అవధానపు బద్యములైనను ప్రబంధ పద్యములను మించి యున్నవి. యిదియంతయు జూచినతోడ పత్రికపత్రులకు నోరెత్తుటకునయినను సందుదొరికినదికాదు. అంత సభానంతరమున పత్రికక్షివారిచే కూడ మెప్పు వడసిరని వార్తయటకు గడు సంతసిల్లుచున్నారము. యిదివర కీ గ్రామంబున జరిగిన సభలలో నేదియు నింత జయప్రదముగా జరిగి యుండలేదు.

ఇట్లు, యథార్థవాది.

(ఆన 1911 వ సం॥ అక్టోబరు 4 వ తేది ఆంధ్రపత్రిక నుండి.)

గుంటూరు సమాచారము.

గత నెల 18 వ తేదీని గుంటూరు తాలూకా "విశదల" గ్రామమున కొప్పరపు సోదరకవిశ్రేష్ఠుడగు బ్రహ్మశ్రీ వెంకటసుబ్బరాయ శర్మ కవిగారిచే శతావధానము జరిపింపఁబడినది. నాటి సభకు బ్రహ్మశ్రీ కొండా వెంకటప్పయ్య పంతులుగా రగ్రాసనాధిపత్యము వహించిరి. నాటి శతావధానమునకు గుంటూరునుంచి యుద్యోగస్థులు, విద్యార్థులు, న్యాయవాదులు, పండితులు, కవులు సుమారు 150 మంది వచ్చియుండిరి. వారి కందరికి పిండివంటలతో సహా భోజన సదుపాయములు జేయబడినవి. వీరి ధారణాశక్తియును, సమయోచిత యుక్తి శక్తులును, కవితాపటుత్వమును, మేధాశక్తియును, శ్లాఘనీయములు. సభానంతరము కొందఱు పండితులు, కవులు తమ యుత్సాహములను దెలుపుచు గొన్ని పద్యములను జదివిరి.

ఒక పృచ్ఛకుఁడు.

ఇట్టి వార్తలు పెక్కులు, లోపల నిజ మెటఁగియుఁ గప్పిపుచ్చి శాఖాభిమానమును వెల్లడించు నీ వార్తలోఁగూడఁ జక్కఁగఁ బరికించువారికి "విశదల"లో నవధానముకన్న భోజనమే కొండొక మెఱు గను తత్త్వార్థము

రయ్యయుఁ జట్టిసింగయయుఁ నట్టిరె నాఁదగుఁపోచి'పోత,లీ
యయ్యలు పూర్వజన్మమునయం దొకరేయనితోఁచు నంచికా!

క. అవధానం బారీతిగఁ, జవుటం బడువిత్తులట్ల సమయుడు శాఖా
యుఁపతీమనోహరులు తమ, సువివేకమునెల్లఁ దెలుపఁజొచ్చిరి పెలుచక్.

ఈ. వెంకట రామకృష్ణులను వీరికిఁ దోడుగఁదెచ్చి, తిర్పతిక్
వెంకన నోడఁబుత్తమిది వీలని కొండలు వారికోసమై
చంకలు గొట్టికొంచుఁ జని సారము గన్గొని "సీ" యటంచు ని
ట్టింకుల నింకినట్లు జనులెంచఁగ వింటిమిసుమ్మి శాంకరీ!

చ. "కునికిన బోసినక్కపయిఁ గొండొక తాటి ఫలమ్మ్రపడ్డ" యం
య్యానుపున రామకృష్ణు లిది యూరసియుండవలెక్ : దెగించి యి
ప్పని పయిఁబెట్టికొన్నఁ దమపాండితి బైటికిరాదె ? దూరపుం
జనులు సమీపగుల్ బలె స్వశక్తి మహత్త్వమెటింగి నవ్వరే!

తే. గీ. "ఎడమచేయియుఁ బుట్టిచేయియు"నటన్న
సామెతయె వీరి కవధానచర్యపట్ల
తక్కసామగ్రిలోన భేదంబుబోలెఁ,
డెసఁగుఁ గొపర్ంబునకు రామకృష్ణులకును.

ఊ. పచ్చిన రాకయున్నఁ దమవాక్కులఁ దోడుగ నంపుచేనియున్
మెచ్చఁ ఘటించుఁగా! యనుచు మేటులు మేటులు "శృంగభంగముల్"
పచ్చికమోఁపులుంబలెనె పంపిరి పాపము! రామకృష్ణులే
మిచ్చఁ దలంచిరో ? నిజమెటే బయలౌనని తా రెఱుంగమిక్.

ఊ. వెంకట రామకృష్ణు లవివేకవిశాలపు 'శృంగభంగముక్'
జంకలనూని జన్మదివసమ్మ్రనసే యనధీనతాస్థి ని
ట్టింకులు గొన్ 'శతఘ్ని' బరియించుచుఁ గొప్రపువారి బందుగుల్
పంకపుఁదోర్బలంబడి స్వపద్ధతి వెళ్లఁగఁజెట్టిరంతటక్.

దొరకకపోదు. అది యటులుండె, ఈ రసాభాసావధానము మాయవధానము కన్న వేయిరెట్లధికముగ నున్నదని వాసిన యతని వ్రాఁతను పూర్వరంగము నందు జూడఁగోరెదము.

తే. గీ. బందుగులటన్న దగ్గఱవారుకారు,
వీకశాఖీయులనియె నీనెఱుఁగుమంబ!
వారు లోలోనఁ గొపర్పింపువారి సత్త
నెఱుఁగ రనుకోకు మెఱిఁగియు నిట్టులైరి.

తే. గీ. ఒకరొ యిర్వ్యకొతక్క నీయోగులందుఁ
గొప్పరపుధారయన నోప్పుకొననివారె
కాని యాసనచర్చాభిమానమాన
మానసాంతరులై మేను మఱచి చెడిరి.

తే. "పండితబుధ్ధివ"మంచు బండతిట్టులుతిట్టి యెవ్వాఁడుతనహైన్య మెఱుకపఱచె
"సత్యవాది"యటన్న చాటుపేరున లేనిపోనివాదుల వేఁడు పూని వారిసె
అతనికెక్కుడుగ "యథార్థవా"ద్యభిధానమున నెవ్వఁడులిఖించెనృతములను
వంటబ్రాహ్మణునుత్సవమ్మున కెవ్వాఁడు తన యశ్వమునోసంగిఘనతఁజెఱచి

తే. గీ. కొనియె నీ నల్వురను మఱికొంతమంది
దక్క మాయంచు ద్వేషంబుదగులుజనులు
లేరట నియోగులందు నివ్వారికతన
పృథగ నెందఱుకో చెడ్డపేరువచ్చె.

మ. జననీ! కొప్రపువారిపక్ష మది నీచంబో, ఘనంబో కనుం
గొనుమీ! పంటనియోగి నశ్వముపయిఁ గూర్చుండఁగాఁ బెట్టి యూ
రున నేగించిరి వాద్యఘోషములతోఁ గొంగొత్తదీపాలతో
"ననయుల్ వీరికి బుద్ధిలే"దని పురం బాబాలముఁ గోలగాఁ.

మ. శివరామం డవధానమున్ సలిపి వాసిఁ బేర్చుడుఁ వానిగౌ
రవ మెప్పఁ ఘనులట్లుచేసిరని యోర్వఁ లేక 'కొప్రంబు దా
నవధానమ్మిటుచేయఁజాల దెటు లట్లో నత్సరం' బంచుఁ గుం
దు వెలార్చఁ దమపాచకాధముని నెంచుం దిర్గిపి రప్పట్టునఁ.

తే. గీ. దీనిచేతనె సకలంబు తెలిపినట్టి
దయ్యెఁ బ్రాజ్ఞుల కిఁకనన్య మనవసరము;
ఐన నాయాయి సందర్భమంతొ యింతొ
తెల్పకున్న దూరగులకుఁ దెలియుఁ జెట్లు?

చ. "విశదల" లోపధాన మది పెట్టిగఁదోఁచినమీఁదఁగూడ వీ
ర్వాశయము దక్కి గుంటురుపుర సభఁపెట్టి చెడంగఁజూచి "దు
ర్జనులకు నత్సనంబనిన దప్పగ నుండు" నటంచు నెంచి యీ
పశుకృతి కిచ్చఁజేసి నగుఁబాటులపా లయిరంబ! లోకికుల్.

మ. అభిమానంబన గర్తపూర్తితనియోగ్యగ్రేసరాధీన మం
చు భయం బించుకలేక చెప్పఁదగు నెచ్చో హార లద్దానికై
శుభదూరంబు నసహ్యముల శుభడమంచున్నమ్మి భాషింతు రే
రభసపరిక్రియకేని సిద్ధపడి యూరంభింతురీ దుర్వ్యాహృతుల్.

క. కుక్కశ్వముపై నెక్కిన, నిక్కపు సంతోసమందు నిపుణులు కవులం
దెక్కువ తక్కువ లరయుదు, రొకొక్క! యిదివిన్న నవ్వరొకొక్క! విబుధుల్.

క. ఇది యిటులుండుత రాజీ, గుదరింపఁగఁ బత్రికాది యొకొండు మునుపె యా
సదమతులు వ్రాసియుంచిరి, కద! తచ్చరితమ్ము వినికి గావింతు మిఁకన్.

క. ఇరువదినాలుగు దినములు, పరిపరి యోజించి తుదకుఁ బత్రిక మా కి
చ్చిరి తెచ్చి ‡ గౌరవస్తులు, మటిమూగురు; దానిఁగాంచిమదినుదమొదవన్.

ఉ. అంతకుమున్నె పత్రికిటులాగతమా నని విన్నవాఁడె వా
కొ్కంత యనుగ్రహమ్మున నొకానొక కల్పన దోఁపఁగా "యశ
కాంత వివాహమం" గుటిచి కట్టియ యుంచిన పద్యసప్తకం
బెంతయుఁబేర్మి వారు విని పొచ్చిన మోదముగాంచి రయ్యెడన్.

———

‡ (1911 సం, అక్టోబరు 20, తేదీ కృష్ణాపత్రికనుండి.)

బ్రహ్మశ్రీ తిరుపతివెంకట కవీశ్వరుల సముఖమునకు. ఈదిగువ సంతక
ముచేసిన వారు నమస్కరించి వ్రాయువిజ్ఞాపన:—

ఈపురమున నీమధ్య శతావధానసభ జరిగినది మొదలు దమకును గొప్ప
రపు సోదర కవులకును వైషమ్యములేర్పడి ఉత్తర ప్రత్యుత్తరములు నడచినవి.
మాగ్రామములో తమ తమ మధ్య వైషమ్యము లేర్పడుట మాకు మిక్కిలి శోచ
నీయముగానున్నది. తమరును కొప్పరపు కవీశ్వరులను మాకు గౌరవార్హులే
యగుట మాగ్రామమునుండి వారలను విమ్ములను సఖ్యపరచి పంపుట మాకు
యుక్తమనియు గౌరవమనియు దోచుచున్నది. కావున మాయుద్దేశ్యమును
మీరును అంగీకరించి నిరాసభమొద లింతవరకు నొండొరులఁగూర్చి పచించి

యశఃకన్యకాపరిణయము.

కే. తారతమ్య మెఱింగి తరలి వచ్చెడియూరు కొప్పరం బం చెఱుంగుదుము మీరు
తప్పెటల్ మ్రోగంగఁ దరలి వచ్చెడియూరుకొప్పరంబంచెఱుంగుదురుమీరు
తరుణతాభరముమ్మెఁ దరలి వచ్చెడి యూరుకొప్పరం బం చెఱుంగుదురు మీరు
తగుబాంధవులతోడఁ దరలివచ్చెడియూరు కొప్పరం బం చెఱుంగుదురుమీరు

తే గీ. తిరుపతియొ, కన్యకాదాత; తెరువుపడలి
పచ్చుచో నింత యాతిథ్యమిచ్చు, రాక
యున్నచో వప్పుడే పెండ్లి సున్నయయ్యె
నొకఁగువారింప నేటికో యోగ్యులార!

కే. కలదొక్కకూఁతుకలిగెఁ బెండిలికాకమునో్న వడుగుగాకమునో్న మాకు
నాంధ్రగీర్వాణభాషాంగనాతిలకమ్ము లిగువు రక్కన్నియ నెత్తి పెంచి
రీడేఱె; నెండఁటో యీకన్నెఁ బెండ్లాడఁగా నెంచి యత్నించి కడకు దీని
చే నీసడింపుల నూనిపోయిరి తల నరయంగఁ దటీయయ్యెఁ బరిణయంబు

తే. గీ. లేకయే పోయె ననుకొనుపాక మెఱిఁగి
కొప్పరపువాసు తరలి రాఁగోరి; దంత
సంతసించితి; మంతనే జాఱిదొడఁగి;
రూరకుంటిమి; తప్పేమి యోగ్యులార!

కే. 'తల నరసిననాతిఁ గలయిట కాముకాస్త్రవిరోధ'మని మదిఁ దలఁచిరొక్కొ!
'ఉభయభాషలు నేర్చునుదఁబెండ్లాడఁగాఁదగ'మంచులోలోనఁదలఁకికొక్కొ!
'పెక్కుమాటలు నేర్చు పెంకెపిల్లనుగొన్నమాటదక్క'దటించుమానికొక్కొ!
'ఎందఁటో జంకిన యొయ్యెలాఁడినిగొన్నఁ బరువుదక్క'దటించుఁ బలుచిరొక్కొ!

నవియు లిఖించినవియు మఱల్చుకొనుచు నొకరికొకరు లిఖితరూపముగ తెల్పు
కొని యొప్పటి స్నేహభావ మవలంబించిన మేము మిక్కిలి సంతసించెదము.
మావిజ్ఞాపన నాదరించి మీనైషమ్యకారణములను మరచి మాకు సంతసము
శూర్పుదురని నమ్మచున్నాము.

కుంటూరు.
4-9-11

చిత్తగించవలెను,
ఇట్లు తమ విధేయులు.

యేకా రామయ్య, జి. రామనాథయ్య, పంకిపురం కృష్ణమూచార్యులు
వ్యాపతి హనుమంతరావు, కొండ వెంకటప్పయ్య.

తే. గీ. 'కల్నమే చాల' దనుకొని కనలిరొక్కి!
వారు గోరినదిచ్చి మాన్పగమేమి?
ఎట్టలో పెండ్లి పొసగించి యెలమి పైన
దస్యుమూక బండితూలదన్నదల పుడయ్య!

సీ. వియ్యమ్మునకు హారె విడుల నంపఁదుల లే' దనుచు మున్నె పలికినామా
"కాముగూడ"దటంచు గాల్పెకల్చుకరాగ"మంచిదే"యనిసమ్మతించినామా
ఒకమిాసమే కట్న మెాలైన గోరఁ దక్కినమిాసమునగూడ ననిచినామా
కన్యాపరణదాకఁ గార్యంబొనర్చితి మంతలో సుముహూర్త మగునటంచు

తే. గీ. దలఁచుచుండఁ బురోహితుల్ దగినవారు
కాపలసి వచ్చి రంతట గారవాన
వచ్చి కథయాఁగె; నిండలి పొచ్చె మెటేఁగి
యేల నెపపెట్టెదరు మమ్మహీనులార!

సీ. "ఎంత మిాసమ్మైన సివి పెండ్లికాలె" యంచు నీసడించిన రోసమేమి మాకు?
"వైదికకన్యక వలదు కైకొను" టంచు నీసడించిన రోసమేమి మాకు?
"శాస్త్రంబు చదివిన సతియేలమాకంచు నీసడించిన రోస మేమిమాకు?
"హెచ్చుపంగడపు మాయింతి మాకేల" యం చీసడించిన రోసమేమి మాకు?

తే. గీ. మొదటఁగోరిరి పిమ్మటఁ జనువు సంది
లెమ్మిగియో, యేమొ వెనుదీసి; రెందుకేని
సమ్మతించితి మింక మిాన్నెమ్మి గూర్పఁ
బూనుటది పునరుక్త మెాజ్ఞానులార!

సీ. రుద్రాక్షపూస లఱుతఁ దాల్చువారికి బఁగారు వారి కేబాంధవంబు?
వెఱబూది దాల్చువారలకుఁ దిర్మణి తిరుచూర్ణాలవారికే చుట్టపికము?
"ఇత్యర్థలితిభావ" లేనేళఁ బల్కువారలకుఁ డెల్లులతోడ రాజియేల?
గరుపాదసేవఁ జేకొనినవిద్దియకు బాజారు విద్దియతోడ సఖ్యమేల?

తే. గీ. వీడ 'తిరుపతి' !'కొప్పరం' బేడ !నహహ!
ఆహవమె కాని,మఱి వివాహంబె కాని,
స్నేహమేకాని మాకెట్లుచెల్లుఁ జెపుఁడ
సరసులార! గుంటూరు వాస్తవ్యులార!

సీ॥ గోదావరీనదీకూలమ్మునకుఁ గొండవీటి కూపమ్ముతో వేరమేల ?
అమ్రాదితరుజాల మలరు తోఁటలకు గోఁగాకుభూములమీఁదగాఁకయేల ?
ఎచటఁజూచిన నిట్లు లే వొల్చుపొలములకేలయ్య జొన్నపొలాల చెలిమి ?
తిరుపతి వేంకటేశ్వరున కంకాలమ్మజాతరమీఁది విశ్వాసమేమి ?

గీ॥ ఇంతకును గాలిబద్రివ్విన చెప్పరో యె
ఱుంగుదురు మీర; లెవరిస్వరూపమెట్టి
దో యెఱుంగుదు; రురక యేదోవిధమున
మమ్మ నెపపెట్టనేల ? యోమాన్యులార!

చ. పదపడి కొన్ని పద్దెములు పత్రికలోఁ * బ్రికటించి సంశయా
స్పదులగు లోకులందనిపి ప్రాజ్ఞుల, సంధికిఁగొల్పు యోగ్యులన్
ముదమున ముంచి యచ్చటనె మోదమెలర్పఁ గవిత్వగోష్ఠి పెం
పొదవఁగనుంటి మాపయి కథోదయముఁ బెనుమంబ! చేర్మిమై.

(* 1911 సం, అక్టోబరు 20, 28 తేదీ కృష్ణాపత్రికనుండి.)

పై సంతకము లొనర్చినవారికి నమస్కారపూర్వకముగా మాయొనర్చు కొను వినయపూర్వక పద్యమయ విజ్ఞాపనము:—

ఆర్యులారా! 4-9-11 తేదీగల తమ పత్రిక 28-9-11 వ తేదీ సాయం కాలము సుమారు 5-30గంటలవేళ మ॥ రా॥ రా॥ కొండ వెంకటప్పయ్యపంతులు గారు బి. ఏ; బి. యల్; గొల్లపూడి రామనాథయ్యగారు బి. ఏ; బి. యల్; గోవిందరాజు శ్రీనివాసరావు పంతులుగారు బి. ఏ; బి. యల్; అను నీ పెద్ద మనుష్యులవలన మాకు నంది యపారానందము నొనర్చినది. దానిపైఁ గొన్ని పద్యములు భగవతి తోఁపింపఁగా నయ్యవి యన్నియును చమసన్నిధి కంపికొన దలఁచితిమి గాని గ్రింథవిస్తరభీతియను విలుపగల తమకాలమునకు లేనిపోనిపని గల్పించినవారమగుదుమేమో యను సందియమును పెనుకంజవేయించుటచే నందలి దశాంశమునుమాత్రిముఁ బంపికొనుచున్నారము. వ్రాసి పంపినచోఁ దమకు మాత్రిమే యిందలి మంచిచెడ్డలు బోధపడునుగాని యావదాంధ్రిలోకమునకును బోధపడవని పత్రికాముఖమునఁ బ్రకటించికొంటిమి. ఇందుఁగలతప్పులనుమన్నింప వేఁడుకొనుచున్నారము.

(తిరుపతి వేంకటేశ్వరులు)

నీ. అనవసరమ్ముగా నాసనమ్మునుగోరి యవధానవిఘ్నమ్ము నాచరింప
'మదియయుక్త' మటంచు నగ్రాసనాధిపుఁడనిన పిమ్మటఁగూడఁజెనఁగఁబోము
పెనఁగియుఁ దుద కది గొనలేక సభవీడి యవలికేగి యసూయనందఁబోము
అందియు నాటకాభ్యంతరమ్మున నుండునప్పుడు పద్యమ్ము లంపఁబోము

గీ. ఎఱుఁగకే మీసములఁబట్టి యెట్లొ వేగిలఁ
బడము, తుందుఁడుకందము, పలికినట్టి
పలుకు మూఁడులోకమ్ముల నిలిపికొనఁగఁ
జాలుదుము పండితులయొద్ద సరసులార!

సీ. ఒకనిపెండిలిలో మఱొక్కఁ డా పల్లకీ నిఱుకనుంకించుటెంతేనిఁ దప్పు
ఎఱుఁగక యత్నించిరే యంద మాపైనిఁదెలిసియుఁ బెనఁగు టెంతేనిఁదప్పు
అధ్యక్షుఁ "డిదికూడ"దంచుఁ జెప్పినమీఁదనేని యూగమి మటెంతేనిఁదప్పు
అక్షరతత్త్వంబు నరయ కాపై భీతి దీటి కాల్దగ్గివ్వ టెంతేనిఁదప్పు

తే. గీ. "మీసముల" పద్య తాత్పర్యవాసన యిసు
మంత తెలియక వేగిలాడు టెంతయేని
దప్పు; "తప్పని" నేఁ జెప్పటొప్పుగాదు,
పండితులచేతఁ జెప్పింపవలయుఁజుండు.

సీ. తిరుపతి వేంకటేశ్వరులతక్కువయును గొప్పరంబున వారి గొప్పఁదనము
ఆంధ్ర గీర్వాణభాషాసవత్వము గాంభ్యభాషావధూటీపరిభావగరిమ
సనియమాశుకవిత్వమునఁగల్గు లోపం బనియమాశుకవననిర్ణిద్రిమహిమ
అవ్యాజరచనాపహాస్యత్వమును బూర్వసంచితపవనపరిశ్రుతయును.

గీ. సభయొనర్చినపైఁగదా! సహృదయహృద
యావగతమగుఁ, గాల్దగ్గివ్వ టిలఁతి వారు
నేయుఁదగుకార్యమా ! యెంతచేవయేని
నుండియేతీరవలెఁజుండి యోగ్యులార!

సీ. ఊరూర నూరేగు నుత్తరప్రత్యుత్తరముల కేలాగు నాశము ఘటిల్లు?
నొప్పుతప్పుగఁ,దప్పునొప్పుగాలిఖియించు "సత్యవాదుల" వ్రాఁతసమయు మెట్లు?
ఇహపరమ్ము లెఱుంగకే పరివర్తించు "యథార్థవాదుల"ధార్ష్ట్యమడఁగు టెట్లు?
తిరుపతికన్నఁ గొప్పర మెక్కుడనెడి యీపాటిబండలగోల దాఁటు టెట్లు?

తే. గీ. ఊరకే స్నేహమునుగూర్చి గోరినారు
మీ రమాయకు, లివియన్ని యేరికతనఁ
గర్తనో సుంత యోజింపఁగా భవద్ధ
నత్వము నుతింతు మింక విజ్ఞానులార!

సీ. అక్కటా! కవులకు నపయశంబబ్బెఁగా! యనెడి మీహృదయంబు నరసినాము
అది యాసనప్రసంగాధీనమనెడి మీ యాశయం బాసాంత మరసినాము
ఆపగిశంసను దెచ్చు నమలాత్మ్మలెవ్వరో యామూలముగ మున్నె యరసినాము
ఈసఖ్య మెనఁగూర్చి యింకమూలమున వారనఘాత్మ్మలగుపూనిక్ నరసినాము

గీ. ఆవులించినఁ బ్రేవుల నరయఁగలరు
కవులు రవియెఱుఁగనిచోట్లు గాంచఁగలరు
కొప్పరపు సోదరులె యెఱుఁగుదురు సకల
మక్కటా! యాసనం బెంత చిక్కు దెచ్చె!

సీ. "ఒడ లెఱుంగని సివమున్న డే" యెండేని మాశక్తి నెఱుఁగమే మాన్యులార!
ఈఁతకు మించు లోఁ తెండేనిఁ గలదె? కా నిండయ్య యొకసారి నిండుసభను
వైదికత్వమున కేవం బేటి కెట్లో మీసాలు దీయుంపుఁడీ సరసులార!
విద్వద్వినోదముల్ వినుటగ్రామమున కేయపయశమ్ము నుగూర్వ పరయుఁడనఘు

తే. గీ. లార! సత్యవాదులును, యథార్థవాదు
లిప్పరమ్మునఁ బుట్టు టెంతేనిఁ దప్పు
గాని, విద్యలలో నేరు ఘనులొ, యెఱుఁగు
పూనికలు తప్పుగావయ్య పూజ్యులార!

సీ. "కాశికృష్ణబుధుండు కరమందు లిఖియించి సన్నఁ జేసిన" దెంత సత్యమయ్య!
"అభిమానమున మమ్ము నర్చించిరేకాని శుద్ధమూర్ఖులె"యంట సూన్యతంబె?
"రామకృష్ణులఁబట్టి రహిఁదిట్టినా"రన్న వ్రాఁత యెంతటి సత్యవంతమయ్య!
"నలుబది మందికే సలిపి రివ్వా" రని వెక్కిరించుట యేటి ఘక్కియయ్య!

తే. గీ. తమ రెఱుంగని దింపు లేశమును లేదు
ఆసనమె తెచ్చిపెట్టె నీ యన్యతములను
నిజము దెల్పి యశమ్ము చే నెగడరయ్య!
వలదు జంపింక గుంటూరు వాసులార!

సీ. "కృష్ణలో" వ్రాత నిష్టేని మీరొకసారి పరికింపుడీ హితవాసులార!
"దేశమాత" యొనర్చు దివ్యోపదేశమ్ము లరయుఁడీ యొకసారి యార్యులార!
"ఆంధ్రకేసరి" లోని యంశమ్ము లొకపరి చూడుఁడీ యిష్టేని శుద్ధులార!
తక్కు పత్రికల యథార్థంపు వ్రాఁత లింకేనిఁ జూడుఁడి మహోజ్ఞానులార!

గీ. సభను జరిగినయట్టి వాస్తవ మెట్టి?
దెట్లు వ్రాయుచునున్నారొ, యెటేఁగి శాంతి
చేయుఁ; డీ వ్రాఁత పోర్లికిఁ జెడ్డ యశము
గూర్చు నిజ మెట్లొ పైకి రానేర్చెనేని.

సీ. వేనవేల్ సత్యవిజ్ఞాను లుండియుఁ జెడ్డకీరితిఁ గొనునె గుంటూరుపురము ?
సభ నున్న మీవంటి సరసులకన్న నాకాశంపు సూర్యుఁడా కర్మసాక్షి ?
పంచభూతముల మా పాండిత్య తత్త్వంబుఁ జెప్పఁగా నప్పగించెదరె పౌర ?
లెవ్వరో యొకరిద్ద ఱే హేతువై పురమ్మున కప్రతిష్ఠ రాఁబోలునయ్య ?

గీ. 'రజకువాక్యమ్ములను వినురాము' లౌట
యుచితమయ్య! మీవంటి యోగ్యులకు సకల
మెటేఁగినందుకు ఫలమేమి ? యిట్టిపట్టు
నందుదాసీనులగు టెంత యర్హమయ్య?

సీ. "ఆసనం బొప్పలే" దని కోపగింతురా ? యది గోరుచే పెద్ద యనుచితంబు
"అనుచితం బనుట కేయాధార"మందురా! కొ ప్రంపుకవిదాఁచికొనుటెసుండు
"అనుచితంబగుకోర్కె ఘనులెట్లు కోరువా"రందురా! అది ప్రమాదాతిశయము
"మతి ప్రాజ్ఞులకును బ్రిమాదమా"యందురా! ♦ వారికే యంచు నిర్ధారణంబు

గీ. చేసి వాసిరి వ్యాఖ్యాత్మశేఖరులు, వి
మాదములు విశ్వసింపమి మాకుఁ దప్పె?
అంతమాత్రాన గంతుల కనుమతింతె?
సోదరులు చెప్పుఁడయ్యా ! యో నూరులార!

సీ. ఉచితమో యనుచితంబో చేయుపండితుం డరయఁగావలె భవిష్యత్ప్రశంస
అని *భర్తృహరి చెప్పుటైనఁ జూడక యేరి ప్రేరణమ్మునఁ దుర్వారులగుచుఁ

♦ శ్లో॥ పరిమాదోధీమతామ" పీత్యత్ర, అపిశబ్దవైవకారార్థక ఇత్యభియుక్తాః.
* శ్లో॥ ఉచితమనుచితంవా కుర్వతా కార్యజాలం, పరిణతిరవధార్య యత్నతః పండితేన. (భర్తృహరి చూ.)

గాల్‌దర్శివ్వి యెన్నియోగాఱులు పర్శికటించి తలకుఁదగని ప్రయత్నముఁజూపర్చి
"పండితసభ" యన్న పైఁ గొంత శాంతించి పండ్లబింక మొకింతప్రాఁతయంసుఁ

గీ. జూపి, ప్రాజ్ఞుల సమ్మతి పాపకార్య
మనుచు మము వెక్కిరించిన యట్టివారి
సఖ్య మది మాకు లేకున్నఁ జచ్చిపోము,
పృథగ నెపవెట్టకుండు సుప్రథితులార!

పీ. 'ఓంశాంతి' యనెడు మీ యోగ్యత నేనోళ్ళ శ్లాఘింపవలెఁజుండుసరసులార!
ఈయూహ మీకప్పుడే పుట్టి నేని మీసములమీఁదికి వారు చనరుసుండు
అంతకొక్కింతపైపైనఁ బుట్టిన వారు "కుచమర్దనములు" వేరొక్కినరుసుండు
సకలమ్మ్ము జరుగుపై శాంతిఁ జెప్పుటకన్న నన్యాయ ముండునయ్యా! మహాత్మ

తే. గీ. లార! విద్వత్తలోఁదప్ప నన్యవిషయ
మందుఁ గొపర్శింపువారి సంఖ్యంబు మాకు
సమ్మతము; దానిలోఁగూడ సమ్మతింతు
మేని భారతి మ మ్మింక నీసడించు.

పీ. చొరవమై నెదిరించి సొఆకాయకోఁతలు కోసినారు కటారు దూసినారు
'అవధానమందు మిమ్మతిశయించెద' మంచు వార్శిసినారు సవాల్లు చేసినారు
మీఁది మీఁదికివచ్చి మీసాలపైఁ జేయివేసినా ర్చెడుగుడుల్ గూసినారు
మసిపూసి యెట్టులో మారేడుకాయఁగాఁ జేసినా ర్మ మ్మెడఁ బాసినారు

తే. గీ. పెనఁగి మా మీసమింతేనిఁ బీకకుండ
నెదికియవధానమున మమ్మోఁగదుమకుండ
నేటి సఖ్యంబు మాకు? మీ కేటిభరము?
సభను సమకూర్పుఁడయ్యా! యశస్వులార!

కీ. బందరేమయ్యెనో? "పర్శిస్సు" లేమయ్యెనో, పుస్తకాలేమయిపోయెనొక్కొ?
అచ్చేమి యయ్యెనో, ఆస్తి యేమయ్యెనో, చర్తకం బేమి కావలసెనొక్కొ?
'సూక్ష్మ'లేమియయ్యెనో, బాలురేమయిరొకో, యుద్యోగమేమూలనుండెనొక్కొ?
ఇల్లేమి యయ్యెనో! యితర మేమయ్యెనో, మిత్రవర్గంబు లేమి యయిరొక్కొ?

తే. గీ. వచ్చినదె రాక యయ్యె, నీపాటికేము
సెలవు గైకొనుచున్నాము, స్నేహభావ
ముంచి పంపింపుఁడయ్యా! యేముండె!
'పడ్డ గింజలోబియ్యపుగింజ' గేస్తులార!

సీ. కారణమాసానఁ జనుదెంచితిమి భాద్రపదమాశ్వయుజము నిప్పట్టణమునఁ
బూర్తిగాఁ గడచె నిప్పుడు కార్తికమువచ్చె నిప్పటికేని మాకింటి కేగు
నిచ్చ పుట్టుట లేద, యిదియెల్ల నీసీమవారియాదృతియు నుదారమైన
మీమైత్రియును మాదు*మీసాలమహిమయుఁగొపర్iంపువారిమిక్కుటపుఁబేర్మి

☞ మద్రాసులో బి. యే. (B. A. Honours) చదువుచున్న శ్రీవారణాసి శ్రీనివాసరావుగారు తత్కాలమం దంపిన 200 పద్యములనుండి కొన్ని

* మ. తలమోఱఁ దలపోసి యీసుగొని గద్వాలాత్మకూర్వార్థివేం, ద్రిలసంస్థానములందుఁ బండితులు నిన్నున్ దీయయత్నింప ను, జ్వలవాగ్వాహిని గొట్టివేసితివి ప్రాంచత్కాండితీ వైఖరిఁ, బళిరా! మీసమ ! నీకునీవసరి త్రిప్పన్ జెల్లురా నిన్నిఁకఁ. సీ. ఏన్గుల నెక్కించి పృథ్వీపతులు గొల్వ నిక్కింపఁ జేసితి నీవకావె, వాదింపఁగా వచ్చువారి వాదంబుల నీఱుగావించితి నీవకావె, వర్షాశనస్థితిఁ బడయగాదగు రాచనెమ్మి నుద్రేకింతు నీవకావె, మాన్యంబు లిప్పించి మార్గంబుచూసించి నేస్తంబుఁ జాటుదు నీవకావె, గీ. మీసమా! గాఢ గౌరవావాసమైతి, వెంతఁజేసితి ముఁ దిఁ కెంతఁజేయఁ, జాలనెప్పు డుఁ గడుఁ బెంచఁజాలియుందు, త్రిప్పఁదిర్iప్పంగ నినుఁజెప్పి చెప్పవలయు. క. కాసర కూసర నుడి సం, తోసిల్లఁగ నాసు కయితతో సాగెడి నీ, వీసపుఁ బ్రసరులేసరి, మీసమ! నినుఁ దీయఁ గలుగుమేధాగతికిఁ. సీ. అలబృహద్రిథు శక్తి దఁయనప్పుడ నీళ్లుమ్రింగిన వివ్వచ్చు మీసమెంత? దుర్యోధనుని గూల్పఁ దోడుగా గృష్ణుఁడు మిణ్కిన వలలాంకుమీసమెంత? వాలినివధయింప పంచనా పృత్తిమై 'మెమేమ్మయనిన రాముమీసమెంత? ఇందర్iజిత్తునికీలు నెఱిఁగిత్iంచుచు దూడనేసిన సౌమిత్రిమీసమెంత? గీ॥ నీవ మీసంబ వీమహి నీవ ఁకుంటి తఁబు, నాఁగలపల్కు నెత్తతినెఱుంగ, నెప్పు డసమానవిక్iమంబే వహించి జయము గొంటివి జగతిమీసంపు మేఁడ, చ॥ అలఘుకవిత్వకీర్తి గొన నందఱకుఁ దర మౌనె? మించునె, త్తుల గమకింప నందఱకుఁదోఁచునె? తోఁచిన జీలుగెత్తు గా పెలయదె? మేకుమాటమఱపించదె పెంచదె గీరతంబు; నీ, వలుగకు సంస్కృ తాంధ్రకవిత్వైక మహత్వమ, చాలు మీసమా! మ॥ సుమనిర్మ్మకరందగంధకవి తాశుద్ధాంతభృంగీరవో, పమభక్తప్రీతిపత్తితో వెలయుచుఁ బాండిత్యగంథానిలం బమలంబై తెమలంగ లోకజనసమ్మోన్యక్రియంబొల్తువో' కమనీయప్రతిభావిలా సమ! నమస్కారం బిదే మీసమా! (13)...

తే. గీ. యనుజుఁడీ! లేకయున్న మే మొకటనింత
కాలముండుటిప్పట్టునఁ గల్గుటెట్లు?
తక్కినప్రసంగములకేమి దైవకల్పి
తమ్మ్రా, లాజ్ఞయొసంగుఁడీ ధన్యులార!

వీ. ప్లీడర్లమా? కాము, బీ యేలమా? కాము, ధనికులమా? కాము ధన్యులార!
అర్థులమా? కాము, వ్యర్థులమా? కాము, ప్రభువులమా ? కాము, పరిభృతులార!
దీనులమా? కాము, మానులమా? కాము, మానులమా? కాము, మాన్యులార!
క్రుద్ధులమా? కాము, బద్ధులమా? కాము, వృద్ధులమా? కాము, వేత్తలార!

గీ. కవుల, మిప్పటి 'యూల్స్'కుఁ గట్టుఁబడము,
భునులు * పండితరాయాదికవులుచూపు
త్రోవఁబట్టిపోదుము, దేవుఁడైన
లక్ష్యపెట్టము † మాకు వల్లభులులేరు.

వీ. తిరుపతివేంకటేశ్వరుల పేరులు మీకు జ్ఞప్తిలో నిల్పునాసనపుఁజర్చ
అల్ల కొప్పరపు సోదరుల పేరులుమీకు జ్ఞప్తిలో నిల్పు నాసనపుఁజర్చ
విశ్వత్కవీంద్ర సంవిద్వ్యాసము మీకు జ్ఞప్తిలోనిల్పు నాసనపుఁ జర్చ
కేవల కవుల యకించనత్వము మీకు జ్ఞప్తిలోనిల్పు నాసనపుఁ జర్చ

తే. గీ. మేటి యీసన చర్చకు, మీకు,సత్య
వాదులకు, మీకును ''యథార్థవాదుల'' కును
మటీమీ మానిసములకుఁ, గొప్పరపు సోద
రులకు దీర్ఘాయువిడి నల్వ ప్రోమఁగాక!

వీ. కాళిదాసునిమార్గ గరిమంబు నెఱిఁగినవారంచు మిమ్మెంతు ధీరులార!
భవభూతి యను మహాకవిమార్గ మెఱిఁగినవారంచు మిమ్మెంతు ధీరులార!
పండితరాయలదండితన మెఱుంగువారంచు మిమ్మెంతు ధీరులార!
ఆంధ్రకవీంద్రనిరాఘాటత నెఱుంగువా రంచు మిమ్మెంతు ధీరులార!

తే. గీ. పల్కనేపల్కఁ డెప్పట్లఁబండితుండు
పల్కినా, నిల్పునేగాని భయముగొనఁడు

---

* శ్లో॥ యనస్వీ ప్రియతేవాఽపిస్వోత్కర్షంనైవ ముంచతి।
ఆపి నిర్వాణ మాయాతి నానలో యాతి శీతతామ్.

† నిరంకుశాఃకవయఃః

ఇదియే విద్వత్కవీంద్రుల కింపునింపు
మార్గమని మీరెఱుంగరే మహితులార!

సీ. మాకపకీర్తి సంపాదింపఁగా నెంచి దేశమాతకు దూఱు దెచ్చినారు
మా కపకీర్తిష్ఠ సంపాదింపనెంచి కృష్ణను నప్రతిష్ఠచే నడిపినారు
మాకు దుష్కీర్తి సంపాదింప నెంచి కేసరిని దుష్కీర్తి పాల్పఱిచినారు
మాకు దుర్యశము సంపాదింప నెంచి యాంధ్రికు బత్రికకు నదితార్చినారు

గీ. ఎంతయో 'యథార్థవాదు' లిం కెందఁజూని
సత్యవాదు లిప్పురమున జననమంది
నారు, శివరామశాస్త్రి యీనాఁటికి శివ
రాముఁ డయ్యె; మాకేల కొపర్పింపుఁజెలిమి?

సీ. సఖ్యపఱచి మమ్మ సాగనంపుటకు మీ చేయు యత్నము గడు శ్లేష్ఠమయ్యా!
సాగనంపకమున్నె చనువారమేకాని చుట్టుపట్టుల నుండు నూరివరులు
సభలు చేయుటఁ జేసి చనకిందు నిల్చితి మంతియేకాని సభాంతరమున
కింకను సోదరు లేతెంతు రని కాదు; గాయతి సాక్షి నిక్క మెమ్మి ఱుఁగుఁడు

తే. వారి నేమంబు గోరినవారు గాన
సంశయించుచు నున్నారు; సకల మెటిఁగి
నట్టి మాకడ డాఁచ నేలయ్య! వారి
వదలి చిరకాలమయ్యె సహృదయులార.

సీ. వాసి యిండంటిరే? వారితోఁ బోరాట మానికొంటి మటంచుమాన్యులార!
వాఁతవాసిన యంతనే తప్పిపోవునే! కాల్దగ్గువ్వవారి బింకంపుఁగంపు
కాల్దగ్గువ్వ పెట్టికో గనుఁగొన్నపైఁ గాని నిదురఁబట్టదు మాకు నిక్కమయ్యా!
యాయూరఁ గాకున్న నేయూరనైన మీసమ్మఁ బీఁకుట చూచి సఖ్య మంతఁ

గీ. జేసి విడుతుము; మామీఁద నీసు గొనకుఁ
డనఘులార! దెబ్బను దినినట్టి పులికి
నోరు పెటులబ్బ మీరెన్ని యోర్పు మంత్రి
ములను బలియింతురేనియు నలఘులార!

సీ. పట్టుపట్టునఁ జిట్టుబట్టు లచ్చొత్తించి పట్టణంబునఁ బంచిపెట్టునాఁడు
"కాంపిటీషన్" నటం చెకాయెకీ నరుదెంచు పర్జల కోరిక భంగపఱచునాఁడు

అక్షరతత్త్వ మావం తెఱుంగక మీస లొగిఁ బట్టి యుయ్యేల లూఁగునాఁడు
ఎఱుఁగని వ్రాఁత లేవేనిదొఁగిలుక్కుఁ 'గుచమర్దనములు' వేరొక్కనెడునాఁడు

గీ. మీర లేమైతిరొకొక్క! యిమ్మెయిని జేయి
కాలుమీఁద నాకులకు యత్నా లివేల?
"యద్భవతి తద్భవత్యేవ" యనెడిమాట
లెఱిఁగి వర్తింపుఁడయ్య! యింకేటి సంధి?

సీ. సత్యవాదియెవరో 'జంట్లిమన్' పదవాచ్యుఁడేయంట యాసూరి నెఱుఁగుఁడయ్య!
అతని జ్యేష్ఠభ్రాత యగు "యథార్థపువాది" గూడ నట్టిఁడె యంట చూడరయ్య!
ఈ యవతారమ్మ లెత్తువారల రసనాంచలమ్మ్మలకు భర్మాంచితములు
భూషణమ్మ్మలు దెచ్చి పొల్పుగా నర్పించి వాసిమై నూరేగఁ జేసి పిదప

గీ. సోదరులకును మాకును వాదుతీర్పఁ
బూనుఁడయ్య! తరతమత్వములను బట్టి
'మార్కుల' నొసంగుఁడయ్య! మీ మతివిశేష
మెల్ల విద్వాంసులును మెచ్చ నెసఁగుఁడయ్య!

సీ. "కుక్కతోఁకను బట్టి గోదావరీదువా" ర్తిరుపతి వేంకటేశ్వరులుకారు
"వేడినీళ్లనె యిండ్లు వెలిఁగింపఁ బూనువా" ర్తిరుపతి వేంకటేశ్వరులుకారు
"గానమ్మ్మచేఁ జింతకాయలు రాల్చువా" ర్తిరుపతి వేంకటేశ్వరులుకారు
"కంజాప్తు ధూళిచేఁ గప్ప నెంచెడివారు" తిరుపతివేంకటేశ్వరులుకారు

గీ. పైకి రాకున్న నెవ్వరి పైకిఁగూడఁ
జనరు తిరుపతి వేంకటేశ్వరులు; వారి
భారతీతత్త్వమును జూచి వారివీరి
తారతమ్య మెఱుంగుట తగదె మీకు?

సీ. పిలువని పేరంటముల నొనర్పరు; గౌరహార్మ్యాల నవమానమంద నీరు;
ధూర్తుల పైఁపడు; ధూర్జటియైనను దగవుమాలినచోటఁ దగవుపెట్టి
తీరుదు; రూరక యేదిని గదలింప; రెవరేనిఁ గదపిన "నితఁడు తగఁడు
మనతోడఁ బోర" నం చనుకోకయవ్వాని నెదిరించి తమకున్న కదనశక్తి

గీ. అంతయో యింతయో యర్హులైన పండి
తులు పొనర్చెడిసభలోన నిలిపికొనఁగఁ

బూనుదురు; పక్షపాతుల పూనికలను
వినరు; తా మెటింగినయట్టివిషయమె యిది.

సీ. 'సత్యవాది' పదంబు చండాలమయ్యె నద్దానియాపదదీర్ఘదలఁపుఁడయ్య
ఆ దురాపదయె 'యథార్థవాది' పదంబు గనియెఁ దద్దుఃఖంబు కడపరయ్య
శాస్త్రియమైనట్టి సరసాశు కవిత ధిక్కృతయయ్యె గెలుపోడు లెఱుఁగుఁడయ్య
పదియాఱుకళల యవ్వానితో రిక్కల నెనఁజేయుపూనికల్ గొనకుఁడయ్య

గీ. కీర్తికాములరై కవితార్థిఁ బాపి
పక్షపాతులవాగ్వితల వలనఁ గలుగు
దేశఘోషంబు నుడిపి యుదీర్ణగరిమ
వఱలఁ జెలువారుఁడయ్య! ధీవరులు మెచ్చ.

సీ. లేదు శాస్త్రజ్ఞత, లేదుకావ్యజ్ఞత, సంస్కృతజ్ఞానలేశమును లేద,
శబ్దమంజరిఁ గూడఁ జదువంగలేదయ్యె; నదియట్టులుంచుఁ డింకాంధ్రిమందు
లేదు వ్యాకరణంబు, లేదు పాండిత్యంబు, లేదు సారజ్ఞత, లేదు శిష్యు
లకు భారతాదుల నొకపద్యమేని పాఠముఁ జెప్పు శక్తినిక్కముగ నేరి

గీ. కట్టియయ్యలు మమ్మాంధ్రిమందు నెట్టి
మోసములుపేఁకుటకు నెట్లుమోసములు మ
హాత్మ లొప్పుదురో? తెలియంగపలయు
సభను సమకూర్పుఁడయ్య! యశస్స్వులార!

సీ. తాఁ జెప్పినట్టి పద్యమునకే నర్థమ్ము చక్కఁగాఁ జెప్పినఁ జాలుఁజుండు
తా నుచ్చరించు పదములకే నర్థంబు చక్కఁగాఁ జెప్పినఁ జాలుఁ జుండు
కవనంబనఁగనేమొ కవు లున్న సభలోనఁ జక్కఁగాఁజెప్పినఁ జాలుఁజుండు
పద్యమ్ములటులుంచి గద్యమేయునుకొండు చక్కఁగాఁ జెప్పినఁ జాలుఁజుండు

గీ. ఆంధ్రిమంతయు వల్వదచ్ఛాంధ్రిసైనఁ
జక్కఁగనుపన్యసించినఁ జాలుఁజుండు;
మేముపడలెద మూరకే మోసముల మ
టంచు మోసముఁదలపెట్టు టర్హమగునె?

సీ. మచ్ఛిష్యుల నటుంచి తచ్ఛిష్యులకుఁ గూడ శుశ్రూష జేసి నేర్చుకొనఁదగిన
పాటిపాండితి లేనివారు మామీఁదికి వచ్చి కాఱులు క్రాసి హెచ్చుతగ్గ

లెఱుఁగక మీసాల నెత్తి పీఁకెద మన్న మాట కేమర్థంబు మాన్యులార!
శాఖాభిమానపిశాచంబు వైదుష్య మీనేర్చునయ్యా యహీనులార!

గీ. తగినమందులు పక్షవాతమ్మువకుల
భించుఁ బక్షపాతముకు లభింపఁ బోవు;
"కొఱవిఁబెట్టి నెత్తినిగోఁకికొనియు" నిప్పు
డేటి రాజీలు మావారి కెఱుఁగఁజెప్పఁడీ!

సీ. ఆంధ్రీమ్మువండేని యష్టావధానంపు నాము మెత్తఁగ వీరి కేమిహక్కు?
శతవధాన మ్మనుశబ్దంబు నెత్తంగ వీరి దే యూరయ్యా వేత్తలార?
నేతావధానమ్మ నిగమజ్ఞులదికదా! దానిపే ర్వీరలెత్తఁ దగునయ్యా?
నిజమైన శక్తియుండినఁ "బండితులుగల్గు సభ" యన్నయంతనే జాఱుటేటి

గీ. కయ్యా? వారుమమ్మెదిరించు టాశుకవిత
యంద యుక్త మామాత్రమేయైన మేము
విశ్వసింపకయున్నను విశ్వమెల్ల
సమ్మతించుట కొంతేని సంభవించు.

సీ. "ఆశుకవిత్వమ్మ నందేని మీ రేల విశ్వసింప" రటంచు వేయుప్రశ్న
కుత్తరమ్మాలింపుఁ, డూరకే యెట్లెట్లో "బడబడ" వాఁగునప్పట్టునందు
నేరేనిఁ జాలదు; రేమనవులో దాని మెచ్చిన నామెచ్చు మెచ్చు గాదు;
పండితులగువారు "పకపక" నవ్వుదు రవ్వారు నవ్విన యాశుకవిత

గీ. అందు వేరొక్కనామంబు; నట్టిదాని
కెవ్వఁడీకొను "నిహిహిహీ! యిహిహి, యిహిహి
యిహిహి" యని పండితులు నవ్వునిట్టి పూన్కి
గొనము విద్వత్కవులు గనుంగొనుఁడు మఱియు.

సీ. కట్టుఁబాటులు గల్గు గానంబె గానమో? కట్టువీడినదియే గానమొక్కో?
కట్టుఁబాటులు గల్గుకాంతయేకాంతయో? కట్టుదప్పినదియే కాంతయొక్కో?
కట్టుఁబాటులు గల్గు కాయమే కాయమో? కట్టువాసినదియేకాయమొక్కో?
కట్టుఁబాటులు గల్గుకవనమే కవనమో? కట్టూడ్చికొన్నదే కవనమొక్కో?

గీ. మీమనమెఱుంగ దే? మేరమీఱి మంచి
చెడ్డ లరయుకయెన్నియో చెట్ట లఱచు

వారినేరంబు సైఁచుట పాడిగాదు
కూక లిడుఁడయ్య! సతీక్తి గోరుఁడయ్య!

సీ. సంస్కృత గ్రంథవాసనయె లేకున్నచోఁ దెలుఁగుగాదది పెద్దతెగులు గాని
ఆంధ్రీరహస్యవైయాత్యమే లేనిచోఁ దెలుఁగు గాదది యొక్కయెలుఁగు గాని
శబ్దశాస్త్రపరిజ్ఞేయము సుంత లేనిచోఁ దెలుఁగు గాదది మేనినలుఁగు గాని
నాటకాలంకారనైపుణుల్ లేనిచోఁ దెలుఁగుగాదది చెడ్డపలుగు గాని

గీ. ఈరహస్యంబునెఱుఁగనివారె మీరు?
తెల్లులోనేని వీర లెచిర్చి యేమి
నేర్తు రనుకొంటిరో? సుంత చెప్పుఁడయ్య!
సంధిసంగతికేమి యీసరసులార!

సీ. ఏపండితుఁడువచ్చి యివ్వారితో మమ్ముఁదులఁదూఁచి తనకీర్తి నిలిపికొనునో?
ఏకవీంద్రుఁడువచ్చి యివ్వారితో మమ్ము సరిఁజేసి సద్యశస్కాలి యగునో?
ఏజమీందా ర్వచ్చి యివ్వారితో మమ్ము నెనఁజేసితా వన్నెకెక్కఁగలఁడో?
ఏదైవతము వచ్చి యివ్వారితో మమ్ముఁబురుడించి దీప్తినిల్పుకొనఁగలఁడో?

గీ. చూచియేతీరుము; మీఁదఁ జూడవచ్చు
సంధిసంగతు; లెట్లేని సభయొనర్పఁ
గడఁగుఁడయ్య! వేరొక గతిగాంచఁబోకుఁ,
డయ్య! వేత్తల రప్పింపుఁడయ్య! యొయ్య.

సీ. చెప్పింపుఁడయ్య! దేశికునొక్కరునిబిల్చి చదువుసందెలు మన శర్మకింకఁ
జేయింపుఁడయ్య! యీపార్శ్వయమందునసె శుశ్రూష కావ్యజ్ఞు నిచ్చోట నిల్పి
మాన్పింపుఁడయ్య! "డమాడమాడమడమల్" "ప్రాజ్ఞులీపోకలొప్ప"రనిచెప్పి
బోధింపుఁడయ్య "యీబుడబుడక్కలకాశుకవితా ప్రశస్తిదక్క"దనినొక్కి

గీ. మీకు యశమబ్బు, వారికి మేలుగల్గు,
మమ్మెఱ్ఱిదిర్చినపనికి లాభమ్ము వెంట
నే కనంబడు, మాకెంతయేనిమోద
మబ్బు; సంధియు నామోద ననుఘటించు.

సీ. వైదికలౌకికవైషమ్య మెవ్వారు తెచ్చిపెట్టిరొ? సుంత తెలియుఁడయ్య!
ఆత్మగౌరవమునకై పాటుపడువారె దీనిఁబెట్టుదురు సందేహ మేల?

తగుగౌరవంబు విద్వత్తకుండును గాని యవ్యక్ష్మునకు నుండ దనుట ధ్రువము
గానఁ "బదస్థ లీకక్షకుఁ గారకు" ఁని యెవ్వరేనియు ననకమాన

గీ. రకట! విపుల్రిలు దేవాంగులట్లు, పశ్య
తోహారులయట్లు వెఱవెట్టితోల్రివఁబోవఁ
గావలెనె? దీని మానుపఁగడఁగుఁడయ్య!
సంధి గోరుమీ కియ్యని చనుఁగదయ్య!

సీ. ఆంధ్రభారతకర్తయైన తిక్కన సోమయాజిజన్మస్థానమైన కతన
శ్రీనాథకవిరాజశేఖరు నేలినకొండవీటికిఁ బ్రక్క నుండు కతనఁ
బ్రకృతంపుఁ గవుల సంభావించు గద్వాలరాజ్యంపుఁ దోల్రివలోఁగ్రాలుకతన
వెనుక కాలమునందు వినుతింపఁదగు పెద్ద విద్వత్కవులు దీన వెలయుకతన

గీ. నింతకవితాదరంబు మీకిచ్చె: మెచ్చ
వలదె గుంటూరిపురిని? విద్వత్కవీంద్రి
జనని, కేవలకవితిరస్కరిణి, దీని
మహిమ మెంతేని శ్లాఘ్యంబు మాన్యులార!

సీ. నిందింపనేమయ్యె? నిజమైనసత్కీర్తి గలిగించు "సత్యవాదులు" గలారు
గర్వింపనేమయ్యె? గణుతి నర్పించుయోగ్య లగుయథార్థ వాదులు గలారు
కర్యాలకేమి? సత్కవికదంబముల పే రెవ్వలయింపఁగల నియోగులు గలారు
అభిమానమునకేమి? యాత్మీయకతన శతుర్రిలఁగూడ మన్ను మాన్యులుగలారు

గీ. ఏరిచేమెచ్చ గొనదు గుంటూరిపురము?
సరసతకుఁదావు, బలువెన్నె సిరులపోల్రివ;
మీకు, మీపోల్రికిని మేరమీఱుసిరుల
నిచ్చు భగవంతుఁ; డింక మమ్మేగనిండు.

సీ. ప్రేమించితిమి మున్నె పెద్దతీకము నిల్పుకొన్నచో వారి కేకొఱఁత రాదు
వారినేమముఁ గోరువారె "యాదవ కులమునకు ముసలము" నాసనపుఁజర్చ
కల్పించి; రదిపూర్వకవిసమ్మతము గామి మాకు నంగీకృతి లేక పోయె;
దీని నావీఁద వైదికనియోగపుఁగట్టుగాఁ బొల్పి రెవ్వరో ఋనులు వారి

గీ. నెటుఁగుఁడయ్య! 'యనవసరమిట్టికట్ట
లింపుగాఁబో' వనుచు మందలింపుఁడయ్య !

యేరునైదికులు? నియోగులెవ్వ? రొక్క
విప్రులే గారటయ్య! యోశేత్తలార!

సీ. ఘనుఁడు వయోవృద్ధఖండపాండిత్యభూషణుఁడు సీతారామశాస్త్రికన్న
నుభయభాషాకవితోపాయశాలి శిష్టేహనూమత్కవి శాస్త్రికన్నఁ
గృతి యభినవ సరస్వతినేత పట్టాభిశబ్దపూర్వక రామశాస్త్రికన్న
మలుకుట్లకులుఁడు నిస్తులుఁ డాశుకవి గుణశాలి వెంకటకృష్ణశాస్త్రికన్న

గీ. మఱియునుంగల శాస్త్రివిన్మణులకన్న
మొలచినవె కొమ్మ లితరుల మోములందు?
వవసరము లేని యాసనం బడుగనేల?
చర్చ పెందఁగనేల? యశస్సున్వలార!

సీ. వేదవేదాంగాదివేత్త చేవలి వెంకటప్ప శాస్త్రికన యన్యుఁ డగునె?
రామడుగుకులుండు ధీమన్మణియు రామకృష్ణశాస్త్రిలఁ బోల నెవని వశము?
కంతపాతము నాటకములెల్ల శిరినోరి హనుమచ్ఛబ్దుని కెవ్వఁ డగును దీటు?
అతిశాంతమూర్తి సాహితిపట్టు శ్రీపార్వతీశశాస్త్రికి సాటి యెందుఁ గలఁడె?

గీ. మఱియు నెందఱులేరు ధీమంతులందు?
వీరిలో నేరు కొపర్గింపువారు చెపుఁడ?
వారికే యాసనంబును గోరనేల?
చర్చ పెంచఁగనేల? యశస్సున్వలార!

సీ. కవి హూణభాషావగాహి వంకిపురవంశజుఁడు శిరికృష్ణమాచార్యకన్న
బలిజెపల్లి కులసంభవుఁడు కవిత్వవిన్మూర్తి లక్ష్మీకాంత సుకవికన్న
సకలకళాపైపుణికిఁ దావు మేటి మల్లాది వెంకట సోమయాజికన్న
వాఁడువేల నియోగి యనఘు జూపూడివంశజ హనూమచ్ఛర్మశాస్త్రికన్న

తే. గీ. మఱియునుంగల సత్కవిమణులకన్న,
లౌకికాగ్యగ్రిలకన్నను లాఁతివారి
కావసము గోరనేలయ్య? యనుచితముగఁ
జర్చ పెంచఁగ నేలయ్య? సరసులార!

సీ. నొంతి భద్రాద్రిశాస్త్రిలవారి శిష్యుండు తచ్ఛ్రేలి గలకైత దనరు సుకృతి
"అవధాన మేఁ గూడ నాచరించితి"నని స్వయముగాఁ జెప్పికోఁజాలు ధట్టి

ఒకఁ డొకఁ డెలిసేకాక ప్రకటితంబుగఁ బలుచెలులఁ గపనమ్మ సలుపుజాణ
ఎపుడు రచించినట్లే కనుపట్టకే పలుకృతుల్ ప్రకటింపఁగల యుపాయ

గీ. కాలి, బ్రాహ్మణప్రభువు, నాచారపరుఁడు,
పండిత మంత్రిపుంగడ పంశభవుఁడు శ్రీ భు
జంగరాయలకేల యాసనము నడుగ?
రొరులు వీరికి మిన్నలే ? యోగ్యులార !

మ. పటుజంఝానిలఘోరణీరణరణత్ప్రాగ్భరన్నాటవీ
తటశాఖాపటలాంతయద్దహనితాంతస్ఫారఘూరాగ్నిరు
ద్ఘటనాభూపితభస్మ సాత్కృతకురుటాక్రీడంబుతో వహ్నికిఁ
ఘటియింపం దలపెట్టినారు కద ! సఖ్యం బార్యచూడామణుల్ !

మ. స్వకృతాగణపరికర్మప్రచారనిహతాపారస్వయోధప్రజా
నికరాత్మైకశరణ్యసర్వభరణీనిర్లేఖ్యతాభాగ్యభా
రకృతాహంకృతితో, సుయోధనునితో బ్రాజిష్ణునిఁ ధర్మపు
త్రికునిఁ గల్పఁదలంచినారె ? యిది ధర్మ్యం బెట్లు లోహో ! హితుల్.

ఉ. "గర్వం" బనెడి మిషఁ గల్పించి దుఃఖాబుదీర్ఘకో నుంకించు ధీరుఁ డొకఁడు
"పండిత లక్షణ" పరిస్తావ మిషఁచేతఁ బడదిట్టునట్టి సర్వజ్ఞుఁ డొకఁడు
"వంటబాపని కుత్సవం"బంచుఁ గల్పించి రసఁ బేఱుగనుయశోరాముఁడొకఁడు
"రామేశ్వరీయ" మన్నామంపు పొత్తాన బూతు లేకరు వెట్టు పుణ్యుఁడొకఁడు

తే. గీ. మతియు నెందఱో శాఖాభిమాను లిట్లు
బయలుదేఱి, యింకను బయలుదేఱఁ
గలరు, కీర్తి చేకూర్పఁ గలరు సంధి
కొప్పరపువారి కేటికిఁ జెప్పుఁడయ్య !

ఉ. "ఈలకూరకుఁ బోయి యిల్లటం బున్నట్లు" లయ్యె మా వర్తనం బార్యులార!
అల పాశుపతమహాస్త్రాగ్ని హోత్రజ్వాల లాఁగిపోయెను దీన నసఘులార!
కాఁకరపర్తి "శృంగంపు భంగపు" వ్రాత లడఁచుపూనిక దీన వడుగుఁబట్టెఁ
జర్ల నారాయణశాస్త్రి "బార్హస్పత్య" మరయు వేడుక దీన నంతరించె

గీ. గీరతము సారెకుం గోరు గీరతుల కు
తూహలమ్మున కించుక దొడరె విఘ్న

మిక్కిలితమ్మున, నిఁక నింటికేగ నాజ్ఞ
యొసఁగుఁడయ్యా! గుంటూర్పురీ యోగ్యులార!

సీ. కొప్రపుంపువారు మాకుఁ గనిష్ఠు లవ్వారి కరయఁగా జ్యేష్ఠుల మగుదు మేము
కొప్రపుంపువారు మాకు సుశిష్యు లవ్వారి కరయఁగా నొజ్జల మగుదు మేము
తత్కవిత్వంబు "సదరు మరాటా రైలు" "మదరాసు రై" లయ్య మాదుకైత
మిత్రుల నవ్వారు మెప్పింతు రేము శతృలఁగూడ మెప్పింపఁగల మొకింత

గీ. వయసుకా? పెద్దలము మేము, వారు పిన్న;
లింతియే భేద; మింతకు నింత కలహ
మెందులకు? స్నేహితులమైతి, మింక మీరు
శంకపడ్కుఁడు సెలవు నొసఁగుఁడు మాకు.

క. ఉరుకీర్తి నరసరాట్పుర, వరవాసుఁడు పంగనామవంశ్యుఁడు సుగుణో
ద్ధురుఁడు నరసింగరావ, ప్పురమునకున్ మమ్మును స్వయముగఁ దాఁ బిలిచెఁ.

తే. గీ. అతఁడు శాఖాభిమానుల కహితమైన
పనికిఁ బూనిన కతన నప్పట్టణంపు
శాఖలోని గుణాఢ్యులు సాగకుండఁ
జేయవలె నని యత్నంబు చేసి రంబ!

ఉ. * ఆపురికేమురేపు చనునట్టికుతూహల మూనియుండ నే
పాపియొకాని యయ్యనఘుపజ్జకుఁబోయి "వృథాప్రయత్న మే
లా పొనరింతు? విప్పరికి నల్లకవుల్ చనుదేరు భీతి లో
దాపర మయ్యె వారి" కని తా నొగి బొంకి కలంచె నాతనిఁ.

---

* (నర్సరావుపేట శతావధానపీఠికనుండి.)
నాప్రియమైన ఆర్. హనుమయ్య గారికి— శ్రీతిరుపతివెంకటేశ్వర
కవీంద్రుల నిక్కడకు దయచేసి వారి కవితాసైపుణ్యమును జూప నిక్కడకు
రమ్మని యాహానజేసియుండుట మీకు తెలిసినవిషయమేకదా; ... వారు రే
పిక్కడకు వత్తురని నిరీక్షిస్తూయున్నాము. అవధానము రేపు 1 గంట లగాయితు
ఆరంభమగునని నోటీసులలో ప్రచురించినాము. ఇక్కడ శతావధానమే లేద
నియు యిది యంతయు నబద్ధమనియు, పి. నరసింగరావు సదరుకవులను మోసగించ

చ. కలఁడు పరిసిద్ధవంశ్యఁ డరికాండము సైతము మెచ్చఁదగ్గ ధీ
బలమున కిక్కడ యా "పయిడిపాటి" నివాసి, యశస్వి, త్యాగి, వి
ద్యలకు నిధాన మంబ! కవితావనితాహృదయంగముండు పే
ర్వెలసిన "రామరా" వనెడి బెల్లముకొండకులీనుఁ డున్నతిఁ.

చ. అతనికి మాయెడఁ మఱియు నాయనయందున మాకు విన్కిఁ మై
నతితరమైన హార్మి యలరారెడి నప్పురిలో వధానముఁ
గుతుకముమై నొనర్చి కనుఁగొంద మటంచుఁ దలంచుచుంటి మ
ట్టితఱిని బెట్టె నొక్కఁడు కడిందిగఁగయ్యము జయ్యముంబలెఁ.

చ. కలహము పెట్టుమానిసియు గవ్వకు మాఱెడివాఁడు గాఁడు పై
నెలమిని వాని నూఁత గొని యెన్నియొ మ్రుగ్గులు వెట్టు చెట్టు నీ
డలమురిసంపుజీవనపుఁడక్కఁరు లాతనిపాటి వారె? య
య్యలఘుఁడు రామరా వొకఁడె యాధ్యుఁడు సర్వవిధాల నంబికా!

క. అతఁ డింట నుండియే పం, డితులం బిలిపించి విద్య హేర్చెన్ శాస్త్ర
స్మృతిముఖ్యసంస్కృతకళా, గతి నసదృశుఁ డంతెకాదుకవితాన్వితుఁడుఁ.

తే. గీ. నరసరాట్పురి శతధానంబు మొదట
జరిగె నందు నొకానొకజనుఁడు రామ

దలచినట్లున్న ఎవరో వారితో చెప్పియున్నట్లు, వినుట మిక్కిలి విచారకర ముగా నున్నది.... అవధానమిచ్చట జరుగుట యిష్టములేనివారలు పన్నిన కుట్ర మాటలై యుండునని మేము తలంచెదము ...రేపు వుదయం 9 గంటల కైలుమీద వారు యిక్కడికి దయచేయవలయును ఈ వుత్తరం తెచ్చినవారు ప్రత్యేకించి వారినిక్కడకు తీసికొనివచ్చేనిమిత్తం పంపబడిరి. రేపు వారు ఇచ్చటికి రాని యెడల మాకవమానకరముగా నుండును....తప్పక రాగోరెదము.

నరసారావుపేట
30-9-11

ఇట్లు విధేయులు
ఆర్. కృష్ణమూర్తి.
పి నరసింగరావు.

(ఇంగ్లీషు వుత్తరమునకు సరియైన తెనుఁగు.)

———

రావు నడిగి సమస్య వైరంబుకతనఁ
దెచ్చి మాకిచ్చె నదిమాకు నచ్చదయ్యె.

క. అందుఁగల "పశ్య" శబ్దము, సందేహాస్పదమెకాక సరసతరముగా
డెందమునకుఁ దగులదు త, త్సందర్భము కతన 'మట్టతకుఁ దా' వనుడున్.

గీ. పృచ్ఛకుఁడు మూర్ఖుగాన నట్లేమియనక
పైపడిపా డేగి మఱునాఁడు వచ్చి వచ్చు
నప్పు డాకామరాట్కవి నటకుఁదెచ్చెఁ
"దప్పెటులొ తెల్పుఁ" డనెడివాదమ్మకొఱకు.

క. గతదినమే కాముదిఁ జూ, చితి మే మద్దానికొఱకు శీఘ్రకుఁ డలదీ
క్షితుఁడటఁ'బశ్య'యని యుదా, హృతిఁజూపెఁ సూత్రమందిఁకేమనవచ్చున్?

తే. గీ. పాప! మలరామగా వల్లబలమ యూని
వాదమున కేగుదెంచి యవ్వాసరమున
సలుపు నష్టావధానంపు సమయమందు
మరల నడుగంగఁజేసె నమ్మొఱకుచేత.

ఉ. అంత కొకింత పూర్వమె ‡ సమస్యను బూర్తియొనర్చి మేము ని
శ్చింతగ నుండియుఁ "మునుపు చెప్పితిమాఁగద! 'తప్ప'టంచు సి
ద్ధాంతము సేయఁగా బలయు నానుడి యట్లొనరింపమేని దు
ర్దాంతులు వైరు లిక్కతనఁ దాండవ మాడుదు" రంచు సెంచుచున్. 210

క. అది యెట్లు తప్పగునో? త, త్సదుపాయము చూడకయె వెసన్ సాహసమున్
మది నూని మున్నుబలెఁ "దప్పది" యని పల్కితిమి మే మనాతంకముగన్.

ఆ వె. "ఎట్లు తప్పుసెప్పుఁడీ" యని యతివిన
యంబుమెఱయ మమ్మ్మ నడిగె మొఱకు
'ఇపుడుగాదు పిదప నీపని తీరిచి
చెప్పువార' మనుడుఁ జెయ్యి లుడిగె. 212

ఉ. కాముదిఁ జూచియుఁండియు నఖండుఁడు రామకవీంద్రుఁ డస్మదు
ద్దామత కోహటించి మది ధైర్యము చాలక మిన్నకుండె నం

---

‡ శ్లో॥ యఃపశ్యతి జగ త్సర్వం యోనపశ్యతి సర్వతఃతావుభౌపరమా
త్మానంపశ్యానపశ్యోపశ్యతఃతి (విస్తరమునకు 'పశ్యంపుశ్యం' చూ)

— —

బా! ముగిసెఁ గవధానము క్రమమ్మగ నంతట రాత్రి యయ్యె నా
యామహితుల్ గృహమ్ములకు నమ్మయి నేగిరి సంతసమ్మునఁ. 213

ఈ. ఏమును నింటికేగితిమి, యేగెదునంతకె * యుత్తరం బొకం
డేమనుజుండొ తెచ్చె; నట నెందును రామకవీంద్రువార్తలు లే;
దా మెయిఁ జూచి "రామకవి కంతగ ధైర్యము లేదు లే" దటం
చేము మదిఁ దలంచి † ప్రతి యించుక పంపితి మల్ల జాబుకుఁ. 214

---

* బ్రహ్మశ్రీ తిరుపతి వెంకట శాస్త్రుల వారికి.

బ్రహ్మశ్రీ.....రావు వ్రాయునది యేమనగా? నిన్నటి దినము శతావధానములో బ్రహ్మశ్రీ.....య్య, అను నొక పృచ్ఛకుడు అడిగిన "పశ్యాపశ్యేనపశ్యతః" అను సమస్య తప్పని మీరు అనేక పర్యాయములు వక్కాణించి యున్నారు. ఈరోజున ఉదయము కూడా "తప్పులేదని చెప్పిన పండితు డెవ"డని పండిత దూషణతో ఉల్లంఘన జేసియున్నారు. ఈరోజున అష్టావధాన సమయమున తిరిగి ఆ పృచ్ఛకుడే ఆ విషయమును అడుగగా సభానంతరమున మీరు చెప్పిన విషయమును సమర్థించుకొందుమని చెప్పియున్నారు. గనుక మీరు చెప్పిన ప్రకారం తప్పును చూపించుటకు సామర్థ్యము కలిగిన యడల పండిత సభ చేయించుటకు సిద్ధముగా నున్నాము. అందుల కీయకొననిచో వ్రాతపూర్వకముగా సమస్యలో తప్పులేదని యొప్పుకొనుచు "సమస్య తప్పు అని చెప్పుటయే తప్పు" అని మీరు తెలియపరచవలయునని కోరుచున్నాము. పండితదూషణ నివృత్తికొరకై యేది విధియో ఆ ప్రకారము జరుపవలయునని కోరెదము. సాహసముగా సభలో పండితదూషణ చేసినందుకై ఇట్లు వ్రాయవలసివచ్చినది. వెంటనే జవాబీయ గోరెదము. కాలయాపన ఉభయత్ర కష్టము.

2-10-11,
Narasaraopeta.

Yours Sincerely,
(ఇంగ్లీషు చేవ్రాలు.)

---

† శ్రీమత్పరదేవతాభ్యోనమః

మహారాజశ్రీ.....రావుగార్కు

అయ్యా

తమ యుత్తర మందినది. అందప్రస్తుత విషయములు కొన్ని వ్రాసినారు. మేము పండిత దూషణము చేయలేదు. ఆ సమయమున మా యుచ్చరించినమా

క. మఱునాఁ *డుదయ మొక్కటియు, మరల నిశీథమున నొకటి మఱి యట్లే గొం
టను లెవ్వరొ చేవాఁ లిడి, పురపురఁ బంపియు జవాబుఁ బొందరు మాచే.

టలు విద్యా విషయములు గాని పండిత దూషకములుకావు. అది యటులుండ నిండు. ఇది పండిత విషయము గాని తమ విషయముకాదు. కావున నా విష యమై తమకు జవాబు వాఁయుట మాకనవసరము. ప్రతివాదులగు పండితులచే వాఁయించినచో దానికి సమాధాన మీఁబడును.

3-10-1911
నరసారావుపేట

దివాకర్ల తిరుపతిశాస్త్రి.

---

* మహారాజశ్రీ తిరుపతి వెంకటేశ్వర్ల గార్లకు.

.....రావు వాఁయునది యేమనఁగా? మిమ్మును కోరిన యంశమును మాత్రము తప్పించుకొనుచు మీలో తిరుపతిశాస్త్రిగారిచే వాఁయబడిన జవా బును చూచి చాలా సంతసించినాము. "మీరు ప్రచురము చేయురీతిని విశేష ములు గల పండితులు కా" రనే యుద్దేశముతో "మీరు తెలియపఱచుకొన్న సంగతులను సమర్థించుకోగలరా" యని మిమ్మును పండిత సభకు రమ్మని కోరఁగా అట్టి సందర్భమున సభకు వచ్చుటకు పూనుకొనదగిన పండిత లక్ష ణమునకు విరుద్ధముగ "సభను నిర్మాణము చేయుటకు పూనుకొనినవారు పండితు లై తే జవాబు నిత్తు" మని పండిత లక్షణము గలిగినట్లు కనుపడని యూహను పెట్టుకొని "వాఁసినవారి విషయము కా" దని పండిత లక్షణమునకు వెలియగు జవాబు నిచ్చినారు. ఆ విషయమును తమ కే పరదేవత తెల్పినదో తెలియదు. సమయముమీరుతరి ఈ ప్రకారము తప్పించుకొనుచు చంచోలక్షణ అనభిజ్ఞులగు స్కూలు పిల్లలు మొదలగువారికి మాత్రము శతావధానము చెప్పుచూ పరదూషణ చేయుచుండుట మాత్రము పండితలక్షణమా? అట్టివారే పండితులని మీ యభి ప్రాయమా? వారితో పరిసంగములు గలుగజేసుకొనుటయే పండిత లక్షణమా? ఇట్టి సందర్భములలో మీరు పండితులనుట కెటుల దగుదురో తెలియకున్నది. "పండిత సభ చేయబూనుకొంటి" మని యొకరు వాఁయఁగా యిట్లు తప్పించు కొనుటవలనే "మీరు పండితులు కా" రని మాత్రము స్పష్ట మగుచున్నది. మా పాండిత్య విషయమును మీ రిటుల నిరాకరించిన మాత్రమున మాకు గల్గు

తే. గీ. ♦ రామరావు పత్రికలోన వ్రాలుచేసి,
పంపుచో నుత్తరం బీయ వలయుననియు

లోప మేమియు లేదు అందుపలనే మీకు యేవిధమైన జొన్నత్యమును కలుగ నేరదు. ఇంతటనైనను విజయ దశమినాడు మాచే వ్రాయబడిన పత్రికారము స్వవచనపోషణసమర్థత్వము గలిగిన పండితసభకు వచ్చెదరని తలచెదము.

నరసారావుపేట,
3-10-11 }

(తెలుగుతో చేవ్రాలు.)

నరసారాయుని పేట,
3-10-11.

♦ మహారాజశ్రీ తిరుపతి వెంకటేశ్వర్ల గార్కు.

అయ్యలారా!

"పశ్యాపశ్యోనపశ్యతః" యను సమస్య విషయములో రెండు దినముల యందును "సమస్యలో తప్పు గలదుగాన పూర్తిచేయ వీలులే" దని మీరు దృఢముగా జెప్పియున్నారు. పండితులు సాధువని చెప్పినారని తెలియపరచుకున్నను పండితుల నగౌరవ సూచకముగా నింద సల్పినారు. సామర్థ్యముగలయెడల స్వవచనపోషకము చేయుడీ యని బ్రహ్మశ్రీ.....రాయులవారు మీకు వ్రాసిన, సదుత్తరము లివ్వబూన రైతిరని తెలియవచ్చినది. పై సమస్య తప్పుగా నున్నదని మీరు పండిత లక్షణముగ సిద్ధాంత పఱచినయెడల నూటపదియారు రూపాయలు మీకు తప్పకుండ నిచ్చుటకును సాధువని సిద్ధాంత పఱచిన నట్టి మొత్తమే మీరు మాకు నిచ్చినట్లుగను మీరు వడంబడిక చేయునెడల నందులకు మేమంగీకరింతుము. పై పత్రికారము బూనెదరా, మీ తరఫున జానపాటి పట్టాభిరామశాస్త్రిగారు వచ్చి మాట్లాడగా నీ సంగతులకే మీతో కలసి మాటాడి జవాబు నిత్తుమని చెప్పి కాలవిలంబము చేసినందున నీ కాగితము వ్రాయ వలసివచ్చినది వెంటనే జవాబు వ్రాయకోరినాము.

ఇట్లు
.....శర్మశాస్త్రి.
.....శర్మశాస్త్రి.

వట్టి "శశోచటి" గాండ్రతో వాదమేల
యనియు భావించి ప్రతి పంప మంబ! యేము.

చ॥ ఉదయము మాపర్యాణ మపు "దూరునవేగఁగఁ జేతు" మంచు సాం
పాదవఁగ యత్నముఁ జలుపుచుండునెడఁ "రయి" లేగుదేళ కి
య్యాది తుదమట్ట దేగవలె నక్కడ నిఁకొనఁచో సదస్సు మా
కొదవు కతాన" నంచు నలయుత్సవ మాఁగితి మంబ! యే మొగిఁ.

శా. "ఊరేగిం పొనరించి తెచ్చితిమి మి"మ్మోహో" యన న్నేఁడు నిం
పారఁ బంపెద మల్లె" యంచు నరసింహారావు లోనైన యా
ధీరుల్ పల్కఁ డొడంగి రెట్లో యలసద్ధీమంతులఁ మాన్చి కా
ర్యారంభంబునఁ జేసి యేగితిమి మే మానాఁడు గుంటూరికిఁ.

చ. పతితుఁడు * "సత్యవాది" తరువాత నెటో లిఖియించె వాని కే
గతి పరమందుఁ గల్గెడినో! కట్టిఁడి సర్వ మెటింగియున్న నూ
నృతము నడంచి యాత్మను జయించి వృథా పదరు ల్లిఖించు నా
చతురుని సాహసమ్మునకు సల్పవలె న్నతు లెన్ని యేనియుఁ.

శా. అంబా! యిట్టి యసత్యవాదులకు నీ వాపంతయే నల్గ"కా
లంబింపం జన దీరసత్య"మని వాలాయం బెదేకీతి జ్ఞ
ప్తిం బుట్టింపుము, నీదు కోపమున కీ'దేవయ్య' లేపాటి? కో
పం బూనఁ బనిలేద, పిచ్చుకలపై బ్రహ్మాస్త్రములే నింతురే?

ఆ. వె. వైలు కదలు వేళ రయమున నొకఁడొక్క
‡ యుత్తరమ్మ తెచ్చి యెసఁగెదానఁ

---

* షరా:— ఈ 'సత్యవాది' తప్పడువ్రాఁతను గుంటూరిసీమ, పూర్వ రంగము 58 పుటలోఁ దుట్టతుదనుజదివి, దాని సత్యాసత్యములను గూర్చి మ॥ రా॥ రా॥ పంగనామాల నరసింహారావుపంతులుగారికిఁ గాని వేరొక సం పన్నగృహస్థునకుఁ గాని యోగ్యుఁడని మీకుఁ దోచిన యెవరికిఁగాని వ్రాసి తెలిసికొనఁ గోరెదము.

‡ ఓం పరదేవతాపతయే నమఃం.
బ్రహ్మశ్రీ తిరుపతివేంకటేశ్వరులగార్లకు.
బ్రహ్మశ్రీ .....రాయశర్మ వ్రాయునది.
అయ్యలారా! డైమండు జూబిలీ రీడింగురూం హారు నిర్మాణముచేసి

'బళ్యా' గోలలేదు పదపడి గుంటూరి
కరిగి దాని కిడితి మంబ ! * జాబు.

గీ. అంతతోఁ జల్లఁబాఁపె నయ్యయ్యబులుపు
పిదప 'బాపట్ల' హారల పిలుపుకతన
నటకు నేగి యప్పారవాసు లలరి యొసఁగు
సత్కృతులుగొని గుంటూరు చని మువమున.

వటుల శ్రీ పంగనామల నరసింగరావు పంతులుగారు తమ నాహ్వానము చేయుటచే తామిచ్చటికి విజయంచేయగా రీడింగుగూం వారిలో నేనుకూడా మెంబరు వాటచే రీడింగుగూం సంబంధము నాకు బోధపడకుండి మీరు శతావధానము చేయబూనితిరి నా కాహ్వానము లేనందున నేను రా సందర్భము గలుగవయ్యె అందుచే తమరు శతావధానులనుచు వచ్చినపుడు మీసామర్థ్యముచూచి సంతసింపకుండుట న్యాయముగాదని తోచి మీరు యథావిధిని శతావధానము పృచ్ఛకపరిశ్నానుసారముగా సంస్కృతాంధ్రిభాషాద్వయములో చేయగలశక్తి మీకు గలిగినచో ఈ ఆశ్వయుజ శు 15 స్థిరవాసమునకు సరియగు 7-10-1911 తేదీన వేను శతావధానమును మీచే చేయించబూనితి గనుక యాపరికారమున జరుగబడుటకు మీయభీష్టమును వెంటనే తెలుపగోరినాను. ఆపరికారము మీరు జరిపి వచో నూటపదియారురూపాయలు బహుమతి నిచ్చుటకు సిద్ధముగా నున్నాను.

వర్ణరావుపేట
4-10-1911

(ఇంగ్లీషుచేవార్తలు)

4-10-11 తేదీని 3 గంటలు.

* శ్రీమత్పరదేవతాభ్యోనమః.

మహారాజశ్రీ..... గుంటూరు, కొత్తపేట
రాయశర్మగారికి బ॥ శ్రీ॥ శిష్ట్లా హనుమచ్ఛాస్త్రిగారలకు.

ఆర్యా !

తమ 4-10-11 తేదీగల యుత్తరమందినది. ఇంతకుమున్ను ఇరువదియైదు సంవత్సరములనుండి సంపరిచాయసిద్ధముగాఁ బండిత సమ్మతముగా శతావధానాష్టావధానాదికములు సల్పుచున్న మమ్ము 'యథావిధిని శతావధానము పృచ్ఛకపరిశ్నానుసారముగ యథార్థముగా సంస్కృతాంధ్రిభాషాద్వయములో చేయ

గలశక్తి మీకు గలిగినచో' అని వ్రాయుటచే మమ్ము బరీక్షించుతలంపుతో మీరీకార్యమునకుఁ బూనితిరని స్పష్టపడినది. కానిండు మీయభిమతార్థము తీర్తుమకాని మీవంటి మహావిద్వాంసుల దగ్గఱ 'యథావిధిని పృచ్ఛక ప్రశ్నాను సారముగా యథార్థముగా సంస్కృతాంధ్ర భాషాద్వయములో శతావధాన మొనర్చిన కష్టమునకుఁ దామేర్పఱచిన వెలమాత్రము బొత్తిగాఁ జాలదు. కావున మాకుఁ జెఱియొక 1116 రు రూపిక లేని యభమపత్రు మీఁగల శక్తిగల్గియున్నచో నీసారి విస్పష్టముగాఁ దెలిపితిరేని మీయభిమతార్థము నెఱవేర్చుట కేవిఘ్నమైన యభ్యంతరమును నుండదు. సాధ్యమైనంతత్వరలోఁ బ్రత్యుత్తరమంపుదురుగాక.

దివాకర్ల తిరుపతిశాస్త్రి
చెళ్లపిళ్ల వెంకటశాస్త్రి } శతావధానులు.

☞ షరా:— చదువరులారా!

ఉదాహరించిన యుత్తరములలోని "(1) బ్రహ్మశ్రీ.....శాస్త్రులవారికి, (2) మహారాజశ్రీ..... వెంకటేశ్వర్లగార్లకు, ఇత్యాదిసందర్భములంబట్టియేమి బ్ర.....రావు" అని స్వయముగా వ్రాసికొను నూత్నాంశసందర్భముంబట్టి యేమి, మఱికొన్ని పల్లదములంబట్టియేమి, 'బ్రహ్మశ్రీ' వ్రాయుచు నమస్కార శూన్యముగా లేఖవ్రాయు సందర్భముంబట్టియేమి, 'హంశము' లోనగు ప్రయోగ శుద్ధింబట్టియేమి, యొకటి రెండుత్తరములను వ్రాసినమానిసి తెల్వితేటలను దెలిసి కొనుఁడు. ఇతనిపిమ్మట, నిరువుర శర్మశాస్త్రులవారిలు గల యుత్తరములలోని రెండవమానిసి ధరించిన, 'శర్మశాస్త్రి' బిరుదము, 'పండితునకుఁగాని మేముత్తర మీయ' మనుటచేఁ గల్పించినది. అతనిని మొదటియుత్తరమున 'బ్రహ్మశ్రీ అని మొదలిడి... అయ్యా, అను నొకప్రశ్నకుఁడు' అనియే యీకలహాపర్యవసాయకుఁడగు "రావు" లిఖించెను. గాని సమయానుకూలముగా నీ 'శర్మశాస్త్రి' భూమిక వతఁడు వహింపవలసినవాఁడయ్యెను. ఎట్టిమూర్ఖునకేని యీగుట్టు సుగమమే యగుటచే గుట్టుమట్టులెఱుఁగనివారమయ్యు మేమిది గుఱుతింపగలిగితిమి, కావు నసే యీ'శశోచ్చటులకు' మేము జవాబొసంగమైతిమి, ఆపిమ్మట నిది తోఁపఁ గాదని 'అవధానార్థమాహ్వానించువారువలె నీఁక నొకయుత్తరమంపిరి, అందలి 'పరదేవతాపతి" శబ్దమును, మా 'పరదేవతా' శబ్దమును, విచారించినచో మఱి కొంతవారి తెల్వి బయలువెడలఁగలదు. అది యటులుండె, పాపము? ఏగ్రంథము

గీ. అచట మఱికొన్ని నాళ్లుండియనఘులైన
వారలొనరించు విందుల వలనఁ దనిసి
సెలవు పూర్తి చెందుటయు నాసీమవిడిచి
యెవరి యిండ్లకు వారేగి యెసక మెసఁగ.

గీ. ఉండుతటిఁ గొప్పరపువారి నోమఁదలఁచి
భంగపడిన బందుగులు *దర్బారటంచుఁ
బత్రిక నొకండు మొదలిడి పాడు నుడులు
గిలుకఁ దొడఁగిరి తము తెల్వి చులుకపడఁగ.

మత్తకోకిల. మంగళం జయమంగళం శుభమంగళం జగదీశ్వరీ!
మంగళం నినుఁ గొల్చుమాకును మమ్మఁ దిట్టెడి వాండ్రికుఁ
దొంగవాగితలు వాగియువాండ్రి కుతూహలమ్మనకుఁ సదా
మంగళం జయమంగళం శుభమంగళం జగదంబికా!

మత్త. "పోచిరా" జొకరుండు బూతులబుంగ సారెకు విప్పెడుఁ
"పేచిరా" జొకరుండు పేర్మిలుడుఁ బెట్టె బైటికిఁ బెట్టెడుఁ

నంచుఁగాని 'పశ్య, శబ్దము సాధువుకాడని ప్రాయఁబడియుండ దను దృఢనిశ్చ
యము రామారావ్గారి కుండుటచే వా రీశశ్చోటులను, ప్రబేలేపియుందురనునది
మేము ప్రాయకుండఁగనే ప్రపంచము తెలిసికొనఁగలదు గాన విస్తరింపఁబనిలేదు.
సమస్య పంపినవారుగాన రామరావుగారు స్వయముగా మమ్మడుగ పచ్చును.
చెప్పఁగలిగినచోఁ దగుసమాధానమును, లేనిచో క్షమాపణమును మేము చెప్పను
వచ్చునుగాని 'చల్లకుపచ్చి ముంతదాఁచిన' సామెతగా శ్రీరామరావుగారు,
ఎందులకును గొఱగానిమానిసులకు "శర్మశాస్త్రి" బిరుదములను దగిల్చియుఁ దగు
ల్చకయుఁ, అపమానకరములగు నుత్తరములను వాగియించుటనుగూర్చి విజ్ఞులే
విచారించుకొందురుగాక. మాయుద్దేశమును బట్టి వారిట్లు ప్రవర్తింపఁదగువారు
కామన్న ను నట్లుప్రవర్తించుట భావ్యపజయసూచకమనియు నందులకై దైవమట్లు
వ్రేరేపియుండుననియుఁ బొడకట్టెడిని. ఇందునుగూర్చి, కొన్నిపుటలలో ముం
దు "బందరు" అను శీర్షికగలచోఁ జదువఁదగు.

* ఈదర్బారునుగూర్చి పూర్వరంగమునఁ గొండొకచూపఁబడియె, ఇది
యిసుక పాఁతఱవంటిది. దీని పర్యాలాపనలు చూచి తీరవలయును.

"చీచిరా" జొకరుండు చెన్నటిచీకుఁ గైతము గోఁకెడుఁ
కాచికొపర్తిపువారి నెట్టులొగట్టు నెక్కఁగఁ జేయుఁగన్.

మత్త. "తోర్తిసిరాజులు" కొంద ఱొక్కఁడఁ దూలనాడుచు నుండఁగా
"వేసి రాజులు" కొంద ఱొక్కఁడ వెక్కిరిం పలరింపఁగా
"తీసి రాజులు" కొందఱొక్కఁడఁ దిట్లు బిట్టుగఁ దిట్టఁగా
వాసికై చదరంగ మాపయి వైరులాడి రధీరులై.

మత్త "పోతురాజులు" విఱ్ఱి వీఁగుచుఁ, "బోకిరీ" నుడు లాడఁగఁ
"బూతురాజులు" మేరదప్పుచు బూతు లేకరువెట్టఁగఁ
"ఓతురాజులు" "మేవుమే" వని హుంకరింపులు నింపఁగఁ
గోతు * రక్కట? కోఁత లెన్నియొ కొపర్తిపుంగవు లాసయిఁ.

మత్త. బండ లొక్కఁడఁ బందలొక్కఁడ బారు బూరులు నూఁదఁగఁ
మొండివార్తలవారు సారెకు మోఁత లేమియొ మోఁగఁగఁ
పిండిలేకయె రొట్టెఁగాల్చుచు బింకముల్ తెగబొంకుచుఁ
దండుబల్మిని గొప్పరంబు వృథా పర్గల్భము లాడెడిఁ.

తరల, తెలివి తక్కువ యీసు రోసము తెల్లమోమును వార్తయే
తెలుపు నంచు నెఱుంగ కూరక తెల్లవాటిన దాదిగాఁ

(* ఫిబ్రవరి 10 వ తేది 1912 సం॥ దర్బారునుండి.)

4-9-1911 తేదీన, మాకును దిరుపతి వేంకటేశ్వరులకును వైషమ్యములు వలదని యుద్దేశించి తదనుగుణమయిన పత్రికనంపి అందు సంతకములుచేసిన ప్రజానిధులకు వినయపూర్వకముగా నమస్కారములొనర్చి చేసిన విన్నపము.....

సీ....గీ. చేసిన ప్రతిజ్ఞఁ దప్పముచెప్పమితర, మార్పఁడీ సంశయంబొనఁగూర్పఁడి
సభఁ, బంపుఁడీవార్త దిశలకు నింపునింపుఁ, డో సరసులార! గుంటూర్ని వాసులార!
గీ. పత్రికలఁ దెల్పికొనినట్లె ప్రతినలెల్ల, వీఁక నిగ్గించుకొందు మీలోకమందె
యింతకే మూఁడులోకాల కేగనేల?, వేగ సభఁ గూర్పుఁడో జగద్విదితులార!

ఇట్లు
కొప్పరపు సోదరకవులు, శతావధానులు

☞ ఈసాఁటి కోఁతలు వీపు సంధిపత్రమందుకొనిన 5 మాసములకుఁ బిమ్మటివని యెఱుఁగుఁడు. సారమరయుఁడు, తి॥ వె॥

బలుగువ్రాఁతలు మమ్ముఁగూరిచి బండ్లఁబోలుచు దానిచే
గెలుపు కొప్రపువారి కీ గమకించి రాత్రులు కొల్లగన్.

మత్త. మంగళం బగు నాశుఘోషసమాఖ్యకుక్కురపుచ్ఛమున్
గంగ నీఁదఁగ నూఁతగాఁగొను కాకవిద్విజపాళికిన్
మంగళంబు నిజం బెఱింగియు మాయశమ్మును మార్పఁగా
వెంగలుల్ పానరించు నాయవివేకపుం జెడుగోలకున్.

సీ. ఎండగండిని బట్టి యొండుగండి యటంచు వ్రాయఁ జొచ్చిరి వృథావాగ్వ్యయముగ
తమపాటిపోక లోక మెఱుంగుట యెఱింగియును మమ్ముఁ బాటిరంచనఁ దొడఁగిరి
మృదువుగా నేదేని మేము వ్రాయఁగ దుందుడుకు మీఱి తందనాలకుఁ గడంగి
"రవధానమును జేయక వధాను లెటులైతి" రన నెక్కసక్కెమ్ము లాడఁదొడఁగి

గీ. అకట! లోకమ్ము గుడ్డిదియంచు నెంచి
మించి చెలరేఁగి మమ్ము దూషించఁ దొడఁగి
రేమి చెప్పఁగ వచ్చు? నికామరోష
దూషితములు కొప్రపువారిభాషితములు.

క. ఇది యిటులుండెను వాదా, స్పదమగు నల "పశ్య" యనెడిశబ్దమ్మునకై
వదరులు వదరుచుఁ బ్రకటిం, పఁ దొడఁగి రొక కొంతమంది పత్రికలంతన్.

క. 'కాశిక' యను పేరెఱుఁగని, ధీశూన్యులుగూడ దాని దెగఁదిట్టుచు శా
ఖాశౌర్యప్రాగ్భరా, వేశమ్మునఁ దఱుచుఁ దాండవించిరి జననీ!

గీ. రామరావు వ్రాసెడిదన్క వ్రాయరాద
యుత్తరం బని మిన్నకయుంటి మేము
ఎట్లు వ్రాయ నే మగునొక్కొ యీవివాద
మనుచు నాతఁడు పత్రిక నంపఁడయ్యె.

గీ. అపుడుపాయమ్ము దోఁచక యతని పేరు
గూడఁ జేర్చి శిష్యుఁడు వ్రాయుఁ గొంటె * వ్రాఁత

శ్రీహయగ్రీవాయ నమః.

* బ్రహ్మశ్రీ తిరుపతి వేంకటేశ్వరకవులకు.

అయ్యా!

మీరు నరసారావుపేటలో యీ సంవత్సరము అక్టోబరు 1, 2 తారీఖుల

చూచి యాయన ప్రేరణఁ దోర్చిపుచ్చ
రాక యాతనిబుల్పుదీర్పఁగఁదలంచి.

తే. గీ కాశికావృత్తిలోనున్న గ్రింథమల్ల
రామరావున కెఱుగంగ రానిదనుచు
నతఁడు వ్రాయించు వ్రాతల కతన నెఱిఁగి
దానిచే మా నుడిని నిల్పఁదలఁచి మఱియు.

క. * కలహామునకుఁ బూర్వమ్మొక, యలఘుఁడు తచ్ఛిష్యుఁడెలమినంపెనుదోష
మ్మ్మిలగని యగు రామకవీ, ట్టిలకుని కావ్యమ్మ్మ దాని దెఱచితి మంతన్.

శతావధానమను పేరుచే 40 మందికి సభఁ జేయునపుడొక పృచ్ఛకుఁడు "పశ్యా పశ్యోనపశ్యతః" అను సమస్యనిచ్చి పూరింపుఁడనఁగా నాసమస్య తప్పని చెప్పి పృచ్ఛకుఁ "డిది పండితు లొప్పికొనినదియే తప్పుగా" దని పల్కఁగా 'ఎవడా పండితుఁడు పండితుఁడైన నిట్టితప్పు సమస్య నేలనొప్పుకొను' నని పండితదూషణ చేసితిరికదా. అందుపైఁ గొందఱు పండితు లీ సమస్య తప్పు గాదని, మేము సమర్థింపఁగలమనియు, మీరు తప్పని సమర్థింపగలరేని సభకు రావలసినదనియు మీరు తప్పని ధ్రువపఱచినయెడల మేము నూటపదారు లిచ్చెదమనియు, ధ్రువ పఱచలేనియెడల మాకు మీరు నూటపదాఱు లిచ్చిపోవలయు నని యుత్తరము వ్రాసి పంపఁగా బ్రత్యుత్తర మీయక నరసారావుపేటనుండి గుంటూరునకు వెళ్లితిరి. ఇంతవఱకుఁ దగిన ప్రత్యుత్తర మిచ్చినవారు కారు. కావున నిప్ప టికైన స్వవచనపోషణ సామర్థ్యమున్న యెడల వట్టి యుక్తులుపన్ని కాలము వ్యర్థపుచ్చక తప్పని నిశ్చయపరచుట కొప్పుకొని తేలియపరచిన తక్షణమే పం డిత సభఁ జేయించుటకును, ఆ సమస్య తప్పు కాదని సమర్థించుటకునుఁ గృత నిశ్చయుఁడనై యున్నాఁడను. (యింకల కతి శీఘ్రంబునఁ బ్రత్యుత్తరం బొసంగనిచో మీ రోడినట్లే తలంపబడుదురు)

బ్రహ్మశ్రీ పెల్లంకొండ రామారాయ కవీంద్రుల శిష్యుఁడగు
1-11-11. ములుకుట్ల లక్ష్మీనారాయణ శాస్త్రి.

కుండలితమగు వాక్యము పేర్పకుని స్వహస్త లిఖితము, తక్కినది అచ్చు

* మహారాజశ్రీ చెల్లపిళ్ల వెంకటశాస్త్రి శతావధానిగారికి యిచ్చేది
రవ్వా, బందరు, భైరవపట్నం. 27-6-11 బండారుపల్లి.
నమస్కారములు.

త్మ క్షేమం యీమధ్య తెలియలేదు. గీరతము యెప్పుడు బయలుదెడలునది

మత్త. పార్థిజుఁడయ్యును రామరాట్కవి భావియోగవశమ్మునఁ
విజ్ఞు లెల్లరు నవ్వుకైతను వెళ్ళఁ బెట్టెను దానిలో
నజ్ఞు లత్తఱిఁ జేయునల్లరి కాతఁ డాతముగావుటఁ
దజ్ఞుఁడంచు నెటింగి యుండియుఁ దప్పు లేఁతి మంచికా!

మత్త. * తప్పు లయ్యవి బ్రహ్మకేనియు దాఁటరానివి యాటచేఁ
'బప్పులోనడు' గన్న సామెతఁ బట్టిపోఁదలపంపులో
చొప్పు చూపఁడెఁ దక్కువారలు శుద్ధశుంఠలు సారెకుఁ
బిప్పికైతము సేరి జెడ్డలు వేయుఁజొచ్చరి మాపయిఁ.

మత్త. 'రామరా వెటులేని బైకిఁక రాఁగలే' డని కొప్పిపుం
గోముకై సరులంతటఁ దమ గుంపు గూడిరి మెల్లఁగఁ
సాము సేయఁ దొడంగి రెందు నసత్య మే యొకవిద్దెగఁ
వామమార్గముఁబట్టి సారెకు వాగ్వ్యయ మొమ్మనరించుచుఁ.

తెలియలేదు. ప్రస్తుతం మాగురువుగారు జెల్లకొండ రామారావుచేసిన కృష్ణలీలా తరంగిణిని మీపద్దకంపినాను దానిని తామురిత్తగించి గుణదోషములను జెల్లడిం తురుగాక. నాశరీరము కొంచము నెమ్మదిగానున్నది. యిఁకా పదిరోజులకు వారుచేసిన రుక్మిణీపరిణయ చెంపూప్రబంధమును పంపఁగలను. శ్రద్ధగా పరిశీ లింతురుగాక. (మక్కికిమక్కినకలు)

జూపూడి హనుమచ్ఛాస్త్రి

(* శ్రీరామారావుగారి కృష్ణలీలాతరంగిణి నుండి)

(1) శ్లో॥...స నందతనయః కరపంకజేన పస్పర్శ శి + మ్...,
(2) శ్లో॥ మయి మూత్రణాయ సదనా దబహిర్గతే"
(3) శ్లో॥ నవనీతచోర తవ శి + మాహరామి...మమ శి + చుంబనమిదం..."
(4) శ్లో॥ సుభగే త్వదీయ మయి శోభనంభ + ం మమ దర్శయ..."
(5) శ్లో॥ అధిరుహ్యచైపశయనంశయానమ, త్తవయాస్రుతౌనిహితవాన్ని జంపదం
(6) శ్లో॥ మమబాలికాభ + బిలేతవాత్మజోనిధ్ధేకరాంబురుహమధ్యమాంగుళిం
(7) శ్లో॥...ఆత్మమాతృవివృతాననా స్తరే సమమాత్రియత్"
(8) శ్లో॥...ఇతి బాలికాంగ మఖిలం విశాఽఽత్మనః పరిలిప్తవాఁ...

☞ దిఙ్మాత్రి ముదాహరించితిమి. ఇట్టి వెన్నో కల వని యెఱుఁగు

మత్త. రామరాయని కైతలోని దురర్థపుఁ విరసప్రయో
గామయ మ్మది త్రిప్పరానిది యీట మిన్నకయుండి వి
ద్యామహేంద్రులు 'పశ్య' శబ్దముపైని సారెకుఁ గొంద తే
మేమొ వ్రాసిరిగాని నీదయ నేమె కొంటిమి గెల్పులఁ.

నది. ఇందునుగూర్చిన విచారణమునకు 'శలభాలభనము' చూడఁదగు. 'పశ్యాదో ధీమతామపీత్యత్ర అపిశబ్ద ఏవకారార్థకః, అతో నరామరాయ స్యైతావతా కించిదపి న్యూనతా సతు సర్వథా సమర్థ ఇతి శివమ్,

గెల్పులు.

☞ షరా:— 'పశ్య' అను శబ్దము తప్పనియు, ఉపసర్గపూర్వక 'పశ్య' శబ్దము సాధువనియు, కాశికావృత్తిమతము, రెండును సాధువు లవి కాముచీమతము, మొదటిది ప్రాచీనమతము, రెండవది నవీనమతము, మొదటిదే మంచిదని మేము, రెండవదియే మంచిదని మహామహోపాధ్యాయ తాతా సుబ్బరాయ శాస్త్రులవారు లోనగు కొందఱు పండితులు, ఇందునుగూర్చి పత్రికావాద మొక సంవత్సరమున్నరవఱకు జరిగినది, కాని యీక్షణమువఱకు మావాదమే నిల్చియున్నది. ఇందుఁ గౌముదీమతానుసారముగా వాదించినవారు (1) మంత్రివాది సూర్యనారాయణశాస్త్రులవారు, (2) తాతా సుబ్బరాయ శాస్త్రులవారు, (3) పురుషిల్ల రామశాస్త్రులవారు, ఇందు, తుట్టతుదవారు బెల్లం కొండ రామారావుగారి గురువులు, వీరు కడు శీఘ్రముగా నోడిపోయిరని చెప్ప వలసివచ్చినందులకుఁ జింతిల్లుచున్నారము. మొదటివారు తమ శిష్యపేరితోఁ బత్రికలు ప్రకటించినవారు. వీరు శ్రీరాయఁడు శాస్త్రులవారిశిష్యులగు జయంతి భగీరథశాస్త్రులవారిచే నోడఁగొట్టఁబడిరి. ఆ యీ విద్వన్మణులు వివాదమునకు దిగుటకుఁ గారణము మొట్టమొదట మేము ప్రకటించిన 'పశ్యాంపుశ్యాం' అను చిన్నపొత్తము, వీరిలో వీరిట్లు ఖండనమండనము లొనర్చుకొనుచుండఁగా మున్ను దాహరించిన మహామహోపాధ్యాయులవారు తటస్థులుగా నొక తీర్పును ఁర్చి ప్రకటించిరి. దానిపై జయంతి భగీరథశాస్త్రులవారు వ్రాయవలసిన విధి యున్నను సర్వాపవాదక మగు గురుశిష్యన్యాయము దానికి బాధక మయినది. అంతలో శ్రీరామారావుగారు తమ వాదము గెలిచినదను సంతోషముతోనిట్లొకరి పేరఁ బ్రకటింపించిరి.

(నవంబరు 1 వ తేదీ 1912 నం॥ దర్బారునుండి)

పశ్చాపశ్చానపశ్చాత్

1 పాషోర్ప్రితి సూత్రములో పైసూత్రమునుంచి ఉపసర్గపదమును కాశికా కారుడు అనువృత్తిచేసినాడు గాన పశ్యశబ్ద మసాధువు, కాముదీకారుఁడు అనువృత్తి చేయక పోయినందున పశ్యశబ్దము సాధువు అని కొందరందురు గాని అది సరికాదు. కాముదీకారునికంటె కాశికాకారుడు ప్రాచీనుడు గాన ప్రాచీన మతమే సాధువు అని 'పశ్చాం పుశ్చాం' గ్రంథకారుడు వ్రాసినారు. 2. దీనిని ఖండించి మంత్రవాది సూర్యనారాయణశాస్త్రిగారి శిష్యులు నల్లానిచక్రవర్తి వెంకటాచార్యులవారు జ్ఞానాదిగుణములచే నధికుడు గాన కాముదీకారుడు చేసిన అననువృత్తియే బాగున్నది. అందువల్ల వైదికప్రయోగములు మహాకవి ప్రయోగములు కుదురు చున్నవని వ్రాసినారు. 3. ఇందుమీద మహామహోపాధ్యాయ తాతా సుబ్బరాయశాస్త్రిగారి శిష్యులయిన జయంతి భగీరథశాస్త్రిగారు జ్ఞానాదిగుణములచే కాశికాకారుడు తక్కువవాడుకాడు. ప్రాచీనుఁడు గాన వీతని మతమే గ్రాహ్యమని వ్రాసిగారు. 4. దీనిని ఖండించి వెంకటార్యులుగారు కాశికాకారుడు ఉపసర్గపదమును కొంద రనువృత్తిచేయురని వ్రాసినందున కాముదీకార మతము కాశికాకార మతముకంటె ప్రాచీనమయినది. కాన అదేగ్రాహ్యమని వ్రాసినాడు. 5. విజయనగర మహారాజ సంస్కృత కలాశాలా ప్రధానోపాధ్యాయులును మహామహోపాధ్యాయులు నగు తాతా సుబ్బరాయశాస్త్రిగారు ఉపసర్గపదమును అనువృత్తిచేసిన అన్నం భట్టాదులే పశ్యశబ్దసాధుత్వము వంగీకరించిరి. కాత్న్త్రి వృత్తికర్తయగు దుర్గసింహుడు కూడ పశ్య శబ్దము సాధువని వ్రాసినాఁడు సారస్వత వ్యాకరణమునందుకూడ అనువృత్తి లేదు. గాన పశ్యశబ్దము సాధువేనని వ్రాసినారు. 6 వాక్యార్థ చన్ద్రికా వ్యాకరణ గ్రన్థకర్తలగు బ్రహ్మశ్రీ) భాగవతుల హరిశాస్త్రిగారి శిష్యులగు పురిఘిళ్ళ రామశాస్త్రిగారు సూత్రభాష్యకైయటములయందు పశ్యశబ్దము ప్రయోగింపఁబడియున్నది గాన కాశికాకారమతము తద్విరుద్ధమైనదని వ్రాసినారు. 7. ఇవియన్నియు అచ్చుపడేయున్నవి. ఇక 'పశ్చాం పుశ్చాం' గ్రంథకారులకు తత్పక్షపాతుల స్వపక్షపాతమే గతిగా కనబడుచున్నది.

బెజవాడ. హితవాది.

పైప్రకటనము శిష్ట్లరామారావుగారు వ్యాకరణవిషయమునఁ బరపక్షత్యయ
నేయబుద్ధులని చెప్పక చెప్పఁగలదు, అది యటులుండె. ఈహితవాది నామ
ధారి కడువృద్ధు, శాఖాభిమానమును బురస్కరించికొని మమ్మఁ బరోక్షమున
దుర్భాష లాడుటలోఁ దప్ప నన్యత్ర యితఁడుమంచిచెడ్డలనెఱిఁగినవాఁడుకాఁడు.
ఈతనిపేరఁ బ్రికటింపఁ బడిన పై పత్రికయొక్క మాతృక మావద్దకువచ్చియు
న్నది. బ్రాకెట్టులోనున్న 19 అక్షరములును హంసపాదముంచి రామారావుగారు
వ్రాసినవి కాన రామారావుగారు కారణాంతరమునఁ దమపేరితో వాదమునకు
దిగకయున్నను "నిందు జోక్యమేలేకయున్నా" రను వారి వాదము సత్యదూరము,
ఈయంశమునే యీకిర్రింది పంక్తులు బలపఱుపఁ గలవు.

(అభినవసరస్వతినుండి.)

"...పైగ్రంథములు చూడని కతన రామారావుగారు "పశ్య" అనునది సర్వమ
తములను సాధువేయనువిశ్వాసముతో నరసారావు పురవాసులు వ్రాయు నుత్తర
ములకు సమ్మతించిరి. పదపడి యథార్థమెఱిఁగి మిన్నకుండిరి. అది వారియౌ
గ్యతను వేనోళ్ల జాటుచున్నది. అనవసరముగా దూషించి మనబోఁటులొనర్చు
ప్రికటనలవలనఁ దేలఁదగునంశమును నేను వేఱే వ్రాయనక్కఱలేదు. చేతనైన
చోఁ బత్రికాముఖముననో సభాముఖముననో సమస్యనుగూర్చి పండిత సమక్ష
మునఁ బెనఁగుటయుక్తము, లేదా యింతటనేని మిన్నకుండుటయుక్తము.
యథార్థము నొప్పికొన్నచో మనకప్రతిష్ఠలేదు. జన్మశతమునకేని రామారావు
గారు సమస్యను నేను బంపలేదనికాని, నరసరావుపేటసభకు వచ్చి వెళ్లిపోయి
పదంపడి యుత్తరములు వ్రాయింపలే దని కాని యందురని నేననుకొనను. సమ
స్య తప్పని నిరూపింపఁగలిగినచో నూటపడియాఱులు తా మిత్తుమనియుఁ లేనిచోఁ
దమకివ్వవలెననియు రామారావుగారు తిరుపతివెంకటేశ్వరులకు నాచేతనే చెప్పి
పంపిరి. నే నబద్ధ మాడుదునందురా?

కం. రసికులు సుజనులై రా
ణించు పులిపాకపూర్ణయ్యగారె నా మొదటిసాక్షి
పణవిత్త మీ నిష్టపడిన రూపెనగుంట్ల హనుమంతరావ్రగా రవలిసాక్షి
విప్పర్ల పల్యాఖ్యవిపులాగ్రహారస్థ పండితద్వంద్వమా పైనిసాక్షి
వేమవరస్థుఁడౌ వెంకటకృష్ణాఖ్య మేదినీదేవుఁ డామోఁదిసాక్షి

తే. గీ. ఇంక నెందఱొయున్నవా రిందఱేల
రామరాయాఖ్యపండిత రాజొకండె

"చెప్పి పుత్తెంచ లేదిట్టు లప్ప" డనుచు
బలికినఁ నాకుఁ జాలునో ప్రౌఢులార!

రామారావుగారు స్వయముగా వాచమునకు దిగకుండుటకుఁ గారణము వారి శ్రీకృష్ణలీలాతరంగిణిలోని హేయపరిసంగముగాని వేఱుకాదు. అదియటు లుండె, పిమ్మట మేము 'పశ్యశబ్దవిచారము' అను వ్యాసమును వ్రాసి మహామహో పాధ్యాయులవారి వాదమును ఖండించుచు, "గ్రామం గచ్ఛన్ తృణం స్పృశతి" గా రామరావుగారి గురువుగారి వాదమునుగూడ ఖండించితిమి. అంతతో నాయీ పండితులు విరమించిరి. పిదప రామారావుగారే స్వయముగా వాదమునకు దిగ వలసినవారైరి కాని స్వనామగోపనము మున్ను చెప్పిన హేతువున వారి కావ శ్యక మయ్యెను. అట్లు గూఢరీతి నవలంబించివారు, (1) పశ్యశబ్దమీమాంస (2) పంచాననపలాయనము (3) గుంజాగర్వభంజనము, అను మూడువ్యాసములు మిగులఁ బచ్చిగా వ్రాసి ప్రకటించిరి. ఇందు మొదటి రెండును 'పశ్య'కు సంబం ధించినవి. మూడవది తమ లీలాతరంగిణిని, సమర్థించుకొనుట కేర్పడినది. ఈ మూడును మాచే రెండు వ్యాసములతో ఖండింపఁబడినవి. అందు మొదటిది 'పిష్ట పేషణము' రెండవది 'శలభాలభనము.' అంతతో నా 'పశ్య' వాదము సమాప్త మైనది. ఆ యీ వాదమునుగూర్చిన విశేషాంశములు తెలియఁగోరువారు ప్రత్యేక మందులకుఁగా నేర్పడిన 'పశ్యాంపుశ్యాం' లోనగు గ్రంథములు చదువఁగోరెదము. అవి యెల్ల నిందు నుదాహరింపవలసియున్నను, గ్రంథవిస్తరభీతిచే నందులకుఁ బూనమైతిమి. విద్వద్వాదము గాన నది యంతతో మిగిసినది గాని యవిద్వ ద్వాద మింకను జాలుమూలములు లేక "హితకారిణీ, మనోరంజనీ, పత్రికలలో డిద్ధబిద్ధడబిద్ధాదులవలనఁ బ్రకటింపఁ బడుచునేయున్నది. అందునుగూర్చి పీఠి కలో సంగ్రహముగాఁ జర్చించఁబడును. శ్లో॥ మూర్ఖాణాం పండితా ద్వేష్యాః" (భారతముశాంతిపర్వము...)

తరల. తనదు వాదము న్యాయ్యమైనను దైవవంచన కల్మి నెం
దునకు మాజిక సారె దుమ్మును దూళిగాఁ గనుపట్టు చొ
ప్పునకు నక్కవి చింత నొందుచుఁ బోవు తోడివ యొకండునుఁ
గనక విజ్ఞుఁడు గాన నేవియొ గ్రింథముల్ గనునంతటఁ.

తరల. తిరుపతిఁ మటి వేంకటేశునిఁ దిట్టి యత్తతి నెవ్వఁడో
*"పరశురాము" లటంచుఁ బద్దెము వారిసె నొక్కఁడు యుక్తిమై
పరశురాముఁడు రాచపుర్వులఁబట్టి నేలకు వ్రాయుట
త్తతి మఱెందుకు సంభవించెనో? తత్త్వమంబ! యెఱుంగవే?

మత్త. గోవు కోసము హైహయుం డొకకొంత దోసము చేసె నా
గోవిశేషపరీతుఁ బట్టుక గూలనేసెను రాముఁడుఁ
గోవు నా మటి వాక్కునోఁగ! కోవిదుల్ పరికించినఁ
దేవి! యియ్యెడ దానికై కడ తేర్చి రెవ్వరు రాజులఁ?

మత్త. మేమె రాజులమంచుఁ గొందఱు మిన్ను ముట్టుచు వత్తురో?
నేమ మేగతిఁ గాంచనేర్తురు? చెప్పు మట్లగు పట్టునఁ
రాముఁ డుద్భవ ముందునంతకు రాజు లేమయిరో కదే!
జామదగ్న్యకుఠారధారకు; జాల్మఁ డేమి యెఱింగెడిఁ?

మత్త. రాముఁడే యల రామరావని రాజు లిట్ల వచింతురో?
మేము నొప్పెద మాతఁ డేగతి మించి నిల్వఁగ నేర్చెడిఁ?
ఏమియందువొ? పచ్చి బూతుల నేరి చూపితి మంబరో!
రామరావు కవిత్వమందుఁ బరాభవం బవి గూర్చెడిఁ.

మత్త. కాన నాతఁడు రామరావగుఁ గాక నామసదృక్షుఁ మా
దానిఁ బూని యెదుర్వనేరఁడు దైవనంచితుఁ డౌటచే
నీనఁగావలె భూమి యీపయి నింక నొండొక రామునిఁ
లేనిచో మనరాజు లూరక లేకులై చెడఁగావలెఁ.

తరల. తిరుపతిఁ మటి వేంకటేశుని దిట్టు నింకొకరుండు గ్ర
చ్చఱిను 'రావణకుంభకర్ణు' లటంచు దుఃఖము దీఱఁగఁ,
అరసి చూచిన నిదియు వెన్కటియట్లె రామునశక్తతఁ
సురిఁగె; రాముఁడు పుట్టుఁగావుత భూరుఁ డింకొకరుం డొగిఁ.

(అక్టోబరు 16 తేది, 1912 సం॥ దర్బారునుండి.)

ఉ. తామసవృత్తి వీడి యుచితస్థితి నిక్కము నాలకింపుఁడీ
భూమిపు లందఱున్ దునిమి పుట్టెల నాకపు మెట్టుఁ జేసి యు
ద్దాముఁడునైన భార్గవుఁడు తప్పిసుమీతయులేనియట్టి శ్రీ
రాములఁ దూలనాడియె పరాభవ మొంటఁట మీ రెఱుంగరే?

☞ ఆయా దర్బారు పత్రికలోని ప్రతిపక్షిపక్షీయుల ప్రలాపనుల కెల్ల మేమిచ్చిన ప్రత్యుత్తర మిక్రింద నుదాహరించుచున్నాము.

(అభినవసరస్వతినుండి)

"పండితాయతే"

శ్లో. భిత్వా సర్వాణ్యరణ్యా న్యతివిషమతా గాఢదుర్గాణి భూయో
యాయాత్తం పక్కణాత్తం భషకతతి రియం బుక్కతైర్ధిక్కరోతి
లజ్జాస్తే హస్తు మేనాం మదకరటిఘటా భేద సంఘట్టయూథ
క్రీడాధారేయధారా మమ ఖరనఖరాః కింకరోమి క్వయామి.

(పండితరాజశతకం.)

శాభిమానీ భ్రాతలారా!

తగిన ప్రత్యుత్తరమును లిఖింపనేరని "పండితాయతే" గారి ప్రేరణ ముచే డిద్ధబిద్ధాదుల పేళ్లతో దిట్టితిట్టి యానందించు మీ యోగ్యత పండితరాయలు తప్ప నితరులు వర్ణింపజాలరు. "కృష్ణలీలాతరంగిణి" లోని బూతులు గోపురాదులమీది బూతులతోపాటు కోర్టువారు తుమింతురని సంతసించెడి మీ సంతోషము కదు వర్ణనీయము. బోలెడు లక్షణ గ్రంథము లుండగా దాని కీగతి పట్టినందులకు మీయంతట మీరే యొప్పుకొనుటచే దాని యోగ్యత వెల్లడి యైనది. కాశికను ఖండింప నేరక యేదో పిట్టమెట్టిమాటలు వాగియుటవలన నేమి, పార్శ్వుల నోటరాని యవాచ్యవచనములతో మమ్ము నిందించుటవలన నేమి మీ "పండితాయతే" గారి లోతు విస్పష్ట మగుచున్నది. సరియైన యుత్తరము స్ఫురించినచోట దిట్టతో బని యుండదుకదా! కాశిక ప్రకృతము పఠన పాఠములలో లేదనుట పట్టి పిచ్చిమాట. విశేషములు తెలియక గోరువారు చూచుచునే యుందురు. సామాన్యులు కొందలు లఘుకౌముదితోడనే తృప్తి నంది సిద్ధాన్తకౌముదినే ముట్టరు. అంతతో దీనికిగాని దానికిగాని గౌరవము చెడదు. కాశిక నక్కడక్కడ దీక్షితులుగాము ఖండించిరని వ్రాసి దాని నపరిమాణ మనుట యుక్తముకాదు. ఎక్కడ నిప్పుడు దానిని మనము పరిమాణముగా బట్టుచున్నారమో అక్కడ దీక్షితులుగాము ఖండించినది యుక్తమా కాదా, అను సంశయము తేలవలసియున్నది. అందులకు మీవారు పూనవలసి యున్నది. కాశిక ననుసరించియే 'పదవాక్య పరిమాణ పారీణు' లెల్ల వ్యాఖ్యా

నములను వ్రాసియున్నారు. అప్పటికి భాష్యమున్నను దీనిని వారంతగా గౌరవించుటచే నిది భాష్యతుల్య మని మేము వ్రాసితిమి. నైషధములో 'ధయాన్' అను ప్రయోగమును "యథాకథంచిత్సాధ్య" మయిన దానినిగా వ్రాసిన మల్లినాథసూరిగారేమి సోపసర్గములుగా "పాఘ్రాధ్మా" సూత్రమున కుదాహరణములు చూపిన మహావైయాకరణశిరోమణి భట్టి యేమి మటి కొం దఱు పాణినీయులేమి మా వాదమును బూర్తిగా బలపఱుచుచున్నారు. కాశికను గాని మమ్మునుగాని వారినిగాని తిట్టినచో దిట్టినవారి నోటికంపు బయలుపడు నేకాని వాదము నెగ్గదు. సమస్యాపూర్తింగూర్చి చొప్పదంటు శంకలను బ్రకటించితిరిగదా; అందు డిద్ధబిద్ధాదులచే వ్రాలు చేయించితిరేమి? నానావిధముల మమ్మఁ బిట్టియు వేఱొకరిని బొగడియు నెవరికి బ్రహ్మపట్టము గట్ట నుంకించుచున్నారో వారి వ్రాలే యందుఁ దగిలింపుఁడు, పస తెలియఁగలదు. ఏక కాల మునందు సర్వజగద్దర్శనయోగ్యత లేకపోవచ్చును గాని పర్యాయముగా నేల యుండఁగూడదు. మటియు 'యః' అన్నచో 'జడపదార్థః' అని రాఁగూడ దని యే పండితుఁడును బలుకఁడు. 'పండితాయతే' లు పల్కుట వింతకాదు. "సర్వనామ్నాం బుద్ధిస్థతోపలక్షిత ధర్మ్మవచ్చి న్నేశక్తిః" ఇది నిష్కృష్ట సిద్ధాన్తము. గత్యంతర మేదియును లేక వృథాగ బూతులు తిట్టు మీకే మాత్ర మేని వ్రాయుట యనవసరమే. అంతేవాసులలోఁగూడ మీకుఁ దుల్యముగాఁ దిట్టువారు మీకుఁ జేకూఱిరి నింతటితో నిప్పటికి విరమించితిమి. "మూర్ఖం ఛందానురోధేన"

ఇట్లు,

తిరుపతి వెంకటేశ్వరులు.

మత్త. అంతదన్కను మాపరితాపమహత్త్వమే యలరాయుతక్
జింత నొందుచుఁ దిట్టి పోయుచుఁ జేతి గాజులత్రోఁతతో
గొంతు బొంగురు వోవ రోఁజుచు గోఁకికొంచు శిరమ్మిలన్
మంతనమ్మునఁ గుట్రిజేయుచు మూర్తురుండుత మంబికా!

మత్త. "చాల దీ యవతార మింకను జాల లోపము లుంటచేఁ
జాలువాఁ డుదయింపఁగావలెఁ జాల నందులకై తపం
బోలిఁజేయుఁడు మీరలెల్లరు నూరకే యిటు మోఁగుటల్
శీలపంతులు మెచ్చ" రంచును జెప్పుమంబరొ! వారికిన్.

తరల. పరశురాముఁడు రాజవంశముపై సవాలొనరించె నీ
పరశురాము లటుల్ పౌనర్పవి ప్రాజ్ఞులెల్ల నెఱుంగరే!
ఉరక తిట్టుట కట్టువాఁడయిన నుంట నింతవచింపఁగాఁ
దఱి ఘటిల్లెను యుక్తిచెప్పని తప్పు సత్కవి కంబికా!

చ. కపితము గట్టు చుట్టములు 'గాడిద లెద్దులు, మొద్దు,' లంచు న
చ్చపుఁదము తెల్వి యంతయును కాళ్వతపై రవిచంద్రిమోనభ:
కుపదపు లుండునాతపఱకున్ నెలుఁగక గిలుకంగఁ జొచ్చి రీ
కుపితులు గోఁకు పద్దెములకున్ దరి యంచును గాన మంబికా!

తే. గీ. అన్నితిట్లకు నాఁటి సహాసనమున
కేము మోమోడమనుటయే హేతు వంబ!
వారి మోముఁ జూచినయంత వారిలోఁతు
స్వాంతమున కెక్కఁ కతన నాసనము నీము.

చ. ఇతరు లెఱుంగు లెట్టు లెవఁ డేపని నేయునో దానిగట్టు తా
నతఁడె యెఱుంగుఁగాక! భుజగాంఘ్రుల పద్ధతి నేఁ డెఱుంగు, నూ
ర్జితుఁడు మఱొక్కచో నయినఁ జేసెడిదేమి మఱొక్కపట్ల? నే
చతురుఁడు వీరి మెచ్చినను సత్సభ * స్వాంతము డాఁచితేనుమీ!

పోష్టుముద్ర } 4 సెప్టెంబరు 1911 ఎగ్మూరు. { లైబ్రరీ సోమవారం

* ... ఈ వివాదమునుగూర్చి కొంత వ్రాత చూచిననాటి రాత్రి, 27 తేది ...చి కాగితములు వచ్చినవి ఈస్థితిలోనున్న నాకు ఒడలు పులకలెత్తెను. మహో త్సాహానందములు కల్గెను. నేనుకూడ ఇప్పుడు గుంటూరు రావీలుండిన బాగుం డును ...నౌకరీవీలులేదు...కొప్పరపుంగవులు ఇక్కడవధానములు చేయుటలో అష్టావధానము పేరేగాని, లక్షణమింతేనియు లేదు, సమస్యలు ముందు చెప్పించు కొనుట...వ్యస్తాక్షరిలేదు... ఒకవేళ వివాదసభలు జరుగునేని...అష్టావధానము పరిభానముగా ముందు పరీక్షింపవలసినది. అందు వ్యస్తాక్షరిముఖ్యతమము. వారి ఆశుధార గొప్పదేకాని...వేలకొలది పర్యాయములు తిరుగుచున్న మామూలు చక్రిమే గాని కొత్తరీతిని దిరుగదు. ఈ యూరనిచ్చిన కథ వారు చెప్పనేలేదు ఇతరం వారిబాటను కొట్టిపోసిరి. వారి బాట తప్పించి (సంభవించెనేని) ఆశుక

ఉ. వచ్చెడి పండితుండెవఁడు? వచ్చినవచ్చుత వచ్చి సత్సభన్
మెచ్చెడి పండితుండెవఁడు? మే మఖిలంబు నెటెంగినార మీ
పిచ్చికవిత్వ మూఁతగొని పీఁకెదరంట దడాల్న మీస! మీ
సచ్చరితుల్, పృథానుడులు సైఁచెదరంట! స్వపక్షు లంబికా!

చ. ఎఱుఁగని యడ్డపు "వీరు కవులే" యని యొప్పినతప్పు సైఁపు మి
డ్డెపెటేఁగితి మాస్యముండెఱుచుటే తడ వంతయు స్పష్టమయ్యె, నీ
శ్వరుఁ డొకసాక్షి వీర్నుడువు పద్దెములం దపు డెన్ని వీరు గూ
ర్తురొ, మును పల్లి యెన్నియట మూర్తురొ యంబిక! నీవెఱుంగవే.

ఉ. పత్రికవారి ఘోషయును బామరతన్ మొగమోడి మెచ్చు మా
మిత్రుల ఘోషయున్, దెలిసి మేలు ఘటింపఁగనెంచి మెచ్చు మా
ఛాత్రినిఘోషయున్ గని ప్రశంస యొనర్చు నాఁడు యోగ్యతా
పత్రిక నంపు తప్పిదము పండితమండలి సైఁపఁగాఁ దగుఁ.

ఆ. వె. శక్తిలేక పూను 'సర్టిఫిక్కట్టు' లా
యువు లవమ్మ లేకయును దమంతఁ
బెండ్లివేళ నిచ్చు పెద్దలదీవనల్
పొందినార మనుచుఁ బొంగిపడుట!

క. అవసర మైన కతమ్మున, వివరించితి మంబ! ఘోషవిత మెల్లను నీ
సవిధమున నెటేఁగి యన్యతము, దవిలించితి మేని నీవ దండింపఁదగున్.

శా. ఖడింపంగలశక్తి యున్నయెడఁ గాకవ్యగ్రిణీవ్యగ్రితా
ఖండాహంకృతివారకంబయిన యీకబ్బంబు నేరేనియున్

వివ చెప్పింపవలెను మాలో శివరామశాస్త్రి కృతార్థతముఁడు. నాయానంద మతనికిఁ దెల్పుఁడు. మీరావారితోఁదులగా వాదింప నేనిచ్చగింపను. గెల్చిన వచ్చెడు పరితిష్ఠయెంత? ఇఁక నీవాదములేల? మీరు పదలుటయే నాకోరిక. శివరామశాస్త్రియు వలదు. వారెట్టి పాండితికలవారని;...నాటి వివాద స్వరూపము, బీజము, ఎట్టివి? ఆయూర నిరువాగులను బ్రిధాను లెవరు? యావదంశమును మీకు వ్యవధిలేకున్నను మనకుఁ బరమమిత్రులగు బ్రిహ్మశ్రీ ... గారిచేనయిన వ్రాయింపుడు...ఇంకను అచ్చులోనున్న రికార్డు పూర్తిఫలయినను వెంటనే పంపుదుమిగాక.

నే. పత్రి.

ఖండింతుర్గద సోదరుల్ వృథగ వాక్కండూతి వోఁగొట్టుకో
"నెండుంగండి" గ నేమొ దూఱుదురు మా కే మంతెలోఁ బోయెడిఁ?

గీ. వారుదూఱిన కొలఁది నవారిగాఁగ
మాఁకుశము లోకమునఁ బర్వు; మాకుఁ గీర్తి
కన్న నన్యలాభమ్ముల నెన్ను పూన్కి
లేను; పరికృతశేషమ్ము నాలింపు జనని!

ఉ. అంతట నయ్యె వేమవరమం దవధానము నైరు లెంతయున్
జింతలచేఁ గృశించి పరిశీలన చాలక సారెఁ దప్పుడుం
బుంతల నెంబడిం బడి పరిభూతనయుల్ కడు రోయ దూయుమా
వాంతరులై మఱేదియు నుపాయము గానక కుందు వొంవఁగఁ.

కం. తలుపొరగామూసి వెలవెల్లమోముతో నొక్క 'శశోచ్ఛటి' మాదిక్కుఁ చూచు
తన యింటి యెదుటి కందలము రా వేగ వే యొక్క 'శశోచ్ఛటి' తల్పూఁచివైచు
"పశ్యవాదంబు'స్వప్నపుముల్లె'యయ్యె'నం చొక్క 'శశోచ్ఛటి'నీరోడ్చుఁగనులఁ
"గాశిక'నటుపాముగఱి చేఁగా'హు'మ్మ్రంచునొక్క 'శశోచ్ఛటి'పఁడ్లురకకొ ఱుకు

గీ. కాశికనుజూపి "నూఁకార్లు" గర్కిక్కు మనుచుఁ
గోర్టు కీడ్తురో యేమొ నాకొంపదీసి
యంచు నొక్క 'శశోచ్ఛటి'లో నటమటించు
నరసకాట్సరితోర్వ మే మరుగుకటిని.

ఉ. "పాతిరి కృష్ణదాఁటి" యని వాగ్వ్యయము న్మ్రను సారెఁజేయుచా
కారణ మంతరంగము నగల్పఁగ వేమవరమ్ము మే మెటుల్
చేర భయమ్మ్మఁ గొందు మటు చేకుఱఁ జెన్నఁటిసేఁత లెన్నియో
కూరిచి వ్యర్థులై చెడిరి కొప్పరపుంగవిపక్షు లత్తఱిఁ.

చ. సకలము నీమనం బెఱుఁగు సత్యవిదుల్ పలుమం డెఱుంగుమ
ర్మికరము దేల్చి పూర్వమె మనీషిహితమ్ముగ ముక్తిలంబునుఁ
బ్రికటితము బొనర్చిన పరిబంధ మెఱుంగును గాన చానిఁ దగి
వ్యకయటఁ జూచికొం డనుమఁ బార్శ్వులకుఁ వచియింతు మంబికా!

గీ. అంబ! యంతకు మునుచేసినట్టి చెట్ట
నేఁత లొకతల వేమవరాతతాగ్ని

హారసత్సభాపర్యాహామలవరింపఁ
బడ్డపాటు లింకొకతల పాపశమని!

ఉ. తప్పడు తోర్పవలన్నియును దజ్జులు దగ్ధము సేయ నంతతోఁ
గొప్పర మూరకుండక పరికోపము చెంది * "రిజస్టరుత్తరం"
బప్పుడు పంపెఁ 'గే' సొకటి యావలఁ దెత్తు నటంచు; సత్యముఁ
దప్పి చరించువారలకు ధర్మముతోఁ బని యేమి కాంకరీ!

(రిజిస్టరుత్తరపు నకలు)
బ్రహ్మశ్రీ తిరుపతి వేంకటకవులకు
కాకినాడ, & బందరు.

* ఆశుకవి చక్రవర్తి, శతావధాని, కొప్పరపు వెంకటసుబ్బరాయశర్మ, కొప్పరము సంతమాగులూరుపోస్టు. గుంటూరుజిల్లా యొద్దినుండి

అయ్యా, మీరు పరికటించిన 'గుంటూరిసీమ, పూర్వరంగము', అను పాత్తమును జూచితిని. అయ్యది 'సీ॥ మాయమాటలకు నమ్మకమైన వ్యాఖ్యాత తులలేని పచ్చిబూతులకు బుంగ, అను మీ శ్రీవణానందము నందలి ముదుసలి బోగముదాని పద్దెమున కుదాహరణముగ నున్నదని చెప్పవలసిపచ్చినందులకు జాలిపడుచున్నాఁడను. 'సత్యంవద, ధర్మంచర' అను వేదవాక్యములకు విరుద్ధముగా నసంబద్ధములైన యసత్యవాక్యములతో మమ్మును, మమ్మ్రలనుబట్టి మాని యోగిశాఖను, ఈవిధముగ నిచ్చవచ్చినట్లల్ల నిందించుటకై మీకాలమును, మీపాండిత్యమును వినియోగించి, ఇట్టి నికృష్టోద్యోగమునకు మీమిత్రులఁగూడ నియోగించి వారిచేఁగూడ, అసత్యపరికటనములం జేయించి, యకారణముగ మాహృదయమున కాయాసముం గలిగించితిరి.

2. ఏడనో యున్నవా రున్నట్లుండక మదీయాశుకవితావధానములను బద్యములతోఁ బరిశంసించుచు ముందుగ మాకు లేఖవాసి మాస్నేహమును సంపాదించుకొని పిదప మాపరితిభయు, మాకీర్తియు, మారాబడియుఁ జూచి సహింపలేక వృథాభిమానులగు మీశాఖవారి దురోభధములకుఁగూడ లోనై యనవసరముగ నాసనచర్చ యొకటి గల్పించి యస్మత్కృతోపకృతినేని స్మరింపక, కయ్యమునకుఁ గాలుదువ్వి మేము పరితిజ్ఞాపత్యములను వాయవలసిన యవసరమును గల్పించి చివరకు సభకు రాక సాకులు పన్ని తప్పించుకొని బందరు కాకివాడలకు పంచేసితిరి.

ఈ. ఇట్టి వృథాప్రజల్పకులు నిట్టిపదాపదసార్వభౌము లై
నట్టి రపతిపాధికరణాన్యహృదంతరులైన కొపర్పిపుం

---

3. అప్పటినుండియు విరామము లేని మాయవ్రాఁతలకుఁ బూనుకొని మాటుపేరులతో మాయలేఖలం గొన్నిటిని బ్రికటించి స్వజనముచేఁగూడ నట్టివే కొన్నిటిని బ్రికటింపించి యంతతోఁగూడఁ దృప్తిలేక "హితోపదేశము" అను పేరునఁ గొన్ని యనుచితములు వ్రాసి పరిచరించితిరి. అప్పుడే మేము మీ మీఁద గొంతచర్య జరిగింపవలసియున్నను, ఎన్నటికేని మీతప్పులను మీరు తెలిసికొని పశ్చాత్తాపమును బొంది క్షమార్పణమును బ్రకటింతురను సదుద్దేశముతో గొంత హితమును గఱపసెంచి 'జ్ఞానోపదేశము' అను పేరునఁ గొన్ని పద్యములు వ్రాసితిమి కాని మీ 'జ్ఞానోపదేశము' మీకడఁ జెవిటివానిముంగిట శంఖ మూది నట్లయిపోయినది.

4. తరువాత మీరు పరిక్పతవ్యపహారమునకుఁ గారణభూతమైనట్టియు నసత్యముల బ్రోదైనట్టియు, "గుంటూరిసీమ, పూర్వరంగము"ను, బ్రాసి పరికటించితిరి. అందు మొదటినుండి చివరవఱకును మీరు వ్రాసిన యసత్యాంశములను వ్రాయించుకొన్న యసత్యపులేఖలను, నారాయణస్వామూలకముగా ఖండించి లోకమున సత్యమును స్థాపించుటకై మేము ధర్మదేవతచేఁ బ్రోత్సాహపఱపఁ బడుటచే మిక్కిలి దారుణమైన యీకిర్తిదివిషయమును గూర్చి మాతర్మిప్పుడు తెలియజేయుచుంటిమి.

5. మాకబ్రతిష్టను గలిగింపవలెనను దురుద్దేశముతో "గుంటూరిసీమ, పూర్వరంగము 87 వ పుటలో" కొప్పరపువారి తప్పుబ్రాతలు" అను శీర్షికక్రింద నొక కల్పిత (ఫోర్జరీ) లేఖను బ్రకటించి, అట్టిదానిని మేమెవ్వరికో వ్రాసినట్లును, దానిపర్తి మీకు లభింపఁగా, దానింబట్టి దీనిఁబ్రకటించినట్లును, నొక యసందర్భపుఁగథఁ గల్పించి యుదాహరించితిరి. ఈ మీ మాయబ్రాఁత మాకబ్ర తిష్టను గలిగించునది మాత్రమే కాక, మాగౌరవమునకుఁగూడ భంగము గలిగించునదిగా నున్నది. అంతులకై తగుచర్య జరిగించుట మాకుఁ గర్తవ్యము. కావున మీకీ లేఖయందినది మొదలు 24 గంటలలోపల నాలేఖను మేమెవరికి వ్రాసినట్లు తెలుపసెంచితిరో, బ్రతియెవ్వరివలన లభించినట్లు తెలుపనూహించితిరో, వారి పేరుల నెఱింగించుచు, అట్టి మాయలేఖను మీ రేయధికారముమీఁదఁ బ్రకటిం

దిట్టల మాకు వాదులుగఁ దెచ్చిన తావక తారతమ్యసం
ఘట్టన మేరు మెత్తురు జగాన వచింపఁగదమ్మ శాంకరీ!

చితిరో లిఖితపూర్వకముగా మాకుఁ దెలియఁజేయఁగోరుచున్నాఁడను. "అంత కింతైనది, ఇంకెంతయగునో" అను సామెతకుఁ దార్కాణముగా మిశ్యవహారము పరిణమించుటంజేసి ముందుముందేమి సృష్టింతురో యను భయముకూడ మమ్మ్రఁ జాలఁగా బాధించుచున్నందున నిట్టి చర్యలోనికి దిగవలసివచ్చినందులకై విచా రించుచున్నాఁడను.

షరా:— ఈవిషయము మీరిదివఱకుఁ దేల్చుకొనినదియే యగుట, మరల నాలోచింపవలసిన యవసరముండదు. లేనిపోని యుక్తులతోఁ గాలము గడపక సముత్తరము త్వరగ నొసంగుఁడు.

వ్రాసినది, ఆశుకవి చక్రవర్తి, శతావధాని కొప్పరపు వెంకటరమణకవి,
తుడుపులు 4, నాలుగు, పంక్తులు 55
వేఁబడియైదు (మక్కికిమక్కి నకలు).

ఇట్లు
కొప్పరపు వెంకటసుబ్బరాయశర్మ
శతావధాని.

చదువరులారా:—

పై రిజస్టరుత్తర మెందుకుఁ బుట్టినది? ఎందుకేమిటి? సోదరులు చేయనిపని చేసినట్లు మీరు పరికటించినందుకుఁ బుట్టినదందురా? అటులేని వారి స్వహస్త లిఖితములను నీకిందియక్కరములను దిలకింపుఁడు.

శ్రీరాములు.

4-4-13. కొప్పరము సంతమాగులూరు పోస్టు.

అస్మద్గురుమూర్తులైన బ్రహ్మశ్రీ రామడుగు రామకృష్ణ శాస్త్రిగారి పాదపద్మముల సన్నిధికి.

భవత్ప్రియశిష్యుఁడు. నమస్కారపూర్వకముగా వ్రాయు విజ్ఞప్తి.

"...పృథాహంకార లాంఛనంబగు వేంకటశాస్త్రిగారి మీసమును దీయింతుమని ప్రతిజ్ఞ నేయునప్పుడును, "సింహమున్నదని తెలిసియుఁ గొప్పరపుఁగవులు కాకినాడకు వచ్చెదరా!" అనిన తిరుపతిశాస్త్రిగారు నివసించిన కాకినాడకుఁ జనునప్పుడును, కాకినాడలోఁ బలుసభ లొనర్చి, సామర్థ్యమున్న యెడల మాకు శతుర్ఁడగువాఁడు వచ్చి మమ్మెదిరించి జయింపవలసినదని ప్రతిజ్ఞ

ఉ. దానికిఁ దగ్గ * యుత్తరము తథ్యవచోభరితం బొకంపు మే
మా నరులక్ గుఱించి వెస నంపితి మయ్యది గాంచియున్ వృథా

పద్యములం జెప్పునప్పుడును, ఎంతకఠినముగాఁ గాలుదర్వినను నెదుటికివచ్చి శతుర్వులు మారొక్కనమిచేఁ గాకినాడలో సుకవిపండిత శిఖామణులు సంతసించి స్తుతింప జయస్తంభమునాటి వచ్చినప్పుడును,....." చిత్తగింపుడు.

ఇట్లు భవత్ప్రియశిష్యుఁడు,

కొప్పరపు వేంకటసుబ్బరాయశర్మ, శతావధాని.

[illegible] డినివలనఁ గాగినాఁడలో — తి॥ వె॥ కవులఁ బరాభవించినట్లు సోదరులు ప్రకటించుకొనుచున్నట్లు విస్పష్టమే యగునేని దానినే విపులముగా దెల్పు వీరి వేరొక లేఖయొక్క నకలును బ్రచురించిన మాకు సోదరులు రిజస్టరుత్తరము వ్రాయుట కర్థమేమో ? విచారింపుఁడు, "ధర్మదేవత చేతనఁటె! వీరఁట పోరిత్వాసహపఱుపఁబడిరఁట!" "నాఽశ్లీలం కీర్తయేత్" "బుద్ధిఃకర్మానుసారణీ" కాంతం పాపం, ప్రతిహతమమంగళం, అస్తుస్వస్తి. సర్వే జనా స్సుఖినో భవన్తు"

(మా రిజస్టరుజవాబుయొక్క నకలు.)

* శ్రీమత్పరదేవతాయైనమఃఽ

మహారాజశ్రీ కొప్పరపు వెంకట సుబ్బరాయ వెంకటరమణకవులకు.

అయ్యా!

29-7-13 సం॥ తేదీతో నొకటియు, తేదీలేకుండ వేఱొకటియు మీరు మాపేర వ్రాసిన రిజస్ట రుత్తరములకు జవాబు వ్రాయునది యేమన.

(1) మీరిజస్టరుత్తరములోని సంగతులు యథార్థములైనవియు, నమ్మఁదగినవియుఁ గావు.

(2) మేము ప్రకటించిన 'గుంటూరిసీమ, పూర్వరంగము' లోని సంగతులు సర్వమును సత్యములైనవియే గాని యుంచసత్యము లెవ్వియును లేవు.

(3) మా 'గుంటూరిసీమ' పూర్వరంగము, అను చరిత్ర గ్రంథములోని సంగతులు మీకపకీర్తి కలిగింపవలెనను దురుద్దేశముతోఁ బ్రకటింపఁ బడినవికావు. అవి లోకమునకు సత్యము వెల్లడిచేయుఁ సదుద్దేశముతోనే ప్రకటింపఁబడినవి.

గానలవారు * తప్పనుడికల్పన లెల్లడఁ జేయఁ బూని రెం
దేని యమార్గాములకు దేవునిపల్ల భయమ్మ గల్గునే!

---

(4) తక్కిన మీ రిజస్టరుత్తరములోని సంగతులు పరిస్తుతము జవాబీఁదగినంత యవసరము కలవిగాఁదోఁపవు. 'మాగుంటూరిసీమ' పూర్వరంగము 87 వ పుట మొదలుకొని "కొప్పరపువారి తప్పవార్తలు" అను శీర్షికక్రిందఁ బ్రచురించిన లేఖ "పొర్జరీ" కాదు. మీరొక గృహస్థునకు వ్రాసిన లేఖయొక్క నకలును బట్టియే "మక్కికి మక్కి" గాఁ బ్రికటింపఁబడినది.

(5) "మాకీర్తికి భంగమ్మును, మాగౌరవమునకు హానియు, మారాబడికి లోపమ్మును, మాప్రతిష్ఠకు న్యూనతయుఁ గలుగఁజేయవలెనను దురుద్దేశముతో నసత్యములును జుగుప్సాకరములును నగు సంగతులు గద్యపద్యాభయ రూపంబులుగాఁ బెద్దమనుష్యుల యెదుట వినిపించినందులకును సంపన్న గృహస్థులపేర నటువంటి సంగతులనే పదిమందికిని వినిపింపుఁడ"నికూడ వార్తయుచు మీరు వార్తయు వ్రాఁతలకును మీమీఁదఁ గ్రిమమైన చర్య జరుపుటకు ముందాలోచించియు దానిని చరిత్ర గ్రంథమగు 'మాగుంటూరిసీమ' లోఁ బ్రకటించి దాని సత్యమును లోకులకుఁ దెల్లముగా వినిపించిన పిదపనే చర్య జరుపవలెనని యెంచి ముందుపని ముగించి పరిస్తుతము మేమా ప్రయత్నములోనే యుండఁగా, మీరిజస్టరుత్తరము వచ్చినందున దానికి జవాబుగా నీయుత్తరము వార్తయుచు సదరువిషయమై క్రమమైన చర్య జరుపఁబోవుచున్నామని కూడ నిందుమూలముగానే తెలియఁజేయుచున్నారము.

చిత్తగించవలెను.

(సమ్మతిని) (1) దివాకర్ల తిరుపతిశాస్త్రి, (2) చెల్లపిళ్ళ వెంకటశాస్త్రి, } శతావధానులు } బందరు, భైరవపర్సున్.
15-9-13.

---

* ది 27-10-13 సం॥.....

అయ్యా!

సోదరకవులు కొద్దికాలము క్రిందట మీకు పత్ర రిజస్టరునోటీసును 24 గంటలలో జవాబు యివ్వఁబలసినదిగాను అట్లా యివ్వనియడల మీమీద డామేజి తేవడమగునని సదరు నోటీసులో వుదహరించినట్లున్న అందులకు మీరు సోదరకవులను క్షమాపణ కోరినట్లున్న మాచుట్టుప్రక్కల గ్రామములలో విశేష

మంగళశ్లోకము

శ్లో॥ కళ్యాణం రసనే నమస్సుకవితే భద్రం పదేభ్యో నమ
స్సారఃకాల్పనికోత్తమాయ మనసే వృత్తానివో వందనం
అస్తు స్వస్తి శతావధానవిధయే విద్వజ్జనా యాంజలి
వ్యక్తాయుక్త వివేకినే సుకవితాసారస్య సంగ్రాహిణే. తి॥ శా॥

వాడుక గలుగజేసినారు. అయినప్పటికి యిదివరలో నేను మిమ్మలను యెరిగి వుండి మీసామర్థ్యతను గుర్తెరిగి యుండుటచే అంపుల నిజానిజములు ప్రత్యేకం మీచేత వినగోరి ప్రాసినాను తక్షణం జవాబు ప్రాయించకోర్తాను

దివ్యచిత్తమునకు తేవలెను
విధేయుడు,
పసుమర్తి లక్ష్మీకాంతం వాఁగలు.

గద్య

ఇది శ్రీ కింకపీందగ్రి ఘటాపంచానన, విద్వత్కవి, బాలకలానిధి, బాలసరస్వతీ
శతావధాని, తిరుపతి వేంకటేశ్వరసంకలితంబును
అమృతపర్వతదంభోళిసమ్మితంబును నగు
గుంటూరిసీమ, ఉత్తరరంగము
సంపూర్ణము.

102

తప్పుల పట్టిక.

పుట.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
16	23	నంత	సంత
30	17	గర్హ్యాం	ఆర్హ్యాం
55	11	పంచి	పెంచి
85	13	బెల్ల	బెల్లం

సం. ఉ.

1964



ముద్రణ ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	AOUA102B151
పుస్తకం పేరు	తిరుపతి వేంకటేశ్వరకృతులు08
తారీఖు	31 December 2025
ముందు అట్ట	
వెనుక అట్ట	
మొత్తం పేజీలు	685
పెద్ద సైజు పేజీలు	
ఖాళీ పేజీలు	
లేని పేజీలు	
తయారు చేసినది	
పేజీలు విడదీసినది	
స్కాన్ చేసినది	
పరీక్ష చేసినది	anusha
పేజీలు సరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పరిష్కృతి	